Discourses

By Meher Baba

A Telugu Translation

An Avatar Meher Baba Trust eBook Copyright © Avatar Meher Baba Perpetual Public Charitable Trust 2023

Source:
Discourses
A Telugu Translation by Nageswara Rao
Revised 16 January 2024
From Seventh Revised Edition (1987)
Third Printing
By Meher Baba

© Copyright 2017 Avatar Meher Baba Perpetual Public Charitable Trust.
All rights reserved.

eBooks at the Avatar Meher Baba Trust Web Site

The Avatar Meher Baba Trust's eBooks aspire to be textually exact though non-facsimile reproductions of published books, journals and articles. With the consent of the copyright holders, these online editions are being made available through the Avatar Meher Baba Trust's web site, for the research needs of Meher Baba's lovers and the general public around the world.

Again, the eBooks reproduce the text, though not the exact visual likeness, of the original publications. They have been created through a process of scanning the original pages, running these scans through optical character recognition (OCR) software, reflowing the new text, and proofreading it. Except in rare cases where we specify otherwise, the texts that you will find here correspond, page for page, with those of the original publications: in other words, page citations reliably correspond to those of the source books. But in other respects-such as lineation and font-the page designs differ. Our purpose is to provide digital texts that are more readily downloadable and searchable than photo facsimile images of the originals would have been. Moreover, they are often much more readable, especially in the case of older books, whose discoloration and deteriorated condition often makes them partly illegible. Since all this work of scanning and reflowing and proofreading has been accomplished by a team of volunteers, it is always possible that errors have crept into these online editions. If you find any of these, please let us know, by emailing us at frank@ambppct.org.

The aim of the Trust's online library is to reproduce the original texts faithfully. In certain cases, however-and this applies especially to some of the older books that were never republished in updated versions-we have corrected certain small errors of a typographic order. When this has been done, all of these corrections are listed in the "Register of Editorial Alterations" that appears at the end of the digital book. If you want the original text in its exact original form, warts and all, you can reconstruct this with the aid of the "register."

The Trust's Online Library remains very much a work in progress. With your help and input, it will increase in scope and improve in elegance and accuracy as the years go by. In the meantime, we hope it will serve the needs of those seeking to deepen and broaden their own familiarity with Avatar Meher Baba's life and message and to disseminate this good news throughout the world.

DISCOURSES

7th ed.

MEHER BABA

Telugu Translation

by

Thota Nageswara Rao

Updated on

16 Jan 2024

DISCOURSES

Seventh Revised Edition (1987)

Third Printing (1995)

by

Meher Baba

An Avatar Meher Baba Trust Online Release

June 2011

Copyright © 1967 by Adi K. Irani, Ahmednagar, India

Copyright © 1987 Avatar Meher Baba Perpetual Public Charitable Trust,

Ahmednagar, India

ప్రవచనములు

ఏడవ సవరించబడిన ఎడిషన్ (1987)

మూడవ ముద్రణ (1995)

మెహెర్ బాబా వారిచే రచింపబడింది

అవతార్ మెహెర్ బాబా ట్రస్ట్ ఆన్ లైన్ రిలీజ్

జూన్ 2011

కాపీరైట్ © 1967: ఆది కె.ఇరానీ, అహ్మద్ నగర్, భారతదేశం

కాపీరైట్ © 1987 అవతార్ మెహెర్ బాబా పబ్లిక్ చారిటబుల్ ట్రస్ట్,

అహ్మద్ నగర్, భారతదేశం

Title & copyrights

గ్రంథ శీర్షిక & కాపీరైటు హక్కులు

DISCOURSES

MEHER BABA

SHERIAR FOUNDATION

1995

ప్రవచనములు

మెహెర్ బాబా

షెరియార్ ఫౌండేషన్

1995

Copyright © 1967 Adi K. Irani, Ahmednagar, India
Copyright © 1987 Avatar Meher Baba Perpetual Public Charitable Trust, Ahmednagar, India.

Seventh revised edition 1987. Third Printing, 1995.
Cover photograph of Meher Baba, Meherabad, 1927. Copyright © Lawrence Reiter.
Photograph retouching by Chris Riger.

Frontispiece photograph of Meher Baba, Ahmednagar, 1945. Copyright © Lawrence Reiter.

All rights reserved.

Printed in the U.S.A. by Sheriar Press, Inc.

No part of this book may be reproduced, stored in a retrieval system, or transmitted in any form or by any means, electronic, mechanical, photocopy, recording, or otherwise without prior written permission of the publisher, except by a reviewer who wishes to quote brief passages in connection with a review written for inclusion in a magazine, newspaper, or broadcast. For information write: Sheriar Foundation, 3005 Highway 17 North ByPass, Myrtle Beach, South Carolina 29577, U.S.A.

కాపీరైట్ © 1967 ఆది కె.ఇరానీ, అహ్మద్ నగర్, భారతదేశం
కాపీరైట్ © 1987 అవతార్ మెహర్ బాబా పబ్లిక్ చారిటబుల్ ట్రస్ట్, అహ్మద్ నగర్, ఇండియా.

ఏడవ రివైజ్డ్ ఎడిషన్ 1987. మూడవ ముద్రణ, 1995.
మెహర్ బాబా కవర్ ఫోటో, మెహరాబాద్, 1927. కాపీరైట్ © లారెన్స్ రీటర్.
క్రిస్ రైగర్ చే ఫోటో రీటచ్ చేయబడింది.

మెహెర్ బాబా ముఖచిత్రం, అహ్మద్ నగర్, 1945. కాపీరైట్ © లారెన్స్ రీటర్.
అన్ని హక్కులు రిజర్వ్ చేయబడ్డాయి.
షెరియార్ ప్రెస్, ఇంక్ చే యు.ఎస్.ఎ.లో ముద్రించబడింది.

ఒక పత్రికలో చేర్చడం కొరకు వ్రాసిన సమీక్షకు సంబంధించి సంక్షిప్త భాగాలను ఉదహరించాలనుకునే సమీక్షకుడు మినహా, ప్రచురణకర్త యొక్క ముందస్తు రాతపూర్వక అనుమతి లేకుండా, ఈ పుస్తకం యొక్క ఏ భాగాన్ని పునరుత్పత్తి చేయరాదు, పునరుద్ధరణ వ్యవస్థలో నిల్వ చేయరాదు లేదా ఏ రూపంలోనైనా లేదా ఏ విధంగానైనా ప్రసారం చేయరాదు. వార్తాపత్రిక, లేదా ప్రసారం. సమాచారం కోసం రాయండి: షెరియార్ ఫౌండేషన్, 3005 హైవే 17 నార్త్ బైపాస్, మిర్టిల్ బీచ్, సౌత్ కరోలినా 29577, యు.ఎస్.ఎ.

Contents

విషయ సూచిక

Page_v

	FOREWORD	viii
	INTRODUCTION TO THE SEVENTH EDITION	xiii
1	THE SEVEN REALITIES	1
2	THE NEW HUMANITY	3
3	SELFISHNESS	10
4	GOD AND THE INDIVIDUAL	16
5	THE BEGINNING AND THE END OF CREATION	23
6	THE FORMATION AND FUNCTION OF SANSKARAS	32
	THE REMOVAL OF SANSKARAS	
7	Part I The Cessation, the Wearing Out, and the Unwinding of Sanskaras	40
8	Part II The Dispersion and Exhaustion of Sanskaras	49
9	Part III The Wiping Out of Sanskaras	57
10	GOOD AND EVIL	61
11	VIOLENCE AND NONVIOLENCE	67
12	VIOLENCE AND NONVIOLENCE FURTHER EXPLAINED	72
13	ACTION AND INACTION	76
14	PERFECTION	78
15	THE LIFE OF THE SPIRIT	83
16	SELFLESS SERVICE	89
17	THE AVENUES TO UNDERSTANDING	94
18	THE PROBLEM OF SEX	99
19	THE SANCTIFICATION OF MARRIED LIFE	104
20	LOVE	110
21	THE INFINITY OF THE TRUTH	117
22	THE SEARCH FOR GOD	123
23	THE STAGES OF THE PATH	128
24	ARRIVING AT SELF-KNOWLEDGE	135
25	GOD-REALIZATION	141
26	TRUE DISCIPLESHIP	146
27	THE WAYS OF THE MASTERS	153
	THE NATURE OF THE EGO AND ITS TERMINATION	
28	Part I The Ego as the Center of Conflict	160
29	Part II The Ego as an Affirmation of Separateness	166
30	Part III The Forms of the Ego and Their Dissolution	172
	THE PLACE OF OCCULTISM IN SPIRITUAL LIFE	
31	Part I The Value of Occult Experiences	179
32	Part II The Relationship with the Master in Spiritual Life	186
33	Part III Occultism and Spirituality	193
	THE TYPES OF MEDITATION	

34	Part I The Nature of Meditation and Its Conditions	201
35	Part II The Chief Types of Meditation and Their Relative Value	207
36	Part III General Classification of the Forms of Meditation	213
37	Part IV Assimilation of the Divine Truths	219
38	Part V Specialized Meditations That Are Personal	228
39	Part VI Specialized Meditations That Are Impersonal	234
40	Part VII Nirvikalpa Samadhi	240
41	Part VIII Sahaj Samadhi	246
42	THE DYNAMICS OF SPIRITUAL ADVANCEMENT	252
43	THE DEEPER ASPECTS OF SADHANA	258
44	THE AVATAR	266
	THE MAN-GOD	
45	Part I Aspirants and God-realized Beings	271
46	Part II The State of the Man-God	276
47	Part III The Work of the Man-God	282
48	THE CIRCLE	288
49	THE CIRCLES OF THE AVATAR	293
50	THE TRAVAIL OF THE NEW WORLD ORDER	298
	REINCARNATION AND KARMA	
51	Part I The Significance of Death	301
52	Part II Hell and Heaven	307
53	Part III The Existence and the Memory of Past Lives	313
54	Part IV Specific Conditions of an Incarnation	319
55	Part V The Need for Male and Female Incarnations	323
56	Part VI The Operation of Karma Through Successive Lives	327
57	Part VII The Destiny of the Reincarnating Individual	334
58	LIVE FOR GOD AND DIE FOR GOD	339
59	WORK FOR THE SPIRITUAL FREEDOM OF HUMANITY	340
60	THE TASK FOR SPIRITUAL WORKERS	344
	QUALIFICATIONS OF THE ASPIRANT	
61	Part I Entering into the Realities of Inner Life	350
62	Part II Some Divine Qualities	355
63	Part III Readiness to Serve	360
64	Part IV Fatih	365
	MAYA	
65	Part I False Values	370
66	Part II False Beliefs	375
67	Part III Transcending the Falsehoods of Maya	379
68	Part IV God and Maya	384
	THE CONDITIONS OF HAPPINESS	
69	Part I The Overcoming of Suffering Through Detachment	388
70	Part II Contentment, Love, and God-realization	394
71	GOD AS INFINITE LOVE	399
	EPILOGUE: TWELVE WAYS OF REALIZING ME	404
	GLOSSARY	
	Part I Terms Used in the Text of the Discourses	407

	Part II Terms Commonly Used in Other Meher Baba Literature	410
	BIBLIOGRAPHY	421
	INDEX	424
	INFORMATION CENTERS	432
	ముందుమాట	viii
	ఏడవ సంచికకు పరిచయం	xiii
1	సప్త వాస్తవాలు	1
2	నూతన మానవాళి	3
3	స్వార్థం	10
4	భగవంతుడు – వ్యక్తి	16
5	సృష్టి ఆరంభం మరియు అంతం	23
6	సంస్కారాలు ఏర్పడడం మరియు వాటి పనితీరు	32
	సంస్కారాల నిర్మూలన	
7	భాగం I సంస్కారాలను నిలిపివేయడం, క్షయింపజేయడం మరియు విప్పడం	40
8	భాగం II సంస్కారాలను చెదరగొట్టడం మరియు ఖర్చు చేయడం	49
9	భాగం III సంస్కారాలను సమూలంగా తుడిచిపెట్టేయడం	57
10	మంచి – చెడు	61
11	హింస-అహింస	67
12	హింస, అహింసల గురించి మరింత వివరణ	72
13	కర్మ, అకర్మ (క్రియ-నిష్క్రియ)	76
14	పరిపూర్ణత	78
15	జీవుడు గడిపే జీవితం	83
16	నిస్వార్థ సేవ	89
17	ఆధ్యాత్మిక అవగాహనకు దారితీసే మార్గాలు	94
18	లైంగిక భావన సమస్య	99
19	వైవాహిక జీవితాన్ని పవిత్రీకరించుకోవడం ఎలా?	104
20	ప్రేమ	110
21	సత్యం యొక్క అనంతత	117
22	భగవంతుని కోసం అన్వేషణ	123
23	ఆధ్యాత్మిక మార్గంలో ఉండే దశలు	128
24	స్వస్వరూప జ్ఞానాన్ని సాధించడం	135
25	భగవదనుభవం	141

26	నిజమైన శిష్యరికం	146
27	గురువుల కార్య విధానం	153
	అహం యొక్క స్వభావం మరియు దానిని అంతమొందించడం	
28	భాగం I సంఘర్షణకు అహమే కేంద్రం	160
29	భాగం II వేర్పాటుతనాన్ని ధృవీకరించేదిగా అహం	166
30	భాగం III అహం యొక్క రూపాలు మరియు వాటిని నిర్మూలించడం	172
	ఆధ్యాత్మిక జీవనంలో అతీంద్రియ జ్ఞానం యొక్క స్థానం	
31	భాగం I అతీంద్రియ అనుభవాల విలువ	179
32	భాగం II ఆధ్యాత్మిక జీవితంలో గురువుతో ఉండే సంబంధం	186
33	భాగం III అతీంద్రియ జ్ఞానం మరియి ఆధ్యాత్మికత	193
	ధ్యానంలో రకాలు	
34	భాగం I ధ్యానం యొక్క స్వభావము దానికి అవసరమైన పరిస్థితులు	201
35	భాగం II ధ్యానంలోని ముఖ్యమైన రకాలు మరియు వాటి సాపేక్ష విలువ	207
36	భాగం III ధ్యాన రూపాల సాధారణ వర్గీకరణ	213
37	భాగం IV దైవీ సత్యాలను ఆకళింపు చేసుకోవడం	219
38	భాగం V సాకార (వ్యక్తికి సంబంధించిన) ప్రత్యేక ధ్యానాలు	228
39	భాగం VI నిరాకార (వ్యక్తికి సంబంధించని) ప్రత్యేక ధ్యానాలు	234
40	భాగం VII నిర్వికల్ప సమాధి	240
41	భాగం VIII సహజ సమాధి	246
42	ఆధ్యాత్మిక పురోగమనం వేగం పుంజుకోవడం	252
43	సాధనకు సంబంధించిన లోతైన అంశాలు	258
44	అవతారుడు	266
	మానవ-దైవం	
45	భాగం I సాధకులు మరియు భగవదనుభవం పొందిన వ్యక్తులు	271
46	భాగం II మానవ-దైవం యొక్క స్థితి	276
47	భాగం III మానవ-దైవం యొక్క కార్యం	282
48	శిష్య మండలి	288
49	అవతారుని శిష్య (మండలి) వలయాలు	293
50	'నూతన ప్రపంచ వ్యవస్థ' యొక్క ఆవిర్భావం కోసం తీవ్రమైన వేదన	298
	పునర్జన్మ-కర్మ	
51	భాగం I మరణం యొక్క ప్రాముఖ్యత	301
52	భాగం II నరకం-స్వర్గం	307

53	భాగం III గత జన్మల ఉనికి మరియు జ్ఞాపకం	313
54	భాగం IV ఒక జన్మ యొక్క నిర్దిష్ట పరిస్థితులు	319
55	భాగం V పురుష జన్మలు మరియు స్త్రీ జన్మల యొక్క అవసరం	323
56	భాగం VI జన్మల పరంపర ద్వారా కర్మ శాసనం పనిచేయడం	327
57	భాగం VII పునర్జన్మలనెత్తుతున్న వ్యక్తి యొక్క విధి	334
58	భగవంతుని కోసమే జీవించు మరియు భగవంతుని కోసమే మరణించు	339
59	మానవాళి యొక్క ఆధ్యాత్మిక స్వాతంత్ర్యానికై చేసే పని	340
60	ఆధ్యాత్మిక కార్యకర్తల కర్తవ్యం	344
	సాధకునికి ఉండవలసిన అర్హతలు	
61	భాగం I ఆంతరిక జీవనం యొక్క వాస్తవాలలోనికి ప్రవేశించడం	350
62	భాగం II కొన్ని దైవీగుణాలు	355
63	భాగం III సేవ చేయడానికై సంసిద్ధత	360
64	భాగం IV విశ్వాసం	365
	మాయ	
65	భాగం I అసత్యపు విలువలు	370
66	భాగం II అసత్యపు నమ్మకాలు	375
67	భాగం III మాయ యొక్క అసత్యతలను అధిగమించడం	379
68	భాగం IV భగవంతుడు - మాయ	384
	ఆనందంగా ఉండడానికి అవసరమైన పరిస్థితులు	
69	భాగం I నిస్సంగం ద్వారా బాధను అధిగమించడం	388
70	భాగం II సంతృప్తి, ప్రేమ మరియు భగవదనుభవం	394
71	అనంతమైన ప్రేమగా భగవంతుడు	399
	చివరిమాట: నన్ను పొందడానికై ఉన్న పన్నెండు మార్గాలు	404
	పదకోశం	
	ప్రవచనాల మూలగ్రంథంలో ఉపయోగించిన పదాలు	407
	ఇతర మెహెర్ బాబా సాహిత్యంలో సాధారణంగా ఉపయోగించే పదాలు	410
	ఉపయుక్త గ్రంథ పట్టిక	421
	పద సూచిక	424
	సమాచార కేంద్రాలు	432

Foreword

ముందుమాట

Page_viii

The editors of this seventh edition felt that it would be useful to present a brief publishing history of the Discourses and to comment on the reasons why a new, revised edition was desirable at this time.

'ప్రవచనములు గ్రంథ ప్రచురణ చరిత్రను సంక్షిప్తంగా ప్రస్తావించడం' మరియు 'సవరించబడిన ఒక క్రొత్త ప్రచురణ ఈ సమయంలో ఎందుకు అవసరమయ్యింది?' అనే కారణాల గురించి వ్యాఖ్యానించడం ప్రయోజనకరంగా ఉంటుందని ఈ ఏడవ ప్రచురణ యొక్క సంపాదకులు భావించారు.

Publishing History of the Discourses

From time to time and over a period of years, Meher Baba dictated discourses and messages on His alphabet board to various individuals and groups. When the Meher Baba Journal first appeared in November 1938, it was arranged that a discourse or message by Meher Baba would be included in each issue. Dr. Chakradhar D. Deshmukh, a member of the Meher Editorial Committee, had the primary responsi- bility of editing and preparing the dictated material for inclusion in the Journal, though several other individuals also participated in this task. At the end of each year, the monthly articles by Meher Baba were compiled into one volume. In this way the first four volumes of the Discourses appeared in book form. After the Journal ceased production in October 1942, a subsequent volume of additional discourses was brought out, thus completing the first five-volume edition of the Dis- courses, which were printed for private distribution in India between 1939 and 1943.

ప్రవచనములు గ్రంథం యొక్క ప్రచురణ చరిత్ర

మెహెర్ బాబా వేర్వేరు వ్యక్తులను ఉద్దేశించి, అలాగే బృందాలను ఉద్దేశించి ప్రవచనాలను మరియు సందేశాలను ఎప్పటికప్పుడు మరియు అనేక సంవత్సరాల వ్యవధిలో తన అక్షర ఫలకం మీద చెప్పి వ్రాయించారు. నవంబర్, 1938లో మెహెర్ బాబా జర్నల్ ప్రారంభమైనప్పుడు 'ప్రతి సంచిక మెహెర్ బాబా యొక్క ఒక ప్రవచనాన్ని గాని లేదా సందేశాన్ని గాని తప్పనిసరిగా కలిగి ఉండేలా' ఏర్పాటు చేయడం జరిగింది (అలా బాబాను ఒప్పించడం జరిగింది). బాబా చెప్పివ్రాయించిన విషయాన్ని తీర్చిదిద్ది, ప్రచురణ యోగ్యంగా జర్నల్¬లో ప్రచురించే ప్రాథమిక బాధ్యతను 'మెహెర్ ఎడిటోరియల్ కమిటీ' లో సభ్యుడైన డా. చక్రధర్ దేశముఖ్ చేపట్టాడు. అయితే ఈ పనిలో ఎంతోమంది ఇతర వ్యక్తులు కూడా పాల్గొన్నారు. ప్రతి సంవత్సరం చివరలో, ఆ సంవత్సరంలో మెహెర్ బాబా ఒసగిన నెలవారీ వ్యాసాలు ఒక సంచికగా సంకలనం చేయబడ్డాయి. ఈ విధంగా, ప్రవచనాలు యొక్క మొదటి నాలుగు సంచికలు గ్రంథ రూపంలో వెలువడ్డాయి. అక్టోబర్, 1942లో జర్నల్ ప్రచురణ నిలిచిపోయినప్పుడు, బాబా ఇచ్చిన అదనపు ప్రవచనాలతో తరువాతి సంచిక వెలువడింది. ఆ విధంగా ప్రవచనాలు గ్రంథం యొక్క మొదటి ఐదు సంచికల ప్రచురణ భారత దేశంలో పంపిణీకి గాను 1939 మరియు 1943 మధ్య కాలంలో వెలువడింది.

As each volume of the five-volume set went out of print, it was reprinted, with only minor corrections. These reprints constituted the second through fifth “editions” of the Discourses, which were also issued in India, between 1941 and 1954.

ఐదు సంచికల ప్రచురణకు చెందిన ఒక్కొక్క సంచిక యొక్క ముద్రింపబడిన ప్రతులు అందుబాటులో లేకుండా పోయినప్పుడు, అవి స్వల్పమైన సవరణలతో తిరిగి ముద్రింపబడ్డాయి. ఈ పునర్ముద్రణలే రెండు, మూడు, నాలుగు మరియు ఐదవ ప్రచురణలుగా 1941 మరియు 1954 మధ్యకాలంలో వెలువడ్డాయి. అయితే, ఈ ప్రచురణలు కూడా భారత దేశంలో పంపిణీకి మాత్రమే పరిమితమయ్యాయి.

Page_ix

Over the years, readers made inquiries about various points in the Discourses and asked Meher Baba and His close disciples for clarifications. The problems of misinterpretations and the possible need for revisions were addressed by Mani (Manija S. Irani), Meher Baba’s sister, in a letter that appeared in The Awakener (vol. 3, no. 1, 1955): “There are those who believe that literally every word in the original Discourses is Baba’s and are reluctant to accept any revised version; but actually, though Baba dictated for hours on the board, Professor Deshmukh embellished and worked up the points. Though Deshmukh has undoubtedly done brilliant work in many places, we feel there are many places where simplification of sentence structure or correction of grammar would enhance the beauty and simplicity which are the essence of Baba’s teachings. Now we find there are places in the original Discourses where Deshmukh obviously misinterpreted the point, with the result that there are several important errors ”

సంవత్సరాలు గడిచే కొద్దీ, ప్రవచనములు గ్రంథంలోని అనేక అంశాల గురించి ‘మెహెర్ బాబానుండి మరియు ఆయన సన్నిహిత శిష్యులనుండి’ పాఠకులు అనేక వివరణలను కోరారు. ‘బాబా సూచించిన భావాలకు తప్పు అర్థం చెప్పడం’ అనే సమస్యలు మరియు వాటిని సవరించవలసిన ఆవశ్యకత’ గురించి ద అవేకనర్ (సంచిక 3, నం.1, 1955) పత్రికలో ప్రచురింపబడిన లేఖ ద్వారా మెహెర్ బాబా సోదరి మణి (మణిజా ఎస్. ఇరానీ) ఇలా ప్రస్తావించింది: “ప్రవచనములు మూలగ్రంథంలోని ప్రతి పదం అక్షరాలా బాబావే అని కొందరు నమ్ముతారు. ‘సవరించి ప్రచురింపబడిన ఎలాంటి ప్రచురణను’ అలా నమ్మేవారు అంగీకరించరు. కాని, వాస్తవానికి ఈ విషయాలను అక్షర ఫలకం సహాయంతో గంటలపాటు బాబాయే స్వయంగా చెప్పి వ్రాయించినప్పటికీ, ప్రొఫెసర్ దేశ్ ముఖ్ బాబా అలా చెప్పిన విషయాలకు మెరుగులు దిద్దడానికి ఎంతో శ్రమించాడు. నిస్సందేహంగా దేశముఖ్ చాలా చోట్ల తన పనిని ప్రతిభావంతంగానే నిర్వహించాడు. అయినప్పటికీ, చాలా చోట్ల ‘వాక్య నిర్మాణాన్ని సులభతరం చేయడం ద్వారా లేక వ్యాకరణాన్ని సరిచేయడం ద్వారా’ బాబా యొక్క బోధనల సారం అయిన ‘సౌందర్యం మరియు నిరాడంబరతలు’ మరింత ఇనుమడిస్తాయని మనకు అనిపిస్తుంది. ప్రవచనములు మూల గ్రంథంలో కొన్నిచోట్ల కొన్ని అంశాల విషయంలో దేశముఖ్ కచ్చితంగా తప్పు అర్థం చెప్పాడని, ఆ కారణంగా అనేక ముఖ్యమైన తప్పులు దొర్లాయని ఇప్పుడు మనం గమనించవచ్చును.”

This quotation is given here, not to disparage Dr. Deshmukh or in any way minimize his and the other editors’ monumental work, but to indicate that the original edition of the Discourses did contain some stylistic problems and points that needed rectification.

మణి యొక్క ఈ మాటలను ఇక్కడ ప్రస్తావించడానికి కారణం, 'దేశముఖ్ ను తక్కువ చేయడానికి కాదు' లేక 'బృహత్కార్యం అనదగు అతని కృషిని మరియు ఇతర సంపాదకుల కృషిని ఏ విధంగానూ తక్కువ చేసి చూపడానికి కాదు', కాని ప్రవచనములు మూల గ్రంథంలో కొన్ని శైలిసంబంధమైన సమస్యలు ఉన్నాయని, మరియు వాటిని సరిచేయవలసిన అవసరం ఉందని సూచించడానికి మాత్రమే.

In 1948 Meher Baba authorized Charles B. Purdom to edit and condense the Discourses into one volume for publication in the West. Meher Baba chose the title Himself for this version, God to Man and Man to God: the Discourses of Meher Baba. It was first published in England in 1955.

పాశ్చాత్య దేశాల కోసం ప్రచురించడానికి గాను ప్రవచనములు గ్రంథాన్ని 'తీర్చిదిద్ది, ఒక సంపుటిగా కుదించడానికి' చార్లెస్ బి. పర్దంను 1948లో మెహెర్ బాబా అనుమతించారు. ఈ ప్రచురణకు 'భగవంతుని నుండి మానవునికి మరియు మానవుని నుండి భగవంతునికి: మెహెర్ బాబా యొక్క ప్రవచనములు' అనే పేరును మెహెర్ బాబాయే స్వయంగా ఎంపిక చేశారు. ఇది 1955 లో ఇంగ్లాండ్ లో మొదట ప్రచురింపబడింది.

With the publication of Meher Baba's book God Speaks in 1955, certain points and terms had been refined and redefined. In 1967 the sixth edition of the Discourses, in three volumes, was published by Sufism Reoriented, San Francisco, California, U.S.A. With Meher Baba's approval, the editors, Ivy Oneita Duce and Don E. Stevens, made some revisions based on God Speaks and other subsequent explanations He had given on various points. The three-volume edi- tion also simplified some of the sentence structure and presented the chapters in a more logical arrangement. There have been three reprints, with minor corrections, of the sixth edition.

1955లో మెహెర్ బాబా యొక్క మాహాకావ్యం 'గాడ్ స్పీక్స్' ప్రచురింపబడింది. ఆ గ్రంథంలో కొన్ని అంశాలు మరియు పదాలు సంస్కరింపబడ్డాయి మరియు పునర్నిర్వచింపబడ్డాయి కూడా. 1967లో ప్రవచనములు యొక్క ఆరవ ప్రచురణ 'సూఫీయిజం రీఓరిఎంటెడ్, కాలిఫోర్నియా, యు.ఎస్.ఏ.' వారిచే మూడు సంచికలలో ముద్రింపబడింది. 'గాడ్ స్పీక్స్ లో బాబా ఇచ్చిన వివరణల ఆధారంగానూ మరియు అనేక అంశాల మీద తరువాత కాలంలో బాబా ఇచ్చిన వివరణల ఆధారంగానూ' గ్రంథానికి సంపాదకులైన ఐవీ ఒనీటా డ్యూస్ మరియు డాన్ ఇ. స్టీవెన్స్ లు బాబావారి అనుమతితో ప్రవచనములు గ్రంథంలో కొన్ని సవరణలు చేశారు. మూడు సంచికల ఈ ప్రచురణ కొన్ని వాక్య నిర్మాణాలను సరళతరం చేసింది మరియు అధ్యాయాల క్రమాన్ని మరింత హేతుబద్ధం చేసింది. ఈ ఆరవ ప్రచురణ, స్వల్ప సవరణలతో మూడు సార్లు పునర్ముద్రింపబడింది.

The Seventh Edition

ఏడవ ఎడిషన్

When the sixth edition was almost out of print, the Avatar Meher Baba Perpetual Public Charitable Trust made plans to have the Dis- courses republished. At first it was planned to simply reprint the text as it appeared in the sixth edition; thus the initial emphasis was on completing the supplementary material to be added: a new introduc- tion, a glossary, and an index. But it soon became clear that some textual changes would have to be made. In the years since the 1967 edition, additional inquiries

had accumulated, and some points needed further clarification. As translations were being prepared for French, German, Italian, and Spanish editions, linguistic as well as textual questions came up. It also became apparent that stylistic changes had to be made. The individual discourses, it must be remembered, appeared over a period of years, mostly as journal articles-which inadvertently resulted in inconsistencies in spelling, capitalization, use of italics, punctuation, and so forth.

ఆరవ ముద్రణ ప్రతులు ఇంచుమించు అందుబాటులో లేకుండా పోయాక, అవతార్ మెహెర్ బాబా పెర్వెట్యుయల్ ఛారిటబుల్ ట్రస్ట్ ప్రవచనములు గ్రంథాన్ని పునఃప్రచురించడానికి ప్రణాళికలు తయారుచేసింది. ఆరవ ప్రచురణలో ఉన్న పాఠ్యగ్రంథాన్ని యథాతథంగానే ఉంచుతూ, నేరుగా పునః ముద్రించాలని మొదట్లో ప్రణాళిక చేయబడింది. ఆ విధంగా, మొదట్లో ప్రాధాన్యత అంతా అనుబంధంలో చేర్చవలసిన విషయం మీద, ఒక క్రొత్త పరిచయం మీద, పదకోశం చేర్చడం మీద మరియు ఒక విషయ సూచిక మీద మాత్రమే ఉండేది. కాని, పాఠ్యగ్రంథంలో కొన్ని సవరణలు తప్పనిసరిగా చేయవలసి ఉందని త్వరగానే తెలియవచ్చింది. 1967 ప్రచురణ తరువాతి సంవత్సరాలలో, కొన్ని అంశాలకు వివరణలు కోరుతూ మరిన్ని అభ్యర్థనలు పేరుకుపోయాయి, మరియు కొన్ని అంశాలకు మరింత వివరణ అవసరమయ్యింది. ఫ్రెంచ్, జర్మన్, ఇటాలియన్ మరియు స్పానిష్ ప్రచురణలకు అనువాదాలు సిద్ధం అవుతున్న తరుణంలో భాషకు సబంధించిన మరియు పాఠ్యాంశానికి సంబంధించిన ప్రశ్నలు తలెత్తాయి. కొన్ని శైలిపరమైన మార్పులు కూడా చేయాలని స్పష్టమయ్యింది. ఈ ప్రవచనాలు సంవత్సరాల వ్యవధిలో ఒక్కొక్కటి ఒక్కొక్క సమయంలో - ముఖ్యంగా 'మెహెర్ బాబా జర్నల్' లో ప్రచురింపబడడానికి గాను - వ్యాసాల రూపంలో ఇవ్వబడినవి అనే విషయాన్ని తప్పనిసరిగా గుర్తుంచుకోవాలి. పర్యవసానంగా వర్ణక్రమం, పెద్దబడిలోని అక్షరాల వాడుక, ఇటాలిక్స్ వాడుక, విరామ చిహ్నాల వాడుక మొదలైన అనేక విషయాలలో ఒక ప్రవచనానికి, మరొక ప్రవచనానికి వ్యత్యాసం ఏర్పడింది.

Once the decision was made that a revised edition was needed, it was decided that the text should be gone over as carefully as possible. As mentioned earlier, Meher Baba's explanations had become more detailed and profound over the years, as He expanded and further elucidated many points. For instance, terms that had been used in their broadest sense were redefined to become more specific-often coming to mean only one aspect of a larger concept they had earlier encompassed. Meher Baba unfolded the divine theme, in God Speaks and through discussions with His close disciples, to an audience now ready to understand and accept ideas and concepts of greater profundity.

'సవరించబడిన ప్రచురణ అవసరం' అని నిర్ధారింపబడిన తరువాత, మొత్తం పాఠ్య వస్తువును సాధ్యమైనంత క్షుణ్ణంగా పరిశీలించాలని కూడా నిర్ణయింపబడింది. ఇదివరకు చెప్పినట్టుగా, మెహెర్ బాబా యొక్క ఆధ్యాత్మిక వివరణలు కాలక్రమంలో - ఆయన వాటిని మరింత విస్తారంగా చెప్పడం వలన, చాలా అంశాలను మరింత విశదీకరించడం వలన - మరింత స్పష్టతను మరియు ప్రగాఢతను (లోతును) సంతరించుకున్నాయి. ఉదాహరణకు, కొన్ని పదాలు గతంలో వాటి విశాల దృక్పథంలో వాడబడ్డాయి. కాని ఇప్పుడు ఆ పదాలు పునర్నిర్వచించబడి, విశాల భావనలో ఒక నిర్దిష్టమైన అంశానికి మాత్రమే పరిమితమయ్యేలా వాడబడ్డాయి. 'మరింత లోతైన భావనలను మరియు సిద్ధాంతాలను అవగాహన చేసుకోడానికి మరియు

అంగీకరించడానికి సంసిద్ధులైన ప్రేక్షక లోకం' కోసం, మెహెర్ బాబా 'భగవద్వచనంలోనూ మరియు తన సన్నిహిత శిష్యులతో చర్చల ద్వారానూ' దైవీ ఇతివృత్తాన్ని వెల్లడించారు.

In answer to questions about the Circles of the Perfect Masters and the Avatar, Meher Baba expanded the explanations He had given in "The Circle" discourse; and in 1955 this clarification appeared as an article entitled "The Circles" in The Awakener (vol. 3, no. 1). The importance of this discourse, and its relative inaccessibility to most readers, convinced the editors to include it as the only new textual material added to this edition-under the title "The Circles of the Avatar." This addition necessitated a minor rearrangement of chapters.

సద్గురువుల శిష్యవర్గం మరియు అవతారుని శిష్యవర్గం గురించి అడిగిన ప్రశ్నలకు ప్రతిస్పందిస్తూ "శిష్యవర్గం" అనే ప్రవచనంలో తాను ఇచ్చిన వివరణలను మెహెర్ బాబా విస్తృతపరిచారు. 1955లో ద ఆవేకెనర్ (సంపుటి 3, నెం.1) పత్రికలో "శిష్య వర్గాలు" అనే శీర్షిక క్రింద ఒక వ్యాసం ద్వారా ఈ విషయం గురించి మెహెర్ బాబా ఇచ్చిన స్పష్టీకరణ (అదనపు వివరణ) ప్రచురింపబడింది. ఈ ప్రవచనం యొక్క ప్రాముఖ్యత దృష్ట్యాను, ఎక్కువ మంది పాఠకులకు పైన ఉదహరించిన స్పష్టీకరణ అందుబాటులో ఉండదనే ఉద్దేశ్యంతోనూ, "అవతారుని శిష్య వర్గాలు" అనే శీర్షిక క్రింద ఒక క్రొత్త కథా అంశంగా దీనిని జోడించవలసిన అవసరం ఉందని సంపాదకులు విశ్వసించారు. ఈ గ్రంథంలో క్రొత్తగా జోడించినది ఇదొక్క అంశమే. ఈ జోడింపు వలన అధ్యాయాల క్రమంలో మార్పుచేయవలసిన అవసరం ఏర్పడింది.

Also, after due consideration, it was decided to publish the seventh edition of the Discourses in a one-volume format.

తగిన పరిశీలన చేసిన తరువాత, ప్రవచనాలు గ్రంథం యొక్క ఏడవ ప్రచురణను 'ఒకే సంపుటిగా' ప్రచురించాలని కూడా నిర్ణయించడమైనది.

Because people are often wary of any change in a work such as the Discourses, which is much studied and often reread, the editors thought it best to allay any fears of massive revisions by specifying just how the editing was approached and what types of changes have been made. The following criteria and guidelines were used: make as few changes as possible; make textual changes only when points conflicted with God Speaks or later explanations; change obsolete or archaic words and rephrase awkward sentence structure only when the reader might be misled or confused; and correct stylistic inconsistencies.

విస్తృతంగా అధ్యయనం చేయబడినది మరియు మళ్ళీ మళ్ళీ చదువబడినది అయిన 'ప్రవచనములు' వంటి గ్రంథం విషయంలో ఎటువంటి చిన్న మార్పు పట్లనైనా సరే ప్రజలు అప్రమత్తంగా ఉంటారని, అందుచేత భారీ సవరణలు చోటుచేసుకున్నాయేమో అనే భయాన్ని పోగొట్టడానికి గాను, 'సవరణలు ఎలా చేపట్టబడ్డాయో మరియు ఎలాంటి సవరణలు చేయబడ్డాయో' విశదీకరించడం అవసరమని సంపాదకులు భావించారు. సవరణ ప్రక్రియలో ఈ క్రింది ప్రమాణాలను మరియు మార్గదర్శకాలను పాటించడమైనది:

- వీలైనన్ని తక్కువ మార్పులు మాత్రమే చెయ్యాలి

- భగవద్వచనం గ్రంథంతో గాని లేదా తరువాతి కాలంలో మెహెర్ బాబా ఇచ్చిన వివరణలతో గాని విభేదించినపుడు మాత్రమే మూల గ్రంథంలో మార్పులు చెయ్యాలి
- పాఠకుణ్ణి తప్పు దారి పట్టించే లేదా గందరగోళానికి గురిచేసే అవకాశం ఉందనుకున్నప్పుడు మాత్రమే కాలం చెల్లిన పదాలను లేదా వాడుకలో లేని పదాలను మార్చాలి
- శైలిపరమైన దోషాలను సరిచెయ్యాలి

Page_xi

The stylistic changes fall into the following broad categories: (1) regularizing spelling, hyphenation, grammar, and punctuation, using authoritative style manuals and dictionaries-especially the latest editions of The Chicago Manual of Style and Webster's New Collegiate Dictionary, which were the main sources consulted to achieve editorial uniformity in usage, style, and form; (2) arriving at a pattern for capitalizing spiritual terms and applying it consistently, except for rare cases of emphasis; (3) adjusting the spelling and form of non- English terms and names to God Speaks usage or other reference sources if appropriate; (4) eliminating most italics, except for their standard use for occasional emphasis and for the first occurrence of non-English words.

శైలిపరమైన మార్పులను ఈ క్రింది తరగతులుగా వర్గీకరింపవచ్చును:

1) శైలికి సంబంధించిన అధికారిక ప్రమాణ గ్రంథాలను మరియు నిఘంటువులను – ప్రధానంగా 'ద చికాగో మాన్యువల్ ఆఫ్ స్టైల్ మరియు వెబ్స్టర్స్ న్యూ కాలేజియెట్ డిక్షనరీలకు చెందిన క్రొత్త సంపుటిలను ఆధారం చేసుకొని 'వర్ణక్రమం మరియు హైఫనుల వాడుకలోని దోషాలను, వ్యాకరణ దోషాలను, విరామ చిహ్నల వాడుకలోని దోషాలను, సరిచేయడం (క్రమబద్ధీకరించడం).

2) ఆధ్యాత్మిక పదాలకు సంబంధించి పెద్ద బడి అక్షరాల వాడుకలో ఒక నిర్దిష్టమైన రీతిని ఖరారు చేసి, దానిని - నొక్కి చెప్పడం కోసం తప్పనిసరిగా వాడవలసిన సందర్భాలను మినహాయించి - నిలకడగా వినియోగించడం.

3) ఆంగ్లేతర పదాలు మరియు పేర్ల వాడుకలో 'వర్ణక్రమాన్ని మరియు రూపాన్ని' సరిచేసి "గాడ్ స్పీక్స్" మరియు సంబంధిత ప్రామాణిక గ్రంథాలకు అనుగుణంగా ఉండేలా క్రమబద్ధీకరించడం.

4) సందర్భోచితంగా నొక్కి వక్కాణించడానికి లేదా ఆంగ్లేతర పదాలను మొదటిసారిగా ప్రస్తావించవలసి వచ్చినపుడు తప్ప, మిగిలిన చోట్ల చాలా ఎక్కువగా వాడబడిన ఇటాలిక్స్ ను వీలైనంతవరకు తొలగించడం.

Readers sensitive to current trends in English usage will certainly notice the frequent occurrence of masculine forms and pronouns to denote both men and women-for example, man, mankind, the Master/he, a person/him, the aspirant/his, and so forth. Although some adjustments have been made, retention of these forms was based on the editorial policy to make a minimum of changes in the text; and changing these forms throughout would have entailed considerable rewriting. The consistent use

of masculine forms was not intended to exclude women or imply a male bias in Meher Baba's teachings; they simply reflect the writing style of the period in which the Discourses first appeared.

ఇంగ్లీషు వాడుకలోని ప్రస్తుత పోకడల విషయంలో అతి సునిశితమైన విమర్శనాత్మక ధోరణి గలవారు 'పురుషులను సూచించడానికి, అలాగే స్త్రీలను సూచించడానికి సైతం' ఈ గ్రంథంలో పుల్లింగ రూపాలనే, సర్వనామాలనే పదే పదే వాడబడిన విషయాన్ని ఎత్తిచూప వచ్చును. ఉదాహరణకు మానవుడు, మానవాళి, గురువు / అతడు, ఒక వ్యక్తి / అతనిని, సాధకుడు / అతని మొదలగు పదాల వాడుక. అయితే కొన్ని చోట్ల ఇటువంటి వాడుకలు చక్కదిద్దబడ్డాయి. అయినప్పటికీ సంపాదకులు ఎంచుకున్న 'మూల గ్రంథంలో కనీస మార్పులు మాత్రమే చేయాలి' అనే విధానానికి అనుగుణంగా అటువంటి పదాలను చాలా చోట్ల కొనసాగించడం జరిగింది. ఆ రూపాలన్నింటినీ మార్పు చేయాలంటే, గణనీయమైన మార్పులు చేసి మూల గ్రంథాన్ని అనేక చోట్ల తిరిగి వ్రాయాల్సి ఉంటుంది. మెహెర్ బాబా బోధనలలో పుల్లింగ రూపాలను నిలకడగా వాడడం అనేది 'స్త్రీలను మినహాయించడంగా గాని లేదా పురుష పక్షపాతంగా గాని' తీసుకోకూడదు. ప్రవచనాలు గ్రంథం మొదట ప్రచురింపబడిన కాలంలో 'వాడుకలో ఉన్న రచనా శైలిని అనుసరించి మాత్రమే' ఆ వాడుక ఎంచుకోబడింది.

One final, minor but amusing point. The word surrenderance is used throughout the text as a variant of surrender, but it does not appear in any major dictionary. The question of course arose whether it should be retained or not, as it did not "officially" exist. An inquiry to Merriam-Webster Inc. produced a delightful reply: Although there was lack of evidence that surrenderance had ever been used anywhere else, it need not be regarded as a nonword and should be judged on its own merits. Since Meher Baba had actually spelled out this word on His alphabet board, it was felt that surrenderance certainly merited retention.

చివరిది మరియు స్వల్పమైనది అయినప్పటికీ, వినోదం కలిగించే అంశం ఒకటుంది. మొత్తం గ్రంథంలో surrenderance అనే పదం surrender అనే పదం యొక్క స్థానంలో వాడబడింది. కాని, surrenderance అనే పదం ఏ ప్రముఖ నిఘంటువులోను కనిపించదు. మరి ఆ పదానికి అధికారిక అస్తిత్వం లేదు కాబట్టి దానిని కొనసాగించాలా? లేదా? అనే ప్రశ్న తలెత్తింది. అప్పుడు మెరియమ్-వెబ్¬స్టర్ సంస్థ వారిని సంప్రదించగా వారు ఒక ఆనందకరమైన సమాధానాన్ని ఇచ్చారు: "మరే సందర్భంలోను surrenderance అనే పదం వాడబడినట్టు ఆధారాలు లేనప్పటికీ, ఆ పదాన్ని ఒక 'పదమే కాదు' అని పరిగణించవలసిన అవసరం లేదు, మరియు ఆ పద ప్రయోగాన్ని సందర్భాన్ని అనుసరించి విమర్శ చేయాలి. మెహెర్ బాబా తన అక్షర ఫలకం మీద ఈ పదాన్ని వాస్తవంగా సూచించారు కాబట్టి surrenderance అనే ఈ పదాన్ని కొనసాగించడమే నిశ్చయంగా ఉచితమని భావించడమైనది."

Page_xii

The editors have taken great care to see that the meaning behind the words of Meher Baba in the text remained unchanged when making any revisions. All the efforts of the editors are offered to Meher Baba in surrenderance to His will and pleasure, and it is hoped that Meher Baba Himself will help each reader understand the meaning He wished to convey through His Discourses.

The Editors
Eruch B. Jessawala, J. Flagg Kris, Bal Natu

Meherazad, India 1986

ఏవైనా సవరణలు చేయాల్సి వచ్చినప్పుడు మూల గ్రంథంలో మెహెర్ బాబా వాడిన పదాల వెనుక ఉన్న అర్థం మారకుండా ఉండేలా సంపాదకులు చాలా శ్రద్ధ తీసుకున్నారు. సంపాదకుల కృషి అంతటినీ మెహెర్ బాబా యొక్క ఇచ్ఛకు మరియు ఇష్టానికే అర్పించడమైనది. తన 'ప్రవచనాలు" గ్రంధాన్ని చదివే ప్రతి పాఠకుడికీ, తాను ఏ అర్థాన్ని చెప్పాలనుకున్నారో దానిని అవగాహన చేసుకోవడంలో మెహేర్ బాబాయే స్వయంగా సహాయం చేస్తారని ఆశిస్తున్నాం.

సంపాదకులు

ఎరుచ్ బి.జెస్సావాలా, జె.ఫ్లాగ్ క్రిస్, బాల్ నాతు

మెహరాజాద్, భారతదేశం 1986

Introduction to the Seventh Edition

ఏడవ సంచికకు పరిచయం

Page_xiii

Merwan Sheriar Irani was born in Poona,* India, on 25 February 1894. His parents, Sheriar and Shirin, were Zoroastrians of Persian descent. His father, Sheriar, was a genuine seeker of God. Merwan attended St. Vincent High School; he was a lively and happy boy who excelled in both studies and sports, and was not overly interested in spirituality. However, a school friend once gave Merwan a booklet on the life of Buddha; and years later when He reminisced about this incident, He remarked: "I opened the book to the place that told about the second coming of the Buddha as Maitreya, the Lord of Mercy. And I realized all of a sudden, 'I am that, actually'-and I felt it deep within me. Then I totally forgot about it, and years passed by."

*Now officially spelled Pune. Sassoon Hospital, in which Merwan was born, was maintained at the time by a well-known, philanthropic Jewish family.

మేర్వాన్ షెరియార్ ఇరానీ భారత దేశంలోని పూనా* నగరంలో 25, ఫిబ్రవరి, 1925 నాడు జన్మించాడు. అతని తండ్రి షెరియార్, తల్లి షిరీన్. వీరు పర్షియన్ సంతతికి చెందిన జొరాష్ట్రియనులు. షెరియార్ ఒక నిజమైన భగవత్ ప్రేమికుడు. మేర్వాన్ 'సెయింట్ విన్సెంట్ పాఠశాలలో' చదువుకున్నాడు. అతడు చురుకైన వాడు. ఎప్పుడూ సరదాగా ఉండేవాడు. అతడు చదువులోనూ మరియు ఆటలలోనూ రాణించేవాడు. బాల్యంలో అతనికి ఆధ్యాత్మికత పట్ల ఆసక్తి మరీ ఎక్కువగా కనబడేది కాదు. కాని, ఒకసారి సహవిద్యార్థి అయిన మిత్రుడొకడు మేర్వాన్¬కు బుద్ధుని జీవితం గురించిన ఒక చిన్న పుస్తకం ఇచ్చాడు. చాలా సంవత్సరాల తరువాత ఆ సంఘటనను గుర్తు తెచ్చుకుంటూ, బాబా ఇలా చెప్పారు: "నేను ఆ పుస్తకాన్ని తెరవగానే, 'నేను మైత్రేయుడిగా అనగా, కరుణకు ప్రభువుగా మళ్ళీ వస్తాను' అని బుద్ధుడు ప్రస్తావించిన విషయం కనిపించింది. అకస్మాత్తుగా నేను నా గుండె లోతుల్లోనుండి ఇలా అనుభూతి పొందాను: "నిజానికి అది నేనే'(నేనే ఆ మైత్రేయుడను). ఆ తరువాత, సంవత్సరాలు గడిచేకొద్దీ ఈ విషయాన్ని పూర్తిగా మరచిపోయాను."

*ఇప్పుడు అధికారికంగా పుణె అని పిలుస్తారు. మేర్వాన్ జన్మించిన ససూన్ ఆసుపత్రి నిర్వహణ బాధ్యతను ఆ సమయంలో ఒక ప్రసిద్ధ, దాతృత్వ యూదు కుటుంబం వహించేది.

One day in May 1913, while studying at Deccan College in Poona, He cycled past the venerable Muslim woman Hazrat Babajan, one of the five Perfect Masters of the time. She beckoned Him to her and kissed Him on the forehead, subsequently revealing to Him His true state as the Avatar, the total manifestation of God in human form.

మే 1913వ సంవత్సరంలో ఒక రోజు, పూనాలో గల దక్కన్ కళాశాలలో చదివే రోజులలో, మేర్వాన్ సైకిలు మీద వెళుతూ పూజనీయురాలైన వృద్ధ మహమ్మదీయ స్త్రీ హజరత్ బాబజాన్¬ను చూశాడు. ఆమె మరెవరో కాదు. ఈ యుగానికి చెందిన పంచ సద్గురువులలో ఒకరు. ఆమె మేర్వాన్¬ను దగ్గరకు పిలిచి అతని నుదుటి మీద ముద్దు పెట్టింది. తద్వారా, ఆమె అతనికి అతని నిజ స్థితిని - అనగా మానవ రూపంలో భగవంతుని సంపూర్ణ వ్యక్తరూపం అయిన అవతారుడు అనే నిజ స్థితిని- వెల్లడించింది.

At first Merwan was dazed; but gradually over a period of months the focus of His consciousness returned sufficiently to His surroundings to lead Him to the Perfect Master Sai Baba of Shirdi-who in turn guided Him to another of the Perfect Masters, Upasni Maharaj, a Hindu, in Sakori. (Sai Baba did not disclose his religion. The two remaining Perfect Masters of the period were the Muslim Tajuddin Baba and the Hindu Narayan Maharaj.) For seven years Upasni Maharaj integrated Merwan's God-consciousness with consciousness of the gross world, establishing Him in His role as the Avatar of the Age. This Avataric mission started its outward expression in 1921 with the gathering together of His first disciples, who gave Him the name Meher Baba, which means "Compassionate Father."

మొట్ట మొదట, మేర్వాన్ విభ్రమకు గురయ్యాడు. కాని, కొన్ని నెలలు గడిచేటప్పటికి మేర్వాన్ క్రమంగా పరిసరాల స్పృహలోకి తిరిగి వచ్చాడు. తరువాత, సద్గురువైన షిర్డీ సాయిబాబాను దర్శించాడు. ఆయన ఇచ్చిన ప్రేరణ కారణంగా మరొక సద్గురువైన ఉపాసనీ మహరాజ్‌ను దర్శించాడు. ఉపాసనీ సకోరీకి చెందిన ఒక హిందూ సద్గురువు. (సాయి బాబా తన మతాన్ని వెల్లడించలేదు. యుగం యొక్క మిగిలిన సద్గురువులు మహమ్మదీయుడైన తాజుద్దీన్ బాబా మరియు హిందువైన నారాయణ్ మహరాజ్.) 'మేర్వాన్ యొక్క భగవత్ చైతన్యాన్ని ప్రాపంచిక చైతన్యంతో సమన్వయపరచి, యుగావతారుని పాత్రలో అతణ్ణి ఆవిష్కరింపజేయడానికి ఉపాసనీ మహరాజ్¬కు ఏడేళ్ళ సమయం అవసరమయ్యింది. 1921వ సంవత్సరంలో 'బాబా తన తొలి శిష్యులను చేరదీయడం ద్వారా' ఈ అవతార ఉద్యమం బాహ్యంగా వ్యక్తమయ్యింది. ఈ తొలి శిష్యులే బాబాకు 'మెహెర్ బాబా' – కరుణామయుడైన తండ్రి - అనే నామధేయాన్ని ఇచ్చారు.

Page_xiv

After months of intensive work with these disciples and travel in India (including present-day Pakistan) and Iran, Meher Baba and His followers took up residence in 1923 in a vacant World War I military camp near Ahmednagar, India. This became known as Meherabad. Here He instituted a number of projects, such as a free hospital and dispensary, shelters for the poor and the mad, and a free school for boys of all religions where spiritual training was stressed. In the school no caste lines were observed, as the high and the low mingled in common fellowship forged by love of the Master. To all, Meher Baba offered regular instruction in moral discipline, spiritual understanding, selfless service, and above all, love of God.

నెలల తరబడి తన శిష్యులతో తీవ్రంగా శ్రమించిన తరువాత, మరియు భారత దేశంలోనూ (ఇప్పటి పాకిస్తాన్ కూడా కలిపి), ఇరాన్ లోనూ పర్యటించిన తరువాత, 1923లో మెహెర్ బాబా తన శిష్యులతో కలిసి భారత దేశంలోని అహ్మద్ నగర్ దగ్గరలో

ఖాళీగా ఉన్న ఒక స్థలంలో నివసించడం ప్రారంభించారు. ఆ ప్రదేశం మొదటి ప్రపంచ యుద్ధ సమయంలో ఒక సైనిక స్థావరంగా వినియోగించబడింది. ఈ ప్రదేశమే మెహెరాబాద్ గా ప్రసిద్ధికెక్కింది. ఇక్కడ, మెహెర్¬బాబా అనేక సేవా సంస్థలను - ఒక ఉచిత ఆసుపత్రిని, వైద్యశాలను, పేదలకు మరియు పిచ్చివారికి శరణాలయాలను, అన్ని మతాలకు చెందిన బాలురకు విద్యాలయాన్ని- ప్రారంభించారు. ఈ విద్యాలయంలో ఆధ్యాత్మిక శిక్షణకు ప్రాధాన్యత ఉండేది. అక్కడ, కులమతాలకు తావు లేదు, ప్రభువు మీద ప్రేమలో అగ్ర కులాలవారు, నిమ్న కులాల వారు తారతమ్యం లేకుండా కలిసిమెలిసి తిరిగేవారు. బాలురందరికీ నైతిక ప్రవర్తన గురించి, ఆధ్యాత్మిక అవగాహన గురించి, నిస్వార్థ సేవ గురించి, అన్నిటి కంటే మిన్నగా భగవంతుని యందు ఉండవలసిన ప్రేమ గురించి అనునిత్యం మెహెర్ బాబా ఆదేశాలు జారీ చేసేవారు.

All these activities moved at high speed despite Meher Baba's silence, which He commenced with little advance warning on 10 July 1925. When asked previous to the start of His silence how He would continue to give discourses and teachings to His followers, He countered, "I come not to teach but to awaken." In later years, during one of His visits to the West, His comments were equally profound and thought-provoking: "Things that are real are given and received in silence"; and again, "If my silence cannot be heard, of what avail words?" After also giving up writing in 1927 (except for His signature), He communicated by pointing to letters on an alphabet board; but this too was given up in 1954. Subsequently He conversed through His own unique system of hand gestures. However, His Discourses and His book God Speaks were dictated before giving up the alphabet board.

మెహెర్ బాబా తగినంత ముందస్తు హెచ్చరిక ఇవ్వకుండానే, 10, జూలై 1925 నాడు మౌనాన్ని ప్రారంభించారు. ఆయన మౌనం అవలంబిస్తున్నప్పటికీ, పైన ఉదహరింపబడిన కార్యకలాపాలన్నీ శరవేగంతో సాగేవి. " మీరు మౌనం పాటిస్తే, మరి మీ అనుచరులకు ప్రవచనాలు మరియు బోధనలు ఎలా ఇస్తారు?" అనే ప్రశ్నకు ప్రతిస్పందిస్తూ "నేను మేలుకొల్పుటకే గాని, బోధించుటకు రాలేదు " అని బదులిచ్చారు బాబా. తరువాతి సంవత్సరాలలో, ఆయన చేపట్టిన ఒక పాశ్చాత్య దేశ పర్యటనలో ఆయన చేసిన ఈ క్రింది వ్యాఖ్యలు లోతైన అర్థాన్ని కలిగి ఉన్నాయి మరియు ఆలోచనను రేకెత్తించాయి: "యథార్థమైన విషయాలు మౌనంలోనే ఇవ్వబడతాయి మరియు స్వీకరింపబడతాయి", "నా మౌనమే నీకు వినబడకపోయినట్లయితే, మాటల వలన ప్రయోజనమేమిటి?" 1927లో వ్రాయడాన్ని (సంతకం చేయడం మినహాయించి) పూర్తిగా విరమించిన తరువాత, ఒక అక్షర ఫలకం మీద ఉన్న ఇంగ్లీషు అక్షరాలను తన వ్రేలితో సూచిస్తూ బాబా సంభాషించేవారు. కాని, 1954లో అక్షరఫలకం కూడా విసర్జించబడింది. తరువాత, ఆయన 'తన చేతి సంజ్ఞలు' అనే అద్వితీయమైన తన స్వీయ పద్ధతిలోనే సంభాషించేవారు. అయితే, ప్రవచనాలు మరియు భగవద్వచనం అనబడే గ్రంథాలను ఆయన అక్షర ఫలకాన్ని విసర్జించక ముందే చెప్పి వ్రాయించారు.

During the early 1930s Meher Baba's travels began to reach into Europe and then on to America. Contacting hundreds on both continents, His name rapidly became known to those deeply and sincerely interested in the spiritual life. Only some of these were permitted to come later to India in small groups. Their visits ranged generally from weeks to years; but just before World War II, all but a handful were asked to return to the West.

1930వ దశకం తొలినాళ్లలో మెహెర్ బాబా పర్యటనలు యూరపు ఖండానికి మరియు అమెరికా ఖండానికి విస్తరించాయి. ఈ రెండు ఖండాలలోనూ మెహెర్ బాబా వందలాది మందిని సాంగత్యం చేశారు. ఆధ్యాత్మిక జీవనంలో లోతైన మరియు చిత్తశుద్ధితో కూడిన ఆసక్తి కలవారికి బాబా నామం వేగంగానే తెలియవచ్చింది. తరువాత, చిన్న చిన్న బృందాలుగా ఏర్పడి భారత దేశానికి రావడానికి వీరిలో కొంతమందికి మాత్రమే బాబా అనుమతి లభించింది. వారి సందర్శనలు సాధారణంగా కొన్ని

వారాలు మొదలుకొని కొన్ని సంవత్సరాల వరకు అనుమతింపబడేవి. కాని రెండవ ప్రపంచ యుద్ధం మొదలయ్యే ముందు అతి కొద్దిమందిని మినహాయించి, పాశ్చాత్యులందరినీ బాబా వెనుకకు పంపించివేశారు.

Meher Baba visited the West again in 1952, 1956 and 1958; Australia was also visited during the last two tours. After this He did not travel outside of India, and He allowed Westerners to visit Him in India only on rare occasions. One of these rare occasions was the great East-West Gathering of November 1962. At His invitation, thousands of His devotees from all over the world converged on Poona. For almost a week Meher Baba gave unstintingly of Himself. The activities were as varied as the assemblage: brief discourses, group meetings, personal interviews, songs and prayers in praise of God, an open day of public darshan attended by multitudes surging from the city to pay homage to the Master and receive His blessings. The world's literature contains many references to the need for transfusions between East and West. Here was a rich confluence in which mutual respect, affection, and unity in praise of the Beloved Avatar bridged vast differences in culture and tradition.

మెహెర్ బాబా 1952, 1956 మరియు 1958 సంవత్సరాలలో పాశ్చాత్య దేశాలను మళ్ళీ సందర్శించారు. వీటిలో చివరి రెండు సందర్శనలలో ఆస్ట్రేలియా దేశాన్ని కూడా పర్యటించారు. దీని తరువాత భారత దేశానికి ఆవల ఎలాంటి పర్యటనలు చేపట్టలేదు. అయితే, చాలా అరుదైన సందర్భాలలో మాత్రమే తనను దర్శించడానికి పాశ్చాత్తులను అనుమతించేవారు. అటువంటి అరుదైన సందర్భమే నవంబర్ 1962లో నిర్వహింపబడిన గొప్ప ఫ్రెక్-పశ్చిమ సమావేశం. బాబా ఆహ్వానం మేరకు, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఆయన ప్రేమికులు పూనాలో సమావేశమయ్యారు. ఇంచుమించు ఒక వారం పాటు మెహెర్ బాబా తన ప్రేమికులకు తన సాన్నిధ్యాన్ని ధారాళంగా పంచారు. సమావేశం ఎంత నానావిధంగా ఉందో, అక్కడ జరిగిన కార్యకలాపాలు కూడా అంత నానావిధంగానే ఉన్నాయి: సంక్షిప్త ప్రవచనాలు, బృంద సమావేశాలు, వ్యక్తిగత ఇంటర్వ్యూలు, సంకీర్తనలు మరియు భగవంతుణ్ణి స్తుతిస్తూ చేసే ప్రార్థనలు, కొన్ని నిర్దిష్టమైన రోజులలో ప్రభువుకు నివాళులు అర్పించడానికి మరియు ఆయన నుండి ఆశీస్సులు అందుకోడానికి నగరం నుండి తండోప తండాలుగా వచ్చే జన సందోహాలకు ప్రజా దర్శనాలు. 'తూర్పు మరియు పశ్చిమ దేశాల మధ్య ఇచ్చి పుచ్చుకోవడం యొక్క అవసరం గురించి' ప్రపంచ సాహిత్యంలో అనేక ప్రస్తావనలు ఉన్నాయి. ఈ సమావేశంలో అటువంటి ఉన్నతమైన సంగమం సాధ్యమయ్యింది. అక్కడ పరస్పర గౌరవం, అనురాగం, ప్రియతముడైన అవతారుణ్ణి ప్రశంసించడంలోని ఐక్యత అనేవి 'సంస్కృతి లోనూ, సంప్రదాయం లోనూ ఉండే విశాలమైన వ్యత్యాసాన్ని' కలిపే వారధిలా వ్యవహరించాయి.

Page_xv

Persistent throughout decades of Meher Baba's Avataric activities was His seeking out and contacting God-intoxicated souls, or masts (pronounced "musts"). Through Dr. William Donkin's book The Wayfarers, * Meher Baba has described most clearly the states of masti (divine intoxication). The masts are those who have lost contact with the external world through intense absorption in their love of God, rather than through breakdown and insanity. Especially in the 194Os, Meher Baba contacted hundreds of these God-intoxicated souls throughout the subcontinent of India, often tending personally to their daily needs, giving each what only He knew they needed in their journey to God.

*William Donkin, The Wayfarers (Ahmednagar, India: Meher Publications, 1948; 2nd edition, San Francisco: Sufism Reoriented, 1969).

‘భగవదోన్మత్తులైన మస్తులను వెదకి, వారితో సాంగత్యం చేయడం’ అనే ప్రక్రియ, మెహెర్ బాబా యొక్క అవతార కార్యకలాపాలలో ఒక భాగంగా దశాబ్దాల పాటు విడువకుండా కొనసాగింది. డా. విలియం డాంకిన్ రచించిన వే ఫేరర్స్ (బాటసారులు) గ్రంథం ద్వారా మస్తీ (దైవీ ఉన్మత్తత) యొక్క విభిన్న స్థితుల గురించి మెహెర్ బాబా స్పష్టంగా వివరించారు. జీవితంలో వైఫల్యం చెందడం వలన లేదా మానసిక వైకల్యం వలన కాకుండా, కేవలం ‘భగవంతుని యందు వారికి గల ప్రేమలో తీవ్రంగా నిమగ్నమైపోయి, బాహ్య ప్రపంచంతో సంబంధాన్ని కోల్పోయిన వారే’ మస్తులు. ముఖ్యంగా, 1940వ దశకంలో యావత్ భారత ఉపఖండంలోను వందలాది భగవదోన్మత్త ఆత్మలను మెహెర్ బాబా సాంగత్యం చేశారు. ఈ సందర్భాలలో తరచూ మస్తుల దైనందిన అవసరాలను ఆయనే స్వయంగా చూసేవారు. భగవంతుణ్ణి చేరుకోడానికి వారు చేసే ప్రయాణంలో వారికి ఏది అవసరమో ఆయనకే తెలుసు కాబట్టి, బాబా వాటినే సమకూర్చేవారు.

*విలియం డాంకిన్ , ది వేఫేరర్స్ (అహ్మద్ నగర్, ఇండియా: మెహర్ పబ్లికేషన్స్, 1948; రెండవ ముద్రణ, శాన్ ఫ్రాన్సిస్కో: సూఫీయిజం రీవోరియంటెడ్, 1969).

Meher Baba also personally served the poor, the mentally ill, and physically handicapped, and showed a special concern for those stricken by leprosy. With infinite care and love He washed their feet, bowed His forehead to the often twisted stumps on which they hobbled, and sent them on their way with small gifts and renewed hope. “They are like beautiful birds in ugly cages,” He conveyed on one such occasion. “Of all the tasks I have to perform, this touches me most deeply.”

పేదలకు, మానసిక రోగులకు, అంగ వైకల్యంతో బాధ పడేవారికి మెహెర్ బాబా వ్యక్తిగతంగా సేవ చేశారు మరియు కుష్ఠు వ్యాధికి గురైన వారి పట్ల ప్రత్యేకమైన శ్రద్ధ చూపించారు. అనంతమైన శ్రద్ధతోను మరియు ప్రేమతోనూ వారి పాదాలను బాబా కడిగే వారు. ఏ మొండి పాదాలను వాడుకొని వారు కుంటుకుంటూ వచ్చేవారో, ఆ మొండి పాదాలకు తన శిరస్సును ఆనించి, వారికి స్వల్ప బహుమానంగా దక్షిణ ఇచ్చి, వారిలో క్రొత్త ఆశలను చిగురింపజేసి పంపించేవారు. అలాంటి ఒక సందర్భంలో బాబా ఇలా వ్యాఖ్యానించారు “వారు వికారమైన పంజరాలలో ఉండే అందమైన పక్షుల వంటి వారు”. ఇంకా బాబా ఇలా చెప్పారు:”నేను చేపట్టిన కార్యాలన్నింటిలో కెల్లా నా హృదయాన్ని అత్యంత తీవ్రంగా స్పృశించేది ఈ కార్యక్రమమే”.

While traveling widely and contacting many thousands of people, Meher Baba continued to emphasize that He had not come to teach or lay down new precepts. He stressed repeatedly that the Truth had been revealed by the great Ones of the past, and that the present task for humanity is to realize the Truth embodied in their teachings. Meher Baba’s Avataric work is therefore the awakening of humanity to that realization through His age-old message of Love. His life is a gauge “against which man can measure what he is and what he may become.”

విస్తృతంగా ప్రయాణిస్తూ వేలాది మందిని సాంగత్యం చేస్తున్నప్పుడు, తాను బోధించడానికి గాని లేదా క్రొత్త ధర్మ సూత్రాలను ప్రతిపాదించడానికి గాని రాలేదని మెహెర్¬బాబా చెబుతూ వచ్చారు. గతానికి చెందిన గొప్ప వ్యక్తులు సత్యాన్ని వెల్లడిచేశారని, ఇప్పటి మానవాళి చేయవలసింది అట్టి (గత బోధకుల) బోధనలలో ఇమిడి ఉన్న సత్యాన్ని తెలుసుకోవడమేనని బాబా పదే పదే చెబుతూ ఉండేవారు. కనుక, ‘అతని సనాతన సందేశమైన ప్రేమ ద్వారా ఆ సత్యం పట్ల మానవాళిని మేలుకొల్పడమే’ మెహెర్ బాబా యొక్క అవతార కార్యక్రమం. ఆయన జీవితమే ఒక కొలమానం. దాని సహాయంతో మానవుడు ‘తనను తాను అంచనా వేసుకోవచ్చును’ మరియు ‘తాను ఇంకా ఏమి కాగలడో’ తెలుసుకోవచ్చును.

In essence, however, one does not know how Meher Baba achieved, and continues to elicit, unexpected responses from those drawn to Him. All that the individual senses is a powerful force sweeping through the snarls of life, energizing and freeing the inner being in a manner that is intuitively trusted. One of the great wonders of contact with Meher Baba is acceptance. Charles Purdom in his book The God-Man* notes that, “He invites people to look at themselves, to accept their egoistic selves not as good or bad, clever or stupid, successful or unsuccessful, but as illusions of their true selves, and to cease to identify themselves with the illusion.”

*C. B. Purdom, The God-Man (London: Allen & Unwin, 1964: 2nd edition, Crescent Beach, SC.: Sheriar Press, 1971).

అయితే, తన పట్ల ఆకర్షితులైన వారి నుండి ఊహించనలవికాని ప్రతిస్పందనలను మెహెర్ బాబా ఏవిధంగా రాబట్టారు మరియు రాబడుతూ ఉన్నారు అనేది మాత్రం నిజానికి ఎవరికీ తెలియని విషయం. అయితే, ‘తన జీవితం యొక్క గందరగోళం గుండా ఏదో బలీయమైన శక్తి ప్రవేశించి, అంతర్యామికి శక్తిని చేకూరుస్తూ మరియు స్వేచ్ఛను కలిగిస్తూ, అవలీలగా విశ్వసించే విధంగా స్వైర విహారం చేస్తోందని’ మాత్రం సదరు వ్యక్తి గ్రహిస్తాడు. మెహెర్ బాబా సాంగత్యంలో అనుభవానికి వచ్చే గొప్ప అద్భుతాలలో ఒకటి ఏమిటంటే “అంగీకారం”. గాడ్-మ్యాన్ (దైవీమానవుడు) అనే గ్రంథంలో దాని రచయిత చార్లెస్ పర్డమ్ ఇలా పేర్కొన్నాడు: "ప్రజలు వారి అహంకారపూరిత స్వభావాలను మంచి లేదా చెడ్డవిగా, తెలివైన లేదా తెలివిమాలినవిగా, విజయవంతమైన లేదా విఫలమైనవిగా కాకుండా, వారి నిజస్వరూపాల భ్రాంతులుగా అంగీకరించాలని మరియు వారు మిథ్యతో తాదాత్మ్యం చెందటం మానుకోవాలని మెహెర్ బాబా ప్రజలకు పిలుపునిచ్చారు.”

*సి.బి. పర్డమ్, ది గాడ్-మ్యాన్ (లండన్: అలెన్ & అన్విన్, 1964: 2 వ ఎడిషన్, క్రెసెంట్ బీచ్, ఎస్సీ.: షెరియార్ ప్రెస్, 1971).

The history of man’s search for his soul has produced few works that lay out in minute detail the techniques for the soul’s discovery. Meher Baba’s Discourses are a major contribution to that small body of literature. In this work, given to His close disciples during the 1930s and early 1940s, He describes the means for incorporating daily life into one’s spiritual ongoing. He also outlines the structure of creation and clarifies the relationship of the aspirant to the Avatar and the Master. In His later classic work, God Speaks, Meher Baba describes in detail the states of God, His will to know His divinity consciously, and the consequent role of creation. The Discourses, on the other hand, are practical guides to daily life for those slowly finding their way back to Oneness after having developed consciousness through the deeps of evolution.

‘తన ఆత్మకోసం మానవుని అన్వేషణ యొక్క చరిత్ర గురించి’ వ్రాయబడిన గ్రంథాలలో ‘ఆత్మను కనుగొనడానికి సంబంధించిన కొన్ని పద్ధతులను’ నిశితంగా వివరించేవి చాలా కొన్ని మాత్రమే ఉన్నాయి. అతి కొద్ది సంఖ్యలో మాత్రమే ఉన్న అటువంటి గ్రంథాల సమాహారానికి మెహెర్ బాబా యొక్క డిస్కోర్సెస్ గ్రంథం ఒక ముఖ్యమైన జోడింపే అవుతుంది. 1930వ దశకంలోను మరియు 1940వ దశకం యొక్క తొలి రోజులలోనూ మెహెర్ బాబా తన శిష్యులకు ప్రసాదించిన సందేశాలే ఈ గ్రంథం యొక్క కథావస్తువు. మెహెర్ బాబా ఈ గ్రంథంలో 'వ్యక్తి యొక్క దైనందిన జీవితాన్ని అతని ఆధ్యాత్మిక గమనంతో మేళవించడానికి మార్గాలను సూచించారు, సృష్టి నిర్మాణాన్ని కూడా వివరించారు. ఒక సాధకుడికి అతని గురువుతోనూ మరియు అవతారునితోనూ ఉండే సంబంధాన్ని స్పష్టంగా విశదీకరించారు. మెహెర్ బాబా తన మహాకావ్యం అయిన "గాడ్ స్పీక్స్"లో భగవంతుని స్థితుల గురించి, తన దివ్యత్వాన్ని ఎరుకతో తెలుసుకోవాలనే భగవంతుని విలాసం గురించి, ఈ ప్రక్రియలో సృష్టి యొక్క పాత్ర గురించి సవివరంగా వర్ణించారు. అయితే, మరో ప్రక్క, పరిణామ క్రమం యొక్క లోతుల గుండా పయనించడం ద్వారా చైతన్యాన్ని అభివృద్ధి చేసుకున్న తరువాత, నెమ్మదిగా ఏకత్వం వైపుకు వెనుకకు మరలుతున్న వారికి, ఈ ప్రవచనాలు వారి దైనందిన జీవితంలో ఆచారణాత్మకమైన మార్గదర్శకాలు కాగలవు.

The Discourses not only provide descriptions of the spiritual path and its disciplines but also shed powerful light on the goal for the wayfarer who aspires to attain it. The reader will discover that they in no way provide a cut-and-dried formula for spiritual development. Rather, they are a reminder of the continuous need for love of God and surrender to Him. Love for God is the guiding force along the path, and it is love for and surrender to God that eventually attains the goal by the grace of a Perfect Master. Such a Master is the knowing guide who has already traversed the path and experienced the Truth, and who provides the infinite patience, the security, and the steady pace that can lead the disciple to the goal.

ప్రవచనాలు గ్రంథం, ఆధ్యాత్మిక మార్గాన్ని మరియు అవసరమైన క్రమ శిక్షణలను వర్ణించడం మాత్రమే కాకుండా, బాటసారి చేరుకోవాలని తపించే గమ్యాన్ని కూడా స్పష్టంగా వివరిస్తుంది. 'ముందుగానే సిద్ధం చేయబడిన, తాజాదనం మరియు స్వేచ్ఛ లేని, మార్పులు చేయడానికి వీలుగాని ఒక సూత్రాన్ని ఈ ప్రవచనాలు ఏవిధంగానూ నిర్దేశించడం లేదని పాఠకుడు కనుగొంటాడు. దానికి మారుగా, ఈ ప్రవచనాలు 'భగవంతుణ్ణి ప్రేమించడం మరియు ఆయనకు సర్వార్పణ కావడం'' అనే విషయాల నిరంతర అవసరాన్ని మనకు గుర్తు చేస్తాయి. మార్గంలో బాటసారిని నడిపించే శక్తి భగవంతుని యందుండే ప్రేమయే. అలాగే, ఎట్టకేలకు సద్గురువు యొక్క సహాయంతో గమ్యాన్ని చేర్చేది కూడా ప్రేమ మరియు సర్వార్పణలే. అటువంటి గురువు 'అప్పటికే మార్గంలో పయనించి, సత్యానుభవాన్ని పొందాడు' కనుక, అతడు అన్నీ ఎరిగిన మార్గదర్శిగా వ్యవరిస్తాడు. శిష్యుణ్ణి గమ్యం చేర్చడానికి అవసరమైన అనంత సహనాన్ని, భద్రతను, స్థిరమైన ప్రశాంతతను ప్రసాదిస్తాడు కూడా.

వివరణ: (Cut and dried: decided and determined beforehand, lacking freshness and spontaneity, decided in a way that cannot be changed: When it comes to the music industry, there is no cut and dried formula for success.)

Page_xvii

As described in detail in the discourse "The Avatar," it is the periodic manifestation of God as the Avatar-the God-Man, the Messiah, the Buddha, the Christ, the Rasool-that brings about the spiritual rebirth of humanity; for it is the Avatar who releases a spiritual dispensation that assumes unlimited dimensions. Independent of the grace of the Perfect Master, the grace of the Avatar flows to all alike at every step toward the Truth, provided there is intense love and longing for God. It is not just during the period of His physical presence that the guidance and the grace of the Avatar are available. He is not only for contemporary humanity during His advent but for posterity as well. His grace and His guidance toward the Truth are constantly accessible and available to one and all. In all instances, to attain the goal and make the final leap from the realms of duality to the abiding experience of the oneness of Reality, it is necessary to have the grace of a living Perfect Master or of the Avatar-who is THE ETERNAL LIVING PERFECT MASTER. *

*This revealing discussion of the unique availability of the Avatar at all times is from one of Meher Baba's mandali (close disciples).-D.E.S.

"అవతారుడు" అనే ప్రవచనంలో చాలా వివరంగా విశదీకరింపబడిన విధంగా, మానవాళికి ఆధ్యాత్మిక పునర్జన్మను సంభవింపజేసేది, 'దైవీ-మానవుడుగా, మెస్సయ్యగా, బుద్ధుడుగా, క్రీస్తుగా, రసూల్¬గా పునరావృతమయ్యే భగవంతుని రాకయే'. ఎందుకంటే, అపరిమితమైన రూపాలలో ఆధ్యాత్మిక వితరణను విడుదల చేసేది అవతారుడు మాత్రమే కాబట్టి. భగవంతుని యందు తీవ్రమైన ప్రేమ మరియు తపన ఉన్నట్లయితే, సద్గురువు యొక్క కృపతో సంబంధం లేకుండా, సత్యాన్ని చేరే మార్గంలో వేసే ప్రతి అడుగులోను అవతారుని కృప అందరికీ సమానంగా ప్రసరిస్తుంది. 'అవతారుని మార్గదర్శకత్వం మరియు కృప అందుబాటులో ఉండడం' అనేది అతడు భౌతికంగా జీవించి ఉన్న కాలానికి మాత్రమే పరిమితమై ఉండదు.

అవతారుని రాక 'సమకాలీన మానవాళికి మాత్రమే కాకుండా భవిష్యత్ తరాలకు కూడా ప్రయోజనం కలిగిస్తుంది. అవతారుని కృప మరియు అతని మార్గదర్శకత్వం అందరికీ సదా అందుబాటులో ఉంటాయి. ద్వంద్వం యొక్క పరిధిని పూర్తిగా దాటి గమ్యాన్ని చేరుకోవాలంటే, అన్ని సందర్భాలలోనూ, సజీవ సద్గురువు యొక్క కృప గాని లేదా 'శాశ్వత సజీవ సద్గురువే' అయిన అవతారుని యొక్క కృప గాని అవసరం.*

*అవతారుడు ఎల్లవేళలా అందుబాటులో ఉండటం గురించిన ఈ చర్చ మెహెర్ బాబా మండలి (సన్నిహిత శిష్యులు) సభ్యులలో ఒకరి నుండి వచ్చింది - డి.ఇ.ఎస్.

Meher Baba's silence of forty-four years remained unbroken when He passed away on 31 January 1969. His last years were marked by great physical suffering due to two severe auto accidents. The first occurred near Prague, Oklahoma, while traveling across the United States in 1952; the second occurred in India, near Satara, in late 1956. In both accidents Meher Baba sustained serious injuries that made walking-even standing-extremely painful and difficult thereafter. Such physical pain is an outward manifestation of the intense inner suffering the Avatar takes on for the sake of humanity each time He comes in our midst.

31, జనవరి 1969 రోజున మెహెర్ బాబా తన శరీరాన్ని విడిచిపెట్టినప్పటికీ, నలభై నాలుగు సంవత్సరాల పాటు ఆయన అవలంబించిన మౌనం భంగం కాకుండా కొనసాగింది. మెహెర్ బాబా జీవితంలోని చివరి సంవత్సరాలు 'ఆయనకు సంభవించిన రెండు కారు ప్రమాదాల ఫలితంగా ఆయన అనుభవించిన తీవ్రమైన భౌతిక వ్యధను' గుర్తుచేస్తాయి. మొదటి ప్రమాదం 1952వ సంవత్సరంలో అమెరికాలో ప్రయాణిస్తున్న సందర్భంలో ప్రేగ్, ఓక్లహోమా వద్ద జరిగింది. రెండవ ప్రమాదం 1956వ సంవత్సరంలో భారత దేశంలోని సతారా వద్ద జరిగింది. ఈ రెండు ప్రమాదాలలోనూ మెహెర్ బాబా తీవ్రమైన గాయాల పాలయ్యారు. నడవడం, నిలబడడం తీవ్రమైన నొప్పిని కలిగించేవి, మరియు అవి రాను రాను కష్టమైపోయాయి కూడా. మన మధ్యలోనికి వచ్చిన ప్రతిసారీ అవతారుడు మానవాళి కోసం తన మీద వేసుకొనే ఆంతరిక వ్యధకు బాహ్య వ్యక్తీకరణయే ఆయన అనుభవించిన ఆ భౌతిక వ్యధ.

His final years were largely spent in close seclusion and in intense and exhausting preoccupation with His universal work. In mid-1968 Meher Baba announced that His work had been completed to His one-hundred-percent satisfaction. The same period also witnessed the explosive growth in the numbers of those who look to Him for the key to meaning in life. At His passing, thousands came for a last glimpse and to pay homage to the well-loved form as it lay for seven days in the Tomb at Meherabad, before His interment there. More thousands from all over the world attended the April to June, 1969 Darshan Program in Poona, which He had arranged months before His passing; and they deeply felt His love and presence in their hearts.

బాబా చివరి సంవత్సరాలు పూర్తిగా ఏకాంతవాసంలోను మరియు తీవ్రమైన, అలసట కలిగించే విశ్వ కార్యక్రమంలోను గడిచాయి. 1968వ సంవత్సరం మధ్యలో ఆయన విశ్వకార్యం ఆయనకు 100% సంతృప్తి కలిగించే విధంగా పూర్తి అయ్యిందని బాబా ప్రకటించారు. జీవితం యొక్క అసలు అర్థాన్ని కనుగొనే ప్రయత్నంలో సహాయం కోసం ఆయన వైపు చూసేవారి సంఖ్య ఆ సమయంలోనే విపరీతంగా పెరిగింది. ఆయన శరీరాన్ని విడిచిపెట్టిన సందర్భంలో, ఆయన పవిత్ర దేహం సమాధి చేయబడడానికి ముందు, మెహెరాబాద్¬లో నిర్మించబడిన ఆయన సమాధిలో దర్శనార్థం ఉంచబడినప్పుడు, చిట్టచివరి దర్శనం కోసం మరియు శ్రద్ధాంజలి ఘటించడం కోసం వేలాది మంది వచ్చారు. అంతే కాకుండా, 1969 ఏప్రిల్, మే నెలలలో

పూనాలో బాబా శరీర త్యాగానికి కొన్ని నెలల ముందుగానే ఆయనచే నిర్వహింప తలపెట్టిన దర్శన కార్యక్రమానికి మరిన్ని వేల మంది ప్రపంచవ్యాప్తంగా హాజరయ్యారు. దర్శనార్థులు మెహెర్ బాబా హాజరును తమ హృదయాలలో అనుభూతి పొందారు.

Page_xviii

Today, Meher Baba's love spreads out in ever-widening circles, drawing people from all corners of the world, from all walks of life, and from all religions to search for Truth under His loving guidance. Although hundreds of Meher Baba groups function throughout the world, in the West He personally established two major centers: Meher Spiritual Center in Myrtle Beach, South Carolina, U.S.A.; and Avatar's Abode in Woombye, Queensland, Australia. Each year hundreds of seekers visit these centers, and thousands more make pilgrimages to Avatar Meher Baba's Tomb-Shrine as well as the long-time residence of His later years at Meherazad, also near Ahmednagar, India.

Don E. Stevens

ప్రస్తుతం, మెహెర్¬బాబా ప్రేమ ఎప్పటికప్పుడు విస్తరిస్తూ పోతూ, ఆయన ప్రేమపూరితమైన మార్గదర్శకత్వంలో సత్యాన్ని అన్వేషించే ప్రజలను ప్రపంచం నలుమూలల నుండీ, అన్ని రంగాల నుండీ, మరియు అన్ని మతాల నుండీ ఆకర్షిస్తూనే ఉంది. ప్రపంచ వ్యాప్తంగా వందలాది మెహెర్ బాబా బృందాలు పనిచేస్తున్నప్పటికీ, పశ్చిమ దేశాలలో రెండు ప్రధానమైన కేంద్రాలను: మెహెర్ స్పిరిట్యువల్ సెంటర్, మిర్టిల్ బీచ్, సౌత్ కెరొలినా, అమెరికాలోనూ మరియు అవతార్స్ ఎబోడ్, వూంబే, క్వీన్స్¬లాండ్, ఆస్ట్రేలియాలోనూ-ఆయన స్వయంగా స్థాపించారు. ఈ కేంద్రాలను ప్రతి సంవత్సరం వందలాది అన్వేషకులు సందర్శిస్తుంటారు. అలాగే, వందలాది మంది మెహెరాబాద్¬లో గల అవతార్ మెహెర్ బాబా యొక్క దివ్య సమాధిని, ఆయన చివరి రోజులలో ఆయన నివాసగృహం అయిన మెహెరాజాద్¬ను సందర్శిస్తుంటారు. ఈ రెండు ప్రాంతాలు కూడా భారత దేశంలో గల అహమ్మద్ నగర్ కు సమీపంలోనే ఉన్నాయి.

డాన్ ఇ. స్టీవెన్స్

The Seven Realities

సప్త వాస్తవాలు

Page_1

Existence, Love, Sacrifice, Renunciation, Knowledge, Control, and Surrender

అస్తిత్వం, ప్రేమ, త్యాగం, సన్యాసం, జ్ఞానం, నిగ్రహం మరియు శరణాగతి

Para_1.1

I give no importance to creed, dogma, caste, or the performance of religious cerem onies and rites but to the *understanding* of the following seven Realities:

మత సంప్రదాయాలకు, కట్టుబాట్లకు, కులానికి లేదా మత నియమాలను మరియు కర్మకాండలను ఆచరించడానికి నేను ఎటువంటి ప్రాధాన్యతను ఇవ్వను. కాని, ఈ క్రింద ఉదహరింపబడిన సప్త వాస్తవాల *అవగాహనను* మాత్రమే నేను ప్రాధాన్యత కలదిగా పరిగణిస్తాను:

Para_1.2

1. The only **Real Existence** is that of the one and only God, who is the Self in every finite self.

1. **వాస్తవమైన** ఒకే ఒక్క **అస్తిత్వం** ఏకైకుడైన భగవంతునిదే. ప్రతి పరిమిత నేనులోను ఉండే స్వస్వరూపం అతడే.

Para_1.3

2. The only **Real Love** is the love for this Infinity (God), which arouses an intense longing to see, know, and become one with its Truth (God).

2. **వాస్తవమైన** ఒకే ఒక్క **ప్రేమ** ఏదంటే, ఈ అనంతుడైన భగవంతుని యందు ఉండే ప్రేమయే. 'సత్యాన్ని (భగవంతుణ్ణి) చూడాలి, తెలుసుకోవాలి మరియు దానితో ఏకం కావాలి' అనే తీవ్రమైన తపనను ఈ ప్రేమ రగిలిస్తుంది.

Para_1.4

3. The only **Real Sacrifice** is that in which, in pursuance of this love, all things-body, mind, position, welfare, and even life itself-are sacrificed.

3. **వాస్తవమైన** ఒకే ఒక్క**త్యాగం** ఏదంటే, పైన పేర్కొన్న ప్రేమను పొందడానికై సర్వాన్నీ- అనగా తనువును, మనస్సును, హోదాను, శ్రేయస్సును, చివరికి జీవితాన్ని సైతం- త్యాగం చేయడమే.

Para_1.5

4. The only **Real Renunciation** is that which abandons, even in the midst of worldly duties, all selfish thoughts and desires.

4. **వాస్తవమైన** ఒకే ఒక్క **సన్యాసం** ఏదంటే, ప్రాపంచిక కార్య కలాపాలలో మునిగి ఉంటూ కూడా స్వార్థ పూరితమైన కోరికలను, ఆలోచనలను సన్యసించడమే.

Para_1.6

5. The only **Real Knowledge** is the knowledge that God is the inner dweller in good people and in so-called bad, in saint and in so-called sinner. This knowledge requires you to help all equally as

circumstances demand without expectation of reward; when compelled to take part in a dispute, to act without the slightest trace of enmity or hatred, to try to make others happy with brotherly or sisterly feeling for each one; and to harm no one in thought, word, or deed-not even those who harm you.

5. **వాస్తవమైన** ఒకే ఒక్క **జ్ఞానం** ఏదంటే, 'మంచివారి లోను, చెడ్డవారుగా పిలువబడే వారిలోను, సంతులలోను, పాపులుగా పిలువబడే వారిలోను ఉండే అంతర్యామి భగవంతుడే' అనే జ్ఞానమే. ఈ జ్ఞానం నీకు కలిగినప్పుడు నీవు ఎలాంటి లాభాన్ని ఆశించకుండా, పరిస్థితులకు అనుగుణంగా అందరికీ సమానంగా సహాయపడుతూ ఉండాలి. తప్పనిసరి పరిస్థితులలో ఏదేని ఒక వివాదంలో నీవు తల దూర్చవలసి వచ్చినప్పుడు, ఎవరి పట్ల అయినా సరే శత్రుభావాన్ని గాని లేక ఇసుమంత ద్వేష భావాన్ని గాని కలిగి ఉండకూడదు. ప్రతి ఒక్కరి యందు సోదర భావాన్ని కలిగి ఉంటూ, వారిని సంతోషపెట్టడానికే నీవు ప్రయత్నించాలి. నీకు హాని కలిగించిన వారికి సైతం నీవు ఆలోచన ద్వారా గాని, మాట ద్వారా గాని లేక చేత ద్వారా గాని హాని కలిగించకూడదు.

Page_2

Para_2.1

1. The only **Real Control** is the discipline of the senses to abstain from indulgence in low desires, which alone ensures absolute purity of character.
6. **వాస్తవమైన** ఒకే ఒక్క **నిగ్రహం** ఏదంటే, అధమమైన కోరికలను తీర్చుకోవడంలో మునిగిపోకుండా నీ ఇంద్రియాలను అదుపులో ఉంచే క్రమశిక్షణయే'. ఇది మాత్రమే శీలం యొక్క పూర్తి స్వచ్ఛతను నిశ్చయపరుస్తుంది.

Para_2.2

7. The only **Real Surrender** is that in which poise is undisturbed by any adverse circumstance; and the individual, amidst every kind of hardship, is resigned with perfect calm to the will of God.
7. **వాస్తవమైన** ఒకే ఒక్క **శరణాగతి** ఏదంటే, ఎటువంటి ప్రతికూల పరిస్థితిలోనైనా సరే, వ్యక్తి మనో నిబ్బరాన్ని కోల్పోకుండా, అన్ని రకాల కష్టాలు చుట్టుముట్టినా కూడా, పరిపూర్ణమైన ప్రశాంతతతో భగవంతుని ఇచ్ఛకు బద్ధుడై ఉండడమే'.

The New Humanity

నూతన మానవాళి

Page_3

Para_3.1

Divine plan

As in all great critical periods of human history, humanity is now going through the agonizing travail of spiritual rebirth. Great forces of destruction are afoot and seem to be dominant at the moment, but constructive and creative forces that will redeem humanity are also being released through several channels. Although the working of these forces of light is chiefly silent, they are eventually bound to bring about those transformations that will make the further spiritual advance of humanity

safe and steady. It is all a part of the divine plan, which is to give to the hungry and weary world a fresh dispensation of the eternal and only Truth.

దైవీ ప్రణాళిక

మానవ చరిత్రలోని అన్ని గొప్ప సంక్షోభ సమయాలలో వలెనే, ఇప్పుడు కూడా ఆధ్యాత్మిక పునర్జన్మను పొందడానికై మానవాళి తీవ్రమైన బాధతో కూడిన ప్రసవ వేదనను అనుభవిస్తూనే ఉంది. ప్రస్తుతం గొప్ప వినాశకర శక్తులు విరుచుకు పడుతున్నాయి అనిపిస్తుంది. అవి ప్రబలంగా ఉన్నట్లు అనిపిస్తుంది కూడా. అయితే, మానవాళికి విమోచనాన్ని ప్రసాదింపగల నిర్మాణాత్మకమైన మరియు సృజనాత్మకమైన శక్తులు కూడా అనేక మాధ్యమాల ద్వారా అదే సమయంలో విడుదల చేయబడుతూనే ఉన్నాయి. వెలుగును తీసుకు వచ్చే ఈ నిర్మాణాత్మక శక్తుల పనితీరు ప్రధానంగా నిశ్శబ్దంగానే ఉన్నప్పటికీ, అవి మానవాళి యొక్క తదుపరి ఆధ్యాత్మిక పురోగమనం భద్రంగాను, స్థిరం గాను ఉండడానికి అవసరమైన మార్పులను ఎట్టకేలకు తప్పనిసరిగా తీసుకు వస్తాయి. 'తపిస్తున్న మరియు అలసిపోయిన మానవాళికి శాశ్వతమైన ఏకైక సత్యాన్ని మరొకసారి తాజాగా పంచడం' అనే దైవీ ప్రణాళిక లో ఇదంతా ఒక భాగమే.

Para_3.2

War a symptom of graver causes

At present the urgent problem facing humanity is to devise ways and means of eliminating competition, conflict, and rivalry in all the subtle and gross forms that they assume in the various spheres of life. Military wars are, of course, the most obvious sources of chaos and destruction. However, wars in themselves do not constitute the central problem for humanity but are rather the external symptoms of something graver at their root. Wars and the suffering they bring cannot be completely avoided by mere propaganda against war; if they are to disappear from human history, it will be necessary to tackle their root cause. Even when military wars are not being waged, individuals or groups of individuals are constantly engaged in economic or some other subtle form of warfare. Military wars, with all the cruelty they involve, arise only when these underlying causes are aggravated.

యుద్ధం అనేది 'మరింత తీవ్రమైన కారణాలను సూచించే ఒక రోగ లక్షణం మాత్రమే'

ప్రస్తుతం, మానవాళి ఎదుర్కొంటున్న తక్షణ సమస్య ఏమిటంటే, జీవితంలోని వివిధ రంగాలలో ఎదురయ్యే పోటీని, సంఘర్షణను, శత్రుత్వాన్ని- అవి దాల్చే స్థూల, సూక్ష్మ రూపాలన్నింటితో సహా- తొలగించడానికి పరిష్కార మార్గాన్ని రూపొందించడమే. సైనిక యుద్ధాలు నిశ్చయంగా గందరగోళానికి, వినాశనానికి ప్రత్యక్షంగానే కారణమవుతాయి. అయితే, యుద్ధాలు వాటంతట అవి మానవాళికి ప్రధాన సమస్య కావు. మూలంలో ఉండే 'గంభీరమైన ఏదేని ఒక తీవ్రమైన కారణానికి బాహ్యమైన రోగ లక్షణాలే' యుద్ధాలు. కేవలం యుద్ధానికి వ్యతిరేకంగా ప్రచారం చేయడం ద్వారా, యుద్ధాలు మరియు అవి తెచ్చే బాధలు పూర్తిగా నివారింపబడవు. యుద్ధాలు మానవ చరిత్ర నుండి కనుమరుగైపోవాలంటే వాటి మూల కారణం పరిష్కరింపబడాలి. సైనిక యుద్ధాలు ప్రత్యక్షంగా జరగకపోయినప్పటికీ, వ్యక్తులు లేదా వ్యక్తుల సమూహాలు ఆర్థికపరంగానో లేదా మరే ఇతర సూక్ష్మ రూపంలోనో సదా పరోక్షంగా యుద్ధంలో నిమగ్నమయ్యే ఉంటారు. మూలమైన ఈ కారణాలు తీవ్ర రూపం దాల్చినప్పుడే, క్రూరత్వం నిండిన సైనిక యుద్ధాలు ప్రత్యక్షంగా సంభవిస్తాయి.

Para_4.1

Egoism and selfishness

The cause of the chaos that precipitates itself in wars is that most persons are in the grip of egoism and selfish considerations, and they express their egoism and self-interest individually as well as collectively. This is the life of illusory values in which man is caught. To face the truth is to realize that life is one, in and through its manifold manifestations. To have this understanding is to forget the limiting self in the realization of the unity of life.

అహంభావం మరియు స్వార్థపరత్వం

యుద్ధాలలో తనంత తానుగా ఏర్పడే గందరగోళానికి కారణం 'ఎక్కువమంది వ్యక్తులు అహంభావం యొక్క అధీనంలోను మరియు స్వార్థపూరితమైన లాభనష్టాల పరిశీలనలోను చిక్కుకొని ఉండడమే'. అటువంటి ప్రజలు వ్యక్తిపరంగానూ మరియు సామూహికంగాను అహంభావాన్ని, స్వార్థాన్ని వ్యక్తం చేస్తారు. మానవుడు చిక్కుకున్న భ్రాంతిమయమైన విలువలతో కూడిన జీవితం ఇదే. సత్యాన్ని అంగీకరించడమంటే, 'జీవితం, దాని బహుముఖమైన ప్రకటీకరణలతో సహా, ఒక్కటే' అని అనుభవపూర్వకంగా తెలుసుకోవడమే. ఈ అవగాహనను కలిగి ఉండాలి అంటే, జీవితం యొక్క ఏకత్వాన్ని అనుభవపూర్వకంగా తెలుసుకోవడం ద్వారా 'పరిమితులను కలుగజేసే నేను'ను మరచిపోవాలి.

Para_4.2

Wars unnecessary and unreasonable

With the dawn of true understanding, the problem of wars would immediately disappear. Wars have to be so clearly seen as both unnecessary and unreasonable that the immediate problem would not be how to stop wars but to wage them spiritually against the attitude of mind responsible for such a cruel and painful state of things. In the light of the truth of the unity of all life, cooperative and harmonious action becomes natural and inevitable. Hence, the chief task before those who are deeply concerned with the rebuilding of humanity is to do their utmost to dispel the spiritual ignorance that envelops humanity.

యుద్ధాలు అనవసరమైనవి మరియు అసమంజసమైనవి

నిజ అవగాహన ఉదయించిన వెంటనే యుద్ధాల సమస్య మాయమౌతుంది. 'అత్యవసరమైన సమస్య యుద్ధాలను ఎలా ఆపాలి అనేది కాదు; యుద్ధం వంటి క్రూరమైన మరియు బాధాకరమైన పరిస్థితులకు కారణమైన మనోవైఖరి మీదే ఆధ్యాత్మిక యుద్ధాన్ని ప్రకటించాలి' అనేదే. కనుక, యుద్ధాలను అనవసరమైనవిగాను మరియు అసమంజసమైనవిగాను స్పష్టంగా చూడాలి. "జీవులన్నీ ఒక్కటే" అనే సత్యం యొక్క వెలుగులో, నీవు చేసే చేతలన్నీ సహజంగా, అనివార్యంగా 'సహకారంతోను మరియు సమన్వయంతోను కూడి ఉంటాయి. కనుక, మానవాళి యొక్క పునర్నిర్మాణం గురించి మిక్కిలి కలత చెందేవారి మీద ఉన్న ప్రధాన బాధ్యత ఏమిటంటే, మానవాళిని ఆవరించి ఉన్న ఆధ్యాత్మిక అజ్ఞానాన్ని పారద్రోలడానికి వారు శక్తివంచన లేకుండా శ్రమించాలి.

Para_4.3

Self must be eliminated in all spheres of life

Wars do not arise merely to secure material adjustment. They are often the product of uncritical identification with narrow interests, which through association come to be included in that part of the world regarded as "mine." Material adjustment is only part of the wider problem of establishing spiritual adjustment. Spiritual adjustment requires the elimination of self, not only from the material aspects of life, but also from those spheres that affect the intellectual, emotional, and cultural life of man.

జీవితం యొక్క రంగాలన్నిటి నుండీ స్వార్థం తప్పనిసరిగా నిర్మూలింపబడాలి

కేవలం భౌతిక ప్రపంచానికి చెందిన సర్దుబాట్ల కోసమే యుద్ధాలు సంభవించవు. ఎటువంటి విమర్శ చేయకుండానే, సంకుచిత ప్రయోజనాలతో మమేకం కావడం వలన మరియు వాటితో నిరంతరం సాంగత్యం చేయడం వలన, ప్రపంచంలో "నావిగా" పరిగణింపబడే భాగంలో ఆ సంకుచిత ప్రయోజనాలు చేరిపోతాయి. ఆ కారణంగానే, తరచూ యుద్ధాలు సంభవిస్తాయి. 'ఆధ్యాత్మిక సర్దుబాటును నెలకొల్పడం' అనే విశాలమైన సమస్యలో భౌతిక ప్రపంచానికి చెందిన సర్దుబాటు ఒక భాగం మాత్రమే అవుతుంది. ఆధ్యాత్మిక సర్దుబాటును సాధించాలంటే, జీవితం యొక్క భౌతికపరమైన అంశాల నుండి మాత్రమే కాకుండా, జీవితాన్ని ప్రభావితం చేసే మానవుని బుద్ధిపరమైన, భావోద్వేగపరమైన, సాంస్కృతికపరమైన రంగాలన్నింటినుండీ కూడా 'నేను'ను(స్వార్థాన్ని) తొలగించాల్సి ఉంటుంది.

Para_4.4

Material adjustment requires Spiritual understanding

To understand the problem of humanity as merely a problem of bread is to reduce humanity to the level of animality. But even when man sets himself the limited task of securing purely material adjustment, he can only succeed in this attempt if he has spiritual understanding. Economic adjustment is impossible unless people realize that there can be no planned and cooperative action in economic matters until self-interest gives way to self-giving love. Otherwise, with the best of equipment and efficiency in the material spheres, humanity cannot avoid conflict and insufficiency.

భౌతికపరమైన సర్దుబాటుకు ఆధ్యాత్మిక అవగాహన అవసరం

మానవ జాతి సమస్యను కేవలం ఆకలికి సంబంధించిన సమస్యగానే అవగాహన చేసుకోవడమంటే, మానవులను జంతుస్థాయికి దిగజార్చడమే అవుతుంది. ఒకవేళ మానవుడు 'కేవలం భౌతికమైన సర్దుబాటును సాధించడాన్నే' నెరవేర్చవలసిన ఒక పరిమిత గమ్యంగా ఎంచుకున్నా కూడా, అతనికి ఆధ్యాత్మిక అవగాహన ఉన్నప్పుడు మాత్రమే ఈ ప్రయత్నంలో అతడు విజయం సాధించగలడు. 'స్వార్థం' తొలగిపోయి దాని స్థానాన్ని 'తనను తాను త్యాగం చేసుకునే ప్రేమ' ఆక్రమించేవరకు ఆర్థిక విషయాలలో ప్రణాళికాపరమైన మరియు సహకారంతో కూడిన చర్యలు సాధ్యం కావని ప్రజలు తెలుసుకోవాలి. అంతవరకు ఆర్థిక విషయాలలో సర్దుబాటు సాధ్యం కాదు. అలా కాకపోవడం వలననే, ప్రాపంచిక రంగాలలో 'అత్యున్నతమైన సాధనసామాగ్రి మరియు దక్షత' ఉన్నా కూడా సంఘర్షణనుండి, కొరతనుండి మానవాళి తప్పించుకోలేకపోతోంది.

Page_5

Para_5.1

Rightful place of science

The *New Humanity* that emerges from the travail of the present struggle and suffering will not ignore science or its practical attainments. It is a mistake to look upon science as anti-spiritual. Science is a help or hindrance to spirituality according to the use to which it is put. Just as true art expresses spirituality, science, when properly handled, can be the expression and fulfillment of the spirit. Scientific truths concerning the physical body and its life in the gross world can become mediums for the soul to know itself; but to serve this purpose they must be properly fitted into larger spiritual understanding. This includes a steady perception of true and lasting values. In the absence of such spiritual understanding, scientific truths and attainments are liable to be used for mutual destruction and for a life that will tend to strengthen the chains that bind the spirit. All-sided progress of humanity can be assured only if

science and religion proceed hand in hand.

విజ్ఞానశాస్త్రం యొక్క సముచిత స్థానం

'ప్రస్తుత సంఘర్షణ మరియు బాధ' అనే ప్రసవ వేదన నుండి ఉద్భవించే *నూతన మానవాళి* విజ్ఞాన శాస్త్రాన్ని లేదా అది సాధించిన ఆచరణాత్మక విజయాలను పట్టించుకోకుండా ఉండదు. విజ్ఞాన శాస్త్రాన్ని ఆధ్యాత్మికతకు వ్యతిరేకమైనదిగా పరిగణించడం ఒక పొరపాటే అవుతుంది. 'విజ్ఞాన శాస్త్రం ఆధ్యాత్మికతకు సహాయకారి అవుతుందా?' లేక 'ఆటంకం అవుతుందా?' అనేది 'అది దేనికి వాడబడుతుంది?' అనే అంశం మీద ఆధారపడి ఉంటుంది. 'నిజమైన కళ' ఆధ్యాత్మికతను ఎలా అయితే వ్యక్తపరుస్తుందో, అలాగే విజ్ఞాన శాస్త్రం కూడా సక్రమంగా వినియోగింపబడినప్పుడు, జీవుణ్ణి వ్యక్తీకరించగలదు; అలాగే జీవుని సాఫల్యతకు దోహదపడగలదు కూడా. అంతేకాకుండా, 'భౌతిక శరీరానికి మరియు ఈ స్థూల ప్రపంచంలో ఆ భౌతిక శరీరంతో గడిపే జీవితానికి సంబంధించిన విజ్ఞాన శాస్త్ర వాస్తవాలు' ఆత్మ తనను తాను తెలుసుకోడానికి మాధ్యమం కాగలవు. విజ్ఞాన శాస్త్ర వాస్తవాలు అలా దోహదపడాలంటే, విశాలమైన ఆధ్యాత్మిక అవగాహనలో అవి సక్రమంగా ఇమిడి పోవాలి. ఆధ్యాత్మిక అవగాహనలో 'యథార్థమైన మరియు శాశ్వతమైన విలువలను స్థిరంగా గ్రహించే సామర్థ్యం' ఇమిడి ఉంటుంది. అటువంటి ఆధ్యాత్మిక అవగాహన లేనప్పుడు, విజ్ఞాన శాస్త్ర వాస్తవాలు మరియు అవి సాధించిన విజయాలు, పరస్పర వినాశనానికి మరియు 'ఆత్మను బంధించి ఉంచే గొలుసులు బలంగా బిగుసుకుపోయేలా చేయడానికి' మాత్రమే ఉపయోగించబడతాయి. 'విజ్ఞాన శాస్త్రం మరియు మతం' చేయి చేయి కలిపి నడిస్తేనే సర్వతోముఖమైన పురోగతి సాధ్యమౌతుంది.

Para_5.2

Need for spiritual experience

The coming civilization of the New Humanity shall be ensouled not by dry intellectual doctrines but by living spiritual experience. Spiritual experience has a hold on the deeper truths that are inaccessible to mere intellect; it cannot be born of unaided intellect. Spiritual truth can often be stated and expressed through the intellect, and the intellect surely is of some help for the communication of spiritual experience. But by itself, the intellect is insufficient to enable man to have spiritual experience or to communicate it to others. If two persons have had headaches, they can cooperatively examine their experience of headaches and make it explicit to themselves through the work of the intellect. If a person has never experienced a headache, no amount of intellectual explanation will suffice for making him understand what a headache is. Intellectual explanation can never be a substitute for spiritual experience; it can at best prepare the ground for it.

ఆధ్యాత్మిక అనుభవం యొక్క ఆవశ్యకత

రాబోయే నూతన మానవాళి యొక్క నాగరికత 'సారం లేని మేధోపరమైన సిద్ధాంతాల నుండి కాకుండా, సజీవమైన ఆధ్యాత్మిక అనుభవాలనుండి' ప్రాణం పోసుకొంటుంది. వట్టి మేధస్సుకు లోతైన సత్యాలు అందవు. కాని 'ఆధ్యాత్మిక అనుభవానికి' మాత్రం ఆ సత్యాల మీద పట్టు ఉంటుంది. 'ఎవరి సహాయం లేని వట్టి మేధస్సులో నుండి' ఆధ్యాత్మిక అనుభవం ఉద్భవించదు. ఆధ్యాత్మిక సత్యాన్ని తరచు మేధస్సు ద్వారా ప్రకటించవచ్చును మరియు వ్యక్తపరచవచ్చును. ఆధ్యాత్మిక అనుభవాన్ని ఇతరులకు తెలియజేయడానికి మేధస్సు నిశ్చయంగా ఎంతో కొంత సహాయపడుతుంది. కాని, మేధస్సు తనంత తానుగా మానవుడికి ఆధ్యాత్మిక అనుభవాన్ని ఇవ్వడంలో గాని మరియు అట్టి అనుభవాన్ని అతడు ఇతరులకు తెలియజేయడంలోగాని దోహదపడలేదు. ఇద్దరు వ్యక్తులు తలనొప్పితో బాధ పడుతున్నప్పుడు, వారిరువురు మేధస్సు ద్వారా పరస్పరం సహరించుకుంటూ తమ తలనొప్పి యొక్క అనుభవాన్ని ఒకరికొకరు స్పష్టంగా వివరించుకోగలరు. ఎప్పుడూ తలనొప్పిని అనుభవించి ఎరుగని ఒక వ్యక్తికి

‘తలనొప్పి’ అంటే ఏమిటో అవగాహన కలిగించడానికి, ఎంత మేధోపరమైన వివరణ ఇచ్చినా సరిపోదు. మేధోపరమైన వివరణ ఎప్పటికీ ఆధ్యాత్మిక అనుభవానికి ప్రత్యామ్నాయం కాలేదు. అది గరిష్టంగా ఆధ్యాత్మిక అనుభవానికి అవసరమైన సంసిద్ధతను కలుగ చేస్తుంది అంతే.

Para_5.3

Nature and place of spiritual experience

Spiritual experience involves more than can be grasped by mere intellect. This is often emphasized by calling it a mystical experience. Mysticism is often regarded as something anti-intellectual, obscure and confused, or impractical and unconnected with experience. In fact, true mysticism is none of these. There is nothing irrational in true mysticism when it is, as it should be, a vision of Reality. It is a form of perception that is absolutely unclouded that it can be lived every moment and expressed in everyday duties. Its connection with experience is so deep that, in one sense, it is the final understanding of all experience.

ఆధ్యాత్మిక అనుభవం యొక్క స్వభావం మరియు దానికి ఇవ్వవలసిన స్థానం

ఆధ్యాత్మిక అనుభవంలో కేవలం బుద్ధి ద్వారా గ్రహించగలిగే దానికంటే ఎక్కువ విషయమే ఇమిడి ఉంటుంది. ఈ కారణంగానే, ఆధ్యాత్మిక అనుభవం ‘మార్మిక అనుభవం’గా నొక్కి చెప్పబడుతుంది. ‘మార్మిక వాదం’ మేధస్సుకు వ్యతిరేకమైనదిగా, స్పష్టత లేనిదిగా, గందరగోళంతో కూడినదిగా లేదా ఆచరణయోగ్యం కానిదిగా మరియు అనుభవంతో సంబంధం లేనిదిగా తరచు పరిగణింపబడుతుంది. వాస్తవానికి, నిజమైన మార్మికవాదం ఇవేవీ కాదు. నిజమైన మార్మికవాదం, అది ఉండవలసిన విధంగా ఉన్నప్పుడు అనగా, అది సత్యం యొక్క దర్శనమే అయినప్పుడు, దానిలో ఎలాంటి అహేతుకత ఉండదు. అది పూర్తిగా స్పష్టమైన ఒక అవగాహనా రూపమే అవుతుంది. అది ఎంత ఆచరణ యోగ్యమైనదంటే, జీవితంలోని ప్రతి క్షణంలోనూ దానిని జీవింపవచ్చును మరియు దైనందిన విధులలో దానిని వ్యక్తపరచవచ్చును. అనుభవంతో దాని (మార్మికవాదం) సంబంధం ఎంత లోతుగా ఉంటుందంటే, ఒక విధంగా, యావత్ అనుభవం యొక్క అంతిమ అవగాహనయే అది (మార్మికవాదం) అవుతుంది కూడా.

Page_6

Para_6.1

When spiritual experience is described as mystical, one should not assume that it is something supernatural or entirely beyond the grasp of human consciousness. All that is meant is that it is not accessible to the limited human intellect until the intellect transcends its limits and is illumined by direct realization of the Infinite. Jesus Christ pointed out the way to spiritual experience when He said, “Leave all and follow me.” This means that man must leave limitations and establish himself in the infinite life of God. A real spiritual experience involves not only realization of the nature of the soul while traversing the higher planes of consciousness but also a right attitude toward worldly duties. If it loses its connection with the different phases of life, what we have is a neurotic reaction that is far from being a spiritual experience.

ఆధ్యాత్మిక అనుభవాన్ని మార్మికమైనదిగా వర్ణించినప్పుడు, అది ఒక అలౌకికమైన అనుభవం అని గాని లేదా మానవ చైతన్యానికి పూర్తిగా అతీతమైన అనుభవం అని గాని భావించకూడదు. ‘మేధస్సు తన పరిమితులను అధిగమించి, అనంతతను ప్రత్యక్ష అనుభవంతో తెలుసుకొని ప్రకాశవంతమయ్యేవరకు, పరిమిత మానవ మేధస్సు ఆధ్యాత్మిక అనుభవాన్ని అందుకోలేదు’ అని దీని

భావం. "అన్నీ విడిచిపెట్టి నన్ను అనుసరించండి" అని జీసస్ క్రీస్తు చెప్పినపుడు, అతడు ఆధ్యాత్మిక అనుభవానికి చేరే మార్గాన్నే సూచించాడు. 'మానవుడు పరిమితులను విడిచిపెట్టాలి, మరియు భగవంతుని అనంత జీవనంలో తనను తాను సుస్థాపితం చేసుకోవాలి' అని దీని అర్థం. 'చైతన్యం యొక్క ఉన్నత భూమికల గుండా పయనిస్తున్నప్పుడు ఆత్మ యొక్క స్వభావాన్ని అనుభవంతో తెలుసుకోవడం మాత్రమే కాకుండా, ప్రాపంచిక విధుల పట్ల సరియైన దృక్పథం కలిగి ఉండడం' కూడా నిజమైన ఒక ఆధ్యాత్మిక అనుభవంలో ఇమిడి ఉంటుంది. ఆధ్యాత్మిక అనుభవం గనుక జీవితం యొక్క భిన్న దశలతో తన సంబంధాన్ని కోల్పోయినట్లయితే, మనం ఆధ్యాత్మిక అనుభవాన్ని పొందడానికి బదులు, దానికి పూర్తిగా భిన్నమైన ఒక మానసిక రోగానికి సంబంధించిన స్పందనను మాత్రమే పొందుతాము.

Para_6.2

Spiritual experience not found in escape

The spiritual experience that is to enliven and energize the New Humanity cannot be a reaction to the stern and uncompromising demands made by the realities of life. Those without the capacity for adjustment to the flow of life have a tendency to recoil from the realities of life and to seek shelter and protection in a self- created fortress of illusions. Such a reaction is an attempt to perpetuate one's separate existence by protecting it from the demands made by life. It can only give a pseudo solution to the problems of life by providing a false sense of security and self- completeness. It is not even an advance toward the real and lasting solution; on the contrary, it is a sidetrack from the true spiritual path. Man will be dislodged again and again from his illusory shelters by fresh and irresistible waves of life, and will invite upon himself fresh' forms of suffering by seeking to protect his separative existence through escape.

జీవితం విసిరే సవాళ్ళ నుండి తప్పించుకు పారిపోవడంలో ఆధ్యాత్మిక అనుభవం దొరకదు

జీవిత వాస్తవాలు చేసే 'కఠినమైన మరియు రాజీలేని హక్కుగా కోరే అభ్యర్థనలకు ఒక ప్రతిచర్య', 'నూతన మానవాళిని ఉల్లాసపరచి, శక్తివంతం చేసే ఆధ్యాత్మిక అనుభవం' కాజాలదు. జీవన గమనానికి సర్దుబాటు చేసుకునే సామర్థ్యం లేనివారు, జీవిత వాస్తవాలనుండి వెనుకంజవేసి, తమ స్వీయ నిర్మితమైన 'భ్రాంతుల కోటలో' ఆశ్రయం పొందుతూ రక్షణను కోరుకునే వైఖరి కలిగి ఉంటారు. అటువంటి స్పందన, జీవితం హక్కుగా కోరే అభ్యర్థనల నుండి వేర్పాటు అస్తిత్వాన్ని రక్షించుకొని, దానిని (వేర్పాటు అస్తిత్వాన్ని) శాశ్వతంగా ఉండేటట్టు చేసే ఒక ప్రయత్నమే. అది ఒక అసత్యమైన 'భద్రతాభావాన్ని మరియు స్వీయ పరిపూర్ణత భావాన్ని' కలిగించి, తద్వారా జీవిత సమస్యలకు ఒక మిథ్యా పరిష్కారాన్ని మాత్రమే ఇవ్వగలదు. అది నిజమైన, శాశ్వతమైన పరిష్కారం వైపుకు వేసే ఒక ముందడుగు కాదు సరికదా, అది నిజమైన ఆధ్యాత్మిక మార్గంనుండి ప్రక్కదారి పట్టడమే అవుతుంది కూడా. నియంత్రించలేని మరియు తాజా అయిన జీవిత కెరటాలచేత 'తన భ్రాంతిమయ ఆశ్రయాల నుండి' మానవుడు పదే పదే విసిరివేయబడుతూనే ఉంటాడు. జీవితం నుండి అలా తప్పించుకు పారిపోవడం ద్వారా తన వేర్పాటు అస్తిత్వాన్ని పరిరక్షించుకోడానికి ప్రయత్నిస్తాడు. ఆ కారణంగా మరిన్ని తాజా బాధలను కొని తెచ్చుకుంటాడు.

Para_6.3

New Humanity will not be attached to external forms

Just as a person may seek to hold on to his separative experience through escape, he may also seek to hold on to it through uncritical identification with forms, ceremonies and rituals, or with traditions and conventions. Forms, ceremonies and rituals, traditions and conventions, are in most cases fetters to the release of infinite life. If they were pliant mediums for the expression of unlimited life, they

would be an asset rather than a handicap for securing the fulfillment of divine life on earth. But they mostly have a tendency to gather prestige and claims in their own right, independently of the life they might express. When this happens, any attachment to them must eventually lead to a drastic curtailment and restriction of life.

నూతన మానవాళి బాహ్య ఆచారాలను(తంతులను) అంటిపెట్టుకొని ఉండదు

ఒక వ్యక్తి తన 'వేర్పాటు అనుభవాన్ని' భద్రపరచుకోడానికి 'జీవితం నుండి తప్పించుకు పారిపోవడం ద్వారా' ఎలా అయితే ప్రయత్నిస్తాడో, అలాగే అతడు తన వేర్పాటు అస్తిత్వాన్ని భద్రపరచుకోడానికి 'ఆచారాలు, సంప్రదాయాలు, మత నియమాలు, కర్మకాండలు, సామాజిక కట్టుబాట్లతో' గుడ్డిగా మమేకం అవ్వడం ద్వారా కూడా ప్రయత్నిస్తాడు. ఆచారాలు, సంప్రదాయాలు, మత నియమాలు, కర్మకాండలు, సామాజిక కట్టుబాట్లు 'అనంతమైన జీవితం విడుదల కావడానికి' చాలా సందర్భాలలో ప్రతిబంధకాలే అవుతాయి. అవి గనుక 'అపరిమితమైన జీవనం యొక్క వ్యక్తీకరణకు తగినట్లుగా మలచగలిగే మాధ్యమాలుగా ఉండి ఉన్నట్లయితే', అవి ఈ భూమి మీద దివ్య జీవనం యొక్క సాఫల్యత నెరవేరడానికి ఒక ప్రతిబంధకంగా కాకుండా, దోహదపడే ఒక వనరుగానే ఉండి ఉండేవి. కానీ అవి 'వ్యక్తం చేసే జీవితంతో సంబంధం లేకుండా', తమ సొంత ప్రతిష్ఠను, ఆధిపత్యాన్ని సమకూర్చుకోడానికే ఎక్కువగా మొగ్గు చూపుతాయి. అలా జరిగినప్పుడు, వాటితో ఏవిధమైన అనుబంధం అయినా సరే, జీవితాన్ని తీవ్రంగా కుదించడానికి మరియు నిర్బంధించడానికే ఎట్టకేలకు తప్పనిసరిగా దారి తీస్తుంది.

Page_7

Para_7.1

The New Humanity will be freed from a life of limitations, allowing unhampered scope for the creative life of the spirit; and it will break the attachment to external forms and learn to subordinate them to the claims of the spirit. The limited life of illusions and false values will then be replaced by unlimited life in the Truth; and the limitations, through which the separative self lives, will wither away at the touch of true understanding.

అయితే, నూతన మానవాళి, పరిమితులతో కూడిన జీవితం నుండి విముక్తి పొందుతుంది. తద్వారా జీవుని సృజనాత్మకమైన జీవితానికి నిరాటంకమైన అవకాశం లభిస్తుంది మరియు 'బాహ్య తంతులతో అనురక్తిని త్రెంచుకొని, వాటిని జీవుని అధీనంలో ఉంచుకోవడం ఎలాగో' జీవుడు నేర్చుకుంటాడు. అప్పుడు భ్రాంతులతోను మరియు అసత్య విలువలతోను కూడిన పరిమితమైన జీవితం యొక్క స్థానాన్ని'సత్యంలోని అపరిమిత జీవితం ఆక్రమిస్తుంది, మరియు ఏ పరిమితుల ద్వారా అయితే వేర్పాటు ఉనికి జీవిస్తుందో ఆ పరిమితులు 'నిజ అవగాహన యొక్క స్పర్శ తగలగానే' వాడిపోతాయి.

Para_7.2

Identification with narrow group is a form of limited self

Just as a person may seek to hold on to his separative existence through escape or identification with external forms, he may seek to hold on to it through identification with some narrow class, creed, sect, or religion, or with the divisions based upon sex. Here the individual may seem to have lost his separative existence through identification with a larger whole. But, infact, he is often *expressing* his separative existence through such an identification, which enables him to delight in his feeling of being separate from others who belong to another class, nationality, creed, sect, religion, or sex.

'సంకుచిత బృందంతో మమేకం అవ్వడం' అనేది పరిమిత 'నేను' యొక్క ఒక రూపమే

ఒక వ్యక్తి అతని వేర్పాటు అస్తిత్వాన్ని భద్రపరచుకోడానికి 'జీవితం నుండి తప్పించుకు పారిపోవడం ద్వారా' లేదా 'బాహ్యమైన

తంతులతో మమేకం అవ్వడం ద్వారా' ఎలా అయితే ప్రయత్నిస్తాడో, అలాగే సంకుచితమైన వర్గంతోను, ఆచారాలతోను, తెగతోను లేదా మతంతోను లేదా లింగభేధం మీద ఆధారపడిన విభజనలతోను మమేకం అవ్వడం ద్వారా కూడా ప్రయత్నించవచ్చును. ఇక్కడ, ఒక పెద్ద సమూహంతో మమేకం అవ్వడం ద్వారా తన వేర్పాటు అస్తిత్వాన్ని పోగొట్టుకున్నట్టు ఆ వ్యక్తికి అనిపించవచ్చును. కాని, వాస్తవానికి, అలా మమేకం అవ్వడం ద్వారా అతడు తన వేర్పాటు ఆస్తిత్వాన్ని తరచు *వ్యక్తపరుస్తూనే* ఉంటాడు. తద్వారా అతడు 'ఇతర వర్గానికి, జాతీయతకు, ఆచారాలకు, తెగకు, మతానికి లేదా లింగానికి చెందిన వారినుండి తాను వేరుగా ఉన్నాను' అనే ఆనందానుభూతిని పొందుతాడు.

Para_7.3

Limited self lives through opposites

Separative existence derives its being and strength from identifying itself with one of the opposites and contrasting itself with the others. An individual may seek to protect his separate existence through identification with one ideologyrather than another or with his conception of good as contrasted with his idea of evil. What results from identification with narrow groups or limited ideals is not a real merging of the separative self but only a semblance of it. A real merging of the limited self in the ocean of universal life involves complete surrender of separative existence in all its forms.

పరిమితమైన 'నేను' 'పరస్పర వ్యతిరేకతల' ద్వారా మనుగడ సాగిస్తుంది

పరస్పర వైరుధ్యాలలోఏదో ఒకదానితో తాదాత్మ్యం చెందడం ద్వారా మరియు ఇతరమైన దానితో తనను తాను వేరుపరచుకోవడం ద్వారా 'వేర్పాటు అస్తిత్వం' తన ఉనికిని ఆవిష్కరించుకుని బలం పుంజుకుంటుంది. ఒక వ్యక్తి, ఒక ఆలోచనా ధోరణికి బదులు మరొక ఆలోచనా ధోరణితో లేదా అతను చెడు అని భావించిన దానితో కాకుండా, మంచి అని భావించిన దానితో మమేకం అవ్వడం ద్వారా అతని వేర్పాటు అస్తిత్వాన్ని పరిరక్షించుకోడానికి ప్రయత్నించవచ్చును. సంకుచితమైన బృందాలతో లేదా పరిమితమైన ఆదర్శాలతో మమేకం అవ్వడం ద్వారా వచ్చే ఫలితం 'వేర్పాటు నేను' యథార్థంగా విలీనమైనట్టు కాదు, అది దానిని (నేనును నిజంగా విలీనం చేసుకొనే ప్రక్రియను) పోలి ఉండేది మాత్రమే. 'విశ్వ జీవనం అనే మహాసాగరంలో 'వేర్పాటు అస్తిత్వం యొక్క అన్ని రూపాలు పూర్తిగా అర్పింపబడడమే' పరిమితమైన నేను యొక్క యథార్థమైన విలీనం అవుతుంది.

Page_8

Para_8.1

Hope forthe future

The large mass of humanity is caught up in the clutches of separative and assertive tendencies. For one who is overpowered by the spectacle of these fetters of humanity, there is bound to be nothing but unrelieved despair about its future. One must look deeper into the realities of the day if one is to get a correct perspective on the present distress of humanity. The real possibilities of the New Humanity are hidden to those who look only at the surface of the world situation, but they exist and only need the spark of spiritual understanding to come into full play and effect. The forces of lust, hate, and greed produce incalculable suffering and chaos. However, the one redeeming feature about human nature is that even in the midst of disruptive forces there invariably exists some form of love.

భవిష్యత్తుపై ఆశ

జన బాహుళ్యంలో అధిక శాతం మంది ప్రజలు 'వేర్పాటుతనం' అనే వైఖరుల గుప్పెట్లోను మరియు 'తమను తాము

ధృవీకరించుకొనే' వైఖరుల గుప్పెట్లోను తగులుకొని ఉంటారు. 'మానవాళి యొక్క ఈ సంకెళ్ళు'(వేర్పాటు భావం) అనే తమాషాకు లొంగిపోయిన వానికి, తన భవిష్యత్తు గురించి ఉపశమనం లేని నిరాశే తప్ప మరేమీ మిగలదు. మానవాళి యొక్క ప్రస్తుత దుస్థితి గురించి సరియైన దృక్పథాన్ని పొందాలంటే, సంబంధిత వ్యక్తి తప్పనిసరిగా వాస్తవాలలోకి లోతుగా చూసి తీరాలి. ప్రపంచ పరిస్థితులను పై పైన మాత్రమే చూసే వారు నూతన మానవాళి యొక్క సంభవనీయతను చూడలేరు. అయినప్పటికీ, నూతన మానవాళి యొక్క సంభవనీయతకు అవకాశం ఉంటూనే ఉంటుంది; అది పూర్తిగా కార్యరూపం దాల్చడానికి కావలసిందల్లా ఆధ్యాత్మిక అవగాహన అనే నిప్పు రవ్వ మాత్రమే. కామం, ద్వేషం, దురాశ అనే శక్తులు చెప్పనలవి కాని బాధను, గందరగోళాన్ని సృష్టిస్తాయి. అయితే, మానవ స్వభావంలో 'ఉపశమనం కలిగించే ఒక లక్షణం'(సుగుణం) ఉంది. అది ఏమిటంటే, అతడు వినాశకర శక్తుల మధ్యలోనే ఉంటున్నా కూడా, ఏదో ఒక రూపంలో అతనిలో ప్రేమ నెలకొని ఉంటుంది.

Para_8.2

Love must be free from limitations

Even wars require cooperative functioning, but the scope of this cooperative functioning is artificially restricted by identification with a limited group or ideal. Wars often are carried on by a form of love, though it is a love that has not been understood properly. In order that love should come into its own, it must be untrammeled and unlimited. Love does exist in all phases of human life; but it is latent or is limited and poisoned by personal ambition, racial pride, narrow loyalties and rivalries, and attachment to sex, nationality, sect, caste, or religion. If there is to be a resurrection of humanity, the heart of man will have to be unlocked so that a new love is born into it-a love that knows no corruption and is entirely free from individual or collective greed.

ప్రేమ పరిమితులు లేకుండా ఉండాలి

యుద్ధాలలో సైతం 'సహకారంతో కూడిన నిర్వహణ' అవసరమవుతుంది. కాని, సహకారంతో కూడిన ఈ నిర్వహణ యొక్క పరిధి 'ఒక పరిమితమైన సమూహంతో లేక ఆదర్శంతో మమేకం అవ్వడం' ద్వారా, కృత్రిమంగా పరిమితం చేయబడుతుంది. ప్రేమ యొక్క ఏదేని ఒక రూపం వలననే తరచూ యుద్ధాలు నిర్వహింపబడినప్పటికీ, ఆ ప్రేమ 'సరిగా అవగాహన చేసుకోబడని ప్రేమయే' అయి ఉంటుంది. ప్రేమ ప్రభావశీలం కావాలి అంటే, అది తప్పనిసరిగా ఆటంకం లేనిది మరియు పరిమితులు లేనిది అయి ఉండాలి. మానవ జీవితం యొక్క అన్ని దశలలోనూ ప్రేమ ఉంటుంది. అయితే, అది అంతర్లీనంగానే ఉంటుంది లేదా 'ఉన్నత స్థితిని పొందాలనే వ్యక్తిగత కోరిక, జాత్యహంకారం, సంకుచిత విశ్వాస పాత్రత లేదా విరోధభావం, లింగవివక్ష, జాతీయత, తెగ, కులం, మతం మొదలగు వాటితో జోడించబడడం' మొదలగు వాటిచే విషపూరితం చేయబడి ఉంటుంది మరియు పరిమితం చేయబడి ఉంటుంది. మానవాళి యొక్క పునర్జీవనం సుసాధ్యం అవ్వాలంటే, 'దోషమెరుగనిది' మరియు 'వ్యక్తిగతమైన లేదా సామూహికమైన దురాశ లేశమాత్రమైనా లేనిది' అయిన ఒక క్రొత్త ప్రేమ జనించడానికి గాను మానవుని హృదయం తెరవబడాలి.

Para_8.3

Love essentially self-communicative

The New Humanity will come into existence through a release of love in measureless abundance, and this release of love can come through the spiritual awakening brought about by the Perfect Masters. Love cannot be born of mere determination; through the exercise of will one can at best be dutiful. Through struggle and effort, one may succeed in assuring that one's external action is in conformity with one's concept of what is right; but such action is spiritually barren because it lacks the inward

beauty of spontaneous love.

ప్రేమ ప్రధానంగా స్వీయ ప్రసారకమైనది (ప్రేమ తనంత తానుగా ఒకరినుండి మరొకరికి ప్రసరించగలదు)

కొలవలేనంత సమృద్ధిగా 'ప్రేమ విడుదలవడం ద్వారా'నే నూతన మానవాళి అస్తిత్వంలోకి వస్తుంది. పరిపూర్ణ గురువులు సుసాధ్యం చేసే ఆధ్యాత్మిక మేలుకొలుపు ద్వారా ఈ ప్రేమ యొక్క విడుదల జరుగ గలదు. కేవలం సంకల్పం ద్వారా ప్రేమ పుట్టదు. అయితే, సంకల్పం ద్వారా ఒకడు గరిష్టంగా కర్తవ్యపరాయణునిగా ఉండగలడు. ఒకడు సంఘర్షణ ద్వారా, ప్రయత్నం ద్వారా తన బాహ్య క్రియలు 'తాను ఒప్పు అనుకున్నదానికి అనుగుణంగానే ఉండేలా' చూసుకోవడంలో సఫలీకృతుడు కావచ్చును. కాని, అటువంటి క్రియలో స్వతస్సిద్ధమైన ప్రేమకుండే ఆంతరిక సౌందర్యం లోపిస్తుంది కాబట్టి, అది ఆధ్యాత్మికంగా నిస్సారమైనదే అవుతుంది.

Para_8.4

Love has to spring spontaneously from within; it is in no way amenable to any form of inner or outer force. Love and coercion can never go together; but while love cannot be forced upon anyone, it can be awakened through love itself. Love is essentially self-communicative; those who do not have it catch it from those who have it. Those who receive love from others cannot be its recipients without giving a response that, in itself, is the nature of love. True love is unconquerable and irresistible. It goes on gathering power and spreading itself until eventually it transforms everyone it touches. Humanity will attain a new mode of being and life through the free and unhampered interplay of pure love from heart to heart.

ప్రేమ అనేది, తనకు తానుగా లోపలి నుండి పెల్లుబికి రావాలి; అది ఎటువంటి ఆంతరిక శక్తి రూపానికి గాని లేదా బాహ్యమైన శక్తి రూపానికి గాని ఏ విధంగానూ లోబడి ఉండదు. 'ప్రేమ మరియు బలవంతం (నిర్బంధం)' అనేవి ఎప్పుడూ కలిసి నడువలేవు. ప్రేమను ఏ ఒక్కరి మీదా బలవంతంగా రుద్దలేము. అయితే, ప్రేమను ప్రేమ ద్వారా మాత్రమే మేలుకొల్పవచ్చును. ప్రేమ ప్రధానంగా ఒకరినుండి మరొకరికి తనంత తానుగా ప్రసరించగలదు. 'ప్రేమ లేని వారు' 'ప్రేమను కలిగి ఉన్నవారి' నుండి ప్రేమను అందుకోగలరు. అలా ప్రేమను 'ఇతరుల నుండి అందుకున్నవారు' ఆ ప్రేమకు ప్రతిస్పందించకుండా ఉండలేరు. ఎందుకంటే, ప్రేమ యొక్క ప్రవృత్తియే అది కాబట్టి. నిజమైన ప్రేమ అజేయమైనది మరియు ప్రతిఘటించలేనిది. ఎట్టకేలకు, అది స్పృశించిన ప్రతి ఒక్కరిలో పరివర్తన తీసుకువచ్చే వరకు, అది శక్తిని ప్రొగుచేసుకొంటూ, తనను తాను విస్తరింపచేసుకుంటూ పోతుంది. ఒక హృదయం నుండి మరొక హృదయానికి స్వేచ్ఛయైన మరియు ఆటంకాలులేని 'శుద్ధమైన ప్రేమను ఇచ్చిపుచ్చుకునే క్రీడ' ద్వారానే మానవాళి ఒక క్రొత్త ఉనికిని, క్రొత్త జీవన సరళిని పొందుతుంది.

Page_9

Para_9.1

Redemption of humanity through divine love

When it is recognized that there are no claims greater than the claims of the universal Divine Life - which, without exception, includes everyone and everything- love will not only establish peace, harmony, and happiness in social, national, and international spheres but it will shine in its own purity and beauty. Divine love is unassailable to the onslaughts of duality and is an expression of divinity itself. It is through divine love that the New Humanity will tune in to the divine plan. Divine love will not only introduce imperishable sweetness and infinite bliss into personal life but it will also make possible an era of New Humanity. Through divine love the New Humanity will learn the art of cooperative and harmonious life. It will free itself from the tyranny of dead forms and release

the creative life of spiritual wisdom; it will shed all illusions and get established in the Truth; it will enjoy peace and abiding happiness; it will be initiated in the life of Eternity.

దైవీ ప్రేమ ద్వారా మానవాళి యొక్క విమోచనం

'మినహాయింపులు లేకుండా ప్రతివానినీ, ప్రతిదానినీ తనలో ఇముడ్చుకునే' విశ్వాత్మక దైవీ జీవితం యొక్క అధికారాలకంటే గొప్పవైన అధికారాలేవీ లేవని గుర్తింపబడినప్పుడు, '' సామాజిక, జాతీయ, అంతర్జాతీయ రంగాలలో' శాంతిని, సమన్వయాన్నీ మరియు ఆనందాన్నీ ప్రేమ స్థాపిస్తుంది; అంతే కాకుండా, అట్టి ప్రేమ తన స్వీయ స్వచ్ఛతతోనూ మరియు స్వీయ సౌందర్యంతోను ప్రకాశిస్తుంది కూడా. దైవీ ప్రేమ ద్వంద్వం యొక్క దాడులకు అజేయంగా నిలబడుతుంది మరియు అది సాక్షాత్తు దివ్యత్వం యొక్క వ్యక్తీకరణయే అవుతుంది కూడా. ఈ దైవీ ప్రేమ ద్వారానే నూతన మానవాళి దైవీ ప్రణాళికను అవగాహన చేసుకొంటుంది. దైవీ ప్రేమ 'ఎప్పటికీ చెడిపోని మాధుర్యాన్నీ మరియు అనంతమైన ఆనందాన్నీ వ్యక్తిగత జీవితంలోకి ప్రవేశ పెడుతుంది. అంతేకాకుండా, అది 'నూతన మానవాళి' యొక్క ఒక శకాన్ని సుసాధ్యం చేస్తుంది. దైవీ ప్రేమ ద్వారా నూతన మానవాళి 'సహకారంతోనూ, సమన్వయంతోనూ జీవించడమనే' కళను నేర్చుకుంటుంది. నూతన మానవాళి మృతప్రాయమైన ఆచారాల నియంతృత్వం నుండి తనకు తానుగా స్వేచ్ఛను పొందుతుంది మరియు ఆధ్యాత్మిక వివేకం యొక్క సృజనాత్మక జీవితాన్నివిడుదల చేస్తుంది; అన్ని విధాలైన భ్రాంతులను విడనాడి సత్యంలో సుస్థాపితమౌతుంది; అది శాంతిని మరియు శాశ్వతమైన ఆనందాన్నీఆస్వాదిస్తుంది; మరియు 'శాశ్వతత్వం యొక్క జీవనం' లోనికి ప్రవేశపెట్టబడుతుంది కూడా.

Selfishness

స్వార్థం

Page_10

The quality or state of being selfish; lack of consideration for other people. A concern for one's own welfare or advantage at the expense of or in disregard of others : excessive interest in oneself- Dictionary meaning

(తన మేలు గురించి మాత్రమే యోచన చేసే గుణం. దృష్టి అంతా తన ఆసక్తి మీదే ఉంటుంది, ఇతరులను పట్టించుకోదు.)

Para_10.1

Analysis of selfishness

Selfishness comes into existence owing to the tendency of desires to find fulfillment in action and experience. It is born of fundamental ignorance about one's own true nature. Human consciousness is clouded by the accumulation of various types of impressions deposited by the long course of the evolution of consciousness. These impressions express themselves as desires, and the range of the operation of consciousness is strictly limited by these desires. The *sanskaras,* or impressions, form an enclosure around the possible field of consciousness. The circle of sanskaras constitutes that limited area in which alone the individual consciousness can be focused.

స్వార్థం యొక్క విశ్లేషణ

కోరికలకు 'తమను తాము వ్యక్తపరచుకోవాలి మరియు తమను అనుభవంలోకి తెచ్చుకోవాలి' అనే వైఖరి ఉంటుంది. ఈ

వైఖరియే స్వార్థం ఉనికిలోకి రావడానికి కారణం. వ్యక్తి యొక్క స్వీయ నిజ స్వభావం గురించిన ప్రాథమిక అజ్ఞానం నుండే స్వార్థం పుడుతుంది. సుదీర్ఘమైన చైతన్య పరిణామ క్రమంలో ప్రోగుపడిన పలు రకాల సంస్కారాలు మానవుని చైతన్యాన్ని మసకబారుస్తాయి. ఈ సంస్కారాలు తమను తాము 'కోరికలు'గా వ్యక్తపరచుకుంటాయి. చైతన్యం యొక్క 'వ్యవహార పరిధి' ఈ కోరికల చేత కచ్చితంగా పరిమితం చేయబడుతుంది. ఈ *సంస్కారాలు* లేదా ముద్రలు చైతన్యం యొక్క సాధ్యమయ్యే 'వ్యవహార పరిధి' చుట్టూ ఒక కంచెను ఏర్పాటుచేస్తాయి. 'ఏ పరిమిత పరిధిలో అయితే వ్యక్తిగత చైతన్యం లగ్నమవ్వగలదో' ఆ పరిధియే ఈ సంస్కారాల వలయం అవుతుంది.

Para_10.2

With some of the desires action is merely latent, but others can actually translate themselves into action. The capacity of a desire to find expression in conduct depends upon the intensity and the amount of sanskaras connected with it. To use a geometric metaphor, we might say that when a desire passes into action, it traverses a distance that is equal to the radius of a circle describing the boundary of the sanskaras connected with it. When a desire gathers sufficient strength, it projects itself into action in order to get fulfilled.

కొన్ని కోరికలు అంతర్లీనంగానే వ్యక్తమౌతాయి. కాని, ఇతర కోరికలు తమను తాము కార్యరూపంలోనికి వాస్తవంగా మార్చుకోగలవు. 'ప్రవర్తనలో (కార్య రూపంలో) వ్యక్తం కావడం' అనే ఒక కోరిక యొక్క సామర్థ్యం, దానితో ముడిపడి ఉన్న సంస్కారాల తీవ్రత మరియు వాటి పరిమాణాన్ని బట్టి ఉంటుంది. రేఖాగణిత సంబంధమైన ఉపమానాన్ని వాడి ఇలా చెప్పవచ్చును: 'ఒక కోరిక కార్యరూపంలో వ్యక్తమైనప్పుడు' అది (కోరిక) సంబంధిత సంస్కారాల సరిహద్దును నిర్ణయించే 'ఒక వృత్తం యొక్క వ్యాసార్ధానికి సమానమైన దూరం' ప్రయాణిస్తుంది. ఒక కోరిక తగినంత శక్తిని సమీకరించుకున్నప్పుడు, అది తనంత తానుగా ముందుకు త్రోసుకుని వచ్చి, సాఫల్యతను సాధించడానికి గాను కార్యరూపం దాలుస్తుంది.

Para_10.3

Wanting ends in dissatisfaction

The range of selfishness is equal to the range of desires. Owing to the hindrance of multifarious desires, it becomes impossible for the soul to find free and full expression of its true being; and life becomes self-centered and narrow. The entire life of the personal ego is continually in the grip of wanting, that is, an attempt to seek fulfillment of desires through things that change and vanish. But there can be no real fulfillment through transient things. The satisfaction derived from the fleeting things of life is not lasting, and the wants of man remain unfulfilled. There is thus a general sense of dissatisfaction accompanied by all kinds of worries.

'కోరుకోవడం' అసంతృప్తితోనే ముగుస్తుంది

'స్వార్థం యొక్క పరిధి' కోరికల పరిధికి సమానంగా ఉంటుంది. బహువిధములైన కోరికలు అనే ఆటంకం కారణంగా, ఆత్మకు తన నిజ అస్తిత్వాన్ని స్వేచ్ఛగా మరియు పూర్తిగా వ్యక్తపరచడం అసాధ్యం అవుతుంది; మరియు జీవితం స్వార్థం అవుతుంది, సంకుచితం అవుతుంది కూడా. వ్యక్తిగత అహం యొక్క యావత్ జీవితం 'కోరుకోవడం' యొక్క గుప్పెట్లోనే నిరంతరాయంగా చిక్కుకొని ఉంటుంది, అనగా 'మార్పు చెందుతూ, అదృశ్యమైపోయే విషయాల ద్వారా కోరికలను తీర్చుకోడానికి చేసే

ప్రయత్నమే' అది. కాని, అటువంటి క్షణభంగురమైన విషయాల ద్వారా నిజమైన సాఫల్యత సాధ్యం కాదు. అనిత్యమైన విషయాల ద్వారా జీవితంలో పొందే సంతృప్తి శాశ్వతంగా ఉండదు మరియు మానవుని కోరికలు తీరకుండా మిగిలే ఉంటాయి. ఆ విధంగా, అన్ని రకాల ఆందోళనలతో పాటు ఒక అసంతృప్తి భావన వెంటాడుతుంది.

Page_11

Para_11.1

Lust, greed, anger

The chief forms in which the frustrated ego finds expression are lust, greed, and anger. Lust is very much like greed in many respects; but it differs in the manner of its fulfillment, which is directly related to the gross sphere. Lust finds its expression through the medium of the physical body and is concerned with the flesh. It is a form of entanglement with the *gross* sphere.* Greed is a state of restlessness of the heart, and it consists mainly of craving for power and possessions. Possessions and power are sought for the fulfillment of desires. Man is only partially satisfied in his attempt to have the fulfillment of his desires, and this partial satisfaction fans and increases the flame of craving instead of extinguishing it. Thus greed always finds an endless field of conquest and leaves the individual endlessly dissatisfied. The chief expressions of greed are related to the emotional part of man. It is a form of entanglement with the *subtle* sphere.

కామం, దురాశ, క్రోధం

ఆశాభంగం చెందిన అహం 'కామం, దురాశ, క్రోధం' అనే ప్రధాన రూపాలలో వ్యక్తమవుతుంది. కామం అనేక విధాలుగా దురాశను పోలి ఉంటుంది, కాని సాఫల్యతను పొందే (తీర్చుకునే) తీరులో వీటి మధ్య వ్యత్యాసం ఉంటుంది. కామం యొక్క సాఫల్యత అనేది ప్రత్యక్షంగా స్థూల భువనానికే చెందినది. కామం అనేది భౌతిక శరీరం అనే మాధ్యమం ద్వారా వ్యక్తమౌతుంది మరియు అది శరీరానికి సంబంధించినది. కామం, అనేది 'స్థూల భువనంతో ముడిపడి ఉండే ఒక రకమైన చిక్కు'. దురాశ అనేది 'హృదయం యొక్క అస్థిమిత స్థితి'. అధికారంకోసం, వస్తు సంపదల కోసం వాంఛను కలిగి ఉండడమే దురాశ అంటే. వస్తు సంపదల కోసం మరియు అధికారం కోసం సాగే అన్వేషణ 'కోరికల సాఫల్యానికే'. మానవుడు తన కోరికలను తీర్చుకోవడానికి చేసే ప్రయత్నంలో పాక్షికంగా మాత్రమే సంతృప్తిని పొందుతాడు. ఈ పాక్షిక సంతృప్తి, వాంఛ అనే జ్వాలను నిర్మూలించడానికి బదులు, దానిని మరింత రగిలించి పెంచుతుంది. ఆ విధంగా దురాశ 'ఎప్పుడూ ఇంకనూ వశం చేసుకోవలసిన క్షేత్రాలను' అంతులేకుండా కనుగొంటూనే ఉంటుంది మరియు సంబంధిత వ్యక్తిని అనంతమైన అసంతృప్తిలో వదిలివేస్తూనే ఉంటుంది. దురాశ యొక్క ప్రధాన వ్యక్త రూపాలు మానవుని భావోద్వేగ అంశానికి సబంధించినవై ఉంటాయి. దురాశ అనేది, *సూక్ష్మ* భువనంతో ముడిపడి ఉండే ఒక రకమైన చిక్కు.

Para_11.2

Anger is the fume of an irritated mind. It is caused by the thwarting of desires. It feeds the limited ego and is used for domination and aggression. It aims at removing the obstacles existing in the fulfillment of desires. The frenzy of anger nourishes egoism and conceit, and it is the greatest benefactor of the limited ego. Mind is the seat of anger, and its expressions are mostly through the activities of the mind. Anger is a form of entanglement with the *mental* sphere. Lust, greed, and anger respectively have body, heart, and mind as their vehicles of expression.

'క్రోధం' అనేది చిటపటలాడే మనస్సు వెళ్లగక్కే సెగయే. 'కోరికలను తీర్చుకునే ప్రక్రియను' ఆటంకపరచడం వలన ఇది

పుడుతుంది. ఇది పరిమిత ఆహాన్ని పెంచి పోషిస్తుంది మరియు ఇది ఇతరుల మీద పెత్తనం చేయడానికి, దాడి చేయడానికి వినియోగింపబడుతుంటుంది. దీని లక్ష్యం 'కోరికలను తీర్చుకోవడంలో ఉండే ఆటంకాలను తొలగించడమే'. క్రోధం అనే వీరావేశం అహంభావాన్ని మరియు దురహంకారాన్ని పెంచి పోషిస్తుంది. పరిమిత అహానికి అత్యంత గొప్ప ఉపకారి ఇది. మనస్సు క్రోధానికి పీఠం. క్రోధం యొక్క వ్యక్తీకరణలన్నీ మనస్సు యొక్క కార్యకలాపాల ద్వారానే సంభవిస్తాయి. క్రోధం అనేది, మానసిక భువనంతో ముడిపడి ఉండే ఒక రకమైన చిక్కు. కామం, దురాశ మరియు క్రోధాల వ్యక్తీకరణకు వరుసగా శరీరం, హృదయం మరియు మనస్సులు వాహకాలుగా వ్యవహరిస్తాయి.

Para_11.3

Vicious circle (a chain of events in which the response to one difficulty creates a new problem that aggravates the original difficulty)

Man experiences disappointment through lust, greed, and anger; and the frustrated ego, in its turn, seeks further-gratification through lust, greed, and anger. Consciousness is thus caught up in a vicious circle of endless disappointment. Disappointment comes into existence when lust, greed, or anger is thwarted in its expression. It is thus a general reaction of gross, subtle, and mental entanglements. It is a depression caused by the nonfulfillment of lust, greed, and anger, which together are coextensive with selfishness. Selfishness, which is the common basis of these three ingredient vices, is thus the ultimate cause of disappointment and worries. It defeats itself. It seeks fulfillment through desires but succeeds only in arriving at unending dissatisfaction.

విష వలయం

కామం, దురాశ మరియు క్రోధాల ద్వారా మానవుడు ఆశాభంగాన్నే అనుభవిస్తాడు. అలా ఆశాభంగాన్ని పొందిన అహం 'కామం, దురాశ మరియు క్రోధం' ద్వారా మరింత సంతృప్తిని పొందడం కోసం తన వంతుగా ప్రయత్నిస్తుంది. ఆ విధంగా, చైతన్యం 'అంతులేని ఆశాభంగం' అనే విష వలయంలో చిక్కుకుంటుంది. కామం గాని, దురాశ గాని మరియు క్రోధం గాని వ్యక్తం కాకుండా అడ్డగింపబడినప్పుడు ఆశాభంగం పుడుతుంది. ఆ విధంగా, ఆశాభంగం అనేది స్థూల, సూక్ష్మ, మానసిక చిక్కుల పట్ల ఏర్పడే సాధారణ ప్రతిస్పందనయే అవుతుంది. స్వార్థంతో పాటు సమానంగా మనుగడ సాగించే కామం, దురాశ మరియు క్రోధాలను తీర్చుకునే ప్రక్రియకు ఆటంకం కలిగినప్పుడు ఏర్పడే కుంగుబాటే ఈ ఆశాభంగం. ఆ విధంగా, ముడి పదార్థాలైన ఈ మూడు దుర్గుణాలకూ ఉమ్మడి మూలం అయిన స్వార్థమే 'ఆశాభంగానికి మరియు ఆందోళనలకు' అంతిమ కారణమౌతుంది. స్వార్థం తనను తానే ఓడించుకుంటుంది. అది (స్వార్థం) కోరికల ద్వారా సాఫల్యతను పొందడానికి ప్రయత్నిస్తుంది. కానీ, అంతులేని ఆశాభంగాన్ని పొందడంలో మాత్రమే అది సఫలమౌతుంది.

Page_12

Para_12.1

Road to happiness

Selfishness inevitably leads to dissatisfaction and disappointment because desires are endless. The problem of happiness is therefore the problem of dropping one's desires. Desires, however, cannot be effectively overcome through mechanical repression. They can be annihilated only through Knowledge. If you dive deepin the realm of thoughts and think seriously for just a few minutes, you will realize the emptiness of desires. Think of what you have enjoyed all these years and what you have suffered. All that you have enjoyed through life is today nil. All that you have suffered through

life is also nothing in the present. All was illusory.

ఆనందానికి మార్గం

కోరికలు అంతులేనివి కాబట్టి, స్వార్థం అసంతృప్తికి మరియు ఆశాభంగానికే అనివార్యంగా దారి తీస్తుంది. కనుక, ఆనందం అనే సమస్య 'ఒకని కోరికలను వదిలించుకునే సమస్యయే' అవుతుంది. అయితే, యాంత్రికంగా అణగదొక్కడం ద్వారా కోరికలను అధిగమించడం సాధ్యం కాదు. కోరికలను నిర్మూలించడం అనేది జ్ఞానం ద్వారా మాత్రమే సాధ్యం అవుతుంది. ఆలోచనల ప్రపంచపు లోతుల్లోకి దూకి, కొన్ని నిమిషాలపాటు గంభీరంగా ఆలోచించినట్లయితే, నీవు కోరికల డొల్లతనాన్ని తెలుసుకోగలవు. నీవు ఇన్ని సంవత్సరాల పాటు అనుభవించిన ఆనందం గురించి మరియు బాధల గురించి ఒకసారి ఆలోచించు. జీవితంలో ఇప్పటివరకు నీవు ఆస్వాదించినదంతా ఈ రోజు శూన్యమే కదా! (లేదు కదా). అలాగే, జీవితంలో నీవు ఇప్పటివరకు అనుభవించిన బాధ అంతా వర్తమానంలో శూన్యమే కదా! అదంతా భ్రాంతిమయమే.

Para_12.2

It is your right to be happy, and yet you create your own unhappiness by wanting things. Wanting is the source of perpetual restlessness. If you do not get the thing you want, you are disappointed. And if you get it, you want more and more of it and become unhappy. Say "I do not want anything" and be happy. The continuous realization of the futility of wants will eventually lead you to Knowledge. This Self-knowledge will give you the freedom from wants that leads to the road to abiding happiness.

ఆనందంగా ఉండడం నీ హక్కు. అయినప్పటికీ, విషయాలను కోరుకుంటూ నీ స్వీయ దుఃఖాన్ని నీవే సృష్టించుకుంటావు. ఈ 'కోరుకోవడమే' యెడతెగని అశాంతికి మూలం. నీవు కోరుకున్న వస్తువును పొందలేకపోయినట్లయితే నీకు ఆశాభంగం కలుగుతుంది. అలా కాకుండా, నీవు కోరుకున్నది నీకు దొరికినట్లయితే, దానిని ఇంకా, ఇంకా కోరుతూనే ఉంటావు; తద్వారా విచారాన్ని పొందుతావు. 'నాకు ఏదీ అక్కరలేదు' అనుకుని ఆనందంగా ఉండు. కోరికల నిరర్థకత్వాన్ని(విలువ లేని తనాన్ని) ఎడతెగాకుండా తెలుసుకుంటూ ఉంటే, చివరికి అది నిన్ను జ్ఞానం వైపుకు నడిపిస్తుంది. ఈ స్వీయ జ్ఞానమే నీకు కోరికలనుండి స్వేచ్ఛను ప్రసాదిస్తుంది. ఈ స్వేచ్ఛ 'శాశ్వతమైన ఆనందాన్ని' చేరుకొనే మార్గం వైపుకు దారి తీస్తుంది.

Para_12.3

Renunciation of wants

Wants should be carefully distinguished from needs. Pride and anger, greed and lust, are all different from needs. You might think, "I need all that I want," but this is a mistake. If you are thirsty in a desert, what you need is good water, not lemonade. As long as one has a body there will be some needs, and it is necessary to meet those needs. But wants are an outcome of infatuated imagination. They must be scrupulously killed if there is to be any happiness. As the very being of selfishness consists of desires, renunciation of wants becomes a process of death. Dying in the ordinary sense means parting with the physical body, but dying in the real sense means renunciation of low desires. The priests prepare people for false death by painting gloomy pictures of hell and heaven; but their death is illusory, as life is one unbroken continuity. The real death consists of the cessation of desires, and it comes by gradual stages.

కోరికలను పరిత్యజించడం (విడిచిపెట్టేయడం)

కోరికలను అవసరాల నుండి జాగ్రత్తగా వేరుపరచాలి. 'అహంకారం మరియు క్రోధం', 'దురాశ మరియు కామం' - ఇవన్నీ అవసరాలకంటే భిన్నమైనవి. "నేను కోరుకున్నవన్నీ నాకు అవసరమైనవే" అని నీవు అనుకోవచ్చును. కాని అలా అనుకోవడం

ఒక పొరపాటే అవుతుంది. ఒక ఎడారిలో నీవు దాహంతో ఉన్నప్పుడు నీకు అవసరం మంచినీరే కాని, నిమ్మరసం కాదు కదా! దేహమున్నంతవరకు ఏవో అవసరాలు ఉంటూనే ఉంటాయి. అలాంటి అవసరాలను తప్పనిసరిగా తీర్చుకోవలసిందే. కాని, 'వ్యామోహపూరితమైన ఊహల' ఫలితమే కోరికలు. ఆనందం కావాలి అనుకుంటే, కోరికలను జాగ్రత్తగా నాశనం చేసి తీరాలి. స్వార్థం అనగా 'కోరికలను కలిగి ఉండడమే' కాబట్టి, కోరికలను పరిత్యజించడం అనేది 'స్వార్థం యొక్క మరణ ప్రక్రియయే' అవుతుంది. సాధారణ భావంలో, మరణించడం అనగా భౌతిక దేహం నుండి వేరుపడడం అని అర్థం. కాని మరణించడానికి నిజమైన అర్థం 'అధమ స్థాయి కోరికలను పరిత్యజించడం'అని. అయితే, పూజారులు 'స్వర్గనరకాల గురించి విషాదంతో కూడిన చిత్రణ చేసి, ప్రజలను అసత్య మరణానికే' సన్నద్ధం చేస్తారు. కాని, జీవితం అనేది 'విరామం లేని ఒక కొనసాగింపు' కాబట్టి, వారు అనుకునే మరణం భ్రాంతిమయమైనదే అవుతుంది. నిజమైన మరణం అనగా కోరికలను పూర్తిగా నిర్మూలించడమే. అది అంచెలంచెలుగా మాత్రమే సిద్ధిస్తుంది.

Page_13

Para_13.1

Love and service

The dawn of love facilitates the death of selfishness. Being is dying by loving. If you cannot love one another, how can you love even those who torture you? The limits of selfishness are created by ignorance. When a person realizes that he can have more glorious satisfaction by widening the sphere of his interests and activities, he is heading toward the life of service. At this stage he entertains many good desires. He wants to make others happy by relieving distress and helping them. And though even in such good desires there is often an indirect and latent reference to the self, narrow selfishness has no grip over good deeds. Even good desires may, in a sense, be said to be a form of enlightened and extended selfishness; for, like bad desires, they too move within the domain of duality. But as the person entertains good desires his selfishness embraces a larger conception that eventually brings about its own extinction. Instead of merely trying to be illustrious, arresting, and possessive, he learns to be useful to others.

ప్రేమ మరియు సేవ

ప్రేమ యొక్క ఆవిర్భావం స్వార్థం యొక్క మరాణాన్ని సులభతరం చేస్తుంది. 'జీవించడం' అంటే ప్రేమించడం ద్వారా మరణిస్తూ ఉండడమే. మీలో మీరే ఒకరినొకరు ప్రేమించులేకపోయినట్లయితే, మరి మిమ్మల్ని చిత్రహింసకు గురి చేసేవాణ్ణి మీరెలా ప్రేమించగలరు? అజ్ఞానమే, స్వార్థం యొక్క హద్దులను సృష్టిస్తుంది. ఒక వ్యక్తి 'తన ఆసక్తుల పరిధిని మరియు వ్యవహారాల పరిధిని విస్తృతపరచుకోవడం ద్వారా (ఇతరుల శ్రేయస్సు గురించి కూడా ఆలోచించడం) మరింత దివ్యమైన సంతృప్తిని పొందగలను' అని అనుభవపూర్వకంగా తెలుసుకున్నప్పుడు అతడు సేవతో కూడిన జీవితం వైపు అడుగులు వేస్తున్నట్టే లెక్క. ఈ దశలో అతడు అనేక మంచి కోరికలకు చోటిస్తాడు. ఇతరులకు దుఖంనుండి ఉపశమనం కలిగించి మరియు వారికి సహాయం చేసి వారిని ఆనందింపజేయాలని అతడు కోరుకుంటాడు. అటువంటి మంచి కోరికలను తీర్చుకోవడంలో సైతం, తరచు 'నేను' గురించిన పరోక్షమైన మరియు అంతర్లీనమైన ప్రస్తావన ఉన్నప్పటికీ, 'అతడు చేసేవి మంచి పనులే కనుక వాటిమీద' సంకుచిత స్వార్థానికి ఎలాంటి పట్టు ఉండదు. ఒక భావంలో, మంచి కోరికలను సైతం 'వికసించిన మరియు విస్తరించిన స్వార్థం' యొక్క రూపాలుగా చెప్పవచ్చును. దీనికి కారణమేమిటంటే, చెడు కోరికల వలె ఇవి కూడా ద్వంద్వం యొక్క పరిధిలోనే

తిరుగుతుంటాయి. కాని, ఒక వ్యక్తి మంచి కోరికలను కలిగి ఉన్నప్పుడు, అతని స్వార్థం విశాలమైన భావనతో సాహచర్యం చేయడం వలన, అది ఎట్టకేలకు తనను తాను అంతమొందించుకుంటుంది. 'ఖ్యాతి గడించడం, ఆకట్టుకోవడం, ప్రతిదానినీ స్వంతం చేసుకోవాలనుకోవడం' కోసం ప్రయత్నించడానికి బదులు అతడు ఇతరులకు ఉపయోగపడుతూ ఉండడం ఎలాగో నేర్చుకుంటాడు.

Para_13.2

Arising of selfishness

The desires that enter into the constitution of the personal ego are either good or bad. Bad desires are ordinarily referred to as forms of selfishness, and good desires are referred to as forms of selflessness. However, there is no hard-and-fast line dividing selfishness from selflessness. Both move in the domain of duality; and from the ultimate point of view that transcends the opposites of good and bad, the distinction between selfishness and selflessness is chiefly one of range. Selfishness and selflessness are two phases of the life of the personal ego, and these two phases are continuous with each other.

స్వార్థం యొక్క పుట్టుక

వ్యక్తిగత అహం యొక్క స్వభావంలో భాగమయ్యే కోరికలు మంచివి కావచ్చు లేదా చెడ్డవి కావచ్చు. చెడు కోరికలు సాధారణంగా 'స్వార్థం యొక్క రూపాలుగా' ప్రస్తావింపబడతాయి. అలాగే మంచి కోరికలు నిస్వార్థం యొక్క రూపాలుగా ప్రస్తావించబడతాయి. అయితే, నిస్వార్థాన్నీ మరియు స్వార్థాన్నీ వేరుచేసే కచ్చితమైన రేఖ అంటూ ఏదీ ఉండదు. ఈ రెండూ ద్వంద్వం యొక్క పరిధిలోనే కదులుతూ ఉంటాయి. 'మంచి, చెడు అనే వైరుధ్యాలను అధిగమించే' అంతిమ దృష్టికోణం నుండి చూసినప్పుడు 'స్వార్థానికీ, నిస్వార్థానికీ భేదం ప్రధానంగా ఒక్కటే. అది పరిధికి సంబంధించినది మాత్రమే'. స్వార్థం, నిస్వార్థం అనేవి వ్యక్తిగత అహం యొక్క జీవితానికి సంబంధించిన రెండు దశలు. ఈ రెండు దశలు ఒకదానితో ఒకటి కలిసే కొనసాగుతాయి.

Para_13.3

Selfishness arises when all the desires are centered around the narrow individuality. Selflessness arises when this crude organization of desires suffers disintegration and there is a general dispersing of desires, with the result that they cover a much wider sphere. Selfishness is the narrowing down of interests to a limited field; selflessness is the extension of interests over a wide field. To put it paradoxically, selfishness is a restricted form of selflessness, and selflessness is the drawing out of selfishness into a wide sphere of activity.

కోరికలన్నీ సంకుచిత వ్యక్తిత్వం చుట్టూ కేంద్రీకృతమైనప్పుడు స్వార్థం పుడుతుంది. ఈ మొరటు కోరికల వ్యవస్థ విచ్ఛిన్నమైపోయి అవి చెల్లాచెదురై మరింత విస్తారమైన ప్రదేశాన్నిఆవరించినప్పుడు, నిస్వార్థం పుడుతుంది. స్వార్థం అనగా ప్రయోజనాలను ఒక పరిమితమైన క్షేత్రానికి మాత్రమే కుదించడం. నిస్వార్థం అనగా ప్రయోజనాలను ఒక విశాలమైన క్షేత్రంలోకి విస్తరింప చేయడం. దీనిని పరస్పర విరుద్ధ భావంలో చెప్పినప్పుడు, 'నిస్వార్థం యొక్క పరిమిత రూపమే' స్వార్థం అంటే. అలాగే 'మరింత విశాలమైన ప్రదేశంలో వ్యవహరించడానికి గాను విస్తరింపబడిన స్వార్థమే' నిస్వార్థం అంటే.

Para_13.4

Transformation of selfishness into selflessness

Selfishness must be transmuted into selflessness before the domain of duality is completely transcended. Persistent and continuous performance of good deeds wears out selfishness.

Selfishness extended and expressed in the form of good deeds becomes the instrument of its own destruction. The good is the main link between selfishness thriving and dying. Selfishness, which in the beginning is the father of evil tendencies, becomes through good deeds the hero of its own defeat. When the evil tendencies are completely replaced by good tendencies, selfishness is transformed into selflessness, that is, individual selfishness loses itself in universal interest. Though this self-less and good life is also bound by the opposites, goodness is a necessary step toward freedom from the opposites. Goodness is the means by which the soul annihilates its own ignorance.

స్వార్థం నిస్వార్థంగా రూపాంతరం చెందడం

ద్వంద్వం యొక్క పరిధిని పూర్తిగా అధిగమించే ముందు, స్వార్థం నిస్వార్థంగా తప్పనిసరిగా పరివర్తన చెంది తీరాలి. నిరంతరమైన మరియు ఎడతెగని మంచి చేతల ఆచరణ, స్వార్థాన్ని అంతమొందిస్తుంది. 'మంచి చేతల రూపంలో విస్తరింపబడిన మరియు వ్యక్తం చేయబడిన స్వార్థం' తన స్వీయ నాశనానికి తానే ఒక సాధనమౌతుంది. స్వార్థం 'వృద్ధి చెందడానికి మరియు క్షీణించడానికి మధ్య 'మంచి'యే ఒక ప్రధానమైన లంకె అవుతుంది. దుష్ట వైఖరులన్నింటికీ ప్రారంభంలో తండ్రిగా వ్యవహరించిన స్వార్థం, మంచి చేతలను ఆచరించడం ద్వారా చివరికి తన స్వీయ ఓటమిని సాధించే వీరుడు అవుతుంది. దుష్ట వైఖరుల స్థానాన్ని మంచి వైఖరులు పూర్తిగా ఆక్రమించినప్పుడు స్వార్థం నిస్వార్థంగా రూపాంతరం చెందుతుంది. అనగా, విశ్వాత్మక ప్రయోజనం కోసం 'వ్యక్తిగత స్వార్థం' తనను తాను పోగొట్టుకుంటుంది. ఇటువంటి నిస్వార్థమైన మరియు మంచిదైన జీవితం ఇంకనూ పరస్పర వ్యతిరేకాల చేత బంధింపబడే ఉన్నప్పటికీ, వాటి నుండి (పరస్పర వ్యతిరేకాల నుండి) స్వేచ్ఛను పొందే దిశగా 'మంచితనం' అనేది ఒక అవసరమైన ముందడుగు అవుతుంది. ఆత్మ, తన స్వీయ అజ్ఞానాన్నినిర్మూలించుకోవడంలో 'మంచితనం' ఒక సాధనం అవుతుంది.

Page_14

Para_14.1

Universal Selfhood

From the good, the soul passes on to God. Selflessness is merged into universal Selfhood-which is beyond good and bad, virtue and vice, and all the other dual aspects of *Maya* (Illusion, or Ignorance). The height of selflessness is the beginning of the feeling of oneness with all. In the state of Liberation there is neither selfishness nor selflessness in the ordinary sense, but both of these are taken up and merged into the feeling of *Selfness* for all. Realization of the unity of all is accompanied by peace and unfathomable bliss. It does not in any way lead either to spiritual stagnation or to the obliteration of relative values. Selfness for all brings about undisturbed harmony without loss of discrimination, and unshakable peace without indifference to the surroundings. This Selfness for all is not an outcome of merely subjective synthesis. It is a result of an actual attainment of union with the ultimate Reality, which includes all.

విశ్వాత్మక నేనుతనం

ఆత్మ, మంచి నుండి భగవంతుని వైపు ప్రయాణిస్తుంది. 'మంచి-చెడులకు, పాప-పుణ్యాలకు మరియు *మాయ* (మిథ్య లేక అజ్ఞానం) యొక్క ఇతర ద్వంద్వ అంశాలకు అతీతమైన విశ్వాత్మక వ్యక్తిత్వంలో' నిస్వార్థం విలీనమైపోతుంది. నిస్వార్థం యొక్క పరాకాష్ట స్థితి, 'అన్నింటితోనూ ఏకమైన భావన' మొదలవ్వడాన్ని సూచిస్తుంది. ముక్తి స్థితిలో, 'సాధారణ భావంలో మనం

అనుకునే స్వార్థం గాని, నిస్వార్థం గాని' ఉండవు; కాని, అక్కడ ఈ రెండూ (స్వార్థం, నిస్వార్థం) అందరి కొరకు ఉండే 'నేనుతనం అనే భావన'లో విలీనం చేయబడతాయి. 'అన్నింటితోనూ ఏకమైన" అనుభవ జ్ఞానంతో పాటు శాంతి మరియు ఊహకందని ఆనందం వెన్నంటి ఉంటాయి. అయితే, అది ఆధ్యాత్మిక స్తబ్ధతకు గాని, సాపేక్ష విలువలను విస్మరించడానికి గాని ఏ విధంగానూ దారి తీయదు. అందరి కొరకు ఉండే ఈ నేనుతనం 'విచక్షణను కోల్పోనట్టి ప్రశాంతమైన సమన్వయాన్ని' మరియు 'పరిసరాల పట్ల ఉదాసీనత లేనట్టి స్థిరమైన శాంతిని' సుసాధ్యం చేస్తుంది. ఈ అందరి కొరకు ఉండే నేనుతనం కేవలం 'వ్యక్తి యొక్క అంతరిక భావసమన్వయం' (harmony of ideas in accordance with individual view point)' యొక్క పర్యవసానమే కాదు. 'సర్వాన్నీ తనలో ఇముడ్చుకున్న అంతిమ సత్యంతో ఐక్యతను వాస్తవంగా సాధించడం' యొక్క పర్యవసానమే అది.

Para_14.2
Union with ultimate Reality

Open your heart by weeding out all desires and by harbouring only one longing-the longing for union with the ultimate Reality. The ultimate Reality is not to be sought in the changing things of the external environment but in one's own being. Every time your soul intends to enter your human heart, it finds the door locked and the inside too full of desires. Do not keep the doors of your hearts closed. Everywhere there is the source of abiding bliss, and yet all are miserable because of desires born of ignorance. The goal of lasting happiness shines forth fully only when the limited ego, with all its desires, finds its complete and final extinction.

అంతిమ సత్యంతో ఐక్యం

అన్ని కోరికలను ఏరి పారవేసి, "అంతిమ సత్యంతో ఐక్యం సాధించాలి" అనే ఒకే ఒక్క గాఢమైన తపనను కలిగి ఉంటూ నీ హృదయాన్ని తెరువు. 'బాహ్య పరిసరాలలో ఉండే 'మార్పులకు లోనయ్యే వస్తువులలో' అంతిమ సత్యాన్ని వెదకకూడదు; దానిని ఒకని 'స్వీయ అస్తిత్వంలోనే' వెదకాలి. నీ ఆత్మ నీ మానవ హృదయం లోనికి ప్రవేశిద్దామనుకున్న ప్రతిసారీ 'తలుపులు లోపలి నుండి గడియవేయబడి ఉన్నట్లు' మరియు 'హృదయం లోపలంతా కోరికలతో నిండిపోయి ఉన్నట్లు' కనుగొంటుంది. నీ హృదయం యొక్క తలుపులను అలా మూసి ఉంచకు. ఎడతెగని ఆనందం యొక్క మూలం అంతటా వ్యాపించి ఉంది. అయినప్పటికీ, అజ్ఞానం నుండి జనించిన కోరికల కారణంగా, అందరూ దుఃఖిస్తూనే ఉన్నారు. పరిమిత అహం- తన కోరికలన్నింటితో సహా - పూర్తిగాను మరియు ఆఖరిగాను అంతరించిపోయినప్పుడు మాత్రమే, శాశ్వత ఆనందం అనే గమ్యం పూర్తిగా ప్రకాశిస్తుంది.

Page_15

Para_15.1
Spirituality a positive attitude toward life

Renunciation of desires does not mean asceticism or a merely negative attitude to life. Any such negation of life would make man inhuman. Divinity is not devoid of humanity. Spirituality must make man more human. It is a positive attitude of releasing all that is good, noble, and beautiful in man. It also contributes to all that is gracious and lovely in the environment. Spirituality does not require the external renunciation of worldly activities or the avoiding of duties and responsibilities. It only requires that, while performing the worldly activities or discharging the

responsibilities arising from the specific place and position of the individual, the inner spirit should remain free from the burden of desires.

జీవితం పట్ల ఒక సానుకూల దృక్పథమే ఆధ్యాత్మికత

'కోరికలను పరిత్యజించడం' అంటే ఒక సన్యాసిలా జీవించడం లేక జీవితం పట్ల కేవలం ఒక ప్రతికూల దృక్పథాన్ని కలిగి ఉండడం అని అర్థం కాదు. అలా జీవితాన్ని తిరస్కరించేది ఏదైనా సరే, మానవుణ్ణి అమానుషునిగా చేసేస్తుంది. దైవత్వం అనేది మానవత్వం లేకుండా ఉండదు. ఆధ్యాత్మికత, మానవునిలోని మానవత్వాన్ని మరింతగా పెంచి తీరాలి. 'మానవునిలో ఉండే మంచివి, 'ఉదాత్తమైనవి, సౌందర్యవంతమైనవి అయిన అన్నింటినీ విడుదల చేసే ఒక సానుకూల దృక్పథమే ఆధ్యాత్మికత అంటే. పరిసరాలలో 'దయా దాక్షిణ్యములు గలవి మరియు మనోహరమైనవి అయిన వాటన్నింటికీ దోహదపడేది ఆధ్యాత్మికతయే. 'ప్రాపంచిక కార్యకలాపాలను బాహ్యంగా సన్యసించడం' లేదా 'కర్తవ్యాలనుండి మరియు బాధ్యతలనుండి తప్పించుకుకోవడం' అనేవి ఆధ్యాత్మికతకు అవసరం లేదు. ఆధ్యాత్మికతకు కావలసిందల్లా 'వ్యక్తి ఉండే నిర్దిష్ట స్థానం మరియు పరిస్థితుల కారణంగా ఎదురయ్యే ప్రాపంచిక కార్యకలాపాలను నిర్వహించేటప్పుడు లేదా బాధ్యతలను నిర్వర్తించేటప్పుడు, లోపలుండే జీవాత్మ ఎలాంటి కోరికల భారం లేకుండా ఉండాలి.

Para_15.2

Perfection consists in remaining free from the entanglements of duality. Such freedom from entanglements is the most essential requirement of unhindered creativity. But this freedom cannot be attained by running away from life for fear of entanglement. This would mean denial of life. Perfection does not consist in shrinking from the dual expressions of nature. The attempt to escape from entanglement implies fear of life. Spirituality consists in meeting life adequately and fully without being overpowered by the opposites. It must assert its dominion over all illusions-however attractive or powerful. Without avoiding contact with the different forms of life, a Perfect One functions with complete detachment in the midst of intense activity.

పరిపూర్ణత అనగా 'ద్వంద్వం యొక్క చిక్కులలో తగులుకోకుండా ఉండడమే'. అలా ఉండడమే ఆటంకాలు లేని సృజనాత్మకతకు అత్యంత ప్రధానంగా కావలసినది. కాని, చిక్కులకు భయపడి జీవితం నుండి తప్పించుకుని పారిపోవడం ద్వారా ఈ స్వేచ్ఛను సాధించుట సాధ్యం కాదు. అలా పారిపోవడం ద్వారా పొందిన స్వేచ్ఛ 'జీవితాన్ని తిరస్కరించదమే అవుతుంది. 'ప్రకృతి యొక్క ద్వంద్వ ప్రకటీకరణల నుండి వెనకడుగు వేయడం' అనేది పరిపూర్ణత కాజాలదు. 'చిక్కుల నుండి తప్పించుకోడానికి చేసే ప్రయత్నం' జీవితం పట్ల భయాన్ని సూచిస్తుంది. 'పరస్పర వ్యతిరేకాలకు లొంగిపోకుండా జీవితాన్ని తగినంతగాను మరియు పూర్తిగాను ఎదుర్కోవడమే' ఆధ్యాత్మికత అంటే. అన్ని భ్రాంతుల మీదా-అవి ఎంత ఆకర్షణీయమైనవి గాని లేక శక్తివంతమైనవి గాని అయినా సరే- ఆధ్యాత్మికత తన ఆధిపత్యాన్ని తప్పనిసరిగా చాటుకోవాలి. ఒక పరిపూర్ణుడు విభిన్న జీవ రూపాలతో ఉండే సాంగత్యాన్ని తప్పించుకోకుండా, తీవ్రమైన కార్యకలాపాలలో మునిగి ఉన్నప్పటికీ పూర్తి నిస్సంగంతో (అంటిపెట్టుకోకుండా) పని చేస్తాడు'

God and the Individual

భగవంతుడు – వ్యక్తి

(అఖండమైన భగవంతుడు – విభజనకు గురైన భగవంతునిలో అతి చిన్న ఖండమే అయిన వ్యక్తి)

Para_16.1

God is the only Reality

God is infinite. He is beyond the opposites of good and bad, right and wrong, virtue and vice, birth and death, pleasure and suffering. Such dual aspects do not belong to God. If you take God as one separate entity, He becomes one term in relational existence. Just as good is the counterpart of bad, God becomes the counterpart of not-God; and the Infinite comes to be looked upon as the opposite of the finite. When you talk of the Infinite and the finite, you are referring to them as two; and the Infinite has already become the second part of the duality. But the Infinite belongs to the nondual order of being. If the Infinite is looked upon as the counterpart of the finite, it is strictly speaking no longer infinite but a species of the finite; for it stands outside the finite as its opposite and is thus limited. Since the Infinite cannot be the second part of the finite, the apparent existence of the finite is false. The Infinite alone exists. God cannot be brought down to the domain of duality. There is only one being in reality and it is the universal Soul. The existence of the finite or the limited is only apparent or imaginary.

'ఉన్న ఒకే ఒక్క సత్యం' భగవంతుడే

భగవంతుడు అనంతుడు. 'మంచి-చెడు, ఒప్పు-తప్పు, పుణ్యం-పాపం, జననం-మరణం, సుఖం-దుఃఖం' అనే పరస్పర వ్యతిరేకాలకు అతడు అతీతుడు. అటువంటి ద్వంద్వ అంశాలతో భగవంతుడికి సంబంధం ఉండదు. నీవు గనుక భగవంతుణ్ణి ఒక ప్రత్యేక అస్తిత్వంగా తీసుకున్నట్లయితే, '**పరస్పర** సంబంధం కలిగి ఉండే అనేక అస్తిత్వాలలో' భగవంతుడు అనే శబ్దం కూడా ఒకటి అవుతుంది. ఎలా అయితే, 'చెడుకు మంచి ఒక ప్రతిరూపం అవుతుందో', అలాగే 'భగంతుడు కాని స్థితికి' భగవంతుడు కూడా ఒక ప్రతిరూపమే అవుతాడు మరియు 'అనంతం' పరిమితానికి వ్యతిరేకమైనదిగా చూడబడుతుంది. నీవు అనంతం మరియు పరిమితం గురించి మాట్లాడినప్పుడు నీవు వాటిని రెండుగానే ప్రస్తావిస్తావు; మరియు అప్పటికే నీవు అనంతాన్ని 'ద్వంద్వం యొక్క రెండవ పార్శ్వంగా చేసి మాట్లాడతావు' (ద్వంద్వానికి రెండు పార్శ్వాలు ఉంటాయి). కాని, అనంతం అనేది 'అస్తిత్వం యొక్క అద్వైత క్రమానికి' చెందినది. కచ్చితంగా చెప్పాలంటే, అనంతాన్ని పరిమితానికి ప్రతిరూపంగా చూసినప్పుడు, అది ఇక ఎంత మాత్రమూ అనంతం కాకుండా, పరిమితానికి చెందిన ఒక జాతియే అవుతుంది. అనంతం పరిమితానికి వ్యతిరేకమైనదిగా 'పరిమితానికి ఆవల' ఉంటుంది కాబట్టి అది పరిమితం అయిపోతుంది. అనంతం పరిమితంలో రెండవ భాగంగా ఉండలేదు కాబట్టి, పరిమితం యొక్క 'ఉన్నట్లు పైకి కనిపించే అస్తిత్వం' అసత్యమైనదే అవుతుంది. ఉన్నది అనంతం ఒక్కటే. భగవంతుణ్ణి, ద్వంద్వం యొక్క పరిధిలోనికి దిగజార్చడం సాధ్యం కాదు. యదార్థానికి ఉన్నదల్లా ఒక్కటే, అది విశ్వాత్మయే. పరిమితం యొక్క అస్తిత్వం 'ఉన్నట్లు పైకి కనిపించేది మాత్రమే' లేదా ఊహాజనితమైనది మాత్రమే.

Para_16.2

Apparent existence of the finite

You are infinite. You are really everywhere. But you think that you are the body, and therefore

consider yourself limited. If you think you are the body, which is sitting, you do not know your true nature. If you were to look within and experience your own soul in its true nature, you would realize that you are infinite and beyond all creation. However, you identify yourself with the body. This false identification is due to ignorance, which makes itself effective through the medium of the mind. An ordinary person thinks that he is the physical body. A spiritually advanced individual thinks that he is the subtle body. The saint thinks that he is the mind. But in none of them is the soul having direct Self-knowledge. It is not a case of pure thinking unmixed with illusion.

పరిమితం యొక్క 'ఉన్నట్లు పైకి కనిపించే' అస్తిత్వం

నీవు అనంతుడవు. యదార్థానికి నీవు అంతటా ఉన్నావు. కాని, 'శరీరమే నేను' అని నీవు అనుకుంటావు. కనుక నిన్ను నీవు పరిమితుడిగానే (పరిమితులకు లోబడిన వాడిగానే) పరిగణిస్తావు. 'ప్రస్తుతం ధరించిన ఈ శరీరమే నేను' అని నీవు అనుకున్నట్లయితే, నీ నిజ స్వభావం నీకు తెలియదు. నీవు గనుక లోపలి వైపుకు చూసుకుని నీ స్వీయ ఆత్మను 'దాని నిజ స్వభావంలో అనుభవించినట్లయితే', 'నీవు అనంతుడవు అనియు మరియు ఈ సృష్టి అంతటికీ అతీతుడవు అనియు' అనుభవపూర్వకంగా తెలుసుకుంటావు. అయితే, నీవు నీ శరీరంతోనే తాదాత్మ్యం చెందుతావు. ఈ అబద్దపు తాదాత్మ్యతకు కారణం అజ్ఞానమే. మనస్సు అనే మాధ్యమం ద్వారా అజ్ఞానం చాలా సమర్థవంతంగా పనిచేస్తుంది. ఒక సామాన్య మానవుడు 'నేను భౌతిక శరీరాన్నే' అని అనుకుంటాడు. ఆధ్యాత్మికంగా పురోగమించిన ఒక వ్యక్తి "నేను సూక్ష్మ శరీరాన్నే"అని అనుకుంటాడు. ఒక సంతు 'నేను మనస్సునే' అని అనుకుంటాడు. కాని ఈ మూడు సందర్భాలలో దేనిలోనూ కూడా ఆత్మకు ప్రత్యక్షమైన స్వస్వరూప అనుభవ జ్ఞానం ఉండదు; 'భ్రాంతిచే కలుషితం చేయబడని స్వచ్ఛమైన ఆలోచన' దేనిలోనూ ఉండదు.

Page_17

Para_17.1

The soul as Soul is infinite-aloof from mind or body-yet owing to ignorance, the soul comes under the sway of the mind and becomes a "thinker," sometimes identifying itself with the body and sometimes with the mind. From the limited point of view of a person who has not gone beyond the domain of Maya, there are numberless individuals. It seems that there are as many individuals as there are minds and bodies. In fact, there is only one universal Soul, but the individual thinks that he is different from other individuals. The one and the same Soul is ultimately behind the minds of seemingly different individuals, and through them it has the multifarious experiences of duality. The One *in* the many comes to experience itself as one *of* the many. This is due to imagination or false thinking.

ఆత్మ, పరమాత్మగా అనంతమైనది. అది మనస్సు లేదా శరీరం నుండి వేరుగా ఉంటుంది. అయినప్పటికీ, అజ్ఞానం కారణంగా ఆత్మ మనస్సు యొక్క ఏలుబడిలోకి వచ్చి, ఒక "ఆలోచనాపరుడిగా' అయిపోయి, కొన్నిసార్లు శరీరంతోనూ, మరికొన్నిసార్లు మనస్సుతోనూ తాదాత్మ్యం చెందుతుంది. మాయ యొక్క పరిధిని ఇంకనూ అధిగమించని ఒక వ్యక్తి యొక్క దృష్టి కోణంలో, వ్యక్తులు లెక్కలేనంతమంది ఉంటారు. అక్కడ ఎన్ని మనస్సులు మరియు ఎన్ని శరీరాలు ఉన్నాయో, అంతమంది వ్యక్తులు ఉన్నట్లు కూడా అనిపిస్తుంది. వాస్తవానికి, ఒకే ఒక్క విశ్వాత్మ మాత్రమే ఉన్నది. కాని, వ్యక్తి 'తాను ఇతర వ్యక్తులకంటే భిన్నమైన వాడిని' అనుకుంటాడు. అంతిమంగా, ఆ ఒకే ఒక్క పరమాత్మయే 'భిన్నమైనవిగా కనిపించే వ్యక్తుల మనస్సుల వెనుక ఉంటూ, ఆ విభిన్న మనసుల ద్వారా ద్వంద్వానికి చెందిన బహుముఖమైన అనుభవాలను పొందుతుంది. 'అందరిలో *ఉండే* ఆ ఒక్కడు' తనను తాను 'అందరిలో నేను *కూడా* ఒకడిని' అనే అనుభవాన్ని పొందుతాడు. దీనికి 'ఊహ లేదా సత్యదూరంగా ఆలోచించడమే' కారణం.

Para_17.2

Cause of false thinking

Thinking becomes false because of the interference of sanskaras accumulated during the process of the evolution of consciousness. The function of consciousness is perverted by the operation of sanskaras, which manifest themselves as desires. Through many lives, consciousness is continually being burdened by the after-effects of experience. The perception of the soul is limited by these after-effects. The thinking of the soul cannot break through the hedge created by sanskaras, and consciousness becomes a helpless captive of illusions projected by its own false thinking. This falsification of thought is present not only in cases where consciousness is partly developed but also in man, where it is fully developed.

అసత్యంగా ఆలోచించడానికి కారణం

పరిణామ క్రమంలో కూడబెట్టుకున్న సంస్కారాల జోక్యం కారణంగానే, 'ఆలోచించే ప్రక్రియ' అసత్యమయిపోతుంది. 'సంస్కారాలు పనిచేయడం కారణంగా' చైతన్యం యొక్క పనితీరు తప్పుదారి పడుతుంది. ఈ సంస్కారాలే కోరికలుగా ప్రకటితమౌతాయి. జన్మజన్మలుగా, చైతన్యం నిరంతరాయంగా 'అనుభవం యొక్క అనంతర పరిణామాల భారాన్ని' మోస్తూనే ఉంటుంది. ఆత్మ యొక్క గ్రాహ్యత (అవగాహన పరిధి) ఈ అనంతర పరిణామాల చేత పరిమితం చేయబడుతుంది. ఆత్మ యొక్క ఆలోచనా సరళి సంస్కారాలచే సృష్టింపబడిన కంచెను దాటలేదు. చైతన్యం, తన 'స్వీయ అసత్య ఆలోచనలు' విసిరే భ్రాంతుల చేతిలో నిస్సహాయమైన ఒక బందీ అవుతుంది. 'అసత్యంగా ఆలోచించడం' అనేది, చైతన్యం పాక్షికంగా వికాసం చెందిన దశలలోనే కాకుండా, 'చైతన్యం పూర్తిగా వికాసం చెందిన దశ' అయిన మానవునిలో సైతం ఉంటుంది.

Para_17.3

Scope of full consciousness

The progressive evolution of consciousness from the stone stage culminates in man. The history of evolution is the history of a gradual development of consciousness. The fruit of evolution is full consciousness, which is characteristic of man. But even this full consciousness is like a mirror covered by dust. Owing to the operation of sanskaras, it does not yield clear and true knowledge of the nature of the soul. Though fully developed, it yields not truth but imaginative construction, since its free functioning is hindered by the weight of the sanskaras. Moreover, it cannot extend beyond the cage created by its desires and therefore is limited in its scope.

పూర్తి చైతన్యం యొక్క పరిధి

రాతి దశనుండి ప్రారంభమైన చైతన్య వికాస ప్రక్రియ 'క్రమంగా పెరుగుతూ పోయి మానవునితో ముగుస్తుంది'. 'పరిణామం యొక్క చరిత్ర' అనగా నిదానంగా సాగే చైతన్య వికాసం యొక్క చరిత్రయే అవుతుంది. పరిణామం యొక్క ఫలమే ఈ 'పూర్తి చైతన్యం'. ఈ పూర్తి చైతన్యమే మానవుని విశిష్ట లక్షణం. కాని, ఈ పూర్తి చైతన్యం సైతం ధూళిచే కప్పబడిన అద్దంలా ఉంటుంది. సంస్కారాలు పనిచేస్తూ ఉన్న కారణంగా, ఈ పూర్తి చైతన్యం 'ఆత్మ యొక్క స్వభావం గురించిన స్పష్టమైన మరియు నిజమైన జ్ఞానాన్ని' ఇవ్వదు. అది పూర్తిగా వికసించినప్పటికీ, సంస్కారాల భారం వలన అది స్వేచ్ఛగా పని చేయలేదు. కనుక, అది కేవలం ఊహాజనితమైన భావననే ఇవ్వగలదు గాని సత్యాన్ని ఫలంగా ఇవ్వలేదు. అంతే కాకుండా, అది దాని కోరికలచే నిర్మింపబడిన పంజరాన్ని దాటి బయటికి విస్తరించలేదు. కనుక, ఈ పూర్తి చైతన్యం యొక్క పరిధి పరిమితంగానే ఉంటుంది.

Para_18.1

Individualization of consciousness

The boundary in which consciousness can move is prescribed by the sanskaras, and the functioning of consciousness is also determined by the desires. As desires aim at self-satisfaction, the whole consciousness becomes self-centered and individualized. The individualization of consciousness may in a sense be said to be the effect of the vortex of desires. The soul gets enmeshed in the desires and cannot step out of the circumscribed individuality constituted by these desires. It imagines these barriers and becomes self-hypnotized. It looks upon itself as being limited and separate from other individuals. It gets entangled in individualistic existence and imagines a world of manifold separateness composed of many individuals with their respective minds and bodies.

చైతన్యం వైయక్తికం అవ్వడం (వేర్వేరు వ్యక్తులకు వేర్వేరు చైతన్య స్థాయిలు ఉండడం)

'చైతన్యం ఏ సరిహద్దులో అయితే తిరుగగలదో' (WHERE) ఆ హద్దు సంస్కారాల చేతనే నిర్ణయింపబడుతుంది. అలాగే, చైతన్యం యొక్క పనితీరు(HOW) కోరికల చేత నిర్ణయింపబడుతుంది. కోరికల లక్ష్యం స్వయం-సంతృప్తియే కాబట్టి, యావత్ చైతన్యం స్వార్థపూరితమైనదిగాను మరియు వైయక్తికంగాను (వ్యక్తి ప్రత్యేకమైనది గాను) అయిపోతుంది. ఒక భావంలో, 'చైతన్యం వ్యక్తిప్రత్యేకమవ్వడం' అనేది, కోరికల సుడిగుండం యొక్క ఫలితమే అని చెప్పవచ్చును. ఆత్మ కోరికలలో చిక్కుకుంటుంది మరియు ఈ కోరికలచే నిర్మితమైన 'పరిమిత వ్యక్తిత్వం' నుండి అది బయటపడలేదు. ఆ ఆత్మ ఈ హద్దులను ఊహించుకొని, తనకు తాను స్వయం-సమ్మోహనానికి గురవుతుంది. ఆత్మ, తనను తాను పరిమితమైనదానిగా మరియు ఇతర వ్యక్తులకు భిన్నమైనదానిగా పరిగణించుకుంటుంది. ఆత్మ 'వైయక్తికమైన అస్తిత్వం'లో చిక్కుకుని, అనేకమంది వ్యక్తులతో—వారి సంబంధిత మనస్సులు మరియు శరీరాలతో పాటు—నిర్మితమైన బహుముఖమైన వేర్పాటుతనంతో కూడిన ప్రపంచాన్ని ఊహించుకుంటుంది.

Para_18.2

Separateness exists only in imagination

When the rays of the sun are made to pass through a prism, they get dispersed and become separate because of the refraction. If each of these rays had consciousness, it would consider itself as being separate from the other rays, forgetting entirely that at the source and on the other side of the prism it had no separate existence. In the same way, the one Being descends into the domain of Maya and assumes a multiplicity that does not in fact exist. The separateness of individuals does not exist in reality but only in imagination. The one universal Soul imagines separateness in itself, and out of this division there arises the thought of "I" and "mine" as opposed to "you" and "yours." Although the soul is in reality an undivided and absolute unity, it appears as being manifold and divided owing to the working of its own imagination. Imagination is not a reality. Even in its highest flight, it is a departure from truth. It is anything but the truth. The experience the soul gathers in terms of the individualized ego is all imagination. It is a misapprehension of the soul. Out of the imagination of the universal Soul are born many individuals. This is Maya, or Ignorance.

'వేర్పాటుతనం' ఊహలో మాత్రమే ఉంటుంది

సూర్య కిరణాలను ఒక పట్టకం గుండా ప్రసరింపజేసినప్పుడు, అవి చెదిరిపోతాయి మరియు వక్రీభవనం కారణంగా అవి

విడిపోతాయి కూడా. వీటిలో ప్రతి కిరణానికి చైతన్యం గనుక ఉన్నట్లయితే, అది మూలంలోను మరియు పట్టకానికి ఆవలి వైపున 'తనకు ప్రత్యేకమైన అస్తిత్వం లేనే లేదు' అనే విషయాన్ని పూర్తిగా మరచిపోయి, 'ఇతర కిరణాల నుండి తాను వేరు' అని అనుకుంటుంది. అదేవిధంగా, 'ఉన్న ఒకే అస్తిత్వం' మాయ పరిధి లోనికి దిగి వచ్చి, వాస్తవానికి ఉనికే లేని 'బహుళత్వం అనే ఉనికిని' సంతరించుకుంటుంది. వ్యక్తుల వేర్పాటుతనం వాస్తవానికి లేనే లేదు. అది కేవలం ఊహాలోనే ఉంటుంది. ఒకే విశ్వాత్మ తనలో తాను వేర్పాటుతనాన్ని ఊహించుకుంటుంది. ఈ విభజన నుండి "నీవు", నీది" అనే ఆలోచన"కు వ్యతిరేకమైన "నేను", "నాది" అనే ఆలోచన ఉద్భవిస్తుంది. ఆత్మ వాస్తవానికి అఖండమైన మరియు పరిపూర్ణమైన ఏకత్వమే అయినప్పటికీ, దాని స్వీయ ఊహ పనిచేస్తుండడం కారణంగా అది బహువిధములైనది గాను, విడిపోయినట్లుగాను కనిపిస్తుంది. ఊహ అనేది ఒక వాస్తవం కాదు. దాని అత్యున్నత స్థాయిలో సైతం, అది సత్యం నుండి దూరంగానే ఉంటుంది. అది సత్యం తప్ప ఏదైనా కావచ్చు. వైయక్తికమైన అహం పరంగా చూసినప్పుడు 'ఆత్మ ప్రోగుచేసుకున్న అనుభవమంతా' ఊహయే. అది ఆత్మ యొక్క భ్రమయే. విశ్వాత్మ యొక్క ఊహనుండి అనేకమంది వ్యక్తులు పుట్టుకొచ్చారు. మాయ లేదా అజ్ఞానం అంటే ఇదే.

Para_18.3

Objective universe

Side by side with the birth of the separate and limited individuality, there also comes into existence the objective universe. As the limited individuality has separate existence not in fact but only in imagination, the objective universe also has no independent and separate reality. It is the one universal Self appearing in the second role of manifestation through these attributes. When the soul descends into the domain of Maya, it takes upon itself the limitations of manifold existence. This self-limitation of the soul might be looked upon as its self-sacrifice on the altar of consciousness. Although it eternally remains the same infinite Absolute, it suffers a kind of *timeless* contraction through its apparent descent into the world of time, variety, and evolution. What really evolves, however, is not the soul itself but only the consciousness, which, because of its limitations, gives rise to the limited individuality.

విషయాత్మక ప్రపంచం (ఇంద్రియాల సహాయంతో గ్రహించ గల విషయాలతో కూడిన ప్రపంచం)

వేరుపడిన మరియు పరిమితమైన అస్తిత్వం యొక్క జననంతో పాటు, ప్రక్క ప్రక్కనే విషయాత్మక విశ్వం కూడా ఉనికిలోకి వస్తుంది. పరిమిత వ్యక్తిత్వానికి 'వేర్పాటు ఆస్తిత్వం' ఎలాగైతే వాస్తవంలో కాకుండా కేవలం ఊహలో మాత్రమే ఉంటుందో, అలాగే విషయాత్మక విశ్వానికి కూడా స్వతంత్రమైన మరియు యాదార్ధమైన వాస్తవికత ఉండదు. (అది కేవలం ఊహాలో మాత్రమే ఉనికి కలిగి ఉంటుంది.) ఆ ఒకే ఒక్క విశ్వాత్మయే ఈ గుణాల ద్వారా రెండవ పాత్రలో ప్రకటితమౌతుంది. ఆత్మ మాయ యొక్క పరిధిలోనికి దిగి వచ్చినప్పుడు, అది 'బహువిధమైన అస్తిత్వం' యొక్క పరిమితులను తన మీద వేసుకొంటుంది. ఆత్మ యొక్క ఈ 'స్వయం-పరిమితి'ని చైతన్య బలిపీఠం మీద, దాని స్వీయ-త్యాగంగా పరిగణించవచ్చును. ఆత్మ శాశ్వతంగా 'అనంతమైన పరిపూర్ణతగానే కొనసాగుతున్నప్పటికీ', '*కాలం*, వైవిధ్యం మరియు పరిణామాలు గల ఈ ప్రపంచంలోనికి పైకి కనిపించేలా దిగిరావడం' అనే ప్రక్రియ కారణంగా, ఆత్మ ఒక విధంగా, ఎడతెగకుండా సంకోచానికి గురవుతూనే ఉంటుంది. అయితే, పరిణామం చెందేది సాక్షాత్తు ఆత్మ కాదు, ఆత్మ యొక్క చైతన్యం మాత్రమే. ఈ చైతన్యమే తన పరిమితుల కారణంగా పరిమిత వ్యక్తిత్వానికి కారణభూతమౌతుంది.

Para_19.1

Triple entanglement and duality

The history of the limited individuality is a history of the development of a triple entanglement with mind, energy, and matter (body). Duality prevails in all these domains; and the soul gets entangled therein, although it is in essence beyond duality. Duality implies existence of opposites limiting and balancing each other through mutual tension. Good and bad, virtue and vice, are examples of such opposites. The ignorant soul enmeshed in duality is in the clutches of both good and bad. The duality of good and bad arises due to Ignorance; but once entangled with it, the soul comes under its sway.

మూడు విధాలైన చిక్కులలో తగులుకోవడం మరియు ద్వంద్వం

పరిమిత వ్యక్తిత్వం యొక్క చరిత్ర అనగా 'మనస్సు, ప్రాణశక్తి మరియు శరీరాలతో' మూడు విధాలైన చిక్కులను అభివృద్ధి చేసుకోడానికి సంబంధించిన చరిత్రయే అవుతుంది. ఈ పరిధులన్నింటిలోనూ ద్వంద్వం విస్తరించి ఉంటుంది. ఆత్మ ప్రధానంగా ద్వంద్వానికి అతీతమైనదే అయినప్పటికీ, ఆత్మ ఈ పరిధులలో చిక్కుకుపోతుంది. ద్వంద్వం అనగా 'పరస్పర ఒత్తిడి ద్వారా ఒకదానిని ఒకటి పరిమితులను కల్పిస్తూ మరియు సమతూకం చేసుకొంటూ ఉండే రెండు వైరుధ్యాల అస్తిత్వం' అని అర్థం. మంచి-చెడు, పుణ్యం-పాపం అనేవి అటువంటి వైరుధ్యాలకు ఉదాహరణలు. ద్వంద్వంలో చిక్కుకుపోయి అజ్ఞానంలో మగ్గుతూ ఉండే ఆత్మ 'మంచి, చెడు' అనే ఈ రెండింటి కబంధ హస్తాలలో బందీగా ఊటుంది. అజ్ఞానం కారణంగానే మంచి-చెడుల ద్వంద్వం పుడుతుంది. కాని, ఒక్కసారి ఆత్మ గనుక ద్వంద్వంలో చిక్కుకుంటే అది ద్వంద్వం యొక్క ఆధిపత్యం క్రిందకు వచ్చేస్తుంది.

Para_19.2

During the evolution of the triple entanglement with matter (body), energy, and mind, the ignorant soul is continually in the grip of wanting. It wants the good and bad of the gross world; it wants the good and bad of the subtle world; and it wants the good and bad of the mental world. And owing to this distinction of good and bad, wanting itself becomes good and bad. Wanting thus comes to be inevitably limited by the perpetual tension of the opposites. This gives rise to unending oscillation from one state to another without arriving at the unlimited state, which can only be discovered in the unchanging, eternal aspect of life. The Infinite is to be sought beyond the domain of duality. This becomes possible only when consciousness can emerge from the limited individuality by breaking through the barriers of sanskaras.

శరీరం, ప్రాణశక్తి మరియు మనస్సు అనే మూడు విధాలైన చిక్కుల యొక్క పరిణామ ప్రక్రియలో అజ్ఞానంలో ఉండే ఆత్మ ఎడతెగకుండా 'కోరుకోవడం' యొక్క గుప్పెట్లో చిక్కుకొని ఉంటుంది. అది స్థూల ప్రపంచానికి చెందిన మంచినీ-చెడునూ కోరుకుంటుంది, అలాగే సూక్ష్మ ప్రపంచానికి చెందిన మంచినీ-చెడునూ కోరుకుంటుంది; మరియు మానసిక ప్రపంచానికి చెందిన మంచినీ-చెడునూ కూడా కోరుకొంటుంది. మంచికి, చెడుకు ఉన్న ఈ వ్యత్యాసం కారణంగా కోరుకోవడం కూడా మంచిగాను మరియు చెడుగాను అవుతుంది. ఆ విధంగా 'కోరుకోవడం' అనే ప్రక్రియ అనివార్యంగా 'వైరుద్యాల శాశ్వత ఒత్తిడిచే' నియంత్రించబడుతుంది. అపరిమిత స్థితిని చేరుకోకుండా, ఒక స్థితి నుండి మరొక స్థితికి సాగే అంతులేని ఊగిసలాటకు ఇది(కోరుకోవడం) కారణమౌతుంది. జీవితం యొక్క మార్పులేని శాశ్వత అవస్థలో మాత్రమే అపరిమిత స్థితిని సాధించుట సాధ్యం. అనంతాన్ని ద్వంద్వం యొక్క పరిధికి ఆవలే వెదకాలి. చైతన్యం సంస్కారాల బంధనాలను త్రెంచుకుని పరిమిత వ్యక్తిత్వం

నుండి బయట పడగలిగినప్పుడు మాత్రమే ఇది(అనంతాన్ని సాధించడం) సాధ్యం అవుతుంది.

Para_19.3

Chasm between consciousness and unconsciousness

We have seen that the possible field of consciousness is limited by the sanskaras. This limitation creates a division of the human psyche into two parts. One part falls within the range of consciousness, and the other part falls beyond it. The unconscious part, in its full extent, is identical with the power that is behind matter. It is referred to as God by the orthodox religions. The ultimate Reality, which is symbolically represented through such concepts, can be known fully only by bringing the unconscious into consciousness. An extention of consciousness consists in being conscious of that which was formerly a part of the unconscious. The progressive conquest of the unconscious by the conscious culminates in *consummate* consciousness, which is unlimited in scope and unhindered in function. Between this highest state of consciousness and the limited-though full-consciousness of average humanity, there are about forty-nine degrees of illumined consciousness. They mark the important stages of growing Illumination.

చైతన్యానికి మరియు అచైతన్యానికి మధ్య ఉండే అగాధమంత వ్యత్యాసం

చైతన్యం యొక్క వ్యవహార పరిధి సంస్కారాలచే పరిమితం చేయబడుతుంది అని మనం చూశాం కదా! ఈ పరిమితి మానవ మనస్సును రెండు భాగాలుగా విభజిస్తుంది. ఒక భాగం చైతన్యం యొక్క పరిధిలోకి వస్తుంది, మరో భాగం దానికి ఆవల ఉండిపోతుంది. ఎరుకలేని భాగం, దాని పూర్తి స్థాయిలో, శరీరం (భౌతిక పదార్థానికి) వెనుక దాగి ఉండే శక్తికి సమానం అవుతుంది. సాంప్రదాయకమైన మతాలు ఈ భాగాన్నే భగవంతుడు అని పిలుస్తారు. అటువంటి భావనల ద్వారా 'సంకేతాత్మకంగా సూచించబడుతున్న అంతిమ సత్యాన్ని' పూర్తిగా తెలుసుకో గలగాలంటే, ఎరుకలేని భాగాన్ని చైతన్యం లోనికి (ఎరుకలోనికి) తీసుకురావడం ద్వారా మాత్రమే సాధ్యం అవుతుంది. 'చైతన్యాన్ని విస్తరింపజేయడమంటే, 'ఒకప్పుడు ఎరుకలేని భాగం' యొక్క ఎరుకను ఇప్పుడు పొందడమే. 'ఎరుకలేమిని అంచెలంచెలుగా ఎరుక జయించడం' అనే ప్రక్రియ 'చైతన్య సార్ధకత' అనే అత్యున్నత స్థితిని పొందుతుంది. సార్ధకతను సాదించిన చైతన్యం 'పరిధిలో అపరిమితమైనది' మరియు 'పనిచేయడంలో నిరాటంకమైనది'. 'చైతన్యం యొక్క ఈ అత్యున్నత స్థితికీ', 'సగటు మానవాళి యొక్క 'పూర్తి అయినదే అయినప్పటికీ' పరిమితులతో కూడిన చైతన్యానికీ' మధ్య సుమారు నలభై తొమ్మిది చైతన్య ప్రకాశ స్థాయిలున్నాయి. పెరుగుతున్న ప్రకాశం యొక్క ముఖ్యమైన మజిలీల ను అవి సూచిస్తాయి.

Page_20

Para_20.1

Spiritual advancement

The gulf between the clouded consciousness of average humanity and the fully illumined consciousness of a Perfect Master is created by sanskaras that give rise to egoism. These can be removed through perfect character, devotion, and selfless service; but the best results in this direction are attained through the help of a Perfect Master. Spiritual advancement consists not in the further *development* of consciousness (for it is already fully developed in man), but in the *emancipation* of consciousness from the bondage of sanskaras. Although, in essence, consciousness is the same in all the different states of existence, it can never be consummate unless it can reflect the knowledge of Infinity without the least shadow of ignorance, and also cover the whole extent of creation illumining the different spheres of existence.

ఆధ్యాత్మిక పురోగమనం

'మసక మసకగా ఉండే' సగటు మానవాళి యొక్క చైతన్యానికీ, 'పూర్తిగా ప్రకాశిస్తున్న' ఒక సద్గురువు యొక్క చైతన్యానికీ మధ్య ఉండే అగాధమంత వ్యత్యాసం సంస్కారాల చేతనే సృష్టింపబడుతుంది. ఈ సంస్కారాలే ఆహానికి కారణమౌతాయి కూడా. 'పరిపూర్ణమైన శీలం, భక్తి మరియు నిస్వార్థమైన సేవ' ద్వారా సంస్కారాలను నిర్మూలించడం సాధ్యమే. కాని ఈ దిశలో అత్యుత్తమ ఫలితాలు 'సద్గురువు యొక్క సహాయం' ద్వారానే సాధింపబడతాయి. ఆధ్యాత్మిక పురోగమనం అంటే, చైతన్యాన్ని మరింత *అభివృద్ధి* చేసుకోవడం కాదు (తొలి మానరూపాన్ని ధరించిన సమయానికే, చైతన్యం పూర్తిగా అభివృద్ధి చెంది ఉంటుంది), సంస్కారాల బంధనం నుండి చైతన్యానికి స్వేచ్ఛ *కలిగించడమే*. విభిన్న మానవ* అస్తిత్వ స్థితులన్నింటిలోనూ (అనగా స్థూల, సూక్ష్మ, మానసిక భువనాలన్నింటిలోనూ) ప్రధానంగా ఉండేది ఒకే చైతన్యం అయినప్పటికీ, అట్టి చైతన్యం అజ్ఞానం యొక్క లేశమాత్రమైన నీడ సైతం లేకుండా, అనంతత యొక్క జ్ఞానాన్ని ప్రతిబింబించేవరకు మరియు అస్తిత్వం యొక్క విభిన్న భువనాలను ప్రకాశింపజేస్తూ యావత్ విశ్వమంతటా ఆవరించేవరకు, ఎప్పటికీ సార్థకతను పొందలేదు.

(**మానవ**: Spiritual Advancement అనే sub-heading క్రింద బాబా ఈ వివరణను ఇచ్చారు. కనుక, ఈ వివరణ మానవ రూపానికి సంబంధించినదిగానే మనం తీసుకోవచ్చును. ఆ కారణంగానే, 'మానవ' అనే పదాన్ని ఇక్కడ చేర్చడం జరిగింది. రాతి రూపం నుండి మొదటి మానవ రూపం వరకు అన్ని స్థితులలోనూ చైతన్యం వృద్ధి చెందుతూనే ఉంటుంది. అది ఒకే విధంగా ఉండదు. కనుక 'ఒకే చైతన్యం అన్ని రూపాలలోనూ ఉంటుంది' అని చెప్పడం సందర్భానికి సరిపడదు. 'మొదటి మానవ రూపం పొందగానే ఆత్మకు పూర్తి చైతన్యం సంక్రమిస్తుంది కాబట్టి, మానవ రూపాలన్నింటిలోనూ ఒకే విధమైన చైతన్యం- పూర్తి చైతన్యం- ఉంటుంది అనేది బహుశా బాబా ఉద్దేశం అయి ఉండవచ్చును.)

Para_20.2

Deep sleep

Every time you go to sleep you are unconsciously united with the infinite Reality. This unification involves the extension of unconsciousness over consciousness. It thus bridges over the chasm between the unconscious and the conscious. But being unconscious of this union, you do not consciously derive any benefit from it. This is the reason why, when you wake up again from deep sleep, you become aware of the selfsame, humdrum individual; and you begin to act and experience exactly as you acted and experienced before going to sleep. If your union with the supreme Reality had been a conscious union, you would have awakened into a completely new and infinitely rich life.

గాఢ నిద్ర

నిద్రలోకి జారుకున్న ప్రతిసారీ నీవు అనంత సత్యంతో ఎరుకలేకుండానే ఏకం అవుతూ ఉంటావు. ఈ కలయికలో 'చైతన్యం మీదకు అచైతన్యం విస్తరిస్తుంది'. ఆ విధంగా ఈ కలయిక 'చైతన్యానికి మరియు అచైతన్యానికి మధ్య గల అగాధమంత వ్యత్యాసాన్ని' పూడ్చివేస్తుంది. కాని, ఈ కలయిక గురించి నీకు ఎలాంటి ఎరుక ఉండదు. ఆ కారణంగా, దీని నుండి నీవు ఎలాంటి ప్రయోజనాన్ని ఎరుకతో పొందవు. అందుకనే, గాఢనిద్ర నుండి తిరిగి మేలుకున్న తరువాత నిన్ను నీవు ఆదే వ్యక్తిగా, ఎటువంటి మార్పులేకుండా విసుగుపుట్టించే జీవితాన్ని గడిపే ఒక మానవునిగానే కనుగొంటావు. అనగా, నిద్రలోకి వెళ్ళక ముందు నీవు ఎలా వ్యవహరించావో మరియు ఎలాంటి అనుభవాన్ని పొందావో, నిద్రనుండి మేల్కొన్న తరువాత కూడా కచ్చితంగా అలాగే వ్యవహరించడం, అనుభవించడం కొనసాగిస్తావు. పరమ సత్యంతో నీ కలయిక గనుక ఎరుకతో కూడినదై ఉండి ఉన్నట్లయితే, నీవు పూర్తిగా క్రొత్తదైన మరియు అనంతంగా సుసంపన్నమైన జీవితంలోకి మేలుకొని ఉండేవాడివి.

Para_21.1

Conscious union with infinite Reality

A Perfect Master is consciously united with the infinite Reality. In his case the chasm between consciousness and unconsciousness is bridged, not by the extension of the unconscious over the conscious (as with the person who enjoys deep sleep) but by the extension of consciousness over unconsciousness. The waxing and waning of consciousness is applicable only to the limited individual. In the case of the Perfect Master, the conquest of the unconscious by the conscious is final and permanent; and therefore his state of Self-knowledge is continuous and unbroken, and remains the same at all times without any diminution. From this you can see that the Perfect Master never sleeps in the ordinary sense of the word. When he rests his body he experiences no gap in his consciousness.

అనంత సత్యంతో 'ఎరుకతో కూడిన కలయిక'

ఒక సద్గురువు అనంత సత్యంతో 'ఎరుకతో కూడిన ఐక్యత'ను అనుభవిస్తాడు. అతని విషయంలో చైతన్యానికి మరియు అచైతన్యానికి మధ్య ఉండే అగాధమంత వ్యత్యాసం పూడ్చివేయబడుతుంది. అయితే, అది గాఢనిద్రలో ఉన్న ఒక వ్యక్తి విషయంలో జరిగేటట్టుగా 'చైతన్యం మీద అచైతన్యం విస్తరించడం వలన' కాకుండా, ' అచైతన్యం మీద చైతన్యం విస్తరించడం' వలన సంభవిస్తుంది. చైతన్యం పెరగడం, తరగడం అనేది పరిమితులకు లోబడిన వ్యక్తికి మాత్రమే వర్తిస్తుంది. సద్గురువు విషయంలో ఎరుకలేనితనం మీద ఎరుక సాధించిన విజయం ఆఖరిది మరియు శాశ్వతమైనది కనుక, అతని 'స్వస్వరూపజ్ఞాన స్థితి' నిరంతరాయమైనది, అవిచ్ఛిన్నమైనది. అది ఎల్లప్పుడు తరిగి పోకుండా ఆలాగే నిలిచి ఉంటుంది. 'సద్గురువు ఎప్పుడూ నిద్ర పోడు అనగా, నిద్ర అనే పదానికున్నసాధారణ అవగాహనను అనుసరించి నిద్ర పోడు' అని దీని నుండి నీవు తెలుసుకోగలవు. అతడు తన శరీరాన్ని విశ్రమింపజేసినప్పుడు, అతని చైతన్యంలో ఎలాంటి అంతరాయాన్నీ అనుభవించడు.

Para_21.2

State of Perfection

In the state of Perfection, full consciousness becomes consummate by the disappearance of all obstacles to Illumination. The conquest of the unconscious by the conscious is complete, and the person continuously dwells in the full blaze of Illumination or as one with Illumination. He becomes Illumination itself.

పరిపూర్ణత అనే స్థితి

పరిపూర్ణతను సాధించిన స్థితిలో, దివ్య ప్రకాశానికున్న అవరోధాలన్నీ తొలగిపోవడంతో, పూర్తి చైతన్యం సార్థకం అవుతుంది. ఎరుకలేనితనం మీద ఎరుక సాధించిన విజయం పూర్తవుతుంది మరియు సంబంధిత వ్యక్తి దివ్య ప్రకాశం యొక్క పూర్తి వెలుగుతో లేదా దివ్య ప్రకాశంతో ఒకటైపోయి నిరంతరాయంగా నివసిస్తుంటాడు. అతడు సాక్షాత్తు దివ్య ప్రకాశమే అయిపోతాడు.

Para_21.3

As long as a person remains under the sway of duality and looks upon manifold experience as being true and final, he has not traversed the domain of Ignorance. In the state of final understanding, a person realizes that the Infinite, which is one without a second, is the only Reality. The Infinite pervades and includes all existence, leaving nothing as its rival. A person who has such realization has attained the highest state of consciousness. In this state the full consciousness, which is the fruit of evolution, is retained; but the limitations of sanskaras and desires are completely transcended. The limited individuality, which is the creation of Ignorance,

is transformed into the divine Individuality, which is unlimited. The illimitable consciousness of the universal Soul becomes individualized in this focus without giving rise to any form of illusion. The person is free from all self-centered desires, and he becomes the medium of the spontaneous flow of the supreme and universal will, which expresses divinity.

ఒక వ్యక్తి ద్వంద్వం యొక్క అధీనంలో ఉన్నంతవరకు మరియు బహు విధమైన అనుభవాన్ని నిజమైనదిగాను, ఆఖరిదిగాను చూసినంతవరకు అతడు అజ్ఞానం యొక్క పరిధిని ఇంకనూ దాటనట్లే లెక్క. ఒక వ్యక్తి అంతిమ అవగాహన స్థితిలో, 'అద్వితీయమైన అనంతమే' ఏకైక సత్యం అనే అనుభవజ్ఞానాన్ని పొందుతాడు. అనంతం అనేది, తనకు ప్రత్యర్థిగా ఉండేందుకు ఏ అస్తిత్వానికీ చోటివ్వకుండా, అస్తిత్వాలన్నింటా వ్యాపిస్తుంది మరియు అస్తిత్వమంతటినీ తనలోనే ఇముడ్చుకుంటుంది. అటువంటి అనుభవ జ్ఞానం ఉన్న వ్యక్తి అత్యున్నత చైతన్య స్థితిని సాధించినట్లే. ఈ స్థితిలో, పరిణామం యొక్క ఫలం అయిన పూర్తి చైతన్యం నిలుపుకోబడుతుంది, కాని సంస్కారాలు మరియు కోరికలు విధించిన పరిమితులు పూర్తిగా అధిగమింపబడతాయి. అజ్ఞానంచే సృష్టింపబడిన పరిమిత వ్యక్తిత్వం, అపరిమితమైన దైవీ వ్యక్తిత్వంగా రూపాంతరం చెందుతుంది. విశ్వాత్మ యొక్క 'పరిమితం చేయడానికి సాధ్యంకాని చైతన్యం' ఈ సత్య దృష్టిలో కేంద్రీకృతమవ్వుతూ, ఎలాంటి భ్రాంతిని ఉత్పత్తి చేయకుండానే వైయక్తికం అవుతుంది. ఇప్పుడు సంబంధిత వ్యక్తి స్వయం-సృష్టి అయిన స్వార్థపూరిత కోరికలు లేకుండా ఉంటాడు మరియు 'సర్వోత్కృష్టమైన, 'దివ్యత్వాన్ని వ్యక్తం చేయగల విశ్వాత్మకమైన సంకల్పం' స్వతస్సిద్ధంగా ప్రసరించడానికి అతడు తగిన మాధ్యమంగా వ్యవహరిస్తాడు.

Para_21.4

Individuality becomes limitless by the disappearance of Ignorance. As it is unimpaired by the separateness of Maya and unentangled in its duality, it enjoys the state of Liberation in which there is objectless awareness, pure being, and unclouded joy. Such a person has no longer any of the illusions that perplex and bewilder man. In one sense he is dead. The personal ego, which is the source of the sense of separateness, has been forever annihilated. But in another sense, he is alive forevermore with unconquerable love and eternal bliss. He has infinite power and wisdom, and the whole universe is to him a field for his spiritual work of perfecting mankind.

అజ్ఞానం అదృశ్యమవ్వగానే వ్యక్తిత్వం అపరిమితమౌతుంది. దానికి ఇప్పుడు మాయ కలిగించే వేర్పాటుతనం ఉండదు కనుక, మరియు అది ద్వంద్వం యొక్క చిక్కులలో తగులుకొని ఉండదు. కనుక, 'సాధించవలసిన లక్ష్యమంటూ ఏదీ లేదు అనే అవగాహన , స్వచ్ఛమైన అస్తిత్వం మరియు నిర్మలమైన ఆనందంతో కూడిన 'ముక్తి' స్థితిని అనుభవిస్తుంది. మానవుణ్ణి దిగ్భ్రాంతికి మరియు ఆందోళనకు గురిచేసే భ్రాంతులేవీ అటువంటి వ్యక్తికి ఇక ఎంతమాత్రమూ ఉండవు. ఒక భావంలో అతడు మరణించినట్లే. వేర్పాటుతనానికి మూలం అయిన అతని వ్యక్తిగత అహం శాశ్వతంగా నిర్మూలింపబడుతుంది. అయితే మరో భావంలో, అతడు అజేయమైన(సాటిలేని) ప్రేమతోను మరియు శాశ్వతమైన ఆనందంతోనూ సదా జీవిస్తుంటాడు. అతడు అనంతమైన శక్తిని మరియు జ్ఞానాన్ని కలిగి ఉంటాడు, మరియు 'మానవాళిని పరిపూర్ణులుగా తీర్చి దిద్దడం' అనే ఆధ్యాత్మిక కార్యాన్ని నెరవేర్చడానికి, యావత్ విశ్వం అతనికి ఒక క్రీడా క్షేత్రమే.

The Beginning and the End of Creation

సృష్టి ఆరంభం మరియు అంతం

Para_23.1

Whence and whither?

As long as the human mind does not directly experience ultimate Reality as it is, the mind is baffled in every attempt to explain the origin and purpose of creation. The ancient past seems to be shrouded in inscrutable mystery, and the future seems to be a completely sealed book. The human mind can at best make brilliant conjectures about the past and the future of the universe because it is bound by the spell of Maya. It can neither arrive at final knowledge of these points, nor can it remain content with ignorance about them. "Whence?" and "Whither?" are the two everlasting and poignant queries that make the human mind divinely restless.

'ఎక్కడి నుండి?' మరియు 'ఎక్కడికి ?'

మానవ మనస్సు అంతిమ సత్యాన్ని ఉన్నదున్నట్లుగా ప్రత్యక్షంగా అనుభవించనంత వరకు, సృష్టి యొక్క పుట్టుకను మరియు దాని ప్రయోజనాన్ని తెలుకోడానికై మనస్సు చేసే ప్రతి ప్రయత్నంలోను, అది(మనస్సు) తికమకపడుతూనే ఉంటుంది. సుదూర గతమంతా నిగూఢమైన రహస్యం మరుగునే దాగి ఉన్నట్లు అనిపిస్తుంది మరియు భవిష్యత్తు పూర్తిగా మూసి ఉంచబడిన పుస్తకంలా అనిపిస్తుంది. మనస్సు మాయ యొక్క వశీకరణలో బంధింపబడి ఉంటుంది కాబట్టి, విశ్వం యొక్క గతం గురించి మరియు భవిష్యత్తు గురించి మానవ మనస్సు మహా అయితే ప్రతిభావంతమైన ఊహలు చేయగలదంతే. మనస్సు ఈ విషయాల గురించి అంతిమ జ్ఞానాన్ని పొందజాలదు, అలా అని వీటి గురించిన అజ్ఞానంతో సంతృప్తి పడజాలదు. "ఎక్కడి నుండి?" మరియు "ఎక్కడికి?" అనేవి రెండూ మానవ మనస్సును 'భగవంతునికి సంబంధించిన అవిశ్రాంతత' కు గురి చేసే శాశ్వతమైన మరియు తీక్షణమైన ప్రశ్నలు (సందేహాలు).

Para_23.2

Beginning and end

The human mind cannot reconcile itself to infinite regress in its search for the origin of the world, nor can it reconcile itself to endless change without a goal. Evolution is unintelligible if it has no initial cause, and it is deprived of all direction and meaning if it all does not lead to a terminus. The very questions "Whence?" and "Whither?' presuppose the beginning and the end of this evolving creation. The beginning of evolution is the beginning of time, and the end of evolution is the end of time. Evolution has both beginning and end because time has both beginning and end.

ఆరంభం మరియు అంతం

ప్రపంచం యొక్క పుట్టుకను తెలుసుకోవడానికై తాను చేసే అన్వేషణలో ఎదురయ్యే అనంతమైన తిరోగమనం పట్ల మానవ మనస్సు తనను తాను సమాధానపరచుకోలేదు. అలాగే ఒక గమ్యమంటూ లేకుండా, అంతులేకుండా కొనసాగే మార్పు పట్ల కూడా తనను తాను సమాధానపరచుకోలేదు. విశ్వపరిణామానికి ఒక తొలి కారణమంటూ లేకపోయినట్లయితే, అది అర్థం కాదు. అలాగే, విశ్వపరిణామం గనుక ఒక గమ్యం వైపుకు దారితీయక పోయినట్లయితే అది ఒక దిశ మరియు అర్థం లేనిదవుతుంది. "ఎక్కడి నుండి?" మరియు "ఎక్కడికి?" అనే ఈ ప్రశ్నలు 'విశ్వపరిణామానికి ఒక ప్రారంభం మరియు ఒక అంతం ఉంది' అని ముందుగా మనం ఒప్పుకోవలసిన అవసరాన్ని సూచిస్తాయి. విశ్వపరిణామం యొక్క ఆరంభం అనగా కాలం యొక్క ఆరంభమే.

విశ్వపరిణామం యొక్క అంతం అనగా కాలం యొక్క అంతమే. కాలానికి ఆరంభం మరియు అంతం ఉన్నాయి కాబట్టి, విశ్వపరిణామానికి కూడా ఆరంభం మరియు అంతం ఉంటాయి.

Para_23.3

Mahapralaya

Between the beginning and the end of this changing world there are many cycles; but there is, in and through these cycles, a continuity of cosmic evolution. The real termination of the evolutionary process is called *Mahapralaya*, or the great annihilation of the world, when the world becomes what it was in the beginning, namely *Nothing*. The Mahapralaya of the world may be compared with the sleep of a person. Just as the varied world of experience completely disappears for the individual who is in deep sleep, the entire objective cosmos, which is the creation of Maya, vanishes into nothingness at the time of Mahapralaya. It is as if the universe had never existed at all.

మహాప్రళయం

మారిపోతూ ఉండే ఈ ప్రపంచం యొక్క ఆరంభానికి మరియు అంతానికి మధ్య అనేక కాల చక్రాలున్నాయి; అయితే, ఈ కాలచక్రాలలోనూ మరియు ఈ కాలచక్రాల గుండాను విశ్వపరిణామం అవిచ్ఛిన్నంగా కొనసాగుతూనే ఉంటుంది. ఈ విశ్వపరిణామ ప్రక్రియ యొక్క నిజమైన ముగింపును *మహాప్రళయం* లేక 'ప్రపంచం యొక్క మహా వినాశనం' అంటారు. అది సంభవించినప్పుడు ప్రపంచం 'ఆదిలో ఏదై ఉందో' అది, అనగా '*శూన్యం*' అయిపోతుంది. విశ్వం యొక్క మహాప్రళయాన్ని ఒక వ్యక్తి యొక్క నిద్రతో పోల్చవచ్చును. గాఢ నిద్రలో ఉన్న వ్యక్తికి నానావిధాలైన అనుభవాలతో కూడిన ప్రపంచం ఎలా అయితే పూర్తిగా మాయమైపోతుందో, అలాగే మాయచే సృష్టింపబడిన యావత్ దృశ్యమాన విశ్వమూ 'మహాప్రళయ' సమయంలో ఏమీ లేకుండా అదృశ్యమైపోతుంది. అది ఎలా అంటే, విశ్వం అసలు ఎప్పుడూ లేనట్లే అయిపోతుంది.

Page_24

Para_24.1

Reality is timeless and absolute

Even during the evolutionary period the universe is in itself nothing but imagination. There is in fact only one indivisible and eternal Reality, and it has neither beginning nor end. It is beyond time. From the point of view of this timeless Reality, the whole time process is purely imaginary. And the billions of years that have passed and the billions of years that are to pass do not have even the value of a second. It is as if they had not existed at all.

సత్యం నిత్యమైనది మరియు పరిపూర్ణమైనది

విశ్వపరిణామ సమయంలో సైతం విశ్వం నిజానికి ఊహ తప్ప మరేమీ కానిదే. వాస్తవానికి ఉన్నదల్లా '**అవిభాజ్యము** మరియు శాశ్వతము' అయిన **ఏకైక** సత్యం మాత్రమే. అది ఆరంభం లేనిది, అంతం లేనిది. అది కాలానికి అతీతమైనది. ఈ నిత్యమైన సత్యం యొక్క దృష్టికోణం నుండి చూసినట్లయితే, యావత్ కాల-ప్రక్రియ పూర్తిగా ఊహాజనితమైనదే అవుతుంది. గడిచిపోయిన లక్షలాది సంవత్సరాలకు మరియు ఇంకనూ గడువవలసిన లక్షలాది సంవత్సరాలకు ఒక క్షణం యొక్క విలువ కూడా ఉండదు. ఎలా అంటే, అవి అసలు ఎప్పుడూ లేనట్లే.

Para_24.2

So the manifold and evolving universe cannot be said to be a real outcome of this one Reality. If it were an outcome of this one Reality, Reality would be either a relative term or a composite being, which it is not. The one Reality is absolute.

కనుక, నానావిధమైన మరియు పరిణామం చెందుతున్న విశ్వం ఈ ఏకైక సత్యం యొక్క నిజ ఫలితం అని చెప్పలేము. ఒకవేళ అది ఈ ఏకైక సత్యం యొక్క నిజ ఫలితమే అయి ఉన్నట్లయితే, సత్యం అనేది సాపేక్ష పదమో లేక మిశ్రమ పదార్థమో అయి ఉండేది. కానీ సత్యం అది కాదు కదా! ఈ ఏకైక సత్యం పరిపూర్ణమైనది.

Para_24.3

Reality and Nothing

The one Reality includes in itself *all* existence. It is Everything, but it has Nothing as its shadow. The idea of all-inclusive existence implies that it leaves nothing outside its being. When you analyze the idea of being, you arrive by implication at the idea of that which does not exist. This idea of non-existence, or Nothing, helps you to define clearly your notion of being. The complementary aspect of Being is thus Nonbeing or Nothing. But Nothing cannot be looked upon as having its own separate and independent existence. It is nothing in itself. Nor can it, in itself, be a cause of anything. The manifold and evolving universe cannot be the outcome of Nothing taken by itself, and you have seen that it also cannot be the outcome of the one Reality. How then does the manifold and evolving universe arise?

సత్యం మరియు శూన్యం

ఏకైక సత్యం *యావత్* అస్తిత్వాన్నీ తనలో ఇముడ్చుకొని ఉంటుంది. ఈ ఏకైక సత్యం సర్వమూ అయి ఉంటుంది, కాని అది శూన్యాన్ని కూడా తన నీడగా కలిగి ఉంటుంది. 'సర్వాన్నీ తనలో ఇముడ్చుకున్న అస్తిత్వం' అనే ఈ భావం 'అది తన అస్తిత్వానికి బయట మరి దేనికీ చోటివ్వదు' అనే అంతరార్థాన్ని కూడా ఇస్తుంది. 'ఉండడం' అనే భావాన్ని విశ్లేషించినప్పుడు, 'లేకుండా ఉండడం' అనే భావనను నీవు పరోక్షంగా చేరుకుంటావు. 'అస్తిత్వలేమి లేదా శూన్యం' అనే ఈ భావన, 'ఉండడం' గురించి నీకున్న భావనను స్పష్టంగా నిర్ధారించుకోడానికి సహాయపడుతుంది. ఆ విధంగా, ఉండడానికి 'ఉండక పోవడం' లేదా 'శూన్యం' అనేది పరిపూరక అంశం అవుతుంది. అయితే, శూన్యాన్ని 'స్వంతంగా ప్రత్యేకమైన మరియు స్వతంత్రమైన అస్తిత్వం గలది' గా పరిగణించడం సాధ్యం కాదు. నిజానికి శూన్యం దానంతట అది ఏమీ కానట్టిదే. అంతేకాకుండా, దానంతట అది దేనికీ కారణం కాజాలదు కూడా. కేవలం శూన్యం స్వత్నత్రంగా 'బహువిధమైన మరియు పరిణామం చెందుతున్న' ఈ విశ్వానికి కారణం కాజాలదు. అలాగే శూన్యానికి 'ఏకైక సత్యం' కూడా కారణం కాజాలదు అని ఇప్పటికే మనం చెప్పుకున్నాం. మరి అలాంటప్పుడు బహువిధమైన మరియు పరిణామం చెందుతున్న ఈ విశ్వం ఎలా ఆవిర్భవించింది?

Para_24.4

Reality and the universe

The manifold evolving universe arises from the mixing of the one Reality and Nothing. It springs out of Nothing when this Nothing is taken against the background of the one Reality. But this should not be taken to mean that the universe is partly the outcome of the one Reality, or that it has an element of Reality. It is an outcome of Nothing and is nothing. It only *seems* to have existence. Its apparent existence is due to the one Reality, which is as it were, behind the Nothing. When Nothing is added to the one Reality, the result is the manifold and evolving universe.

సత్యం మరియు విశ్వం

ఏకైక సత్యం మరియు శూన్యముల కలయిక నుండి బహువిధమైన మరియు పరిణామం చెందుతున్నఈ విశ్వం పుడుతుంది. 'ఏకైక సత్యం నేపధ్యంగా ఉన్న శూన్యం' నుండియే ఈ విశ్వం ఉద్భవిస్తుంది. అయితే, 'ఈ విశ్వం ఏకైక సత్యం యొక్క పాక్షిక పర్యవసానమే అని ఎంతమాత్రమూ అనుకోకూడదు లేదా అది ఏకైక సత్యం యొక్క ఒక లేశం అని కూడా అనుకోకూడదు. ఈ విశ్వం శూన్యం యొక్క పర్యవసానమే మరియు అది ఏమీ కానట్టిదే. అది అస్తిత్వం కలిగి ఉన్నట్టు పైకి *కనిపిస్తుందంతే*. ఒక విధంగా చెప్పాలంటే, ఉన్నట్లు కనిపించే దాని అస్తిత్వానికి కారణం ఈ శూన్యం వెనుక దాగి ఉన్న ఏకైక సత్యమే. ఈ ఏకైక సత్యానికి శూన్యమును జోడించినప్పుడు ఏర్పడే పర్యవసామే 'బహువిధమైన మరియు పరిణామం చెందుతున్న ఈ విశ్వం'.

Page_25

Para_25.1

The one Reality, which is infinite and absolute, does not thereby suffer any modification. It is absolute and is as such entirely unaffected by any addition or subtraction. The one Reality remains what it was, complete and absolute in itself and unconcerned and unconnected with the panorama of creation that springs out of Nothing. This Nothing might be compared to the value of zero in mathematics. In itself it has no positive value, but when it is added to another number it gives rise to the many. In the same way the manifold and evolving universe springs out of Nothing when it is combined with the one Reality.

ఈ విశ్వం ఏర్పడిన పర్యవసానంగా, అనంతం మరియు పరిపూర్ణం అయిన ఏకైక సత్యం ఎలాంటి మార్పుకు లోను కాదు. అది పరిపూర్ణమైనది కనుక, దానికి మరి దేనినైనా జోడించడం వలన గాని లేక దాని నుండి మరి దేనినైనా తీసివేయడం వలన గాని ఎటువంటి మార్పుకు లోను కాదు. స్వయంగా సంపూర్ణం మరియు పరిపూర్ణం అయిన ఏకైక సత్యం, శూన్యం నుండి ఉద్భవించే సృష్టి యొక్క విశాల దృశ్యాన్ని పట్టించుకోకుండా మరియు దానితో ఎలాంటి సంబంధం లేకుండా, తన స్థితిలో ఏ విధంగానూ మార్పు లేకుండానే కొనసాగుతుంది. ఈ శూన్యమును గణితంలోని సున్నకున్న విలువతో పోల్చవచ్చును. స్వయంగా దానికి ఎలాంటి వాస్తవమైన విలువ లేదు. కానీ దానిని మరొక అంకెకు జోడించినప్పుడు అది అనేక విలువలను సంభవింపజేస్తుంది. అదే విధంగా, శూన్యమును ఏకైక సత్యముతో జోడించినప్పుడు 'బహువిధమైన మరియు పరిణామం చెందుతున్న విశ్వం ఆ శూన్యం నుండి ఉద్భవిస్తుంది.

Para_25.2

Imagined division between self and environment

The whole evolutionary process is within the domain of imagination. When in imagination the one ocean of Reality gets apparently disturbed, there arises the manifold world of separate centers of consciousness. This involves the basic division of life into the *self* and the *not-self*; or the "I" and its environment. Owing to the falseness and the incompleteness of this limited self (which is only an imagined part of a really indivisible totality), consciousness cannot remain content with eternal identification with it. Thus consciousness is trapped in ceaseless restlessness, forcing it to attempt identification with the not-self. That portion of the not-self, or the environment, with which consciousness succeeds in identifying itself gets affiliated with the self in the form of "mine." And that portion of the not-self with which it does not succeed in identifying itself becomes the irreducible environment that inevitably creates a limit and an opposition to the self.

'నేనుకు' మరియు చుట్టూ ఉండే పరిసరాలకు మధ్య విభజన ఊహాజనితమైనది మాత్రమే

యావత్ 'పరిణామ ప్రక్రియ' ఊహ యొక్క పరిధి లోనే ఉంటుంది. ఏకైక సత్య మహా సాగరం యొక్క ప్రశాంతత ఊహలో 'పైకి కనిపించేటట్టుగా చెదరగొట్టబడినప్పుడు', వేర్వేరు చైతన్య కేంద్రాలు గల బహువిధమైన ప్రపంచం ఉద్భవిస్తుంది. తత్ఫలితంగా, '*నేను*' మరియు '*నేను కానిది*' లేదా "నేను" మరియు 'నా చుట్టూ ఉండే పరిసరాలు' అనే ప్రాథమిక విభాగాలుగా జీవితం విభజింపబడుతుంది. ఈ పరిమిత నేను (ఇది యధార్థానికి అవిభాజ్యమైన సంపూర్ణతలో ఊహాజనితమైన ఒక భాగమే) అసత్యమైనది మరియు అసంపూర్ణమైనది కనుక, ఆ పరిమిత నేనుతోనే శాశ్వతంగా మమేకమై ఉండడంతో చైతన్యం తృప్తి చెందదు. ఆ విధంగా, చైతన్యం ఎడతెగని అశాంతిలో చిక్కుకుపోతుంది. తత్ఫలితంగా, చైతన్యం "తాను కానిదాని" తో తాదాత్మ్యం చెందడానికి ప్రయత్నించేలా ఒత్తిడికి గురవుతుంది. "తాను కానిది"లో లేదా చుట్టూ ఉండే పరిసరాలలో ఏ భాగంతో అయితే చైతన్యం మమేకమవ్వడంలో విజయం సాధిస్తుందో, ఆ భాగం "నాది' అనే రూపంలో నేను యొక్క అధీనంలోకి చేరిపోతుంది. అలాగే "తాను కానిది"లో ఏ భాగంతో అయితే చైతన్యం తాదాత్మ్యం చెందడంలో విఫలమౌతుందో, ఆ భాగం గెలవలేకపోయిన పరిసరాలుగా మిగిలిపోతుంది. ఇది నేనుకు ఒక పరిమితిని, ఒక ప్రతిపక్షాన్ని / వైరిపక్షాన్ని సృష్టిస్తుంది.

Para_25.3

Thus consciousness arrives not at the *termination* of its limiting duality but at its *transformation.* As long as consciousness is subject to the working of vitiating imagination, it cannot successfully put an end to this duality. All the varied attempts it makes for the assimilation of the not-self (or the environment) result merely in the replacement of the initial duality by other innumerable novel forms of the *same* duality. The acceptance and the rejection of certain portions of the environment express themselves respectively as "wanting" and "not- wanting," thus giving rise to the opposites of pleasure and pain, good and bad, and so forth. But neither acceptance nor rejection can lead to freedom from duality, and consciousness therefore finds itself engaged in ceaseless oscillation from one opposite to the other. The entire process of the evolution of the individual is characterized by this oscillation between the opposites.

ఆ విధంగా చైతన్యం, తనను పరిమితం చేసే ద్వంద్వాన్ని *అంతమొందించడానికి* బదులు, ద్వంద్వం రూపం మార్చుకునేలా చేయడంలో మాత్రమే విజయం సాధిస్తుంది. చైతన్యం గనుక, 'పనిచేస్తున్న హానికరమైన ఊహకు లోబడి ఉన్నంతవరకు, అది ఈ ద్వంద్వాన్ని విజయవంతంగా అంతమొందించలేదు. "తాను కాని దానిని" (లేదా పరిసరాలను) తనలో కలుపుకోడానికి అది చేసే విభిన్నమైన ప్రయత్నాలన్నీ, ద్వంద్వం యొక్క తొలి రూపం స్థానాన్ని కేవలం *అదే* ద్వంద్వం యొక్క అసంఖ్యాకమైన ఇతర క్రొత్త రూపాలు భర్తీ చేయడానికి మాత్రమే దారి తీస్తాయి. పరిసరాలలోని నిర్దిష్ట భాగాలు అంగీకరింపబడడం "కోరుకోవడం" రూపంలోను మరియు తిరస్కరింపబడడం "కోరుకోక పోవడం" రూపంలోను వాటంతట అవి వ్యక్తం అవుతాయి. తత్ఫలితంగా సుఖం-దుఃఖం, మంచి-చెడు మొదలగునవి ఏర్పడతాయి. కాని అంగీకరింపబడడం అయినా సరే లేదా తిరస్కరింపబడడం అయినా సరే ద్వంద్వం నుండి స్వేచ్ఛకు మాత్రం దారి తీయవు. కనుక, చైతన్యం ఒక వైరుధ్యం నుండి మరొక వైరుధ్యానికి ఎడతెగకుండా ఊగిసలాడడంలోనే నిమగ్నమై ఉంటుంది. వ్యక్తి యొక్క యావత్ పరిణామ ప్రక్రియను 'వైరుధ్యాల మధ్య ఊగిసలాట' గా వర్ణించవచ్చును.

Page_26

Para_26.1

Thorough determinism of sanskaras

The evolution of the limited individual is completely determined by the sanskaras accumulated by

him through ages; and though it is all part of imagination, the determinism is thorough and automatic. Every action and experience, howsoever ephemeral, leaves behind it an impression in the mental body. This impression is an *objective* modification of the mental body; and as the mental body remains the same, the impressions accumulated by the individual are capable of persisting through several lives. When the sanskaras thus accumulated begin to express themselves (instead of merely lying latent in the mental body), they are experienced as desires, that is, they are apprehended as being *subjective*. The objective and the subjective are the two aspects of sanskaras: the former is a passive state of latency, and the latter is an active state of manifestation.

కచ్చితంగా ఉండే సంస్కారాల నిర్ణయాత్మకత

పరిమిత వ్యక్తి యొక్క పరిణామం, యుగాలపాటు అతడు ప్రోగుచేసుకున్న సంస్కారాలచేతనే పూర్తిగా నిర్ణయింపబడుతుంది. అయితే పరిణామంతా ఊహలో ఒక భాగమే అయినా కూడా, ఈ 'నిర్ణయవాదం' కచ్చితమైనది మరియు స్వయంచాలకమైనది (తనంత తానుగా పనిచేయగలిగినది). ప్రతి చర్య మరియు అనుభవం, అది ఎంత క్షణికమైనదైనా సరే, మానసిక శరీరం మీద ఒక ముద్రను వదిలిపెడుతుంది. మానసిక శరీరం యొక్క ఒక '*విషయాత్మకమైన రూపాంతరణమే*' ఈ ముద్ర(ఇది అనుభవం మిగిల్చే ముద్ర మాత్రమే. దీనిలో వ్యక్తి యొక్క ప్రమేయం ఉండదు.) మానసిక శరీరం అలాగే కొనసాగుతుంది కాబట్టి, (మరణం ద్వారా రాలిపోయేది స్థూల శరీరం మాత్రమే. ఆత్మ జీవాత్మగా ప్రయాణం ప్రారంభించింది లగాయతు అదే సూక్ష్మ శరీరం మరియు మానసిక శరీరాలు చిట్ట చివరి వరకు కొనసాగుతాయి) వ్యక్తి ప్రోగుచేసుకున్న సంస్కారాలు అనేక జన్మల పాటు పట్టువిడువకుండా కొనసాగే సామర్థ్యాన్ని కలిగి ఉంటాయి. ఆ విధంగా ప్రోగుపడిన సంస్కారాలు (మానసిక శరీరంలో కేవలం అంతర్లీనంగా పడి ఉండే బదులు) తమను తాము వ్యక్తం చేసుకున్నప్పుడు అవి కోరికలుగా అనుభవింపబడతాయి, అనగా అవి *కర్తృ సంబంధమైనవిగా* అవగాహన చేసుకోబడతాయి. 'సంస్కారాలు రెండు రూపాలలో ఉంటాయి: వస్తు సంబంధమైనవి' మరియు 'కర్తృ సంబంధమైనవి'. మొదటిది అంతర్లీనంగా ఉండే క్రియాశూన్యమైన స్థితి; రెండవది ప్రకటితమయ్యే క్రియాశీల స్థితి.

Para_26.2

Through the active phase, the accumulated sanskaras determine each experience and action of the limited self. Just as several feet of film have to pass in a cinema to show a brief action on the screen, many sanskaras are often involved in determining a single action of the limited self. Through such expression and fulfillment in experience, the sanskaras get spent up. The weak sanskaras are spent up mentally; the stronger ones are spent up subtly in the form of desires and imaginative experience; and those sanskaras that are powerful are spent up physically by expressing themselves through bodily action.

ప్రోగుచేసుకున్న సంస్కారాలు, క్రియాశీల దశ ద్వారా, పరిమిత నేను యొక్క ప్రతి అనుభవాన్ని మరియు ప్రతి కర్మను నిర్ణయిస్తాయి. సినిమా తెర మీద ఒక చిన్న కదలికను చూపించడానికి ఎన్నో అడుగుల ఫిల్మును నడిపించవలసి వస్తుంది కదా! అలాగే, పరిమిత నేను యొక్క ఒక చిన్న కర్మను నిర్ణయించడానికి అనేక సంస్కారాలు తరచూ కలిసి పనిచేస్తాయి. అలా అనుభవం రూపంలో వ్యక్తం అవడం మరియు సాఫల్యం చెందడం ద్వారా సంస్కారాలు ఖర్చు చేయబడుతూ ఉంటాయి. బలహీనంగా ఉండే సంస్కారాలు మానసికంగానే ఖర్చు చేయబడతాయి. బలంగా ఉండే సంస్కారాలు కోరికలు మరియు ఊహాజనితమైన అనుభవాల రూపంలో సూక్ష్మంగా ఖర్చు చేయబడతాయి. మరింత బలమైన సంస్కారాలు శారీరక కర్మల ద్వారా

భౌతికంగా ఖర్చు చేయబడతాయి

Para_26.3

Though this spending up of sanskaras is going on continually, it does not end in freedom from sanskaras because new sanskaras are inevitably being created-not only through fresh actions, but even through the very process of spending up. So the load of sanskaras goes on increasing, and the individual finds himself helpless before the problem of throwing off the burden.

'సంస్కారాలను ఖర్చు చేసే ఈ ప్రక్రియ' నిరంతరంగా కొనసాగుతూనే ఉన్నప్పటికీ, ఆ ప్రక్రియ సంస్కారాల నుండి విడుదలను ప్రసాదించలేదు. దీనికి కారణం, తాజా కర్మల ద్వారా ఎలాగూ క్రొత్త సంస్కారాలు పుడుతూనే ఉంటాయి కాబట్టి. అంతేకాకుండా, సంస్కారాలను ఖర్చు చేసే ప్రక్రియ ద్వారా సైతం క్రొత్త సంస్కారాలు అనివార్యంగా సృష్టింపబడుతూనే ఉంటాయి. కనుక సంస్కారాల భారం పెరుగుతూనే ఉంటుంది. 'ఈ భారాన్ని ఎలా వదిలించుకోవాలి?' అనే సమస్య ముందు ప్రతీ వ్యక్తి నిస్సహాయుడే అవుతాడు.

Para_26.4

Balancing through opposites

The sanskaras deposited by specific actions and experiences render the mind susceptible to similar actions and experiences. But after a certain point is reached, this tendency is checked and counteracted by a natural reaction consisting in a complete changeover to its direct opposite, making room for the operation of opposite sanskaras.

పరస్పర వ్యతిరేకతల ద్వారా సమతూకం చేయడం

నిర్ధిష్టమైన కర్మల చేత మరియు అనుభవాలచేత జమచేయబడిన సంస్కారాలు, అటువంటి కర్మలకే మరియు అనుభవాలకే మనస్సు సులభంగా లోనయ్యేలా చేస్తాయి. కాని ఒక నిర్ధిష్టమైన పరిమితిని చేరిన తరువాత, ఒక సహజమైన ప్రతి స్పందన' ఈ వైఖరిని అదుపు చేస్తుంది మరియు ప్రతిఘటిస్తుంది. ఆ ప్రతిస్పందన ఏమిటంటే, బద్ధ వ్యతిరేకమైన అనుభవం వైపు మొగ్గుచూపేలా, పూర్తి మార్పును సంభవింపజేస్తుంది. తద్వారా, 'పరస్పర విరుద్ధమైన సంస్కారాలు పనిచేయడానికి అవకాశం కలుగుతుంది.

Page_27

Para_27.1

Very often the two opposites form parts of one and the same chain of imagination. For example, a person might first experience that he is a famous writer-with wealth, fame, family, and all the agreeable things of life-and later in the same life, might experience that he has lost his wealth, fame, family, and all the agreeable things of life. Sometimes it seems that a chain of imagination does not contain both the opposites in the same lifetime. For instance, a man might experience throughout his life that he is a powerful king always victorious in battles. In this case he has to balance this experience by the experience of defeats or the like in the next life, taking one more life to complete his chain of imagination. The purely psychological compulsion of the sanskaras is thus subject to the deeper need of the soul to know its Self.

తరచూ 'పరస్పర వ్యతిరేకమైన రెండు వైవిధ్యాలు' ఒకే ఊహా పరంపరలో భాగాలుగా ఉంటాయి. ఉదాహరణకు, ఒక వ్యక్తి సంపద, కీర్తి, కుటుంబం మరియు జీవితంలో నచ్చే విషయాలన్నింటినీ కలిగి ఉన్న సుప్రసిద్ధ రచయిత అయిన అనుభవాన్ని

మొదట పొందవచ్చును. తరువాత, అదే జీవితంలో తన సంపదను, కీర్తిని, కుటుంబాన్ని మరియు నచ్చే విషయాలన్నింటినీ పోగొట్టుకున్న అనుభవాన్ని కూడా పొందవచ్చును. (అనగా, ఒకే జీవితంలో పరస్పర విరుద్ధమైన అనుభవాలు రెండింటినీ పొందుతాడు.) కొన్నిసార్లు, ఊహా పరంపర 'రెండు వైవిధ్యాలను' ఒకే జీవితంలో కలిగి ఉండనట్లు అనిపిస్తుంది. ఉదాహరణకు, ఒక మానవుడు 'తాను ఎల్లప్పుడు యుద్ధాలలో విజయాలను సాధించే బలవంతుడైన రాజును' అనే అనుభవాన్ని తన జీవితమంతా పొందవచ్చును. ఈ పరిస్థితిలో ఆ మానవుడు, 'తన ఊహా పరంపరను పూర్తి చేయడానికి గాను మరొక జన్మనెత్తాలి. అలా ఆ తరువాతి జన్మలో ఓటములు లేదా దానిని పోలిన మరొక ఇతర అనుభవం' ద్వారా విజయాల అనుభవాన్ని సమతూకం చేసుకోవాలి. ఆ విధంగా, 'సంస్కారాల యొక్క శుద్ధమైన మానసిక అనివార్యత' తన స్వస్వరూపాన్ని తెలుసుకోవాలనే ఆత్మ యొక్క తీవ్రమైన అవసరానికి లోబడి ఉంటుంది.

Para_27.2

Example of killing

Suppose a person has killed someone in this life. This deposits in his mental body the sanskaras of killing. If consciousness were to be solely and simply determined by this initial tendency created by these sanskaras, he would go on killing others again and again ad infinitum, each time gathering further momentum from subsequent acts of the same kind. There would be no escape from this recurring determinism, were it not for the fact that the logic of experience provides a necessary check to it. The person soon realizes the incompleteness of the experience of one opposite, and he unconsciously seeks to restore the lost balance by going over to the other opposite.

చంపడం అనే ఉదాహరణ

ఒక వ్యక్తి ఈ జన్మలో ఒక వ్యక్తిని చంపాడు అనుకుందాం. ఈ కర్మ అతని మానసిక శరీరంలో 'చంపడం' అనే సంస్కారాలను జమ చేస్తుంది. ఒకవేళ అతని చైతన్యం 'సంస్కారాలు సృష్టించిన ఈ తొలి వైఖరి' చేతనే పూర్తిగాను మరియు కేవలంగాను నియంత్రింపబడినట్లయితే, అతడు అంతులేకుండా ఇతరులను చంపుకుంటూ పోతాడు; అదే విధమైన కర్మలను మళ్ళీ మళ్ళీ ఆచరిస్తూ ఉండడం ద్వారా, ప్రతిసారీ అతని కర్మలు మరింత వేగాన్ని పుంజుకుంటాయి. అనుభవం యొక్క తర్కం దీనిని అదుపు చేయకపోయినట్లయితే, పునరావృతమయ్యే ఈ నిర్ణయాత్మకత నుండి విమోచనం ఉండదు. ఆ వ్యక్తి ఒకే వైరుధ్యం గురించిన అనుభవం యొక్క అసంపూర్ణతను త్వరలోనే తెలుసుకుంటాడు మరియు అతడు ఇతర వైరుధ్యం వైపుకు మరలి, పోగొట్టుకున్న సమతూకాన్ని తిరిగి సాధించడానికి ఎరుకలేకుండానే ప్రయత్నిస్తాడు.

Para_27.3

Thus the individual who has had the experience of killing will develop the psychological need and susceptibility for getting killed. In killing another person he has appreciated only one portion of the total situation in which he is a party, namely, the part of killing. The complementary half of the total situation (that is, the role of being killed) remains for him ununderstood and foreign, though it nevertheless has introduced itself into his experience. There thus arises the need to complete the experience by attracting to oneself the opposite of what one has personally gone through, and consciousness has a tendency to fulfill this new and pressing need. A person who has killed will soon develop a tendency to get himself killed in order to cover the entire situation by personal experience.

ఆ విధంగా, చంపడం అనే అనుభవాన్ని పొందిన వ్యక్తి, తాను 'చంపబడాలి అనే మానసిక అవసరాన్ని మరియు చంపబడడానికి

సులభంగా లోనయ్యే సంసిద్ధతను' పెంపొందించుకుంటాడు. 'అతను భాగస్వామి అయిన' 'హత్య' అనే మొత్తం అనుభవంలో "చంపడం" అనే భాగాన్ని మాత్రమే అతడు ఇప్పటివరకు అనుభవించాడు. (అయితే, 'చంపబడడం' అనే ఇతర భాగాన్ని అతడు అనుభవించలేదు.) మొత్తం విషయంలో' పరిపూరకమైన మరొక సగ భాగం అనగా, చంపబడే పాత్ర, ఆ అనుభవం ద్వారా దానికదే పరిచయం చేసుకున్నప్పటికీ, అది అతనికి అవగాహనకాకుండాను, పరాయిదిగాను మిగిలిపోతుంది. ఆ విధంగా, ఒకడు వ్యక్తిగతంగా తాను పొందిన అనుభవానికి వ్యతిరేకమైన అనుభవాన్ని తన వైపుకు ఆకర్షించుకోవడం ద్వారా అతని అనుభవాన్ని పూర్తి చేసుకోవలసిన అవసరం ఏర్పడుతుంది. ఒత్తిడి చేసే ఈ క్రొత్త అవసరాన్ని నేరవేర్చే సహజ వైఖరి చైతన్యానికి ఉంటుంది. ఈ అనుభవంలో మొత్తం విషయాన్ని వ్యక్తిగత అనుభవం ద్వారా పూర్తి చెయ్యడం కోసం, చంపిన వ్యక్తి త్వరలోనే 'తాను చంపబడాలి' అనే వైఖరిని పెంపొందించుకుంటాడు.

Page_28

Para_28.1

The question that crops up here is, Who would arise to kill him in the next life? It may be the same person who was killed in the previous life, or it may be some other person with similar sanskaras. As a result of action and interaction between individuals, there come into existence sanskaric links or ties; and when the individual takes a new physical body, it may be among those who have previous sanskaric ties or among those who have similar sanskaras. But the adjustment of life is such as to make possible the free play of evolving duality.

ఇక్కడ ఒక ప్రశ్న ఉద్భవిస్తుంది. అది ఏమిటంటే, తరువాతి జన్మలో అతణ్ణి చంపేది ఎవరు? అతడు, గత జన్మలో చంపబడిన వ్యక్తియే కావచ్చును, లేదా అటువంటి సంస్కారాలనే కలిగి ఉన్న మరొక వ్యక్తి కూడా కావచ్చును. వ్యక్తుల మధ్య పరస్పర చర్య మరియు ప్రతిచర్యల ఫలితంగా, వారి మధ్య సంస్కార సంబంధాలు లేదా బంధాలు ఏర్పడతాయి. ఒక వ్యక్తి క్రొత్త శరీరాన్ని ధరించినప్పుడు అతడు తనతో గత సంస్కార బంధాలున్నవారి మధ్యలో గాని లేదా అటువంటి సంస్కారాలను పోలిన సంస్కారాలు ఉన్నవారి మధ్యలో గాని జన్మిస్తాడు. కాని, పరిణామం చెందుతున్న ద్వంద్వానికి పూర్తి స్వేచ్ఛ సాధ్యమయ్యేలాగే జీవితం సర్దుబాటు చేసుకోగలుగుతుంది.

Para_28.2

Through opposites to beyond opposites

Like the shuttle of the weaver's loom, the human mind moves within two extremes, developing the warp and the woof of the cloth of life. The development of spiritual life is best represented not as a straight line but as a zigzag course. Take the function of the two banks of a river. If there were no banks, the waters of the river would disperse, making it impossible for the river to reach its destination. In the same way, the life-force would dissipate itself in endless and innumerable ways, were it not confined between the two poles of the opposites.

పరస్పర వైరుధ్యాల ద్వారా వైరుధ్యాలకు అతీతమైన స్థితిని చేరుకోవడం

జీవితమనే వస్త్రం యొక్క పునాదిని అభివృద్ధి చేయడానికై, నేత నేసే వాని మగ్గం మీద దారపు కండెను అటు ఇటు కదపడానికి ఉపయోగించే 'నాడె' అనే సాధనం వలె, మానవ మనస్సు పరస్పర వైరుధ్యాలు అనే రెండు భిన్న ధృవాల మధ్య అటూ ఇటూ కదులుతూ ఉంటుంది. ఆధ్యాత్మిక జీవితం యొక్క అభివృద్ధిని 'ఒక సరళరేఖ వంటి క్రమం కంటే వంకర టింకరగా ఉండే క్రమమే' ఉత్తమంగా వర్ణిస్తుంది. ఒక నదికి అటు, ఇటు ఉండే రెండు ఒడ్డులు చేసే పనిని చూద్దాం. ఒకవేళ ఆ ఒడ్డులే

లేకపోయినట్లయితే, నదిలోని నీరు చెదిరిపోయి, నది గమ్యాన్ని చేరుకోవడం అసాధ్యం అవుతుంది. అదే విధంగా జీవ-శక్తి కూడా 'రెండు వైరుధ్యాలు' అనే భిన్నధృవాల మధ్య హద్దులో ఉంచకపోయినట్లయితే తనను తాను చెదరగొట్టుకుంటుంది.

Para_28.3

These banks of the river of life are best looked upon not as two parallel lines but as two converging lines that meet at the point of Liberation. The amount of oscillation becomes less and less as the individual approaches the goal, and completely subsides when he realizes it. It is like the movement of the doll that has its center of gravity at the base, with the result that it has a gradual tendency to become steady in the sitting posture. If shaken, it continues to swing from side to side for some time; but each movement covers a shorter span, and in the end the doll becomes stationary. In the case of cosmic evolution, such subsiding of alternation between the opposites means Mahapralaya; and in the spiritual evolution of the individual, it means Liberation.

జీవితం అనే నది యొక్క ఈ తీరాలను రెండు సమాంతర రేఖలుగా పరిగణించకూడదు. ముక్తి అనే బిందువు దగ్గర కలుసుకునే రెండు రేఖలుగా వాటిని పరిగణించడమే ఉత్తమం. వ్యక్తి గమ్యాన్ని సమీపించేకొలదీ ధృవాల మధ్య ఊగిసలాట తగ్గుతూ పోతుంది. అతడు గమ్యాన్ని సాధించినప్పుడు, ఈ ఊగిసలాట పూర్తిగా మటుమాయమౌపోతుంది. 'ఆధారపీఠం వద్ద గరిమనాభిని' కలిగి ఉన్న ఒక బొమ్మ యొక్క కదలికతో దీనిని పోల్చవచ్చును. ఫలితంగా, అది తటస్థ భంగిమను చేరుకున్నప్పుడు కదలకుండా ఉండడానికి క్రమంగా మొగ్గుచూపే వైఖరిని కలిగి ఉంటుంది. దానిని కదిలించినట్లయితే, కొంత సమయంపాటు ఒక ప్రక్కనుండి మరొక ప్రక్కకు ఊగిసలాడుతూనే ఉంటుంది. కానీ, ఒక ఊగిసలాటనుండి మరొక ఊగిసలాటకు వచ్చేసరికి ఊగిసలాడే దూరం తగ్గుతూపోతుంది; చివరికి బొమ్మ నిలకడ స్థితిని చేరుకుంటుంది. విశ్వ పరిణామం విషయంలో, వైరుధ్యాల మధ్య ఊగిసలాట మటుమాయమవ్వడం అంటే మహాప్రళయం అని అర్థం. అదే, వ్యక్తి యొక్క ఆధ్యాత్మిక పరిణామంలో అయితే ముక్తి అని అర్థం.

Para_28.4

Planes of involution of consciousness

The step from duality to non-duality is not merely a matter of difference in the state of consciousness. As the two are qualitatively different, the difference between them is infinite. The former is a not-God state and the latter is the God state. This infinite difference constitutes the abyss between the sixth plane of consciousness and the seventh. The lower six planes of involution of consciousness* are also separated from each other by a kind of a valley or distance. But though the difference between them is great, it is not infinite because all are equally subject to the bi-polarity of limited experience, consisting in the alternation between the opposites.

చైతన్య అంతర్ముఖ ప్రయాణంలో ఉండే భూమికలు

ద్వంద్వం నుండి 'ద్వంద్వం లేని స్థితికి' వేసే అడుగు 'కేవలం చైతన్య స్థితిలో వ్యత్యాసానికి సంబంధించిన విషయం' మాత్రమే కాదు. ఈ రెండూ గుణాత్మకంగా భిన్నమైనవి కాబట్టి, వాటి మధ్య ఉండే వ్యత్యాసం అనంతంగా ఉంటుంది. మొదటిది(ద్వంద్వం) భగవంతుడు-కాని స్థితి. రెండవది (ద్వంద్వం-కానిది)భగవంతుని స్థితి. 'ఈ అనంతమైన వ్యత్యాసమే' చైతన్యం యొక్క ఆరవ భూమికకు మరియు ఏడవ భూమికకు మధ్య గల అగాధం. అంతర్ముఖ ప్రయాణంలో క్రింది శ్రేణికి చెందిన ఆరు చైతన్య భూమికలు ఒకదాని నుండి మరొకటి ఒక విధమైన లోయచేత లేదా దూరంచేత వేరుచేయబడి ఉంటాయి. కాని వాటి మధ్య ఉండే వ్యత్యాసం గొప్పదే అయినప్పటికీ, అది అనంతమైనది కాదు. ఎందుకంటే, ఆ భూమికలన్నీ సమానంగా వైరుధ్యాల మధ్య కదులుతూ, పరిమిత అనుభవాన్ని కలిగించే రెండు భిన్న ధృవాల మధ్య ఊగిసలాటకు లోనయ్యే ఉంటాయి కాబట్టి.

Para_29.1

The difference between the first plane and the second, the second and the third, and so on up to the sixth plane, is great but not infinite. It follows that, strictly speaking, none of the six planes of duality can be said to be really nearer to the seventh plane than any others. The difference between any of the six planes and the seventh plane is infinite, just as the difference between the sixth and the seventh planes is infinite. The progress through the six planes is progress in imagination; but the realization of the seventh plane is the *cessation* of imagination and, therefore, the awakening of the individual into Truth-consciousness.

మొదటి భూమికకు మరియు రెండవ భూమికకు, రెండవ భూమికకు మరియు మూడవ భూమికకు, అలా ఆరవ భూమిక వరకు ఉండే వ్యత్యాసం గొప్పదే అయినప్పటికీ అది అనంతమైనది కాదు. కచ్చితంగా చెప్పాలంటే, ద్వంద్వానికి చెందిన ఆరు భూమికలలో ఏ ఒక్కటీ కూడా, వాటిలో అవి దగ్గరగా ఉన్నట్టుగా, ఏడవ భూమికకు దగ్గరగా ఉన్నట్లు చెప్పలేము. ఆరవ భూమికకు మరియు ఏడవ భూమికకు మధ్య ఉండే వ్యత్యాసం అనంతంగా ఉంటుంది. అలాగే, ఆరు భూమికలలోనూ ఏ ఒక్క భూమికకు మరియు ఏడవ భూమికకు మధ్య గల వ్యత్యాసం కూడా అనంతంగానే ఉంటుంది. ఆరు భూమికల గుండా పురోగమనం ఊహలో సాగే *పురోగమనమే*. కాని, ఏడవ భూమిక యొక్క అనుభవజ్ఞానం సిద్ధించగానే, ఊహ అంతరించిపోతుంది. కనుక, వ్యక్తి సత్య-చైతన్యం లోనికి మేలుకొంటాడు.

Para_29.2

Progress through inner planes

The illusory progress through the six planes cannot, however, be altogether avoided. Imagination has to be completely exhausted before a person can realize the Truth. When a disciple has a Perfect Master, he has to traverse all the six planes. The Master may take his disciple through the inner planes either with open eyes or under a veil. If and is not conscious of the planes he is crossing, desires persist until the seventh plane; but if he is taken with open eyes and is conscious of the planes he is crossing, no desires are left on and after the fifth plane. If the Master comes for work, he often chooses to take his disciples under cover; for they are likely to be more actively useful for the Master's work when taken blindfolded than when taken with open eyes.

ఆంతరిక భూమికల గుండా పురోగమనం

అయితే, ఆరు భూమికల గుండా సాగే పురోగమనం భ్రాంతిమయమే అయినప్పటికీ, దానిని పూర్తిగా అనవసరమైనదిగా పరిగణించలేము. ఒక వ్యక్తి సత్యాన్ని పొందే ముందుగా, ఊహ పూర్తిగా అంతరించిపోవాల్సిందే. ఒక శిష్యునికి ఒక సద్గురువు లభించినప్పుడు, అతడు శిష్యుణ్ణి ఆరు భూమికలు దాటించవలసి ఉంటుంది. సద్గురువు ఆ శిష్యుణ్ణి ఆంతరిక భూమికల గుండా 'అతడి(శిష్యుడి) కళ్ళు తెరచి ఉంచి అయినా' తీసుకు పోవచ్చును లేదా 'ముసుగు వేసి అయినా' తీసుకు పోవచ్చును. ఒకవేళ శిష్యుడు గనుక అతడు దాటుతున్న భూమికల ఎరుక లేకుండా తీసుకుపోబడినట్లయితే, ఏడవ భూమిక మొదలయ్యే వరకు అతని కోరికలు నిలిచే ఉంటాయి. అలా కాకుండా, అతడు గనుక 'కళ్ళు తెరచి ఉంచే తీసుకు పోబడినట్లయితే' మరియు తద్వారా అతడు దాటుతున్న భూమికల ఎరుక అతనికి ఉన్నట్లయితే, ఐదవ భూమికలోనూ మరియు ఆ తరువాత భూమికలలోనూ అతనిలో కోరికలు మిగిలి ఉండవు. ఒకవేళ గురువు విశ్వ కార్యనిర్వహణకే (పనిచేయడానికే) వచ్చినట్లయితే, అతడు తన శిష్యులను 'ముసుగు వేసి తీసుకుపోవడాన్నే' తరచు ఎంచుకుంటాడు. ఎందుకంటే, శిష్యులు ముసుగు వేసి తీసుకుపోయినప్పుడే వారు

సద్గురువు యొక్క కార్యంలో చురుకుగా ఉపయోగపడగలరు.

Para_29.3

The crossing of the planes is characterized throughout by the unwinding of sanskaras. This process of unwinding should be carefully distinguished from that of spending up. In the process of spending up, the sanskaras become dynamic and release themselves into action or experience. This does not lead to final emancipation from sanskaras, as the never-ceasing fresh accumulation of sanskaras more than replaces those that are spent up; and the spending up itself is responsible for further sanskaras. In the process of unwinding, however, the sanskaras get weakened and annihilated by the flame of longing for the Infinite.

భూమికలను దాటే యావత్ ప్రక్రియను 'సంస్కారాలు విప్పబడే ప్రక్రియగానే' వర్ణించవచ్చును. 'సంస్కారాలు విప్పబడే ప్రక్రియకు' మరియు 'ఖర్చు చేయబడే ప్రక్రియకు' మధ్య గల భేదాన్ని జాగ్రత్తగా గుర్తించాలి. ఖర్చు చేయబడే ప్రక్రియలో, సంస్కారాలు క్రియాశీలమౌతాయి మరియు తమను తాము క్రియలోకి లేదా అనుభవం లోకి విడుదల చేసుకుంటాయి. ఈ ఖర్చు చేయబడడం అనేది సంస్కారాల నుండి అంతిమ స్వేచ్ఛకు దారి తీయదు. ఎందుకంటే, ఎప్పటికీ ఆగకుండా తాజాగా ప్రోగుపడే సంస్కారాలు, ఖర్చు చేయబడే సంస్కారాలను మించే ఉంటూ వాటి స్థానాన్ని ఆక్రమిస్తాయి. అంతేకాకుండా, ఖర్చు చేసే ప్రక్రియయే మరిన్ని క్రొత్త సంస్కారాలకు కారణమౌతుంది. అయితే, విప్పబడే ప్రక్రియలో 'అనంతత కొరకు రగిలే తీవ్రమైన విరహజ్వాల' లో సంస్కారాలు బలహీనం అవుతాయి మరియు సమూలంగా నాశనం అవుతాయి.

Page_30

Para_30.1

Longing for the Infinite may be the cause of much spiritual suffering. There is no comparison between the acuteness of ordinary suffering and the poignancy of the spiritual suffering a person has to go through while crossing the planes. The former is the effect of sanskaras, and the latter is the effect of their unwinding. When physical suffering reaches its climax, a person becomes unconscious and so gets relief from it; but there is no such automatic relief for spiritual suffering. Spiritual suffering, however, does not become boring because there is also intermingled with it a kind of pleasure.

'అనంతత కొరకు తీవ్రమైన తపన' అధికమైన ఆధ్యాత్మిక వేదనకు కారణం కావచ్చును. సామాన్యమైన బాధల తీవ్రతకు మరియు ఒక వ్యక్తి భూమికలను దాటేటప్పుడు అతడు అనుభవించవలసిన ఆధ్యాత్మిక వేదన యొక్క తీక్ష్ణతకు పోలికే ఉండదు. మొదటిది సంస్కారాలను ఖర్చు చేసే ప్రక్రియ యొక్క పర్యవసానంగా ఏర్పడుతుంది మరియు రెండవది సంస్కారాలు విప్పుకోవడం అనే ప్రక్రియ పర్యవసానంగా ఏర్పడుతుంది. భౌతిక బాధ పరాకాష్ఠకు చేరుకున్నప్పుడు, సంబంధిత వ్యక్తి స్పృహ కోల్పోతాడు. తద్వారా దాని నుండి ఉపశమనాన్ని పొందుతాడు. కాని, ఆధ్యాత్మిక వేదనకు అటువంటి స్వతస్సిద్ధమైన ఉపశమనమేదీ ఉండదు. అయితే, ఆధ్యాత్మిక వేదనలో ఒక రకమైన ఆనందం కూడా కలగలిసి ఉంటుంది కాబట్టి, అది విసుగును కలిగించదు.

Para_30.2

Peace of Realization

The longing for the Infinite gets accentuated and acute until it arrives at its climax, and then gradually begins to cool down. While cooling down, consciousness does not altogether give up the longing for the Infinite but continues to stick to its aim of realizing the Infinite. This state of

cooled but latent longing is preliminary to realization of the Infinite. Longing is at this stage the instrument of annihilating all other desires and is itself ready to be quenched by the unfathomable stillness of the Infinite. Before the longing for the Infinite is fulfilled through the realization of the Infinite, consciousness has to pass from the sixth to the seventh plane. It has to pass from duality to nonduality. Instead of wandering in imagination, it has to arrive at the end of imagination.

భగవదనుభవం యొక్క ప్రశాంతత

'అనంతత కొరకు రగిలే తీవ్రమైన తపన, దాని పరాకాష్టను చేరుకునేవరకు పెరుగుతూనే ఉంటుంది మరియు తీవ్రమౌతూనే ఉంటుంది. పరాకాష్టను చేరుకున్న తరువాత, అది క్రమంగా చల్లబడడం ప్రారంభిస్తుంది. అలా చల్లబడుతున్నప్పుడు కూడా చైతన్యం అనంతత కొరకు తీవ్రమైన తపనను పూర్తిగా వదిలిపెట్టకుండా, అనంతతను పొందాలనే తన ధ్యేయాన్ని అంటిపెట్టుకునే ఉంటుంది. శాంతించినప్పటికీ అంతర్లీనమై ఉన్న ఈ తీవ్రమైన తపన అనేది 'అనంతతను పొందడానికి ముందరి స్థితియే'. ఈ దశలో తీవ్రమైన తపన ఇతర కోరికలన్నింటినీ నిర్మూలించడానికి ఒక సాధనమౌతుంది, మరియు అనంతత యొక్క గంభీరమైన ప్రశాంతతచే శాంతింపచేయబడడానికి ఈ తపన సిద్ధంగా ఉంటుంది. అనంతతను పొందడం ద్వారా అనంతత కొరకు రగిలే తీవ్రమైన తపన శాంతింపజేయబడే ముందుగా, చైతన్యం ఆరవ భూమికను దాటి ఏడవ భూమికలోకి చేరాలి. అనగా అది ద్వంద్వం నుండి 'ద్వంద్వం కాని' స్థితికి చేరుకోవాలి. ఊహాలో సంచరించడానికి బదులు, అది ఊహ యొక్క ముగింపును చేరుకోవాలి.

Para_30.3

The Master understands the one Reality as being the only Reality and the Nothing as being merely its shadow. For him, time is swallowed up in eternity. As he has realized the timeless aspect of Reality, he is beyond time and holds within his being both the beginning and the end of time. He remains unmoved by the temporal process consisting of the action and interaction of the many. The ordinary person knows neither the beginning nor the end of creation. Thus he is overpowered by the march of events, which loom large because of the lack of proper perspective as he is caught up in time. He looks upon everything in terms of possible fulfillment or nonfulfillment of his sanskaras. He is, therefore, profoundly disturbed by the happenings of this world. The whole objective universe appears to him as an unwelcome limitation that has to be overcome or tolerated.

'ఏకైక సత్యాన్ని ఒకే ఒక్క సత్యంగాను' మరియు 'శూన్యాన్ని కేవలం ఆ సత్యం యొక్క నీడగాను' సద్గురువు అర్థం చేసుకుంటాడు. అతనికి సంబంధించి, కాలం అనేది శాశ్వతత్వంలోనికి కరిగిపోతుంది. అతడు సత్యం యొక్క శాశ్వతత్వాన్ని అనుభవంతో తెలుసుకున్నాడు కాబట్టి, అతడు కాలానికి అతీతంగా ఉంటాడు మరియు అతడు కాలం యొక్క ఆరంభాన్ని, అంతాన్ని తన అస్తిత్వం యొక్క ఆధీనంలోనే ఉంచుకుంటాడు. అనేకత్వానికి చెందిన చర్య, ప్రతిచర్య అనే అనిత్యమైన ప్రక్రియ అతణ్ణి ఏ విధంగానూ ప్రభావితం చేయలేదు. సాధారణ మానవునికి సృష్టి యొక్క ఆరంభం గాని లేక అంతం గాని తెలియదు. ఆ విధంగా అతడు సంఘటనల గమనానికి లొంగిపోతాడు. కాలంలో చిక్కుకు పోవడంతో అతనికి సరియైన దృక్పథం ఉండదు. అందువలన అతని దృష్టిలో ఉండే సంఘటనలే అతనికి సంబంధించి ప్రాధాన్యతను సంతరించుకుంటాయి. 'తన సంస్కారాలు సాఫల్యం అవ్వడం' లేదా 'సాఫల్యం అవ్వకపోవడం' అనే కోణంలోనే అతడు ప్రతి దానినీ చూస్తాడు. కనుక, అతడు ప్రాపంచిక సంఘటనల పట్ల తీవ్రంగా కలత చెందుతాడు. యావత్ దృశ్యమాన ప్రపంచం 'అధిగమించాల్సిన లేక భరించాల్సిన ఒక అప్రియమైన పరిమితిలాగే' అతనికి కనబడుతుంది.

Para_30.3

The Master, on the other hand, is free from duality and the sanskaras characteristic of duality. He is free from all limitation. The storm and stress of the universe do not affect his being. All the bustle of the world, with its constructive and destructive processes, can have no special importance for him. He has entered into the sanctuary of Truth, which is the abode of that eternal significance which is only partially and faintly reflected in the fleeting values of ever-changing creation. He comprehends within his being all existence, and looks upon the entire play of manifestation as merely a game.

మరోప్రక్క, సద్గురువు ద్వంద్వం నుండి మరియు ద్వంద్వం యొక్క లక్షణం అయిన సంస్కారాల నుండి స్వేచ్ఛను పొంది ఉంటాడు. అతడు అన్ని రకాల పరిమితుల నుండీ స్వేచ్ఛను పొంది ఉంటాడు. విశ్వం యొక్క గందరగోళం అతణ్ణి ప్రభావితం చేయదు. ప్రపంచం యొక్క హడావిడి అంతా, దాని నిర్మాణాత్మకమైన మరియు వినాశకరమైన ప్రక్రియలతో సహా, అతనికి ఎలాంటి ప్రత్యేకమైన ప్రాధాన్యత లేనట్టిదే. ఎప్పటికప్పుడు మారిపోయే సృష్టి యొక్క క్షణభంగురమైన విలువలలో 'పాక్షికంగాను మరియు మసకగాను ప్రతిబింబించే' శాశ్వతమైన ప్రాముఖ్యత కలిగిన నివాసం అయిన 'సత్యం అనే అభయాలయం' లోనికి అతడు ప్రవేశించాడు. అతడు తన ఉనికిలో యావత్ అస్తిత్వాన్నీ ఇముడ్చుకుంటాడు మరియు యావత్ సృష్టి అనే క్రీడను కేవలం ఒక ఆట గానే చూస్తాడు.

The Formation and Function of Sanskaras

సంస్కారాలు ఏర్పడడం మరియు వాటి పనితీరు

(సంస్కారాలు ఎలా ఏర్పడతాయి? సంస్కారాలు ఎలా పని చేస్తాయి?)

Page_32

Para_32.1

Analysis of human experience

There are two aspects of human experience-the subjective and objective. On the one hand there are mental processes that constitute essential ingredients of human experience, and on the other hand there are things and objects to which they refer. The mental processes are partly dependent upon the immediately given objective situation, and partly dependent upon the functioning of accumulated sanskaras, or impressions, of previous experiences. The human mind thus finds itself between a sea of past sanskaras on the one side and the whole extensive objective world on the other.

మానవ అనుభవం యొక్క విశ్లేషణ

మానవ అనుభవంలో రెండు అంశాలున్నాయి - కర్తృ సంబంధమైనది మరియు విషయ సంబంధమైనది. మానవ అనుభవానికి ప్రధాన మూల పదార్థాలుగా ఉండే మానసిక ప్రక్రియలు ఒక ప్రక్క ఉంటాయి. ఆ మానసిక ప్రక్రియలకు సంబంధించిన విషయాలు మరియు వస్తువులు మరొక ప్రక్కన ఉంటాయి. మానసిక ప్రక్రియలు 'కొంతమేర తక్షణ వాస్తవ పరిస్థితి మీద, కొంతమేర ప్రోగైన పూర్వపు అనుభవాలకు చెందిన సంస్కారాలు లేదా ముద్రల పనితీరు మీద' ఆధారపడి ఉంటాయి. ఆ విధంగా,

ఒక ప్రక్క గత సంస్కారాల సాగరానికి, మరొక ప్రక్క విస్తారమైన విషయాత్మక ప్రపంచానికి మధ్యలో తాను ఉన్నట్లు మానవ మనస్సు కనుగొంటుంది.

Para_32.2

Sanskaras originate in experience

Human actions are based upon the operation of the impressions stored in the mind through previous experiences. Every thought, emotion, and act is grounded in groups of impressions that, when considered objectively, are seen to be modifications of the mind. These impressions are deposits of previous experiences and become the most important factors in determining the course of present and future experience. The mind is constantly creating and gathering such impressions in the course of its experience.

సంస్కారాలు అనుభవం నుండి పుడతాయి

మానవ కర్మలు 'పూర్వ అనుభవాల ద్వారా మనస్సులో నిల్వ చేయబడిన సంస్కారాల పనితీరు' మీద ఆధారపడి ఉంటాయి. 'ప్రతి ఆలోచన, భావావేశం మరియు చేత' సంస్కారాల సమూహాల మీద ఆధారపడి ఉంటుంది. వస్తుపరంగా చూసినప్పుడు, ఈ సంస్కారాలను 'మనస్సు యొక్క రూపాంతరాలుగానే' పరిగణించవచ్చును. పూర్వపు అనుభవాల జమలే ఈ సంస్కారాలు. ఇవి వర్తమాన మరియు భవిష్యత్ అనుభవాల క్రమాన్ని నిర్ణయించడంలో అత్యంత ముఖ్యమైన కారకాలు అవుతాయి. మనస్సు అనుభవాలు పొందే క్రమంలో అటువంటి సంస్కారాలను ఎడతెగకుండా సృష్టిస్తూ మరియు ప్రోగుచేసుకొంటూ ఉంటుంది.

Para_32.3

When occupied with the physical objects of this world (such as the body, nature, and other things), the mind is, so to say, externalized and creates gross impressions. When it is busy with its own subjective mental processes, which are the expressions of already existing sanskaras, it creates subtle and mental impressions. The question whether sanskaras come first or experience comes first is like the question whether the hen or the egg comes first. Both are conditions of each other and develop side by side. The problem of understanding the significance of human experience, therefore, turns around the problem of understanding the formation and function of sanskaras.

మనస్సు, ఈ ప్రపంచానికి చెందిన బౌతిక వస్తువులలో (శరీరం, ప్రకృతి మైయు ఇతర విషయాలతో) నిమగ్నమై ఉన్నప్పుడు అది బాహ్యముఖమై ఉంటూ స్థూల సంస్కారాలను సృష్టిస్తుంది. అలా కాకుండా, మనస్సు గనుక 'అప్పటికే ప్రోగై ఉన్న సంస్కారాల వ్యక్తీకరణలే' అయిన తన కర్తృసంబంధమైన (ఆంతరికమైన) మానసిక ప్రక్రియలలో నిమగ్నమై ఉన్నప్పుడు 'సూక్ష్మ మరియు మానసిక సంస్కారాలను' సృష్టిస్తుంది. 'సంస్కారాలు ముందు వస్తాయా? లేదా అనుభవం ముందు వస్తుందా?' అనే ప్రశ్న 'కోడిపెట్ట ముందా? గుడ్డు ముందా?' అనే ప్రశ్న వంటిదే. ఈ రెండూ ఒకదాని మీద ఒకటి ఆధారపడి ఉంటాయి మరియు ప్రక్క ప్రక్కనే పెరుగుతాయి. కనుక, 'మానవ అనుభవం యొక్క ప్రాముఖ్యతను అర్థం చేసుకోవడం' అనే సమస్య 'సంస్కారాలు ఏర్పడడం మరియు వాటి పనితీరును అర్థం చేసుకోవడం' అనే సమస్య చుట్టూనే తిరుగుతుంది.

Page_33

Para_33.1

Natural and non-natural sanskaras

The sanskaras are of two types-natural and non-natural- according to the manner in which they

come into existence. The sanskaras the soul gathers during the period of organic evolution are natural. These sanskaras come into existence as the soul successively takes up and abandons the various subhuman forms thus gradually passing from the apparently inanimate states (such as stone or metal) to the human state, where there is full development of consciousness. All the sanskaras that cluster around the soul *before* it attains the human form are the product of natural evolution and are referred to as natural sanskaras. They should be carefully distinguished from the sanskaras cultivated by the soul *after* the attainment of the human form.

సహజ సంస్కారాలు మరియు సహజం-కాని సంస్కారాలు

సంస్కారాలు, అవి ఏర్పడే పద్ధతిని అనుసరించి రెండు రకాలుగా ఉంటాయి: సహజ సంస్కారాలు మరియు సహజం-కాని సంస్కారాలు. రూప పరిణామ కాలంలో ఆత్మ ప్రోగుచేసుకొనే సంస్కారాలు సహజ సంస్కారాలు. ఆత్మ మానవ రూపానికి ముందుండే రూపాలను వరుసగా ధరిస్తూ, విసర్జిస్తూ ఉన్నప్పుడు ఈ రకమైన సంస్కారాలు ఉద్భవిస్తాయి. ఈ క్రమంలో ఆత్మ క్రమంగా స్పష్టమైన నిర్జీవ స్థితుల నుండి మొదలుపెట్టి (రాయి లేక లోహం వంటివి) చైతన్యం పూర్తిగా అభివృద్ధి చెందిన మానవ స్థితి వరకు పయనిస్తుంది. మానవ రూపాన్ని పొందడానికి *ముందువరకు*, ఆత్మ చుట్టూ ప్రోగుపడిన సంస్కారాలన్నీ సహజ పరిణామం యొక్క ఉత్పత్తులే. వీటిని సహజ సంస్కారాలు అంటారు. మానవ రూపాన్ని పొందిన *తరువాత* ఆత్మ ప్రోగుచేసుకొనే సంస్కారాల కంటే ఈ సంస్కారాలు భిన్నమైనవని జాగ్రత్తగా గుర్తించాలి.

Para_33.2

The sanskaras that get attached to the soul during the human stage are cultivated under the moral freedom of consciousness with its accompanying responsibility of choice between good and bad, virtue and vice. They are referred to as non-natural sanskaras. Though these post-human sanskaras are directly dependent upon the natural, they are created under fundamentally different conditions of life and are, in their origin, comparatively more recent than the natural sanskaras. This difference in the length of the formative periods and in the conditions of formation is responsible for the difference in the degree of firmness of attachment of the natural and non-natural sanskaras to the soul. The non-natural sanskaras are not as difficult to eradicate as the natural, which have an ancient heritage and are therefore more firmly rooted. The obliteration of the natural sanskaras is practically impossible unless the neophyte is the recipient of the grace and the intervention of a *Sadguru*, or Perfect Master.

మానవ దశలో ఆత్మకు సంక్రమించే సంస్కారాలు, చైతన్యం యొక్క నైతిక స్వేచ్ఛతోను, దానికి తోడుగా ఉండే 'మంచి-చెడు మరియు పుణ్యం-పాపం మధ్య ఎంపిక' అనే బాధ్యతతోను ప్రోగుచేసుకున్నవే. వీటిని 'సహజం-కాని' సంస్కారాలు అంటారు. మానవ శరీరం దాల్చిన తరువాత వచ్చే ఈ సంస్కారాలు నేరుగా సహజ సంస్కారాల మీదే ఆధారపడి ఉన్నప్పటికీ, అవి మౌలికంగా భిన్నమైన జీవన పరిస్థితులలో సృష్టింపబడినవి. వీటిని సహజ సంస్కారాలతో పోల్చి చూసినప్పుడు, అవి వాటి మూలంలో సహజ సంస్కారాలకంటే చాలా క్రొత్తవి కూడా. 'సహజమైన మరియు సహజం-కాని సంస్కారాలు ఆత్మను పట్టుకొని ఉండడంలోని దృఢత్వంలో వ్యత్యాసముంటుంది. దానికి కారణాలు:

1. సంస్కారాలు ఏర్పడిన తరువాత గడిచిన కాల వ్యవధి యొక్క నిడివిలో ఉండే భేదం మరియు
2. అవి ఏర్పడే పరిస్థితులలో ఉండే బేధం.

'సహజం-కాని సంస్కారాలను తొలగించడం' సహజ సంస్కారాలను తొలగించడమంత కష్టం కాదు. ఎందుకంటే, సహజ సంస్కారాలకు ప్రాచీనమైన వారసత్వం ఉంటుంది కనుక అవి చాలా దృఢంగా పాతుకుపోయి ఉంటాయి. ఒక ప్రారంభకుడు

సద్గురువు లేక పరిపూర్ణ గురువు యొక్క కృపను మరియు జోక్యాన్ని ప్రసాదంగా పొందకపోయినట్లయితే, అతని సహజ సంస్కారాల తొలగింపు ఆచరణలో అసాధ్యమే అవుతుంది.

Para_33.3

Manifested life arises out of will-to-be-conscious in Absolute

The non-natural sanskaras are dependent upon the natural, and the natural sanskaras are a result of evolution. The next important question is, Why should manifested life in different stages of evolution emerge out of the absolute Reality, which is infinite? The need for manifested life arises out of the impetus in the Absolute to become conscious of itself. The progressive manifestation of life through evolution is ultimately brought about by the *will-to-be- conscious*, which is inherent in the Infinite. In order to understand creation in terms of thought, it is necessary to posit this will-to-be-conscious in the Absolute in a latent state prior to the act of manifestation.

పరిపూర్ణతలో ఉండే 'ఎరుక పొందాలనే సంకల్పం' నుండే వ్యక్త జీవనం ఉద్భవిస్తుంది

సహజం-కాని సంస్కారాలు సహజ సంస్కారాల మీదే ఆధారపడతాయి. సహజ సంస్కారాలు పరిణామం యొక్క పర్యవసానంగా ఏర్పడతాయి. ముఖ్యమైన తరువాతి ప్రశ్న ఏమిటంటే, 'అనంతం అయిన పరిపూర్ణ సత్యం నుండి పరిణామం యొక్క భిన్న దశలలో ఉండే వ్యక్త జీవనం ఎందుకు ఉద్భవిస్తుంది?' *'తన గురించిన ఎరుకను తాను పొందాలని'* పరిపూర్ణతలో ఉండే ప్రేరణ నుండే వ్యక్త జీవనం ఉద్భవిస్తుంది. అనంతతలో అంతర్లీనంగా దాగి ఉండే 'ఎరుకను పొందాలనే సంకల్పమే' క్రమంగా పరిణామం ద్వారా 'పురోగమించే వ్యక్త జీవనాన్ని' అంతిమంగా సంభవింపజేస్తుంది. 'ఎరుకను పొందాలనే ఈ సంకల్పం' అనంతతలో అంతర్లీనంగా దాగి ఉంటుంది. ఆలోచనపరంగా సృష్టిని అర్థం చేసుకోవాలంటే, వ్యక్తం అయ్యే ప్రక్రియకు పూర్వమే 'ఎరుకను పొందాలనే ఈ సంకల్పం' పరిపూర్ణతలో అంతర్లీనమైన స్థితిలో దాగి ఉన్నట్టు అనుకోవడం అవసరం.

Page_34

Para_34.1

Lahar within Absolute compared to a wave on the ocean

Although for the purposes of an intellectual explanation of creation the impetus in the Absolute has to be regarded as a will-to-be-conscious, to describe it as a sort of inherent desire is to falsify its true nature. It is better described as a *lahar*, or an impulse, which is so inexplicable, spontaneous, and sudden that to call it this or that is to have its reality undone. As all intellectual categories necessarily turn out to be inadequate for grasping the mystery of creation, the nearest approach to understanding its nature is not through intellectual concept but through analogy.

పరిపూర్ణతలో అంతర్లీనంగా ఉండే లహర్‌ను మహా సాగరం మీద ఉండే ఒక కెరటంతో పోల్చవచ్చును

సృష్టిని మేధోపరంగా వివరించడం కోసం, పరిపూర్ణతలో అంతర్లీనంగా ఉండే ఈ ప్రేరణను 'తన గురించిన ఎరుకను తాను పొందాలనే' సంకల్పంగా పరిగణించాల్సి ఉంటుంది. అయినప్పటికీ, ఈ ప్రేరణను 'ఒక రకమైన స్వతస్సిద్ధమైన కోరికగా వర్ణించడం' దాని నిజ స్వభావాన్ని వక్రీకరించడమే అవుతుంది. కనుక, దానిని *లహర్* (విలాసం) లేదా ప్రేరణ అని వర్ణించడమే మంచిది. ఆ విలాసం ఎంత వర్ణింపనలవికానిదంటే, అప్రయత్నపూర్వకమైనదంటే, ఆకస్మికమైనదంటే, దానిని 'ఇది' అని కాని లేదా 'అది' అని కాని చెప్పడం దాని నిజ స్థితిని భంగపరచడమే అవుతుంది (తప్పుగా చెప్పడమే అవుతుంది). 'మేధస్సు యొక్క విభాగాలన్నీ' సృష్టి యొక్క రహస్యాన్ని గ్రహించడంలో సామర్థ్యం లేనివని తప్పనిసరిగా నిరూపించబడతాయి. కనుక, దాని

స్వభావాన్ని అర్థం చేసుకోవడానికి 'మేధోపరమైన భావన' దగ్గర దారి కాజాలదు. దానిని ఉపమానం ద్వారానే అర్థం చేసుకోవడం సాధ్యం.

Para_34.2

Just as a wave going across the surface of a still ocean calls forth into being a wild stir of innumerable bubbles, the lahar creates myriads of individual souls out of the indivisible infinity of the Oversoul. But the all-abounding Absolute remains the substratum of all the individual souls. The individual souls are the creations of a sudden and spontaneous impulse and have, therefore, hardly any anticipation of their destined continuity of existence throughout the cyclic period until the final subsiding of the initial stir. Within the undifferentiated being of the Absolute is born the mysterious point (the *Om* Point) through which comes forth the variegated manyness of creation. And the vasty deep, which a fraction of a second before was icy-still, is astir with the life of innumerable frothy selves who secure their separateness in definite size and shape through self-limitation within the foamy surface of the ocean.

నిశ్చలంగా ఉన్న ఒక మహాసాగరం యొక్క ఉపరితలం మీద కదులుతున్న ఒక కెరటం ఎలా అయితే అసంఖ్యాకమైన బుడగలను విశృంఖలంగా సృష్టిస్తుందో, అలాగే లహర్ కూడా పరమాత్మ యొక్క అవిభాజ్యమైన అనంతత నుండి లెక్కలేనన్ని వైయక్తిక ఆత్మలను సృష్టిస్తుంది. కాని, సర్వత్రా వ్యాపించి ఉన్న పరిపూర్ణతయే 'వ్యక్తిగత ఆత్మలన్నింటికీ' పునాదిగా కొనసాగుతుంది. వ్యక్తిగత ఆత్మలు ఒక ఆకస్మికమైన మరియు అప్రయత్నపూర్వకమైన ప్రేరణ నుండి పుట్టినవి కనుక, తొలి అలజడి అంతిమంగా నిలిచిపోయెవరకు, పునరావృతమయ్యే యావత్ కాల చక్రంలోనూ వాటి నిర్దేశిత అస్తిత్వం యొక్క కొనసాగింపు గురించిన ఊహ వాటికి ఉండదు. అఖండమైన పరిపూర్ణతలో నిగూఢమైన ఒక బిందుస్థానం(*ఓం* బిందువు) పుట్టుకొస్తుంది. దీని ద్వారానే సృష్టి యొక్క 'చిత్ర విచిత్రమైన అనేకత్వము' ఉబికి వస్తుంది. ఒక్క లిప్త కాలం క్రితం చల్లగా, నిశ్చలంగా ఉన్న గొప్ప లోతైన మహా సాగరం నురుగలాంటి అసంఖ్యాకమైన జీవాత్మలతో కదలికను సంతరించుకుంటుంది. ఈ జీవాత్మలు, కచ్చితమైన ఆకారంలోను మరియు రూపంలోను తమ వేర్పాటుతనాన్ని నురుగతో కూడిన సాగర ఉపరితలం మీద స్వీయ-నియంత్రణ ద్వారా కాపాడుకుంటాయి.

Para_34.3

Absolute unchanged by bhas of manifestation

All this is merely an analogy. It would be a mistake to imagine that some real change takes place in the Absolute when the lahar of the latent will-to-be-conscious makes itself effective by bringing into existence the world of manifestation. There can be no act of involution or evolution within the being of the Absolute; and nothing real can be born from the Absolute, as any real change is necessarily a negation of the Absolute. The change implied in the creation of the manifested world is not an ontological change-that is, not a change in the being of the absolute Reality. It is only an apparent change.

అభాసము (భ్రాంతి) యొక్క వ్యక్తీకరణ వలన పరిపూర్ణత ఏ విధంగానూ మార్పుచెందదు

పైన వివరించినదంతా కేవలం ఒక పోలిక మాత్రమే. 'ఎరుకను పొందాలి' అనే అంతర్లీనమై ఉన్న లహర్, ప్రపంచాన్ని ఉనికిలోకి తెచ్చి, తద్వారా తనను తాను ప్రభావశీలం చేసుకున్నప్పుడు పరిపూర్ణతలో ఏదో నిజమైన మార్పు సంభవిస్తుంది అని ఊహించడం ఒక పొరపాటే అవుతుంది. పరిపూర్ణత యొక్క అస్తిత్వంలో 'అంతర్ముఖ ప్రయాణం గాని' లేదా 'పరిణామం గాని' ఉండడానికి అవకాశం లేదు. పరిపూర్ణతలో నిజమైన ఎలాంటి మార్పు సంభవించే అవకాశం లేదు. ఎందుకంటే, నిజమైన ఎలాంటి మార్పు

అయినా సరే తప్పనిసరిగా 'పరిపూర్ణతను తిరస్కరించడమే' అవుతుంది కాబట్టి. వ్యక్తీకరింపబడిన ప్రపంచం యొక్క సృష్టిలో మార్పుగా భావింపబడేది 'సత్వ మీమాంస పరమైన ఒక మార్పు' కాదు, అనగా పరిపూర్ణ సత్యంలో నిజంగా సంభవించే మార్పు కాదు. అది పైకి కనిపించే మార్పు మాత్రమే.

Page_35

Para_35.1

In one sense the act of manifestation must be regarded as a sort of *expansion* of the illimitable being of the Absolute, as through that act the Infinite, which is without consciousness, seeks to attain its own consciousness. As this expansion of Reality is effected through its self-limitation in various forms of life, the act of manifestation might with equal aptness be called the process of timeless *contraction.* Whether the act of manifestation is looked upon as a sort of expansion of Reality or as its timeless contraction, it is preceded by an initial urge or movement, which might (in terms of thought) be regarded as an inherent and latent desire to be conscious.

ఒక భావంలో, ఈ వ్యక్తీకరణ అనే క్రియ ద్వారానే 'చైతన్యంలేని అనంతుడు తన స్వీయ చైతన్యాన్ని పొందడానికి ప్రయత్నిస్తాడు కాబట్టి, ఈ వ్యక్తీకరణ ప్రక్రియను, 'పరిపూర్ణత యొక్క ఒక విధమైన *వ్యాకోచంగా* ' తప్పనిసరిగా పరిగణించాల్సి ఉంటుంది. సత్యం యొక్క ఈ విస్తరణ, జీవితం యొక్క అనేక రూపాలలో తనను స్వీయ-పరిమితులకు గురి చేసుకోవడం ద్వారా సంభవిస్తుంది కాబట్టి, వ్యక్తీకరణ క్రియను 'అనంతంగా కొనసాగే *సంకోచం'* అని అంతే సముచితంగా అనవచ్చును. వ్యక్తీకరణ క్రియను సత్యం యొక్క *వ్యాకోచంగా* పరిగణించినా లేదా అంతంలేని సంకోచంగా' పరిగణించినా, దానికి ముందుగా ప్రథమ ప్రేరణ లేదా కదలిక సంభవిస్తుంది. ఈ ప్రథమ ప్రేరణను (ఆలోచనా పరంగా) 'ఎరుకను పొందాలి' అనే అంతర్గతమైన మరియు అంతర్లీనమై ఉన్న కోరికగా పరిగణించవచ్చును.

Para_35.2

The manifoldness of creation and the separateness of the individual souls exist only in imagination. The very existence of creation or of the world of manifestation is grounded in *bhas*, or illusion; so that in spite of the manifestation of numberless individual souls, the Oversoul remains the same without suffering any real expansion or contraction, increment or decrement. Although the Oversoul undergoes no modification due to the bhas, or illusion, of individuation, there comes into existence its apparent differentiation into many individual souls.

'సృష్టి యొక్క అనేకత్వం' మరియు 'వ్యక్తిగత ఆత్మల వేర్పాటుతనం' నిజానికి ఊహలో మాత్రమే ఉంటాయి. సృష్టి యొక్క లేదా వ్యక్త ప్రపంచం యొక్క సాక్షాత్తు అస్తిత్వమే *అభాసం* లేదా భ్రాంతి మీద ఆధారపడి ఉంటుంది. లెక్కలేనన్ని వైయక్తిక ఆత్మలు ఆవిర్భవించినప్పటికీ, పరమాత్మ నిజమైన వ్యాకోచం గాని లేక సంకోచం గాని; పెరుగుదల గాని లేక తరుగుదల గాని లేకుండా, అదే విధంగా కొనసాగుతుంది. 'వ్యక్తిప్రత్యేకం కావడం' అనే అభాసం లేదా భ్రాంతి వలన పరమాత్మ ఎలాంటి మార్పునకు లోనుకానప్పటికీ, పరమాత్మ అనేక వైయక్తిక ఆత్మలుగా పైకి కనిపించేటట్లుగా వేరుపడడం సంభవిస్తుంది.

Para_35.3

Most original bhas

The most original bhas, or illusion, into which the Oversoul was allured synchronizes with the first impression. It therefore marks the beginning of the formation of sanskaras. The formation of

sanskaras starts in the most finite center, which becomes the first focus for the manifestation of the individuality of the soul. In the gross sphere a focus of this manifestation is represented by the tri-dimensional and inert stone, which has the most rudimentary and partial consciousness. This vague and undeveloped state of consciousness is hardly sufficient to illumine its own shape and form, and is hopelessly inadequate to fulfill the purpose of creation, which was to enable the Oversoul to know itself.

అత్యంత ఆదిమూల అభాసం (భ్రాంతి)

తన వలలో చిక్కుకొనేలా పరమాత్మను ప్రలోభపెట్టిన 'అత్యంత ఆదిమూల అభాసం లేదా భ్రాంతి' మరియు 'తొలి సంస్కారం' – ఈ రెండూ ఏకకాలంలోనే ఉద్భవిస్తాయి. కనుక, అది 'సంస్కారాలు రూపొందే ప్రక్రియకు' ప్రారంభాన్ని సూచిస్తుంది. సంస్కారాలు రూపొందడం అనే ప్రక్రియ అత్యంత పరిమిత బిందుస్థానంలోనే ఆరంభమౌతుంది. ఆత్మ యొక్క వ్యక్తిత్వం ప్రకటితమవ్వడానికి ఇదే తొలి కేంద్రమవుతుంది. స్థూల భువనంలో ఈ వ్యక్తీకరణ యొక్క కేంద్రాన్ని 'త్రిమితీయమైన మరియు జడమైన రాయి' సూచిస్తుంది. రాయి 'అత్యంత అపరిపక్వమైన మరియు పాక్షికమైన చైతన్యాన్ని' మాత్రమే కలిగి ఉంటుంది. అస్పష్టమైన మరియు పరిణతి చెందని ఈ చైతన్య స్థితికి, తన స్వీయ ఆకారాన్ని మరియు రూపును ప్రతిబింబించడానికి అవసరమైన సామర్థ్యం ఉండదు. అలాగే, ఆ రూపం 'పరమాత్మ తనను తాను తెలుసుకోవడం' అనే సృష్టి యొక్క ప్రయోజనాన్ని నెరవేర్చడానికి ఎంతమాత్రం సరిపోదు.

Para_35.4

Whatever little capacity for illumination consciousness has in the stone phase is ultimately derived from the Oversoul and not from the body of the stone. But consciousness is unable to enlarge its scope independently of the body of the stone, because the Oversoul first gets identified with consciousness and then through it with the stone form. Since all further development of consciousness is arrested by the body of the stone and its langour, evolution of the higher forms, or vehicles, of manifestation becomes indispensable. The development of consciousness has to proceed side by side with the evolution of the body by which it is conditioned. Therefore the will-to-be-conscious, which is inherent in the vastness of the Oversoul, seeks by divine determination a progressive evolution of the vehicles of expression.

రాతి దశలో ఉన్న చైతన్యం 'ప్రకాశించడానికి అవసరమైన ఏ కొద్దిపాటి సామర్థ్యాన్నైనా సరే, అంతిమంగా పరమాత్మ నుండే పొందుతుంది కాని, రాతి శరీరం నుండి మాత్రం కాదు. కాని రాతి శరీరంతో సంబంధం లేకుండా, చైతన్యం స్వతంత్రంగా అభివృద్ధి చెందడానికి అవకాశం లేదు. ఎందుకంటే, పరమాత్మ మొదట చైతన్యంతోనూ, తరువాత ఆ చైతన్యం ద్వారా రాతి రూపం తోను తాదాత్మ్యం చెందుతుంది కాబట్టి. చైతన్యం యొక్క తదుపరి అభివృద్ధి 'రాతి శరీరం మరియు దాని జడత్వం' చేత స్తంభించబడుతుంది కనుక, ఉన్నత శ్రేణి రూపాల లేదా వాహకాల పరిణామం తప్పనిసరి అవుతుంది. చైతన్యం యొక్క అభివృద్ధి మరియు దానిని నియంత్రించే శరీరం యొక్క పరిణామం ప్రక్క ప్రక్కనే కలిసి సాగాల్సి ఉంటుంది. కనుక, పరమాత్మ యొక్క విస్తారతలో స్వతస్సిద్ధంగా ఉండే ఎరుకను పొందాలనే సంకల్పం, దైవీ సంకల్పం ద్వారా 'వ్యక్తీకరణ వాహకాల ప్రవర్ధమానమైన పరిణామం కొరకు ప్రయత్నిస్తుంది.

Page_36

Para_36.1

Progressive evolution of consciousness and forms

Thus the Oversoul forges for itself a new vehicle of expression in the metal form, in which consciousness becomes slightly more intensified. Even at this stage it is very rudimentary; and so it has to get transferred to still higher forms of vegetation and trees, in which there is an appreciable advance in the development of consciousness through the maintenance of the vital processes of growth, decay, and reproduction. Emergence of a still more developed form of consciousness becomes possible when the Oversoul seeks manifestation through the instinctive life of insects, birds, and animals, which are fully aware of their bodies and their respective surroundings, and develop a sense of self-protection and aim at establishing mastery over their environment.

చైతన్యం మరియు రూపాల ప్రవర్ధమానమైన పరిణామం

ఆ విధంగా పరమాత్మ, తన కొరకు లోహ రూపంలో ఒక క్రొత్త వ్యక్త వాహకాన్ని తయారుచేసుకుంటుంది. ఈ లోహ రూపంలో చైతన్యం కొద్దిగా తీవ్రమౌతుంది. అయినా, ఈ దశలో సైతం చైతన్యం చాలా ప్రాథమిక స్థాయిలోనే ఉంటుంది. కనుక అది 'చెట్లు మరియు మొక్కలకు' చెందిన మరింత ఉన్నత శ్రేణి రూపాలలోనికి మారవలసి ఉంటుంది. ఆ రూపాలలో పెరుగుదల, నశించిపోవడం మరియు ప్రత్యుత్పత్తి వంటి కీలక ప్రక్రియల ద్వారా చైతన్య పురోగమనంలో చెప్పుకోదగిన అభివృద్ధి ఉంటుంది. పరమాత్మ, సహజ జ్ఞానంతో జీవించే కీటకాలు, పక్షులు, జంతువుల ద్వారా వ్యక్తీకరణకు ప్రయత్నించినప్పుడు మరింత అభివృద్ధి చెందిన చైతన్య రూపాల ఉద్భవం సాధ్యమౌతుంది. ఈ జీవులకు తమ శరీరాల స్పృహ మరియు సంబంధిత పరిసరాల స్పృహ పూర్తిగా ఉంటుంది మరియు ఇవి ఒక విధమైన స్వీయ-రక్షణ జ్ఞానాన్ని కూడా అభివృద్ధి చేసుకుని పరిసరాల మీద ఆధిపత్యాన్ని సాధించడానికి కృషి చేస్తాయి.

Para_36.2

In the higher animals, intellect or reasoning also appears to a certain extent; but its working is strictly limited by the play of their instincts, like the instinct of self-protection and the instinct for the care and preservation of the young. So even in animals consciousness has not had its full development, with the result that it is unable to serve the initial purpose of the Oversoul to have Self-illumination.

ఉన్నత శ్రేణి జంతువులలో, బుద్ధి లేదా తర్కం కొంతవరకు కనబడుతుంది. కాని దాని(తర్కం యొక్క) పనితీరు మాత్రం వాటి సహజ జ్ఞానం చేత, అనగా 'స్వీయ రక్షణ అనే సహజ జ్ఞానం మరియు తమ సంతతిని సాకి పరిరక్షించే సహజ జ్ఞానం చేత' కచ్చితంగా పరిమితం చేయబడుతుంది. కనుక, జంతువులలో సైతం చైతన్యం పూర్తిగా అభివృద్ధి చెంది ఉండదు. ఫలితంగా, 'పరమాత్మ స్వయం-ప్రకాశాన్ని పొందడం' అనే మూల ప్రయోజనాన్ని అది సాఫల్యం చేసుకోలేదు.

Para_36.3

Human consciousness

The Oversoul finally takes the human form, in which consciousness attains its fullest development with complete awareness of the self and the environment. At this stage the capacity of reasoning has the widest range of activity and is unlimited in its scope. But as the Oversoul gets identified through its consciousness with the gross body, consciousness does not serve the purpose of illuminating the nature of the Oversoul. However, as consciousness has its fullest development in the human form, there is in it a latent potentiality for Self-realization. And the will-to-be-conscious with which evolution started becomes fructified in the Sadguru, or Man-God, who is the fairest flower of humanity.

మానవ చైతన్యం

పరమాత్మ తుదకు మానవ రూపాన్ని ధరిస్తుంది. ఈ రూపంలో తన 'నేను' గురించి మరియు పరిసరాల గురించి పూర్తి స్పృహ ఉంటుంది. అంతేకాకుండా, చైతన్యం పూర్తి అభివృద్ధిని సాధిస్తుంది కూడా. ఈ దశలో 'తర్క విచారణ సామర్థ్యం' యొక్క కార్యకలాపాలు విస్తృత శ్రేణిలో ఉంటాయి మరియు దాని పరిధి అపరిమితంగా ఉంటుంది. కాని, పరమాత్మ తన చైతన్యం ద్వారా స్థూల శరీరంతో తాదాత్మ్యం చెందినప్పుడు, ఆ చైతన్యం పరమాత్మ స్వభావాన్ని ప్రకాశింపజేసే పాత్రను పోషించలేకపోతుంది. అయితే, మానవ రూపంలో చైతన్యం మిక్కిలి పూర్తి అయిన అభివృద్ధిని సాధిస్తుంది కాబట్టి, స్వస్వరూప అనుభవం పొందడానికి అవసరమైన సామర్థ్యం దానిలో అంతర్లీనంగా ఉంటుంది. 'ఎరుకను పొందాలనే సంకల్పం' కారణంగానే పరిణామం ప్రారంభమయ్యింది కదా! ఈ సంకల్పం సద్గురువు లేదా మానవ దైవంలో సఫలీకృతమౌతుంది. మానవాళి యొక్క అత్యంత సుందరమైన పుష్పం (అత్యంత వికసించిన స్థితి) సద్గురువే.

Page_37

Para_37.1

Winding of sanskaras

The Oversoul cannot attain Self-knowledge through the ordinary consciousness of humanity because it is enveloped in a multitude of sanskaras, or impressions. As consciousness passes from the apparently inanimate state of stone or metal, then to the vegetative life of the trees, then onward to the instinctive states of insects, birds, and animals, and finally to the full consciousness of the human state, it is continually creating new sanskaras and becoming enveloped in them. These natural sanskaras are increased even after attaining the human state by the further creation of non-natural sanskaras through manifold experiences and multitudinous activities.

సంస్కారాలు చుట్టుకొనే ప్రక్రియ

మానవాళి యొక్క సాధారణ చైతన్యం 'అనేక సంస్కారాలు లేదా ముద్రలలో' చుట్టబడి ఉంటుంది. కాబట్టి, దాని ద్వారా పరమాత్మ తన స్వస్వరూప జ్ఞానాన్ని పొందలేదు. చైతన్యం, పైకి జీవం లేనట్టు కనిపించే రాయి లేక లోహ స్థితి నుండి వృక్షాల యొక్క వనస్పతి జీవితంలోకి, అక్కడి నుండి కీటకాలు, పక్షులు, జంతువుల సహజ జ్ఞాన స్థితులలోనికి మరియు అంతిమంగా మానవ స్థితి యొక్క పూర్తి చైతన్యంలోకి పయనిస్తున్నప్పుడు అది నిరంతరాయంగా క్రొత్త సంస్కారాలను సృష్టిస్తూనే ఉంటుంది మరియు వాటిలో చుట్టబడుతూనే ఉంటుంది. మానవ స్థితిని పొందిన తరువాత కూడా బహువిధమైన అనుభవాలు మరియు అసంఖ్యాకమైన కార్యకలాపాల వలన అదనంగా సృష్టింపబడిన సహజం-కాని సంస్కారాలు కూడా తోడై ఈ సంస్కారాల చుట్ట పెరుగుతూనే ఉంటుంది.

Para_37.2

Thus the acquisition of sanskaras is unceasingly going on during the process of evolution as well as during the later period of human activities. This acquisition of sanskaras may be likened to the winding up of a piece of string around a stick-the string representing the sanskaras and the stick representing the mind of the individual soul. The winding up starts from the beginning of creation and persists through all the evolutionary stages and the human form; and the wound string represents all the sanskaras, natural as well as non-natural.

ఆ విధంగా పరిణామ క్రమంలోను మరియు మానవ కార్యకలాపాల అనంతర కాలంలోనూ సంస్కారాల సేకరణ అంతులేకుండా

కొనసాగుతూనే ఉంటుంది. ఈ సంస్కారాల సేకరణను ఒక పుల్ల చుట్టూ దారం చుట్టుకోవడంతో పోల్చవచ్చును. దారం సంస్కారాలను సూచిస్తుంది, పుల్ల వైయక్తిక ఆత్మ యొక్క మనస్సును సూచిస్తుంది. 'చుట్టుకోవడం' అనే ఈ ప్రక్రియ సృష్టి ఆరంభం నుండే మొదలవుతుంది మరియు యావత్ పరిణామదశలన్నింటిలోనూ మరియు మానవ రూపం లోనూ పట్టు విడువకుండా కొనసాగుతుంది. చుట్టుకున్న దారం అన్ని సంస్కారాలను - అనగా సహజమైన మరియు సహజం కాని సంస్కారాలను- సూచిస్తుంది.

Para_37.3

Examples of potency of impressions

The fresh sanskaras that are constantly being created in human life are due to the multifarious objects and ideas with which consciousness finds itself confronted. These sanskaras bring about important transformations in the various states of consciousness. Impressions created by beautiful objects have the potency of arousing in consciousness the innate capacity for appreciating and enjoying beauty. When one hears a good piece of music or sees a beautiful landscape, the impressions caught from these objects gives one a feeling of exaltation. In the same way, when one contacts the personality of a thinker, one may become interested in new avenues of thought and inspired with an enthusiasm utterly foreign to one's consciousness formerly. Not only impressions of objects or persons but also impressions of ideas and superstitions have great efficacy in determining the conditions of consciousness.

సంస్కారాల ప్రభావం యొక్క తీవ్రతకు ఉదాహరణలు

మానవ జీవితంలో నిరంతరంగా సృష్టింపబడుతున్న క్రొత్త సంస్కారాలకు కారణం 'చైతన్యం ఎదుర్కొనే చిత్రవిచిత్రమైన వస్తువులు మరియు తలపులే. చైతన్యం యొక్క వివిధ స్థితులలో ఈ సంస్కారాలు ముఖ్యమైన మార్పులను కలుగజేస్తాయి. అందమైన వస్తువుల చేత సృష్టింపబడిన సంస్కారాలకు, 'అందాన్ని ప్రశంసించగల మరియు ఆస్వాదించగల సహజ సామర్థ్యాన్ని' చైతన్యంలో పురికొల్పగల శక్తి ఉంటుంది. ఒకడు ఒక మంచి సంగీతాన్ని విన్నప్పుడు లేదా ఒక అందమైన ప్రకృతి దృశ్యాన్ని తిలకించినప్పుడు, ఆ విషయాల నుండి సంక్రమించిన సంస్కారాలు అతనికి అత్యున్నతమైన ఆనందానుభూతిని ఇస్తాయి. అదే విధంగా, ఒక యోచనాపరునితో సాంగత్యం చేసిన వ్యక్తికి, క్రొత్త ఆలోచనా రీతులపై ఆసక్తి ఏర్పడవచ్చును మరియు గతంలో ఎన్నడూ కనీ విని ఎరుగని ఉత్తేజాన్ని అతను పొందవచ్చును. విషయాలకు లేదా వ్యక్తులకు సంబంధించిన సంస్కారాలు మాత్రమే కాకుండా, తలపులకు మరియు మూఢ నమ్మకాలకు సంబంధించిన సంస్కారాలు కూడా చైతన్యం యొక్క పరిస్థితులను నిర్ణయించడంలో తీవ్రమైన ప్రభావాన్ని చూపిస్తాయి.

Para_37.4

Impressions of superstitions

The power of impressions of superstitions might be illustrated by means of a ghost story. Of the different realms of human thought there are perhaps none as abounding in superstitions as those connected with ghosts, who according to popular belief are supposed to harass and torture their victims in curious ways. Once upon a time, during the Mogul rule in India, a highly educated man who was very skeptical of the stories about ghosts made up his mind to verify them from personal experience. He had been warned against visiting a certain graveyard on the night of *amavasya* (the darkest night of the month); for it was reported to be the habitation of a very dreadful ghost who unfailingly made its appearance whenever an iron nail was hammered into the ground within

the limits of graveyard.

మూఢ నమ్మకాలకు సంబంధించిన సంస్కారాలు

మూఢ నమ్మకాలకు సంబంధించిన సంస్కారాల సామర్థ్యాన్ని ఒక దెయ్యం కథ ద్వారా విశదపరచవచ్చును. మానవుని ఆలోచనలో ఉండే విభిన్న పరిధులలో, దెయ్యాలతో ముడిపడి ఉన్నన్ని సంఘటనలు బహుశా మరి ఏ ఇతర విషయంలోనూ ఉండవేమో. దీనికి కారణం 'దెయ్యాలు, తమచేతికి చిక్కిన వానిని వింత రీతులలో హింసిస్తాయి' అని సాధారణ జనుల నమ్మకమే. ఒకానొకప్పుడు. భారత దేశాన్ని మొగలులు పాలిస్తున్న రోజులలో, బాగా విద్యావంతుడైన వాడు మరియు దెయ్యాల గురించిన కథలలో ఎలాంటి విశ్వాసం లేని ఒక వ్యక్తి, తన స్వీయ అనుభవం ద్వారా ఆ విషయాన్ని రూఢిపరచాలని నిర్ణయించుకున్నాడు. అమావాస్య రోజు రాత్రి శ్మశానవాటికకు వెళ్లవద్దని అతనికి కొంతమంది హెచ్చరించారు కూడా. ఒక భయంకరమైన దెయ్యం అక్కడ నివసిస్తుందని, ఆ శ్మశాన వాటిక ఆవరణలో నేలపై గనుక ఒక మేకును కొట్టినట్లయితే అది తప్పనిసరిగా ప్రత్యక్షమౌతుందని ఒక కథ ప్రచారంలో ఉంది.

Page_38

Para_38.1

With a hammer in one hand and a nail in the other, he walked straight into the graveyard on the night of amavasya and chose a spot bare of grass in order to drive in the nail. The ground was dark, and his loosely hanging cloak was equally dark. When he sat on the ground and tried to hammer in the nail, an end of his cloak lay between the nail and the ground and was pinned down. He finished hammering and felt that he was successful with the experiment without encountering the ghost. But as he tried to rise to leave the spot, he felt a strong pull toward the ground; and he became panic-stricken. Owing to the operation of previous impressions, he could not think of anything except the ghost who, he thought, had caught him at last. The shock of the thought was so great that the poor man died of heart failure. This story illustrates the tremendous power that sometimes resides in the impressions created by superstition.

ఒక అమావాస్య రాత్రి, ఒక చేతితో సుత్తిని, మరొక చేతితో మేకును పట్టుకొని అతడు నేరుగా శ్మశానంలోకి నడిచాడు. మేకును నేలలో కొట్టడం కోసం గడ్డిలేని ఒక స్థలాన్ని ఎంచుకున్నాడు. అంతా చీకటి అలముకొని ఉండడంతో నేల నల్లగా ఉంది మరియు అతడు ధరించిన వస్త్రం కూడా సమానంగా నల్లగానే ఉంది. అతడు నేల మీద కూర్చుని, మేకును సుత్తితో నేలలో కొట్టడానికి ప్రయత్నించినప్పుడు, అతడు ధరించిన వస్త్రం మేకుకు, నేలకు మధ్యలో చిక్కుకుపోవడం వలన అది నేలలో తగులుకుపోయింది. అలా మేకును నేలలో కొట్టడం పూర్తి అయ్యాక, దెయ్యం కనపడకపోవడంతో తన ప్రయోగంలో తాను విజయం సాధించానని అతను అనుకున్నాడు. కాని, ఆ ప్రదేశం నుండి అతడు లేవడానికి ప్రయత్నించినప్పుడు, తనను ఎవరో బలంగా నేల వైపుకు లాగుతునట్టు అతడు అనుభూతి పొంది, భయాందోళనకు గురయ్యాడు. గత సంస్కారాల ప్రభావం పనిచేయడంవలన అతడు దెయ్యం గురించి తప్ప మరి దేని గురించీ ఆలోచించలేకపోయాడు. చివరికి, దెయ్యం తనను పట్టుకుంది అనుకున్నాడు. ఆ ఆలోచన ఎంత తీవ్రంగా అతణ్ణి అదరగొట్టిందంటే, పాపం ఆ వ్యక్తి గుండె ఆగిపోయి చనిపోయాడు. మూఢనమ్మకం సృష్టించే సంస్కారాలలో ఎంత బ్రహ్మాండమైన శక్తి దాగి ఉంటుందో ఈ కథ విశదీకరిస్తుంది.

Para_38.2

Experience becomes harmonious when freed from sanskaras

The power and effect of impressions can hardly be overestimated. An impression is solidified

might, and its inertness makes it immobile and durable. It can become so engraved upon the mind of a person that despite his sincere desire and effort to eradicate it, it takes its own time and has a way of working itself into action directly or indirectly. The mind contains many heterogenous sanskaras; and while seeking expression in consciousness, they often clash with each other. The clash of sanskaras is experienced in consciousness as mental conflict. Experience is bound to be chaotic and enigmatic, full of oscillations, confusion, and complex tangles until consciousness is freed from all sanskaras, good and bad. Experience can become truly harmonious and integral only when consciousness is emancipated from the impressions.

సంస్కారాలు తొలగిపోయినప్పుడు అనుభవం పొందికగా (సామరస్యపూర్వకంగా) ఉంటుంది

సంస్కారాల శక్తి గురించి మరియు పర్యవసానం గురించి ఎంత చెప్పినా సరే, దానిని అతిశయోక్తి అనలేము. ఘనీభవించిన శక్తియే సంస్కారం అంటే. దాని జడత్వం కారణంగా అది కదలలేదు, అయితే ఆ కారణంగానే అది మన్నిక కలిగి (దీర్ఘకాలం పాటు కొనసాగ గలుగుతుంది) ఉంటుంది కూడా. అది ఒక వ్యక్తి యొక్క మనస్సు మీద ఎంత గాఢంగా చెక్కబడుతుందంటే, దానిని నిర్మూలించాలని ఎంత నిజాయితీతో కోరుకున్నా మరియు ప్రయత్నించినా కూడా, తగిన సమయం వచ్చినప్పుడు ప్రత్యక్షంగా కాని లేదా పరోక్షంగా కాని తనదైన రీతిలో ఆ సంస్కారం కార్య రూపం దాలుస్తుంది. మనస్సు నానావిధమైన సంస్కారాలను కలిగి ఉంటుంది. ఆ సంస్కారాలు చైతన్యంలో వ్యక్తమవ్వడానికి ప్రయత్నించేటప్పుడు అవి పరస్పరం ఘర్షణ పడతాయి. చైతన్యంలో సంభవించే ఈ సంస్కారాల ఘర్షణయే 'మానసిక సంఘర్షణగా' అనుభవింపబడుతుంది. చైతన్యం 'మంచి మరియు చెడు' సంస్కారాలన్నింటినుండి విడుదల పొందేవరకు, అనుభవం తప్పనిసరిగా అస్తవ్యస్తంగాను, సమస్యాత్మకంగాను ఉంటుంది. అట్టి అనుభవం పూర్తిగా ఊగిసలాటల తోనూ, సందిగ్ధం తోనూ, సంక్లిష్టమైన చిక్కుల తోనూ నిండి ఉంటుంది. చైతన్యం సంస్కారాల నుండి విమోచనం పొందినప్పుడే, అనుభవం నిజంగా పొందికగాను మరియు సమగ్రంగాను ఉండగలుగుతుంది.

Page_39

Para_39.1

Types of sanskaras and states of consciousness

Sanskaras can be classified according to essential differences in the nature of the spheres to which they refer. Referring to these different spheres of existence, they are found to be of three kinds: (1)Gross sanskaras, which enable the soul to experience the gross world through the gross medium and compel it to identify itself with the gross body. (2) Subtle sanskaras, which enable the soul to experience the subtle world through the subtle medium and compel the soul to identify itself with the subtle body. (3) Mental sanskaras, which enable the soul to experience the mental world through the mental medium and compel it to identify itself with the mental body. The differences between the states of the individual souls are entirely due to the differences existing in the kinds of sanskaras with which their consciousness is loaded. Thus gross-conscious souls experience only the gross world; subtle-conscious souls experience only the subtle world; and mental-conscious souls experience only the mental world. The qualitative diversity in the experience of these three types of souls is due to the difference in the nature of their sanskaras.

సంస్కారాలలో రకాలు మరియు చైతన్య స్థితులు

సంస్కారాలను 'అవి పని చేసే భువనం యొక్క స్వభావంలో ఉండే ప్రధానమైన భేదాలను' అనుసరించి వర్గీకరించవచ్చును: ఈ

విభిన్న అస్తిత్వ భువనాలకు అనుగుణంగా అవి మూడు రకాలుగా ఉంటాయి. (1) స్థూల సంస్కారాలు : ఆత్మ స్థూల మాధ్యమం ద్వారా స్థూల ప్రపంచం యొక్క అనుభవాన్ని పొందడానికి ఇవి దోహదపడతాయి మరియు ఇవి ఆత్మను స్థూల శరీరంతో తాదాత్మ్యం చెందేలా బలవంతం చేస్తాయి. (2) సూక్ష్మ సంస్కారాలు: ఆత్మ సూక్ష్మ మాధ్యమం ద్వారా సూక్ష్మ ప్రపంచం యొక్క అనుభవాన్ని పొందడానికి ఇవి దోహదపడతాయి మరియు ఇవి ఆత్మను సూక్ష్మ శరీరంతో తాదాత్మ్యం చెందేలా బలవంతం చేస్తాయి.(3) మానసిక సంస్కారాలు: ఆత్మ మానసిక మాధ్యమం ద్వారా మానసిక ప్రపంచం యొక్క అనుభవాన్ని పొందడానికి ఇవి దోహదపడతాయి మరియు ఇవి ఆత్మను మానసిక శరీరంతో తాదాత్మ్యం చెందేలా బలవంతం చేస్తాయి. వైయక్తిక ఆత్మల స్థితులలో ఉండే వ్యత్యాసాలకు పూర్తి కారణం, వాటి చైతన్యంలో నింపబడిన సంస్కారాల రకాలలో ఉండే వ్యత్యాసమే. ఆ విధంగా స్థూల ఎరుక గల ఆత్మలకు స్థూల ప్రపంచం యొక్క అనుభవం మాత్రమే ఉంటుంది; సూక్ష్మ ఎరుక గల ఆత్మలకు సూక్ష్మ ప్రపంచం యొక్క అనుభవం మాత్రమే ఉంటుంది; మరియు మానసిక ఎరుక గల ఆత్మలకు మానసిక ప్రపంచం యొక్క అనుభవం మాత్రమే ఉంటుంది. ఈ మూడు రకాల ఆత్మల యొక్క అనుభవంలో ఉండే గుణాత్మక వైవిధ్యానికి కారణం వాటి సంస్కారాలలో ఉండే వ్యత్యాసమే.

Para_39.2

Self-conscious souls free from sanskaras

The Self-conscious souls are radically different from all other souls because they experience the Oversoul through the medium of the Self; whereas the other souls experience only their bodies and the corresponding worlds. This radical difference between the consciousness of Self-conscious souls and other souls is due to the fact that whereas the consciousness of most souls is conditioned by some kinds of sanskaras, the consciousness of Self-conscious souls is completely free from all sanskaras. It is only when consciousness is unobscured and unconditioned by any sanskaras that the initial will-to-be-conscious arrives at its final and real fruition, and the infinity and the indivisible unity of the Absolute is consciously realized. The problem of deconditioning the mind through the removal of sanskaras is therefore extremely important.

స్వస్వరూప-ఎరుక గల ఆత్మలకు ఎలాంటి సంస్కారాలు ఉండవు

స్వస్వరూప-ఎరుక గల ఆత్మలు, తమ స్వస్వరూప మాధ్యమం ద్వారా పరమాత్మను అనుభవిస్తాయి కనుక అవి మిగిన ఆత్మలన్నింటికంటే మౌలికంగా భిన్నమైనవి. అలా కాకుండా, ఇతర ఆత్మలు తమ శరీరాలను మరియు సంబంధిత ప్రపంచాలను మాత్రమే అనుభవిస్తుంటాయి. స్వస్వరూప ఎరుకను పొందిన ఆత్మలకు మరియు ఇతర ఆత్మలకు చైతన్యంలో ఉండే మౌలిక వ్యత్యాసానికి వాస్తవమైన కారణమేమిటంటే, స్వస్వరూప ఎరుకను పొందిన ఆత్మల విషయంలో చైతన్యం పూర్తిగా ఎలాంటి సంస్కారాలు లేకుండా ఉంటుంది; అలా కాకుండా ఎక్కువ ఆత్మల విషయంలో చైతన్యం ఏదో విధమైన సంస్కారాలచే నియంత్రించబడి ఉంటుంది. చైతన్యాన్ని ఎలాంటి సంస్కారాలు మరుగుపరచకుండా మరియు నియంత్రించకుండా ఉన్నప్పుడు మాత్రమే, ఎరుకను పొందాలనే తొలి సంకల్పం ఆఖరిదైన మరియు నిజమైన సాఫల్యతను సాధిస్తుంది. అప్పుడు ఆత్మ పరిపూర్ణత యొక్క అనంతతను మరియు అవిభాజ్యమైన ఏకత్వాన్ని ఎరుకతో తెలుసుకొంటుంది. కనుక, సంస్కారాలను నిర్మూలించడం ద్వారా మనస్సును 'ఎట్టి నియంత్రణ లేని స్థితికి చేర్చడం' అనే సమస్య అత్యంత ప్రాధాన్యతను సంతరించుకొంటుంది.

The Removal of Sanskaras Part I

సంస్కారాల నిర్మూలన భాగం I

Part I

The Cessation, the Wearing Out, and the Unwinding of Sanskaras

భాగం 1

సంస్కారాలను నిలిపివేయడం, క్షయింపజేయడం మరియు విప్పడం

(క్రొత్త సంస్కారాలు నిరంతరాయంగా ఏర్పడే ప్రక్రియను నిలిపివేయడం, ప్రోగుపడిన సంస్కారాలను చేతలలో పెట్టకుండా నిగ్రహించుకుని అవి క్షయం అయిపోయేలా చేయడం, మరియు సంస్కారాల చుట్టను విప్పడం)

Page_40

Para_40.1

Sanskaras prevent Self-illumination

Human beings do not have Self-illumination because their consciousness is shrouded in sanskaras, or the accumulated imprints of past experience. In the human form the will-to-be-conscious with which evolution started has succeeded in creating consciousness. However, unconsciousness does not arrive at the knowledge of the Oversoul because the individual soul is impelled to use it for experiencing sanskaras instead of utilizing it for experiencing the soul's own true nature as the Oversoul. The experiencing of sanskaras keeps it confined to the illusion of being a finite body trying to adjust itself in the world of things and persons.

ఆత్మ తన స్వీయ- ప్రకాశాన్ని పొందకుండా సంస్కారాలు అడ్డగిస్తాయి

మానవులకు స్వస్వరూప-ప్రకాశం ఉండదు. ఎందుకంటే, మానవుల చైతన్యం 'సంస్కారాల చేత' లేదా 'ప్రోగుపడిన గత అనుభవాలు మిగిల్చిన ముద్రల చేత' కప్పబడి ఉంటుంది కాబట్టి. 'ఎరుకను పొందాలి అనే సంకల్పంతో' పరిణామం మొదలయ్యింది అని మనం చెప్పుకున్నాం కదా! ఆ 'ఎరుకను పొందాలి అనే సంకల్పమే' మానవ రూపంలో, పూర్తి చైతన్యాన్ని సృష్టించడంలో విజయం సాధిస్తుంది. అయినప్పటికీ, స్వస్వరూప జ్ఞానాన్ని పొందడానికై ప్రయాణం ప్రారంభించిన అచైతన్యం 'పరమాత్మ జ్ఞానాన్ని' పొందలేదు. దానికి కారణం, వైయక్తిక ఆత్మ 'పరమాత్మగా తన స్వీయ నిజ స్వభావాన్ని అనుభవించడానికి' బదులుగా 'సంస్కారాలను అనుభవించడానికి మాత్రమే' తన చైతన్యాన్ని వినియోగించేలా ప్రేరణకు గురవుతుంది కాబట్టి. అలా సంస్కారాలను అనుభవించడం అనేది తానొక పరిమిత శరీరాన్ని మరియు అనేక వస్తువులు మరియు వ్యక్తుల ప్రపంచంతో సర్దుబాటు చేసుకోడానికి ప్రయత్నిస్తున్నాను' అనే భ్రాంతికి ఆత్మను పరిమితం చేస్తుంది.

Para_40.2

Problem of securing release from sanskaras

Individual souls are like drops in the ocean. Just as each drop in the ocean is fundamentally identical with the ocean, the soul-which is individualized due to bhas, or illusion-is still the Oversoul and does not really become separate from the Oversoul. Yet the envelope of sanskaras, by which consciousness is covered, prevents the drop-soul from having Self-illumination and keeps it within the domain of duality. In order for the soul to consciously realize its identity with the Oversoul, it is necessary that consciousness should be retained and that sanskaras should be entirely removed. The sanskaras, which are contributory to the evolution of consciousness, themselves become impediments to its efficacy in illuminating the nature of the Oversoul. Henceforth the problem with which the will-to-be-conscious is confronted is not that of evolving consciousness but that of releasing it from sanskaras.

'సంస్కారాల నుండి విడుదల పొందడం' అనే సమస్య

వైయక్తిక ఆత్మలు మహాసాగరంలో ఉండే బిందువుల వంటివి. మహా సాగరంలోని ప్రతి బిందువు మౌలికంగా మహా సాగరాన్ని కచ్చితంగా పోలి ఉన్నట్టే, అభాసం లేదా భ్రాంతి కారణంగా ఆత్మ వ్యక్తిప్రత్యేకం కావింపబడినప్పటికీ, అది ఇంకనూ పరమాత్మయే అయి ఉంటుంది మరియు పరమాత్మ నుండి అది వాస్తవంగా వేరుపడదు. అయితే, చైతన్యాన్ని కప్పివేసి ఉంచే సంస్కారాల కవచం 'బిందు-ఆత్మ స్వస్వరూప-ప్రకాశాన్ని పొందకుండా అడ్డుకుంటుంది మరియు దానిని (బిందు-ఆత్మను) ద్వంద్వం యొక్క పరిధికే పరిమితం చేస్తుంది కూడా. ఆత్మ పరమాత్మతో తన తాదాత్మ్యతను ఎరుకతో పొందాలంటే, చైతన్యం నిలిచి ఉంటూనే సంస్కారాలు పూర్తిగా నిర్మూలింపబడాలి. చైతన్య పరిణామానికి ఏ సంస్కారాలైతే ఎంతగానో దోహదపడ్డాయో అవే సంస్కారాలు ఇప్పుడు, 'ఆ చైతన్యం పరమాత్మ యొక్క స్వభావాన్ని ప్రకాశింపజేయడం' అనే ప్రక్రియకు ప్రతిబంధకాలవుతాయి. ఇక మీదట 'ఎరుక పొందాలనే సంకల్పం' ఎదుర్కొనే సమస్య 'పరిణామం చెందే చైతన్యానికి సంబంధించింది' కాకుండా, 'సంస్కారాల నుండి చైతన్యాన్ని ఎలా విడుదల చేయాలి?' అనేదే అవుతుంది.

Page_41

Para_41.1

Five ways of securing release from sanskaras

The release from sanskaras takes place in the following five ways:

1. *The cessation of creating new sanskaras.*
   This consists in putting an end to the everrenewing activity of creating fresh sanskaras. If the formation of sanskaras is compared to the winding of a string around a stick, this step amounts to the cessation of the further winding of the string.
2. *The wearing out of old sanskaras.*
   If sanskaras are withheld from expressing themselves in action and experience, they are gradually worn out. In the analogy of the string, this process is comparable to the wearing out of the string at the place where it is.
3. *The unwinding of past sanskaras.*
   This process consists in annulling past sanskaras by mentally reversing the process that leads to their formation. Continuing our analogy, it is like unwinding the string.
4. *The dispersion and exhaustion of some sanskaras.*
   If the mental energy that is locked up in sanskaras is sublimated and diverted into other channels, they are dispersed and exhausted and tend to disappear.
5. *The wiping out of sanskaras.*

This consists in completely annihilating the sanskaras. In the analogy of the string, this is comparable to cutting the string with a pair of scissors. The final wiping out of sanskaras can be effected only by the grace of a Perfect Master.

సంస్కారాల నుండి విడుదల పొందడానికి ఐదు పద్ధతులు

సంస్కారాల నుండి విడుదల ఈ క్రింది ఐదు రీతులలో సంభవిస్తుంది:

1. *క్రొత్త సంస్కారాలు రూపొందే ప్రక్రియను నిలిపివేయడం*

   'ఎప్పటికప్పుడు క్రొత్త సంస్కారాలను సృష్టించే ప్రక్రియను' అంతమొందించడమే ఈ విధానం. సంస్కారాలు రూపొందడాన్ని ఒక పుల్ల చుట్టూ దారం చుట్టడంతో పోల్చినట్లయితే, 'ఆ దారాన్ని మరింత చుట్టే ప్రక్రియను ఆపివేయడమే' ఈ విధానం అవుతుంది.

2. *పాత సంస్కారాలను క్షయం చేయడం*

   (గతంలో ప్రోగుపడిన సంస్కారాలను చేతలలో పెట్టకుండా నిగ్రహించుకుని అవి క్షయం అయిపోయేలా చేయడం)

   పాత సంస్కారాలు గనుక క్రియా రూపంలో గాని లేదా అనుభవ రూపంలో గాని వ్యక్తం కాకుండా నిలువరింపబడినట్లయితే, అవి క్రమంగా క్షయమైపోతాయి. దారం ఉపమానంలో, 'దారం ఉన్నచోటే క్రమంగా క్షయమైపోవడం' తో ఈ ప్రక్రియను పోల్చవచ్చును.

3. *గత సంస్కారాల చుట్టను విప్పడం*

   సంస్కారాలు రూపొందే ప్రక్రియను 'మానసికంగా వెనుకకు త్రిప్పి' గత సంస్కారాలను రద్దు పరచడమే ఈ ప్రక్రియ. మన ఉపమానాన్ని కొనసాగిస్తూ, దీనిని దారాన్ని విప్పడంతో పోల్చవచ్చును.

4. *కొన్ని సంస్కారాలను చెదరగొట్టడం మరియు ఖాళీ చేయడం*

   సంస్కారాలలో బంధింపబడిన మానసిక శక్తిని ఉత్కృష్టపరచి ఇతర మార్గాలలోనికి మళ్లించినట్లయితే, ఆ సంస్కారాలు చెదరగొట్టబడతాయి, ఖాళీ చేయబడతాయి మరియు అవి అదృశ్యమవ్వడానికి మొగ్గు చూపుతాయి కూడా.

5. *సంస్కారాలను నిర్మూలించడం*

   సంస్కారాలను పూర్తిగా నిర్మూలించడమే ఈ విధానం. మనం ఎంచుకున్న దారం ఉపమానంలో, దీనిని కత్తెరతో దారాన్ని కత్తిరించివేయడంతో పోల్చవచ్చును. సంస్కారాలను అంతిమంగా తుడిచివేయడం అనేది మాత్రం, సద్గురువు యొక్క కృప చేతనే సాధ్యమౌతుంది.

Para_41.2

It should be carefully noted that many of the concrete methods of undoing sanskaras are found to be effective in more than one way, and the five ways mentioned above are not meant to classify these methods into sharply distinguished types. They represent rather the different principles characterizing the spiritual processes that take place while sanskaras are being removed. For the sake of convenience, this Part will deal only with those methods that preeminently illustrate the first three principles (namely, the cessation of creating fresh sanskaras and the wearing out and the unwinding of past sanskaras). The methods that predominantly illustrate the last two principles (the dispersion and exhaustion through sublimation of sanskaras, and the wiping out of sanskaras) will be explained in Parts II and III.

ఒక విషయాన్ని మనం జాగ్రత్తగా గమనించాలి. సంస్కారాలను నిర్మూలించే నిర్దిష్టమైన పద్ధతులన్నింటిలోనూ, ఎక్కువ శాతం ఒకటికంటే ఎక్కువ మార్గాలలో సమర్ధవంతంగా పనిచేస్తాయి. పైన పేర్కొనబడిన ఐదు విధానాలు, కచ్చితమైన వేర్వేరు పద్ధతులుగా వర్గీకరింపడానికి ఉద్దేశింపబడినవి కావు. దానికి బదులు, సంస్కారాలు నిర్మూలింపబడుతున్నప్పుడు సంభవించే ఆధ్యాతిక ప్రక్రియలను వర్ణించే విభిన్న నియమాలను అవి సూచిస్తాయి. సౌలభ్యం కోసం, ఈ భాగంలో ప్రధానంగా మొదటి మూడు నియమాల (అనగా, క్రొత్త సంస్కారాలు ఏర్పడే ప్రక్రియను నిలిపివేయడం, పాతసంస్కారాలను క్షయం చేయడం , మరియు సంస్కారాల చుట్టను విప్పడం) గురించి మాత్రమే చర్చిద్దాం. చివరి రెండు నియమాల గురించి ప్రధానంగా వర్ణించే పద్ధతులను (అనగా కొన్ని సంస్కారాలను చెదరగొట్టడం, ఖాళీ చేయడం మరియు సంస్కారాలను సమూలంగా నిర్మూలించడం) భాగం II లోనూ మరియు III లోను చర్చిద్దాం.

Page_42

Para_42.1

Renunciation

If the mind is to be freed from the bondage of ever-accumulating sanskaras, it is necessary that there should be an end to the creation of new sanskaras. Fresh multiplication of sanskaras can be stopped through renunciation. Renunciation may be external or internal. External, or physical, renunciation consists in giving up every thing to which the mind is attached-home, parents, marriage, children, friends, wealth, comforts, and gross enjoyments. Internal, or mental, renunciation consists in giving up all cravings, particularly the craving for sensual objects.

సన్యాసం

ఎడతెగకుండా ప్రోగుపడే సంస్కార బంధనాల నుండి మనస్సుకు విముక్తి కలిగించాలంటే, క్రొత్త సంస్కారాలు సృష్టింపబడే ప్రక్రియ తప్పనిసరిగా నిలిచిపోవాలి. క్రొత్త సంస్కారాలు పెరుగుతూపోయే ప్రక్రియను సన్యాసం ద్వారా నిలువరింపవచ్చును. సన్యాసం బాహ్యమైనది కావచ్చును లేదా ఆంతరికమైనది కావచ్చును. బాహ్యమైన లేదా భౌతికమైన సన్యాసం అనగా మనస్సు అంటిపెట్టుకుని ఉండే అన్నింటినీ, అనగా ఇల్లు, తల్లిదండ్రులు, వివాహ బంధం, పిల్లలు, మిత్రులు, సంపదలు, సుఖాలు, ఇతర భౌతిక భోగాలు మొదలగువాటిని పరిత్యజించడం. ఆంతరిక సన్యాసం లేదా మానసిక సన్యాసం అనగా అన్ని కోరికలను, ముఖ్యంగా ఇంద్రియాలకు సంబంధించిన విషయాల పట్ల ఉండే కోరికలను పరిత్యజించడం.

Para_42.2

Though external renunciation in itself is not necessarily accompanied by internal renunciation, it often paves a way for internal renunciation. Spiritual freedom consists in internal renunciation and not in external renunciation, but external renunciation is a great aid in achieving internal renunciation. The person who renounces his possessions disconnects himself from everything that he had or has. This means that the things he renounces are no longer a source of fresh sanskaras. He thus takes an important step toward emancipating himself from his sanskaras by putting an end to the process of forming new sanskaras. This is not all that is achieved through external renunciation. With the renouncing of everything, he also renounces his past bindings. The old sanskaras connected with his possessions get detached from his mind; and since they are withheld from expressing themselves, they get worn out.

బాహ్య సన్యాసాన్ని ఆంతరిక సన్యాసం తప్పనిసరిగా వెంబడించాలని లేదు. అయినప్పటికీ, బాహ్య సన్యాసం తరచు ఆంతరిక

సన్యాసానికి మార్గం సుగమం చేస్తుంది. 'ఆధ్యాత్మిక స్వాతంత్ర్యం' అనేది ఆంతరిక సన్యాసంలోనే ఉంటుంది గాని బాహ్య సన్యాసంలో కాదు. అయితే, ఆంతరిక సన్యాసాన్ని సాధించడానికి బాహ్య సన్యాసం ఒక గొప్ప సహాయకారిగా వ్యవహరిస్తుంది. తన సంపదలను సన్యసించిన వ్యక్తి తనకు గతంలోనూ లేదా వర్తమానంలోనూ గల సర్వస్వం నుండి సంబంధాన్ని త్రెంచుకుంటాడు. దీని అర్థం, అతడు సన్యసించిన వస్తువులు ఇక ఎంతమాత్రము క్రొత్త సంస్కారాలకు కారణం కావు. ఆ విధంగా, అతడు క్రొత్త సంస్కారాల ఏర్పాటు ప్రక్రియకు ముగింపు పలకడం ద్వారా తన సంస్కార బంధనాల నుండి విమోచన పొందే దిశగా ఒక ముఖ్యమైన ముందడుగు వేస్తాడు. బాహ్య సన్యాసం ద్వారా అతడు సాధించేది ఇంత మాత్రమే కాదు. తన సర్వస్వాన్నీ సన్యసించడంతో పాటు అతడు తన గత బంధనాలను కూడా పరిత్యజిస్తాడు. అతని గత సంపదలకు అంటిపెట్టుకుని ఉన్న పాత సంస్కారాలు అతని మనస్సు నుండి వేరుపడతాయి మరియు అవి వ్యక్తం కాకుండా నిరోధింపబడ్డాయి కాబట్టి అవి క్షయమైపోతాయి.

Para_42.3

For most persons, external renunciation creates a favorable atmosphere for the wearing out of sanskaras. An individual who possesses wealth and power is exposed to a life of indulgence and extravagance. His circumstances are more favorable for temptations. Man is mostly what he becomes by being chopped, chiseled, and shaped by the sculptor of environment. Whether or not he can surmount his surroundings depends upon his strength of character. If he is strong, he remains free in his thought and action, even in the midst of action and reaction with his environment. If he is weak, he succumbs to its influence. Even if he is strong, he is likely to be swept off his feet by a powerful wave of the collective mode of life and thought. It is difficult to withstand the onslaught of a current of ideas and avoid falling prey to circumstances. If he resists the circumstances, he is likely to be carried away by some wild wave of collective passion and get caught up in modes of thought that he is unable to renounce. Though it is difficult to resist and overcome these influences and surroundings, it is easier to escape from them. Many persons would live a chaste and straightforward life if they were not surrounded by luxuries and temptations. The renunciation of all superfluous things helps the wearing out of sanskaras and is therefore contributory to the life of freedom.

చాలా మంది విషయంలో, బాహ్య సన్యాసం అనేది సంస్కారాలను క్షయం చేసుకోడానికి అనువైన వాతావరణాన్ని సృష్టిస్తుంది. సంపదలు మరియు అధికారాన్ని కలిగి ఉన్న ఒక వ్యక్తి అతి లాలసత్వానికి మరియు దుబారాతో కూడిన జీవనానికి అలవాటు పడతాడు. అతని పరిస్థితులు ప్రలోభాలకు మరింత అనువుగా ఉంటాయి. ఒక మానవుడు 'పరిసరాలు' అనే శిల్పి చేత ఎలా చెక్కబడితే, మరియు ఎలా మలచబడితే అతడు చాలావరకు అలాగే ఉంటాడు. అతడు అతని పరిసరాలను అధిగమించగలడా? లేదా? అనేది అతని శీలం యొక్క బలం మీద ఆధారపడి ఉంటుంది. అతడు గనుక శక్తివంతుడు అయితే, అతనికి పరిసరాలతో ఉండే 'చర్య మరియు ప్రతిచర్యల' తో సంబంధం లేకుండా అతడు తన ఆలోచనలలోనూ, చర్యలలోనూ స్వేచ్ఛగా ఉండగలడు. అలా కాకుండా అతడు బలహీనుడైతే, అతడు పరిసరాల ప్రభావానికి లొంగిపోతాడు. అతడు శక్తివంతుడైనప్పటికీ, 'జీవితం మరియు ఆలోచనల సామూహిక సరళి' అనే శక్తివంతమైన కెరటం అతణ్ణి ఈడ్చుకుపోతుంది. అలా వర్తమాన ఆలోచనల కెరటం యొక్క దాడిని తట్టుకోవడం మరియు పరిస్థితులకు బలి కాకుండా నిలువరింపబడడం కష్ట సాధ్యం. ఒకవేళ అతడు గనుక పరిస్థితులను ప్రతిఘటించినట్లయితే, ఇక సన్యాసాన్ని కొనసాగించలేని విధంగా, అతడు ఏదైనా ఒక దుష్ట సామూహిక ఆవేశంలో కొట్టుకుపోయి, అతడు వదిలించుకోలేని ఆలోచనా సరళిలో తగులుకోవచ్చును. ఈ పరిస్థితులను మరియు ప్రభావాలను

ప్రతిఘటించడం మరియు అధిగమించడం కష్టమే అయినప్పటికీ, వాటి నుండి తప్పించుకోవడం మాత్రం సులభమే. చాలామంది ప్రజలు 'విలాసాలు మరియు ప్రలోభాలు చుట్టుముట్టకుండా ఉన్నప్పుడు' పవిత్రమైన మరియు ముక్కు సూటియైన జీవనాన్నేగడుపుతారు. అవసరానికి మించి ఉన్న అన్నింటినీ సన్యసించడం అనేది 'సంస్కారాలను క్షయం చేయడంలో' సహాయపడుతుంది. కనుక అది స్వేచ్ఛా జీవనానికి దోహదపడుతుంది.

Page_43

Para_43.1

Solitude and fasting

The two important forms of external renunciation that have special spiritual value are solitude and fasting. Withdrawal of oneself from the storm and stress of the multifarious worldly activities and occasional retirement into solitude are valuable for wearing out the sanskaras connected with the gregarious instinct. But this is not to be looked upon as a goal in itself.

ఏకాంతవాసం మరియు ఉపవాసం

బాహ్య సన్యాసానికి చెందిన ముఖ్యమైన రూపాలు రెండు ఉన్నాయి. అవి 'ఏకాంతవాసం' మరియు 'ఉపవాసం'. వీటికి ప్రత్యేకమైన ఆధ్యాత్మిక విలువ ఉంది. 'చిత్రవిచిత్రమైన ప్రాపంచిక వ్యవహారాల గందరగోళం మరియు ఒత్తిడి నుండి తనను తాను ఉపసంహరించుకోవడం' మరియు 'అప్పుడప్పుడు ఏకాంతవాసంలోనికి పోవడం' అనేవి సహజంగా ఇతరులతో కలిసి జీవించే స్వభావం ఉన్న వ్యక్తుల సంస్కారాలను క్షయం చేయడానికి దోహదపడతాయి. అయితే, దీనినే గమ్యంగా చూడకూడదు.

Para_43.2

Like solitude, fasting also has great spiritual value. Eating is satisfaction; fasting is denial. Fasting is physical when food is not taken, in spite of the craving for the enjoyment of eating; it is mental when food is taken not for its delights and attachments but merely for the survival of the body. External fasting consists in avoiding direct contact with food in order to achieve mental fasting.

ఏకాంతవాసం లాగే ఉపవాసం కూడా గొప్ప ఆధ్యాత్మిక విలువను కలిగి ఉంటుంది. తినడం అనగా కోరికను తీర్చుకుని సంతృప్తి పొందడం; ఉపవాసం అనగా కోరికను తిరస్కరించడం(మనస్సు కోరుతున్న విషయాన్ని దానికి అందకుండా చేయడం). 'తినడం ద్వారా సంతుష్టిని పొందాలనే తీవ్రమైన కోరిక ఉన్నప్పటికీ, ఆహారం తీసుకోకపోయినట్లయితే' అటువంటి ఉపవాసం బాహ్యమైనదే అవుతుంది. కేవలం జిహ్వ చాపల్యాన్ని సంతుష్టి పరచడానికి కాకుండా, శరీరం యొక్క మనుగడను కొనసాగించడానికే ఆహారం తీసుకున్నట్లయితే, అటువంటి ఉపవాసం మానసికమైనది అవుతుంది. 'మానసిక ఉపవాసాన్ని సాధించడం కోసం, ఆహారంతో ప్రత్యక్ష సంబంధాన్ని వర్జించడం' అనేది బాహ్యమైన ఉపవాసం అవుతుంది.

Para_43.3

Food is a direct necessity of life, and its continued denial is bound to be disastrous to health. Therefore, external fasting should be periodical and only for a short time. It has to be continued till there is complete victory over the craving for food. By bringing into action the vital forces to withstand the craving for food, it is possible to free the mind from attachment to food. External fasting has no spiritual value when it is undertaken with the motive of securing the health of the body or for the sake of self-demonstration. It should not be used as an instrument for self-assertion. In the same way, it should not be carried to the extreme-until the body is reduced to its limits. Self-mortification through prolonged fasting does not necessarily promote freedom from the craving

for food. On the contrary, it is likely to invite a subsequent reaction toward a life of extravagant indulgence in food. If, however, external fasting is undertaken in moderation and for spiritual purposes, it facilitates the achievement of internal fasting. When external and internal fasting are wholehearted and faithful, they bring about the unwinding of the sanskaras connected with the craving for food.

ఆహారం అనేది జీవితం యొక్క ప్రత్యక్ష అవసరం. దానిని నిరవధికంగా తిరస్కరిస్తే, అది ఆరోగ్యానికి చేటు చేస్తుంది కూడా. కనుక, బాహ్య ఉపవాసాన్ని అప్పుడప్పుడు మాత్రమే ఆచరించాలి, అది కూడా కొద్ది కాలం పాటే చేయాలి. ఆహారం కోసం రగిలే తీవ్రమైన కోరికను పూర్తిగా జయించేవరకు మాత్రమే దీనిని కొనసాగించాలి. 'ప్రాణాధార శక్తులను రంగం లోనికి దించడం ద్వారా' ఆహారం మీద ఉండే మోహం నుండి మనస్సుకు విముక్తి కలిగించడం సాధ్యమే. 'శరీర ఆరోగ్యం కోసం' లేదా 'స్వీయ ప్రదర్శన కోసం' చేపట్టిన బాహ్య ఉపవాసానికి ఎలాంటి ఆధ్యాత్మిక విలువ ఉండదు. తనను తాను చాటుకోడానికి ఒక సాధనంగా దీనిని వాడుకోకూడదు. అలాగే, శరీరం కృశించిపోయే వరకు దీనిని ఆచరింపకూడదు. 'సుదీర్ఘకాలం పాటు ఉపవసించడం ద్వారా తనను తాను శిక్షించుకోవడం' అనేది ఆహారం కోసం రగిలే తీవ్రమైన కోరికనుండి స్వేచ్ఛను తప్పనిసరిగా ప్రోత్సహించాలని లేదు. పైగా, సంబంధిత వ్యక్తి తరువాత రోజులలో 'విపరీతంగా తిని తృప్తిపడడం లోనే మునిగి ఉండే జీవితానికి' అలవాటు అయ్యే అవకాశం కూడా లేకపోలేదు. అయితే, బాహ్య ఉపవాసాన్ని పరిమితంగా మరియు ఆధ్యాత్మిక ప్రయోజనాల కోసం అవలంబించినట్లయితే, అది ఆంతరిక ఉపవాసానికి దోహదపడుతుంది. బాహ్య ఉపవాసం మరియు ఆంతరిక ఉపవాసం నిండు హృదయంతోనూ, విశ్వాసంతోనూ అవలంబింపబడినప్పుడు ఆహారం కోసం తీవ్రమైన కోరికలతో ముడిపడి ఉండే సంస్కారాల చుట్ట విప్పబడుతుంది.

Page_44

Para_44.1

Penance

The unwinding of many other sanskaras can be brought about through penance. This consists in augmenting and expressing the feeling of remorse an individual feels after realizing that he has done some wrongful act. Repentance consists in mentally reviving the wrongs with severe self-condemnation. It is facilitated by availing oneself of the different circumstances and situations that stir up penance, or by remaining vulnerable during periods of emotional outbursts, or by deliberate efforts to recall the past incidents with a remorseful heart and acute disapproval. Such penance unwinds the sanskaras that are responsible for the action. Self-condemnation accompanied by deep feeling can negate the sanskaras of anger, greed, and lust. Suppose a person has done irreparable wrong to someone through uncontrolled greed, anger, or lust. Sometime or other he is bound to have the reaction of self-killing remorse and experience the pricks of conscience. If at this time he vividly realizes the evil for which he was responsible, the intensity of emotional awareness by which it is accompanied consumes the tendencies for which he stands self- condemned.

ప్రాయశ్చిత్తం

ప్రాయశ్చిత్తం ద్వారా అనేకమైన ఇతర సంస్కారాల చుట్టలను విప్పవచ్చును. ఒక వ్యక్తి, 'తానొక తప్పు చేశాను' అని తెలుసుకున్న తరువాత అతడు అనుభూతి చెందే పశ్చాత్తాపం తీవ్రమవ్వడం మరియు వ్యక్తమవ్వడమే ఈ ప్రాయశ్చిత్తం. 'చేసిన తప్పులను తీవ్రమైన ఆత్మ-నింద ద్వారా మానసికంగా పునరుద్ధరించడమే (జ్ఞాపకం చేసుకోవడమే) ' పశ్చాత్తాపం అంటే. 'ఆత్మ-నింద ఈ

క్రింది వాటి ద్వారా సులభతరం చేయబడుతుంది:

- ప్రాయశ్చిత్తాన్ని రగిలించే విభిన్న పరిస్థితులను మరియు సందర్భాలను వినియోగించుకోవడం' లేదా
- 'ఆవేశపూరిత వ్యక్తీకరణల సమయాలలో లొంగిపోవడానికి సిద్ధంగా ఉండడం' లేదా
- 'పశ్చాత్తాపంతో కూడిన హృదయంతో మరియు తీవ్రమైన తిరస్కార భావంతో గత సంఘటనలను బుద్ధిపూర్వకంగా జ్ఞప్తికి తెచ్చుకోడానికి ప్రయత్నించడం'

అటువంటి ప్రాయశ్చిత్తం సంబంధిత కర్మకు కారణమైన సంస్కారాల చుట్టను విప్పుతుంది. ప్రగాఢమైన భావనతో కూడిన ఆత్మ-నింద 'క్రోధం, దురాశ, మరియు కామానికి' సంబంధించిన సంస్కారాలను రద్దు చేస్తుంది కూడా. ఉదాహరణకు, నియంత్రించుకోలేని క్రోధం, దురాశ మరియు కామం కారణంగా ఒక వ్యక్తి మరొక వ్యక్తి పట్ల సరిదిద్దడానికి సాధ్యం కాని ఒక తప్పు చేసాడనుకొందాం. ఎప్పుడో ఒకసారి అతడు తప్పనిసరిగా ఆ చర్య నిమిత్తమై తనను దహించివేసే ప్రాయశ్చిత్తం అనే ప్రతిచర్యకు మరియు మనస్సాక్షి యొక్క అంకుశం పోట్లకు గురికాక తప్పదు. ఆ సమయంలో గనుక అతడు 'తాను చెడుకు బాధ్యుడనయ్యానని' స్పష్టంగా తెలుసుకోగలిగినట్లయితే, దానిని వెన్నంటి ఉండే ఆవేశపూరితమైన ఎరుక యొక్క తీవ్రత, 'ఏ వైఖరుల కోసమైతే తనను తాను ఆత్మ-నింద చేసుకుంటున్నాడో' వాటిని దహించి వేస్తుంది.

Para_44.2

Self-condemnation sometimes expresses itself through different forms of self-mortification. Some aspirants even inflict wounds on their body when they are in a mood of penitence, but such drastic expression of remorse must be discouraged as a general usage. Some Hindu aspirants try to cultivate humility by making it a rule to fall at the feet of everyone whom they meet. To those of strong will and stable character, penance can bring the desired good effect through self-humiliation, which unwinds and eradicates the different sanskaras connected with good and bad actions. Others who might be feeble in their willpower also derive benefit from penance if they are under sympathetic and loving direction. When penance is carefully nourished and practiced, it inevitably results in the mental revocation of undesirable modes of thought and conduct, and makes one amenable to a life of purity and service.

స్వీయ-తిరస్కారం అనేది 'విభిన్న రూపాలలో తనను తాను శిక్షించుకోవడం' ద్వారా వ్యక్తమౌతుంది. కొంతమంది సాధకులు ప్రాయశ్చిత్త మనోవైఖరిలో ఉన్నప్పుడు తమ శరీరాలపై గాయాలు సైతం చేసుకుంటారు. కాని ప్రాయశ్చిత్తాన్ని ఒక సాధారణ వాడుకగా అలా విపరీతంగా వ్యక్తపరచడాన్ని తప్పనిసరిగా నిరుత్సాహపరచాలి. కొంతమంది హిందూ సాధకులు అణకువను అలవరచుకోడానికి గాను, వారు కలిసే ప్రతివారికి పాదాభివందనం చేయడం ఒక నియమంగా ఆచరిస్తారు. దృఢమైన సంకల్పం మరియు స్థిరమైన శీలం కలవారికి 'స్వీయ-అవమానం' ద్వారా ప్రాయశ్చిత్తం ఆశించిన మంచి ఫలితాన్ని కలిగిస్తుంది. మంచి మరియు చెడు కర్మలతో సంబంధం గల విభిన్న సంస్కారాల చుట్టను ఈ స్వీయ-అవమానం విప్పగలదు. బలహీనమైన సంకల్పం గలవారు గనుక సానుభూతిపూర్వకమైన మరియు ప్రేమపూర్వకమైన మార్గదర్శకత్వంలో గనుక ఉన్నట్లయితే, వారు సైతం ప్రాయశ్చిత్తం వలన ప్రయోజనం పొందగలరు. ప్రాయశ్చిత్తం జాగ్రత్తగా పోషింపబడి మరియు ఆచరింపబడినట్లయితే, అది అవాంఛనీయమైన ఆలోచనను మరియు ప్రవర్తనా పద్ధతులను అనివార్యంగా రద్దు చేస్తుంది మరియు పరిశుద్ధత, సేవతో నిండిన జీవితానికి అనుకూలంగా ఉండేలా కూడా చేస్తుంది.

Para_44.3

It should, however, be carefully noted that there is always the danger in penance that the mind

might dwell too long upon the wrongs done and thus develop the morbid habit of wailing and weeping over petty things. Such sentimental extravagance is often an indiscriminate waste of energy and is in no way helpful in the wearing out or the unwinding of sanskaras. Penance should not be like the everyday repentance that follows everyday weaknesses. It should not become a tedious and sterile habit of immoderate and gloomy pondering over one's own failings. Sincere penance does not consist in perpetuating grief for the wrongs but in resolving to avoid in the future those deeds that call forth remorse. If it leads to lack of self-respect or self- confidence, it has not served its true purpose, which is merely to render impossible the repetition of certain types of action.

అయితే, ప్రాయశ్చిత్తంలో ఎప్పుడూ ఒక ప్రమాదముందనే విషయాన్ని జాగ్రత్తగా గమనించాలి. అదేమిటంటే, తాను చేసిన తప్పుల మీదే మనస్సు సుదీర్ఘంగా నిలిచిపోవచ్చును మరియు ఇది చిన్న చిన్న విషయాల గురించి సైతం 'ఏడవడం మరియు విలపించడం' వంటి అనారోగ్యకరమైన అలవాటును పెంపొందించుకునేలా చేస్తుంది. 'మనోభావాన్ని అలా విపరీతంగా ప్రదర్శించడం' అనేది తరచు విచక్షణారహితంగా ప్రాణశక్తిని ఖర్చు చేయడమే అవుతుంది. అది సంస్కారాలను క్షయం చేయడానికి గాని లేదా సంస్కారాల చుట్టను విప్పడానికి గాని ఏ విధంగానూ సహాయపడదు. ప్రాయశ్చిత్తం అనేది దినసరి బలహీనతలను అనుసరించి చేసే రోజువారీ పశ్చాత్తాపంలా ఉండకూడదు. ఒకని స్వీయ వైఫల్యాల గురించి మితిమీరిన, విషాద గ్రస్తమైన ఆలోచనలు విసుగు పుట్టించేది మరియు ఫలితాన్ని ఇవ్వనిది అయిన ఒక అలవాటుగా ఉండకూడదు. 'చేసిన తప్పుల గురించిన విషాదాన్ని శాశ్వతంగా ఉండేలా చేయడంలో' చిత్తశుద్ధిగల ప్రాయశ్చిత్తం ఉండదు. అది (చిత్తశుద్ధిగల ప్రాయశ్చిత్తం) 'ఇప్పుడు పశ్చాత్తాపానికి కారణమైన కర్మలను భవిష్యత్తులో చేయకూడదు' అని తీర్మానించుకోవడం లోనే ఉంటుంది. అది గనుక ఆత్మాభిమానం లేకపోవడానికి లేదా ఆత్మ విశ్వాసం లేకపోవడానికి దారితీసినట్లయితే అది దాని నిజ ప్రయోజనమైన 'కేవలం నిర్దిష్టమైన రకాలకు చెందిన కర్మలను పునరావృతం కాకుండా చూడడాన్ని' నెరవేర్చనట్లే లెక్క.

Page_45

Para_45.1

Denying desires their fulfillment

The wearing out and the unwinding of sanskaras can also be effected by denying to desires their expression and fulfillment. People differ in their capacity and aptitude for rejecting desires. Those in whom desires arise with great impulsive velocity are unable to curb them at their source, but they can refrain from seeking their fulfillment through action. Even if someone has no control over the surging of desires, he can prevent them from being translated into action. Rejection of desires by controlling actions avoids the possibility of sowing seeds of future desires.

కోరికలు నెరవేరకుండా చేయడం

కోరికలను వ్యక్తం కాకుండాను మరియు నెరవేరకుండాను చేయడం ద్వారా కూడా సంస్కారాలు క్షయం చేయవచ్చును మరియు సంస్కారాల చుట్టను విప్పవచ్చును. కోరికలను తిరస్కరించే సామర్థ్యం మరియు నేర్పు ప్రజలందరిలోనూ ఒకే విధంగా ఉండదు. ఎవరిలో అయితే కోరికలు ఉద్రేకంతో కూడిన తీవ్ర వేగంతో జనిస్తాయో, అట్టి వారు కోరికలను వాటి మూలంలో నిరోధించలేరు. అయితే, ఆ కోరికలు 'క్రియ ద్వారా వ్యక్తం అయ్యి, తమను తాము నెరవేర్చుకోడానికి చేసే ప్రయత్నాన్ని' మాత్రం వారు తప్పకుండా అడ్డుకోగలరు. కోరికలు ఎగసి పడడం మీద ఒకనికి నియంత్రణ లేనప్పటికీ, అతడు వాటిని క్రియారూపం లోనికి దారితీయకుండా మాత్రం నివారించగలడు. 'చేతలను నియంత్రించడం ద్వారా కోరికలను తిరస్కరించడం' అనేది భావి కోరికల

బీజాలను నాటే అవకాశాన్ని నిరోధిస్తుంది.

Para_45.2

On the other hand, if a person translates his desires into action, he may spend up and exhaust some impressions. But he is creating fresh impressions during the very process of fulfilling the desires and is thus sowing seeds for future desires, which in their turn are bound to demand their own satisfaction. The process of spending up or exhausting impressions through expression and fulfillment does not in itself contribute toward securing release from sanskaras.

మరో వైపు, ఒక వ్యక్తి యొక్క కోరికలు గనుక చేతలలోనికి దారితీసినట్లయితే, అతడు వాటిలో కొన్నింటిని ఖర్చు చేసి ఖాళీ చేయవచ్చును. కాని, అతడు తన కోరికలను అలా తీర్చుకొనే ప్రక్రియలోనే క్రొత్త సంస్కారాలను సృష్టించుకుంటాడు. ఆ విధంగా అతడు భావి సంస్కారాలకు బీజాలు వేస్తాడు. ఆ భావి సంస్కారాలు కూడా తమను సంతృప్తిపరచమని తమ వంతుగా తప్పనిసరిగా కోరుతూనే ఉంటాయి. సంస్కారాలను వ్యక్తం చేసి, సాఫల్యం చేసుకోవడం ద్వారా వాటిని ఖర్చు చేయవచ్చును లేదా ఖాళీ చేయవచ్చును. అయినప్పటికీ ఆ ప్రక్రియ దానికదే సంస్కారాలనుండి విమోచనానికి దోహదపడదు.

Para_45.3

When desires arise and their release into action is barred, there is plenty of opportunity for spontaneous cogitation about these desires. This cogitation results in the wearing out of the corresponding sanskaras. It should be noted, however, that such spontaneous cogitation does not bring about the desired result if it takes the form of mental indulgence in the desires. When there is a deliberate and wanton attempt to welcome and harbor the desires in the mind, such cogitation will not only have no spiritual value but may itself be responsible for creating subtle sanskaras. Cogitation should not be accompanied by any conscious sanction for the desires that arise in consciousness, and there should not be any effort to perpetuate the memory of these desires. When desires are denied their expression and fulfillment in action and are allowed to pass through the intensity of the fire of a cogitative consciousness that does not sanction them, the seeds of these desires are consumed. The rejection of desires and the inhibition of physical response effect, in time, an automatic and natural negation of the past sanskaras.

కోరికలు ఉదయించినప్పటికీ, వాటిని చేతలలోనికి విడుదల అవకుండా నిరోధించినప్పుడు, ఈ కోరికల గురించిన అప్రయత్నపూర్వకమైన చింతన చేయడానికి అవకాశం పుష్కలంగా ఉంటుంది. ఈ చింతన సంబంధిత సంస్కారాలను క్షయం చేస్తుంది. అయితే, అటువంటి అప్రయత్న పూర్వకమైన చింతన గనుక 'మానసికంగా కోరికలను తీర్చుకొనే రూపాన్ని' దాల్చినట్లయితే, అది ఆశించిన ఫలితాన్ని ఇవ్వలేదు. ఆ చింతనలో గనుక 'మనస్సులో కోరికలను స్వాగతించి, వాటికి తావివ్వడానికి బుద్ధిపూర్వకమైన మరియు ఉద్దేశపూర్వకమైన ప్రయత్నం' ఉంటే, అటువంటి చింతనకు ఎలాంటి ఆధ్యాత్మిక విలువ లేకపోవడమే కాకుండా, సూక్ష్మ సంస్కారాలను సృష్టించడానికి స్వయంగా అదే కారణం కావచ్చును కూడా. ఈ చింతనలో, చైతన్యంలో జనించే కోరికలకు ఎరుకతో కూడిన ఎలాంటి అనుమతి ఉండకూడదు. అలాగే, ఈ కోరికల జ్ఞాపకం శాశ్వతంగా ఉండేటట్టు చేయడానికి ఎలాంటి ప్రయత్నం చేయకూడదు. చేతలలోనికి వ్యక్తమవ్వకుండా మరియు అవి తీరకుండా కోరికలు తిరస్కరింపబడిప్పుడు, తద్వారా వాటిని ఎంతమాత్రమూ సమర్ధించని చింతనాత్మకమైన చైతన్యానికి చెందిన అగ్నియొక్క తీవ్రత గుండా వాటిని పయనింపజేసినప్పుడు, ఈ కోరికల బీజాలు దగ్ధం చేయబడతాయి. 'కోరికలను తిరస్కరించడం మరియు వాటికి సకాలంలో స్పందించకుండా నియంత్రించడం' అనేవి కాలక్రమంలో గత సంస్కారాలను అప్రయత్న పూర్వకంగాను

మరియు సహజంగాను రద్దు చేస్తాయి.

Page_46

Para_46.1

Desirelessness

Rejection of desires is a preparation for desirelessness, or the state of nonwanting, which alone can bring about true freedom. Wanting is necessarily binding, whether it is fulfilled or not. When it is fulfilled, it leads to further wanting and thus perpetuates the bondage of the spirit. When it is unfulfilled, it leads to disappointment and suffering, which-through their sanskaras-fetter the freedom of the spirit in their own way.

ఎట్టి కోరికలు లేని స్థితి

కోరికలను తిరస్కరించడం అనేది 'ఎట్టి కోరికలు లేని స్థితిని' లేదా 'దేనినీ కోరని స్థితిని' చేరుకోడానికి ఒక సన్నాహకమే. దేనినీ కోరని స్థితి మాత్రమే నిజమైన స్వాతంత్ర్యాన్ని తెస్తుంది. కోరడం అనేది - అది తీరినా లేక తీరకపోయినా - తప్పనిసరిగా బంధిస్తుంది. కోరిక తీరినప్పుడు, అది మరింతగా కోరుకోడానికి దారి తీస్తుంది. ఆ విధంగా, జీవాత్మ శాశ్వతంగా బంధనాలలో ఉండేలా చేస్తుంది. కోరిక తీరనప్పుడు అది నిరాశకు మరియు బాధకు దారి తీస్తుంది. కోరికలు వాటి సంస్కారాల ద్వారా జీవాత్మ యొక్క స్వాతంత్ర్యానికి తమదైన రీతిలో సంకెళ్ళు వేస్తాయి.

Para_46.2

There is no end to wanting because the external and internal stimuli of the mind are constantly alluring it into a state of wanting or disliking (which is another form of wanting) something. The external stimuli are the sensations of sight, hearing, smell, taste, and touch. The internal stimuli are those that arise in the mind of man from the memories of the present life and the totality of sanskaras gathered by consciousness during the evolutionary period and during human lives. When the mind is trained to remain unmoved and balanced in the presence of all external and internal stimuli, it arrives at the state of non-wanting. And by not wanting anything (except the absolute Reality, which is beyond the opposites of stimuli) it is possible to unwind the sanskaras of wanting.

మనస్సు యొక్క బాహ్య ప్రేరేపకాలు మరియు ఆంతరిక ప్రేరేపకాలు 'దేనినైనా కోరే స్థితి' లోనికి లేదా 'దేనినైనా అయిష్టపడే స్థితి'లోనికి (ఇది కూడా కోరడం యొక్క మరొక రూపమే) ఎడతెగకుండా మనస్సును ఊరిస్తూ ఉంటాయి. కనుక, కోరడానికి అంతు ఉండదు. చూడడానికి, వినడానికి, వాసన చూడడానికి, రుచి చూడడానికి మరియు స్పర్శకు సంబంధించిన ఇంద్రియ అనుభవాలే బాహ్య ప్రేరేపకాలు. వర్తమాన జీవితం యొక్క జ్ఞాపకాల కారణంగాను, మరియు పరిణామ కాలంలోను, మానవ జీవితాలలోను చైతన్యం ప్రోగుచేసుకున్న సమస్త సంస్కారాల కారణంగాను మానవుని మనస్సులో జనించేవే ఆంతరిక ప్రేరేపకాలు. అన్ని రకాల బాహ్య మరియు ఆంతరిక ప్రేరేపకాల మధ్య ఉంటూ కూడా చలించకుండా ఉండేలా మరియు సమతూకంగా ఉండేలా మనస్సుకు శిక్షణను ఇచ్చినట్లయితే, అది దేనినీ కోరుకోని స్థితిని చేరుతుంది. దేనినీ (ప్రేరేపకాల వైరుధ్యాలకు అతీతంగా ఉండే పరిపూర్ణ సత్యాన్ని మినహాయించి) కోరకుండా ఉండడం వలన కోరడం అనే సంస్కారాల చుట్టను విప్పడం సాధ్యం అవుతుంది.

Para_46.3

Poise of nonwanting and principle of neti neti

Wanting is a state of disturbed equilibrium of mind, and non-wanting is a state of stable poise. The poise of nonwanting can only be maintained by an unceasing disentanglement from all stimuli-whether pleasant or painful, agreeable or disagreeable. In order to remain unmoved by the joys and sorrows of this world, the mind must be completely detached from the external and internal stimuli. Though the mind is constantly fortifying itself through its own constructive suggestions, there is always the chance of these outposts of defense being washed away by some sudden and unexpected wave arising in the ocean of the natural and mental environment. When this happens you may, for a time, feel completely lost; but the attitude of nonattachment can keep you safe.

దేనినీ కోరనటువంటి సమతూకం మరియు 'నేతి నేతి' అనే సిద్ధాంతం

కోరడం అనేది 'మనస్సు యొక్క సమతూకం చెదరగొట్టబడిన ఒక స్థితి''. కోరుకోకపోవడం అనేది ఒక స్థిరమైన సమతుల్య స్థితి. అన్ని ప్రేరకాలను - అవి ఆహ్లాదకరమైనవి అయినా లేదా బాధాకరమైనవి అయినా, అంగీకారయోగ్యమైనవి అయినా లేదా అంగీకారయోగ్యం కానివి అయినా సరే- శాశ్వతంగా వదిలించుకున్నప్పుడే 'దేనినీ కోరనటువంటి ఈ సమతూకాన్ని కొనసాగించడం సాధ్యం అవుతుంది. ఈ ప్రపంచం యొక్క సుఖ దుఃఖాలకు చలించకుండా ఉండాలంటే, బాహ్య ప్రేరకాల నుండి మరియు ఆంతరిక ప్రేరకాలనుండి మనస్సు పూర్తిగా సంబంధం త్రెంచుకోవాలి. మనస్సు తన స్వీయ నిర్మాణాత్మక సూచనలచే బలాన్ని నిరంతరం చేకూర్చుకుంటున్నప్పటికీ, సహజమైన మరియు మానసికమైన పర్యావరణం అనే మహాసాగరంలో ఏదైనా ఒక ఆకస్మికమైన, అనూహ్యమైన కెరటం ఉదయించి ఈ రక్షణ స్థావరాలు కొట్టుకుపోయే అవకాశం ఎప్పుడూ ఉంటుంది. ఇది సంభవించినప్పుడు నీవు తాత్కాలికంగా, పూర్తిగా దారి తప్పిపోయినట్టు అనుభూతి చెందుతావు; కాని, అప్పుడు నిస్సంగ (వైరాగ్య) వైఖరి నిన్నుకాపాడగలదు.

Para_46.4

This attitude consists in the application of the principle of *neti neti* (not-this, not-this). It implies constant effort to maintain a watchful detachment in relation to the opposites of limited experience. It is not possible to deny only the disagreeable stimuli and remain inwardly attached to the agreeable stimuli. If the mind is to remain unmoved by the onslaughts of the opposites, it cannot continue to be attached to the expressions of agreeable stimuli and be influenced by them. The equipoise consists in meeting both alternatives with complete detachment.

నేతి నేతి (ఇది కాదు, ఇది కాదు) అనే సిద్ధాంతం ఈ నిస్సంగ వైఖరిని సరిగ్గా ప్రతిబింబిస్తుంది. పరిమిత అనుభవానికి సబంధించిన వైరుధ్యాల పట్ల జాగురూకతతో కూడిన వైరాగ్యాన్ని పాటించడానికి చేసే నిరంతర కృషియే ఈ వైఖరి. అంగీకార యోగ్యమైన ప్రేరేపకాల పట్ల ఆంతరికంగా అనురక్తి కలిగి ఉంటూ, అంగీకారయోగ్యం కాని ప్రేరేపకాలను మాత్రం తిరస్కరించడం అనేది సాధ్యం కాదు. ఈ వైరుధ్యాల దాడుల నుండి మనస్సు చలించకుండా ఉండాలంటే, 'అది అంగీకారయోగ్యమైన ప్రేరేపకాల యొక్క వ్యక్తీకరణల పట్ల అనురక్తిని కొనసాగిస్తూ వాటి ప్రభావానికి లోనవుతూ ఉంటే' కుదరదు. రెండు ప్రత్యామ్నాయాల (అనగా, అంగీకారయోగ్యమైన ప్రేరేపకాలు, అంగీకారయోగ్యం కాని ప్రేరేపకాలు) పట్ల పరిపూర్ణమైన నిస్సంగాన్ని కలిగి ఉంటే, అదే సమతూకం అవుతుంది.

Para_47.1

Negative element in all aspects of asceticism

The “yes, yes” meaning of the positive sanskaras can only be annulled through the negative assertion of “no, no.” This negative element is necessarily present in all aspects of asceticism, as expressed through renunciation, solitude, fasting, penance, withholding desires from fulfillment, and non-wanting. The happy blending of all these methods and attitudes creates a healthy form of asceticism in which there is no toil or exertion. But to ensure all this, the negative element in them must come naturally without giving rise to any perversions or further limitations.

వైరాగ్యం యొక్క రూపాలన్నింటిలోను ప్రతికూల అంశం ఉంటుంది

సానుకూల సంస్కారాల యొక్క “అవును, అవును”(కావాలి కావాలి) అనే అర్థం, “కాదు, కాదు” (వద్దు వద్దు) అని ప్రతికూలంగా నొక్కి చెప్పడం ద్వారా మాత్రమే రద్దు చేయబడగలదు. ఈ ప్రతికూల అంశం వైరాగ్యం యొక్క రూపాలన్నింటిలోనూ - అనగా సన్యాసం, ఏకాంతవాసం, ఉపవాసం, ప్రాయశ్చిత్తం, కోరికలను నెరవేరకుండా నిరాకరించడం మరియు దేనినీ కొరకపోవడం - తప్పనిసరిగా ఇమిడి ఉంటుంది. ఈ పద్ధతులు మరియు వైఖరులన్నింటి సంతోషకరమైన మేళవింపు ‘ఎటువంటి కష్టం గాని, ప్రయాస గాని లేనట్టి’ ఒక ఆరోగ్యకరమైన వైరాగ్య రూపాన్ని సృష్టిస్తుంది. కాని, ఇదంతా తప్పనిసరిగా జరిగేలా చూసుకోవాలంటే, ఏ విధమైన విపరీతాలను లేక మరిన్ని పరిమితులను కలిగించకుండా, ఈ పద్ధతులలోని ప్రతికూల అంశం సహజంగా రావాలి.

Para_47.2

Trying to coerce the mind to a life of asceticism is of no use. Any forcible adjustment of life on ascetic lines is likely to stunt the growth of some good qualities. When the healthy qualities of human nature are allowed to develop naturally and slowly, they unfold the knowledge of relative values and thereby pave the way for a spontaneous life of asceticism. Whereas any attempt to force or hasten the mind toward an ascetic life is likely to invite reaction.

మనస్సును బలవంతంగా వైరాగ్య జీవితం లోకి నెట్టడానికి చేసే ప్రయత్నం నిరర్థకమే అవుతుంది. జీవితాన్ని వైరాగ్య పథంలోకి సర్దుబాటు చేయడానికి చేసే ఎలాంటి బలవంతమైన ప్రయత్నమైనా సరే కొన్ని మంచి గుణాల పెరుగుదలను నిరోధించే అవకాశం ఉంటుంది. మానవ స్వభావం యొక్క ఆరోగ్యకరమైన గుణాలు సహజంగాను మరియు నిలకడగాను ఎదగడానికి అనుమతించినప్పుడు, అవి సాపేక్ష విలువల జ్ఞానాన్ని వికసింపజేస్తాయి మరియు తత్ఫలితంగా స్వతస్సిద్ధమైన ఒక వైరాగ్య జీవనానికి మార్గం సుగమం చేస్తాయి. అలా కాకుండా, వైరాగ్య జీవనం వైపు మనస్సును బలవంతం చేయడం లేక తొందరపెట్టడం అనేది ‘ప్రతిచర్యను’ ఆహ్వానించవచ్చును.

Para_47.3

The process of being freed from some attachments is often accompanied by the process of forming some other new attachments. The grossest form of attachment is that which is directed toward the world of objects; but when the mind is being detached from the world of objects, it has a tendency to arrive at some finer attachments of a subjective kind. After the mind has succeeded in cultivating a certain degree of detachment, it might easily develop that subtle form of egotism which expresses itself through aloofness and a superior air. Detachment should not be allowed to form any nucleus upon which the ego could fasten itself; and at the same time, it should not be an expression of one’s inability to cope with the storm and stress of worldly life.

కొన్ని మమకారాల నుండి విడుదల పొందుతూ ఉన్నపుడు తరచూ మరి కొన్ని ఇతర మమకారాలు తయారవుతూ ఉంటాయి.

వస్తు ప్రపంచం వైపుకు గురిపెట్టబడ్డ మమకారమే అత్యంత స్థూల మమకారం. కాని, మనస్సు వస్తు ప్రపంచం నుండి వేరుపడుతున్నప్పుడు, కర్తృత్వ సంబంధమైన రకానికి చెందిన కొన్ని నాజూకైన మమకారాలను చేరుకోడానికి మొగ్గు చూపుతుంది. మనస్సు ఎంతోకొంత స్థాయి నిస్సంగాన్ని అలవరచుకోవడంలో విజయవంతమైన తరువాత, 'ఒంటరితనం' మరియు 'నేను ఉన్నతుడను అనే భావన' ద్వారా తనను తాను ప్రకటించుకొనే అహంభావం యొక్క సూక్ష్మ రూపాన్ని అభివృద్ధి చేసుకుంటుంది. ఏదైనా ఒక కేంద్రకం చుట్టూ అహంభావం పెనవేసుకుపోవడాన్ని ఆ నిస్సంగం అనుమతించకూడదు. అదే సమయంలో ఆ నిస్సంగం 'ప్రాపంచిక జీవితం యొక్క గందరగోళాన్ని తట్టుకునే సామర్థ్యం లేకపోవడంతో దాని నుండి పలాయనాన్ని' ప్రకటించేది కాకూడదు.

Para_47.4

The things that limit pure and infinite being should be given up through an attitude of immense strength, which is born of purity and enlightenment, and not from a sense of helplessness in the face of strife and struggle. Further, true detachment does not consist in clinging to the mere formula of *neti neti*, which sometimes becomes an obsession of the mind without any deep-felt longing for enlightenment. Such interest in a mere formula of negation often exists side by side with an inward dwelling on the temptations. Detachment can be integral and wholehearted only when it becomes an inseparable part of one's nature.

'పరిశుద్ధమైన మరియు అనంతమైన ఉనికిని' పరిమితం చేసే విషయాలను అపారమైన బలంతో కూడిన దృక్పథంతో వదిలించుకోవాలి. ఈ బలం శుద్ధతనుండి, జ్ఞానోదయం నుండి పుడుతుంది గాని కలహాలను, పోరాటాలను ఎదుర్కొనేటప్పుడు ఎదురయ్యే నిస్సహాయత నుండి పుట్టదు. పైగా, నిజమైన వైరాగ్యం, *నేతి నేతి* అనే సూత్రాన్ని అంటిపెట్టుకుని ఉండడంలోనే ఉండదు. ఇది , 'జ్ఞానోదయం కోసం లోతైన తపన లేని' మనస్సు యొక్క వ్యసనం అవుతుంది కూడా. కేవలం వ్యతిరేకించడమే ఒక సూత్రంగా ఉండే అటువంటి ఆసక్తి, 'ఆంతరికంగా ప్రలోభాలలో నివసిస్తూ ఉండడం'తో కలిసి ప్రక్క ప్రక్కనే తరచూ మనుగడ సాగిస్తుంది. నిస్సంగం అనేది ఒకని స్వభావంలో విడదీయలేని భాగమైపోయినప్పుడే, అది సమగ్రమైనది మరియు హృదయ పూర్వకమైనది కాగలదు.

Page_48

Para_48.1

Negative sanskaras must also disappear before enlightenment

The negative assertion of "no, no" is the only way of unwinding the positive sanskaras gathered through evolution and human lives. Although this process does destroy the positive sanskaras, it results in the formation of the *negative* sanskaras, which in their own way condition the mind and create a new problem. The assertion of "no, no" has to be sufficiently powerful to effect the eradication of all the physical, subtle, and mental sanskaras; but after it has served its purpose, it has to be ultimately abandoned. The finality of spiritual experience does not consist of bare negation. To bring it under a negative formula is to limit it by means of an intellectual concept. The negative formula has to be used by the mind to decondition itself, but it must be renounced before the ultimate goal of life can be attained.

ప్రతికూల సంస్కారాలు కూడా జ్ఞానోదయానికి ముందే తప్పనిసరిగా అదృశ్యమవ్వాలి

పరిణామ ప్రక్రియ ద్వారా మరియు మానవ జన్మల ద్వారా ప్రోగుపడిన సానుకూల సంస్కారాలను విప్పాలంటే, "కాదు" "కాదు" అనే ప్రతికూల ఖండన ఒక్కటే మార్గం. ఈ ప్రక్రియ సానుకూల సంస్కారాలను తప్పనిసరిగా నాశనం చేస్తుంది. అయినప్పటికీ

దీని ఫలితంగా *ప్రతికూల* సంస్కారాలు ఏర్పడతాయి. ఇవి తమ పద్ధతిలో మనసును నియంత్రించి ఒక క్రొత్త సమస్యను సృష్టిస్తాయి. ఈ "కాదు", "కాదు" అనే ఖండన స్థూల, సూక్ష్మ, మానసిక సంస్కారాలు అన్నింటినీ నిర్మూలించగలిగినంత శక్తివంతంగా ఉండాలి. అయితే, ఈ ఖండన ఆశించిన ప్రయోజనాన్ని నెరవేర్చగానే, చివరికి దానిని విడిచిపెట్టేయాలి. ఆధ్యాత్మిక అనుభవం యొక్క ఫలితం "కేవలం కాదనడం" కాదు కదా! దానిని ఒక ప్రతికూల నియమంగా చెప్పడం అంటే, బుద్ధిపరమైన సిద్ధాంతం ద్వారా దానిని పరిమితం చేయడమే అవుతుంది. మనసు నియంత్రణ నుండి బయట పడడానికి, ఈ 'కాదు' అనే నియమాన్ని వినియోగించుకోవాలి. అంతేకాకుండా జీవితం యొక్క అంతిమ గమ్యం చేరుకొనేలోగా దానిని పరిత్యజించాలి కూడా.

Para_48.2

Thought has to be made use of in order to overcome the limitations set up by its own movement; but when this is done, it has itself to be given up. This amounts to the process of going beyond the mind, and this becomes possible through non-identification with the mind or its desires. To look objectively upon the body, as well as all thoughts and lower impulses, is to get established in blissful detachment and to negate all sanskaras. This means freeing the soul from its self- imposed illusions-like "I am the body," "I am the mind," or "I am desire"-and gaining ground toward the enlightened stage of "I am God" ("*Anal Haqq," or "AhamBrahmasmi*")

ఆలోచనల స్వీయ కదలిక ద్వారా ఏర్పడిన పరిమితులను అధిగమించడానికి ఆలోచననే ఉపయోగించుకోవాలి. కాని, ఇలా జరిగినప్పుడు అది తనను తానే వదులుకోవాల్సి ఉంటుంది. ఇది మనస్సుకు అతీతంగా వెళ్ళే ప్రక్రియయే అవుతుంది. మనస్సుతోనూ లేదా దాని కోరికలతోనూ తాదాత్మ్యం చెందకుండా ఉండడం ద్వారానే ఇది సాధ్యం అవుతుంది. శరీరాన్ని, అన్ని ఆలోచనలను మరియు అధమమైన ప్రేరేపకాలను సాక్షిగా చూడడం అంటే, ఆనందకరమైన వైరాగ్యంలో ఆవిష్కరింపబడడమే మరియు సంస్కారాలన్నింటినీ రద్దు పరచడమే. అనగా, "నేను శరీరాన్ని", "నేను మనస్సును", లేక "నేను కోరికను", వంటి 'స్వయంగా సృష్టించుకున్న భ్రాంతులనుండి ఆత్మకు విముక్తిని ప్రసాదించడమే, మరియు "నేను భగవంతుడను" ("అనల్ హక్" లేక "అహం బ్రహ్మాస్మి") అనే జ్ఞానోదయ దశను చేరుకునే దిశగా గెలుపు సాధించడమే అవుతుంది.

The Removal of Sanskaras Part II

సంస్కారాల నిర్మూలన భాగం II

Part II
The Dispersion and Exhaustion of Sanskaras
భాగం II
సంస్కారాలను చెదరగొట్టడం మరియు ఖర్చు చేయడం

Page_49

Para_49.1

Negation of sanskaras attained through control

At the end of Part I, the methods of removing sanskaras are explained that depend chiefly on the principle of negating the positive sanskaras, which also veil the Truth from consciousness and prevent Self-illumination for which the whole creation came into being. All these methods of negating the positive sanskaras are ultimately based upon the control of the body and mind. Control of the habitual tendencies of the mind is much more difficult than control of physical actions. The fleeting and evasive thoughts and desires of the mind can be curbed only with great patience and persistent practice. But the restraint of mental processes and reactions is necessary to check the formation of new sanskaras and to wear out or unwind the old sanskaras of which they are expressions. Though control might be difficult at the beginning, through sincere effort it gradually becomes natural and easy to achieve.

నిగ్రహం ద్వారా సంస్కారాలను రద్దు చేయవచ్చును

సంస్కారాల గురించిన మొదటి భాగం యొక్క ముగింపులో(గత అధ్యాయం చివర్లో) 'సానుకూల సంస్కారాల రద్దు' అనే నియమం మీద ప్రధానంగా ఆధారపడే సంస్కారాలను నిర్మూలించే పద్ధతులు వివరించబడ్డాయి. ఎందుకంటే, ఈ సానుకూల సంస్కారాలు కూడా చైతన్యానికి సత్యం అందకుండా మరుగు పరచి, స్వస్వరూప ప్రకాశాన్ని నిరోధిస్తాయి. నిజానికి ఈ స్వస్వరూప ప్రకాశం కోసమే యావత్ సృష్టి ఆవిర్భవించింది. సానుకూల సంస్కారాలను రద్దు చేసే పద్ధతులన్నీ చివరికి 'శరీరాన్ని మరియు మనస్సును నిగ్రహించుకోవడం' మీదే ఆధారపడి ఉంటాయి. భౌతిక చర్యలను నిగ్రహించడం కంటే, మనస్సు యొక్క "అలవాటుగా మారిపోయిన వైఖరులను" నిగ్రహించడమే కష్టం. మనస్సు యొక్క 'నిలకడ లేని, వంచనతో కూడిన ఆలోచనలను మరియు కోరికలను' నిగ్రహించడం అనేది 'గొప్ప సహనంతోను మరియు నిరంతర అభ్యాసంతోనే సాధ్యం. కాని, 'క్రొత్త సంస్కారాలు ఏర్పడే ప్రక్రియను మరియు ఈ క్రొత్త సంస్కారాలకు మూలమైన పాత సంస్కారాలను క్షయం చేసే ప్రక్రియను'అదుపులో ఉంచాలంటే, మానసిక ప్రక్రియలను మరియు ప్రతిస్పందనలను నియంత్రించడం అవసరం. ఇలాంటి నియంత్రణ మొదట్లో కష్టం అనిపించినా, చిత్తశుద్ధితో కూడిన కృషి కారణంగా క్రమంగా దానిని సహజంగాను మరియు సులభంగాను సాధించవచ్చును.

Para_49.2

Control is deliberate and involves effort as long as the mind is trying to decondition itself through the removal of sanskaras. But after the mind is released from the sanskaras, control becomes spontaneous because the mind is then functioning in freedom and understanding. Such control is born of strength of character and health of mind, and it invariably brings with it freedom from fear and immense peace and calmness. The mind, which appears feeble when it is wanton and uncontrolled in its functioning, becomes a source of great strength when it is controlled. Control is indispensable for the conservation of mental energy and the economical use of thought force for creative purposes.

మనస్సు, సంస్కారాలను నిర్మూలించడం ద్వారా తనను తాను నిర్మూలించుకోవాలని ప్రయత్నిస్తున్నంత సేపు, నియంత్రణ అనేది ఉద్దేశపూర్వకమైనదే అవుతుంది మరియు అది శ్రమతో కూడి ఉంటుంది. కాని, మనస్సు సంస్కారాల నుండి విడుదల పొందిన తరువాత, మనస్సు స్వేచ్ఛగాను మరియు అవగాహనతోనూ పనిచేస్తుంది కాబట్టి, దానిని నియంత్రించడం అప్రయత్నంగానే జరుగుతుంది. అటువంటి నియంత్రణ 'బలమైన శీలం' నుండి మరియు 'ఆరోగ్యవంతమైన మనస్సు' నుండి జనిస్తుంది కాబట్టి అది 'భయం నుండి స్వేచ్ఛను', 'అపరిమితమైన శాంతిని మరియు ప్రశాంతతను' తప్పనిసరిగా తెస్తుంది. మనస్సు, కోరడంలో మునిగి ఉన్నప్పుడు మరియు దాని పనితీరును నియంత్రించనప్పుడు, దుర్బలంగా కనబడుతుంది. కాని, అదే మనస్సు

నియంత్రించబడినప్పుడు గొప్ప శక్తికి మూలం అవుతుంది. మానసిక శక్తిని పదిలపరచడానికి మరియు ఆలోచనా శక్తిని మితంగా వాడడానికి నియంత్రణ అనివార్యం అవుతుంది.

Page_50

Para_50.1

True control a creative readjustment in light of true values

However, if control is purely mechanical and aimless, it defeats its own purpose, which is to make possible the free and unconditioned functioning of the mind. Control that has true spiritual value does not consist in the mechanical repression of thoughts and desires, but is the natural restraint exercised by perception of positive values discovered during the process of experience. True control is therefore not merely negative. When some positive values come within the focus of consciousness, their claims for being expressed in life generate mental responses that ultimately remove all the tendencies obstructing a free and full expression of those values. Thus the tendencies for lust, greed, and anger are removed through an appreciative recognition of the value of a life of purity, generosity, and kindness.

నిజమైన నిగ్రహం అంటే 'నిజమైన విలువల దృష్ట్యా ఒక సృజనాత్మక సర్దుబాటు' మాత్రమే

అయితే, నిగ్రహం ఆశించే ప్రయోజనం ఏమిటంటే, 'స్వేచ్ఛగాను మరియు ఎటువంటి నియంత్రణ లేకుండాను మనస్సు పని చేయడం'. కానీ అట్టి నిగ్రహం కేవలం యాంత్రికమైనది మరియు లక్ష్యం లేనిది అయినట్లయితే, ఆ స్వీయ ప్రయోజనాన్ని తానే భంగపరుస్తుంది. 'నిజమైన ఆధ్యాత్మిక విలువ గల నిగ్రహం' అంటే, ఆలోచనలను మరియు కోరికలను యాంత్రికంగా అణచివేయడం కాదు. అనుభవాల ప్రక్రియలో ఎదురయ్యే సానుకూల విలువల పట్ల అవగాహన ఏర్పరచుకోవడం ద్వారా అలవరచుకొన్న సహజ నిగ్రహమే నిజమైన ఆధ్యాత్మిక విలువ గల నిగ్రహం అవుతుంది. కనుక, నిజమైన నిగ్రహం అనేది కేవలం ప్రతికూలమైనది మాత్రమే కాదు. ఏవైనా కొన్ని సానుకూల విలువలు చైతన్యం యొక్క దృష్టి లోకి వచ్చినప్పుడు, అవి జీవితంలో వ్యక్తం కావడానికి అవసరమైన మానసిక ప్రతిస్పందనలను పుట్టించగలవు. చివరికి, అటువంటి ప్రతిస్పందనలు 'ఆ విలువలు స్వేచ్ఛగాను మరియు పూర్తిగాను వ్యక్తం కావడానికి' ఆటంకంగా ఉన్న వైఖరులన్నింటినీ తొలగిస్తాయి. ఆ విధంగా పవిత్రత, ఔదార్యం మరియు దయ నిండిన జీవితం అంటే ఏమిటో 'విచక్షణతో కూడిన అవగాహన' ఏర్పడుతుంది. తద్వారా కామం, దురాశ, మరియు క్రోధం తొలగించబడతాయి.

Para_50.2

The mind, becoming accustomed to certain habits of thought and response, does not find it easy to adjust itself to these new claims of its own perceptions, owing to the inertia caused by impressions of previous modes of thought and conduct. This process of readjustment in the light of true values takes the form of what we call controlling the mind. This control is not a mechanical or forcible twisting of the mind. It is an effort of the mind to overcome its own inertia. It is fundamentally creative and not negative in its purpose, for it is an attempt of the mind to arrive at self-adjustment in order to release the expression of the true values of life.

కొన్ని నిర్దిష్టమైన ఆలోచనలకు మరియు ప్రతిస్పందనలకు అలవాటు పడిపోవడం వలన, మనస్సు అంత సులభంగా తన క్రొత్త స్వీయ అవగాహనకు అనుగుణంగా సర్దుబాటు చేసుకోలేదు. గతంలో మనస్సు అలవాటు పడిన ఆలోచనా పద్ధతులు మరియు ప్రవర్తనలే దీనికి కారణం. నిజమైన విలువల దృష్ట్యా ఇలా సరికొత్తగా సర్దుబాటు చేసుకొనే ప్రక్రియనే మనం 'మనస్సును

నిగ్రహించుకోవడం' అంటాం. నిగ్రహం అంటే మనస్సును యాంత్రికంగా లేదా బలవంతంగా మెలిపెట్టడం కాదు. తన జడత్వాన్ని (మార్పును అంగీకరించలేకపోయే గుణం) అధిగమించడానికి మనస్సు చేసే కృషియే ఈ నిగ్రహం. ప్రాథమికంగా నిగ్రహం అనేది సృజనాత్మకమైనది. దాని ప్రయోజనం ప్రతికూలమైనది కాదు. ఎందుకంటే, 'జీవితం యొక్క నిజమైన విలువలను వ్యక్తం చేయడానికి అవసరమైన స్వీయ-సర్దుబాటును' చేరుకోవడం కోసం మనస్సు చేసే ప్రయత్నమే అది కాబట్టి.

Para_50.3

Dispersion and exhaustion of sanskaras

Creative control becomes possible because the source of light is within everyone; and though Self-illumination is prevented by the veil of sanskaras, it is not all darkness even within the boundaries of ordinary human consciousness. The ray of light consists of a sense for true values and guides man onward with varying degrees of clarity according to the thickness of the veil of sanskaras. The process of the negation of sanskaras is at the same time the process of understanding true values. Spiritual progress is thus characterized by the dual aspect of renouncing the false values of sanskaras in favor of the true values of understanding. The process of replacing lower values by higher values is the process of sublimation, which consists in diverting the mental energy locked up in the old sanskaras toward creative and spiritual ends. When this energy locked up in the sanskaras is thus diverted, they get dispersed and exhausted.

సంస్కారాలను చెదరగొట్టడం మరియు ఖర్చు చేయడం

ప్రకాశం యొక్క మూలం ప్రతివాని లోనూ ఉంది కాబట్టి, సృజనాత్మక నియంత్రణ సాధ్యం అవుతుంది. సంస్కారాల ముసుగు కారణంగా స్వస్వరూప-ప్రకాశం నిరోధింపబడినప్పటికీ, సాధారణ మానవ చైతన్యం యొక్క హద్దులలో సైతం పూర్తి చీకటి అలముకొని ఉండదు. ప్రతి కాంతి కిరణంలోనూ నిజమైన విలువలను గ్రహించే సామర్థ్యం దాగి ఉంటుంది మరియు అది సంస్కారాల ముసుగు యొక్క మందానికి అనుగుణంగా మానవుణ్ణి ముందుకు నడిపిస్తుంది. అదే సమయంలో, సంస్కారాలను రద్దు చేసే ప్రక్రియ 'నిజమైన విలువలను అవగాహన చేసుకొనే ప్రక్రియయే' అవుతుంది. ఆ విధంగా, 'నిజమైన విలువల అవగాహన' కోసం 'సంస్కారాల అసత్య విలువలను పరిత్యజించడం' అనే ద్వంద్వ అంశం ఆధ్యాత్మిక పురోగమనాన్ని వర్ణిస్తుంది. అధమమైన విలువల స్థానాన్ని, ఉన్నతమైన విలువలు భర్తీ చేసే ప్రక్రియయే 'ఉన్నతీకరణ ప్రక్రియ' అవుతుంది. ఈ ప్రక్రియలో జరిగేది ఏమిటంటే, పాత సంస్కారాలలో నిర్బంధించబడిన మానసిక శక్తి సృజనాత్మకమైన ఆధ్యాత్మిక ప్రయోజనం దిశగా మరల్చబడుతుంది.

Page_51

Para_51.1

Process of sublimation sustained by unfailing interest

The method of sublimation is the most natural and effective method of breaking through the grooves of old sanskaras, and has the special advantage of having an unfailing interest for the aspirant at all stages. The method of mere negation without any substitution is sometimes likely to be boring and may seem to lead to vacuity. But the method of sublimation consists in replacing lower values with higher ones and is therefore full of absorbing interest at every stage, bringing an ever-increasing sense of fulfillment. Mental energy can be sublimated into spiritual channels through (1) meditation, (2) selfless service for humanity, and (3) devotion.

ఉన్నతీకరణ ప్రక్రియను అచంచలమైన శ్రద్ధ బలపరుస్తుంది

పాత సంస్కారాలు ఏర్పరచిన సంప్రదాయం అనే మూస ధోరణిని అధిగమించడానికి అత్యంత సహజమైన పద్ధతి 'ఉన్నతీకరణ విధానమే'. దీనిలో ప్రత్యేకమైన ఒక ప్రయోజనం ఉంది. అది ఏమిటంటే, అన్ని దశలలోనూ సాధకునికి అచంచలమైన ఆసక్తి కొనసాగుతుంది. 'మరో ప్రత్యామ్నాయం లేకుండా కేవలం వ్యతిరేకించడం' అనే పద్ధతి కొన్నిసార్లు విసుగు పుట్టిస్తుంది, అది శూన్యానికి దారి తీస్తుందనిపిస్తుంది కూడా. కాని ఉన్నతీకరణ పద్ధతిలో 'అధమ విలువల స్థానాన్ని ఉన్నత విలువలను భర్తీ చేయడం' అనేది ఉంటుంది. కనుక, ఆ ప్రక్రియ ప్రతి దశలోనూ ఆసక్తిని రేకెత్తిస్తుంది మరియు క్రమంగా పెరుగుతూ పోయే సాఫల్యతా భావాన్ని వృద్ధి చేస్తుంది. మానసిక శక్తిని ఆధ్యాత్మిక మార్గాల ద్వారా ప్రయాణింపజేసి, ఉన్నతీకరించవచ్చును. ఈ మార్గాలు: (1) ధ్యానం (2) మానవాళికి నిస్వార్థ సేవ చేయడం మరియు (3) భక్తి.

Para_51.2

Meditation: its nature and purpose

Meditation is deep and constant concentration upon an ideal object. In such concentration upon an ideal object, the person is conscious only of the object of meditation, completely forgetting the mind as well as the body. Thus no new sanskaras are formed and old ones are dispersed and **exhausted** through the mental activity of dwelling on the object of concentration. Finally, when the sanskaras completely disappear, the soul as individualized is dissolved in the intensity of concentration and is merged in the ideal object.

ధ్యానం: దాని స్వభావం మరియు దాని ప్రయోజనం

ఒక ఆదర్శవంతమైన వస్తువు మీద 'లోతైన మరియు నిరంతరాయమైన ఏకాగ్రతను నిలపడమే' ధ్యానం అంటే. ఆదర్శవంతమైన వస్తువు మీద లగ్నం చేసే అటువంటి ఏకాగ్రతలో, సంబంధిత వ్యక్తి తన మనస్సును మరియు శరీరాన్ని పూర్తిగా మరచిపోయి, ధ్యాన వస్తువు యొక్క ఎరుకను మాత్రమే కలిగి ఉంటాడు. ఆ విధంగా, క్రొత్త సంస్కారాలు ఏర్పడవు మరియు ధ్యాన వస్తువు మీద ఏకాగ్రతను లగ్నం చేయడం అనే మానసిక చర్య వలన పాత సంస్కారాలు చెల్లాచెదురు అయి, ఖర్చు అయిపోతాయి. చివరికి, సంస్కారాలు పూర్తిగా అదృశ్యమైనప్పుడు, 'వ్యక్తిప్రత్యేకం కావించబడిన ఆత్మ' ఏకాగ్రత యొక్క తీవ్రతలో కరిగిపోయి ఆదర్శవంతమైన వస్తువులో విలీనం అవుతుంది.

Para_51.3

Forms of meditation

There are many forms of meditation according to the aptitude of different persons. The imaginative genius of persons who have to labor hard is often dried up due to overwork. For such persons the form of meditation most suitable consists in disconnecting oneself from one's thoughts, and then looking upon these thoughts and the body *objectively.* After the aspirant is successful in regarding his thoughts and his body with complete objectivity, he tries to identify himself with the cosmic Being through constructive suggestions- such as "I am the Infinite," "I am in everything," "I am in all."

ధ్యాన రూపాలు

వ్యక్తుల అభిరుచులకు తగినట్టుగా ధ్యానం పలు రూపాలలో ఉంటుంది. కష్టపడి పని చేసే వ్యక్తుల ఊహా-ప్రతిభ 'అధిక శ్రమ' వలన సన్నగిల్లవచ్చును. అటువంటి వ్యక్తులకు అనువైన ధ్యాన రూపం ఏమిటంటే, తన ఆలోచనలతో సంబంధాన్ని త్రెంచుకొని, ఆ ఆలోచనలను మరియు తన శరీరాన్ని ఒక *సాక్షిగా పరిశీలించాలి*. అలా సాధకుడు ఆలోచనలను మరియు తన శరీరాన్ని పూర్తి

సాక్షిగా పరిశీలించడంలో విజయం సాధించిన తరువాత, అతడు "నేను అనంతుడను", "నేను అన్నింటిలోనూ ఉన్నాను", "నేను అంతటా ఉన్నాను" అనే విశ్వాత్మక అస్తిత్వంతో తాదాత్మ్యం చెందడానికి ప్రయత్నిస్తాడు.

Page_52

Para_52.1

Those who have vivid and lively imaginations can try intensive concentration on some point, but fixing the mind on some point should be avoided by those who have no liking for it. Ordinarily, the energy of the mind is scattered, through its diverse thoughts. Meditation on a point is very salutary for the mind to gather itself and settle down, but it is a mechanical process and therefore lacks creative and blissful experiences. However, in the initial stages, this form of meditation might be used as a preparation for other more successful forms of meditation.

స్పష్టమైన మరియు సజీవమైన ఊహలు చేయగలిగేవారు ఒక విషయం మీద తీవ్రంగా ఏకాగ్రతను లగ్నం చేయడానికి ప్రయత్నించవచ్చును. అయితే, అలా ఏదేని ఒక విషయం మీద ఏకాగ్రతను లగ్నం చేయడానికి ఇష్టపడనివారు, అటువంటి ప్రయత్నాన్ని మానుకోవాలి. సాధారణంగా, మనస్సు భిన్నమైన ఆలోచనలు చేయడం ద్వారా దాని (మనస్సు యొక్క) శక్తి చెదరగొట్టబడుతుంది. ఒక విషయం మీద ధ్యానం చేయడం మనస్సుకు ఎంతో అనుకూలమైనది. ఎలా అంటే, తనను తాను సంబాళించుకోడానికి మరియు కుదుట పడడానికి అది దోహదపడుతుంది. కాని, ధ్యానం ఒక యాంత్రికమైన ప్రక్రియ కాబట్టి, దానిలో సృజనాత్మకమైన మరియు ఆనందకరమైన అనుభవాలు ఉండవు. అయితే, మరింత ఫలప్రదమయ్యే ఇతర ధ్యాన రూపాలకు ఒక సన్నాహకంగా ఈ ధ్యాన రూపం ప్రారంభ దశలలో ఉపయోగపడుతుంది.

Para_52.2

Meditation on personal and impersonal aspects of God

The more successful and deeper forms of meditation are preceded by deliberate and constructive thinking about God, the Beloved. Meditation on God is spiritually most fruitful. God can become the object of meditation either in His *impersonal* aspect or in His *personal* aspect. Meditation on the impersonal aspect of God is suitable only for those who have a special aptitude for it. It consists in focusing all thoughts on the abstract and unmanifest existence of God. On the other hand, meditation on the personal aspect of God consists in centering all thoughts upon the form and attributes of God.

భగవంతుని సాకార, నిరాకార రూపాల మీద ధ్యానం చేయడం

'ప్రియతముడైన భగవంతుని గురించి ఉద్దేశపూర్వకంగాను, నిర్మాణాత్మకంగాను ఆలోచించడం' అనేది మరింత ఫలప్రదమైన మరియు లోతైన ధ్యాన రూపాలకు దారి తీస్తుంది. భగవంతుని మీద ధ్యానం ఆధ్యాత్మికంగా అత్యంత ఫలప్రదమైనది. భగవంతుని *నిరాకార* రూపం గాని లేదా *సాకార రూపం* గాని ధ్యాన వస్తువుగా ఉండవచ్చును. నిరాకార రూపం మీద ధ్యానం చేయడం అనేది, దాని పట్ల ప్రత్యేకమైన అభిరుచి ఉన్నవారికి మాత్రమే అనుకూలంగా ఉంటుంది. 'భగవంతుణ్ణి ఒక రూపంలేని, అవ్యక్తమైన ఆస్తిత్వం మీదే ఆలోచనలన్నింటినీ లగ్నం చేయడం' అటువంటి ధ్యాన రూపంలో ఉంటుంది. అలా కాకుండా, భగవంతుని సాకార రూపం మీద ధ్యానం చేసే ప్రక్రియలో 'ఆలోచనలన్నింటినీ భగవంతుని రూపం మీద మరియు అతని గుణాల మీద లగ్నం చేయడం ఉంటుంది.'

Para_52.3

After intensive meditation the mind might want to settle down, not on the object of meditation, but on the steadiness of the expansive peace experienced during meditation. Such moments are the natural result of the fatigue of the faculty of imagination, and they should be effortlessly encouraged. Meditation should be spontaneous and not forced. In the moments of the surging up of divine impulses, imagination should be let loose and allowed to soar. The flight of imagination should be controlled only by the set purpose of becoming one with the Infinite. It should not be influenced by the currents of the diverse feelings of lust, greed, or anger.

తీవ్రమైన ధ్యానం తరువాత మనస్సు ధ్యాన వస్తువు మీద స్థిరపడాలని కోరుకోకుండా, ధ్యానంలో అనుభవంలోకి వచ్చిన విస్తారమైన శాంతిని సుస్థిరం చేసుకోవాలని కోరుకోవచ్చును. ఆలోచనా సామర్థ్యం అలసిపోయిన ఫలితంగానే అటువంటి క్షణాలు సహజంగా ఏర్పడతాయి. ఆలోచించవలసిన అవసరం లేకుండానే, అటువంటి క్షణాలను ప్రోత్సహించాల్సి ఉంది. ధ్యానం అప్రయత్నమైనదై ఉండాలి గాని దానిలో బలవంతం అనేది ఉండకూడదు. దైవీ ప్రేరణలు ఉప్పొంగిన క్షణాలలో ఊహను ఉవ్వెత్తున ఎగసిపడేలా స్వేచ్ఛగా వదిలేయ్యాలి. 'అనంతతతో ఐక్యమవ్వడం' అనే ఒకే ఒక్క ప్రయోజనం సాధించడానికి మాత్రమే 'ఊహా విహారం' నియంత్రింపబడాలి. అంతేకాని, కామం, దురాశ, లేదా క్రోధం అనే విభిన్న భావ ప్రవాహాలు దీనిని (ఊహ ఎగసిపడడాన్ని) ప్రభావితం చేయకూడదు.

Para_52.4

Obstacles in meditation

Success in concentration comes only gradually, and the novice is likely to be disheartened because he does not get satisfactory results in the beginning. Often the disappointment that he experiences is in itself a serious obstruction to beginning the meditation of the day and to persist in it. Other obstacles like idleness and ill health also may be difficult to overcome, but they can be gotten over by having fixed and regular hours for meditation and steady practice. During early morning or at sunset the quiet condition of nature is particularly helpful for meditation, but it may also be undertaken at any other suitable time.

ధ్యానంలో ఎదురయ్యే ఆటంకాలు

ఏకాగ్రతలో విజయం చాలా క్రమంగానే సిద్ధిస్తుంది. ప్రారంభంలో ఆశించిన ఫలితాలను సాధించలేకపోయానని ధ్యానాన్ని క్రొత్తగా ఆరంభించినవాడు నిరుత్సాహపడవచ్చును. అయితే, అతడు దైనందిన ధ్యానాన్ని ఆచరించడానికి మరియు దానిని కొనసాగించడానికి 'అతడు అనుభవించే నిరుత్సాహమే' స్వయంగా ఒక ప్రధానమైన ఆటంకంగా తరచూ నిలుస్తుంది. సోమరితనం మరియు అనారోగ్యం మొదలగు ఇతర ఆటంకాలను సైతం అధిగమించడం కష్టం కావచ్చును. అయితే, ధ్యానం చేయడానికి కచ్చితమైన సమయాన్ని నిర్దేశించుకోవడం ద్వారా మరియు స్థిరమైన అభ్యాసం ద్వారా ఆ ఆటంకాలను అధిగమించవచ్చును. వేకువఝామున లేదా సూర్యాస్తమయ సమయంలో ఉండే ప్రకృతి యొక్క ప్రశాంత స్థితి 'ధ్యానానికి' ప్రత్యేకించి దోహదపడుతుంది. అయితే, వ్యక్తికి అనువుగా ఉండే మరే ఇతర సమయంలోనైనా సరే ధ్యానాన్ని చేపట్టవచ్చును.

Page_53

Para_53.1

Importance of solitude for meditation

Solitude is one of the essential conditions for attaining success in meditation. In the world of thought there is a constant intermingling of thought forms and colors. Some mighty ideas tend to strengthen the mind by facilitating integration; whereas some frivolous thoughts are dissipating.

The mind is either attracted or repelled by these diverse thoughts in the mental environment. It is advisable to avoid the influence of these variegated thoughts in order to get established in one's own ideal thoughts. For this purpose solitude has immense possibilities. Solitude means economy of mental energy and increased power of concentration. Having nothing extraneous to attract or repel the mind, you are drawn inward and learn the art of opening yourself to the higher currents, which have the potency of giving you strength, bliss, and peaceful expansiveness.

ధ్యానానికి ఏకాంతం చాలా అవసరం

ధ్యానంలో విజయం సాధించడానికి ఆవశ్యకమైన పరిస్థితులలో ఏకాంతం ఒకటి. ఆలోచనా ప్రపంచంలో 'ఆలోచనా రూపాలు మరియు రంగులు' పరస్పరం కలిసిమెలిసి ఉండడం అనేది సదా ఉంటుంది. కొన్ని శక్తివంతమైన భావాలు ఏకీకరణను సులభతరం చేయడం ద్వారా మనస్సును బలోపేతం చేస్తాయి. అలా కాకుండా, కొన్ని తుచ్ఛమైన ఆలోచనలు మనస్సును విచ్ఛిన్నం చేస్తాయి. మానసిక పరిసరాలలో ఉండే ఈ భిన్నమైన ఆలోచనల పట్ల మనస్సు ఆకర్షింపబడవచ్చు లేదా వికర్షింపబడవచ్చు. ఒకడు స్వీయ ఆదర్శవంతమైన ఆలోచనలలో ఆవిష్కరింపబడాలంటే, అతడు ఇటువంటి చిత్ర విచిత్రమైన ఆలోచనల ప్రభావం నుండి తప్పించుకోవాలి. అలా తప్పించుకోడానికి ఏకాంతంలో అపారమైన అవకాశాలున్నాయి. ఏకాంతంలో మానసిక శక్తి పొదుపు అవుతుంది, మరియు ఏకాగ్రతా సామర్థ్యం పెరుగుతుంది. మనస్సును ఆకర్షించడానికి గాని లేదా వికర్షించడానికి గాని బాహ్యమైన విషయమేదీ లేకపోవడంతో, నీవు నీ లోపలి వైపుకు ఆకర్షింపబడతావు. తద్వారా శక్తిని, ఆనందాన్ని మరియు 'శాంతిమయమైన విస్తారతను ఇవ్వగలిగే సామర్థ్యం గల ఉన్నతమైన ప్రవాహాలను' అనుమతించే కళను నీవు నేర్చుకుంటావు.

Para_53.2

Selfless service

While meditation on the personal and impersonal aspects of God requires withdrawal of consciousness into the sanctuary of one's own heart, concentration on the universal aspect of God is best achieved through selfless service for humanity. When a person is completely absorbed in the service of humanity, he is completely oblivious of his own body or mind or their functions, as in meditation; and therefore new sanskaras are not formed. Further, the old sanskaras that bind the mind are shattered and dispersed. Since the individual is now centering his attention and interest not upon his own good but upon the good of others, the nucleus of the ego is deprived of its nourishing energy. Selfless service is therefore one of the best methods of diverting and sublimating the energy locked up in the binding sanskaras.

నిస్వార్థ సేవ

భగవంతుని నిరాకార మరియు సాకార రూపాల మీద ధ్యానం చేయాలంటే, ఒకని స్వీయ హృదయం అనే గర్భగుడి లోనికి చైతన్యం ఉపసంహరింపబడడం అవసరం. అయితే, మానవాళికి నిస్వార్థంగా సేవ చేయడం ద్వారా భగవంతుని విశ్వాత్మక అంశం మీద మనస్సును లగ్నం చేయడంలో అత్యుత్తమ విజయం సాధించవచ్చును. ఒక వ్యక్తి మానవాళి సేవలో పూర్తిగా నిమగ్నమైపోయినప్పుడు, అతడు ధ్యానంలో వలెనే తన శరీరాన్ని లేదా మనస్సును లేదా వాటి విధులను పూర్తిగా విస్మరిస్తాడు. కనుక, క్రొత్త సంస్కారాలు ఏర్పడవు. అంతేకాకుండా, మనస్సును బంధించి ఉంచే అతని పాత సంస్కారాలు తునాతునకలై చెదిరిపోతాయి. ఇప్పుడు, ఆ వ్యక్తి తన ఏకాగ్రతను 'తన శ్రేయస్సు మీద కాకుండా ఇతరుల శ్రేయస్సు మీద' లగ్నం చేస్తుంటాడు కాబట్టి, అతని అహం అనే కేంద్రకానికి పోషణ కలిగించే శక్తి ఇక అందదు. కనుక, బంధనాలు కలుగజేసే సంస్కారాలలో నిర్బంధింపబడిన శక్తిని

ఉన్నతీకరించి, దానిని దారి మళ్లించే అత్యుత్తమ విధానాలలో నిస్వార్థ సేవ అనేది ఒకటి.

Para_53.3

Implications of selfless service

Selfless service is accomplished when there is not the slightest thought of reward or result, and when there is complete disregard of one's own comfort or convenience or the possibility of being misunderstood. When you are wholly occupied with the welfare of others, you can hardly think of yourself. You are not concerned with your comfort and convenience or your health and happiness. On the contrary you are willing to sacrifice everything for their well-being. Their comfort is your convenience, their health is your delight, and their happiness is your joy. You find your life in losing it in theirs. You live in their hearts, and your heart becomes their shelter. When there is true union of hearts, you completely identify yourself with the other person. Your act of help or word of comfort supplies to others whatever might be lacking in them; and through their thoughts of gratitude and goodwill, you actually receive more than you give.

నిస్వార్థ సేవలో ఎదురయ్యే చిక్కులు

'ప్రతిఫలం గురించి లేదా ఫలితం గురించి ఇసుమంత ఆలోచన సైతం లేకుండాను' మరియు 'తన సౌకర్యాన్ని లేదా తన సౌఖ్యాన్ని లేదా ఇతరులు తనను అపార్థం చేసుకొనే అవకాశాన్ని పూర్తిగా విస్మరించి' సేవకు పూనుకున్నప్పుడే అది నిస్వార్థ సేవ అవుతుంది. నీవు ఇతరుల సంక్షేమం చూడడం అనే వ్యాపకంలోనే పూర్తిగా మునిగిపోయినట్లయితే, నీ గురించి ఆలోచించడానికి నీకు అవకాశమే ఉండదు కదా! 'నీ సౌకర్యం మరియు సౌఖ్యం గురించి గాని' లేదా 'నీ ఆరోగ్యం మరియు ఆనందం గురించి గాని' నీవు ఆందోళన చెందవు. దానికి బదులు, ఇతరుల క్షేమం కోసం నీ సర్వస్వాన్నీ త్యాగం చేయడానికి సైతం నీవు సిద్ధమౌతావు. వారి సౌఖ్యమే నీ సుఖం అవుతుంది, వారి ఆరోగ్యమే నీకు ఉల్లాసాన్ని కలిగిస్తుంది, వారి ఆనందమే నీకు సంతోషాన్ని కలిగిస్తుంది. ఇతరుల జీవితాలలో నీ జీవితాన్ని పోగొట్టుకోవడంలోనే నీవు నీ జీవితాన్ని కనుగొంటావు. నీవు ఇతరుల హృదయాలలో జీవిస్తావు. నీ హృదయమే వారికి ఆశ్రయం అవుతుంది. హృదయాలు నిజంగా ఐక్యమైనప్పుడు, నీవు ఇతరులతో పూర్తిగా తాదాత్మ్యం చెందుతావు. నీవు చేసిన సహాయం లేదా నీ ఓదార్పుమాట ఇతరులకు లోపించిన దానిని అందివ్వవచ్చును. కృతజ్ఞతతోను మరియు సుహృద్భావనతోను నిండిన వారి ఆలోచనల ద్వారా వాస్తవానికి నీవు ఇతరులకు ఎంత ఇచ్చావో, అంతకంటే ఎక్కువే వారి నుండి నీవు స్వీకరిస్తావు.

Page_54

Para_54.1

Freedom and fulfillment through service

Thus, through living for others, your own life finds its amplification and expansion. The person who leads a life of selfless service is therefore hardly conscious of serving. He does not make those whom he serves feel that they are in any way under obligation to him. On the contrary, he himself feels obliged for being given a chance of making them happy. Neither for show nor for name and fame does he serve them. Selfless service is completely achieved only when an individual derives the same happiness in serving others as in being served himself. The ideal of selfless service frees him from the sanskaras of craving for power and possession, of self-pity and jealousy, of evil deeds actuated through selfishness.

సేవ ద్వారా స్వేచ్ఛ మరియు సాఫల్యత సాధ్యం

ఆవిధంగా, ఇతరుల కోసం జీవించడం ద్వారా నీ జీవితం మరింత ప్రవర్ధమానమౌతుంది మరియు విస్తృతమౌతుంది. కనుక, నిస్వార్ధ సేవతో కూడిన జీవనం గడిపే వ్యక్తికి 'తాను సేవ చేస్తున్నాను' అనే ఎరుక ఉండదు. అలాగే, 'తన సేవలు అందుకొనేవారు ఏ విధంగానూ తనకు ఋణపడి ఉండాలని భావించడానికి' అతడు అవకాశం ఇవ్వడు. దానికి బదులు, అట్టి వారిని సంతోష పెట్టడానికి తనకు అవకాశం లభించినందుకు తానే వారికి ఋణపడి ఉండాలని భావిస్తాడు. ప్రదర్శనకోసం గాని, పేరు ప్రఖ్యాతుల కోసం గాని అతడు ఇతరులను సేవించడు. ఒక వ్యక్తి తాను సేవలందుకున్నప్పుడు ఎంత ఆనందాన్ని పొందుతాడో, తాను ఇతరులను సేవించినప్పుడు కూడా అంతే ఆనందాన్ని పొందినట్లయితే, అది నిస్వార్ధ సేవ అవుతుంది. నిస్వార్ధ సేవ అనే ఆదర్శం, 'అధికారం మరియు సంపదలకు సంబంధించిన సంస్కారాల నుండి', 'తన మీద తానే జాలి పడడం మరియు 'అసూయకు' సంబంధించిన సంస్కారాల నుండి' మరియు స్వార్థం చేత ప్రేరేపింపబడిన దుష్ట చర్యలకు సంబంధించిన సంస్కారాల నుండి అతనికి విముక్తి కలిగిస్తుంది.

Para_54.2

Love

Selfless service and meditation are both spontaneous when they are inspired by love. Love is therefore rightly regarded as being the most important avenue leading to the realization of the Highest. In love the soul is completely absorbed in the Beloved and is therefore detached from the actions of the body or mind. This puts an end to the formation of new sanskaras and also results in the undoing of old sanskaras by giving to life an entirely new direction. Nowhere does self-forgetfulness come so naturally and completely as in the intensity of love. Hence it has been given the foremost place among the methods that secure release of consciousness from the bondage of sanskaras.

ప్రేమ

నిస్వార్ధ సేవ మరియు ధ్యానం-ఈ రెండూ కూడా ప్రేమ చేత ప్రేరేపింపబడినప్పుడు అప్రయత్నమైనవి అవుతాయి. కనుక ప్రేమను 'అత్యున్నత స్థితిని పొందడానికి అత్యంత ప్రధానమైన మార్గం' అని పరిగణించడం సముచితమైనదే. ప్రేమలో 'ఆత్మ ప్రియతమునిలో పూర్తిగా లగ్నమైపోయి' ఉంటుంది. కనుక, అది శరీరం లేదా మనస్సు యొక్క చర్యలతో నిస్సంగాన్ని కలిగి ఉంటుంది. జీవితానికి ఒక క్రొత్త దిశను నిర్దేశించడం ద్వారా, ఇది క్రొత్త సంస్కారాల ఏర్పాటును అంతమొందిస్తుంది, మరియు పాత సంస్కారాలను రద్దు చేస్తుంది. ఆత్మ-విస్మృతి (నిరాడంబరత), 'ప్రేమ తీవ్రతలో సాధ్యమైనంత స్వాభావికంగా మరెక్కడా సాధ్యం కాదు. కనుకనే, సంస్కార బంధనాలనుండి చైతన్యానికి విముక్తి ప్రసాదించే పద్ధతులన్నింటిలోనూ ప్రేమకే మొట్టమొదటి స్థానం ఇవ్వబడింది.

Para_54.3

Purifying efficacy of love

Love comprehends in itself the different advantages belonging to other paths leading to emancipation, and is in itself the most distinguished and effective path. It is at once characterized by self- sacrifice and happiness. Its uniqueness lies in the fact that it is accompanied by an exclusive and wholehearted offering to the Beloved without admitting the claims of any other object. Thus there is no room for the diversion of mental energy, and concentration is complete. In love the physical, vital, and mental energies of man are all gathered up and made available for the cause of the Beloved, with the result that this love becomes a dynamic power. The tension of true love is so great that any foreign feeling that might intervene is at once thrown out. The expulsive and

purifying efficacy of love is unparalleled.

ప్రేమకున్న శుద్ధి చేసే సామర్థ్యం

'విముక్తికి దారి తీసే ఇతర మార్గాలకు చెందిన విభిన్న రకాల ప్రయోజనాలన్నింటినీ' ప్రేమ తనలో ఇముడ్చుకొని ఉంటుంది. ప్రేమ దానికదే అత్యంత శ్రేష్టమైన మరియు సమర్థవంతమైన మార్గం. దీనిలో ఆత్మ-త్యాగం మరియు ఆనందం ఒకే సమయంలో కలగలిసి ఉంటాయి. 'ఏ ఇతర విషయం యొక్క వాదనను అంగీకరించకుండా, కేవలం ప్రియతముడికే నిండుహృదయంతో అర్పించగలగడం' ప్రేమ యొక్క అద్వితీయ లక్షణం. ఆ విధంగా, ప్రేమలో 'మానసిక శక్తి దారి మరలే' అవకాశం ఉండదు. దానిలో ఏకాగ్రత సంపూర్ణంగా ఉంటుంది. ప్రేమలో మానవుని భౌతిక, ప్రాణాధార మరియు మానసిక శక్తులన్నీ సమీకరింపబడి ప్రియతముని కార్యం కోసం అందుబాటులో ఉంచబడతాయి. ఫలితంగా, ఈ ప్రేమ ఒక చురుకైన శక్తి అవుతుంది. నిజమైన 'ప్రేమ యొక్క తీవ్రత' ఎంత ఎక్కువగా ఉంటుందంటే, ఎలాంటి పరాయి భావన జొరబడినా సరే, అది వెంటనే బయటకు నెట్టివేయబడుతుంది. ప్రేమ యొక్క 'ఇతర విషయాలను బయటకు వెట్టివేసే సామర్థ్యం' మరియు శుద్ధి చేసే సామర్థ్యం సాటిలేనివి.

Page_55

Para_55.1

Love is present throughout creation

There is nothing unnatural or artificial about love. It exists from the very beginning of evolution. At the inorganic stage it is crudely expressed in the form of cohesion or attraction. It is the natural affinity that keeps things together and draws them to each other. The gravitational pull exercised by the heavenly bodies upon each other is an expression of this type of love. At the organic stage love becomes self-illumined and self- appreciative, and plays an important part from the lowest forms like the amoeba to the most evolved form of human beings. When love is self-illumined, its value is intensified by its conscious sacrifice.

సృష్టి అంతటా ప్రేమ వ్యాపించి ఉంటుంది

ప్రేమకు సంబంధించి అసహజమైనది మరియు కృత్రిమమైనది ఏదీ ఉండదు. పరిణామం యొక్క ఆరంభం నుండీ ప్రేమ ఉంటూనే ఉంది. నిర్జీవ దశలో పరస్పరం అంటిపెట్టుకొని ఉండే (అణు-ఆకర్షణ శక్తి) రూపంలో గాని లేదా ఆకర్షణ రూపంలో గాని మొరటుగా వ్యక్తమౌతుంది. వస్తువులు ఒకదానితో ఒకటి కలిసి ఉండేలా చేసేది మరియు ఒక దాని పట్ల ఒకటి ఆకర్షింపబడేలా చేసేది 'వాటిలో ఉండే సహజమైన అనుబంధమే'. అంతరిక్షంలోని గ్రహాలు, నక్షత్రాలు పరస్పరం ప్రయోగించే గురుత్వాకర్షణ శక్తి ఈ రకమైన ప్రేమ యొక్క వ్యక్తీకరణయే. అదే జీవుల విషయానికి వచ్చేసరికి, ఈ ప్రేమ స్వయం-ప్రకాశకమవుతుంది మరియు స్వీయ-గ్రాహ్యకమవుతుంది. అట్టడుగు స్థాయిలో ఉన్న అమీబా వంటి రూపాలు మొదలుకొని అత్యంత ఉన్నత స్థాయిలో పరిణామం చెందిన మానవరూపం వరకు ప్రేమ ముఖ్యమైన పాత్రను పోషిస్తుంది. ప్రేమ స్వయం-ప్రకాశకమైనప్పుడు, 'ఎరుకతో కూడిన త్యాగం' దాని విలువను మరింత పెంచుతుంది.

Para_55.2

Love expressed through conscious sacrifice

The sacrifice of love is so complete and ungrudging that it has all to give and nothing to expect. The more it gives the more it wants to give, and the less it is aware of having given. The stream of true love is ever increasing and never failing. Its simple expression is its simple giving over. The complexities of the Beloved are a concern of its best attention and care. Endlessly and remorselessly

it seeks to please the Beloved in a thousand ways. It does not hesitate to welcome suffering in order to satisfy but one wish of the Beloved or The lover would gladly pine and perish for the sake of the Beloved or to relieve the Beloved of the slightest pain of neglect or indifference. Careworn and tormented, love waits not to attend to the very body that houses and nourishes it. It brooks no compromise, and the Beloved is the concern of the lover's lifetime. The tabernacle of love bursts under unmanageable restlessness and gives birth to streams of love and supreme sweetness, until the lover breaks through his limitations and loses himself in the being of the Beloved.

ఎరుకతో కూడిన త్యాగం ద్వారా ప్రేమ వ్యక్తమౌతుంది

ప్రేమ యొక్క త్యాగం ఎంత సంపూర్ణంగా మరియు ధారాళంగా ఉంటుందంటే, అది అన్నింటినీ ఇస్తూ కూడా ఎలాంటి ప్రతిఫలాన్ని ఆశించదు. అది ఎంత ఎక్కువగా ఇస్తే, మరింత ఎక్కువగా 'ఇంకా ఇవ్వాలనే' కోరుకుంటుంది మరియు తాను ఇచ్చాననే స్పృహను అంత తక్కువగా కలిగి ఉంటుంది. నిజమైన ప్రేమ ప్రవాహం ఎప్పటికీ పెరుగుతూనే ఉంటుంది, అది ఎన్నటికీ తగ్గిపోదు. కేవలం 'ఇస్తూ ఉండడమే' ప్రేమ యొక్క సరళమైన వ్యక్తీకరణ అవుతుంది. 'ప్రియతమునికి సంబంధించిన సంక్లిష్టతల' పట్లే ప్రేమ అత్యుత్తమ శ్రద్ధను మరియు జాగ్రత్తను కనబరుస్తుంది. అది ప్రియతముణ్ణి ప్రసన్నం చేసుకోవాలని అంతులేకుండాను మరియు నిర్దయగాను వేయి విధాలుగా ప్రయత్నిస్తుంది. ప్రేమ, ప్రియతముని ఒక్క ఇచ్ఛనైనా తీర్చడం కోసం, మరియు నిర్లక్ష్యం లేదా ఉదాశీనత కారణంగా ప్రియతమునికి ఏ చిన్న నొప్పి కలిగినా సరే, దానిని ఉంపశమింపజేయడానికి అవసరమైతే బాధను ఆహ్వానించడానికి సైతం సంకోశించదు లేదా ప్రేమికుడు ప్రియతముడి కోసం సంతోషంగా తపించి నశించిపోతాడు. తన శరీరం సుదీర్ఘమైన చింతవలన అలసిపోయి వేధింపబడినప్పటికీ, తనకు ఆశ్రయమిచ్చి పెంచి పోషించిన శరీరాన్ని సైతం ప్రేమ లక్ష్యపెట్టదు. అది ఎటువంటి రాజీని సహించదు. ప్రేమికుని జీవితకాల ఆందోళన అంతా ప్రియయతముని కోసమే. ప్రేమికుడు తన పరిమితులను త్రెంచుకొని ప్రియతమునిలో తనను తాను కోల్పోయే వరకు, ప్రేమ యొక్క ఆశ్రయం (గుడారం) సంబాళింప సాధ్యముకాని అవిశ్రాంతత క్రింద నలిపోతూనే మరియు అది ప్రేమ, అత్యున్నత మాధుర్యం అనే ప్రవాహాలకు, జన్మనిస్తుంది,

Para_55.3

Different stages of devotion

When love is deep and intense, it is called *bkakti,* or devotion. In its initial stages devotion is expressed through symbol worship, supplication before the deities, reverence and allegiance to the revealed scriptures, or the pursuit of the Highest through abstract thinking. In its more advanced stages devotion expresses itself as interest in human welfare and the service of humanity, love and reverence for saints, and allegiance and obedience to a spiritual Master. These stages have their relative values and relative results. Love for a living Perfect Master is a unique stage of devotion, for it eventually gets transformed into *para-bhakti*, or divine love.

ఆరాధనలో విభిన్న దశలు

ప్రేమ ప్రగాఢమైనప్పుడు మరియు తీవ్రమైనప్పుడు దానిని *భక్తి* అంటారు. ప్రారంభ దశలలో ఉండే భక్తి 'ఒక చిహ్నాన్ని పూజించడం, దేవతా మూర్తుల విగ్రహాలముందు వేడుకొంటూ ప్రార్థించడం, వెల్లడి చేయబడ్డ పవిత్ర గ్రంథాల పట్ల గౌరవాన్ని, విధేయతను చూపడం' లేదా 'నిరాకార రూపం మీద చింతన ద్వారా అత్యున్నత స్థితిని అన్వేషించడం' మొదలగు రూపాలలో వ్యక్తమౌతుంది. భక్తి, దాని పురోగమించిన దశలలో 'మానవ సంక్షేమం పట్ల ఆసక్తి', 'మానవాళిని సేవించడం', 'సంతుల పట్ల ప్రేమను మరియు గౌరవ భావాన్ని చూపడం', 'ఒక ఆధ్యాత్మిక గురువు పట్ల ప్రభుభక్తిని మరియు విధేయతను చూపడం' - మొదలగు రూపాలలో వ్యక్తమౌతుంది. ఈ దశలు వాటి వాటి సాపేక్ష విలువలను, సాపేక్ష ఫలితాలను కలిగి ఉంటాయి.

సజీవులైన సద్గురువు పట్ల ఉండే ప్రేమ భక్తి యొక్క అద్వితీయమైన దశ. ఎందుకంటే, అది ఎట్టకేలకు *పరా-భక్తిగా* లేదా దైవీ ప్రేమగా రూపాంతరం చెందుతుంది.

Page_56

Para_56.1

Para-bhakti

Para-bhakti is not merely intensified bhakti. It begins where bhakti ends. At the stage of para-bhakti, devotion is not only single-minded but is accompanied by extreme restlessness of the heart and a ceaseless longing to unite with the Beloved. This is followed by lack of interest in one's own body and its care, isolation from one's own surroundings, and utter disregard for appearances or criticism- while the divine impulses of attraction to the Beloved become more frequent than ever. This highest phase of love is most fruitful because it has as its object the One who is love incarnate and who can, as the supreme Beloved, respond to the lover most completely. The purity, sweetness, and efficacy of the love that the lover receives from the Master contributes to the insuperable spiritual value of this highest phase of love.

పరాభక్తి

పరాభక్తి అనగా కేవలం అత్యంత తీవ్రమైన భక్తి మాత్రమే కాదు. భక్తి ఎక్కడ అంతమౌతుందో అక్కడ పరాభక్తి మొదలౌతుంది. పరాభక్తి దశలో, భక్తి కేవలం ఏకోన్ముఖంగా ఉండడమే కాకుండా ప్రియతమునితో ఐక్యం అవ్వాలని హృదయంలో అత్యంత తీవ్రమైన అవిశ్రాంతత మరియు నిరంతరాయమైన తపనతో కూడి ఉంటుంది. దానితో పాటు, అతనికి తన శరీరం మీద, దాని సంరక్షణ మీద ఆసక్తి ఉండదు. అతడు తన పరిసరాలనుండి ఒంటరితనాన్ని ఇష్టపడతాడు. తన వేషభాషలను లేదా విమర్శలను పూర్తిగా పట్టించుకోడు. మరో ప్రక్క, ప్రియతముని పట్ల ఆకర్షణను కలిగించే దైవీ ప్రేరణలు ఇదివరకటికంటే మరింత తరచుగా కలుగుతాయి. అవతరించిన ప్రేమయే అయినవాణ్ణి ఆరాధ్యునిగా కలిగి ఉంది కాబట్టి, మరియు అట్టి పరమ ఆరాధ్యుడు ప్రేమికునికి అత్యంత సంపూర్ణంగా ప్రతిస్పందించగలడు కాబట్టి, ప్రేమ యొక్క ఈ అత్యున్నత దశ అత్యంత ఫలప్రదమౌతుంది. అంతేకాదు, 'ప్రేమ యొక్క ఈ అత్యున్నత దశకు అజేయమైన ఆధ్యాత్మిక విలువ కలగడానికి, గురువు నుండి ప్రేమికుడు వరంగా అందుకునే ప్రేమ యొక్క శుద్ధత, మాధుర్యం, కార్య సాధకతలే కారణం.

The Removal of Sanskaras Part III

సంస్కారాల నిర్మూలన భాగం III

Part III
The Wiping Out Of Sanskaras
భాగం III
సంస్కారాలను సమూలంగా తుడిచిపెట్టేయడం

Para_57.1

Impressions from Sadguru transform life

Love for the Sadguru, or Perfect Master, is particularly important because it invites contact with the Sadguru. Through such contact the aspirant receives from the Master impressions that have the special potency of undoing other past impressions, thus completely transforming the tenor of his life. The recipient of the impressions may entirely give up old habits of life and ways of thought. Such contact changes and elevates the tone of the most depraved life. A person might have been leading a life of reckless dissipation without ever thinking of anything other than the fulfilment of mundane desires. He might have been caught up in the thirst for possession and power, with no ideal other than that of acquiring and hoarding money and making merry.

సద్గురువు ఇచ్చే సంస్కారాలు జీవితాన్ని మార్చేస్తాయి

సద్గురువు లేదా పరిపూర్ణ గురువు యందు ఉండే ప్రేమ ప్రత్యేకించి చాలా ముఖ్యమైనది. ఎందుకంటే, అది సద్గురువు యొక్క సాంగత్యాన్ని ప్రసాదిస్తుంది. అటువంటి సాంగత్యం ద్వారానే సాధకుడు తన 'గత సంస్కారాలను రద్దు చేయగల ప్రత్యేక సామర్థ్యాన్ని కలిగి ఉండే సంస్కారాలను' గురువు నుండి పొందుతాడు. తద్వారా అతని జీవన సరళి పూర్తిగా మారిపోతుంది. గురువు నుండి అలా సంస్కారాలను అందుకున్న వ్యక్తి తన పాత జీవన అలవాట్లను, ఆలోచనా సరళిని పూర్తిగా విడిచిపెట్టెయ్యవచ్చును. అటువంటి సాంగత్యం అత్యంత నీచమైన జీవన విధానాన్ని మార్చేసి, జీవిన విధానానికి ఉన్నతిని ప్రసాదిస్తుంది కూడా. ఒక వ్యక్తి ప్రాపంచిక వాంఛలను తీర్చుకోవడం మీద తప్ప మరి దేని మీదా ధ్యాసను లగ్నం చేయకుండా జీవితాన్ని నిర్లక్ష్యంగా వృధా చేస్తుండవచ్చును. సంపదలు మరియు అధికారం పొందాలనే దాహంలో అతడు చిక్కుకుపోయి ఉండవచ్చును. డబ్బు సంపాదించడం, దాచుకోవడం మరియు దానిని విలాసాలకు ఖర్చు చేయడం అనేవి మినహా, అతనికి మరే ఇతర ఆదర్శం లేకపోయి ఉండవచ్చును.

Para_57.2

However, even such a person, who cannot by any stretch of imagination think of freedom from earthly fetters, may find that the sanskaras he receives from his contact with the Sadguru are potent enough to drop forever a curtain on his old manner of thought and existence, and to open for him entirely new vistas of a higher and freer life. The impressions received from the Master might be equally beneficial to an intellectual and cultured person whose vision is nevertheless circumscribed, whose imagination can at best appreciate the beauty of art and literature, and whose altruism cannot go beyond the limits of his neighbourhood or the boundaries of his country. Such a person would, on receiving impressions from a Master, be lifted to still higher modes of life.

అయితే, ప్రాపంచిక సంకెళ్లనుండి ఏ విధంగానూ విడుదలపొందలేని వ్యక్తి సైతం, 'తన పాత ఆలోచనా విధానాలకు మరియు జీవన సరళికి పూర్తిగా తెర దించి, మరింత ఉన్నతమైన మరియు మరింత స్వేచ్ఛాయుతమైన జీవనానికి పూర్తిగా క్రొత్త దారులను తెరవగల సామర్థ్యం' సద్గురువు యొక్క సాంగత్యం ద్వారా తాను పొందిన సంస్కారాలకు ఉందని కనుగొంటాడు. గురువు నుండి పొందిన సంస్కారాలు ఒక మేధావికి మరియు సంస్కారవంతునికి - వారి దృష్టి ఇంకనూ పరిమితంగానే ఉన్నప్పటికీ మరియు వారి ఊహ గరిష్టంగా కల, సాహిత్యం యొక్క సౌందర్యాన్ని మాత్రమే ప్రశంసించగలిగినప్పటికీ, అతని ఔదార్యం తన పరిసరాలను, దేశ సరిహద్దులనూ దాటి పోలేనప్పటికీ - కూడా అంతే ప్రయోజనకరంగా ఉండవచ్చును. అటువంటి వ్యక్తి, గురువు

నుండి సంస్కారాలను అందుకోగానే మరింత ఉన్నతమైన జీవన విధానం లోనికి ఉద్ధరింపబడతాడు.

Page_58

Para_58.1

Wiping out all sanskaras through intervention of Sadguru

The Sadguru can raise the aspirant from the ordinary intellectual level of consciousness to the level of consciousness where there is inspiration and intuition, and then onward to the level of insight and illumination that culminates in his merging into the Infinite. This rising of the aspirant corresponds to his progress from the mundane sphere to the subtle sphere, from the subtle sphere to the mental sphere, and finally from the mental sphere to the state of Freedom. The last step implies complete wiping out of all sanskaras - natural or nonnatural, positive or negative. To take the analogy of the string wound around a stick, this process of the wiping out of sanskaras consists in cutting the string with a pair of scissors. The erasing of all sanskaras, which is implied in the final release of consciousness from all illusion and bondage, can never be achieved except through the grace of a Sadguru.

సద్గురువు జోక్యం ద్వారా సంస్కారాలన్నింటినీ నిర్మూలించుకోవడం

సద్గురువు సాధకుణ్ణి 'బుద్ధిని ఉపయోగించే సాధారణ చైతన్య స్థాయి నుండి' స్ఫూర్తి మరియు అంతరాత్మ ప్రబోధం ఉండే చైతన్య స్థాయిల లోనికి ఉద్ధరించగలడు. అక్కడి నుండి అంతఃదృష్టి మరియు దైవీ ప్రకాశ స్థాయికి తీసుకుపోగలడు. చివరికి, అనంతంలో విలీనం అవ్వడంతో అది ముగుస్తుంది. సాధకుని ఈ పురోగమనాన్ని స్థూల ప్రపంచం నుండి సూక్ష్మ ప్రపంచంలోనికి, సూక్ష్మ ప్రపంచం నుండి మానసిక ప్రపంచం లోనికి మరియు చివరికి మానసిక ప్రపంచం నుండి విముక్తి స్థితికి అతడు పురోగమించడానికి అన్వయించవచ్చును. ఈచివరి దశలో, అనగా మానసిక ప్రపంచం నుండి విముక్తి స్థితికి సాగే పురోగమనంలో, అన్ని సంస్కారాలను – అవి సహజమైనవి అయినా లేదా సహజం-కానివి అయినా మరియు అవి సానుకూలమైనవి అయినా లేదా ప్రతికూలమైనవి అయినా- తుడిచిపెట్టేయడం అనే ప్రక్రియ ఉంటుంది. మనం ఎంచుకున్న 'పుల్ల చుట్టూ దారాన్ని చుట్టడం' అనే ఉపమానంలో ఈ దశను 'కత్తెరతో దారాన్ని ముక్కలు ముక్కలుగా కత్తిరించి వేయడంతో పోల్చవచ్చును. సంస్కారాలను సమూలంగా తుడిచిపెట్టడం అనగా, 'అన్ని భ్రాంతులనుండి మరియు అన్ని బంధనాల నుండి చైతన్యాన్ని విడుదల చేయడం' అనేది, సద్గురువు యొక్క కృప లేనిదే ఎన్నటికీ సాధ్యం కాదు.

Para_58.2

Need for complete self-surrender

But such active intervention by the Sadguru presupposes an unrestrained relationship between the aspirant and the Master, which can be established only when the aspirant succeeds in complete self-surrender to him. Self-surrender implies obedience to all the orders of the Master. When all your desires and actions are guided by him and are the result of your obeying his orders, he becomes directly responsible for them. Thus, when self-surrender is thorough, the responsibility for your release from sanskaras is devolved upon the Master; and under this new condition the Master annihilates all your sanskaras in no time.

సంపూర్ణమైన ఆత్మ-సమర్పణ (సర్వార్పణ) యొక్క ఆవశ్యకత

సద్గురువు అలా జోక్యం చేసుకోవాలంటే, సాధకునికి, సద్గురువుకు మధ్య అమితమైన సంబంధం ఉండాలి. అటువంటి సంబంధం

సాధకుడు గురువుకు సర్వార్పణ అయినప్పుడే సాధ్యమవుతుంది. సర్వార్పణ అంటే, గురువు యొక్క ఆజ్ఞలన్నింటికీ విధేయుడిగా ఉండడం అని అర్థం. నీ కోరికలు మరియు చేతలన్నీ గురువు చేతనే నిర్దేశింపబడినప్పుడు, అలాగే అవి అతని ఆజ్ఞను అమలుపరచడం యొక్క ఫలితమే అయినప్పుడు, వాటికి గురువే ప్రత్యక్షంగా బాధ్యుడవుతాడు. ఆ విధంగా, నీ సర్వార్పణ సంపూర్ణమైనది అయినప్పుడు నిన్ను సంస్కారాల నుండి విడుదల చేసే బాధ్యత గురువు మీదే పడుతుంది. ఆ పరిస్థితులలో సద్గురువు నీ సంస్కారాలన్నింటినీ తక్షణమే సమూలంగా నాశనం చేస్తాడు.

Para_58.3

Intellectual obedience

Obedience to the Master as implied in full self-surrender is of two kinds: intellectual and literal. Of these two types of obedience, intellectual obedience comes first and is a preliminary to literal obedience, which is more fruitful. When you are intellectually convinced about the greatness and Perfection of the Master, you have love and respect for him but are unable to follow his orders literally. Reason being the basis of your conviction, you find it difficult to divorce it from your understanding of the Master and his orders. As the two are inextricably intertwined with each other, your reasoned faith holds you within the limits of intellectual obedience. This phase of the pupil is left undisturbed by the Master, and all the “pills” of obedience offered by him are intellectualized in order to suit the pupil’s taste and caliber.

బుద్ధిపరమైన విధేయత

సంపూర్ణమైన సర్వార్పణలో సూచించబడే ‘గురువు పట్ల విధేయత’ రెండు రకాలుగా ఉంటుంది: 1. బుద్ధి పరమైనది(బుద్ధిని ఉపయోగించి విధేయతను చూపించడం) 2. గురువు మాటను చెప్పింది చెప్పినట్టు ఆచరించే విధేయత (బుద్ధిని ఉపయోగించకుండా అక్షరాలా గురువు ఆజ్ఞకు విధేయత చూపడం). ఈ రెండింటిలోనూ మొదట బుద్ధి పరమైన విధేయత వస్తుంది. ‘మరింత ఫలప్రదమైన అక్షరాలా ఆచరించే విధేయత’కు ఇది సన్నాహకమే అవుతుంది. గురువు యొక్క గొప్పదనం పట్ల మరియు పరిపూర్ణత పట్ల నీకు బుద్ధిపరంగా దృఢవిశ్వాసం కలిగినట్లయితే, నీకు అతని యందు ప్రేమ, గౌరవం జనిస్తాయి. అయితే, అతని ఆజ్ఞలను అక్షరాలా పాటించగల విధేయత నీకింకా అలవడదు. నీ దృఢ విశ్వాసానికి కారణం హేతువే కాబట్టి, నీ గురువు పట్ల మరియు అతని ఆజ్ఞల పట్ల నీకున్న అవగాహనను హేతువునుండి విడదీయడానికి నీకు కష్ట సాధ్యమవుతుంది. ఈ రెండూ (హేతువు, గురువు పట్ల నీకున్న అవగాహన) పరస్పరం సంబంధం కలిగి ఉంటాయి కాబట్టి, నీ హేతుపరమైన విశ్వాసం నిన్ను ‘బుద్ధిపరమైన విధేయత’ హద్దులలోనే ఉంచుతుంది. ఈ దశలో గురువు శిష్యుణ్ణి ప్రశాంతంగా విడిచిపెట్టేస్తాడు. అయితే, గురువు అప్పుడప్పుడు ఇచ్చే ‘విధేయత’ అనే “మాత్రలు” సాధకుని అభిరుచికి, సామర్థ్యానికి తగినట్టుగా బుద్ధిపరం చేసి ఇస్తుంటాడు.

Page_59

Para_59.1

Literal obedience

Through intellectual obedience to the Master, you can annihilate all your sanskaras, provided you are sincere in your logical interpretation of his orders and in their execution. But the result comes much quicker if your obedience is literal. Literal obedience is the effect of the rocklike faith and deep love that the Master inspires in the pupil through his human appeal. The overflowing radiance of the Master’s halo and the effulgence of his purity and compassion are mainly

responsible for creating in the pupil an unswerving faith, which prepares him to follow the Master's orders implicitly-irrespective of their satisfying his critical spirit.

అక్షరాలా ఆచరించే విధేయత (చెప్పింది చెప్పినట్టు ఆచరించే విధేయత)

గురువుకు బుద్ధిపరమైన విధేయత చూపడం ద్వారా నీవు నీ సంస్కారాలన్నింటినీ సమూలంగా నాశనం చేసుకోవచ్చును. అయితే, గురువు యొక్క ఆదేశాలను అవగాహన చేసుకోవడంలోనూ మరియు వాటిని ఆచరించడంలోనూ నీవు చిత్తశుద్ధిని చూపించాలి. కాని నీ విధేయత కనుక 'చెప్పింది చెప్పినట్టు చేసే విధేయత' అయినట్లయితే ఫలితం శీఘ్రంగా సిద్ధిస్తుంది. గురువు తన మానవ రూపం ద్వారా శిష్యునిలో ప్రేరేపించే 'రాయి లాంటి విశ్వాసం' మరియు 'లోతైన ప్రేమ' యొక్క ఫలితమే 'చెప్పింది చెప్పినట్టు చేసే విధేయత'. శిష్యునిలో గురువు పట్ల అచంచలమైన విశ్వాసం సృష్టింపబడడానికి ప్రధానమైన కారణం 'గురు ప్రభ యొక్క పొంగి పొర్లుతున్న కాంతి, అతని స్వచ్ఛత మరియు కారుణ్యం యొక్క ప్రకాశమే'. గురువు యొక్క ఆదేశాల పట్ల అక్షరాలా విధేయతను చూపించడానికి - ఆ ఆదేశం అతని విమర్శనాత్మక ఆత్మకు నచ్చినా, లేకపోయినా - ఈ విశ్వాసమే శిష్యుణ్ణి సదా సంసిద్ధుడిగా ఉండేలా చేస్తుంది.

Para_59.2

Such literal obedience is not even bound by the requirement that the real significance of the orders should be within the intellectual comprehension of the pupil, and it is the best type of obedience to which you can aspire. Through such implicit and unquestioning obedience, all the crooked knots of your desires and sanskaras are set straight. It is also through such obedience that a deep link is created between the Master and the pupil, with the result that there is an unhindered and perennial flow of spiritual wisdom and power into the pupil. At this stage the pupil becomes the spiritual son or daughter of the Master, and in due time he or she is freed from all individualistic and sanskaric ties. Then such a rare one also becomes a Master.

'ఆజ్ఞల నిజ ప్రాముఖ్యత శిష్యుని బుద్ధిపరమైన అవగాహన యొక్క పరిధిలోనే ఉండాలి' అనే నియమానికి సైతం 'అక్షరాలా ఆచరింపబడే విధేయత' కట్టుబడి ఉండదు. నీవు సాధించాలని ఆకాంక్షించే అత్యుత్తమ విధేయత అటువంటి విధేయతయే. అటువంటి అక్షరాలా ఆచరింపబడే మరియు ప్రశ్నించని విధేయత ద్వారా, నీ కోరికల యొక్క మరియు సంస్కారాల యొక్క వక్రమైన ముడులన్నీ సరి చేయబడతాయి. అటువంటి విధేయత ద్వారానే శిష్యునికి, గురువుకు మధ్య ప్రగాఢమైన సంబంధం ఏర్పడుతుంది. దాని పర్యవసానంగా, ఆధ్యాత్మిక వివేకం యొక్క నిరాటంకమైన మరియు శాశ్వతమైన ప్రవాహం శిష్యునిలోనికి ప్రవహిస్తూ ఉంటుంది. ఈ దశలో శిష్యుడు గురువు యొక్క ఆధ్యాత్మిక పుత్రుడు లేదా పుత్రిక అయిపోగలరు మరియు కాల క్రమంలో అతడు లేదా ఆమె స్వార్థపూరితమైన మరియు సంస్కారపరమైన బంధనాలన్నింటి నుండి విడుదల పొందగలరు. అప్పుడు అటువంటి అరుదైన వ్యక్తి సద్గురువు కాగలడు కూడా.

Para_59.3

Role of Sadguru

The Sadguru, or Perfect Master, has a position and power that is unique. There are many souls in the world who are more or less advanced on the spiritual path, but there are few who have crossed all six stages of the internal spheres of consciousness and become one with the infinite source of existence, knowledge, and bliss. The Sadguru has not only experienced the different planes of consciousness, but he actually permeates the very being of all souls because of his having become one with the Infinite. He is the pivot of universal activity.

సద్గురువు యొక్క పాత్ర

సద్గురువు లేదా పరిపూర్ణ గురువు అద్వితీయమైన హోదాను మరియు అధికారాన్ని కలిగి ఉంటాడు. ఆధ్యాత్మిక మార్గంలో ఇంచుమించు పురోగమించిన వ్యక్తులు ఈ ప్రపంచంలో అనేకమంది ఉన్నారు. కాని, ఆరు ఆంతరిక చైతన్య దశలను దాటి అస్తిత్వం, జ్ఞానం, మరియు ఆనందం యొక్క అనంతమైన మూలంతో ఏకం అయిన వారు మాత్రం చాలా తక్కువ మందే ఉంటారు. సద్గురువు విభిన్న చైతన్య భూమికలను అనుభవించడం మాత్రమే కాదు, అతడు అనంతతతో ఏకం అయినందువలన ఆత్మలన్నింటి అస్తిత్వంలోనూ వాస్తవంగా వ్యాపించి ఉంటాడు. విశ్వ కార్య కలాపాలన్నింటికీ అతడే ఇరుసు.

Para_59.4

In a sense, to him are due all your thoughts and actions, your joy and sorrows, your frets and fumes, your strengths and weaknesses, your possessions and surrenderance, and your love and longing. He not only pervades all existence but is consciously conversant with the cosmic law of cause and effect and the complex working of the sanskaras of individual souls. The causes of individual happiness or misery, vices or virtues, are as much known to him as the causes of cosmic changes and upheavals. Every being is an open book for the infinite searchlight of his omnipresent consciousness. Because of his union with the Infinite, the Master is endowed with unlimited power; and in the twinkling of an eye he can annihilate all the sanskaras of the soul and liberate it from all entanglements and bondage.

ఒక భావంలో, నీ ఆలోచనలన్నింటికీ, చేతలన్నింటికీ, నీ ఆనందాలకు మరియు దుఃఖాలకు, నీ బలాలకు మరియు బలహీనతలకు, నీ సంపదలకు మరియు సర్వార్పణకు, నీ ప్రేమకు మరియు విరహానికి కారణం అతడే. అతడు సర్వ వ్యాపి మాత్రమే కాకుండా, కార్యకారణ శాశనం అనే విశ్వన్యాయం గురించి మరియు వైయక్తిక ఆత్మల సంస్కారాల క్లిష్టమైన పనితీరు గురించి ఎరుకతో కూడిన నైపుణ్యం కూడా అతనికి ఉంటుంది. వ్యక్తి యొక్క సుఖ దుఃఖాల కారణాల గురించి, సద్గుణాలు మరియు దుర్గుణాలకు గల కారణం గురించి అతనికి పూర్తిగా తెలుసును. అలాగే విశ్వ మార్పులు మరియు ఆటు పోట్ల గురించి కూడా అతనికి తెలుసును. దీపస్తంభం వంటి అతని సర్వవ్యాపక చైతన్యం యొక్క ప్రకాశంలో 'ప్రతి వ్యక్తి యొక్క జీవితం' అతనికి తెరచి ఉంచిన ఒక పుస్తకం వంటిదే. అనంతునితో ఐక్యం కావడం వలన గురువు అపారమైన శక్తి సంపన్నుడై ఉంటాడు. కన్ను మూసి తెరిచేలోగా, అతడు ఆత్మను ఆవరించి ఉన్న సంస్కారాలన్నింటినీ సమూలంగా నాశనం చేసి, అన్ని చిక్కుల నుండీ మరియు బంధనాల నుండీ విముక్తిని ప్రసాదించగలడు.

Good and Evil

మంచి – చెడు

Page_61

Para_61.1

Evaluation of experience through opposites

The human mind is not only going through experiences but is constantly evaluating them. Some experiences are regarded as agreeable and some disagreeable; some experiences are found to bring happiness and some suffering; some experiences are perceived as being pleasant and some

unpleasant. Some experiences are apprehended as restricting the life of man and some as leading it toward fullness and freedom. And some experiences are looked upon as being good and some bad. These are the opposites created by human imagination when it is meeting life with a particular point of view.

అనుభవం యొక్క విలువను వ్యతిరేకాల ద్వారా అంచనావేయడం

మానవ మనస్సు అనుభవాలను పొందడమే కాకుండా, ఆ అనుభవాల విలువను సదా అంచనా వేస్తుంది కూడా. కొన్ని అనుభవాలు సమ్మతమైనవి గాను మరి కొన్ని అనుభవాలు సమ్మతంకానివి గాను పరిగణింపబడతాయి; కొన్ని అనుభవాలు ఆనందాన్ని తెస్తాయి, మరి కొన్ని అనుభవాలు దుఃఖాన్ని తెస్తాయి; కొన్ని అనుభవాలు ప్రియమైనవిగా ఉంటాయి, మరి కొన్ని అనుభవాలు అప్రియమైనవిగా ఉంటాయి. కొన్ని అనుభవాలు మానవుని జీవితాన్ని నిర్భంచేవి గాను, మరి కొన్ని మానవుని జీవితాన్ని నిండుతనం వైపు, స్వేచ్ఛ వైపు నడిపించేవి గాను పరిగణింపడతాయి. కొన్ని అనుభవాలు మంచివి గాను, మరి కొన్ని అనుభవాలు చెడ్డవిగాను పరిగణింపబడతాయి. జీవితాన్ని ఒక నిర్దిష్టమైన దృష్టికోణంలో ఎదుర్కొనేటప్పుడు, మానవ మనస్సు సృష్టించిన వ్యతిరేకాలే ఇవన్నీ.

Para_61.2

Acceptable and unacceptable

Man's conception of what is acceptable or unacceptable goes on evolving and changing according to the nature of desires that happen to be dominant at any particular moment. But as long as there is any kind of desire in his mind, he is impelled to appraise his experience in relation to that desire and divide it into two parts: the one contributing toward its fulfillment and therefore acceptable, and the other tending to prevent its fulfillment and therefore unacceptable. Instead of meeting life and all that it brings without expectation, entanglement, or shirking, the mind creates a standard whereby it divides life into opposites-one of which is regarded as acceptable and the other as not acceptable.

సమ్మతమైనవి మరియు సమ్మతం కానివి

'ఏది సమ్మతమైనది? మరియు ఏది సమ్మతం కానిది?' అనే మానవుని భావన 'ఏదేని ఒక నిర్దిష్ట క్షణంలో ప్రబలంగా ఉండే కోరికల స్వభావానికి అనుగుణంగా' మెరుగవుతూ, మారుతూ ఉంటుంది. మనస్సులో ఏ విధమైన కోరికలైనా సరే ఉన్నంతవరకు, అతడు తన అనుభవాన్ని సంబంధిత కోరికకు సంబంధించి మాత్రమే విశ్లేషించేలా ప్రేరణకు గురవుతాడు. ఈ విశ్లేషణ, 'అనుభవాన్ని' రెండు భాగాలుగా విభజిస్తుంది: 1. సంబంధిత కోరిక తీరడానికి దోహదపడే అనుభవాలు - కనుక అవి సమ్మతమైన అనుభవాలు 2. కోరిక తీరకుండా చేసే అనుభవాలు - కనుక అవి సమ్మతంకాని అనుభవాలు. 'ఎటువంటి అపేక్ష లేకుండా, అవసరానికి మించి చిక్కుకుపోకుండా, లేదా బాధ్యతనుండి తప్పించుకోకుండా జీవితాన్ని మరియు అది తెచ్చే అన్నింటినీ' ఎదుర్కొడానికి బదులుగా, మనస్సు ఒక ప్రమాణాన్ని సృష్టిస్తుంది. ఆ ప్రమాణం ఆధారంగా జీవితాన్ని రెండు భాగాలుగా విభజిస్తుంది- ఒక భాగం సమ్మతమైనవి మరొక భాగం సమ్మతం కానివి.

Para_61.3

Even good is relative to desire

Of the opposites created by the human mind, the division between good and bad is spiritually most significant. It is based upon man's desire to be free from the limitation of all desires. Those experiences and actions that increase the fetters of desire are bad, and those experiences and actions that tend to emancipate the mind from limiting desires are good. Since good experiences

and actions also exist in relation to desire, they also bind in the same way as do bad experiences and actions. All binding can truly disappear only when all desires disappear. Therefore, true freedom comes when good and bad balance each other and become so merged into each other that they leave no room for any choice by the limited self of desire.

మంచి సైతం కోరికను బట్టే ఉంటుంది

(ఏది మంచిది? అనేది మనస్సులో ఉండే కోరిక చేతనే నిర్ణయింపబడుతుంది)

మానవ మనస్సు సృష్టించిన వైరుధ్యాలలోకెల్లా 'మంచికి, చెడుకు మధ్య గల విభజనయే' ఆధ్యాత్మికంగా అత్యంత ప్రాధాన్యత గలది. 'అన్ని విధాలైన కోరికలు సృష్టించే పరిమితి నుండీ విముక్తి పొందాలి' అనే కోరిక మీద ఈ విభజన ఆధారపడి ఉంటుంది. 'కోరికలనే సంకెళ్ళను పెంచే అనుభవాలు మరియు చేతలు' చెడ్డవి. అలాగే 'పరిమితులను కలుగజేసే కోరికలనుండి' మనస్సుకు విముక్తిని ప్రసాదించే అనుభవాలు మరియు చేతలు మంచివి. 'మంచి అనుభవాలు మరియు చేతలు' కోరికతో సంబంధం కలిగి ఉంటాయి కాబట్టి, అటువంటి అనుభవాలు కూడా చెడు అనుభవాలు మరియు చేతల లాగే బంధిస్తాయి. అన్ని విధాలైన కోరికలు అదృశ్యమవ్వగానే అన్ని విధాలైన బంధనాలు యదార్థంగా అదృశ్యమవుతాయి. కనుక, మంచి మరియు చెడు ఒకదానితో ఒకటి సమతూకం సాధించి, కోరిక అనే పరిమిత నేనుకు ఎంపిక చేసే అవకాశమే లేనంతగా ఒక దానితో ఒకటి కలిసిపోయినప్పుడే నిజమైన స్వేచ్ఛ వస్తుంది.

Page_62

Para_62.1

Man starts with animal sanskaras

Although in humans consciousness is fully developed, one finds in it a preponderance of bad elements; since at the subhuman stages of evolution, consciousness has been chiefly operating under limiting tendencies like lust, greed, and anger. The experiences and actions created and sustained by such egocentric tendencies have left their imprints on the developing mind, and the mind has stored these imprints in the same manner as film records the movement of actors. It is therefore easy to be bad and difficult to be good. Animal life, from which human consciousness emerges, is mostly determined by animal lust, animal greed, and animal anger-though some animals do at times develop the good qualities of self-sacrifice, love, and patience. If all the accumulated animal sanskaras had been bad and none good, the appearance of good tendencies in human consciousness would have been impossible.

మానవుడు జంతు సంస్కారాలతో మొదలౌతాడు

మానవులలో చైతన్యం పూర్తిగా అభివృద్ధి చెందినప్పటికీ, వారిలో చెడు అంశాలే ప్రబలంగా కనిపిస్తాయి. దీనికి కారణం, మానవునికి ఉపరూపమైన జంతు పరిణామ దశలలో చైతన్యం ప్రధానంగా కామం, దురాశ, క్రోధం అనే 'పరిమితులను కలుగజేసే' వైఖరుల క్రిందనే పనిచేస్తుంది. ఇటువంటి 'అహం-కేంద్రిత ధోరణుల' ద్వారా సృష్టింపబడిన అనుభవాలు మరియు చేతలు అభివృద్ధి చెందుతున్న మనస్సు మీద తమ ముద్రలను విడిచిపెడతాయి. నటుల కదలికలను ఒక ఫిల్ము ఎలా అయితే రికార్డ్ చేస్తుందో, అలాగే మనస్సు ఈ ముద్రలను రికార్డ్ చేస్తుంది. అందుచేతనే మంచిగా ఉండడం చాలా కష్టం. చెడుగా ఉండడం చాలా సులభం. మానవ చైతన్యం జంతు జీవితం నుండే ఉద్భవిస్తుంది. ఆ జంతు జీవితం జంతు కామం, జంతు దురాశ, జంతు క్రోధం చేతనే చాలావరకు నిర్ణయింపబడుతుంది. అయితే, కొన్ని జంతువులు మాత్రం ఒక్కొక్కప్పుడు ఆత్మ-త్యాగం, ప్రేమ, ఓర్పు వంటి

మంచి గుణాలను పెంపొందించుకుంటాయి. ప్రోగుపడిన జంతు సంస్కారాలన్నీ చెడ్డవే అయినట్లయితే, వాటిలో ఒక్క మంచి సంస్కారమూ లేనట్లయితే, మానవ చైతన్యంలో మంచి వైఖరులు కనబడే అవకాశమే లేకపోయి ఉండేది.

Para_62.2

Need for cultivating good sanskaras

Though some animal sanskaras are good, most are bad; so, at the start, human consciousness finds itself subject to a propelling force that is mostly bad. Right from the beginning of human evolution, the problem of emancipation consists in cultivating and developing good sanskaras so that they may overlap and annul the accumulated bad sanskaras. The cultivation of good sanskaras is achieved by fostering experiences and actions opposite to those that predominate in animal life. The opposite of lust is love, the opposite of greed is generosity, and the opposite of anger is tolerance or patience. By trying to dwell in love, generosity, and tolerance, man can erase the tendencies of lust, greed, and anger.

మంచి సంస్కారాలను పెంపొందించుకోవాల్సిన అవసరం

జంతు సంస్కారాలలో కొన్ని మంచివి ఉన్నప్పటికీ, చాలావరకు చెడ్డవే ఉంటాయి. కనుక, మానవ చైతన్యం ప్రారంభంలో చాలావరకు చెడు చోదకశక్తికి లోబడి ఉంటుంది. మానవ పరిణామం ప్రారంభం నుండీ, మంచి సంస్కారాలను పెంపొందించుకొని, వృద్ధిచేసుకోవాదం ద్వారా అప్పటికే ప్రోగుపడిన చెడు సంస్కారాలను ఆవరించి, రద్దు చేయడమే విమోచనం అనే సమస్య అవుతుంది. జంతు జీవితంలో ప్రబలంగా ఉండే అనుభవాలకు మరియు చేతలకు, వ్యతిరేకమైన అనుభవాలను మరియు చేతలను పెంచి పోషించడం ద్వారా మంచి సంస్కారాలను వృద్ధిచేసుకోవచ్చును. కామానికి వ్యతిరేకం ప్రేమ, దురాశకు వ్యతిరేకం ఔదార్యం, క్రోధానికి వ్యతిరేకం సహనం లేదా ఓర్పు. ప్రేమ, ఔదార్యం, సహనంతో జీవించడం ద్వారా, మానవుడు కామం, దురాశ, క్రోధం మొదలైన వైఖరులను తొలగించుకోవచ్చును.

Page_63

Para_63.1

Sinner and saint

The general process of freeing oneself from the limitation of sanskaras has therefore to be accompanied by the process of renouncing the bad for the good. But whether a person happens to be good or bad at any given time is dependent upon the inexorable operation of his sanskaras. From this point of view the sinner and the saint are both what they are according to the laws operative in the universe. They have both the same beginning and the same end.

పాపాత్ముడు మరియు సంతు

'సంస్కారాల పరిమితి నుండి విడుదల పొందే' సాధారణ ప్రక్రియకు 'చెడును వదిలిపెట్టి మంచిని ఆశ్రయించే' ప్రక్రియ తోడుగా ఉండాల్సి ఉంటుంది. ఏదేని ఒక సమయంలో 'ఒక వ్యక్తి మంచివాడు అయి ఉంటాడా? లేక చెడ్డవాడు అయి ఉంటాడా?' అనేది దయాదాక్షిణ్యం లేని అతని సంస్కారాల పనితీరు మీదే ఆధారపడి ఉంటుంది. ఈ దృష్టికోణం నుండి చూసినట్లయితే, పాపాత్ముడు మరియు సంతు ఇద్దరూ కూడా, విశ్వంలో అమలులో ఉన్న నియమాలకు అనుగుణంగానే అలా ఉంటారు. ఆ ఇద్దరూ కూడా ఒకే ఆరంభాన్ని మరియు ఒకే అంతాన్ని కలిగి ఉంటారు.

Para_63.2

The sinner need not have the stigma of eternal degradation, and the saint need not have pride in his moral attainments. No one, however saintly he may be, has attained the heights of moral virtues except after a life of moral failings; and no one is so bad as to be unable to improve and become good. Everyone, no matter how depraved, can gradually become better and better until he becomes the best example for all mankind. There is always hope for everyone; no one is utterly lost, and none need despair. It remains true, however, that the way to divinity lies through the renunciation of evil in favor of good.

పాపాత్ముడు శాశ్వతంగా అవమానం అనే కళంకాన్ని మోయనవసరం లేదు. అలాగే, సంతు తాను సాధించిన నైతిక విజయాల పట్ల గర్వపడాల్సిన అవసరమూ లేదు. ఒక వ్యక్తి - అతడెంతటి సంతు అయినా సరే-నైతిక పతనంతో కూడిన జీవితాన్ని అనుభవించకుండా, నైతికంగా ఉన్నత శిఖరాలను అధిరోహించలేడు. అలాగే, 'తనను తాను మెరుగు పరచుకుని మంచివానిగా మారలేని చెడ్డవాదంటూ ఎవడూ ఉండడు. ఎంతటి నీచమైనవాడైనా సరే, క్రమంగా మెరుగై, మరింత మెరుగై చివరికి మానవాళికే ఉత్తమ ఆదర్శవంతుడు కాగలడు. ప్రతివానికీ మెరుగయ్యే అవకాశం ఉంది. ఎవ్వడూ శాశ్వతంగా పరాజితుడిగా ఉండిపోడు. ఎవ్వడూ నిరాశ పడవలసిన పనిలేదు. అయితే, 'మంచికి అనుకూలంగా చెడును విసర్జించడం'లోనే దైవత్వానికి చేరే మార్గం ఉంది అనేది నిజం.

Para_63.3

Limited Self lives in good sanskaras as well as bad

The gradual unfoldment of good brings in its train love, generosity, and peace. The good sanskaras deposited by the manifestations of these qualities overlap and balance the opposite bad sanskaras of lust, greed, and anger. When there is an exact balancing and overlapping of good and bad sanskaras, there is at once a termination of both types and the precipitation of consciousness from a state of bondage to a state of Freedom. The credit and debit sides must be exactly equal to each other if the account is to be closed. But usually either the debit side is greater or the credit side is greater, and the account is kept running.

మంచి సంస్కారాలలోనూ అలాగే చెడు సంస్కారాలలోనూ కూడా పరిమిత నేనే కొనసాగుతుంది

'మంచి' క్రమంగా వికసించే కొలదీ ప్రేమ, ఔదార్యం మరియు శాంతి పెంపొందుతాయి. ఈ గుణాల ప్రకటీకరణల ద్వారా జమచేయబడిన మంచి సంస్కారాలు 'కామం, దురాశ, క్రోధం' వలన ఏర్పడిన వ్యతిరేకమైన చెడు సంస్కారాలను ఆవరించి వాటిని సమతూకం చేస్తాయి. మంచి సంస్కారాలు మరియు చెడు సంస్కారాలు కచ్చితమైన సమతూకం సాధించిన వెంటనే, ఈ రెండు రకాల సంస్కారాలు అంతమైపోయి, చైతన్యం 'బంధింపబడిన స్థితి నుండి ఎట్టి బంధనాలు లేని స్థితిని మరుక్షణం పొందుతుంది. ఒక ఖాతాను మూసివేయాలంటే, ఖర్చు (డెబిట్ సైడ్) మరియు జమ (క్రెడిట్ సైడ్) కచ్చితంగా ఒక దానితో ఒకటి సమానంగా ఉండి తీరాలి. కాని సాధారణంగా, ఖర్చు అయినా ఎక్కువ ఉంటుంది లేదా జమ అయినా ఎక్కువ ఉంటుంది. ఆ కారణంగా ఖాతా ముగిసిపోకుండా నడుస్తూనే ఉంటుంది.

Para_63.4

It is important to note that the account is kept running not only by an excess of the debit side, but also by an excess of the credit side. It can be closed only when the two sides balance each other. In the field of sanskaras such balance is a rare happening because at any particular time, either the good or bad sanskaras are predominant. Just as the account can be kept running by an excess on either the debit or credit side, the life of the limited self is prolonged and sustained through the excess of either bad or good sanskaras. The limited self can linger through good as well as bad

sanskaras. What is required for its final extinction is an exact balancing and overlapping of the bad and good sanskaras.

గమనించాల్సిన ముఖ్యమైన విషయం ఏమిటంటే, 'ఖాతా అలా ముగిసిపోకుండా నడవడానికి కారణం' ఖర్చు ఎక్కువ అవ్వడమే కాకుండా, జమ ఎక్కువవ్వడం కూడా అవుతుంది. ఖర్చు, జమ రెండూ ఒకదానితో ఒకటి సమానం అయినప్పుడే ఖాతాను మూసివేయడం సాధ్యమౌతుంది. సంస్కారాల క్షేత్రంలో అటువంటి సమతూకం చాలా అరుదుగానే జరుగుతుంది. ఎందుకంటే, ఒక నిర్దిష్ట సమయంలో మంచి సంస్కారాలు గాని లేదా చెడు సంస్కారాలు గాని – ఏదో ఒకటి – ప్రబలంగా ఉంటాయి. ఖర్చు ఎక్కువగా ఉండడం లేదా జమ ఎక్కువగా ఉండడం కారణంగా, ఒక ఖాతా ముగిసిపోకుండా ఎలా అయితే కొనసాగింపబడుతుందో, అదే విధంగా మంచి సంస్కారాలు ఎక్కువగా ఉండడం వలన గాని లేదా చెడు సంస్కారాలు ఎక్కువగా ఉండడం వలన గాని, పరిమిత నేను యొక్క జీవితం పొడిగింపబడుతుంది మరియు పోషింపబడుతుంది. పరిమిత నేను మంచి సంస్కారాల గుండాను అలాగే, చెడు సంస్కారాల గుండాను వేళ్ళాడుతూ కొనసాగగలదు. పరిమిత నేను చిట్టచిరిగా అంతం అయిపోడానికి కావలసింది ఏమిటంటే, మంచి మరియు చెడు సంస్కారాలు ఒకదాని మీద మరొకటి ఆవరించడం మరియు వాటి మధ్య కచ్చితమైన సమతూకం సాధించడం.

Page_64

Para_64.1

Balancing and overlapping good and bad sanskaras

The problem of the exact balancing and overlapping of the good and bad sanskaras is not a mathematical problem of matching equal amounts. If it were purely a question of equal quantities it could be solved solely through the persistent accumulation of the good sanskaras. If there is a cessation or slowing down of the accumulation of bad sanskaras and if, side by side, there is an unceasing accumulation of good sanskaras at a greater rate, sooner or later the good would be a quantitative match for the accumulated bad; and they would effect the necessary balancing. For emancipation of consciousness, the good and bad sanskaras have not only to balance each other in strength, but there has to be a point to point overlapping of the one opposite by the other. So, in a sense, the problem before each center of consciousness is a specific problem relating to the qualitative variety of the nature of accumulated sanskaras.

మంచి, చెడు సంస్కారాల మధ్య సమతూకం సాధించడం మరియు అవి ఒకదాని మీద మరొకటి ఆవరించడం

'మంచి, చెడు సంస్కారాల మధ్య సమతూకం సాధించడం మరియు అవి ఒకదాని మీద మరొకటి ఆవరించడం' అనే సమస్య 'పరిమాణంలో సమానంగా ఉండే రెండు మొత్తాలను సమం చేసే గణితపరమైన సమస్య కాదు. ఆ సమస్య కేవలం పరిమాణానికి సంబంధించినది మాత్రమే అయినట్లయితే, మంచి సంస్కారాలు అదే పనిగా ప్రోగుచేయడం ద్వారానే అది పరిష్కరింపబడి ఉండేది. చెడు సంస్కారాలు ప్రోగుపడే ప్రక్రియ నిలిచిపోయినట్లయితే లేదా నెమ్మదించినట్లయితే మరియు దానితో పాటుగా, మంచి సంస్కారాలు ప్రోగుపడే ప్రక్రియ ఎడతెగకుండా మరింత వేగంతో కొనసాగినట్లయితే, చివరికి ప్రోగుపడిన మంచి సంస్కారాలు 'పేరుకు పోయిన చెడు సంస్కారాలకు' రాశిలో సమానమౌతాయి. ఆ విధంగా అవసరమైన సమతూకం సాధ్యమౌతుంది. చైతన్యం విడుదల పొందాలంటే, మంచి మరియు చెడు సంస్కారాల మధ్య బరువులో సమతూకం సాధించడం మాత్రమే కాకుండా, ప్రతి సంస్కారమూ దానికి కచ్చితంగా వ్యతిరేకమైన సంస్కారం చేత ఆవరింపబడాలి. కనుక, ఒక విధంగా చెప్పాలంటే, ప్రతి చైతన్య కేంద్రంముందూ ఉన్న ప్రత్యేక సమస్య ఏమిటంటే, ప్రోగుపడిన సంస్కారాలు గుణాత్మకంగా ఏ రకానికి సంబంధించినవి అనేదే.

Para_64.2

Transference of ego to good sanskaras

If the accumulation of good sanskaras proceeds irrespective of the specific constitution of the existing ones, there is a possibility of accumulating in some directions an excess of good sanskaras, side by side with the existence of the bad of a different type. For example, through self-mortification and severe types of asceticism, some forms of attachment might be annulled; but other forms of attachment may remain untouched by these practices and may continue to exist. The aspirant is not only likely to ignore the forms of attachment that have remained untouched, but he may even carry on further his practices of self-mortification and asceticism by the propelling force of the sanskaras created by these very practices. In such cases an excess of good sanskaras is being created without termination of the limited ego. Even if the other forms of attachment remaining untouched are subsequently undone, the ego can get transferred to these new good sanskaras and continue to live through them.

మంచి సంస్కారాల చెంతకు అహం బదిలీ అగుట

అప్పటికే ప్రోగుపడిన సంస్కారాలు 'ఏ ప్రత్యేకమైన రకానికి చెందినవి" అనేదానితో సంబంధం లేకుండా, 'క్రొత్తగా మంచి సంస్కారాలు ప్రోగుపడే ప్రక్రియ' కొనసాగినట్లయితే, ఏదో ఒక రకానికి చెందిన చెడు సంస్కారాల నిల్వ అలా ఉంటూనే, మరొక దిశలో మంచి సంస్కారాలు అవసరానికి మించి పేరుకుపోయే అవకాశం ఉంది. ఉదాహరణకు, స్వీయ-దండన ద్వారా మరియు అత్యంత తీవ్రమైన రకాలకు చెందిన సాధనల ద్వారా కొన్ని రకాల మమకారాలను తొలగించవచ్చును. అయితే, అటువంటి సాధనలు ఇతర రకాలకు చెందిన మమకారాలను ఏమీ చేయలేవు. అందుచేత అట్టి మమకారాలు అలాగే కొనసాగవచ్చును. తనలో మిగిలిపోయి, కొనసాగుతున్న మమకారాలను గురించి సాధకుడు పట్టించుకోకపోకపోవడమే కాకుండా, స్వీయ-దండనను, తీవ్రమైన సాధనలను అలాగే కొనసాగించవచ్చును. దీనికి, అతని సాధనలు సృష్టించే సంస్కారాల బలమే కారణం కావచ్చును కూడా. అటువంటి సందర్భాలలో, పరిమిత అహాన్ని అంతం చేయడానికి బదులు అవసరానికి మించి మంచి సంస్కారాలు సృష్టించబడుతూ ఉంటాయి. మిగిలిపోయిన మమకారాలు తొలగింపబడిన తరువాత కూడా, అహం ఈ క్రొత్త సంస్కారాలకు బదిలీ చేయబడుతుంది మరియు వాటి ద్వారా మనుగడ కొనసాగిస్తుంది.

Para_64.3

Need for adjustment of sanskaras

Emancipation is not a matter of mere accumulation of virtue; it requires intelligent adjustment of sanskaras. Each center of consciousness is unconsciously gravitating toward the final emancipation of Truth-realization, and there is a natural tendency of the mind to invite to itself just that opposite which would meet the spiritual requirements of the situation. But it is not a mechanical and automatic process that can be left to itself, independent of intelligent and right effort on the part of the aspirant. More often than not, the aspirant finds it impossible to strike upon the really needful unless he has the good fortune to have the unfailing help of a Perfect Master, who alone has a direct and unerring insight into exactly what is necessary in a specific case.

సంస్కారాలను సర్దుబాటు చేయవలసిన అవసరం

విముక్తి అనేది కేవలం మంచిని ప్రోగుచేసుకొనే ప్రక్రియ కాదు. విముక్తిని సాధించడానికి సంస్కారాలను తెలివిగా సర్దుబాటు చేసుకోవడం అవసరం. ప్రతి చైతన్య కేంద్రమూ సత్యానుభవం అనే అంతిమ విమోచనం వైపు ఎరుకలేకుండానే ఆకర్షింపబడుతూ

ఉంటుంది. అలాగే, పరిస్థితి యొక్క ఆధ్యాత్మిక అవసరాలను తీర్చే 'కచ్చితంగా వ్యతిరేకమైనదానిని' తనవైపుకు ఆకర్షించుకొనే ఒక సహజమైన వైఖరి మనస్సుకు ఉంటుంది. కాని, ఈ ప్రక్రియ 'దానంతట అదే సమస్యను పరిష్కరించుకోగలదు అని విడిచిపెట్టేయవలసినది' కాదు. అలాగే, సాధకుని తెలివైన, సరియైన ప్రయత్నంతో సంబంధం లేని ఒక యాంత్రికమైన, స్వయం చాలకమైన ప్రక్రియ కూడా కాదు. తరచూ, వాస్తవంగా అవసరమైన విషయం మనస్సులో తట్టడం అసాధ్యమే. అయితే ఒక సద్గురువు యొక్క తిరుగులేని సహాయాన్ని అందుకొనే అదృష్టం అతనికున్నట్లయితే అది సుసాధ్యం అవుతుంది. ఒక ప్రత్యేక సందర్భంలో కచ్చితంగా ఏది అవసరమైనదో తెలుసుకోగల ప్రత్యక్షమైన మరియు గురితప్పని అంతఃదృష్టి ఒక సద్గురువుకు మాత్రమే ఉంటుంది.

Page_65

Para_65.1

Prison of the good

It has been seen that good sanskaras can be the medium for the lingering life of the limited self. When a person looks upon himself as being good and not bad, he is engaged in self-affirmation through identification with this conviction, which is a continuation of separative existence in a new form. In some cases this new house the ego constructs for itself is more difficult to dismantle, because self-identification with the good is often more complete than self-identification with the bad. Identification with the bad is easier to deal with because, as soon as the bad is perceived as being bad, its grip on consciousness becomes less firm. The loosening of the grip of the good presents a more difficult problem, since the good carries a semblance of self-justification through favorable contrast with the bad. However, in the course of time the aspirant gets tired of his new prison-house, and after this perception he surrenders his separative existence by transcending the duality of good and bad.

మంచి అనే ఖైదు

'పరిమిత నేను' రాలిపోకుండా వేళ్లాడడానికి మంచి సంస్కారాలు కూడా ఒక కారణమౌతాయని మనం చూశాం. ఒక వ్యక్తి తనను తాను ఒక చెడ్డవానిగా కాకుండా, ఒక మంచి వానిగా పరిగణించుకున్నప్పుడు, అతడు ఈ దృఢ విశ్వాసం ద్వారా తాదాత్మ్యం చెందుతూ స్వీయ-ధృవీకరణనే చేసుకుంటాడు. ఇది వేర్పాటు అస్తిత్వాన్ని మరొక క్రొత్త రూపంలో కొనసాగించడమే అవుతుంది కదా! కొన్ని సందర్భాలలో తన కోసం ఆహం నిర్మించుకొన్న ఈ క్రొత్త గృహం కూలగొట్టడం కష్ట సాధ్యమయ్యేంత దృఢంగా ఉంటుంది. ఎందుకంటే, 'మంచితో స్వీయ-తాదాత్మ్యత', 'చెడుతో స్వీయ-తాదాత్మ్యత' కంటే తరచూ సంపూర్ణంగా ఉంటుంది. 'చెడు' చెడుగా గ్రహింపబడినప్పుడు చైతన్యం మీద దాని పట్టు బలహీనమౌతుంది కాబట్టి, 'చెడుతో తాదాత్మత'ను సులభం గానే పరిష్కరించవచ్చును. 'తన పట్టును సడలించడం' అనేది మంచికి ఒక కష్టమైన సమస్యే అవుతుంది. ఎందుకంటే, పోల్చి చూసినప్పుడు చెడుకంటే మంచి అనుకూలమైన వ్యతిరేకం కాబట్టి మరియు అది ఎంతో కొంత స్వీయ-సమర్థనీయమైనది కాబట్టి. అయితే, కాల క్రమంలో సాధకుడు ఈ క్రొత్త ఖైదు గృహంతో విసిగిపోతాడు. ఈ అవగాహన రాగానే, అతడు మంచి, చెడు అనే ద్వంద్వాన్ని అధిగమించడం ద్వారా తన వేర్పాటు అస్తిత్వాన్ని వదిలివేస్తాడు.

Para_65.2

Good compared with evil

The ego exchanges the abode of identification with evil for the abode of identification with good

because the latter gives it a greater sense of expansion. Sooner or later the aspirant perceives the new house to be no less of a limitation. Then he finds that the process of breaking through it is less difficult than the process of breaking through the former abode of identification with evil. The difficulty concerning the abode of evil is not so much in perceiving that it is a limitation but in actually dismantling it after arriving at such a perception. The difficulty concerning the abode of good is not so much in dismantling it as in perceiving that it is, in fact, a limitation. This difference arises because the animal sanskaras are more firmly rooted owing to their ancient origin and long-term accumulation. It is important to note that the good binds as much as the evil, though the binding of the good can be more easily undone after it is perceived as being a limitation.

మంచిని చెడుతో పోల్చి చూడడం

అహం, 'చెడుతో తాదాత్మ్యం' అనే ఆవాసాన్ని వదిలించుకొని, 'మంచితో తాదాత్మ్యం' అనే ఆవాసాన్ని ఎంచుకొంటుంది. ఎందుకంటే, 'మంచితో తాదాత్మ్యత అనే ఆవాసం' అహం మరింత విస్తరించడానికి అవకాశాన్ని ఇస్తుంది. ఈ క్రొత్త గృహం కూడా ఒక పరిమితియే అని సాధకుడు తొందరలోనే తెలుసుకొంటాడు. 'చెడుతో తాదాత్మ్యం' అనే గృహాన్ని కూలగొట్టడం కంటే మంచితో తాదాత్మ్యం అనే క్రొత్త గృహాన్ని కూలగొట్టడమే సులువైన ప్రక్రియ అని అప్పుడు అతడు తెలుసుకొంటాడు. చెడు యొక్క గృహానికి సంబంధించిన కష్టం ఎందులో ఉందంటే, 'అది పరిమితమైనది అని తెలుసుకోవడం'లో లేదు, అలా అవగాహన చేసుకొన్న తరువాత వాస్తవంగా దానిని కూలగొట్టడం లోనే ఉంది. అదే, మంచి యొక్క గృహానికి సంబంధించిన కష్టం ఎందులో ఉందంటే, 'అది పరిమితమైనదని అవగాహన చేసుకోవడంలో' ఉంటుంది గాని, దానిని కూలగొట్టంలో ఉండదు. జంతు సంస్కారాలు చాలా సనాతన మూలానికి చెందినవి మరియు చాలా కాలంగా పేరుకుపోయి ఉన్నవి కాబట్టి అవి ఎక్కువ దృఢంగా పాతుకుపోయి ఉంటాయి. ఇవే ఈ వ్యత్యాసానికి కారణం. చెడు ఎంతగా బంధిస్తుందో, మంచి కూడా అంతగానే బంధిస్తుందని తెలుసుకోవాలి. అయితే, మంచి వలన ఏర్పడిన బంధనాలను -అవి ఒక పరిమితి (ప్రతిబంధకం) అని తెలుసుకొన్న తరువాత- చాలా సులభంగా తొలగించవచ్చును.

Para_65.3

Analogies for overlapping sanskaras

The ego lives either through bad sanskaras or through good sanskaras, or through a mixture of good and bad sanskaras. Therefore the emancipation of consciousness from all sanskaras can come either through the good sanskaras balancing and overlapping the bad; or through some good sanskaras balancing and overlapping the bad, and some bad sanskaras balancing and overlapping the good. If a dish is dirty you may cleanse it by covering it with soap and washing it with water. This is like good sanskaras overlapping the bad. Now if the dish is full of grease, one way of getting rid of the grease is to cover it with ashes and then wash it with water. Ashes are one of the most greaseless things in the world and, in a sense, the opposite of grease; so that when ashes are applied to the dish soiled with grease, it is easy to cleanse it. This is like bad sanskaras overlapping good sanskaras.

ఆవరించే సంస్కారాలకు ఉపమానాలు

మంచి సంస్కారాల ద్వారా గాని లేదా చెడు సంస్కారాల ద్వారా గాని లేదా మంచి మరియు చెడు సంస్కారాల మిశ్రమం ద్వారా గాని అహం కొనసాగుతూనే ఉంటుంది. కనుక, సంస్కారాలన్నింటి నుండి చైతన్యం ఈ క్రింది పద్ధతులలో ఏదో ఒకదాని ద్వారా విముక్తి పొందగలదు: మంచి సంస్కారాలు చెడు సంస్కారాలతో సమతూకం సాధించి, వాటిని (చెడు సంస్కారాలను)

ఆవరించడం ద్వారా గాని; లేదా కొన్ని మంచి సంస్కారాలు చెడు సంస్కారాలతో సమతూకం సాధించి వాటిని ఆవరించడం ద్వారా గాని మరియు కొన్ని చెడు సంస్కారాలు మంచి సంస్కారాలతో సమతూకం సాధించి వాటిని ఆవరించడం ద్వారా గాని. ఒక పాత్ర మురికిగా ఉన్నట్లయితే, దానిని సబ్బుతో పూర్తిగా రుద్ది తరువాత నీటితో కడుగుతావు. ఇది మంచి సంస్కారాలు చెడు సంస్కారాలను ఆవరించడం వంటిది. పాత్ర గనుక పూర్తిగా నూనెజిడ్డు పట్టి ఉన్నట్లయితే, ఆ నూనె జిడ్డును వదిలించడానికి ఒక మార్గం ఏమిటంటే, మొదట బూడితతో పాత్రను రుద్ది, తరువాత దానిని నీటితో కడగాలి. ప్రపంచంలో నూనె జిడ్డు ఏ మాత్రం లేని పదార్థాలలో బూడిద ఒకటి. ఒక విధంగా, అది నూనె జిడ్డుకు విరుగుడు. కనుక, నూనె జిడ్డు పట్టిన పాత్రకు బూడిదను రుద్దినట్లయితే పాత్రను శుభ్రం చేయడం చాలా సులభం అవుతుంది. ఇది చెడు సంస్కారాలు మంచి సంస్కారాలను ఆవరించడం వంటిది.

Page_66

Para_66.1

Realization free from sanskaras and beyond good and bad

When there is exact balancing and overlapping of good and bad sanskaras, they both disappear; with the result that what remains is a clean slate of mind on which nothing is written and which therefore reflects the Truth as it is without perversion. Nothing is ever written on the soul. The sanskaras are deposited on the mind and not on the soul. The soul always remains untarnished, but it is only when the mind is a clean mirror that it can reflect the Truth. When the impressions of good and bad both disappear, the mind sees the Soul. This is Illumination.

భగవదనుభవం అనేది ఎట్టి సంస్కారాలు లేనిది మరియు మంచికి, చెడుకు అతీతమైనది

మంచి సంస్కారాలు, చెడు సంస్కారాల మధ్య కచ్చితమైన సమతూకం ఉన్నప్పుడు మరియు ఒకదానిని ఒకటి ఆవరించినప్పుడు, ఆ రెండూ (మంచి, చెడు) కూడా అదృశ్యమౌతాయి. పర్యవసానంగా, ఏవిధమైన ముద్రలు లేనట్టి పరిశుద్ధమైన మనస్సు మిగులుతుంది. కనుక, అప్పుడు మనస్సు సత్యాన్ని ఉన్నదున్నట్టుగా, ఎలాంటి వక్రీకరణలు లేకుండా ప్రతిబింబిస్తుంది. ఆత్మ మీద ఎప్పుడూ, ఎలాంటి ముద్రలూ ఉండవు. సంస్కారాలు మనస్సు మీద మాత్రమే ముద్రింపబడతాయి, ఆత్మ మీద కాదు. ఆత్మ ఎప్పుడూ నిర్మలంగానే ఉంటుంది. అయితే, మనస్సు శుభ్రమైన అద్దంగా ఉన్నప్పుడు మాత్రమే, సత్యాన్ని ప్రతిబింబించగలుగుతుంది. మంచి, చెడు – ఈ రెండు రకాలైన సంస్కారాలు అదృశ్యమైనప్పుడే మనస్సు ఆత్మను చూడగలదు. దైవీ ప్రకాశమంటే ఇదే.

Para_66.2

The mind seeing the Soul, however, is not the same as the Soul knowing itself, for the Soul is not the mind but God, who is beyond the mind. Therefore, even after the mind has seen the Soul, it has to be merged in the Soul if the Soul is to know itself as Truth. This is Realization. In this state the mind itself with all its good and bad sanskaras has disappeared. It is a state beyond mind, and therefore it is also beyond the distinction of good and bad. From the point of view of this state there is only one indivisible existence-characterized by infinite love, peace, bliss, and knowledge. The perpetual strife between good and evil has disappeared because there is neither good nor evil, only the one inclusive and undivided life of God.

'మనస్సు ఆత్మను చూడడం' అనేది ఆత్మ తనను తాను తెలుసుకోవడం కాదు. ఎందుకంటే, ఆత్మ, మనస్సు రెండూ ఒకటి కాదు.

‘మనస్సుకు అతీతమైన భగవంతుడే’ ఆత్మ. కనుక, మనస్సు ఆత్మను చూసిన తరువాత కూడా ఆత్మ ‘తానే సత్యాన్ని’ అని తెలుసుకోవాలంటే, అది ఆత్మలో విలీనం కావలసిందే. భగవదనుభవం అంటే ఇదే. ఈ స్థితిలో సాక్షాత్తు మనస్సు - దాని మంచి సంస్కారాలు మరియు చెడు సంస్కారాలన్నింటితో సహా - అదృశ్యమైపోతుంది. ఈ స్థితి మనస్సుకు అతీతమైనది. కనుక అది మంచి-చెడు అనే విచక్షణకు కూడా అతీతమైనది. ఈ స్థితి యొక్క దృష్టి కోణంలో (ఏడవ భూమిక యొక్క అనుభవంలో) చూసినప్పుడు, అనంతమైన ‘ప్రేమ, శాంతి, ఆనందం మరియు జ్ఞానం అనే లక్షణాలు గల ఒకే ఒక్క అవిభాజ్యమైన అస్తిత్వం’ ఉంటుంది. అక్కడ మంచీ ఉండదు, చెడూ ఉండదు. అక్కడ ఉండేది కేవలం ‘సర్వాన్నీ తనలో ఇముడ్చుకోగలిగినది మరియు అవిభాజ్యమైనది అయిన ‘భగవంతుని జీవితమే’. కనుక, అక్కడ మంచికి, చెడుకు ఉండే శాశ్వతమైన సంఘర్షణ అదృశ్యమైపోతుంది.

Violence and Nonviolence

హింస-అహింస

Page_67

Para_67.1

Going beyond words

Man has a tendency to cling to catchwords and to allow his actions to be determined by them almost mechanically without bringing his actions into direct relation with the living perception that these words embody. Words have their own place and use in life; but if action is to be intelligent, it is imperative that the meaning these words are intended to convey should be carefully analyzed and fixed. Among the words that need such exploration, few are as important as “violence” and “nonviolence.” They have a direct bearing upon the ideologies that shape not only particular actions but also the entire tenor of life.

పదాలకు అతీతంగా వెళ్ళాలి

మానవునికి ఈ క్రింది వైఖరి ఉంటుంది: ఊతపదాలను పట్టుకొని వ్రేళ్ళాడుతూ ఉండడం, తన చేతలను ఆ ఊత పదాలే నిర్ణయించడానికి యాంత్రికంగా అనుమతించడం, ఆ ఊత పదాలలో ఇమిడిఉన్న సజీవ అవగాహనకు తన చేతలు నేరుగా అనుగుణంగా ఉండేలా’ చేయలేకపోవడం. పదాలకు జీవితంలో ఒక ప్రత్యేక స్థానం మరియు వినియోగం ఉంటుంది. కాని చేతలు వివేకవంతంగా ఉండాలంటే, ఆ పదాలు తెలియజేసే అర్థాన్ని జాగ్రత్తగా విశ్లేషించిన తరువాతే నిర్ణయించాలి. అలా, ‘లోతుగా విశ్లేషణ అవసరమైన’ పదాలలో “హింస” మరియు “అహింస” అనే పదాలకున్న ప్రాధాన్యత మరి దేనికీ ఉండదు. ఆ పదాలు ‘నిర్దిష్టమైన చేతలను ప్రభావితం చేయడం మాత్రమే కాకుండా’, యావత్ జీవిత రంగం యొక్క ఆదర్శాల మీద ప్రభావం చూపుతాయి.

Para_67.2

Spiritual understanding goes beyond formulations

Spiritual life is a matter of perception and not of mechanical conformity to rules, even when these rules are meant to stand for the highest values. It implies an understanding that goes beyond all words or formulations. All words and formulations have a tendency to limit the Truth. Therefore, those who seek to bring out the spirit underlying these formulations often have to launch upon a

searching analysis of the formulated principles and to supplement this analysis by constantly retaining touch with concrete examples taken from life. This is particularly true of those guiding principles formulated through the opposite concepts of violence and nonviolence.

ఆధ్యాత్మిక అవగాహన సూత్రీకరణలకు అతీతమైనది

'ఆధ్యాత్మిక జీవితం' అనేది అవగాహనకు సంబంధించిన విషయమేగాని, నియమావళిని–అవి ఎంత అత్యున్నత విలువలకు సంబంధించినవి అయినా సరే- యాంత్రికంగా అమలుపరిచేది కాదు. అనగా, 'ఆధ్యాత్మిక జీవితం' అన్ని పదాలకు మరియు సూత్రాలకు అతీతమైనది అని అర్థం. పదాలన్నీ మరియు సూత్రాలన్నీ సత్యాన్ని పరిమితం చేసే వైఖరినే కలిగి ఉంటాయి. కనుక, ఈ సూత్రాలలో దాగి ఉన్న స్ఫూర్తిని వెలికి తీయాలని కోరుకొనే వారందరూ, ఆ సూత్ర సిద్ధాంతాలను శోధించి, విశ్లేషణ చేయాలి మరియు జీవితంలోని పటిష్ఠమైన ఉదాహరణలను జోడించడం ద్వారా ఈ విశ్లేషణను పూర్తి చేయాలి (సమర్థించాలి). హింస-అహింస అనే సిద్ధాంతాల ద్వారా సూత్రీకరింపబడిన నియమాల విషయంలో ఇది మరింత నిజం.

Para_67.3

Representative situations

The words "violence" and "nonviolence" are, in ordinary references, applicable to such diverse situations in practical life that no exposition of the issues involved can be complete unless it takes note of these diverse situations and uses them as a starting point. However, for the purpose of exposition, it is not necessary to exhaust numerically all the possible diversities that would be covered by these words. It is enough to consider some of the most representative situations. The representative situations mentioned below have been selected because of their capacity to shed abundant light on the fundamental values that center around the concepts of violence and nonviolence.

ప్రాతినిధ్యం వహించదగిన పరిస్థితులు

ఆచరణాత్మక జీవితంలో కొన్ని రకాల పరిస్థితులు ప్రత్యేకమైనవి. ఆ విభిన్న పరిస్థితుల (అటువంటి విభిన్న పరిస్థితులకు ప్రాతినిధ్యం వహించగల 5 రకాల పరిస్థితులు క్రింద చర్చించబడ్డాయి) ప్రత్యేకత ఏమిటంటే, వాటిని (ఈ 5 విభిన్న పరిస్థితులను) పూర్తిగా విశ్లేషణ చేసి, ఆ విశ్లేషణనే ప్రారంభ విషయంగా వాడనిదే 'అంతర్లీనమైన సమస్యల వివరణ' పూర్తికాదు. "హింస", "అహింస" అనే పదాలు, ఇటువంటి విభిన్న పరిస్థితులకు ప్రత్యేకంగా వర్తిస్తాయి. అయితే, వీటిని వివరించడం కోసం, ఈ పదాలు వర్తించే విభిన్న పరిస్థితులన్నింటినీ ప్రస్తావించవలసిన అవసరం లేదు. అన్ని పరిస్థితులకు అత్యుత్తమంగా ప్రాతినిధ్యం వహించే కొన్ని పరిస్థితులను పరిశీలిస్తే సరిపోతుంది. ఈ క్రింద ప్రస్తావింపబడిన 'ప్రాతినిధ్యం వహించే పరిస్థితులకు, 'హింస-అహింస' అనే సిద్ధాంతాల చుట్టూ కేంద్రీకృతమయ్యే ప్రాథమిక విలువల మీద విస్తారంగా వెలుగును ప్రసరించగల సామర్థ్యం ఉంది కాబట్టి, అవి ఎంచుకోబడ్డాయి.

Page_68

Para_68.1

Case of drowning man

*Situation No. 1***.** Suppose a man who does not know how to swim has fallen into a lake and is drowning, and that there is another person nearby who is good at swimming and wants to save him. The drowning man has a tendency to grasp desperately at the person who comes to his aid; and the hold is often so restricting that it may not only make it impossible to save the drowning man but may even

cause the drowning of the one who came to help. The one who wishes to save the drowning man may therefore have to strike him unconscious before he can help him. Striking the drowning man under such circumstances cannot be looked upon either as violence or nonviolence.

మునిగిపోతున్న మానవుని సంఘటన

1వ పరిస్థితి. ఈత రానటువంటి ఒక వ్యక్తి ఒక సరస్సులో పడిపోయి, మునిగిపోతున్నాడు అనుకుందాం. ఈదడం బాగా తెలిసిన మరొక వ్యక్తి దగ్గరలోనే ఉన్నాడని మరియు అతడు మునిగిపోతున్న వ్యక్తికి సహాయం చేయడానికి సిద్ధంగా ఉన్నాడని అనుకుందాం. మునిగిపోతున్న వ్యక్తికి సహజంగానే తనకు సహాయపడుతున్న వ్యక్తిని హాని కలిగించే విధంగా, చాలా గట్టిగా పట్టుకొనే వైఖరి ఉంటుంది. తరచు అతని పట్టు 'సహాయపడే ప్రక్రియకు' ఎంత ఆటంకంగా పరిణమిస్తుందంటే, మునిగిపోతున్న వ్యక్తిని రక్షించే ప్రయత్నం అసాధ్యమైపోతుంది. అంతేకాదు, సహాయపడుతున్న వ్యక్తి మునిగిపోడానికి సైతం అది దారితీయవచ్చును. ఆ పరిస్థితులలో రక్షించాలని కోరే వ్యక్తి, సహాయం చేయడానికి పూనుకునే ముందు 'మునిగిపోతున్న వ్యక్తిని' స్పృహ తప్పిపోయేలా కొట్టాలి. అటువంటి పరిస్థితులలో మునిగిపోతున్న వ్యక్తిని అలా కొట్టడం హింసగా గాని లేదా అహింసగా గాని పరిగణింపబడకూడదు.

Para_68.2

Case of surgery

Situation No. 2. Suppose a person is suffering from some disease that can only be cured through an operation. Thus in order to cure this suffering patient as well as to protect others from catching this infection, a surgeon may have toremove the infected part. This cutting of the body with a knife also cannot be looked upon either as violence or nonviolence.

శస్త్ర చికిత్స సంఘటన

2వ పరిస్థితి. శస్త్రచికిత్స చేస్తేనే కాని నయంకాని ఒక అంటురోగంతో ఒక వ్యక్తి బాధపడుతున్నాడు అనుకుందాం. రోగి యొక్క బాధను ఉపశమింపజేయడానికి, మరియు ఆ అంటురోగం బారినపడకుండా ఇతరులను కాపాడడానికి, రోగగ్రస్తమైన శరీర భాగాన్ని వైద్యుడు తొలగించవలసి రావచ్చును. అలా కత్తితో శరీరాన్ని కోయడాన్ని హింసగా గాని లేదా అహింసగా గాని పరిగణింపబడకూడదు.

Para_68.3

Case of aggressive nation

Situation No. 3. Suppose an aggressive nation invades a weaker nation for selfish purposes; and another nation, inspired solely by the noble desire of saving the weak nation, resists this aggressive invasion by armed force. Fighting in defense of the weak nation cannot be looked upon as either violence or nonviolence, but can be called nonviolent violence.

దౌర్జన్యకర ప్రవృత్తి గల దేశం యొక్క సంఘటన

3వ పరిస్థితి, దౌర్జన్యకర ప్రవృత్తి గల ఒక దేశం స్వార్థ ప్రయోజనాల కోసం బలహీనమైన మరొక దేశం మీద దండెత్తింది అనుకుందాం. కేవలం బలహీనమైన దేశాన్ని కాపాడాలనే ఉదాత్తమైన ఉద్దేశంతో మరొక దేశం తన సైనిక శక్తితో ఆ దాడిని అడ్డుకుంది అనుకుందాం. అలా, ఒక బలహీన దేశాన్ని కాపాడడం కోసం పోరాడడాన్ని హింస లేదా అహింసగా

పరిగణింపబడకూడదు. దానిని అహింసాయుతమైన హింస అనవచ్చును.

Para_68.4

Case of mad dog

Situation No. 4. Suppose a mad dog has run amuck and is likely to bite some schoolchildren, and the teachers in the school destroy the mad dog in order to protect the children. This destruction of the mad dog does imply violence, but there is no hatred in it.

పిచ్చి కుక్క సంఘటన

4వ పరిస్థితి. ఒక పిచ్చి కుక్క కొంతమంది స్కూలు పిల్లలను కరవడానికి ఉన్మాదంతో తరుముతోంది అనుకుందాం. స్కూలులోని ఉపాధ్యాయులు పిల్లలను రక్షించే ఉద్దేశంతో ఆ పిచ్చి కుక్కను చంపేశారు అనుకుందాం. అలా పిచ్చి కుక్కను చంపడం హింసే. కాని ఆ హింసలో ద్వేషం లేదు.

Page_69

Para_69.1

Case of nonviolence of the strong

Situation No. 5. Suppose a physically strong man is insulted and spat upon by an arrogant man who is nevertheless weak. And suppose that the strong man who has the power to crush the arrogant man not only desists from hurting him, but calmly explains to him the gospel of love. This action implies nonviolence, but it is the nonviolence of the strong.

బలవంతుడి అహింస

5వ పరిస్థితి. ఒక బలవంతుడు, 'బలహీనుడే అయినప్పటికీ పొగరుబోతు అయిన మరొక వ్యక్తి చేత' ఉమ్మివేయబడి, అవమానింపబడ్డాడు అనుకుందాం. దానికి ఆ బలవంతుడు బలహీనుణ్ణి ఒక్క దెబ్బతో మట్టి కరిపించగలిగినప్పటికీ, అలా హాని కలిగించడం నుండి తనను తాను నిగ్రహించుకుని, అతనికి ప్రేమ యొక్క విశేషం గురించి వివరించాడనుకొందాం. అహింస అంటే ఇదే. అయితే ఇది బలవంతుని అహింస.

Para_69.2

Need for delicate considerations

The first three situations mentioned above clearly bring out that the question whether a situation implies violence or nonviolence cannot be decided except by entering into many subtle and delicate considerations regarding the diverse details of the situation and the motive that prompts action. The last two situations show that even where violence or nonviolence is implied, certain other factors give meaning beyond the ordinary sense attached to these words "violence" and "nonviolence."

నైపుణ్యంతో కూడిన పరిశీలనలు అవసరం

'ఒక సంఘటన హింసా? లేదా అహింసా? అనేది నిర్ణయించడం, ఆ సంఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు మరియు ఆ కార్యాచరణను ప్రేరేపించే ఉద్దేశ్యం గురించి సూక్ష్మమైన, నైపుణ్యంతో కూడిన పరిశీలన చేసిన తరువాత గాని సాధ్యం కాదు' అని పైన పేర్కొన్న మొదటి మూడు సంఘటనలు తేటతెల్లం చేస్తాయి. కొన్ని ప్రత్యేకమైన కారకాలు "హింస", "అహింస" అనే పదాలకు సాధారణ అర్థానికి అతీతమైన ప్రత్యేక అర్థాన్ని ఇస్తాయని, చివరి రెండు సంఘటనలు స్పష్టం చేస్తాయి.

Para_69.3

Comments on case of drowning man

A detailed analysis of situation no. 1 shows that though it involves the use of force without prior consent of the victim, the motive was to save the drowning man. The application of force without the consent of the man on whom it is used may be termed a case of violence. But force is used for the good of the drowning man and not with any desire to inflict injury or harm on him; and in that sense it may be said that it is not a case of violence. In these special senses the situation can be said to involve violence and nonviolence respectively; but in the ordinary sense of the words, it cannot be looked upon as a case of either violence or nonviolence.

మునిగిపోతున్న వ్యక్తి సంఘటనపై విమర్శ

1వ పరిస్థితిని వివరణాత్మకంగా విశ్లేషిస్తే, మునిగిపోతున్న వ్యక్తి యొక్క ముందస్తు అనుమతి తీసుకోకుండానే బలప్రయోగం జరిగినప్పటికీ, అతణ్ణి కాపాడడానికే అది ఉద్దేశింపబడింది అని ఆ సంఘటన స్పష్టం చేస్తుంది. అలా ఒక వ్యక్తి అనుమతి లేనిదే, అతనిపై బలప్రయోగం చేయబడడం హింసగానే పరిగణింపబడ వచ్చును. కాని, ఇక్కడ ఆ బల ప్రయోగం మునిగిపోతున్న వ్యక్తి శ్రేయస్సు కోసమే చేయబడింది. అంతేకాని, అతణ్ణి గాయపరచాలని లేదా అతనికి హాని చేయాలని కాదు. ఆ భావంలో దానిని హింసగా పరిగణించలేము. పదాలకు సంబంధించిన ఇటువంటి ప్రత్యేక అర్థాలలో, ఆ సంఘటనలో హింస మరియు అహింస రెండూ ఉంటాయని చెప్పవచ్చు. అయితే, ఆ పదాల సాధారణ అర్థంలో, ఆ సంఘటనలను హింస గాను చూడలేము లేదా అహింస గాను చూడలేము.

Para_69.4

Comments on case of surgery

Situation no. 2 is slightly different. Here also there is application of force (even to cutting the body), which is for the good of the patient. But in most cases the patient gives his prior consent to the operation. Further, the operation is intended not only to protect the patient himself from the further ravages of the disease but is also intended to protect others from the spread of infection. The application of force here springs out of the motive of doing unmixed good, both to the patient as well as many others who might come into contact with him. Since no harm is intended, the application of force does not amount to violence in the ordinary sense. Nor can it be adequately looked upon as nonviolence, since it is a clear case of cutting a part of a living body.

శస్త్ర చికిత్స సంఘటనపై విమర్శ

2వ పరిస్థితి కొంచెం భిన్నమైనది. ఇక్కడ కూడా, బలప్రయోగం (శరీరాన్ని కోయడం) ఉంది. అయితే అది రోగి శ్రేయస్సు కోసం చేసినదే. కాని, చాలా సందర్భాలలో శస్త్ర చికిత్స కోసం సంబంధిత రోగి ముందస్తు అనుమతిని ఇస్తాడు. అంతేకాదు, రోగిని మరింత రోగగ్రస్తం కానీయకుండా కాపాడం మాత్రమే ఆ చికిత్స యొక్క ఉద్దేశం కాదు, ఆ అంటురోగం ఇతరులకు సోకాకుండా చేసే ఉద్దేశ్యం కూడా దానిలో ఉంటుంది. రోగికి మరియు అంటువ్యాధి ప్రబలే అవకాశం ఉన్న అనేకమంది ఇతరులకు మేలు చేయాలనే నిష్కళంకమైన ఉద్దేశ్యం నుండే ఈ బలప్రయోగం పుట్టింది. కనుక, సాధారణ భావంలో, ఈ బల ప్రయోగం హింసగా పరిగణింపబడదు. అయితే, దీనిలో 'శరీర భాగాన్ని కోయడం' అనే అంశం ఉంది కాబట్టి, దానిని అహింసగా కూడా పరిగణించడానికి వీలు లేదు.

Para_70.1

Comments on case of aggressor nation

Situation no. 3 is also very interesting and instructive. Here the fighting involves offering resistance to aggression, with no selfish motive or personal interest but solely with a purpose of defending the weaker nation. This may inflict much injury and even destruction upon the aggressor nation, and the use of force is not only without its prior consent but against its deliberate and conscious will. Even in this situation we do not have a clear case of violence. In spite of the injury and harm involved, the application of force is not only for the good of the weaker nation, which is the victim, but in a very important sense it is also for the good of the aggressor nation itself. Because through the resistance encountered to its aggression, it is gradually cured of its spiritual weakness or disease of having a tendency to invade and exploit weaker nations. This violence is really not violent, and so it is called nonviolent violence.

దౌర్జన్యకర ప్రవృత్తి ఉన్న దేశానికి సంబంధించిన సంఘటనపై విమర్శ

3వ పరిస్థితి కూడా చాలా ఆసక్తిని కలిగించేది మరియు ప్రబోధాత్మకమైనది. ఇక్కడ, జోక్యం చేసుకొనే దేశం యొక్క పోరాటం, దౌర్జన్యకర దేశం యొక్క దాడిని ఎదుర్కోడానికి మాత్రమే ఉద్దేశింపబడినది. దీనిలో ఇసుమంత స్వార్థం గాని లేదా స్వప్రయోజనం గాని లేదు. పోరాటం యొక్క ఏకైక ధ్యేయం బలహీన దేశాన్ని కాపాడడమే. ఈ యుద్ధం దౌర్జన్యకర దేశానికి హానిని, నష్టాన్ని కలిగించవచ్చును కూడా. అలాగే ఆ దేశం యొక్క ముందస్తు అనుమతి లేకుండానే మరియు దాని ఇష్టానికి వ్యతిరేకంగానే జోక్యం చేసుకొనే దేశం బలప్రయోగం చేసి ఉండవచ్చును. ఈ సంఘటనను సైతం స్పష్టమైన హింస అనలేము. దౌర్జన్యకర దేశానికి హాని, నష్టం జరిగినా సరే, బలహీన దేశాన్ని కాపాడడానికి మాత్రమే ఇక్కడ బలప్రయోగం జరిగింది. అయితే ఒక ముఖ్యమైన భావంలో, ఆ పోరాటం దౌర్జన్యకర ప్రవృత్తితో యుద్ధానికి తలపడిన దేశం యొక్క శ్రేయస్సు కోసం కూడా జరిగింది. అది ఎలా అంటే, దౌర్జన్యకర ప్రవృత్తితో యుద్ధానికి తలపడిన దేశాన్ని ప్రతిఘటించడం ద్వారా, దుందుడుకు స్వభావం గల ఆ దేశం క్రమంగా 'బలహీన దేశాల మీద దాడి చేసి, దోచుకోవడం' అనే ఆధ్యాత్మిక బలహీనత లేదా రోగం నుండి స్వస్థత పొందుతుంది. ఈ రకమైన హింస నిజానికి హింస కాదు. కనుక, దానిని అహింసాయుతమైన హింస అంటారు.

Para_70.2

Comparison between aggressor nation and surgery

The case of fighting with an aggressor nation is very similar to the case of surgery on an infected part of the body. In the case of fighting with the aggressor nation, the good of the weaker nation appears to be the primary result and the good of the aggressor nation (against which force is exercised) appears to be a secondary result. In the case of the operation, the good of the patient (on whom force is exerted) appears to be the primary result and the good of others appears to be a secondary result. But this is only a minor difference in benefit; and when the two situations are carefully analyzed and compared, it is found that both promote equally the good of the target of force as well as many others involved in the situation.

దౌర్జన్యకర ప్రవృత్తి గల దేశం, శస్త్ర చికిత్సల మధ్య పోలిక

దౌర్జన్యకర ప్రవృత్తి గల దేశంతో చేసే పోరాడడానికీ, రోగగ్రస్తమైన శరీర భాగానికి శస్త్ర చికిత్స చేయడానికీ మధ్య చాలా పోలిక ఉంది. దౌర్జన్యకర ప్రవృత్తి గల దేశంతో చేసే పోరాటం విషయంలో, 'బలహీన దేశానికి కలిగే ప్రయోజనం' ప్రాథమికమైన

ఫలితంగాను, 'దౌర్జన్యంగా దాడి చేసిన దేశానికి' కలిగే ప్రయోజనం (ఆధ్యాత్మిక రోగం నయం కావడం) రెండవ శ్రేణి (పరోక్షమైన)కి చెందిన ఫలితంగాను కనిపిస్తుంది. శస్త్ర చికిత్స సంఘటన విషయంలో, రోగి (ఎవరి మీదైతే శస్త్ర చికిత్స అనే బలప్రయోగం జరిగిందో ఆ వ్యక్తి) యొక్క ప్రయోజనం ప్రాథమికమైన ఫలితంగాను, ఇతరులకు కలిగే ప్రయోజనం (అంటురోగం సోకకుండా చేయడం వలన) రెండవ శ్రేణి (పరోక్షమైన)కి చెందిన ఫలితంగాను కనిపిస్తుంది. అయితే పై రెండు సంఘటనలు చేకూర్చే ప్రయోజనంలో ఉన్న వ్యత్యాసం స్వల్పమైనదే. ఈ రెండు సంఘటనలను జాగ్రత్తగా విశ్లేషించి, పోల్చి చూసినప్పుడు, ఈ రెండూ కూడా బలప్రయోగం ఎవరి కోసం ఉద్దేశింపబడిందో వారికి మంచి చేయడం మాత్రమే కాకుండా, సంఘటనకు సంబంధించిన అనేకమంది ఇతరులకు సైతం మంచి చేసింది.

Para_70.3

Defending weak a form of selfless service

Defending the weak is an important form of selfless service, and it is a part of *karma-yoga,* or the yoga of action. Use of force, when necessary for this purpose, is completely justified as an indispensable instrument for securing the desired objective. But any fighting undertaken to defend the weak must be without any selfish motives or hatred if it is to have unalloyed spiritual importance. It resembles, for example, a case of a man who defends a woman being attacked by another man for vile purposes thus saving the woman's honor and life, and punishing the attacker and making him repent.

బలహీనుణ్ణి రక్షించడం కూడా నిస్వార్థ సేవ యొక్క ఒక రూపమే

'బలహీనుణ్ణి రక్షించడం' నిస్వార్థ సేవ యొక్క ఒక ముఖ్యమైన రూపమే. అది *కర్మ యోగం*లోలేదా కర్మలను ఆచరించే యోగంలో ఒక భాగమే. ఈ ప్రయోజనం కోసం అవసరమైనప్పుడు బలప్రయోగం చేయడం అనేది 'అనుకున్న లక్ష్యాన్ని సాధించడం కోసం ఒక అనివార్యమైన సాధనంగా' పూర్తిగా సమర్థనీయమైనదే. కాని, బలహీనుణ్ణి రక్షించడానికి చేపట్టే ఏ పోరాటానికైనా సరే స్వచ్ఛమైన ఆధ్యాత్మిక ప్రాముఖ్యత ఉండాలంటే, దానిలో ఎలాంటి స్వార్థ ప్రయోజనం గాని లేదా ద్వేషం గాని ఉండకూడదు. ఉదాహరణకు, 'బలాత్కారానికి గురవుతున్న ఒక స్త్రీ యొక్క మాన ప్రాణాలను కాపాడడం కోసం నేరస్తుణ్ణి శిక్షించి, అతడు పశ్చాత్తాపపడేలా చేయడం కోసం ఒక వ్యక్తి చేసే పోరాటంతో దీనిని పోల్చవచ్చును.

Page_71

Para_71.1

Comments on cases of mad dog and non-violence of the strong

Situation no. 4 is definitely a case of violence. However, it is justified because there is no hatred in it and because it is intended to promote the greater good of the children who might be attacked by the mad dog. The case of the strong man who gives a sermon instead of seeking revenge (situation no. 5) implies nonviolence, but it is not a case of inaction. It implies neither passivity nor weakness but strength and true creative action of an impersonal nature. It is nonviolence of the strong.

పిచ్చి కుక్క సంఘటనపై మరియు బలవంతుని అహింసపై విమర్శ

4వ పరిస్థితి కచ్చితంగా హింసకు సంబంధించినదే. అయితే, ఆ హింసలో ద్వేషం లేదు మరియు 'పిచ్చి కుక్క దాడి నుండి స్కూలు పిల్లలను రక్షించడం' అనే మరింత శ్రేయస్సు కోసం అది ఉద్దేశింపబడింది కాబట్టి, అది సమర్థనీయమైనది. తనకు జరిగిన

అవమానానికి 'బదులు తీర్చుకోడానికి' మారుగా, తప్పు చేసిన వానికి ధర్మాన్ని బోధించిన బలవంతుని విషయం (పరిస్థితి నెం.5) కచ్చితంగా అహింసాపరమైనదే. అయితే అది చేతకానితనం కాదు, నిష్క్రియాపరత్వం కాదు, బలహీనత కాదు. అది అసలైన బలం మరియు వ్యక్తిసంబంధంలేని ఒక నిజమైన సృజనాత్మక చర్య. ఇది బలవంతుని అహింస.

Para_71.2

Spiritual understanding above rules and requires divine love

The detailed analysis and comparison of the above diverse situations bring out the fact that questions concerning violence and non-violence -their justification or otherwise, and the ascertainment of their true value or lack of value- cannot be decided by any formal enunciation of a universal rule. They involve many delicate spiritual issues and implications. A right understanding of the status of violence and nonviolence in the scheme of spiritual values requires a true perception of the meaning of the purpose of existence. Action, therefore, should not be governed by means of any slogans (however high-sounding) based upon incomplete and insufficient ideas of mere violence or mere nonviolence. It should be a spontaneous outcome of divine love, which is above duality, and of spiritual understanding, which is above rules.

'ఆధ్యాత్మిక అవగాహన', నియమాలకు అతీతమైనది మరియు దానిని పొందాలంటే దైవీ-ప్రేమ అవసరం

"ఏదేని ఒక విశ్వాత్మకమైన నియమాన్ని అధికారికంగా ప్రకటించడం ద్వారా, 'హింస-అహింసకు' సంబంధించి, వాటిని సమర్ధించడం లేదా వ్యతిరేకించడం, వాటి నిజ విలువను లేదా విలువ లేకపోవడాన్ని అంచనావేయడం' అనేది సాధ్యం కాదు" అని వైవిధ్య భరితమైన పై సంఘటనల వివరణాత్మకమైన విశ్లేషణ మరియు పోలిక స్పష్టం చేస్తున్నాయి. వాటిలో సున్నితమైన ఆధ్యాత్మిక సమస్యలు, చిక్కులు చాలా ఉన్నాయి. ఆధ్యాత్మిక విలువల క్రమంలో 'హింస-అహింసల హోదా' గురించిన సరియైన అవగాహనకు 'అస్తిత్వం యొక్క ప్రయోజనం గురించిన నిజ అవగాహన' అవసరం. అందుచేత, హింస-అహింస గురించిన అసంపూర్ణమైన మరియు చాలీచాలని అభిప్రాయాల మీద ఆధారపడిన నినాదాలు (అవి ఎంత గట్టిగా చేయబడినా సరే) చేతలను నియంత్రించకూడదు. ద్వంద్వానికి అతీతమైన దైవీప్రేమ నుండి మరియు నియమాలకు అతీతమైన ఆధ్యాత్మిక అవగాహననుండి చేతలు స్వతస్సిద్ధంగా పెల్లుబికి రావాలి.

Violence and Nonviolence Further Explained

హింస, అహింసల గురించి మరింత వివరణ

Page_72

Para_72.1

Nonviolence

I

Nonviolence Pure and Simple

(based on divine love)

Here one sees all as one's own Self and is beyond both friendship and enmity. Never under any circumstances does a single thought of violence enter one's mind.

అహింస

I

అసలు సిసలైన అహింస

(ఇది దైవీప్రేమ మీద ఆధారపడి ఉంటుంది)

ఇక్కడ వ్యక్తి అందరినీ తన స్వస్వరూపంగానే చూస్తాడు. అతడు స్నేహానికి మరియు శతృత్వానికీ అతీతంగా వ్యవహరిస్తాడు. ఎటువంటి పరిస్థితులలోనైనా సరే, వ్యక్తి మనస్సులో హింస గురించిన ఒక్క ఆలోచన సైతం రాదు.

Para_72.2

II

Nonviolence of the Brave

(based on unlimited pure love)

This applies to those who, although not one with all through actual Realization, consider no one as their enemy. They try to win over even the aggressor through love and give up their lives if attacked, not through fear but through love.

II

ధైర్యవంతుని అహింస

(ఇది అపరిమితమైన, స్వచ్ఛమైన ప్రేమ మీద ఆధారపడి ఉంటుంది)

'వాస్తవమైన భగవదనుభవం పొందడం ద్వారా అందరితో ఒక్కడు కాకపోయినప్పటికీ', ఎవరైతే ఎవ్వరినీ తమ శత్రువుగా పరిగణించరో, అలాంటి వారికి ఇది వర్తిస్తుంది. వీరు ప్రేమ ద్వారా శత్రువును సైతం గెలవడానికి ప్రయత్నిస్తారు మరియు ఎవరైనా తమ మీద దాడి చేసినప్పుడు తమ ప్రాణాలను సైతం ఆర్పిస్తారు. అయితే అలా చేసేది భయం వలన కాదు, ప్రేమ వల్లనే.

Para_72.3

Violence

III

Non violent Violence

(based on unlimited love)

Violence done solely to defend the weak, where there is no question of self defense or of self-motivation, is nonviolent violence.

హింస

III

అహింసాయుతమైన హింస

(ఇది అపరిమితమైన ప్రేమ మీద ఆధారపడి ఉంటుంది)

'ఆత్మ రక్షణ' లేదా 'స్వీయ-ప్రేరేపణ' అనే ప్రశ్నయే లేని చోట, కేవలం బలహీనుణ్ణి రక్షించడానికే చేసే హింస, అహింసాయుతమైన హింస అవుతుంది.

Page_73

Para_73.1

IV

Selfless Violence

(based on limited human love)

IV

నిస్వార్థమైన హింస

(ఇది పరిమితమైన మానవ ప్రేమ మీద ఆధారపడి ఉంటుంది)

Here violence is done in self-defense when one is attacked treacherously and with no other selfish motive. For example, when one's mother's honor is on the point of being violated by a lustful man, one defends one's mother. Also when a nation's honor is at stake and it is being attacked by enemies, the nation's selfless effort at defending itself is selfless violence.

ఒకడి మీద ప్రమాదకరమైన దాడి జరిగినప్పుడు, కేవలం ఆత్మ రక్షణ కోసం ఇక్కడ హింస ప్రదర్శించబడుతుంది. ఆ హింసలో మరే ఇతర స్వార్థ ప్రయోజనమూ ఉండదు. ఉదాహరణకు, ఒక కామునుని చేతిలో ఒకని తల్లి మానభంగానికి గురి అయ్యే ప్రమాదం నుండి ఒకడు తన తల్లిని రక్షిస్తాడు. అలాగే, శత్రు సైన్యం దాడి చేసిన కారణంగా ఒక దేశం యొక్క గౌరవం ప్రమాదంలో పడినప్పుడు, నిస్వార్థంగా దేశాన్ని కాపాడుకోడానికి దేశ ప్రజలు చేసే ప్రయత్నం నిస్వార్థమైన హింస అవుతుంది.

Para_73.2

V

Nonviolence of the Coward

(based on unlimited weakness of character and mind)

Those who do not resist aggression because of fear, and for no other reason, belong to this class.

V

పిరికివాని అహింస

(ఇది శీలానికి మరియు మనస్సుకు సంబంధించిన అపరిమితమైన బలహీనత మీద ఆధారపడి ఉంటుంది)

కేవలం భయం వల్లనే, మరే ఇతర కారణం లేకుండానే శత్రుదాడిని ప్రతిఘటించని వారు ఈ కోవకు చెందుతారు.

Para_73.3

VI

Selfish Violence

(Based on hatred and lust)

VI

స్వార్థపూరితమైన హింస

(ఇది ద్వేషం మరియు కామం మీద ఆధారపడి ఉంటుంది)

When violence is done for selfish motives by an individual or nation for power, selfish gains, and so forth, it is called selfish violence.

ఒక వ్యక్తి లేదా దేశం అధికారం, స్వీయ లాభం మొదలగు స్వార్థ ప్రయోజనాల కోసం హింసను చేసినప్పుడు దానిని స్వార్థపూరితమైన హింస అంటారు.

Para_73.4

Nonviolence pure and simple means love infinite. It is the goal of life. When this state of pure divine

love is reached, the aspirant is at one with God. To reach this goal there must be intense longing, and the aspirant who has this longing to realize the supreme state has to begin by practicing what is termed nonviolence of the brave. This applies to those who, though not one with all through actual Realization, consider no one as their enemy. They try to win over even the aggressor through love and give up their lives if attacked, not through fear but through love.

అసలు సిసలైన అహింస అనగా అర్థం, అనంతమైన ప్రేమ అని చెప్పాలి. జీవిత గమ్యం అదే. స్వచ్ఛమైన ఈ దైవీప్రేమ స్థితిని చేరుకున్నప్పుడు, సాధకుడు భగవంతునితో ఏకమైపోతాడు. ఈ గమ్యాన్ని చేరుకోవాలంటే, తీవ్రమైన తపన తప్పనిసరిగా ఉండి తీరాలి. అలాగే, ఈ సర్వోత్తమ స్థితిని పొందాలని తపించే సాధకుడు 'ధైర్యవంతుని అహింసను' అభ్యసించడం మొదలుపెట్టాలి. వాస్తవమైన భగవదనుభవం పొంది అందరితో ఒక్కడు కాకపోయినప్పటికీ, ఎవరైతే ఎవ్వరినీ తమ శత్రువుగా పరిగణించరో, అట్టివారికి ఇది వర్తిస్తుంది. వీరు ప్రేమ ద్వారా శత్రువును సైతం గెలవడానికి ప్రయత్నిస్తారు మరియు ఎవరైనా తమ మీద దాడి చేసినప్పుడు తమ ప్రాణాలను సైతం ఆర్పిస్తారు. అయితే వారలా చేసేది భయం వలన కాదు, ప్రేమ వల్లనే.

Para_73.5

As pointed out, nonviolence of the brave is practicable for those individuals who have an intense longing to attain the supreme state. This longing is not to be found in the masses. If, therefore, it is intended to lead the masses to pure nonviolence, it is necessary first to prepare them for the nonviolence of the brave. To achieve this aim in a practical way it is necessary to make them follow, in the beginning, the principle of nonviolent violence-that is, violence done solely to defend the weak without any selfish motive whatever.

ముందు చెప్పినట్టుగా, ధైర్యవంతుని అహింస అనేది, సర్వోత్తమ స్థితిని పొందాలని తీవ్రమైన తపన కలిగిన వ్యక్తులు అభ్యాసం చేయదగినది. సామాన్య జనులలో ఈ తపన కనబడదు. కనుక, సామాన్య జనులను అసలు సిసలైన అహింసవైపు నడిపించాలంటే, మొదట 'ధైర్యవంతుని అహింస' అభ్యాసం చేసేలా వారిని సిద్ధం చేయడం అవసరం. ఈ ఆశయాన్ని ఆచరణాత్మకంగా సాధించాలంటే, మొదట వారిని అహింసాయుతమైన హింసను అభ్యసించేలా చెయ్యాలి, అనగా ఏ విధమైన స్వార్థ ప్రయోజనాన్ని ఆశించకుండా బలహీనుణ్ణి రక్షించడానికి మాత్రమే హింసను చెయ్యాలి.

Page_74

Para_74.1

In times of actual war when the masses are taken by surprise, they are not in the mood even to listen to advice about having intense longing to attain the supreme goal of life. The only practical way to lead them finally toward the goal is to begin by inculcating in them the principle of nonviolent violence and then gradually introducing the nonviolence of the brave. A premature attempt to introduce non-violence of the brave among the unprepared masses in actual wartime would not only fail but incur a serious danger of bringing in the fatal nonviolence of the coward, that is, the masses would not resist the aggression simply because of fear and for no other reason.

వాస్తవ యుద్ధ సమయంలో, ప్రజలు ఆశ్చర్యానికి, ఆందోళనకు గురైన పరిస్థితులలో 'సర్వోత్కృష్టమైన జీవిత గమ్యం చేరడానికి తపన కలిగి ఉండాలనే' సలహాను వినే వైఖరి ప్రజలకు ఉండదు. వారిని ఆఖరి గమ్యం వైపుకు నడిపించడానికి ఆచరణాత్మకమైన ఒకే ఒక్క మార్గం ఏమిటంటే, వారు అహింసాయుత హింసను అలవరచుకోవడం ప్రారంభించేలా చేసి, క్రమంగా ధైర్యవంతుని అహింసలోనికి ప్రవేశింపజేయడమే. వాస్తవ యుద్ధ సమయంలో 'సిద్ధంగాలేని జన సామాన్యానికి' ధైర్యవంతుని అహింసను

నేరుగా పరిచయం చేసే అపరిపక్వమైన ప్రయత్నం విజయవంతం కాజాలదు. అంతేకాకుండా, అటువంటి ప్రయత్నం పిరికివాని అహింస అనే అతి వినాశనకరమైన ప్రమాదాన్ని సైతం తీసుకురావచ్చును. అనగా, సామాన్యజనం కేవలం భయం కారణంగానే, శత్రు దాడిని ఎదురొడ్డి పోరాడరు.

Para_74.2

The masses may also be educated and led to the nonviolence of the brave by making them follow the principles of selfless violence instead of those of nonviolent violence. Selfless violence is violence done in self-defense when attacked treacherously. No other selfish motive should be allowed to justify the violence. Thus,for example, when one`s mother`s honour is on the point of being violated by a lustful man and one defends her by resorting to violence, one is said to have followed the principles of selfless violence. Similarly when the honour of a nation is at stake and it is being attacked by enemies, the nation`s selfless effort in defending itself is selfless violence. A tinge of selfishness being present (as the mother is one's own mother), the love expressed here is limited human love.

అంతేకాకుండా, జనసామాన్యాన్ని అహింసాయుతమైన హింసకు సంబంధించిన నియమాలను కాకుండా, నిస్వార్థమైన హింస గురించిన నియమాలను అనుసరించడంలో శిక్షణ ఇచ్చి, వారిని ధైర్యవంతుని అహింస వైపు నడిపించవచ్చును. నిస్వార్థమైన హింస అంటే, ప్రమాదకరమైన దాడి నుండి రక్షించడంకోసం చేసే హింస. అయితే, మరే ఇతర స్వార్థ ప్రయోజనమూ ఆ హింసను సమర్థించకూడదు. ఆ విధంగా, ఒకని తల్లి ఒక కాముకుని చేతిలో అత్యాచారానికి గురవుతున్నప్పుడు, అతడు హింసకు ఉపక్రమించి తల్లిని రక్షించినప్పుడు,అతడు నిస్వార్థమైన హింస యొక్క నియమాలను అనుసరించినట్లే. అదే విధంగా, ఒక దేశం యొక్క గౌరవానికి భంగం కలిగిస్తూ శత్రువులు దాడి చేసినప్పుడు, యావత్ దేశం తమ దేశాన్ని రక్షించుకోడానికి చేసే నిస్వార్థమైన కృషి నిస్వార్థమైన హింసయే అవుతుంది.అయితే, పై సంఘటనలో వ్యక్తి రక్షించడానికి ప్రయత్నించినది అతని తల్లినే కాబట్టి, దానిలో ఇసుమంత స్వార్థపు జాడ కనబడుతుంది. ఆ కారణంగా ఇక్కడ వ్యక్తమైన ప్రేమ పరిమిత మానవ ప్రేమయే.

Para_74.3

Nonviolence of the coward is, as pointed out, fatal. So also is selfish violence, that is, violence for selfish motives by individuals or nations to gain power or for other selfish ends.

ఇది వరకే చెప్పినట్టుగా, పిరికివాని అహింస వినాశకరమైనది. అలాగే, స్వార్థపూరితమైన హింస, అనగా వ్యక్తులు లేదా దేశాలు 'అధికారం హస్తగతం చేసుకోడానికి' లేదా మరే ఇతర స్వార్థ ప్రయోజనాల కోసమైనా చేసే హింస కూడా వినాశనకరమైనదే.

Para_74.4

It will therefore be seen that while nonviolence pure and simple is the goal of life, this goal has to be attained by individual seekers of God by following nonviolence of the brave. The masses who have not the requisite intense longing for being one with Him have to be led gradually toward this goal by the principles of nonviolent violence or those of selfless violence, according to the circumstances. In conclusion, it must be very clearly understood that nonviolent violence and selfless violence are merely means of attaining the goal of life-namely, pure and simple nonviolence, or love infinite. The means must not be confused or otherwise mixed up with the goal itself.

కనుక, అసలు సిసలైన అహింస అనేది జీవిత గమ్యం. భగవదన్వేషకులైన వ్యక్తులు ధైర్యవంతుని అహింసను అనుసరించడం ద్వారా ఈ గమ్యాన్ని సాధించవచ్చును. భగవంతునితో ఐక్యం కావడానికి అవసరమైన తీవ్రమైన తపన లేనటువంటి జన

సామాన్యాన్ని పరిస్థితులకు అనుగుణంగా అహింసాయుతమైన హింసకు చెందిన నియమాల ద్వారా గాని లేదా నిస్వార్థమైన హింసకు చెందిన నియమాల ద్వారా గాని ఈ గమ్యం వైపు క్రమంగా నడిపించాలి. 'అహింసాయుతమైన హింస' మరియు 'నిస్వార్థమైన హింస' అనేవి జీవిత గమ్యం అయిన 'అసలు సిసలైన అహింసను' సాధించడానికి కేవలం మాధ్యమాలు మాత్రమే అని స్పష్టంగా చివరికి అర్థం చేసుకోవాలి. మాధ్యమాన్ని గమ్యంగా పొరపడకూడదు లేదా గమ్యంతో కలపకూడదు.

Para_74.5

The motive and the result are always judged by general acceptance as to whether they are good or bad. For example, nonviolence of the brave and nonviolence of the coward are both nonviolence. But from the viewpoint of the motive force behind it, nonviolence of the brave is born of *love* and nonviolence of the coward is born of *fear,* which is the opposite of love. While as nonviolence they are not opposites, their motives are infinitely opposed to each other, The motive behind nonviolence of the brave is losing one's life to gain infinite love; but the motive behind nonviolence of the coward is to save one's own life, which gains infinite contempt. Nonviolence of the coward we put therefore under the heading of "non love," while we put nonviolence of the brave under the heading of "love."

'ఉద్దేశ్యం మరియు ఫలితం' మంచివా? లేదా చెడ్డవా? అనేది, జన బాహుళ్యం చేత అవి మంచిగా అంగీకరించబడ్డాయా? లేక చెడుగా అంగీకరించబడ్డాయా? అనేదానిని బట్టి నిర్ణయించబడుతుంది. ఉదాహరణకు, 'ధైర్యవంతుని అహింస' మరియు 'పిరికివాని అహింస' - రెండూ కూడా అహింసలే. అయితే, దాని వెనుక ఉన్న ప్రేరణా శక్తి యొక్క దృష్టికోణంలో, ధైర్యవంతుని అహింస *'ప్రేమ'* నుండి పుడుతుంది మరియు పిరికివాని అహింస ప్రేమకు వ్యతిరేకమైన *'భయం'* నుండి పుడుతుంది. అహింసగా ఈ రెండూ పరస్పరం వ్యతిరేకం కాదు, కాని వాటి వెనుక ఉండే ఉద్దేశ్యం విషయంలో అవి అనంతంగా వ్యతిరేకమైనవి.ధైర్యవంతుని అహింస వెనుక ఉండే ఉద్దేశ్యం అనంతమైన ప్రేమను పొందడానికై తన జీవితాన్ని బలి ఇవ్వడం; అయితే, పిరికివాని అహింస వెనుక ఉండే ఉద్దేశ్యం తన స్వీయ ప్రాణాలను కాపాడుకోవడం; దీనివలన అతడు అనంతమైన తిరస్కారానికి గురవుతాడు. అందుకే 'పిరికివాని అహింస'ను మనం "ప్రేమలేమి" అనే శీర్షిక క్రింద చూపెడతాం; ధైర్యవంతుని అహింసను "ప్రేమ" అనే శీర్షిక క్రింద చూపెడతాం.

Page_75

Para_75.1

Nonviolent violence is not placed under the heading of love, but under the heading of "duty''-duty done selflessly to others according to karma-yoga-which eventually is linked up with unlimited love, but motivated by human love.

అహింసాయుతమైన హింస 'ప్రేమ' అనే శీర్షిక క్రింద కాకుండా "కర్తవ్యం" - కర్మయోగాన్ని అనుసరించి నిస్వార్థంగా ఇతరులపట్ల చూపే కర్తవ్యం - అనే శీర్షిక క్రింద చూపుతాం. ఇది ఎట్టకేలకు హద్దులులేని ప్రేమతో ముడిపడి ఉంటుంది, కాని దాని ప్రేరణ మాత్రం మానవ ప్రేమయే.

Para_75.2

The difference between the two opposite forces cannot be obliterated, but the transformation of one force to another can happen when expressed rightly through the right channels. Food given wrongly becomes poison, while poison (like strychnine) given in small quantities as a tonic becomes food for the nerves. Although food in substance does not become poison and vice versa, the action and the result due to the use can become transformed.

ఈ రెండు వ్యతిరేక శక్తుల (హింస మరియు అహింస) మధ్య గల తేడాను చెరిపివేయలేము. అయితే, వాటిని గనుక సరియైన మార్గాల ద్వారా సరిగ్గా వ్యక్తం చేసినప్పుడు, ఒక శక్తిని మరొక శక్తిగా రూపాంతరం చెందించవచ్చును. ఆహారాన్ని పొరపాటుగా ఇచ్చినట్లయితే విషంగా మారుతుంది. అదే, ముషిణి వంటి విషాన్ని గనుక చిన్న చిన్న పరిమాణంలో ఒక బలవర్ధకమైన పానీయంగా ఇచ్చినట్లయితే, అది నరాలకు సత్తువనిచ్చే ఆహారమౌతుంది. ఆహార పదార్థాలలో ఉండే ఆహారం విషంగా మారదు, అలాగే విషమూ ఆహార పదార్థంగా మారదు. అయినప్పటికీ, వాడే విధానాన్ని అనుసరించి, చర్యను మరియు ఫలితాన్ని మార్చవచ్చును.

Action and Inaction

కర్మ, అకర్మ (క్రియ-నిష్క్రియ)

Page_76

Para_76.1

All action except that which is intelligently designed to attain God-realization creates a binding for consciousness. It is not only an expression of accumulated ignorance but a further addition to that accumulated ignorance.

'భగవదనుభవం పొందడానికి తెలివిగా రూపొందించబడిన కర్మలు' తప్ప, మిగిలిన కర్మలన్నీ చైతన్యాన్ని బంధిస్తాయి. అటువంటి కర్మలు (మిగిలిన కర్మలన్నీ) పేరుకుపోయిన అజ్ఞానికి వ్యక్తీకరణలు మాత్రమే కాకుండా, అప్పటికే పేరుకుపోయిన ఆజ్ఞానానికి మరింత ఆజ్ఞానాన్ని జోడిస్తాయి కూడా.

Para_76.2

Forms and ceremonies are sidetracks on path

Religious forms and ceremonies, as well as rituals and injunctions of different creeds and spiritual institutions, have a tendency to encourage the spirit of love and worship. As such they are helpful to a limited extent in wearing out the ego-shell in which human consciousness is caught. But if they are unintelligently and mechanically followed, the inner spirit of love and worship gets dried up. Then they only result in hardening the ego-shell rather than wearing it out.

తంతులు మరియు సంప్రదాయాలు మార్గంలో నడిచే బాటసారిని ప్రక్కదారి పట్టిస్తాయి

మతపరమైన తంతులు మరియు సంప్రదాయాలు, అలాగే విభిన్న మతాలు, ఆధ్యాత్మిక పీఠాలు నిర్దేశించే 'కర్మకాండ మరియు తప్పనిసరిగా ఆచరించాల్సిన మత సంస్కారాలు'- వీటికి ప్రేమ భావనను మరియు ఆరాధనను ప్రోత్సహించే గుణం ఉంటుంది. మానవ చైతన్యం చిక్కుకున్న అహం అనే కవచాన్ని(పెంకును) వదిలించుకోడానికి అవి (కర్మకాండ) పరిమిత స్థాయిలో మాత్రమే సహాయపడతాయి. కాని, వాటిని తెలివి లేకుండాను, యాంత్రికంగాను అనుసరించినట్లయితే ఆంతరిక ప్రేమభావన మరియు ఆరాధన ఇగిరిపోతాయి. అప్పుడు, అటువంటి కర్మకాండ, అహం అనే కవచాన్ని వదిలించడానికి బదులు అది మరింత గట్టిపడేలా చేస్తుంది.

Para_76.3

Therefore, rituals and ceremonies cannot carry man very far on the spiritual path; and if they are

unintelligently followed, they create as much binding as any other unintelligent action. Deprived of all inner life and meaning, they might be said to be even more dangerous than other forms of unintelligent action because man pursues them with the belief that they are helpful for God-realization; whereas in fact they are far from being helpful. Owing to this element of self- delusion, lifeless forms and ceremonies become sidetracks on the path. Often, through mere force of habit, man becomes so attached to these external forms that he cannot be disillusioned about their imaginary value except through intense suffering.

కనుక, కర్మకాండ మరియు మత సంప్రదాయాలు ఆధ్యాత్మిక మార్గంలో మానవుణ్ణి ఎంతో దూరం తీసుకుపోలేవు. వాటిని గనుక తెలివిలేకుండా అనుసరించినట్లయితే, మరే ఇతర అవివేకమైన చర్య లాగే అవి కూడా బంధనాలను కలిగిస్తాయి. 'ఆంతరిక జీవం మరియు అర్ధం' పూర్తిగా కొరవడిన కర్మకాండ, మరే ఇతర అవివేకమైన చర్యకంటే మరింత ప్రమాదకరమైనది. ఎందుకంటే, అవి భగవదనుభవం పొందడానికి దోహదం చేస్తాయనే ఉద్దేశ్యంతో మానవుడు వాటిని ఆచరిస్తాడు, అయితే నిజానికి అవి ఎలాంటి సహాయం చేయలేవు. స్వీయ-భ్రమ అనే అంశం కారణంగా, జీవంలేని తంతులు, సంప్రదాయాలు సంబంధిత వ్యక్తిని మార్గం నుండి ప్రక్కదారి పట్టిస్తాయి. తరచూ, కేవలం అలవాటు యొక్క బలం వలన మానవుడు ఈ బాహ్యమైన తంతులకు ఎంతగా అలవాటు పడిపోతాడంటే, తీవ్రమైన బాధలకు గురైతే తప్ప వీటి 'ఊహాజనితమైన విలువల గురించిన భ్రమ' తొలగదు.

Page_77

Para_77.1

Life seeks freedom from self-created entanglement

In many ways inaction is preferable to unintelligent action, for it has at least the merit of not creating further sanskaras and complications. Even good and righteous action creates sanskaras and means one more addition to the complications created by past actions and experiences. All life is an effort to attain freedom from self- created entanglement. It is a desperate struggle to undo what has been done in ignorance, to throw away the accumulated burden of the past, to find rescue from the debris left by a series of temporary achievements and failures. Life seeks to unwind the limiting sanskaras of the past and to obtain release from the mazes of its own making, so that its further creations may spring directly from the heart of eternity and bear the stamp of unhampered freedom and intrinsic richness of being that knows no limitation.

మనం స్వయంగా సృష్టించుకున్న చిక్కులనుండి జీవితం స్వేచ్ఛను కోరుకుంటుంది

అవివేకమైన కర్మ కంటే అనేక విధాలుగా అకర్మయే (నిష్క్రియత్వమే) ఉత్తమమైనది. ఎందుకంటే, అకర్మ కనీసం క్రొత్త సంస్కారాలను, క్రొత్త చిక్కులను సృష్టించదు కాబట్టి. 'మంచి కర్మలు మరియు నీతివంతమైన కర్మలు' సైతం సంస్కారాలను సృష్టిస్తాయి. అనగా అవి కూడా గత కర్మలు మరియు అనుభవాలు సృష్టించిన చిక్కులకు అదనపు భారాన్ని జోడిస్తాయి. యావత్ జీవితమూ, మనకు మనం సృష్టించుకున్న చిక్కులనుండి విముక్తిని పొందడానికి చేసే కృషియే. అజ్ఞానంలో మునిగి ప్రోగు చేసుకున్న కర్మలను వదిలించుకోడానికీ, మరియు గతానికి చెందిన తాత్కాలిక విజయాలు మరియు పరాజయాల పరంపర మిగిల్చిన శిధిలాల నుండి బయటపడడానికి చేసే తీవ్రమైన పోరాటమే జీవితం తాను స్వయంగా సృష్టించుకొన్న చిక్కుల నుండి విడుదల పొందడానికి, గతానికి చెందిన 'పరిమితులను కలిగించే సంస్కారాలను' విప్పడానికి జీవితం ప్రయత్నిస్తుంది. ఎందుకంటే, అలా విప్పబడిన తరువాత జీవితం యొక్క సృష్టులన్నీ (జీవితంలో సంభవించే వన్నీ), శాశ్వతత్వం యొక్క హృదయం నుండి నేరుగా ఉద్భవించవచ్చును, అలాగే ఆ జీవితం 'ఆటంకాలెరుగని స్వేచ్ఛ, అస్తిత్వం యొక్క పరిమితులెరుగని

స్వాభావికమైన సుసంపన్నత' అనే ముద్రలను కలిగి ఉంటుంది కాబట్టి.

Para_77.2

Inaction often necessary stage

Action that helps in attaining God is truly intelligent and spiritually fruitful because it brings release from bondage. It is second only to that action that springs spontaneously from the state of God-realization itself. All other forms of action (however good or bad and however effective or ineffective from a worldly point of view) contribute toward bondage and are inferior to inaction. Inaction is less helpful than intelligent action; but it is better than unintelligent action, for it amounts to the non-doing of that which would have created a binding. The movement from unintelligent action to intelligent action (that is, from binding karma to non- binding karma) is often through inaction. This is characteristic of the stage where unintelligent action has stopped because of critical doubt, but intelligent action has not yet begun because no adequate momentum has arisen. This special type of inaction, which plays its part in progress on the path, should in no way be confused with ordinary inaction, which springs from inertia or fear of life.

అకర్మ తరచు అవసరమైన దశయే అవుతుంది

భగవంతుణ్ణి పొందడానికి సహాయపడే కర్మ 'బంధనం నుండి' విడుదల కలిగిస్తుంది కాబట్టి, అది నిజంగా తెలివైనది మరియు ఆధ్యాత్మికంగా ఫలవంతమైనది. 'సాక్షాత్తు భగవదనుభవ స్థితినుండి అప్రయత్నంగా ఉద్భవించే కర్మ' మాత్రమే దానికంటే గొప్ప కర్మ కాగలదు. మిగిలిన కర్మలన్నీ (ప్రపంచం దృష్టిలో అవి మంచివైనా లేదా చెడ్డవైనా సరే మరియు ఎంత పనికొచ్చేవి అయినా లేదా పనికిరానివైనా సరే) బంధనానికి దారితీస్తాయి కనుక, అవి అకర్మ కంటే తక్కువ శ్రేణికి చెందినవే. అయితే అకర్మకంటే 'తెలివైన కర్మ' సహాయకారిగా ఉంటుంది. కాని, బంధనాలు కలిగించదు కాబట్టి, అకర్మ తెలివిలేని కర్మ కంటే మేలైనది. తెలివిలేని కర్మ నుండి తెలివైన కర్మ వైపుకు గమనం (అనగా బంధనాలు కలిగించే కర్మ నుండి బంధనాలు కలిగించని కర్మ వైపుకు నడక) అకర్మ ద్వారానే సాగుతుంది. అకర్మ దశలో తెలివిలేని కర్మ మీద గుణదోష వివేచనతో కూడిన సంశయం వస్తుంది, కాని తగినంత ఉద్వేగం అందుకోలేని కారణంగా తెలివైన కర్మ ఇంకనూ మొదలవ్వదు. మార్గంలో తన వంతు పాత్రను పోషించే ఈ ప్రత్యేక రకమైన అకర్మను, జడత్వం లేదా జీవితం పట్ల భయం నుండి జనించే సామాన్యమైన నిష్క్రియతో ఏ విధంగానూ పోల్చకూడదు.

Perfection

పరిపూర్ణత

Page_78

అవతారునిగా మెహెర్ బాబా పరిపూర్ణుడే. అయినప్పటికీ, ఆయన చేతలలో కొన్ని అపరిపూర్ణమైనవిగా కనిపిస్తాయి. ఉదాహరణకు, ఒక్కొక్కసారి ఆయన తన ప్రేమికులను "నీ ఆరోగ్యం బావుందా?" అని అడిగేవారు. "అదేమిటి? ఆయన పరిపూర్ణుడైనప్పుడు ఆయనకు సర్వమూ తెలిసి ఉండాలి కదా? తనకు ఏమీ తెలియనట్టు అలా అడుగుతారేమిటి?" అని చాలా మంది మనస్సులలో సందేహం తలెత్తుతుంది. దీనిని ఎలా వివరించగలం. ఈ అధ్యాయంలో బాబా వివరించి చెప్పిన విషయం ఇదే. అసలు సిసలైన పరిపూర్ణత ఎప్పటికీ పరిపూర్ణమైనదే. అయితే, ఇంకనూ మాయలో ప్రగ్గుతూ ఉన్నవారికి, అనగా

అపరిపూర్ణులుగా కొనసాగుతున్న వారికి పరిపూర్ణని చేతలు పూర్తిగా అర్థం కావు. వారికి పరిపూర్ణని కొన్ని చేతలు అపరిపూర్ణమైనవిగా కనిపిస్తాయి. అయినప్పటికీ. అవి ఆయన పరిపూర్ణతలో ఎలాంటి మార్పును కలిగించలేవు. బాబా తరచుగా ప్రస్తావించే హఫీజ్ కవిత యొక్క సారం కూడా ఇదే. "నీ గురువు (పరిపూర్ణని) యొక్క చేతలలో దోషాలు ఎంచకు. దానికి కారణం ఆయన చేతలలో దోషం కాదు, ఆయన చేతలను అర్థం చేసుకోలేని నీ అసమర్థతయే."

Para_78.1

Two types of perfection

In order to have a comprehensive idea of what is implied in perfection, it is necessary to classify it into two categories. There is spiritual Perfection, which consists in the inner Realization of a transcendent state of consciousness beyond duality. There is also perfection as expressed and seen in the domain of duality. All related existence, which is a part of the manifold world of manifestation, admits of degrees. And when one is concerned with perfection as seen in this manifested world, one finds that like other things subject to duality it also admits of degrees. Bad and good, weakness and strength, vice and virtue, are all opposites within duality. In fact, all these aspects are expressions of the one Reality in different degrees.

రెండు రకాల పరిపూర్ణతలు

పరిపూర్ణత యొక్క భావార్థం గురించి సమగ్రమైన అవగాహన కావాలంటే, పరిపూర్ణతను రెండు రకాలుగా వర్గీకరించడం అవసరం. మొదటిది: ద్వంద్వానికి అతీతమైన సర్వోత్కృష్ట చైతన్య స్థితిని ఆంతరికంగా పొందడం. రెండవది: ద్వంద్వం యొక్క పరిధిలో వ్యక్తమయ్యే మరియు చూడబడే పరిపూర్ణత. 'బహు విధమైన వ్యక్త ప్రపంచంలో భాగమైన' పరస్పర సంబంధం గల అస్తిత్వాలన్నీ వివిధ స్థాయిలలో ఉంటాయి. అలా వ్యక్త ప్రపంచంలో కనబడే పరిపూర్ణత గురించి విచారిస్తున్నప్పుడు, ద్వంద్వానికి సంబంధించిన విషయాల వలెనే, పరిపూర్ణతలో కూడా స్థాయిలు ఉంటాయి. చెడు-మంచి, బలహీనత-బలం, పాపం-పుణ్యం-ఇవన్నీ ద్వంద్వంలోని వైరుధ్యాలు. వాస్తవానికి, ఈ అంశాలన్నీ విభిన్న స్థాయిలలో ఉండే ఒకే ఒక్క సత్యం యొక్క వ్యక్తీకరణలే.

Para_78.2

Only relative perfection in duality

ద్వంద్వంలో సాపేక్ష పరిపూర్ణత మాత్రమే ఉంటుంది

Thus, evil is not utterly evil but goodness in its lowest degree; weakness is not mere incapacity but strength in its lowest degree; and vice is not pure vice but virtue at its lowest. In other words, evil is the minimum of good; weakness is the minimum of strength; and vice is the minimum of virtue. All the aspects of duality have a minimum and a maximum and all intervening degrees; perfection is no exception to this. The whole range of humanity is included within the two extremes of perfection and imperfection; and both perfection and imperfection are essentially matters of comparison, contrast, and relative existence. Perfection in the domain of duality is only *relative* perfection. It is only when one compares it with imperfection that it appears to one as perfection.

ఆ విధంగా, చెడు పూర్తిగా చెడు కాదు, కాని మంచిలో కనిష్ట స్థాయి మాత్రమే; బలహీనత సామర్థ్యం లేకపోవడం కాదు, కాని కనిష్ట స్థాయిలో ఉండే బలం మాత్రమే; అలాగే పాపం పూర్తిగా పాపం కాదు, కాని కనిష్ట స్థాయిలో ఉండే పుణ్యం మాత్రమే. మరోలా చెప్పాలంటే, చెడు అనేది కనిష్ట స్థాయిలో ఉండే మంచియే; బలహీనత అనేది కనిష్ట స్థాయిలో ఉండే బలమే; మరియు పాపం అనేది కనిష్ట స్థాయిలో ఉండే పుణ్యమే. ద్వంద్వం యొక్క అంశాలన్నింటిలోనూ కనిష్టం, గరిష్టం మరియు మధ్యంతర

స్థాయిలు ఉంటాయి. పరిపూర్ణత కూడా దీనికి మినహాయింపు కాదు. పరిపూర్ణత మరియు అపరిపూర్ణత అనే భిన్న ధృవాల మధ్యలోనే యావత్ మానవాళి ఉంటుంది; పరిపూర్ణత మరియు అపరిపూర్ణత అనేవి ప్రధానంగా పోలికకు, తారతమ్యానికి, సాపేక్ష అస్తిత్వానికి సంబంధించిన విషయాలే. ద్వంద్వం యొక్క పరిధిలో ఉన్న పరిపూర్ణత *సాపేక్షమైన* పరిపూర్ణత మాత్రమే. దానిని అపరిపూర్ణతతో పోల్చినప్పుడు మాత్రమే, అది పరిపూర్ణతలా కనబడుతుంది.

Page_79

Para_79.1

Spiritual Perfection distinguished from excellence

When perfection is concerned with duality, it consists in the *excellence* of some attribute or capacity. In this context perfection in one aspect does not necessarily include perfection in other aspects. For example, someone who is perfect in science may not be perfect in singing, or someone who is perfect in singing may not be perfect in science. There is a sense in which excellence can be exhibited even in crimes. When a murder is committed in such a manner that not a single clue is left for tracing the murderer, it is called a perfect crime. Even in crimes or sins, then, there is a sort of perfection. But this type of perfection, which consists in the excellence of a quality or capacity, should be carefully distinguished from *spiritual* Perfection, which is not in the domain of duality.

ఆధ్యాత్మిక పరిపూర్ణత శ్రేష్ఠతకు భిన్నమైనది

పరిపూర్ణత ద్వంద్వానికి సంబంధించినదైనప్పుడు, ఏదేని ఒక గుణానికి సంబంధించి లేదా సామర్థ్యానికి సంబంధించి మాత్రమే దానిలో శ్రేష్ఠత ఉంటుంది. ఈ సందర్భంలో ఒక విషయం చెప్పుకోవాలి: ఒక అంశంలో పరిపూర్ణత ఉన్నట్లయితే, మరొక అంశంలో కూడా తప్పనిసరిగా పరిపూర్ణత ఉండాలని అర్థం కాదు. ఉదాహరణకు, శాస్త్ర విజ్ఞానంలో పరిపూర్ణతను సాధించిన ఒక వ్యక్తి, పాడడంలో పరిపూర్ణతను సాధించలేక పోవచ్చును లేదా పాడడంలో పరిపూర్ణతను సాధించిన ఒక వ్యక్తి, శాస్త్ర విజ్ఞానంలో పరిపూర్ణతను సాధించలేక పోవచ్చును. ఒక భావంలో చెప్పాలంటే, నేరాలలో కూడా శ్రేష్ఠతను ప్రదర్శించవచ్చును. 'నేరస్తుణ్ణి గుర్తించడానికి చిన్న ఆచూకీ సైతం వదలకుండా' హత్య చేయబడినప్పుడు, దానిని పరిపూర్ణమైన హత్య అంటారు. అనగా, నేరాలలోను, పాపాలలోనూ సైతం పరిపూర్ణత ఉంటుంది. కాని, ఒక గుణంలో లేదా ఒక సామర్థ్యంలో ఉండే శ్రేష్ఠత అనే పరిపూర్ణత, ద్వంద్వం యొక్క పరిధికి ఆవల ఉండే '*ఆధ్యాత్మిక పరిపూర్ణత* కంటే' భిన్నమైనది అని స్పష్టంగా గ్రహించాలి.

Para_79.2

The different types of excellence that are characteristic of duality are all within the scope of the intellect. For such excellence can be easily envisaged by the extension (in imagination) of something good that is found in the limited experience of everyday life. The Perfection that belongs to the spiritually realized souls is not in the domain of duality, and as such is entirely beyond the scope of the intellect. It has no parallel in the domain of duality. When a person becomes spiritually perfect, he knows that nothing exists but God, and that what seems to exist in the domain of duality and is capable of being grasped by the intellect is only illusion. For the spiritually perfect, God is the only Reality. Science, art, music, weakness, strength, good, and evil are all nothing to him but dreams. His perfection consists in the knowledge of one indivisible Existence.

ద్వంద్వ లక్షణాలైన విభిన్న రకాల శ్రేష్ఠతలన్నీ బుద్ధి యొక్క పరిధిలోనే ఉంటాయి. దైనందిన జీవితంలో ఎదురయ్యే ఉత్తమమైన విషయాల గురించిన ఊహను విస్తరించడం ద్వారా అటువంటి శ్రేష్ఠతను సులభంగా ఊహించవచ్చును. అయితే,

భగవదనుభవాన్ని పొందిన ఆత్మల పరిపూర్ణత 'ద్వంద్వం యొక్క పరిధిలో' ఉండదు. కనుక, అది బుద్ధి యొక్క పరిధికి ఆవల ఉంటుంది. ద్వంద్వం యొక్క పరిధిలో దానిని పోలినది ఏదీ లేదు. ఒక వ్యక్తి ఆధ్యాత్మికంగా పరిపూర్ణుడైనప్పుడు, 'భగవంతునికి తప్ప మరి దేనికీ ఉనికి లేదు అనియు, ద్వంద్వం యొక్క పరిధిలో ఉన్నట్టు కనిపించేదంతా మరియు బుద్ధికి గ్రాహ్యమయ్యేదంతా కేవలం మిథ్య మాత్రమే అనియు' అతడు తెలుసుకుంటాడు. ఆధ్యాత్మికంగా పరిపూర్ణుడైన వ్యక్తికి, భగవంతుడొక్కడే యదార్థం. శాస్త్ర విజ్ఞానం, కళ, సంగీతం, బలహీనత, బలం, మంచి మరియు చెడు – ఇవన్నీ అతనికి కేవలం కలలు మాత్రమే. అతని పరిపూర్ణతలో 'అవిభాజ్యమైన ఏకైక అస్తిత్వం గురించిన జ్ఞానం' ఉంటుంది.

Para_79.3

All forms of excellence in spiritual Perfection

When a spiritually perfect being wants to use all his knowledge and powers, it is always for the spiritual upliftment of other souls. His knowledge of others is not based upon their expressed thoughts: thought comes first, and its expression in words follows later. As he directly knows the minds of all, he is not dependent upon the expression of thought. For him words are unnecessary. If he wants to know something before it is manifested, he can do so; but he does so only when it is necessary for spiritual reasons. In the same way, if he wants to show excellence in any other matter, he can show it without any difficulty. All sorts of excellence are latent in spiritual Perfection.

ఆధ్యాత్మిక పరిపూర్ణతలో అన్ని రకాల శ్రేష్ఠతలూ ఉంటాయి

ఆధ్యాత్మికంగా పరిపూర్ణుడైన ఒక వ్యక్తి తన సకల జ్ఞానాన్నీ, సకల శక్తినీ వినియోగించాలనుకున్న ప్రతి సందర్భమూ 'ఇతర ఆత్మల ఆధ్యాత్మిక అభ్యున్నతి కోసమే' అయి ఉంటుంది. ఇతరుల గురించిన అతని జ్ఞానం 'వారు వ్యక్తం చేసిన ఆలోచనల' మీద ఆధారపడి ఉండదు. అయితే, ఆలోచనలు మొదట వస్తాయి, మాటలలో ఆ ఆలోచనల వ్యక్తీకరణ తరువాత వస్తుంది. పరిపూర్ణుడైన వ్యక్తికి అందరి మనస్సులూ నేరుగా తెలుసును కాబట్టి, అట్టి ఆలోచనలు మాటల రూపంలో వ్యక్తం కావడం మీద ఆధారపడడు. అతనికి మాటలతో పని లేదు. ఒక విషయాన్ని, వ్యక్తమయ్యేలోగానే తెలుసుకోవాలంటే అది అతనికి సాధ్యమే. అయితే ఆధ్యాత్మిక కారణాల రీత్యా అవసరమైనప్పుడే, అతడు అలా చేస్తాడు. అదే విధంగా, మరే ఇతర విషయంలోనైనా శ్రేష్ఠతను చూపించాలంటే, అతడు ఏ విధమైన ఇబ్బంది లేకుండా దానిని కనబరచగలడు. ఆధ్యాత్మిక పరిపూర్ణతలో అన్ని విధాలైన శ్రేష్ణతలు అంతర్లీనంగా దాగి ఉంటాయి.

Page_80

Para_80.1

Krishna, as the Avatar, was not only spiritually perfect but Perfection personified. He was also perfect in everything. If He had wanted to, He could have shown Himself as a perfect drunkard, a perfect sinner, a perfect rogue, or a perfect murderer; but that would have shocked the world. Though possessed of perfection in every respect, it was not necessary for Him to exhibit it in fulfilling His mission.

కృష్ణుడు అవతార పురుషునిగా, ఆధ్యాత్మికంగా పరిపూర్ణుడు మాత్రమే కాదు, మూర్తీభవించిన పరిపూర్ణతయే కూడా. అతడు ప్రతి విషయంలోనూ పరిపూర్ణుడే. అతడు గనుక కావాలనుకుంటే, తనను తాను ఒక పరిపూర్ణుడైన త్రాగుబోతుగా, ఒక పరిపూర్ణమైన పాపిగా, ఒక పరిపూర్ణమైన దుష్టునిగా, ఒక పరిపూర్ణమైన హంతకునిగా చూపించుకోగలడు. అయితే, అతడలా చేసి ఉన్నట్లయితే,

ప్రపంచం విస్మయానికి గురయ్యి ఉండేది. కృష్ణుడు ప్రతి విషయంలోనూ పరిపూర్ణతను కలిగి ఉన్నప్పటికీ, అతని అవతార ఉద్యమాన్ని సాఫల్యం చేయడంలో అతని పరిపూర్ణత్వాన్ని ప్రదర్శించాల్సిన అవసరం లేదు.

Para_80.2

The spiritually perfect can exhibit supreme excellence in any mode of life that they may be required to adopt for the spiritual upliftment of other souls, but they do not do so merely to show themselves as perfect. This excellence is used by them only when there is a spiritual need for it, not merely to satisfy the curiosity of others. When they use such excellence, they do so with utter detachment. Just as a person who wears gloves may touch the dirt of the world without getting soiled, a spiritually perfect being can be engaged in universal activity without being bound by it.

ఆధ్యాత్మికంగా పరిపూర్ణులైన వారు ఇతర ఆత్మల ఆధ్యాత్మిక అభ్యున్నతి కోసం ఏ జీవిత విధానంలోనైనా సరే అత్యున్నత స్థాయి శ్రేష్ఠతను ప్రదర్శించగలరు. అయితే, కేవలం పరిపూర్ణులుగా కనిపించడానికి మాత్రమే వారు అలా చేయరు. కేవలం ఇతరుల ఉత్సుకతను సంతృప్తి పరచడానికి కాకుండా, ఆధ్యాత్మిక అవసరం ఉన్నప్పుడు మాత్రమే వారు ఈ శ్రేష్ఠతను ఉపయోగిస్తారు. వారు శ్రేష్ఠతను ఉపయోగించినప్పుడు, వారు పూర్తి నిస్సంగ భావనతోనే అలా చేస్తారు. చేతి తొడుగులు ధరించిన ఒక వ్యక్తి, ఎలా అయితే చేతికి మురికి అంటకుండానే ప్రపంచంలోని మురికిని తాకగలడో, అలాగే ఆధ్యాత్మికంగా పరిపూర్ణుడైన ఒక వ్యక్తి విశ్వానికి చెందిన కార్యకలాపాలలో, దానికి బందీ అయిపోకుండానే పాల్గొనగలడు.

Para_80.3

Perfection must be all-sided

Spiritual Perfection is the full development of all the aspects of personality, so Perfection must be all-sided. Perfection in one aspect is not Perfection. It is only a lopsided growth of a faculty or capacity, resulting in inflexibility or the incapacity to adjust oneself to the ever-changing multitudinous vicissitudes of life. Such a person cannot maintain a moving equilibrium of mind while keeping pace with the swift changes of life. If he is in an environment that by its nature gives scope for the faculty he has developed, he is temporarily happy and enjoys a sense of being in harmony with the world. But if he finds himself in a hostile environment where his faculty is unsuitable, he has a sense of failure and his poise is disturbed. Therefore Perfection implies perfection in every respect.

పరిపూర్ణత సర్వతోముఖమై ఉండాలి

'వ్యక్తిత్వానికి చెందిన అంశాలన్నింటిలోనూ సంపూర్ణమైన అభివృద్ధి'ని సాధించడమే ఆధ్యాత్మిక అవగాహన అంటే. కనుక, పరిపూర్ణత అనేది తప్పనిసరిగా సర్వతోముఖమై ఉండాలి. ఒక అంశంలో మాత్రమే పరిపూర్ణత ఉంటే, అది పరిపూర్ణత అనిపించుకోదు. అది కేవలం ఒక ప్రావీణ్యం లేదా సామర్థ్యం యొక్క క్రమ-రహితమైన పెరుగుదల మాత్రమే అవుతుంది. అది, ఆ కారణంగా జీవితం యొక్క క్షణ-క్షణానికీ మారుతూ ఉండే ఆటు-పోట్లకు సర్దుబాటు చేసుకోలేకపోతుంది. అటువంటి వ్యక్తి, జీవితంలో వేగంగా సంభవించే మార్పులకు ఒక ప్రక్క లోనవుతుంటాడు, మరో ప్రక్క మనస్సు యొక్క కదులుతూ ఉండే (ఎప్పటికప్పుడు మారి పోతూ ఉండే) సమతూకాన్ని కొనసాగించలేడు. అతడు గనుక తాను అభివృద్ధి చేసుకొన్న సామర్థ్యం ప్రదర్శించడానికి అవకాశం కల్పించే వాతావరణంలో ఉన్నట్లయితే, అతడు తాత్కాలికంగా ఆనందిస్తాడు మరియు ప్రపంచంతో సామరస్యంగా ఉన్న భావనను పొందుతాడు. అలా కాకుండా, అతడు గనుక తన సామర్థ్య ప్రదర్శనకు అనువుగాని ప్రతికూల వాతావరణంలో ఉన్నట్లయితే, అతడు ఓటమి భావాన్ని పొందుతాడు; అతని మనోనిబ్బరం చెదిరిపోతుంది. కనుక, 'పరిపూర్ణత'

అంటే, ప్రతి విషయంలోనూ పరిపూర్ణత సాధించడమే.

Para_80.4

Perfection includes opposites

If you try to grasp the nature of Perfection by means of a set standard (implying an opposite), you are bound to limit it and thus fail to understand its real significance. Perfection includes the opposites and transcends them; therefore a Perfect One is not bound by any rule or limited ideal. He is beyond good and bad; but his law for those who are good provides good rewards, and for those who are bad it responds in their own coin.

పరిపూర్ణత పరస్పర వైరుధ్యాలను కూడా తనలో కలిగి ఉంటుంది

ఒక నియమిత ప్రమాణం (దాని వైరుధ్యాన్ని ప్రమాణంగా ఎంచుకోవడం) ద్వారా పరిపూర్ణత యొక్క స్వభావాన్ని అర్థం చేసుకోడానికి ప్రయత్నించినట్లయితే, నీవు దానిని తప్పనిసరిగా పరిమితం చేసేస్తావు, తద్వారా దాని నిజ ప్రాముఖ్యతను అవగాహన చేసుకోలేవు. పరిపూర్ణత అనేది, వైరుధ్యాలను తనలో ఇముడ్చుకొంటుంది మరియు వాటిని అధిగమిస్తుంది కూడా. కనుక, ఒక పరిపూర్ణుడు ఎలాంటి నియమానికి గాని లేదా పరిమితమైన ఆదర్శానికి గాని కట్టుబడి ఉండడు. అతడు మంచికీ, చెడుకూ అతీతుడు. అయితే, అతని శాశనం మంచివారికి మంచి ప్రతిఫలాన్ని ఇస్తుంది, అలాగే చెడ్డ వారికి తగిన రీతిలో ప్రతిస్పందిస్తుంది.

Page_81

Para_81.1

Krishna proved to Arjuna, who was His devotee, that His apparent bringing about of the physical and mental annihilation of the vicious Kauravas was for their spiritual salvation. Perfection might manifest itself through killing or saving according to the spiritual demands of the situation.

'దుష్ట కౌరవుల భౌతిక మరియు మానసిక వినాశనాన్ని పైకి కనిపించేలా సంభవింపజేయడం', వారికి ఆధ్యాత్మికంగా మోక్షం ప్రసాదించడానికేనని భక్తుడైన అర్జునుడికి కృష్ణుడు నిరూపించాడు. పరిస్థితుల ప్రాబల్యాన్ని బట్టి, చంపడం ద్వారా గాని లేదా కాపాడడం ద్వారా గాని పరిపూర్ణత వ్యక్తం కావచ్చును.

Para_81.2

The heart of a Perfect One is at once as soft as butter and as hard as steel. Perfection is not limited in its expression to any *one* of the opposites and does not exclude the possibility of finding expression through the opposite. It can express itself through either of the opposites according to the logic implied in the situation. That is why Perfection transcends the opposites and is capable of giving a rational response to all the possible situations in life. It ensures perfect adaptability without surrendering the standpoint of Truth and secures an unshakable peace and sense of harmony in the midst of diverse situations-which must be baffling to those who have not achieved all-sided development.

ఒక పరిపూర్ణుని హృదయం ఏక కాలంలో, వెన్న వలె మెత్తగానూ ఉంటుంది మరియు ఉక్కు వలె గట్టిగానూ ఉంటుంది. పరిపూర్ణత వ్యక్తమయ్యేటప్పుడు 'వైరుధ్యాలలో ఏదేని *ఒకదానికి* పరిమితమైపోదు' మరియు రెండవదాని ద్వారా వ్యక్తమయ్యే అవకాశం లేకుండా ఉండదు. పరిస్థితిని బట్టి వైరుధ్యాలలో దేని ద్వారా అయినా కూడా పరిపూర్ణత వ్యక్తమవ్వగలదు. అందుకనే, పరిపూర్ణత వైరుధ్యాలను అధిగమిస్తుంది మరియు జీవితంలో సంభవింప సాధ్యమయ్యే పరిస్థితులన్నింటికీ తగినట్టుగా

ప్రతిస్పందించగలదు కూడా. పరిపూర్ణత, సత్య దృక్పథాన్ని విడిచిపెట్టకుండానే భిన్న పరిస్థితులకు అనుకూలంగా పరిపూర్ణంగా ఒదిగిపోయేలా చూసుకుంటుంది మరియు భిన్న పరిస్థితుల మధ్య అచంచలమైన శాంతిని, సామరస్య భావాన్ని పదిలపరుస్తుంది. సర్వతోముఖమైన అభివృద్ధిని సాధించని వారిని ఇది కలవరపెడుతుంది.

Para_81.3

Full development of human rationality

Human activities are limited by the opposites, and Perfection is beyond them. It should not be imagined, however, that Perfection has no human element about it. When human beings are unhappy, they laugh to make themselves and others happy. But even a Perfect One, who is eternally happy, is not without a sense of humor. In other words, Perfection does not consist in being inhuman but superhuman; it is the full development of that rationality which is implicit in humanity.

మానవ హేతుబద్ధత పూర్తిగా పరిణతి సాధించడం

మానవ కార్య కలాపాలు పరస్పర వ్యతిరేకాల చేత పరిమితం చేయబడతాయి. కాని, పరిపూర్ణత వాటికి అతీతమైనది. అయితే, పరిపూర్ణతలో మానవ జోక్యం ఉండదు అని అనుకోకూడదు. మానవులు సంతోషంగా లేనప్పుడు, తమను తాము మరియు ఇతరులను సంతోషంగా ఉండేలా చేయడం కోసం వారు నవ్వుతూ ఉండడాన్ని అలవరచుకొంటారు. అయితే, శాశ్వతంగా ఆనందంలో మునిగి ఉండే పరిపూర్ణుడు సైతం, హాస్య రసం లేకుండా ఉండడు. మరోలా చెప్పాలంటే, పరిపూర్ణత అంటే మానవత్వం లేకుండా ఉండడం కాదు, సాధారణ మానవుని స్థాయికి అతీతంగా ఉండడం; అనగా పరిపూర్ణత అంటే, మానవత్వంలో అంతర్లీనంగా ఉండే హేతుబద్ధత పూర్తిగా పరిణతి సాధించడమే.

Para_81.4

Perfection is man becoming God or God becoming man

Perfection does not belong to God as God, nor does it belong to man as man. Perfection is attained when man becomes God or when God becomes man. The finite being who is conscious of his being finite is obviously short of Perfection; but when he is conscious of being one with the Infinite, he is perfect. That is what happens when man gives up the illusion of being finite and attains Godhood by realizing his divinity. If by the Infinite one means that which is opposed to the finite or is separate from the finite and necessarily other than the finite, this Infinite is already limited by its being unable to assert itself in and through the finite. In other words, Perfection cannot belong to such an Infinite. The Infinite, therefore, has to discover its unlimited life in and through the finite without getting limited by this process.

'మానవుడు భగవంతుడు అవ్వడం' లేదా 'భగవంతుడు మానవుడు అవ్వడమే' పరిపూర్ణత అంటే

భగవంతుడు భగవంతుడిగా ఉండిపోవడంలో పరిపూర్ణత ఉండదు. అలాగే, మానవుడు మానవుడిగా ఉండిపోవడంలో పరిపూర్ణత ఉండదు. మానవుడు భగవంతుడు అయినప్పుడే లేదా భగవంతుడు మానవుడు అయినప్పుడే పరిపూర్ణత సాధింపబడుతుంది. తన పరిమితత్వం గురించిన ఎరుక కలిగి ఉన్న పరిమితుడు పరిపూర్ణతను ఇంకనూ సాధించనివాడే. అయితే, అనంతునితో తాను ఏకమయ్యాననే ఎరుక అతనికి కలిగినప్పుడు అతడు పరిపూర్ణుడు అవుతాడు. తన పరిమితత్వం అనే భ్రాంతిని వదిలిపెట్టి దివ్యత్వాన్ని తెలుసుకొని, భగవదనుభవాన్ని పొందినప్పుడు జరిగేది అదే. అనంతం యొక్క అర్థాన్ని తప్పనిసరిగా పరిమితం కంటే వేరైనదిగా –అనగా, పరిమితానికి వ్యతిరేకమైనదిగా గాని లేదా పరిమితానికి భిన్నమైనదిగా గాని

—— తీసుకున్నట్లయితే, అటువంటి అనంతం అనంతమే కాదు. ఎందుకంటే, అనంతత్వం పరిమితత్వం ద్వారా తనను తాను ధృవీకరించుకోవడంలో పరాజయం పొందింది కాబట్టి', అప్పటికే అది పరిమితమైపోయింది కాబట్టి.

Para_82.1

God's Perfection is revealed only when He manifests Himself as man. The conscious descent of God into the limited form of man is the Avatar. This again is a case of Perfection. Thus we have Perfection when the finite transcends its limits and realizes its infinity or when the Infinite gives up its supposed aloofness and becomes man. In both cases the finite and the Infinite do not stand outside each other. When there is a happy and a conscious blending of the finite and the Infinite, we have Perfection. Then we have the Infinite revealing itself through the finite without getting limited thereby and the finite transcending its sense of limitation in the full knowledge of its really being the revelation of the Infinite.

మరోలా చెప్పాలంటే, పరిపూర్ణత అనేది 'అటువంటి అనంతానికి' చెందినది కాదు. అందుచేత, అనంతం ఈ ప్రక్రియ ద్వారా పరిమితమైపోకుండా, తన అపరిమిత జీవనాన్ని కనుగొనాలి. భగవంతుడు మానవునిగా వ్యక్తమైనప్పుడు మాత్రమే అతని పరిపూర్ణత వెల్లడి అవుతుంది. భగవంతుడు పరిమిత మానవ రూపంలో ఎరుకతో దిగి రావడమే అవతారం అంటే. పరిపూర్ణత యొక్క మరో సందర్భం అవుతుంది. ఆ విధంగా, పరిమితం తన పరిమితులను అధిగమించి తన అనంతతను తెలుసుకున్నప్పుడు లేదా అనంతం 'కల్పితమే అయిన తన ఒంటరితనాన్ని' విడిచిపెట్టి మానవుడైనప్పుడు మనం పరిపూర్ణతను చూడగలం. ఈ రెండు సందర్భాలలోనూ పరిమితం మరియు అపరిమితం ఒక దానిని నుండి మరొకటి విడిగా ఉండవు. పరిమితం, అపరిమితం మధ్య ఆనందకరమైన మరియు ఎరుకతో కూడిన మేళవింపు ఉన్నప్పుడే, మనం పరిపూర్ణతను చూడగలం . అప్పుడు,

1. అపరిమితం తాను పరిమితం అయిపోకుండానే, పరిమితం ద్వారా తనను తాను వెల్లడి చేసుకొంటుంది.
2. తాను అనంతాన్ని అనే పూర్తి జ్ఞానంలో పరిమితం తన పరిమితత్వ భావనను అధిగమిస్తుంది.

The Life of the Spirit

జీవుడు గడిపే జీవితం

Page_83

Para_83.1

True karma-yoga

In true karma-yoga, or the life of perfect action, there is proper adjustment between the material and the spiritual aspects of life. In this type of life, consciousness is not fettered by mundane and material things, but at the same time it is not allowed to run away from everyday existence. The mind is not allowed to be immersed in the material life of gnawing wants, nor is it allowed to be merged in spiritual bliss. It (karma- yoga) is used to face and tackle the problems of life from the point of view of spiritual understanding.

నిజమైన కర్మ-యోగం

నిజమైన కర్మ-యోగంలో లేదా 'పరిపూర్ణమైన కర్మలను ఆచరించే' జీవితంలో, జీవితం యొక్క భౌతిక అంశాలు మరియు

ఆధ్యాత్మిక అంశాల మధ్య సరియైన సర్దుబాటు ఉంటుంది. అటువంటి జీవితంలో, చైతన్యాన్ని సంసారికమైన మరియు ప్రాపంచికమైన విషయాలు బంధించవు; కాని, అదే సమయంలో దైనందిన అస్తిత్వం నుండి పారిపోడానికి చైతన్యానికి అనుమతి ఉండదు. 'వేధించే కోరికలతో కూడిన ప్రాపంచిక జీవితంలో' మునిగిపోడానికీ మనస్సుకు అనుమతి ఉండదు, అలా అని అధ్యాత్మిక ఆనందంలో మునిగిపోడానికీ మనస్సుకు అనుమతి ఉండదు. జీవితంలో ఎదురయ్యే సమస్యలను ఆధ్యాత్మిక అవగాహన యొక్క దృష్టికోణంలో పరిష్కరించడానికి కర్మ-యోగం ఉపయోగపడుతుంది.

Para_83.2

Matter as pliable instrument for expression of spirit

Proper adjustment between the material and the spiritual aspects of life is not secured by giving equal importance to them. It is not secured by taking something from the material and something from the spiritual and then striking a balance between the two. The spirit must and ever will have an inviolable primacy over matter; however, the primacy is not expressed by avoiding or rejecting matter but rather by using it as an adequate vehicle for the expressions of the spirit. In intelligent adjustment matter has to play the role of a pliable instrument for the self-manifestation of the spirit and must not in any way become obtrusive in its own right. Just as a musical instrument is valuable only if it gives expression to the song of a musician and becomes a hindrance if it does not yield complete subservience, matter is valuable if it gives free and adequate expression to the creative flow of life and becomes an obstacle if it interferes with it.

భౌతికం అనేది, జీవుడు వ్యక్తమవ్వడం కోసం సులభంగా మలచుకోగల ఒక సాధనంగా ఉండాలి

జీవితంలో ప్రాపంచిక అంశాలకు మరియు ఆధ్యాత్మిక అంశాలకు సమానమైన ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా, వాటి మధ్య సరియైన సర్దుబాటు సాధించడం సాధ్యం కాదు. ప్రాపంచిక అంశాలనుండి కొన్నింటిని తీసివేయడం ద్వారా గాని లేదా ఆధ్యాత్మిక అంశాల నుండి కొన్నింటిని తీసివేయడం ద్వారా గాని, ఆ రెండింటి మధ్య సమతూకం సాధించడం సాధ్యం కాదు. జీవునికి, భౌతికం మీద తప్పనిసరిగా తిరుగులేని ఆధిపత్యం ఉండాలి, ఆ ఆధిపత్యం ఎప్పటికీ కొనసాగాలి కూడా. అయితే, భౌతికాన్ని తప్పించడం ద్వారా గాని లేదా తిరస్కరించడం ద్వారా గాని కాకుండా, భౌతికాన్ని జీవుని వ్యక్తీకరణలకు తగిన వాహకంగా వినియోగించడం ద్వారానే ఈ ఆధిపత్యం ప్రదర్శించబడాలి. తెలివైన సర్దుబాటులో, జీవుని స్వీయ వ్యక్తీకరణకు సులభంగా మలచుకోగల సాధనంగా భౌతికం ఉపయోగపడాలి. అంతేకాని, భౌతికం ఏ విధంగానూ అమర్యాదగా చొరబడకూడదు. ఒక సంగీతకారుని పాటలోని మాధుర్యాన్ని వ్యక్తం చేయడానికి తగినంత స్వేచ్ఛగా సహకరించినప్పుడే, ఒక సంగీత వాయిద్యానికి విలువ ఉంటుంది. అలా కాకుండా, పాటకు పూర్తిగా లోబడి ఉండకపోయినట్లయితే, అది చివరికి పాటకు ఆటంకంగా పరిణమిస్తుంది. అదే విధంగా, జీవితం యొక్క సృజనాత్మక ప్రవాహానికి తగిన వ్యక్తీకరణగా ఉన్నంతవరకే భౌతికానికి విలువ ఉంటుంది. అలా కాకుండా, ఆ ప్రవాహానికి అంతరాయం కలిగిస్తే, అది ఆటంకం అవుతుంది.

Page_84

Para_84.1

Spirituality requires subordination of matter, not rejection

Owing to the multifarious craving of the mind, matter has a tendency to assume importance for itself. For the drunkard wine is everything; for the greedy the hoarding of money is all-important; and for the flirt the chase of sensations is the supreme end of life. These are examples of how, through diverse cravings of the mind, matter becomes unduly obtrusive and perverts the

expressions of the spirit. The way to restore the dignity of the spirit is not to reject matter but to use it for the claims of the spirit.

అధ్యాత్మికతకు కావలసింది భౌతికాన్ని తిరస్కరించడం కాదు, భౌతికం జీవునికి లోబడి ఉండడమే

మనస్సు యొక్క బహువిధములైన కోరికల కారణంగా, భౌతికానికి 'తనకు తానుగా ప్రాముఖ్యతను సంతరించుకొనే' వైఖరి ఉంటుంది. త్రాగుబోతుకు సారాయే సర్వస్వం. దురాశాపరునికి (లోభికి) డబ్బు దాచడమే అతి ముఖ్యమైనది. ఒక విలాసవంతునికి 'ఇంద్రియ సుఖాలను తీర్చుకోడానికి ప్రాకులాడడమే' జీవిత పరమావధి. మనస్సులోని వివిధ కోరికల కారణంగా, భౌతికం (శరీరం) అనవసరంగా బరువైపోయి, జీవుని వ్యక్తీకరణలను ఎలా వక్రీకరిస్తుందో చూపే ఉదాహరణలు అనేకం ఉన్నాయి. జీవుని గౌరవాన్ని పునస్థాపితం చేయడానికి మార్గం, భౌతికాన్ని తిరస్కరించడం కాదు. దానిని జీవుని వ్యక్తీకరణలకు వినియోగించడమే.

Para_84.2

This is possible only when the spirit is free from all cravings and is fully conscious of its own true status. When this is achieved, an individual may have material goods but is not caught up in them. When necessary he may use them as means for the life of the spirit, but he is not allured by them nor does he become restless for them. He realizes that in themselves they do not constitute the real significance of life. He dwells in the material and social environment without any hankering for them and, being unattached, is able to convert them into spiritual life.

అన్ని రకాల కోరికల నుండి జీవుడు విముక్తి పొంది, తన నిజ హోదా గురించి పూర్తి ఎరుకను పొందినప్పుడే ఇది (జీవుని గౌరవం పునస్థాపించబడడం) సాధ్యమౌతుంది. ఇది సాధింపబడినప్పుడు, వ్యక్తి ప్రాపంచిక సంపదలను కలిగి ఉన్నప్పటికీ, అతడు వాటిలో చిక్కుకుపోడు. అవసరమైనప్పుడు, అతడు వాటిని సైతం జీవుని జీవితానికి మాధ్యమంగానే వాడతాడు. అంతేకాని అతడు వాటి వ్యామోహానికి లోనుకాడు, వాటి కోసం వ్యాకులపడడు. సంపదలు 'వాటంతట అవి' జీవిత పరమావధి కావని అతడు గ్రహిస్తాడు. అతడు భౌతికమైన మరియు సామాజికమైన వాతావరణంలోనే జీవిస్తాడు, కాని దాని పట్ల ఎటువంటి కాంక్ష లేకుండా జీవిస్తాడు. అలా అంటిపెట్టుకోకుండా జీవించడం ద్వారా, అతడు ఆ వాతావరణాన్నే ఆధ్యాత్మిక జీవనంగా మార్చివేయగలడు.

Para_84.3

Freedom of spirit expressed through dominion over matter

When once true adjustment between spirit and matter is secured, there is no phase of life that cannot be utilized for the expression of divinity. No longer is there any need to run away from everyday life and its tangles. The freedom of the spirit that is sought by avoiding contact with the world and retiring to a cave or to the mountains is a negative freedom.When such retirement is temporary and is meant to digest worldly experiences and develop detachment, it has its own advantages. It gives breathing time in the race of life. But when such retirement is grounded in fear of the world or lack of confidence in the spirit, it is far from helpful in the attainment of real freedom. Real freedom is essentially positive and must express itself through unhampered dominion of the spirit over matter. This is the true life of the spirit.

భౌతికం మీద ఆధిపత్యం ద్వారానే జీవుని స్వేచ్ఛ వ్యక్తమౌతుంది

ఒకసారి గనుక జీవునికి, భౌతికానికీ మధ్య నిజమైన సర్దుబాటు అలవడినట్లయితే, జీవితంలో 'దివ్యత్వాన్ని వ్యక్తం చేయడానికి ఉపయోగించలేని దశ' అంటూ ఏదీ ఉండదు. దైనందిన జీవితం నుండీ, దాని చిక్కులనుండీ పారిపోయే అవసరం ఇక ఎంత మాత్రమూ ఉండదు. కొండలలోనికి మరియు గుహాలలోనికి తరలిపోయి ప్రపంచంతో సంబంధం త్రెంచుకోవడం ద్వారా

పొందబడే జీవుని స్వేచ్ఛ ప్రతికూలమైనది మాత్రమే అవుతుంది. అయితే, అటువంటి విశ్రాంతి (ఏకాంతం) తాత్కాలికమైనదే ఆయినప్పుడు మరియు అది ప్రాపంచిక అనుభవాలను జీర్ణించుకోడానికి, నిస్సంగాన్ని అలవరచుకోడానికే ఉద్దేశింపబడినప్పుడు, దాని ప్రయోజనాలు దానికుంటాయి. జీవితం అనే పరుగు పందెంలో అది ఊపిరి పీల్చుకోడానికి సమయం ఇస్తుంది. కాని, అదే విశ్రాంతికి కారణం 'ప్రపంచం మీద భయమో' లేదా ఆత్మవిశ్వాసం లేకపోవడమో అయినట్లయితే, అది (అటువంటి విశ్రాంతి) నిజమైన స్వాతంత్ర్యాన్ని పొందడానికి ఏ విధంగానూ సహాయం చేయలేదు. నిజమైన స్వాతంత్ర్యం ప్రధానంగా సానుకూలమైనదే. భౌతికం మీద జీవుడు ఆధిపత్యం చూపడం ద్వారా అది తనను తాను తప్పనిసరిగా వ్యక్తపరచుకోవాలి. జీవుని నిజమైన జీవితం అంటే ఇదే.

Para_84.3

Spirituality covers the whole of life

The life of the spirit is the expression of Infinity and, as such, knows no artificial limits. True spirituality is not to be mistaken for an exclusive enthusiasm for some fad. It is not concerned with any "ism." When people seek spirituality apart from life, as if it had nothing to do with the material world, their search is futile. All creeds and cults have a tendency to emphasize some fragmentary aspect of life, but true spirituality is total in its outlook. The essence of spirituality does not consist in a specialized or narrow interest in some imagined part of life but in a certain enlightened attitude to all the various situations that obtain in life. It covers and includes the whole of life. All the material things of this world can be made subservient to the divine game; and when they are thus subordinated, they become auxiliary to the self-affirmation of the spirit.

ఆధ్యాత్మికత మొత్తం జీవితాన్ని ఆవరించి ఉంటుంది

'జీవుని జీవితం' అనంతత యొక్క వ్యక్తీకరణయే కనుక, దానికి కృత్రిమమైన హద్దులు తెలియవు. నిజమైన ఆధ్యాత్మికత అంటే, ఏదో ఒక 'వ్యామోహం(వేలంవెర్రి) పట్ల ఒక ప్రత్యేకమైన ఉత్సాహాన్ని కలిగి ఉండడంగా' పొరపడకూడదు. ఆధ్యాత్మికతకు నిర్దిష్టమైన ఎలాంటి సిద్ధాంతంతోనూ పనిలేదు. జీవితంతో సంబంధం లేకుండా ఆధ్యాత్మికతతను అన్వేషిస్తే, అనగా 'ఆధ్యాత్మికతకు భౌతిక ప్రపంచంతో సంబంధం లేదనే భావనలో' ప్రజలు అన్వేషించినప్పుడు వారి అన్వేషణ నిరుపయోగం అవుతుంది. అన్ని మతాలు మరియు మత విధానాలు జీవితాన్ని వేర్వేరు ముక్కలుగా చేసి, ఒక నిర్దిష్టమైన విభాగం మీదే దృష్టి సారించే వైఖరిని కలిగి ఉంటాయి. కాని 'నిజమైన ఆధ్యాత్మికత', జీవితం పట్ల సమగ్రమైన దృక్పథం కలిగి ఉంటుంది. 'జీవితంలోని ఊహాజనితమైన ఒక ప్రత్యేక విభాగానికి సంబంధించి ఒక ప్రత్యేకమైన లేదా సంకుచితమైన ఒక ఆసక్తిని కలిగి ఉండడం' అనేది ఆధ్యాత్మికత యొక్క సారాంశం కాదు. కాని, జీవితంలో ఎదురయ్యే వివిధ పరిస్థితులన్నింటి పట్ల ఒక నిర్దిష్టమైన జ్ఞానోదయ వైఖరిని (ఆధ్యాత్మిక ఎరుకతో కూడిన వైఖరి) కలిగి ఉండడమే ఆధ్యాత్మికత యొక్క సారాంశం అంటే.ఆధ్యాత్మికత యావత్ జీవితాన్నే ఆవరించి ఉంటుంది మరియు తనలో ఇముడ్చుకొని ఉంటుంది. ఈ ప్రపంచానికి సంబంధించిన భౌతిక విషయాలన్నింటినీ దైవీ క్రీడ యొక్క అధీనంలో ఉండేటట్టు చేయవచ్చును. అలా చేసినప్పుడు, ఆ భౌతిక విషయాలే జీవుని స్వీయ-ధృవీకరణకు దోహదపడతాయి.

Page_85

Para_85.1

Body not necessarily hindrance to spiritual life

The value of material things depends upon the part they play in the life of the spirit. In themselves they are neither good nor bad. They become good or bad according to whether they help or hinder the manifestation of divinity through them. Take, for example, the place of the physical body in the life of the spirit. It is a mistake to set up an antithesis between "flesh" and "spirit." Such contrast almost inevitably ends in an unqualified condemnation of the body. The body obstructs spiritual fulfillment only if it is pampered as having claims in its own right. Its proper function is rightly understood as ancillary to spiritual purposes.

శరీరం, ఆధ్యాత్మిక జీవనానికి ఆటంకం అవ్వాల్సిన అవసరం లేదు

భౌతిక విషయాల విలువ, జీవుని జీవితంలో అవి పోషించే పాత్ర మీద ఆధారపడి ఉంటుంది. భౌతిక విషయాలు, వాటంతట అవి మాంచివి కాదు లేదా చెడ్డవి కావు. దివ్యత్వం ఆవిష్కరింపబడడానికి అవి (భౌతిక విషయాలు) సహాయపడ్డాయా? లేక ఆటంకపరిచాయా? అనే దానిని బట్టి, అవి మంచివి అయినా అవుతాయి లేదా చెడ్డవి అయినా అవుతాయి. ఉదాహరణకు, జీవుని జీవితంలో భౌతిక శరీరం యొక్క స్థానాన్ని తీసుకుందాం. "శరీరానికి", "జీవునికి" మధ్య ఒక విరోధ భావాన్ని నెలకొల్పడం పొరపాటే అవుతుంది. అటువంటి విరోధ భావన 'శరీరాన్ని పూర్తిగా ఖండించడంతోనే' ఇంచుమించు ముగుస్తుంది. శరీరాన్ని గనుక దానికిష్టమైనట్టుగా అతి గారాబం చేసినప్పుడు మాత్రమే, అది ఆధ్యాత్మిక సాఫల్యతకు అవరోధం అవుతుంది. 'ఆధ్యాత్మిక ప్రయోజనాలకు సహాయకారిగా ఉండడమే శరీరం యొక్క పని' అని అర్థం చేసుకొంటే దానిని సరిగా అర్థం చేసుకున్నట్టే.

Para_85.2

The rider needs a horse if he is to fight a battle, though the horse can become an impediment if it refuses to be completely submissive to his will. In the same way, the spirit needs to be clothed in matter if it is to come into full possession of its own possibilities, although the body can at times become a hindrance if it refuses to be compliant with the requirements of the spirit. If the body yields to the claims of the spirit as it should, it is instrumental in bringing down the kingdom of heaven on earth. It becomes a vehicle for the release of divine life; and when it subserves this purpose, it might aptly be called the temple of God on earth.

ఒక రౌతుకు యుద్ధం చేయడంలో గుర్రం అవసరం అవుతుంది. అయితే, అదే గుర్రం అతనికి పూర్తిగా లొంగి ఉండడానికి నిరాకరించినట్లయితే, అది ఒక అవరోధం కాగలదు. అదే విధంగా, జీవుడు తన సామర్థ్యాలన్నింటినీ తన స్వాధీనంలోకి తెచ్చుకోవాలంటే, అది శరీరాన్ని ధరించాలి. శరీరం జీవుని అవసరాలకు అనుగుణంగా ఉండడానికి తిరస్కరించినట్లయితే, ఒక్కోసారి శరీరం అవరోధమే కాగలదు. శరీరం జీవునికి లొంగిపోయినట్లయితే (అది తప్పకచేయాల్సిన పని ఆదే), ఈ భూమి మీద స్వర్గాన్ని దించడానికి అది ఒక సాధనమౌతుంది. అప్పుడది దైవీ జీవనం విడుదల అవ్వడానికి ఒక వాహకమౌతుంది. శరీరం అలా ఈ ప్రయోజనాన్ని నెరవేర్చినప్పుడు, దానిని 'ఈ భూమి మీద భగవంతుని మందిరం'గా పిలవడం సముచితంగా ఉంటుంది.

Para_85.3

Science, art, politics can serve spiritual ends

Since the physical body and other material things can be used for the life of the spirit, true spirituality does not take any hostile attitude toward them but seeks expression in and through them. Thus a perfected person does not look down upon things of beauty or works of art, attainments of science or achievements of politics. Things of beauty can be degraded by being made objects of craving or jealous and exclusive possessiveness; works of art can often be used to augment and exploit egoism and other human frailties. The attainments of science can be used for mutual destruction, as in modern wars; political enthusiasm without spiritual insight can

perpetuate social and international chaos. But all these can also be rightly handled and spiritualized. Things of beauty can become the source of purity, happiness, and inspiration; works of art can ennoble and raise the consciousness of people. The attainments of science can redeem humanity from unnecessary suffering and handicaps; political action can be instrumental in establishing a real brotherhood of humanity. The life of the spirit does not consist in turning away from worldly spheres of existence but in reclaiming them for the divine purpose-which is to bring love, peace, happiness, beauty, and spiritual Perfection within the reach of everyone.

శాస్త్ర విజ్ఞానం, కళ, రాజకీయం- ఇవి కూడా ఆధ్యాత్మిక ప్రయోజనాలను నెరవేర్చగలవు

భౌతిక శరీరం మరియు ఇతర ప్రాపంచిక విషయాలు జీవుని జీవితానికి ఉపయోగపడగలవు కాబట్టి, నిజమైన ఆధ్యాత్మికత వాటి పట్ల విరోధభావం కలిగి ఉండదు, మరియు వాటిద్వారా వ్యక్తీకరణనే కోరుకొంటుంది. ఆ విధంగా, పరిపూర్ణుడైన వ్యక్తి అందమైన వస్తువులను గాని, కళాకృతులను గాని, విజ్ఞాన శాస్త్ర విజయాలను గాని చిన్న చూపు చూడడు. తీవ్రమైన వాంఛ లేదా అసూయ లేదా 'అన్నీ తనవే అయి ఉండాలి' అనే వికారాల వలన అందమైన విషయాలు విలువను కోల్పోతాయి. కళాకృతులు తరచుగా 'అహాన్ని మరియు ఇతర మానవ బలహీనతలను పెంచడానికే' ఉపయోగపడవచ్చును. ఆధునిక యుద్ధాలలో జరుగుతున్నట్టుగా, విజ్ఞానశాస్త్ర విజయాలను పరస్పర వినాశనానికి ఉపయోగించవచ్చును. అలాగే ఆధ్యాత్మిక అంతఃదృష్టి లేని రాజకీయ ఉత్సాహం సామాజికంగాను మరియు అంతర్జాతీయంగానూ సంక్షోభం కొనసాగేలా చేయవచ్చును. అయితే వీటన్నింటినీ (శాస్త్ర విజ్ఞానం, కళ, రాజకీయం) సక్రమంగా ఉపయోగించవచ్చును. అంతేకాకుండా వాటిని ఆధ్యాత్మికమైనవిగా చేయవచ్చును కూడా. అందమైన వస్తువులు స్వచ్ఛతకు, ఆనందానికి మరియు స్ఫూర్తికి కారణం కాగలవు. కళాకృతులు ప్రజల చైతన్యాన్ని ఉన్నతీకరించగలవు మరియు ఉద్ధరించగలవు. విజ్ఞాన శాస్త్ర విజయాలు అనవసరమైన బాధల నుండి మరియు కష్టాల నుండి మానవాళికి విమోచనం కలిగించవచ్చును. అలాగే, మానవులలో నిజమైన సోదరభావాన్ని నెలకొల్పడానికి 'రాజకీయ చర్య' ఒక సాధనంగా ఉపయోగపడవచ్చును. జీవుని జీవితం, ప్రాపంచిక అస్తిత్వాల నుండి దూరంగా జరగడంలో ఉండదు, వాటిని దైవీ ప్రయోజనం కోసం సంస్కరించడంలోనే ఉంటుంది. ప్రేమను, శాంతిని, ఆనందాన్ని, అందాన్ని మరియు ఆధ్యాత్మిక పరిపూర్ణతను ప్రతివానికీ అందుబాటులోకి తేవడమే ఆ దైవీ ప్రయోజనం.

Page_86

Para_86.1

Detachment does not mean indifference

However, those who would live the life of the spirit must remain detached in the midst of worldly things without becoming cold or indifferent to them. Detachment should not be misunderstood as lack of appreciation. It is not only compatible with the true evaluation of things but is its very condition. Craving creates delusion and prevents right perception. It nourishes obsessions and sustains the feeling of dependence upon external objects. Detachment promotes right understanding and facilitates perception of the true worth of things without making consciousness dependent upon external objects.

నిస్సంగం(వైరాగ్యం) అనగా అలక్ష్యం చేయడం (ఉదాసీనత) కాదు

అయితే, జీవాత్మ జీవనాన్ని జీవిస్తున్న వారు, ప్రాపంచిక విషయాల మధ్య ఉంటూనే, వాటి పట్ల విముఖత గాని లేదా ఉదాసీనత గాని లేకుండా ఉండాలి. ఒక విషయం పట్ల నిస్సంగం కలిగి ఉండడం అంటే, ఆ విషయం పట్ల 'అవగాహన లేకపోవడం' అని పొరపడకూడదు. నిస్సంగం అనేది విషయాల నిజ విలువను అంచనా వేయడానికి అనుకూలంగా ఉండడమే కాకుండా, అలా

‘అంచనా వేయడం’ నిస్సంగం యొక్క ఒక నిబంధనయే అవుతుందికూడా. ‘తీవ్రమైన కోరిక’ భ్రమను సృష్టిస్తుంది; సరియైన అవగాహనను నిరోధిస్తుంది; ‘మనస్సును ఒకే విషయం పదే పదే పీడించే’ వికారాన్ని పెంచి పోషిస్తుంది, మరియు బాహ్య వస్తువల మీద ఆధారపడే భావనను కూడా పెంచి పోషిస్తుంది. అలా కాకుండా నిస్సంగము, బాహ్య వస్తువుల మీద చైతన్యం ఆధారపడకుండానే సరియైన అవగాహన కలగడానికి మరియు విషయాల నిజ విలువను గ్రహించడానికి దోహదపడుతుంది.

Para_86.2

To see things as they are is to grasp their real significance as parts of the manifestation of the One Life, and to see through the veil of their apparent multiplicity is to be free from the insistent obsession for anything in its imagined isolation and exclusiveness. It is a life of positive freedom in which the spirit infuses itself into matter and shines through it without submitting to any curtailment of its own claims.

విషయాలను ‘ఉన్నవి ఉన్నట్టు చూడడం’ అంటే, ఆ విషయాలన్నింటినీ ఒకే జీవితం యొక్క వ్యక్తీకరణలోని భాగాలుగా తెలుసుకొని, వాటి ప్రాముఖ్యతను గ్రహించడం. ఆలాగే, బయటకు కనిపించే ‘వాటి బహుళత్వం’ అనే ముసుగు ద్వారా చూడడం అంటే, ఊహలో మాత్రమే ఉనికి కలిగి ఉండే ‘ఏదేని ఒక విషయం యొక్క వేర్పాటుతనం మరియు ప్రత్యేకత’ అనే తీవ్రమైన భావం నుండి విడుదల పొందడం. అది సకారాత్మకమైన ఒక స్వేచ్ఛా జీవితం. ఆ జీవితంలో జీవాత్మ, శరీరంలోనికి చొచ్చుకొనిపోతుంది మరియు తన ఆధిపత్యాన్ని తగ్గనీయకుండా శరీరం ద్వారానే ప్రకాశిస్తుంది.

Para_86.3

True spirituality is comprehensive

The things and the happenings of this earthly existence are looked upon as extraneous only until they are engulfed in the advancing tide of comprehensive spirituality. When once they find their right place in the scheme of life, each of them is seen to participate in the symphony of creation. Then spirituality does not require a separate or exclusive expression; it does not become degraded by being concerned with the ordinary physical, intellectual, and emotional needs of people. The life of the spirit is a unified and integral existence that does not admit of exclusive or unrelated compartments.

నిజమైన ఆధ్యాత్మికత సమగ్రమైనది

భూసంబంధమైన అస్తిత్వానికి సంబంధించిన విషయాలు మరియు సంఘటనలు ‘సమగ్రమైన ఆధ్యాత్మికత అనే పురోగమిస్తున్న కెరటాలలో మునిగిపోనంతవరకే,’ పరస్పరం సంబంధం లేనివిగా కనిపిస్తాయి. జీవిత ప్రణాళికలో ఆ విషయాలకు సముచిత స్థానాన్ని ఇచ్చినప్పుడు, ప్రతి విషయమూ సృష్టి అనే స్వర సమ్మేళనంలో పాలు పంచుకొంటుంది. అప్పుడు ఆధ్యాత్మికతకు భిన్నమైన లేదా వేరైన వ్యక్తీకరణ అవసరం లేదు; ప్రజల సామాన్యమైన అవసరాలను అనగా శారీరకమైన, బుద్ధిపరమైన, భావోద్వేగపరమైన అవసరాలను పట్టించుకున్నంత మాత్రం చేత అది ‘పతనమైపోయినట్టు’ కాదు. ‘జీవుని జీవితం’ ఏకీకృతమైన మరియు సమగ్రమైన ఒకే అస్తిత్వం; దానిలో ప్రత్యేకమైన లేదా పరస్పరం సంబంధం లేని విభాగాలకు అవకాశం ఉండదు.

Page_87

Para_87.1

Divine love a creative and dynamic response to environment

The life of the spirit is an unceasing manifestation of divine love and spiritual understanding, and

both these aspects of divinity are unrestricted in their universality and unchallengeable in their inclusiveness. Thus divine love does not require any special type of context for making itself felt. It need not await some rare moments for its expression, nor is it on the lookout for somber situations that savor of special sanctity. It discovers its expression in every incident and situation that might be passed over by an unenlightened person as too insignificant to deserve attention.

దైవీ ప్రేమ అనేది పరిసరాలకు అనుగుణంగా ఉండే సృజనాత్మకమైన, క్రియాశీలమైన ఒక ప్రతిస్పందనయే

'జీవుని జీవితం' దైవీప్రేమ మరియు ఆధ్యాత్మిక అవగాహన యొక్క ఎడతెగని వ్యక్తీకరణయే. దివ్యత్వానికి చెందిన ఈ రెండు అంశాలు, వాటి సార్వజనీనతలో అపరిమితమైనవి మరియు అన్నింటినీ తమలో ఇముడ్చుకోవడంలో సాటిలేనివి. ఆ విధంగా, దైవీ ప్రేమను అనుభూతి పొందాలంటే, ఒక ప్రత్యేకమైన సందర్భం అక్కరలేదు. దాని వ్యక్తీకరణ కోసం కొన్ని అరుదైన క్షణాల కోసం వేచి చూడాల్సిన అవసరం లేదు. ప్రత్యేకమైన పవిత్రతను ఆస్వాదించే విచారకర పరిస్థితుల కోసం దైవీప్రేమ నిరీక్షించదు. 'శ్రద్ధ కనబరచడానికి ప్రాముఖ్యత లేని విషయంగా' జ్ఞానోదయం కాని ఒక వ్యక్తి పట్టించుకోకుండా విడిచిపెట్టేసే ప్రతి సంఘటనలోను, మరియు పరిస్థితిలోను దైవీప్రేమ తన వ్యక్తీకరణను కనుగొంటుంది.

Para_87.2

Ordinary human love is released only under suitable conditions. It is a response to certain types of situations and is relative to them. But divine love, which springs from the source within, is independent of stimuli. It is released, therefore, even in circumstances that would be looked upon as unfavorable by those who have tasted only human love. If there is lack of happiness or beauty or goodness in those by whom a Perfect Master is surrounded, these very things become for him the opportunity to shower his divine love on them and to redeem them from the state of material or spiritual poverty. His everyday responses to his worldly environment become expressions of dynamic and creative divinity, which spreads itself and spiritualizes everything he puts his mind to.

సాధారణ మానవ ప్రేమ అనువైన పరిస్థితులలో మాత్రమే విడుదల చేయబడుతుంది. అది కొన్ని రకాల పరిస్థితులకు ప్రతిస్పందన మాత్రమే, మరియు అది పరిస్థితులకు అనుగుణంగానే ఉంటుంది. కాని, ఆంతరిక మూలం నుండి పెల్లుబికి వచ్చే దైవీ ప్రేమకు ప్రేరణలతో సంబంధం ఉండదు. అందువల్ల, కేవలం మానవ ప్రేమను మాత్రమే రుచి చూసినవారు 'ప్రతికూల పరిస్థితులుగా' భావించే పరిస్థితులలో సైతం, దైవీ ప్రేమ విడుదల అవుతుంది. సద్గురువును ఆశ్రయించినవారిలో ఆనందం లేదా సౌందర్యం లేదా మంచితనం లోపించినప్పుడు, ఈ పరిస్థితులే (పైన ఉదహరించిన పరిస్థితులే) వారి మీద అతడు తన దైవీ ప్రేమను కురిపించడానికి, భౌతికమైన లేదా ఆధ్యాత్మికమైన పేదరికం నుండి వారికి విమోచనం కలిగించడానికి ఒక అవకాశంగా మారతాయి. ప్రాపంచిక పర్యావరణం పట్ల అతని దైనందిన ప్రతిస్పందనలే 'దివ్యత్వం యొక్క చైతన్యవంతమైన మరియు సృజనాత్మకమైన వ్యక్తీకరణలు అవుతాయి. దివ్యత్వం దానంతట అదే వ్యాపిస్తుంది, మరియు సద్గురువు తన మనస్సును లగ్నం చేసిన ప్రతి వస్తువునూ అది అధ్యాత్మికపరమైనదిగా మార్చేస్తుంది.

Para_87.3

Spiritual understanding not born of blind imitation

Spiritual understanding, which is the complementary aspect of the life of the spirit, must be distinguished from worldly wisdom, which is the quintessence of the conventions of the world. Spiritual wisdom does not consist in the unquestioning acceptance of the ways of the world. The ways of the world are almost always the collective effect of the actions of materially inclined people. Worldly people consider something to be right and make it right for persons of similar inclination.

Therefore the blind following of conventions does not necessarily secure wise action. The life of the spirit cannot be a life of uncritical imitation; it must have its basis in the true understanding of values.

అధ్యాత్మిక అవగాహన అనేది 'గుడ్డిగా అనుకరించడం' నుండి పుట్టదు

జీవాత్మ యొక్క జీవితానికి పరిపూరక అంశమైన ఆధ్యాత్మిక అవగాహనను, ప్రపంచ సంప్రదాయాలకు సారాంశమైన ప్రాపంచిక జ్ఞానం నుండి వేరైనదిగా గుర్తించాలి. ఆధ్యాత్మిక జ్ఞానం అంటే, ప్రపంచ యొక్క తీరులను ప్రశ్నించకుండా గుడ్డిగా అంగీకరించడం కాదు. ప్రపంచం వైపు మొగ్గుచూపే వ్యక్తుల చేతల యొక్క సమిష్టి ప్రభావమే ప్రపంచం యొక్క తీరుగా ఎప్పుడూ చెలామణి అవుతుంది. ప్రాపంచిక జనులు ఏదేని ఒకదానిని సరియైనదిగా పరిగణించి, తమవంటి వైఖరినే గల ఇతరుల కూడా దానిని సరియైనదిగా పరిగణింపజేస్తారు. కనుక, సంప్రదాయాన్ని గుడ్డిగా అనుసరించేవారి చేతలు తప్పనిసరిగా వివేకవంతమైనవిగా ఉండాలని లేదు. జీవుని జీవితం, 'ఎటువంటి విమర్శ లేకుండానే' గుడ్డిగా అనుకరించే జీవితం కాజాలదు. జీవుని జీవితానికి 'విలువల పట్ల నిజ అవగాహన' ఆధారమై ఉండాలి.

Selfless Service

నిస్వార్థ సేవ

Page_89

Para_89.1

Karma-yogi avoids chaotic activity as well as inaction

The *karma-yogi* avoids the chaotic activity of selfish desires as well as the apparent inaction of total non-wanting. He leads a life of selfless service, in which there is not the slightest alloy of any personal motive and which furthers the release of divinity in all phases of life. It is very important that service, even when it is utterly selfless, be guided by spiritual understanding; for self- less service, when unintelligently handled, often creates chaos and complications. Many good persons are ceaselessly active in public causes through social institutions. But what does that activity lead to? For every problem it solves, it often creates ten other problems owing to the unforeseen and uncontrollable side results of such activity. Worldly people try to counteract evil through opposition, but in doing so they often unconsciously become authors of other evils.

కర్మ-యోగి గందరగోళంతో కూడిన కార్యాచరణను, అలాగే నిష్క్రియను కూడా వర్జిస్తాడు (విడిచిపెట్టేస్తాడు)

కర్మయోగి, స్వార్థపూరితమైన కోరికలకు చెందిన అస్తవ్యస్తమైన కార్యాచరణను వర్జిస్తాడు. అలాగే ఏ కోరికలూ లేనటువంటి నిష్క్రియనూ వర్జిస్తాడు. అతడు నిస్వార్థ సేవతో కూడిన జీవితాన్ని గడుపుతాడు. అటువంటి జీవితం 'ఇసుమంత స్వార్థ ప్రయోజనం' చేత కూడా కలుషితం కాదు మరియు అది జీవితంలోని అన్ని దశలలోనూ దివ్యత్వాన్ని విడుదల చేస్తుంది. 'సేవ అనేది ఎంత నిస్వార్థమైనది అయినా సరే, అది ఆధ్యాత్మిక అవగాన యొక్క మార్గదర్శకత్వంలోనే చేయబడాలి' అనేది అతి ప్రధానమైనది. ఎందుకంటే, అట్టి నిస్వార్థ సేవ తెలివి లేకుండా నిర్వహింపబడినప్పుడు, తరచూ సంక్షోభాన్ని, చిక్కులను సృష్టిస్తుంది కాబట్టి. సామాజిక సంస్థల ద్వారా ప్రజాసేవలో చురుకుగా ఎడతెగకుండా పాల్గొనే మంచివారు ఎందరో ఉన్నారు. కాని అటువంటి కార్యాచరణ ఎక్కడికి దారితీస్తుంది? అటువంటి సేవ ఫలితంగా 'ముందుగా ఊహించలేని మరియు

అదుపుచేయలేని' అనేక ఉప-పర్యవసానాలు ఏర్పడతాయి. ఆ పర్యవసానాల కారణంగా, అటువంటి సేవ పరిష్కరింప జూసే ప్రతి సమస్యా, పది క్రొత్త సమస్యలను సృష్టిస్తుంది. ప్రపంచ జనులు 'వ్యతిరేకించడం ద్వారా చెడును ఎదుర్కోవాలని' ప్రయత్నిస్తారు. కాని, అలా చేయడం ద్వారా వారు మరిన్ని ఇతర చెడుల సృష్టిస్తారు.

Para_89.2

Unintelligent service creates chaos and complications

Suppose a group of ants has climbed onto the body of an individual, and one of them bites him. He might instinctively want to punish the ant by killing it; but if he were to strike it with his hands he might, in so doing, kill many other ants that were in no way involved in the biting. In trying to secure justice against one ant, he is thus inevitably drawn into an activity that means injustice to many other ants. The person who is drawn into the vortex of public life through a generous impulse, without having mastered the art of pure service, finds himself in a similar situation. He may be selfless, but his actions create chaos instead of harmony because he has not learned how to render real and effective service without creating complications. If action is to be a pure blessing for the universe, it must be born of consummate understanding of life. Those who come into contact with me should develop true understanding of life and cultivate that type of service which creates no complications.

తెలివిలేని సేవ గందరగోళాన్ని మరియు చిక్కులను సృష్టిస్తుంది

ఉదాహరణకు, చీమలు గుంపుగా ఒక వ్యక్తి దేహం మీదకు ప్రాకి, వాటిలో ఒక చీమ ఆ వ్యక్తిని కుట్టింది అనుకుందాం. కుట్టిన చీమను చంపి దానిని శిక్షించాలని సహజంగానే ఆ వ్యక్తి అనుకుంటాడు. కాని, అతడు తన చేతులతో ఆ చీమను కొట్టి చంపడానికి ప్రయత్నించినప్పుడు, ఆ వ్యక్తిని కుట్టిన సంఘటనతో ఏ మాత్రం సంబంధం లేని అనేక ఇతర చీమలను కూడా అతడు చంపవచ్చును. ఇక్కడ, ఒక చీమ విషయంలో న్యాయం పొందడం కోసం చేసే ప్రయత్నంలో, అతడు అనేక చీమలకు అన్యాయం చేసే పరిస్థితిలోకి అనివార్యంగా లాగబడ్డాడు. 'స్వచ్ఛమైన సేవ' అనే కళలో ప్రావీణ్యం సంపాదించకుండా, కేవలం ఉదారమైన స్ఫూర్తితో ప్రజాజీవితం అనే సుడిగుండంలో చిక్కుకున్న వ్యక్తి యొక్క పరిస్థితి ఇలాగే ఉంటుంది. అతడు నిస్వార్ధపరుడే కావచ్చును. చిక్కులు సృష్టించకుండా నిజమైన, సమర్ధవంతమైన సేవ చేయడం ఎలాగో నేర్చుకోలేదు కాబట్టి, అతని చేతలు సామరస్యానికి బదులు గందరగోళాన్నే సృష్టిస్తాయి. కర్మ అనేది విశ్వానికి ఒక స్వచ్ఛమైన వరంగా ఉండాలంటే, జీవితం గురించిన పూర్తి అవగాహన నుండి అది పుట్టాలి. నా సాంగత్యంలోనికి వచ్చిన వారు జీవితం పట్ల నిజ అవగాహనను పెంపొందించుకోవాలి మరియు క్రొత్త చిక్కులను సృష్టించనటువంటి సేవా భావాన్ని అలవరచుకోవాలి.

Page_90

Para_90.1

Selfless service based upon understanding

When service is rendered in a selfless spirit, it always benefits the karma-yogi, although he himself does not do it for the sake of any reward or result. There is no doubt that even when he renders selfless service unintelligently he derives some spiritual benefit thereby; but in doing so he cannot avoid causing much unnecessary suffering to others. However, when he renders selfless service with spiritual understanding, it not only confers spiritual benefit upon himself but also promotes the material and spiritual well-being of others involved. Selfless service must be based upon understanding if it is to be an unmixed boon for *all* concerned.

నిస్వార్థ సేవ అనేది అవగాహన మీద ఆధారపడి ఉంటుంది

సేవను గనుక నిస్వార్థమైన స్ఫూర్తితో చేసినట్లయితే, అది ఎప్పుడూ కర్మ-యోగికి లాభం చేకూరుస్తుంది. అయితే, కర్మయోగి ప్రతిఫలం కోసం గాని లేదా ఫలితం కోసం గాని అలా సేవలో పాల్గోడు. అతడు తెలివి లేకుండా నిస్వార్థ సేవ చేసినా కూడా, తత్ఫలితంగా అతడు ఎంతో కొంత ఆధ్యాత్మిక ప్రయోజనాన్ని పొందుతాడు అనడంలో సందేహం లేదు. అయితే, అలా చేయడం ద్వారా ఇతరులకు అనవసరమైన బాధను కలిగించడాన్ని నివారించలేడు. అయితే, అవగాహనతో కూడిన నిస్వార్థ సేవ చేసినప్పుడు, అది చేసేవానికి ఆధ్యాత్మిక ప్రయోజనం చేకూర్చడమే కాకుండా, సంబంధించిన ఇతర వ్యక్తుల ఆధ్యాత్మిక సంక్షేమానికి సైతం దోహదపడుతుంది. నిస్వార్థ సేవ, సంబంధించిన *వారందరికీ* ఒక అచ్చమైన వరం అవ్వాలంటే, అది తప్పనిసరిగా అవగాహన మీద ఆధారపడి ఉండాలి.

Para_90.2

Apparent service may really be disservice

That which is looked upon as service by ordinary persons might, under special circumstances, be considered as disservice by a Perfect Master; for he has an unerring knowledge of the situation and a deeper grasp of its spiritual demands. Hence, though it is normally an undeniable act of service to give food to those who are needy, there may be some qualifying circumstances, which in a particular situation require that the needy person should not be given food for his own good. The tendency to beg for food as charity creates undesirable sanskaras; and in feeding a person who comes to you with this tendency, you may help him to increase the burden of such sanskaras. So, though you may appear to do him good by offering food, you may in reality be successful only in binding him further. Though it may not have been your motive to crush him under your obligations, you may in actuality be doing nothing else when you are charitable, not through understanding but through habit.

పైకి సేవగా కనిపించే కార్యం నిజానికి అపకారం చేయవచ్చును

సామాన్య జనులు సేవగా పరిగణించే కార్యం, కొన్ని ప్రత్యేక పరిస్థితులలో, 'అపకారం' చేసేదిగా ఒక సద్గురువు చేత పరిగణింపబడవచ్చును. దానికి కారణం, సద్గురువుకు పరిస్థితికి సంబంధించి దోషరహితమైన జ్ఞానం ఉంటుంది మరియు ఆధ్యాత్మిక అవసరాల గురించి మరింత లోతైన అవగాహన ఉంటుంది కాబట్టి. సాధారణంగా, అవసరం ఉన్నవారికి ఆహారం ఇవ్వడం అనేది కాదనలేని సేవాకార్యమే అయినప్పటికీ, 'అవసరంలో ఉన్న వ్యక్తి శ్రేయస్సు కోరి అతనికి ఆహారం ఇవ్వకుండా ఉండడమే మంచిది' అనే కొన్ని ప్రత్యేక పరిస్థితులు ఉంటాయి. 'ఆహారం కోసం బిచ్చమెత్తే వైఖరి' అవాంఛనీయమైన సంస్కారాలను సృష్టిస్తుంది. అటువంటి వైఖరితో నిన్ను ఆశ్రయించేవారికి ఆహారం ఇవ్వడం ద్వారా, సంస్కారాల భారాన్ని పెంచడంలో అతనికి నీవు దోహదపడినవాడవు అవుతావు. కనుక, ఆహారం ఇవ్వడం ద్వారా అతనికి నీవు మంచి చేస్తున్నట్టే పైకి కనిపించినప్పటికీ, నిజానికి అతని బంధనాలను మరింత పెంచడంలోనే నీవు విజయవంతమవుతావు. అలా అతణ్ణి సంస్కారాల భారం క్రింద అణగదొక్కెయ్యడం నీ ఉద్దేశ్యం కాకపోయినప్పటికీ, అవగాహన ద్వారా కాకుండా, అలవాటు ద్వారా చేసే దాన ధర్మాల ఫలితం వాస్తవానికి అదే అవుతుంది.

Para_90.3

What applies to the above instance of giving food also applies to the dispensation of many other things-tangible and intangible. And though from the narrower point of view a thing may definitely seem to be nothing but service for the recipient, it may, from the higher point of view, be a definite

act of disservice to him. Just as what is nourishing to the healthy may be poison to the sick, what is good for people generally may be evil for some particular person. Hence intelligent charity requires profound understanding of the spiritual needs of the situation.

ఆహారం దానం చేయడానికి వర్తించే పై ఉదాహరణ, కనిపించే (భౌతికమైన) విషయాల వితరణకు మరియు కనిపించని (అగోచరమైన) విషయాల వితరణకు సైతం వర్తిస్తుంది. సంకుచిత దృష్టితో చూస్తే, గ్రహీతకు కచ్చితంగా అది సేవ గానే అనిపించినప్పటికీ, ఉన్నత దృష్టితో చూసినప్పుడు మాత్రం అది అతనిపట్ల చేసిన అపకారమే అవుతుంది. ఒకే ఆహారం, ఆరోగ్యవంతునికి పోషణ కలిగించవచ్చును, రోగులకు మాత్రం విషతుల్యంగా పరిణమించవచ్చును. అలాగే, ప్రజలకు సాధారణంగా మేలు చేసే ఒక విషయం, కొంతమంది ప్రత్యేకమైన వ్యక్తులకు అపకారం చేయవచ్చును. కనుక, తెలివైన దానానికి, పరిస్థితి యొక్క ఆధ్యాత్మిక అవసరాల పట్ల లోతైన అవగాహన ఉండాలి.

Page_91

Para_91.1

Even unintelligent service confers spiritual benefit

All this should only make people more careful and discriminating in their service. It need not discourage their spirit of selfless service. It is true that only a Perfect Master can be unerring in gauging the spiritual demands of any situation; but it would be a pity if those who cannot be so sure about their judgment withheld their spontaneous urge for selfless service lest they might unwittingly render a disservice. Even when a person renders selfless service unintelligently, he always derives spiritual benefit through it.

తెలివిలేని సేవ సైతం ఆధ్యాత్మిక ప్రయోజనాన్ని చేకూరుస్తుంది

ఈ వివరణ అంతా, సేవ చేసేటప్పుడు ప్రజలు మరింత జాగ్రత్తగాను, విచక్షణతోను వ్యవహరించేలా దోహదం చేయాలి. ఇది, వారి లోని సేవా స్ఫూర్తిని నిరుత్సాహపరచ వలసిన అవసరం లేదు. ఒక పరిస్థితి యొక్క ఆధ్యాత్మిక అవసరాన్ని ఒక సద్గురువు మాత్రమే కచ్చితంగా అంచనా వేయగలడు అనేది నిజం. కాని, 'తాము చేసేది సరియైనదా? కాదా?' అని కచ్చితంగా నిర్ణయించుకోలేని కారణంగా, 'తాము అనుకోకపోయినా సరే, అపకారం చేస్తామేమో' అని సంశయిస్తూ, స్వతస్సిద్ధంగా తమలో పెల్లుబికి వచ్చే నిస్వార్ధ సేవ గురించిన ప్రేరణను నిలిపివేయడం విచారించవలసిన విషయమే. ఒక వ్యక్తి తెలివిలేని నిస్వార్ధ సేవ చేసినప్పటికీ, అతడు ఎల్లప్పుడూ ఆద్యాత్మిక ప్రయోజనాన్ని పొందుతాడు.

Para_91.2

Service rendered with utter detachment

In fact, from the spiritual point of view, the real danger in service lies more in the possibility of your rendering it from a false motive than in making a mistake about the spiritual demands of the situation. If you render service in order to oblige a person and if you feel proud of doing it, you are not only doing spiritual harm to the recipient of your service but also to yourself. If, while serving, you take delight in it and develop pride in doing a good thing, you are getting attached to your act and thereby binding yourself. Just as one may get bound by an iron or a golden chain, so also a person can get spiritually bound by his attachment to evil or good deeds. Hence the way to remain free from karma is to remain completely detached in service.

పూర్తి నిస్సంగ భావంతో చేసే సేవ

వాస్తవానికి, ఆధ్యాత్మిక దృష్టి కోణం నుండి చూసినప్పుడు, సేవలో నిజమైన ప్రమాదం—— పరిస్థితి యొక్క ఆధ్యాత్మిక అవసరాలను అంచనా వేయడంలో చేసే పొరపాటులో కంటే, 'ఒక తప్పుడు ఉద్దేశ్యంతో సేవ చేసే అవకాశంలోనే' ఉంది. ఒక వ్యక్తికి ఉపకారం చేసే ఉద్దేశ్యంతో నీవు అతనికి సేవ చేసి, అలా –చేసినందుకు గర్వపడినట్లయితే, నీవు సంబంధిత వ్యక్తికే కాకుండా నీకు నీవు కూడా ఆద్యాత్మికంగా హాని చేసుకుంటావు. సేవ చేసేటప్పుడు నీవు ఆనందించి, ఒక గొప్ప పని చేసినందుకు గర్వాన్ని పెంచుకున్నట్లయితే, నీవు నీ పనికి అంటిపెట్టుకుపోతున్నావని, తద్వారా నిన్ను నీవు బంధనాలకు గురి చేసుకుంటున్నావని అర్థం. ఒక వ్యక్తిని ఇనుప గొలుసుతోనూ బంధించవచ్చును, లేదా బంగారు గొలుసుతో సైతం బంధించవచ్చును. అదే విధంగా, ఒక వ్యక్తి తన మంచి పనులకు అంటిపెట్టుకోవడం ద్వారా గాని లేదా చెడు పనులకు అంటిపెట్టుకుపోవడం ద్వారా గాని ఆధ్యాత్మికంగా బంధనాలకు గురి కావచ్చును. కనుక, కర్మ నుండి విముక్తి పొందాలనుకుంటే, పూర్తి నిస్సంగ భావనతో సేవ చేయాలి.

Para_91.3

The consciousness that "I am obliging someone" is the first to occur during the process of serving; but it can be annulled by the contrary thought, "I am obliged by being given this opportunity of serving." This latter thought facilitates the attitude of detachment and secures freedom from the bondage of good actions. Service based upon comprehensive understanding is not only selfless and adjusted to the spiritual demands of the recipient but is rendered with complete detachment. Such service takes the aspirant to the goal most rapidly.

సేవ అనే ప్రక్రియలో మొట్ట మొదట కలిగే భావం (ఎరుక) "నేను ఒకరికి ఉపకారం చేయడం ద్వారా అతన్ని ఋణగ్రస్తుని చేస్తున్నాను". అయితే, "నాకు ఇలా సేవ చేయడం అనే అవకాశాన్ని ఇవ్వడం ద్వారా నేనే అతనికి ఋణపడి ఉన్నాను" అనే విరుద్ధమైన ఆలోచన దానికి విరుగుడు అవుతుంది. ఈ రెండో ఆలోచన నిస్సంగ వైఖరిని ప్రోత్సహిస్తుంది మరియు మంచి కర్మలు కలిగించే బంధనాల నుండి విముక్తిని ప్రసాదిస్తుంది. సమగ్రమైన అవగాహన మీద ఆధారపడిన సేవ, నిస్వార్థంగా ఉంటుంది మరియు అది సేవలందుకొనేవాని అవసరాలకు తగినట్టుగా సర్దుబాటు చేసుకొంటుంది. అంతే కాదు, అది పూర్తి నిస్సంగ భావనతో చేయబడుతుంది కూడా. అటువంటి సేవ సాధకుణ్ణి గమ్యానికి అత్యంత వేగంగా చేరుస్తుంది.

Para_91.4

True service begins after realization

The value of service depends upon the kind of good secured through it. Ministering to the bodily needs of others is service; cultivation of the intellect of others is service; feeding the hearts of people is service; satisfying the aesthetic requirements of society is service. All these forms of service are not of the same value, even if they are all accompanied by a spirit of selflessness. The kind of well-being that is sought through service will depend upon the vision of the person, and one who has the clearest perception of the final good will be in a position to render the most important and valuable type of service. Those who have not found the supreme Truth are incapable of this highest type of service. Their service cannot have the same value for creation as the service of a person who has arrived at finality in spiritual understanding. In a sense, true service begins after Realization.

భగవదనుభవం పొందిన తరువాతే నిజమైన సేవ మొదలవుతుంది

సేవ యొక్క విలువ, దాని ద్వారా సమకూరే మేలును బట్టి ఉంటుంది. ఇతరుల శారీరక అవసరాలను తీర్చడం కూడా సేవ అనిపించుకుంటుంది. ఇతరుల మేధస్సును పెంపొందించడం కూడా ఒక సేవయే. ప్రజల హృదయాలకు అవసరమైన ఆహారాన్ని సమకూర్చడం సేవయే. సమాజం యొక్క సౌందర్య అవసరాలను తీర్చడం కూడా సేవయే. ఈ సేవా రూపాలన్నీ, అవి నిస్వార్థమైన

స్ఫూర్తితో చేయబడినప్పటికీ, ఒకే విలువను కలిగి ఉండవు. సేవ ద్వారా కలుగ జేయాలనుకున్న మేలు, సేవ చేసే వ్యక్తి యొక్క దృష్టి మీద ఆధారపడి ఉంటుంది. స్పష్టమైన అవగాహన ఉన్న వ్యక్తి, అత్యంత ముఖ్యమైన మరియు విలువగల రకానికి చెందిన సేవను అందించే స్థితిలో ఉంటాడు. పరమ సత్యాన్ని ఇంకనూ కనుగొనలేని వారికి ఇటువంటి సేవ చేసే సామర్థ్యం ఉండదు. అందుచేత అలాంటి వారు సృష్టికి చేసే సేవ, ఆధ్యాత్మిక అవగాహనలో అంత్యదశకు చేరుకొన్న వ్యక్తి చేసే సేవతో సరితూగదు. ఒక భావంలో, నిజమైన సేవ భగవదనుభవం తరువాతే మొదలవుతుంది.

Page_92

Para_92.1

Serving Master facilitates enlightenment

Nevertheless, the spirit of service that is invariably present in aspirants and good persons can be harnessed and creatively utilized for spiritual purposes if it is allied with the work of a Master. The Master serves the whole universe out of the finality of his infinite consciousness, and those who serve the Master and obey him also have their share in his universal work. Their service has the advantage of his wisdom and insight. Willing participation in the work of the Master not only raises the value of service but creates the best opportunities for spiritual enlightenment. Service originating in the instructions of the Master is second in importance only to the service rendered by the Master himself.

గురువును సేవించడం జ్ఞానోదయానికి దోహదపడుతుంది

అయినప్పటికీ, సాధకులలోనూ మరియు మంచివారిలోనూ తప్పనిసరిగా కనిపించే సేవాస్ఫూర్తిని, గురువు యొక్క పనితో అనుసంధానం చేసినట్లయితే, దానిని ఆధ్యాత్మిక ప్రయోజనాల కోసం సృజనాత్మకంగా వినియోగించవచ్చును. గురువు 'తన అనంత చైతన్యం యొక్క అత్యున్నత స్థితి నుండి' యావత్ విశ్వాన్నీ సేవిస్తాడు. గురువును సేవించేవారు మరియు అతనికి విధేయత చూపేవారు కూడా గురువు యొక్క విశ్వ కార్యంలో భాగస్వాములౌతారు. వారి సేవకు గురువు యొక్క వివేకం మరియు అంతఃదృష్టి సహాయపడతాయి. గురువు యొక్క విశ్వకార్యంలో ఇష్టపూర్వకంగా పాల్గొంటే, అది సేవ యొక్క విలువను పెంచడమే కాకుండా, (సాధకుని) ఆధ్యాత్మిక వికాసానికి అత్యుత్తమ అవకాశాలను సృష్టిస్తుంది. గురువు యొక్క ఆదేశాలనుండి పుట్టిన సేవకంటే, ఉత్తమమైనది సాక్షాత్తు గురువు నేరుగా చేసే సేవ మాత్రమే.

Para_92.2

Service free from attachment to results

For most persons the idea of service is inextricably bound with securing certain definite results in the objective world. For them service consists in the removal of human suffering or illiteracy or other difficulties and handicaps that thwart the flourishing of individual or social life. This is the type of service rendered by aspirants, politicians, social reformers, and other good people. Though this type of service is of immense spiritual importance, it is in its very nature unending. In spite of what any individual might attain in these fields, there always remains much that is to be achieved. Therefore, as long as the idea of service is thus tied to the idea of results, it is inevitably fraught with a sense of incompleteness. There can be no realization of Infinity through the pursuit of a never-ending series of consequences. Those who aim at sure and definite results through a life of service have an eternal burden on their minds.

ఫలితాలతో ముడిపడి ఉండని సేవ

చాలామంది విషయంలో, సేవాభావం అనేది దృశ్యమాన ప్రపంచంలో కొన్ని నిర్దిష్ట ఫలితాలను సాధించడంతో విడదీయలేనంతగా ముడిపడి ఉంటుంది. మానవుల బాధను లేదా నిరక్షరాశ్యతను లేదా వ్యక్తిగతమైన లేదా సామాజికమైన జీవితం వర్ధిల్లడానికి ఆటంకంగా ఉండే ఇతర ఇబ్బందులను నిర్మూలించడమే వారికి సేవ అంటే. సాధకులు, రాజకీయవేత్తలు, సంఘ సంస్కర్తలు, ఇతర మంచి వ్యక్తులు చేసే సేవ ఇటువంటిదే. ఈ విధమైన సేవ ఆధ్యాత్మికంగా అపారమైన ప్రాముఖ్యతను కలిగి ఉన్నప్పటికీ, స్వభావ రీత్యా దీనికి అంతం అనేది ఉండదు. ఈ రంగాలలో ఏ వ్యక్తి అయినా, ఎంత సాధించినా సరే, సాధించవలసినది ఇంకా చాలా మిగిలి ఉంటూనే ఉంటుంది. కనుక, సేవాభావాన్ని ఫలితాలతో ముడిపెట్టినంత కాలం, ఆ సేవలో 'అసంపూర్ణ భావన' అనివార్యంగా నిండి ఉంటుంది. అంతమంటూ లేని ఫలితాల పరంపరను వెంటాడడం ద్వారా, అనంతతనను పొందడం ఎప్పటికీ సాధ్యం కాదు. సేవా జీవితం నుండి కచ్చితమైన ఫలితాలను పొందాలనే లక్ష్యం గలవారి మనస్సులు నిత్య భారాన్ని మోస్తూనే ఉంటాయి.

Page_93

Para_93.1

Service after Realization

On the other hand, service that comes after realization of the Truth is a spontaneous expression of spiritual understanding of the true nature of the Self. And though it also brings about important results in the objective world, it is in no way complicated by any longing for them. The sun shines because it is its nature to do so and not because it wants to achieve something through shining. In the same way, the God-realized person also lives a life of self-offering because of the basic structure of the divine life that is at the heart of Reality and not because he longs to achieve anything. His life is not a reaching out toward something with the hope of some kind of attainment. He does not seek enrichment through attainments but is already established in the fullness of the realization of the Infinite. The overflow of his being is a blessing to life in other forms and actually brings about their upliftment from the material as well as the spiritual point of view. As his own happiness is grounded in the realization of the Divinity within him, it does not suffer any diminution due to the imperfection or suffering of life in other forms; and his consciousness is not tinged by the ache of something unrealized.

భగవదనుభవం పొందిన తరువాత చేసే సేవ

మరోప్రక్క, సత్యానుభవం పొందిన తరువాత చేయబడే సేవ 'స్వస్వరూపం యొక్క నిజ స్వభావం గురించిన ఆధ్యాత్మిక అవగాహనను' సహజసిద్ధమైన వ్యక్తీకరించడమే అవుతుంది. అటువంటి సేవ కూడా వస్తు ప్రపంచంలో ముఖ్యమైన ఫలితాలనే తెస్తుంది, అయినప్పటికీ ఫలితాల గురించి ఆకాంక్ష లేకపోవడంతో అటువంటి సేవ ద్వారా ఎటువంటి ఇబ్బందులు సృష్టింపబడవు. సూర్యుడు, 'ప్రకాశించడం తన స్వభావం' కాబట్టి ప్రకాశిస్తాడు. అంతేకాని దేనినో ఆశించి అలా ప్రకాశించడు. అదే విధంగా, భగవదనుభవాన్ని పొందిన వ్యక్తి కూడా 'స్వీయ-సమర్పణ' జీవితాన్ని గడుపుతాడు. దానికి కారణం, సత్యం యొక్క హృదయంలో ఉండే 'మౌలికమైన దైవీ జీవితం యొక్క నిర్మాణమే' కాని, దేనినైనా సాధించాలని అతనిలో ఉండే ఆకాంక్ష కాదు. అతని జీవితం దేనినో సాధించే ఆశతో ఏదో ఒక దిశగా సాగదు. అతడు ఏదో సాధించడం ద్వారా సుసంపన్నుడు కావాలని కోరుకోడు. ఎందుకంటే, అతడు అనంతత యొక్క అనుభవంలో అప్పటికే సంపూర్ణంగా సుస్థాపితమై ఉన్నాడు కాబట్టి. 'అతని ఉనికి యొక్క ప్రవాహం' ఇతర జీవ రూపాలకు ఒక దీవెన వంటిది. వాస్తవానికి అది భౌతిక మరియు ఆధ్యాత్మిక దృష్టికోణంలో

‘వారికి ఉన్నతిని ప్రసాదిస్తుంది’. అతని ఆనందం యొక్క పునాది అతని లోపల ఉన్న దివ్యత్వంలోనే ఉంది కాబట్టి, ఇతర రూపాల జీవితంలో ఉండే అపరిపూర్ణత లేదా బాధ వల్ల ఆ ఆనందం ఏ మాత్రమూ తగ్గిపోదు, మరియు సత్యానుభావం లేని ఏ వస్తువూ కూడా అతని చైతన్యానికి రవంత నొప్పికూడా కలిగించలేదు.

Para_93.2

There is thus a vast gulf between service before the realization of the Truth and service after realizing it. The life of the Man-God is a life of service; it is a perpetual offering to other forms of his own Self. This service, which is characteristic of the life of a God-realized person, is fundamentally different from service found in the lives of those who have not realized the Truth.

ఆ విధంగా, భగవదనుభవానికి ముందు చేసే సేవకు మరియు భగవదనుభవం పొందిన తరువాత చేసే సేవకు మధ్య విస్తారమైన అగాధం ఉంటుంది. ఒక సద్గురువు యొక్క జీవితం ఒక సేవామయ జీవితమే. తన స్వస్వరూపం యొక్క రూపాలే అయిన ఇతర రూపాలకు నిత్య అర్పణయే అతని జీవితం. భగవదనుభవం పొందిన వ్యక్తి యొక్క జీవిత లక్షణం అయిన ఈ సేవ, భగవదనుభవాన్ని ఇంకనూ పొందని వ్యక్తుల జీవితాలలో కనిపించే సేవకు మౌలికంగా భిన్నమైనది.

The Avenues to Understanding

ఆధ్యాత్మిక అవగాహనకు దారితీసే మార్గాలు

Page_94

Para_94.1

Spirit not understood through mind

The different avenues that lead to spiritual understanding can be understood best through an initial distinction between spirit and matter. In order to understand matter we have material means, and in order to understand the spirit we have spiritual means. Matter is understood through the mind or the intellect working upon data given through the different senses, but spirit can be understood only through the spirit itself. This highest form of understanding, in which the spirit enjoys Self-knowledge without using any instrument or medium, is very rare and most difficult to attain. The best approach for the understanding of the spirit is through the heart and not through themind.

మనస్సు ద్వారా జీవుడు అర్థం చేసుకోబడడు

జీవునికి మరియు భౌతికానికి మధ్య గల ప్రాథమిక వ్యత్యాసాన్ని అర్థం చేసుకోవడం ద్వారా ఆధ్యాత్మిక అవగాహనకు దారితీసే విభిన్న మార్గాలను అత్యుత్తమంగా అర్థం చేసుకోవచ్చును. భౌతికాన్ని అర్థం చేసుకోడానికి మనకు భౌతిక మాధ్యమాలు ఉన్నాయి. అలాగే, జీవుణ్ణి అర్థం చేసుకోడానికి మనకు ఆధ్యాత్మిక మాధ్యమాలు ఉన్నాయి. ఇంద్రియాల ద్వారా సేకరింపబడిన సమాచారం మీద పనిచేయడం ద్వారా భౌతికాన్ని మనస్సు అర్థం చేసుకుంటుంది. కాని జీవుడు ‘జీవుని ద్వారా మాత్రమే’ అర్థం చేసుకొబడతాడు. ‘ఏ సాధనాన్ని గాని లేదా ఏ మాధ్యమాన్ని గాని ఉపయోగించకుండానే జీవుడు స్వస్వరూప జ్ఞానాన్ని అనుభవించగల అత్యున్నత స్థాయికి చెందిన అవగాహనను సాధించడం’ అనేది చాలా అరుదుగానే సంభవిస్తుంది మరియు అది కష్టసాధ్యం కూడా. జీవుణ్ణి అవగాహన చేసుకోడానికి అత్యుత్తమ విధానం హృదయం ద్వారానే కాని, మనస్సు ద్వారా

కాదు.

Para_94.2

Concepts of mind toward matter inadequate for spirit

The mind is accustomed to work upon material things, and its driving power for this intellectual understanding of material objects is derived from lusts and cravings. When mind is turned toward spiritual problems, it tackles them along lines it is accustomed to; and in so doing, mind uses concepts it has invented for the intellectual understanding of material things. However, this approach to understanding spiritual problems is doomed to fail, because all concepts that the intellect evolves for knowledge of material things are inadequate for understanding the spirit. It is like trying to see through the ears or hear with the eyes. If the mind tries to understand the spirit independently of the heart, it is bound to use analogues from the material world; and this inevitably leads to the spirit being looked upon as an object of the mind, which it is not.

'భౌతికాన్ని అవగాహన చేసుకోడానికి మనస్సు పెంపొందిచుకున్న భావనలు' జీవుణ్ణి అవగాహన చేసుకోడానికి సరిపోవు

భౌతికపరమైన విషయాల మీద ప్రభావం చూపడం మనస్సుకు అలవాటు. మనస్సు, భౌతికపరమైన వస్తువుల మీద మేధోపరమైన అవగాహన పొందడానికి అవసరమైన చోదకశక్తిని వివిధ రకాల వ్యామోహాలనుండి మరియు వాంఛలనుండి పొందుతుంది. మనస్సును ఆధ్యాత్మిక సమస్యల పరిష్కారం వైపుకు మరల్చినప్పుడు, అది దానికి అలవాటైన రీతిలోనే ఆ సమస్యలను పరిష్కరించడానికి ప్రయత్నిస్తుంది. అనగా, భౌతిక విషయాలను మేధోపరంగా అవగాహన చేసుకోడానికి పెంపొందించిన భావనలనే ఉపయోగిస్తుంది. అయితే, ఆధ్యాత్మిక సమస్యలను అవగాహన చేసుకోవడంలో ఈ విధానం విఫలమౌతుంది. దానికి కారణం, భౌతిక విషయాలను అవగాహన చేసుకోడానికి మేధస్సు అభివృద్ధి చేసుకున్న భావనలన్నీ, జీవుణ్ణి అర్థం చేసుకోడానికి సరిపోవు. అది చెవులతో చూడడానికి ప్రయత్నించడం వంటిది లేదా కళ్ళతో వినడానికి ప్రయత్నించడం వంటిది. మనస్సు గనుక హృదయంతో సంబంధం లేకుండా జీవుణ్ణి అవగాహన చేసుకోడానికి ప్రయత్నిస్తే, అది తప్పనిసరిగా భౌతిక ప్రపంచానికి చెందిన పోలికలనే ఉపయోగించక తప్పదు. అప్పుడు, జీవుడు అనివార్యంగా మనస్సుకు సంబంధించిన వస్తువుగానే చూడబడతాడు. అయితే, అది నిజం కాదు కదా!

Page_95

Para_95.1

Conflict between mind and heart

As contrasted with the method of the mind-which has its foundation in sensations and proceeds through inference and proofs to conclusions-there is the more direct method of the heart. The heart intuitively grasps the values that are progressively realized in the life of an individual as he goes through the diverse experiences of the world, and as his attention is centered on arriving at spiritual understanding. In the life of most persons the mind and the heart are at loggerheads, and the conflict between the two creates confusion.

మనస్సుకు, హృదయానికి మధ్య సంఘర్షణ

మనస్సు యొక్క విధానానికి చెందిన పునాది ఇంద్రియ జ్ఞానంలో ఉంటుంది మరియు అది ఊహ ద్వారాను, రుజువుల ద్వారాను నిర్ధారణ దశ వైపుకు సాగుతుంది. దానితో పోల్చి చూసినప్పుడు, హృదయం యొక్క విధానం మరింత సూటిగా ఉంటుంది. వ్యక్తి, ప్రపంచం యొక్క భిన్న అనుభవాల ద్వారా సాగుతూ, మరియు ఆధ్యాత్మిక అవగాహన పొందడం మీద దృష్టిని లగ్నం

చేసినప్పుడు, తన జీవితంలో క్రమంగా అనుభవంతో తెలుసుకొనే విలువలను, అతని హృదయం అనుభూతి ద్వారానే గ్రహిస్తుంది. చాలామంది వ్యక్తుల జీవితంలో, మనస్సు మరియు హృదయం ఒకదానితో ఒకటి విభేదించుకుంటాయి. ఈ సంఘర్షణ గందరగోళాన్ని సృష్టిస్తుంది కూడా

Para_95.2

The heart, which in its own way feels the unity of life, wants to fulfill itself through a life of love, sacrifice, and service. It is keen about giving instead of taking. It derives its driving power from the inmost spiritual urge, expressing itself through the immediate intuitions of the inner life. It does not care about the proofs or intellectual corroborations that the mind seeks while dealing with material objects. In its objective handling of the material world, mind is saturated with experiences of multiplicity and separateness and therefore feeds the egocentric tendencies that divide humanity and make it selfish and possessive. But the heart, feeling in its inner experiences the glow of love, has glimpses of the unity of the spirit and thus seeks expression through self-giving tendencies that unite humanity and make it selfless and generous. Therefore, there is necessarily a conflict between the inner voice and the deliverances of the intellect, which are based upon the apparent and superficial aspects of life.

హృదయం, తన సొంత మార్గంలో 'జీవితం యొక్క ఐక్యతను' అనుభూతి పొందుతూ ప్రేమ, త్యాగం, సేవల ద్వారా తనను తాను సాఫల్యం చేసుకోవాలని కోరుకొంటుంది. హృదయం 'స్వీకరించడానికి బదులు ఇవ్వడానికే' ఆసక్తి కనబరుస్తుంది. మిక్కిలి లోపల ఉండే ఆధ్యాత్మిక ప్రేరణ నుండే, హృదయం తన చోదక శక్తిని పొందుతుంది మరియు ఆంతరిక జీవితం యొక్క తక్షణ అంతరాత్మ ప్రబోధం ద్వారా అది వ్యక్తమవుతుంది. భౌతిక వస్తువులతో వ్యవహరించేటప్పుడు మనస్సు కోరే రుజువులను మరియు మేధోపరమైన ధృవీకరణలను హృదయం పట్టించుకోదు. భౌతిక ప్రపంచంతో వస్తుపరంగా వ్యవహరించేటప్పుడు, మనస్సు అనేకత్వానికి చెందిన మరియు వేర్పాటుతనానికి చెందిన అనుభవాలతో నిండిపోతుంది. కనుక, మనస్సు మానవాళిని విభజించి, వారిని స్వార్థపరులుగా చేసే అహంకార ధోరణులకు మరింత బలం చేకూరుస్తుంది. అయితే హృదయం మాత్రం, తన ఆంతరిక అనుభవాలలో ప్రేమ వెలుగును అనుభూతి చెందుతున్న కారణంగా, 'జీవుని ఏకత్వం' యొక్క క్షణకాల దర్శనాన్ని పొందుతూ ఉంటుంది; తద్వారా మానవాళిని ఐక్యం చేసి, వారిలో నిస్వార్థతను మరియు ఉదారతను పెంచే త్యాగమయ ధోరణుల ద్వారా తాను వ్యక్తం కావాలని కోరుతుంది. కనుక, అంతర్వాణికీ మరియు కేవలం బయటకు కనిపించే, పైపై విషయాల మీద మాత్రమే ఆధారపడే బుద్ధి యొక్క ప్రకటనలకూ మధ్య తప్పనిసరిగా సంఘర్షణ ఉంటుంది.

Para_95.3

Mind craves assurance or conviction

When the mind encroaches upon the province of the heart, it does so by requiring assurance or conviction as a precedent condition that must be fulfilled before there is a release of love. But love is nothing if it is not spontaneous. It cannot be a conclusion of reasoning. It is not a fruit of the spirit or of bargaining. If you want to be certain about the object of love before giving your love, it is only a form of calculating selfishness. Many persons, for example, want to be convinced of my divinity in order to be able to love me. That is to say, they want me to give them objective proofs of my spiritual status by performing miracles. Conviction of this type is often a hindrance rather than a help in releasing the highest form of love-which is utterly indifferent to what it might receive from the object of love.

మనస్సు భరోసాను లేదా దృఢ విశ్వాసాన్ని తీవ్రంగా కోరుతుంది

హృదయం యొక్క రాజ్యం లోనికి మనస్సు చొరబడినప్పుడు, ముందుగా నెరవేర్చవలసిన ఒక షరతును మనస్సు నిర్దేశిస్తుంది. అదేమిటంటే, ప్రేమ విడుదలకు ముందుగా 'తనకు భరోసా ఇవ్వాలి లేదా తనకు దృఢవిశ్వాసం కలిగించాలి' అని. అప్రయత్నంగా ఉద్భవించకపోయినట్లయితే, అది ప్రేమే కాదు. ప్రేమ అనేది తర్కం ద్వారా నిర్ణయం చేసే ఒక తీర్మానం కాదు. అది స్ఫూర్తి యొక్క ఫలం కాదు లేదా బేరసారాలాడి సాధించేదీ కాదు. నీవు గనుక ప్రేమించడానికి ముందు 'ప్రేమించే వస్తువు కచ్చితంగా ఇలా ఉండాలి' అని నిర్ధారణను కోరితే, అది స్వార్థాన్ని లెక్కించే రూపాలలో ఒకటి అవుతుందంతే. ఉదాహరణకు, నన్ను ప్రేమించగలందులకై 'ముందుగా నా దివ్యత్వం పట్ల వారికి దృఢ విశ్వాసం కలిగించాలని' అని చాలా మంది కోరుకుంటారు. అనగా, అద్భుతాలు చేయడం ద్వారా నా ఆధ్యాత్మిక హోదాను నేను రుజువు చేయాలని వారు కోరతారు. 'ప్రియతముడు ప్రతిఫలంగా ఏమి ఇస్తున్నాడు' అనే దానిని పట్టించుకోని అత్యున్నత రూపంలోని ప్రేమ యొక్క విడుదలకు, ఈ రకమైన దృఢ విశ్వాసం సహాయకారిగా ఉండదు సరికదా, ప్రతిబంధకంగా ఉంటుంది కూడా.

Page_96

Para_96.1

Intellectual conviction hinders spontaneous love

When the mind seeks conviction or corroboration (through objective proofs and miracles as an aid to spiritual understanding), it is encroaching upon the sphere that properly belongs to the heart. Conviction and corroboration become important when a person desires guarantees for securing certain definite and tangible results in the objective world. Even if we suppose that a person is intellectually convinced of the existence of God by means of miracles or some such objective data, this will not necessarily release his heart. The allegiance he might perhaps give to God as a result of such cold revelation will be either through fear or through a sense of duty. Love in which there is no sense of restraint cannot be born of a conviction that is based upon things accessible to the mind. And where there is no love, there is no bliss or beauty of being. In fact, God's nature as the Ocean of Love cannot be grasped by the mind. God has to be known through love and not through an intellectual search for miracles.

మేధోపరమైన దృఢవిశ్వాసం 'స్వతస్సిద్ధమైన ప్రేమకు' అవరోధం అవుతుంది

మనస్సు, దృఢవిశ్వాసాన్ని లేదా ధృవీకరణను (ఆధ్యాత్మిక అవగాహనకు సహాయపడేలా వస్తుపరమైన రుజువులు, అద్భుతాల ద్వారా) కోరినప్పుడు, అది న్యాయంగా హృదయానికే చెందిన పరిధిలోనికి చొరబడుతుంది. ఒక వ్యక్తి, ఈ వస్తు ప్రపంచంలో కొన్ని నిర్దిష్టమైన మరియు స్పష్టమైన ఫలితాలను పొందడానికి భరోసా కోరుతున్నప్పుడు, దృఢవిశ్వాసం మరియు ధృవీకరణలు ప్రాధాన్యతను సంతరించుకుంటాయి. ఒకవేళ ఒక వ్యక్తి అద్భుతాలు లేదా అటువంటి ఏదో ఒక 'వస్తుసంబంధమైన రుజువుల' ద్వారా 'భగవంతుడు ఉన్నాడు' అనే మేధోపరమైన దృఢవిశ్వాసాన్ని పొందాడు అనుకున్నా కూడా, దానిని తప్పనిసరిగా అతని హృదయం ఒప్పుకోవాలని లేదు. బహుశా, అటువంటి 'పూర్తి ఇష్టం లేని విశ్వాసం' ద్వారా అతడు భగవంతుని పట్ల చూపే విధేయతకు కారణం 'భయం' కావచ్చును లేదా 'నెరవేర్చవలసి ఒక విధి' కావచ్చును. మనస్సుకు సాధ్యమయ్యే విషయాల మీద ఆధారపడిన దృఢవిశ్వాసం నుండి అవరోధాలెరుగని ప్రేమ పుట్టదు. ప్రేమలేని చోట, ఆనందం గాని లేదా అందం గాని ఉండదు. వాస్తవానికి, 'స్వభావరీత్యా భగవంతుడు ప్రేమ మహాసాగరుడు' అనే విషయాన్ని మనస్సు గ్రహింపజాలదు. భగవంతుడు ప్రేమ ద్వారా తెలుసుకోబడాలి తప్ప, అద్భుతాల కోసం మేధోపరమైన అన్వేషణ చేయడం ద్వారా కాదు.

Para_96.2

That is the reason why I do not perform miracles for those who are closest and dearest to me. I would rather have no following than use miracles for convincing others of my divinity. It is true that, while loving me, people often do have spiritual experiences that were hitherto unknown to them; and these experiences help them in the further opening of their hearts. But they are not meant to feed the mental craving for intellectual conviction, and they should not be regarded as the goal.

నాకు అత్యంత సన్నిహితంగా ఉండేవారి కోసం, అలాగే నాకు అత్యంత ప్రియమైన వారి కోసం నేనెప్పుడూ అద్భుతాలు చేయకుండా ఉండడానికి కారణం ఇదే. నా దివ్యత్వాన్ని ఇతరులచేత ఒప్పించడం కోసం అద్భుతాలను ఉపయోగించడం కంటే, నాకు అసలు అనుచరులు లేకపోవడమే మేలు. నన్ను ప్రేమిస్తున్నప్పుడు, కొంతమంది ప్రేమికులకు 'అప్పటివరకూ వారు ఎరగని ఆధ్యాత్మిక అనుభవాలు తరచూ కలుగుతుంటాయి' అనేది నిజమే. వారి హృదయాలను మరింతగా తెరవడానికి ఈ అనుభవాలు ఉపయోగపడతాయి. అటువంటి అద్భుతాలు, 'మేధోపరమైన దృఢ విశ్వాసం పొందాలనే తీవ్రమైన వాంఛకు' బలం చేకూర్చడానికి ఉద్దేశించినవి కావు. అలాగే, వాటిని గమ్యం గానూ పరిగణించకూడదు.

Para_96.3

Spirit glimpsed only through heart

When a person has his eye on the results of actions instead of being concerned solely with their intrinsic worth, he is trying to tackle spiritual problems through the mind alone and, in doing so, is interfering with the proper functioning of the heart. Mind wants to have all kinds of things and therefore seeks objective proofs, convictions, and assurances. This demand of the mind fetters the spontaneous outflow of love, which at once depends upon and furthers true spirituality. You cannot love through the intellect. What you may get through the mind is a *theory* of love, but not love itself. The kind of knowledge that certain types of yogis have attained through their minds is merely intellectual and dry. It cannot give them the spiritual bliss that characterizes the life of love.

'జీవుణ్ణి క్షణకాలమైనా దర్శించడం' హృదయానికి మాత్రమే సాధ్యం

ఒక వ్యక్తి, తన దృష్టిని 'తన చర్యల వాస్తవ యోగ్యత మీద కాకుండా, వాటి ఫలితాల మీదే' సారించినప్పుడు, అతడు కేవలం మనస్సు ద్వారానే ఆధ్యాత్మిక సమస్యలను పరిష్కరించడానికి ప్రయత్నిస్తున్నాడు అని, మరియు అలా చేస్తూ న్యాయంగా హృదయానికే చెందిన పనితీరులో జోక్యం చేసుకుంటున్నాడని చెప్పవచ్చును. మనస్సు అన్ని రకాల విషయాలను సొంతం చేసుకోవాలని కోరుతుంది. అందువల్లనే, మనస్సు వస్తుపరమైన రుజువులను, దృఢ విశ్వాసాలను, భరోసాలను కోరుతుంది. మనస్సు యొక్క ఈ తీవ్రమైన కోరిక ప్రేమ యొక్క అప్రయత్నపూర్వకమైన ప్రవాహాన్ని నిరోధిస్తుంది. నిజ ఆధ్యాత్మికత మీద ఆధారపడేది మరియు నిజ ఆధ్యాత్మికతను పెంచి పోషించేది ఈ ప్రేమ మాత్రమే. నీవు బుద్ధి ద్వారా ప్రేమించలేవు. నీవు బుద్ధిద్వారా మహా అయితే ప్రేమ గురించిన *సిద్ధాంతపరమైన* తత్వాన్ని ఆకళింపు చేసుకోవచ్చును, కాని సాక్షాత్తు ప్రేమను పొందలేవు. మనస్సును ఉపయోగించి కొన్ని రకాల యోగులు సాధించిన జ్ఞానం కేవలం బుద్ధిపరమైనది మరియు పైపై జ్ఞానమే అవుతుంది. ప్రేమ జీవనం యొక్క లక్షణం అయిన ఆధ్యాత్మిక ఆనందాన్ని అటువంటి జ్ఞానం వారికి ఇవ్వలేదు.

Page_97

Para_97.1

Love and happiness are the only important things in life, and they are both absent in the dry and

factual knowledge accessible to the intellect. Spirituality does not consist in intellectual knowledge of true values but in their realization. It is this knowledge of inner realization that is worthy of being called spiritual understanding, and this is far more dependent upon the heart than on the mind. Knowledge of the intellect alone is on the same footing as mere information, and being superficial, it moves on the surface of life. It gives the shadow and not the substance of reality. The hidden depths of the ocean of life can be gauged only by sounding the heart.

జీవితంలో ముఖ్యమైన విషయాలు 'ప్రేమ మరియు ఆనందం' మాత్రమే. ఈ రెండూ కూడా బుద్ధికి అందుబాటులో ఉండే 'వాస్తవాలకు సంబంధించిన నిస్సారమైన జ్ఞానంలో' ఉండవు. ఆధ్యాత్మికత, నిజ విలువల గురించిన మేధోపరమైన జ్ఞానంలో ఉండదు, కాని వాటిని అనుభవంలోకి తెచ్చుకోవడంలోనే ఆధ్యాత్మికత ఉంటుంది. 'ఆంతరిక అనుభవానికి చెందిన ఈ జ్ఞానమే' ఆధ్యాత్మిక అనుభవం అని పిలువబడడానికి అర్హమైనది. ఇది మనస్సు మీదకంటే హృదయం మీదే ఎక్కువగా ఆధారపడుతుంది. బుద్ధి మాత్రమే సంపాదించిన జ్ఞానం, కేవలం విషయ సమాచారం వంటిదే. అది పైపై జ్ఞానమే కాబట్టి, అది జీవిత ఉపరితలం మీదే కదులుతుంది. అది సత్యం యొక్క నీడను ఇస్తుంది కాని, సాక్షాత్తు సత్యాన్ని ఇవ్వదు. జీవిత సాగరం యొక్క నిగూఢమైన లోతులను హృదయాన్ని మీటి ధ్వనింపజేయడం ద్వారా మాత్రమే కొలవడం సాధ్యం.

Para_97.2

Freedom from wants possible only in supramental existence

The intellect of most persons is harnessed by innumerable wants. From the spiritual point of view, such a life is the lowest type of human existence. The highest type of human existence is free from all wants and is characterized by sufficiency or contentment. Everyone is seeking happiness, but few have it; for lasting happiness dawns only when there is complete freedom from wants. This highest state of nonwanting may outwardly seem to imply inaction and to be easy to attain. However, if anyone tries to sit quietly without inwardly wanting anything and with full consciousness (that is, without going to sleep), he will realize that such a state of nonwanting is very difficult to attain and that it can be sustained only through tremendous spiritual activity. In fact, complete nonwanting is unattainable as long as life is mind-ridden. It is possible only in supramental existence. One has to go beyond the mind to experience the spiritual bliss of desirelessness.

మనస్సుకు అతీతమైన అస్తిత్వంలో మాత్రమే కోరికల నుండి విముక్తి సాధ్యం

చాలామంది వ్యక్తుల మేధస్సు అసంఖ్యాకమైన కోరికల చేత నియంత్రించబడుతుంది. ఆధ్యాత్మిక దృష్టి కోణంలో చూసినట్లయితే, అటువంటి జీవితం మానవ మనుగడలో అత్యంత అధమమైన రకానికి చెందినది. మానవ మనుగడలో అత్యున్నత రకానికి చెందిన జీవితంలో ఎలాంటి కోరికలూ ఉండవు, మరియు దాని ముఖ్య లక్షణం సమృద్ధి లేదా సంతృప్తి. ప్రతి ఒక్కడూ ఆనందాన్ని వెదకుతున్నాడు, కానీ అతి కొద్దిమందికి మాత్రమే అది దొరుకుతుంది. ఎందుకంటే, కోరికల నుండి పూర్తి విముక్తి కలిగినప్పుడే, తరిగిపోని ఆనందం ఉదయిస్తుంది. 'ఎట్టి కోరికలు లేని ఈ అత్యున్నత స్థితి' బయటకు క్రియాశూన్యమైనది గాను మరియు సులభసాధ్యంగాను అనిపించవచ్చును. అయితే, లోపల దేనినీ కోరకుండా పూర్తి ఎరుకతో (అనగా, నిద్రపోకుండానే) ప్రశాంతంగా కూర్చుని ఉండడానికి ఎవరైనా ప్రయత్నిస్తే, 'ఎట్టి కోరికలు లేని అటువంటి స్థితిని సాధించడం చాలా కష్టమని, తీవ్రమైన అధ్యాత్మిక కార్యాచరణ ద్వారా మాత్రమే అది సాధ్యమౌతుందని' అతడు తెలుసుకుంటాడు. వాస్తవానికి, జీవితం మనస్సు యొక్క అధీనంలో ఉన్నంత వరకు 'పూర్తిగా ఎట్టి కోరికలు లేని స్థితి' ని సాధించడం సాధ్యం కాదు. అది కేవలం మనసుకు అతీతమైన అస్తిత్వంలోనే సాధ్యమవుతుంది. ఎలాంటి కోరికలు లేనట్టి

ఆధ్యాత్మిక ఆనందాన్ని అనుభవించాలంటే, మనస్సుకు అతీతంగా వెళ్ళాల్సిందే.

Para_97.3

Conditions for harmony between mind and heart

Between the two extremes of a life harassed by wants and a life completely free from wants, it is possible to arrive at a mode of practical life in which there is harmony between the mind and the heart. When there is such harmony, the mind does not dictate the ends of life but only helps to realize those ends that are given by the heart. It does not lay down any conditions to be fulfilled before an utterance of the heart is adopted for translation into practical life. In other words, the mind surrenders its role of judge-which it is accustomed to play in its intellectual queries concerning the nature of the universe- and accepts unquestioningly the dictates of the heart.

మనస్సుకు, హృదయానికి మధ్య సామరస్యం సాధించడానికి ఉండవలసిన పరిస్థితులు

'కోరికలచే వేధింపబడుతున్న జీవితం' మరియు 'ఎట్టి కోరికలు లేనట్టి జీవితం'- ఈ రెండు విపరీత పరిస్థితుల మధ్యలో, 'మనస్సుకు, హృదయానికి మధ్య సామరస్యం ఉండే ఒక ఆచరణాత్మకమైన జీవన విధానాన్ని సాధించడం సాధ్యం అవుతుంది. అటువంటి సామరస్యం ఉన్నప్పుడు, మనస్సు ఎలాంటి జీవిత ప్రయోజనాలను నిర్దేశించదు. అంతేకాకుండా, హృదయం ద్వారా చేకూరే ప్రయోజనాలను గ్రహించడంలో మనస్సు సహాయపడుతుంది. హృదయం యొక్క ఏదేని ఒక ఆదేశాన్ని ఆచరణాత్మకమైన జీవితంలో అమలు చేయడానికి ముందుగా, నెరవేర్చవలసిన ఎటువంటి షరతులను మనస్సు నిర్దేశించదు. మరోలా చెప్పాలంటే, విశ్వం యొక్క స్వభావం గురించిన సందేహాల రీత్యా, అప్పటివరకూ తాను అలవాటుగా నిర్వహించిన న్యాయ నిర్ణేత పాత్రను మనస్సు విడిచిపెట్టేస్తుంది; హృదయం యొక్క ఆదేశాలను ఎలాంటి ప్రశ్నలూ వేయకుండానే అంగీకరిస్తుంది.

Page_98

Para_98.1

Heart must be free to determine ends of life

The mind is the treasure-house of learning, but the heart is the treasure-house of spiritual wisdom. The so-called conflict between religion and science arises only when there is no appreciation of the relative importance of these two types of knowledge. It is futile to try to glean knowledge of true values by exercise of the mind alone. Mind cannot tell you which things are worth having; it can only tell you how to achieve the ends accepted from intellectual sources. In most persons the mind accepts ends from the promptings of wants, but this means denial of the life of the spirit. Only when the mind accepts its ends and values from the deepest promptings of the heart does it contribute to the life of the spirit. Thus mind has to work in cooperation with the heart. Factual knowledge has to be subordinated to intuitive perceptions, and the heart has to be allowed full freedom in determining the ends of life without any interference from the mind. The mind has a place in practical life, but its role begins after the heart has had its say.

జీవిత ప్రయోజనాలను నిర్ణయించే స్వేచ్ఛ హృదయానికే తప్పనిసరిగా ఉండాలి

మనస్సు పాండిత్యానికి కోశాగారం అయితే, హృదయం ఆధ్యాత్మిక జ్ఞానానికి కోశాగారం. ఈ రెండు రకాల జ్ఞానం యొక్క సాపేక్ష ప్రాముఖ్యతను తెలుసుకోలేనప్పుడు మాత్రమే, మతానికి మరియు శాస్త్ర విజ్ఞానానికి మధ్య సంఘర్షణ తలెత్తుతుంది. కేవలం మనస్సు యొక్క అభ్యాసం ద్వారా జ్ఞానాన్ని సమకూర్చుకోవడం వ్యర్థ ప్రయత్నమే అవుతుంది. ఒక వ్యక్తి 'కలిగి ఉండాల్సిన' విలువైన వస్తువులు ఏవో మనస్సు చెప్పజాలదు. 'మేధస్సును ఉపయోగించి నిర్ణయింపబడిన' ప్రయోజనాలను ఎలా సాధించాలో మాత్రమే మనస్సు

చెప్పగలుగుతుంది. చాలామంది విషయంలో, జీవిత ప్రయోజనాలు కోరికల ప్రేరణకు అనుగుణంగానే అంగీకరింపబడతాయి. కాని ఇది జీవుని జీవితాన్ని తిరస్కరించడమే అవుతుంది. మనస్సు తన ప్రయోజనాలను మరియు విలువలను హృదయం యొక్క లోతైన ప్రేరణలకు అనుగుణంగా అంగీకరించినప్పుడే, జీవుని జీవితానికి దోహదం చేసినట్టు అవుతుంది. ఆ విధంగా, మనస్సు హృదయంతో కలిసి పని చేయాల్సి ఉంటుంది. 'వాస్తవాలకు సంబంధించిన జ్ఞానం' అంతరాత్మ ప్రబోధం ద్వారా జనించిన జ్ఞానానికి లోబడి ఉండాలి. జీవిత ప్రయోజనాలను నిర్ణయించడంలో హృదయానికి పూర్తి స్వేచ్ఛ ఉండాలి, దానిలో మనస్సు యొక్క జోక్యం ఉండకూడదు. ఆచరణాత్మక జీవితంలో మనస్సుకు ఒక నిర్దిష్టమైన స్థానం ఉంది. కాని హృదయం నిర్ణయం తీసుకున్న తరువాతే, మనస్సు పాత్ర ప్రారంభమౌతుంది.

Para_98.2

Harmony of mind and heart implies cooperative functioning

Spiritual understanding is born of harmony between mind and heart. This harmony of mind and heart does not require the mixing up of their functions. It does not imply cross-functioning but cooperative functioning. Their functions are neither identical nor coordinate. Mind and heart must of course be balanced, but this balance cannot be secured by pitting the mind against the heart or by pitting the heart against the mind. It can be attained not through mechanical tension but through intelligent adjustment. Mind and heart may be said to be balanced when they serve their proper purpose and when they perform their respective functions without erring this way or that. It is only when they are so balanced that there can be true harmony between them. Such harmony of mind and heart is the most important condition of the integral, undivided life of spiritual understanding.

'మనస్సుకు, హృదయానికి మధ్య సామరస్యం' అనగా 'అవి రెండూ పరస్పరం సహకరించుకుంటూ పనిచేయాలి' అని అర్థం

మనస్సుకు, హృదయానికి మధ్య సమన్వయం ద్వారానే ఆధ్యాత్మిక అవగాహన పుడుతుంది. మనస్సుకు, హృదయానికి మధ్య ఈ సమన్వయాన్ని సాధించడం కోసం వాటి విధుల మధ్య గందరగోళం అవసరం లేదు. దీని అర్థం, సహకార కార్యాచరణమే కాని పరస్పర ప్రతికూల కార్యాచరణ కాదు. మనస్సు మరియు హృదయం యొక్క విధులు ఒకే విధంగా ఉండవు లేదా ఒకదానితో ఒకటి సహకరించుకొనేలా ఉండవు. మనస్సు, హృదయాల మధ్య తప్పనిసరిగా సమతూకం ఉండాలి. అయితే, మనస్సును హృదయం మీదకు ఉసిగొలపడం ద్వారా లేదా హృదయాన్ని మనస్సు మీదకు ఉసిగొలపడం ద్వారా ఈ సమతూకం సాధింపబడదు. యాంత్రికమైన ఒత్తిడి ద్వారా కాకుండా, తెలివైన సర్దుబాటు ద్వారా మాత్రమే ఇది సాధింపబడుతుంది. మనస్సు, హృదయం ఏ విధంగానూ ఒకదానిలో ఒకటి జోక్యం చేసుకోకుండా, తమ తమ కర్తవ్యాలను సక్రమంగా నిర్వహించినప్పుడు, అవి సమతూకం సాధించాయి అని చెప్పవచ్చును. అవి అలా సమతూకం చేయబడినప్పుడే, వాటి మధ్య నిజమైన సామరస్యం సాధ్యమవుతుంది. ఆధ్యాత్మిక అవగాహన యొక్క సమగ్రమైన, అవిభాజ్యమైన జీవితానికి 'మనస్సు, హృదయం మధ్య అటువంటి సామరస్యమే' అత్యంత ప్రధానమైన నియమం.

The Problem of Sex

లైంగిక భావన సమస్య

Para_99.1

Element of sex

Sex is decidedly one of the most important problems with which the human mind is confronted in the domain of duality. It is one of the givens in the makeup of human nature that one has to deal with. Like everything else in human life, sex comes to be judged through the opposites, which are the necessary creations of the limited mind. Just as the mind tries to fit life into a scheme of alternatives-such as joy or pain, good or bad, solitude or company, attraction or repulsion- in relation to sex it tends to think of indulgence and repression as alternatives from which there is no escape.

'లింగ బేధం" అనే అంశం

ద్వంద్వం యొక్క పరిధిలో ఉండే మానవ మనస్సు ఎదుర్కొనే అత్యంత ముఖ్యమైన సమస్యల్లో 'లైంగిక భావన' నిస్సందేహంగా ఒకటి. మానవ స్వభావం యొక్క నిర్మాణంలో 'తప్పనిసరిగా ఎదుర్కొని తీరాల్సిన లక్షణాలలో' ఇది ఒకటి. మానవ జీవితంలోని ప్రతి ఇతర విషయం వలెనే, లైంగిక భావన కూడా 'పరిమిత మనస్సు తప్పనిసరిగా సృష్టించే వ్యతిరేకాల' ద్వారానే నిర్ణయింపబడుతుంది. ఏ విధంగా అయితే మనస్సు ఆనందం-బాధ, మంచి-చెడు, ఒంటరితనం-తోడు, ఆకర్షణ-వికర్షణ మొదలగు ప్రత్యామ్నాయాలతో కూడిన ప్రణాళికలో జీవితాన్ని ఒదిగించడానికి ప్రయత్నిస్తుందో, అలాగే లైంగిక వాంఛ విషయంలో కూడా 'తీర్చుకోవడం' మరియు 'అణచుకోవడం' అనే ప్రత్యామ్నాయ ఆలోచనల మధ్య తప్పించుకోలేనంతగా చిక్కుకుపోతుంది.

Para_99.2

It seems as if the mind must accept the one alternative or the other. Yet it cannot wholeheartedly accept either. When it tries repression, it is dissatisfied with its lot and longingly thinks of indulgence. When it tries indulgence, it becomes conscious of its bondage to the senses and seeks freedom by going back to mechanical repression. The mind remains dissatisfied with *both* alternatives, and there thus arises one of the most vital and complicated problems of human life.

మనస్సు ఏదో ఒక ప్రత్యామ్నాయాన్ని అంగీకరించడం తప్పనిసరి అనిపిస్తుంది. కాని, మనస్సు ఏ ప్రత్యామ్నాయాన్నీ నిండు హృదయంతో అంగీకరించజాలదు. మనస్సు లైంగిక వాంఛను అణచివేయడానికి ప్రయత్నించినప్పుడు, అది తనకు దక్కిన అదృష్టానికి అసంతృప్తికి గురయి, 'అట్టి కోరికను తీర్చుకోవాలి' అని తీవ్రంగా ఆలోచిస్తుంది. అలా కాకుండా, వాంఛను తీర్చుకోవాలని ప్రయత్నించినప్పుడు, మనస్సు ఇంద్రియాలకు బందీ అయిపోవడం గురించి ఎరుకను పొంది, యాంత్రికంగా అణచుకోవడం ద్వారా అట్టి ఆకర్షణనుండి బయట పడదామనుకుంటుంది. ఆ విధంగా, మనస్సు *రెండు* ప్రత్యామ్నాయాలతోనూ అసంతృప్తి చెందుతుంది. ఆ కారణంగా, మానవ జీవితంలో అత్యంత కీలకమైన మరియు క్లిష్టమైన సమస్యలలో ఒకటి ఉత్పన్నమవుతుంది.

Para_99.3

Opposites of indulgence and repression

In order to solve the problem of sex, the mind must first understand that both alternatives are equally the creation of imagination working under the deluding influence of craving. Craving is implicitly present in the repression of sex as well as in its gratification. Both result in the vitiation

of consciousness through lust or the desire for sensations. The mind is therefore inevitably restless in either alternative. Just as when there are clouds in the sky, there is gloom and lack of sunshine, whether it rains or not; so when the human mind is shrouded by craving there is a diminution of being and lack of true happiness, whether this craving is gratified or not.

వాంఛను తీర్చుకోవడం, వాంఛను అణచుకోవడం అనే పరస్పర వ్యతిరేకాలు

'లైంగిక వాంఛ అనే సమస్యను పరిష్కరించాలంటే', పై రెండు ప్రత్యామ్నాయాలు కూడా సమానంగా 'కోరిక యొక్క భ్రాంతిమయ ప్రభావం క్రింద పనిచేసే ఊహ యొక్క సృష్టియే' అని మనస్సు మొదట తెలుసుకోవాలి. కోరికను అణచుకోవడంలోను అలాగే తీర్చుకోవడంలోను కూడా వాంఛ తిరుగులేకుండా కొనసాగుతూనే ఉంటుంది. ఈ రెండు ప్రత్యామ్నాయాలు కూడా కామ వాంఛ ద్వారా గాని లేదా ఇంద్రియ సుఖానుభవం కోసం వాంఛ ద్వారా గాని చైతన్యాన్ని భ్రష్టు పట్టిస్తాయి (కలుషితం చేస్తాయి). కనుక, ఏ ప్రత్యామ్నాయంలోనైనా సరే, మనస్సు అనివార్యంగా కలత చెందుతూనే ఉంటుంది. ఉదాహరణకు, ఆకాశం మేఘావృతమై ఉన్నప్పుడు వర్షం కురిసినా, కురవకపోయినా ఎలా అయితే వాతావరణం మసకగాను, ఎండ లేకుండాను ఉంటుందో; అలాగే మానవ మనస్సు వాంఛ చేత కమ్మివేయబడినప్పుడు, కోరిక తీరినా, తీరకపోయినా కూడా సంబంధిత వ్యక్తి యొక్క అస్తిత్వం ముడుచుకుపోతుంది మరియు నిజ ఆనందాన్ని పొందదు.

Page_100

Para_100.1

The mind when restless with desire creates an illusory idea of happiness in the gratification of desire and then, knowing that the soul remains dissatisfied even after gratification of desire, seeks freedom through repression. Thus searching for happiness and freedom, the mind gets caught up in the opposites of indulgence and repression, which it finds equally disappointing. Since it does not try to go *beyond* these opposites, its movement is always from one opposite to the other and consequently from one disappointment to another.

కోరికతో అస్థిమితంగా ఉన్న మనస్సు 'కోరిక తీరినప్పుడు ఆనందం కలుగుతుంది' అనే భ్రమను సృష్టిస్తుంది. అయితే, కోరిక తీరిన తరువాత కూడా ఆత్మ అసంతృప్తిగానే ఉందని తెలుసుకొని, ఆ కోరికను అణచుకోవడం ద్వారా స్వేచ్ఛను కోరుతుంది. ఆ విధంగా, ఆనందాన్ని మరియు స్వేచ్ఛను అన్వేషిస్తూ మనస్సు 'కోరికను తీర్చుకోవడం' మరియు 'కోరికను అణచుకోవడం' అనే పరస్పర వ్యతిరేకాల మధ్య చిక్కుకుపోతుంది. ఆ పరస్పర భిన్న అనుభవాలూ కూడా నిరాశనే మిగులుస్తాయి. ఈ వ్యతిరేకాలకు *అతీతంగా* ఎదగడానికి మనస్సు ప్రయత్నించదు కనుక, దాని కదలిక ఎప్పుడూ ఒక వ్యతిరేకం నుండి మరొక వ్యతిరేకం వైపుకే సాగుతుంది; ఫలితంగా అది 'ఒక నిరాశ' నుండి మరొక నిరాశ వైపుకు మాత్రమే సాగుతుంది.

Para_100.2

False promises of opposites

Thus, craving falsifies the operation of imagination and presents the mind with the option between the alternatives of indulgence and repression, which prove to be equally deceptive in their promise of happiness. However, in spite of alternate and repeated disappointment in indulgence as well as in repression, the mind usually does not renounce the cause of unhappiness, which is craving. Hence, while experiencing disappointment in repression, it is easily susceptible to the false promise of gratification; and while experiencing disappointment in gratification, it is easily susceptible to the false promise of purely mechanical repression.

పరస్పర వ్యతిరేకాలు చేసే తప్పుడు వాగ్దానాలు

ఆ విధంగా, 'కోరుకోవడం' అనేది ఊహ యొక్క పనితీరును వక్రీకరిస్తుంది (తప్పుదారి పట్టిస్తుంది) మరియు 'కోరికను తీర్చుకోవడం' మరియు 'కోరికను అణచుకోవడం' అనే ప్రత్యామ్నాయాల మధ్య ఎంపిక చేసుకొనే అవకాశాన్ని మనస్సు ముందు ఉంచుతుంది. 'ఆనందాన్ని కలిగిస్తామని అవి చేసే వాగ్దానం' విషయంలో ఆ రెండూ కూడా సమానంగా మోసం చేస్తాయి. అయితే, 'కోరికకు లొంగిపోవడం' మరియు 'కోరికను అణచుకోవడం' ద్వారా పదే పదే నిరాశను ఎదుర్కొన్నప్పటికీ, దుఃఖానికి కారణం అయిన కోరికను మాత్రం మనస్సు త్యజించదు. కనుక, అణచివేతలో నిరాశను అనుభవిస్తున్నప్పుడు, సంతృప్తి పొందడం అనే తప్పుడు వాగ్దానానికి అది సులభంగా లొంగిపోతుంది. అలాగే, సంతృప్తి పొందడంలో నిరాశను అనుభవిస్తున్నప్పుడు 'పూర్తిగా యాంత్రికమైన అణచివేత' అనే తప్పుడు వాగ్దానానికి లొంగిపోతుంది.

Para_100.3

Renunciation of craving through awakening

This is like moving within a cage. The gateway to the spiritual path of internal and spontaneous renunciation of craving remains closed for those who have not the good fortune to be awakened by a Perfect Master. True awakening is the entering into the path of wisdom-which, in course of time, surely leads to the freedom and abiding happiness of life eternal. Internal and spontaneous renunciation of craving is as different from mechanical repression as it is from indulgence. Mind turns to the mechanical repression of craving because of disappointment, but it turns to internal and spontaneous renunciation of craving because of disillusionment or awakening.

మేలుకోవడం ద్వారా కోరికను పరిత్యజించడం (వదిలుంచుకోవడం)

ఇది(పై రెండు ప్రత్యామ్నాయాల మధ్య మనస్సు కొట్టుమిట్టాడడం అనేది) పంజరం లోపల కదలడం వంటిది. 'ఒక సద్గురువు ద్వారా మేల్కొల్పబడే అదృష్టం' లేనివారికి, కోరికలను అంతరికంగాను, అప్రయత్నంగాను పరిత్యాగం చేసి ఆధ్యాత్మిక మార్గంలో ప్రవేశించే సింహద్వారం మూసివేయబడుతుంది. నిజమైన మేలుకొలుపు అంటే జ్ఞాన మార్గంలోనికి అడుగుపెట్టడమే. కాలక్రమంలో, ఈ జ్ఞానమే స్వేచ్ఛకు, శాశ్వతమైన జీవితం యొక్క ఎడతెగని ఆనందానికి తప్పనిసరిగా దారితీస్తుంది. 'కోరికలను ఆంతరికంగాను మరియు అప్రయత్నపూర్వకంగాను పరిత్యాగం చేయడం' అనేది 'కోరికల యాంత్రికమైన అణచివేత' కంటే ఎంత భిన్నమైనదో 'కోరికలను తీర్చుకోవడం' కంటే కూడా అంతే భిన్నమైనది. నిరాశ కారణంగా మనస్సు యాంత్రికమైన అణచివేత వైపుకు తిరుగుతుంది. కాని, భ్రాంతి తొలగిన కారణంగా లేదా మేలుకొన్న కారణంగా కోరికలను ఆంతరికంగాను మరియు అప్రయత్నపూర్వకంగాను పరిత్యాగం చేయడం వైపుకు తిరుగుతుంది.

Para_100.4

Understanding craving

The need for indulgence or mechanical repression arises only when the nature of craving is not clearly grasped. When aspirants become fully awake to the inevitable bondage and suffering entailed by craving, they begin voluntarily to disburden themselves of craving through intelligent understanding. The question of indulgence or repression arises only when there is c r a v i n g . The need for both vanishes with the complete disappearance of craving. When the mind is free from craving, the mind can no longer be moved by the false promises of indulgence or mechanical repression.

'తీవ్రమైన కోరిక'ను లోతుగా అర్థం చేసుకోవడం

తీవ్రమైన కోరిక యొక్క స్వభావాన్ని స్పష్టంగా గ్రహించనప్పుడు మాత్రమే, కోరికను తీర్చుకోవడం లేదా కోరికలను యాంత్రికంగా అణచివేయడం అనే ప్రత్యామ్నాయాల అవసరం ఏర్పడుతుంది. కోరికలు కలిగించే అనివార్యమైన బంధనాల గురించి మరియు బాధల గురించి సాధకులు తెలుసుకున్నప్పుడు, వారు తెలివైన అవగాహన ద్వారా కోరికలను స్వచ్ఛందంగా వదిలించుకోవడం ప్రారంభిస్తారు. తీవ్రమైన కోరిక ఉన్నప్పుడే 'కోరికకు లొంగిపోవడం లేదా కోరికల యాంత్రికమైన అణచివేత' అనే ప్రశ్న తలెత్తుతుంది. కోరికలు పూర్తిగా అదృశ్యమవ్వగానే పై రెండింటి అవసరం ఉండదు. మనస్సు కోరికల నుండి విముక్తి పొందినప్పుడు, కోరికకు లొంగిపోవడం లేదా కోరికను అణచుకోవడం అనే తప్పుడు వాగ్దానాలు మనస్సును కదిలించలేవు.

Page_101

Para_101.1

Restraint nearer to freedom than indulgence

However, it should be borne in mind that the life of freedom is nearer to the life of restraint than to the life of indulgence (though in quality it is essentially different from both). Hence for aspirants, a life of strict celibacy is preferable to married life, if restraint comes to them easily without undue sense of self-repression. Such restraint is difficult for most persons and sometimes impossible, and for them married life is decidedly more helpful than a life of celibacy. For ordinary persons, married life is undoubtedly advisable unless they have a special aptitude for celibacy.

కోరికను తీర్చుకోవడం కంటే, కోరికను నిగ్రహించుకోవడమే 'కోరికను వదిలించుకోడానికి' దగ్గరగా ఉంటుంది.

అయితే, 'కోరికను తీర్చుకొనే జీవితం' కంటే 'నిగ్రహం కలిగిన జీవితానికే' స్వేచ్ఛాయుతమైన జీవితం దగ్గరగా ఉంటుంది. అయితే, 'స్వేచ్ఛాయుతమైన జీవితం' స్వభావంలో మిగిలిన రెండు రకాల జీవితాల కంటే ప్రధానంగా భిన్నమైనది. అందువలన, నిగ్రహాన్ని గనుక అకారణమైన స్వీయ-అణచివేత లేకుండా సులభంగా అభ్యసించగలిగితే, సాధకులకు వైవాహిక జీవితం కంటే కఠినమైన బ్రహ్మచర్యంతో కూడిన జీవితమే ఎంచుకోదగినది. ఇటువంటి నిగ్రహం చాలామంది వ్యక్తులకు కష్టం అవుతుంది, కొన్నిసార్లు అసాధ్యం అవుతుంది కూడా. అటువంటివారికి బ్రహ్మచర్యం కంటే వైవాహిక జీవితమే నిశ్చయంగా సహాయకారిగా ఉంటుంది. సామాన్య మానవులకు బ్రహ్మచర్యం గురించి ప్రత్యేకమైన అభిరుచి ఉంటే తప్ప, వైవాహిక జీవితమే నిస్సందేహంగా సమంజసమైనది.

Para_101.2

Possibilities of celibacy or marriage

Just as the life of celibacy requires and calls forth the development of many virtues, married life in turn also nourishes the growth of many spiritual qualities of utmost importance. The value of celibacy lies in the habit of restraint and the sense of detachment and independence it gives. But as long as the mind is not altogether free from craving, there is no true freedom. In the same way, the value of marriage lies in the lessons of mutual adjustment and the sense of unity with the other. True union or dissolution of duality is possible, however, only through divine love, which can never dawn as long as there is the slightest shadow of lust or craving in the mind. Only by treading the path of inner and spontaneous renunciation of craving is it possible to attain true freedom and unity.

బ్రహ్మచర్యంలో లేదా వివాహంలో ఉండే అవకాశాలు

(సాధకునికి ఆధ్యాత్మికంగా బ్రహ్మచర్యం ఎంత వరకు ఉపయోగపడుతుంది? అలాగే వైవాహిక జీవితం ఎంత వరకు ఉపయోగపడుతుంది?)

బ్రహ్మచర్యంతో కూడిన జీవితానికి అనేక సుగుణాలను పెంపొందించుకోవాల్సి ఉంటుంది మరియు ఆ సుగుణాలను ముందుకు తేవాల్సి ఉంటుంది. అలాగే, వైవాహిక జీవితం కూడా అత్యంత ప్రాధాన్యత గల అనేక ఆధ్యాత్మిక లక్షణాలను పెంపొందించుకోడానికి అవసరమైన పోషణను సమకూరుస్తుంది. బ్రహ్మచర్యం యొక్క విలువ 'నిగ్రహం అనే అలవాటులోనూ, నిస్సంగ భావంలోనూ, అది ఇచ్చే స్వాతంత్ర్యం లోనూ' ఉంటుంది. కాని, కోరికలనుండి పూర్తిగా విముక్తి పొందనంతవరకు, మనస్సుకు నిజమైన స్వేచ్ఛ ఉండదు. అదే విధంగా, వివాహం యొక్క విలువ పరస్పర సర్దుబాటు లోనూ, పరస్పర అన్యోన్యతలోనూ ఉంటుంది. అయితే, ద్వంద్వం యొక్క 'నిజమైన కలయిక (ఏకీభావం) లేదా విచ్ఛిన్నం' దైవీ ప్రేమ ద్వారా మాత్రమే సాధ్యమవుతుంది. అయితే, మనస్సులో కామం లేదా కోరిక యొక్క జాడ ఇసుమంతయినా సరే ఉన్నంతవరకు, అట్టి దైవీ ప్రేమ ఉదయించడం అసాధ్యం అవుతుంది. కోరికలను 'ఆంతరికంగాను మరియు అప్రయత్నంగాను' త్యజించడం అనే మార్గంలో నడవడం ద్వారా మాత్రమే, నిజమైన స్వేచ్ఛను, ఐక్యతను సాధించడం సాధ్యం అవుతుంది.

Para_101.3

Path of perfection open through celibacy or marriage

For those who are celibate as well as for married persons, the path of inner life is the same. When aspirants are drawn by the Truth, they long for nothing else; and as the Truth increasingly comes within their ken, they gradually disburden themselves of craving. Whether in celibacy or in marriage, they are no longer swayed by the deceptive promises of indulgence or mechanical repression, and they practice internal and spontaneous renunciation of craving until they are freed from the deceptive opposites. The path of perfection is open to aspirants whether in celibacy or in marriage; and whether they begin from celibacy or from marriage will depend upon their sanskaras and karmic ties of the past.

పరిపూర్ణతను చేరే మార్గంలోనికి బ్రహ్మచర్యం ద్వారానూ ప్రవేశించవచ్చును లేదా వివాహం ద్వారా కూడా ప్రవేశించవచ్చును

బ్రహ్మచర్యాన్ని పాటించేవారికి, వివాహితులకు ఆంతరిక జీవన మార్గం ఒక్కటే. సాధకులు సత్యం పట్ల ఆకర్షితులైనప్పుడు, వారు మరి దేనికోసం తపించరు. సత్యం వారి గ్రహణ పరిధిలోకి మరింతగా వస్తుంది కనుక, వారు క్రమంగా కోరికల భారాన్ని వదిలించుకుంటారు. బ్రహ్మచర్యంలో ఉన్నా, వివాహంలో అయినా సరే, వారిక ఎంత మాత్రమూ 'కోరికలను తీర్చుకోవడం' లేదా కోరికలను యాంత్రికంగా అణ చుకోవడం అనే మోసపూరితమైన వాగ్దానాల ప్రభావాలకు లోను కారు. కనుక వారు మోసపూరితమైన వైరుధ్యాల నుండి విముక్తిని సాధించేవరకు, కోరికలను ఆంతరికంగాను మరియు అప్రయత్నంగాను పరిత్యజిస్తారు. బ్రహ్మచర్యంలో ఉన్నా, వైవాహిక జీవితంలో ఉన్నా సాధకునికి పరిపూర్ణతను చేరుకొనే మార్గం తెరిచే ఉంటుంది. అయితే, వారు బ్రహ్మచర్యంలోనుండి మార్గంలోకి ప్రవేశిస్తారా? లేక వైవాహిక జీవితంలోనుండి మార్గం లోకి ప్రవేశిస్తారా? అనేది గతంలోని వారి సంస్కారాల మీద మరియు కర్మబంధనాల మీద ఆధారపడి ఉంటుంది.

Page_102

Para_102.1

Necessity of clear choice

Aspirants must choose one of the two courses that are open to them. They must take to a life of

celibacy or to a married life and must avoid at all costs a cheap compromise between the two. Promiscuity in sexual gratification is bound to land the aspirants in the most pitiful and dangerous chaos of ungovernable lust. As such diffused and undirected lust veils the higher values; it perpetuates entanglement and creates in the spiritual path insuperable difficulties to the internal and spontaneous renunciation of craving. Sex in marriage is entirely different from sex outside marriage. In marriage the sanskaras of lust are much lighter and are capable of being removed more easily. When a sexual relationship is accompanied by a sense of responsibility, love, and spiritual idealism, conditions for the sublimation of sex are much more favorable than when it is cheap and promiscuous.

స్పష్టమైన ఎంపిక యొక్క అవసరం

సాధకులు తమకు అందుబాటులో ఉండే ఈ రెండు మార్గాలలోనూ ఏదో ఒకదానిని తప్పనిసరిగా ఎంచుకోవాలి. వారు బ్రహ్మచర్యాన్నైనా ఎంచుకోవాలి లేదా వైవాహిక జీవితాన్నైనా ఎంచుకోవాలి. అంతేకాని, ఎంత కష్టమైనా సరే వాటి మధ్య చౌకబారు రాజీ మార్గాన్ని మాత్రం ఎంచుకోకూడదు. కామవాంఛను తీర్చుకోడానికి లైంగిక విచ్చలవిడితనాన్ని (వ్యభిచారాన్ని) ఆశ్రయించడం అనేది 'నియంత్రించలేని కామం అనే అత్యంత దయనీయమైన మరియు ప్రమాదకరమైన సక్షోభం' లోనికి సాధకులను నెట్టివేస్తుందిస్తుంది. కనుక, అటువంటి విచ్చలవిడి అయిన మరియు నియంత్రణలేని కామం ఉన్నతమైన విలువలను కప్పేస్తుంది. అది చిక్కులు శాశ్వతంగా ఉండేలా చేస్తుంది మరియు 'కోరికలను అంతరికంగాను మరియు అప్రత్నపూర్వకంగాను త్యజించే ప్రక్రియ' ముందుకు సాగనీయకుండా, ఆధ్యాత్మిక మార్గంలో అధిగమించలేని ఆటంకాలను సృష్టిస్తుంది. వివాహంలో ఉండే లైంగిక సంబంధాలు, వివాహేతర లైంగిక సంబంధాలకు పూర్తిగా భిన్నమైనవి. వైవాహిక జీవితంలో కామం ద్వారా ఏర్పడే సంస్కారాలు గాఢంగా ఉండవు, అందుచేత వాటిని సులభంగానే తొలగించవచ్చును. లైంగిక సంబంధం గనుక చౌకబారుగాను, లైంగిక విచ్చలవిడితనంలో వలె (వ్యభిచారంలో వలె) ఉండేకంటే, 'బాధ్యత, ప్రేమ మరియు ఆధ్యాత్మిక ఆదర్శంతో కలిసి ఉన్నప్పుడే, దానిని(లైంగిక సంబంధాన్ని) ఉన్నతీకరించడం సులభమవుతుంది.

Para_102.2

Dangers of promiscuity

In promiscuity the temptation to explore the possibilities of mere sexual contact is formidable. It is only by the maximum restriction of the scope of mere sex that aspirants can arrive at any real understanding of the values attainable through the gradual transformation of sex into love. If the mind tries to understand sex through increasing the scope of sex, there is no end to the delusions to which it is prey-for there is no end to the enlarging of its scope. In promiscuity the suggestions of lust are necessarily the first to present themselves to the mind, and the individuals are doomed to react to people within the limitation of this initial perversion and thus close the door to deeper experiences.

వ్యభిచారంలో (విచ్చలవిడి లైంగిక సంబంధాలు) ఉండే ప్రమాదాలు

లైంగిక విచ్చలవిడితనంలో (వ్యభిచారంలో), కేవలం లైంగిక సంపర్కం యొక్క అవకాశాలను అన్వేషించాలనే ప్రలోభం చాలా బలంగా ఉంటుంది. 'లైంగిక సంపర్కం యొక్క పరిధిని గరిష్టంగా నియంత్రించడం ద్వారా మాత్రమే', లైంగిక ఆకర్షణ క్రమంగా ప్రేమగా రూపాంతరం చెందడం ద్వారా పొందగలిగే విలువల గురించిన నిజమైన అవగాహనను సాధకులు పొందగలరు. మనస్సు గనుక లైంగిక సంపర్కం యొక్క పరిధిని పెంచడం ద్వారా లైంగిక ఆకర్షణను అవగాహన చేసుకోడానికి ప్రయత్నించినట్లయితే, అది బలి అయ్యే ప్రలోభాలకు అంతే ఉండదు. ఎందుకంటే, అది అలా పెంచుకుంటూ పోయే పరిధికి

అంతే ఉండదు కాబట్టి. వ్యభిచారంలో, మొదట మనస్సులోకి వచ్చేవి కామానికి సంబంధించిన సూచనలే. అటువంటి వ్యక్తులు దురదృష్టవశాత్తూ ఈ ప్రారంభ వికారం యొక్క పరిమితిలో ఉన్న ప్రజలకే ప్రతిస్పందిస్తారు మరియు లోతైన అనుభవాలకు తలుపులు మూసేస్తారు.

Para_102.3

Infinity attainable through marriage

Truth cannot be grasped by skipping over the surface of life and multiplying superficial contacts. It requires the preparedness of mind, which can center its capacities upon selected experiences and free itself from its limiting features. This process of discrimination between the higher and the lower, and the transcendence of the lower in favor of the higher, is made possible through wholehearted concentration and a real and earnest interest in life. Such whole-hearted concentration and real interest is necessarily precluded when the mind becomes a slave to the habit of running at a tangent and wandering between many possible objects of similar experience.

అనంతతను వివాహం ద్వారానూ సాధించవచ్చును

జీవిత ఉపరితలం మీదే గంతులేస్తూ ఉండడం ద్వారా, పైపై పరిచయాలను విస్తరింపజేసుకోవడం ద్వారా సత్యాన్ని గ్రహించడం సాధ్యం కాదు. దానికి (సత్యాన్ని గ్రహించడానికి) మనస్సు యొక్క సంసిద్ధత అవసరం. అప్పుడు, ఎంచుకున్న అనుభవాల మీద మనస్సు తన సామర్థ్యాలను కేంద్రీకరిస్తుంది మరియు పరిమితి కలిగించే దాని లక్షణాల నుండి విముక్తి పొందుతుంది. 'నిండు హృదయంతో కూడిన ఏకాగ్రత' ద్వారా మరియు 'నిజమైన, చిత్తశుద్ధిగల ఆసక్తి' ద్వారా 'ఉన్నతమైనది మరియు అధమమైనది' అనే తారతమ్యాల మధ్య విచక్షణ ప్రక్రియ జీవితంలో సాధ్యమౌతుంది. అలాగే, 'అధమైన స్థాయి నుండి సరోత్కృష్ట స్థాయికి ఎదగడం' అనే ఈ ప్రక్రియ కూడా సాధ్యమౌతుంది. మనస్సు దారి తప్పి, ఒకే విధమైన అనుభవాన్ని ఇవ్వగల అనేక వస్తువుల వెంట పరుగెత్తే అలవాటుకు బానిసగా మారిపోయినట్లయితే, అటువంటి నిండు హృదయంతో కూడిన ఏకాగ్రతకు మరియు నిజమైన, చిత్తశుద్ధిగల ఆసక్తికి ఆటంకం ఏర్పడుతుంది.

Page_103

Para_103.1

In married life the range of experience to be had in the company of the partner is so wide that the suggestions of lust are not necessarily the first to present themselves to the mind. There is therefore a real opportunity for the aspirants to recognize and annul the limiting factors in experience. By the gradual elimination of lust and the progression through a series of increasingly richer experiences of love and sacrifice, they can finally arrive at Infinity.

వైవాహిక జీవితంలో భాగస్వామితో పొందాల్సిన అనుభవాల పరిధి ఎంత విస్తృతంగా ఉంటుందంటే, మనస్సులో రేకెత్తే సూచనలలో కామమే తప్పనిసరిగా మొదటి సూచనగా ఉండదు. కనుక, అనుభవానికి పరిమితులను కలుగజేసే కారకాలను గుర్తించి, వాటిని తొలగించడానికి ఒక నిజమైన ఆవకాశం సాధకులకు ఉంటుంది. క్రమంగా కామాన్ని నిర్మూలించడం ద్వారా మరియు 'సుసంపన్నత పెరుగుతూ పోయే ప్రేమ, త్యాగం' యొక్క అనుభవాల పరంపర ద్వారా, వారు చివరికి అనంతతను చేరుకోగలుగుతారు.

The Sanctification of Married Life

వైవాహిక జీవితాన్ని పవిత్రీకరించుకోవడం ఎలా?

Page_104

Para_104.1

Married life a spiritual enterprise

Most persons enter into married life as a matter of course, but marriage will become a help or a hindrance according to the manner in which it is handled. There is no doubt that some immense spiritual possibilities are accessible through married life, but all this depends upon having the right attitude. From the spiritual point of view, married life will be a success only if it is thoroughly determined by the vision of Truth. It cannot offer much if it is based upon nothing more than the limited motives of mere sex, or if it is inspired by considerations that usually prevail in a business partnership. It has to be undertaken as a real spiritual enterprise that is intended to discover what life can be at its best. When the two partners launch together upon the spiritual adventure of exploring the higher possibilities of the spirit, they cannot at the outset limit their experiment by any nice calculations concerning the nature and amount of individual gain.

వైవాహిక జీవితం ఒక ఆధ్యాత్మిక సాహసకృత్యమే

చాలామంది వ్యక్తులు వైవాహిక జీవితాన్ని 'సహజంగా ఆచరించే ఒక విధిగా' భావించి దానిలో ప్రవేశిస్తారు. అయితే, వివాహం సహాయకారి అవుతుందా? లేక అడ్డంకి అవుతుందా? అనేది 'వివాహం ఎలా ఉపయోగించబడింది?' అనే విషయం మీద ఆధారపడి ఉంటుంది. నిస్సందేహంగా, వైవాహిక జీవితం ద్వారా కొన్ని అపారమైన ఆధ్యాత్మిక అవకాశాలను అందిపుచ్చుకోవచ్చును, అయితే ఇదంతా 'సరైన దృక్పథం' కలిగి ఉండడం మీద ఆధారపడి ఉంటుంది. ఆధ్యాత్మిక దృష్టికోణం నుండి చూసినట్లయితే, వైవాహిక జీవితం పూర్తిగా సత్యదృష్టితో నిర్ణయింపబడినప్పుడు మాత్రమే, అది విజయవంతం అవుతుంది. అలా కాకుండా, వైవాహిక జీవితం కేవలం 'లైంగిక వాంఛలను తీర్చుకోవడం' అనే పరిమిత ఉద్దేశ్యం మీదే గనుక ఆధారపడినా లేదా ఒక వ్యాపార భాగస్వామ్యంలో సాధారణంగా ఉండే 'ప్రయోజనాల పరిగణనలే' ఆ బంధానికి ప్రేరణ గనుక అయినా, అటువంటి జీవితం పెద్దగా ఉపయోగపడదు. 'జీవితాన్ని ఎంత ఉత్తమంగా జీవించవచ్చునో' తెలుసుకోడానికి ఉద్దేశింపబడిన ఒక నిజమైన ఆధ్యాత్మిక సాహసకృత్యంగా వైవాహిక జీవితాన్ని చేపట్టాలి. 'జీవుడు సాధించగలిగే ఉన్నత అవకాశాలను అన్వేషించడానికి ఉద్దేశింపబడిన ఒక ఆధ్యాత్మిక సాహసకృత్యంగా' భాగస్వాములిద్దరూ కలిసి వైవాహిక జీవితాన్ని చేపట్టినప్పుడు, ప్రారంభ దశలలో వారికి ఎదురయ్యే 'వ్యక్తిగత ప్రయోజనం యొక్క పరిమాణం మరియు స్వభావం' గురించిన గణనకే వారి ప్రయోగాన్ని పరిమితం చేయలేరు.

Para_104.2

Married life utterly different from promiscuity

Married life almost always makes many demands upon both partners for mutual adjustment and understanding, and creates many problems that were not originally expected. Though this might in a sense be true of life in general, it is particularly true of married life. In married life two souls get linked in many ways, with the result that they are called upon to tackle the whole complex problem of personality rather than any simple problem created by some isolated desire. This is precisely why married life is utterly different from promiscuous sexual relations. Promiscuous sex

attempts to separate the problem of sex from other needs of the developing personality and seeks to solve it in isolation from them. Although this kind of solution might seem to be easy, it turns out to be very superficial and has the further disadvantage of sidetracking aspirants from attempting the real solution.

వైవాహిక జీవితం, లైంగిక విచ్చలవిడితనం (వ్యభిచారం) కంటే పూర్తిగా భిన్నమైనది

వైవాహిక జీవితం, భాగస్వాములిద్దరి నుండీ పరస్పర సర్దుబాటునూ మరియు అవగాహననూ అనేక రకాలుగా ఇంచుమించు ఎల్లప్పుడూ కోరుతుంది. అంతేకాకుండా, ముందుగా అస్సలు ఊహించని అనేక సమస్యలను సృష్టిస్తుంది కూడా. ఇది ఒక విధంగా, అన్ని రకాల జీవితాలలోనూ ఉంటుంది, వైవాహిక జీవితంలో ఇది మరింత నిజం. వైవాహిక జీవితంలో రెండు ఆత్మలు అనేక విధాలుగా ముడిపడి ఉంటాయి, కనుక వారు 'ఏదైనా ఒక్క కోరిక సృష్టించిన ఒక సరళమైన సమస్యను' మాత్రమే పరిష్కరిస్తే సరిపోదు; వారు వ్యక్తిత్వానికి సంబంధించిన మొత్తం సంక్లిష్ట సమస్యనే పరిష్కరించాల్సి ఉంటుంది. ఈ కారణంగానే, 'వైవాహిక జీవితం' విచ్చలవిడి లైంగిక సంబంధాలకంటే పూర్తిగా భిన్నమైనది. లైంగిక విచ్చలవిడితనంలో ఉండే లైంగిక భావన 'అభివృద్ధి చెందుతున్న వ్యక్తిత్వంలోని ఇతర అవసరాల నుండి లైంగిక సమస్యను వేరుచేసి, దానిని విడిగా పరిష్కరించడానికి' ప్రయత్నిస్తుంది. ఈ రకమైన పరిష్కారం చాలా సులభంగా ఉన్నట్టు అనిపించినప్పటికీ, ఇది చాలావరకు పైపై పరిష్కారమే అవుతుంది. దీనిలో మరొక ప్రతికూల అంశమేమిటంటే, నిజమైన పరిష్కారం కోసం సాగే ప్రయత్నం నుండి సాధకులను పక్కదారి పట్టిస్తుంది.

Page_105

Para_105.1

Married life calls forth sublimation

The relative values of the various sides of the limited personality can best be appreciated when they become intertwined and appear in varied settings and perspectives. It is difficult to discriminate between them if they appear fitfully in a disconnected series. In married life there is ample room for varied experience, with the result that the different tendencies-latent in the mind begin to organize around the crystallized scheme of married life. This organization of varied purposes not only provides an unlimited field for discrimination between the higher and lower values but also creates between them a necessary tension, which requires and calls forth effective and intelligent sublimation.

వైవాహిక జీవితం శుద్ధీకరణకు దోహదపడుతుంది

పరిమిత వ్యక్తిత్వం యొక్క అనేక పార్శ్వాలకు చెందిన సాపేక్ష విలువలను పరిగణించడం అనేది, అవి పరస్పరం ఒకదానితో ఒకటి పెనవేసుకుని, వివిధ సన్నివేశాలలోను మరియు వివిధ దృక్కోణాలలోనూ కనిపించినప్పుడే సాధ్యమౌతుంది. ఆ పార్శ్వాలు గనుక ఒకదానితో ఒకటి వేర్వేరుగా ఉన్నట్లు కనబడినట్లయితే, వాటి (సాపేక్ష విలువల మధ్య) మధ్య తేడాను గుర్తించడం చాలా కష్టమవుతుంది. వైవాహిక జీవితంలో నానావిధాలైన అనుభవాలకు కావలసినంత అవకాశం ఉంటుంది. తత్ఫలితంగా, మనస్సులో అంతర్లీనంగా దాగి ఉన్న విభిన్న వైఖరులు 'వైవాహిక జీవితం' అనే సుస్పష్టమైన వ్యవస్థ చుట్టూ చేరడం మొదలుపెడతాయి. విభిన్న ప్రయోజనాలు అలా చేరడం 'ఉన్నతమైన విలువలకు మరియు అధమమైన విలువల మధ్య తేడాను తెలుసుకోడానికి' అపరిమితమైన అవకాశాలను సమకూరుస్తుంది. అంతేకాకుండా, వాటి (విభిన్న వైఖరుల) మధ్య సమర్ధవంతమైన మరియు తెలివైన ఉన్నతీకరణకు అవసరమైన బిగిని (ఉద్రిక్తతను) సృష్టిస్తుంది కూడా.

Para_105.2

Conditions of marriage precipitate changes in inner life

In one sense married life may be looked upon as the intensification of most human problems. As such it becomes the rallying ground for the forces of bondage as well as for the forces of freedom, the factors of ignorance as well as the factors of light. As the married life of ordinary persons is determined by mixed motives and considerations, it inevitably invites an uncompromising opposition between the higher and the lower self. Such opposition is necessary for the wearing out of the lower self and the dawning of the true divine Self.

వైవాహిక జీవన పరిస్థితులు అంతరిక జీవనంలో మార్పులను శీఘ్రంగా సంభవింపజేస్తాయి

ఒక భావంలో, వైవాహిక జీవితాన్ని 'అనేక మానవ సమస్యలను తీవ్రతరం చేయడం' గా పరిగణించవచ్చును. ఆ విధంగా, అది 'బంధనాలు కలిగించే శక్తులకు, స్వేచ్ఛను ప్రసాదించే శక్తులకు', అలాగే 'అజ్ఞాన కారకాలకు మరియు వెలుగును ప్రసాదించే కారకాలకు' పోరాట క్షేత్రం అవుతుంది. సామాన్య వ్యక్తుల వైవాహిక జీవితం 'మిశ్రమ ఉద్దేశాలు మరియు ప్రయోజనాల చేత' నిర్ణయింపబడుతుంది. కనుక, అది 'ఉన్నతమైన నేను' మరియు 'అధమమైన నేను' మధ్య రాజీలేని వ్యతిరేకతను అనివార్యంగా ఆహ్వానిస్తుంది. అధమమైన నేనును నిర్మూలించడానికి మరియు నిజమైన దైవీ నేను ఉదయించడానికి అటువంటి వ్యతిరేకత అవసరం అవుతుంది.

Para_105.3

Married life develops so many points of contact between two souls that severance of all connection would mean the unsettlement and disarrangement of practically the whole tenor of life. Since this difficulty of breaking away from one another invites and precipitates inner readjustment, marriage is really a disguised opportunity for the souls to establish a real and lasting understanding that can cope with the most complex and delicate situations.

వైవాహిక జీవితం, రెండు ఆత్మల మధ్య అన్యోన్యతను నిర్వహించడానికి గాను అనేక సంబంధాలను అభివృద్ధి చేస్తుంది. (వైవాహిక జీవితం విచ్ఛిన్నమైపోయే సందర్భం వచ్చినప్పుడు మాత్రమే, ఆ సంబంధాల ప్రాధాన్యతను అర్థం చేసుకోగలం) అటువంటి సంబంధాలన్నింటినీ త్రెంచుకోవడం అంటే, ఆచరణలో యావత్ జీవిత ముఖ చిత్రాన్నే తలక్రిందులు చేసేయడం మరియు తారుమారు చేసేయడమే అవుతుంది. 'ఒకరి నుండి మరొకరు విడిపోవడం' అనే ఈ కష్టం వలన 'ఆంతరికంగా తిరిగి సర్దుబాటు చేసుకోవలసిన అవసరం ఏర్పడుతుంది కాబట్టి, వివాహం అనేది అత్యంత సంక్లిష్టమైన మరియు సున్నితమైన పరిస్థితులను తట్టుకోవడానికి మరియు 'యదార్థమైనది, కలకాలం నిలిచేది' అయిన అవగాహనను ఆవిష్కరించుకోడానికి, ఆత్మలకు గమనించలేని ఒక గొప్ప అవకాశమే అవుతుంది.

Para_105.4

Married life must be in line with divine plan

The spiritual value of married life is directly related to the nature of the preponderant factors that determine its daily course. If it is based upon shallow considerations, it can deteriorate into a partnership in selfishness aimed against the rest of the world. If it is inspired by lofty idealism, it can rise to a fellowship that not only requires and calls forth increasingly greater sacrifices for each other but actually becomes a medium through which the two souls can offer their united love and service to the whole family of humanity. When married life is thus brought into direct line with the divine plan for the evolution of the individuals, it becomes a pure blessing for the children who are

the fruit of the marriage. For they have the advantage of absorbing a spiritual atmosphere from the very beginning of their earthly career.

వైవాహిక జీవితం దైవీ ప్రణాళికకు తప్పనిసరిగా అనుగుణంగా ఉండాలి

వైవాహిక జీవితం యొక్క ఆధ్యాత్మిక విలువకు, వైవాహిక జీవితం యొక్క దైనందిన గమనాన్ని నిర్ణయించే ప్రబలమైన కారకాల స్వభావంతో ప్రత్యక్ష సంబంధం ఉంటుంది. వైవాహిక జీవితం గనుక నిస్సారమైన ప్రయోజనాల మీదే ఆధారపడినట్లైతే, అది మిగిలిన ప్రపంచానికి వ్యతిరేకంగా ఉన్న ఒక స్వార్థపూరిత భాగస్వామ్యం స్థాయికి దిగజారుతుంది. అలాకాకుండా, వైవాహిక జీవితం గనుక ఉన్నత ఆదర్శం నుండి ప్రేరణను పొందినట్లయితే, ఒకరి కోసం మరొకరు గొప్ప త్యాగాలు చేసే సహవాస స్థాయికి ఎదగడమే కాకుండా, యావత్ మానవ కుంటుమానికే ఆ ఇద్దరు ఆత్మలూ తమ ఉమ్మడి ప్రేమను మరియు ఉమ్మడి సేవను అందించగల ఒక మాధ్యమం అవుతుంది. ఆ విధంగా, వైవాహిక జీవితం 'వ్యక్తుల పరిణామం కోసం నిర్దేశించబడిన దైవీ ప్రణాళికతో అనుసంధానం చేయబడినప్పుడు, వివాహ ఫలాలైన సంతానానికి అది స్వచ్ఛమైన వరమే అవుతుంది. ఎందుకంటే, ఈ భూమి మీద గడిపే జీవితంలో మొదటినుండీ ఆధ్యాత్మిక వాతావరణాన్ని ఒంటబట్టించుకొనే అవకాశం ఆ పిల్లలకు దక్కుతుంది.

Page_106

Para_106.1

Married life enriched by children

Though the children are thus the beneficiaries of the married life of the parents, the married life of the parents is in its turn enriched by the presence of the children. Children give to parents an opportunity for expressing and developing a real and spontaneous love in which sacrifice becomes easy and delightful. And the part played by children in the life of parents is of tremendous importance for the spiritual advancement of the parents themselves. It therefore follows that when children make their appearance in married life, they ought to be wholeheartedly welcomed by the parents.

పిల్లల కారణంగా వైవాహిక జీవితం సుసంపన్నమౌతుంది

ఆ విధంగా, తల్లితండ్రుల వైవాహిక జీవితం యొక్క ప్రయోజనాన్ని పిల్లలు పొందుతారు. అంతేకాకుండా, తల్లి తండ్రుల వైవాహిక జీవితం పిల్లల వలన సుసంపన్నం అవుతుంది. తమ పట్ల నిజమైన మరియు స్వతస్సిద్ధమైన ప్రేమను వ్యక్తం చేయడానికి, మరియు దానిని పెంపొందించుకోడానికి ఒక అవకాశాన్ని, పిల్లలు తల్లితండ్రులకు ఇస్తారు. అటువంటి ప్రేమలో త్యాగం సులభంగాను మరియు ఆనందంగాను సాధ్యమవుతుంది. తల్లిదండ్రుల జీవితంలో పిల్లలు పోషించే పాత్ర, తల్లిదండ్రుల ఆధ్యాత్మిక పురోగతిలో విపరీతమైన ప్రాముఖ్యతను కలిగి ఉంటుంది. కనుక, వైవాహిక జీవితంలోకి పిల్లలు ప్రవేశించినప్పుడు, వారిని తల్లిదండ్రులు నిండు హృదయంతో ఆహ్వానించాలి.

Para_106.2

Birth control

In view of the claims that children have on married lives, birth control deserves careful attention and critical examination. The question must not be considered from the point of view of any one special or limited interest but from the standpoint of the ultimate well-being of the individuals and society. The right opinion in this respect, as in all respects, must above everything be based upon

spiritual considerations. The attitude that most persons have toward birth control is oscillating and confused because it contains an admixture of good and bad elements. While birth control is right in its aim of securing the regulation of population, it is disastrously unfortunate in the choice of its means.

సంతాన నియంత్రణ

వైవాహిక జీవితంలో పిల్లలకున్న హక్కుల దృష్టికోణంలో, సంతాన నియంత్రణ నిశితమైన మరియు విమర్శనాత్మకమైన పరిశీలనకు అర్హమైనది. సంతాన నియంత్రణ అనే అంశాన్ని ఏదేని ఒక ప్రత్యేకమైన లేదా పరిమితమైన అభిరుచి యొక్క దృష్టికోణంలో చూడకూడదు. దానిని వ్యక్తులు మరియు సమాజం యొక్క అంతిమ శ్రేయస్సు కోణంలోనే పరిశీలించాలి. ఈ విషయంలో, (ఏ విషయంలోనైనా సరే ఇలాగే చెయ్యాలి) అన్నింటికంటే సరైన అభిప్రాయం ఆధ్యాత్మిక పరిశీలనల మీదే ఆధారపడి ఉండాలి. సంతాన నియంత్రణ పట్ల చాలామందిలో ఉండే దృక్పథం ఊగిసలాడుతూ, గందరగోళంగా ఉంటుంది. ఎందుకంటే, దానిలో మంచి అంశాలు, చెడు అంశాలు కలగలిసి ఉంటాయి. జనాభా నియంత్రణను సాధించాలనే ఉద్దేశ్యం నేపథ్యంలో సంతాన నియంత్రణ సరైనదే. కాని, జనాభా నియంత్రణ సాధించడానికి ఎంచుకున్న సంతాన నియంత్రణ మార్గాలు మాత్రం వినాశనాన్ని కలిగించేటంత దురదృష్టకరమైనవి.

Para_106.3

There can be no doubt that the regulation of childbearing is often desirable for personal and social reasons. Uncontrolled breeding intensifies the struggle for existence and may bring about a social order where ruthless competition becomes inevitable. Apart from creating a responsibility for parents, which they may be unable to adequately discharge, it becomes an indirect and contributory cause of crime, war, and poverty. Though humane and rational considerations demand and justify all serious attempts to regulate the birth of children, the use of physical means for securing this purpose remains fundamentally indefensible and unjustifiable.

వ్యక్తిపరమైన కారణాల రీత్యానూ మరియు సామాజికపరమైన కారణాల రీత్యానూ, సంతాన క్రమబద్ధీకరణ (పిల్లల పుట్టుకను నియంత్రించడం) నిస్సందేహంగా వాంఛనీయమైనదే. నియంత్రణ లేకుండా సంతానాన్ని పెంచుకుంటూ పోయినట్లయితే, మనుగడ కోసం పోరాటం తీవ్రం అవుతుంది. తత్ఫలితంగా, సమాజంలో క్రూరమైన పోటీ అనివార్యంగా నెలకొంటుంది. అలా నియంత్రణ లేకుండా సంతానాన్ని పెంచుకుంటూ పోవడం అనేది ఒక ప్రక్క, సంబంధిత తల్లితండ్రులు తమ బాధ్యతను తగినంతగా నిర్వర్తించలేకపోవడానికి కారణమౌతుంది; మరొకప్రక్క అది నేరాలకు, యుద్ధాలకు, పేదరికానికీ పరోక్షంగా కారణమౌతుంది కూడా. మానవతావాద పరిశీలనలు మరియు హేతుబద్ధమైన పరిశీలనలు పిల్లల పుట్టుకను నియంత్రించడాన్ని కోరతాయి, సమర్ధిస్తాయి కూడా. అయినప్పటికీ, ఈ ప్రయోజనం కోసం 'భౌతిక సాధనాలను ఉపయోగించడం' అనేది ప్రాథమికంగా క్షమార్హమైనది కాదు మరియు సమర్థనీయమైనది కాదు.

Page_107

Para_107.1

Physical means remove incentive for mental control

The purely physical means generally advocated by the supporters of birth control are most objectionable from the spiritual point of view. Although the physical means of birth control are advocated on humanitarian grounds, they are almost always used by the generality of people to serve their own selfish ends and to avoid the responsibility of bearing and bringing up children.

Since the physical consequences of yielding to lust can be so successfully avoided through the use of these means, those who have not begun to awaken to the higher values have no incentive to moderation in the gratification of passion. They thus become victims of excessive indulgence and bring about their own physical, moral, and spiritual ruin by neglecting mental control and becoming slaves to animal passion.

'భౌతిక సాధనాల వాడుక' మానసిక నిగ్రహాన్ని ప్రోత్సహించదు

సంతాన నియంత్రణకు మద్దతునిచ్చేవారు సాధారణంగా ప్రోత్సహించే భౌతిక సాధనాలు ఆధ్యాత్మిక దృష్టికోణం నుండి అత్యంత అభ్యంతరకరమైనవి. సంతాన నియంత్రణకై భౌతిక సాధనాల వాడుక మానవతా దృక్పథంలో సమర్థించబడినప్పటికీ, అవి (భౌతిక సాధనాలు) ఇంచుమించు ఎల్లప్పుడూ సామాన్య ప్రజలచేత తమ స్వార్థ ప్రయోజనాలను నెరవేర్చుకోడానికే మరియు పిల్లలను కనడం, వారిని పెంచి పోషించడం అనే బాధ్యత నుండి తప్పించుకోడానికే చాలావరకు ఉపయోగించబడతాయి. ఈ భౌతిక సాధనాల వాడుక వలన కామానికి లొంగిపోవడం వలన ఏర్పడే పర్యవసానాల నుండి విజయవంతంగా తప్పించుకోవచ్చును. తద్వారా, ఉన్నత విలువల పట్ల ఇంకనూ మేల్కొనడం ప్రారంభించని వారికి, 'కామోద్రేకాన్ని తీర్చుకోకుండా నియంత్రించుకోవడం' అనే ప్రక్రియకు ఎలాంటి ప్రోత్సాహం లభించదు. అలా, వారు మితిమీరిన వ్యామోహానికి బాధితులుగా మారిపోతారు; మానసిక నిగ్రహాన్ని నిర్లక్ష్యం చేసి, పశు వాంఛకు బానిసలైపోయి తమ శారీరక, నైతిక, ఆధ్యాత్మిక వినాశనాన్ని కొని తెచ్చుకుంటారు.

Para_107.2

Mental control indispensable for rising from passion to peace

The easy use of physical means obscures the spiritual side of the question and is far from contributory to the awakening of individuals to their real dignity and freedom as spiritual beings. Thoughtless and uncontrolled indulgence must inevitably lead to reaction and spiritual bondage. For spiritual aspirants in particular, but also for all human beings (because they are all potentially spiritual aspirants), it is extremely inadvisable to rely upon physical means for the regulation of childbearing. For such regulation the individuals must rely upon nothing but mental control.

'పశువాంఛ స్థాయినుండి శాంతి స్థాయికి' ఎదగడానికి మానసిక నిగ్రహం తప్పనిసరి

'భౌతిక సాధనాలను సులభంగా వినియోగించడం' అనే అలవాటు సంతాన నియంత్రణ అంశం యొక్క ఆధ్యాత్మిక పార్శ్వాన్ని మరుగుపరుస్తుంది మరియు వ్యక్తులు ఆధ్యాత్మిక జీవులుగా వారి నిజ ఘనత పట్ల, స్వేచ్ఛ పట్ల జాగృతమవ్వడానికి అది దోహదపడదు. అనాలోచితంగానూ మరియు అదుపులేకుండాను కోరికలు తీర్చుకునట్లయితే, అది ప్రతిస్పందనకు మరియు ఆధ్యాత్మిక బంధనానికి అనివార్యంగా దారితీస్తుంది. మానవులందరూ (భవిష్యత్తులో ఆధ్యాత్మిక సాధకులయ్యే సామర్థ్యం వారికి ఉంటుంది కాబట్టి), మరీ ముఖ్యంగా ఆద్యాత్మిక సాధకులు, సంతానాన్ని నియంత్రించడానికి భౌతిక సాధనాలపై ఆధారపడడం మంచిది కాదు. అటువంటి నియంత్రణ కోసం వ్యక్తులు మానసిక నిగ్రహం తప్ప మరి దేని మీదా ఆధారపడకూడదు.

Para_107.3

Mental control secures the humanitarian purposes that inspire birth control but keeps clear of the spiritual disasters entailed by the use of physical means. Mental control is not only useful for regulating the number of children but is also indispensable for restoring to humanity its divine dignity and spiritual well-being. Only through the wise exercise of mental control is it possible for humanity to rise from passion to peace, from bondage to freedom, and from animality to purity. In the minds of thoughtful persons the much ignored spiritual side of this question must assume

the importance it deserves.

మానసిక నిగ్రహం, 'సంతాన నియంత్రణను ప్రేరేపించే మానవతావాద ఉద్దేశాలను పరిరక్షిస్తూనే', భౌతిక సాధనాలను ఉపయోగించడం ద్వారా సంభవించే ఆధ్యాత్మిక విపత్తులను నివారిస్తుంది. మానసిక నిగ్రహం, పిల్లల సంఖ్యను క్రమబద్ధీకరించడానికి మాత్రమే కాకుండా, మానవాళి యొక్క దైవీ-వైభవాన్ని మరియు ఆధ్యాత్మిక శ్రేయస్సును పునరుద్ధరించడానికి సైతం తప్పనిసరిగా అవసరం. మానసిక నిగ్రహాన్ని తెలివిగా వాడడం ద్వారా మాత్రమే మానవాళి పశువాంఛ స్థాయి నుండి శాంతి స్థాయికి, బంధనం నుండి విముక్తికి, పశుత్వం నుండి స్వచ్ఛతకు ఎదగడానికి వీలవుతుంది. సంతాన నియంత్రణ అనే ఈ అంశం యొక్క ఆధ్యాత్మిక పార్శ్వం చాలా ఎక్కువగా విస్మరించబడుతుంది. ఆలోచనాత్మక వ్యక్తుల మనస్సుల్లో దానికి తగిన ప్రాముఖ్యత ఉండాలి.

Page_108

Para_108.1

Joint responsibility of parenthood

Since the woman has to undertake the trouble and the responsibility of bearing and rearing children, she may seem to be affected more seriously by any possible failure in mental control than the man. In fact, it does not mean any real unfairness to the woman. While it is true that the woman has to undertake the trouble and the responsibility of bearing and rearing children, she also has the compensating joy of feeding and cuddling them. Thus the joy of motherhood is much greater than the joy of fatherhood. Further, the man must also face and shoulder the economic and educational responsibilities for the children. In a properly adjusted marriage there need not be any injustice in the distribution of parental responsibility to be shared between the man and the woman. If both are truly conscious of their mutual responsibility, inconsiderateness will give way to an active and cooperative endeavor to attain full mental control. In the event there is any failure in mental control, they will cheerfully and willingly discharge the joint responsibility of parenthood.

తల్లితండ్రుల ఉమ్మడి బాధ్యత

'స్త్రీయే పిల్లలను కనడం, పెంచడం అనే కష్టాన్ని భరించాలి, మరియు బాధ్యతను చేపట్టాల్సి ఉంటుంది. కనుక, మానసిక నిగ్రహంలో వైఫల్యం వల్ల పురుషునికంటే స్త్రీయే ఎక్కువ తీవ్రంగా ప్రభావితమవుతుంది అనిపిస్తుంది. వాస్తవానికి, అది స్త్రీకి నిజంగా అన్యాయం జరిగినట్టు కాదు. పిల్లలను కనడం, పెంపకం అనే బాధ్యతను స్త్రీయే చేపట్టాల్సి ఉంటుంది అనేది నిజమే. అయితే బిడ్డకు ఆహారం తినిపించడం, గుండెలకు హత్తుకోవడం అనే పరిహార ఆనందం ఆమెకే స్వంతం. ఆ విధంగా, మాతృత్వం యొక్క ఆనందం పితృత్వ ఆనందం కంటే గొప్పది. అంతేకాకుండా, పిల్లల యొక్క ఆర్థిక బాధ్యతలను మరియు విద్యా బాధ్యతలను కూడా పురుషుడే ఎదుర్కోవాలి మరియు భరించాలి. సక్రమమైన సర్దుబాటు ఉన్న వివాహ బంధంలో స్త్రీ, పురుషుల మధ్య 'తల్లితండ్రుల బాధ్యతల పంపకంలో' ఎలాంటి అన్యాయం చోటు చేసుకోవాల్సిన అవసరం లేదు. దంపతులిద్దరికీ పరస్పర బాధ్యతల పట్ల నిజంగా ఎరుక ఉన్నట్లయితే, 'సానుభూతి లేనితనం' సమసిపోయి పూర్తి మానసిక నిగ్రహానికై 'చురుగ్గాను మరియు సహకార ధోరణితోను' కృషి చేయచేయడానికి దారి తీస్తుంది. ఎప్పుడైనా మానసిక నిగ్రహం వైఫల్యం చెందినట్లయితే, అటువంటి సందర్భాలలో దంపతులిద్దరూ సంతోషంగాను మరియు ఇష్టపూర్వకంగాను తల్లితండ్రులుగా తమ ఉమ్మడి బాధ్యతను నిర్వర్తిస్తారు.

Para_108.2

Children must be welcome

For those who are not prepared to undertake the responsibility of children, there is only one course left to them. They must remain celibate and practice strict mental control; though such mental control is extremely difficult to attain, it is not impossible. From the purely spiritual point of view, strict celibacy is best; but since it is so difficult, few can practice it. For those who cannot practice it, the next best course is to marry rather than fall prey to promiscuity. Within married life one can learn to control animal passion. It is bound to be a gradual process; and in cases of failure in practicing control, the couple must allow nature to take its own course rather than interfere with it through artificial means. They must cheerfully welcome the consequences and be prepared to shoulder the responsibility of bringing up the children.

పిల్లలను తప్పకుండా వైవాహిక జీవితంలోకి స్వాగతించాలి

పిల్లల బాధ్యత చేపట్టడానికి సిద్ధంగా లేని వారికి, ఒక దారి మాత్రమే మిగిలి ఉంటుంది. వారు తప్పనిసరిగా బ్రహ్మచర్యాన్ని పాటించాల్సిందే. అటువంటి మానసిక నిగ్రహాన్ని సాధించడం కష్టమే అయినా, అసాధ్యం మాత్రం కాదు. పూర్తిగా ఆధ్యాత్మిక దృష్టికోణం నుండి చూస్తే, కఠోరమైన బ్రహ్మచర్యమే ఉత్తమమైనది. కాని, అది చాలా కష్టమైనది కాబట్టి, చాలా తక్కువ మందే దీనిని ఆచరిస్తారు. బ్రహ్మచర్యాన్ని ఆచరించలేనివారు, విచ్చలవిడి లైంగిక ప్రవృత్తికి బలి అయిపోయే బదులు, వివాహం చేసుకోవడమే తదుపరి ఉత్తమ మార్గం. వైవాహిక జీవితంలో, పశు వాంఛను నియంత్రించడం నేర్చుకోవచ్చును. ఇది తప్పనిసరిగా ఒక నిదానమైన ప్రక్రియ. నిగ్రహాన్ని పాటించడంలో విఫలమైన సందర్భాలలో, సంబంధిత దంపతుల జంట 'కృత్రిమ మార్గాల ద్వారా జోక్యం చేసుకొనే కంటే', ప్రకృతి దాని సొంతరీతిలో వ్యవహరించడానికి అనుమతించాలి. వారు పర్యవసానాలను సంతోషంగా స్వాగతించాలి మరియు పిల్లలను పెంచే బాధ్యతను చేపట్టడానికి సిద్ధంగా ఉండాలి.

Para_108.3

Physical means become addictive

From the spiritual point of view, birth control must essentially be affected through mental control and nothing else. Physical means are under no circumstances advisable even when the partners seek to use them merely as a provisional and secondary aid, without intending to ignore the ideal of developing mental control. While using physical means they can never arrive at real mental control, though they might truly want it in earnest. On the contrary, they become addicted to the use of physical means and even begin to justify them.

భౌతిక సాధనాల వాడుక వ్యసనంగా మారిపోతుంది

ఆధ్యాత్మిక దృష్టికోణంలో చూసినట్లయితే, సంతాన నియంత్రణ మానసిక నిగ్రహం ద్వారానే సాధింపబడాలి తప్ప మరే ఇతర మార్గం ద్వారా కాదు. 'మానసిక నిగ్రహాన్ని అభివృద్ధి చేయాలనే ఆదర్శాన్ని విస్మరించకుండా, కేవలం తాత్కాలికంగా మరియు ద్వితీయ సహాయకంగా మాత్రమే భౌతిక సాధనాలను ఉపయోగించుకోవాలని భాగస్వామ్య దంపతులు కోరుకున్నప్పటికీ, ఎట్టి పరిస్థితులలోనూ అవి (భౌతిక సాధనాలు) మంచివి కావు. మానసిక నిగ్రహాన్ని పొందాలని దంపతులు ఎంత చిత్తశుద్ధితో కోరుకున్నప్పటికీ, భౌతిక సాధనాలను వాడినంతవరకు వారు నిజమైన మానసిక నిగ్రహాన్ని ఎప్పటికీ పొందలేరు. దానికి భిన్నంగా, వారు భౌతిక సాధనాలు ఉపయోగించడానికి అలవాటు పడిపోయి, దానిని సమర్థించడం కూడా మొదలుపెడతారు.

Para_109.1

To explain still more clearly, what happens in the use of physical means is that, while the individuals think they are using them merely as a preliminary step before mental control is fully developed, they actually get addicted to their use and become slaves to the habit. Though they may remain for some time under the delusion that they are trying to develop mental control (side by side with the use of physical means), they are actually losing it gradually. In short, mental power is necessarily undermined by relying on physical means. Thus the use of physical means is detrimental to the development of self- control and is positively disastrous for spiritual advancement. It is therefore entirely inadvisable even for the best of motives.

ఇంకా స్పష్టంగా చెప్పాలంటే, భౌతిక సాధనాల వాడుకలో జరిగేది ఏమిటంటే, 'మానసిక నిగ్రహం పూర్తిగా అభివృద్ధి చెందడానికి ముందుగా ఒక ప్రాథమిక దశగా మాత్రమే వాటిని ఉపయోగిస్తున్నారని' వ్యక్తులు భావించినప్పటికీ(భ్రమ పడినప్పటికీ), వారు వాస్తవానికి భౌతిక సాధనాలను వాడడానికి అలవాటు పడిపోయి, ఆ అలవాటుకు బానిసలుగా మారిపోతారు కూడా. కొంతకాలం పాటు వారు 'తాము మానసిక నిగ్రహాన్ని పెంపొందించుకొంటున్నామనే భ్రమలో ఉన్నప్పప్పటికీ, వాస్తవానికి క్రమంగా వారు దానిని కోల్పోతారు. క్లుప్తంగా చెప్పాలంటే, భౌతిక సాధనాలపై ఆధారపడటం వల్ల మానసిక శక్తి బలహీనం అవుతుంది. ఆ విధంగా, స్వీయ-నిగ్రహాన్ని అభివృద్ధి చేయడానికి భౌతిక సాధనాలను ఉపయోగించడం హానికరం మరియు ఆధ్యాత్మిక పురోగతికి అవరోధం అవుతుంది కూడా. కనుక, ఎంత సర్వ శ్రేష్టమైన ఉద్దేశ్యాల కోసం అయినా సరే, భౌతిక సాధనాల వాడుక మంచిది కాదు.

Para_109.2

Spiritual advancement through married life

In the beginning of married life the partners are drawn to each other by lust as well as love; but with conscious and deliberate cooperation they can gradually lessen the element of lust and increase the element of love. Through this process of sublimation, lust ultimately gives way to deep love. By the mutual sharing of joys and sorrows the partners march on from one spiritual triumph to another -from deep love to ever deeper love –till the possessive and jealous love of the initial period is entirely replaced by a self-giving and expansive love. In fact, through the intelligent handling of marriage they may traverse so much of the spiritual path that it needs only a touch by a Perfect Master to raise them into the sanctuary of Eternal Life.

వైవాహిక జీవితం ద్వారా ఆధ్యాత్మిక పురోగతి

వైవాహిక జీవితం యొక్క ప్రారంభంలో, భాగస్వాములు కామం ద్వారాను మరియు ప్రేమ ద్వారాను ఒకరి పట్ల ఒకరు ఆకర్షితులౌతారు. కాని, ఎరుకతో కూడిన మరియు ఉద్దేశ్యపూర్వకమైన సహకారంతో వారు క్రమంగా కామ అంశాన్ని తగ్గించుకుని, ప్రేమ అంశాన్ని పెంచుకోగలరు. ఈ ఉన్నతీకరణ ప్రక్రియ ద్వారా, ప్రగాఢమైన ప్రేమకు కామం లొంగిపోతుంది. సంతోషాలను, దుఃఖాలను పరస్పరం పంచుకోవడం ద్వారా భాగస్వాములు ఒక ఆధ్యాత్మిక విజయం నుంచి మరో ఆధ్యాత్మిక విజయానికి సాగుతారు. అనగా, లోతైన ప్రేమ నుండి మరింత లోతైన ప్రేమకు, తొలి రోజులలో ఉండే 'విషయాలను తన స్వాధీనం చేసుకోవాలనే గాఢమైన కోరిక' మరియు అసూయతో కూడిన ప్రేమ స్థానాన్ని, పూర్తిగా తనను తాను అర్పించుకొనేది మరియు సర్వ వ్యాపకమైనది అయిన ప్రేమ ఆక్రమిస్తుంది. నిజానికి, వైవాహిక జీవితాన్ని తెలివిగా నిర్వహించడం ద్వారా, దంపతులు ఆధ్యాత్మిక మార్గంలో చాలా వరకు ప్రయాణించవచ్చును. ఇక అప్పుడు, శాశ్వత జీవనం అనే రక్షణ స్థావరాన్ని

చేర్చడానికి వారికిక సద్గురువు యొక్క స్పర్శ మాత్రమే అవసరం అవుతుంది.

Love
ప్రేమ

Page_110

Para_110.1

Love pervades universe

Life and love are inseparable from each other. Where there is life, there is love. Even the most rudimentary consciousness is always trying to burst out of its limitations and experience some kind of unity with other forms. Though each form is separate from other forms, in reality they are all forms of the same unity of life. The latent sense for this hidden inner reality indirectly makes itself felt even in the world of illusion through the attraction that one form has for another form.

ప్రేమ విశ్వమంతటా వ్యాపించి ఉంటుంది

'జీవితం, ప్రేమ' ఒకదాని నుండి మరొకటి వేరు చేయలేనివి. జీవితం ఎక్కడ ఉంటుందో, ప్రేమ అక్కడ తప్పనిసరిగా ఉంటుంది. అత్యంత ప్రాధమిక చైతన్యం సైతం, దాని పరిమితులను ఛేదించుకొని ఇతర రూపాలతో ఏదో విధమైన ఐక్యతను అనుభవించాలని ప్రయత్నిస్తూనే ఉంటుంది. ప్రతి రూపం ఇతర రూపాల నుండి వేరుగా ఉన్నప్పటికీ, నిజానికి అవన్నీ ఒకే ఒకే ఒక్క జీవం యొక్క రూపాలే. అంతర్లీనంగా దాగి ఉన్న ఈ ఆంతరిక యదార్థానికి చెందిన భావమే, భ్రాంతి మయమైన ఈ ప్రపంచంలో సైతం, 'ఒక రూపానికి మరొక రూపం పట్ల గల ఆకర్షణ' ద్వారా పరోక్షంగా అనుభూతి పొందబడుతూనే ఉంటుంది.

Para_110.2

Love in inanimate nature

The law of gravitation, which all the planets and the stars are subject to, is in its own way a dim reflection of the love that pervades every part of the universe. Even the forces of repulsion are in truth expressions of love, since things are repelled from each other because they are more powerfully attracted to some other things. Repulsion is a negative consequence of positive attraction. The forces of cohesion and affinity, which prevail in the very constitution of matter, are positive expressions of love. A striking example of love at this level is found in the attraction the magnet exercises for iron. All these forms of love are of the lowest type, since they are necessarily conditioned by the rudimentary consciousness in which they appear.

నిర్జీవ ప్రకృతిలో ఉండే ప్రేమ

అన్ని గ్రహాలను మరియు నక్షత్రాలను నియంత్రించే గురుత్వాకర్షణ నియమం, తనదైన రీతిలో మసకగా ప్రతిబింబించే 'విశ్వంలోని ప్రతి అణువులోనూ వ్యాపించి ఉన్న ప్రేమయే'. వికర్షణ కలిగించే శక్తులు సైతం నిజానికి ప్రేమ యొక్క వ్యక్తీకరణలే. ఎందుకంటే, వస్తువులు ఒకదాని పట్ల మరొకటి ఎందుకు వికర్షింపబడతాయంటే, అవి వేరొక వస్తువు పట్ల మరింత బలంగా ఆకర్షింపబడతాయి కాబట్టి. వికర్షణ అనేది సానుకూల ఆకర్షణ యొక్క ప్రతికూల పర్యవసానం. పదార్థం యొక్క నిర్మాణంలో ఉండే ముఖ్య అంశాలైన 'సంయోగం' మరియు 'పరస్పర అన్యోన్యత' అనే శక్తులు కూడా ప్రేమ యొక్క సానుకూల వ్యక్తీకరణలే. ఈ స్థాయిలో ప్రేమకు అద్భుతమైన ఉదాహరణను 'అయస్కాంతం ఇనుము పట్ల ప్రదర్శించే ఆకర్షణలో' చూడవచ్చును. ఈ ప్రేమ

రూపాలన్నీ సంబంధిత ప్రాథమిక చైతన్యం చేత తప్పనిసరిగా నియంత్రించబడతాయి కాబట్టి, అవన్నీ తక్కువ రకానికి చెందినవే అవుతాయి.

Para_110.3

Love in animal world

In the animal world love becomes more explicit in the form of conscious impulses that are directed toward different objects in the surroundings. This love is instinctive, and it takes the form of gratifying different desires through the appropriation of suitable objects. When a tiger seeks to devour a deer, it is in a very real sense in love with the deer. Sexual attraction is another form of love at this level. All the expressions of love at this stage have one thing in common, namely, they all seek to satisfy some bodily impulse or desire through the object of love.

జంతు ప్రపంచంలో ఉండే ప్రేమ

జంతు ప్రపంచంలో ఉండే ప్రేమ 'ఎరుకతో కూడిన భావావేశాల రూపంలో' పరిసరాలలోని వస్తువుల పట్ల మరింత ఎక్కువగా వ్యక్తమవుతుంది. ఈ ప్రేమ సహజసిద్ధంగానే సంక్రమిస్తుంది. కావలసిన వస్తువులను వినియోగించుకోవడం ద్వారా వివిధ కోరికలను తీర్చుకునే రూపంలో ఈ ప్రేమ ఉంటుంది. ఒక పులి జింకను చంపి తినడానికి ప్రయత్నిస్తే, ఆ పులి జింకతో ప్రేమలో పడిందని దాని నిజమైన అర్థం. ఈ స్థాయిలో ప్రేమ యొక్క మరొక రూపమే లైంగిక ఆకర్షణ. 'ప్రేమించబడిన వస్తువు ద్వారా ఏదేని ఒక శారీరక భావావేశాన్ని లేదా కోరికను తీర్చుకోవడం' అనే లక్షణం ఈ దశలో ప్రేమ యొక్క వ్యక్తీకరణలన్నింటిలోనూ సాధారణంగా ఉంటుంది.

Page_111

Para_111.1

Human love has to adjust to reason

Human love is much higher than all these lower forms of love because human beings have fully developed consciousness. Though human love is continuous with the lower subhuman forms of love, in one way it is different from them. For henceforth its operations have to be carried on side by side with a new factor, which is reason. Sometimes human love manifests itself as a force that is divorced from reason and runs parallel to it. Sometimes it manifests itself as a force that gets mixed up with reason and comes into conflict with it. Finally, it expresses itself as a constituent of the harmonized whole where love and reason have been balanced and fused into an integral unity.

మానవ ప్రేమ బుద్ధితో సర్దుబాటు' చేసుకోవలసి ఉంటుంది

ప్రేమ యొక్క ఈ దిగువ స్థాయి రూపాలన్నింటికంటే, మానవ ప్రేమ మరింత ఉన్నతమైనది. ఎందుకంటే, మానవులకు పూర్తిగా అభివృద్ధి చెందిన చైతన్యం ఉంటుంది. మానవ ప్రేమ అనేది, మానవ రూపానికి ముందుండే జాతుల యొక్క 'ప్రేమ రూపాల' కొనసాగింపే అయినప్పటికీ, ఒక విధంగా అది వాటికి భిన్నమైనది. ఎందుకంటే, ఇక నుండి దాని కార్యకలాపాలను 'బుద్ధి' అనే ఒక క్రొత్త కారకంతో కలిసిమెలిసి కొనసాగించాల్సి ఉంటుంది. కొన్నిసార్లు, మానవ ప్రేమ బుద్ధిని త్రోసిరాజని దానికి(బుద్ధికి) సమాంతరంగా నడిచే ఒక శక్తిగా వ్యక్తమౌతుంది. మరికొన్నిసార్లు, మానవ ప్రేమ బుద్ధితో సహవాసం చేసి దానితో సంఘర్షణకు దిగే శక్తిగా వ్యక్తమౌతుంది. చివరికి, ప్రేమ మరియు హేతువు సమతూకం కావించబడి, సమగ్రంగా ఐక్యమైన ఒక సామరస్య

పూర్ణంలో అవి భాగమైపోతాయి.

Para_111.2

Three combinations of love and reason

Thus human love can enter into three types of combination with reason. In the first type, the sphere of thought and the sphere of love are kept as separate as possible; that is, the sphere of love is practically inaccessible to the operation of reason, and love is allowed little or no access to the sphere of thought. Complete separation between these two aspects of the spirit is of course never possible. But when there is an alternate functioning of love and reason (oscillating in their predominance), we have love that is unillumined by reason or reason unenlivened by love.

ప్రేమ, బుద్ధిల కలయిక (కలిసి మెలిసి సాగే తీరు) మూడు విధాలుగా ఉంటుంది

ఆ విధంగా, మానవ ప్రేమ బుద్ధితో మూడు విధాలుగా కలిసి సాగగలదుతుంది. మొదటి రకం కలయికలో 'ఆలోచనా మండలం మరియు ప్రేమ మండలం' వీలైనంతవరకు వేరుగా ఉంటాయి; ప్రేమ మండలం బుద్ధి యొక్క వ్యవహార పరిధికి అందుబాటులో ఉండదు, అలాగే ఆలోచన యొక్క మండలంలో ప్రవేశించడానికి ప్రేమకు అనుమతి ఉండదు. అయితే, జీవాత్మ యొక్క ఈ రెండు అంశాలు (ప్రేమ మండలం, బుద్ధి యొక్క వ్యవహార పరిధి) పూర్తిగా వేరుగా ఉండడం ఎప్పుడూ సాధ్యం కాదు. కాని, ప్రేమ మరియు బుద్ధి ఒకదాని తరువాత ఒకటి పనిచేయడం ప్రారంభించినప్పుడు (వాటి ప్రాబల్యం ఊగిసలాడుతూ ఉండేలా) 'బుద్ధి యొక్క ప్రకాశం లేని ప్రేమ' లేదా 'ప్రేమ చేత జీవం పోయబడని బుద్ధి' మాత్రమే ఫలాలు అవుతాయి.

Para_111.3

In the second type, love and reason are both simultaneously operative, but they do not work in harmony with each other. Though this conflict creates confusion, it is a necessary phase in the evolution of the higher state where there is a real synthesis of love and reason. In the third type of love, this synthesis between love and reason is an accomplished fact-with the result that both love and reason are so completely transformed that they precipitate the emergence of a new level of consciousness that, compared to the normal human consciousness, is best described as *super consciousness.*

రెండవ రకం కలయికలో, ప్రేమ మరియు బుద్ధి రెండూ కూడా ఏకకాలంలో పనిచేస్తూనే ఉంటాయి, అయితే అవి పరస్పర సమన్వయంతో పనిచేయవు. ఈ సంఘర్షణ గందరగోళాన్ని సృష్టించినప్పటికీ, ప్రేమకు మరియు బుద్ధికి మధ్య నిజమైన సమ్మేళనాన్నిసాధించే ప్రక్రియలో ఇది ఒక అవసరమైన దశయే అవుతుంది. మూడవ రకం కలయికలో ప్రేమ మరియు బుద్ధిల మధ్య ఈ సమ్మేళనం 'పూర్తిగా సాధింపబడిన వాస్తవం' అవుతుంది. ఫలితంగా ప్రేమ, బుద్ధి ఎంత పూర్తిగా రూపాంతరం చెందుతాయంటే, ఒక క్రొత్త స్థాయి చైతన్యాన్నే ఉద్భవింపజేస్తాయి. సాధారణ మానవ చైతన్యంతో పోల్చినప్పుడు, ఈ క్రొత్త చైతన్యాన్నిఉత్తమంగా '*పరమ చైతన్యం*' అని పేర్కొనవచ్చును.

Page_112

Para_112.1

Qualitative variety in love

Human love makes its appearance in the matrix of ego-consciousness, which has countless desires. Love is colored by these factors in many ways. Just as we get an ever-changing variety of designs in a kaleidoscope by the various combinations of simpler elements, we find an almost

limitless qualitative variety in the range of love owing to novel combinations of factors. And just as there are infinite shades of color in different flowers, there are diverse, delicate differences in human love.

ప్రేమలోగుణాత్మకమైన వైవిధ్యం (ప్రేమ పలు రకాలుగా ఉండడం)

మానవ ప్రేమ, లెక్కకు మిక్కిలి కోరికలు ఉండే అహం-తోడైన చైతన్య మాతృక(ఉత్పత్తిస్థానము లేదా గర్భం) నుండే పుడుతుంది. కనుక, ప్రేమ ఈ కారకాల కారణంగా అనేక విధాలుగా వక్రీకరించబడుతుంది. ఎలా అయితే, కెలిడోస్కోప్‌లో సాదా అయిన అంశాలే, విభిన్నమైన కలయికల కారణంగా ఎప్పటికప్పుడు మారిపోయే వైవిధ్యభరితమైన ఆకృతులుగా కనిపిస్తాయో, అలాగే ప్రేమలో కూడా కారకాల విభిన్న కలయికల కారణంగా ఇంచుమించు అంతులేని గుణాత్మక వైవిధ్యాలు కనిపిస్తాయి. ఎలా అయితే, పువ్వులలోని రంగులలో అనంతమైన ఛాయలు ఉంటాయో, అలాగే మానవ ప్రేమలో కూడా వైవిధ్యభరితమైన మరియు సూక్ష్మమైన తేడాలు ఉంటాయి.

Para_112.2

Lower forms of love

Human love is encircled by a number of obstructive factors, such as infatuation, lust, greed, anger, and jealousy. In one sense, even these obstructive factors are either forms of lower love or the inevitable side results of these lower forms of love. Infatuation, lust, and greed might be looked upon as perverted and lower forms of love. In infatuation a person is enamored of a sensual object; in lust he develops a craving for sensations in relation to it; and in greed he desires to possess it. Of these three forms of lower love, greed has a tendency to extend from the original object to the means of obtaining it. Thus a person becomes greedy for money or power or fame, which can be instruments for possessing the different objects that are craved. Anger and jealousy come into existence when these lower forms of love are thwarted or threatened to be thwarted.

ప్రేమ యొక్క అధమ స్థాయి రూపాలు

మానవ ప్రేమను మోహం, కామం, దురాశ, క్రోధం, అసూయ మొదలైన అవరోధ కారకాలు చుట్టుముట్టి ఉంటాయి. ఒక విధంగా చెప్పాలంటే, ఈ అవరోధ కారకాలు సైతం అధమ స్థాయి ప్రేమ యొక్క రూపాలే లేదా ప్రేమ యొక్క ఈ అధమ స్థాయి రూపాలకు అనివార్యమైన ఉప పర్యవసానాలే అవుతాయి. 'మోహం, కామం మరియు దురాశ'లను ప్రేమ యొక్క వికటించిన మరియు అధమ స్థాయికి చెందిన రూపాలుగానే పరిగణించవచ్చును. మోహంలో ఒక వ్యక్తి ఇంద్రియానుభవానికి సంబంధించిన ఒక వస్తువు పట్ల తీవ్రంగా ఆకర్షింపబడతాడు; కామంలో వ్యక్తి ఆ వస్తువు పట్ల ఇంద్రియసుఖాన్ని తీర్చుకోవడం కోసం వాంఛను పెంచుకుంటాడు; దురాశలో వ్యక్తి ఆ వస్తువును స్వాధీనం చేసుకోవాలని కోరుకుంటాడు. అధమమైన ప్రేమ యొక్క ఈ మూడు రూపాలలో, 'దురాశ'కు మూల వస్తువు మొదలుకొని, దానిని సాధించే సాధనాల వరకు విస్తరించే వైఖరి ఉంటుంది. ఆ విధంగా ఒక వ్యక్తి ధనం కోసం లేదా అధికారం కోసం లేదా పేరు ప్రఖ్యాతుల కోసం దురాశకు లోనౌతాడు. తీవ్రంగా కోరుకోబడిన విభిన్న వస్తువులను సమకూర్చుకోడానికి ఈ దురాశయే సాధనమౌతుంది. ఈ అధమ స్థాయి ప్రేమ రూపాలు అడ్డగింపబడినప్పుడు, లేదా అడ్డగింపబడతాయనే భయానికి లోనైనప్పుడు వెంటనే క్రోధం మరియు అసూయ పుడతాయి.

Para_112.3

Lower forms of love enemy of the higher

These lower forms of love obstruct the release of pure love. The stream of love can never become clear and steady until it is disentangled from these limiting and perverting forms of lower love.

The lower forms are the enemy of the higher. If consciousness is caught in the rhythm of the lower, it cannot emancipate itself from the self-created ruts, finding it difficult to get out of them and advance further. Thus the lower forms of love continue to interfere with the development of the higher form and have to be given up in order to allow for the untrammeled appearance of the higher form of love.

ప్రేమ యొక్క అధమ రూపాలు, ప్రేమ యొక్క ఉన్నత రూపాలకు శత్రువుగానే ఉంటాయి

ప్రేమ యొక్క ఈ అధమ స్థాయి రూపాలు స్వచ్ఛమైన ప్రేమ యొక్క విడుదలను అడ్డగిస్తాయి. పరిమితులను కలిగించేవి మరియు వక్రీకరించేవి అయిన 'ప్రేమ యొక్క ఈ అధమ స్థాయి రూపాల' నుండి ప్రేమ ప్రవాహం స్వేచ్ఛను పొందేవరకు, అది ఎప్పటికీ స్పష్టంగాను మరియు నిలకడగాను ప్రవహించలేదు. ఆ విధంగా, ప్రేమ యొక్క అధమ స్థాయి రూపాలు ప్రేమ యొక్క ఉన్నత స్థాయి రూపాలకు శత్రువులే అవుతాయి. చైతన్యం గనుక అధమ స్థాయి ప్రేమ యొక్క లయలో చిక్కుకుపోయినట్లయితే, తనకు తానుగా సృష్టించుకొన్న గాడి నుండి తనకు తానుగా బయటపడలేదు. వాటి నుండి విముక్తిపొంది, మార్గంలో మరింత పురోగమించడం కష్టసాధ్యమౌతుంది. ఆ విధంగా, ప్రేమ యొక్క అధమ స్థాయి రూపాలు 'ప్రేమ యొక్క ఉన్నత స్థాయి రూపం యొక్క అభివృద్ధి ప్రక్రియలో' జోక్యం చేసుకొంటూనే ఉంటాయి. కనుక, ఎలాంటి పరిమితులు లేని ఉన్నత స్థాయి ప్రేమను చూడాలంటే, అధమ స్థాయి ప్రేమ రూపాలను వదిలించుకోవాలి.

Para_112.4

Love and infatuation

The emergence of higher love from the shell of lower love is helped by the constant exercise of discrimination. Therefore, love has to be carefully distinguished from the obstructive factors of infatuation, lust, greed, and anger. In infatuation, the person is a passive victim of the spell of conceived attraction for the object. In love there is an active appreciation of the intrinsic worth of the object of love.

ప్రేమ మరియు మోహం

నిరంతరంగా విచక్షణను (సూక్ష్మ బేధాన్ని సైతం గుర్తించ గలిగే సామర్థ్యం) ఉపయోగించడం, 'దిగువ స్థాయి ప్రేమ' అనే గుల్ల నుండి ఉన్నత స్థాయి ప్రేమ ఉద్భవించడానికి దోహపడుతుంది. కనుక, ఆటంకం కలిగించే 'మోహం, కామం, లోభం, క్రోధాలకు' మరియు ప్రేమకు మధ్య గల వ్యత్యాసాన్ని జాగ్రత్తగా గుర్తించాలి. మోహంలో వ్యక్తి, 'సంబంధిత వస్తువు' పట్ల 'తాను భావించుకున్న ఆకర్షణ' విసిరిన వలలో తగులుకున్న నిష్క్రియాత్మక బాధితుడు అవుతాడు. అదే ప్రేమలో అయితే, ప్రేమించే వస్తువు యొక్క నిజమైన విలువను క్రియాశీలంగా గుర్తించడం ఉంటుంది.

Page_113

Para_113.1

Love and lust

Love is also different from lust. In lust there is reliance upon a sensual object and consequent spiritual subordination of oneself to it, whereas love puts one into direct and coordinate relation with the reality behind the form. Therefore lust is experienced as being heavy, and love is experienced as being light. In lust there is a narrowing down of life, and in love there is an expansion of being. To have loved someone is like adding another life to your own. Your life is, as it were, multiplied, and you virtually live in two centers. If you love the whole world, you

vicariously live in the whole world; but in lust there is an ebbing down of life and a general sense of hopeless dependence upon a form regarded as another. Thus, in lust there is the accentuation of separateness and suffering, while in love there is the feeling of unity and joy. Lust is dissipation; love is restoration. Lust is a craving of the senses; love is the expression of the spirit. Lust seeks fulfillment, but love experiences fulfillment. In lust there is excitement, and in love there is tranquility.

ప్రేమ మరియు కామం

ప్రేమ కామానికి కూడా భిన్నమైనది. కామంలో, ఇంద్రియ సుఖసంబంధమైన ఒక వస్తువుపై ఆధారపడడం ఉంటుంది మరియు పర్యవసానంగా ఆధ్యాత్మికంగా దానికి తాను లోబడిపోవడం కూడా ఉంటుంది. అదే ప్రేమ అయితే, రూపానికి వెనుక దాగి ఉన్న సత్యంతో ప్రత్యక్షమైన, సమన్వయంతో కూడిన సంబంధాన్ని ఏర్పరుస్తుంది. కనుక, కామం భారమైనదిగా అనుభవించబడుతుంది, ప్రేమ చాలా తేలికైనదిగా అనుభవించబడుతుంది. కామంలో, జీవితం సంకుచితం అవుతుంది. అదే ప్రేమలో అయితే జీవితం విస్తరిస్తుంది. ఒకరిని ప్రేమించడం అంటే, నీ సొంత జీవితానికి మరొక జీవితాన్ని జోడించడమే. ఒక విధంగా చెప్పాలంటే, నీ జీవితం విస్తరిస్తూ పోతుంది. నీవు నిజానికి రెండు కేంద్రాలలో నివసిస్తావు. నీవు గనుక మొత్తం ప్రపంచాన్నే ప్రేమించినట్లయితే, నీవు అందరి ద్వారా యావత్ ప్రపంచంలోనే జీవించగలవు. కాని, కామంలో జీవితం క్షీణిస్తుంది మరియు 'ఇతరమైనది'గా పరిగణించబడే ఒక రూపం మీద జీవితం నిస్సహాయంగా ఆధారపడడం అనేది సాధారణంగా ఉంటుంది. ఆ విధంగా, కామంలో వేర్పాటుతనం మరియు బాధ పెరుగుతాయి. అదే ప్రేమలో అయితే, ఐక్యతకు మరియు ఆనందానికి సంబంధించిన అనుభూతులు ఉంటాయి. కామం జీవితాన్ని విడదీస్తుంది, ప్రేమ దానిని పునరుద్ధరిస్తుంది. కామం అనగా ఇంద్రియపరమైన తీవ్రమైన కోరిక, ప్రేమ అనగా జీవుని వ్యక్తీకరణయే. కామం, కోరికను తీర్చుకోవాలని కోరుకొంటుంది, కాని ప్రేమ వాస్తవంగా కోరిక యొక్క సాఫల్యతనే అనుభవిస్తుంది. కామంలో ఉద్రేకం ఉంటుంది, ప్రేమలో ప్రశాంతత ఉంటుంది.

Para_113.2

Love and greed

Love is equally different from greed. Greed is possessiveness in all its gross and subtle forms. It seeks to appropriate persons and gross objects, as well as such abstract and intangible things as fame and power. In love, the annexation of another person to one's individual life is out of the question, and there is a free and creative outpouring that enlivens and replenishes the being of the beloved independently of any expectations for the self. We have the paradox that greed, which seeks the appropriation of another object, in fact leads to the opposite result of bringing the self under the tutelage of the object. Whereas love, which aims at giving away the self to the object, in fact leads to a spiritual incorporation of the beloved in the very being of the lover. In greed the self tries to possess the object, but is itself possessed by the object. In love the self offers itself to the beloved without any reservations, but in that very act it finds that it has included the beloved in its own being.

ప్రేమ మరియు దురాశ

ప్రేమ దురాశకు కూడా భిన్నమైనది. దురాశ, స్థూల రూపాలలో ఉన్నా, సూక్ష్మ రూపాలలో ఉన్నా, దాని అర్థం 'అన్నింటినీ స్వంతం చేసుకోవాలనుకోవడమే'. అది వ్యక్తులనూ, స్థూల వస్తువులనూ స్వంతం చేసుకోవాలని కోరుకుంటుంది. అలాగే, కంటికి కనిపించని కీర్తిని, అధికారాన్ని సైతం స్వంతం చేసుకోవాలని కోరుకుంటుంది. ప్రేమలో, 'ఒక వ్యక్తి యొక్క వ్యక్తిగత జీవితంలోనికి మరొక వ్యక్తిని స్వాధీనం చేసుకొని, అతణ్ణి చేర్చుకోవడం' అనే ప్రశ్నయే ఉండదు. ప్రేమలో 'తన కోసమంటూ ఎలాంటి కోరికలు

ఉండవు.' ప్రేమలో ఉండేది ప్రియతముణ్ణి ఉల్లాసవంతం చేసి, అతని ఉనికితో నింపివేసే ఒక స్వేచ్ఛాయుతమైన మరియు సృజనాత్మకమైన ప్రవాహమే. దురాశలో ఒక విపరీతం ఉంది. అదేమిటంటే, 'మరొక వస్తువును స్వంతం చేసుకోవాలని కోరుకోవడం'. ఇది తనను తాను ఆ వస్తువు యొక్క పర్యవేక్షణకు సమర్పించుకోవడం అనే వ్యతిరేక ఫలితానికి దారి తీస్తుంది. అలా కాకుండా, ప్రేమ తాను ప్రేమించే వస్తువుకు తనను తాను అర్పించుకొంటుంది. ప్రేమ, వాస్తవానికి ప్రేమికుని అస్తిత్వంతో ప్రియతముడు ఆధ్యాత్మికంగా తాదాత్మ్యం చెందడానికి దారి తీస్తుంది. దురాశలో, జీవాత్మ(నేను) సంబంధిత వస్తువును స్వంతం చేసుకోవాలని ప్రయత్నిస్తుంది. కాని, నిజానికి ఆ వస్తువే జీవాత్మను స్వాధీనం చేసుకొంటుంది. ప్రేమలో, జీవాత్మ తనను తాను ప్రియతమునికి బేషరతుగా సమర్పించుకొంటుంది. కాని, అలా సమర్పించుకోవడంలోనే ప్రియతముణ్ణి తన స్వీయ ఉనికిలో చేర్చుకుంటుంది.

Para_113.3

Pure love awakened through grace

Infatuation, lust, and greed constitute a spiritual malady, which is often rendered more virulent by the aggravating symptoms of anger and jealousy. Pure love, in sharp contradistinction, is the bloom of spiritual Perfection. Human love is so tethered by these limiting conditions that the spontaneous appearance of pure love from within becomes impossible. So when such pure love arises in the aspirant, it is always a gift. Pure love arises in the heart of the aspirant in response to the descent of grace from a Perfect Master. When pure love is first received as a gift of the Master, it becomes lodged in the consciousness of the aspirant like a seed in favorable soil; and in the course of time the seed develops into a plant and then into a full-grown tree.

శుద్ధమైన ప్రేమ, కృప ద్వారా మాత్రమే మేల్కొల్పబడుతుంది

మోహం, కామం, మరియు దురాశ అనేవి ఆధ్యాత్మిక రోగాలు. కోపం, అసూయ అనే రోగ లక్షణాలు తీవ్రమైనప్పుడు, ఈ రోగాలు మరింత ఉగ్రరూపం దాలుస్తాయి. దీనికి కచ్చితంగా విరుద్ధంగా, శుద్ధమైన ప్రేమ 'వికసించిన ఆధ్యాత్మిక పరిపూర్ణతయే' అవుతుంది. పరిమితులు కలిగించే ఇటువంటి వికారాల చేత(మోహం, కామం, మరియు దురాశ) మానవ ప్రేమ బంధింపబడి ఉంటుంది కనుక, శుద్ధమైన ప్రేమ స్వతస్సిద్ధంగా పెల్లుబికి రావడం అసాధ్యమే అవుతుంది. అయినా, సాధకునిలో అటువంటి ప్రేమ ఉద్భవించింది అంటే, అది 'ఎల్లపుడూ ఒక బహుమానంగానే ఇవ్వబడింది' అని అర్థం. ఒక సద్గురువు నుండి బహుమానంగా లభించిన కృపకు ప్రతిస్పందనగా మాత్రమే సాధకుని హృదయంలో శుద్ధమైన ప్రేమ ఉద్భవిస్తుంది. శుద్ధమైన ప్రేమ మొదట గురువు యొక్క బహుమానంగా ఇవ్వబడినప్పుడు, అది అనుకూలమైన మట్టిలో విత్తనం నాటబడినట్టుగా సాధకుని చైతన్యంలో భద్రపరచబడుతుంది. కాలక్రమంలో, ఆ విత్తనం మొలకెత్తి, మొదట ఒక మొక్కగాను, తరువాత ఒక వృక్షం గాను పెరుగుతుంది.

Page_114

Para_114.1

Spiritual preparation for grace

The descent of the grace of the Master is conditioned, however, by the preliminary spiritual preparation of the aspirant. This preliminary preparation for grace is never complete until the aspirant has built into his spiritual makeup some divine attributes. For example, when a person avoids backbiting and thinks more of the good points in others than of their bad points, and when

he can practice supreme tolerance and desires good for others even at cost to himself-he is ready to receive the grace of the Master. One of the greatest obstacles hindering this spiritual preparation of the aspirant is *worry*. When, with supreme effort, this obstacle of worry is overcome, a way is paved for the cultivation of the divine attributes that constitute the spiritual preparation of the disciple. As soon as the disciple is ready, the grace of the Master descends; for the Master, who is the ocean of divine love, is always on the lookout for the soul in whom his grace will fructify.

కృపను పొందడం కోసం ఆధ్యాత్మికంగా సన్నద్ధమవ్వడం

అయితే, గురువు యొక్క కృపను బహుమానంగా పొందడం అనేది, సాధకుని ప్రాథమిక సంసిద్ధత (గురు కృపను పొందడానికి అవసరమైన ముందరి సంసిద్ధతను ఎంత వరకు సాధించాడు అనేదాని) మీద ఆధారపడి ఉంటుంది. సాధకుడు తన ఆధ్యాత్మిక స్వభావంలో కొన్ని దైవీ గుణాలను పెంపొందించుకొనేవరకు, గురువు యొక్క కృపను బహుమానంగా పొందడానికి అవసరమైన ప్రాథమిక సన్నద్ధత ఎన్నటికీ పూర్తి కాదు. ఉదాహరణకు, ఒక వ్యక్తి పరోక్ష నింద చేయడం మానుకొన్నప్పుడు, ఇతరులలోని చెడు అంశాలను విస్మరించి, మంచి విషయాల గురించి మాత్రమే ఆలోచన చేసినప్పుడు, సర్వోత్కృష్టమైన సహనాన్ని అలవరచుకొన్నప్పుడు, తనకు కష్టం కలిగినా సరే ఇతరులకు మంచి జరగాలని కోరుకున్నప్పుడు-అప్పుడు అతడు గురువు యొక్క కృపను పొందడానికి సిద్ధంగా ఉంటాడు. సాధకుని ఆధ్యాత్మిక సన్నద్ధతకు ఆటంకం కలిగించే అతి పెద్ద అవరోధం *దిగులే*. సర్వోత్కృష్టమైన సహనంతో దిగులు అనే ఈ ఆటంకాన్ని అధిగమించినట్లయితే, శిష్యుని ఆధ్యాత్మిక సన్నాహకంలో భాగమైన దైవీ గుణాలను పెంపొందించుకోడానికి మార్గం సుగమం అవుతుంది. శిష్యుడు సంసిద్ధతను సాధించగానే, గురువు యొక్క కృప బహుమానంగా ఇవ్వబడుతుంది. ఎందుకంటే, దైవీ ప్రేమమహా సాగరమే అయిన గురువు తన కృపను కురిపించడానికి 'సన్నద్ధంగా ఉన్న ఆత్మ కోసం' ఎల్లప్పుడూ వెదకుతూనే ఉంటాడు.

Para_114.2

Pure love very rare

The kind of love that is awakened by the grace of the Master is a rare privilege. The mother who is willing to sacrifice all and to die for her child, and the martyr who is prepared to give up his very life for his country are indeed supremely noble; but they have not necessarily tasted this pure love born through the grace of the Master. Even the great yogis who sit in caves and on mountain tops and are completely absorbed in deep *samadhi* (meditative trance) do not necessarily have this precious love.

శుద్ధ మైన ప్రేమ చాలా అరుదైనది

గురువు యొక్క కృప ద్వారా మేలుకొల్పబడిన ప్రేమ ఒక అరుదైన వరం. తన బిడ్డ కోసం తన సర్వస్వాన్నీ త్యాగం చేసి మరణించడానికి సైతం సిద్ధమయ్యే ఒక తల్లి, తన దేశం కోసం తన ప్రాణాలను సైతం తృణప్రాయంగా త్యాగం చేయగల ఒక అమర సైనికుడు చాలా గొప్పవారు. అయినప్పటికీ, వారు ఇంకనూ 'గురువు యొక్క కృపచే జనించే ప్రేమను' తప్పనిసరిగా రుచి చూడాలని లేదు. గుహలలోను, పర్వత శిఖరాల మీద కూర్చొని తీక్షణమైన *ధ్యానంలో* మునిగి ఉండే గొప్ప యోగులలో సైతం అటువంటి అమూల్యమైన ప్రేమ తప్పనిసరిగా ఉండాలని లేదు.

Para_114.3

Pure love excels all disciplines

Pure love awakened through the grace of the Master is more valuable than any other stimulus

that may be utilized by the aspirant. Such love not only combines in itself the merits of all the disciplines but excels them all in its efficacy to lead the aspirant to the goal. When this love is born, the aspirant has only one desire-and that is to be united with the divine Beloved. Such withdrawal of consciousness from all other desires leads to infinite purity; therefore nothing purifies the aspirant more completely than this love. The aspirant is always willing to offer everything for the divine Beloved, and no sacrifice is too difficult for him. All his thoughts are turned away from the self and come to be exclusively centered on the divine Beloved. Through the intensity of this ever-growing love, he eventually breaks through the shackles of the self and becomes united with the Beloved. This is the consummation of love. When love has thus found its fruition, it has become *divine*.

శుద్ధమైన ప్రేమ, శిక్షణా రీతులన్నింటికంటే మిన్నయైనది

సాధకుడు ఉపయోగించే ఏ ఇతర ప్రేరేపకం (ప్రేరణను కలిగించే వస్తువు) కంటే కూడా, గురువు యొక్క కృప ద్వారా మేల్కొల్పబడిన శుద్ధమైన ప్రేమయే విలువైనది. అటువంటి ప్రేమ, శిక్షణా రీతులన్నింటి సుగుణాలను తనలో కలిగి ఉండడమే కాకుండా, సాధకుణ్ణి గమ్యానికి చేర్చే సమర్థత విషయంలో ఇతర విధానాలను మించిపోతుంది కూడా. ఈ ప్రేమ పుట్టినప్పుడు, దివ్య ప్రియతమునితో ఐక్యం కావడమనే ఒకే ఒక్క కోరిక సాధకునిలో ఉంటుంది. ఆ విధంగా ఇతర కోరికలన్నింటి నుండీ చైతన్యం ఉపసంహరింపబడడం, అనంతమైన స్వచ్ఛతకు దారి తీస్తుంది. కనుక, ఈ ప్రేమ కంటే మరేదీ సాధకుణ్ణి పూర్తిగా శుద్ధి చేయలేదు. దివ్య ప్రియతమునికి సర్వస్వాన్నీ అర్పించడానికి సాధకుడు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటాడు. ఎలాంటి త్యాగమైనా అతనికి అంత కష్టం కాదు. అతని ఆలోచనలన్నీ తన మీద నుండి మరలిపోయి, కేవలం దివ్య ప్రియతముని మీదే కేంద్రీకృతమౌతాయి. అంతకంతకూ పెరుగుతూ పోయే ఈ ప్రేమ యొక్క తీవ్రత ద్వారా, అతడు ఎట్టకేలకు అహం యొక్క సంకెళ్ళను త్రెంచుకొని ప్రియతమునితో ఐక్యం అవుతాడు. ఇదే ప్రేమ యొక్క పరాకాష్ఠ. ఆ విధంగా ప్రేమ సఫలమైనప్పుడు, అది *దివ్య* ప్రేమ అవుతుంది.

Page_115

Para_115.1

Divine love and human love

Divine love is qualitatively different from human love. Human love is for the *many* in the One, and divine love is for the *One* in the many. Human love leads to innumerable complications and tangles, but divine love leads to integration and freedom. In divine love the personal and the impersonal aspects are equally balanced; in human love the two aspects are in alternating ascendency. When the personal note is predominant in human love, it leads to utter blindness to the intrinsic worth of other forms. When, as in a sense of duty, love is predominantly impersonal, it often makes one cold, rigid, and mechanical. A sense of duty comes to the individual as an external constraint on behavior, but in divine love there is unrestrained freedom and unbounded spontaneity. Human love in its personal and impersonal aspects is limited; divine love with its fusion of the personal and the impersonal aspects is infinite in being and expression.

దైవీ ప్రేమ, మానవ ప్రేమ

దైవీ ప్రేమ, మానవ ప్రేమ కంటే గుణాత్మకంగా భిన్నమైనది. మానవ ప్రేమ '*ఏకైకునిలో* ఉండే అందరి కొరకై ఉంటుంది. దైవీ ప్రేమ '*అందరిలో* ఉండే ఏకైకుని' కొరకై ఉంటుంది. మానవ ప్రేమ అసంఖ్యాకమైన సంక్లిష్టతలకూ, చిక్కులకు దారితీస్తుంది, కాని దైవీ ప్రేమ సమైక్యతకు మరియు స్వేచ్ఛకు దారితీస్తుంది. దైవీ ప్రేమలో 'వ్యక్తిపరమైన అంశాలు' మరియు 'వ్యక్తి సంబంధం లేని

అంశాలు' సమానంగా సమతూకంలో ఉంటాయి. అదే మానవ ప్రేమలో అయితే, ఈ రెండు అంశాలలో ఒక్కొక్క అంశం ఒకొక్కసారి ప్రబలంగా ఉంటుంది. మానవ ప్రేమలో వ్యక్తిపరమైన అంశం ప్రబలంగా ఉన్నప్పుడు, ఇతర రూపాల ఆంతరిక విలువల పట్ల పూర్తి అంధత్వం ఆవహిస్తుంది. ప్రేమ, కర్తవ్య నిర్వహణ రూపంలో ఉన్నప్పుడు అది ప్రధానంగా వ్యక్తి సంబంధం లేకుండానే ఉంటుంది. అటువంటి ప్రేమ సంబంధిత వ్యక్తిని ఉదాసీనంగాను, కఠినంగాను, యాంత్రికంగాను చేసేస్తుంది. కర్తవ్య నిర్వహణ అనేది వ్యక్తి యొక్క ప్రవర్తనకు బాహ్య ఆటంకంగా కూడా పరిణమిస్తుంది. కాని, దైవీ ప్రేమలో విశృంఖలమైన స్వేచ్ఛ మరియు అపరిమితమైన స్వతస్సిద్ధత ఉంటాయి. మానవ ప్రేమ, దాని వ్యక్తిసంబంధమైన అంశాలు మరియు వ్యక్తి సంబంధంలేని అంశాలలో పరిమితమైనదిగా ఉంటుంది. అదే దైవీ ప్రేమ అయితే, వ్యక్తిపరమైన అంశాలు మరియు వ్యక్తి సంబంధంలేని అంశాలు ఒకటైపోవడం వలన స్వభావంలోను మరియు వ్యక్తీకరణలోను అనంతంగా ఉంటుంది.

Para_115.2

In divine love the lover becomes one with Beloved

Even the highest type of human love is subject to the limitations of the individual nature, which persists till the seventh plane of involution of consciousness. Divine love arises after the disappearance of the individual mind and is free from the trammels of the individual nature. In human love the duality of the lover and the beloved persists, but in divine love the lover and the Beloved become one. At this stage the aspirant has stepped out of the domain of duality and becomes one with God; for Divine Love *is* God. When the lover and the Beloved are one, that is the end and the beginning.

దైవీ ప్రేమలో ప్రేమికుడు ప్రియతమునితో ఒకటైపోతాడు

అత్యున్నత స్థాయి మానవప్రేమ సైతం వైయక్తిక స్వభావం యొక్క పరిమితులకు లోబడి ఉంటుంది. ఇది చైతన్య అంతర్ముఖ ప్రయాణంలోని ఏడవ భూమిక వరకు కొనసాగుతూనే ఉంటుంది. దైవీ ప్రేమ, వైయక్తిక మనస్సు అదృశ్యమైన తరువాతే ఉదయిస్తుంది. కనుక దానికి వైయక్తిక స్వభావం యొక్క బంధనాలు ఉండవు. మానవ ప్రేమలో ప్రేమికుడు, ప్రియతముడు అనే ద్వంద్వం కొనసాగుతుంది. కానీ, దైవీ ప్రేమలో ప్రేమికుడు, ప్రియతముడు ఒకటైపోతారు. ఈ దశలో సాధకుడు ద్వంద్వం యొక్క రాజ్యం నుండి బయటకు అడుగుపెట్టి భగవంతునితో ఒకటైపోతాడు. ఎందుకంటే, దైవీప్రేమ భగవంతుడే కాబట్టి. ప్రేమికుడు, ప్రియతముడు ఒకటైపోయినప్పుడు అదే అంతం, ఆరంభం కూడా అవుతుంది.

Para_115.3

Universe sprang into existence for love

It is for love that the whole universe sprang into existence, and it is for the sake of love that it is kept going. God descends into the realm of Illusion because the apparent duality of the Beloved and the lover is eventually contributory to His conscious enjoyment of His own divinity. The development of love is conditioned and sustained by the tension of duality. God has to suffer apparent differentiation into a multiplicity of souls in order to carry on the game of love. They are His own forms, and in relation to them He at once assumes the roles of the divine Lover and the divine Beloved. As the Beloved, He is the real and the ultimate object of their appreciation. As the divine Lover, He is their real and ultimate savior, drawing them back to Himself. Thus, though the whole world of duality is only an illusion, that illusion has come into being for a significant purpose.

విశ్వం, ప్రేమ కోసమే ఉనికిలోకి వచ్చింది

యావత్ విశ్వం ఉనికిలోకి వచ్చింది ప్రేమ కోసమే. అది అలా కొనసాగేది కూడా ప్రేమ కోసమే. ప్రియతముడు, ప్రేమికుడు అని బయటకు కనిపించే ద్వంద్వమే చివరికి భగవంతుడు తన స్వీయ దివ్యత్వాన్ని ఎరుకతో ఆస్వాదించడానికి దోహదపడుతుంది కాబట్టి, భగవంతుడు ఈ మిధ్య యొక్క పరిధిలోకి దిగి వస్తాడు (జీవాత్మగా మారి ఓం బిందువు ద్వారా సృష్టిలోనికి ప్రవేశిస్తాడు). ప్రేమ యొక్క అభివృద్ధి 'ద్వంద్వం యొక్క బిగువు' చేత నియంత్రించబడుతుంది మరియు పోషింపబడుతుంది. ప్రేమక్రీడను కొనసాగించడం కోసం భగవంతుడు 'అనేకత్వంగా విభజింపబడిన' అనుభవాన్ని పొందాలి. అనేకత్వంలోని రూపాలన్నీ భగవంతుని రూపాలే. వాటికి సంబంధించి, భగవంతుడు దైవీ ప్రేమికునిగా, దైవీ ప్రియతమునిగా రెండు పాత్రలనూ ఏకకాలంలో పోషిస్తాడు. ప్రియతమునిగా, అతడు వారి అన్వేషణకు 'యదార్ధమైన మరియు తెలుసుకోవలసిన అంతిమ విషయమే' అవుతాడు. అలాగే, దైవీ ప్రేమికునిగా, అతడు వారిని తన వైపుకు ఆకర్షిస్తూ యదార్ధమైన మరియు అంతిమమైన రక్షకుడు అవుతాడు. ఆ విధంగా, యావత్ ద్వంద్వ ప్రపంచం కేవలం ఒక మిధ్యయే అయినప్పటికీ, ఆ మిధ్య ఒక ముఖ్యమైన ప్రయోజనం కోసమే ఉనికిలోకి వచ్చింది.

Page_116

Para_116.1

Dynamics of love

(Love is dynamic, not static. It is normal for relationships to drift between different types of love, and it is possible to renew components that may have faded or been neglected over time. By learning more about love, you can create the love you want in your relationship.)

Love is the reflection of God's unity in the world of duality. It constitutes the entire significance of creation. If love were excluded from life, all the souls in the world would assume complete externality to each other; and the only possible relations and contacts in such a loveless world would be superficial and mechanical. It is because of love that the contacts and relations between individual souls become significant. It is love that gives meaning and value to all the happenings in the world of duality. But while love gives meaning to the world of duality, it is at the same time a standing challenge to duality. As love gathers strength, it generates creative restlessness and becomes the main driving power of that spiritual dynamic which ultimately succeeds in restoring to consciousness the original unity of Being.

ప్రేమకుండే 'ఎప్పటికప్పుడు అవసరమైన మార్పులు చేసుకొంటూ ముందుకు దూసుకుపోగలిగే' గుణం

ప్రేమ అనేది, ద్వంద్వ ప్రపంచంలో భగవంతుని ఐక్యతను ప్రతిబింబిస్తుంది. సృష్టి యొక్క యావత్ ప్రయోజనం ప్రేమయే. జీవితం నుండి ప్రేమను మినహాయించినట్లయితే, ప్రపంచంలోని ఆత్మలన్నీ ఒక దానినొకటి పూర్తిగా 'పరాయివి'గా భావిస్తాయి. ప్రేమ లేని అటువంటి ప్రపంచంలో సాధ్యమయ్యే సంబంధాలు మరియు సాంగత్యాలు, 'పైపైన ఉండేవి మరియు యాంత్రికమైనవి' మాత్రమే. ప్రేమ కారణంగానే, వైయక్తిక ఆత్మల మధ్య సంబంధాలు, సాంగత్యాలు ప్రాముఖ్యతను సంతరించుకుంటాయి. ద్వంద్వ ప్రపంచంలో జరిగే సంఘటనలన్నింటికీ అర్థాన్ని, విలువను కలుగజేసేది ప్రేమయే. ప్రేమ ద్వంద్వ ప్రపంచానికి అర్థాన్ని ఇస్తూ ఉన్నప్పటికీ, అదే సమయంలో ద్వంద్వానికి ఒక దీర్ఘకాల సవాలును విసురుతుంది కూడా. ప్రేమ శక్తిని కూడగట్టుకుంటూ, సృజనాత్మకమైన అవిశ్రాంతతను సృష్టిస్తుంది. అలాగే ప్రేమ, చైతన్యం లోనికి 'ఆదిమూల ఏకత్వాన్ని' పునస్థాపించడంలో ఎట్టకేలకు విజయాన్ని సాధించిపెట్టే 'ఆధ్యాత్మిక చైతన్యశీలత'కు ప్రధానమైన చోదక శక్తిగా మారుతుంది.

The Infinity of the Truth

సత్యం యొక్క అనంతత

Page_117

Para_117.1

Source of error in spiritual valuation

Most persons are under the impression that anything that can claim to have spiritual importance must necessarily be very great from the worldly point of view. Thus, to be considered spiritual, an act must have far-reaching effects or must substantially affect an extensive area of life. They are constantly judging the worth of an action by the magnitude of its consequences. Man is ordinarily so immersed in the objects of the gross world that the dimensions, magnitudes, and quantities of the gross world unconsciously creep into his estimate of spiritual worth and pervert his evaluation.

ఆధ్యాత్మిక విలువలను అంచనావేయడంలో చోటుచేసుకొనే పొరపాటుకు మూలకారణం

'ఆధ్యాత్మిక ప్రాముఖ్యత కలదిగా పరిగణింపబడాలనుకునేది ఏదైనా సరే, ప్రపంచం దృష్టిలో చాలా గొప్పగా ఉండాలి' అని చాలామంది అనుకుంటారు. ఆ విధంగా, వారి దృష్టిలో, ఒక చర్య ఆధ్యాత్మికమైనదిగా పరిగణింపబడాలంటే, అది విస్తృతమైన ప్రభావాన్ని కలిగించాలి లేదా జీవితంలో విస్తారమైన భాగాన్ని తీవ్రంగా ప్రభావితం చేయాలి. అయితే, ఎక్కువ మంది ప్రాపంచిక జనులు మాత్రం, ఒక చర్య యొక్క పర్యవసానాల పరిమాణాన్ని బట్టి దాని విలువను ఎప్పుడూ అంచనా వేస్తూ ఉంటారు. మానవుడు సాధారణంగా ఈ స్థూల ప్రపంచానికి చెందిన వస్తువులలో ఎంతగా మునిగిపోతాడంటే, అతనికి ఎరుక లేకుండానే ఆధ్యాత్మిక విలువను అంచనా వేసే ప్రక్రియలో ఆ స్థూల వస్తువుల కొలతలు, పరిణామాలు, గుణాలు జొరబడతాయి మరియు ఆ ప్రక్రియను వక్రీకరిస్తాయి.

Para_117.2

Mathematical infinity

All this confusion is due to the fact that man's mind is often dominated by mathematical ideas, even when it is concerned with estimates of a spiritual nature. But that which is spiritually great is different in kind from that which is mathematically great. The mathematical idea of infinity is constructed by imagining the collection of an infinite number of units, each of which has a fixed and identical value or importance. Actually such mathematical infinity is unreachable even in imagination, because for any imaginable number we can conceive a number that would be still greater. Each unit is false if it is taken to have separate and exclusive existence or importance. The mathematical idea of infinity thus turns out to be a product of an imagination activated by false assumptions.

గణితశాస్త్ర ప్రకారం అనంతత

ఈ గందరగోళమంతటికీ కారణం, మానవుని మనస్సు తరచూ గణితపరమైన భావనల చేత నియంత్రించబడుతూ ఉంటుంది. అందుచేత, ఆధ్యాత్మిక స్వభావాన్ని అంచనా వేయవలసి వచ్చినప్పుడు సైతం అదే జరుగుతుంది. కాని, 'ఆధ్యాత్మికంగా గొప్పదైన ఒక వస్తువు', గణితపరంగా గొప్పదైన వస్తువుకంటే భిన్నమైన రకానికి చెందినదవుతుంది. 'స్థిరమైన మరియు ఒకే విలువ (ప్రాముఖ్యత) కలిగిన అంశాలను అనంతమైన సంఖ్యలో కలిగి ఉండే సముదాయాన్ని ఊహించడం ద్వారా' గణితశాస్త్రం ప్రకారం

అనంతత అనే భావన నిర్మింపబడుతుంది. వాస్తవానికి, ఇటువంటి గణితపరమైన అనంతత ఊహలలో కూడా చేరుకోలేనిది. ఎందుకంటే, మనం ఊహించగల ఏ సంఖ్య కంటే కూడా పెద్దదైన సంఖ్యను భావించగలం కాబట్టి. ప్రతి సంఖ్యనూ 'ప్రత్యేకమైన ఉనికి గలదిగా' లేదా 'ప్రాముఖ్యత గలదిగా' ఊహించుకుంటే గనుక, ప్రతి సంఖ్య అసత్యమైనదే అవుతుంది. ఆవిధంగా, అనంతత గురించిన గణితపరమైన భావన, అసత్యమైన అంచనాల చేత ప్రేరేపించబడిన ఊహ యొక్క ఉత్పత్తియే అవుతుంది.

Para_117.3

Spiritual infinity

Spiritual infinity is not a result of imaginative additions of the false. It is Reality itself, which is perceived when false imagination is at rest. The infinity of the Truth cannot suffer any increase through additions, nor can it suffer any decrease through subtractions. In fact, nothing *can* be added to it and nothing *can* be taken away from it, because it is all-inclusive and leaves no room for any other, small or great. It is immeasurable, indivisible, and integral.

ఆధ్యాత్మికపరమైన అనంతత

ఆధ్యాత్మిక అనంతత అనేది, అబద్దాలను ఊహాపరంగా జోడించడం వలన ఏర్పడే పర్యవసానం కాదు. అది సాక్షాత్తు సత్యమే. అసత్యమైన ఊహ నిలిచిపోయినప్పుడే ఇది గ్రహింపబడుతుంది. సత్యం యొక్క అనంతత, కొన్ని అదనపు విషయాలను జోడించడం వలన పెరిగిపోదు. అలాగే కొన్ని విషయాలను తీసివేయడంవలన తరిగిపోదు. నిజానికి, దానికి దేనినీ జోడించడం సాధ్యం కాదు, దాని నుండి దేనినీ తీసివేయడం కూడా సాధ్యం కాదు. ఎందుకంటే, ఆధ్యాత్మిక అనంతత అన్నింటినీ తనలో కలుపుకొని ఉంటుంది. కనుక దానిలో పెద్దదైనా గాని, చిన్నదైనా గాని మరి దేనికీ చోటు ఉండదు కాబట్టి. అది కొలవడానికి సాధ్యం కానిది, విభజించడానికి సాధ్యం కానిది, మరియు సమగ్రమైనది.

Page_118

Para_118.1

The infinity of the Truth remains unaffected by any changes in the universe. All that happens in the universe is phenomenal and as such amounts to zero from the viewpoint of the Truth. An earthquake, for example, is regarded as an appalling and disastrous calamity by the worldly-minded because of the immense destruction of life and property it brings. However, even a calamity like this cannot in any way touch the infinite Truth, which is at the heart of Reality. In fact, the spiritual infinity of the Truth does not suffer any limitation even if the entire universe is dissolved. Therefore it is futile to measure it in terms of what is great according to the standards of the world.

సత్యం యొక్క అనంతత, విశ్వంలో సంభవించే మార్పుల చేత ప్రభావితం చేయబడదు. విశ్వంలో జరిగేదంతా పైకి కనిపించేది మాత్రమే. కనుక, సత్యం యొక్క దృష్టికోణంలో అదంతా సున్న విలువను మాత్రమే కలిగి ఉంటుంది. ఉదాహరణకు, ఒక భూకంపం 'విపరీతమైన ప్రాణ నష్టాన్ని, ఆస్తి నష్టాన్ని కలిగిస్తుంది కాబట్టి' ప్రాపంచిక దృష్టిలో భయానకమైన మరియు వినాశనకరమైన ఒక విపత్తుగా పరిగణింపబడుతుంది. అయితే అటువంటి విపత్తు సైతం యదార్థత యొక్క సారమే అయిన అనంత సత్యాన్ని ఏ విధంగానూ తాకలేదు. వాస్తవానికి, యావత్ విశ్వమూ అంతమైపోయినా కూడా, సత్యం యొక్క ఆధ్యాత్మిక అనంతత ఎటువంటి పరిమితికీ లోనుకాదు. కనుక ప్రాపంచిక ప్రమాణాల ప్రకారం గొప్పదైన దానిని ఉపయోగించి, ఆధ్యాత్మిక అనంతతను అంచనా వేయడం వృధా ప్రయాసయే అవుతుంది.

Para_118.2

Truth not goal only for future

The illusion that most aspirants find difficult to shake is the belief that infinite Truth is an object that has to be attained in some distant future, and that all life is just a means for this attainment. If Truth were to be confined only to the future and not to the past or the present, it would not be infinite. It would at once become limited as an event that has its origin in time. All that life is and has, is at once deprived of intrinsic significance if it comes to be regarded as merely instrumental to some far-off event. This is definitely a false point of view.

సత్యం అనే గమ్యం భవిష్యత్‌లో మాత్రమే సాధించవలసినది కాదు

'అనంత సత్యం అనేది ఏదో ఒక సుదూర భవిష్యత్తులో సాధించవలసిన వస్తువు అనియు, యావత్ జీవితమూ కేవలం దానిని పొందడానికి ఉద్దేశింపబడిన సాధనమే' అనియు నమ్మే భ్రమను భగ్నం చేయడం చాలామంది సాధకులకు కష్టసాధ్యంగా పరిణమిస్తుంది. సత్యం భవిష్యత్తుకు మాత్రమే పరిమితమైనది అయినట్లయితే, మరియు గతానికి లేదా వర్తమానానికి సంబంధించినది కానిదయితే, అది అనంతమైనది కాజాలదు కదా! అలా అయినట్లయితే, అది 'కాలంనుండి ఉద్భవించిన ఒక సంఘటనగా' వెంటనే పరిమితం అయిపోతుంది. జీవితం, కేవలం ఏదో ఒక సుదూర భవిష్యత్తులో సంభవించబోయే సంఘటనకు ఒక సాధనంగా మాత్రమే పరిగణింపబడినట్లయితే, జీవితమంతా మరియు జీవితంలో ఉన్నదంతా వాటి ఆంతరిక ప్రాముఖ్యతను కోల్పోతాయి. ఇది కచ్చితంగా ఒక తప్పుడు దృష్టికోణమే అవుతుంది.

Para_118.3

Eternal Now

Life is not meant to be rich in spiritual significance at some distant date, but it can be so at every moment if the mind is disburdened of illusions. Only through a clear and tranquil mind is the true nature of spiritual infinity grasped - not as something that is yet to be but that already has been, is, and ever will be eternal Self- fulfillment. When every moment is rich with eternal significance, there is neither the lingering clinging to the dead past nor a longing expectation for the future but an integral living in the eternal Now. Only through such living can the spiritual infinity of the Truth be realized in life.

శాశ్వత వర్తమానం (ఈ క్షణం)

జీవితం, ఏదో ఒక సుదూర భవిష్యత్తులో ఆధ్యాత్మిక సుసంపన్నతను పొందడానికి ఉద్దేశింపబడినది కాదు. మనస్సు గనుక భ్రమలను వదిలించుకుంటే, ఆధ్యాత్మిక సుసంపన్నతను ప్రతి క్షణంలోనూ పొందడం సాధ్యమే అవుతుంది. నిర్మలం గాను మరియు ప్రశాంతం గాను ఉండే మనస్సు ద్వారా మాత్రమే ఆధ్యాత్మిక అనంతత యొక్క నిజ స్వభావం గ్రహింపబడుతుంది. ఆధ్యాత్మిక అనంతత 'ఇంకనూ సాధింపబడ వలసినదిగా కాకుండా', ఇప్పటికే ఉన్న, వర్తమానంలో ఉంటున్న, ఎప్పటికీ ఉండే స్వస్వరూప సాఫల్యతగా గ్రహింపబడుతుంది. అలా ప్రతి క్షణం శాశ్వత ప్రాముఖ్యతతో సుసంపన్నమైనప్పుడు 'జీవంలేని గతాన్ని పట్టుకొని వేళ్లాడడం ఉండదు', 'భవిష్యత్తు కోసం తపనతో ఎదురుచూడడం' కూడా ఉండదు. శాశ్వత వర్తమానంలో సమగ్రంగా జీవించడం మాత్రమే ఉంటుంది. అటువంటి జీవనం ద్వారా మాత్రమే, జీవితంలో సత్యం యొక్క ఆధ్యాత్మిక అనంతత అనుభవంలోకి వస్తుంది.

Para_118.4

Fullness of being

It is not right to deprive the present of all importance by subordinating it to an end in the future. For this means the imaginary accumulation of all importance in the imagined future rather than the perception and realization of the true importance of everything that exists in the eternal Now. There cannot be an ebb and flow in eternity, no meaningless intervals between intermittent harvest, but a fullness of being that cannot suffer impoverishment for a single instant. When life seems to be idle or empty, it is not due to any curtailment of the infinity of the Truth but to one's own lack of capacity to enter into its full possession.

అస్తిత్వం ఎప్పుడూ నిండుగానే ఉంటుంది

భవిష్యత్తులో సాధింపపడే లక్ష్యం కోసం, వర్తమానాన్ని అప్రధానమైనదిగా పరిగణించి దానిని భవిష్యత్తుకు లోబడి ఉండేలా చేయడం సరికాదు. ఎందుకంటే, దాని అర్థం 'శాశ్వత వర్తమానంలో ఉండే ప్రతిదాని యొక్క నిజ ప్రాముఖ్యతను గ్రహించడానికి మరియు అనుభవపూర్వకంగా తెలుస్కోడానికి' బదులు, 'ఊహాజనితమైన భవిష్యత్తులో పొందబోయే ప్రాముఖ్యతను' ఊహాజనితంగా ప్రోగుచేసుకోవడమే అవుతుంది కాబట్టి. శాశ్వతత్వంలో ఆటుపోట్లకు అవకాశం లేదు; పంట దిగుబడుల మధ్య అర్థంలేని విరామాలు ఉండవు; ఒక్క క్షణం కూడా తరిగిపోకుండా, 'నిండుగా ఉండడం' అనేది నిరంతరాయంగా కొనసాగుతూనే ఉంటుంది. జీవితం నిస్సారంగా ఉందనిపించినప్పుడు లేదా శూన్యంగా ఉందనిపించినప్పుడు, దానికి కారణం 'సత్యం యొక్క అనంతత తగ్గిపోవడం' కాదు. ఆ అనంతతను పూర్తిగా స్వాధీనం చేసుకోడానికి సామర్థ్యం లేకపోవడమే దానికి కారణం.

Page_119

Para_119.1

Great and grand things

Just as it is not right to save up all spiritual importance for some anticipated future, it is equally not right to arrogate it exclusively to things that create much ado. The great and grand things of life are not the only ones surcharged with spiritual meaning. A thing need not be unusual or particularly striking in order to be spiritually significant. The unusual and the striking exist relative to the usual and the habitual, and they are not in themselves necessarily representative of absolute spiritual beauty.

గొప్పవైన మరియు ఘనమైన విషయాలు

మొత్తం ప్రాముఖ్యతను 'రాబోయే భవిష్యత్తుకే కట్టబెట్టడం' ఎలా అయితే సరియైనది కాదో, 'పటాటోపాన్ని ప్రదర్శించే అనర్హమైన విషయాలకే' మొత్తం ప్రాముఖ్యతను కట్టబెట్టడం కూడా అలాగే సరియైనది కాదు. జీవితంలో లోతైన ఆధ్యాత్మిక అర్థాన్ని కలిగి ఉండేవి, 'గొప్పవైన మరియు ఘనమైన విషయాలు' మాత్రమే కాదు. ఒక విషయం ఆధ్యాత్మిక ప్రాముఖ్యతను కలిగి ఉండాలి అంటే, అది అసాధారణమైనది లేదా ప్రత్యేకంగా వింతగోలిపేది కానవసరం లేదు. ఒకని దృష్టిలో 'సాధారణమైనది మరియు అలవాటైనదానిని' బట్టి అసాధారణంగా ఉండడం లేదా ప్రత్యేకంగా వింతగోలిపేదిగా ఉండడం అనేది ఉంటుంది. అంతేకాని, అటువంటి అసాధారణమైన లేదా ప్రత్యేకంగా వింతగోలిపే విషయాలు, వాటంతట అవి తప్పనిసరిగా పరిపూర్ణమైన ఆధ్యాత్మిక సౌందర్యాన్ని కలిగి ఉండాలని లేదు.

Para_119.2

Thus it is not necessary for an individual to give huge sums of money for a cause in order to be spiritually great. A poor person may be unable to do this and yet be none the less spiritual if he gives what he can. It is not the amount that endows the gift with spiritual meaning; it is the spirit

in which it is given. In fact, a large donation may often be accompanied with pride or some selfish motive, and then it loses its spiritual value. Even a small gift, given with humility and utterly unselfish love, is endowed with much greater spiritual value.

ఆ విధంగా, ఒక వ్యక్తి ఆధ్యాత్మికంగా గొప్పవాడు కావడం కోసం అతడు పెద్ద మొత్తంలో సొమ్ము (చందా) ఇవ్వవలసిన అవసరం లేదు. ఒక పేదవాడు ధనవతుడిలా సొమ్ము ఇవ్వలేకపోవచ్చును. అయినప్పటికీ, అతడు గనుక అతని శక్తిమేర ఇచ్చినట్లయితే, అతడు సైతం ఆధ్యాత్మిక వ్యక్తి కాగలడు. ఒక కానుకకు ఆధ్యాత్మికతను ప్రసాదించేది దాని పరిమాణం కాదు, అది ఏ స్ఫూర్తితో ఇవ్వబడింది అనేది మాత్రమే. నిజానికి, ఒక పెద్ద మొత్తంలో ఇవ్వబడిన విరాళం వెంట గర్వం లేదా ఏదేని ఒక స్వార్థపూరితమైన ప్రయోజనం ఉండవచ్చును. ఆ కారణంగా ఆ దానం ఆధ్యాత్మిక విలువను కోల్పోతుంది. ఎంత చిన్న దానం అయినా సరే, అణకువతోనూ మరియు ఇసుమంత స్వార్థం సైతం లేని ప్రేమతోనూ ఇవ్వబడినప్పుడు అది ఎంతో ఎక్కువ ఆధ్యాత్మిక విలువను కలిగి ఉంటుంది.

Para_119.3

Spiritual infinity comprises greatest and smallest

Spiritual life is not a matter of quantity but of inherent quality of living. Spiritual infinity includes in its scope all phases of life. It comprises acts that are great as well as acts that are small. Being greater than the greatest, spiritual infinity is also smaller than the smallest; and it can equally express itself through happenings irrespective of whether they are outwardly small or great. Thus a smile or a look stands on the same level as offering one's life for a cause, when the smile or the look springs from Truth-consciousness. There are no gradations in spiritual importance when all life is lived in the shadow of Eternity. If life were to consist only of big things and if all the little things were to be omitted from its scope, it would not only be finite but would be extremely poor. The infinite Truth, which is latent in everything, can reveal itself only when life is seen and accepted in its totality.

ఆధ్యాత్మిక అనంతత, అత్యంత గొప్ప విషయాలను మరియు అత్యంత స్వల్ప విషయాలను కలిగి ఉంటుంది

ఆధ్యాత్మిక జీవనం అనేది, పరిమాణానికి సంబంధించిన విషయం కాదు. అది అంతర్గత జీవన స్వభావానికి సంబంధించినదే. ఆధ్యాత్మిక అనంతత యొక్క పరిధిలో, జీవితం యొక్క దశలన్నీ చేరి ఉంటాయి. దానిలో గొప్ప కార్యాలు, అలాగే చిన్న కార్యాలు కూడా ఇమిడి ఉంటాయి. ఆధ్యాత్మిక అనంతత, అత్యంత గొప్పవాటిలోకెల్లా గొప్పది కాబట్టి, అది అత్యంత చిన్న వాటిలోకేల్ల చిన్నది కూడా అయి ఉంటుంది. అది అన్ని సంఘటనల ద్వారా -- అవి పెద్దవి లేదా చిన్నవి ఆనే దానితో సంబంధం లేకుండా -- తనను తాను సమానంగా వ్యక్తపరచుకోగలదు. ఆ విధంగా, 'ఒక చిరునవ్వు గాని లేదా ఒక చూపు గాని' సత్య-చైతన్యం నుండి ఉద్భవించినప్పుడు, 'ఆ చిరునవ్వు లేదా చూపు', ఒక కార్యంకోసం ఒకని జీవితాన్ని అర్పించడంలో సమానమైన స్థాయిలో అర్థత కలిగి ఉంటాయి. జీవితమంతా సత్యం యొక్క నీడలోనే గడుపుతున్నప్పుడు, ఆధ్యాత్మిక ప్రాముఖ్యతలో ఎలాంటి స్థాయీ బేధాలు ఉండవు. జీవితం కేవలం పెద్ద విషయాలనే కలిగి ఉంటే, మరియు చిన్న చిన్న విషయాలన్నింటినీ దాని పరిధి నుండి తొలగించివేసినట్లయితే, అది కేవలం పరిమితమైనది అయిపోవడమే కాకుండా, అత్యంత నిస్సారమైనదైపోతుంది కూడా. జీవితం ఒక మొత్తంగా అంగీకరింపబడినప్పుడు మరియు చూడబడినప్పుడు మాత్రమే, అన్నింటిలోనూ అంతర్లీనంగా ఉండే అనంత సత్యం, తనను తాను బహిర్గతపరచుకోగలదు.

Para_120.1

Freedom and joy of nonduality

Limitation comes into existence owing to ego-centered desires and self-will. Possessiveness in all its forms leads to a life of limitation. For example, if one covets the love of someone but instead of winning the love of that person loses it to another, there ensues a narrowing down and strangling of the free life of the spirit-and one has an acute consciousness of limitation. This is the origin of the pain of suffocating jealousy. But if one looks at the situation with a heart purged of longing, the love that is received by the other will be seen in its natural beauty. In the clarity of perception that comes through non-possessiveness, one will not only taste the freedom of nonduality but also its joy. When someone else receives that love, it is like oneself receiving it – since no longer does one insist upon the claims of a single form, having identified oneself with life in all its forms.

అద్వైత స్థితి యొక్క స్వేచ్ఛ మరియు ఆనందం

అహం-కేంద్రితమైన కోరికల కారణంగానూ మరియు స్వీయ-సంకల్పం కారణంగానూ పరిమితత్వం ఉనికిలోకి వస్తుంది. విషయాలను సొంతం చేసుకోవాలనుకునే తపన, అది ఏ రూపంలో ఉన్నా సరే, పరిమితులతో కూడిన జీవితానికే దారి తీస్తుంది. ఉదాహరణకు, ఒక వ్యక్తి మరొక వ్యక్తి యొక్క ప్రేమను ఆకాంక్షించాడు అనుకొందాం. కానీ, ఆ వ్యక్తి యొక్క ప్రేమను మరొక వ్యక్తి తన్నుకుపోయాడు అనుకొందాం. అప్పుడు, జీవాత్మ యొక్క జీవితంలో స్వేచ్ఛ కుచించుకుపోతుంది మరియు ఉక్కిరిబిక్కిరి అయిపోతుంది. అంతేకాకుండా, తీవ్రంగా పరిమితం అయిపోయిన చైతన్యాన్ని కలిగి ఉంటాడు. ఊపిరి ఆడనీయకుండా చేసే అసూయ అనే నొప్పికి మూలం ఇదే. పై పరిస్థితిని 'ఎలాంటి తపన లేనట్టి హృదయంతో' గనుక చూసినట్లయితే, మరొక వ్యక్తి పొందిన ఆ ప్రేమ దాని సహజ సౌందర్యంతో కనిపిస్తుంది. 'విషయాలను సొంతం చేసుకోవాలనే కోరికను వదిలించుకోవడం' ద్వారా వచ్చిన అవగాహన యొక్క స్పష్టతలో అద్వైత స్థితి యొక్క స్వేచ్ఛను మాత్రమే రుచి చూడడం కాకుండా, ఆ స్వేచ్ఛ యొక్క ఆనందాన్ని కూడా రుచి చూస్తాడు. ఆ ప్రేమను మరొకడు పొందినప్పుడు, తానే స్వయంగా ఆ ప్రేమను స్వీకరించినట్టు అతడు భావిస్తాడు. అతడు రూపాలన్నింటితోనూ తాదాత్మ్యత సాధించాడు కాబట్టి, అతడిక ఒక రూపం యొక్క కోరికలను ఎంతమాత్రమూ పట్టించుకోడు.

Para_120.2

Realizing spiritual infinity through nonduality

In nonduality there is freedom from limitation, as well as the knowledge and appreciation of things as they are. In nonduality alone is there the realization of the true spiritual infinity that secures abiding and unfading bliss. The limitation of jealousy is like all other limitations, such as anger, hate, and cravings: they are all of one's own creation. All finitehood and limitations are subjective and self-created. With the surrenderance of self-will and ego-centered imagination, there arises a true perception of the infinite worth of that which IS.

అద్వైతం ద్వారా ఆధ్యాత్మిక అనంతతను అనుభవపూర్వకంగా తెలుసుకోవడం

అద్వైత స్థితిలో పరిమితుల నుండి విముక్తి లభిస్తుంది. అలాగే ఆ స్థితిలో విషయాల గురించిన జ్ఞానం మరియు 'ఉన్నదున్నట్టు తెలుసుకోనే అవగాహన' ఉంటుంది. అద్వైతస్థితిలో మాత్రమే, నిరంతరమైన మరియు తరిగిపోని నిజమైన ఆధ్యాత్మిక అనంతత అనుభవపూర్వకంగా పొందబడుతుంది. అసూయ అనే పరిమితి కూడా క్రోధం, ద్వేషం, వాంఛలు అనే పరిమితులలాగే ఉంటుంది. అవన్నీ ఒకని స్వీయ సృష్టియే. పరిమితత్వాలన్నీ మరియు పరిమితులన్నీ కర్తృసంబంధమైనవే మరియు స్వయంగా సృష్టింపబడినవే. 'స్వీయ-సంకల్పం' మరియు 'అహం-కేంద్రితమైన ఊహ' త్యజింపబడడం ద్వారా, అసలు 'ఉన్న విషయం'

యొక్క అనంతమైన విలువ గురించిన నిజ అవగాహన ఉదయిస్తుంది.

Para_120.3

Social problems

When the infinity of the Truth is adequately grasped from the point of view of nonduality, this understanding also becomes fruitful for the adequate solution of social problems based on duality as an irreducible fact. Mere manipulation of numbers, however clever, can neither yield the right adjustment between the individual and society, nor can it yield true harmony between various groups that come to exist within the society.

సామాజిక సమస్యలు

'ఆధ్యాత్మిక అనంతత'ను అద్వైత దృష్టికోణంలో తగినంతగా గ్రహించిన ఫలితంగా ఏర్పడే నిజ అవగాహన, 'ద్వంద్వం అనేది మార్చడానికి వీలులేని వాస్తవం అని భావించడం వలన పుట్టిన సామాజిక సమస్యలను' తగినంతగా పరిష్కరించడంలో విజయవంతమౌతుంది. కేవలం అంకెలను తారుమారు చేసే ప్రక్రియ, అది ఎంత తెలివిగా చేసినప్పటికీ, వ్యక్తికి మరియు సమాజానికి మధ్య సర్దుబాటును సాధించలేదు, అలాగే సమాజంలో ఉండే వివిధ బృందాల మధ్య నిజమైన సమన్వయాన్ని కూడా సాధించలేదు.

Para_120.4

Minority and majority

If social claims of a general nature are determined by the considerations of a small minority, the interests of the vast majority remain unreconciled; and the majority remains inevitably in rivalry and opposition to the minority. On the other hand, in democratic countries the claims of a general nature are determined by consideration of the majority viewpoint rather than by the minority. This point of view, however, is still within the domain of duality, where the many exist; and therefore the problem of minorities remains unsolved. Since their interests remain unreconciled, the minority remains inevitably in rivalry and opposition to the majority.

అల్ప సంఖ్యాకులు మరియు అధిక సంఖ్యాకులు

సాదారణమైన సామాజిక హక్కులు గనుక అతి అల్ప సంఖ్యాకుల ఆలోచనల చేత నిర్ణయింపబడినట్లయితే, అధిక సంఖ్యాకుల ప్రయోజనాలు పరిష్కరింపబడకుండానే మిగిలిపోతాయి. అధిక సంఖ్యాకులు మరియు అల్ప సంఖ్యాకులు వైరి వర్గాలుగానే, పరస్పరం శత్రువులుగానే మిగిలిపోతారు. అలా కాకుండా, ప్రజాస్వామ్య దేశాలలో సాదారణమైన సామాజిక హక్కులు అల్ప సంఖ్యాకుల ఆలోచనలచే కాకుండా, అధిక సంఖ్యాకుల ఆలోచనల చేతనే నిర్ణయింపబడతాయి. అయితే ఈ దృష్టి కోణం ఇంకనూ ద్వంద్వం యొక్క పరిధిలోనే ఉంటుంది కాబట్టి, అల్పసంఖ్యాకుల ప్రయోజనాలు పరిష్కరింపబడుకుండానే కొనసాగుతాయి. అల్ప సంఖ్యాకుల ప్రయోజనాలు పరిష్కరింపకుండా ఉండిపోవడంతో, వారు (అల్ప సంఖ్యాకులు) అనివార్యంగా అధిక సంఖ్యాకులకు వైరి వర్గంగానే కొనసాగుతారు.

Page_121

Para_121.1

Indivisible totality

As long as a social problem is dominated by the idea of numbers and multiplicity, there is no lasting

solution for it. The lasting solution can come only when it is illuminated by the truth of the indivisible totality and intrinsic unity of all. The One in all cannot be contacted through the multiplication of the many but only by shedding the false idea of the many. Any number, however great, is bound to be finite. Spiritual infinity is not a number, however great; it is the sole Reality without rival.

అఖండమైన సంపూర్ణత

ఒక సామాజిక సమస్య, సంఖ్యలు మరియు అనేకత్వం అనే భావనల అధీనంలో ఉన్నంతవరకు, దానికి శాశ్వత పరిష్కారం లబించదు. 'అఖండమైన సంపూర్ణత మరియు అన్నింటి యొక్క అంతర్గతమైన ఐక్యత' అనే సత్యం యొక్క వెలుగులో మాత్రమే సామాజిక సమస్య శాశ్వతంగా పరిష్కరింపబడుతుంది. అందరిలో ఉన్న ఏకైకుణ్ణి, సంఖ్యను పెంచడం ద్వారా సాంగత్యం చేయడం సాధ్యం కాదు. అనేకత్వం అనే తప్పుడు ఆలోచనను త్యజించడం ద్వారానే అది సాధ్యం అవుతుంది. ఏ సంఖ్య అయినా సరే, అది ఎంత గొప్పదైనా సరే, తప్పనిసరిగా పరిమితమైనదే అవుతుంది. ఆధ్యాత్మిక అనంతత ఒక సంఖ్య కాజాలదు, అది ఎంత గొప్ప సంఖ్య అయినా సరే. అది వైరి పక్షమంటూ లేని ఏకైక సత్యం.

Para_121.2

World of the many

Where there are many, there is necessarily comparison between them. There is a smaller and a greater, a hierarchy of claims, privileges, and rights; and all valuation gets twisted by the recognition of gradations of different types. From the spiritual point of view all these are forms of false consciousness, because the same Truth vibrates in everyone. The unity that is experienced in Realization, however, is necessarily different from the principle of equality.

అనేకత్వంతో కూడిన ప్రపంచం (అనేకత్వం అనే ప్రపంచం)

బహుళత్వం ఎక్కడ ఉంటుందో, వాటి మధ్య తప్పనిసరిగా పోలిక వస్తుంది. ఎక్కువ-తక్కువలు, అర్హతలు-అధికారాలు-హక్కులు; ఇలా అనేక రకాల తారతమ్యాలను గుర్తించడం కారణంగా మదింపు చేసే ప్రక్రియ (విలువలను అంచనా వేసే ప్రక్రియ) వక్రీకరించబడుతుంది. అందరిలోనూ ఒకే చైతన్యం కదులుతూ ఉంటుంది కాబట్టి, ఆధ్యాత్మిక దృష్టితో చూసినప్పుడు, ఇవన్నీ అసత్య చైతన్యం యొక్క రూపాలే అవుతాయి. అయితే, 'భగవదనుభవంలో అనుభవంలోకి వచ్చే ఐక్యత' సమానత్వ సూత్రానికి తప్పనిసరిగా భిన్నమైనదే అవుతుంది.

Para_121.3

The One in each and all

In duality, one person may be equal to any other single person in respect to claims, rights, and worth, but can never be equal within duality to two or more persons. On the other hand, the spiritual infinity of the Truth has room for the paradox that one individual can be regarded as the totality itself. Therefore one person is not only capable of being looked upon as equal in importance to two or more persons but even as equal to all. In spiritual infinity all comparison is out of place. There is no smaller or greater, or hierarchy of claims, privileges, and rights; and valuation remains unclouded because of the unmarred perception of the One in each and all. Since everyone in creation is not only in spiritual infinity but *is* that indivisible spiritual infinity, then everyone is first in importance and no one is second.

అన్నింటిలో ఉండే ఏకైకుడు

ద్వంద్వంలో 'అధికారం విషయంలోనూ, హక్కుల విషయంలోనూ, విలువ విషయంలోనూ' ఒక వ్యక్తి మరే ఇతర వ్యక్తితోనైనా

సమానంగా ఉండవచ్చును. కాని ద్వంద్వంలోనే ఉండే ఇద్దరు లేదా అంతకంటే ఎక్కువమందితో మాత్రం సమానంగా ఉండలేడు. మరో ప్రక్క, సత్యం యొక్క ఆధ్యాత్మిక అనంతతలో 'ఒకే వ్యక్తి సాక్షాత్తు యావత్ సమస్తంగా' పరిగణించబడగల విపరీత పరిస్థితికి అవకాశం ఉంటుంది. కనుక, ఒకే ఒక్క వ్యక్తి 'ఇద్దరు లేదా అంత కంటే ఎక్కువమందితో ప్రాముఖ్యతలో సమానమైనవాడిగా పరిణింపబడే సామర్థ్యం కలిగి ఉండడమే' కాకుండా, వారందరితో సమానమైపోతాడు కూడా. ఆధాత్మిక అనంతతలో ఏ విధమైన పోలికా వర్తించదు. అక్కడ, చిన్న-పెద్ద అనే తేడా ఉండదు, అర్హత, అధికారం, హక్కులలో తారాతమ్యాలు ఉండవు. అందరిలోనూ ఆ ఏకైకుడే ఉన్నాడనే శుద్ధమైన అవగాహన ఉంటుంది కాబట్టి, మదింపు ప్రక్రియ స్పష్టంగా ఉంటుంది. సృష్టిలో ఉన్న ప్రతివాడూ ఆధ్యాత్మిక అనంతతలో భాగమై ఉండడమే కాకుండా, సాక్షాత్తు ఆధ్యాత్మిక అనంతతయే *అయి* ఉన్నాడు కాబట్టి, ప్రతివాడూ ప్రధమ ప్రాధాన్య స్థానంలోనే ఉంటాడు, ఎవ్వడూ కూడా రెండవ స్థానంలో ఉండడు.

Page_122

Para_122.1

Civilization based on infinity of Truth

In social life the recognition of the spiritual infinity of the Truth will mean a challenge to individualism as well as to collectivism. It initiates a new way of thinking in terms of an indivisible totality, and it discards all the relative values of comparison in favor of the recognition of the intrinsic worth of everything. In a civilization based upon a true idea of the spiritual infinity of the Truth, there will therefore be no problems of majority and minority, of rivalry and competition, and of those comparisons and laborious assessments that so often become a shelter for pride and separative ego. Life then will be infinitely simple and integral, because the illusions that create rifts and complexities will all have disappeared.

సత్యం యొక్క అనంతత మీద ఆధారపడిన నాగరికత

సామాజిక జీవనంలో, సత్యం యొక్క ఆధ్యాత్మిక అనంతతను గుర్తించడం అంటే 'వైయక్తిక వాదానికి మరియు సంఘటిత వాదానికి' సవాలు విసరడమే అని అర్థం. ఆధ్యాత్మిక అనంతత, అఖండమైన సంపూర్ణతలో ఒక క్రొత్త ఆలోచనా విధానాన్ని ప్రారంభిస్తుంది. అది ప్రతిదాని అంతర్గత విలువను గుర్తించడానికి అనుకూలంగా, సాపేక్ష విలువలన్నింటినీ విస్మరిస్తుంది. కనుక, సత్యం యొక్క ఆధ్యాత్మిక అనంతత అనే భావన మీద ఆధారపడిన నాగరికతలో, 'అధిక సంఖ్యాకులు మరియు అల్ప సంఖ్యాకులు, శతృత్వం మరియు పోటీ, అహంకారానికీ మరియు వేర్పాటు ఆహానికీ ఆశ్రయం కల్పించే పోలికలు, శ్రమతో కూడిన మదింపులు' అనే సమస్యలు ఉండవు. అప్పుడు, చీలికలను మరియు సంక్లిష్టతలను సృష్టించే భ్రమలన్నీ అదృశ్యమైపోతాయి కాబట్టి, జీవితం అనంతంగా సరళమైపోతుంది మరియు సమగ్రమైపోతుంది.

The Search for God

భగవంతుని కోసం అన్వేషణ

Page_123

Para_123.1

Grades of belief in God

Most persons do not even suspect the real existence of God, and naturally they are not very keen about God. There are others who, through the influence of tradition, belong to some faith or another and acquire the belief in the existence of God from their surroundings. Their faith is just strong enough to keep them bound to certain rituals, ceremonies, or beliefs; and it rarely possesses that vitality which is necessary to bring about a radical change in one's entire attitude toward life. There are still others who are philosophically minded and have an inclination to believe in the existence of God, either because of their own speculations or because of the assertions of others. For them, God is at best an hypothesis or an intellectual idea. Such lukewarm belief in itself can never be sufficient incentive for launching upon a serious search for God. Such persons do not know of God from personal knowledge, and for them God is not an object of intense desire or endeavor.

భగవంతుని యందుండే నమ్మకంలో స్థాయిలు

భగవంతుని నిజ అస్తిత్వం గురించి చాలా మందికి అనుమానం సైతం ఉండదు. అటువంటప్పుడు, సహజంగానే వారు భగవంతుని పట్ల అంతగా ఆసక్తి చూపరు. కొంతమంది, సంప్రదాయం యొక్క ప్రభావం వలన ఏదో ఒక విశ్వాసాన్ని (మతాన్ని) అనుసరిస్తూ, తమ పరిసరాల ద్వారా భగవంతుని అస్తిత్వం మీద నమ్మకం సంపాదిస్తారు. వారి విశ్వాసానికి 'కొన్ని మత కర్మలు, ఆచారాలు లేదా మత నమ్మకాలకు' కట్టుబడి ఉండడానికి సరిపడే బలం మాత్రమే ఉంటుంది. 'జీవితం పట్ల వారి దృక్పథంలో సమూలమైన మార్పు' తీసుకురావడానికి సరిపడేంత బలం వాటికి అరుదుగానే ఉంటుంది. మరి కొందరు 'తాత్విక దృక్పథం' కలిగి ఉంటారు. వారు, తమ సొంత ఊహాగానం కారణంగానో లేదా ఇతరులు నొక్కి చెప్పడం వల్లనో, భగవతుని అస్తిత్వం మీద నమ్మకాన్ని పెంపొందించుకొనే వైఖరిని కలిగి ఉంటారు. అటువంటి వారికి, భగవంతుడు కేవలం ఒక కల్పనగానో లేదా మేధోపరమైన ఒక భావనగానో ఉంటాడు. అటువంటి 'కొద్దిపాటి నమ్మకం', దానంతట అది భగవంతుని గురించి తీవ్రమైన అన్వేషణ ప్రారంభించడానికి అవసరమైన ప్రోత్సాహాన్ని ఇవ్వదు. అటువంటి వ్యక్తులు స్వీయ అనుభవ జ్ఞానం ద్వారా భగవంతుణ్ణి ఎరుగరు. వారి దృష్టిలో, భగవంతుడు తీవ్రంగా కోరుకోవలసిన ఒక వస్తువు కాదు లేదా పొందడానికి తీవ్రంగా ప్రయత్నించాల్సిన ఒక వస్తువు కాదు.

Para_123.2

True aspirant seeks direct knowledge of spiritual realities

A true aspirant is not content with knowledge of spiritual realities based on hearsay, nor is he satisfied with pure inferential knowledge. For him the spiritual realities are not the object of idle thinking, and the acceptance or rejection of these realities is fraught with momentous implications for his inner life. Hence he naturally insists upon direct knowledge about them. This may be illustrated from an occurrence in the life of a great sage. One day he was discussing spiritual topics with a friend who was quite advanced upon the path. While they were engaged in this discussion their attention was diverted to a dead body that was being carried past them. "This is the end of the body but not of the soul," the friend remarked. "Have you *seen* the soul?" asked the sage. "No," the friend answered. And the sage remained skeptical about the soul, for he insisted upon *personal* knowledge.

నిజమైన సాధకుడు ఆధ్యాత్మిక సత్యాల గురించి ప్రత్యక్ష జ్ఞానాన్ని కోరుకుంటాడు

ఒక నిజమైన సాధకుడు 'మరొకరినుండి విన్న విషయాల ఆధారంగా' పొందిన ఆధ్యాత్మిక వాస్తవాల గురించిన జ్ఞానంతో సంతృప్తి

చెందదు. అలాగే, అంచనాల ద్వారా పొందిన జ్ఞానంతో సంతృప్తి చెందదు. అతనికి ఆధాత్మిక వాస్తవాలు, 'నిష్క్రియాపరమైన ఆలోచనకు' సంబంధించినవి కావు. అతని దృష్టిలో, ఈ వాస్తవాలను అంగీకరించడం గాని లేదా తిరస్కరించడం గాని అతని ఆంతరిక జీవితానికి సంబంధించి కొన్ని ముఖ్య పరిణామాలకు దారి తీస్తుంది. కనుక, అతడు సహజంగానే వాటి గురించిన ప్రత్యక్ష జ్ఞానం కోసం పట్టుబడతాడు. ఒక గొప్ప ఋషి జీవితంలో జరిగిన ఒక సంఘటనను, ఈ విషయాన్ని అర్థం చేసుకోడానికి ఒక ఉదాహరణగా చెప్పవచ్చును. మార్గంలో బాగా పురోగమించిన ఒక మిత్రునితో అతడు ఒక రోజు ఆధ్యాత్మిక విషయాలు చర్చిస్తున్నాడు. వారు అలా చర్చలో నిమగ్నమై ఉండగా వారి దృష్టి, ఆ ప్రాంతం గుండా తీసుకుపోబడుతున్న ఒక శవం మీదకు మళ్ళింది. "ఇది కేవలం శరీరం యొక్క అంతమే కానీ, ఆత్మ యొక్క అంతం కాదు" అని మిత్రుడు వ్యాఖ్యానించాడు. "నీవు ఎప్పుడైనా ఆత్మను *చూశావా*?" అని ఋషి అతని మిత్రుణ్ణి ప్రశ్నించాడు. "లేదు" అని బదులిచ్చాడు మిత్రుడు. ఋషి మాత్రం ఆత్మ అంటే ఏమిటో అనే సందేహంలో కొనసాగుతూ, *స్వీయ* అనుభవంతో కూడిన జ్ఞానం అవసరమని పట్టుబట్టాడు.

Page_124

Para_124.1

Aspirant has open mind

Although the aspirant cannot be content with secondhand knowledge or mere guesses, he does not close his mind to the possibility that there could be spiritual realities that have not come within his experience. In other words, he is conscious of the limitations of his own individual experience and refrains from making it the measure of all possibilities. He has an open mind toward all things that are beyond the scope of his experience. While he does not accept them on hearsay, he also does not rush to deny them. The limitation of experience often tends to restrict the scope of imagination; and thus a person comes to believe that there are no realities other than those which may have come within the ken of his past experience. But usually some incidents or happenings in his own life will cause him to break out of his dogmatic enclosure and become really open-minded.

సాధకునికి తెరచి ఉంచిన (నూతన భావాలను గ్రహించగల) మనస్సు ఉంటుంది

సాధకుడు వేరొకని ద్వారా వచ్చిన జ్ఞానంతో లేదా కేవలం అంచనాల ద్వారా వచ్చిన జ్ఞానంతో సంతృప్తి చెందలేడు. అయినా సరే, తన అనుభవంలోకి రానటువంటి ఆధ్యాత్మిక వాస్తవాలు ఉండవచ్చని ఎరిగి, వాటి కోసం తన మనస్సును మూసివేయకుండా తెరచి ఉంచుతాడు. మరోలా చెప్పాలంటే, తన వైయక్తిక అనుభవం యొక్క పరిమితులను అతడు ఎరిగి ఉంటాడు కనుక, అన్ని రకాల అవకాశాలను అంచనా వేయడంలో అతని అవగాహనను ఉపయోగించడు. అతని అనుభవానికి ఆవల ఉండే విషయాలన్నింటి పట్ల అతని హృదయం తెరచే ఉంటుంది. ఇతరులు ఆ విషయాల గురించి తనకు చెప్పినప్పుడు, వాటిని అంగీకరించడు. అలాగే, ఆ విషయాలను తిరస్కరించడానికి సైతం తొందరపడడు. అనుభవానికుందే పరిమితులు, ఊహ యొక్క పరిధిని సైతం తరచూ పరిమితం చేసేస్తాయి. ఆ విధంగా, ఒక వ్యక్తి అతని గత అనుభవాల పరిధిలోకి వచ్చినవి మినహా, మరే ఇతర వాస్తవాలూ లేవనే నమ్మకానికి వస్తాడు కూడా. కాని, సాధారణంగా, అతని స్వీయ జీవితంలో సంభవించిన కొన్ని సంఘటనలు 'కర్మకాండ అనే ఆవరణ' నుండి అతడు బయటపడి, నిజంగా తెరచి ఉంచిన మనస్సుతో ఉండేలా' చేస్తాయి.

Para_124.2

Illustrative story

This stage of transition may also be illustrated by a story from the life of the same sage, who

happened to be a prince. Some days after the incident mentioned above, as he was riding on horseback, he came upon a pedestrian advancing toward him. Since the way of the horse was blocked by the presence of the pedestrian, the sage arrogantly ordered the man out of the way. The pedestrian refused, so the sage dismounted and the following conversation was held: “Who are you?” asked the pedestrian. “I am the prince,” answered the sage. “But I do not *know* you to be the prince,” said the pedestrian and continued, “I shall accept you as a prince only when I know you to be a prince and not otherwise.” This encounter awakened the sage to the fact that God *may* exist even though he did not know Him from personal experience, just as he was actually a prince although the pedestrian did not know it from his own personal experience. Now that his mind was open to the possible existence of God, he set himself to the task of deciding that question in earnest.

ఉదాహరించే కథ

ఈ పరివర్తన దశను అర్థం చేసుకోడానికి, పైన మనం చెప్పుకున్న కథ నుండి అనగా, 'నిజానికి ఒక యువరాజే' అయిన ఋషి జీవితం నుండి ఒక కథను చెప్పుకుందాం. పైన పేర్కొన్న సంఘటన జరిగిన కొన్ని రోజుల తరువాత, అతడు గుర్రంపై స్వారీ చేస్తుండగా, అతని మార్గానికి అడ్డుగా నడుస్తూ ఒక పాదచారి తనను సమీపిస్తూ ఉండడాన్ని చూశాడు. గుర్రం ముందుకు సాగే దారి అడ్డగింపబడడంతో, ఆ వ్యక్తిని ప్రక్కకు తొలగిపొమ్మని అహంభావంతో ఋషి ఆజ్ఞాపించాడు. దానికి పాదచారి సమ్మతించకపోవడంతో, ఋషి గుర్రం దిగాడు. వారిరువురి మధ్య సంభాషణ ఇలా సాగింది: “నన్ను ప్రక్కకు తొలగిపొమ్మని అడగడానికి నీవెవరు?” అని పాదచారి అడిగాడు. “నేను యువరాజును” అన్నాడు ఋషి. “నీవు యువరాజువని నాకు తెలిసినప్పుడే నిన్ను యువరాజుగా అంగీకరిస్తాను కాని తెలియనప్పుడు కాదు కదా!” అన్నాడు పాదచారి. పాదచారితో ఈ భేటీ, ఋషికి ఒక వాస్తవాన్ని ఎరుకపరచింది: “పాదచారి అతని వ్యక్తిగత అనుభవం ద్వారా తనను యువరాజుగా తెలుసుకోలేకపోయినప్పటికీ, తాను యువరాజుగానే ఉన్నాను కదా! అలాగే, ఒక వ్యక్తికి భగవంతుని గురించిన వ్యక్తిగత అనుభవం లేకపోయినప్పటికీ, భగవంతుడు మాత్రం ఉంటూనే *ఉండవచ్చును* కదా!” అని గ్రహించాడు. ‘భగవంతుని అస్తిత్వం సాధ్యమే’ అనే విషయాన్ని అంగీకరించడానికి అతని మనస్సు ఇప్పుడు తెరువబడింది కాబట్టి, ‘భగవంతుడు ఉన్నాడా? లేడా?’ అనే విషయాన్ని తేల్చుకోడానికి హృదయపూర్వకంగా పూనుకున్నాడు.

Para_124.3

Ordinary person indifferent to existence of God

God either exists or does not exist. If He exists, the search for Him is amply justified. And if He does not exist, there is nothing to lose by seeking Him. However, man does not usually turn to a real search for God as a matter of voluntary and joyous enterprise. He has to be driven to this search by disillusionment with those worldly things that allure him and from which he cannot deflect his mind. The ordinary person is completely engrossed in his activities in the gross world. He lives through its manifold experiences of joys and sorrows without even suspecting the existence of the deeper Reality. He tries as best he can to have pleasures of the senses and to avoid different kinds of suffering.

సగటు వ్యక్తి భగవంతుని ఉనికి పట్ల ఉదాసీనంగానే ఉంటాడు

(భగవంతుడు ఉంటే నాకేంటి? లేకపోతే నాకేంటి? అనే భావనలో ఉంటాడు)

భగవంతుడు ఉండవచ్చును, లేకపోనూ వచ్చును. ఒకవేళ అతడు గనుక ఉంటే, అతని కోసం అన్వేషణ సమర్థనీయమే అవుతుంది. ఒకవేళ అతడు గనుక లేకపోయినట్లయితే, అతణ్ణి అన్వేషించడం ద్వారా నష్టపోయేది ఏమి ఉండదు. అయినప్పటికీ,

మానవుడు సాధారణంగా 'స్వచ్ఛందంగాను మరియు సంతోషకరమైన సాహసకృత్యం గాను' భగవంతుని కోసం నిజమైన అన్వేషణ చేయడానికి పూనుకోడు. 'తనను ప్రలోభపెట్టేవి మరియు వాటిపై నుండి తన దృష్టిని త్రిప్పుకోలేనివి' అయిన ప్రాపంచిక విషయాలపట్ల అతనికున్న భ్రమలు తొలగిపోయినప్పుడు మాత్రమే, మానవుడు ఈ అన్వేషణకు పూనుకోగలుగుతాడు. సాధారణ మానవుడు స్థూల ప్రపంచంలోని తన కార్యకలాపాలలో పూర్తిగా మునిగిపోయి ఉంటాడు. అతడు 'లోతైన సత్యం' గురించిన కనీసం అనుమానం సైతం లేకుండానే, సుఖదుఃఖాలను కలిగించే బహువిధమైన అనుభవాల ద్వారా జీవిస్తుంటాడు. అతడు ఇంద్రియ సుఖాలను పొందడానికి మరియు వివిధ రకాల బాధలను నివారించడానికి శాయశక్తులా ప్రయత్నిస్తాడు.

Page_125

Para_125.1

Occasions that provoke thought

"Eat, drink, and be merry" is the ordinary individual's philosophy. But in spite of his unceasing search for pleasure, he cannot altogether avoid suffering; and even when he succeeds in having pleasures of the senses, he is often satiated by them. While he thus goes through the daily round of varied experiences, there often arises some occasion when he begins to ask himself, "What is the point of all this?" Such a thought may arise from some untoward happening for which the person is not mentally prepared. It may be the frustration of some confident expectation, or it may be an important change in his situation demanding radical readjustment and the giving up of established ways of thought and conduct. Usually such an occasion arises from the frustration of some deep craving. If a deep craving happens to meet an impasse so that there is not the slightest chance of it ever being fulfilled, the psyche receives such a shock that it can no longer accept the type of life that may have been accepted hitherto without question.

ఆలోచనను రేకెత్తించే సందర్భాలు

"తిను, త్రాగు, ఆనందించు" అనేది ఒక సాధారణ వ్యక్తి యొక్క సిద్ధాంతం. కాని అలా అంతులేకుండా సుఖాన్ని అన్వేషిస్తున్నప్పటికీ, అతడు బాధలు పూర్తిగా లేకుండా చేసుకోలేడు. ఇంద్రియ సుఖాన్ని అనుభవించడంలో విజయం సాధించినప్పుడు సైతం, అతడు తరచూ వాటి ద్వారా వెగటు పుట్టిన భావనను పొందుతాడు. ఆ విధంగా, అతడు అనేక అనుభవాలతో కూడిన దైనందిన జీవితం గుండా సాగిపోతున్నప్పుడు, "వీటన్నింటి ప్రయోజనం ఏమిటి?" అని తనను తాను ప్రశ్నించుకొనే సందర్భాలు కొన్ని తరచూ ఎదురవుతాయి. వ్యక్తి మానసికంగా ఎదురుచూడని ఏదో ఒక అవాంఛనీయ సంఘటన నుండి అటువంటి ఆలోచన ("వీటన్నింటి ప్రయోజనం ఏమిటి?" అనే ఆలోచన) పుట్టవచ్చును. 'తప్పక తీరుతుందని ఆశించిన ఒక కోరిక నెరవేరకపోవడం వలన కూడా అటువంటి ఆలోచన పుట్టవచ్చును. లేదా అతని పరిస్థితిలో అనూహ్యమైన ఒక ముఖ్యమైన మార్పు వలన అది సంభవింపవచ్చును. ఉదాహరణకు అతడు మౌలికమైన సర్దుబాటును చేసుకోవలసి రావచ్చును; తద్వారా అతడు 'సుస్థాపితమైన ఆలోచనా సరళిని మరియు ప్రవర్తనా సరళిని' వదిలిపెట్టవలసి రావచ్చును. సాధారణంగా, గాఢమైన ఒక కోరిక విషయంలో నిరాశ ఎదురైనప్పుడు అటువంటి సందర్భం ఉత్పన్నమౌతుంది. ఒకవేళ 'ఒక గాఢమైన కోరిక తీరే అవకాశం ఇసుమంత సైతం లేకుండా' తీవ్రమైన ప్రతిష్టంభనకు గురైనప్పుడు, మనస్సు 'అప్పటివరకూ ప్రశ్నించకుండానే అంగీకరింపబడిన జీవన శైలిని ఇక ఎంత మాత్రమూ అంగీకరించలేనంతగా' దిగ్భ్రాంతికి గురౌతుంది.

Para_125.2

Unharnessed power of desperateness is destructive

Under such circumstances a person may be driven to utter desperation. And if the tremendous power generated by this disturbance of the psyche remains uncontrolled and undirected, it may even lead to serious mental derangement or attempts to commit suicide. Such a catastrophe overcomes those in whom desperateness is allied with thoughtlessness, for they allow impulse to have free and full sway. The unharnessed power of desperateness can only work destruction. The desperateness of a thoughtful person under similar circumstances is altogether different in results because the energy it releases is intelligently harnessed and directed toward a purpose. In the moment of such *divine* desperateness, a person makes the important decision to discover and realize the aim of life. There thus comes into existence a true search for lasting values. Henceforth the burning query that refuses to be silenced is, "What does it all lead to?"

నియంత్రణ లేని 'నిరాశనుండి పుట్టిన తెగింపు' వినాశనకరమైనది

అటువంటి పరిస్థితులలో ఒక వ్యక్తి పూర్తి నిరాశకు గురి కావచ్చును. మనస్సును తాకిన అలజడి సృష్టించే విపరీతమైన శక్తి గనుక అదుపు చేయబడకుండా మరియు నియంత్రింపబడకుండా ఉండిపోయినట్లయితే, అది తీవ్రమైన మానసిక ఉన్మాదానికి దారి తీస్తుంది లేదా ఆత్మహత్యా ప్రయత్నానికి కూడా దారి తీస్తుంది. బుద్ధిహీనత (ఎటువంటి ఆలోచనా చేయకుండానే స్పందించడం) అనే వికారం గనుక నిరాశకు జత కలిసినట్లైతే, సంబంధిత వ్యక్తులు అటువంటి విపత్తు బారిన పడతారు. ఎందుకంటే, అటువంటి వారు ఉద్వేగాన్ని స్వేచ్ఛగాను, పూర్తి స్థాయిలోను విజృంభించడానికి అనుమతిస్తారు కాబట్టి. నియంత్రించలేని నిరాశ వినాశనానికి మాత్రమే పనికి వస్తుంది. అయితే, అదే పరిస్థితులలో ఉన్న ఒక ఆలోచనాపరుడైన వ్యక్తి విషయంలో మాత్రం ఫలితం పూర్తి భిన్నంగా ఉంటుంది. ఎందుకంటే, నిరాశ విడుదల చేసే శక్తి అతనిచేత తెలివిగా నియంత్రించబడుతుంది మరియు ఒక ప్రయోజనం వైపుకు మళ్లించబడుతుంది. దైవసంబంధమైన నిరాశకు చెందిన అటువంటి క్షణంలో, ఒక వ్యక్తి తన జీవిత లక్ష్యాన్ని గుర్తించి, దానిని అనుభవపూర్వకంగా పొందడానికి ముఖ్యమైన నిర్ణయం తీసుకుంటాడు. అలా, శాశ్వత విలువలను పొందడానికై ఒక నిజమైన అన్వేషణ ఉనికిలోకి వస్తుంది. ఇక మీదట, అణచి ఉంచలేని తపనతో కూడిన ప్రశ్న ఏమిటంటే, "ఇదంతా ఎక్కడికి దారి తీస్తుంది?" అనేదే.

Page_126

Para_126.1

Divine desperateness the beginning of spiritual awakening

When the mental energy of an individual is thus centered upon discovering the goal of life, he uses the power of desperateness creatively. He can no longer be content with the fleeting things of this life, and he is thoroughly skeptical about the ordinary values he had so far accepted without doubt. His only desire is to find the Truth at any cost, and he does not rest satisfied with anything short of the Truth. Divine desperateness is the beginning of spiritual awakening because it gives rise to the aspiration for God-realization. In the moment of divine desperateness, when everything seems to give way, the person decides to take any risk to ascertain what of significance to his life lies *behind* the veil.

భగవంతుని కోసం తెగింపే ఆధ్యాత్మిక మేల్కొలుపుకు ఆరంభం అవుతుంది

ఒక వ్యక్తి యొక్క మానసిక శక్తి గనుక జీవిత గమ్యాన్ని కనుగొనడం మీద కేంద్రీకృతమైనప్పుడు, అతడు నిరాశా శక్తిని సృజనాత్మకంగా వినియోగిస్తాడు. జీవితం యొక్క క్షణభంగురమైన విషయాలతో అతనిక ఎంత మాత్రమూ తృప్తిపడలేడు, మరియు అతనికి ఇప్పటివరకు సందేహించకుండా అంగీకరించిన సాధారణ విలువలను, అతడిప్పుడు పూర్తిగా సందేహించం

ప్రారంభిస్తాడు. 'ఏదేమైనా సరే సత్యాన్ని కనుగొనడమే' అతని ఏకైక కోరిక. సత్యం తప్ప మరేదీ అతనికి సంతృప్తిని ఇవ్వలేదు. దైవ సంబంధమైన నిరాశ, భగదనుభవాన్ని సాధించాలనే ఆకాంక్షకు కారణమౌతుంది కాబట్టి, ఆధ్యాత్మిక మేలుకొల్పుకు అది నాంది పలుకుతుంది. దైవీ సంబంధమైన నిరాశ ఆవహించిన క్షణంలో, అనగా ప్రతీదీ దారి తప్పిపోయినట్టు అనిపించే క్షణంలో, ఎంతటి ప్రమాదం ఎదురైనా సరే 'ముసుగు వెనుక దాగి ఉన్న తన జీవిత ప్రాముఖ్యత' ఏమిటో తెలుసుకొని తీరాలని నిర్ణయించుకొంటాడు.

Para_126.2

God or nothing

All the usual solaces have failed him, but at the same time his inner voice refuses to reconcile itself completely with the position that life is devoid of all meaning. If he does not posit some hidden reality he has not hitherto known, then there is nothing at all worth living for. For him there are only two alternatives: either there is a hidden spiritual Reality, which prophets have described as God, or everything is meaningless. The second alternative is utterly unacceptable to the whole of man's personality, so he must try the first alternative. Thus the individual turns to God when he is at bay in worldly affairs.

కావలసింది భగవంతుడొక్కడే

ఓదార్పునిచ్చే సాధారణ మార్గాలేవీ అతనికి ఉపశమనం కలిగించలేకపోయాయి. అయితే, అదే సమయంలో 'జీవితానికి ఎటువంటి అర్థం లేదు' అనే పరిస్థితిని అంగీకరించడానికి కూడా అతని అంతర్వాణి సిద్ధంగా లేదు. 'ఇప్పటి వరకు అతనికి తెలియని నిగూఢమైన సత్యం ఏదో ఉంది' అని అతడు అనుకోకపోయినట్లయితే, మరి అతడు దేనిని పొందడం కోసం జీవించాలి? అప్పుడు, అతనికి రెండే ప్రత్యామ్నాయాలు ఉన్నాయి: 1. ప్రవక్తలు 'భగవంతుడు' అని వర్ణించిన ఒక నిగూఢమైన ఆధ్యాత్మిక సత్యం జీవితంలో ఉంది అని అంగీకరించాలి లేదా 2.'అన్నీ అర్థం లేనివే అని అయినా అంగీకరించాలి'. రెండవ ప్రత్యామ్నాయం, మానవ వ్యక్తిత్వానికి ఎట్టి పరిష్టితులలోనూ ఆమోదయోగ్యం కానిది. కనుక, అతను మొదటి ప్రత్యామ్నాయాన్ని మాత్రమే తప్పక ప్రయత్నించాలి. ఆ విధంగా, ఒక వ్యక్తి ప్రాపంచిక విషయాలలో దిక్కు తోచని స్థితిని చేరినప్పుడు, భగవంతుని వైపుకు మరలుతాడు.

Para_126.3

Reevaluation of experiences in light of posited Reality

Now since there is no direct access to this hidden reality that he posits, he inspects his usual experiences for possible avenues leading to a significant *beyond*. Thus he goes back to his usual experiences with the purpose of gathering some light on the path. This involves looking at everything from a new angle and entails a reinterpretation of each experience. He now not only has experience but tries to fathom its spiritual significance. He is not merely concerned with what it is but with what it *means* in the march toward this hidden goal of existence. All this careful reevaluation of experience results in his gaining an insight that could not come to him before he began his new search. Reevaluation of an experience amounts to a new bit of wisdom, and each addition to spiritual wisdom necessarily brings about a modification of one's general attitude toward life. So the purely intellectual search for God-or the hidden spiritual Reality-has its reverberations in the practical life of a person. His life now becomes a real experiment with perceived spiritual values.

"ఉంది" అనుకున్న సత్యం యొక్క వెలుగులో అనుభవాలను పునఃపరిశీలించడం

ఇప్పుడు, "ఉంది" అనుకున్న 'నిగూఢమైన ఈ సత్యాన్ని' నేరుగా పొందే అవకాశం లేదు కాబట్టి, అటువంటి పరమాత్మ స్థితికి దారితీసే అవకాశం ఉన్న మార్గాల కోసం తన సాధారణ అనుభవాలనే పరిశీలన చేస్తాడు. ఆ విధంగా, అతడు మార్గంలో కొంత వెలుగును సమీకరించుకొనే ఉద్దేశంతో తన సాధారణ అనుభవాల పైపు తిరుగుతాడు. దీనిలో, 'ప్రతి విషయాన్నీ ఒక క్రొత్త కోణంలో చూడడం' మరియు 'ప్రతి అనుభవానికీ పునఃభాష్యం చెప్పుకోవడం' అనేవి ఉంటాయి. ఇప్పుడు అతనికి అనుభవాం ఉండడమే కాకుండా, వాటి ఆధ్యాత్మిక ప్రాముఖ్యతను అర్ధం చేసుకోడానికి కూడా అతడు ప్రయత్నిస్తాడు. అతడు 'ఆ అనుభవం ఎలాంటిది? అనేదానిని పట్టించుకోడు. అతడు పట్టించుకొనేదల్లా 'అస్తిత్వం యొక్క నిగూఢమైన గమ్యం వైపు సాగే ప్రయాణంలో దాని ప్రయోజనం ఏమిటి?' అనేదే. 'అనుభవాన్ని జాగ్రత్తగా పునఃపరిశీలన చేసే ఈ మొత్తం ప్రక్రియ ఫలితంగా' అతనికి క్రొత్త అన్వేషణ ప్రారంభం కాక ముందు లేనటువంటి అంతఃదృష్టి ఇప్పుడు అతనికి వస్తుంది. ఒక అనుభవాన్ని పునఃపరిశీలించడం అనేది ఒక క్రొత్త 'జ్ఞానమే' అవుతుంది. ఆధ్యాత్మిక జ్ఞానానికి జోడించబడిన ప్రతి అదనపు జ్ఞానం తప్పనిసరిగా 'జీవితం పట్ల ఒకనికుండే సాధారణ వైఖరిలో' ఒక మార్పును తప్పనిసరిగా తీసుకు వస్తుంది. ఆ విధంగా, భగవంతుని కోసం లేదా నిగూఢమైన ఆద్యాత్మిక సత్యం కోసం చేసే 'పూర్తిగా మేధోపరమైన అన్వేషణ', ఒక వ్యక్తి యొక్క వాస్తవ జీవితంలో ప్రతిధ్వనులను తప్పనిసరిగా సృష్టిస్తుంది. ఇప్పుడు, అతని జీవితం 'గ్రహించిన ఆధ్యాత్మిక విలువలతో చేసే ఒక నిజమైన ప్రయోగమే' అయిపోతుంది.

Page_127

Para_127.1

Finding Godis coming to one's Self

The more he carries on this intelligent and purposive experimentation with his own life, the deeper becomes his comprehension of the true meaning of life. Until finally he discovers that as he is undergoing a complete transformation of his being, he is arriving at a true perception of the real significance of life as it is. With a clear and tranquil vision of the real nature and worth of life he realizes that God, whom he has been so desperately seeking, is no stranger nor hidden and foreign entity. He is Reality itself and not a hypothesis. He is Reality seen with undimmed vision-that very Reality of which he is a part and in which he has had his entire being and with which he is in fact identical.

భగవంతుణ్ణి కనుగొనడం అంటే 'ఒకడు తన స్వస్వరూపాన్ని తిరిగి చేరుకోవడమే'

తన జీవితంతో ఈ తెలివైన మరియు ప్రయోజనాత్మకమైన ప్రయోగాన్ని ఎంత ఎక్కువగా కొనసాగిస్తే, అతని జీవితం యొక్క నిజమైన అర్ధం గురించి అవగాహన అంత లోతుగా ఉంటుంది. అతని స్వభావం పూర్తి పరివర్తనకు లోనవుతూ ఉన్నప్పుడు, అతను జీవితం యొక్క నిజ ప్రాముఖ్యత గురించి యదార్థమైన అవగాహనకు చేరుకుంటున్నానని, అతడు చివరికి కనుగొంటాడు. జీవితం యొక్క నిజ స్వభావం, విలువ గురించి స్పష్టమైన మరియు నిర్మలమైన దృష్టి ఏర్పడడంతో అతడు ఒక సత్యాన్ని కనుగొంటాడు. అదేమిటంటే, తాను అన్నింటికీ తెగించి వెదకుతున్న భగవంతుడు 'అపరిచితుడు కాదని' లేదా 'అజ్ఞాతమైన వాడు మరియు పరాయివాడు' కాడని తెలుసుకుంటాడు. భగవంతుడు సాక్షాత్తు సత్యమే, ఇక ఎంతమాత్రమూ అతడు ఒక ఊహా కాదు. భగవంతుడు 'తరిగిపోని దృష్టి గల సత్యంగా' అనగా, 'ఏ సత్యంలో అయితే తానొక(సాధకుడు) భాగమై ఉన్నాడో, ఏ సత్యంలో అయితే తన (సాధకుని) మొత్తం అస్తిత్వం మునిగి ఉందో, ఏ సత్యం నుండి అయితే వాస్తవానికి తాను (సాధకుడు) భిన్నమైనవాడు కాదో', ఆ సత్యంగా కనబడతాడు.

Para_127.2

Thus, though he begins by seeking something utterly new, he really arrives at a new understanding of something ancient. The spiritual journey does not consist in arriving at a new destination where a person gains what he did not have or becomes what he was not. It consists in the dissipation of his ignorance concerning himself and life, and the gradual growth of that understanding which begins with spiritual awakening. The finding of God is a coming to one's own Self.

ఆ విధంగా, అతడు పూర్తిగా ఒక క్రొత్త విషయాన్ని అన్వేషిస్తూ ప్రయాణం ప్రారంభించినప్పటికీ, వాస్తవానికి సనాతనమైన ఏదో విషయం గురించే ఒక సరికొత్త అవగాహనకు వస్తాడు. 'ఒక వ్యక్తి తనది కాని ఒక క్రొత్త గమ్యాన్ని చేరుకోవడం' లేదా 'అతను అప్పటికే ఏదైతే అయి ఉన్నాడో అది కాని స్థితిని పొందడం' అనేది ఆధ్యాత్మికత ప్రయాణంలో ఉండదు. ఆధ్యాత్మిక జీవితంలో ఇమిడి ఉండేదల్లా, అతని గురించి అలాగే అతని జీవితం గురించి అతనిలో ఉండే ఆజ్ఞానాన్ని చెదరగొట్టడం మరియు ఆధ్యాత్మిక మేలుకొలుపుతో ప్రారంభమయ్యే అవగాహనను క్రమంగా పెంచుకోవడం. భగవంతుణ్ణి కనుగొనడం అంటే ఒకడు తన స్వస్వరూపాన్ని తెలుసుకోవడమే.

The Stages of the Path

ఆధ్యాత్మిక మార్గంలో ఉండే దశలు

Page_128

Para 128.1

Bondage adds to value of freedom

All persons have to pass through the state of bondage, but this period of bondage is not to be looked upon as a meaningless episode in the evolution of life. One has to experience being caged if one is to appreciate freedom. If in the entire span of its life a fish has not come out of the water even once, it has no chance of appreciating the value of water. From its birth till its death it has lived only in water, and it is not in a position to understand what water really means to its being. But if it is taken out of water even for a moment, it longs for water and becomes qualified by that experience to appreciate the importance of water. In the same way, if life were constantly free and manifested no bondage, man would miss the real significance of freedom. To experience spiritual bondage and know intense desire to be free from it are both a preparation for the full enjoyment of the freedom that is to come.

'బంధింపబడడం' అనేది స్వేచ్ఛ యొక్క విలువను పెంచుతుంది

'బందీగా ఉండే స్థితిని' ప్రతి ఒక్కరూ అనుభవించాల్సిందే. కాని జీవిత పరిణామ క్రమంలో, 'బందీగా ఉండే ఈ కాలాన్ని' ఎట్టి ప్రయోజనం లేని ఒక దశగా చూడకూడదు. 'పంజరంలో బంధింపబడడం' అనే అనుభవాన్ని పొందినప్పుడే, స్వేచ్ఛ యొక్క విలువను అవగాహన చేసుకోవడం సాధ్యం అవుతుంది. తన యావత్ జీవితకాలంలోనూ ఒక్కసారి కూడా నీటి నుండి బయటకు రాని ఒక చేపకు, నీటి యొక్క విలువను తెలుసుకునే అవకాశమే ఉండదు. అటువంటి చేప పుట్టినప్పటినుండీ నీటిలోనే జీవించింది కనుక, తాను జీవించి ఉండడానికి నీరు ఎంత విలువైనదో తెలుసుకొనే అవకాశం దానికి ఉండదు. కాని దానిని గనుక ఒక్క క్షణం పాటే అయినా సరే, నీటి నుండి బయట పడవేసినట్లయితే, అది నీటి కోసం తహతహ లాడుతుంది. ఆ

అనుభవం కారణంగా నీటి విలువను అవగాహన చేసుకొనే యోగ్యత దానికి కలుగుతుంది. అదే విధంగా, జీవితం గనుక నిరంతరాయంగా స్వేచ్ఛగా ఉన్నట్లయితే మరియు ఏ విధంగానూ బందింపబడనట్లయితే, స్వేచ్ఛ యొక్క నిజమైన విలువను గ్రహించే అవకాశం మానవునికి ఉండదు. 'ఆధ్యాత్మిక బంధనాన్ని (చెరను) అనుభవించడం' మరియు 'దాని నుండి బయట పడాలనే అతి తీవ్రమైన కోరికను కలిగి ఉండడం'- ఈ రెండూ కూడా రాబోయే స్వాతంత్ర్యాన్ని పూర్తిగా ఆస్వాదించడానికి సన్నాహకాలే.

Para 128.2

Path begins with longing for deeper reality

As the fish that is taken out of the water longs to go back in the water, the aspirant who has perceived the goal longs to be united with God. In fact, the longing to go back to the source is present in each being from the very time that it is separated from the source by the veil of ignorance; but the being is unconscious of the longing till it, as an aspirant, enters the spiritual path. One can in a sense become accustomed to ignorance, just as a person in a train may get accustomed to the darkness of a tunnel when the train has been passing through it for some time. Even then there is a definite discomfort and a vague and undefinable sense of restlessness owing to the feeling that something is missing. This something is apprehended from the very beginning as being of tremendous significance. In the stages of dense ignorance, this something is often inadvertently identified with the variegated things of this mundane world.

'లోతైన సత్యాన్ని పొందాలనే తీవ్రమైన కోరికతో' ఆధ్యాత్మిక మార్గం మొదలవుతుంది

నీటిలోనుండి బయటకు తీసివేయబడిన చేప, తిరిగి నీటిలోకి చేరిపోవాలని ఎంతగా ఆరాటపడుతుందో, తాను చేరుకోవాల్సిన గమ్యాన్ని గ్రహించిన సాధకుడు 'భగవంతునితో ఐక్యమైపోవాలని' అలాగే తహతహ లాడతాడు. నిజానికి, తన జన్మ స్థానానికి (మూలం) తిరిగి వెళ్లిపోవాలనే తపన ప్రతి జీవాత్మలోనూ ఉంటుంది. మూలం నుండి అజ్ఞానం వలన వేరు చేయబడినప్పటినుండీ ఈ తపన కొనసాగుతూనే ఉంటుంది. కాని, ఆ జీవాత్మ ఒక సాధకునిగా ఆధ్యాత్మిక మార్గంలో ప్రవేశించేవరకు, జీవాత్మకు ఆ తపన గురించిన ఎరుక ఉండదు. ఒక విధంగా, కొంత సమయం పాటు సొరంగం గుండా పయనిస్తున్న రైలులో కూర్చున్న ఒక వ్యక్తి, ఎలా అయితే చీకటికి అలవాటు పడిపోతాడో, అలాగే ఒకడు అజ్ఞానానికి అలవాటు పడిపోవచ్చును. అయినప్పటికీ, కచ్చితమైన అసౌకర్యం మరియు 'ఏదో లోపించింది' అనే భావన వలన అస్పష్టమైన మరియు స్పష్టంగా తెలియని అశాంతి ఉంటూనే ఉంటాయి. 'ఆ లోపించిన విషయం విపరీతమైన ప్రాముఖ్యత గలది' అనే భావన మొట్టమొదటి నుండీ ఉంటూనే ఉంటుంది. దట్టమైన అజ్ఞానం కమ్ముకున్న దశలలో, ఈ 'లోపించిన విషయం', ఐహిక ప్రపంచంలోని చిత్ర విచిత్రములైన వస్తువులుగానే అనుకోకుండానే తరచు గుర్తింపబడుతుంది.

Page_129

Para 129.1

When one's experience of this world is sufficiently mature, however, the repeated disillusionments in life set one on the right track to discover what is missing. From that moment the individual seeks a reality that is deeper than changing forms. This moment might aptly be described as the first initiation of the aspirant. From the moment of initiation into the path, the longing to unite with the source from which he has been separated becomes articulate and intense. Just as the person in the tunnel longs for light all the more intensely after he sees a streak of light coming from the other end, the person

who has had a glimpse of the goal longs to hasten toward it with all the speed he can command.
అయితే, ఈ ప్రపంచంలో ఒక వ్యక్తి యొక్క అనుభవం తగినంతగా పరిణతి చెందినప్పుడు, భ్రమలు తొలగిపోయే అనుభవాలు పదే పదే ఎదురై 'లోపించిన విషయం ఏమిటో కనుగొనడానికి' అతణ్ణి సరైన మార్గంలో ప్రవేశింపజేస్తాయి. ఆ క్షణం మొదలుకొని, సంబంధిత వ్యక్తి కేవలం జననమరణాల ద్వారా రూపాలను మార్చుకుంటూ పోవడం కంటే లోతైన సత్యాన్ని అన్వేషిస్తాడు. ఈ క్షణాన్ని 'ఆధ్యాత్మిక మార్గంలోనికి సాధకుని తొలి ప్రవేశంగా' అభివర్ణించడం సముచితంగా ఉంటుంది. అలా సాధకుడు ఆధ్యాత్మిక మార్గంలోనికి ప్రవేశించింది మొదలుకొని, తాను ఏ మూలం నుండి అయితే వేరు పడి పోయాడో, దానిని తిరిగి చేరుకోవాలనే తపన సాధకునిలో స్పష్టంగా వ్యక్తమౌతుంటుంది మరియు తీవ్ర రూపం దాలుస్తుంది కూడా. సొరంగంలో పయనిస్తున్న వ్యక్తి, తన వైపుకు వచ్చే ఒక కాంతి రేఖను చూసిన తరువాత, కాంతిని మరింత గాఢంగా ఎలా అయితే కోరుకుంటాడో, గమ్యాన్ని 'క్షణకాలంపాటైనా సరే' దర్శించిన ఒక వ్యక్తి, తన అధీనంలో ఉన్న మొత్తం శక్తిని ఉపయోగించి గమ్యం వైపుకు దూసుకుపోవాలని అలాగే తపిస్తాడు.

Para 129.2

Veil of manifold imagination

On the spiritual path there are six stations, the seventh station being the terminus, or the goal. Each intermediate station is, in its own way, a kind of imaginative anticipation of the goal. The veil that separates man from God consists of false imagination, and this veil has many folds. Before entering the path the person is shrouded in this veil of manifold imagination, with the result that he cannot even entertain the thought of being other than a separate, enclosed, finite individual. The ego-consciousness has crystallized out of the working of the manifold false imagination; and the conscious longing for union with God is the first shaking of the entire structure of the ego, which has been built during the period of the false working of imagination.

'పరిపరి విధాలుగా ఉండే ఊహల' చేత చేయబడిన ముసుగు

ఆధ్యాత్మిక మార్గంలో 6 మజిలీలు ఉంటాయి. 7వది చిట్టచివరి మజిలీయే లేదా గమ్యస్థానమే. మధ్యస్థంగా ఉండే ప్రతి మజిలీ, దాని సొంత రీతిలో, గమ్యాన్ని ఊహాత్మకంగా ఎదురుచూసే ఒక విధమైన భావనయే అవుతుంది. మానవుణ్ణి భగవంతుడి నుండి వేరు చేసే ముసుగు 'తప్పుడు ఊహ'చే తయారు చేయబడుతుంది మరియు దానిలో అనేక ముడుతలుంటాయి కూడా. ఆధ్యాత్మిక మార్గంలోకి ప్రవేశించక ముందు, వ్యక్తి 'పరిపరి విధాలుగా ఉండే ఊహ' అనే ముసుగులో కప్పబడి ఉంటాడు. ఫలితంగా, 'తాను ఒక ప్రత్యేకమైనవాడిని, తాను అన్నివైపుల నుండి కప్పివేయబడి ఉన్నాను, తాను పరిమితమైన వ్యక్తిని' అనే భావం తప్ప ఇతరమైన ఆలోచన దేనినీ చేయలేడు. పరిపరి విధాలుగా ఉండే తప్పుడు ఊహ పనిచేయడం కారణంగానే అహంభరితమైన చైతన్యం రూపుదిద్దుకొంటుంది. ఊహాశక్తి తప్పుగా పని చేసిన కాలంలోనే అహం నిర్మించబడుతుంది. 'చైతన్యం భగవంతునితో ఐక్యత కోసం తపించడం' అటువంటి ఆహానికి తొలి కుదుపు అవుతుంది.

Para 129.3

Traversing the spiritual path consists in undoing the results of the false working of imagination, or dropping several folds of the veil, which has created a sense of unassailable separateness and irredeemable isolation. Thus far, the person had clung firmly to the idea of his separate existence and secured it behind the formidable walls of thick ignorance, but from now on he enters into some kind of communication with the larger Reality. The more he communes with Reality, the thinner becomes the veil of ignorance. With the gradual wearing out of separateness and egoism, he gains an increasing sense of merging in the larger Reality.

ఆధ్యాత్మిక మార్గంలో ప్రయాణించడం అనగా 'ఊహ తప్పుగా పనిచేయడం కారణంగా ఏర్పడిన ఫలితాలను రద్దు చేయడమే' లేదా 'చెక్కుచెదరనివేర్పాటును మరియు ఎప్పటికీ సరిదిద్దలేని ఒంటరితనాన్ని సృష్టించిన ముసుగు యొక్క అనేక ముడుతలను విప్పడమే'. అప్పటివరకు (ఆధ్యాత్మిక మార్గంలో ప్రయాణించేవరకు), సంబంధిత వ్యక్తి తన వేర్పాటు అస్తిత్వాన్ని దృఢంగా అంటిపెట్టుకొని ఉంటాడు మరియు భయంకరమైన అజ్ఞానపు గోడల వెనుక దానిని భద్రపరిచాడు. కాని, ఇకపై అతడు విస్తృతమైన సత్యంతో ఏదో ఒక విధమైన సహవాసంలోకి ప్రవేశిస్తాడు. సత్యంతో సహవాసం ఎంతగా చేస్తే, అజ్ఞానం యొక్క ముసుగు అంతగా పలుచన అవుతుంది. వేర్పాటుతనం మరియు అహం క్రమంగా తొలగిపోవడంతో, విస్తృతమైన 'సత్యంతో విలీనమౌతున్న భావన' అతనిలో పెరుగుతూ పోతుంది.

Page_130

Para 130.1

Gradual reversing of false working of imagination

The building up of a sense of separateness is a result of flights of imagination. Therefore the breaking through of the self-created sense of separateness and being united with Reality is secured through reversing the false working of imagination. The act of getting rid of imagination altogether may be compared with the act of awakening from deep sleep. The different stages in the process of ridding oneself of false imagination might be compared with the dreams that often serve as a bridge between deep sleep and full wakefulness. The process of getting rid of the manifold working of false imagination is gradual and has seven stages.

ఊహ యొక్క తప్పుడు పనితీరును క్రమంగా మార్చడం(సరిచేయడం)

'ఊహా పరంపర' యొక్క పర్యవసానంగానే వేర్పాటుతనం అనే భావన ఏర్పడుతుంది. కనుక, ఊహ యొక్క తప్పుడు పనితీరును క్రమంగా మార్చడం (సరిచేయడం) ద్వారానే స్వయంగా సృష్టించుకున్న 'వేర్పాటుభావన నుండి బయటపడడం మరియు సత్యంతో ఐక్యమవ్వడం' సాధ్యమౌతుంది. 'ఊహను పూర్తిగా వదిలించుకోవడం' అనే ప్రక్రియను గాఢ నిద్ర నుండి మేలుకోవడంతో పోల్చవచ్చును. 'ఒకడు తప్పుడు ఊహను వదిలించుకునే ప్రక్రియలోని విభిన్న దశలను' గాఢ నిద్రకు మరియు పూర్తి జాగ్రదావస్థకు మధ్య తరచూ వారధిగా వ్యవహరించే 'కలలతో' పోల్చవచ్చును. ఊహ యొక్క బహువిధమైన తప్పుడు పనితీరును వదిలించుకునే ప్రక్రియ నిదానంగా సాగుతుంది మరియు దానిలో ఏడు దశలుంటాయి.

Para 130.2

The shedding of one fold of the veil of imagination is decidedly an advance toward Light and Truth, but it does not amount to becoming one with Reality. It merely means renouncing the more false imagination in favor of the less false imagination. There are different degrees of falseness of imagination corresponding to the degrees of the sense of separateness constituted by ego-consciousness. Each stage in the process of ridding oneself of false imagination is a definite wearing out of the ego. But all intermediate stages on the path, until final realization of the Goal, consist in leaving one flight of imagination for another. They do not amount to cessation of imagination.

ఊహ యొక్క ఒక మడతను వదిలించుకోవడం అనగా, వెలుగు వైపుకు మరియు సత్యం వైపుకు నిశ్చయంగా ఒక ముందడుగును వెయ్యడమే. అంతేకాని, అది సత్యంతో ఏకమవ్వడం మాత్రం కాదు. దాని అర్థం 'తప్పుడు ఊహను తక్కువ స్థాయిలో చేయడానికిగాను తప్పుడు ఊహను ఎక్కువ స్థాయిలో చేయడాన్ని వదిలిపెట్టడమే'. అహం-తోడైన చైతన్యం కలుగజేసిన వేర్పాటు

భావనకు అనుగుణంగా, తప్పుడు ఊహలో విభిన్న స్థాయిలుంటాయి. తప్పుడు ఊహలను వదిలించుకోవడంలోని ప్రతిదశ కూడా కచ్చితంగా అహాన్ని వదిలించుకునే ప్రక్రియయే అవుతుంది. కాని, గమ్యం అంతిమంగా సాధింపబడేవరకు మార్గంలో ఉండే మధ్యంతర దశలన్నీ ఒక ఊహాపరంపరను వదిలి పెట్టి, మరొక ఊహాపరంపరను ఆశ్రయించడమే అయిఉంటాయి. అంతేకాని, అవి(మధ్యంతర దశలన్నీ) ఊహాపరంపర నిలిచిపోయిన దశలు కావు.

Para 130.3

Intermediate stages on path are creations of imagination

These flights of imagination do not bring about any real change in the true being of the Self as it is. What changes is not the Self but its idea of what it is. Suppose in a daydream or fantasy you imagine yourself to be in China while your body is actually in India. When the fantasy comes to an end, you realize that your body is actually not in China but in India. From the subjective point of view, this is like returning from China to India. In the same way, gradual non-identification with the body and progressive identification with the Oversoul is comparable to the actual traversing of the path, though in fact the different intermediate stages on the path are all equally creations of the play of imagination.

మార్గంలోని మధ్యంతర దశలు కూడా ఊహ చేత సృష్టింపబడినవే

ఈ ఊహాపరంపర, స్వస్వరూపం యొక్క నిజ స్వభావంలో ఎలాంటి వాస్తవమైన మార్పును తీసుకురాదు. స్వస్వరూపం ఎటువంటి మార్పుకూ గురి కాదు. మార్పుకు గురయ్యేదల్లా 'తన స్వస్వరూపం గురించి తనకుండే భావన' మాత్రమే. నీవు నిజానికి భౌతికంగా భారత దేశంలో ఉంటూనే, చైనాలో ఉన్నట్టు పగటికల కంటున్నావు లేదా ఊహాకల్పన చేస్తున్నావు అనుకో. ఆ ఊహ ముగిసిపోయినప్పుడు, 'నీవు భౌతికంగా భారతదేశంలో ఉన్నావు కాని చైనాలో కాదు' అని అనుభవపూర్వకంగా తెలుసుకుంటావు. కర్తృపరంగా మాట్లాడినప్పుడు, నీవు చైనా నుండి భారత దేశానికి తిరిగి వచ్చినట్టే లెక్క. అదే విధంగా, 'క్రమంగా శరీరంతో తాదాత్మ్యతను వదిలిపెట్టడం' మరియు 'క్రమ క్రమంగా పరమాత్మతో తాదాత్మ్యతను సాధించడం' అనే ప్రక్రియను వాస్తవంగా ఆధ్యాత్మిక మార్గంలో ప్రయాణించడంతో పోల్చవచ్చును. అయితే, నిజానికి మార్గంలోని మధ్యంతర స్థితులన్నీ కూడా సమానంగా ఊహ ఆడే నాటకం సృష్టించినవే.

Para 130.4

Pseudo sense of Realization

The six ascending stages are thus all within the domain of imagination. However at each stage, breaking down the sense of separateness and discovering a merging in the larger Reality are both so strong and clear that the person often has a pseudo sense of Realization. Just as when a person climbing a mountain comes upon a deep valley and is so fascinated by the sight of it that he forgets the real goal and believes for a time that he has arrived at his goal, the aspirant also mistakes the intermediate stages for the goal itself. But a person who is really in earnest about climbing the mountain realizes after a while that the valley has to be crossed, and the aspirant also realizes sooner or later that the intermediate stage has to be transcended. The pseudo sense of Realization that comes at the intermediate stages is like an individual dreaming that he has awakened from sleep although he is actually still asleep. After becoming awake he realizes that his first feeling of awakening was really a dream.

'భగవదనుభవాన్ని సాధించేశాననే' మిథ్యా భావన

ఆ విధంగా మొత్తం ఈ ఆరు ఆరోహణ దశలు ఊహ యొక్క పరిధిలోనే ఉంటాయి. అయినప్పటికీ, ప్రతి దశలోనూ, 'వేర్పాటు భావాన్ని వదిలించుకోవడం' మరియు 'విస్తృతమైన సత్యంలో విలీనాన్ని కనుగొనడం'- ఈ రెండూ కూడా ఎంత బలంగా మరియు

స్పష్టంగా ఉంటాయంటే, సంబంధిత వ్యక్తి తరచూ భగవదనుభవాన్ని పొందేసిన ఒక మిథ్యా భావనను పొందుతాడు. ఎక్కుతున్న ఒక వ్యక్తి లోతైన ఒక లోయలోకి వచ్చినప్పుడు, అతడు తన నిజ లక్ష్యాన్ని మరచిపోయి, తాను గమ్యాన్ని చేరిపోయానని ఒక క్షణం పాటు నమ్మేంతగా అక్కడి దృశ్యం అతని దృష్టిని ఆకర్శిస్తుంది అనుకుందాం. అదే విధంగా, సాధకుడు మధ్యస్థమైన దశలను గమ్యంగానే పొరబడతాడు. కాని, పర్వతాన్ని ఎక్కాలని నిజమైన ఆసక్తి గల ఒక వ్యక్తి, కొంత సమయం తరువాత ఆ లోయను దాటవలసి ఉందని తెలుసుకుంటాడు. అలాగే సాధకుడు కూడా ఆ మధ్యస్థమైన దశను దాటవలసి ఉందని తొందర్లోనే తెలుసుకుంటాడు. మధ్యస్థమైన దశలలో వచ్చే 'భగవదనుభవం గురించిన మిథ్యా భావన', ఒక వ్యక్తి తాను నిద్రలోనే ఉంటూ కూడా నిద్ర నుండి మేల్కొన్నట్టు కలగనడం వంటిది. 'తాను మేలుకొనే ఉన్నానని అప్పటివరకూ పొందిన భావన నిజానికి కలయే' అని అతడు నిజంగా మేలుకొన్న తరువాత తెలుసుకుంటాడు.

Page_131

Para 131.1

Planes and states

Each definite stage of advancement represents a state of consciousness, and advancement from one state of consciousness to another proceeds side by side with crossing the inner planes. Thus six intermediate planes and their states of consciousness have to be experienced before reaching the seventh plane, which is the end of the journey and where there is final realization of the God state. A plane is comparable to a railway station where a train halts for some time, and the state of consciousness is comparable to the movements of the passenger after getting down at the station.

భూమికలు మరియు చైతన్య స్థితులు

పురోగమనం యొక్క ప్రతి నిర్దిష్ట దశ, ఒక చైతన్య స్థితికి ప్రాతినిధ్యం వహిస్తుంది(సూచిస్తుంది). ఒక చైతన్య స్థితి నుండి మరొక చైతన్య స్థితికి పురోగమనంతో పాటు ప్రక్కప్రక్కనే ఆంతరిక భూమికలను దాటడం కూడా ముందుకు సాగుతుంది. ఆ విధంగా, 'ప్రయాణం యొక్క గమ్యస్థానం' అయిన మరియు 'భగవదనుభవాన్ని అంతిమంగా అనుభవంతో తెలుసుకోనే భూమిక' అయిన ఏడవ భూమికను చేరే ముందుగా, ఆరు మధ్యస్థమైన భూమికల అనుభవాన్ని పొందాల్సి ఉంటుంది. ఒక రైలు కొంత సమయం పాటు ఆగే ఒక రైలు స్టేషన్¬తో ఒక 'భూమికను' పోల్చవచ్చును. అలాగే, స్టేషనులో రైలు దిగగానే ప్రయాణికుల గమనంతో 'చైతన్య స్థితిని' పోల్చవచ్చును.

Para 131.2

Nature of Samadhi

After entering a new plane of consciousness, a person usually takes some time before he can freely function on that plane. As there is a radical change in the total conditions of mental life, the person experiences a sort of paralysis of mental activity known as samadhi. When the pilgrim enters a new plane, he merges into the plane before he can experience the state characteristic of that plane. Just as a pilgrim who is tired by the strain of a journey sometimes goes to sleep, consciousness-which has made the effort of ascending to a new plane-goes through a period of lowered mental activity comparable to sleep. However, Samadhi is fundamentally different from sleep. A person is totally unconscious in sleep; whereas in Samadhi he is conscious of bliss or light or power, although he is unconscious of his body and surroundings. After a period of comparative stillness, the mind begins to function on the new plane and experiences a state of consciousness that is utterly different from the state it has left behind.

సమాధి యొక్క స్వభావం

ఒక వ్యక్తి ఒక క్రొత్త చైతన్య భూమికలోకి ప్రవేశించాక, ఆ భూమిక మీద అతడు స్వేచ్ఛగా పనిచేయగలగడానికి ముందు సాధారణంగా కొంత సమయం తీసుకుంటాడు. మానసిక జీవనం యొక్క మొత్తం పరిస్థితులలో సమూలమైన మార్పు సంభవిస్తుంది కాబట్టి, సంబంధిత వ్యక్తి యొక్క మానసిక కార్య కలాపంలో ఒక విధమైన స్తంభన ఏర్పడుతుంది. దీనినే సమాధి అంటారు. బాటసారి ఒక క్రొత్త భూమికలోనికి ప్రవేశించినప్పుడు, అతడు ఆ భూమికకు విలక్షణమైన స్థితిని అనుభవించడానికి ముందు ఆ భూమికలో విలీనమైపోతాడు. ప్రయాణ బడలిక నుండి ఉపశమనం పొందడం కోసం ఒక బాటసారి కొన్నిసార్లు ఎలా అయితే నిద్రకు ఉపక్రమిస్తాడో, అలాగే ఒక క్రొత్త భూమికను అధిరోహించడానికి శ్రమించిన చైతన్యం, 'కొంతకాలం పాటు మానసిక కార్యకలాపాన్ని తగ్గించుకోవడం' అనే నిద్రతో పోల్చదగిన ప్రక్రియను ఆశ్రయిస్తుంది. అయితే సమాధికి, నిద్రకు మౌలికమైన వ్యత్యాసం ఉంది. నిద్రలో ఒక వ్యక్తి ఎలాంటి చైతన్యం లేకుండా ఉంటాడు. అలా కాకుండా, సమాధిలో అతనికి శరీరం యొక్క ఎరుక గాని లేదా పరిసరాల ఎరుక గాని లేకపోయినప్పటికీ, ఆనందం లేదా ప్రకాశం లేదా శక్తి యొక్క ఎరుకను కలిగి ఉంటాడు. 'మానసిక స్తంభన కాలం' తరువాత, మనస్సు క్రొత్త భూమికపై పనిచేయడం ప్రారంభిస్తుంది మరియు తాను విడిచిపెట్టిన గత చైతన్య స్థితికి పూర్తిగా భిన్నమైన చైతన్య స్థితిని అనుభవిస్తుంది.

Page_132

Para 132.1

Each stage on path a curtailment of ego-life

When the aspirant enters a new plane, he is merged into it; and along with the slowing down of mental activity, he experiences a substantial diminution in the ego-life. This curtailment of the ego-life is different from the final annihilation of the ego, which takes place at the seventh plane. But like the final annihilation at the seventh plane, the different stages of the curtailment of the ego at the intermediate six planes deserve special mention owing to their relative importance. In the Sufi spiritual tradition, the final annihilation of the ego is described as Fana-Fillah. And the earlier samadhi of the six planes of duality have also been recognized as kinds of fana, since they also involve a partial annihilation of the ego.

మార్గంలోని ప్రతి దశ 'అహం తోడైన జీవితాన్ని' తగ్గిస్తూ పోతుంది

సాధకుడు ఒక క్రొత్త భూమికలో ప్రవేశించినప్పుడు, అతడు దానిలో విలీనమైపోతాడు; మానసిక కార్యకలాపం యొక్క స్తంభనతో పాటు 'అహం తోడైన జీవితంలో' తరుగుదలను కూడా అనుభవిస్తాడు. 'అహం తోడైన జీవితం అలా తగ్గుతూ పోవడం' అనేది, ఏడవ భూమికలో సంభవించే 'అహం యొక్క చిట్టచివరి సమూల నాశనం' కంటే భిన్నమైనది. మధ్యస్థమైన ఆరు భూమికలలోనూ 'అహాన్ని తగ్గించే విభిన్న దశలను', వాటి ప్రాముఖ్యత కారణంగా, ప్రత్యేకంగా ప్రస్తావించవలసి ఉంటుంది. సూఫీ ఆధ్యాత్మిక సాంప్రదాయంలో అహం యొక్క చిట్టచివరి నాశనాన్ని 'ఫనా-ఫిల్లా' అంటారు, మరియు ద్వంద్వం యొక్క ఆరు భూమికలకు చెందిన సమాధి కూడా వివిధ రకాల 'ఫనా'లు గా గుర్తించబడుతుంది. ఎందుకంటే, అహాన్ని నిర్మూలించడం అనేది సమాధిలో కూడా పాక్షికంగా ఉంటుంది కాబట్టి.

Para 132.2

First three fanas

Through all these fanas of ascending order there is a continuity of progression toward the final Fana-

Fillah, and each has some special characteristic. When the pilgrim arrives at the first plane, he experiences his first fana, or minor annihilation of the ego. The pilgrim is temporarily lost to his limited individuality and experiences bliss. Many pilgrims thus merged think they have realized God and hence get stuck in the first plane. If the pilgrim keeps himself free from self-delusion or comes to realize that his attainment is really a transitional phase in his journey, he advances further on the spiritual path and arrives at the second plane.

మొదటి మూడు ఫనాలు

ఆరోహణ క్రమంలో ఉండే ఫనాలన్నింటి గుండా, చివరి ఫనాఫిల్లా వైపుకు పురోగమనం కొనసాగుతుంది. ప్రతి ఫనాకు కొన్ని ప్రత్యేకమైన లక్షణాలు ఉంటాయి. బాటసారి మొదటి భూమికలోనికి చేరుకోగానే అతడు తన మొదటి ఫనాను అనుభవిస్తాడు, లేదా అహం స్వల్పంగా తగ్గడాన్ని అనుభవిస్తాడు. బాటసారి తన పరిమిత వ్యక్తిత్వం యొక్క ప్రభావం నుండి తాత్కాలికంగా బయట పడడం వలన, అతడు ఆనందాన్ని అనుభవిస్తాడు. అలా విలీనమైన చాలామంది బాటసారులు తాము భగవదనుభవాన్ని పొందేసామని అనుకుని, మొదటి భూమికలోనే చిక్కుకుపోతారు. బాటసారి గనుక స్వీయ-భ్రమకు గురి కానట్లయితే లేదా అతడు సాధించినది నిజానికి అతని ప్రయాణంలో ఒక మధ్యంతర దశ మాత్రమేనని తెలుకున్నట్లయితే, అతడు ఆధ్యాత్మిక మార్గంలో ముందుకు పురోగమించి రెండవ భూమికను చేరుకుంటాడు.

Para 132.3

The merging into the second plane is called fana-e-batili, or the annihilation of the false. The pilgrim is now absorbed in bliss and infinite light. Some think that they have attained the goal and get stranded in the second plane, but others who keep themselves free from self-delusion march onward and enter the third plane. The merging into the third plane is called fana-e-zahiri, or the annihilation of the apparent. Here the pilgrim loses all consciousness of his body and his world for days and experiences infinite power. Since he has no consciousness of the world, he has no occasion for the expression of this power. This is videh samadhi, or the state of divine coma. Consciousness is now completely withdrawn from the entire world.

రెండవ భూమికలోనికి విలీనం అవ్వడాన్ని 'ఫనా-ఏ-బతిలీ' లేదా 'అబద్ధం యొక్క సమూల నాశనం' అంటారు. బాటసారి ఇప్పుడు ఆనందంలోను మరియు అనంతమైన వెలుగులోనూ లీనమైపోతాడు. కొంతమంది తాము గమ్యాన్ని చేరిపోయామని అనుకొని ముందుకు సాగకుండా రెండవ భూమికలోనే చిక్కుకుపోతారు. కాని, స్వీయ-భ్రమకు గురికాని వారు మాత్రం మార్గంలో ముందుకు సాగి మూడవ భూమికలో ప్రవేశిస్తారు. మూడవ భూమికలో విలీనమవ్వడాన్ని ఫనా-ఏ-జాహిరి లేదా 'దృశ్యమాన అంశం యొక్క సమూల నాశనం' అంటారు. ఇక్కడ, బాటసారి తన శరీరం యొక్క మరియు తన ప్రపంచం యొక్క చైతన్యాన్ని కొన్ని రోజులపాటు పూర్తిగా కోల్పోయి అనంత శక్తిని అనుభవిస్తాడు. అతనికి ప్రపంచం యొక్క చైతన్యం ఉండని కారణంగా, అ శక్తిని వ్యక్తపరిచే సందర్భం రాదు. ఇదే 'విదేహ సమాధి' లేదా 'దైవీ అపస్మారకం'. ఇప్పుడు, యావత్ ప్రపంచం నుండీ చైతన్యం పూర్తిగా ఉపసంహరింపబడుతుంది.

Para 132.4

Dangers of fourth plane

If the pilgrim advances still further, he arrives at the fourth plane. The merging into the fourth plane is called fana-e-malakuti, or the annihilation leading toward freedom. The pilgrim experiences a peculiar state of consciousness at the fourth plane, since he now not only feels infinite power but also has plenty of occasion for the expression of that power. Further, he not only has occasion for the use of his powers but has a definite inclination to express them. If he falls prey to this temptation, he goes on

expressing these powers and gets caught up in the alluring possibilities of the fourth plane. For this reason the fourth plane is one of the most difficult and dangerous to cross. The pilgrim is never spiritually safe, and his reversion is always possible until he has successfully crossed the fourth plane and arrived at the fifth.

నాల్గవ భూమికలో ఎదురయ్యే ప్రమాదాలు

బాటసారి మరింత ముందుకు సాగినట్లయితే, అతడు నాల్గవ భూమికను చేరుకొంటాడు. నాల్గవ భూమికలో విలీనం అవ్వడాన్ని ఫనా-ఏ-మలాకుటీ లేదా 'స్వేచ్ఛ వైపుకు దారి తీసే సమూల నాశనం' అంటారు. బాటసారి నాల్గవ భూమిక వద్ద ఒక వింతైన చైతన్య స్థితిని అనుభవిస్తాడు. ఎందుకంటే, ఇప్పుడు అతడు అనంత శక్తిని అనుభూతి చెందడమే కాకుండా, ఆ శక్తిని ప్రదర్శించడానికి అతనికి పుష్కలమైన అవకాశాలు కూడా ఉంటాయి. అలా అతనికి అనంత శక్తిని ప్రదర్శించడానికి పుష్కలమైన అవకాశాలు ఉండడమే కాకుండా, వాటిని ప్రదర్శించడానికి కచ్చితంగా మొగ్గు చూపుతాడు కూడా. అతడు గనుక ఈ ప్రలోభానికి లోబడిపోయినట్లైతే, అతడు ఈ శక్తులను ప్రదర్శిస్తూనే ఉంటాడు; నాల్గవ భూమిక యొక్క 'ఆకర్షణల అవకాశాలలో' చిక్కుకుపోతాడు కూడా. ఈ కారణంగా, 'దాటడానికి అత్యంత కష్టమైనది మరియు ప్రమాదకరమైనది' అయిన భూమికలలో నాల్గవ భూమిక ఒకటి. బాటసారి నాల్గవ భూమికను విజయవంతంగా దాటి, ఐదవ భూమికను చేరేవరకు అతడు అధ్యాత్మికంగా సురక్షితుడు కాదు. ఎందుకంటే నాల్గవ భూమికలో తిరోగమన ప్రమాదం ఎప్పుడూ పొంచి ఉంటుంది కాబట్టి.

Page_133

Para 133.1

Fanas of fifth and sixth planes

The merging into the fifth plane is called fana-e-jabruti, or the annihilation of all desires. Here the incessant activity of the lower intellect comes to a standstill. The pilgrim does not think in the ordinary way, and yet he is indirectly a source of many inspiring thoughts. He sees, but not with the physical eyes. Mind speaks with mind, and there is neither worry nor doubt. He is now spiritually safe and beyond the possibility of a downfall; and yet many a pilgrim on this exalted plane finds it difficult to resist the delusion that he has attained Godhood. In his self-delusion he thinks and says, "I am God," and believes himself to have arrived at the end of the spiritual path.

ఐదవ భూమికకు మరియు ఆరవ భూమికకు చెందిన ఫనాలు

ఐదవ భూమికలో విలీనమవ్వడాన్ని ఫనా-ఏ-జాబృతీ లేదా 'అన్ని కోరికల సమూల నాశనం' అంటారు. ఇక్కడ అధమమైన బుద్ధి యొక్క నిరంతరమైన కార్యకలాపం నిలిచిపోతుంది. బాటసారి యొక్క ఆలోచనా సరళి సాధారణమైన స్థాయిలో ఉండదు. అయినప్పటికీ, అతడు అనేక స్ఫూర్తిదాయకమైన ఆలోచనలకు మూలం అవుతాడు కూడా. అతడు చూస్తుంటాడు, కాని భౌతికమైన కళ్ళతో కాదు. అతని మనస్సు ఇతరుల మనస్సులతో మాట్లాడుతుంది. అక్కడ ఆందోళన ఉండదు, సంశయం సైతం ఉండదు. ఇప్పుడు అతడు ఆధ్యాత్మికంగా సురక్షితంగా ఉంటాడు. 'అతడు పతనమయ్యే ప్రమాదం' ఇక ఎంత మాత్రమూ ఉండదు. అయినప్పటికీ, వైభవోపేతమైన ఈ భూమికను చేరుకొన్న బాటసారులలో ఎక్కువమంది 'తాము గమ్యం చేరిపోయామనే భ్రమ' నుండి తప్పించుకోలేరు. స్వీయ-భ్రమ కారణంగా బాటసారి "నేను భగవంతుడను" అనుకుంటాడు మరియు అలా చెబుతాడు కూడా. అంతే కాకుండా, తాను ఆధ్యాత్మిక మార్గంలో చిట్టచివరి గమ్యాన్ని చేరిపోయానని కూడా నమ్ముతాడు.

Para 133.2

But if he moves on, he perceives his mistake and advances to the sixth plane. The merging into the sixth plane is called fana-e-mahabubi, or the annihilation of the self (lover) in the Beloved. Now the pilgrim sees God as directly and as clearly as an ordinary person sees the different things of this world. This continual perception and enjoyment of God does not suffer a break even for an instant. Yet the wayfarer does not become one with God, the Infinite.

అలా కాకుండా, అతడు గనుక ముందుకు సాగినట్లయితే, అతడు తన పొరపాటును గ్రహించి ఆరవ భూమికకు పురోగమిస్తాడు. ఆరవ భూమికలోనికి విలీనమవ్వడాన్ని 'ఫనా-ఏ-మహబూబీ' లేదా 'ప్రేమికుడు ప్రియతమునిలో తనను తాను సమూలంగా నాశనం చేసుకోవడం' అంటారు. ఇప్పుడు బాటసారి భగవంతుణ్ణి ప్రత్యక్షంగా దర్శిస్తాడు. ఒక సాధారణ మానవుడు ఈ ప్రపంచానికి చెందిన వస్తువులను ఎంత స్పష్టంగా చూస్తాడో, అంత స్పష్టంగా ఉంటుంది ఆ దర్శనం. అలా 'భగవంతుణ్ణి గ్రహించడం మరియు ఆస్వాదించడం' అనేది ఒక్క క్షణం పాటైనా విరామం లేకుండా కొనసాగుతూనే ఉంటుంది. అయినప్పటికీ, బాటసారి అనంతుడైన భగవంతునితో ఇంకనూ ఐక్యం చెందడు.

Para 133.3

Fana-Fillah, or Nirvikalpa, the state of conscious Godhood

If the pilgrim ascends to the seventh plane, he experiences the last merging, which is called Fana-Fillah, or the final annihilation of the self in God. Through this merging the pilgrim loses his separate existence and becomes permanently united with God. He is now one with God and experiences himself as being none other than God. This seventh- plane Fana-Fillah is the terminus of the spiritual path, the goal of all search and endeavor. It is the Nirvikalpa state, which is characteristic of conscious Godhood. It is the only real awakening. The pilgrim has now reached the opposite shore of the vast ocean of imagination, and he realizes that this last Truth is the only Truth and that all the other stages on the path are entirely illusory. He has arrived at the final destination.

ఫనా-ఫిల్లా లేదా నిర్వికల్ప స్థితి 'ఎరుకతో కూడిన దైవత్వమే'

బాటసారి ఏడవ భూమికను చేరుకుంటే, చిట్ట చివరి విలీనాన్ని అనుభవిస్తాడు. ఆ విలీనాన్ని ఫనా-ఫిల్లా లేదా 'భగవంతునిలో తనను తాను సమూలంగా నాశనం చేసుకోవడం' అంటారు. ఈ విలీనం ద్వారా బాటసారి తన ప్రత్యేక అస్తిత్వాన్ని కోల్పోయి, భగవంతునితో శాశ్వతంగా ఐక్యమైపోతాడు. అతడిప్పుడు భగవంతునితో ఒకటైపోయాడు. తాను భగవంతుడు తప్ప మరొకటి కాదనే అనుభవాన్ని పొందుతాడు. ఏడవ భూమికకు చెందిన ఈ ఫనా-ఫిల్లా ఆధ్యాత్మిక మార్గం యొక్క లక్ష్యం సిద్ధించే స్థానం. అనగా, అన్ని అన్వేషణలకు మరియు అన్ని యత్నాలకు గమ్యం ఇదే. అదే నిర్వికల్ప స్థితి. అది ఎరుకతో కూడిన దైవత్వం యొక్క లక్షణం. యదార్ధమైన జాగృతి ఇదొక్కటే. ఇప్పుడు, బాటసారి 'ఊహ అనే మహాసాగరం యొక్క ఆవలి తీరానికి' చేరుకుంటాడు మరియు ఈ ఆఖరి సత్యం ఒక్కటే అసలైన సత్యమనియు, మార్గంలో ఎదురైన ఇతర దశలన్నీ పూర్తిగా భ్రాంతిమయమైనవే ఆనియు అనుభవపూర్వకంగా తెలుసుకుంటాడు. ఎట్టకేలకు, అతడు చిట్ట చివరి గమ్యస్థానాన్ని చేరుకున్నాడు.

Arriving at Self-Knowledge

స్వస్వరూప జ్ఞానాన్ని సాధించడం

Page_135

Para 135.1

Progress toward Self- knowledge gradual and imperceptible

When the time is ripe, the advancement of a person toward Self-knowledge comes about as naturally as the physical body of a child grows into full-fledged form. The growth of the physical body is worked out by the operation of natural laws, and the progress of the aspirant toward Self-knowledge is worked out by the operation of spiritual laws pertaining to the transformation and emancipation of consciousness. The physical body of a child grows very gradually and almost imperceptibly, and the same is true of the spiritual progress of a person once he has entered the path. The child does not know how its physical body grows; in the same way, the aspirant also is often oblivious of the law by which he makes headway toward the destination of his spiritual progress.

స్వస్వరూప జ్ఞానం వైపుకు పురోగమనం క్రమంగాను (నిదానంగాను) మరియు తెలియకుండాను సాగుతుంది

'ఒక పసిబిడ్డ యొక్క భౌతిక శరీరం, పూర్తి స్థాయి రూపంలోకి ఎలా అయితే పెరుగుతుందో' అలాగే, సమయం పరిపక్వమైనప్పుడు స్వస్వరూప జ్ఞానం వైపుకు ఒక వ్యక్తి యొక్క పురోగమనం కూడా అంతే సహజంగా సంభవిస్తుంది. భౌతిక శరీరం యొక్క ఎదుగుదల ప్రకృతి ధర్మాలననుసరించి జరుగుతుంది. అలాగే, స్వస్వరూప జ్ఞానం వైపుకు సాగే పురోగమనం 'చైతన్య పరివర్తనకు మరియు విముక్తికి సంబంధించిన ఆధ్యాత్మిక నియమాలను అనుసరించి' సంభవిస్తుంది. ఒక పసిబిడ్డ యొక్క భౌతిక శరీరం చాలా అంచెలంచెలుగా మరియు ఇంచుమించు గమనించడానికి వీలు లేనంత నెమ్మదిగా జరుగుతుంది. ఒక వ్యక్తి ఆధ్యాత్మిక మార్గంలోకి ప్రవేశించాక అతని ఆధ్యాత్మిక పురోగమనం కూడా, అదే విధంగా నిదానంగానే సాగుతుంది. పసిబిడ్డకు, తన భౌతిక శరీరం ఎలా ఎదుగుతుందో తెలియదు. అదే విధంగా, సాధకునికి కూడా 'తన ఆధ్యాత్మిక పురోగమనం యొక్క గమ్యాన్ని తాను ఏ శాసనానికి అనుగుణంగా చేరుకుంటాడో' అతనికి తెలియదు.

Para 135.2

The aspirant is generally conscious of the manner in which he has been responding to the diverse situations in life but rarely conscious of the manner in which he makes progress toward Self-knowledge. Without consciously knowing it, the aspirant is gradually arriving at Self-knowledge by traversing the inner path-through his joys and sorrows, his happiness and suffering, his successes and failures, his efforts and rest, and through his moments of clear perception and harmonized will as well as the moments of confusion and conflict. These are the manifestations of the diverse sanskaras that he has brought from the past; and the aspirant forges his way toward Self- knowledge through the tangles of these sanskaras like the traveler threading his way through a wild and thick forest.

ఒక సాధకునికి సాధారణంగా, 'జీవితంలోని వివిధ పరిస్థితులకు అతడు ఎలా ప్రతిస్పందిస్తున్నాడు' అనే విషయం గురించి ఎరుక ఉంటుంది. కాని, స్వస్వరూప జ్ఞానం దిశగా సాధకుడు ఎలా పురోగమిస్తున్నాడో, అతనికి చాలా అరుదుగానే తెలుస్తుంది. ఆ విషయం గురించి తెలియకుండానే, సాధకుడు తన సుఖ-దుఃఖాల ద్వారా, ఆనందం-బాధల ద్వారా, జయా-పజయాల ద్వారా, ప్రయత్నాలు-విశ్రాంతుల ద్వారా, అలాగే 'స్పష్టమైన అవగాహన మరియు సమన్వయంతో కూడిన సంకల్పం ఉండే క్షణాల ద్వారాను' – 'గందరగోళం మరియు సంఘర్షణ ఉండే క్షణాల ద్వారాను' క్రమక్రమంగా స్వస్వరూప జ్ఞానం దిశగా పురోగమిస్తాడు. ఇవన్నీ(పైన పేర్కొనబడిన అనుభవాలన్నీ) గతం నుండి అతడు తెచ్చుకొన్న వివిధ సంస్కారాల వ్యక్తీకరణలే, మరియు ఒక ప్రయాణీకుడు దట్టమైన అడవిగుండా దారి చేసుకుంటూ ముందుకు సాగే విధంగానే, సాధకుడు ఈ సంస్కారాల చిక్కుల గుండానే స్వస్వరూప-జ్ఞానం వైపుకు దారి చేసుకుని ముందుకు సాగుతాడు.

Para 136.1

Scope of consciousness and its working

Human consciousness might be compared to a flashlight that reveals the existence and the nature of things. The province illuminated by this flashlight is defined by the medium through which it works, just as a person confined to a boat can wander anywhere on the surface of the water but can have no access to remote places on land or in the air. The actual working of the flashlight of consciousness is determined by the accumulated sanskaras, just as the course of the rivulets flowing down a mountain is determined by the channels created by the natural contours of the mountain.

చైతన్యం యొక్క పరిధి మరియు దాని పని తీరు

'వస్తువుల ఉనికిని మరియు స్వభావాన్ని' తెలియజేసే ఫ్లాష్ లైట్‌తో 'మానవ చైతన్యాన్ని' పోల్చవచ్చును. పడవకు మాత్రమే పరిమితమైన ఒక వ్యక్తి, నీటి ఉపరితలం మీద ఉండే ఏ ప్రాంతానికైనా వెళ్ళగలడు. అంతే కాని, భూమి మీద గాని లేదా గాలిలో గాని ఉండే సుదూర ప్రాంతాలకు వెళ్లలేడు కదా! అదే విధంగా, 'ఈ ఫ్లాష్ లైట్ యొక్క వెలుగు పడే పరిధి' అది ఏ మాధ్యమంలో పనిచేస్తుంది అనే దానిచేత నిర్ణయింపబడుతుంది. ఒక పర్వతం మీద నుండి జాలువారే సెలయేటి ప్రవాహ గమనం, ఎలా అయితే పర్వతం యొక్క కనుమల చేత లేదా పర్వతంలో సహజంగా ఏర్పడిన ఎత్తు పల్లాల చేత నిర్దేశింపబడుతుందో, అలాగే 'చైతన్యం అనే ఫ్లాష్ లైట్ యొక్క వాస్తవ పనితీరు', ప్రోగుపడిన సంస్కారాల చేత నిర్ణయింపబడుతుంది.

Para 136.2

Average person only conscious of gross world

In the case of an average person, the sphere of life and the stage of action are restricted to the gross world because in him the flashlight of consciousness falls on the physical body and works through it. Being restricted to the medium of the gross body, he can be conscious of anything within the gross world but is unable to establish contact with subtle or mental realities. The gross sphere thus constitutes the arena of the average individual, and all his activities and thoughts have a tendency to be directed toward the gross objects that are accessible to him. During this time he remains unconscious of the subtle and the mental spheres of existence, since the flashlight of his consciousness cannot be focused through the medium of the subtle or the mental body.

సగటు వ్యక్తికి స్థూల ప్రపంచం యొక్క ఎరుక మాత్రమే ఉంటుంది

ఒక సగటు వ్యక్తి విషయంలో, 'జీవితం యొక్క పరిధి' మరియు 'కార్యాచరణ యొక్క రంగస్థలం' స్థూల ప్రపంచానికే పరిమితమై ఉంటాయి. ఎందుకంటే, అతని విషయంలో చైతన్యం అనే ఫ్లాష్‌లైట్ స్థూల శరీరం మీదే పడుతుంది కాబట్టి మరియు దాని ద్వారానే పనిచేస్తుంది కాబట్టి. స్థూల శరీరం అనే మాధ్యమానికి మాత్రమే పరిమితం చేయబడడం వలన, అతనికి స్థూల ప్రపంచంలో ఉండే దేని గురించైనా ఎరుక ఉంటుంది. అయితే, సూక్ష్మ వాస్తవాలతో గాని లేదా మానసిక వాస్తవాలతో గాని అతడు సంబంధాన్ని ఏర్పరచుకోలేడు. ఆ విధంగా, స్థూల భువనం అనేది సగటు వ్యక్తి యొక్క 'కార్యక్షేత్రం' అవుతుంది. అతని కార్యకలాపాలు మరియు ఆలోచనలన్నీ, అతనికి అందుబాటులో ఉన్న స్థూల వస్తువుల వైపుకే మళ్లించబడే వైఖరిని కలిగి

ఉంటాయి. కనుక, ఆ సమయంలో అతని చైతన్యం అనే ఫ్లాష్‌లైటును సూక్ష్మ శరీరం లేదా మానసిక శరీరం అనే మాధ్యమం ద్వారా ప్రసరింపజేయడం సాధ్యం కాదు కాబట్టి, అతనికి సూక్ష్మ మరియు మానసిక భువనాల ఎరుక ఉండదు.

Para 136.3

Identification with physical body

At this stage the soul is conscious of the gross world but is completely ignorant of its own true nature. It identifies itself with the gross body on which the flashlight of consciousness falls, and this naturally becomes the base for all the activities within its range. The soul does not directly know itself through itself but by means of the physical body. And since all the knowledge it can gather through the physical body points to the physical body itself as the center of activities, it knows itself as being the physical body-which in fact is only its instrument. The soul therefore imagines itself to be man or woman, young or old, and takes upon itself the changes and limitations of the body.

భౌతిక శరీరంతో (స్థూల శరీరంతో) తాదాత్మ్యత

ఈ దశలో, ఆత్మకు స్థూల ప్రపంచం యొక్క ఎరుక ఉంటుంది కాని, తన స్వీయ నిజ స్వభావం పట్ల అది పూర్తిగా అజ్ఞానంలో ఉంటుంది. చైతన్యం అనే ఫ్లాష్‌లైటు స్థూల శరీరం మీదే పడుతుంది కాబట్టి, ఆత్మ ఆ స్థూల శరీరంతో తాదాత్మ్యం చెందుతుంది. సహజంగానే, ఇది (స్థూల శరీరంతోనే తాదాత్మ్యం చెందడం) దాని పరిధిలో ఉండే కార్యకలాపాలన్నింటికీ ఆధారభూతమౌతుంది. ఆత్మ 'నేరుగా తన ద్వారా కాకుండా', భౌతిక శరీరం అనే మాధ్యమం ద్వారానే తనను తాను తెలుసుకొంటుంది. 'స్థూల శరీరమే తన కార్యకలాపాలన్నింటికీ కేంద్రం' అని స్థూల శరీరం ద్వారా అది సేకరించగలిగిన సమస్త జ్ఞానము సూచిస్తుంది. కనుక 'వాస్తవానికి సాధనం మాత్రమే అయిన స్థూల శరీరరమే తాను' అని ఆత్మ అనుకొంటుంది. కనుక, ఆత్మ 'తాను పురుషుణ్ణి లేదా స్త్రీని, యువకుణ్ణి లేదా వృద్ధుణ్ణి' అనుకొంటుంది; అలాగే శరీరం యొక్క మార్పులను, పరిమితులను తన మీద వేసుకొంటుంది.

Para 136.4

Identification with subtle body

After several rounds of lives in the setting given by the gross world, the impressions connected with the gross world become weak through the long duration of the experience of opposites, like great happiness and intense suffering. The weakening of the impressions is the beginning of spiritual awakening, which consists in the gradual withdrawal of the flashlight of consciousness from the allurements of the gross world. When this happens the gross impressions become subtle, facilitating and inducing the soul's transference of the base of conscious functioning from the gross body to the subtle body.

సూక్ష్మ శరీరంతో తాదాత్మ్యత

స్థూల ప్రపంచ రంగస్థలం మీద అనేక జన్మలెత్తిన తరువాత, సుదీర్ఘ కాలం పాటు విరుద్ధమైన అనుభవాలను అనగా 'చెప్పనలవి కాని ఆనందం మరియు అత్యంత తీవ్రమైన బాధను' అనుభవించడం ద్వారా స్థూల ప్రపంచంతో ముడిపడి ఉన్న సంస్కారాలు బలహీనపడతాయి. సంస్కారాలు అలా బలహీనపడడమే ఆధ్యాత్మిక మేలుకొలుపు యొక్క ఆరంభం అవుతుంది. ఆధ్యాత్మిక మేలుకొలుపు అంటే, చైతన్యం అనే ఫ్లాష్ లైట్ ప్రాపంచిక ఆకర్షణల నుండి క్రమంగా ఉపసంహరింపబడడమే. అలా జరిగినప్పుడు, చైతన్యం యొక్క స్థూల సంస్కారాలు 'సూక్ష్మ సంస్కారాలుగా' మారతాయి. తద్వారా ఆత్మయొక్క ఎరుకకు సంబంధించిన

మూలాధారం, స్థూల శరీరానికి బదులు సూక్ష్మ శరీరం ద్వారా పనిచేసేందుకు బదిలీ అవుతుంది.

Page_137

Para 137.1

Now the flashlight of consciousness falls on the subtle body and works through it as its medium, no longer working through the gross body. Therefore the whole gross world drops from the consciousness of the soul, and it becomes conscious only of the subtle world. The subtle sphere of existence now constitutes the context of its life; and the soul now considers itself to be the subtle body, which becomes and is seen to be the center of all its activities. Even when the soul has thus become subtle-conscious, it remains ignorant of its own true nature, since it cannot know itself directly through itself but only by means of the subtle body.

ఇప్పుడు, చైతన్యం అనే ఫ్లాష్‌లైటు సూక్ష్మ శరీరం మీద పడుతుంది. కనుక, ఆత్మ ఇక ఎంతమాత్రమూ స్థూల శరీరం ద్వారా పని చేయదు. అది ఇప్పుడు సూక్ష్మ శరీరాన్నే మాధ్యమంగా చేసుకొని పని చేస్తుంది. కనుక, యావత్ స్థూల ప్రపంచమూ ఆత్మ యొక్క ఎరుక నుండి తొలగిపోతుంది. ఆత్మకిప్పుడు సూక్ష్మ ప్రపంచం యొక్క ఎరుక మాత్రమే ఉంటుంది. ఇప్పుడు ఆత్మ యొక్క జీవితం సూక్ష్మ భువనంతోనే సంబంధం కలిగి ఉంటుంది. ఆత్మ ఇప్పుడు తనను తాను సూక్ష్మ శరీరంగానే భావిస్తుంది మరియు ఆ సూక్ష్మ శరీరమే దాని కార్యకలాపాలన్నింటికీ కేంద్రమవుతుంది. ఆ విధంగా ఆత్మ సూక్ష్మ ఎరుకను పొందినప్పటికీ, అది ఇంకనూ తన స్వీయ నిజ స్వభావం యొక్క ఎరుక లేకుండానే ఉంటుంది. ఎందుకంటే, అది సూక్ష్మ శరీర మాధ్యమం ద్వారా కాకుండా, నేరుగా తనను తాను తెలుసుకోలేదు కాబట్టి.

Para 137.2

However, the change of the stage of action from the gross to the subtle sphere of existence is of considerable significance. In the subtle sphere the conventional standards of the gross world are replaced by new standards that are nearer the Truth, and a new mode of life is rendered possible by the dawning of new powers and a release of spiritual energy. Life in the subtle world is only a passing phase in the spiritual journey and is far from being the goal; but out of millions of gross-conscious souls, only a rare one is capable of becoming subtle-conscious.

అయినప్పటికీ, జీవిత కార్య క్షేత్రం 'స్థూలం నుండి సూక్ష్మానికి మారడం' అనేది విశేషమైన ప్రాముఖ్యతను కలిగి ఉంటుంది. సూక్ష్మ భువనంలో, సత్యానికి దగ్గరగా ఉండే క్రొత్త ప్రమాణాలు 'స్థూల ప్రపంచానికి చెందిన సంప్రదాయ ప్రమాణాలను' భర్తీ చేస్తాయి. నూతన శక్తులను (ప్రాణ శక్తిని) వినియోగించడం ద్వారా మరియు ఆధ్యాత్మిక శక్తి యొక్క విడుదల ద్వారా ఒక నూతన జీవన విధానం సాధ్యమవుతుంది. సూక్ష్మ ప్రపంచంలో గడిపే జీవితం, ఆధ్యాత్మిక ప్రయాణంలో ఒక తాత్కాలికమైన దశ మాత్రమే గాని, అది గమ్యం కాదు. అయితే, లక్షలాది స్థూల చైతన్య ఆత్మలలో అరుదైన ఒక్క ఆత్మ మాత్రమే, సూక్ష్మ చైతన్యాన్ని పొందగలదు.

Para 137.3

Identification with mental body

Impressions connected with the subtle world get worn out in turn through, for instance, some forms of penance or yoga. This facilitates and brings about a further withdrawal of consciousness inwardly,

whereby the flashlight of consciousness comes to be focused on the mental body and begins to function through it. The severance of conscious connection with the subtle and gross bodies means that the gross and subtle spheres of existence become completely excluded from the scope of consciousness. The soul is now conscious of the mental world, which affords deeper possibilities for spiritual understanding and a clearer perception of the ultimate Truth.

మానసిక శరీరంతో తాదాత్మ్యత

సూక్ష్మ ప్రపంచంతో ముడిపడిన సంస్కారాలు, ఉదాహరణకు కొన్ని రూపాల దీక్షల ద్వారా గాని లేదా యోగాల ద్వారా గాని క్రమంగా తొలగింపబడతాయి. దీనివలన చైతన్యం మరింత లోపలివైపుకు ఉపసంహరింపబడుతుంది. ఆ కారణంగా, చైతన్యం అనే ఫ్లాష్‌లైటు మానసిక శరీరం మీద లగ్నం చేయబడుతుంది మరియు దాని ద్వారానే పనిచేస్తుంది కూడా. సూక్ష్మ మరియు స్థూల శరీరాలతో సంబంధం తెగిపోవడం అంటే, 'స్థూల మరియు సూక్ష్మ భువనాలు' చైతన్యం యొక్క పరిధి నుండి పూర్తిగా తొలగింపబడతాయి అని అర్థం. ఆత్మ ఇప్పుడు మానసిక ప్రపంచం యొక్క ఎరుకను కలిగి ఉంటుంది. ఇది ఆధ్యాత్మిక అవగాహనకు మరియు అంతిమ సత్యం గురించి స్పష్టమైన అవగాహనకు మరిన్ని ఎక్కువ అవకాశాలను కలిగిస్తుంది.

Page_138

Para 138.1

In this new setting of the mental sphere, the soul enjoys continuous inspiration, deep insight, and unfailing intuition; and it is in direct contact with spiritual Reality. Although it is in direct contact with God, the soul does not see itself as God, since it cannot know itself directly through itself but only through the medium of the individual mind. It knows itself by means of the individual mind and considers itself to be the individual mind, for it sees the individual mind as being the base and the center of all its activities.

'మానసిక భువనం' అనే ఈ క్రొత్త కార్యక్షేత్రంలో ఆత్మ నిరంతరాయమైన స్ఫూర్తిని, లోతైన అంతఃదృష్టిని, తిరుగులేని అంతరాత్మ ప్రబోధాన్ని పొందుతుంటుంది. ఆత్మ ఆద్యాత్మిక సత్యంతో ప్రత్యక్షమైన సంబంధం కలిగి ఉంటుంది. ఆత్మ భగవంతునితో ప్రత్యక్షమైన సంబంధం కలిగి ఉన్నప్పటికీ, అది తనను తాను భగవంతునిగా చూడదు. ఎందుకంటే, తనను తాను వైయక్తిక మనస్సు అనే మాధ్యమం ద్వారానే గాని నేరుగా తెలుసుకోలేదు కాబట్టి. తన కార్యకలాపాలన్నింటికీ మూలాధారంగా మరియు కేంద్రంగా వైయక్తిక మనస్సునే పరిగణిస్తుంది కాబట్టి, అది వైయక్తిక మనస్సు ద్వారానే తనను తాను తెలుకోగలదు మరియు తనను తాను వైయక్తిక మనస్సునే అనుకొంటుంది కూడా.

Para 138.2

Although the soul is now much closer to God than in the gross or subtle spheres, it is still enclosed in the world of shadow; and it continues to feel separate from God owing to the veil created by the impressions connected with the mental sphere. The flashlight of consciousness is functioning through the limitation of the individual mind and does not therefore yield the knowledge of the soul as it is, in itself. Though the soul has not yet realized itself as being God, its life in the mental sphere of existence constitutes a tremendous advance beyond the stage of the subtle sphere. Out of millions of subtle-conscious souls, only a rare one can establish conscious contact with the mental sphere of existence.

ఆత్మ ఇప్పుడు, స్థూల భువనంలో ఉన్నప్పటికంటే కూడా లేదా సూక్ష్మ భువనంలో ఉన్నప్పటికంటే కూడా భగవంతునికి దగ్గరగా ఉంటుంది. అయినప్పటికీ, అది ఇంకనూ ఛాయా ప్రపంచం మధ్యలోనే ఉంటుంది, మరియు 'మానసిక భువనానికి సంబంధించిన సంస్కారాలు సృష్టించిన ముసుగు' కారణంగా అది భగవంతుని నుండి వేరుగా ఉన్నట్టు అనుభూతి పొందుతూనే ఉంటుంది. చైతన్యం అనే ఫ్లాష్ లైటు వైయక్తిక మనస్సు యొక్క పరిమితి ద్వారా పనిచేస్తుంది. కనుక, దానంతట అది (చైతన్యం) 'ఆత్మ యొక్క జ్ఞానాన్ని' ఇవ్వలేదు. ఆత్మ ఇంకనూ తాను భగవంతుణ్ణి అనే అనుభవాన్ని పొందనప్పటికీ, మానసిక భువనంలోని దాని జీవితం సూక్ష్మ భువనాన్ని దాటి బ్రహ్మాండంగా పురోగమిస్తుంది. సూక్ష్మ ఎరుక గల లక్షలాది ఆత్మలలో అరుదైన ఒక్క ఆత్మ మాత్రమే, మానసిక భువనంతో ఎరుకతో కూడిన సంబంధాన్ని ఏర్పరచుకోగలదు.

Para 138.3

Need for a Master

It is possible for an aspirant to rise to the mental sphere of existence through his own unaided efforts, but dropping the mental body amounts to the surrenderance of individual existence. This last and all-important step cannot be taken except through the help of a Perfect Master, who is himself God-realized. Out of millions of souls who are conscious of the mental sphere, only a rare one can withdraw the flashlight of consciousness from the individual mind. Such withdrawal implies the complete vanishing of the last traces of the impressions connected with the mental life of the soul. When the flashlight of consciousness is no longer centered upon any of the three bodies, it serves the purpose of reflecting the true nature of the soul.

గురువు యొక్క అవసరం

ఎవరి సహాయం లేకుండా, కేవలం స్వప్రయత్నం మీద ఒక సాధకుడు మానసిక భువనం వరకు పురోగమించడం సాధ్యమే. అయితే, మానసిక శరీరాన్ని వదిలిపెట్టడం అనగా వైయక్తిక అస్తిత్వాన్ని వదులుకోవడమే అవుతుంది. 'చివరిది మరియు అన్నింటికంటే ముఖ్యమైనది' అయిన ఈ అడుగు వేయాలంటే 'స్వయంగా భగవదనుభవాన్ని పొందినవాడే అయిన ఒక సద్గురువు' యొక్క సహాయం లేనిదే సాధ్యం కాదు. మానసిక భువనం యొక్క ఎరుక గల లక్షలాదిమంది ఆత్మలలో ఒక అరుదైన ఆత్మ మాత్రమే చైతన్యం అనే ఫ్లాష్ లైటును వైయక్తిక మనస్సు మీద నుండి ఉపసంహరించగలదు. 'ఆత్మ యొక్క మానసిక జీవితంతో సంబంధం ఉన్న సంస్కారాల చిట్టచివరి జాడలు సైతం పూర్తిగా అదృశ్యమవ్వడమే' అటువంటి ఉపసంహరణ యొక్క అర్థం. చైతన్యం అనే ఫ్లాష్ లైటు మూడు శరీరాలలో దేని మీదా ఇక ఎంత మాత్రమూ కేంద్రీకరింపబడనప్పుడు, అది ఆత్మ యొక్క నిజ స్వభావాన్ని ప్రతిబింబించడానికి దోహదపడుతుంది.

Para 138.4

Direct Self-knowledge

The soul now has direct knowledge of itself without being dependent upon any medium, seeing itself not as some finite body but as infinite God and knowing itself to be the only Reality. In this major crisis in the life of the soul, there is a complete severance of connections with all three bodies. Since consciousness of the different spheres of existence is directly dependent upon the corresponding bodies, the soul is now entirely oblivious of the whole universe. The flashlight of consciousness is no longer focused upon anything foreign or external but is turned upon the soul itself. The soul is now truly Self-conscious and has arrived at Self-knowledge.

స్వస్వరూప జ్ఞానాన్ని నేరుగా పొందడం

ఆత్మకిప్పుడు, ఏ మాధ్యమం మీదా ఆధారపడవలసిన అవసరం లేకుండా, తన గురించిన ప్రత్యక్ష జ్ఞానం ఉంటుంది; అనగా తనను తాను 'ఏదో ఒక పరిమిత శరీరంగా కాకుండా, అనంతుడైన భగవంతునిగానే చూడగలుగుతుంది మరియు తనను తాను ఏకైక సత్యంగా కూడా తెలుసుకొంటుంది. ఆత్మ యొక్క జీవితంలోని ఈ పరీక్షా సమయంలో (ఉపద్రవమో, పరిష్కారమో తేలిపోయే కాలము) మూడు శరీరాల నుండీ సంబంధం పూర్తిగా తెగిపోతుంది. వివిధ భువనాల గురించిన చైతన్యం 'సంబంధిత శరీరాల మీదే ఆధారపడి ఉంటుంది' కాబట్టి, ఇప్పుడు యావత్ విశ్వమూ ఆత్మ యొక్క స్మృతి నుండి తొలగిపోతుంది. చైతన్యం అనే ఫ్లాష్ లైటు, 'అన్యమైనది లేదా బాహ్యమైనది అయిన దేని మీదా' ఇక ఎంత మాత్రమూ లగ్నమై ఉండదు. అది ఆత్మ మీదే లగ్నమై ఉంటుంది. ఆత్మ ఇప్పుడు నిజంగా స్వీయ ఎరుకను పొందింది మరియు స్వస్వరూప జ్ఞానాన్ని సాధించింది.

Page_139

Para 139.1

False self-knowledge a temporary substitute

The process of arriving at Self-knowledge throughout the three spheres of existence is attended by the acquisition of false self-knowledge consisting in identification with the gross or the subtle or the mental body, according to the stage of the process. This is due to the initial purpose of creation, which is to make the soul Self-conscious. The soul cannot have true Self-knowledge except at the end of the spiritual journey, and all the intermediate forms of false self-knowledge are, as it were, temporary substitutes for true Self-knowledge. They are mistakes necessary in the attempt to arrive at true Self-knowledge.

తప్పుడు ఆత్మ-జ్ఞానం 'ఒక తాత్కాలికమైన ప్రత్యామ్నాయం మాత్రమే

మొత్తం మూడు భువనాలలోనూ కొనసాగే 'స్వస్వరూప-జ్ఞానాన్ని పొందే ప్రక్రియలో', ప్రక్రియ యొక్క దశను బట్టి 'స్థూల లేదా సూక్ష్మ లేదా మానసిక శరీరంతో తాదాత్మ్యం చెందడం' అనే తప్పుడు ఆత్మ-జ్ఞానాన్ని సంపాదించడం, తప్పనిసరిగా ఉంటుంది. దీనికి కారణం, 'ఆత్మ స్వీయ-ఎరుకను పొందాలి' అనే సృష్టి యొక్క ప్రారంభ ఉద్దేశ్యమే. నిజమైన స్వస్వరూప జ్ఞానాన్ని, ఆధ్యాత్మిక ప్రయాణం యొక్క ముగింపులో మాత్రమే ఆత్మ పొందగలుగుతుంది. మధ్యస్థంగా వచ్చే తప్పుడు 'ఆత్మ-జ్ఞాన రూపాలన్నీ' నిజమైన స్వస్వరూప జ్ఞానానికి తాత్కాలికమైన ప్రత్యామ్నాయాలే అవుతాయి. స్వస్వరూప జ్ఞానాన్ని పొందడానికి చేసే ప్రయత్నంలో అవన్నీ అవసరమైన పొరపాట్లే.

Para 139.2

Since the flashlight of consciousness is turned throughout the journey toward the objects of the environment and not upon the soul itself, the soul has a tendency to become so engrossed in these objects that it is almost completely oblivious of its own existence and nature. This danger of utter and unrelieved self-forgetfulness is counter-balanced by the self-affirmation of the soul by means of the three bodies, which happen to be used as the focal points of the flashlight of consciousness. Thus the soul knows itself as its own bodies and knows other souls as their bodies, thereby sustaining a world of

duality where there is sex, competition, aggression, jealousy, mutual fear, and self-centered exclusive ambition. Hence self-knowledge of the soul by means of any external sign is a source of untold confusion, complication, and entanglement.

మొత్తం ప్రయాణంలో, చైతన్యం అనే ఫ్లాష్ లైటు ఆత్మ మీద కాకుండా, పరిసరాలలోని వస్తువుల మీదే లగ్నమై ఉండడం వలన, ఆత్మ ఆ వస్తువులలో పూర్తిగా లీనమైపోయి, తన అస్తిత్వాన్నీ, తన స్వభావాన్ని ఇంచుమించు పూర్తిగా విస్మరించే వైఖరిని పెంపొందించుకొంటుంది. అలా, మూడు శరీరాల ద్వారా ఆత్మ స్వీయ-ధృవీకరణ చేసుకొని, 'తనను తాను పూర్తిగా విస్మరించడం' అనే ఈ ప్రమాదాన్ని సంతులనం చేస్తుంది. చైతన్యం అనే ఫ్లాష్ లైటు ఈ మూడు శరీరాలను కేంద్ర బిందువులుగా ఉపయోగిస్తుంది. ఆ విధంగా ఆత్మ 'తాను ఆ శరీరాలే' అనుకొంటుంది, మిగిలిన ఆత్మలను కూడా వారి వారి శరీరాలుగానే అనుకొంటుంది. తద్వారా, లైంగిక ఆకర్షణ, పోటీ, హింస, అసూయ, పరస్పర భయం, స్వార్థపూరితమైన ప్రత్యేకాశయం- మొదలగు వికారాలతో నిండిపోయిన ద్వంద్వ ప్రపంచాన్ని పెంచి పోషిస్తుంది. కనుక, ఆత్మ 'తన స్వీయ-జ్ఞానాన్ని బాహ్యమైన మాధ్యమం ద్వారా పొందడం' అనేది చెప్పనలవికాని గందరగోళంతోను, సంక్లిష్టతతోను మరియు చిక్కులలో తగులుకోవడంతోను కూడి ఉంటుంది.

Para 139.3

Pumpkin story

This form of ignorance may be illustrated by means of the famous pumpkin story referred to by the Persian poet Jami in one of his couplets. Once upon a time there was an absentminded man who had no equal in forgetting things, even his own identity. He had an intelligent and trusted friend who wanted to help him to remember himself. This friend attached a pumpkin to his neck and said, "Now listen, old man, one day you might completely lose yourself and not know who you are. Therefore, as a sign, I tie this pumpkin around your neck so that every morning when you wake up you will see the pumpkin and know it is you who are there."

గుమ్మడికాయ కథ

పర్షియన్ కవి అయిన జామీ తన ద్విపదలో ప్రస్తావించిన 'సుప్రసిద్ధమైన గుమ్మడి కాయ కథ' ద్వారా ఈ అజ్ఞానాన్ని (అనగా 'ఆత్మ తన స్వీయ-జ్ఞానాన్ని బాహ్యమైన మాధ్యమం ద్వారా పొందదాన్ని') వర్ణింపవచ్చును. ఒకప్పుడు, తీవ్రమైన మతిమరుపు గల ఒక వ్యక్తి ఉండేవాడు. మరచిపోవడంలో, తనను తాను మరచిపోవడంలో సైతం, అతనికెవరూ సాటి రారు. అతనికి తెలివైన మరియు విశాసపాత్రుడైన ఒక మిత్రుడు ఉండేవాడు. మతిమరపు గల వ్యక్తి కనీసం తనను తానైనా గుర్తుంచుకునేలా సహాయపడాలని అతని మిత్రుడు అనుకొనేవాడు. ఆ మిత్రుడు తన మతిమరపు మిత్రుని మెడలో ఒక గుమ్మడికాయను వ్రేళ్ళాడతీసి, "ఓ వృద్ధ మిత్రమా! ఇప్పుడు విను. ఏదో ఒకరోజు నిన్ను నీవు పూర్తిగా మరచిపోతావు మరియు అప్పుడు నీవేవరో కూడా నీకు తెలియకపోవచ్చును. కనుక, నీ మెడకు ఈ గుమ్మడికాయను ఒక గుర్తుగా వ్రేళ్ళాడతీశాను. ప్రతి రోజు నీవు నిద్ర లేవగానే, నీవు గుమ్మడికాయను చూస్తావు. తద్వారా నీవు ఉన్నావని తెలుసుకొంటావు." అని చెప్పాడు.

Page_140

Para 140.1

Every day the absentminded man saw the pumpkin upon waking in the morning and said to himself, “I am not lost!” After some time, when he had become used to self-identification through the pumpkin, the friend asked a stranger to remain with the absentminded man, take the pumpkin from his neck during his sleep, and tie it around his own neck. The stranger did this; and when the absentminded man woke up in the morning, he did not see the pumpkin around his neck. So he said to himself, “I am lost!” Then he saw the pumpkin on the other man’s neck and said to him, “You are me! But then who am I?”

ప్రతి రోజు ఆ మతిమరపు వ్యక్తి, ఉదయం నిద్ర లేవగానే గుమ్మడికాయను చూసి ”నన్ను నేను పోగొట్టుకోలేదు” అని తనకు తాను చెప్పుకొనేవాడు. అలా ఆ గుమ్మడికాయ ద్వారా తనను తాను గుర్తించుకోవడం ప్రారంభించిన కొంతకాలం తరువాత, మిత్రుడైన వ్యక్తి ఒక పరాయి వ్యక్తితో ‘మతిమరుపు వ్యక్తితో కలిసి ఉండమని, నిద్రలో ఉండగా అతని మెడలోనుండి ఆ గుమ్మడికాయను తొలగించి దానిని తన మెడలో (పరాయి వ్యక్తి మెడలో) వేసుకొమ్మని’ చెప్పాడు. ఆ పరాయి వ్యక్తి అలాగే చేశాడు. మతిమరుపు వ్యక్తి నిద్ర లేవగానే తన మెడలో గుమ్మడికాయ లేకపోవడాన్ని గమనించి “ నన్ను నేను పోగొట్టుకున్నాను!” అన్నాడు. కాని, వెంటనే గుమ్మడి కాయను పరాయి వ్యక్తి మెడలో చూసి “అతనే నేను! మరి నేనేవరిని?” అన్నాడు.

Para 140.2

Analogy made explicit

This pumpkin story offers an analogy to the different forms of false self-knowledge growing from identification with one of the bodies. To know oneself as the body is like knowing oneself by means of the pumpkin. The disturbance caused by ceasing to identify with the gross, subtle, or mental body is comparable to the confusion of the absentminded man when he could no longer see the pumpkin around his own neck. The beginnings of a dissolution of the sense of duality are equivalent to the man’s identification of himself as the stranger who wore his pumpkin. Further, if the absentminded man in the story were to learn to know himself through himself independently of any external sign, his self-knowledge would be comparable to the true Self-knowledge of the soul-which, after ceasing to identify with the three bodies, knows itself to be none other than infinite God. Arriving at such Self-knowledge is the very goal of creation.

గుమ్మడి కాయ కథ గురించిన స్పష్టమైన వివరణ

ఏదేని ఒక శరీరంతో తాదాత్మ్యం చెందడం వలన కలిగే విభిన్న రకాల తప్పుడు ఆత్మ జ్ఞానాలకు ఒక ఉదాహరణగా ఈ గుమ్మడికాయ కథ నిలుస్తుంది. ‘శరీరమే తాను అనుకోవడమంటే’, గుమ్మడికాయ ద్వారా తనను తాను తెలుసుకోవడమే అవుతుంది. స్థూల, సూక్ష్మ, మానసిక శరీరాల ద్వారా తాదాత్మ్యత నిలిచిపోవడం వలన ఏర్పడిన గందరగోళాన్ని, మతిమరుపు వ్యక్తి తన మెడ చుట్టూ గుమ్మడికాయ లేకపోవడం గమనించి అతను అనుభవించిన గందరగోళంతో పోల్చవచ్చును. గుమ్మడికాయను తన మెడలో వేసుకొన్న పరాయి వ్యక్తిలో తనను తాను గుర్తించడం మొదలవ్వగానే, ద్వంద్వ భావం విచ్ఛిన్నమవ్వడం మొదలయ్యిందని అర్థం. అదీ గాక, ఈ కథలోని మతిపరుపు వ్యక్తి గనుక తనను తాను, బాహ్యమైన ఏదేని ఒక మాధ్యమం ద్వారా కాకుండా, మూడు శరీరాల తోను తాదాత్మ్యం చెందడం మానుకుని, నేరుగా తన ద్వారానే తెలుసుకోవడం నేర్చుకొంటే అతని ఆత్మ-జ్ఞానాన్ని, నిజమైన ఆత్మ యొక్క స్వస్వరూప జ్ఞానంతో పోల్చవచ్చును. అటువంటి స్వస్వరూప జ్ఞానాన్ని పొందడమే సృష్టి యొక్క గమ్యం.

God Realization

భగవదనుభవం

Page_141

Para 141.1

To realize the Self is to realize God

To arrive at true Self-knowledge is to arrive at God-realization. God-realization is a unique state of consciousness. It is different from all the other states of consciousness because all the other states of consciousness are experienced through the medium of the individual mind. Whereas the state of God-consciousness is in no way dependent upon the individual mind or any other medium. A medium is necessary for knowing something other than one's own Self. For knowing one's own Self no medium is necessary.

స్వస్వరూపాన్ని అనుభవపూర్వకంగా తెలుసుకోవడం అంటే, భగవంతుణ్ణి అనుభవపూర్వకంగా తెలుసుకోవడమే

నిజమైన స్వస్వరూప జ్ఞానాన్ని సాధించడమంటే, భగవదనుభవాన్ని సాధించడమే. 'భగవదనుభవం' అనేది ఒక అద్వితీయమైన చైతన్య స్థితి. అది ఇతర చైతన్య స్థితులన్నింటికంటే భిన్నమైనది. ఎందుకంటే, ఇతర చైతన్య స్థితులన్నీ వైయక్తిక మనస్సును మాధ్యమంగా చేసుకునే అనుభవింపబడతాయి. అదే భగవత్-చైతన్య స్థితి అయితే, ఏ విధంగానూ వైయక్తిక మనస్సు మీద గాని లేదా మరే ఇతర మాధ్యమం మీద గాని ఆధారపడదు. ఒకని స్వస్వరూపాన్ని తప్ప, మరి దేనిని తెలుసుకోవాలన్నా ఏదేని ఒక మాధ్యమం అవసరం అవుతుంది. ఒకని స్వస్వరూపం తెలుసుకోడానికి ఎలాంటి మాధ్యమం అవసరం ఉండదు.

Para 141.2

In fact, the association of consciousness with the mind is definitely a hindrance rather than a help for the attainment of Realization. The individual mind is the seat of the ego, or the consciousness of being isolated. It creates the limited individuality, which at once feeds on and is fed by the illusions of duality, time and change. So, in order to know the Self as it is, consciousness has to be completely freed from the limitation of the individual mind. In other words, the individual mind has to disappear, but consciousness has to be retained.

వాస్తవానికి, 'చైతన్యం మనస్సుతో ముడి పడి ఉండడం' భగవదనుభవం సాధించడానికి కచ్చితంగా ఒక అవరోధమే అవుతుంది. వైయక్తిక మనస్సు అహానికి లేదా 'వేర్పాటు భావం' అనే చైతన్యానికి పీఠం. మనస్సే పరిమిత వ్యక్తిత్వాన్ని సృష్టిస్తుంది. ఆ పరిమిత వ్యక్తిత్వం వెంటనే ద్వంద్వం, కాలం మరియు మార్పు అనే భ్రాంతుల మీద మనుగడ సాగిస్తుంది. కనుక, స్వస్వరూపాన్ని ఉన్నదున్నట్టుగా తెలుసుకోవాలంటే, చైతన్యం 'వైయక్తిక మనస్సు యొక్క పరిమితి నుండి' పూర్తిగా విముక్తి పొందాలి. మరోలా చెప్పాలంటే, చైతన్యం నిలిచి ఉంటూనే, వైయక్తిక మనస్సు అదృశ్యమవ్వాలి.

Para 141.3

Consciousness and mind intertwined

Throughout the past life history of the soul, its consciousness has grown with the individual mind; and all the workings of consciousness have proceeded against the background of the individual mind. Consciousness has therefore come to be firmly embedded in the individual mind and cannot be extricated

from this setting into which it has been woven. The result is that if the mind is stilled, consciousness also disappears. The intertwining of the individual mind and consciousness is amply illustrated by the tendency to become unconscious when there is any effort to stop mental activity through meditation.

చైతన్యం, మనస్సు ఒకదానితో ఒకటి పెనవేసుకొని ఉంటాయి

ఆత్మ యొక్క యావత్ గత జీవిత చరిత్రలోనూ, వైయక్తిక మనస్సుతో పాటే చైతన్యం కూడా పెరుగుతూ వచ్చింది; చైతన్యం యొక్క కార్యాచరణ అంతా వైయక్తిక మనస్సు యొక్క నేపథ్యంలోనే సాగింది. చైతన్యం వైయక్తిక మనస్సులో అంతగా పాతుకుపోతుంది కాబట్టే, అలా పెనవేసుకుపోయిన మనస్సు నుండి చైతన్యాన్ని బయటపడవేయడం సాధ్యం కాదు. ఫలితంగా, మనస్సును పనిచేయకుండా నిలిపివేసినట్లయితే, చైతన్యం కూడా అదృశ్యమైపోతుంది. 'ధ్యానం ద్వారా మనస్సును నిలిపివేయడానికి చేసే ఎలాంటి ప్రయత్నమైనా సరే, ఎరుకను కోల్పోడానికి మొగ్గుచూపే వైఖరికి దారి తీస్తుంది' వైయక్తిక మనస్సు, చైతన్యం ఒకదానితో ఒకటి ఎంతగా పెనవేసుకోపోతాయో అర్థం చేసుకోడానికి ఈ వైఖరి ఒక ఉదాహరణగా నిలుస్తుంది.

Page_142

Para 142.1

Explanation of sleep

The everyday phenomenon of going to sleep is not essentially different from the lull experienced during meditation, but it is slightly different in its origin. Since the individual mind is continuously confronted by the world of duality, it is involved in ceaseless conflict; and when it is wearied by its unrelieved struggle, it wants to lose its identity as a separate entity and go back to the Infinite. It then recedes from the world of its own creation and experiences a lull, and this lull is also invariably accompanied by the cessation of consciousness.

నిద్ర గురించిన వివరణ

'నిద్ర పోవడం' అనే దైనందిన ప్రక్రియ, ధ్యాన సమయంలో అనుభవానికి వచ్చే నిద్రావస్థకు పెద్దగా భిన్నమైనది కాదు. అయితే అది మూలంలో మాత్రం కొంచెం భిన్నమైనది. వైయక్తిక మనస్సు ద్వంద్వ ప్రపంచం చేత నిరంతరాయంగా నియంత్రించబడుతూ ఉంటుంది కాబట్టి, అది అంతులేని సంఘర్షణలో నిమగ్నమై ఉంటుంది. అలా ఉపశమనమెరుగని సంఘర్షణతో అలసిపోయినప్పుడు, అది తన ప్రత్యేక ఆస్తిత్వాన్ని పోగొట్టుకుని, అనంతతకు తిరిగి వెళ్ళిపోవాలని కోరుకొంటుంది. అప్పుడు అది తన స్వీయ సృష్టి అయిన ఈ ప్రపంచం నుండి తనకు తానుగా ఉపసంహరింపజేసుకుని ఒక నిద్రావస్థను అనుభవిస్తుంది. 'చైతన్యం నిలిచిపోవడం' ఈ నిద్రావస్థను తప్పనిసరిగా అనుసరిస్తుంది.

Para 142.2

Resuming wakefulness

The quiescence of mental activity in sleep entails the complete submerging of consciousness; but this cessation of mental life and conscious functioning is only temporary because the impressions stored in the mind goad it to renewed activity. After a while the stimuli of the impressions result in stirring the mind and reviving the conscious functioning that is performed through its medium. So the period of sleep is followed by a period of wakefulness; and the period of wakefulness is followed by a period of sleep, according to the law of alternating activity and rest. As long as the latent impressions in the mind are not completely undone, however, there is no final annihilation of the individual mind or emancipation of consciousness. In sleep the mind temporarily forgets its identity, but it does not finally lose its individual existence. When the person awakens, he finds himself subject to his old limitations. There is a resurrection

of consciousness, but it is still mind-ridden.

తిరిగి మేలుకోవడం

నిద్రలో 'మానసిక కార్యకలాపం యొక్క ప్రశాంతత' కారణంగా, చైతన్యం పూర్తిగా మరుగున పడిపోతుంది. కానీ 'మానసిక జీవితం మరియు ఎరుక' తాత్కాలికంగా మాత్రమే అలా నిలిచిపోతాయి. ఎందుకంటే, మనస్సులో ప్రోగుపడిన సంస్కారాలు కార్యకలాపాన్ని తిరిగి ప్రారంభించమని ఉసిగొలుపుతూ ఉంటాయి కాబట్టి. కొంతసేపటి తరువాత, సంస్కారాల ఒత్తిడి కారణంగా, మనస్సు ఉత్తేజం పొంది, తన మాధ్యమం ద్వారా ఎరుకతో కూడిన కార్యకలాపాన్ని పునరుద్ధరిస్తుంది. కనుక 'కార్యాచరణ, విశ్రాంతి ఒక దాని తరువాత ఒకటిగా సంభవించే శాశనం' ప్రకారం, నిద్రాసమయం తరువాత మెలకువ సమయం తప్పనిసరిగా వస్తుంది; అలాగే, మెలకువ సమయం తరువాత నిద్రా సమయం తప్పనిసరిగా వస్తుంది. అయితే, మనస్సులో అంతర్లీనంగా ఉండే సంస్కారాలు పూర్తిగా నిర్మూలింపబడనంత వరకు, వైయక్తిక మనస్సు యొక్క సమూల నాశనం లేదా చైతన్యానికి విముక్తి సాధ్యం కాదు. నిద్రలో, మనస్సు తాత్కాలికంగా తన గుర్తింపును మరచిపోతుంది. అయితే, అది తన వైయక్తిక అస్తిత్వాన్ని మాత్రం ఎప్పటికీ పోగొట్టుకోదు.

Para 142.3

Obstacle of ego

The limited mind is the soil in which the ego is securely rooted, and this ego perpetuates ignorance through the many illusions in which it is caught. The ego prevents manifestation of infinite knowledge, which is already latent in the soul; it is the most formidable obstacle to the attainment of God. A Persian poem says truly, "It is extremely difficult to pierce through the veil of ignorance, for there is a rock on the fire." Just as a flame cannot rise very high if a rock is placed upon it, a desire to know one's own true nature cannot lead to the Truth as long as the burden of the ego is placed on consciousness.

అహం అనే అవరోధం

అహం యొక్క వేళ్ళు పరిమిత మనస్సులో సురక్షితంగా(భద్రంగా) పాతుకుపోయి ఉంటాయి. ఈ అహం తాను చిక్కుకుపోయిన భ్రాంతుల ద్వారా, అజ్ఞానం శాశ్వతంగా ఉండేలా చేస్తుంది. ఆత్మలో అప్పటికే అంతర్లీనంగా నిక్షిప్తమై ఉన్న అనంత జ్ఞానం వ్యక్తం అవ్వకుండా, అహం నిరోధిస్తుంది. భగవంతుణ్ణి పొందడంలో ఎదురయ్యే అత్యంత బలమైన అవరోధం అహమే. ఒక పర్షియన్ పద్యం ఈ సత్యాన్ని ఇలా చెబుతుంది "అజ్ఞానం యొక్క ముసుగు ద్వారా చొచ్చుకుపోవడం చాలా కష్టం. ఎందుకంటే, ఆ అగ్నిపైన ఒక బండరాయి ఉంది కాబట్టి." ఒక జ్వాలపైన (సత్యాన్ని తెలుసుకోవాలనే కోరిక) బండరాయిని ఉంచినట్లయితే, ఆ జ్వాల పైకి ఎగసిపడలేదు కదా! అలాగే, చైతన్యం పైన అహం అనే భారం ఉన్నంత వరకు, స్వీయ స్వభావాన్ని తెలుసుకోవాలనే ఒకని కోరిక సత్యం వైపుకు దారి తీయలేదు.

Page_143

Para 143.1

Success in finding one's Self is rendered impossible by the continuation of the ego, which persists throughout the journey of the soul. In old age, an aching tooth can give untold trouble because it is not easily uprooted, although loose within its socket. In the same way the ego, which might become feeble through love or penance, is yet difficult to eradicate. It persists till the very end. Though it becomes looser as the soul advances on the path, it remains till the last stage, which is the seventh plane of involution of consciousness.

ఆత్మ యొక్క యావత్ ప్రయాణంలోనూ, అహం విడిచిపెట్టకుండా కొనసాగుతుంది. అలా అహం కొనసాగడం వలన 'స్వస్వరూపాన్ని కనుగొనడం' అసాధ్యం అవుతుంది. వృద్ధాప్యంలో, పంటి నొప్పి చెప్పనలవి కాని బాధను కలిగిస్తుంది. ఎందుకంటే, పన్ను వదులైపోయినప్పటికీ, దానిని పీకివేయడం అంత సులభం కాదు. అదే విధంగా, ప్రేమ లేదా ప్రాయశ్చిత్తం ద్వారా అహాన్ని నీరసపడేలా చేసినప్పటికీ, దానిని నిర్మూలించడం ఇంకనూ కష్టమే అవుతుంది. అది చిట్ట చివరివరకూ కొనసాగుతూనే ఉంటుంది. ఆత్మ, మార్గంలో పురోగమించే కొలదీ అహం వదులౌతుంది. అయినప్పటికీ, అది చిట్టచివరి దశ అయిన చైతన్య అంతర్ముఖ ప్రయాణం లోని ఏడవ భూమిక వరకు నిలిచే ఉంటుంది.

Para 143.2

Difficulty of overcoming ego

The ego is the center of all human activity. The attempts of the ego to secure its own extinction might be compared to the attempt of a person to stand on his own shoulders. Just as the eye cannot see itself, the ego is unable to end its own existence. All that it does to bring about self-annihilation only goes to add to its own existence. It flourishes on the very efforts directed against itself. Thus it is unable to vanish altogether through its own desperate activity, although it succeeds in transforming its own nature. The disappearance of the ego is conditioned by the melting away of the limited mind, which is its seat.

ఆహాన్ని అధిగమించడంలో ఎదురయ్యే కష్టం

మానవ కార్యకలాపాలన్నింటికీ 'అహమే' కేంద్రం. తనను తాను నిర్మూలించుకోడానికి అహం చేసే ప్రయత్నాలను, ఒక వ్యక్తి తన భుజాల మీద తాను నిలబడడానికి చేసే ప్రయత్నంతో పోల్చవచ్చును. కన్ను ఎలా అయితే తనను తాను చూడలేదో, అహం కూడా తనకు తానుగా తన అస్తిత్వాన్ని నిర్మూలించుకోలేదు. స్వీయ-నిర్మూలన కోసం అహం చేసే ప్రయత్నాలన్నీ దాని అస్తిత్వానికి మరింత బలాన్ని చేకూరుస్తాయి. తనకు వ్యతిరేకంగా (తనను నిర్మూలించుకోడానికి) అహం చేసే ప్రయత్నం నుండే అహం మరింత బలాన్ని పుంజుకొంటుంది. అలాంటి ప్రయత్నం ద్వారా తన స్వీయ ప్రవృత్తిలో మార్పును సాధించడంలో కొంతవరకు విజయం సాధించినప్పటికీ, అహం తన తీవ్రమైన కార్యకలాపం ద్వారా తనను తాను పూర్తిగా అదృశ్యం చేసుకోలేదు. అహం అదృశ్యం అయ్యే ప్రక్రియ, దాని పీఠం అయిన పరిమిత మనస్సు క్రమంగా అదృశ్యమయ్యే ప్రక్రియకు అనుగుణంగా ఉంటుంది.

Para 143.3

Parallel between sleep and God-realization

The problem of God-realization is the problem of emancipating consciousness from the limitations of the mind. When the individual mind is dissolved, the whole universe relative to the mind vanishes into nothingness; and consciousness is no longer tied to anything. Consciousness is now unlimited and unclouded by anything and serves the purpose of illumining the state of infinite Reality. While immersed in the bliss of Realization, the soul is completely oblivious of sights or sounds or objects in the universe. In this respect it is like sound sleep, but there is an infinite difference that distinguishes God-realization from sound sleep.

నిద్రకు, భగవదనుభవానికి మధ్య పోలిక

భగవదనుభవం పొందడం అనే సమస్య, 'మనస్సు యొక్క పరిమితుల నుండి చైతన్యానికి విముక్తి కలిగించే సమస్యయే' అవుతుంది. వైయక్తిక మనస్సు రద్దు అయిపోయినప్పుడు, మనస్సుకు సంబంధించిన యావత్ విశ్వమూ శూన్యం లోనికి అంతర్ధానమైపోతుంది మరియు చైతన్యం ఇక దేనికీ ముడిపడి ఉండదు. చైతన్యం ఇప్పుడు అపరిమితమౌతుంది మరియు ఇక అది దేని చేత మరుగుపరచబడి ఉండదు. అప్పుడు చైతన్యం 'అనంత సత్యస్థితిని ప్రకాశింపజేసే' ప్రయోజనాన్ని నెరవేరుస్తుంది

కూడా. ఆత్మ భగవదనుభవం వలన కలిగే ఆనందంలో మునిగిపోయినప్పుడు, అది 'విశ్వానికి చెందిన దృశ్యాలను, ధ్వనులను మరియు వస్తువులను' పూర్తిగా విస్మరిస్తుంది. ఈ విషయంలో, భగవదనుభవం గాఢనిద్ర వంటిదే. అయితే, భగవదనుభవానికి, గాఢ నిద్రావస్థకు మధ్య అనంతమైన వ్యత్యాసం ఉంది.

Para 143.4

During sleep the illusion of the universe vanishes, since all consciousness is in abeyance; but there is no conscious experience of God, since this requires the complete dissolution of the ego and the turning of full consciousness toward the ultimate Reality. Occasionally, when the continuity of deep sleep is interrupted for brief intervals, one may have the experience of retaining consciousness without being conscious of anything in particular. There is consciousness, but this consciousness is not of the universe. It is consciousness of nothing. Such experiences parallel those of God-realization, in which consciousness is completely freed from the illusion of the universe and manifests the infinite knowledge that was hitherto hidden by the ego.

నిద్రలో చైతన్యం తాత్కాలికంగా నిలిచిపోతుంది కాబట్టి, విశ్వం అనే భ్రాంతి అదృశ్యమౌతుంది. అయితే, అహం పూర్తిగా రద్దు అవ్వలేదు కాబట్టి మరియు పూర్తి చైతన్యం అంతిమ సత్యం వైపు మరలిపోలేదు కాబట్టి, భగవంతుణ్ణి ఎరుకతో అనుభవించడం మాత్రం దానిలో ఉండదు. అప్పుడప్పుడు, గాఢ నిద్రకు కొంత సమయం పాటు అంతరాయం ఏర్పడినప్పుడు, ప్రత్యేకించి దేని గురించీ ఎరుక లేకుండా చైతన్యాన్ని నిలుపుకొనే అనుభవం కలుగవచ్చును. అక్కడ చైతన్యం ఉంటుంది కానీ, ఆ చైతన్యం విశ్వానికి సంబంధించినది కాదు. అది శూన్యానికి సంబంధించిన చైతన్యం. అయితే, అటువంటి అనుభవాలు, 'విశ్వం యొక్క భ్రాంతి నుండి చైతన్యానికి పూర్తిగా స్వేచ్ఛను ప్రసాదించడంలోనూ మరియు అప్పటివరకూ అహం దాచిపెట్టి ఉంచిన అనంత జ్ఞానాన్ని వ్యక్తం చేయడంలోను' భగవదనుభవాన్ని పోలి ఉంటాయి.

Page_144

Para 144.1

Difference between sleep and God-realization

In sleep, the individual mind continues to exist, although it has forgotten everything including itself; and the latent impressions in the mind create a veil between the submerged consciousness and infinite Reality. Thus during sleep, consciousness is submerged in the shell of the individual mind; but it has not yet been able to escape from that shell. Though the soul has forgotten its separateness from God and has actually attained unity with Him, it is unconscious of this unity. In God-realization, however, the mind does not merely forget itself but has (with all its impressions) actually lost its identity. The consciousness, which was hitherto associated with the individual mind, is now freed and untrammeled and brought into direct contact and unity with the ultimate Reality. Since there is now no veil between consciousness and the ultimate Reality, consciousness is fused with the Absolute and eternally abides in it as an inseparable aspect, promoting an unending state of infinite knowledge and unlimited bliss.

నిద్రకు, భగవదనుభవానికి మధ్య గల వ్యత్యాసం

నిద్రలో, వైయక్తిక మనస్సు తనతో పాటుగా సర్వాన్నీ మరచిపోయినప్పటికీ, అది(మనస్సు) మాత్రం కొనసాగుతూనే ఉంటుంది. మనస్సులో అంతర్లీనంగా దాగి ఉన్న సంస్కారాలు, 'మునిగిపోయిన చైతన్యానికి మరియు అనంత సత్యానికి' మధ్య ఒక ముసుగును సృష్టిస్తాయి. ఆ విధంగా నిద్రలో, చైతన్యం 'వైయక్తిక మనస్సు' అనే గుల్లలో మరుగునపడి ఉంటుంది; అంతేగాని చైతన్యం ఇంకనూ ఆ గుల్ల నుండి బయట పడలేదు. నిద్రలో ఉన్నప్పుడు, ఆత్మ 'భగవంతుని నుండి తాను వేరుపడిన విషయాన్ని

మరచిపోతుంది, అలాగే భగవంతునితో వాస్తవంగా ఐక్యతను సాధిస్తుంది. అయినప్పటికీ, అటువంటి ఐక్యత గురించిన ఎరుక మాత్రం ఆత్మకు ఉండదు. కాని, భగవదనుభవం విషయంలో మాత్రం, మనస్సు తనను తాను కేవలం మరచిపోవడమే కాకుండా, తన గుర్తింపునే (దాని సంస్కారాలన్నింటితో సహా) వాస్తవంగా పోగొట్టుకుంటుంది. ఇప్పటివరకూ వైయక్తిక మనస్సుతో ముడిపడి ఉన్న చైతన్యం, ఇప్పుడు స్వేచ్ఛను పొందుతుంది, దానికున్న పరిమితుల నుండి విడుదల పొందుతుంది; అంతిమ సత్యంతో ప్రత్యక్ష సంబంధం లోనికి మరియు ఐక్యతలోనికి తీసుకుపోబడుతుంది. ఇప్పుడిక చైతన్యానికీ, అంతిమ సత్యానికీ మధ్య ముసుగు లేని కారణంగా, చైతన్యం పరిపూర్ణత్వంతో ఒకటైపోతుంది మరియు పరిపూర్ణత్వంలో విడదీయలేనంతగా ఒక భాగమైపోతుంది. తద్వారా అంతమంటూ లేని 'అనంతమైన జ్ఞానస్థితి' మరియు 'అపరిమితమైన ఆనందమూ' వెల్లివిరుస్తాయి.

Para 144.2

God-realization a personal attainment

The manifestation of infinite knowledge and unlimited bliss in consciousness is, however, strictly confined to the soul that has attained God-realization. The infinite Reality in the God-realized soul has explicit knowledge of its own infinity. Such explicit knowledge is not experienced by the unrealized soul, which is still subject to the illusion of the universe. Thus if God-realization were not a personal attainment of the soul, the entire universe would come to an end as soon as any one soul achieved God-realization. This does not happen because God-realization is a personal state of consciousness belonging to the soul that has transcended the domain of the mind. Other souls continue to remain in bondage, and they can only attain Realization by freeing their consciousness from the burden of the ego and the limitations of the individual mind. Hence the attainment of God-realization has direct significance only for the soul that has emerged out of the time process.

భగవదనుభవం అనేది వైయక్తికమైనది ('సంబంధిత వ్యక్తికి మాత్రమే దక్కే ఒక ఫలం')

అయితే, 'చైతన్యంలో అనంత జ్ఞానం మరియు అపరిమిత ఆనందం వ్యక్తమవ్వడం' అనేది భగవదనుభవం పొందిన ఆత్మకు మాత్రమే కచ్చితంగా పరిమితమై ఉంటుంది. భగవదనుభవం పొందిన ఆత్మలో ఉండే 'అనంత సత్యం', తన స్వీయ అనంతత గురించి స్పష్టమైన జ్ఞానాన్ని కలిగి ఉంటుంది. ఇంకనూ విశ్వం యొక్క భ్రాంతికే లోబడి ఉన్న 'భగవదనుభవం పొందని ఆత్మకు' అటువంటి స్పష్టమైన జ్ఞానం అనుభవంలోకి రాదు. ఆ విధంగా, భగవదనుభవం గనుక ఒక 'వ్యక్తికి సంబంధించిన ఫలం' మాత్రమే కాకపోయి ఉండినట్లయితే, ఏదో ఒక్క ఆత్మ భగవదనుభవం సాధించిన వెంటనే, యావత్ విశ్వమూ అంతం అయిపోయి ఉండేది. అయితే భగవదనుభవం అనేది, మనస్సు యొక్క వ్యవహార పరిధిని అధిగమించిన ఆత్మకు మాత్రమే సంబంధించిన ఒక 'వ్యక్తి ప్రత్యేకమైన స్థితి' కాబట్టి, ఒక ఆత్మ భగవదనుభవాన్ని సాధించగానే, యావత్ విశ్వమూ అంతమైపోదు. ఇతర ఆత్మలు ఇంకనూ బంధనంలోనే ఉండిపోతాయి. అవి 'అహం యొక్క భారం నుండి మరియు వైయక్తిక మనస్సు యొక్క పరిమితుల నుండి' తమ చైతన్యాన్ని విడుదల చేసుకున్నప్పుడు మాత్రమే, భగవదనుభవాన్ని సాధించగలుగుతాయి.

Para 144.3

What was latent in Infinite becomes manifest

After the attainment of God-realization, the soul discovers that it has always been the infinite Reality that it now knows itself to be, and that its regarding itself as finite during the period of evolution and spiritual advancement was in fact an illusion. The soul also finds out that the infinite knowledge and bliss it now enjoys have also been latent in the infinite Reality from the very beginning of time, and that they merely became manifest at the moment of Realization. Thus the God-realized person does not actually become something different from what he was before Realization. He remains what he was; and the only

difference Realization makes in him is that previously he did not consciously know his own true nature, and now he knows it. He knows that he has never been anything other than what he now knows himself to be, and that all he has been through was but the process of finding his Self.

అప్పటి వరకూ అనంతతలో అంతర్లీనంగా దాగి ఉన్నదే భగవనదుభవంలో బయటకు వ్యక్తమౌతుంది

ఆత్మ భగవదనుభవం సాధించిన తరువాత 'తాను అనంత సత్యాన్ని' అని కనుగొంటుంది. అంతేకాకుండా, ఎల్లప్పుడూ 'తాను ఆ అనంత సత్యాన్నే' అయి ఉన్నాననియు మరియు 'తాను పరిమితమైనదానను' అని పరిణామ క్రమంలోనూ, ఆధ్యాత్మిక పురోగమనంలోనూ తాను పరిగణించడం, వాస్తావానికి ఒక భ్రాంతియే అనియు కూడా కనుగొంటుంది. అంతే కాకుండా, ఇప్పుడు తాను అనుభవిస్తున్న అనంత జ్ఞానం, దివ్యానందం అనాది నుండీ 'అనంత సత్యం'లో అంతర్లీనంగా ఉన్నాయనియు మరియు భగవదనుభవం కలిగిన క్షణంలో అవి కేవలం వ్యక్తమయ్యాయని కూడా తెలుసుకొంటుంది. ఆ విధంగా, భగవదనుభవం పొందిన వ్యక్తి, వాస్తవానికి భగవదనుభవానికి ముందు ఎలా ఉండేవాడో దానికి భిన్నంగా ఉండడు. అతడు గతంలో ఎలా ఉండేవాడో అలాగే ఉంటాడు. అతనిలో భగవదనుభవం తెచ్చే మార్పు ఏమిటంటే, ఇంతకు ముందు తన స్వీయ నిజ స్వభావం గురించి అతనికి ఎరుక లేదు, కానీ ఇప్పుడు అతడు దానిని తెలుసుకున్నాడు. అతడు, ఇప్పుడు తనను తాను ఏదై ఉన్నానని తెలుసుకున్నాడో, గతంలో కూడా అతడు దానికన్నా భిన్నమైన వాడిని కాదని అతడు తెలుసుకుంటాడు. అలాగే, 'ఇప్పటివరకు అనుభవించినదంతా తన స్వస్వరూపాన్ని కనుగొనే ప్రక్రియ మాత్రమే' అని కూడా అతడు తెలుసుకుంటాడు.

Page_145

Para 145.1

Two types of advantages

The whole process of attaining God-realization is just a game in which the beginning and the end are identical. The attainment of Realization is nevertheless a distinct gain for the soul. In general there are two types of advantages: one consists in getting what one did not previously possess, the other in realizing fully what one really is. God-realization is of the second type. However, this creates an infinite difference between the soul that has attained God-realization and the soul that has not. Though the God- realized soul does not possess anything new, its explicit knowledge of all that it really is, has been, and will ever be, makes God-realization all-important. The soul that is not God-realized experiences itself as being finite and is constantly troubled by the opposites of fleeting joys and sorrows. But the soul that has Realization is lifted out of them and experiences the infinite knowledge and the unlimited bliss of being God-conscious.

రెండు రకాల లాభాలు

భగవదనుభవాన్ని సాధించే ప్రక్రియ అంతా 'ఆరంభం మరియు అంతం' ఒకే విధంగా ఉండే ఒక క్రీడ మాత్రమే. అయినప్పటికీ, భగవదనుభవాన్ని సాధించడం అనేది ఆత్మకు ఒక ప్రత్యేకమైన 'లాభమే'. సాధారణంగా, లాభాలు రెండు రకాలు: ఒకటి- ఇంతకు ముందు తనకు లేనిదానిని స్వంతం చేసుకోవడం, రెండవది- 'వాస్తవంగా తాను ఏదై ఉన్నాడో' దానిని పూర్తిగా అనుభవంతో తెలుసుకోవడం. భగవదనుభవం రెండవ రకానికి చెందుతుంది. అయితే, ఈ రకమైన లాభం 'భగవదనుభవాన్ని సాధించిన ఆత్మకు', 'ఇంకనూ భగవదనుభవాన్ని సాధించని ఆత్మకు' మధ్య అనంతమైన వ్యత్యాసాన్ని సృష్టిస్తుంది. భగవదనుభవాన్ని పొందిన ఆత్మ క్రొత్తగా దేనినీ హస్తగతం చేసుకోకపోయినా సరే, 'నిజంగా తాను వర్తమానంలో ఏది అయి ఉంటూ ఉన్నది? గతంలో ఏది అయి ఉన్నది? భవిష్యత్తులో ఏది అయి ఉండబోతోంది?' మొదలగు విషయాల గురించి ఆత్మకున్న స్పష్టమైన జ్ఞానం, భగవదనుభవానికి అత్యంత ప్రాముఖ్యతను ఆపాదిస్తుంది. భగవదనుభవాన్ని ఇంకనూ పొందని ఆత్మ 'తాను

పరిమితమైనదానను' అనే అనుభవాన్ని పొందుతుంటుంది మరియు సుఖ దుఃఖాలనే క్షణికమైన వైరుధ్యాల కారణంగా నిరంతరం కలవరపాటుకు గురి అవుతూ ఉంటుంది. కాని, భగవదనుభవాన్ని పొందిన ఆత్మ, సుఖ దుఃఖాల నుండి బయటపడి, భగవత్ చైతన్యం పొందడం వలన సంక్రమించే అనంత జ్ఞానాన్ని మరియు అపరిమిత ఆనందాన్ని అనుభవిస్తుంది.

Para 145.2

Value of God-realization

In God-realization the soul drops its separate consciousness and transcends duality in the abiding knowledge of its identity with the infinite Reality. The shackles of limited individuality are broken; the world of shadows is at an end; the curtain of Illusion is forever drawn. The feverishness and the agonizing distress of the pursuits of limited consciousness are replaced by the tranquility and bliss of Truth-consciousness. The restlessness and fury of temporal existence are swallowed up in the peace and stillness of Eternity.

భగవదనుభవం యొక్క ఘనత

భగవదనుభవంలో, ఆత్మ తన వేర్పాటు చైతన్యాన్ని వదిలిపెడుతుంది మరియు 'అనంత సత్యంతో తన గుర్తింపుకు సంబంధించిన జ్ఞానంతో' ద్వంద్వాన్ని అధిగమిస్తుంది. పరిమిత వ్యక్తిత్వం యొక్క సంకెళ్ళు తెగిపోతాయి; నీడల ప్రపంచం అంతమైపోతుంది. భ్రాంతి యొక్క పరదా ఎప్పటికీ తొలగింపబడుతుంది. 'పరిమిత చైతన్యం యొక్క అన్వేషణల తాపం మరియు వేదనతో కూడిన బాధ' స్థానాన్ని సత్య చైతన్యానికి సంబంధించిన ప్రశాంతత మరియు ఆనందం ఆక్రమిస్తాయి. 'అనిత్యమైన ఉనికికి చెందిన అవిశ్రాంతత మరియు కోపం' శాశ్వతత్వం యొక్క శాంతి, నిశ్శబ్దం చేత మింగివేయబడతాయి.

True Discipleship

నిజమైన శిష్యరికం

Page_146

Para 146.1

Discipleship a vital bond

When an aspirant becomes voluntarily affiliated with a Master, he is said to have become a disciple. But if this affiliation is merely formal, it does not constitute true discipleship. The relationship between disciple and Master is utterly different, for example, from the legal relations that create rights and liabilities through verbal transactions or formal agreements. Discipleship is one of the fundamental features that characterize the life of the advanced aspirant, and it does not come into existence through any artificial procedure. It arises out of the basic laws of spiritual life. It is therefore much more significant than the mundane relations that arise within the context of ordinary social life as a result of incidental associations or temporary contracts. Many of these mundane relations do not enter into the spiritual fabric of the life of the aspirant but remain superficially attached to his being.

శిష్యరికం ఒక మూలాధారమైన బంధం

ఒక సాధకుడు స్వచ్ఛందంగా (తనకు తానుగా) ఒక గురువుతో అనుబంధం ఏర్పరచుకొన్నప్పుడు, అతడు ఒక శిష్యుడయ్యాడు అంటారు. అయితే, ఈ అనుబంధం కేవలం లాంఛనప్రాయమైనదే అయితే, అది నిజమైన శిష్యరికం కాజాలదు. శిష్యునికి, గురువుకు మధ్య ఉండే సంబంధం పూర్తిగా భిన్నమైనది. ఉదాహరణకు అది 'మౌఖికమైన లావాదేవీలు లేదా లాంఛనప్రాయమైన

ఒప్పందాల ద్వారా' హక్కులను, బాధ్యతలను సృష్టించే చట్టపరమైన సంబంధాలకు భిన్నమైనది. పురోగమించిన సాధకుని జీవితాన్ని వివరించే ప్రాథమిక లక్షణాలలో శిష్యరికం ఒకటి. ఈ శిష్యరికం కృత్రిమమైన ఏ ప్రక్రియ ద్వారానో ఉద్భవించదు. ఆధ్యాత్మిక జీవనానికి సంబంధించిన ప్రాథమిక శాశనాల నుండి ఇది ఉద్భవిస్తుంది. కనుక, శిష్యరికం అనేది, అప్రధానమైన సాంగత్యాలు లేదా తాత్కాలికమైన ఒప్పందాల ఫలితంగా సాధారణ సామాజిక జీవనంలో ఉద్భవించే ప్రాపంచిక సంబంధాలకంటే ఎంతో ప్రాముఖ్యతను కలిగి ఉంటుంది. ఎక్కువ శాతం ప్రాపంచిక సంబంధాలు, సాధకుని ఆధ్యాత్మిక జీవితంలోకి ప్రవేశించవు. అవి పైపైన మాత్రమే అతనిని అంటిపెట్టుకొని ఉంటాయి.

Para 146.2

Thus it is not of any great consequence whether you purchase a thing from one shopkeeper or another as long as you pay the price for it; and it is immaterial whether you travel by one ship or another so long as you arrive at your destination. Even such transactions are no doubt inwardly determined by sanskaric ties and karmic laws, and therefore are not entirely devoid of spiritual significance. But these relations are in their very nature provisional and superficial, and are in no way comparable to the vital bond of discipleship, which gives substance and direction to the life of the aspirant.

ఆ విధంగా, నీవు వస్తువులకు తగిన సొమ్ము చెల్లించినప్పుడు, నీవు ఆ వస్తువులను ఫలానా ఒక దుకాణదారుని నుండి కొన్నావా? లేదా మరో దుకాణదారుని నుండి కొన్నావా? అనేది అప్రస్తుతం అవుతుంది. అలాగే నీవు నీ గమ్యస్థానాన్ని చేరుకున్నప్పుడు, నీవు ఫలానా ఓడలో పయనించావా? లేదా మరొక ఓడలో పయనించావా ? అనేది అప్రస్తుతం అవుతుంది. అయితే, అటువంటి లావాదేవీలు సైతం నిస్సందేహంగా సంస్కార బంధాల చేత మరియు కర్మ శాశనం చేతనే ఆంతరికంగా నిర్ణయింపబడతాయి. కనుక అవి పూర్తిగా ఎటువంటి ఆద్యాత్మిక ప్రాముఖ్యత లేకుండా ఉండవు. కానీ, ఈ సంబంధాలు వాటి స్వభావ రీత్యా తాత్కాలికమైనవి మరియు పైపైన మాత్రమే ఉండేవి. అవి ఏ విధంగానూ 'సాధకుని జీవితానికి సారాన్నీ మరియు దిశా నిర్దేశాన్ని' ఇచ్చే శిష్యరికం అనే కీలకమైన బంధంతో పోల్చదగినవి కాదు.

Page_147

Para 147.1

Love constitutes core of discipleship

The relationship between Perfect Master and disciple is an inevitable outcome of intrinsic conditions in the life of the aspirant. It is primarily a relationship between the lover and his divine Beloved. From the spiritual point of view it is the most important relationship into which a person can enter. The love that constitutes the core of discipleship stands by itself among the different types of love that prevail in ordinary social relations. Mundane love is an interplay between two centers of the God-unconscious; whereas the love implied in discipleship is the love of the God-unconscious for the God-conscious. Everyone is God; but some are unconscious of their divinity, some are partly conscious of their divinity, and a few are fully God-conscious. Those who are unconscious of their divinity can have no idea of the God state; they are only conscious of the body state. In order for them to inherit the God state, they have to love, worship, and be guided by the Master, who is constantly dwelling in the God state.

శిష్యరికంలో మూలమైన అంశం ప్రేమయే

'సద్గురువుకు మరియు శిష్యునికి మధ్య ఉండే సంబంధం' సాధకుని జీవితంలోని ఆంతరిక పరిస్థితుల అనివార్యమైన పర్యవసానమే అవుతుంది. ఇది ప్రాథమికంగా ప్రేమికునికి మరియు అతని దివ్య ప్రియతమునికి మధ్య ఉండే ఒక సంబంధమే.

ఆధ్యాత్మిక దృష్టి కోణం నుండి చూసినట్లయితే, ఒక వ్యక్తి ఏర్పరచుకోగలిగే సంబంధాలలో అతి ముఖ్యమైన సంబంధం ఇదే. సాధారణ సామాజిక సంబంధాలలో ప్రబలంగా ఉండే వివిధ రకాల ప్రేమలతో పోల్చినప్పుడు, 'శిష్యరికంలో మూలాంశమైన ప్రేమకు' ఒక ప్రత్యేకమైన స్థానం ఉంటుంది. ప్రాపంచిక ప్రేమ అనేది 'చైతన్యం లేని భగవంతుని' యొక్క రెండు కేంద్రాల మధ్య ఉండే పరస్పర సంబంధం. అయితే, శిష్యరికంలో ఉండేది చైతన్యం లేని భగవంతునికి చైతన్యం గల భగవంతుని కొరకు ఉండే ప్రేమ. అందరూ భగవంతుడే; కానీ కొంతమందికి తమ దివ్యత్వం గురించి ఎరుక ఉండదు, మరి కొంతమందికి తమ దివ్యత్వం గురించి పాక్షికమైన ఎరుక ఉంటుంది, అతి కొద్ది మందికి భగవంతుని గురించి పూర్తిగా ఎరుక ఉంటుంది. తమ దివ్యత్వం గురించి ఎరుక లేని వారికి భగవతుని స్థితి గురించి ఏమీ తెలియదు. వారికి శారీరక స్థితి గురించిన ఎరుక మాత్రమే ఉంటుంది. అటువంటి వారు భగవత్ స్థితిని వారసత్వంగా పొందాలంటే, వారు ప్రేమించాలి, ఆరాధించాలి మరియు నిరంతరం భగవత్ స్థితిలో నివసిస్తున్న గురువు యొక్క మార్గదర్శకత్వంలో నడవాలి.

Para 147.2

Supreme claim of Master

The love that the aspirant has for the Master is really the response evoked by the greater love the Master has for the aspirant. It is to be placed above all other loves. Love for the Master naturally becomes a central power in the life of the aspirant because he knows the Master to be an embodiment and representation of infinite God. All his thoughts and aspirations therefore come to be woven around the personality of the Master. The Master thus has unquestioned supremacy among the claims recognized by the aspirant; and it is through this supremacy that the Master becomes the focal point for the radiation of spiritual forces -which dispel all darkness, pluck out the sins of the heart, and initiate the aspirant into a life of freedom and Truth-consciousness.

గురువు యొక్క విశిష్టమైన హక్కు (శిష్యుని జీవితం మీద గురువుకుండే విశిష్టమైన హక్కు)

సాధకునికి గురువు యందుండే ప్రేమ, నిజానికి గురువుకు సాధకుని యందుండే మరింత గొప్ప ప్రేమకు ప్రతిస్పందనయే అవుతుంది. శిష్యునికి గురువు యందుండే అటువంటి ప్రేమను ఇతర ప్రేమలన్నింటికంటే ఉన్నత స్థానంలో ఉంచాలి. 'మూర్తీభవించిన భగవంతుడే తన గురువు' మరియు 'భగవంతునికి ప్రతినిధియే తన గురువు' అని సాధకునికి తెలుసును కాబట్టి, గురువు యందుండే ప్రేమ సాధకుని జీవితంలో సహజంగానే ఒక కేంద్రీయ శక్తిగా మారుతుంది. అందువల్ల, సాధకుని ఆలోచనలన్నీ, ఆశయాలన్నీ గురువు యొక్క వ్యక్తిత్వం చుట్టూనే అల్లుకుని ఉంటాయి. ఆ విధంగా, సాధకుడు గుర్తించిన 'తన మీద ఇతరులకున్న అధికారాలలో' గురువుకున్న అధికారాలకు ప్రశ్నించనలవిగాని ఆధిక్యత ఉంటుంది. ఈ హక్కు ద్వారానే గురువు ఆధ్యాత్మిక శక్తుల ప్రసారానికి కేంద్ర బిందువు అవుతాడు. ఈ శక్తులే అన్ని రకాల ఛీకటినీ పారద్రోలి, హృదయంలోని పాపాలను పెకలించివేసి, సాధకుణ్ణి స్వేచ్ఛ మరియు సత్య-చైతన్యంతో కూడిన జీవితంలోకి ప్రవేశింపజేస్తాయి.

Para 147.3

All love leads to Master, as in story of Majnun and Layla

The fundamental requisite for the candidate who would be a true disciple is an unquestioning love for the Master. All the other streams of love ultimately join this great river of love for the Master and disappear in it; this is illustrated by the story of Majnun and Layla. Majnun loved Layla so intensely that every moment of his life he was filled with thoughts about her. He could not eat, drink, or sleep without thinking of her; and all he wanted was Layla's happiness. He would gladly have seen her married to some other person if he felt it to be in her interest, and he would even have died for her husband if he had thought she would thereby be happy. The utter self-denial and sincerity of his love ultimately led

him to his Master. Every second of his life Majnun thought not of himself but of his beloved, and this lifted his love from the physical or intellectual level and made it spiritual. The spiritualization of his love led him to the divine Beloved.

అన్ని రకాల ప్రేమలూ, మజ్నూ మరియు లైలా కథలో వలె, గురువు వద్దకే దారి తీస్తాయి

నిజమైన శిష్యునిగా ఉండగోరే అభ్యర్థికి ముందుగా ఉండవలసిన మౌలిక అర్హత 'గురువు పట్ల తిరుగులేని ప్రేమను కలిగి ఉండడమే'. మిగిలిన ప్రేమ ప్రవాహాలన్నీ, చివరికి గురువు యందుండే ప్రేమ అనే గొప్ప నదిలో కలిసిపోయి అదృశ్యమౌతాయి. మజ్నూ, లైలా కథ ఈ విషయాన్ని వివరిస్తుంది. 'తన (మజ్నూ) జీవితంలోని ప్రతి క్షణం, లైలా గురించిన ఆలోచనలతో నిండిపోయేంత తీవ్రంగా' లైలాను మజ్నూ ప్రేమించాడు. లైలా గురించి ఆలోచించకుండా మజ్నూ తినలేకపోయేవాడు, త్రాగలేకపోయేవాడు, నిద్రించలేక పోయేవాడు. అతడు కోరుకున్నదల్లా లైలా యొక్క ఆనందాన్నే. ఆమెకు అది మంచిదని అతడు భావించినట్లయితే, ఆమెకు వేరే వ్యక్తితో, అతడు సంతోషంగా వివాహం జరిపించి ఉండేవాడు. అంతే కాదు, ఆమెకు సంతోషం కలిగేటట్లయితే, ఆమె భర్త కోసం అతడు మరణించి ఉండేవాడు. మజ్నూ ప్రేమలో ఉన్న సంపూర్ణ స్వీయ-తిరస్కారం (స్వార్థ త్యాగం) మరియు చిత్తశుద్ధి, చివరికి అతణ్ణి అతని గురువు వద్దకు నడిపించాయి. మజ్నూ, తన జీవితంలోని ప్రతి క్షణమూ తన గురించి కాకుండా, తన ప్రియురాలు అయిన లైలా గురించే ఆలోచించేవాడు. అతనిలో ఉన్న ఈ గుణమే, అతని ప్రేమను భౌతికమైన స్థాయి లేదా మేధోపరమైన స్థాయి నుండి ఉన్నతీకరించి, ఆధ్యాత్మికమైనదిగా తీర్చి దిద్దింది. 'అతని ప్రేమ ఆధ్యాత్మీకరింపబడడం' అనేది అతణ్ణి అతని దైవీ ప్రియతముని వద్దకు నడిపించింది.

Page_148

Para 148.1

Purification through love and surrender

The Master is the divine Beloved; and when the disciple meets his Master, all that he has to do is to love him. For if the disciple loves the Master out of the fullness of his heart, his final union with him is assured. He need not worry about the quality of his love. He should love in spite of his weaknesses and not tarry till he can purify his own heart. The Master is the very source of purity, and to set one's heart on the Master is the beginning of self-purification. When the disciple has wholehearted devotion for the Master, he opens himself to the reception of the divine love that the Master pours upon him. All his weaknesses are consumed in this fire of divine love of which he thus becomes the recipient. If the disciple is to be free from all weaknesses and attain incorruptible and infinite purity, he has to dedicate his life to the Master without any reservations or provisions. He must offer his weaknesses as well as his strengths, his vices as well as his virtues. There should be no ifs and buts about his offering. His self-surrender must be so complete as to allow no room in his mind for even a shadow of any secret self-desire.

ప్రేమ మరియు సర్వార్పణ ద్వారా శుద్ధీకరణ

గురువే దివ్య ప్రియతముడు. శిష్యుడు గనుక తన నిండు హృదయంతో గురువును ప్రేమించినట్లయితే, గురువుతో అతని అంతిమ ఐక్యత నిశ్చయం అవుతుంది. కాబట్టి, శిష్యుడు గురువును కలిసినప్పుడు అతడు చేయవలసిందల్లా గురువును ప్రేమించడమే. శిష్యుడు తన ప్రేమ యొక్క నాణ్యత గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. అతడు తన బలహీనతలను పట్టించుకోకుండా గురువును ప్రేమించాలి. అంతేకాని, తన హృదయాన్ని శుద్ధి చేసుకొనేంతవరకు అతడు వేచి ఉండకూడదు. శుద్ధతకు మూలం గురువే. కనుక, ఒకని హృదయాన్ని గురువు మీద లగ్నం చేయడమంటే, తన 'ఆత్మ శుద్ధికి' నాంది పలికినట్లే. శిష్యునికి గురువు

పట్ల నిండు హృదయంతో కూడిన ఆరాధన ఉన్నట్లయితే, గురువు తన మీద గుమ్మరించే దివ్య ప్రేమను అందుకోడానికి శిష్యుడు సిద్ధంగా ఉంటాడు. ఆ విధంగా శిష్యుడు గురువునుండి అంధుకొనే ఈ దివ్య ప్రేమాగ్నిలో శిష్యుని బలహీనతలన్నీ దహించివేయబడతాయి. శిస్యుడు గనుక అన్ని బలహీనఃతల నుండీ విముక్తి పొందాలంటే, అలాగే 'ఎప్పటికీ చెరచడానికి వీలుకానిది మరియు అనంతమైనది' అయిన శుద్ధతను పొందాలంటే, శిష్యుడు తన జీవితాన్ని 'ఎటువంటి షరతులు లేదా నియమాలు లేకుండా' గురువుకే అంకితం చెయ్యాలి. అతడు తన బలహీనతలను అలాగే తన బలాలను, తన పాపాలను అలాగే తన పుణ్యాలను సైతం గురువుకు అర్పించివేయాలి. అలా అర్పించడంలో ఎలాంటి సాకులకు తావుండకూడదు. శిష్యుని ఆత్మ-సమర్పణ ఎంత సంపూర్ణంగా ఉండాలంటే, అతని మనస్సులో స్వార్ధపరమైన కోరిక యొక్క నీడ సైతం ఉండకూడదు.

Para 148.2

Value of faith

Complete self-surrender and unquestioning love become possible when the disciple achieves unswerving faith in the Master. Faith in the Master is an indispensable part of true discipleship. Once God is realized there is no question of faith at all, just as there is no question of faith when a man knows himself to be a man. But till this state of Realization is attained, the faith that the disciple places in the Master is his most reliable guiding light and is comparable to the rudder of a ship. It is not correct to describe faith as being blind, for it is more like sight than like unrelieved ignorance; nonetheless faith is short of direct experience until the aspirant realizes God for himself.

విశ్వాసం యొక్క ఘనత

శిష్యుడు గురువు యందు దృఢ విశ్వాసాన్ని సాధించినప్పుడే, సంపూర్ణమైన ఆత్మ-సమర్పణ మరియు తిరుగులేని ప్రేమ సాధ్యం అవుతాయి. గురువు యందు విశ్వాసం అనేది నిజమైన శిష్యరికంలో తప్పనిసరియైన అంశం. ఒక మానవుడు తాను మానవుణ్ణి అని తెలుసుకున్న తరువాత, 'తాను మానవుణ్ణి అనే విషయంలో అతడు విశ్వాసం కలిగి ఉండడం' అనే ప్రశ్నయే ఎలా అయితే తలెత్తదో, అలాగే భగవదనుభవం కలిగిన తరువాత, విశ్వాసం అనే ప్రశ్నయే తలెత్తదు. అయితే భగవదనుభవం సాధించేవరకు, శిష్యునికి గురువు యందుండే విశ్వాసమే అతనికి అత్యంత విశ్వసనీయమైన మార్గదర్శకపు వెలుగు అవుతుంది. దానిని ఓడ యొక్క చుక్కానితో పోల్చవచ్చును. విశ్వాసాన్ని గుడ్డిదని వర్ణించడం సరికాదు. ఎందుకంటే, దానిని 'ఉపశమింపబడని అజ్ఞానం' అనడం కంటే 'చూపునిచ్చేది' అనడమే సరియైనది కాబట్టి. అయినప్పటికీ, సాధకుడు భగవదనుభవం పొందేవరకు, అతనికి 'ప్రత్యక్ష అనుభవం తరువాతి స్థానం విశ్వాసానిదే' అవుతుంది.

Para 148.3

It is not for nothing that all the religions are referred to as "faiths." One of the essentials of the aspirant's life is that he should have faith. Faith may express itself through diverse forms, but from the psychological point of view they are one and the same thing and cannot be diversely labeled. The only differences in faith are differences of degree. Faith may be strong and vital, or weak and lukewarm. A weak and lukewarm faith does not carry a person further than adherence to rituals and ceremonies; but a strong and vital faith is bound to take the aspirant beyond the external forms of religion, helping him to eschew the husk and get at the kernel of true spiritual life. Faith reaches its natural climax and goal when it comes to rest in one's own Master.

మతాలన్నింటినీ 'విశ్వాసాలు' అని పిలవడం వెనుక కారణం లేకపోలేదు. 'విశ్వాసం కలిగి ఉండడం' అనేది సాధకుని జీవితంలో అత్యావశ్యకమైనది. విశ్వాసం విభిన్న రూపాల ద్వారా వ్యక్తం కావచ్చును. అయితే, మానసిక దృష్టి కోణంలో మాత్రం, అవన్నీ

ఒక్కటే మరియు వాటిని భిన్నమైనవిగా పరిగణించలేము కూడా. విశ్వాసంలో ఉండే తేడాలు 'విశ్వాస స్థాయిలో ఉండే తేడాలే'. విశ్వాసం దృఢంగానూ, ప్రధానమైనదిగానూ ఉండవచ్చును లేదా బలహీనంగానూ మరియు పైపైన మాత్రమే ఉండవచ్చును. 'బలహీనమైన, పైపైన మాత్రమే ఉండే విశ్వాసం' ఆచారాలకు మరియు మత నియమాలకు ఒక వ్యక్తి కట్టుబడి ఉండేలా మాత్రమే చేయగలదు. అంతేకాని అంతకంటే ముందుకు తీసుకుపోలేదు. కాని, ఒక దృఢమైన మరియు ప్రధానమైన విశ్వాసం, మతానికి చెందిన బాహ్య రూపాలను సాధకుడు తప్పనిసరిగా అధిగమించేలా చేస్తుంది; సాధకుడు పై పొట్టును విడిచిపెట్టి, నిజమైన ఆధ్యాత్మిక జీవితం యొక్క ప్రధానాంశం వైపుకు మరలిస్తుంది. విశ్వాసం గనుక తన గురువులో నిలిచిపోయినట్లయితే, అది తన సహజ పరాకాష్టకు మరియు గమ్యానికి చేరుకొంటుంది.

Page_149

Para 149.1

Story of Kalyan

The faith of the disciple must always be securely grounded in his experience of the divinity of the Master. He must not be like a straw carried anywhere by the slightest breeze. He should be like a rock that remains unmoved in the severest of storms. The story of Kalyan brings out the meaning of a really sound faith in the Master. Kalyan was a disciple of Swami Ramdas Samarth, who was a Perfect Master at the time of Shivaji. A Master loves all disciples alike, but some might be particularly dear to him-just as an individual loves all parts of his body, though the eyes may be more dear to him than his fingers. Swami Ramdas Samarth had many disciples, but his favorite was Kalyan. The other disciples did not quite understand why Kalyan should be dearer to the Master than the others.

కళ్యాణ్ కథ

శిష్యుని విశ్వాసం ఎప్పుడూ 'గురువు యొక్క దివ్యత్వం గురించిన తన అనుభవంలో 'భద్రంగా వేళ్లూనుకొని ఉండాలి. పిల్లగాలికి ఎగిరిపోయే ఒక గడ్డిపరకలా ఉండకూడదు. తీవ్రమైన తుఫానులో సైతం చలించని ఒక శిల లాగా అతడు ఉండాలి. గురువు యందు 'ఎటువంటి చక్కని విశ్వాసం' ఉండాలో కళ్యాణ్ కథ వెల్లడి చేస్తుంది. 'స్వామి సమర్థ రామదాసు', శివాజీ కాలానికి చెందిన ఒక సద్గురువు. అతని శిష్యుడే కళ్యాణ్. ఒక వ్యక్తి తన దేహంలోని అవయవాలన్నింటినీ ప్రేమిస్తాడు; అయినప్పటికీ, అతడు అతని చేతి వేళ్ళకంటే అతని కళ్లను ఎక్కువగా ప్రేమించవచ్చును. అలాగే, ఒక గురువు తన శిష్యులందరినీ సమానంగానే ప్రేమించినప్పటికీ, అతని శిష్యులలో ఒకడు ప్రత్యేకించి గురువుకు ప్రియమైన వాడు కావచ్చును. స్వామి సమర్థ రామదాసుకు అనేక మంది శిష్యులు ఉండేవారు. అయితే అతనికి అభిమాన పాత్రుడైన శిష్యుడు మాత్రం కళ్యాణే. అందరిలోనూ కళ్యాణే ఎందుకలా అభిమాన పాత్రుడయ్యాడో మిగిలిన శిష్యులకు అర్థమయ్యేది కాదు.

Para 149.2

One day Swami Ramdas tested the devotion of his disciples. He asked all his disciples to come to him and pretended to be so sick as to be on the point of death. He had placed a mango on the joint of his knee and bound it in a bandage so that it looked like a huge swelling. Swami Ramdas pointed to this swelling and told the disciples that it was a malignant tumor and that there was no chance of his living unless someone sucked the poison from the joint of his knee. At the same time, he made it clear to all that whoever sucked out the poison would die instantaneously. Then he asked whether any disciple was prepared to suck out the poison from the swelling at the cost of his own life. All the disciples hesitated except Kalyan, who arose immediately and began to suck from the swelling. To his surprise

Kalyan found sweet mango juice and not poison, and Swami Ramdas praised his unswerving faith and self-denying love. To be willing to die for the happiness of the Beloved is true love. Such implicit faith, unfaltering love, and undivided loyalty as that of Kalyan can come to the disciple only through the grace of the Master.

ఒకరోజు స్వామి రామదాసు తన శిష్యుల భక్తిని పరీక్షించ దలిచాడు. తన శిష్యులందరినీ తన వద్దకు రమ్మని పిలిచి, 'తాను ప్రాణాంతకమైన తీవ్రమైన అనారోగ్యం' బారిన పడినట్టు నటించాడు. ముందుగానే, ఒక మామిడి పండును తన మోకాలి మీద పెట్టి, కాలు బాగా వాచినట్టు కనబడేలా దాని చుట్టూ కట్టు కట్టాడు. స్వామి రామదాసు ఆ వాపును చూపిస్తూ, అది ప్రాణాంతకమైన ఒక కణితి అని, ఎవరో ఒకరు తన మోకాలిలోని విషాన్ని నోటితో పీలిస్తే తప్ప తాను జీవించే అవకాశం లేదని తన శిష్యులకు చెప్పాడు. అంతేకాకుండా, అలా విషాన్ని పీల్చినవారు తక్షణమే మరణిస్తారని కూడా అదే సమయంలో అందరికీ స్పష్టం చేశాడు. 'తన ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి, అలా తన మోకాలి వాపు నుండి విషాన్ని పీల్చడానికి ఏ శిష్యుడైనా సిద్ధంగా ఉన్నాడా?' అని స్వామి రామదాసు ప్రశ్నించాడు. కళ్యాణ్ మినహా, మిగిలిన శిష్యులందరూ తటపటాయించారు. కళ్యాణ్ వెంటనే లేచి గురువు మోకాలి వాపు నుండి విషాన్ని పీల్చడం మొదలుపెట్టాడు. అయితే, 'అది విషం కాదని, మామిడి పండు రసమే' అని ఆశ్చర్యపోతూ గమనించాడు కళ్యాణ్. స్వామి రామదాసు, కళ్యాణ్ యొక్క అచంచలమైన విశ్వాసాన్నీ, స్వీయ-నిరాకరణతో కూడిన ప్రేమను (తన ప్రాణాలను సైతం పణంగా పెట్టగల ప్రేమను) ప్రశంసించాడు. ప్రియతముని ఆనందం కోసం మరణించడానికి సైతం సిద్ధంగా ఉండడం అనేదే నిజమైన ప్రేమ. కళ్యాణ్ కనబరచిన 'తిరుగులేని విశ్వాసాన్ని, దృఢమైన ప్రేమను, ఏకోన్ముఖమైన విధేయతను' కేవలం 'గురువు యొక్క కృప ద్వారా మాత్రమే' శిష్యుడు పొందగలడు.

Page_150

Para 150.1

Master realized by serving him

Undivided loyalty to the Master does not introduce any narrowness in the sphere of the disciple's life. To serve the Master is to serve one's own Self in every other self. The Master dwells in universal consciousness and wills universal spiritual well-being. To serve the Master is therefore to participate in his cause, which is to serve all life. While sharing in the work of the Master, the disciple may be required to be in touch with the world. But though moving in the world in accordance with the work allotted him, he is in inward contact with the Master as infinite Being. Therefore, by sharing in the work of the Master, the disciple comes closer to him and becomes an integral part of his consciousness. Serving the Master is the quickest means of realizing him.

గురువును సేవించడం ద్వారానే గురువును పొందడం సాధ్యం

గురువు పట్ల ఏకోన్ముఖమైన విధేయత, శిష్యుని జీవితంలో ఎలాంటి సంకుచితత్వాన్ని ప్రవేశపెట్టదు. గురువును సేవించడం అంటే, ప్రతి ఇతర ఆత్మలోనూ ఉండే స్వస్వరూపాన్ని సేవించడమే. గురువు విశ్వచైతన్యంతో జీవిస్తాడు; విశ్వఆధ్యాత్మిక శ్రేయస్సును అభిలషిస్తాడు. కనుక, గురువును సేవించడం అంటే, 'సకల జీవులను సేవించడం' అనే అతని కార్యంలో పాలుపంచుకోవడమే అవుతుంది. గురువు యొక్క కార్యంలో పాలు పంచుకుంటున్నప్పుడు, శిష్యుడు ప్రపంచంతో సన్నిహిత సంబంధం కలిగి ఉండాల్సి రావచ్చును. కాని, శిష్యుడు తనకు కేటాయించబడిన పనికి అనుగుణంగా ప్రపంచంలో మసలుతున్నప్పటికీ, అతడు అనంతుడైన గురువుతో ఆంతరిక సంబంధాన్ని కొనసాగిస్తూనే ఉంటాడు. కనుక, గురువు యొక్క కార్యంలో పాలుపంచుకోవడం ద్వారా శిష్యుడు గురువుకు దగ్గరౌతాడు. అంతేకాకుండా, గురువు యొక్క చైతన్యంలో

అంతర్భాగం అవుతాడు కూడా. గురువును పొందడానికి అత్యంత శీఘ్రమైన మార్గం గురువును సేవించడమే.

Para 150.2

Sharing work of Master

The service that the disciple can offer the Master is not only linked with the universal cause of humanity but is one of the most potent means of bringing the disciple nearer his spiritual goal. When the disciple's service is spontaneous, whole-hearted, selfless, and unconditional, it brings him more spiritual benefit than can ever come by any other means. Serving the Master is a joy for the disciple, even when it means an ordeal that tries his body or mind. Service offered under conditions of discomfort or inconvenience is a test of the disciple's devotion. The more trying such service becomes, the more welcome it is for the disciple. And as he voluntarily accepts physical and mental suffering in his devoted service to the Master, he experiences the bliss of spiritual fulfillment.

గురువు యొక్క కార్యంలో పాలుపంచుకోవడం

'శిష్యుడు గురువుకు అర్పించగల సేవ' గురువు చేపట్టే మానవాళి యొక్క విశ్వాత్మక కార్యానికి సంబంధించినది మాత్రమే కాకుండా, సాధకుణ్ణి అతని ఆధ్యాత్మిక గమ్యానికి సమీపంగా తీసుకువచ్చే అత్యంత శక్తివంతమైన సాధనాలలో ఒకటౌతుంది కూడా. శిష్యుని సేవ గనుక స్వతస్సిద్ధంగాను, నిండు హృదయంతోనూ, నిస్వార్థంగాను, బేషరతుగాను ఉన్నట్లయితే, అటువంటి సేవ మరే ఇతర మాధ్యమం ద్వారా వచ్చే ప్రయోజనం కంటే మిన్న యైన ప్రయోజనాన్ని చేకూర్చగలదు. గురువును సేవించడం, శిష్యుని శరీరాన్ని మరియు మనస్సును కష్టాలకు గురిచేసే అగ్ని పరీక్షయే అయినప్పటికీ, అది ఆనందదాయకమైనదే అవుతుంది. 'అసౌకర్యకరమైన, ఇబ్బందికరమైన పరిస్థితులలో సేవించడం' అనేది శిష్యుని భక్తికి ఒక పరీక్ష. అటువంటి సేవ ఎంత కఠినమైతే, శిష్యుడు అంతగా దానిని స్వాగతిస్తాడు. గురువుకు భక్తితో చేసే సేవలో శిష్యుడు శారీరకమైన, మానసికమైన బాధను స్వచ్ఛందంగా స్వీకరిస్తూ ఉన్నప్పుడు, ఆధ్యాత్మిక సాఫల్యత యొక్క ఆనందాన్ని అనుభవిస్తాడు.

Para 150.3

Allegiance to Master

If the disciple has an imperfect grasp of the true status and function of the Master, he is likely to set up a false antithesis between his own higher Self and the Master. As a consequence of this antithesis, he might create in his mind an artificial and imaginary conflict between the claims of the Master and other claims that seem legitimate. A disciple should be aware from the very beginning that the Master only requires the disciple to realize his own higher Self. In fact, the Master symbolizes this higher Self of the disciple and is none other than this higher Self, which is the same one Reality in all.

గురువు పట్ల స్వామిభక్తి (విధేయత)

శిష్యునికి గనుక గురువు యొక్క నిజ హోదా గురించి మరియు అతని విధి నిర్వహణ గురించి అసంపూర్ణమైన అవగాహన మాత్రమే ఉన్నట్లయితే, అతడు తన స్వీయ 'ఉన్నతమైన నేనుకు', గురువుకు మధ్య తప్పుడు వ్యతిరేకతను నెలకొల్పుకొనే అవకాశం ఉంటుంది. ఈ వ్యతిరేకత ఫలితంగా, 'గురువు యొక్క అధికారానికి' మరియు 'న్యాయసమ్మతమైనవి' అనిపించే ఇతర అధికారాలకు మధ్య శిష్యుడు తన మనస్సులో ఒక కృత్రిమమైన, ఊహాజనితమైన సంఘర్షణను సృష్టించవచ్చును. 'శిష్యుడు అతని ఉన్నతమైన నేనును అనుభవపూర్వకంగా తెలుసుకోవాలని మాత్రమే' గురువు కోరుకుంటాడని, ఒక శిష్యుడు మొదటినుండీ తెలుసుకోవాలి. వాస్తవానికి, గురువే 'శిష్యుని ఈ ఉన్నతమైన నేనుకు' ప్రతీక అవుతాడు. ఈ ఉన్నతమైన నేనే అందరిలో ఉండే ఒకే ఒక్క సత్యం.

Para 151.1

Thus allegiance to the Master is only another form of allegiance to one's higher Self. This does not mean, however, that merely formal allegiance to the higher Self is in any way an adequate substitute for allegiance to the Master. The disciple cannot have a clear perception of his own higher Self until he is God-realized; and often that which comes to him as his duty is really a prompting of some sanskaras interpolating themselves between the higher Self and his field of consciousness. The Master, on the contrary, is one with the higher Self and can make no mistake about right valuation.

ఆ విధంగా, 'గురువు పట్ల విధేయత' అనేది 'ఒకని ఉన్నతమైన నేను పట్ల విధేయత' కు మరొక రూపమే అవుతుంది. అయితే, ఉన్నతమైన నేను పట్ల కేవలం లాంఛనప్రాయమైన విధేయత, గురువు పట్ల విధేయతకు ఏ విధంగానైనా సరే సరియైన ప్రత్యామ్నాయం అవుతుంది అని దీని అర్థం కాదు. శిష్యుడు, భగవదనుభవం పొందేవరకు తన స్వీయ ఉన్నతమైన నేనును స్పష్టంగా గ్రహించలేడు. నిజానికి శిష్యుని ఉన్నతమైన నేనుకు మరియు అతని చైతన్య పరిధికి మధ్యలో జొరబడిన కొన్ని సంస్కారాల ప్రేరణయే అతని కర్తవ్యం అవుతుంది. అలా కాకుండా, గురువు 'ఉన్నతమైన నేను'తో ఒక్కటై ఉంటాడు కనుక 'సరియైన విలువ' కట్టడం విషయంలో అతడు తప్పు చేయలేడు.

Para 151.2

Cases of conflict

The disciple therefore must always test his own promptings by means of the standards or orders given by the Master. In the event of any conflict between the two, he should thoroughly reexamine his own ideas to discover the points wherein they might be short of perfection. Almost always a little reflection is sufficient to perceive basic harmony between the true dictates of his own higher Self and the requirements of the Master.

సంఘర్షణ ఏర్పడే సందర్భాలు

కనుక, శిష్యుడు ఎల్లప్పుడూ తనలో ఉద్భవించే ప్రేరణలను 'గురువు ఇచ్చిన ప్రమాణాలు, ఆదేశాల' నేపథ్యంలో పరీక్షించుకోవాలి. ఒకవేళ ఈ రెండింటి (తనలోని ప్రేరణకు, గురువు ఆదేశాలకు)మధ్య ఏదైనా సంఘర్షణ ఏర్పడినట్లయితే, అతడు తన ఆలోచనలను సమగ్రంగా పునఃపరిశీలన చేసి, అవి కచ్చితంగా ఏ విషయంలో పరిపూర్ణతకు తక్కువ అయ్యాయో కనుగొనాలి. తన స్వీయ ఉన్నతమైన నేను యొక్క నిజమైన ఆదేశాలకు మరియు గురువుకు కావలసిన దానికి మధ్య ప్రాథమిక సామరస్యాన్ని గ్రహించడానికి, 'చిన్నపాటి వివేచన' దాదాపు ఎల్లప్పుడూ సరిపోతుంది.

Para 151.3

If, however, on some rare occasion the disciple is unable to reconcile the two, he may be sure that he has either not properly understood the dictates of his own higher Self or that he has not properly grasped the import of his Master's requirements. In such cases the Master gives latitude to the disciple to follow his own conscience. The Master may sometimes give instructions with the intent of preparing his disciple for a higher mode of life. It is under such circumstances that the disciple finds himself confronted by an apparent and temporary variance between his own inclinations and the Master's instructions. But usually the Master does not give any instructions for which the disciple has not had inward anticipatory preparation.

అయితే, కొన్ని అరుదైన సందర్భాలలో శిష్యుడు ఈ రెండిటి మధ్య సమన్వయం సాధించలేకపోయినప్పుడు, 'తాను తన ఉన్నతమైన నేను యొక్క ఆదేశాలను సరిగా అర్థం చేసుకోలేదు లేదా గురువుకు కావలసినదానిలో అంతరార్థాన్ని సరిగా గ్రహించలేకపోయాను' అని అతడు కచ్చితంగా తెలుసుకొంటాడు. అటువంటి సందర్భాలలో, 'శిష్యుడు తన స్వీయ అంతరాత్మను అనుసరించే' స్వేచ్ఛను గురువు ప్రసాదిస్తాడు. శిష్యుణ్ణి మరింత ఉన్నత జీవన విధానానికి సంసిద్ధం చేసే ఉద్దేశంతో గురువు కొన్ని సార్లు సూచనలు చేయవచ్చును. అటువంటి పరిస్థితులలోనే, శిష్యుడు తన స్వీయ అభిరుచులకు మరియు గురువు సూచనలకు మధ్య 'బయటికి కనిపించే తాత్కాలికమైన వైరుధ్యం' ఉన్నట్టు కనుగొంటాడు. కాని, శిష్యునికి ఆంతరిక సన్నద్ధత లేని ఎలాంటి సూచనలను సాధారణంగా గురువు ఇవ్వడు.

Para 151.4

Meaning of true discipleship

The Master is supremely impersonal, and always his only concern is to remove the veils between the consciousness of the disciple and his higher Self. Therefore there can never be any real conflict between the allegiance of the disciple to his Master and his allegiance to his own higher Self. Indeed, at the end of his search the disciple discovers that the Master is none other than his own higher Self in another form. The Master in his utter impersonality and unhampered divinity is so complete that he has no desire. In relation to the disciple all he requires is that the disciple reconstitute himself in the light of the highest Truth. To become a disciple is to begin to tread the path leading toward the spiritual goal. This is the meaning of true discipleship.

నిజమైన శిష్యరికం యొక్క అర్థం

గురువు 'వ్యక్తి సంబంధం లేకుండా' అత్యుత్తమ స్థాయిలో ఉంటాడు. శిష్యుని చైతన్యానికి మరియు అతని ఉన్నతమైన నేనుకు మధ్య ఉండే ముసుగులను తొలగించడం మీద మాత్రమే గురువు యొక్క ధ్యాస నిమగ్నమై ఉంటుంది. కనుక, శిష్యుడు గురువు పట్ల చూపే విధేయతకు, అతని ఉన్నతమైన నేను పట్ల చూపే విధేయతకు నిజమైన సంఘర్షణ ఉండే అవకాశం ఎప్పుడూ ఉండదు. నిజానికి, గురువు మరొక రూపంలో ఉన్న తన ఉన్నతమైన నేను తప్ప వేరు కాదని, శిష్యుడు తన అన్వేషణ చివర్లో కనుగొంటాడు. పూర్తిగా వ్యక్తి సంబంధం లేకుండా ఉండడంలోనూ, అపరిమితమైన దివ్యత్వంలోనూ గురువు ఎంత పరిపూర్ణుడంటే, అతనికి ఏ కోరికా ఉండదు. 'అత్యున్నత సత్యం యొక్క వెలుగులో శిష్యుడు తనను తాను పునర్వ్యవస్థీకరించుకోవాలనే' శిష్యునికి సంబంధించి గురువు కోరుకుంటాడు. ఒక శిష్యునిగా అవ్వడం అంటే, ఆధ్యాత్మిక గమ్యానికి చేర్చే మార్గంలో అడుగులు వేయడమే. నిజమైన శిష్యరికం అంటే అర్థం ఇదే.

The Ways of the Masters

గురువుల కార్య విధానం

Page_153

Para 153.1

Masters ever ready to help

Masters are absolutely impersonal and universal in their consciousness, but for spiritual purposes they can limit the scope of their work and also allow their manifested personality to become the center of the aspirations of their disciples. They use personal relationships as well-defined channels to pass on their help to those aspirants who become connected with them. The Masters are always on the lookout for those who need and deserve their help, and the faintest gleams of spiritual yearnings are not overlooked by them. They foster and promote the advancement of all aspirants in multifarious ways that are unfailingly effective, although they might not necessarily be completely intelligible to others.

గురువులు సహాయం చేయడానికి ఎప్పుడూ సిద్ధంగానే ఉంటారు

గురువులు 'పరిపూర్ణంగా వ్యక్తి సంబంధం లేకుండా' ఉంటారు. వారు చైతన్యంలో మొత్తం విశ్వానికే చెంది ఉంటారు. కాని, ఆధ్యాత్మిక ప్రయోజనాల రీత్యా వారు తమ కార్య పరిధిని పరిమితం చేసుకోగలరు మరియు 'వ్యక్తరూపంలో ఉన్న తమ వ్యక్తిత్వాన్ని' వారి శిష్యుల ఆకాంక్షలకు కేంద్రంగా ఉండడానికి అనుమతిస్తారు కూడా. గురువులు తమ వ్యక్తిగత సంబంధాన్ని, తమతో అనుసంధానమై ఉన్న శిష్యులకు సహాయం అందించడానికి గాను కచ్చితమైన మాధ్యమాలుగా వినియోగిస్తారు. తమ సహాయం అవసరమైన వారి కోసం మరియు తమ సహాయాన్ని అందుకోడానికి యోగ్యులైన వారి కోసం గురువులు ఎప్పుడూ ఎదురు చూస్తూ ఉంటారు. అత్యంత బలహీనమైన ఆధ్యాత్మిక ఆకాంక్షను సైతం వారు విస్మరించరు. వారు అనేక రీతులలో, సాధకులందరి పురోగమనాన్నీ పెంచి పోషిస్తారు మరియు ప్రోత్సహిస్తారు. వారి కార్య విధానాలు ఇతరులకు అర్థం కాకపోయినప్పటికీ, అవి తిరుగులేనంతటి సమర్థవంతమైనవి.

Para 153.2

Nature of their help

The help of a Perfect Master consists in making the spiritual journey of the aspirant sure and safe, as well as in shortening the time he might otherwise take to arrive at the goal. The aspirant may go a long way through independent search, but he is unable to cross the sixth plane without the help of a Master. Even on the intermediate planes of involution of consciousness, the help of a Master is extremely valuable because he prevents the aspirant from getting stuck on the way and protects him from the pitfalls and dangers with which the spiritual path is beset. Kabir, the Perfect Master, has compared the three stages of the path to the three phases of fire. Just as first there is only smoke and no fire, then there is fire enveloped in smoke, and lastly there is only fire without smoke, so the beginnings of the path are enveloped in thick ignorance, midway there is confused perception of the goal, and finally there is realization of Truth without the slightest alloy of illusion. Since the path lies through illusions of many kinds, the aspirant is never safe without the guidance of a Master, who knows all the stages of the path and can take him through them.

వారందించే సహాయం యొక్క స్వభావం

శిష్యుని ఆద్యాత్మిక ప్రయాణాన్ని నిశ్చయంగాను మరియు సురక్షితంను సాగేలా చేయడం, 'గురువు యొక్క సహాయం లేకుండా గమ్యం వైపు చేసే ప్రయాణానికి' పట్టే సమయాన్ని తగ్గించడం, మొదలైన రూపాలలో గురువు యొక్క సహాయం ఉంటుంది. శిష్యుడు స్వంత ప్రయత్నం ద్వారా ఆధ్యాత్మిక మార్గంలో చాలా దూరం వరకు పయనించవచ్చును. కాని, గురువు యొక్క సహాయం లేకుండా ఆరవ భూమికను మాత్రం దాటలేడు. చైతన్య అంతర్ముఖ ప్రయాణంలోని మధ్యంతర భూమికలలో సైతం గురువు యొక్క సహాయం అత్యంత విలువైనదే అవుతుంది. ఎందుకంటే, సాధకుడు మార్గంలో చిక్కుకుపోకుండాను, ఆధ్యాత్మిక మార్గంలో ఎదురయ్యే ఆపదలకు, ప్రమాదాలకు గురి కాకుండాను గురువు రక్షిస్తాడు. సద్గురువైన కబీర్ మార్గంలోని మూడు దశలను అగ్ని యొక్క మూడు దశలతో పోల్చాడు. మొదట్లో అగ్ని లేకుండా పొగ మాత్రమే ఉంటుంది, తరువాత పొగచే ఆవరించబడిన అగ్ని ఉంటుంది, చివరికి పొగ లేకుండా కేవలం అగ్ని మాత్రమే ఉంటుంది. అలాగే, మార్గం యొక్క ఆరంభంలో

దట్టమైన అజ్ఞానం ఆవరించి ఉంటుంది, మార్గ మధ్యంలో గమ్యం గురించి గందరగోళంతో కూడిన అవగాహన ఉంటుంది, చివర్లో భ్రమ లేశమాత్రంగానైనా లేనట్టి సత్యానుభవం ఉంటుంది. మార్గం అనేక రకాల భ్రమల గుండా సాగుతుంది కాబట్టి, గురువు యొక్క మార్గదర్శకత్వం లేకుండా శిష్యుడెప్పుడూ సురక్షితంగా ఉండడు. గురువుకు మార్గంలో ఉండే దశలన్నీ తెలుసును కాబట్టి, శిష్యుణ్ణి ఆ దశల గుండా తీసుకువెళ్లగలడు.
Page_154

Para 154.1

Abode of delusion

Before the opening of the inner eye, the mind conceives of the goal as the Infinite; and this conception is based upon some symbolic image of infinity, such as the sky or the ocean, which suggests the idea of vastness. Although such a concept of the Infinite is clear and well defined, it has to be superseded by direct perception of the Infinite. The aspirant sees the Self directly when his inner eye of the spirit is opened. When this happens, the mind is dazed by what it sees and is no longer as clear as it was before the opening of this inner eye. Being dazed by the perception of the Self, the mind loses its capacity to think clearly and mistakes the seeing of the Self with its being actually realized. Hence comes the illusion of being at the end of the path when one is still traversing it. In Sufi terms this particular part of the path is known as ***muqam-e-afsan***, or the abode of delusion. It is in such difficult phases of the path that the Master can, through his skillful intervention, give a push to the aspirant so that he keeps on going instead of getting caught up on the way.

భ్రమ యొక్క ఆవాసం

అంతర్¬నేత్రం తెరుచుకోక ముందు, మనస్సు గమ్యాన్ని అనంతమైనదిగా ఊహించుకొంటుంది. ఈ భావన 'అనంతతకు చిహ్నాలుగా ఉండే ఆకాశం లేదా మహాసాగరం' వంటి సాంకేతికమైన ప్రతిరూపాల మీద ఆధారపడి ఉంటుంది. ఎందుకంటే అవి విస్తారతను సూచిస్తాయి కాబట్టి. అనంతం గురించిన అటువంటి భావన స్పష్టమైనదే మరియు కచ్చితమైనదే అయినప్పటికీ, అనంతం యొక్క ప్రత్యక్ష అవగాహన దాని స్థానాన్ని ఆక్రమించాలి. సాధకుడు తన అంతర్¬నేత్రాన్ని తెరచినప్పుడు, అతనిలోని జీవుడు ప్రత్యక్షంగా స్వస్వరూపాన్ని చూస్తాడు. ఇది జరిగినప్పుడు, మనస్సు తాను చూసిన దృశ్యం కలిగించే ప్రభావం కారణంగా విభ్రమకు గురవుతుంది; ఇక ఎంత మాత్రమూ, తాను అంతర్ నేత్రం తెరవక ముందు ఉన్నంత స్పష్టంగా చూడలేదు. స్వస్వరూపాన్ని చూసినంతనే విభ్రమకు గురైన మనస్సు, 'స్పష్టంగా ఆలోచించే' శక్తిని కోల్పోతుంది. తత్ఫలితంగా, స్వస్వరూప దర్శనాన్ని 'వాస్తవ భగవదనుభవంగా' పొరబడుతుంది. కనుక, ఒక వ్యక్తి మార్గంలో ఇంకనూ ప్రయాణిస్తూనే ఉన్నప్పటికీ, తాను గమ్యాన్ని చేరిపోయాననే భ్రమకు గురవుతాడు. సూఫీ పరిభాషలో, మార్గంలోని ఈ నిర్దిష్ట భాగాన్ని(మజిలీని) ముకమ్-ఏ-అఫ్సన్ లేదా భ్రమ-యొక్క-ఆవాసం అంటారు. మార్గంలో అటువంటి కష్టమైన దశలను దాటుతున్నప్పుడు, గురువు తన నైపుణ్యంతో జోక్యం చేసుకుని, సాధకుణ్ణి ముందుకు నడిపిస్తాడు. తద్వారా మార్గంలో చిక్కుకుపోవడానికి బదులు, సాధకుడు ముందుకు సాగిపోగలడు.

Para 154.2

Contribution of Master

In fact, there is danger of the aspirant being detained on each one of the inner planes, because each in its own way is very alluring and serves as a trap for the aspirant. The Master either takes the aspirant past these planes or through them without unnecessary delay. However, the aspirant has to walk his own way. The contribution of the Master consists in confirming and consolidating the previously

acquired intuitions and perceptions of the aspirant, and in precipitating his consciousness into the next stage-which, though unavoidable, is by its nature impossible for the aspirant to anticipate.

గురువు యొక్క సహాయం

వాస్తవానికి, ప్రతి భూమికలోనూ సాధకుడు పురోగమించకుండా ఆగిపోయే ప్రమాదం ఉంటుంది. ఎందుకంటే, ప్రతి భూమిక దాని సొంత ప్రలోభాలతో సాధకుణ్ణి ఆకర్షిస్తూనే ఉంటుంది కాబట్టి. గురువు, అనవసరమైన ఆలశ్యం లేకుండా సాధకుణ్ణి ఈ భూమికలను దాటించివేస్తాడు లేదా ఈ భూమికల గుండా నడిపిస్తాడు. అయితే, సాధకుడు తన రీతిలోనే నడవాల్సి ఉంటుంది. సాధకుడు గతంలో సంపాదించుకొన్న అంతరాత్మ ప్రబోధాన్ని ధృవీకరించుకోవడంలోనూ మరియు స్థిరీకరించుకోవడంలోను, అలాగే అతని చైతన్యాన్ని తరువాతి దశలోనికి ప్రవేశింపజేయడంలోనూ గురువు యొక్క సహాయం ఉంటుంది. అతని చైతన్యం అలా తరువాతి దశలోనికి ప్రవేశించడం అనివార్యమైనదే అయినప్పటికీ, దాని స్వభావం రీత్యా, దానిని ముందుగా గ్రహించడం సాధకునికి అసాధ్యమే అవుతుంది.

Para 154.3

Implicit faith

The Master uses Maya to take the disciple out of Maya; and as he is himself beyond good and evil, he may often require things that are unacceptable and even shocking to the ordinary good sense of his disciples. The best thing for the disciple to do is to follow the instructions of the Master with implicit faith, without bringing them to the bar of his limited capacity of judgment. The following famous instances illustrate this point.

తిరుగులేని విశ్వాసం

శిష్యుణ్ణి మాయనుండి బయట పడవేయడానికి, గురువు మాయనే ఉపయోగిస్తాడు. గురువు మంచి-చెడులకు అతీతుడు కాబట్టి, 'తరచూ శిష్యుని నుండి అతడు ఆశించే విషయాలు' సాధారణంగా మంచివి అనుకొనే అతని శిష్యుల భావనలకు ఆమోదయోగ్యం కాకుండాను, దిగ్భ్రాంతి కలిగించేవిగాను ఉంటాయి. తప్పొప్పులను ఎంచడంలో తనకున్న పరిమిత సామర్థ్య పరిధిలోకి 'గురువు యొక్క ఆదేశాలను' తీసుకురాకుండా, తిరుగులేని విశ్వాసంతో పాటించడమే' శిష్యుడు చేయగలిగిన అత్యంత శ్రేష్ఠమైన పని. ప్రసిద్ధమైన ఈ క్రింది ఉదాహరణలు ఈ విషయాన్ని చక్కగా వివరిస్తాయి.

Page_155

Para 155.1

There is the Koranic story of Abraham* being called upon to sacrifice his beloved son Ishmael to the Lord. When Abraham, firm in his resolve and faith, was about to slaughter Ishmael, God intervened and accepted the sacrifice of a ram as ransom for the son.

'తన ప్రియ కుమారుడైన ఇస్మాయిల్¬ను భగవంతునికి బలి ఇమ్మని' అబ్రహాం ఆదేశింపబడ్డాడని ఖురాన్¬లో ఒక కథ ఉంది. తన సంకల్పంలోనూ, దృఢనిశ్చయంలోను దృఢంగా ఉన్న అబ్రహాం తన కుమారుణ్ణి అలా బలి ఇవ్వబోతున్నప్పుడు, భగవంతుడు జోక్యం చేసుకొని 'ఇస్మాయిల్¬కు బదులు ఒక పొట్టేలును ప్రాయశ్చిత్తంగా బలి ఇవ్వడానికి' సమ్మతించాడు.

Para 155.2

When Shams-e-Tabriz ordered Maulana Jalaluddin Rumi, his disciple, to fetch wine for him, he unflinchingly complied in order to please and win the grace of his Master. At the time, the Maulana

commanded a large following of Muslim divines because of his reputation as a great theologian in the Islamic world-and wine is religiously prohibited (haram) to the Muslims. Hence it was a crucial test for the Maulana to carry a jar of wine on his shoulders through the streets, but he did it.

షామ్స్-ఏ-తబ్రీజ్ తన శిష్యుడైన మౌలానా జలాలుద్దీన్ రూమీని, తన కోసం మధ్యం తీసుకు రావలసిందిగా ఆదేశించినప్పుడు, అతడు గురువును సంతోషపరచడానికి మరియు గురువు యొక్క అనుగ్రహం పొందడానికి, ఏ మాత్రం జంకులేకుండా గురువు ఆదేశాన్ని అమలుపరిచాడు. అయితే, అప్పటికే రూమీ మహమ్మదీయ విజ్ఞాన ప్రపంచంలో ఒక గొప్ప దివ్యజ్ఞానిగా ప్రాచుర్యం పొంది ఉండడం వలన అనేకమంది మహమ్మదీయులు అతణ్ణి గురువుగా స్వీకరించి అనుసరించేవారు. అంతేకాకుండా, 'మహమ్మదీయులు మధ్యం త్రాగడం' అనేది మతపరంగా నిషేధింపబడింది కూడా. అందుచేత, మధ్యంతో నిండిన పాత్రను వీధుల గుండా తన భుజాలపై మోస్తూ తీసుకెళ్ళడం మౌలానాకు ఒక కఠినమైన పరీక్షగా పరిణమించింది. కాని రూమీ ఆ పనిని చేసి చూపించాడు.

Para 155.3

Ghausali Shah was asked by one of his Masters, who lived in a hut by the side of the river Ganges, to fill a vessel with water for drinking-but only from midstream. It was about midnight, and the river Ganges was in heavy flood because of the monsoon. The disciple hesitated at first but finally gathered courage to attempt the impossible, believing in the omniscience of the Master. No sooner had he stepped into the angry waters of the Ganges than he witnessed a wonderful transformation of the scene. Instead of surging waves and floods, the river had turned into a thin stream; and the vessel to be filled almost touched the riverbed. The disciple nearly crossed the river to the opposite bank in search of midstream.

ఘౌస్ ఆలీషా యొక్క గురువులలో ఒకడు గంగా నది తీరంలో నివసించేవాడు. ఒకసారి ఆ గురువు ఆలీ¬షాను 'తనకు ఒక పాత్రలో త్రాగునీరు తీసుకురమ్మని, అయితే ఆ పాత్రను నది మధ్యలో ప్రవహించే నీటితోనే నింపాలని ఆదేశించాడు. అది అర్ధరాత్రి సమయం. అది వర్షాకాలం కూడా కావడంతో గంగానది భారీ వరద ఉధృతితో పోటెత్తుతోంది. శిష్యుడు మొదట సంకోశించాడు. కానీ చివరికి గురువు సర్వజ్ఞత యందు విశ్వాసం ఉంచి, అసాధ్యమైన దానిని సుసాధ్యం చేసేలా ప్రయత్నించడానికి ధైర్యాన్ని కూడగట్టుకున్నాడు. అతడు ఉధృతంగా ప్రవహిస్తున్న గంగానదిలోనికి అడుగు పెట్టగానే, ఒక అద్భుతం చోటుచేసుకొంది. ఉరకలేస్తున్న కెరటాలకు మరియు వరదకు బదులు, నది ఒక సన్నని సెలయేరుగా మారిపోయింది. అయితే, పాత్రకు నది అడుగునేల తగలడంతో దానిలో నీరు నింపలేకపోయాడు. కనుక, శిష్యుడు ప్రవాహం యొక్క మధ్య భాగాన్ని వెదకుతూ నది ఆవలి ఒడ్డుకు చేరాలని ప్రయత్నించాడు.

Para 155.4

While thus occupied, the Master appeared on the scene and asked him the reason for his delay. When Ghausali Shah explained that the mid current could not be located, the Master allowed him to fill the vessel by handfuls and himself helped in the process. The Master then left the disciple on some pretext, asking him to follow immediately after filling the vessel. When Ghausali Shah returned to the hut with the vessel full of water, he was bewildered to learn from other disciples that the Master had never left the hut for a minute during his absence but was talking to them all the while about him.

అతడు అలా ప్రయత్నిస్తూ ఉన్నప్పుడు, అకస్మాత్తుగా గురువు సంఘటనా స్థలానికి వచ్చి, ఆలస్యానికి కారణమేమిటని అడిగాడు. నది యొక్క మధ్య ప్రవాహాన్ని కనుగొనలేకపోతున్నాని ఘౌస్ ఆలీ చెప్పగానే, చేతుల సహాయంతో నీరు తోడి పాత్రను నింపడానికి గురువు అనుమతించాడు; అంతేకాకుండా, తన చేతులతో నీరు తోడి పాత్రను నింపడంలో గురువు కూడా సహాయం చేశాడు.

తరువాత, పాత్రను నింపి వెంటనే రమ్మని చెప్పి ఏదో ఒక నెపం మీద గురువు శిష్యుణ్ణి వదిలిపెట్టి వెళ్లిపోయాడు. ఘౌస్ ఆలీషా నీటితో నింపిన పాత్రతో గురువు యొక్క కుటీరాన్ని చేరుకున్నాడు. తాను నదికి వెళ్ళిన తరువాత, 'గురువు కుటీరాన్ని ఒక్క క్షణంపాటు కూడా విడిచిపెట్టనేలేదని, తన శిష్యులతో మాట్లాడుతూనే ఉన్నాడని' తెలుసుకొని ఆశ్చర్యపోయాడు.

Para 155.5

Ordinary methods

These stories show how the Masters may use their powers on rare occasions to break down the ego of their disciples or help them further along the path. As a rule the Masters are very sparing in the use of their divine powers, and they never use them unless it is absolutely necessary for spiritual purposes. Ordinarily they secure their purposes through normal, mundane ways. While doing so, they not only exhibit great understanding, a keen sense of humor, unending patience, and consummate tact, but they also take great trouble to help their disciples and adjust themselves in numberless ways to whatever might be entailed by the needs of the situation.

సాధారణ పద్ధతులు

'తన శిష్యుల అహంకారాన్ని నాశనం చేయడానికి లేదా వారిని మార్గంలో మరింత ముందుకు తీసుకువెళ్లడానికి, అరుదైన సందర్భాలలో గురువులు తమ శక్తులను ఎలా ఉపయోగిస్తారో ఇటువంటి కథలు మనకు తెలియజేస్తాయి. సాధారణంగా, గురువులు తమ దైవీ శక్తులను చాలా అరుదుగానే ఉపయోగిస్తారు. కేవలం ఆధ్యాత్మిక ప్రయోజనాల కోసం అవసరమైనప్పుడు తప్ప, వారు తమ శక్తులను వినియోగించరు. సాధారణంగా, వారు సామాన్యమైన మరియు భౌతికమైన మార్గాల ద్వారానే తమ ప్రయోజనాలను నెరవేర్చుకొంటారు. అలా చేసేటప్పుడు, వారు గొప్ప అవగాహనను, గొప్ప హాస్య ప్రవృత్తిని, అంతులేని సహనాన్ని, పని పూర్తిచేయడానికి అవసరమైన నేర్పును ప్రదర్శిస్తారు. అంతేకాకుండా, వారు తమ శిష్యులకు సహాయపడడానికి మరియు పరిస్థితులకు అనుగుణంగా లెక్కలేనన్ని విధాలుగా తమను తాము సర్దుబాటు చేసుకోడానికి, చాలా కష్టపడతారు.

Page_156

Para 156.1

Story of Bahlul

Some of these points are effectively brought out by the story of the great mystic Bahlul. Bahlul wanted to contact certain notables of Persia for reasons of his own. The only way to do this was to go to the prince's party that was attended by these notables. Unfortunately Bahlul was bald-headed, and in those days no one without hair was allowed to attend a party given by the prince. The prince had lost all his hair, and to see others without hair reminded him of it and prevented him from enjoying the party. Since the prince was very sensitive on this point, no one bald was allowed to come to the party. So when bald Bahlul went to the party in his shabby clothes, he was thrown out. The party lasted for three days, however; and on the second day Bahlul borrowed some fine clothes and a wig, disguised himself, and again went to the party.

బహ్లుల్ కథ

గొప్ప మార్మిక వాది అయిన బహ్లుల్ కథ, ఈ విషయాలలో కొన్నింటిని వెలుగులోకి తెస్తుంది. బహ్లుల్, తన సొంత కారణాల రీత్యా పర్షియా దేశానికి చెందిన కొంతమంది ప్రముఖులను కలవాలనుకున్నాడు. యువరాజు ఇచ్చే విందులో పాల్గొనడానికి ఆ ప్రముఖులు హాజరైనప్పుడు, వారిని కలవడమొక్కటే దానికి ఏకైక మార్గం. దురదృష్టవశాత్తూ, బహ్లుల్¬కు బట్టతల ఉండేది.

యువరాజు ఇచ్చే విందులో పాల్గొనడానికి బట్టతల గలవారికి ఆ రోజులలో అనుమతి ఉండేది కాదు. దానికి కారణం, యువరాజు జుట్టు మొత్తం ఊడిపోయింది. జుట్టులేనివారిని చూడగానే, అతనికి తన బట్టతల గుర్తుకు వచ్చి, విందు ఆస్వాదించలేకపోయేవాడు. ఈ విషయంలో యువరాజు చాలా సున్నితంగా ప్రతిస్పందించేవాడు కనుక, బట్టతల గల వారు విందులో పాల్గొనడానికి అనుమతింపబడేవారు కాదు. బట్టతల గల బహ్లుల్ మురికిపట్టిన బట్టలలో విందుకు వెళ్ళగా, అతణ్ణి బయటకు గెంటేశారు. అయితే, ఆ విందు మూడు రోజులపాటు నడిచింది. రెండవ రోజు బహ్లుల్ మంచి బట్టలను మరియు ఒక విగ్గును కిరాయికి తెచ్చుకొని, మారువేషంలో మరొకసారి విందుకు వెళ్ళాడు.

Para 156.2

During the party no one recognized Bahlul, and in his fine clothes he made a great impression upon all the notables. He made himself so agreeable that even the prince offered him a warm welcome and invited him to sit near him. No sooner was Bahlul seated than he winked at the prince. The prince did not understand the meaning of his winking but vaguely felt that such a gesture from an illustrious man like him must mean something important. Thinking that it immediately required a suitable response, he also winked. Those who were nearby saw this exchange of winking and felt impelled to imitate them. They also winked at each other, and soon the winking spread throughout the crowd so that for five minutes the party saw nothing but winking.

విందులో బహ్లుల్ ¬ను ఎవ్వరూ గుర్తించలేదు. తన చక్కని బట్టలతో అతడు ప్రముఖులందరి మనస్సుల మీద గొప్ప ముద్ర వేశాడు. అతడు ఇతరులను ఎంతగా ఆకొట్టుకున్నాడంటే, యువరాజు సైతం అతణ్ణి సాదరంగా స్వాగతించి, తన ప్రక్కన కూర్చోమని ఆహ్వానించాడు. అలా కూర్చున్న వెంటనే బహ్లుల్, యువరాజు వైపు తిరిగి కన్ను కొట్టాడు. బహ్లుల్ కన్ను కొట్టడం వెనుక దాగిన అర్థాన్ని యువరాజు అవగాహన చేసుకోలేకపోయాడు. అయితే, అటువంటి ప్రముఖమైన వ్యక్తి చేసిన అటువంటి విన్యాసానికి ముఖ్యమైన అర్థమే ఉండి ఉంటుందనుకున్నాడు. యువరాజు వెంటనే తగినట్టుగా ప్రతిస్పందించాలని ఎంచి, తాను కూడా కన్నుకొట్టాడు. యువరాజు, బహ్లుల్ ఒకరికొకరు అలా కన్ను కొట్టుకోవడాన్ని సమీపంలో కూర్చున్నవారు చూసి, వారు కూడా దానిని తప్పనిసరిగా అనుకరించాలని భావించారు. వారు కూడా అలాగే ఒకరికొకరు కన్నుకొట్టారు. కొద్దిసేపట్లో, కన్నుకొట్టడం అనే విన్యాసం జన సమూహమంతా వ్యాపించింది. ఐదు నిమిషాలపాటు అక్కడ కన్నుకొట్టడమే కనిపించింది.

Para 156.3

Then Bahlul cried, “Stop! 0 you wise men. Why do you wink?” And the notables replied, “We are winking because you great men were winking. We only imitate you.” Then immediately Bahlul took off his wig and said, “We two are both bald. Imitate us.” The notables then went away, and on the third day they all came with shaved heads. Then Bahlul turned to the prince and said, “We two are permanently bald; these men will have to shave their heads daily in order to remain bald.” Thus through his tactful handling and sense of humor, he secured access to those whom he wanted to help.

అప్పుడు బహ్లుల్ “ఓ జ్ఞానులారా! ఆగండి! మీరు ఎందుకలా కన్ను కొడుతున్నారు?” అని అరిచాడు. దానికి ప్రముఖులు “గొప్పవారైన మీరంతా కన్నుకొడుతున్నారు కాబట్టి, మేము కూడా మిమ్మల్ని అనుకరించాము” అని బదులిచ్చారు. అప్పుడు బహ్లుల్ తన తల మీద నుండి విగ్గు తీసివేసి “మేము ఇద్దరం బట్టతల గల వాళ్ళం. మమ్మల్ని అనుకరించండి” అన్నాడు. వెంటనే ప్రముఖులంతా వెళ్ళిపోయి, మూడవ రోజు వారంతా గుండు గీయించుకుని తిరిగి వచ్చారు. అప్పుడు యువరాజు వైపు తిరిగి ”మనమిద్దరం శాశ్వతంగా బట్టతల గల వాళ్ళం. కానీ ఈ వ్యక్తులందరూ బట్టతల గలవారిగా ఉండడం కోసం ప్రతి రోజూ గుండు గీయించుకోవాల్సి ఉంటుంది” అన్నాడు బహ్లుల్. ఆ విధంగా, వ్యూహాత్మకంగానూ, హాస్య చతురతతోనూ వ్యవహరించడం

ద్వారా బహ్లుల్ 'తాను సహాయం చేయాలనుకున్నవారిని చేరుకొని వారికి సహాయం అందించేవాడు.

Page_157

Para 157.1

Dealing with failings of disciple

The Sadguru takes infinite pains to contact and win over the disciple for spiritual life. Since the progress of the disciple is secured only if his love for the Master is not allowed to dwindle, he takes every care to remove all obstacles that might be standing in the way of the wholehearted devotion of the disciple. If sometimes he is seen to humor the individual nature of the disciple, it is only to keep those obstacles from creating a serious impediment in his way. Sometimes he might even seem to feed the ego of the disciple, but all this is just allowing full scope to the ignorance of the disciple. It is only a preparation for the final extinguishing of his ego, just as animals to be offered in sacrifice are carefully nurtured before their annihilation. The Master is himself beyond good or evil and is not perturbed by the failings of the disciple. He tolerates them with unfailing patience and infinite capacity to wait, knowing full well that once the disciple gets established on the path these failings will be swiftly washed away.

శిష్యుని వైఫల్యాలతో వ్యవహరించడం

శిష్యునితో సాంగత్యం చేయడానికి మరియు అతణ్ణి ఆధ్యాత్మిక జీవితంలో ప్రవేశింపజేయడానికి సద్గురువు అనంతమైన బాధలను సహిస్తాడు. యందుండే ప్రేమ సన్నగిల్లకుండా ఉన్నప్పుడే శిష్యుని పురోగమనం సాధ్యమౌతుంది కనుక, శిష్యుని 'నిండు హృదయంతో కూడిన ఆరాధన'కు అడ్డుగా నిలిచే ఆటంకాలన్నింటినీ తొలగించడంలో గురువు అన్ని జాగ్రత్తలూ తీసుకుంటాడు. కొన్నిసార్లు గురువు, శిష్యుని వైయక్తిక స్వభావాన్ని ఆట పట్టించినట్టు కనిపించినట్లయితే, అది ఆ ఆటంకాలు అతని మార్గంలో తీవ్రమైన అవరోధంగా మారకుండా నిరోధించడానికే. కొన్నిసార్లు, గురువు శిష్యుణ్ణి పొగుడుతున్నట్టు కనిపించవచ్చును కూడా. అయితే, అదంతా శిష్యుని అజ్ఞానం పూర్తిగా బయట పడేలా చేయడానికే. బలిగా అర్పించబడే జంతువులు (బలి పశువులు), అవి అలా బలికావడానికి ముందు, చాలా జాగ్రత్తగా పోషింపబడతాయి. అలాగే శిష్యుని ఆహం అంతిమంగా తొలగిపోయేలా సిద్ధం చేయడానికే గురువు అలా చేస్తాడు. గురువు మంచికీ, చెడుకూ అతీతుడు. శిష్యుని వైఫల్యాల పట్ల అతడు చలించడు. ఒక్కసారి గనుక శిష్యుడు మార్గంలో కుదుటపడితే, ఆ వైఫల్యాలు త్వరగానే తొలగిపోతాయని గురువుకు తెలుసును కాబట్టి, అతడు ఆ వైఫల్యాలను తిరుగులేని సహనంతోనూ మరియు 'అనంతంగా నిరీక్షించి చూడగల సామర్థ్యంతోనూ' భరిస్తాడు.

Para 157.2

Once the Master is satisfied that the disciple is firmly established on the path, he is keen to cleanse the mind of the disciple of all blemishes. Often he achieves this task even at the risk of appearing ruthless, just as when a surgeon, completely disregarding the protests of the patient, is active with his knife. Ultimately the disciple cannot fail to see that all such measures are really in his interest. Therefore he is never pushed away from his Master but is drawn closer to him in the very process of the cleansing that might have appeared irksome or painful.

శిష్యుడు మార్గంలో స్థిరపడ్డాడని గురువు సంతృప్తి పడిన తరువాత, శిష్యుని మనస్సు నుండి అన్ని రకాల దోషాలను తొలగించి, ప్రక్షాళన చేయడానికి పూనుకుంటాడు. ఈ పనిని సాధించడానికి, గురువు అవసరమైతే 'తాను క్రూరుడిగా కనిపించే ప్రమాదాన్ని' సైతం లెక్కచేయడు. 'శస్త్ర చికిత్స చేసే వైద్యుడు సంబంధిత రోగి యొక్క నిరసనలను ఎలా అయితే పూర్తిగా విస్మరించి శస్త్ర చికిత్సకు పూనుకుంటాడో, అలా అన్నమాట. చివరికి, 'గురువు యొక్క అటువంటి చర్యలన్నీ తన మంచి కోసమేనని' శిష్యుడు

తప్పనిసరిగా తెలుసుకోగలుగుతాడు. కనుక, ప్రక్షాళన ప్రక్రియలో, అది ఇబ్బందికరంగానూ మరియు బాధాకరంగానూ కనిపించినప్పటికీ, శిష్యుడు గురువుకు మరింత దగ్గరవుతాడు. అంతేకాని అతడెన్నడూ గురువు నుండి దూరంగా నెట్టివేయబడడు. (భావం: శిష్యుడు మార్గంలో స్థిరపడ్డాడని సంతృప్తి పడిన తరువాత, శిష్యుని మనస్సు నుండి అన్ని రకాల దోషాలను ప్రక్షాళన చేయడానికి గురువు పూనుకుంటాడు. అవసరమైతే, 'తనను క్రూరుడు అనుకునే ప్రమాదాన్ని' సైతం గురువు లెక్కచేయడు. ఒక సర్జన్ రోగి యొక్క నిరసనలను ఎలా అయితే పూర్తిగా విస్మరించి సర్జరీకి పూనుకుంటాడో అలా అన్నమాట. గురువు చర్యలన్నీ తన మంచి కోసమేనని అంతిమంగా, శిష్యుడు తప్పనిసరిగా తెలుసుకుంటాడు. కనుక, ప్రక్షాళన ప్రక్రియలో, అది ఇబ్బందికరంగానూ మరియు బాధాకరంగానూ కనిపించినప్పటికీ, శిష్యుడు గురువుకు మరింత దగ్గరవుతాడు. అంతేకాని ఎప్పుడూ గురువు శిష్యుణ్ణి దూరంగా నెట్టివేయడు.

Para 157.3

Help through praise

The usual method of the Master, however, is as sweet and agreeable for the disciple as it is effective. The Master is very pleased when the disciple shows any real progress in the spiritual life. By conferring well-merited praise on the disciple, he confirms in him the spiritual qualities he is in the process of realizing and arouses in him the confidence that will enable him to cope with any situation. The glow of noble emotion, a gesture of self-denial, a heroic sacrifice, or an incident revealing extraordinary patience or love or faith-any one of these is sufficient to make the Master happy and evoke his approbation. The usual method of the Master to encourage the good qualities in the disciple is plain and unconcealed appreciation of his attainments. The disciple soon begins to value the Master's approval and delights in it more than in anything else. He is ready to resist the greatest of temptations and undergo the most trying ordeals, which would otherwise have seemed impossible to him, if only he knows that this will make the Master happy.

ప్రశంసించడం ద్వారా సహాయం చేయడం

అయితే, గురువు అనుసరించే సాధారణ కార్య విధానం ఎంత సమర్ధవంతంగా ఉంటుందో, అంత మధురంగానూ మరియు సమ్మతంగానూ కూడా ఉంటుంది. శిష్యుడు ఆధ్యాత్మిక జీవితంలో ఏదో విధమైన నిజ పురోగతిని కనబరచినట్లయితే, గురువు ఎంతగానో సంతోషిస్తాడు. గురువు శిష్యుని మీద యోగ్యమైన ప్రశంసను కురిపించినప్పుడు, శిష్యుడు పొందబోతున్న ఆద్యాత్మిక గుణాలను అతనిలో ధృవీకరిస్తాడు. అంతేకాకుండా, 'ఏ పరిస్థితినైనా సరే తట్టుకునే సామర్థ్యాన్ని ఇచ్చే ఆత్మవిశ్వాసాన్ని' అతనిలో తట్టి లేపుతాడు. గురువు సంతోషించేలా చేయడానికి మరియు ఆయన ఆమోదం పొందడానికి, శిష్యుడు వీటిలో ఏదైనా ఒకటి చేస్తే సరిపోతుంది – 1. ఉదాత్తమైన భావోద్వేగం యొక్క ఒక మెరుపు, 2. 'ఆత్మ-తిరస్కారాన్ని' సూచించే ఒక చర్య మరియు 3. 'ఒక వీరోచితమైన త్యాగాన్ని లేదా అసాధారణమైన సహనాన్ని, ప్రేమను లేదా విశ్వాసాన్ని వెల్లడిచేసే ఏదైనా ఒక సంఘటన'. శిష్యునిలో మంచి గుణాలను ప్రోత్సహించడానికి, 'శిష్యుడు సాధించిన విజయాలను సరళంగాను మరియు దాపరికంలేకుండాను ప్రశంసించడమే' గురువు అనుసరించే సాధారణ కార్య విధానంగా ఉంటుంది. శిష్యుడు త్వరలోనే గురువు యొక్క ప్రశంసకు విలువనివ్వడం ప్రారంభిస్తాడు; మిగిలిన ఏ విషయం కంటే కూడా గురువు ప్రశంసలోనే ఎక్కువ ఆనందాన్ని పొందుతాడు. గురువును సంతోషపెట్టగలనని తెలిసినట్లయితే, 'మరే సందర్భంలోనైనా సరే అసంభవం అనిపించే అత్యంత గొప్ప ప్రలోభాలను సైతం ప్రతిఘటించడానికి మరియు అతి తీవ్రమైన పరీక్షలకు సైతం లోనుకావడానికి' అతడు సన్నద్ధమౌతాడు.

Para 158.1

Solution of all problems

Since the Master is, for the aspirant, a symbol of the supreme Self in all, the problem of true adjustment to the Master appears to him to be the same as realizing his own inner divinity and arriving at true adjustment with all other forms of the supreme Self. Through his allegiance to the Master, the aspirant achieves conscious appreciation of the fundamental unity of all these problems. From the psychological point of view, he is in a position to tackle them not as separate problems but as aspects of one problem. Thus he can arrive at true integration, which is different from a temporary compromise between conflicting claims. In order to help the disciple achieve this difficult task, the Master has to become the nucleus of all the spiritual idealism of the aspirant, because intensive concentration of mental energy is necessary if the aspirant is to break through the many barriers that lie between him and his goal.

అన్ని సమస్యలకు పరిష్కారం

సాధకునికి సబంధించినంతవరకు, 'అందరిలో ఉండే అత్యున్నత స్వస్వరూపానికి గురువే ప్రతీక' కాబట్టి, గురువుతో నిజమైన సర్దుబాటు సాధించడం అంటే, 'తన స్వీయ ఆంతరిక దివ్యత్వాన్ని అనుభవపూర్వకంగా పొందడంతో సమానం అవుతుంది, నతేకాకుండా ఆ అత్యున్నత స్వస్వరూపం యొక్క ఇతర రూపాలన్నింటితో సర్దుబాటు చేసుకోవడంతోనూ సమానం అవుతుంది. గురువు పట్ల విధేయత ద్వారా, ఈ సమస్యలన్నీ మౌలికంగా ఒక్కటే అని సాధకుడు ఎరుకతో తెలుసుకొంటాడు. మానసిక దృష్టితో చూసినట్లయితే, వాటిని వేర్వేరు సమస్యలుగా కాకుండా, ఒకే సమస్య యొక్క విభిన్న అంశాలుగా ఎదుర్కోగల స్థితిలో అతడు ఉంటాడు. ఆ విధంగా, అతడు నిజమైన ఏకీకరణను సాధించగలడు. 'ఒకదానితో ఒకటి సంఘర్షణ పడే అధికారాల మధ్య తాత్కాలికమైన రాజీని సాధించడం' కంటే అది భిన్నమైనది. ఈ కష్టమైన పనిని సాధకుడిచేత సాధింపజేయాలంటే, గురువు సాధకుని ఆధ్యాత్మిక ఆదర్శాలన్నింటికీ కేంద్ర బిందువు అయి తీరాలి. ఎందుకంటే, శిష్యునికి మరియు శిష్యుని గమ్యానికి మధ్యలో ఉండే అనేక ఆటంకాలను అధిగమించడానికి మానసిక శక్తిని శిష్యుడు తీవ్రంగా కేంద్రీకరించాల్సిన అవసరం ఉంటుంది కాబట్టి.

Para 158.2

Supreme claim of one's own Master

The supreme claim of the Master cannot be challenged or limited even by the spontaneous reverence that the disciple is bound to feel for Masters other than the one who has accepted him. All Perfect Masters are one in their consciousness, and it is absurd to imagine any grades between them. Though one Master is not greater than another, the disciple must, for his own purposes, place the claim of his own Master over and above the claims of other Masters-until he transcends the domain of duality and realizes the unity of all life. Mental energy would be dissipated unless there arose a supremely imperative claim among the many conflicting claims of life.

ఒక శిష్యుని మీద అతని సొంత గురువుకు ఉండే అత్యున్నతమైన అధికారం

శిష్యుని జీవితం మీద గురువు యొక్క అత్యున్నతమైన అధికారాన్ని ఎవరూ సవాలు చేయలేరు. శిష్యుడు, తనను శిష్యునిగా స్వీకరించిన గురువుకే కాకుండా, ఇతర గురువుల పట్ల కూడా స్వతస్సిద్ధమైన గౌరవాన్ని తప్పనిసరిగా చూపాల్సి ఉంటుంది. అటువంటి గురువులు సైతం సొంత గురువు యొక్క అత్యున్నత అధికారాన్ని సవాలు చేయలేరు. సద్గురువులందరూ చైతన్యంలో ఒక్కటే. వారి మధ్య స్థాయిలను ఊహించడం అసంబద్ధమే అవుతుంది. ఒక గురువు మరొక గురువుకంటే గొప్పవాడు కాకపోయినప్పటికీ, శిష్యుడు ఇతర గురువుల అధికారాల కంటే, తన సొంత గురువు యొక్క అధికారాన్నే పై స్థాయిలో ఉంచాలి.

శిష్యుడు ద్వంద్వం యొక్క పరిధిని దాటి, సమస్త జీవుల ఏకత్వాన్ని అనుభవపూర్వకంగా తెలుసుకొనేవరకు ఇది కొనసాగాలి. జీవితంలో 'ఒకదానితో ఒకటి సంఘర్షణ పడే అనేక అధికారాలలో' ఒక అధికారం అత్యంత ప్రధానమైనది కాకపోయినట్లయితే, మానసిక శక్తి చెల్లాచెదురైపోతుంది.

Para 158.3

Exclusive concentration upon one Master is therefore usually indispensable for the gathering up of the dispersed mental energy of the disciple. In very rare cases, owing to special circumstances, the Masters themselves might decide to share the spiritual work in relation to a particular disciple. There are therefore exceptional cases of disciples who have had to affiliate themselves to two or more Masters. This is an exception rather than the rule; and where there are more Masters than one, they arrange the distribution of their work so carefully that they do not set up any conflict of claims.

అందువల్ల, చెల్లాచెదురైపోయిన శిష్యుని మానసిక శక్తిని తిరిగి సమీకరించాలంటే, ఒకే గురువు మీద ప్రత్యేకమైన ఏకాగ్రత చూపించడం సాధారణంగా అనివార్యమౌతుంది. చాలా అరుదైన సందర్భాలలో, ప్రత్యేక పరిస్థితుల రీత్యా, ఒక శిష్యునికి సంబంధించి నిర్వహించవలసిన ఆధ్యాత్మిక కార్యాన్ని గురువులు పంచుకోవాలని స్వయంగా నిర్ణయించుకోవచ్చును. కనుక, 'ఇద్దరు లేదా అంతకంటే ఎక్కువ మంది గురువులతో అనుబంధం ఏర్పరచుకోవలసిన అసాధారణ సందర్భాలు కొంతమంది శిష్యులకు రావచ్చును. ఇది ఒక నియమం కాదు, ఒక మినహాయింపు మాత్రమే; ఒకరి కంటే ఎక్కువ గురువులు ఉన్నప్పుడు, ఆ గురువులు తమ పనిని పంచుకొనేటప్పుడు, తమ అధికారాల మధ్య సంఘర్షణ లేకుండా జాగ్రత్త పడతారు.

The Nature of the Ego and Its Termination: Part I

అహం యొక్క స్వభావం మరియు దానిని అంతమొందించడం: భాగం I

The Ego as the Center of Conflict

సంఘర్షణకు అహమే కేంద్రం

Page_160

Para 160.1

Origin of Ego

In the prehuman stage consciousness has experiences, but these experiences are not explicitly brought into relation with a central "I." For example, a dog may get angry, but it does not continue to feel "I am angry." Even in this case we find that the dog learns through some experiences and thus bases the action of one experience on another; but this action is a result of a semi-mechanical tension of connected imprints, or sanskaras. It is different from the intelligent synthesis of experiences that the development of "I''-consciousness makes possible. The first step in submitting the working of isolated impressions to intelligent regulation consists in bringing them all into relation with the center of consciousness, which appears as the explicit limited ego. The consolidation of ego-consciousness is most clear and defined from the beginning of human consciousness.

అహం యొక్క మూలం

మానవునికి ముందుండే దశలలో కూడా చైతన్యం అనుభవాలు పొందుతుంది. కాని, ఈ అనుభవాలు ఒక కేంద్రీయమైన

"నేను" తో స్పష్టమైన సంబంధాన్ని ఏర్పరచుకోవు. ఉదాహరణకు, ఒక కుక్కకు కోపం రావచ్చును. కాని, అది "నాకు కోపంగా ఉంది" అనే భావనను కొనసాగించదు. అయితే, ఈ సందర్భంలో కూడా, కుక్క కొన్ని అనుభవాల ద్వారా నేర్చుకొంటుందని, ఆ విధంగా అది 'ఒక అనుభవానికి సంబంధించిన చర్యకు' మరొక అనుభవానికి సంబంధించిన చర్యను ఆధారం చేసుకొంటుందని మనం గమనించవచ్చును. అయితే, సంబంధిత ముద్రలు లేదా సంస్కారాల పర్యవసానమైన 'పాక్షికంగా యాంత్రికమైన బిగువు' యొక్క ఫలితమే ఈ చర్య. ఈ చర్య, "నేను" అనే చైతన్యం అభివృద్ధి చెందినప్పుడు సుసాధ్యం అయ్యే 'అనుభవాల తెలివైన విశ్లేషణకు భిన్నంగా ఉంటుంది. 'ఆ సంస్కారాలన్నింటినీ చైతన్య కేంద్రంతో-ఇదే స్పష్టమైన పరిమిత అహంగా వ్యక్తమౌతుంది-సంబంధంలోనికి తీసుకురావడం' అనేది 'సంస్కారాలు వేర్వేరుగా పనిచేయడం' అనే ప్రక్రియను ఒక తెలివైన నియంత్రణకు సమర్పించడానికై వేసే మొదటి అడుగు అవుతుంది. మానవ చైతన్యం యొక్క ఆరంభం నుండీ కూడా 'అహం తోడైన చైతన్యం యొక్క ఏకీకరణ' చాలా స్పష్టంగా ఉంటుంది మరియు చాలా స్పష్టంగా నిర్ధారించబడుతుంది కూడా.

Para 160.2

Formation of ego

Human consciousness would be nothing more than a repository for the accumulated imprints of varied experiences if it did not also contain the principle of ego-centered integration, which expresses itself in the attempt to organize and understand experience. The process of understanding experience implies the capacity to hold different bits of experiences together as parts of a unity and the capacity to evaluate them by their being brought into mutual relationships. The integration of the opposites of experience is a condition of emancipating consciousness from the thralldom of diverse compulsions and repulsions, which tend to dominate consciousness irrespective of valuation. The early attempts to secure such integration are made through the formation of the ego as its base and center.

అహం ఎలా ఏర్పడుతుంది?

మానవ చైతన్యం గనుక, 'అహాన్ని కేంద్రంగా చేసుకొని అనుభవం యొక్క పరస్పర వ్యతిరేకతల మధ్య సమన్వయాన్ని సాధించడం' అనే మూల సూత్రాన్ని తనలో ఇముడ్చుకొని ఉండకపోయినట్లయితే, అది కేవలం వివిధ అనుభవాల ద్వారా ప్రోగుపడిన సంస్కార ముద్రలను నిల్వ ఉంచడానికి పనికొచ్చే ఒక భాండాగారం మాత్రమే అయి ఉండేది. అనుభవాన్ని క్రమబద్ధీకరించి ఒక పద్ధతిలో పెట్టి అవగాహన చేసుకోడానికి చేసే ప్రయత్నంలో, ఈ మూల సూత్రమే (అహాన్ని మూలకేంద్రంగా చేసుకోవడం) తనను తాను వ్యక్తపరచుకుంటుంది. 'అనుభవాన్ని అవగాహన చేసుకొనే ప్రక్రియ' ఈ క్రింది వాటిని సూచిస్తుంది: 1. వేర్వేరుగా ఉండే విభిన్న అనుభవాలను ఒకే ఒక్క అనుభవం యొక్క భాగాలుగా కలిపి ఉంచగల సామర్థ్యం 2. వాటి మధ్య పరస్పర సంబంధాన్ని ఏర్పరచడం ద్వారా వాటి విలువను అంచనా వేసే సామర్థ్యం. 'అనుభవం యొక్క పరస్పర వ్యతిరేకాలను ఏకీకృతం చేయడం' అనగా విలువల మదింపుతో సంబంధం లేకుండా చైతన్యాన్ని తమ అధీనంలో ఉంచుకొనే 'నిర్బంధాలు మరియు వికర్షణలు' అనే దాస్యం నుండి చైతన్యానికి విముక్తిని ప్రసాదించే పరిస్థితియే. ఈ అహాన్ని మూలాధారంగాను, కేంద్రంగాను చేసుకోవడం ద్వారానే, అనుభవం యొక్క పరస్పర వ్యతీరేకాలను అలా సమైక్యం చేయడానికి ప్రారంభ ప్రయత్నాలు మొదలవుతాయి.

Page_161

Para 161.1

Ego arises to fulfill need

The ego emerges as an explicit and unfailing accompaniment to all the happenings of mental life in order to fulfill a certain need. The part played by the ego in human life may be compared to the function of ballast in a ship. The ballast in a ship keeps it from oscillating too much. Thus mental energy would be caught up endlessly in the multitudinous mazes of dual experience and would all be wasted and dissipated if there were no provisional nucleus. The ego takes stock of all acquired experience and binds together the active tendencies born of the relatively independent and loose instincts inherited from animal consciousness. The formation of the ego serves the purpose of giving a certain amount of stability to conscious processes and also secures a working equilibrium, which makes for a planned and organized life.

ఒక నిర్దిష్టమైన అవసరాన్ని తీర్చడానికే అహం పుడుతుంది

ఒక నిర్దిష్టమైన అవసరాన్ని తీర్చడానికే, మానసిక జీవితంలో సంభవించే సంఘటనలన్నింటికీ స్పష్టమైన మరియు తిరుగులేని ఒక తోడుగా ఉండానికి అహం పుడుతుంది. మానవ జీవితంలో అహం పోషించే పాత్రను 'ఓడ నిలకడగా (అటూ ఇటూ పొర్లకుండా) ఉండడానికై వేసే బరువు'తో పోల్చవచ్చును. ఓడలో అలా 'పడికట్టు బరువు' ఉంచడం వలన ఓడ ఎక్కువగా ఊగిసలాడకుండా ఉంటుంది. ఆ విధంగా మానసిక శక్తి, 'ద్వంద్వానుభవం యొక్క నానావిధమైన చిక్కులలో' అంతులేకుండా పట్టుబడిపోతుంది, మరియు ప్రస్తుతానికి ఉపయోగపడే (తాత్కాలికమైన) ఏదేని ఒక కేంద్రకం లేకపోయినట్లయితే మానసిక శక్తి వృధా అయిపోతాయి, చెదిరిపోతాయి కూడా. అహం, తాను పొందిన మొత్తం అనుభవాన్ని పరిశీలిస్తుంది మరియు జంతు చైతన్యం నుండి వారసత్వంగా సంక్రమించిన 'సాపేక్షంగా స్వతంత్రమైనవి మరియు ఎట్టి నియంత్రణ లేనివి' అయిన సహజ జ్ఞానం నుండి పుట్టిన చురుకైన వైఖరులను ఒక చోట బంధించి ఉంచుతుంది. 'ఎరుకతో కూడిన ప్రక్రియలకు కొంత మేర స్థిరత్వాన్ని చేకూర్చడం' అనే ప్రయోజనాన్ని అహం యొక్క రూప కల్పన నెరవేరుస్తుంది. అంతేకాకుండా, ప్రణాళికాబద్ధమైన మరియు వ్యవస్థీకృతమైన జీవనాన్ని సుసాధ్యం చేసే 'విధి నిర్వహణలో సమతుల్యత'ను సాధిస్తుంది.

Para 161.2

Necessary evil

It would be a mistake, therefore, to imagine that the arising of the ego is without any purpose. Though it arises only to vanish in the end, it does temporarily fulfill a need that could not have been ignored in the long journey of the soul. The ego is not meant to be a permanent handicap, since it can be transcended and outgrown through spiritual endeavor. But the phase of ego formation must nevertheless be looked upon as a necessary evil, which has to come into existence for the time being.

అవసరమైన కీడు

కనుక, అహం పుట్టుకురావడం వలన ఎలాంటి ప్రయోజనం ఉండదని అనుకోవడం ఒక పొరపాటే అవుతుంది. అంతిమంగా అదృశ్యమవ్వడానికి మాత్రమే అహం పుట్టినప్పటికీ, అది ఆత్మ యొక్క సుదీర్ఘమైన ప్రయాణంలో విస్మరించజాలని ఒక అవసరాన్ని, తాత్కాలికంగానైనా సరే, నెరవేరుస్తుంది. ఆధ్యాత్మిక ప్రయత్నం ద్వారా అహాన్ని అధిగమించవచ్చును కాబట్టి అహం, శాశ్వతమైన ఒక వైకల్యంగా ఉండడానికే ఉద్దేశింపబడినది కాదు. అయితే, తాత్కాలికంగా అస్తిత్వం పొందిన ఈ అహం రూపుదాల్చే దశను 'అవసరమైన ఒక కీడుగానే' తప్పనిసరిగా చూడాలి.

Para 161.3

Ego creates divisions and separation

The ego thus marks and fulfills a certain necessity in the further progress of consciousness. However,

since the ego takes shelter in the false idea of being the body, it is a source of much illusion, which vitiates experience. It is of the essence of the ego that it should feel separate from the rest of life by contrasting itself with other forms of life. Thus, though inwardly trying to complete and integrate individual experience, the ego also creates an artificial division between external and internal life in the very attempt to feel and secure its own existence. This division in the totality of life cannot but have its reverberations in the inner individual life over which the ego presides as a guiding genius.

అహం విభజనలను మరియు వేర్పాటును సృష్టిస్తుంది

ఆ విధంగా, 'చైతన్యం యొక్క తదుపరి పురోగమనంలో అహం ఒక నిర్దిష్టమైన అవసరాన్ని' సూచిస్తుంది మరియు దానిని నెరవేరుస్తుంది. అయితే, అహం 'తాను శరీరాన్నే' అనే తప్పుడు భావనలో ఆశ్రయం పొందుతుంది కాబట్టి, అది మరింత భ్రాంతికి మూలం అవుతుంది. ఆ కారణంగా అనుభవం వక్రీకరింపబడుతుంది. ఇతర జీవులతో అలా విభేదించడం ద్వారా, 'తాను ఇతర జీవులనుండి వేరు అని భావించడం' అనేది అహం యొక్క సారాంశం. ఆ విధంగా, వ్యక్తిగత అనుభవాన్ని పూర్తి చేయడానికి మరియు సమన్వయం చేయడానికి అంతర్గతంగా ప్రయత్నిస్తున్నప్పటికీ, అహం 'తన స్వీయ అస్తిత్వాన్ని అనుభూతి పొందుతూ దానిని సురక్షితం చేసుకునే' ప్రయత్నంలోనే అది బాహ్యమైన మరియు అంతర్గతమైన జీవితాల మధ్య కృత్రిమమైన విభజనను సృష్టిస్తుంది. మార్గదర్శక మేధావిగా అహం అధ్యక్షత వహించే 'ఆంతరిక వైయక్తిక జీవితంలో' మొత్తం జీవితంలో ఏర్పడిన ఈ విభజన, తప్పనిసరిగా ప్రతిధ్వనులను సృష్టిస్తుంది.

Page_162

Para 162.1

Ego becomes source of conflicts

While always striving to establish unity and integration in experience, the ego can never realize this objective. Though it establishes a certain kind of balance, this balance is only provisional and temporary. The incompleteness of its attainments is evident from the internal conflict that is never absent as long as experience is being faced from the point of view of the ego. From moment to moment the mind of man is passing through a series of conflicts. The minds of great and distinguished persons as well as the minds of common people are seen to be harassed by conflicting desires and tendencies. Sometimes the conflict the mind is faced with is so acute that the person concerned yields to the pressures, and there is either a partial or total derangement of the mind. There is really no vital difference between the normal and the so-called abnormal individual. Both have to face the same problems; but the one can more or less successfully solve his problems, and the other cannot solve them.

అహం, సంఘర్షణలకు మూలం అవుతుంది

'అనుభవంలో ఏకత్వాన్నీ మరియు సమన్వయాన్నీ స్థాపించడానికే' అహం ఎల్లప్పుడూ ప్రయత్నిస్తున్నప్పటికీ, అహం ఆ ఆశయాన్ని ఎప్పటికీ సాధించలేదు. అహం ఒక నిర్దిష్ట రకానికి చెందిన సమతుల్యతను స్థాపించినప్పటికీ, అటువంటి సమతుల్యత వర్తమానానికి మాత్రమే సంబంధించినదే మరియు తాత్కాలికమైనదే అవుతుంది. అనుభవాన్ని, అహం యొక్క దృష్టి కోణం నుండి చూస్తున్నంత వరకు, 'ఎప్పటికీ కొనసాగే అంతర్గత సంఘర్షణ' అహం సాధించిన విజయంలోని అసంపూర్ణతను స్పష్టం చేస్తూనే ఉంటుంది. క్షణక్షణానికీ మానవుని మనస్సు సంఘర్షణ పరంపర గుండా సాగుతూనే ఉంటుంది. గొప్పవారు మరియు ప్రసిద్ధి చెందిన వ్యక్తుల మనస్సులతో పాటు సామాన్య మానవుల మనస్సులు సైతం, పరస్పరం సంఘర్షించుకునే కోరికలు మరియు వైఖరుల చేత వేధింపబడుతున్నట్టు కనిపిస్తాయి. కొన్నిసార్లు, మనస్సు ఎదుర్కొనే ఈ సంఘర్షణ ఎంత తీవ్రంగా

ఉంటుందంటే, సంబంధిత వ్యక్తి ఒత్తిడికి లొంగిపోతాడు. అంతేకాకుండా, అది పాక్షికంగా గాని లేదా పూర్తిగా గాని మానసిక వైకల్యానికి దారి తీయవచ్చును కూడా. నిజానికి, సామాన్యమైన వ్యక్తికీ మరియు అసామాన్యమైన వ్యక్తిగా పిలువబడే వానికీ మధ్య ఎలాంటి కీలక వ్యత్యాసం ఉండదు. ఇద్దరూ ఒకే విధమైన సమస్యలను ఎదుర్కోవలసి ఉంటుంది; అయితే, ఒకడు తన సమస్యలను ఇంచుమించు విజయవంతంగా పరిష్కరించుకోగలుగుతాడు, మరొకడు వాటిని అలా పరిష్కరించుకోలేక పోతాడు.

Para 162.2

False valuation

The ego attempts to solve its inner conflicts through false valuations and wrong choices. It is characteristic of the ego that it takes all that is unimportant as important and all that is important as unimportant. Thus, although power, fame, wealth, ability, and other worldly attainments and accomplishments are really un-important, the ego takes delight in these possessions and clings to them as “mine.” On the other hand, true spirituality is all-important for the soul, but the ego looks upon it as unimportant.

తప్పుడు మదింపు (దేని విలువ ఎంతో తెలుసుకోలేకపోవడం)

అహం, తన అంతర్గత సంఘర్షణలను ‘తప్పుడు మదింపు ద్వారాను మరియు తప్పుడు ఎంపికల ద్వారాను’ పరిష్కరించుకోడానికి ప్రయత్నిస్తుంది. ‘అప్రధానమైన విషయాలన్నింటినీ ముఖ్యమైనవిగా తీసుకోవడం, ముఖ్యమైన విషయాలన్నింటినీ అప్రధానమైనవిగా తీసుకోవడం’ అనేది అహం యొక్క లక్షణం. ఆ విధంగా ‘అధికారం, కీర్తి, సంపద, సామర్థ్యం మరియు ఇతర ప్రాపంచిక సంపాదనలు నిజానికి ముఖ్యమైనవి కానప్పటికీ, అహం వీటిలో ఆనందాన్ని పొందుతుంది మరియు వాటిని “నావి” అనుకొంటూ వాటికి అంటిపెట్టుకుని ఉంటుంది కూడా. మరో ప్రక్క, నిజమైన ఆధ్యాత్మికత ఆత్మకు అన్ని విధాలా ముఖ్యమైనది. కాని అహం దానిని అప్రధానమైనదిగా పరిగణిస్తుంది.

Para 162.3

For example, if a person experiences some bodily or mental discomfort while doing work of spiritual importance, the ego steps in to secure the unimportant bodily or mental comfort, even at the cost of giving up the really important spiritual work. Bodily and mental comfort, as well as other worldly attainments and accomplishments, are often necessary; but they are not therefore important. There is a world of difference between necessity and importance. Many things come to the ego as being necessary, but they are not in themselves important. Spirituality, which comes to the ego as being unnecessary, is really important for the soul. The ego thus represents a deep and fundamental principle of ignorance, which is exhibited in always preferring the unimportant to the important.

ఉదాహరణకు, ఒక వ్యక్తి ఆధ్యాత్మికంగా ప్రాముఖ్యత కలిగిన ఒక కార్యాన్ని చేపట్టినప్పుడు, అతడు శారీరకమైన మరియు మానసికమైన అసౌకర్యానికి లోనైతే, ‘నిజంగా ముఖ్యమైన ఆధ్యాత్మిక కార్యాన్ని’ విడిచిపెట్టి, అప్రధానమైన శారీరక మరియు మానసిక సుఖాన్ని పొందే దిశగా అహం అడుగులు వేస్తుంది. శారీరకమైన మరియు మానసికమైన సుఖం, అలాగే ఇతర ప్రాపంచిక విజయాలు తరచూ అవసరమే కావచ్చును; అయినా, ఆ కారణంగా అవి ముఖ్యమైనవి అయిపోవు. అవసరానికీ, ముఖ్యమైనదానికీ మధ్య విపరీతమైన వ్యత్యాసం ఉంది. అహం దృష్టిలో చాలా విషయాలు అవసరం అవుతాయి, కాని వాటంతట అవి ముఖ్యమైనవి కావు. అహానికి అనవసరంగా తోచే ఆధ్యాత్మికత, ఆత్మకు నిజంగా ముఖ్యమైనది అవుతుంది. ఆ విధంగా, ‘లోతైన మరియు ప్రాథమికమైన అజ్ఞానం’ అనే సూత్రానికి అహం ప్రాతినిధ్యం వహిస్తుంది. ఎప్పుడూ, ముఖ్యమైనదానిని విడిచిపెట్టి, అప్రధానమైన దానిని కోరుకోవడంలో ఈ ‘అజ్ఞానం’ అనే సూత్రం బహిర్గతమౌతూ ఉంటుంది.

Para 163.1

Conflicts solved through true valuation

The mind rarely functions harmoniously because it is mostly guided and governed by forces in the subconscious. Few persons take the trouble to attain mastery over these hidden forces that direct the course of mental life. The elimination of conflict is possible only through conscious control over the forces in the subconscious. This control can be permanently attained only through the repeated exercise of true valuation in all the cases of conflict presented to the mind.

నిజమైన మదింపు ద్వారా (విలువైనది ఏదో తెలుసుకోవడం ద్వారా) సంఘర్షణలు పరిష్కరింపబడతాయి

మనస్సు అరుదుగానే సామరస్యపూరకంగా పనిచేస్తుంది. దానికి కారణం, మనస్సు ఎక్కువగా ఉపచైతన్యంలో ఉండే శక్తుల చేత నియంత్రించబడుతుంది కాబట్టి. మానసిక జీవితం యొక్క గమనాన్ని నిర్దేశించే ఈ అజ్ఞాత శక్తుల మీద గెలుపు సాధించడం కోసం అతికొద్ది మంది మాత్రమే కృషి చేస్తారు. ఉప చైతన్యంలో ఉండే శక్తుల మీద ఎరుకతో కూడిన నియంత్రణను సాధించడం ద్వారా మాత్రమే సంఘర్షణను తొలగించడం సాధ్యం అవుతుంది. మనస్సులో ఉద్భవించే సంఘర్షణలన్నింటి విషయంలోనూ, పదే పదే నిజమైన మదింపును చేయడం ద్వారా మాత్రమే, ఈ నియంత్రణను శాశ్వతంగా సాధించవచ్చును.

Para 163.2

Need for intelligent and firm choices

If the mind is to be freed from conflict, it must always make the right choice and must unfailingly prefer the truly important to the unimportant. The choice has to be both intelligent and firm in all cases of conflict-important as well as unimportant. It has to be intelligent because only through the pursuit of true and permanent values is it possible to attain a poise that is not detrimental to the dynamic and creative flow of mental life. An unintelligent choice, if it is firm, may temporarily overcome conflict; but it is bound in the long run to curtail the scope of life or to hamper the fulfillment of the whole personality. Moreover, the conflict will surely reappear in some other form if it has not been intelligently solved. An intelligent solution, on the other hand, requires an insight into true values, which have to be disentangled from false values. The problem of the conflict of desires thus turns out to be the problem of conflicting values, and the solution of mental conflict therefore requires a deep search for the real meaning of life. It is only through wisdom that the mind can be freed from conflict.

తెలివైన మరియు దృఢమైన ఎంపికలు చేయవలసిన అవసరం

మనస్సుకు సంఘర్షణనుండి విముక్తి కలిగించాలంటే, అది ఎప్పుడూ సరియైన ఎంపికనే చెయ్యాలి మరియు అప్రధానమైన వాటికి బదులు ముఖ్యమైన వాటినే తప్పనిసరిగా ఎంచుకోవాలి. అన్ని సంఘర్షణల విషయంలోనూ—అవి ముఖ్యమైనవైనా లేదా అప్రధానమైనవైనా సరే—ఎంపిక తెలివిగాను మరియు దృఢంగానూ ఉండాలి. ఎంపిక తెలివిగా ఎందుకు ఉండాలంటే, నిజమైన మరియు శాశ్వతమైన విలువలను అన్వేషించడం ద్వారా మాత్రమే, మానసిక జీవితం యొక్క క్రియాశీలమైన మరియు సృజనాత్మకమైన ప్రవాహానికి హానికరం కాని మనో నిబ్బరాన్ని సాధించడం సాధ్యం అవుతుంది. తెలివిలేని ఎంపికతో – అది దృఢమైనది అయినప్పుడు— తాత్కాలికంగా సంఘర్షణను అధిగమించవచ్చును; కాని దీర్ఘ కాలంలో అది తప్పనిసరిగా జీవితం యొక్క పరిధిని తగ్గించేస్తుంది లేదా మొత్తం వ్యక్తిత్వం యొక్క సాఫల్యతకే ఆటంకంగా పరిణమిస్తుంది. అంతే కాకుండా, సంఘర్షణను తెలివిగా పరిష్కరించకపోయినట్లయితే, అది కచ్చితంగా మరొక రూపంలో తిరిగి ఎదురౌతుంది. మరో ప్రక్క,

తెలివైన పరిష్కారానికి 'తప్పుడు విలువలనుండి నేర్పుగా వేరుచేయబడిన నిజమైన విలువల పట్ల అంతర్దృష్టి' అవసరం. ఆ విధంగా, 'కోరికల మధ్య సంఘర్షణ' అనే సమస్య 'పరస్పర విరుద్ధమైన విలువలను మదింపు చేసే సమస్యయే' అవుతుంది. కనుక, మానసిక సంఘర్షణ యొక్క పరిష్కారానికి 'జీవితం యొక్క నిజమైన అర్థం' గురించి లోతైన అన్వేషణ అవసరం అవుతుంది. వివేకం ద్వారానే మనస్సు సంఘర్షణ నుండి విముక్తిని పొందగలదు.

Para 163.3

Fidelity to right choice

Having once known what the right choice is, the next step is to stick to it firmly. Although the competing tendencies in the mind may be quieted by choosing one particular course in preference to other alternatives, they still continue to act as obstacles in making the choice fully effective and operative. At times there is a danger of a decision being subverted through the intensification of those competing forces in the subconscious. To avoid defeat, the mind must stick tenaciously to the right values it has perceived. Thus the solution of mental conflict requires not only perception of right value but also an unswerving fidelity to them.

సరియైన ఎంపికకు కట్టుబడి ఉండడం

సరియైన ఎంపిక ఏమిటో ఒకసారి తెలుసుకొన్న తరువాత, దానికి గట్టిగా కట్టుబడి ఉండడం తదుపరి దశ. ఇతర ప్రత్యామ్నాయాలకు బదులు నిర్దిష్టమైన ఒక ప్రత్యామ్నాయాన్ని ఎంచుకోవడంతో మనస్సులో ఉండే 'పరస్పరం పోటీపడే వైఖరులు' నెమ్మదిస్తాయి. అయినప్పటికీ, ఆ ఎంపిక ఫలవంతం అవ్వడంలోను మరియు కార్యరూపం దాల్చడంలోను ఈ వైఖరులు ఆటంకాలుగా వ్యవహరిస్తూనే ఉంటాయి. ఒక్కోసారి, ఉపచైతన్యంలో ఉండే 'పరస్పరం పోటీపడే వైఖరులు' ఉద్ధృతం అవ్వడం వలన ఏదేని ఒక నిర్ణయం కూలదోయబడే ప్రమాదం ఉంటుంది. దానిని నివారించాలంటే, మనస్సు తాను గ్రహించిన విలువలకు గట్టిగా కట్టుబడి ఉండాలి. ఆ విధంగా, మానసిక సంఘర్షణ యొక్క పరిష్కారానికి 'సరైన విలువను గ్రహించడం' మాత్రమే కాకుండా, ఆ విలువ పట్ల అచంచలమైన విశ్వసనీయత కూడా అవసరం అవుతుంది.

Page_164

Para 164.1

True values must govern all matters

An intelligent and firm choice, however, has to be repeatedly exercised in all matters-small or great. For the ordinary worries of life are not in any way less important than the serious problems with which the mind is confronted in times of crisis. The roots of mental conflict cannot completely disappear as long as there is only intermittent exercise of intelligent and firm choice. The life of true values can be spontaneous only when the mind has developed the unbroken habit of choosing the right values. Three- quarters of our life is made up of ordinary things; and though conflict concerning ordinary things may not cause much mental agony, it still leaves in the mind a sense of uneasiness that something is wrong. The conflicts that turn upon ordinary things are rarely even brought to the surface of consciousness. Instead they cast a shadow on one's general feeling about life as if from behind a screen. Such conflicts have to be brought to the surface of consciousness and frankly faced before they can be adequately solved.

అన్ని విషయాలను 'నిజమైన విలువలే' తప్పనిసరిగా నియంత్రించాలి

అయితే, తెలివైన మరియు దృఢమైన ఎంపికను అన్ని విషయాలలోనూ-అవి చిన్నవైనా లేదా పెద్దవైనా సరే- పదే పదే చేస్తూనే ఉండాలి. ఎందుకంటే, 'సంక్షోభ సమయాలలో మనస్సు ఎదుర్కొనే తీవ్రమైన సమస్యలకంటే', జీవితంలో ఎదురయ్యే సాధారణ

చింతలు, ఏ విధంగానూ తక్కువ ప్రాముఖ్యత కలిగినవి కావు. తెలివైన మరియు దృఢమైన ఎంపికను అప్పుడప్పుడు మాత్రమే వినియోగిస్తున్నంత కాలం మానసిక సంఘర్షణ యొక్క మూలాలు పూర్తిగా అదృశ్యం కాజాలవు. సరైన విలువలను ఎంచుకోవడం అనే అలవాటును మనస్సు నిరంతరాయంగా అలవరచుకున్నప్పుడు మాత్రమే, నిజమైన విలువలతో కూడిన జీవితం అప్రయత్నంగా సాధ్యం అవుతుంది. మన జీవితంలో ముప్పాతిక వంతు సాధారణ విషయాలతోనే నిండి ఉంటుంది. సాధారణ విషయాలకు సంబంధించిన సంఘర్షణలు తీవ్రమైన మానసిక వేదనను కలిగించనప్పటికీ, 'ఏదో తప్పు జరిగింది' అనే అస్థిమిత భావాన్ని మాత్రం అది మనస్సులో మిగులుస్తుంది. సాధారణ విషయాలకు సంబంధించిన సంఘర్షణలు చాలా అరుదుగానే చైతన్యం యొక్క ఉపరితలానికి (conscious mind) వస్తాయి. అయినప్పటికీ, , అవి తెర వెనుకనుండి నీడను విసిరినట్టుగా, జీవితం పట్ల ఒకనికుండే సాధారణ భావాన్ని ప్రభావితం చేస్తూ ఉంటాయి. అవి తగినంతగా పరిష్కరింపబడడానికి గాను, అవి చైతన్యం యొక్క ఎరుకలోనికి తీసుకురాబడాలి మరియు నిర్మొహమాటంగా ఎదుర్కోబడాలి.

Para 164.2

Hidden conflicts

The process of bringing conflict to the surface of consciousness should not degenerate, however, into a process of imagining conflict where there is none. The sure sign of a real hidden conflict is the sense that the whole of one's heart is not in the thought or action that happens to be dominant at the moment. There is a vague feeling of a narrowing down or a radical restriction of life. On such occasions an attempt should be made to analyze one's mental state through deep introspection, for such analysis brings to light the hidden conflicts concerning the matter.

దాచి ఉంచబడిన సంఘర్షణలు

అయితే, సంఘర్షణను చైతన్యం యొక్క ఉపరితలానికి తీసుకువచ్చే ప్రక్రియ(వెలుగులోకి తెచ్చే ప్రక్రియ) , 'అసలు ఎలాంటి సంఘర్షణ లేని చోట క్రొత్త సంఘర్షణను ఊహించే ప్రక్రియగా' దిగజారిపోకూడదు. ఒక 'అంతర్గత సంఘర్షణ దాచి ఉంచబడింది' అనేదానికి కచ్చితమైన సంకేతం ఏమిటంటే, ప్రస్తుత క్షణంలో ప్రబలంగా ఉన్న ఆలోచనలో లేదా చర్యలో ఒకని మొత్తం హృదయం వెచ్చించబడలేదు అని అనిపించడమే. జీవితం సంకుచితం అవుతున్నట్టు లేదా సమూలంగా నిర్బంధానికి గురి అవుతున్నట్టు ఒక అస్పష్టమైన భావన అక్కడ నెలకొని ఉంటుంది. అటువంటి సందర్భాలలో, లోతైన ఆత్మ శోధన ద్వారా ఒకని మానసిక స్థితిని విశ్లేషించే ప్రయత్నం చేయాలి. ఎందుకంటే, అటువంటి విశ్లేషణ 'విషయానికి సంబంధించిన అంతర్గత సంఘర్షణలను' వెలుగులోకి తెస్తుంది కాబట్టి.

Para 164.3

Longing for ideal as motive power

When the conflicts are thus brought to light it is possible to resolve them through intelligent and firm choices. The most important requirement for the satisfactory resolution of conflict is motive power or inspiration, which can only come from a burning longing for some comprehensive ideal. Analysis in itself may aid choice, but the choice will remain a barren and ineffective intellectual preference unless it is vitalized by zeal for some ideal appealing to the deepest and most significant strata of human personality. Modern psychology has done much to reveal the sources of conflict, but it has yet to discover methods of awakening inspiration or supplying the mind with something that makes life worth living. This indeed is the creative task facing the saviors of humanity.

'ఆదర్శం కోసం తపన' అనేది చాలక శక్తిగా ఉండాలి

ఆ విధంగా, సంఘర్షణలు వెలుగులోకి తెచ్చినప్పుడు, తెలివైన మరియు దృఢమైన ఎంపికల ద్వారా వాటిని పరిష్కరించే అవకాశం

ఉంటుంది. సంఘర్షణను సంతృప్తికరంగా పరిష్కరించడానికి 'చాలక శక్తి' లేదా స్ఫూర్తి అత్యంత ప్రధానంగా అవసరమౌతుంది. అయితే, అటువంటి స్ఫూర్తి 'సమగ్రమైన ఆదర్శం కోసం దహించివేసేటంత తపన' నుండి మాత్రమే జనించగలదు. విశ్లేషణ స్వయంగా, ఎంపిక చేయడంలో సహాయపడవచ్చును. అయితే, ఆ ఎంపిక గనుక మానవ వ్యక్తిత్వం యొక్క అత్యంత లోతైన మరియు ప్రధానమైన వర్గాలకు ఆసక్తిని కలిగించే ఒక లక్ష్యం చేత జీవం పోయబడనట్లయితే, అటువంటి ఎంపిక 'ఫలవంతం కానట్టి మరియు నిష్ప్రయోజనకరమైనట్టి ఒక మేధోపరమైన ఎంపికగానే' మిగిలిపోతుంది. సంఘర్షణ యొక్క మూలాలను బహిర్గతం చేయడానికై ఆధునిక మనస్తత్వ శాస్త్రం చాలా కృషి చేసింది. అయినప్పటికీ, అది 'స్ఫూర్తిని మేలుకొల్పే పద్ధతులను లేదా జీవితాన్ని జీవించడానికి అర్హమైనదిగా తీర్చిదిద్దే ఏదేని ఒక వనరును సమకూర్చే పద్ధతులను' ఇంకనూ కనుగొనలేకపోయింది. నిజంగా ఇది మానవాళి యొక్క సంరక్షకులు పరిష్కరింపవలసిన సృజనాత్మకమైన ఒక బృహత్కార్యం.

Page_165

Para 165.1

Disintegration of ego ends in realizing Truth

The establishment of a true ideal is the beginning of right valuation. Right valuation in turn is the undoing of the constructions of the ego, which thrives on false valuation. Any action that expresses the true values of life contributes toward the disintegration of the ego, which is a product of ages of ignorant action. Life cannot be permanently imprisoned within the cage of the ego. It must at some time strive toward the Truth. In the ripeness of evolution comes the momentous discovery that life cannot be understood and lived fully as long as it is made to move around the pivot of the ego. Man is then driven by the logic of his own experience to find the true center of experience and reorganize his life in the Truth. This entails the wearing out of the ego and its replacement by Truth-consciousness. The disintegration of the ego culminates in realizing the Truth. The false nucleus of consolidated sanskaras must disappear if there is to be a true integration and fulfillment of life.

అహం విచ్ఛిన్నమయ్యే ప్రక్రియ 'సత్యాన్ని అనుభవపూర్వకంగా తెలుసుకోవడం'తో ముగుస్తుంది

నిజమైన ఆదర్శాన్ని ఆవిష్కరించుకోవడమే సరైన మదింపుకు ప్రారంభం అవుతుంది. అహం, తప్పుడు మదింపు మీదే మనుగడ సాగిస్తుంది. సరైన మదింపు అనేది క్రమంగా, అహం యొక్క నిర్మాణాల విచ్ఛిన్నమే అవుతుంది. జీవితం యొక్క నిజ విలువలను వ్యక్తం చేసే ఏ చర్య అయినా సరే, అహం విచ్ఛిన్నం కావడానికి దోహదపడుతుంది. నిజానికి, యుగాల పాటు ఆచరించిన అజ్ఞాన చర్యల ఫలితమే అహం. జీవితాన్ని శాశ్వతంగా 'అహం అనే పంజరంలో' బంధించి ఉంచలేము. జీవితం ఏదో ఒక సమయంలో సత్యాన్ని చేరుకోడానికి శ్రమించాలి. 'జీవితాన్ని అహం అనే ఇరుసు చుట్టూ తిరిగేలా చేసినంతవరకు, జీవితాన్ని అవగాహన చేసుకోవడం సాధ్యం కాదు మరియు జీవితాన్ని పూర్తిగా జీవించడం సాధ్యం కాదు' అనే చిరస్మరణీయమైన విషయం, పరిణామం పరిపక్వతను చేరుకున్నప్పుడు మాత్రమే ఆవిష్కరింపబడుతుంది. అప్పుడు, మానవుడు తన అనుభవం యొక్క సొంత తర్కం ద్వారా నిజమైన అనుభవ కేంద్రాన్ని కనుగొని, తన జీవితాన్ని సత్యంలో పునర్వ్యవస్థీకరించుకొనేలా స్ఫూర్తిని పొందుతాడు. 'అహం నాశనమవ్వడం మరియు దాని స్థానాన్ని సత్య-చైతన్యం ఆక్రమించడం' అనేవి అనివార్యంగా జరుగుతాయి. సత్యాన్ని అనుభవపూర్వకంగా తెలుసుకోవడంతో అహం విచ్ఛిన్నమయ్యే ప్రక్రియ ముగుస్తుంది. జీవితంలో నిజమైన సమన్వయం మరియు సాఫల్యత ఉండాలంటే, ఘనీభవించిన సంస్కారాల అసత్య కేంద్రకం మాయమవ్వాలి.

The Nature of the Ego and Its Termination: Part II

అహం యొక్క స్వభావం మరియు దానిని అంతమొందించడం: భాగం II

The Ego as an Affirmation of Separateness

వేర్పాటుతనాన్ని ధృవీకరించేదిగా అహం

Page_166

Para 166.1

Ego a hindrance to spiritual emancipation

The ego is an affirmation of separateness. It takes many forms. It may take the form of a continued self-conscious memory expressing itself in recollections-like “I did this and I did that”; “I felt this and I felt that”; “I thought this and I thought that.” It also takes the form of ego-centered hopes for the future expressing themselves through plans-like “I shall do this and I shall do that”; “I shall feel this and I shall feel that”; “I shall think this and I shall think that.” Or again in the present, the ego manifests itself as a strong feeling of being someone in particular and asserts its distinctness and separateness from all other centers of consciousness. While provisionally serving a useful purpose as a center of consciousness, the ego, as an affirmation of separateness, constitutes the chief hindrance to spiritual emancipation and enlightenment of consciousness.

ఆధ్యాత్మిక స్వాతంత్ర్యం పొందడానికి అహం ఒక అడ్డంకి

వేర్పాటుతనానికి ఒక ధృవీకరణయే ‘అహం’. అది పలు రూపాలు దాలుస్తుంది. అహం నిరంతరంగా నేను గురించిన ‘ఎరుకతో కూడిన జ్ఞాపకాల రూపంలో’ —— అనగా “నేను ఇది చేశాను, నేను అలా చేశాను”; “నేను దీనిని అనుభూతి చెందాను, నేను దానిని అనుభూతి చెందాను”; “నేను ఇలా అనుకున్నాను, నేను అలా అనుకున్నాను” మొదలగు జ్ఞాపకాల రూపంలో—— వ్యక్తం కావచ్చును. అంతేకాకుండా, అది భవిష్యత్తు గురించి ‘అహం-కేంద్రీకృతమైన ఆశల రూపాన్ని కూడా దాల్చి, “నేను దీనిని చేస్తాను, నేను దానిని చేస్తాను”; “నేను దీనిని అనుభూతి పొందుతాను, నేను దానిని అనుభూతి పొందుతాను”; “ నేను ఇలా అనుకుంటాను, నేను అలా అనుకుంటాను” మొదలైన ప్రణాళికల ద్వారా ఆ ఆశలు తమను తాము వ్యక్తం చేసుకోవచ్చును. లేదా వర్తమానంలో, ‘తానొక నిర్దిష్టమైన వ్యక్తిని’ అని బలంగా భావించడం ద్వారా అహం తనను తాను వ్యక్తీకరించుకుంటుంది. అంతేకాకుండా, ‘ఇతర చైతన్య కేంద్రాలకు బిన్నమైనదానిగా’ తన ప్రత్యేకతను, వేర్పాటుతనాన్ని ధృవీకరించుకొంటుంది. అహం, వేర్పాటుతనానికి ధృవీకరణగా ఉంటూ, ‘ఒక చైతన్య కేంద్రంగా ఉండడం’ అనే ప్రయోజనాన్ని తాత్కాలికంగా నెరవేరుస్తూ ఉన్నప్పుడు, ఆధ్యాత్మిక స్వాతంత్ర్యానికి మరియు చైతన్య వికాసానికి ప్రధానమైన అడ్డంకిగా నిలుస్తుంది.

Para 166.2

Ego feeds upon exclusive feelings

The ego affirms its separateness through craving, hate, anger, fear, or jealousy. When a person craves the company of others, he is keenly conscious of being separate from them and thus feels his own separate existence intensely. The feeling of separation from others is most acute where there is great and unrelieved craving. In hate and anger also, the other person is, so to speak, thrown out of one’s own being and regarded not only as a foreigner but as definitely hostile to the thriving of one’s ego. Fear also is a subtle form of affirming separateness and exists where the consciousness of duality is

unabated. Fear acts as a thick curtain between the “I” and the “you.” And it not only nourishes deep distrust of the other but inevitably brings about a shrinking and withdrawal of consciousness, so as to exclude the being of another from the context of one’s own life. Therefore, not only other souls but God should be loved and not feared. To fear God or His manifestations is to strengthen duality; to love God and His manifestations is to weaken it.

ప్రత్యేక భావాలు(‘నేను ఇతరులకంటె ప్రత్యేకమైన వాడిని’ అనే భావాలు) అహాన్ని పెంచి పోషిస్తాయి

‘తీవ్రమైన కోరిక, ద్వేషం, క్రోధం, భయం లేదా అసూయ’ ద్వారా అహం తన వేర్పాటుతనాన్ని చాటుకొంటుంది. ఒక వ్యక్తి ఇతరుల తోడును తీవ్రంగా కోరుకుంటున్నప్పుడు, అతడు వారినుండి తాను వేరుగా ఉన్నాననే ఎరుకను తీవ్రంగా కలిగి ఉంటాడు. ఆ విధంగా అతడు తన స్వీయ ప్రత్యేక అస్తిత్వాన్ని అతి తీవ్రంగా అనుభూతి చెందుతాడు. తీవ్రమైన మరియు ఉపశమనం లేని కోరిక ఉన్నప్పుడు, ఇతరులనుండి వేర్పాటు భావన అత్యంత తీవ్రంగా ఉంటుంది. ద్వేషం మరియు క్రోధంలో కూడా ‘ఒకని స్వీయ అస్తిత్వం నుండి’ ఎదుటి వ్యక్తి ఇంచుమించు బయటకు విసిరివేయబడతాడు మరియు ఒక పరాయివాడిగా చూడబడతాడు; అంతేకాకుండా, అతడు ఒకని స్వీయ అహం మనుగడ సాగించడానికి కచ్చితమైన విరోధిగా కూడా పరిగణింపబడతాడు. అదే విధంగా, భయం కూడా ‘వేర్పాటుతనాన్ని ధృవీకరించే ఒక సూక్ష్మ రూపమే’ అవుతుంది. ద్వంద్వ చైతన్యం నిరాటంకంగా ఉన్నచోటే భయం ఉంటుంది. భయం, “నేను” కు మరియు “నీకు” మధ్య ఒక మందమైన తెరలా పనిచేస్తుంది. భయం అనేది ఎదుటి వ్యక్తిపై లోతైన అపనమ్మకాన్ని పెంచి పోషిస్తుంది. అంతే కాకుండా, ఒకని స్వీయ జీవితం నుండి ఎదుటి వ్యక్తి యొక్క అస్తిత్వం బహిష్కరింపబడేంతగా చైతన్యం ముడుచుకుపోయేలా మరియు ఉపసంహరింపబడేలా తప్పక చేస్తుంది.

Page_167

Para 167.1

Jealousy strengthens ego

The feeling of separateness finds most poignant expression in jealousy. There is a deep and imperative need in the human soul to love and identify itself with other souls. This is not fulfilled in any instance where there is craving or hate, anger or fear. In jealousy, in addition to the nonfulfilment of this deep and imperative need for identification with other persons, there is a belief that some other soul has successfully identified itself with the person whom one sought. This creates a standing and irreconcilable protest against both individuals for developing a relationship that one really wished to reserve for oneself. All exclusive feelings like craving, hate, fear, or jealousy bring about a narrowing down of life and contribute to the limitation and restriction of consciousness. They become directly instrumental in the affirmation of separateness of the ego.

అసూయ, అహానికి మరింత బలాన్ని చేకూరుస్తుంది

అసూయలో, వేర్పాటుతనం అనే భావన అత్యంత తీవ్రంగా వ్యక్తమౌతుంది. ‘ఇతర ఆత్మలను ప్రేమించడం మరియు వాటితో తాదాత్మ్యం చెందడం’ అనేది మానవ ఆత్మలో ఉండే ఒక లోతైన మరియు అనివార్యమైన ఆవసరం. తీవ్రమైన కోరిక, ద్వేషం, క్రోధం లేదా భయం ఉన్నచోట ఇది (ఇతర ఆత్మలను ప్రేమించడం మరియు వాటితో తాదాత్మ్యం చెందడం అనే అవసరం) నెరవేరదు. అసూయలో, ఇతర వ్యక్తులతో తాదాత్మ్యం చెందాలనే ఈ లోతైన మరియు తప్పనిసరియైన అవసరం నెరవేరకపోవడంతో పాటు, ‘తాను (A) కోరుకున్న వ్యక్తితో (B) మరొక వ్యక్తి (C) విజయవంతంగా తాదాత్మ్యం చెందడం’ అనే నమ్మకం కూడా అదనంగా ఉంటుంది. అలా ఆ ఇద్దరు వ్యక్తులు (B & C) ‘తాను పెంపొందించుకోవాలని ఆశించిన సంబంధాన్ని తమ మధ్య పెంపొందించుకున్నందుకు ఆ ఇద్దరికీ (B & C) వ్యతిరేకంగా స్థిరమైన మరియు సమాధాన పరచడానికి

సాధ్యంకాని నిరసన భావం సృష్టింపబడుతుంది. తీవ్రమైన కోరిక, ద్వేషం, భయం, లేదా అసూయ అనే ప్రత్యేక భావాలన్నీ జీవితాన్ని సంకుచితం చేస్తాయి మరియు చైతన్యం పరిమితం కావడానికి, నిర్బంధింపబడడానికి దోహదం చేస్తాయి. అహం తన వేర్పాటుతనాన్ని ధృవీకరించుకోడానికి అవి (తీవ్రమైన కోరిక, ద్వేషం, భయం, లేదా అసూయ అనే ప్రత్యేక భావాలన్నీ) ప్రత్యక్ష సాధనాలుగా వ్యవహరిస్తాయి.

Para 167.2

Slimming down of ego through love

Every thought, feeling, or action that springs from the idea of exclusive or separate existence binds. All experiences (small or great) and all aspirations (good or bad) create a load of impressions and nourish the sense of the "I." The only experience that makes for the slimming down of the ego is the experience of love, and the only aspiration that makes for the alleviation of separateness is the longing to become one with the Beloved. Craving, hatred, anger, fear, and jealousy are all exclusive attitudes that create a gulf between oneself and the rest of life. Love alone is an inclusive attitude, which helps bridge this artificial and self-created gulf and tends to break through the separative barrier of false imagination. In true love, the lover also longs, but he longs for union with the Beloved. When seeking or experiencing union with the Beloved, the sense of the "I" becomes feeble. In love the "I" does not think of self-preservation, just as the moth is unafraid of getting burned in the flame. The ego is the affirmation of being separate from the other, while love is the affirmation of being one with the other. Hence the ego can be dissolved only through real love.

ప్రేమ ద్వారా అహాన్ని తగ్గించుకొంటూ పోవడం

ప్రత్యేక భావన లేదా వేర్పాటు అస్తిత్వం నుండి పుట్టే 'ప్రతి ఆలోచన, భావన, లేదా కర్మ' బంధనాలను కలిగిస్తాయి. అన్ని అనుభవాలు (అవి చిన్నవైనా కావచ్చును లేదా గొప్పవైనా కావచ్చును) మరియు అన్ని ఆకాంక్షలు (అవి మంచివైనా కావచ్చును లేదా చెడ్డవైనా కావచ్చును) సంస్కారాల భారాన్ని సృష్టిస్తాయి మరియు "నేను" అనే భావాన్ని పెంచి పోషిస్తాయి. అహాన్ని తగ్గించడానికి దోహదపడే ఒకే ఒక్క అనుభవం 'ప్రేమానుభవం' మాత్రమే. అలాగే, వేర్పాటుతనాన్ని నిర్మూలించే ఒకే ఒక్క ఆకాంక్ష 'ప్రియతమునితో (భగవంతునితో) ఐక్యమవ్వాలనే తపన మాత్రమే. తీవ్రమైన కోరిక, ద్వేషం, క్రోధం, మరియు అసూయ మొదలైనవన్నీ 'తనకు, మిగిలిన జీవులకు మధ్య ఒక అగాధాన్ని సృష్టించే ప్రత్యేక భావాలకు' సంబంధించిన దృక్పథాలే. అందరినీ కలుపుకొని పోయే వైఖరి ప్రేమ ఒక్కటే. ప్రేమ, 'కృత్రిమమైన మరియు స్వీయ-సృష్టి అయిన ఈ అగాధాన్ని పూడ్చడానికి' సహాయపడుతుంది మరియు అసత్యమైన ఊహ అనే 'వేర్పాటు అడ్డంకి'ని అధిగమించడానికి దోహదపడుతుంది. నిజమైన ప్రేమలో, ప్రేమికుడు కూడా తపిస్తాడు, అయితే అతడు ప్రియతమునితో ఐక్యమవ్వాలని తపిస్తాడు. ప్రియతమునితో ఐక్యాన్ని కోరుకొనేటప్పుడు లేదా అనుభవించేటప్పుడు "నేను" అనే భావన బలహీనపడుతుంది. ప్రేమలో, "నేను" అనేది స్వీయ-సంరక్షణ గురించి ఆలోచించదు. శలభం (చిమ్మట) జ్వాలలో దహింపబడడానికి ఎలా అయితే భయపడదో అలా అన్నమాట. 'మిగిలిన వారి నుండి వేరుగా ఉన్నానని' ధృవీకరించడమే అహం అంటే. అలా కాకుండా, ఇతరులతో ఏకమై ఉన్నానని ధృవీకరించడమే ప్రేమ అంటే. కనుక, నిజమైన ప్రేమ ద్వారా మాత్రమే ఆహాన్ని నిర్మూలించవచ్చును. (ego is a divisive force, whereas Love is a unifying force)

Page_168

Para 168.1

Ego made of desires

The ego is implemented by desires of varied types. Failure to fulfill desires is a failure of the ego. Success in attaining desired objects is a success of the ego. Through fulfilled desires as well as through unfulfilled ones, the ego is accentuated. The ego can even feed upon a comparative lull in the surging of desires and assert its separative tendency through feeling that it is desireless. When there is a real cessation of all desires, however, there is a cessation of the desire to assert separativeness in any form. Therefore real freedom from all desires brings about the end of the ego. The ego is made of variegated desires, and the destroying of these desires amounts to the destruction of the ego.

అహం కొరికలతోనే తయారుచేయబడుతుంది

వివిధ రకాల కోరికల ద్వారా అహం అమలు చేయబడుతుంది. కోరికలను తీర్చుకోవడంలో వైఫల్యం 'అహం యొక్క వైఫల్యమే' అవుతుంది. 'కోరుకున్న వస్తువులను చేజిక్కించుకోవడం' అనేది అది అహం యొక్క విజయమే అవుతుంది. తీరిన కోరికల ద్వారాను, అలాగే తీరని కోరికల ద్వారాను అహం మరింత ప్రాధాన్యతను సంతరించుకొంటుంది. కోరికల విజృంభణలో ఏర్పడే 'సాపేక్ష స్తబ్ధతను' సైతం అహం వాడుకోగలదు. తద్వారా 'తాను ఎలాంటి కోరికలు లేని దానను' అనే భావనను పొందుతూ తన వేర్పాటు వైఖరిని ధృవీకరించుకోగలదు కూడా. అయితే, అన్ని కోరికలు నిజంగా అంతమైపోయినప్పుడు, 'ఏ రూపాలలోనైనా సరే వేర్పాటుతనాన్ని ధృవీకరించుకోవాలనే కోరిక కూడా అంతమైపోతుంది. అందువల్ల, 'అన్ని కోరికలనుండి నిజమైన విముక్తి' మాత్రమే అహం యొక్క అంతాన్ని సుసాధ్యం చేస్తుంది. అహం, చిత్రవిచిత్రమైన కోరికలచే తయారుచేయబడుతుంది. ఈ కోరికలను నాశనం చేయడం అంటే, ఆహాన్ని నాశనం చేయడమే అవుతుంది.

Para 168.2

Roots of the ego in subconscious mind

(subconscious mind : existing in that part of the mind that a person is not aware of)

The problem of erasing the ego from consciousness is very complicated, however, because the roots of the ego are all in the subconscious mind in the form of latent tendencies; and these latent tendencies are not always accessible to explicit consciousness. The limited ego of explicit subconscious mind is only a small fragment of the total ego. The ego is like an iceberg floating in the sea. About one-seventh of the iceberg remains above the surface of the water and is visible to the onlooker, but the major portion remains submerged and invisible. In the same way, only a small portion of the real ego becomes manifest in consciousness in the form of an explicit "I," and the major portion of the real ego remains submerged in the dark and inarticulate sanctuaries of the subconscious mind.

అహం యొక్క మూలాలు ఉప-చేతన మనస్సులోనే ఉంటాయి

అయితే, అహం యొక్క మూలాలన్నీ 'అంతర్లీనమైన వైఖరుల' రూపంలో ఉప-చేతన మనస్సులో నిక్షిప్తమై ఉంటాయి కాబట్టి, 'చైతన్యం నుండి ఆహాన్ని తుడిచివేయడం' అనే సమస్య చాలా సంక్లిష్టమైనదే అవుతుంది. అంతేకాకుండా, 'అంతర్లీనమై ఉన్న ఈ వైఖరులు' బాహ్య చైతన్యానికి అందుబాటులో ఉండవు. 'స్పష్టమైన ఉప-చేతన మనస్సు యొక్క పరిమిత అహం' మొత్తం అహంలో ఒక చిన్న భాగం మాత్రమే. అహం, సముద్రంలో తేలుతున్న ఒక మంచుకొండ వంటిది. ఆ మంచుకొండలో ఏడవ వంతు మాత్రమే నీటి ఉపరితలానికి పైన ఉంటుంది, కనుక అది చూసేవారికి కనిపిస్తుంది. కాని, ఆ మంచుకొండలో సింహభాగం మాత్రం నీటిలో మునిగిపోయి ఉంటుంది, కనుక అది కనిపించదు. అదే విధంగా, నిజమైన అహంలో కొద్ది భాగం మాత్రమే చైతన్యంలో స్పష్టమైన "నేను" రూపంలో వ్యక్తమౌతుంది, మరియు నిజమైన అహం యొక్క సింహభాగం ఉప-చేతన మనస్సులో 'చీకటితో కూడిన, అస్పష్టమైన ఆశ్రయాలలో' భద్రంగా మునిగి ఉంటుంది.

Para 168.3

Ego heterogeneous in constitution

The explicit ego, which finds its manifestation in consciousness, is by no means a harmonious whole; it can and does become an arena for multitudinous conflicts between opposing tendencies. It has a limited capacity, however, for allowing simultaneous emergence of conflicting tendencies. Two persons have to be at least on speaking terms if they are to enter into articulate wrangling. If they are not on speaking terms, they cannot bring themselves to quarrel on common ground. In the same manner, two tendencies that can enter into conscious conflict must have some common ground. If they are too disparate, they cannot find admittance into the arena of consciousness-even as conflicting tendencies-but have to remain submerged in the subconscious mind until they are both modified through the tension exerted by the diverse activities connected with the conscious mind.

అహం నానావిధమైన అంశాలతో నిర్మితమై ఉంటుంది

చైతన్యంలో వ్యక్తమయ్యే 'బహిర్గత అహం' ఏ విధంగానూ సామరస్యపూర్వకమైన ఒక పూర్ణం కాదు; అది పరస్పర వ్యతిరేకతల మధ్య అసంఖ్యాకమైన సంఘర్షణలకు రణభూమిగా ఉండగలదు మరియు ఉంటుంది కూడా. అయితే, బహిర్గత అహానికి 'వ్యతిరేక ధోరణులను ఏకకాలంలో ఉద్భవింపజేయడానికి సామర్థ్యం' పరిమితంగానే ఉంటుంది. ఇద్దరు వ్యక్తులు స్పష్టమైన జగడానికి దిగాలంటే, వారి మధ్య కనీసం మాట్లాడుకునే సంబంధం ఉండితీరాలి. అలా వారి మధ్య మాట్లాడుకునే సంబంధమే గనుక లేకపోయినట్లయితే, ఒక ఉమ్మడి కారణం మీద వారిద్దరూ జగడానికి దిగలేరు కదా! అదే విధంగా, ఎరుకతో సంఘర్షణకు దిగే రెండు వైఖరుల మధ్య ఏదో ఒక ఉమ్మడి కారణం తప్పనిసరిగా ఉండి తీరాలి. ఆ రెండు వైఖరులూ గనుక పూర్తిగా భిన్నమైన రకానికి చెందినవి అయినట్లయితే, అవి పరస్పరం సంఘర్షించుకొనే వైఖరులుగా, చైతన్య రంగంలోకి ప్రవేశించలేవు. ఎరుక గల మనస్సుతో ముడిపడి ఉన్న కార్యకలాపాలు కలిగించే ఉద్రిక్తత ద్వారా అవి రెండూ సవరింపబడేవరకు, అవి ఉపచేతన మనస్సులో మునిగి ఉండాల్సిందే.

Page_169

Para 169.1

Explicit ego and implicit ego

Although the entire ego is essentially heterogeneous in its constitution, the explicit ego of consciousness is less heterogeneous than the implicit ego of the subconscious mind. The explicit ego operates as a formidable whole compared with the isolated subconscious tendencies that seek to emerge in consciousness. The organized ego of explicit consciousness thus becomes a repressive barrier that indefinitely prevents several constituents of the implicit ego from access to consciousness. All the problems of the ego can be tackled only through intelligent and conscious action. Therefore, complete annihilation of the ego is possible only when all the constituents of the ego pass through the fire of intelligent consciousness.

వ్యక్తమయ్యే అహం మరియు వ్యక్తంకాని అహం

యావత్ అహం యొక్క నిర్మాణం నానా విధంగానే ఉంటుంది (అసగా, ఒకే విధంగా నిర్మింపబడి ఉండదు). అయినప్పటికీ, చైతన్యం యొక్క 'వ్యక్తమయ్యే అహం' ఉప-చేతన మనస్సులో ఉండే వ్యక్తంకాని అహం కంటే తక్కువ విజాతీయంగా ఉంటుంది. చైతన్యంలో ఉద్భవించడానికి ప్రయత్నించే (వేచి ఉండే) ఒంటరి ఉప-చేతన వైఖరులతో పోలిస్తే, వ్యక్త అహం 'బలీయమైన ఒక మొత్తంగా' పనిచేస్తుంది. ఆ విధంగా, వ్యక్త చైతన్యం యొక్క వ్యవస్థీకృత అహం 'వ్యక్తంకాని అహం యొక్క అనేక భాగాలు చైతన్యానికి అందుబాటులో లేకుండా చేస్తూ', అణచివేసే ఒక అడ్డంకిగా మారుతుంది. అహం యొక్క

సమస్యలన్నింటినీ తెలివైన మరియు ఎరుకతో కూడిన కర్మ ద్వారా మాత్రమే పరిష్కరించవచ్చును. అందువల్ల, అహం యొక్క భాగాలన్నీ తెలివైన చైతన్యం అనే కొలిమి గుండా ప్రయాణించినప్పుడు మాత్రమే అహం యొక్క సమూల నాశనం సాధ్యం అవుతుంది.

Para 169.2

Intensified conflict ends in attaining poise and harmony

The action of intelligent consciousness on the components of the explicit ego is important, but in itself it is not sufficient for the desired results. The components of the implicit ego of the subconscious mind have to be brought to the surface of consciousness somehow and become parts of the explicit ego, and then be submitted to the action of intelligent consciousness. If this is to be achieved, there has to be a weakening of the explicit ego in such manner as to allow the emergence into consciousness of those desires and tendencies that could not hitherto find admittance into the arena of consciousness. This release of inhibited tendencies naturally brings about additional confusion and conflict in the explicit ego. Therefore the disappearance of the ego is often accompanied by intensified conflicts in the arena of the conscious mind rather than by any comfortable easing of them. However, at the end of the uncompromising and acute struggle lies the state of true poise and unassailable harmony that comes after the melting away of the entire iceberg of the ego.

తీవ్రతరమైన సంఘర్షణ తుదకు 'సమతూకం మరియు సమన్వయం సాధింపబడడంతో' ముగుస్తుంది

వ్యక్తమయ్యే అహం యొక్క భాగాలు తెలివైన చైతన్యం యొక్క చర్యకు గురికావడం చాలా ముఖ్యం. అయితే, ఆశించిన ఫలితాలను రాబట్టడానికి అదొక్కటీ సరిపోదు. వ్యక్తంకాని అహం యొక్క భాగాలను ఏదోవిధంగా చైతన్య ఉపరితలానికి తీసుకువచ్చి, వాటిని వ్యక్తమయ్యే అహం యొక్క భాగాలు అయ్యేలా చూసి, అప్పుడు వాటిని తెలివైన అహం యొక్క చర్యకు గురిచెయ్యాలి. దీనిని సాధించాలంటే, ఇప్పటివరకు చైతన్యంలోనికి ప్రవేశించడానికి అనుమతిలేని ఆ కోరికలు మరియు వైఖరులు చైతన్యంలోనికి ప్రవేశానికి అనుమతినిచ్చేలా, వ్యక్త అహం బలహీనపడాలి. ఆటంకపరచబడిన ఈ వైఖరుల విడుదల సహజంగానే వ్యక్తమయ్యే అహంలో అదనపు గందరగోళాన్ని మరియు సంఘర్షణను సృష్టిస్తుంది. అలా, అహం అదృశ్యమౌతున్నప్పుడు ఎరుకతో కూడిన మనస్సు యొక్క కార్యరంగంలో సంఘర్షణలు సడలింపబడడం కంటే, సంఘర్షణలు తీవ్రరూపం దాల్చడమే తరచూ సంభవిస్తుంది. అయినప్పటికీ, రాజీలేని మరియు తీవ్రమైన పోరాటం యొక్క ముగింపులో అహం అనే మంచుఖండం మొత్తం పూర్తిగా కరిగిపోయిన తరువాత, నిజమైన సమతూకం మరియు తిరుగులేని సామరస్యం అనే స్థితి వస్తుంది.

Para 169.3

Ego lives through opposites of experience

The digging out of the buried roots of the ego from the deeper layers of the subconscious and bringing them to the light of consciousness is one important part of the process of wiping out the ego. The other important part consists in the intelligent handling of desires after they gain entrance to the arena of consciousness. The process of dealing with the components of explicit consciousness is by no means clear and simple, for the explicit ego has a tendency to live through any one of the opposites of experience. If it is ousted from one opposite by the intensive operation of intelligent consciousness, it has a tendency to move to the other extreme and live through it. Through repeated alternation between the opposites of experience, the ego eludes the attack of intelligent consciousness and seeks to perpetuate itself.

అహం, వ్యతిరేక అనుభవాల ద్వారా మనుగడ సాగిస్తుంది

'ఉప-చైతన్యంలో లోతుగా పాతుకుపోయిన అహం యొక్క మూలాలను త్రవ్వి బయటకు తీయడం' అనేది ఆహాన్ని నిర్మూలించే

ప్రక్రియలో ఒక ముఖ్యమైన భాగం. 'కోరికలు చైతన్యంలోనికి ప్రవేశం పొందిన తరువాత, వాటిని (కోరికలను) తెలివిగా నిర్వహించడం' అనేది మరొక ముఖ్యమైన భాగం అవుతుంది. వ్యక్తమయ్యే చైతన్యం యొక్క భాగాలతో వ్యవహరించడం అనే ప్రక్రియ ఏ విధంగానూ స్పష్టంగానూ ఉండదు అలాగే సరళంగానూ ఉండదు. ఎందుకంటే, అనుభవం యొక్క రెండు వైరుధ్యాలలో ఏదేని ఒకదాని ద్వారా మనుగడ సాగించే వైఖరి వ్యక్తమయ్యే అహానికి ఉంటుంది. తెలివైన చైతన్యం యొక్క తీవ్రమైన నిర్వహణ ద్వారా వ్యక్తమయ్యే అహం ఒక వ్యతిరేకత నుండి తొలగింపబడితే, అది (వ్యక్త అహం) మరొక వ్యతిరేకతవైపుకు కదిలి వెళుతుంది మరియు ఆ వ్యతిరేకత ద్వారా మనుగడ సాగించే వైఖరి దానికి ఉంటుంది. వ్యతిరేక అనుభవాలలో ఒకదానికి, మరొక దానికి మధ్య పదే పదే మారుతూ ఉండడం ద్వారా, అహం తెలివైన చైతన్యం యొక్క దాడి నుండి తప్పించుకొంటుంది మరియు తనను తాను శాశ్వతం చేసుకోడానికి (నాశనమైపోకుండా కొనసాగడానికి) ప్రయత్నిస్తూనే ఉంటుంది.

Page_170

Para 170.1

Ego is hydra-headed

The ego is hydra-headed and expresses itself in numberless ways. It lives upon any type of ignorance. Pride is the specific feeling through which egoism manifests. A person can be proud of the most unimportant and silly things. Instances are known, for example, of people developing their nails to an abnormal length and preserving them, despite much inconvenience to themselves, for no other reason than to assert separateness from others. The ego must magnify its attainments in grotesque ways if it is to live in them. Direct assertion of the ego through self-display in society is very common; but if such direct assertion is prohibited by the rules of conduct, the ego has a tendency to seek the same result through the slander of others. To portray others as evil is to glorify oneself by suggesting a comparison- a comparison the ego would willingly develop, though it often restrains itself from doing so.

అహానికి అనేక తలలుంటాయి

ఆహానికి అనేక తలాలుంటాయి. అది తనను తాను లెక్కలేనన్ని మార్గాలలో ప్రకటించుకుంటుంది. అది ఏ రకమైన అజ్ఞానాన్నైనా సరే వాడుకుని మనుగడ సాగిస్తుంది. గర్వం అనే నిర్దిష్ట భావన ద్వారా అహంకారం వ్యక్తమౌతుంది. ఒక వ్యక్తి అత్యంత అప్రధానమైన మరియు వెర్రిదైన ఒక విషయం గురించి సైతం గర్వపడవచ్చును. ఉదాహరణకు, కొంతమంది ప్రజలు, తమకు ఎంతో అసౌకర్యమే అయినప్పటికీ, తమ గోళ్ళను చాలా పొడవు వరకు పెంచి వాటిని సంరక్షించుకొంటూ ఉండడాన్ని మనం గమనిస్తుంటాం. అయితే, తాము ఇతరులకంటే భిన్నమైన వారమని ధృవీకరించుకోవడం కంటే ఇతర కారణమేదీ దీనిలో ఉండదు. అహం తాను ఆర్జించినవాటి జ్ఞాపకాలలోనే జీవించాలంటే, సంబంధిత వ్యక్తి ఆ ఆర్జనలను పెద్దవిగా చేసి వికృత రీతులలో చూపించాలి. సమాజంలో స్వీయ-ప్రదర్శన ద్వారా ఆహాన్ని ప్రత్యక్షంగా ప్రకటించుకోవడం అనేది సర్వ సాధారణం. అయితే, అటువంటి ప్రత్యక్షమైన ప్రకటన ప్రవర్తనా నియమావళి ద్వారా నిషేధింపబడినట్లయితే, ఇతరులను పరోక్ష నింద చేయడం ద్వారా ఆదే ఫలితాన్ని రాబట్టడానికి ప్రయత్నించే వైఖరి ఆహానికి ఉంటుంది. ఇతరులను చెడుగా చిత్రీకరించడం అనగా, ఒక పోలికను సూచించడం ద్వారా తనను తాను స్తుతించుకోవడమే అవుతుంది. అటువంటి పోలికను అహం ఇష్టపూర్వకంగానే ఆవిష్కరిస్తుంది. అయితే, అహం అలా తరచూ చేయకుండా తనను తాను నియంత్రించుకొంటుంది.

Para 170.2

Tricks of ego

The ego is activated by the principle of self-perpetuation and has a tendency to live and grow by any and all means not closed to it. If the ego faces curtailment in one direction, it seeks compensating expansion in another. If it is overpowered by a flood of spiritual notions and actions, it even tends to fasten upon this very force, which was originally brought into play for the ousting of the ego. If a person attempts to cultivate humility in order to relieve himself of the monstrous weight of the ego and succeeds in doing so, the ego can, with surprising alacrity, transfer itself to this attribute of humility. It feeds itself through repeated assertions like "I am spiritual," just as in the primary stages it achieved the same task by assertions like "I am not interested in spirituality." Thus arises what might be called a spiritual ego, or an ego that feels its separateness through the attainment of things considered to be good and highly spiritual. From the truly spiritual point of view, this type of ego is as binding as the primary and crude ego, which makes no such pretensions.

అహం యొక్క పన్నాగాలు (జిత్తులు)

అహం, స్వీయ-సంరక్షణ నియమం ద్వారా చురుగ్గా ఉంటుంది, మరియు అందుబాటులో ఉన్న ప్రతి మార్గం ద్వారా అది మనుగడ సాగించగలిగే మరియు ఎదిగే వైఖరి దానికి ఉంటుంది. అహం గనుక ఒక దిశలో కుదింపుకు గురైతే, మరొక దిశలో విస్తరించడం ద్వారా దానిని భర్తీ చేయడానికి ప్రయత్నిస్తుంది. ఒకవేళ 'ఆధ్యాత్మిక భావాలు మరియు చర్యలు అనే వరద ఉధృతి' గనుక అహాన్ని అధిగమించినట్లయితే, అసలు ఆహాన్ని తొలగించడానికే రంగంలోకి వచ్చిన ఆ శక్తికే అది అంటిపెట్టుకుని ఉండిపోతుంది. ఒక వ్యక్తి గనుక అహం యొక్క భయంకరమైన బరువును మోయడం నుండి ఉపశమనం పొందడానికై అణకువను అలవరచుకోడానికి ప్రయత్నిస్తే, మరియు ఆ ప్రయత్నంలో విజయం సాధిస్తే, ఆశ్చర్యకరమైన ఉల్లాసంతో అహం అణకువ అనే లక్షణం పక్షాన సైతం చేరిపోతుంది. ప్రాథమిక దశలలో "నాకు ఆధ్యాత్మికత పట్ల ఆసక్తి లేదు" అని ధృవీకరించుకోవడం ద్వారా ఎలా అయితే తనను తాను పోషించుకుందో, అలాగే "నేను ఆధ్యాత్మికమైన వ్యక్తిని" వంటి ధృవీకరణలను పదే పదే చేయడం ద్వారా అహం తనను తాను పోషించుకొంటుంది. ఆ విధంగా, "ఆధ్యాత్మిక అహం"గా పిలువబడేది లేదా 'మంచివిగాను మరియు అత్యంత ఆధ్యాత్మికమైనవిగాను పరిగణింపబడే విషయాలను సాధించడం ద్వారా తన వేర్పాటుతనాన్ని అనుభూతి పొందేది' అయిన అహం పుట్టుకొస్తుంది. నిజమైన ఆధ్యాత్మిక కోణం నుండి చూసినట్లయితే, ఈ రకమైన అహం సైతం 'ఎటువంటి బుకాయింపులను ఎరుగని ప్రాథమికమైన మరియు మొరటైన అహం' వలెనే బంధిస్తుంది.

Page_171

Para 171.1

Guerrilla warfare

In fact, in the more advanced stages of the path, the ego does not seek to maintain itself through open methods but takes shelter in those very things that are pursued for the slimming down of the ego. These tactics of the ego are very much like guerrilla warfare and are the most difficult to counteract. The ousting of the ego from consciousness is necessarily an intricate process and cannot be achieved by exercising a constantly uniform approach. Since the nature of the ego is very complicated, an equally complicated treatment is needed to get rid of it. As the ego has almost infinite possibilities for making its existence secure and creating self-delusion, the aspirant finds it impossible to cope with the endless cropping up of fresh forms of the ego. He can hope to deal successfully with the deceptive tricks of the ego only through the help and grace of a Perfect Master.

గెరిల్లా యుద్ధం (దొంగచాటు యుద్ధం)

వాస్తవానికి, మార్గం యొక్క మరింత పురోగమించిన దశలలో, అహం బహిరంగ పద్ధతుల ద్వారా తనను తాను

కొనసాగించుకోడానికి ప్రయత్నించదు. దానికి బదులు, ఆహాన్ని బలహీనపరచడానికి అనుసరింపబడే విషయాలలోనే ఆశ్రయం పొందుతుంది. అహం యొక్క ఈ వ్యూహాలు గెరిల్లా యుద్ధం వంటివి. ఆ యుద్ధాలను ఎదుర్కోవడం చాలా కష్టం. చైతన్యం నుండి ఆహాన్ని తొలగించడం అనేది ఒక విషమమైన ప్రక్రియ మరియు 'ఎప్పుడూ ఒకే విధానాన్ని ఉపయోగించడం' ద్వారా అది సాధ్యం కాదు. అహం యొక్క స్వభావం చాలా సంక్లిష్టమైనది కనుక, దానిని వదిలించుకోడానికి సైతం అంతే సంక్లిష్టమైన చికిత్స అవసరం అవుతుంది. తన ఉనికిని పరిరక్షించుకోడానికి మరియు స్వీయ-భ్రాంతిని సృష్టించడానికి ఇంచుమించు అనంతమైన అవకాశాలు అహానికి ఉంటాయి. కనుక, అంతులేకుండా పుట్టుకొచ్చే అహం యొక్క తాజా రూపాలను ఎదుర్కోవడం సాధకునికి అసాధ్యమే అవుతుంది. పరిపూర్ణ గురువు యొక్క సహాయం మరియు కృప ద్వారా మాత్రమే అహం యొక్క మోసపూరితమైన ఉపాయాలను విజయవంతంగా ఎదుర్కోవాలని సాధకుడు ఆశించగలడు.

Para 171.2

Master as last resort

In most cases it is only when the aspirant is driven to realize the futility of all his efforts that he approaches a Master. By himself he can make no headway toward the goal that he dimly sights and seeks. The stubborn persistence of the ego exasperates him, and in this clear perception of helplessness he surrenders to the Master as his last and only resort. The self-surrender amounts to an open admission that the aspirant now has given up all hope of tackling the problems of the ego by himself and that he relies solely upon the Master. It is like saying, "I am unable to end the wretched existence of this ego. I therefore look to you to intervene and slay it." This step, however, turns out to be more fruitful than all other measures that might have been tried for the slimming down and subsequent annihilation of the ego. When through the grace of the Master the ignorance that constitutes the ego is dispelled, there is the dawn of Truth-which is the goal of all creation.

చిట్టచివరి ప్రయత్నం గురువును ఆశ్రయించడమే

ఎక్కువ సందర్భాలలో, సాధకుడు తన ప్రయత్నాలన్నింటి వ్యర్థతను గ్రహించినప్పుడే, ఒక గురువును ఆశ్రయిస్తాడు. సాధకుడు, తనకు అస్పష్టంగా మాత్రమే కనబడుతున్న మరియు వెదకుతున్న గమ్యం వైపుకు అతడిక తనంతట తానుగా ముందుకు సాగలేడు. అహం యొక్క మొండి పట్టుదల అతనికి చిరాకెత్తిస్తుంది. ఆ నిస్సహాయతలోనుండి పుట్టిన స్పష్టమైన అవగాహనలో అతడు చిట్టచివరి ఏకైక ప్రయత్నంగా గురువును శరణు జొచ్చుతాడు. 'ఈ స్వీయ-సమర్పణ యొక్క అర్థం, సాధకుడు ఇప్పుడు అహం యొక్క సమస్యలను తనంత తానుగా పరిష్కరించాలనే ఆశను వదులుకున్నాడనీ మరియు దానికోసం అతడు గురువుపై మాత్రమే ఆధారపడతాడని బహిరంగంగా అంగీకరించినట్టు లెక్క. "నేనిక ఈ అహం యొక్క దౌర్భాగ్యమైన ఉనికిని అంతం చేయలేకపోతున్నాను. కనుక, నీవు (గురువు) జోక్యం చేసుకొని అహాన్ని సంహరించాలని కోరుతున్నాను" అని చెప్పడం వంటిదే ఇది. అయితే, ఆహాన్ని కృశింపజేయడానికి మరియు సమూలంగా నాశనం చేయడానికి చేపట్టిన అన్ని ఇతర చర్యల కంటే ఈ చర్య ఫలప్రదంగా మారుతుంది. గురువు యొక్క కృప ద్వారా 'నిజానికి అజ్ఞానమే అయిన అహం' తొలగిపోయినప్పుడు, యావత్ సృష్టి యొక్క గమ్యమే అయిన సత్యం ఉదయిస్తుంది.

The Nature of the Ego and Its Termination: Part III

అహం యొక్క స్వభావం మరియు దానిని అంతమొందించడం: భాగం III

The Forms of the Ego and Their Dissolution

అహం యొక్క రూపాలు మరియు వాటిని నిర్మూలించడం

Page_172

Para 172.1

Ego lives through idea of "mine"

The ego subsists upon mundane possessions like power, fame, wealth, ability, attainments, and accomplishments. It creates and recognizes the "thine" in order to feel what is distinctively "mine." However, in spite of all the worldly things that it claims as "mine," it constantly feels empty and incomplete. To make up for this deep restlessness in its own being, the ego seeks to fortify itself through further acquisitions. It brings the array of its entire varied possessions into relief by comparison with others who might be inferior in any one of the items stamped as "mine." And it often uses these possessions for wanton and uncalled-for self- display, even to the disadvantage of others. The ego is dissatisfied in spite of its mundane possessions; but instead of cultivating detachment from them, it seeks to derive satisfaction from a more intense sense of possession in contradistinction to others. The ego as an affirmation of separateness lives through the idea of "mine."

"నాది" అనే భావన ద్వారా అహం మనుగడ సాగిస్తుంది

అధికారం, కీర్తి, ఐశ్వర్యం, సామర్థ్యం(నైపుణ్యం), విజయాలు మరియు ప్రావీణ్యతలు మొదలగు ప్రాపంచిక సంపదలపై ఆధారపడి అహం మనుగడ సాగిస్తుంది. "నాది" అయిన దానిని ప్రత్యేకంగా భావించడానికి గాను, అహం "నీది" అనేదానిని సృష్టిస్తుంది. దానిని గుర్తిస్తుంది కూడా. అయినా, "నాది" అని చెప్పుకొనే ప్రాపంచిక విషయాలు అనేకం ఉన్నప్పటికీ, అహం నిరంతరం శూన్యంగానూ మరియు అసంపూర్ణంగానూ ఉన్న భావనను పొందుతుంది. స్వీయ అస్తిత్వంలో ఏర్పడిన ఈ లోతైన అశాంతిని భర్తీ చేయడానికి గాను అహం మరిన్ని విషయాలను సంపాదించడం ద్వారా తనను తాను బలపరచుకోవాలని ప్రయత్నిస్తుంది. అహం, "నాది" గా ముద్ర వేయబడిన ఏదేని ఒక వస్తువును తక్కువ స్థాయిలో ఉండే ఇతర వస్తువులతో పోల్చి, వైవిధ్య భరితమైన తన యావత్ సంపదల శ్రేణికి ఉపశమనాన్ని కలిగిస్తుంది. ఈ సంపదలను అవాంఛనీయమైన స్వీయ-ప్రదర్శన కోసం కావాలని అహం తరచు వినియోగిస్తుంది. తనకు ప్రాపంచిక సంపదలు ఉన్నప్పటికీ అహం అసంతృప్తిగానే ఉంటుంది. అయితే, ఆ సంపదల నుండి నిస్సంగాన్ని పెంపొందించుకోడానికి బదులు, ఇతరులకు కాకుండా తన ఆధీనంలోనే ఆ సంపదలు ఉన్నందుకు మరింత తీవ్రమైన సంతృప్తిని పొందడానికి ప్రయత్నిస్తుంది. వేర్పాటుతనానికి ఒక ధృవీకరణగా, అహం "నాది" అనే భావన ద్వారా మనుగడ సాగిస్తుంది.

Para 172.2

Forms of ego

The ego wants to feel separate and unique, and it seeks self-expression either in the role of someone who is decidedly better than others or in the role of someone who is decidedly inferior. As long as there is ego, there is an implicit background of duality; and as long as there is the background of duality, the mental operations of comparison and contrast cannot be effectively stilled for long. Therefore, even when a person seems to feel a sense of equality with another, this feeling is not securely established. It marks a point of transition between the two attitudes of the ego rather than permanent freedom from the distinction between the "I" and the "you."

అహం యొక్క రూపాలు

ఇతరులనుండి తాను వేరుగా ఉండాలని మరియు తాను అద్వితీయంగా ఉండాలని అహం కోరుకుంటుంది. అహం, (1)ఇతరులకంటే నిశ్చయంగా మెరుగ్గా ఉండే వ్యక్తి యొక్క పాత్రలోనైనా లేదా (2) ఇతరులకంటే నిశ్చయంగా తక్కువైన వ్యక్తి యొక్క పాత్రలోనైనా స్వీయ వ్యక్తీకరణను కోరుకొంటుంది. అహం ఉన్నంతకాలం, ద్వంద్వం యొక్క నేపధ్యం అంతర్లీనంగా కొనసాగుతూనే ఉంటుంది. ద్వంద్వం యొక్క యొక నేపధ్యం ఉన్నంతకాలం, 'పోలికలను మరియు తేడాలను చూడడం' అనే మానసిక వికారాన్ని ఎక్కువకాలం సమర్ధవంతంగా అణగద్రొక్కి ఉంచలేము. కనుక, ఒక వ్యక్తి మరొక వ్యక్తితో సమానత్వ భావనను అనుభూతి చెందినప్పటికీ, ఆ భావన స్థిరంగా సుస్థాపితం అవ్వదు. అటువంటి సమానత్వ భావన, "నేను" మరియు "నీవు" మధ్య ఉండే వ్యత్యాసం నుండి శాశ్వత స్వేచ్ఛను సూచించడానికి బదులు, అహం యొక్క రెండు దృక్పథాల మధ్య (పైన పేర్కొనబడిన1 &2 మధ్య ఊగిసలాడడానికి) ఒక పరివర్తన బిందువును సూచిస్తుంది.

Page_173

Para 173.1

Idea of equality

This pseudo sense of equality, where it exists, may be stated in the formula "I am not in any way inferior or superior to the other." This will at once be seen to be a negative assertion of the ego. The balance between the "I " and the "you" is constantly disturbed by the predominance of a superiority or inferiority complex. The idea of equality arises to restore this lost balance. The negative assertion of the ego in the form of equality is, however, utterly different from the sense of unity that is characteristic of the life of spiritual freedom. Although the sense of equality is made the basis of many social and political ideals, the real conditions of rich cooperative life are fulfilled only when the bare idea of equality is replaced by the realization of the unity of all life.

సమానత్వ భావన

సమానత్వం అనే మిథ్యా భావన ఒకవేళ ఉన్నట్లయితే, దానిని ఒక సూత్రంగా ఇలా చెప్పవచ్చును " నేను ఏ విధంగానూ మరొకరికంటే తక్కువ కాను లేదా ఎక్కువ కాను." తక్షణమే, అది అహం యొక్క ప్రతికూల ధృవీకరణగా కనిపిస్తుంది. "నేను" మరియు " నీవు" మధ్య ఉండే సమతూకం "నేను ఇతరులకంటే అధికుడను అనే మనోవికారం యొక్క లేదా నేను ఇతరులకంటే అల్పుడను అనే మనో వికారం" యొక్క ప్రాబల్యం చేత సదా చెదరగొట్టబడుతూనే ఉంటుంది. కోల్పోయిన ఈ సమతూకాన్ని పునరుద్ధరించడానికే 'సమానత్వం అనే భావన' పుట్టుకొస్తుంది. అయితే, 'సమానత్వం రూపంలో అహం యొక్క ప్రతికూల ధృవీకరణ', 'ఆధ్యాత్మిక స్వాతంత్ర్యం యొక్క లక్షణమైన ఏకత్వ భావనకు' పూర్తిగా భిన్నమైనది. సమానత్వం అనే భావన అనేక సామాజిక మరియు రాజకీయ ఆదర్శాలకు ఆధారం అవుతుంది. అయినప్పటికీ, సమానత్వం అనే 'వట్టి భావన స్థానాన్ని' 'జీవులన్నీ ఒక్కటే' అనే అనుభవజ్ఞానం ఆక్రమించినప్పుడు మాత్రమే, సుసంపన్నమైన సహకార జీవితం యొక్క వాస్తవ పరిస్థితులన్నీ నెరవేరతాయి.

Para 173.2

Two complexes

The feelings of superiority and inferiority are reactions to each other, and the artificially induced feeling of equality might be regarded as a reaction to both. In all these three modes the ego succeeds in

asserting its separateness. The superiority complex and the inferiority complex for the most part remain disconnected from each other. They both seek separate and alternate expression through suitable objects, as when a person dominates those whom he regards as his inferiors and submits to those whom he looks upon as his superiors. But such alternative expression through contrasting behavior only accentuates these opposite complexes instead of leading to their dissolution.

రెండు విధాలైన మనోవికారాలు

‘‘‘నేను ఇతరులకంటే అధికుడను అనే మనోవికారం మరియు నేను ఇతరులకంటే అల్పుడను అనే మనో వికారం’’’ అనే భావనలు ఒక దానికొకటి ప్రతిచర్యలే. కృత్రిమంగా ప్రేరేపింపబడిన సమానత్వ భావనను ఈ రెండింటికీ ప్రతిచర్యగా పరిగణించవచ్చును. ఈ మూడు విధానాలలోనూ (ఆధిక్యత, ఆత్మన్యూనత, మిధ్యా సమానత్వ భావన) కూడా అహం తన వేర్పాటుతనాన్ని ధృవీకరించుకోవడంలో విజయం సాధిస్తుంది. నేను ఇతరులకంటే అధికుడను అనే మనోవికారం మరియు నేను ఇతరులకంటే అల్పుడను అనే మనో వికారం చాలావరకు ఒకదాని నుండి మరొకటి విడిగానే ఉంటాయి. ఈ రెండూ కూడా తగిన వస్తువుల (లేదా వ్యక్తుల) ద్వారా వేర్వేరుగాను, ఒకదాని తరువాత ఒకటిగాను వ్యక్తమవాలని కోరుకుంటాయి. ఉదాహరణకు, ఒక వ్యక్తి తనకంటే అల్పులుగా పరిగణింపబడేవారి మీద ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తాడు మరియు తనకంటే అధికులుగా పరిగణింపబడేవారికి లొంగిపోతాడు. కాని, విరుద్ధమైన ప్రవర్తనల ద్వారా అటువంటి ప్రత్యామ్నాయ వ్యక్తీకరణ, ఈ పరస్పర వ్యతిరేక మనోవికారాలను విచ్ఛినం చేయడానికి బదులు వాటిని పెంచడానికే దారి తీస్తుంది.

Para 173.3

Superiority complex

The superiority complex is stirred when a person meets someone who is in some way remarkably inferior in mundane possessions. In spite of its many possessions, the ego is constantly confronted with the spectacle of its intrinsic emptiness. Therefore it clings to the comforting delusion of its worthwhileness by demonstrating the greatness of its possessions. This contrast is not confined to theoretical comparison but often exhibits itself in an actual clash with others. Thus, aggressiveness is a natural outcome of the need to compensate for the poverty of the ego-life.

నేను ఇతరులకంటే అధికుడను అనే మనోవికారం

ప్రాపంచిక సంపదలకు సంబంధించి ఏదో విధంగా, విశేషంగా అల్పుడైన ఒక వ్యక్తిని కలవగానే నేను ఇతరులకంటే అధికుడను అనే మనోవికారం పురికొల్పబడుతుంది. అనేక వనరులను కలిగి ఉన్నప్పటికీ, అహం నిరంతరాయంగా ‘అంతర్గతమైన శూన్యత’ అనే తమాషాను ఎదుర్కొంటూనే ఉంటుంది. కనుక, అహం తనకు గల వనరుల గొప్పదనాన్ని ప్రదర్శించడం ద్వారా ‘తాను విలువగలదానను’ అనే ఓదార్పునిచ్చే భ్రాంతిని అంటిపెట్టుకొని ఉంటుంది. ఈ వ్యత్యాసం సిద్ధాంతికపరమైన పోలికకు మాత్రమే పరిమితమై ఉండదు; అది తరచుగా ఇతరులతో ‘వాస్తవ సంఘర్షణనల’ ద్వారా తనను తాను ప్రదర్శించుకుంటుంది. ఆ విధంగా, దూకుడుతనం అనేది ‘అహం తోడైన జీవితం యొక్క పేదరికాన్ని’ భర్తీ చేయాల్సిన అవసరం నుండి సహజంగానే పుడుతుంది. (ప్రాపంచిక సంపద లేని వ్యక్తి తారసపడగానే, SC పురివిప్పుతుంది.)

Page_174

Para 174.1

Inferiority complex

The inferiority complex is stirred when a person meets someone who is in some way remarkably

superior in respect to mundane possessions. But his submissiveness to the other is rooted either in fear or selfishness. It can never be whole-hearted or spontaneous because there is a lurking jealously of and even hatred for the other for possessing something he would rather have for himself. All forced and outward submission is purely the effect of an inferiority complex and can only enhance the ego in one of its worst forms. The ego attributes its sense of emptiness to the apparently inferior possessions it can claim as "mine," rather than to its deep-rooted viciousness in seeking fulfillment through possessions. Awareness of its inferiority in possessions becomes only a further stimulus for making desperate efforts to add to its possessions through such means as are available to it. Thus while perpetuating the inward poverty of the soul, the inferiority complex, like the superiority complex, constitutes an agent for selfishness and social chaos, and for the accumulation of that type of ignorance which characterizes the ego.

నేను ఇతరులకంటే అల్పుడను అనే మనోవికారం

ప్రాపంచిక సంపదలకు సంబంధించి ఏదో విధంగా, విశేషంగా అధికుడైన ఒక వ్యక్తిని కలవగానే నేను ఇతరులకంటే అల్పుడను అనే మనోవికారం పురికొల్ప బడుతుంది. కాని, 'మరొకరి పట్ల అతడు అలా విధేయతను చూపించడానికి' మూలం భయంలోనో లేదా స్వార్థంలోనో వేళ్లూనుకొని ఉంటుంది. ఆ విధేయత ఎన్నడూ నిండు హృదయంతో కూడి ఉండదు లేదా అప్రయత్నపూర్వకంగానూ ఉండదు. ఎందుకంటే, తాను సొంతం చేసుకోవాలనుకొన్నదానిని కలిగి ఉన్న కారణంగా, ఆ ఇతర వ్యక్తిమీద నక్కి ఉన్న అసూయ లేదా ద్వేషం నెలకొని ఉంటుంది కాబట్టి. అస్వభావికమైన మరియు బాహ్యమైన విధేయత అంతా పూర్తిగా నేను ఇతరులకంటే అల్పుడను అనే మనోవికారం యొక్క ప్రభావమే. దీని కారణంగా అహం దాని మిక్కిలి చెడు రూపాలలో ఒకటిగా మారుతుంది. అహం, తన శూన్యతను "నావి"గా చెప్పుకొనే పైకి అల్పమైనవిగా కనిపించే సంపదలకు ఆపాదిస్తుంది. అంతేగాని, 'సంపదల ద్వారా కోరికలను తీర్చుకోడానికి ప్రయత్నించాలనే' లోతుగా పాతుకుపోయిన దుష్టత్వానికి ఆపాదించదు. 'సంపదలలో తన అల్పత్వం గురించిన ఎరుక', మరిన్ని సంపదలను ప్రోగుచేసుకోడానికి – అందుబాటులో ఉన్న అన్ని మార్గాల ద్వారా —– అదనపు ప్రేరణ అవుతుంది. ఆ విధంగా, ఆత్మ యొక్క ఆంతరిక పేదరికాన్ని శాశ్వతం చేస్తూనే, నేను ఇతరులకంటే అల్పుడను అనే మనో వికారం 'నేను ఇతరులకంటే అధికుడను అనే మనోవికారం' వలెనే స్వార్థానికి, సామాజిక గందరగోళానికి మరియు అహాన్ని సూచించే ఒక రకమైన అజ్ఞానం ప్రోగుపడడానికి ప్రతినిధిగా వ్యవహరిస్తుంది.

Para 174.2

Surrender different from inferiority complex

When a person comes into contact with a Perfect Master and recognizes him as having the state of egoless Perfection, he voluntarily surrenders himself to the Master. The disciple perceives the ego to be a source of perpetual ignorance, restlessness, and conflict; and he also recognizes his own inability to terminate it. But this self-surrender should be carefully distinguished from the inferiority complex because it is accompanied by awareness that the Master is the ideal and as such has a basic unity with the disciple. Such self-surrender is in no way an expression of loss of confidence. On the contrary, it is an expression of confidence in the final overcoming of all obstacles through the help of the Master. The appreciation of the divinity of the Master is the manner in which the higher Self of the disciple expresses its sense of dignity.

సర్వార్పణ, 'నేను అల్పుడను అనే మనోవికారాని' కంటే భిన్నమైనది

ఒక వ్యక్తి పరిపూర్ణ గురువు యొక్క సాంగత్యం లోనికి వచ్చినప్పుడు మరియు ఆ గురువు అహంలేని పరిపూర్ణతను కలిగి ఉన్నాడని గుర్తించినప్పుడు, ఆ వ్యక్తి స్వచ్ఛందంగా తనను తాను ఆ గురువుకు సర్వార్పణ చేసుకొంటాడు. ఎడతెగని అజ్ఞానానికి, అశాంతికి, సంఘర్షణకు మూలం అహమే అని శిష్యుడు గ్రహిస్తాడు; ఆ ఆహాన్ని అంతమొందించడంలో తన స్వీయ

అసమర్ధతను కూడా శిష్యుడు గుర్తిస్తాడు. కాని, ఈ ఆత్మ-సమర్పణను నేను అల్పుడను అనే మనోవికారం నుండి వేరైనదిగా జాగ్రతగా గుర్తించాలి. ఎందుకంటే, ఈ ఆత్మ-సమర్పణలో 'గురువే ఆదర్శం' అనే ఎరుక ఉంటుంది; కనుక ఆ గురువుకు శిష్యునితో ప్రాథమికంగా ఐక్యత ఉంటుంది. అటువంటి ఆత్మ-సమర్పణ ఏ విధంగానూ ఆత్మ విశ్వాసాన్ని కోల్పోవడాన్ని చాటదు. పైగా, అట్టి ఆత్మ-సమర్పణ గురువు సహాయం ద్వారా అన్ని అడ్డంకులను అంతిమంగా అధిగమించడంలో ఉండే విశ్వాసం యొక్క వ్యక్తీకరణయే అవుతుంది. గురువు యొక్క దివ్యత్వాన్ని గుర్తించడం ద్వారానే శిష్యుని యొక్క 'ఉన్నతమైన నేను' (స్వస్వరూపం) గురువు పట్ల తన గౌరవ భావాన్ని వ్యక్తం చేస్తుంది.

Para 174.3

Intervention of Master

In order to bring about a rapid dissolution of these two chief forms of the ego, the Master may deliberately stir both of these complexes in alternation. If the disciple is on the point of losing heart and giving up the search, he might arouse in him deep self-confidence. If he is on the point of becoming egotistic, he might break through this new barrier by creating situations in which the disciple has to accept and recognize his own incapacity or futility. Thus the Master wields his influence over the disciple to expedite the stages that the melting ego passes through before its final disappearance.

గురువు యొక్క జోక్యం

అహం యొక్క ఈ రెండు ప్రధాన రూపాలను వేగంగా విచ్ఛిన్నం చేయడానికి గాను, గురువు ఈ రెండు మనో వికారాలను ఒకదాని తరువాత ఒకటిగా కావాలని రేకెత్తించవచ్చును. నేను అల్పుడను అనే మనో వికారం కారణంగా ఒకవేళ శిష్యుడు గనుక నిరుత్సాహపడి అన్వేషణ నుండి విరమించుకొనే పరిస్థితి వచ్చినట్లయితే, గురువు ఆ శిష్యునిలో ప్రగాఢమైన ఆత్మ విశ్వాసాన్ని పురికొల్పవచ్చును. నేను అధికుడను అనే మనో వికారం ద్వారా ఒకవేళ శిష్యుడు గనుక అహంకారిగా మారే దశను చేరుకొంటే, శిష్యుడు తన అసమర్ధతను లేదా నిరర్ధకత్వాన్ని అంగీకరించి, గుర్తించే పరిస్థితులను సృష్టించడం ద్వారా గురువు ఆ క్రొత్త అడ్డంకిని ఛేదించవచ్చును. ఆ విధంగా, గురువు శిష్యునిపై తన ప్రభావాన్ని ఉపయోగించి, అహం చివరిగా పూర్తిగా అదృశ్యమైపోయే ముందుగా, అది కరిగిపోయే దశలను వేగవంతం చేస్తాడు.

Page_175

Para 175.1

Adjustment to Master results in dissolution of complexes

The superiority and inferiority complexes have to be brought into intelligent relation with each other if they are to counteract each other. This requires a situation in which both would be allowed to have their play at the same time, without requiring the repression of one in order to express the other. When the soul enters into a dynamic and vital relation with the Master, the complexes concerned with the senses of inferiority and superiority are both brought into play; and they are so intelligently accommodated that they counteract each other. The disciple then feels that he is nothing in himself, but in and through the Master he is enlivened by the prospect of being Everything.

గురువుకు తగినట్టుగా సర్దుబాటు చేసుకోవడం మనోవికారాల విచ్ఛిన్నానికి దారితీస్తుంది

'నేను అధికుడను' అనే మనో వికారం మరియు 'నేను అల్పుడను' అనే మనో వికారం పరస్పరం పరిహరించుకోవాలంటే, ఒకదానితో మరొకటి తెలివైన (సత్యం వైపుకు తీసుకువెళ్లే) సంబంధంలోనికి తీసుకురాబడాలి. ఒకదానిని ప్రదర్శించడం కోసం

మరొకదానిని అణచివేసే పరిస్థితి కాకుండా, ఒకే సమయంలో ఈ రెండూ కూడా చురుగ్గా ప్రదర్శింపబడడానికి అనుమతించే పరిస్థితి దీనికి అవసరం. ఆత్మ గనుక గురువుతో 'ఎప్పటికప్పుడు వికసిస్తూ పోయే' ఒక కీలకమైన సంబంధంలోనికి ప్రవేశించినట్లయితే, ఈ రెండు మనోవికారాలు కూడా కార్యరంగంలోకి తేబడతాయి మరియు పరస్పర చర్యకు అవకాశం ఉండేలా ఆ రెండూ అనుమతించబడతాయి. అప్పుడు, శిష్యుడు 'తనకు తానుగా ఎందుకూ కొరగాని వాడిననియు', అదే గురువులోను, గురువు ద్వారాను అయితే 'తాను సర్వం అయ్యే అవకాశం' తనలో ప్రాణం పోసుకుంటుందనియు భావిస్తాడు.

Para 175.2

Thus at one stroke the two complexes are brought into mutual tension and tend to annihilate each other in the attempt the disciple makes to adjust himself to the Master. With the dissolution of these opposite complexes, there comes a breaking down of the separative barriers of the ego in all its forms. With the breaking down of the barriers of separation, there arises divine love. With the arising of divine love, the separate feeling of "I," as distinguished from "you," is swallowed up in the sense of their unity.

ఆ విధంగా, ఒక్క దెబ్బతో ఆ రెండు మనోవికారాలు పరస్పర ఉద్రిక్తతకు గురవుతాయి, మరియు గురువుతో సర్దుబాటు చేసుకోడానికి శిష్యుడు చేసే ప్రయత్నంలో అవి ఒకదానినొకటి నాశనం చేసుకొంటాయి. ఈ పరస్పర వ్యతిరేకమైన మనో వికారాల విచ్ఛిన్నంతో, వేర్పాటుతనాన్ని కలిగించే ' అన్ని రూపాలలో ఉన్న అహం యొక్క అవరోధాలు' నాశనం అవుతాయి. అలా, వేర్పాటును కలిగించే అవరోధాలు తొలగిపోవడంతో దైవీ ప్రేమ పుడుతుంది. దైవీ ప్రేమ యొక్క పుట్టుకతో, "నీవు" నుండి వేరుగా గుర్తించబడిన "నేను" అనే వేర్పాటు భావన ఆ రెండింటి ఐక్య బావనలో హరించివేయబడుతుంది.

Para 175.3

Analogy of driver

For a car to move toward its destination, a driver is necessary. However, the driver may be susceptible to strong attractions for things that he encounters on the way; and he might not only halt at intervening places for an indefinite time but also get lost by the wayside in pursuit of things that have only temporary charm. Thus he might keep the car moving all the time but without coming nearer the goal, and he might even get further away from it. Something like this happens when the ego assumes control of human consciousness. The ego may be compared to a driver who has a certain amount of control over a car and a certain capacity to drive it, but who is in complete darkness about its ultimate destination.

డ్రైవర్ (వాహన చోదకుని) ఉపమానం

ఒక కారు గమ్యస్థానం వైపుకు కదలాలంటే, ఒక డ్రైవర్ అవసరం. అయితే, డ్రైవర్ దారిలో ఎదురయ్యే విషయాల పట్ల బలమైన ఆకర్షణకు లోనవ్వవచ్చును. అతడు మార్గ మధ్యంలో నిరవధిక కాలం పాటు ఆగిపోవచ్చును. అంతే కాకుండా, కేవలం తాత్కాలికంగా మాత్రమే రంజింపజేసే వస్తువులను వెంబడిస్తూ దారి తప్పిపోవచ్చును కూడా. ఆ విధంగా, అతడు కారును నడుపుతూనే ఉన్నప్పటికీ గమ్యాన్ని మాత్రం చేరుకోలేడు. దానికి విరుద్ధంగా, అతడు గమ్యం నుండి మరింత దూరంగా వైదొలగవచ్చును కూడా. అహం, మానవ చైతన్యం యొక్క నియంత్రణను తన చేతిలోనికి తీసుకున్నప్పుడు ఇలాగే జరుగుతుంది. కారు మీద ఎంతో కొంత నియంత్రణ కలిగి ఉన్నప్పటికీ మరియు దానిని నడపడంలో కొంత నేర్పు ఉన్నప్పటికీ, చేరవలసిన అంతిమ గమ్యం గురించి పూర్తిగా అజ్ఞానంలో ఉన్న ఒక డ్రైవర్¬తో అహాన్ని పోల్చవచ్చును.

Para 176.1

For a car to reach its ultimate destination, it is not enough merely to have someone who can drive the car. It is equally necessary that this driver should be able to direct the car toward the destination. As long as the movement of consciousness is under the full and exclusive domination of the ego, the spiritual advancement of the person is jeopardized by the natural tendency of the ego to strengthen the separative barriers of false imagination. So, because of ego-centered activities, consciousness remains enclosed by the walls of its own creation and moves within the limits of this mayavic prison.

ఒక కారు తన అంతిమ గమ్యాన్ని చేరుకోవాలంటే, కారును నడపగల వ్యక్తి ఉంటే సరిపోదు. ఆ డ్రైవర్ కారును గమ్యస్థానం వైపుకు నడిపించగలగడం కూడా అంతే అవసరం. చైతన్యం యొక్క చలనం అహం యొక్క పూర్తి అయిన మరియు ప్రత్యేకమైన ఆధిపత్యంలో ఉన్నంతవరకు, అహం—‘అసత్యమైన ఊహ ద్వారా వేర్పాటును కలిగించే అడ్డంకులను బలోపేతం చేసేది ఇదే’— యొక్క సహజమైన ధోరణి వలన వ్యక్తి యొక్క ఆధ్యాత్మిక పురోగమనానికి హాని కలుగుతూనే ఉంటుంది. కనుక, అహం కేంద్రంగా జరిగే కార్యకలాపాల కారణంగా చైతన్యం తనకు తానుగా సృష్టించుకున్న గోడల మధ్య బందీ అయిపోతుంది మరియు మాయ అనే ఖైదు యొక్క పరిమితుల మధ్యలోనే తిరుగుతుంటుంది.

Para 176.2

If consciousness is to be emancipated from its limitations and rendered adequate to serve the original purpose for which it came into existence, it must draw its directive momentum not from the ego but from some other principle. In other words, the driver who is ignorant of the ultimate destination must be exchanged for another driver who is free from all the allure of accidental things encountered on the way, and who centers his attention not on the rest stations or side attractions but on the ultimate goal of non duality. The shifting of the center of interest from unimportant things to truly important values is comparable to the transference of power from the ignorant driver to the driver who knows the destination. Concurrent with this gradual shifting of the center of interest, there is progressive dissolution of the ego and motion toward the Truth.

చైతన్యానికి దాని పరిమితులనుండి విముక్తి కలిగించాలంటే, మరియు అది ఏ ప్రయోజనం కోసమైతే ఉనికిలోకి వచ్చిందో, ఆ అసలు ప్రయోజనం తగినంతగా నెరవేరాలంటే, అది (చైతన్యం) దాని చోదక శక్తిని అహం నుండి కాకుండా మరే ఇతర మూలం నుండి అయినా పొందాలి. మరోలా చెప్పాలంటే, అంతిమ గమ్యం గురించి తెలియని డ్రైవర్ స్థానంలో ‘మార్గంలో ఆకస్మికంగా ఎదురయ్యే అన్ని ప్రలోభాలనుండి విముక్తి పొందిన వాడు మరియు తన దృష్టిని ‘విశ్రాంతి మజిలీ’ల మీదా లేదా దారి ప్రక్కన ఉండే ఆకర్షణల మీదా కాకుండా, అద్వితీయమైన అంతిమ గమ్యం మీద మాత్రమే సారించేవాడు అయిన మరొక డ్రైవరును నియమించుకోవాలి. మనస్సును ఆకర్షించే కేంద్రాన్ని అప్రధానమైన విషయాల నుండి నిజంగా ముఖ్యమైన విలువల వైపుకు మార్చడాన్ని, గమ్యం తెలియని డ్రైవర్ స్థానంలో గమ్యం తెలిసిన డ్రైవర్¬ను నియమనించడంతో పోల్చవచ్చును. ముఖ్య కేంద్రాన్ని మార్చగానే, వెంటనే అహం యొక్క విచ్ఛిన్నం మరియు క్రమంగా సత్యం వైపుకు కదలడం సంభవిస్తాయి.

Para 176.3

Ego attempts integration around false idea

If the ego were nothing but a medium for the integration of human experience, it would be possible for one to get established in the final Truth merely by carrying further the activity of the ego. But while playing a specific part in the progress of consciousness, the ego also represents an active principle of

ignorance that prevents further spiritual development. Having taken an illusion as the foundation for the construction of its edifice, it never succeeds in anything but the building of illusions one upon another. Arriving at the Truth is actually hindered rather than helped by the function of the ego. The process of arriving at the Truth can be fruitful only if the integration presided over by the ego is carried further without bringing in the basic ignorance of separateness.

అహం, తప్పుడు ఆలోచనల చుట్టూ ఏకీకృతం అవ్వడానికి ప్రయత్నిస్తుంది

అహం గనుక మానవ అనుభవాన్ని ఏకీకృతం చేయడానికి కేవలం ఒక మాధ్యమమే తప్ప మరేమీ కానట్లయితే, అహం యొక్క కార్యకలాపాలను అలాగే ముందుకు తీసుకు వెళ్ళడం ద్వారా అంతిమ సత్యంలో సుస్థాపితం అవ్వడం సాధ్యమై ఉండేది. కాని అహం, చైతన్య పురోగమనంలో ఒక నిర్దిష్టమైన పాత్రను పోషిస్తున్నప్పుడు, తదుపరి ఆధ్యాత్మిక పురోగమనాన్ని నిరోధించే అజ్ఞానానికి చెందిన ఒక సూత్రంగా కూడా వ్యవహరిస్తుంది. అహం, ఒక భ్రాంతిని తన భవన నిర్మాణానికి పునాదిగా ఎంచుకున్న తరువాత, ఒక భ్రాంతి మీద మరొక భ్రాంతిని నిర్మించడంలో తప్ప మరి దేనిలోనూ విజయం సాధించలేదు. సత్యాన్ని చేరుకోవడంలో, అహం యొక్క పనితీరు సహాయపడడానికి బదులు ఆటంకంగా పరిణమిస్తుంది. అహం చేపట్టిన ఏకీకరణ 'వేర్పాటుతనం అనే అజ్ఞానానికి' తావివ్వకుండా నిర్వహింపబడినప్పుడు మాత్రమే, సత్యాన్ని చేరుకొనే ప్రక్రియ విజయవంతం కాగలదు.

Para 176.4

Master becomes new nucleus of integration

As long as human experience lies within the limitation of duality, integration of experience is an essential condition for a rational and significant life. But the ego as a nucleus for integration has to be renounced because of its inevitable alliance with the forces of ignorance. There arises, then, an imperative need for a new center of integration that will steer clear of the basic ignorance of separateness and will allow free scope for the incorporation of all values formerly inaccessible to the ego-center. Such a new center is provided by the Master, who expresses all that has real value and who represents the absolute Truth. The shifting of interest from unimportant things to important values is facilitated by allegiance and self-surrender to the Master, who becomes the new nucleus for integration.

ఏకీకరణకు గురువే ఒక క్రొత్త కేంద్రం అవుతాడు

మానవ అనుభవం ద్వంద్వం యొక్క పరిమితులలోనే ఉన్నంత వరకు, అనుభవాన్ని ఏకీకృతం చేయడం అనేది 'హేతుబద్ధమైన మరియు గణనీయమైన జీవితానికి' ఒక అవసరమైన పరిస్థితియే అవుతుంది. కాని, 'అహం ఏకీకరణకు కేంద్రంగా ఉండడం' అంటే అజ్ఞానం యొక్క శక్తులతో అనివార్యంగా మైత్రి కొనసాగించడమే కాబట్టి, దానిని (అహాన్ని ఏకీకరణకు కేంద్రంగా ఉండడాన్ని) పరిత్యజించాలి. అప్పుడు, వేర్పాటుతనం అనే ప్రాథమిక అజ్ఞానాన్ని దూరం చేయగలది మరియు గతంలో అహం యొక్క కేంద్రానికి అందుబాటులో లేనిది అయిన ఒక క్రొత్త ఏకీకరణ కేంద్రం యొక్క ఒక అవసరం అనివార్యం అవుతుంది. నిజమైన విలువ గల అన్నింటినీ వ్యక్తం చేసేవాడు మరియు పరిపూర్ణ సత్యానికి ప్రాతినిధ్యం వహించేవాడు అయిన గురువే అటువంటి క్రొత్త కేంద్రాన్ని అందిస్తాడు. గురువుకు విధేయత చూపడం ద్వారా మరియు స్వీయ-సమర్పణ అవ్వడం ద్వారా అప్రధానమైన విషయాలనుండి ముఖ్యమైన విలువల వైపుకు ఆసక్తిని మరల్చడం సులభం అవుతుంది. అప్పుడు, గురువే ఏకీకరణకు క్రొత్త కేంద్రకం అవుతాడు.

Para 177.1

Union with Master and realization of Truth

The Master, when truly understood, is a standing affirmation of the unity of all life. Allegiance to the Master, therefore, brings about a gradual dissociation from the ego-nucleus, which affirms separateness. After this important crisis in the life of an individual, all mental activity has a new frame of reference. And its significance is to be gathered in the light of its relation to the Master as the manifestation of infinite Truth, not in the light of any relation to the ego-center as a limited "I." The person henceforth finds that all acts that flow from him are no longer initiated from the limited "I" but are all inspired by the Truth working through the Master. He is also no longer interested in the well-being of the limited self but is only interested in the Master as representing universal and undivided life. He offers all his experiences and desires to the Master, reserving neither the good nor the evil for the limited "I," stripping the ego of all content.

గురువుతో ఐక్యమవ్వడం మరియు సత్యాన్ని అనుభవపూర్వకంగా పొందడం

నిజంగా అర్థం చేసుకోబడితే, గురువు అన్ని జీవుల ఐక్యతకు ఒక నిలువెత్తు నిదర్శనం. కనుక, గురువు పట్ల ఉండే విధేయత 'అహం-కేంద్రకం నుండి' (ఈ అహమే వేర్పాటుతనాన్ని ధృవీకరిస్తుంది) క్రమంగా వేరుపరుస్తుంది. ఒక వ్యక్తి జీవితంలో ఈ ముఖ్యమైన సంక్షోభం (అహం-కేంద్రకం నుండి వేరుపడిన తరువాత) తరువాత, యావత్ మానసిక ప్రక్రియ ఒక క్రొత్త ప్రమాణాన్ని పెంపొందించుకుంటుంది. ఆ ప్రమాణానికున్న ప్రాముఖ్యతను తెలుసుకోవాలంటే, ఒక పరిమిత "నేను" గా అహం-కేంద్రంతో ఉండే సంబంధం యొక్క నేపథ్యంలో కాకుండా, గురువును అనంత సత్యం యొక్క వ్యక్తీకరణగా భావిస్తూ అతనితో నెరపే సంబంధం యొక్క నేపథ్యంలోనే సాధ్యమవుతుంది. ఇకపై, తన చర్యలన్నీ ఇక ఎంతమాత్రమూ పరిమిత "నేను" నుండి కాకుండా గురువు ద్వారా పనిచేసే సత్యం నుండే స్ఫూర్తిని పొందుతున్నాయని సంబంధిత వ్యక్తి కనుగొంటాడు. అతనికి ఇక ఎంత మాత్రమూ పరిమిత నేను యొక్క యోగ క్షేమాల పట్ల ఆసక్తి ఉండదు. విశ్వాత్మకమైన మరియు అవిభాజ్యమైన జీవితానికి ప్రాతినిధ్యం వహించే గురువుపట్ల మాత్రమే అతనికిక ఆసక్తి ఉంటుంది. అతడు తన పరిమిత "నేను" కోసం మంచిని గాని లేదా చెడును గాని ఉంచుకోకుండా, అహం లోపల ఏమీ మిగలకుండా పూర్తిగా ఒలిచేసి, తన అనుభవాలను మరియు కోరికలన్నింటినీ గురువుకే అర్పించేస్తాడు.

Para 177.2

This advancing bankruptcy of the ego does not interfere with the process of integration because the function is now performed around the new center of the Master as representing the Truth. When the ego-nucleus is completely bankrupt and devoid of any power or being, the Master, as Truth, is firmly established in consciousness as its guiding genius and animating principle. This constitutes both the attainment of union with the Master and the realization of the infinite Truth.

అహం యొక్క పనిని ఇప్పుడు సత్యానికి ప్రాతినిధ్యం వహించే గురువు అనే క్రొత్త కేంద్రం చుట్టూ నిర్వహింపబడుతుంది కాబట్టి, క్రమంగా ముందుకు సాగుతున్న 'అహం యొక్క దివాలా ప్రక్రియ' ఏకీకృత ప్రక్రియలో జోక్యం చేసుకోదు. అహం-కేంద్రకం పూర్తిగా దివాలా తీసినప్పుడు మరియు ఎలాంటి శక్తి లేకుండా నిర్వీర్యం అయిపోయినప్పుడు లేదా తన అస్తిత్వాన్ని కోల్పోయినప్పుడు, సత్యమే అయిన గురువు దిశానిర్దేశం చేసే ఒక ప్రతిభాశాలిగా, ప్రేరణ కలిగించే ఒక సూత్రంగా చైతన్యంలో దృఢంగా సుస్థాపితమౌతాడు. ఇదే, గురువుతో ఐక్యతను సాధించడం మరియు అనంత సత్యాన్ని అనుభవపూర్వకంగా సాధించడం అవుతుంది.

Para 177.3

Knowledge of true Self

As the ego gradually adjusts itself to the spiritual requirements of life-through the cultivation of humanity, selflessness and love, wholehearted surrender and offering oneself to the Master, as Truth-it suffers a drastic curtailment. It not only offers less and less resistance to spiritual unfoldment but also undergoes a radical transformation. This eventually turns out to be so great that in the end the ego, as an affirmation of separateness, completely disappears and is substituted by the Truth, which knows no separateness.

నిజ స్వస్వరూపం గురించిన జ్ఞానం

అహం క్రమంగా 'మానవత్వాన్ని, నిస్వార్థాన్నీ, ప్రేమను, సత్యమే అయిన గురువుకు నిండు హృదయంతో సర్వార్పణ చేసుకోవడం మరియు శరణాగతి అవ్వడం' మొదలగువాటిని అలవరచుకోడం ద్వారా జీవితం యొక్క ఆధ్యాత్మిక అవసరాలకు సర్దుబాటు చేసుకోగలుగుతుంది. ఈ సర్దుబాటు పెరిగే కొలదీ, అహం తీవ్రంగా తగ్గిపోతుంది. అహం, ఆధ్యాత్మిక వికాసాన్ని తక్కువగా మరింత తక్కువగా మాత్రమే ప్రతిఘటిస్తుంది. అంతేకాకుండా, అది సమూలమైన పరివర్తనకు గురవుతుంది. ఎట్టకేలకు, ఈ పరివర్తన ఎంత గొప్పగా మారుతుందంటే, వేర్పాటుతనానికి ప్రతీకగా ఉండే అహం చివరికి పూర్తిగా అదృశ్యమౌతుంది మరియు దాని స్థానాన్ని 'వేర్పాటుతనాన్ని ఎరుగని సత్యం' భర్తీ చేస్తుంది.

Page_178

Para 178.1

The intermediate steps of slimming down the ego and softening its nature are comparable to the trimming and pruning of the branches of a wild and mighty tree, while the final step of annihilation of the ego amounts to the complete uprooting of this tree. When the ego disappears entirely, there arises knowledge of the true Self. Thus, the long journey of the soul consists in developing from animal consciousness the explicit self-consciousness as a limited "I," then in transcending the state of the limited "I" of human consciousness, through the medium of the Master. At this stage the soul is initiated into the consciousness of the supreme and real Self as an everlasting and infinite "I am," in which there is no separateness and which includes all existence.

అహాన్ని శుష్కింపజేయడంలోను మరియు దాని స్వభావాన్ని మృదువుగా చేయడంలోను ఉండే మధ్యంతర దశలను 'అడవిలో ఉన్న ఒక భారీ వృక్షం యొక్క కొమ్మలను కత్తిరించడంతో' పోల్చవచ్చును. అయితే, ఆహాన్ని సమూలంగా నిర్మూలించే ఆఖరి అడుగును 'చెట్టును పూర్తిగా పెకలించివేయడంతో' పోల్చవచ్చును. అహం పూర్తిగా అదృశ్యమైనప్పుడు, నిజ స్వస్వరూపం గురించిన జ్ఞానం ఉదయిస్తుంది. ఆ విధంగా, ఆత్మ యొక్క సుదీర్ఘ ప్రయాణంలో మొదట 'జంతు చైతన్యం నుండి పరిమిత "నేను"గా ఉండే వ్యక్త స్వీయ-చైతన్యాన్ని చేరుకోవడం(అనగా మానవ చైతన్యాన్ని చేరుకుంటుంది)' తరువాత గురువు అనే మాధ్యమం ద్వారా మానవ చైతన్యం యొక్క పరిమితమైన "నేను"ను అధిగమించడం" అనేవి భాగమై ఉంటాయి. ఈ దశలో ఆత్మ సర్వోత్కృష్టమైన మరియు నిజమైన స్వస్వరూప చైతన్యంలోనికి 'శాశ్వతమైన మరియు అనంతమైన నేను' గా ప్రవేశపెట్టబడుతుంది. అక్కడ ఇక వేర్పాటుతనం ఉండదు మరియు ఆ అస్తిత్వం మిగిలిన అస్తిత్వాలన్నింటినీ తనలో కలిగి ఉంటుంది.

The Place of Occultism in Spiritual Life*: Part I

ఆధ్యాత్మిక జీవనంలో అతీంద్రియ జ్ఞానం యొక్క స్థానం*: భాగం I

*In the following three Parts, occult and occultism are generally used in the broadest sense to mean hidden or beyond the range of ordinary experience; but in certain contexts they mean more specifically psychic or supernatural (see Glossary).-ED.

*తరువాత వచ్చే మూడు భాగాలలోనూ, అతీంద్రీయత మరియు అతీంద్రియ జ్ఞానం అనే పదాలు వాటి విస్తృత అర్థంలో అనగా, గుప్తమైన లేదా సాధారణ అనుభవానికి అతీతమైన అనే భావంలో, ఉపయోగించబడ్డాయి. అయితే, కొన్ని సందర్భాలలో ఆ పదాలు ప్రత్యేకించి మానసిక సంబంధమైన లేదా మానవాతీతమైన అనే అర్థాన్ని కూడా సూచిస్తాయి- సంపాదకులు

The Value of Occult Experiences

అతీంద్రియ అనుభవాల విలువ

Page_179

Para 179.1

Psychic capacities help or hinder emancipation

The spiritual path leading to the emancipation of consciousness brings with it an unfoldment of many psychic capacities, which are latent in the human soul. This unfoldment increases the scope and range of human consciousness. These new elements often play an important part in helping or hindering the spiritual emancipation of consciousness. Therefore, the aspirant not only has to understand the value of such experiences as unusual and significant dreams, visions, astral journeys, and glimpses of the subtle world, but he also has to learn to distinguish real occult experiences from hallucinations and delusions.

విముక్తిని పొందడంలో 'మానసిక సామర్థ్యాలు' సహాయపడవచ్చును లేదా ఆటంకపరచవచ్చును

చైతన్య విముక్తికి దారితీసే ఆధ్యాత్మిక మార్గం మానవాత్మలో అంతర్లీనంగా దాగి ఉన్న అనేక మానసిక సామర్థ్యాలను వికసింపజేస్తుంది. ఈ వికాసం మానవ చైతన్యం యొక్క పరిధిని మరియు ప్రసరించే విస్తారాన్ని పెంచుతుంది. ఈ క్రొత్త అంశాలు (క్రొత్త మానసిక సామర్థ్యాలు) చైతన్యం యొక్క ఆధ్యాత్మిక విముక్తికి సహాయపడడంలోను లేదా ఆటంకపరచడంలోనూ ముఖ్యమైన పాత్రను పోషిస్తాయి. అందువల్ల, అటువంటి అనుభవాల విలువ అసాధారణమైనది అని, అవి కేవలం ప్రాముఖ్యత గల కలలేనని, దర్శనాలే అని, యాతనా శరీరంతో చేసే ప్రయాణాలే అని, సూక్ష్మ ప్రపంచం యొక్క క్షణకాల దర్శనాలే అని సాధకుడు అవగాహన చేసుకోవాలి. అంతేకాకుండా, నిజమైన అతీంద్రియ అనుభవాలను 'మానసిక భ్రాంతుల' కంటే మరియు 'భ్రమల కంటే' వేరైనవని గుర్తించడం కూడా నేర్చుకోవాలి.

Para 179.2

Contempt for occult born of ignorance

Although it is customary to exaggerate the importance of occult experiences, it is not uncommon to doubt their validity and to treat them with the contempt usually accorded to all forms of mental aberrations and abnormalities. The attitude of unqualified contempt for occult experiences is of course most pronounced in those who are not even abecedarians in direct knowledge of the occult. It hurts the ego to admit and feel that there might be vast unexplored fields of the universe that are accessible just to a limited number of persons, and from which one happens to be excluded. The undeserved

contempt that occultism at times receives is almost always the outcome of profound ignorance about its real meaning. This attitude of contempt is of course different from a cautious and critical attitude. Those who have a cautious and critical approach and who are endowed with humility and openness of mind are ever ready to recognize and admit occult phenomena when they occur.

అతీంద్రియ జ్ఞానం పట్ల తిరస్కార భావం అజ్ఞానం నుండే పుడుతుంది

అతీంద్రియ అనుభవాల ప్రాముఖ్యతను అతిశయోక్తిగా చెప్పడం వాడుకలో ఉన్నప్పటికీ, అతీంద్రియ అనుభవాల చెల్లుబాటును సందేహించడం కూడా అసాధారణం కాదు. అలాగే, అన్ని రకాల అతీంద్రియ అనుభవాలతో సాధారణంగా జతకలిసి ఉండే మానసిక విపరీతాలు మరియు అసాధారణాల కారణంగా, వాటి పట్ల ఉండే తిరస్కార భావం కూడా అసాధారణమేమీ కాదు. 'అతీంద్రియ జ్ఞానం' గురించిన ప్రాథమిక ప్రత్యక్ష జ్ఞానం సైతం లేనివారిలోనే 'అతీంద్రియ అనుభవాల పట్ల తగని తిరస్కార వైఖరి' మరింత స్పష్టంగా కనిపిస్తుంది. విశ్వంలో పరిమిత సంఖ్యలోని వ్యక్తులకు మాత్రమే అందుబాటులో ఉండే 'ఇంకనూ అన్వేషింపబడని క్షేత్రాలు' విస్తారంగా ఉండవచ్చనీ, అటువంటి సంఖ్యనుండి తాను మినహాయింపబడ్డానని అంగీకరించి భావించడం అహాన్ని బాధించవచ్చును. 'అతీంద్రియ జ్ఞానం యొక్క నిజ అర్థం గురించి ఉండే లోతైన అజ్ఞానమే' అది కొన్నిసార్లు ఎదుర్కొనే తగని తిరస్కార భావానికి ఇంచుమించు ఎల్లప్పుడూ కారణం అవుతుంది. ఈ తిరస్కార వైఖరి 'అప్రమత్తతతో కూడిన మరియు విమర్శనాత్మకమైన' వైఖరి కంటే భిన్నమైనది. అప్రమత్తతతో కూడిన మరియు విమర్శనాత్మకమైన' వైఖరితో పాటు అణకువ మరియు దాపరికంలేని మనస్సు కూడా ఉన్నవారు అతీంద్రియ విషయాలు తటస్థపడగానే, వాటిని గుర్తించడానికి మరియు అంగీకరించడానికి ఎప్పుడూ సిద్ధంగానే ఉంటారు.

Page_180

Para 180.1

Some dreams spiritually significant

An aspirant is usually helped by a Perfect Master through ordinary means, and the Master prefers to take him veiled along the spiritual path. But when there are specific indications, he may also use occult techniques to help the aspirant. Special types of dreams are among the common methods used for touching the deeper life of the aspirant. Masters have not infrequently first contacted aspirants by appearing in their dreams. Such dreams, however, have to be carefully distinguished from ordinary dreams. In ordinary dreams the subtle body is active in exercising its functions of seeing, tasting, smelling, touching, and hearing; but the soul is not using the subtle body with full consciousness. As these experiences in ordinary dreams are received subconsciously, they are in most cases purely subjective, relating to physical activities and concerning the gross world, and are the creations of nascent sanskaras stored in the mind. In some cases, however, a dream that is indistinguishable from ordinary dreams may be the reflection in the subconscious of some objective experience of the subtle body and not merely a product of fancy.

కొన్ని కలలు ఆధ్యాత్మికంగా ప్రాముఖ్యత కలిగి ఉంటాయి

ఒక సాధకునికి సాధారణ మార్గాలలోనే పరిపూర్ణ గురువు సహాయం చేస్తాడు. గురువు సాధకుణ్ణి ఆధ్యాత్మిక మార్గం గుండా ముసుగువేసి తీసుకుపోవడానికే ఇష్టపడతాడు. అయితే, నిర్దిష్టమైన సూచనలు ఉన్నప్పుడు మాత్రం, సాధకునికి సహాయం చేయడానికి గురువు అతీంద్రియ పద్ధతులను ఉపయోగించవచ్చును. సాధకుని లోతైన జీవితాన్ని తాకడానికి ఉపయోగించే సాధారణ పద్ధతులలో ప్రత్యేకమైన రకాల కలలు కూడా ఉంటాయి. గురువులు భావి సాధకులను తరచుగా వారి కలలలో కనిపించడం ద్వారా మొదటిసారి సాంగత్యం చేయడానికి కారణం లేకపోలేదు. అయితే, అటువంటి కలలను సాధారణమైన

కలలకు భిన్నమైనవని గుర్తించాలి. సాధారణమైన కలలలో చూడడం, రుచి చూడడం, వాసన చూడడం, తాకడం మరియు వినడం వంటి విధులను నిర్వహించడంలో సూక్ష్మ శరీరం చురుగ్గా ఉంటుంది. అయితే, అక్కడ ఆత్మ పూర్తి చైతన్యంతో సూక్ష్మ శరీరాన్ని వినియోగించడం అనేది ఉండదు. సాధారణ కలలలోని ఈ అనుభవాలు ఉపచైతన్యం ద్వారా అనుభవంలోకి వస్తాయి కాబట్టి, చాలా సందర్భాలలో అవి పూర్తిగా 'కర్తృ సంబంధమైనవి, భౌతిక కార్యకలాపాలకు సంబంధించినవి, స్థూల ప్రపంచానికి సంబంధించినవి మాత్రమే' అవుతాయి మరియు అవి మనస్సులో నిల్వ చేయబడిన నవజాత (అప్పుడప్పుడే పుట్టిన) సంస్కారాల సృష్టియే అవుతాయి. అయితే, కొన్ని సందర్భాలలో సాధారణ కలలకు భిన్నమైనదిగా గుర్తించడం సాధ్యం కాని ఒక కల, సూక్ష్మ శరీరం యొక్క వస్తు సంబంధమైన అనుభవానికి చెందిన ప్రతిబింబమే కావచ్చును మరియు అది కేవలం భ్రమ నుండి పుట్టినది కాకపోవచ్చును.

Para 180.2

Rare types of dreams

Most dreams are purely subjective and subconscious experiences of the subtle body. They have no special spiritual significance, except that they can be occasions for forging new sanskaras or spending up old ones and that occasionally they shed light upon the hidden complexes and unfaced problems of one's personality. Such dreams can never include something that is not in some way a part of the past experience of the person. They allow scope for novelty only in respect to new combinations of items that have already appeared in past experience. The rare types of dreams are those about persons and things unknown in this life but known in some past life or lives. Still more rare are the dreams of persons and things that have never appeared in this life or former lives but are going to appear in the future. Ordinary dreams are thus utterly different from dreams that have occult significance.

అరుదైన రకాల కలలు

చాలా కలలు పూర్తిగా కర్తృ సంబంధమైనవి అవుతాయి మరియు సూక్ష్మ శరీరం యొక్క ఉప చైతన్య అనుభవాలు అవుతాయి. క్రొత్త సంస్కారాలను రూపొందించడానికి లేదా పాత సంస్కారాలను ఖర్చు చేయడానికి మరియు దాగి ఉన్న మనోవికారాలను లేదా ఒకని వ్యక్తిత్వానికి సంబంధించి బయటపడని సమస్యలను అప్పుడప్పుడు తెలుసుకొనేలా చేయడం మినహా, ఆ కలలకు ప్రత్యేకమైన ఆధ్యాత్మిక ప్రాముఖ్యత ఉండదు. అటువంటి కలలు ఏదో విధంగా, సంబంధిత వ్యక్తి యొక్క గత అనుభవంలోని ఏదేని ఒక విషయం గురించే అయి ఉంటాయి. గత అనుభవంలో అప్పటికే కనిపించిన అంశాల యొక్క సరికొత్త కూడికల విషయంలోనే ఆ కలలు క్రొత్తదనానికి అవకాశం కల్పిస్తాయి. ఈ జీవితంలో తెలియని, కాని ఏదో ఒక గత జన్మలోనో లేదా జన్మలలోనో తెలిసిన వ్యక్తుల గురించి, విషయాల గురించి వచ్చే కలలే ఈ అరుదైన రకాల కలలు. ఈ జీవితంలో గాని లేదా గత జీవితాలలో గాని తెలియని, కాని భవిష్యత్తులో తారసపడబోతున్న వ్యక్తుల గురించి మరియు విషయాల గురించి వచ్చే కలలు మరింత అరుదైన కలలు. ఆ విధంగా, అతీంద్రియ ప్రాముఖ్యత కలిగిన కలలకు సాధారణమైన కలలు పూర్తి భిన్నంగా ఉంటాయి.

Page_181

Para 181.1

Beginnings of occult experience

Very often, when the aspirant is undergoing psychic unfoldment, he has occasional mystic experiences of the subtle world in the form of significant visions, lights, colors, sounds, smells, or contacts. At first these experiences are fitful, and the aspirant is likely to treat them as hallucinations. But even when

he treats them as hallucinations, he finds it impossible to resist their directive influence because of their intrinsic potency. The spiritual journey, however, becomes more smooth if the aspirant learns to cultivate the right attitude toward occult experiences, which consists in taking tfor what they are worth. This balanced attitude is just what the aspirant in the initial stages finds difficult to maintain.

అతీంద్రియ అనుభవం యొక్క ప్రారంభం

సాధకుడు మానసికంగా వికసిస్తున్నప్పుడు, అతను అప్పుడప్పుడు విశేషమైన దర్శనాలు, కాంతులు, ధ్వనులు, వాసనలు లేదా సాంగత్యాల రూపంలో సూక్ష్మ ప్రపంచానికి చెందిన మార్మిక అనుభవాలను తరచూ పొందుతాడు. మొదట్లో ఈ అనుభవాలు నిలకడగా ఉండవు. సాధకుడు వాటిని భ్రాంతులుగా పరిగణించే అవకాశం ఉంది కూడా. కాని, అతడు అటువంటి అనుభవాలను భ్రాంతులుగా పరిగణించినా కూడా, వాటి అంతర్గత శక్తి కారణంగా వాటి నిర్దేశక ప్రభావాన్ని నిరోధించడం అసాధ్యమని తెలుకుంటాడు. అయితే, సాధకుడు గనుక అతీంద్రియ అనుభవాల పట్ల సరియైన దృక్పథాన్ని అలవరచుకోవడాన్ని నేర్చుకొంటే, ఆధ్యాత్మిక ప్రయాణం మరింత సుగమం అవుతుంది. ఇక్కడ సరియైన దృక్పథం అనగా అనుభవాల విలువను 'ఎంత ఉంటే అంత' అంగీకరించడం అని అర్థం. ప్రారంభ దశలలో ఉన్న సాధకునికి ఈ సమతుల్య దృక్పథాన్ని కొనసాగించడం కష్ట సాధ్యమౌతుంది.

Para 181.2

Balanced attitude difficult to maintain

The beginner is apt to exaggerate the importance of his glimpses into the inner worlds and to develop an ungovernable craving for repetition of these experiences, or he tries to treat them as abnormal phenomena and underrates their significance. Of these two alternatives, the attitude of exaggerating the importance of occult experiences is the most common, because the novelty and rarity of occult experiences are factors that contribute to charging them with overwhelming importance.

సమతూకంతో కూడిన దృక్పథాన్ని కొనసాగించడం కష్టం

ప్రారంభకుడు ఆంతరిక ప్రపంచాలలో అతనికి తారసపడిన క్షణకాల దర్శనాల ప్రాముఖ్యతను అతిశయోక్తి చేసి చెప్పడం మరియు ఈ అనుభవాలు పునరావృతం కావాలని అదుపుచేయలేని వాంఛను కలిగి ఉండడం లేదా అతను వాటిని అసాధారణమైన ఘటనగా పరిగణించడం మరియు వాటి ప్రాముఖ్యతను తక్కువగా అంచనా వేయడం అనే అవకాశాలు ఉంటాయి. ఈ రెండు ప్రత్యామ్నాయాలలోనూ, అతీంద్రియ అనుభవాల ప్రాముఖ్యతను అతిశయోక్తి చేసి చెప్పడం అనే వైఖరి అత్యంత సాధారణమైనది. ఎందుకంటే, అతీంద్రియ అనుభవాలు వింతైనవి మరియు అరుదుగా ఎదురయ్యేవి కావడం వలన వాటికి మహత్తరమైన ప్రాముఖ్యత ఈయబడుతుంది.

Para 181.3

Craving for occult experiences

In fact, the ego of the aspirant tends to become attached to this new field revealed to him, which gives him the sense of being a rare person admitted to an exclusive privilege. The more experiences a person has, the greater scope he desires. He also develops the habit of depending upon occult goading for each step on the path, just as those who take drugs get addicted to them and require stimulation even for doing things they could formerly do without such stimulation. In order to avoid this pitfall for the aspirant, the Master takes good care not to cater to his new craving for occult experiences. Such experiences are vouchsafed to the aspirant if and when they are absolutely necessary for spiritual purposes and not when he wants or asks for them.

అతీంద్రియ అనుభవాల కోసం తీవ్రమైన కోరిక

వాస్తవానికి, సాధకుడి అహం ఇప్పుడు అతనికి వెల్లడింపబడిన ఈ క్రొత్త రంగానికి అంటిపెట్టుకుపోతుంది. ఆ కారణంగా, 'తానొక ప్రత్యేకమైన హక్కు గల వర్గం లోనికి ప్రవేశం కల్పించబడిన ఒక అరుదైన వ్యక్తినని' అతడు భావిస్తాడు. ఒక వ్యక్తి అనుభవాలను ఎంత ఎక్కువగా పొందితే, వాటిని అంత ఎక్కువగా కోరుకుంటాడు. మాదక ద్రవ్యాలు వాడేవారు వాటికి అలవాటుపడిపోతారు మరియు అటువంటి వ్యసనానికి అలవాటు పడిన తరువాత, గతంలో వారు ఎటువంటి ఉద్దీపన యొక్క అవసరం లేకుండానే చేయగలిగే పనులకు సైతం ఇప్పుడు వారికి ఉద్దీపన అవసరం అవుతుంది. అలాగే, మార్గంలో ప్రతి అడుగు వద్ద అతీంద్రియ ఉద్దీపన మీద సాధకుడు ఆధారపడతాడు. సాధకునికి ఈ ముప్పును తప్పించడానికి గాను, 'అతీంద్రియ అనుభవాలు కావాలి' అనే శిష్యుని క్రొత్త కోరికలను తీర్చకుండా, గురువు అత్యంత శ్రద్ధను కనబరుస్తాడు. అటువంటి అతీంద్రియ అనుభవాలు, ఆధ్యాత్మిక ప్రయోజనాల దృష్ట్యా కచ్చితంగా అవసరమైనప్పుడు మాత్రమే అతనికి అనుగ్రహించబడతాయి. అంతేకాని, అతడు కోరుకొన్నప్పుడు లేదా అవి కావాలని అతడు అడిగినప్పుడు అవి అనుగ్రహింపబడవు.

Page_182

Para 182.1

Dealing with craving for occult experiences

If the aspirant is found to attach undue importance to occult experiences or to develop an ungovernable craving for them, the Master might deal with this obstacle in his own way by actually weakening or annulling the occult experiences that have become the basis for such craving. This is like giving immediate relief to a patient by surgical removal of the cause of a physical disorder. It serves the purpose of protecting the aspirant from forging fresh chains for self-limitation. The aspirant must not be allowed under any circumstances to get caught up in false values and futile searching. These can only lead to sidetracking and cause unnecessary delay in achieving the real goal, which is to get initiated into the truly spiritual life. The introduction of the aspirant to occult phenomena is necessarily a very gradual and prolonged process. The Master is never anxious to expedite it, as few persons are really qualified to stand the expansion of their experience in this new dimension.

అతీంద్రియ అనుభవాల కోసం తీవ్రమైన కోరిక విషయంలో ఎలా వ్యవహరించాలి?

సాధకుడు అతీంద్రియ అనుభవాలకు మితిమీరిన ప్రాముఖ్యతను ఇస్తున్నట్లయితే లేదా వాటి గురించి అదుపుచేయలేనంత తీవ్రమైన కోరికను పెంచుకున్నట్లయితే, అటువంటి తీవ్రమైన కోరికకు కారణమైన అతీంద్రియ అనుభవాలను బలహీనపరచడం ద్వారా గాని లేదా రద్దు చేయడం ద్వారా గాని గురువు సాధకుని మార్గంలో ఉండే ఆటంకాలను తనదైన రీతిలో తొలగించవచ్చును. ఒక శారీరక రుగ్మతకు కారణమైన శరీర భాగాన్ని శస్త్ర చికిత్స చేసి తొలగించడం ద్వారా ఒక రోగికి తక్షణ ఉపశమనం కలిగించడం వంటిదే ఇది. స్వీయ-పరిమితి కోసం తాజా బంధనాలను సృష్టించుకోకుండా సాధకుణ్ణి రక్షించే ప్రయోజనాన్ని ఇది నేరవేరుస్తుంది. ఎట్టి పరిస్థితులలోనూ సాధకుడు తప్పుడు విలువలలో మరియు వ్యర్థమైన అన్వేషణలో చిక్కుకోడానికి అనుమతించకూడదు. 'నిజమైన ఆధ్యాత్మిక జీవనంలోనికి ప్రవేశించడం' అనే నిజ గమ్యాన్ని చేరుకొనే ప్రక్రియను ఇవి (తప్పుడు విలువలు మరియు వ్యర్థమైన అన్వేషణలు) ప్రక్కదారి పట్టిస్తాయి మరియు అనవసరమైన ఆలస్యానికి దారితీస్తాయి. సాధకుణ్ణి ఆతీంద్రియ విషయాలకు పరిచయం చేయడం అనేది చాలా నిదానమైన మరియు సుదీర్ఘమైన ప్రక్రియ. ఈ క్రొత్త కోణంలో తమ అనుభవాన్ని విస్తరించుకొనే అర్హత చాలా కొద్దిమందికి మాత్రమే ఉంటుంది కాబట్టి, ఆతీంద్రియ విషయాలను

సాధకునికి పరిచయం చేసే విషయంలో గురువు తొందర పడడు.

Para 182.2

Validity of occult Experience

In the initial stages the appearance of occult phenomena is very fitful, and the aspirant sometimes doubts their validity, treating them with caution in order to rule out the possibility of his being deluded. But occult experiences often bear unmistakable credentials of their own validity. Even when any such credentials are not evident, they compel due respect and attention because of the unusual significance, bliss, peace, and directive value with which they are surcharged. Mainly because of these characteristics, the aspirant is able to distinguish real occult experiences from hallucinations and delusions.

అతీంద్రియ అనుభవం యొక్క చెల్లుబాటు

ప్రారంభ దశలలో అతీంద్రియ అనుభవం నిలకడ లేకుండా ఉంటుంది. సాధకుడు కొన్నిసార్లు వాటి వలన భ్రమలో చిక్కుకుని తాను మోసపోయే అవకాశాన్ని త్రోసిపుచ్చడానికి గాను చాలా జాగ్రత్తగా వ్యవహరిస్తూ, వాటి చెల్లుబాటును అనుమానిస్తాడు కూడా. కాని, అతీంద్రియ అనుభవాలు తరచుగా వాటి చెల్లుబాటుకు సంబంధించిన తిరుగులేని ఋజువులను కలిగి ఉంటాయి. ఒకవేళ అటువంటి స్పష్టమైన రుజువులు లేకపోయినప్పటికీ, అట్టి అనుభవాలు అసాధారణ ప్రాముఖ్యత, ఆనందం, శాంతి, మరియు నిర్దేశించగల విలువతోనూ నిండి ఉండడం వలన వాటిపట్ల సముచితమైన గౌరవాన్ని మరియు శ్రద్ధను చూపించాల్సి ఉంటుంది. ప్రధానంగా, ఈ లక్షణాల కారణంగా, సాధకుడు నిజమైన అతీంద్రియ అనుభవాలను 'భ్రాంతులకు మరియు భ్రమలకు' భిన్నమైనవిగా గుర్తిస్తాడు.

Para 182.3

Occult distinguished from hallucination and delusion

Hallucinations are erroneous perceptions and consist in actually seeing or hearing things that do not really exist. Though they are clearly different in this respect from merely imagining things, they remain objects of doubt in spite of their similarity to normal perceptions. Delusions are even more deceptive because they consist not only in actually seeing things that really do not exist but also in having complete conviction of their existence. However, hallucinations and delusions do not bring extraordinary bliss or peace to the person who experiences them. The bliss and peace that are attendant upon real occult experiences are fairly reliable criteria by which to distinguish them as genuine. Hallucinations and delusions are like the nightmares of wakeful consciousness.

అతీంద్రియ అనుభవం భ్రాంతికి మరియు భ్రమకు భిన్నమైనది

భ్రాంతులు అనేవి పొరపాటైన అవగాహనాలు మరియు అవి అసలు ఉనికి లేని విషయాలను చూడడానికి మరియు వినడానికి సంబంధించినవి. ఈ విషయంలో, అవి(అతీంద్రియ అనుభవాలు) కేవలం విషయాలను ఊహించడం కంటే భిన్నమైనవే అయినప్పటికీ, సాధారణ అవగాహనలను అవి పోలి ఉన్నప్పటికీ, అవి సందేహాస్పదమైన విషయాలుగానే మిగిలిపోతాయి. భ్రమలు మరింత మోసపూరితమైనవి. ఎందుకంటే, అవి నిజానికి ఉనికి లేనట్టి విషయాలను వాస్తవంగా చూడడం మాత్రమే కాకుండా, అట్టి విషయాల ఉనికి మీద దృఢమైన విశ్వాసం ఉంటుంది కూడా. అయితే, భ్రాంతులు మరియు భ్రమలు, వాటిని అనుభవించే వ్యక్తికి అసాధారణమైన ఆనందాన్ని లేదా శాంతిని తీసుకురావు. నిజమైన అతీంద్రియ అనుభవాలను అనుసరించి ఉండే 'ఆనందం మరియు శాంతి', అటువంటి అనుభావాలను నిజమైనవిగా గుర్తించడానికి చాలా విశ్వసనీయమైన ప్రమాణాలు అవుతాయి. భ్రాంతులు మరియు భ్రమలు అనేవి మేలుకొన్న చైతన్యానికి పీడకలల వంటివి.

Para 183.1

Aspirant must develop self-confidence

Even when real occult experience can be clearly differentiated from illusion, it suffers in its power and efficacy if it becomes the object of doubt. This can happen when the person who has had the experience discusses the matter with others who, because of their incapacity to understand such things, throw out contrary thoughts and shake his conviction. For this reason, the Master usually requires a disciple to maintain strict secrecy about his experiences. Even a deep experience is likely to become weak through the contradiction and skepticism of others, unless the aspirant has learned to follow his own inner experience irrespective of what others might think or say. If the aspirant is to make quick progress and to profit most from the Master's help, he must develop immense and unshakable confidence in himself and the Master. He must not look to others for guidance, because those who will understand his problems or his experiences are very few. The aspirant must indeed be prepared to face the possibility of not being completely understood by any of his friends or relatives, for they may be in the dark about the grounds for his ideology and course of action.

సాధకుడు ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించుకోవాలి

నిజమైన అతీంద్రియ అనుభవాన్ని భ్రాంతి నుండి స్పష్టంగానే వేరైనదిగా గురించగలిగినప్పటికీ, అది గనుక సందేహాస్పదమైన ఒక విషయంగా మారినట్లయితే దాని శక్తి మరియు ప్రభావం తగ్గిపోతుంది. అతీంద్రియ అనుభవాన్ని పొందిన వ్యక్తి ఆ విషయాన్ని ఇతరులతో చర్చించినప్పుడు ఇలా (దానిని సందేహాస్పదమైన విషయంగా పరిగణించడం) జరుగుతుంది. ఇతరులు అటువంటి అనుభవాన్ని అర్థం చేసుకోలేక, విరుద్ధమైన ఆలోచనలను విసిరి అనుభవం పొందిన వ్యక్తి యొక్క దృఢ విశ్వాసాన్ని చెదరగొడతారు. ఈ కారణంగానే, శిష్యుడు తన అతీంద్రియ అనుభవాల గురించి కఠినమైన గోప్యతను పాటించాలని గురువు కోరుకుంటాడు. ఇతరులు ఏమనుకుంటున్నారో లేదా ఏమి చెబుతున్నారో పట్టించుకోకుండా తన స్వీయ ఆంతరిక అనుభవాన్ని మాత్రమే అనుసరించడం సాధకుడు నేర్చుకునేవరకు, ఇతరుల ఖండన మరియు అపనమ్మకం వలన ఒక లోతైన అనుభవం సైతం బలహీనమైదిగా మారిపోతుంది. సాధకుడు త్వరితమైన పురోగతిని సాధించాలంటే మరియు గురువు యొక్క సహాయం ద్వారా అత్యంత ఎక్కువ ప్రయోజనాన్ని పొందాలంటే, అతడు తన యందు మరియు గురువుయందు అచంచలమైన విశ్వాసాన్ని పెంపొందించుకోవాలి. తన సమస్యలను లేదా తన అనుభవాలను అర్థం చేసుకొనేవారు చాలా కొద్దిమందే ఉంటారు కాబట్టి, అతడు మార్గదర్శకత్వం కోసం ఇతరుల వైపు చూడకూడదు. తన స్నేహితులలో ఎవరైనా గాని లేదా తన బంధువులలో ఎవరైనా గాని తనను పూర్తిగా అర్థం చేసుకోలేనేని పరిస్థితిని ఎదుర్కొడానికి సాధకుడు సిద్ధంగా ఉండాలి. ఎందుకంటే, తన భావజాలం గురించి మరియు తన కార్యాచరణ గురించి గాని వారికి తెలియకపోవచ్చును కాబట్టి.

Para 183.2

Effect of doubt on occult experience

If at the time of its occurrence an occult experience has served the purpose of giving new momentum to spiritual endeavor, it often does not matter if the aspirant considers it in retrospective analysis and thought as being a form of delusion. However, there are some occult experiences that are deliberately vouchsafed to the aspirant in order that they should be standing sources of inspiration and guidance. With regard to these special experiences, it becomes necessary that the aspirant cease doubting their validity and importance.

అతీంద్రియ అనుభవాలపై సందేహం యొక్క ప్రభావం

అతీంద్రియ అనుభవం సంభవించే సమయంలో గనుక అది ఆధ్యాత్మిక ప్రయత్నానికి ఒక క్రొత్త ఊపును ఇచ్చే ప్రయోజనాన్ని నెరవేర్చినట్లయితే, సాధకుడు దానిని పునర్విశ్లేషణ చేసి దానిని కేవలం భ్రమ యొక్క ఒక రూపంగానే పరిగణించినా కూడా ఎక్కువ సందర్భాలలో తేడా ఉండదు. అయితే, కొన్ని అతీంద్రియ అనుభవాలు స్ఫూర్తికి మరియు మార్గదర్శకత్వానికి శాశ్వత మూలాలుగా ఉండడానికి గాను సాధకునికి ఉద్దేశపూర్వకంగా అనుగ్రహింపబడతాయి. ఇటువంటి ప్రత్యేక అనుభవాల విషయంలో, సాధకుడు వాటి చెల్లుబాటును మరియు ప్రాముఖ్యతను అనుమానించకుండా ఉండడం అవసరం అవుతుంది.

Para 183.3

The general attitude of seeking endless corroborations of occult experiences is definitely unhealthy, and the Master gives corroborative confirmation only when he considers it necessary. Further, he takes the initiative in the way he judges best in the situation. Whatever he does arises from his unfettered discretion and is in no way related to or dependent upon any expectation developed by the aspirant. But when it is spiritually necessary, the Master does increase the efficacy of occult experience by confirming its validity and authority through some direct or indirect corroboration from the aspirant's normal range of experience.

అతీంద్రియ అనుభవాలకు సంబంధించి అంతులేకుండా ఋజువులు కోరే సాధారణ దృక్పథం కచ్చితంగా అనారోగ్యకరమైనదే. అటువంటి రుజువు అవసరమని పరిగణించినప్పుడు మాత్రమే గురువు వాటిని సమకూరుస్తాడు. అంతేకాకుండా గురువు తనకు ఉత్తమమని తోచిన రీతిలో చొరవ తీసుకుంటాడు. అతడు ఏమి చేసినా, అది అతని 'జవాబు చెప్పవలసిన అవసరం లేని విచక్షణాధికారం' నుండే జనిస్తుంది. గురువు యొక్క ప్రతిస్పందన సాధకుని నిరీక్షణతో సంబంధం కలిగి ఉండదు, అలాగే సాధకుని నిరీక్షణ మీద ఆధారపడి ఉండదు. కాని, ఆధ్యాత్మికంగా అవసరమైనప్పుడు, సాధకుని సాధారణ అనుభవానికి చెందిన ఏదో ఒక ప్రత్యక్షమైన లేదా పరోక్షమైన రుజువుల ద్వారా గురువు అతీంద్రియ అనుభవం యొక్క చెల్లుబాటును మరియు అధికారాన్ని దృవీకరించి దాని విలువను పెంచుతాడు.

Page_184

Para 184.1

Astral journeys

In the advancing stages leading to the beginning of the path, the aspirant becomes spiritually prepared for being entrusted with free use of the forces of the inner world of the astral bodies.* He may then undertake astral journeys in his astral body, leaving the physical body in sleep or wakefulness. The astral journeys that are taken unconsciously are much less important than those undertaken with full consciousness and as a result of deliberate volition. This implies conscious use of the astral body. Conscious separation of the astral body from the outer vehicle of the gross body has its own value in making the soul feel its distinction from the gross body and in arriving at fuller control of the gross body. One can, at will, put on and take off the external gross body as if it were a cloak, and use the astral body for experiencing the inner world of the astral and for undertaking journeys through it, if and when necessary.

యాతనా ప్రపంచంలోని ప్రయాణాలు

మార్గం యొక్క ఆరంభానికి దారి తీసే పురోగమించే దశలలో, సాధకుడు యాతనా శరీరాలకు* సంబంధించిన ఆంతరిక

ప్రపంచం యొక్క శక్తులను స్వేచ్ఛగా ఉపయోగించే బాధ్యతను చేపట్టడానికి ఆధ్యాత్మికంగా సంసిద్ధుడౌతాడు. అప్పుడు, అతడు నిద్రలో గాని లేదా జాగ్రదావస్థలో గాని తన భౌతిక (స్థూల) శరీరాన్ని విడిచిపెట్టి, తన యాతనా శరీరంతో యాతనా ప్రపంచంలో ప్రయాణాలు చేపట్టవచ్చును. పూర్తి చైతన్యంతోను మరియు ఉద్దేశపూర్వకమైన సంకల్పం ఫలితంగాను చేపట్టే ప్రయాణాల కంటే 'ఎరుకలేకుండా చేపట్టే యాతనా ప్రయాణాలకు' చాలా తక్కువ ప్రాముఖ్యత ఉంటుంది. యాతనా శరీరాన్ని ఎరుకతో వినియోగించడాన్ని ఇది సూచిస్తుంది. స్థూల శరీరం నుండి తాను వేరు అని ఆత్మ అనుభూతి చెందడంలోను మరియు స్థూల శరీరాన్ని పూర్తిగా నియంత్రించడంలోను, యాతనా శరీరాన్ని బాహ్య వాహనమైన స్థూల శరీరం నుండి ఎరుకతో వేరు చేయడం అనే ప్రక్రియ ప్రత్యేకమైన విలువను కలిగి ఉంటుంది. సంకల్పం మాత్రం చేత, ఒకడు బాహ్య స్థూల శరీరాన్ని ఒక వస్త్రంలాగా ధరించగలడు మరియు తీసివేయగలడు. అంతేకాకుండా, అవసరమైనప్పుడు, యాతనా ప్రపంచానికి చెందిన ఆంతరిక లోకాలను అనుభవించడానికి, మరియు ఆ ప్రపంచం గుండా ప్రయాణించడానికి యాతనా శరీరాన్ని వినియోగించగలడు.

*See Glossary

* పదజాలాన్ని చూడగలరు

Para 184.2

Expanded scope for advancement

The sights, smells, tastes, contacts, and sounds that are experienced through conscious use of the astral body are clear and definite, like the experiences gained through conscious use of the gross body. They are not vague or subjective, as in ordinary dreams, but are as objective and effective as other experiences of wakeful consciousness. The ability to undertake astral journeys therefore involves considerable expansion of one's scope for experience. It brings opportunities for promoting one's own spiritual advancement, which begins with the involution of consciousness.

పురోగమించడానికి మరింత విస్తృతమైన అవకాశం

స్థూల శరీరాన్ని ఎరుకతో వినియోగించడం ద్వారా పొందే అనుభవాల వలెనే, యాతనా శరీరాన్ని ఎరుకతో వినియోగించడం ద్వారా పొందే దృశ్యాలు, వాసనలు, రుచులు, సాంగత్యాలు మరియు ధ్వనులు మొదలైన అనుభవాలు కూడా స్పష్టంగాను మరియు కచ్చితంగానూ ఉంటాయి. అవి సాధారణ కలలలో వలె అస్పష్టంగాను లేదా కర్తృసంబంధమైనవిగాను ఉండవు, కాని జాగ్రదావస్థలో ఉన్న చైతన్యం యొక్క అనుభవాల వలెనే వస్తుసంబంధమైనవిగాను మరియు ప్రభావశీలంగాను ఉంటాయి. అందువల్ల, యాతనా ప్రపంచంలో ప్రయాణాలను చేపట్టే సామర్థ్యం, ఒకని అనుభవ పరిధి గణనీయంగా విస్తరించడాన్ని సూచిస్తుంది. అది చైతన్య అంతర్ముఖ ప్రయాణంతో ప్రారంభమయ్యే ఒకని స్వీయ ఆధ్యాత్మిక పురోగమనాన్ని ప్రోత్సహించడానికి అనేక అవకాశాలను తెస్తుంది.

Para 184.3

Occult experience no substitute for inner effort

The harnessing of occult forces is not to be regarded in any way as a substitute for the inner effort the aspirant must make to advance further. When occult experiences are gifts from a Perfect Master, they serve the purpose of unveiling much of the hitherto obscured intuition, removing some of the difficulties leading toward the spiritual path, and filling the aspirant with the great confidence and enthusiasm that are necessary to cope with the new requirements at each stage. But the aspirant

makes real progress by putting into practice the best intuitions of his heart, not by being the merely passive recipient of occult experiences.

అతీంద్రియ అనుభవం ఆంతరిక ప్రయత్నానికి ప్రత్యామ్నాయం కాదు

అతీంద్రియ శక్తులను ఉపయోగించుకోవడాన్ని, సాధకుడు మరింత పురోగమించడానికి చేయవలసిన ఆంతరిక ప్రయత్నానికి ఒక ప్రత్యామ్నాయంగా ఏ విధంగానూ పరిగణించకూడదు. అతీంద్రియ అనుభవాలు ఒక సద్గురువు చేత బహుమతులుగా ప్రసాదింపబడినప్పుడు, ‘

1. అవి ఇప్పటి వరకు మరుగున పడి ఉన్న అంతరాత్మ ప్రబోధంలో ఎక్కువ శాతాన్ని ఆవిష్కరించడం, 2. ఆధ్యాత్మిక మార్గం వైపుకు చేసే ప్రయాణంలో ఎదురయ్యే కొన్ని కష్టాలను తొలగించడం, మరియు 3. ప్రతి దశ వద్ద ఎదురయ్యే క్రొత్త పరిస్థితులను ఎదుర్కోడానికి’ అవసరమైన గొప్ప విశ్వాసాన్ని మరియు ఉత్సాహాన్ని సాధకునిలో నింపడం మొదలైన ప్రయోజనాలను నెరవేరుస్తాయి. అయితే, సాధకుడు తన హృదయం యొక్క అత్యుత్తమమైన అంతరాత్మ ప్రభోధాలను ఆచరణలో పెట్టడం ద్వారా కేవలం అతీంద్రియ అనుభవాలను నిష్క్రియాత్మకంగా గ్రహించడమే కాకుండా, నిజమైన పురోగతిని సాధిస్తాడు కూడా.

The Place of Occultism in Spiritual Life*: Part II

ఆధ్యాత్మిక జీవనంలో అతీంద్రియ జ్ఞానం యొక్క స్థానం*: భాగం II

The Relationship with the Master in Spiritual Life

ఆధ్యాత్మిక జీవితంలో గురువుతో ఉండే సంబంధం

Page_186

Para 186.1

People constantly interacting on inner spheres

Those who have even a preliminary acquaintance with the structure and laws of the inner spheres of existence know that complete isolation of human beings is a figment of the imagination. Whether they desire it or not, all persons are constantly acting and interacting upon each other by their very existence, even when they do not establish any contact on the physical plane. There are no limits to the spreading of the influence of the individual. The magnetic influence of the subtle spheres knows no barriers of national frontiers or any other conventional limitations.

ఆంతరిక భువనాలలో ప్రజలు నిరంతరం ఒకరినొకరు ప్రభావితం చేసుకొంటూనే ఉంటారు

అస్తిత్వానికి చెందిన ఆంతరిక భువనాల నిర్మాణం గురించి మరియు నియమాల గురించి ప్రాథమిక పరిచయం ఉన్నవారికి సైతం ‘మానవులు పూర్తిగా ఏకాకిగా ఉండడం’ అనేది ఊహాపరమైన ఒక కట్టు కథయే అని తెలిసిపోతుంది. వారు కోరుకున్నా, కోరుకోకపోయినా స్థూల భూమికలో ఎటువంటి సాంగత్యం కలిగి ఉండకపోయినా కూడా, వ్యక్తులందరూ వారి ఉనికి రీత్యానే, నిరంతరం ఒకరిపై మరొకరు క్రియాశీలంగా ఉంటూ మరియు తమ ప్రభావాన్ని కనబరుస్తూనే ఉంటారు. వ్యక్తి యొక్క ప్రభావాన్ని వ్యాప్తి చేయడానికి ఎలాంటి పరిమితులు ఉండవు. సూక్ష్మ భువనాల అయస్కాంత ప్రభావానికి జాతీయ సరిహద్దులు గాని లేదా సంప్రదాయసిద్ధమైన ఇతర పరిమితులు గాని ఉండవు.

Para 186.2

Good thoughts as well as evil thoughts, cheerful moods as well as gloomy moods, noble and expansive feelings as well as petty and narrow emotions, unselfish aspirations as well as selfish ambitions all these have a tendency to spread out and influence others, even when they are not expressed in words or deeds. The world of mental life is as much a unified system as the world of gross matter. The gross world as a vehicle of spiritual life has its own indubitable importance, but the links and connections existing between different persons can by no means be fully estimated if one merely considers the tangible transactions that take place in the gross world.

మంచి ఆలోచనలు అలాగే చెడు ఆలోచనలు, ఉల్లాసవంతమైన మనోవైఖరులు అలాగే దిగులుతో కూడిన మనో వైఖరులు, ఉదాత్తమైన మరియు విస్తృతమైన భావనలు అలాగే అల్పమైన మరియు సంకుచితమైన భావోద్వేగాలు, నిస్వార్థమైన ఆకాంక్షలు అలాగే స్వార్థపూరితమైన ఆశయాలు – వీటిని మాటలలో గాని లేదా చేతలలో గాని వ్యక్తపరచకపోయినా, ఇతరులకు వ్యాప్తి చెంది వారిని ప్రభావితం చేసే వైఖరి వీటన్నిటికీ ఉంటుంది. మానసిక జీవితానికి చెందిన ప్రపంచం స్థూల జీవితానికి చెందిన ప్రపంచం వలెనే ఒక ఏకీకృత వ్యవస్థగా ఉంటుంది. ఆధ్యాత్మిక జీవనానికి ఒక వాహనంగా, స్థూల ప్రపంచానికి తనకంటూ నిస్సందేహమైన ప్రాముఖ్యత ఉంది. అయితే, కేవలం స్థూల ప్రపంచంలో జరిగే ప్రత్యక్ష లావాదేవీలను మాత్రమే పరిగణనలోనికి తీసుకున్నట్లయితే, భిన్న వ్యక్తుల మధ్య ఉండే కలయికలను మరియు సంబంధాలను పూర్తిగా అంచనా వేయలేము అనేది నిశ్చయం.

Page_187

Para 187.1

Value of darshan and sahavas

For an aspirant to see a Perfect Master does not yield its full significance except in the context of all the corresponding happenings of the inner planes of consciousness. The rishis, or sages, attach great importance to having the darshan (contact through sight) of Perfect Masters. For they are the source of the constant flow of love and light, which emanates from them and makes an irresistible appeal to the inner feelings of the aspirant, even when he receives no verbal instructions from them. The effect of darshan is dependent upon the receptivity and response of the aspirant, whose reaction is determined by his own sanskaras and past connections.

దర్శనం మరియు సహవాసం యొక్క విలువ

ఒక సద్గురువు యొక్క దర్శనం, ఒక సాధకుని 'చైతన్య ఆంతరిక భూమికలలో సంభవింపజేసే సంబంధిత సంఘటనలన్నింటి నేపథ్యంలో పరిశీలింపబడినప్పుడు మాత్రమే, ఆ దర్శనం యొక్క పూర్తి ప్రాధాన్యత వెల్లడౌతుంది. ఋషులు, సద్గురువుల దర్శనానికి (చూడడం ద్వారా సాంగత్యం చేయడానికి) గొప్ప ప్రాధాన్యతను ఇస్తారు. దీనికి కారణం ప్రేమ, ప్రకాశాల నిరంతర ప్రవాహానికి గురువే మూలం కాబట్టి మరియు గురువునుండి సాధకుడు ఎలాంటి మౌఖిక సూచనలు అందుకోకపోయినప్పటికీ, ప్రేమ, ప్రకాశాల ప్రవాహం గురువు నుండి వెలువడి, సాధకుని ఆంతరిక అనుభూతులను తిరుగులేకుండా తాకుతుంది కాబట్టి. దర్శనం యొక్క ప్రభావం సాధకుని గ్రహణశీలత మీద మరియు ప్రతిస్పందన మీద ఆధారపడి ఉంటుంది. అయితే, సాధకుని ప్రతిస్పందన అతని సంస్కారాల చేత మరియు అతని గత సంబంధాల చేత నిర్ణయింపబడుతుంది.

Para 187.2

Often the aspirant is completely satisfied with the darshan of a Master, and he desires nothing further from him. To derive bliss and contentment from the mere darshan of the Master is a great thing because it indicates that the aspirant has desirelessness and love, which are the two essentials of spiritual life. Having had the darshan of the beloved Master, the aspirant naturally desires nothing except to have more of his darshan and is thus impelled by his inner spiritual urge to seek the sahavas (company) of the Master as often as possible. Further sahavas of the Master implements and strengthens the purifying effect of darshan, and also results in drawing the aspirant closer and closer to the Master on the inner planes.

సాధకుడు తరచుగా, గురువు యొక్క దర్శనంతో పూర్తిగా సంతృప్తి చెందుతాడు, మరియు గురువు నుండి మరేమీ కోరడు కూడా. కేవలం గురువు యొక్క దర్శనం నుండే ఆనందాన్ని మరియు సంతృప్తిని పొందడం ఒక గొప్ప విషయం. ఎందుకంటే, 'ఎలాంటి కోరికా లేకపోవడం' మరియు 'ప్రేమ' అనే ఆధ్యాత్మిక జీవితానికి అవసరమైన రెండు ప్రధానాంశాలు సాధకునికి ఉన్నాయని అది సూచిస్తుంది. ప్రియతముడైన గురువు యొక్క దర్శనం చేసుకొన్న తరువాత, సాధకుడు గురువు యొక్క దర్శనాన్ని మరింతగా కోరుకుంటాడే తప్ప, సహజంగానే మరి దేనినీ కోరుకోడు. ఆ విధంగా, సాధ్యమైనంత తరచుగా గురువు యొక్క సహవాసాన్ని కోరుకొమ్మనే ఆంతరిక ఆధ్యాత్మిక ప్రేరణకు గురి అవుతాడు. ఇంకా, 'గురువు యొక్క దర్శనానికున్న శుద్ధి చేసే ప్రభావాన్ని' సహవాసం అమలుపరుస్తుంది మరియు సమర్ధిస్తుంది కూడా. దీని ఫలితంగా, సాధకుడు ఆంతరిక భూమికలలో గురువుకు దగ్గరగా మరింత దగ్గరగా ఆకర్షితుడౌతాడు.

Para 187.3

Feet of the Master

Like darshan, falling at the feet of a Master also has special value of its own. The feet, which are physically the lowest part of the body, are the highest from the spiritual point of view. Physically, the feet go through everything-good and bad, beautiful and ugly, clean and dirty; yet they remain above everything. Spiritually, the feet of the Masters are above everything in the universe, which is like dust to them. When people come to a Perfect Master and touch his feet with their hands, they lay the burden of their sanskaras on him. He collects the sanskaras from all over the universe, just as an ordinary person, in walking, collects dust on his feet.

గురువు యొక్క పాదాలు

దర్శనం వలెనే, ఒక 'గురువు యొక్క పాదాల మీద పడడానికి' కూడా దానికంటూ ఒక ప్రత్యేకమైన విలువ ఉంటుంది. భౌతిక శరీరంలోని భాగాలన్నిటికంటే క్రింద ఉండే పాదాలు, ఆధ్యాత్మిక దృష్టికోణంలో అత్యున్నతమైనవి. శారీరకంగా, పాదాలు ప్రతిదాని గుండా – అవి మంచివైనా, చెడ్డవైనా; అందమైనవైనా, అందవికారమైనవైనా; శుభ్రంగా ఉన్నవైనా, అపరిశుభ్రంగా ఉండేవైనా—– నడుస్తాయి. అయినప్పటికీ, అవి అన్నింటికంటే పైనే ఉంటాయి. ఆధ్యాత్మికంగా, గురువుల పాదాలు విశ్వంలోని అన్నింటికంటే ఉన్నతమైనవి. విశ్వంలోని సర్వం గురువుకు ధూళి వంటిదే. ప్రజలు ఒక సద్గురువును సమీపించి, అతని పాదాలను తమ చేతులతో తాకినప్పుడు, వారు (ప్రజలు) తమ సంస్కార భారాన్ని గురువు మీద మోపుతారు. ఒక సాధారణ మానవుడు నడిచేటప్పుడు ఎలా అయితే తన పాదాల మీద ధూళిని సేకరిస్తాడో, అలాగే సద్గురువు కూడా విశ్వం నలుమూలల నుండీ సంస్కారాలను సేకరిస్తాడు.

Para 187.4

There is an ancient tradition that after the aspirant has the darshan of a Master and falls at his feet, he washes the Master's feet with milk and honey and places a coconut near them as his offering. Honey

represents red (bad) sanskaras, milk represents white (good) sanskaras, and the coconut represents the mind. Thus this convention, which has become established in some areas in connection with greeting the Masters, really symbolizes throwing the burden of all sanskaras on the Master and surrendering the mind to him. Adoption of this inner attitude constitutes the most critical and important step that the aspirant must take in order to get initiated on the spiritual path.

సాధకుడు గురువును దర్శించుకున్న తరువాత, అతని పాదాల మీద పడి, పాలు మరియు తేనెతో గురువు పాదాలు కడిగి, ఒక కొబ్బరికాయను గురువు పాదాల వద్ద సమర్పిస్తాడు. తేనె ఎరుపు (చెడు) సంస్కారాలను సూచిస్తుంది. పాలు తెలుపు (మంచి) సంస్కారాలను సూచిస్తాయి. కొబ్బరికాయ మనస్సును సూచిస్తుంది. ఆ విధంగా, గురువులకు అభివాదం చేయడానికి కొన్ని ప్రాంతాలలో సుస్థాపితమైన ఈ సంప్రదాయం, 'అన్ని సంస్కారాల భారాన్ని గురువు మీద మోపడాన్ని మరియు మనస్సును ఆయనకు అర్పించడాన్ని' నిజంగా సూచిస్తుంది. ఆధ్యాత్మిక మార్గంలో ప్రవేశించడానికి గాను, సాధకుడు అలవరచుకోవలసిన అత్యంత కీలకమైన మరియు ముఖ్యమైన అడుగు ఈ ఆంతరిక దృక్పథమే.

Page_188

Para 188.1

Mental contact

Once the aspirant experiences the bliss of the darshan of a Master, that sight gets carved on his mind. And even when he is unable to establish frequent personal contact, his mind turns to the Master again and again in an effort to understand his significance. This process of establishing mental contact with the Master is essentially different from merely imaginative revival of past incidents. In the ordinary play of imagination, the recall of past incidents is not necessarily animated by a definite purpose; whereas in establishing mental contact there is a definite purpose. Owing to the directive power of purpose, imagination ceases to be a mere revolving of ideas and reaches out to the Master and establishes contact with him.

మానసిక సాంగత్యం

ఒకసారి సాధకుడు ఒక గురువు యొక్క దర్శనం అనే ఆనందాన్ని అనుభవించిన తరువాత, ఆ దర్శన దృశ్యం అతని మనస్సు మీద ముద్రింపబడుతుంది. గురువుతో సాధకుడు వ్యక్తిగత సంబంధాలను తరచుగా ఏర్పరచుకోలేకపోయినప్పటికీ, గురువు యొక్క ప్రాముఖ్యతను అర్థం చేసుకొనే ప్రయత్నంలో అతని మనస్సు గురువు చుట్టూ మళ్ళీ మళ్ళీ తిరుగుతూనే ఉంటుంది. గురువుతో మానసిక సాంగత్యాన్ని ఏర్పరచుకొనే ఈ ప్రక్రియ, కేవలం ఊహాత్మకంగా గత సంఘటనలను నెమరువేసుకోవడం కంటే ప్రధానంగా చాలా భిన్నమైనది. సాధారణమైన ఊహా క్రీడలో, గత సంఘటనలను నెమరువేసుకోవడం ఒక కచ్చితమైన ప్రయోజనాన్ని ఆశించి ప్రేరేపింపబడవలసిన అవసరం లేదు. కాని, ఆదే మానసిక సాంగత్యాన్ని ఏర్పరచుకోవడంలో మాత్రం, ఒక కచ్చితమైన ప్రయోజనం ఉంటుంది. ప్రయోజనం యొక్క నిర్దేశక శక్తి కారణంగా ఊహ ఇక ఎంత మాత్రమూ కేవలం ఆలోచనలు పరిభ్రమించే ప్రక్రియగా ఉండదు, మరియు అది గురువు వద్దకు చేరుకుని అతనితో సాంగత్యాన్ని ఏర్పరచుకొంటుంది.

Para 188.2

Such mental contact with the Master is often as fruitful and effective as his physical darshan. The inward repetition of such mental contacts is like constructing a channel between Master and aspirant-who becomes thereby the recipient of the grace, love, and light that are constantly flowing from the

Master, in spite of the apparent distance between them. Thus, the help of the Master goes out not only to those who are in his physical presence but also to others who establish mental contact with him.

గురువుతో అటువంటి మానసిక సాంగత్యం తరచుగా అతని భౌతిక దర్శనం వలెనే ఫలవంతంగానూ మరియు ప్రభావశీలంగానూ ఉంటుంది. అటువంటి 'మానసిక సాంగత్యాల ఆంతరిక పునరుశ్చరణ' గురువుకు మరియు సాధకునికి మధ్య ఒక త్రోవను నిర్మించడం వంటిది. తద్వారా, సాధకునికి గురువుకు మధ్య స్పష్టమైన దూరం ఉన్నప్పటికీ, గురువు నుండి నిరంతరం ప్రవహించే దయను, ప్రేమను మరియు ప్రకాశాన్ని సాధకుడు అందుకుంటాడు. ఆ విధంగా, గురువు యొక్క సహాయం అతని భౌతిక సన్నిధానంలో ఉన్నవారికి మాత్రమే కాకుండా, అతనితో మానసిక సంబంధాన్ని ఏర్పరచుకొన్న వారికి సైతం అందుతుంది.

Para 188.3

Special precautionary instructions

The Master devotes careful attention to the individual needs of the disciple, and the first thing he does is to protect the disciple from influences that will divert his attention from the path or interfere with his progress. Often the Master requires the disciple to accept some kind of temporary isolation so that his mind is guarded against impacts that might impede his spiritual progress. Thus some yogis, under instructions from their Masters, prepare their own food and do not allow anyone to remain present at the time of eating it. The reason is to avoid impressions of evil from the glance of bad persons. A disciple is also likely to catch the impressions of another's lust, just as a clean cloth may be readily soiled by dirt.

ప్రత్యేకమైన 'ముందు జాగ్రత్త సూచనలు'

శిష్యుని వైయక్తిక అవసరాల పట్ల గురువు ప్రత్యేక శ్రద్ధ చూపుతాడు. శిష్యుని దృష్టిని మార్గం నుండి మరలించే ప్రభావాలు లేదా అతని పురోగమనానికి ఆటంకం కలిగించే ప్రభావాల నుండి శిష్యుణ్ణి రక్షించడమే గురువు చేసే మొదటి పని. శిష్యుని ఆధ్యాత్మిక పురోగతిని అడ్డుకునే ప్రభావాల నుండి అతని మనస్సును కాపాడడానికి గాను, శిష్యుడు ఒక విధమైన తాత్కాలిక ఒంటరితనాన్ని ఆశ్రయించాలని గురువు తరచూ కోరతాడు. ఆ విధంగా, కొంతమంది యోగులు, తమ గురువుల ఆదేశాల మేరకు, తమ ఆహారాన్ని తామే స్వయంగా వండుకుంటారు మరియు ఆ ఆహారాన్ని తినే సమయంలో ఇతరులెవ్వరూ ఉండడానికి అనుమతించరు. దీనికి కారణం, చెడు వ్యక్తుల చూపుల నుండి వచ్చే చెడు సంస్కారాలను నివారించడమే. ఒక శుభ్రమైన వస్త్రం ఎలా అయితే మురికి అంటి, మాసిపోతుందో అలాగే ఒక శిష్యునికి కూడా మరొక వ్యక్తి యొక్క కామ సంస్కారాలు అంటే అవకాశం ఉంది.

Page_189

Para 189.1

In the earlier stages the aspirant must guard against any complications that might arise through association with others who are not on the path. But the Master gives special instructions for the severance or avoidance of certain connections and contacts only when they are specifically indicated for a special case. In most cases, however, all that is necessary is secured merely by the constant company of the Master, and no need arises to submit the disciple to actual isolation. Although the disciple may be outwardly in touch with the world, he remains mentally detached from it because of his inner connection with the Master.

ప్రారంభ దశలలో, సాధకుడు మార్గంలో లేని ఇతర వ్యక్తుల సహవాసం ద్వారా తలెత్తే ఎలాంటి సమస్యలనుండి అయినా తనను తాను కాపాడుకోవాలి. అయితే, ఒక ప్రత్యేకమైన సందర్భానికి సంబంధించి మాత్రమే, కొన్ని కలయికలనుండి మరియు సాంగత్యాలనుండి తెగతెంపులు చేసుకోవాలని లేదా దూరంగా ఉండాలని గురువు ప్రత్యకమైన సూచనలు ఇస్తాడు. అయితే, చాలా సందర్భాలలో, కేవలం గురువు యొక్క నిరంతర సాంగత్యం ద్వారానే అవసరమైన అన్నింటినీ సాధకుడు పొందుతాడు. శిష్యుణ్ణి వాస్తవంగా ఒంటరితనానికి గురిచేయవలసిన అవసరమే ఉండదు. శిష్యుడు బాహ్యంగా ప్రపంచంతో సన్నిహిత సంబంధం కలిగి ఉన్నప్పటికీ, గురువుతో తనకున్న ఆంతరిక సంబంధం కారణంగా ప్రపంచ సంబంధం నుండి మానసికంగా వైదొలగి ఉంటాడు.

Para 189.2

Helpful contacts and association

Just as the Master may isolate a close disciple from undesirable contacts and connections, he may also actually encourage and bring about new and fresh contacts that he deems to be in the spiritual interest of the disciple. He has a consummate understanding of the sanskaras and karmic ties and their complications. Thus he can consciously help people to enter into such associations as will allow and call forth important responses and activities, and help the progress of all concerned along the line of least resistance or by the shortest possible route. He uses his knowledge of the past lives, sanskaras, and connections of people to help them economize their spiritual energy and use it for the best results.

సహాయకారిగా ఉండే సాంగత్యాలు మరియు సహవాసాలు

ఒక సన్నిహిత శిష్యుణ్ణి అవాంఛనీయ కలయికల నుండి మరియు సాంగత్యాలనుండి గురువు ఎలా అయితే దూరం పెడతాడో, అలాగే శిష్యుని ఆధ్యాత్మిక ప్రయోజనం కోసం అవసరం అనుకున్నప్పుడు గురువు శిష్యునికి సరికొత్తవైన మరియు తాజా అయిన కలయికలను ప్రోత్సహిస్తాడు కూడా. గురువుకు శిష్యుని సంస్కారాల పట్ల, కర్మ బంధనాల పట్ల మరియు అవి కలిగించే సమస్యల పట్ల సంపూర్ణమైన అవగాహన ఉంటుంది. ఆ విధంగా, 'ముఖ్యమైన ప్రతిస్పందనలు మరియు కార్యకలాపాలను ప్రోత్సహించే సాంగత్యాలలోనికి ప్రవేశించేలా' అతడు ఎరుకతో ప్రజలకు సహాయం చేయవచ్చును. తద్వారా కనీస ప్రతిఘటన ఉండే మార్గంలో నడిపించడంలోను లేదా సాధ్యమైనంత దగ్గర దారిలో నడిపించడంలోను సంబంధిత వ్యక్తులందరికీ సహాయం అందిస్తాడు. గురువు 'వ్యక్తుల గత జీవితాలు, సంస్కారాలు, ఇతర వ్యక్తులతో వారికి గల సంబంధాల' గురించి జ్ఞానం కలిగి ఉంటాడు. వ్యక్తుల ఆధ్యాత్మిక శక్తిని పొదుపు చేసి, ఆ శక్తిని అత్యుత్తమ ఫలితాలు రాబట్టడానికై వినియోగించేలా సహాయం చేయడానికై గురువు ఆ జ్ఞానాన్ని వినియోగిస్తాడు.

Para 189.3

Disciple used as instrument

The unity and solidarity of the inner planes make it possible for the Master to use his disciple as an instrument for his work even when the disciple is unaware of serving this larger purpose of the Master. This is possible because the disciple, through his love and understanding of the Master as well as his obedience and surrender, establishes a rapport with the Master and comes to be in tune with him. Those who come into direct contact with the Master receive his direct help, and those who are closely connected with his disciples receive the Master's indirect help.

శిష్యుడు ఒక సాధనంగా ఉపయోగింపబడతాడు

ఆంతరిక భూమికల ఐక్యత మరియు సంఘీభావము (పరస్పరం మద్దతు ఇచ్చుకోవడం) కారణంగా, గురువు తన శిష్యుణ్ణి తన

కార్యానికి ఒక సాధనంగా ఉపయోగించడం సాధ్యమౌతుంది. అయితే, గురువు యొక్క అటువంటి పెద్ద ప్రయోజనాన్ని సాధించడానికై తాను ఉపయోగింపబడుతున్నాని శిష్యునికి తెలియకపోయినా కూడా, అది సాధ్యమౌతుంది. శిష్యుడు గురువును ప్రేమించడం ద్వారా మరియు అవగాహన చేసుకోవడం ద్వారా అలాగే తన విధేయత మరియు సర్వార్పణ ద్వారా గురువుతో సాన్నిహిత్యాన్ని ఏర్పరచుకుని, అతనికి అనువుగా తనను మలచుకోగలుగుతాడు. గురువుతో ప్రత్యక్ష సంబంధంలోనికి వచ్చిన వారు అతని నుండి ప్రత్యక్ష సహాయాన్ని పొందుతారు. అలాగే, అతని శిష్యులతో సన్నిహిత సంబంధం గల వారు గురువు యొక్క సహాయాన్ని పరోక్షంగా పొందుతారు.

Para 189.4

Master as relay station

The sharing of spiritual work is by no means one-sided. Even the disciples who merely think of the Master or meditate upon him have the privilege of sharing the spiritual and universal work in which the Master might be engaged at that moment. As he is one with Eternity, the Master is beyond time and all limitations of time. As he is also interested in the spiritual upliftment of humanity, he assumes many of the limitations of time; and his work can be helped by the voluntary cooperation of his disciples. The Master feeds upon the love of his disciples and utilizes the spiritual forces released by them for his universal work. In this way the Master is like the relay station that receives a song only in order to broadcast it to the world at large. To love the Master is to love all, not merely symbolically but actually; for what the Master receives on the inner planes of consciousness he spiritualizes and distributes. Thus he not only strengthens the personal links that the disciples may have with him but also gives them the privilege of sharing his divine work.

ఒక ప్రసారక కేంద్రంగా గురువు

అధ్యాత్మిక కార్యాన్ని పంచుకోవడం అనే ప్రక్రియ ఏకపక్షమైనది కాదు. కేవలం గురువు గురించి ఆలోచన మాత్రమే చేసే లేదా ధ్యానం చేసే శిష్యులకు సైతం, ఆ క్షణంలో గురువు నిమగ్నమై ఉన్న ఆధ్యాత్మిక విశ్వ కార్యంలో పాలు పంచుకొనే అర్హత ఉంటుంది. గురువు అనంతంతో ఒకటై ఉంటాడు కాబట్టి, అతడు కాలానికీ, కాల పరిమితులకు అతీతుడుగా ఉంటాడు. అతనికి మానవాళి ఆధ్యాత్మిక ఉన్నతి పట్ల కూడా ఆసక్తి ఉన్నందువలన, అతడు కాల పరిమితులకు చాలా వరకు లోబడి ఉంటాడు. స్వచ్ఛందంగా సహకారించడం ద్వారా అతని శిష్యులు అతని పనిలో తోడ్పడవచ్చును. గురువు తన శిష్యుల ప్రేమనుండే పోషణను అందుకుంటాడు మరియు ఆ శిష్యులు విడుదల చేసే ఆధ్యాత్మిక శక్తిని తన విశ్వ కార్యక్రమానికి వినియోగించుకుంటాడు. ఈ విధంగా, ఒక పాటను అందుకొని దానిని తిరిగి యావత్ ప్రపంచానికీ ప్రసారం చేసే ఒక ప్రసారక కేంద్రంగా గురువు వ్యవహరిస్తాడు. గురువును ప్రేమించడమంటే, అందరినీ –కేవలం లాంఛనప్రాయంగా మాత్రమే కాకుండా—— వాస్తవంగా ప్రేమించడమే. అలా ఎందుకంటే, గురువు ఆంతరిక భూమికలలో దేనినైతే స్వీకరిస్తాడో దానిని ఆధ్యాత్మిక స్థాయికి ఉద్ధరించి, అందరికీ పంచిపెడతాడు. ఆ విధంగా, తనతో శిష్యులకు ఉన్న వ్యక్తిగత సంబంధాలను బలపరచడమే కాకుండా, తన దైవీ కార్యంలో పాలుపంచుకొనే భాగ్యాన్ని కూడా గురువు శిష్యులకు ప్రసాదిస్తాడు.

Page_190

Para 190.1

Internal eye

In infinite ways, the Sadguru tries to draw the aspirant into his own being so that the aspirant may get

disentangled from the mazes of the universe and come to desire God. This longing for God is present in the aspirant from the very beginning, but the Master makes this primary longing more intense and articulate by opening the internal eye of the aspirant. When the internal eye is opened, God- who is the object of search and longing-is actually sighted. As the gaze of the soul is turned inward and fixed upon the supreme Reality, the desire to establish union with it becomes much more ardent than when the soul is groping for God through mere speculation or imagination. When the time is ripe, the Master can open this internal eye in an instant.

అంతర్ నేత్రం

సాధకుడు విశ్వం అనే చిట్టడవి నుండి తప్పించుకుని భగవంతుణ్ణి కోరుకునేలా చేయడానికి గాను, సద్గురువు అనంతమైన మార్గాలలో సాధకుణ్ణి తన లోపలివైపుకు ఆకర్షిస్తాడు. భగవంతుని గురించి ఈ తపన సాధకునిలో మొదటినుండీ ఉంటుంది. కాని, సాధకుని అంతర్ నేత్రాన్ని తెరవడం ద్వారా గురువు సాధకునిలో ఉన్న ఈ ప్రాథమిక తపనను మరింత తీవ్రతరం చేస్తాడు మరియు వ్యక్తమయ్యేలా చేస్తాడు. అంతర్ నేత్రం తెరవబడినప్పుడు, అన్వేషణకు మరియు తపనకు మూల వస్తువైన భగవంతుడు వాస్తవంగా కనిపిస్తాడు. ఆత్మ యొక్క దృష్టి లోపలికి మరలినప్పుడు మరియు సర్వోన్నత సత్యం మీద లగ్నమైనప్పుడు, భగవంతునితో ఐక్యతను సాధించాలనే తపన తీవ్రంగా మారుతుంది. 'ఆత్మ భగవంతుని కోసం చింతన ద్వారా లేదా ఊహ ద్వారా గుడ్డిగా వెదకుతున్నప్పటి కంటే' ఆ తపన ఇప్పుడు మరింత తీవ్రంగా ఉంటుంది. సమయం పరిపక్వమైనప్పుడు, ఒక్క క్షణంలోనే గురువు అంతర్ నేత్రాన్ని తెరవగలడు.

Para 190.2

Om Point

Ultimately the aspirant has to realize that God is the only Reality and that he is really one with God. This implies that he should not be overpowered by the spectacle of the multiform universe. In fact, the whole universe is in the Self and springs into existence from the tiny point in the Self referred to as the Om Point. But the Self as the individualized soul has become habituated to gathering experiences through one medium or another, and therefore it comes to experience the universe as a formidable rival, other than itself. Those who have realized God constantly see the universe as springing from this Om Point, which is in everyone.

ఓం బిందువు

'భగవంతుడు మాత్రమే ఏకైక సత్యమనీ మరియు తాను నిజంగా భగవంతునితో ఒకటై ఉన్నానని' సాధకుడు అంతిమంగా అనుభవపూర్వకంగా తెలుసుకోవాలి. అనగా దీని అర్థం, బ్రహ్మాండమైన బహురూపాలతో నిండిన విశ్వానికి లొంగిపోకూడదు అని సాధకుడు తెలుసుకోవాలి. వాస్తవానికి, యావత్ విశ్వమూ స్వస్వరూపంలోనే ఉంది మరియు అది ఓం బిందువుగా పిలువబడే స్వస్వరూపంలోని ఒక చిన్న బిందువుద్వారానే ఉనికిని పొందింది. కాని, స్వస్వరూపం 'వ్యక్తిప్రత్యేకం కావించబడిన ఆత్మగా' ఏదో ఒక మాధ్యమం ద్వారా సంస్కారాలను ప్రోగుచేసుకోడానికి అలవాటు పడింది. కనుక, అది ఈ విశ్వాన్ని తననుండి వేరుగా ఉండే బలీయమైన ఒక ప్రత్యర్థిగా అనుభవంలోకి తెచ్చుకుంటుంది. ప్రతి ఒక్కరిలోను ఉండే ఓం బిందువు ద్వారా ఈ విశ్వం ఉద్భవిస్తున్నట్టు భగవదనుభవం పొందినవారు నిరంతరం చూస్తుంటారు.

Para 190.3

Reversing process of perception

The process of perception runs parallel to the process of creation, and the reversing of the process of perception without obliterating consciousness amounts to realizing the nothingness of the universe as

a separate entity. The Self as the individualized soul sees first through the mind, then through the subtle eye, and lastly through the physical eye; but it is vaster than all it can perceive. The big oceans and the vast spaces of the sky are tiny as compared with the Self. In fact, all that it can perceive is finite, but the Self itself is infinite. When the individualized Self retains full consciousness and yet sees nothing, it has crossed the universe of its own creation and has taken the first step to know itself as Everything.

అవగాహన ప్రక్రియను వెనుకకు మరలించడం (అవగాహన అయిన స్థితి నుండి ఎట్టి అవగాహనా లేని స్థితికి వెళ్ళడం)

అవగాహనా ప్రక్రియ సృష్టి ప్రక్రియకు సమాంతరంగానే నడుస్తుంది మరియు చైతన్యాన్ని చెక్కుచెదరనీయకుండా అవగాహనా ప్రక్రియను వెనకు మరలించడం అనేది 'ఒక ప్రత్యేక అస్తిత్వంగా విశ్వం యొక్క శూన్యత్వమును' అనుభవపూర్వకంగా తెలుసుకోవడమే అవుతుంది. స్వస్వరూపం 'వ్యక్తిప్రత్యేకమైన నేను'గా మొదట మనస్సు ద్వారా చూస్తుంది, తరువాత సూక్ష్మ నేత్రం ద్వారా చూస్తుంది, చివరగా భౌతిక నేత్రం ద్వారా చూస్తుంది. అయితే, అది (స్వస్వరూపం) చూసే అన్నింటికంటే అది విస్తారమైనది. స్వస్వరూపంతో పోల్చి చూసినప్పుడు, పెద్ద మహా సముద్రాలు మరియు ఆకాశం యొక్క విస్తారమైన ప్రదేశాలు చాలా చిన్నవే అవుతాయి. వాస్తవానికి, స్వస్వరూపం గ్రహించగలిగేది అంతా పరిమితమైనదే, కాని స్వస్వరూపం మాత్రం అనంతమైనది. 'వ్యక్తిప్రత్యేకం కావించబడిన స్వస్వరూపం' పూర్తి చైతన్యాన్ని నిలుపుకుంటూనే దేనినీ చూడనప్పుడు (సృష్టి కనిపించకుండా అంతరించిపోయినప్పుడు), అది తనచేతనే సృష్టింపబడిన సృష్టిని దాటుతుంది మరియు తనను తాను 'సర్వం'గా తెలుసుకోవడంలో మొదటి అడుగు వేస్తుంది.

Page_191

Para 191.1

Siddhis

The entire process of withdrawing consciousness from the universe and becoming conscious of the Self is accompanied by an increasing control of all the vehicles of consciousness. Such control is made possible by the vivification and activation of unused centers of control, and the functioning of new centers brings in its train a number of hidden powers. These new powers are commonly known as siddhis, and they can come before the aspirant has become spiritually perfect. In fact, egotism can flourish through the acquisition of such powers. The aspirant may not only take delight in possessing them but might actually use them for mundane purposes from which he has not necessarily freed himself.

సిద్ధులు

విశ్వం నుండి చైతన్యాన్ని ఉపసంహరించడం మరియు స్వస్వరూపం యొక్క ఎరుకను పొందడం అనే యావత్ ప్రక్రియతో పాటు 'అన్ని చైతన్య వాహనాలపై నియంత్రణ కూడా పెరుగుతుంది. అప్పటివరకూ ఉపయోగింపబడని నియంత్రణ కేంద్రాలకు ప్రాణం పోయడం ద్వారా మరియు క్రియాశీలం చేయడం ద్వారా అటువంటి నియంత్రణ సాధ్యమౌతుంది. అంతేకాకుండా, క్రొత్త కేంద్రాలు అలా చురుకవ్వడం ద్వారా అనేక నిగూఢ శక్తులు వెలుగులోకి వస్తాయి. ఈ క్రొత్త శక్తులను సిద్ధులు అంటారు. సాధకుడు ఆధ్యాత్మికంగా పరిపూర్ణుడు కాక ముందుగానే ఇవి సంక్రమించగలవు. వాస్తవానికి, అటువంటి శక్తులను పొందడం ద్వారా అహంకారం వర్ధిల్లే అవకాశం ఉంది. అటువంటి శక్తులను కలిగి ఉండడం సాధకునికి ఆనందాన్ని కలిగించవచ్చును. అంతేకాకుండా, అతడు ఆ శక్తులను, తాను ఏ ప్రాపంచిక ప్రయోజనాల నుండి అయితే ఇంకనూ బయట పడలేదో, ఆ ప్రాపంచిక ప్రయోజనాల కోసం వాటిని ఉపయోగించవచ్చును కూడా.

Para 191.2

Siddhis are therefore rightly regarded as obstacles to the attainment of Realization. However, after God is realized all these powers dwindle in their importance. The siddhis have their scope in the nothingness that is the universe; whereas the person who realizes God is permanently and immovably established in the supreme Reality. Although the whole universe is like a zero to the God-realized person, he may voluntarily assume responsibility for those souls who are enmeshed in the tangles of the universe. In that case he can freely and legitimately make use of these powers for the spiritual good of others.

కనుక, సిద్ధులను 'భగవదనుభవాన్ని సాధించడానికి ఆటంకాలుగా పరిగణించడం' సరియైనదే అవుతుంది. అయితే, భగవదనుభవం పొందిన తరువాత, ఈ శక్తులన్నీ వాటి ప్రాముఖ్యతను కోల్పోతాయి. శూన్యం అయిన ఈ విశ్వమే సిద్ధులకు వ్యవహార పరిధి అయి ఉంటుంది. కాని, భగవదనుభవం పొందిన వ్యక్తి శాశ్వతంగాను మరియు స్థిరంగాను సర్వోత్కృష్ట సత్యంలో సుస్థాపితమై ఉంటాడు. భగవదనుభవం పొందిన వ్యక్తికి ఈ యావత్ విశ్వమూ ఒక సున్న వంటిదే అయినప్పటికీ, విశ్వం యొక్క చిక్కులలో తగులుకుపోయిన వారి బాధ్యతను అతడు స్వచ్ఛందంగా తన మీద వేసుకోవచ్చును. అటువంటి సందర్భంలో, అతడు ఇతరుల ఆధ్యాత్మిక శ్రేయస్సు కోసం ఈ శక్తులను స్వేచ్ఛగాను మరియు న్యాయ సమ్మతంగాను ఉపయోగించవచ్చును.

Para 191.3

Furtherance of divine plan

There is nothing that does not admit of direct or indirect control by the Masters of wisdom. Large social phenomena (such as wars, revolutions, and epidemics) as well as cosmic phenomena (such as earthquakes and floods) are equally amenable to their control and direction through the release of the forces of the exalted planes on which the Masters are consciously stationed. The Masters may also use occult forces to effect cooperative and coordinated spiritual work. They frequently hold meetings and conferences on the higher inner planes for securing the advancement of humanity. The Oversoul in all is only one, and it always functions as a unity. Those who have become conscious of this unity become fit to understand unlimited responsibility. Because they have shed the limitations of the human mind and have become so impersonal and universal in their interest, they are effective vehicles for the execution and furtherance of the divine plan on earth.

దైవీ ప్రణాళికను ముందుకు కొనసాగించడం

జ్ఞాన గురువుల ప్రత్యక్ష లేదా పరోక్ష నియంత్రణకు నోచుకోనిది ఏదీ ఉండదు. భారీ సామాజిక ఘటనలు (యుద్ధాలు, తిరుగుబాటులు, అంటురోగాలు వంటివి) అలాగే విశ్వ సంఘటనలు (భూకంపాలుమరియు వరదలు వంటివి) – ఈ రెండూ కూడా 'గురువులు ఎరుకతో నిలిచి ఉన్న నిర్దిష్ట ఉన్నత భూమికలకు చెందిన శక్తులను విడుదల చేయడం ద్వారా అతని నియంత్రణకు మరియు నిర్దేశానికి' సమానంగా లోబడి ఉంటాయి. సహకారంతో కూడిన మరియు సమన్వయంతో కూడిన ఆధ్యాత్మిక కార్యాన్ని నిర్వహించడానికి గురువులు అతీంద్రియ శక్తులను సైతం వినియోగించవచ్చును. మానవాళికి పురోగతిని ప్రసాదించడానికి గాను వారు తరచూ ఉన్నత ఆంతరీక భూమికలలో సమావేశాలను మరియు సదస్సులను నిర్వహిస్తారు. అన్నింటిలోనూ ఉన్న పరమాత్మ ఒక్కటే మరియు అది ఎప్పుడూ ఒకటిగానే పనిచేస్తుంది. ఈ ఐక్యత గురించి ఎరుకను పొందినవారికి అపరిమితమైన బాధ్యతను అవగాహన చేసుకునే అర్హత ఉంటుంది. వారు మానవ మనస్సు యొక్క పరిమితులను వదిలించుకున్నారు కాబట్టి, వారు వ్యక్తిసంబంధం లేకుండా ఉంటారు మరియు విశ్వాత్మకంగా ఉంటారు. అంతేకాకుండా, వారు

ఈ భూమి మీద దైవీ ప్రణాళికను అమలు చేయడానికి మరియు దానిని ముందుకు నడిపించడానికి సమర్థవంతమైన వాహనాలుగా వ్యవహరిస్తారు.

The Place of Occultism in Spiritual Life*: Part III

ఆధ్యాత్మిక జీవనంలో అతీంద్రియ జ్ఞానం యొక్క స్థానం*: భాగం III

Occultism and Spirituality

అతీంద్రియ జ్ఞానం మరియు ఆధ్యాత్మికత

Page_193

Para 193.1

Occultism as a science

Occultism is a branch of knowledge concerned with the study of certain aspects and forces of the universe and the human personality. In this respect there is no difference in principle between occultism and other sciences concerned with the study of these subjects. The difference between occultism and other sciences arises because other sciences are concerned with aspects and forces directly or indirectly accessible to ordinary observation and manipulation; whereas occultism is concerned with those hidden aspects and forces that are essentially inaccessible to ordinary observation and manipulation. The development of occult knowledge is conditioned by the unfoldment of the latent powers of the human spirit. Many of the psychic research societies of modern times approach occult knowledge with the same attitude that characterizes the study of other fields of knowledge. In principle there seems to be no reason why it should be regarded as either less valuable or more valuable than other fields of theoretical knowledge. One finds these societies trying to pursue occult knowledge in an organized and cooperative manner.

ఒక విజ్ఞాన శాస్త్రంగా అతీంద్రియ జ్ఞానం

విశ్వానికీ మరియు మానవ వ్యక్తిత్వానికీ చెందిన నిర్దిష్ట అంశాలు మరియు శక్తుల అధ్యయనానికి సంబంధించిన ఒక శాఖయే అతీంద్రియ జ్ఞానం. ఈ విషయాలను అధ్యయనం చేయడంలో, అతీంద్రియ జ్ఞానానికీ మరియు ఇతర శాస్త్రాలకు మధ్య సూత్రప్రాయమైన తేడా ఏదీ ఉండదు. ఇతర శాస్త్రాలకు, అతీంద్రియ జ్ఞానానికి మధ్య గల తేడా ఏమిటంటే, ఇతర శాస్త్రాలు సాధారణ పరిశీలనకు మరియు నైపుణ్యానికీ ప్రత్యక్షంగా గాని లేదా పరోక్షంగా గాని అందుబాటులో ఉండే అంశాలకు మరియు శక్తులకు సంబంధించినవి; అలా కాకుండా, అతీంద్రియ జ్ఞానం సాధారణ పరిశీలనకు మరియు నైపుణ్యానికీ ప్రధానంగా అందుబాటులో ఉండని నిగూఢమైన అంశాలకు మరియు శక్తులకు సంబంధించినది.

అతీంద్రియ జ్ఞానం యొక్క అభివృద్ధి, మానవాత్మలో ఉండే నిగూఢ శక్తుల వికాసం చేత నియంత్రించబడుతుంది. ఆధునిక కాలానికి చెందిన మానసిక పరిశోధనా సంస్థలు ఇతర జ్ఞాన రంగాల అధ్యయనంలో వాడే దృక్పథాన్నే అతీంద్రియ జ్ఞాన అధ్యయనానికి సైతం ఉపయోగిస్తారు. సూత్రప్రాయంగా చూసినప్పుడు, అతీంద్రియ జ్ఞానం యొక్క ఆధ్యయనాన్ని ఇతర శాస్త్రీయ జ్ఞాన రంగాల అధ్యయనం కంటే తక్కువ విలువైనదిగా లేదా ఎక్కువ విలువైనదిగా పరిగణించడంలో ఎటువంటి కారణం

కనిపించదు. ఈ అధ్యయన సంస్థలు అతీంద్రియ జ్ఞానాన్ని వ్యవస్థీకృతమైన మరియు పరస్పర సహకారంతో కూడిన పద్ధతిలో అధ్యయనం చేయడానికి ప్రయత్నిస్తాయని అనిపిస్తుంది.

Para 193.2

Theoretical knowledge

The Perfect Masters have deemed it desirable at times to reveal to the generality of mankind some theoretical knowledge about certain important features of spiritual life-such as immortality and reincarnation, the existence of different bodies and planes, and the laws concerning evolution and the operation of karma. Such knowledge gives the right sort of background for spiritual aspiration and effort, and brings the perspective of the average person as near to the Truth as is possible under the circumstances. However, with the exception of such general knowledge about fundamentals, the Masters have consistently preferred to attach minimum importance to the spread of detailed knowledge about occult phenomena. They have even scrupulously withheld information concerning those points likely to have vital bearing upon occultism as an art.

సిద్ధాంతపరమైన జ్ఞానం

ఆధ్యాత్మిక జీవనానికి సంబంధించిన కొన్ని ముఖ్యమైన లక్షణాల గురించి – అనగా, అమరత్వము మరియు పునర్జన్మ, విభిన్న శరీరాల ఉనికి మరియు విభిన్న భూమికల ఉనికి, పరిణామానికి సంబంధించిన నియమాలు మరియు కర్మ శాశన నిర్వహణ - సాధారణ మానవాళికి కొంత సైద్ధాంతిక జ్ఞానాన్ని వెల్లడించడం అవసరమని సద్గురువులు కొన్నిసార్లు భావించారు. అటువంటి జ్ఞానం ఆధ్యాత్మిక ఆకాంక్షకు మరియు ఆధ్యాత్మిక కృషికి సరియైన నేపథ్యాన్ని సమకూరుస్తుంది, మరియు సగటు వ్యక్తి యొక్క దృష్టికోణాన్ని 'సంబంధిత పరిస్థితులలో సాధ్యమైనంత వరకు' సత్యానికి దగ్గరగా తీసుకువస్తుంది. అయితే, అటువంటి ప్రాథమిక విషయాలకు సంబంధించిన సాధారణ జ్ఞానం ఇవ్వడానికి మాత్రమే సద్గురువులు అనాదిగా మొగ్గుచూపుతూ వచ్చారు. అతీంద్రియ సంఘటనలకు సంబంధించిన సవివరమైన జ్ఞాన వ్యాప్తికి మాత్రం సద్గురువులు అనాదిగా మొగ్గుచూపలేదు. అతీంద్రియ జ్ఞానాన్ని ఒక కళగా చూసే అవకాశం ఉన్న అంశాలకు సంబంధించిన సమాచారాన్ని అందకుండా వారు జాగ్రత్త పడ్డారు.

Page_194

Para 194.1

Those who know and those who do not know

In occultism, more than in any other science, there is a sharp and significant division between those who know and those who do not know. In other sciences, to a certain extent, indirect knowledge can take the place of direct knowledge. In occultism, indirect knowledge can in no way approximate direct knowledge in import and significance. Therefore, though occultism is an important science, the spread of purely theoretical information about the occult can have little importance. For those who have no firsthand experience of the occult, purely theoretical acquaintance with some occult facts can have no special value. These occult phenomena are bound to remain for them more or less in the same category as descriptions of unseen lands or works of imagination.

తెలిసిన వారు మరియు తెలియని వారు

మరే ఇతర శాస్త్రం కంటే ఎక్కువగా, అతీంద్రియ జ్ఞానంలో తెలినవారికి మరియు తెలియని వారికి మధ్య పదునైన, గణనీయమైన వ్యత్యాసం ఉంటుంది. ఇతర శాస్త్రాలలో ప్రత్యక్ష జ్ఞానం స్థానాన్ని పరోక్ష జ్ఞానం కొంత మేర ఆక్రమించగలదు. అతీంద్రియ జ్ఞానం

విషయంలో, భావంలో గాని, ప్రాముఖ్యతలోగానీ పరోక్ష జ్ఞానం ఏ విధంగానూ ప్రత్యక్ష జ్ఞానానికి ప్రత్యామ్నాయం కాలేదు. కనుక, అతీంద్రియ జ్ఞానం ఒక ముఖ్యమైన శాస్త్రమే అయినప్పటికీ, దాని గురించి పూర్తిగా సైద్ధాంతిక సమాచారాన్ని వ్యాప్తి చేయడానికి స్వల్పమైన ప్రాధాన్యత మాత్రమే ఉంటుంది. అతీంద్రియ జ్ఞానం గురించి ప్రత్యక్ష అనుభవం లేనివారికి 'ఏవో కొన్ని అతీంద్రియ వాస్తవాలతో పూర్తిగా సైద్ధాంతిక పరిచయం' ఎటువంటి ప్రత్యేకమైన విలువను ఇవ్వదు. అటువంటి వారికి ఈ అతీంద్రియ ఘటనలు దాదాపుగా 'ఎప్పుడూ చూసి ఎరుగని ప్రదేశాలు గానో' లేదా 'ఊహా సృష్టులుగానో'' మాత్రమే నిలిచిపోతాయి.

Para 194.2

Occultism as an art

However, even the spread of purely theoretical information about occult facts is accompanied at times with mischief, since it is likely to arouse idle curiosity and stimulate craving for acquiring control over unknown forces with a view to using them for selfish ends. There is nothing particularly spiritual about occult power as such. Like any other mundane power or scientific invention, it is capable of being used for good ends or bad. It gives immense scope for cooperative work on the higher planes, but this necessarily implies a spiritual preparedness to shoulder the special responsibility. Occultism as a science may be said to be more or less on the same footing as other sciences, but occultism as an art stands by itself.

ఒక కళగా అతీంద్రియ జ్ఞానం (అనుభవం ద్వారా సంపాదించిన నైపుణ్యం)

అయితే, అతీంద్రియ జ్ఞానానికి సంబంధించిన పూర్తిగా సైద్ధాంతికపరమైన సమాచార వ్యాప్తి సైతం కొన్నిసార్లు హాని కలిగిస్తుంది. ఎందుకంటే, ఇది నిష్క్రియాత్మకమైన కుతూహలాన్ని రేకెత్తించే అవకాశం ఉంది మరియు స్వార్థ ప్రయోజనాల కోసం దానిని ఉపయోగించే ఉద్దేశ్యంతో తెలియని శక్తులపై నియంత్రణను పొందాలనే తీవ్రమైన కోరికను రగిలిస్తుంది. అతీంద్రియ శక్తి చుట్టూ ప్రత్యేకమైన ఆధ్యాత్మికత ఏదీ ఉండదు. ఇతర ప్రాపంచిక శక్తి లేదా శాస్త్రీయ ఆవిష్కరణ వలెనే దీనిని మంచి ప్రయోజనాల కోసం గాని లేదా చెడు ప్రయోజనాల కోసం గాని ఉపయోగించవచ్చును. ఉన్నత భూమికలలో సహకారంతో కూడిన పనికి ఇది అపారమైన అవకాశాన్ని ఇస్తుంది. కాని, ప్రత్యేకమైన బాధ్యతను భుజాన వేసుకోడానికి సంసిద్ధతను ఇది సూచిస్తుంది. ఒక శాస్త్రంగా, అతీంద్రియ జ్ఞానం ఇతర శాస్త్రాలతో సమానమైనదే అని చెప్పవచ్చును. అయితే, ఒక కళగా, అతీంద్రియ జ్ఞానానికి మాత్రం ఒక ప్రత్యేకమైన స్థానం ఉంది.

Para 194.3

Misuse of occult power

The novice may seek some occult powers and, within certain limits, even succeed in acquiring them. But this new attainment will prove to be a curse rather than a blessing if he is not spiritually prepared for the adequate fulfillment of the new responsibility implied in the acquisition of the new powers. Even the slightest misuse of occult power causes a severe reaction and creates a binding for the soul. Sometimes it may retard the progress of the aspirant and may even lead to a considerable setback. Apart from the spiritual ruin the novice may invite upon himself through indiscreet use of occult power, he is bound to be a source of incalculable harm to others over whom he has succeeded in wielding a formidable advantage.

అతీంద్రియ శక్తిని దుర్వినియోగపరచడం

ప్రారంభకుడు (క్రొత్త వాడు) అతీంద్రియ శక్తులను కోరుకోవచ్చును. సహేతుకమైన పరిమితులకు లోబడి, వాటిని పొందడంలో

విజయం సాధించవచ్చును కూడా. ఈ క్రొత్త శక్తులను సంపాదించడంలో సూచించబడిన క్రొత్త బాధ్యతను తగినంతగా నెరవేర్చడానికి సంబంధిత వ్యక్తి సిద్ధంగా లేనట్లయితే, ఈ క్రొత్త శక్తుల సంపాదన ఒక వరంగా కాకుండా ఒక శాపంగా పరిణమిస్తుంది. అతీంద్రియ శక్తి యొక్క స్వల్పమైన దుర్వినియోగమైనా సరే, అది తీవ్రమైన ప్రతిచర్యకు కారణమౌతుంది మరియు ఆత్మకు ఒక బంధనాన్ని సృష్టిస్తుంది. కొన్నిసార్లు, ఇది సాధకుడి పురోగమనానికి ప్రతిబంధకం కావచ్చును మరియు గణనీయమైన ఒక ఎదురుదెబ్బకు (వైఫల్యానికి) దారి తీయవచ్చును. అతీంద్రియ శక్తిని విచక్షణారహితంగా వినియోచడం ద్వారా ప్రారంభకుడు ఆధ్యాత్మిక వినాశనాన్ని కొని తెచ్చుకోవడమే కాకుండా, తన బలీయమైన ప్రయోజనాన్ని నేరవేర్చుకోడానికి ఎవరినైతే వాడుకోవడంలో సఫలీకృతమయ్యాడో, తప్పనిసరిగా అటువంటి ఇతర వ్యక్తులకు చెప్పనలవికానంత హాని చేయవచ్చును కూడా.

Page_195

Para 195.1

Occult power must further spiritual purposes

In the hands of the Masters of spiritual wisdom, occult power is not only safe but has immense capacities that can be harnessed in the service of humanity; yet even they are very sparing and economical in its use. By its very nature, occultism as an art has its own natural limitations. It cannot be widely used for helping the material needs of humanity or helping it in its mundane purposes. The introduction of an uncertain and incalculable factor, which the free exercise of occult power would involve, is bound to create much confusion and disturbance in the ordinary pursuits of man, who must be left to his own limitations, resources, and possibilities for the equal and uninterrupted working out of the law of karma. The use of occult power, therefore, has to be strictly restricted to the furtherance of spiritual purposes.

అతీంద్రియ శక్తి, ఆధ్యాత్మిక ప్రయోజనాలు నెరవేరడానికి దోహదపడాలి

ఆధ్యాత్మిక జ్ఞానం ఉన్న గురువుల చేతులలో, అతీంద్రియ శక్తి భద్రంగా ఉండడమే కాకుండా, మానవాళి సేవకై ఉపయోగపడగల సామర్థ్యాలు కూడా దానిలో అపారంగా ఉంటాయి. అయినప్పటికీ, అటువంటి గురువులు సైతం ఆ శక్తిని చాలా అరుదుగాను మరియు పొదుపుగాను మాత్రమే వినియోగిస్తారు. దాని స్వభావ రీత్యా, అతీంద్రియ జ్ఞానం ఒక కళగా, సహజమైన స్వీయ పరిమితులకు లోబడి ఉంటుంది. మానవాళి యొక్క భౌతిక అవసరాలను తీర్చడానికి గాని లేదా ప్రాపంచిక ప్రయోజనాలను నెరవేర్చడంలో మానవాళికి సహాయపడడానికి గాని అతీంద్రియ శక్తిని విస్తృతంగా వినియోగించడం సాధ్యం కాదు. అతీంద్రియ శక్తిని స్వేచ్ఛగా ఉపయోగించడంలో 'అనిశ్చితమైన మరియు లెక్కించలేని కారకాన్ని ప్రవేశపెట్టడం' అనేది ఇమిడి ఉంటుంది. కర్మ శాశనం సమానంగాను మరియు నిరంతరాయంగాను పనిచేసే పరిస్థితి కోసం మానవుణ్ణి అతని స్వీయ పరిమితులకు, వనరులకు వదిలిపెట్టేయాలి. అటువంటి మానవుని సాధారణ వ్యాపకాలలో 'అతీంద్రియ శక్తిని స్వేచ్ఛగా ఉపయోగించడం అనేది' చాలా గందరగోళాన్ని, కలతను తప్పనిసరిగా సృష్టిస్తుంది. కనుక, అతీంద్రియ శక్తుల వినియోగం 'ఆధ్యాత్మిక ప్రయోజనాలు నెరవేరేలా చేయాడానికి మాత్రమే కచ్చితంగా పరిమితం చేయాలి.

Para 195.2

Material bait for spiritual purposes

Sometimes the Masters do fulfill some of the mundane desires of their devotees. However, this is not

done because they are interested in mundane affairs but because they are interested in weaning their devotees away from their material cravings. When children are very young, they often cannot be induced to learn the alphabet. In order to attract their attention to the alphabet, their elders sometimes present them with letters specially constructed out of sweets. Then they attend to these lessons, not because they are interested in the letters as such, but because they are interested in the sweets. Yet this often proves to be the beginning of their interest in the letters themselves, and the sweets can soon be discarded after they have cultivated this interest. Worldly people are like such young children. Just as a parent may occasionally give a piece of chocolate to the baby in order to encourage it to be good, the Masters might give their worldly-minded devotees certain harmless objects they desire so that they may eventually be willing to part with them and become interested in true spirituality.

ఆధ్యాత్మిక ప్రయోజనాల కోసం భౌతికమైన ఎర వేయడం

కొన్నిసార్లు, గురువులు తమ భక్తుల యొక్క ప్రాపంచిక కోరికలలో కొన్నింటిని తప్పనిసరిగా నెరవేరుస్తారు. అయితే, వారికి ప్రాపంచిక వ్యవహారాల పట్ల ఆసక్తి ఉన్న కారణంగా అలా చేయరు. తమ భక్తులను ప్రాపంచిక కోరికలనుండి వైదొలగేలా చేయాలనే గురువుల ఆసక్తియే దానికి కారణం. పిల్లలు చాలా చిన్న వయస్సులో ఉన్నప్పుడు, అక్షరాలు నేర్చుకొనేలా వారిని ప్రేరేపించడం తరచూ కష్ట సాధ్యమవుతుంది. వారి దృష్టిని అక్షరాల వైపుకు ఆకర్షించడానికి గాను వారి పెద్దలు కొన్నిసార్లు ప్రత్యేకంగా తీయని మిఠాయితో తయారు చేయించిన అక్షరాలను వారి ముందు ఉంచుతారు. అప్పుడు ఆ పిల్లలు పాఠాలు వినడానికి శ్రద్ధ చూపుతారు. అయితే, వారి శ్రద్ధ అక్షరాల మీద కంటే మిఠాయిల మీదే ఎక్కువగా ఉంటుంది. అయినప్పటికీ, ఇది అక్షరాలపై వారి ఆసక్తికి ప్రారంభమే అవుతుంది. ఆ ఆసక్తిని పూర్తిగా అలవరచుకున్న తరువాత, మిఠాయిల మీద వారికుండే ఆసక్తిని త్వరలోనే విడిచిపెట్టేస్తారు. ప్రాపంచిక జనులు అటువంటి చిన్న పిల్లల వంటివారే. తమ బిడ్డ మంచిగా ఉండేలా ప్రోత్సహించేందుకు గాను, తల్లితండ్రులు అప్పుడప్పుడు ఆ బిడ్డకు ఒక చాక్లెట్ ఇచ్చినట్టే, ప్రపంచంవైపుకు మొగ్గుచూపే మనస్సు గల తమ భక్తులకు, వారు కోరుకొనే 'హాని కలిగించని' కొన్ని వస్తువులను గురువులు అప్పుడప్పుడు ఇవ్వవచ్చును. తద్వారా సంబంధిత భక్తులు చివరికి ఆ వస్తువులను వదిలిపెట్టవచ్చును మరియు నిజమైన ఆధ్యాత్మికత పట్ల ఆసక్తిని పెంచుకోవచ్చును.

Page_196

Para 196.1

Masters not to be approached with material motives

Worldly people are so immersed in material cravings that nothing interests them unless it has some direct bearing upon the fulfillment of these cravings. Thus they may come to a Perfect Master and serve or respect him in the expectation of being helped with their material problems. When a person approaches a Master with respect, it becomes the duty of the Master to help him spiritually, even when he has come with some other motive. The Master, with his perfect understanding of the human mind, may therefore decide to help the person materially in order to win him over to true spirituality. Such offering of material bait for spiritual purposes is an exception rather than the rule. Mostly the Masters discourage people from approaching them for any material advantage. From the spiritual point of view, it is infinitely better for a person to love a Master simply because he is lovable than to love him for some selfish ends. People should go to a Master because they are genuinely interested in true spirituality and for no other reason. It is only then that they derive the greatest benefit from their contact with the Master.

ప్రాపంచిక ప్రయోజనాలను ఆశించి గురువులను ఆశ్రయించకూడదు

ప్రాపంచిక జనులు ప్రాపంచిక వాంఛలలో ఎంతగా నిమగ్నమైపోతారంటే, ఆ వాంఛలు 'తీరడంతో ప్రత్యక్షంగా సంబంధంలేని' విషయమేదీ వారికి ఆసక్తిని కలిగించదు. అదే విధంగా, వారి భౌతిక సమస్యలను పరిష్కరించడంలో గురువు సహాయపడతాడనే ఉద్దేశ్యంతో వారు పరిపూర్ణ గురువును ఆశ్రయించి, అతణ్ణి సేవించవచ్చును లేదా గౌరవించవచ్చును. ఒక వ్యక్తి ఒక గురువు పట్ల గౌరవం చూపుతూ గురువును ఆశ్రయించినప్పుడు, ఆ వ్యక్తి వేరే ఉద్దేశ్యంతో అలా ఆశ్రయించినా, అతనికి ఆధ్యాత్మికంగా సహాయం చేయడమే గురువు యొక్క కర్తవ్యం అవుతుంది. సంబంధిత వ్యక్తి యొక్క మానవ మనస్సును గురువు పరిపూర్ణంగా అవగాహన చేసుకున్న కారణంగా, గురువు ఆ వ్యక్తిని నిజ ఆధ్యాత్మికత వైపుకు మళ్లించాలనే ఉద్దేశ్యంతో ఆ వ్యక్తికి ప్రాపంచికంగా సహాయం చేయవచ్చును. అలా ఆధ్యాత్మిక ప్రయోజనాన్ని ఆశించి ప్రాపంచికమైన ఎరను వేయడం ఒక మినహాయింపే గాని, ఒక సాధారణ నియమం కాదు. ఏదేని ఒక ప్రాపంచిక ప్రయోజనాన్ని ఆశించి తనను ఆశ్రయించడాన్ని గురువులు ఎక్కువగా నిరుత్సాహపరుస్తారు. ఆధ్యాత్మిక దృష్టికోణం నుండి చూసినప్పుడు, 'కొన్ని స్వార్థ ప్రయోజనాల కోసం శిష్యుడు గురువును ప్రేమించడం' కంటే 'గురువు కేవలం ప్రేమించదగిన వ్యక్తి కాబట్టి శిష్యుడు గురువును ప్రేమించడం' అనేది అనంతంగా మేలైనది. ఆధ్యాత్మికత పట్ల అచ్చమైన ఆసక్తి ఉన్న కారణంగానే తప్ప మరే ఇతర కారణంగానైనా గురువును ఆశ్రయించకూడదు. వారు గురువు యొక్క సాంగత్యం నుండి గొప్ప ప్రయోజనాన్ని అప్పుడే వారు పొందుతారు.

Para 196.2

Purification of human heart

Occultism as an art derives its justification solely from its capacity to subserve spiritual purposes; any diversion of occult power from this end may be looked upon as misuse. It must not be summoned merely for worldly purposes. Its true function is not to secure the fulfillment of human cravings but to secure the purification of the human heart. Occultism as an art is among the most effective and potent factors that can contribute to the purging of humanity by helping it to give up baser desires.

మానవ హృదయాన్ని శుద్ధి చేయడం

కేవలం 'ఆధ్యాత్మిక ప్రయోజనాలను నెరవేర్చే సామర్థ్యం' ఉంది కాబట్టే, అతీంద్రియ జ్ఞానం ఒక కళగా సమర్థించబడుతుంది. అలా కాకుండా, అతీంద్రియ జ్ఞానాన్ని వేరే అవసరాలకు వినియోగిస్తే, దానిని దుర్వినియోగంగానే చూడవచ్చును. కేవలం ప్రాపంచిక ప్రయోజనాల కోసం దానిని వాడకూడదు. అతీంద్రియ జ్ఞానం చేయవలసిన అసలు పని మానవ హృదయాన్ని శుద్ధి చేయడమే కాని, మానవ వాంఛలను తీర్చడం కాదు. అతీంద్రియ జ్ఞానాన్ని ఒక కళగా తీసుకున్నప్పుడు, తుచ్ఛమైన కోరికలను వదిలించుకోవడం ద్వారా మానవాళిని ప్రక్షాళన చేయడానికి సహాయపడే అత్యంత ప్రభావవంతమైన మరియు శక్తివంతమైన కారకాలలో ఒకటి అవుతుంది.

Para 196.3

Use of powers on higher planes

Occultism as an art becomes particularly relevant and necessary for those who are about to unfold their latent psychic powers and for those who already have considerably developed powers but sometimes are not fully alive to the gross world, owing to the withdrawal of their consciousness to the higher planes. Hence they have to be spoken to in a language they can understand. Many advanced aspirants develop a number of occult and mystic powers, but they are often as much in need of spiritual help as the ordinary run of humanity. As they are in possession of many powers, they can be readily and effectively helped by a Perfect Master irrespective of distance. When the Master's help can be consciously received in the higher planes, it becomes much more fruitful than the help he can give

merely through the gross medium.

ఉన్నత భూమికలలో శక్తుల వినియోగం

1. అంతర్లీనమై ఉన్న తమ మానసిక శక్తులను వెల్లడి చేయడానికి సిద్ధంగా ఉన్నవారికి' మరియు

2. 'అప్పటికే గణనీయంగా అభివృద్ధి చెందిన శక్తులను కలిగి ఉన్నప్పటికీ, వారి చైతన్యం ఉన్నత భూమికలలోనికి ఉపసంహరింపబడిన కారణంగా స్థూల ప్రపంచం పట్ల కొన్నిసార్లు క్రియాశీలంగా లేని వారికి

అతీంద్రియ జ్ఞానం ఒక కళగా సందర్భోచితమైనది అవుతుంది మరియు అవసరమైనది అవుతుంది. కనుక, వారికి అర్థమయ్యే భాషలోనే అటువంటి వారితో సంభాషించాల్సి ఉంటుంది. పురోగతి సాధించిన అనేకమంది సాధకులు అనేక రకాల అతీంద్రియ శక్తులను మరియు గుప్త శక్తులను అభివృద్ధి చేసుకుంటారు. కాని, సాధారణ జనులకు ఎలా అయితే ఆధ్యాత్మిక సహాయం అవసరమో, అలాగే వీరికి కూడా ఆధ్యాత్మిక సహాయం తరచూ అవసరం అవుతుంది. వారు అనేక శక్తులు కలిగి ఉన్నందువలన, ఒక సద్గురువు ఆధ్యాత్మిక సహాయాన్ని సులువుగాను మరియు సమర్థవంతంగానూ వారికి – దూరంతో సంబంధం లేకుండా —— సహాయం చేయగలడు. గురువు యొక్క సహాయాన్ని ఉన్నత భూమికలలో ఎరుకతో అందుకోగలిగినప్పుడు అటువంటి సహాయం, స్థూల మాధ్యమం ద్వారా అందుకున్న సహాయం కంటే చాలా ఎక్కువ ఫలప్రదంగా ఉంటుంది.

Page_197

Para 197.1

Coming down

Apart from the difficulties existing in forward movement on the path, one of the characteristics of advanced aspirants is to get so deeply established in the happiness of their station that they are reluctant to "come down" for work in the gross sphere. This coming down of advanced aspirants must not be confused with the return to normal consciousness after the seventh plane experience, which is the state of God-realization of the Perfect Ones.

క్రిందికి దిగిరావడం

మార్గంలో ముందుకు సాగడంలో ఉండే ఇబ్బందులతో పాటు, పురోగమించిన సాధకుల లక్షణాలలో ఒకటి ఏమిటంటే, వారి స్థానానికి చెందిన ఆనందంలో వారు ఎంతగా సుస్థాపితమైపోతారంటే, వారు స్థూల భూమికలో పనిచేయడం కోసం "క్రిందికి దిగి రావడానికి" ఇష్టపడరు. అయితే, సాధకులు అలా క్రిందికి దిగిరావడాన్ని, 'భగవదనుభవాన్ని సాధించిన పరిపూర్ణుల స్థితి అయిన ఏడవ భూమిక యొక్క అనుభవం తరువాత సాధారణ చైతన్యం లోనికి తిరిగి రావడం'గా పొరపడకూడదు.

Para 197.2

A Perfect Master's return journey-as well as the consequent position in different planes after Realization-is actuated by altruistic motives and is the result of prarabdha (inevitable destiny), which he utilizes for the spiritual uplift of humanity in accordance with his vested authority. Although Perfect Masters are conscious of all the planes simultaneously, it is said that Khwaja Muinuddin Chishti of Ajmer, India, for instance, stationed himself in the fifth plane of involution of consciousness. It is also true that the Avatar functions from all the planes of consciousness simultaneously but sometimes for His universal work stations Himself in a particular plane. Therefore it is said, for example, that the Prophet Muhammad stationed Himself in the seventh plane, while Lord Buddha stationed Himself in the fifth.

ఒక సద్గురువు యొక్క తిరుగు ప్రయాణం – భగవదనుభవం తరువాత సద్గురువు అయిన ఫలితంగా విభిన్న భూమికలలో అతని

అస్తిత్వంతో పాటు —— పరోపకార ఉద్దేశాలతో ప్రేరేపించబడుతుంది మరియు అది ప్రారబ్దం (అనివార్యమైన విధి- దైవీ ప్రణాళిక) యొక్క ఫలితం అవుతుంది కూడా. అతడు తనకు దఖలు చేయబడిన అధికారానికి అనుగుణంగా తన తిరుగు ప్రయాణాన్ని మానవాళిని ఉద్ధరించడానికే వినియోగిస్తాడు. సద్గురువులు అన్ని భూమికల ఎరుకను ఏకకాలంలో కలిగి ఉంటారు. అయినప్పటికీ, ఉదాహరణకు భారత దేశంలోని అజ్మీరుకు చెందిన ఖ్వాజా మొయినుద్దీన్ చిష్టీ, చైతన్య అంతర్ముఖ ప్రయాణంలోని 5వ భూమికలో తనను తాను నిలుపుకునేవాడని చెబుతారు. అవతారుడు అన్ని చైతన్య భూమికలలోనూ ఏకకాలంలో పనిచేస్తాడనేది కూడా నిజం. అయితే, కొన్నిసార్లు అతని విశ్వకార్యం నిమిత్తం ఏదేని ఒక భూమికలో తనను తాను నిలుపుకుంటాడు. ఉదాహరణకు, మహమ్మద్ ప్రవక్త 7వ భూమికలో తనను తాను నిలుపుకొనేవాడని, బుద్ధ భగవానుడు 5వ భూమికలో తనను తాను నిలుపుకునేవాడని చెబుతారు.

Para 197.3

The coming down of advanced aspirants, on the other hand, is induced in order to help accelerate their forward movement on the spiritual path when they find themselves hung up anywhere between the planes. Thus, if an aspirant gets hung up somewhere between the third and fourth planes, a Master usually brings him down to the third plane prior to pushing him up to the fourth. Coming down from a high station is also often necessary in the interest of those who are still in the wilderness of the world and have not yet entered the path. The Master may sometimes decide to get some spiritual work done through an advanced aspirant and may require him to postpone his efforts for individual advancement for the sake of others.

అయితే, మరోవైపు, భూమికల మధ్యలో ఎక్కడైనా సాధకుని ప్రయాణం నిలిచిపోయినప్పుడు, సాధకుని పురోగమన ప్రక్రియను వేగవంతం అయ్యేలా సహాయపడడానికి గాను 'సాధకుణ్ణి క్రిందికి దించడం' అనే ప్రక్రియ ప్రేరేపించబడుతుంది. ఆ విధంగా, ఒక సాధకుని పురోగమనం మూడవ, నాల్గవ భూమికల మధ్య నిలిచిపోయినప్పుడు, ఒక గురువు ఆ సాధకుణ్ణి నాల్గవ భూమికలోనికి నెట్టడానికి ముందుగా మూడవ భూమికలోనికి క్రిందికి దించుతాడు. ఆధ్యాత్మిక మార్గంలో ప్రవేశించకుండా ఇంకనూ మరుభూమి వంటి ప్రపంచంలోనే మ్రగ్గుతున్న వారి ప్రయోజనం కోసం సైతం, ఒక ఉన్నత స్థానంలో ఉన్న ఒక వ్యక్తిని క్రిందికి దించడం తరచూ అవసరమవుతుంది. ఒక పురోగమించిన సాధకుని ద్వారా ఏదేని ఒక ఆధ్యాత్మిక కార్యాన్ని నిర్వహించాలని కొన్నిసార్లు గురువు నిర్ణయించవచ్చును. తద్వారా, సాధకుని వ్యక్తిగత పురోగతిని ఆశించి చేసే ప్రయత్నాలను, ఇతరులకు సహాయపడడం అనే ప్రయోజనం కోసం వాయిదా వేసుకోమని గురువు కోరవచ్చును.

Para 197.4

Such coming down eventually turns out to be a spiritual preparation for traversing the next stage of the path smoothly and quickly; but even so, the aspirant finds it difficult to renounce the advantages of his attainment for the purpose of helping others. Coming down is particularly difficult for a person intensely experiencing a state of enchantment. In Sufism, this enchantment is known as hairat. The aspirant finds it extremely difficult to get out of this state. However, it is necessary that he should resist getting lost in enchantment because sometimes he must come down for the sake of others in the world. A Master has ways of dealing with an advanced aspirant and can bring him around to any unpalatable move.

'అలా క్రిందికి దిగి రావడం' అనేది చివరికి, మార్గంలోని తదుపరి దశను సజావుగాను మరియు వేగంగాను దాటడానికి ఆధ్యాత్మికంగా సంసిద్ధం చేయడమే అవుతుంది. అయితే, ఇతరులకు సహాయం చేయడానికి గాను తాను సాధించిన

ప్రయోజనాలను త్యజించడం సాధకునికి కష్టంగానే పరిణమిస్తుంది. ఒక విధమైన పారవశ్య స్థితిని తీవ్రంగా అనుభవించే ఒక వ్యక్తికి క్రిందికి దిగి రావడం చాలా కష్టమే అవుతుంది. సూఫీ విశ్వాసంలో, ఈ పారవశ్య స్థితిని హైరత్ అంటారు. ఈ స్థితి నుండి బయటికి రావడం సాధకునికి చాలా కష్టం అవుతుంది. అయితే, సంబంధిత వ్యక్తి పారవశ్యతను తప్పనిసరిగా ప్రతిఘటించాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే, ప్రపంచంలోని ఇతరుల కోసం కొన్నిసార్లు అతడు తప్పనిసరిగా దిగి రావలసి ఉంటుంది. పురోగమించిన సాధకునితో వ్యవహరించడానికి ఒక గురువుకు కొన్ని సొంత పద్ధతులు ఉంటాయి. వాటిని ఉపయోగించి సాధకునికి ఇష్టంలేని పనిని సైతం అతనితో చేయించవచ్చును.

Page_198

Para 198.1

Story of Ganj-e-Shakkar

This is very well illustrated by the story of a famous wali named Baba Fariduddin, also known as Ganj-e-Shakkar. Much before he attained Illumination, this wali, or friend of God, was in hairat and completely absorbed in that state. He could not close his eyes, which were always open, dazed, and glassy; and he could not eat. His Master, Khwaja Muinuddin Chishti, wanted him to get out of this state of enchantment and to come down, but the wali found it difficult to obey his Master. Then the Master turned the key and brought him around in the following manner.

గంజ్-ఏ-షక్కర్ కథ

ఈ విషయాన్ని 'బాబా ఫరీదుద్దీన్' అనే ఒక సుప్రసిద్ధ వలీ కథ చక్కగా వర్ణిస్తుంది. అతణ్ణి గంజ్-ఏ-షక్కర్ అని కూడా పిలిచేవారు. ఈ వలీ —— అనగా భగవంతుని నేస్తం—— దైవీ ప్రకాశాన్ని పొందడానికి ముందు హైరత్ స్థితిలో (పారవశ్య స్థితిలో) పూర్తిగా నిమగ్నమైపోయి ఉండేవాడు. అతడు తన కళ్ళను మూసుకోలేకపోయేవాడు. అతని కళ్ళు ఎప్పుడూ తెరచుకొనే ఉండేవి. అతడెప్పుడూ దిగ్భ్రమలోనే ఉండేవాడు. అతని కళ్ళు తళతళ మెరుస్తూ ఉండేవి. అతడు ఏమీ తినలేకపోయేవాడు. ఈ పారవశ్య స్థితి నుండి అతడు దిగి రావాలని అతని గురువైన ఖ్వాజా మొయినుద్దీన్ చిష్టీ కోరుకునేవాడు. కాని, గురువు చెప్పినట్టు చేయడం వలీకి కష్టంగా పరిణమించింది. అప్పుడు గురువు తాళం చెవిని త్రిప్పి (జోక్యం చేసుకుని) వలీని ఈ క్రింది విధంగా తన దారికి తెచ్చుకున్నాడు.

Para 198.2

The Master inwardly inspired five thieves to come near the place of Ganj-e-Shakkar. They sat within five paces of the wali and began to divide the plunder they had stolen. Soon they began quarreling with each other, and two of them killed the other three. These two, who were successful in the quarrel, divided the loot between them and ran away. But while running away they passed by the place where the wali was sitting. As soon as they came near him, he regained normal consciousness. The proximity of the criminals was sufficient crude stimulus to bring him down to normal consciousness.

ఐదుగురు దొంగలను గంజ్-ఏ-షక్కర్ నివసించే ప్రదేశానికి వచ్చేలా గురువు ప్రేరేపించాడు. ఆ దొంగలు వలీకి ఐదు అంగల దూరంలో కూర్చుని, వారు దొంగిలించిన సొమ్మును పంచుకోవడం మొదలుపెట్టారు. వెంటనే, వారు ఒకరితో మరొకరు గొడవ పడడం ప్రారంభించారు. వారిలో ఇద్దరు మిగిలిన ముగ్గురినీ చంపివేశారు. సంఘర్షణలో విజయం సాధించిన వ్యక్తులిద్దరూ, దొంగిలించిన సొమ్మును వారి మధ్య పంచుకుని పారిపోయారు. కాని, అలా పారిపోతున్నప్పుడు వారు వలీ కూర్చున్న ప్రదేశం

మీదుగా పోవలసి వచ్చింది. ఆ దొంగలు తనను సమీపించగానే వలీ సాధారణ స్పృహలోనికి తిరిగి వచ్చాడు. 'నేరస్తులు తనకు దగ్గరగా రావడం' అనేది అతణ్ణి సాధారణ చైతన్యంలోకి తీసుకురావడానికి ఒక మొరటైన ప్రేరణగా ఉపయోగపడింది.

Para 198.3

The first thing that the wali saw were some sparrows, and his first impulse was to try his nascent powers on them. He said, "0 sparrows, die!" and the sparrows fell down dead. Then he said, "Sparrows, rise up!" and they rose. The two thieves who saw this were amazed, and they requested the wali to raise the three thieves whom they had killed in a moment of anger. On this, the wali addressed himself to the three dead thieves and said, "Rise up!" But they did not rise. He was aghast at the thought that he had lost his powers; and repenting for the frivolous use of his powers, he went crying to his Master. When he came near, he saw that those three thieves were massaging the feet of his Master.

మొదటిగా, వలీ కొన్ని పిచ్చుకలను చూశాడు. వాటిని చూడగానే, అతనికి కలిగిన మొదటి ప్రేరణనను అనుసరించి, తనకు క్రొత్తగా సంక్రమించిన శక్తులను వాటి మీద ప్రయోగించాలనిపించింది. "ఓ పిచ్చుకలారా! మీరు చావండి." అన్నాడు వలీ. వెంటనే, పిచ్చుకలు చచ్చిపోయి క్రింద పడిపోయాయి. మళ్ళీ "పిచ్చుకలారా! పైకి లేవండి" అన్నాడతడు. వెంటనే, ఆ పిచ్చుకలు ప్రాణం వచ్చి పైకి ఎగిరిపోయాయి. ఇది చూసిన దొంగలిద్దరూ ఆశ్చర్యపోయారు. అంతేకాకుండా, 'కోపంలో ఉండగా కొన్ని క్షణాల క్రితమే తాము చంపిన ముగ్గురు దొంగలను బ్రతికించమని' వలీని వేడుకున్నారు. వారి అభ్యర్థనకు స్పందిస్తూ చనిపోయిన ముగ్గురు దొంగలను ఉద్దేశించి "పైకి లేవండి" అన్నాడు వలీ. కాని వారు లేవలేదు. తన శక్తులను కోల్పాయాననే భయంతో వలీ నిశ్చేష్టుడయ్యాడు. తన శక్తులను తుచ్ఛమైన విధంగా వినియోగించినందుకు పశ్చాత్తాపపడుతూ, రోదిస్తూ తన గురువు వద్దకు వెళ్ళాడు. అతడు గురువును సమీపించేసరికి, చనిపోయిన ముగ్గురు దొంగలు గురువు పాదాలు వత్తుతూ కనిపించారు.

Para 198.4

The wali then went back to his original place, indifferent to food or drink. He became lean and remained in the same spot for ten years, until white ants began to eat his body. People used to come to the wali and place near him large quantities of sugar, which the ants ate instead. Since he was always surrounded by heaps of sugar, he came to be known as Ganj-e-Shakkaar, or the "treasury of sugar." His story shows how even the most advanced aspirants need the help of a Master if they are to proceed further on the way to Realization.

అప్పుడు వలీ తాను ఎప్పుడూ నివశిస్తున్న స్థలానికి తిరిగి వెళ్లిపోయాడు. అతడు ఇతడు ఆహారం పట్ల, పానీయాల పట్ల విముఖుడయ్యాడు, శుష్కించిపోయాడు. ఒకే స్థానంలో పదేళ్లపాటు ఉండిపోయాడు. చివరికి చెద పురుగులు అతని శరీరాన్ని తినడం ప్రారంభించాయి. వలీ వద్దకు వచ్చిన ప్రజలు అతని వద్ద పెద్ద మొత్తంలో చక్కెరను ఉంచేవారు. అప్పుడు ఆ చెదపురుగులు అతని శరీరాన్ని వదిలిపెట్టి ఆ చక్కెరను తినేవి. అతని చుట్టూ చక్కెర అలా కుప్పలు కుప్పలుగా ప్రోగుపడడంతో అతను గంజ్-ఏ-షక్కర్ లేదా "చక్కెర ఖజానా" అని అతడు పిలువబడేవాడు. భగవదనుభవ మార్గంలో మరింత ముందుకు సాగాలంటే, అత్యంత పురోగతి సాధించిన సాధకులకు సైతం సద్గురువు యొక్క సహాయం అవసరం అని ఈ వలీ కథ మనకు వివరిస్తుంది.

Page_199

Para 199.1

Occult phenomena have no intrinsic value

Ganj-e-Shakkar's story illustrates the sort of occasion that calls forth the use of occult methods and occult powers; but it must be carefully noted that no occult phenomenon, regardless of magnitude, can have any intrinsic value in itself. The value that seems to belong to any phenomena -occult or non-occult - is either purely illusory or entirely relative. Illusory values arise when anything acquires false importance, because it stimulates or promises to fulfill the passing cravings and the limited purposes born of ignorance. If the thing is taken out of the context of these passing cravings and limited purposes, it is immediately deprived of the entire meaning with which it seemed to be surcharged. Relative values arise when a thing acquires importance through serving the realization or expression of the Truth. The importance of such things is derived from their being the essential conditions for the game of divine life; and therefore, though it is relative, such value is real and not illusory.

'అతీత జ్ఞానం' అనే అసాధారణ విషయానికి నికరమైన విలువ ఉండదు

ఏ సందర్భాలలో అతీంద్రియ పద్ధతులను మరియు అతీంద్రియ శక్తులను వినియోగించాలో గంజ్-ఏ- షక్కర్ కథ వివరిస్తుంది. అయితే, ఈ అతీంద్రియ విషయాలకు, అవి పరిమాణంలో ఎంత గొప్పవైనా సరే, ఎలాంటి స్వంత నికరమైన విలువ ఉండదు అని జాగ్రతగా గమనించాలి. ఏ అసాధారణమైన విషయానికైనా సరే – అవి అతీంద్రియమైనవైనా లేదా మరే విధమైనవైనా- ఉండే విలువ పూర్తిగా భ్రాంతిమయమైనదై ఉంటుంది లేదా పూర్తిగా సాపేక్షమైనదై ఉంటుంది. ఏదైనా విషయం అసత్యమైన ప్రాధాన్యతను పొందినప్పుడు భ్రాంతిమయమైన విలువలు తలెత్తుతాయి. ఎందుకంటే, క్షణభంగురమైన వాంఛలను మరియు 'అజ్ఞానం నుండి పుట్టిన పరిమితమైన ప్రయోజనాలను' అది (అసత్య ప్రాధాన్యతను పొందిన విషయం) ప్రేరేపిస్తుంది లేదా వాటిని తీరుస్తానని అది వాగ్దానం చేస్తుంది. ఆ విషయాన్ని గనుక 'ఈ క్షణ భంగురమైన కోరికలు మరియు పరిమిత ప్రయోజనాలతో' సంబంధం లేనిదిగా పరిగణించినట్లయితే, అప్పటివరకూ ఎంతో అర్ధవంతమైనదిగా కనిపించిన పరిస్థితి వెంటనే పూర్తిగా అర్ధం లేనిదిగా కనిపిస్తుంది. సత్యానుభవాన్ని లేదా సత్య వ్యక్తీకరణను సేవించడం ద్వారా గనుక ఒక విషయం ప్రాధాన్యతను పొందినట్లయితే, సాపేక్ష విలువలు తలెత్తుతాయి. దైవీ జీవితం అనే ఆటకు అవి అవసరమైన పరిస్థితులుగా ఉండడం ద్వారానే, అటువంటి విషయాలకు ప్రాధాన్యత వస్తుంది. కనుక, అటువంటి విలువ సాపేక్షమైనదే అయినప్పటికీ, అది నిజమైనది మరియు భ్రాంతి కానిది.

Para 199.2

Occultism distinct from spirituality

Most persons consciously or unconsciously attach undue importance to occult phenomena and mistake them for spirituality. For them, miracles and the phenomena of the spirit world are the real topics of absorbing interest, and this is presumed to indicate an interest in a life of true spirituality. There is a very clear and definite distinction, however, between occultism and mysticism, spiritualism and spirituality; and any failure to grasp the full import of this difference can only lead to confusion.

అతీంద్రియ జ్ఞానం ఆధ్యాత్మికతకు భిన్నమైనది

చాలా మంది వ్యక్తులు తెలిసో లేదా తెలియకుండానో అతీంద్రియ విషయాలకు అనవసరమైన ప్రాముఖ్యతను ఇస్తారు మరియు వాటినే ఆధ్యాత్మికతగా పొరబడతారు. వారికి, అద్భుతాలు మరియు ప్రేతాత్మ ప్రపంచానికి చెందిన అసాధారణ విషయాలు 'మనస్సు లీనం అయిపోయే నిజమైన అంశాలు' అవుతాయి. నిజమైన అధ్యాత్మిక జీవితం పట్ల ఆసక్తిని ఇది సూచిస్తుందని కూడా భావింపబడుతుంది. అయితే, 'అతీంద్రియ జ్ఞానానికీ మరియు మార్మికవాదానికీ మధ్య అలాగే ప్రేతాత్మలకు సంబంధించిన జ్ఞానానికీ మరియు ఆధ్యాత్మికతకూ మధ్య" స్పష్టమైన మరియు కచ్చితమైన వ్యత్యాసం ఉంది. ఈ వ్యత్యాసాన్ని పూర్తిగా అర్ధం చేసుకోవడంలోని ఎలాంటి వైఫల్యత అయినా సరే గందరగోళానికి దారి తీస్తుంది.

Para 199.3

Only realization of Divine Life matters

All miracles belong to the phenomenal world, which is the world of shadows. As phenomena, they are subject to change, and nothing that changes can have lasting value. Realization of the eternal Truth is an initiation into the unchangeable Being, which is the supreme Reality; and no acquaintance with the occult world or capacity to manipulate its forces can really amount to realization of the Truth. Occult phenomena are as much within the domain of false imagination as are ordinary phenomena of the gross world. From the spiritual point of view, the only important thing is to realize Divine Life and to help others realize it by manifesting it in everyday happenings. To penetrate into the essence of all being and significance and to release the fragrance of that inner attainment for the guidance and benefit of others-by expressing, in the world of forms, truth, love, purity, and beauty-this is the sole game that has intrinsic and absolute worth. All other happenings, incidents, and attainments in themselves can have no lasting importance.

లెక్కింపదగినది 'దైవీ జీవితాన్ని అనుభవపూర్వకంగా జీవించడం' మాత్రమే

అద్భుతాలన్నీ నీడలతో కూడిన ప్రపంచమే అయిన దృశ్యమాన ప్రపంచానికి సంబంధించినవే. దృగ్విషయంగా, అవి మార్పుకు లోబడి ఉంటాయి. మార్పుకు గురయ్యే దేనికీ శాశ్వతమైన విలువ ఉండదు. శాశ్వత సత్యాన్ని అనుభవపూర్వకంగా తెలుసుకోవడం అంటే 'సర్వోత్కృష్ట వాస్తవం అయిన మార్పులేని ఒక ఉనికిలోకి ప్రవేశించడమే'. అతీంద్రియ ప్రపంచంతో ఉన్న పరిచయం గాని లేదా దాని శక్తులను తారుమారు చేసే సామర్థ్యం గాని, నిజంగా స్సత్యాన్ని అనుభవ పూర్వకంగా తెలుసుకోవడంతో సమానం కాజాలదు. స్థూల ప్రపంచానికి చెందిన సాధారణ విషయాల వలెనే, అతీంద్రియ విషయాలు కూడా అసత్యమైన ఊహ యొక్క పరిధిలోనే ఉంటాయి. ఆధ్యాత్మిక దృష్టికోణంలో చూసినప్పుడు, దైవీ జీవితాన్ని అనుభవపూర్వకంగా తెలుసుకోవడం మరియు దైనందిన సంఘటనలలో దైవీ జీవితాన్ని వ్యక్తీకరించడం ద్వారా దానిని తెలుసుకోడానికి సహాయం చేయడం మాత్రమే ఏకైక ముఖ్యవిషయం అవుతుంది. నికరమైన మరియు సంపూర్ణమైన విలువ కలిగిన ఒకే ఒక్క ఆట ఏమిటంటే, అస్తిత్వాలన్నింటి (అన్ని జీవులలోనికి) సారం లోనికి మరియు ప్రాముఖ్యతలన్నింటి సారంలోకి చొచ్చుకొనిపోయి, ఇతరులకు మార్గదర్శకత్వం చేయడానికి మరియు ఇతరుల ప్రయోజనం కోసం ఆ ఆంతరిక సిద్ధి యొక్క పరిమళాన్ని విడుదల చేయడం. 'రూపాల ప్రపంచంలో సత్యాన్ని, ప్రేమను, శుద్ధతను మరియు సౌందర్యాన్ని వ్యక్తం చేయడం ద్వారా' ఇది సాధ్యమౌతుంది. ఇదే మిగిలిన సంఘటనలకు, విజయాలకు నికరమైన, మనగలిగిన విలువ ఉండదు.

The Types of Meditation: Part I

ధ్యానంలో రకాలు: భాగం I

The Nature of Meditation and Its Conditions

ధ్యానం యొక్క స్వభావము దానికి అవసరమైన పరిస్థితులు

Page_201

Para 201.1

Meditation a path cut through limitations of mind

Meditation may be described as a path that the individual cuts for himself while trying to get beyond the limitations of the mind. If a person caught in the tangles of a thick forest tries to get out into the open, his efforts to break through the encircling impediments will leave behind the marks of his journey. By the study of these marks an observer would be able to describe the path he traversed in his attempt to come out into the open. The movements of one who comes out of the forest are different in principle from those of a railway engine, for instance, which moves along rails already laid on the course it is to take. The individual is not following a ready-made path; the path becomes imprinted after he has traversed it. In the same way, the person who finds himself drawn into deep meditation is really grappling with the spiritual problems he faces and not merely trying to follow a rigid course that already exists in his mental makeup.

మనసు యొక్క పరిమితులను దాటడానికి ఒక మార్గమే ధ్యానం

మనస్సు యొక్క పరిమితులను దాటడానికి చేసే ప్రయత్నములో ఒక వ్యక్తి తనకంటూ ఒక దారి చేసుకోవడంగా ధ్యానాన్ని వివరించవచ్చును. దట్టమైన అడవిలో చిక్కుకొన్న ఒక వ్యక్తి, బయటకు రావడానికి ప్రయత్నం చేసినట్లయితే, తనను చుట్టిముట్టిన అడ్డంకులను చేదించడానికి 'అతడు చేసిన ప్రయత్నం, అతని ప్రయాణం యొక్క గుర్తులను' వదిలి పెడుతుంది. ఈ గుర్తులను అధ్యయనం చేయడం ద్వారా ఒక పరిశీలకుడు, అడవిలో చిక్కుకున్న వ్యక్తి అడవి నుండి బయట పడే ప్రయత్నంలో ఎలా ప్రయాణించాడో వర్ణించగలడు. అడవినుండి బయట పడిన వ్యక్తి యొక్క కదలికలు సూత్రప్రాయంగా, ఒక రైలు ఇంజను కదలికకు భిన్నంగా ఉంటాయి. ఉదాహరణకు, రైలు ఇంజను ప్రయాణించిన మార్గంలో అప్పటికే సిద్ధం చేయబడిన పట్టాలపైనే ప్రయాణిస్తుంది. అయితే, అడవిలో చిక్కుకున్న వ్యక్తి 'ముందే సిద్ధం చేయబడిన' మార్గాన్ని అనుసరించడం లేదు. అతను ప్రయాణించిన తరువాతే మార్గం గుర్తించబడుతుంది. అదే విధంగా, లోతైన ధ్యానానికి పూనుకున్న వ్యక్తి నిజానికి అతను ఎదుర్కొనే ఆధ్యాత్మిక సమస్యలతో సతమతమౌతుంటాడు. అంతేగాని, అతని మానసిక రూపకల్పనలో అప్పటికే సిద్ధం చేయబడిన ఒక నిర్దిష్ట మార్గాన్ని అనుసరించడానికి ప్రయత్నం చెయ్యడు.

Para 201.2

General outline of meditation can be anticipated

The development of meditation can nevertheless be anticipated in outline by those who have direct insight into the particular contours of the mind of an individual, in the same way that one who has a

thorough acquaintance with the details of the constitution of the earth's solidified crust may, in general, expect the outburst of a volcano in one region rather than another. When the surging powers in the bowels of the earth are trying to burst out, they are bound to take the line of least resistance; and their actual passage will be dependent largely upon the nature of the surroundings with which they are confronted. The difference between volcanic forces and the spiritual urge is that the former are unconscious, while the latter is a conscious phenomenon. Intelligence plays an important part in the course of meditation; and it is this intelligence that is kindled by a Perfect Master, who gives the aspirant a few simple suggestions about what kinds of things he has to do or expect in his meditations.

ధ్యానం యొక్క సాధారణ రూపు రేఖలను ముందుగా ఉహించవచ్చును

ఘనీభవించిన భూమి యొక్క ఉపరితల నిర్మాణం గురించి క్షుణ్ణంగా తెలిసిన వ్యక్తి, ఒక ప్రాంతంలో కాకుండా, వేరొక ప్రాంతంలో అగ్ని పర్వతం బ్రద్ధలౌతుందని సాధారణంగా ముందే అంచనా వేయగలదు కదా! అలాగే, ఒక వ్యక్తి యొక్క మనస్సుకు స్సంబంధించిన నిర్దిష్ట ఆకృతుల గురించి ప్రత్యక్షమైన అంతర్దృష్టి ఉన్న వారు, ధ్యానం యొక్క పురోగమనాన్ని రేఖా మాత్రంగా ముందే ఉహించగలరు. భూమి లోపలి పొరల్లోని శక్తులు బయటకు పెల్లుబికి రావడానికి ప్రయత్నించినప్పుడు, అవి తక్కువ నిరోధం ఊన మార్గాన్నే తప్పనిసరిగా ఎంచుకుంటాయి. ఆ శక్తుల వాస్తవ గమనం, అవి ఎదుర్కొనే పరిసరాల స్వభావంపై ఎక్కువగా ఆధారపడి ఉంటుంది. అగ్ని పర్వత శక్తులకు మరియు ఆధ్యాత్మిక ప్రేరణకు మధ్య గల వ్యత్యాసమేమిటంటే, మొదటి శక్తులకు ఎరుక ఉండదు, రెండవ శక్తులు ఎరుకతో కూడిన ఘటనలు. ధ్యాన ఆచరణ క్రమంలో తెలివి ప్రధానమైన పాత్రను పోషిస్తుంది. సద్గురువు రగిలించేది ఈ తెలివినే. సాధకుని ధ్యానాలలో, 'ఏ విధమైన పనుల చేయాల్సి ఉంటుంది? లేదా ఏమి ఆశించాలి?' అనే విషయాలపై గురువు సాధకునికి కొన్ని సరళమైన సూచనలు చేస్తాడు.

Page_202

Para 202.1

Intelligent meditation sustained by interest

Meditation has often been misunderstood as a mechanical process of forcing the mind upon some idea or object. Most people naturally have an aversion to meditation because they experience great difficulty in attempting to coerce the mind in a particular direction or to pin it down to one particular thing. Any purely mechanical handling of the mind is not only irksome but is bound ultimately to be unsuccessful. The first principle aspirants have to remember is that the mind can be controlled and directed in meditation only according to laws inherent in the makeup of the mind itself, and not by means of the application of any mechanical or semi mechanical force.

ఆసక్తి, 'తెలివైన ధ్యానం' కొనసాగేలా చేస్తుంది

'మనస్సును ఏదేని ఒక ఆలోచన మీద గాని లేదా ఒక వస్తువు మీద గాని బలవంతంగా నిలపడం అనే ఒక యాంత్రిక ప్రక్రియగా' ధ్యానం తరచుగా అపార్థం చేసుకోబడుతుంది. చాలా మందికి సహజంగానే ధ్యానం పట్ల ఒక విముఖత ఉంటుంది. ఎందుకంటే, మనస్సును ప్రత్యేకమైన ఒక దిశలో బలవంతం చేయడానికి గాని లేదా ఒక నిర్దిష్టమైన వస్తువుకు కట్టి పడవేయడానికి గాని చేసే ప్రయత్నంలో వారు చాలా ఇబ్బంది పడతారు. 'మనస్సును పూర్తిగా యాంత్రికంగా నిర్వహించడం' అనేది విసుగు పుట్టిస్తుంది. అంతేకాకుండా, అది చివరికి తప్పనిసరిగా నిష్ఫలమౌతుంది కూడా. 'ధ్యానంలో మనస్సును నియంత్రించడం మరియు నిర్దేశించడం' అనేది మనస్సు యొక్క నిర్మాణంలో ఉండే సహజ సిద్ధమైన సూత్రాలకు అనుగుణంగానే సాధ్యమౌతుంది గాని, యాంత్రికమైన లేదా అర్ధ-యాంత్రికమైన శక్తిని ఉపయోగించే పద్ధతుల ద్వారా కాదన్నది సాధకులు గుర్తుంచుకోవలసిన మొదటి

నియమం.

Para 202.2

Many persons who do not technically meditate are oftentimes found to be deeply and intensely engrossed in systematic and clear thinking about some practical problem or theoretical subject. Their mental process is, in a sense, very much like meditation, inasmuch as the mind is engrossed in intense thinking about a particular subject to the exclusion of all other irrelevant things. Meditation is often easy and spontaneous in such mental processes because the mind is dwelling upon an object that it is interested in and that it increasingly understands.

నైపుణ్యంతో (ఒక పద్ధతిలో) సాధన చేయని అనేకమంది వ్యక్తులు, చాలాసార్లు ఏదేని ఒక ఆచరణాత్మకమైన సమస్యపై గాని లేదా సైద్ధాంతికపరమైన విషయంపై గాని ఒక పద్ధతిగా తీవ్రమైన ఆలోచనలో ఉన్నట్లు కనిపిస్తారు. మనస్సు అప్రస్తుతమైన ఇతర విషయాలన్నింటినీ ప్రక్కనబెట్టి, ఒకే ఒక్క విషయం మీద ఆలోచనలో మునిగిపోయి ఉండడంతో, ఒక భావంలో, వారి మానసిక ప్రక్రియ ధ్యానాన్ని పోలి ఉంటుంది. మనస్సు తనకిష్టమైన లేదా అవగాహన పెంచుకొంటూ పోతున్న ఒక విషయంపై ధ్యాస నిలుపుతుంది కాబట్టి, అటువంటి మానసిక ప్రక్రియలలో ధ్యానం చాలా సులభంగాను మరియు స్వతస్సిద్ధంగాను ఉంటుంది.

Para 202.3

The spiritual tragedy about ordinary trains of thought is that they are not directed toward things that really matter. On the other hand, the object of real meditation always has to be carefully selected and must be spiritually important; it has to be some divine form or object, or some spiritually significant theme or truth. In order to attain success in meditation, the mind must not only get interested in divine subjects or truths but must also begin trying to understand and appreciate them. Such intelligent meditation is a natural process of the mind; and since it avoids the monotonous rigidity and regularity of mechanical meditation, it becomes not only spontaneous and inspiring but easy and successful.

సాధారణ 'ఆలోచనా సరళి'లోని ఆధ్యాత్మిక విషాదమేమిటంటే, ఆలోచనలు నిజంగా పరిగణించాల్సిన విషయాలపై గురి పెట్టబడవు. మరోప్రక్క, నిజమైన ధ్యానవస్తువును ఎప్పుడూ జాగ్రత్తగా ఎంచుకోవాలి మరియు అది ఆధ్యాత్మికంగా ముఖ్యమైనదై ఉండాలి కూడా. అది ఒక 'దైవీ రూపం' గాని 'దైవీ వస్తువు' గాని అయి ఉండాలి లేదా ఏదేని ఒక ప్రముఖ ఆధ్యాత్మిక ఇతివృత్తం లేదా ఆధ్యాత్మిక సత్యం అయి ఉండాలి. ధ్యానంలో విజయం సాధించడానికి, మనస్సు దైవీ అంశాలు లేదా సత్యాలపై ఆసక్తిని పెంచుకోవడమే కాకుండా, వాటిని అవగాహన చేసుకోవడానికి మరియు విలువను తెలుసుకోడానికి ప్రయత్నం ప్రారంభించాలి కూడా. అటువంటి తెలివైన ధ్యానం మనస్సు యొక్క ఒక సహజమైన ప్రక్రియయే అవుతుంది. ఈ రకమైన ధ్యానంలో 'ఏకరీతిగా సాగే కాఠిన్యం గాని మరియు మార్పులేని యాంత్రిక ధ్యానం గాని' ఉండవు కాబట్టి, అది అప్రయత్నంగాను మరియు ఉత్తేజకరంగానే కాకుండా, సులభంగాను మరియు విజయవంతంగాను మారుతుంది.

Page_203

Para 203.1

Meditation and concentration

Meditation should be distinguished from concentration. Meditation is the first stage of a process that gradually develops into concentration. In concentration the mind seeks to unite with its object by the process of fixing itself upon that object; whereas meditation consists in thorough thinking about a

particular object to the exclusion of every other thing. In concentration there is practically no movement of the mind, but in meditation the mind moves from one relevant idea to another. In concentration the mind merely dwells upon some form or a pithy and concise formula, without amplifying it through a succession of ideas. In meditation the mind tries to understand and assimilate the object by dwelling upon diverse attributes of the form or various implications of the formula. In concentration as well as in meditation, there is a peaceful intermingling of love and longing for the divine object or principle on which the mind dwells; and both these activities are very different from the merely mechanical processes that have rigid regularity and unrelieved monotony.

ధ్యానం మరియు ఏకాగ్రత

ధ్యానం ఏకాగ్రతకు భిన్నమైనది. 'క్రమంగా ఏకాగ్రతగా అభివృద్ధి చెందే ఒక ప్రక్రియ యొక్క తొలి దశయే' ధ్యానం. ఏకాగ్రతలో మనస్సు ఒక వస్తువు మీద దృష్టి నిలపడం ద్వారా దానితో ఐక్యం కావడాన్ని కోరుకొంటుంది. అలా కాకుండా, ఇతర విషయాలన్నింటినీ ప్రక్కనబెట్టి, నిర్దిష్టమైన ఒక విషయం గురించి సమగ్రంగా ఆలోచన చేయడం అనేది ధ్యానంలో ఉంటుంది. ఏకాగ్రతలో, మనస్సులో ఇంచుమించు ఎలాంటి కదలిక ఉండదు. అదే ధ్యానంలో అయితే, మనస్సు ఒక సంబందిత ఆలోచన నుండి మరొక ఆలోచనవైపుకు కదులుతూ ఉంటుంది. ఏకాగ్రతలో కేవలం ఒక రూపంమీద గాని లేదా 'రసవత్తరమైన, సంక్షిప్తమైన ఒక సూత్రం మీద గాని నిమగ్నమై ఉంటుంది. అంతేగాని, దానిని (ఆ రూపాన్ని లేదా భావనను) ఒక ఆలోచనల పరంపర ద్వారా విస్తృతపరచడం అనేది ఉండదు. ధ్యానంలో, రూపం యొక్క విభిన్న లక్షణాలమీద లేదా ఎంచుకొన్న సూత్రంలోని విభిన్న అంతర్భావాల మీద దృష్టిని నిలిపి, వాటిని అర్థం చేసుకోవడానికి మరియు ఆకళింపు చేసుకోవడానికి మనస్సు ప్రయత్నిస్తుంది. ఏకాగ్రతలోను అలాగే ధ్యానంలోను, మనసు దృష్టి నిలిపే దైవీ రూపం యందు గాని లేదా దైవీ సూత్రం యందు గాని ఉండే ప్రేమ, తపనల శాంతిపూర్వకమైన మేళవింపు ఉంటుంది. ఈ రెండు కార్యకలాపాలు కూడా, 'మార్పులేని క్రమానుగత మరియు ఎడతెగని ఏకరూపతలతో కూడిన మానసిక ప్రక్రియలకు' భిన్నమైనవే.

Para 203.2

Persons with no capacity for intense concentration have to begin with meditation; whereas for those who have a capacity for concentration, meditation is unnecessary. It is sufficient if they concentrate on the mere form of the God-Man or a Man-God or on some simple formula like "I am neither the gross body nor the subtle body nor the mental body: I am the atma (soul)."

తీవ్రమైన ఏకాగ్రతను అభ్యాసం చేసే సామర్థ్యం లేని వ్యక్తులు ధ్యానంతో ప్రారంభించాలి; అలా కాకుండా, ఏకాగ్రత నిలపగలిగే సామర్థ్యం గల వారికి ధ్యానం అనవసరం. అటువంటి వారు దైవీ-మానవుని రూపం మీద గాని లేదా సద్గురువు యొక్క రూపం మీద గాని లేదా "నేను స్థూలశరీరాన్ని కాను, సూక్ష్మ శరీరాన్ని కాను, మానసిక శరీరాన్ని కాను ; నేను ఆత్మను" అనే సరళమైన సిద్ధాంతం మీద గాని ఏకాగ్రతను నిలిపితే సరిపోతుంది.

Para 203.3

Silence and seclusion

Meditation is essentially an individual matter in the sense that it is not for self-display in society but for one's own spiritual advancement. Utter isolation of the individual from social surroundings is almost always conducive to the unhampered practice of meditation. The ancient yogis took to mountain tops or caves in search of complete seclusion. Great quiet and undisturbed silence are essential for attaining success. However, it is not necessary for a person to go to the mountains or caves in search of these conditions. Even in cities a little care and trouble can secure for the aspirant the quiet, silence, and seclusion necessary to facilitate and promote progress in the different forms of

meditation.

మౌనం మరియు ఏకాంతం

ధ్యానం, సంఘంలో స్వీయ-ప్రదర్శన కోసం కాకుండా, స్వీయ-ఆధ్యాత్మిక పురోభివృద్ధి కోసమే ఆచరింపబడుతుంది కాబట్టి, ఒక భావంలో ధ్యానం ప్రధానంగా ఒక వ్యక్తి సంబంధమైన విషయమే అవుతుంది. సామాజిక పరిసరాల నుండి ఒక వ్యక్తి పూర్తిగా ఏకాంతంలో ఉండడం అనేది, అవాంతరం లేకుండా ధ్యానాన్ని అభ్యసించడానికి ఇంచుమించు ఎల్లప్పుడూ అనుకూలంగా ఉంటుంది. ప్రాచీన కాలంలో యోగులు సంపూర్ణమైన ఏకాంతం కోసం పర్వత శిఖరాలను లేదా గుహలను ఆశ్రయించేవారు. గొప్ప ప్రశాంతత మరియు చెక్కుచెదరని నిశ్శబ్దం ధ్యానం విజయవంతమవ్వడానికి అత్యావశ్యకం అవుతాయి. అయితే, ఈ పరిస్థితుల కోసం పర్వత శిఖరాలను గాని కొండ గుహలను గాని అన్వేషించాల్సిన అవసరం ఏ వ్యక్తికీ లేదు. నగరాల్లో సైతం, కొద్దిపాటి శ్రద్ధను, కష్టాన్ని వెచ్చించినట్లయితే విభిన్న ధ్యానరూపాలలో పురోగతిని దోహదం చేయడానికి మరియు ప్రోత్సహించడానికి అవసరమైన ప్రశాంతను, నిశ్శబ్దాన్ని, మరియు ఏకాంతాన్ని పొందవచ్చును.

Page_204

Para 204.1

Value of darkness

Darkness or closing one's eyes is not absolutely necessary for meditation. If the aspirant is face to face with the object of meditation, he may have a successful meditation even when his eyes are open. But in most cases, getting away from all gross sight and sound is more conducive to intensive meditation. To secure complete external silence involves careful selection of the spot for meditation, but one has only to close one's eyes in order to protect the mind from the disturbance of sights. Sometimes, when there is light, closing the eyes is not sufficient to ward off all visual stimulation. Then it is advisable to start meditation in complete darkness. Darkness normally pro- motes progress in meditation.

చీకటి యొక్క విలువ

చీకటి లేదా కళ్ళుమూసుకోవడం ధ్యానానికి పూర్తిగా అవసరం కాదు. సాధకుడు గనుక ధ్యాన వస్తువుతో ముఖాముఖీ అయినట్లయితే, అతడు కళ్ళు తెరచి ఉంచినప్పటికీ విజయవంతమైన ధ్యానం చేయవచ్చును. కాని చాల సందర్భాలలో, అన్ని స్థూల దృశ్యాల నుండీ మరియు స్థూల శబ్దాలనుండి దూరంగా ఉండడమే తీవ్రమైన ధ్యానానికి మరింత అనుకూలంగా ఉంటుంది. సంపూర్ణమైన బాహ్య నిశ్శబ్దాన్ని పొందడంలో, ధ్యానం కోసం చోటును జాగ్రత్తగా ఎంపిక చేసుకోవడం అనేది ఇమిడి ఉంటుంది. కాని, దృశ్యాలు సృష్టించే అంతరాయం నుండి మనస్సును రక్షించడానికి, కళ్ళు మూసుకుంటే చాలు. కొన్నిసార్లు, వెలుతురు ఉన్నప్పుడు, దృశ్య ఉద్దీపనలను చెదరగొట్టడానికి కళ్ళు మూసుకోవడం చాలదు. అటువంటప్పుడు, పూర్తి చీకటిలో ధ్యానం ప్రారంభించడం మంచిది. సాధారణంగా, ధ్యానం యొక్క పురోగతికి చీకటి తోడ్పడుతుంది.

Para 204.2

Posture for meditation

With regard to posture, there are no fixed rules. Any posture that is comfortable may be adopted, so long as it contributes to the alertness of the mind and does not induce sleep. The posture should not involve any physical tension or pain, because it would then draw attention to the body itself. The body should, therefore, be completely relaxed as when going to sleep, but the usual position taken in sleep should be avoided because of its tendency to induce sleep. When the body has assumed a convenient and suitable posture, it is helpful to think of the head as the center of the body. When the head is

regarded as the center, it is easier to forget the body and to fix one's attention on the object of meditation.

ధ్యాన భంగిమ

భంగిమకు సంబంధించి, ఇదమిద్ధమైన నియమాలంటూ ఏవీ లేవు. మనస్సును అప్రమత్తంగా ఉంచినంత వరకు, మరియు నిద్రలోకి జారిపోనీయకుండా సహకరించినంతవరకు, సౌకర్యవంతంగా ఉండే ఏదో ఒక భంగిమను ధ్యానానికి ఎంచుకోవచ్చును. ఆ భంగిమ శరీరానికి ఏ విధమైన భౌతిక ఒత్తిడిని గాని, బాధను గాని, కలిగించకూడదు. అలా చేసినట్లయితే, ధ్యానంతా శరీరం మీదకే మళ్ళుతుంది. కనుక, నిద్రలోకి వెళ్ళేటప్పుడు జరిగే విధంగా, శరీరం పూర్తి విశ్రాంతిలో ఉండాలి. అయితే, సాధారణంగా నిద్రించడానికి అలవాటైన భంగిమను నివారించాలి. ఎందుకంటే, దానికి నిద్రను ప్రేరేపించే వైఖరి ఉంటుంది కాబట్టి. శరీరం సౌకర్యవంతమైన మరియు అనుకూలమైన భంగిమలో ఉన్నప్పుడు, అది 'శిరస్సును శరీరం యొక్క కేంద్రంగా' భావించడానికి తోడ్పడుతుంది. శిరస్సును కేంద్రంగా భావించినప్పుడు, శరీరాన్ని మరచిపోవడం మరియు ధ్యాన వస్తువు మీద దృష్టిని లగ్నం చేయడం సులభమౌతుంది.

Para 204.3

Importance of fixing- spot, posture, hour

It is desirable that the aspirant should maintain the same posture for each meditation. The previous associations the posture has with his meditations endow it with a special capacity to induce and facilitate similar meditations. When the body has assumed the chosen posture, it is constantly under the subconscious suggestion that it must no longer obtrude upon consciousness and that it has to serve the purpose of meditation. Choosing the same spot and a fixed hour also has a salutary effect. Hence the aspirant must be serious about resorting to an identical place, posture, and hour. The choice of the spot also involves consideration of the spiritual associations and possibilities of the spot. Special importance is attached to meditating in holy places where the Masters themselves have lived or meditated.

ధ్యానం చేయడానికి 'చోటును, భంగిమను, సమయాన్ని' ఎంచుకోవడంలో ఉన్న ప్రాధాన్యత

సాధకుడు ధ్యానం చేసే ప్రతిసారి, ఒకే భంగిమను కొనసాగించడం అభిలషనీయం. అతని ధ్యానానికి, ఎంచుకున్న భంగిమతో ఉన్న మునుపటి సాన్నిహిత్యాలు, ఆ భంగిమకు ప్రత్యేక శక్తినిచ్చి అటువంటి ధ్యానాలను ప్రోత్సహిస్తాయి, సులభతరం చేస్తాయి కూడా. శరీరం గతంలో ఎంచుకొన్న భంగిమనే కొనసాగించినప్పుడు, 'ఇక ఎంతమాత్రము చైతన్యంలోకి జొరబడ కూడదని' మరియు అది 'ధ్యానం యొక్క ప్రయోజనాన్ని నేరవేర్చాలని' నిరంతరాయమైన ఉపచైతన్యపు సూచనగా ఉంటుంది. ఒకే ప్రదేశాన్ని, నిర్ధిష్ట సమయాన్ని ఎంచుకోవడం కూడా అనుకూల ఫలితాన్ని ఇస్తుంది. అందుచేత సాధకుడు ఆదర్శవంతమైన ఒకే స్థలాన్ని, భంగిమను మరియు నిర్దిష్టమైన సమయాన్ని ఎంచుకోవడంపట్ల ఉపేక్షించరాదు. స్థలం యొక్క ఎంపికలో, దానికున్న ఆధ్యాత్మిక అనుబంధాలు మరియు అది సమకూర్చే ఆధ్యాత్మిక అవకాశాలు కూడా ఇమిడి ఉంటాయి. గురువులు సాక్షాత్తు నివసించిన లేదా ధ్యానం చేసిన పవిత్ర స్థలాలలో ధ్యానం చేయడానికి ప్రత్యేక ప్రాముఖ్యత ఉంటుంది.

Page_205

Para 205.1

The place, posture, and hour of meditation all have their relative importance, which varies according to the peculiarities and history of the individual. A Master, therefore, often gives different instructions

to each disciple to suit the individual case. However, when meditation has become habitual through constant practice, adherence to a fixed place, posture, or time can be dispensed with; and the aspirant can carry on his meditation at any time under any conditions. Even when he is walking, he may be inwardly absorbed in meditation.

ధ్యానానికి ఎంచుకొనే స్థలం, భంగిమ, సమయాలకు వాటి సాపేక్ష ప్రాముఖ్యత వాటి కుంటుంది. సంబంధిత వ్యక్తి యొక్క ప్రత్యేకతలను బట్టి మరియు అతని చరిత్రను బట్టి ఆ ప్రాముఖ్యత మారుతూ ఉంటుంది. అందువల్ల, ఒక గురువు వ్యక్తిని బట్టి, ఒక్కొక్క శిష్యునికి ఒక్కొక్క విధమైన ఆదేశాలు ఇస్తూ ఉంటాడు. నిరంతర అభ్యాసం ద్వారా, ధ్యానం అలవాటుగా మారినప్పుడు, ఒక నిర్దేశిత స్థలానికి, భంగిమకు, సమయాలకు అంటిపెట్టుకొని ఉండడాన్ని విరమించుకోవచ్చును, మరియు సాధకుడు ఏ సమయంలోనైనా, ఏ పరిస్థితులలోనైనా ధ్యానాన్ని కొనసాగించవచ్చును. నడుస్తున్నప్పుడు సైతం అతడు అంతర్గతంగా ధ్యానంలో మునిగిపోవచ్చును.

Para 205.2

Meditation should be joyous

Meditation should not be approached with a heavy heart, as if one were taking castor oil. One has to be serious about meditation but not grave or melancholy. Humor and cheerfulness not only do not interfere with the progress of meditation but actually contribute to it. Meditation should not be turned into a distasteful and tiresome thing. The aspirant should freely allow himself the natural joy that is attendant upon successful meditation, without getting addicted to it. Meditation should be something like a picnic on the higher planes. Like excursions into new and beautiful natural surroundings, meditation brings with it a sense of enthusiasm, adventure, peace, and exhilaration. All thoughts of depression, fear, or worry have to be cut out completely if there is to be really successful meditation.

ధ్యానం సంతోషకరమైన ప్రక్రియగా ఉండాలి

ఒక వ్యక్తి ఆముదం తీసుకుంటున్నట్టుగా బరువైన హృదయంతో ధ్యానంలోకి ప్రవేశించకూడదు. ధ్యానం తీవ్రంగా ఉండాలి గాని, దానిని అపాయకరమైనదిగా గాని, విచారకరమైనదిగా గాని పరిగణించకూడదు. హాస్యం మరియు ఉల్లాసం, ధ్యానంలో జోక్యం చేసుకోవు సరికదా, వాస్తవానికి అవి ధ్యానం యొక్క పురోగతికి దోహదపడతాయి కూడా. ధ్యానం ఒక అప్రియమైన విషయంగాను మరియు అలసట కలిగించే విషయంగాను అయిపోకూడదు. విజయవంతమైన ధ్యానాన్ని వెంబడించి ఉండే సహజసిద్ధమైన ఆనందాన్ని ఆస్వాదించడానికి సాధకుడు, తనను తాను అనుమతించుకోవాలి. అయితే, అలాంటి ఆస్వాదనకు సాధకుడు అలవాటు పడిపోకూడదు. ధ్యానం, ఉన్నత భూమికలలో ఒక విధమైన వనవిహారం లాగా ఉండాలి. సరి క్రొత్తవి మరియు సుందరమైనవి అయిన సహజ పరిసరాలలోనికి విహార యాత్రల వలె, ధ్యానం తనతో పాటు ఒక విధమైన ఉత్తేజాన్ని, సాహసాన్ని, శాంతిని మరియు ఉల్లాసాలను తీసుకువస్తుంది. నిజంగా విజయవంతమైన ధ్యానం కావాలంటే, దిగులు, భయం లేదా ఆందోళన మొదలగు ఆలోచనలన్నింటినీ తొలగించెయ్యాలి.

Para 205.3

Collective meditation

Though meditation is essentially an individual matter, collective meditation has its own advantages. If different aspirants who are in harmony with each other take to the same line of meditation together, their thoughts have a tendency to augment and strengthen each other. This is particularly noticeable when disciples of the same Master are collectively engaged in meditating upon their Master. If collective meditation of this type is to yield its full advantage, each aspirant who participates must be concerned with the course of his own meditation and not with what the others of the group are doing.

Though he starts his meditation in the company of others, he has to lose himself in the object of his meditation. He has to be entirely oblivious of the whole world, including his body, and he has to be exclusively cognizant of the object agreed upon before the beginning of the meditation. When intelligently handled, collective meditation can be of immense help to beginners, while advanced aspirants can carry on by themselves.

సాముహిక ధ్యానం

ధ్యానం ప్రధానంగా వ్యక్తిగత విషయమే అయినప్పటికీ, సామూహిక ధ్యానానికి దాని స్వంత ప్రయోజనాలు ఉంటాయి. ఒకరితో ఒకరు సామరస్యంగా ఉండే విభిన్న సాధకులు ఒకే విధమైన ధ్యానాన్ని సామూహికంగా చేపట్టినట్లయితే, వారి ఆలోచనలకు 'ఒకరినొకరు ఉద్ధరించుకొనే మరియు బలోపేతం చేసుకొనే' వైఖరి ఉంటుంది. ఒకే గురువుకు చెందిన శిష్యులు, వారి గురువుపై సామూహిక ధ్యానానికి ఉపక్రమించినప్పుడు, ఈ విషయాన్ని ప్రత్యేకంగా గుర్తించవచ్చును. ఈ రకానికి చెందిన సామూహిక ధ్యానం పూర్తి ప్రయోజనాన్ని ఇవ్వాలంటే, దీనిలో పాల్గొనే ప్రతి సాధకుడు బృందంలోని ఇతర సభ్యులు చేసేదాని మీద కాకుండా, తాను చేసే ధ్యానం యొక్క తీరు తెన్నుల మీదే శ్రద్ధ వహించాలి. అతడు ఇతరులతో కలసి ధ్యానాన్ని ప్రారంభించినప్పటికీ అతడు ఎంచుకొన్న ధ్యాన వస్తువులో తనను తాను పోగొట్టుకోవాలి. అతడు తన శరీరంతో పాటు, మొత్తం ప్రపంచాన్నే పూర్తిగా విస్మరించాలి. ధ్యానాన్ని ప్రారంభించే ముందు ఎంచుకొన్న ధ్యాన వస్తువు యొక్క ఎరుక మాత్రమే అతనికి ఉండాలి. తెలివిగా వాడబడినప్పుడు, సామూహిక ధ్యానం, ఆరంభకులకు చాల ఉపయోగకారిగా ఉంటుంది. పురోగమించిన సాధకులు మాత్రం తమ ధ్యానాన్ని ఎవరికి వారుగా కొనసాగించవచ్చును.

Page_206

Para 206.1

Emergence of disturbing thoughts

In ordinary thinking, the uninterrupted flow of relevant trains of ideas is common; but when the mind sets itself to systematic meditation, there is inevitably a reactionary tendency for irrelevant and contrary thoughts to emerge and create disturbances. This is the law of the mind, and the aspirant should not be upset by the appearance in the consciousness of many contrary and unwholesome thoughts that had hitherto never made their appearance. Meditation involves bringing the subconscious con- tents of the mind to the forefront of consciousness. Like the conjurer who summons into existence many strange and unexpected things, the process of meditation invites many absurd and unwanted thoughts. The aspirant must expect and be prepared for all these disturbing thoughts and should exercise inexhaustible patience, with unshakable confidence that ultimately all these disturbances will be overcome.

కలవర పరిచే ఆలోచనలు పుట్టుకు రావడం

ఆలోచించడం అనే సాధారణ ప్రక్రియలో, 'సంబంధిత ఆలోచనల పరంపర నిరంతరాయంగా ప్రవహించడం' సహజంగా జరుగుతుంది. కాని, మనస్సు క్రమబద్ధమైన ధ్యానానికి ఉపక్రమించినప్పుడు, 'అప్రస్తుతమైన మరియు విరుద్ధమైన ఆలోచనలు పుట్టి అంతరాయాలను సృష్టించడం' అనే ప్రతికూల ధోరణి కూడా అనివార్యంగా జొరబడుతుంది. ఇది మనసు యొక్క శాసనం. తన చైతన్యంలో ఇప్పటివరకు తనకు ఎదురుపడని అనేక విరుద్ధమైన మరియు అనారోగ్యకరమైన ఆలోచనలు ప్రత్యక్షమైనప్పుడు కలవర పడకూడదు. 'మనసు యొక్క ఉప చేతనలోని విషయాలను చైతన్యం యొక్క ముంగిట్లోకి తీసుకొని రావడం' అనేది ధ్యానంలో ఇమిడి ఉంటుంది. ఒక గారడివాడు, ఎలా అయితే చాలా వింతైన మరియు ఉహించని వస్తువులను ఉనికిలోనికి

తీసుకొస్తాడో, అలాగే ధ్యానప్రక్రియ కూడా అర్థరహితమైన మరియు అవాంఛితమైన ఆలోచనలను ఆహ్వానిస్తుంది. సాధకుడు, కలవర పరిచే ఈ ఆలోచనలన్నింటినీ ముందుగానే ఊహించి, వాటిని ఎదుర్కోడానికి సిద్ధంగా ఉండాలి. అంతేకాకుండా, నిశ్చలమైన విశ్వాసాన్ని, అపరిమితమైన ఓరిమిని ప్రదర్శించాలి. చివరికి కలతలన్నీ అధిగమింపబడతాయి.

Para 206.2

Technique for dealing with disturbing thoughts

The last but not least important condition for attaining success in meditation is adoption of the right technique for handling disturbing thoughts and mental influences. It is useless to waste energy by trying to combat and repress disturbing thoughts directly. Any such attempt involves giving further attention to them; and they feed upon the very attention given for the purpose of repressing them, thereby being further strengthened and confirmed in the consciousness. It is best to ignore them and turn to the object of meditation as early as possible, without attaching any undue importance to the disturbing factors. By recognizing the irrelevance and worthlessness of disturbing thoughts and the relative value and importance of the object of meditation, it becomes possible to let the disturbing thoughts die through sheer neglect-thus making the mind permanently steady in the object of meditation.

కలవర పరిచే ఆలోచనలతో వ్యవహరించే నేర్పు

ధ్యానంలో విజయం సాధించడానికి, చివరిదైనప్పటికీ కనిష్టం కాని అంశం ఏమిటంటే, కలరపరిచే ఆలోచనలను మరియు మానసిక ప్రభావాలను నియంత్రించడానికి సరియైన పద్ధతిని ఎంచుకోవాలి. కలవరపరిచే ఆలోచనలను నేరుగా ఎదుర్కోవడం మరియు వాటిని అణగదొక్కడానికి ప్రయత్నించడం అనేది నిరుపయోగంగా శక్తిని వృధా చేయడమే అవుతుంది. అటువంటి ఏ ప్రయత్నమైనా సరే, కలవర పెట్టే ఆలోచనలపై మరింత శ్రద్ధ పెట్టడమే అవుతుంది. 'వాటిని అణిచిపెట్టాలనే ఉద్దేశ్యంతో పెట్టే శ్రద్ధ పైనే' అవి మనుగడ సాగిస్తాయి. ఆ విధంగా, అవి (కలరపరిచే ఆలోచనలు)మరింత బలపడి చైతన్యంలో స్థిరపడిపోతాయి. కలవర పెట్టే కారకాలకు అధిక ప్రాముఖ్యతను కట్టబెట్టకుండా, వాటిని విస్మరించి సాధ్యమైనంత తొందరగా ధ్యాన వస్తువు వైపుకు మరలడం మంచిది. కలవర పెట్టె ఆలోచనల అసంబద్ధతను మరియు విలువలేనితనాన్ని, అలాగే ధ్యాన వస్తువు యొక్క సాపేక్ష విలువను, ప్రాముఖ్యతను గుర్తించి, కలవరపెట్టే ఆలోచనలను పూర్తిగా నిర్లక్ష్యం చేయడం ద్వారా వాటిని తుదముట్టించడం సాధ్యమౌతుంది. తద్వారా, ధ్యాన వస్తువులో మనస్సు శాశ్వతంగా స్థిరపడేలా చేయవచ్చును.

The Types of Meditation: Part II

ధ్యానంలో రకాలు: భాగం II

The Chief Types of Meditation and Their Relative Value

ధ్యానంలోని ముఖ్యమైన రకాలు మరియు వాటి సాపేక్ష విలువ

Page_207

Para 207.1

Types of meditation classified by three principles

Meditation is of different types, which can be conveniently distinguished from each other on the basis of three distinct principles: (1) the function meditation performs in spiritual advancement, (2) the part of personality that is predominantly brought into play during the process of meditation, or (3) the items of experience it tries to understand. Any one of these three principles can be adopted for the classification of the different types of meditation. The last principle will be used while giving a detailed account of the different forms of meditation, as it is most suitable for enumerative purposes. This Part will make use of the first two principles, as they are helpful in different ways in explaining the relative value of the various forms of meditation.

మూడు మూల సూత్రాల ఆధారంగా వర్గీకరింపబడిన ధ్యానంలోని రకాలు

ధ్యానం వివిధ రకాలుగా ఉంటుంది. మూడు మూల సూత్రాల ఆధారంగా, వీటి మధ్య ఊన్న తేడాను సులభంగా గుర్తించవచ్చును. 1) ఆధ్యాత్మిక పురోగమనంలో ధ్యానం నిర్వహించే పాత్ర 2) ధ్యాన ప్రక్రియలో 'వ్యక్తిత్వత్వంలోని ఏ భాగం' కార్యరంగంలో ప్రబలమైన పాత్రను పోషిస్తుంది లేదా 3) ధ్యానం అర్థం చేసుకోవడానికి ప్రయత్నించే అనుభవ అంశాలు. ధ్యానంలోని వివిధ రకాలను వర్గీకరించడానికి ఈ మూడు మూల సూత్రాలలో ఏ ఒక్కదానినైనా అవలంబించవచ్చును. ధ్యానంలోని వివిధ రకాల గురించి విపులమైన వివరణ ఇచ్చేటప్పుడు చివరి (మూడవది) సూత్రం ఉపయోగపడుతుంది. ఎందుకంటే, ప్రయోజనాలను గణించడానికి ఇది అనుకూలంగా ఉంటుంది. ఈ భాగం మొదటి రెండు సూత్రాలను వాడుకుంటుంది. ఎందుకంటే, అవి ధ్యానంలోని వివిధ రకాలకు సంబంధించిన విలువను వివిధ రీతుల్లో విశదీకరించడానికి ఉపయోగకరంగా ఉంటాయి కాబట్టి.

Para 207.2

Associative and dissociative meditation

With reference to the first principle, meditation has to serve the purpose of associating consciousness with the eternal Truth and of dissociating consciousness from the false and unimportant things of the phenomenal world. There thus arise two types of meditation. Associative meditation predominantly involves the synthetic activity of the mind (anwaya), and dissociative meditation predominantly involves the analytic activity of the mind (vyatireka). Associative meditation may be illustrated by the formula "I am infinite," and dissociative meditation may be illustrated by the formula "I am not my desires." Through associative meditation the aspirant tries to unite with the spiritual ideal as mentally constructed by him. Through dissociative meditation the aspirant tries to separate himself from the conditions that come to him as anti-spiritual. Associative meditation is a process of assimilation of the essentials of spiritual life; dissociative meditation is a process of elimination of those factors that prevent the life of the spirit.

'ఎంచుకున్న విషయంతో సహావాసం చేయడానికి ప్రయత్నించే ధ్యానం' (అన్వయ ధ్యానం) మరియు 'ఎంచుకున్న విషయాన్ని దూరం పెట్టడానికి ప్రయత్నించే ధ్యానం'(వ్యతిరేక ధ్యానం)

మొదటి సూత్రానికి సంబంధించి, 'చైతన్యాన్ని శాశ్వత సత్యానికి సహచరిగా చేయడం' అనే ప్రయోజనాన్ని నెరవేర్చవలసి ఉంది. అంతేకాకుండా, చైతన్యాన్ని దృశ్యమాన ప్రపంచానికి చెందిన అసత్యమైన మరియు అప్రదానమైన విషయాల నుండి తెగతెంపులు చేయవలసి ఉంది. ఆ విధంగా, రెండు రకాలైన ధ్యానాలు ఉదయిస్తాయి. 'ఎంచుకున్న విషయంతో సహావాసం చేయడానికి ప్రయత్నించే ధ్యానం' (అన్వయ ధ్యానం) అనేది మనసు యొక్క సంధానాత్మక కార్య శీలతను (అన్వయం చేసుకోవడం) ప్రబలంగా కలిగి ఉంటుంది. 'ఎంచుకున్న విషయాన్ని దూరం పెట్టడానికి ప్రయత్నించే ధ్యానం' (వ్యతిరేక ధ్యానం), మనసు యొక్క విశ్లేషనాత్మక కార్యశీలత(వ్యతిరేక)ను ప్రబలంగా కలిగి ఉంటుంది. అన్వయ ధ్యానాన్ని' 'నేను శాశ్వతుణ్ణి' అనే సూత్రం ద్వారా

ఉదాహరించవచ్చును. 'నేను నా కోరికలు కాదు' అనే సూత్రం ద్వారా 'వ్యతిరేక ధ్యానాన్ని' ఉదాహరించవచ్చును. సాధకుడు, 'అన్వయ ధ్యానం' ద్వారా, మానసికంగా అతడు నిర్మించుకున్న ఆధ్యాత్మిక ఆదర్శంతో ఐక్యం కావాలని ప్రయత్నిస్తాడు. అలాగే సాధకుడు, అన్వయ ధ్యానం ద్వారా తనకు ఎదురయ్యే 'ఆధ్యాత్మికతకు వ్యతిరేకమైన అంశాల' నుండి దూరంగా జరగడానికి ప్రయత్నిస్తాడు. ఆధ్యాత్మిక జీవనం యొక్క ప్రధాన అంశాలను ఒంటబట్టించుకొనుటయే 'అన్వయ ధ్యానం'; ఆత్మ యొక్క జీవనానికి అడ్డుపడే అంశాలను తొలగించే ప్రక్రియయే 'వ్యతిరేక ధ్యానం'.

Page_208

Para 208.1

Dissociative meditation paves way for associative

Associative meditation is concerned with objects that are, so to say, selected from the land of light, and dissociative meditation is concerned with objects that are parts of the land of shadows. The world of illusions, like the world of shadows, has a bewildering charm of its own. If a person is to succeed in getting out of the world of illusions and arrive at the Truth, he must develop resistance to the enticements of the world of illusions by repeated recognition of its real worthlessness-just as a person must develop discontent with the world of shadows if he is to come into the light. Therefore, dissociative meditation is a preliminary to associative meditation. It comes first and has its own value, but it is meant merely to pave the way for associative meditation.

వ్యతిరేక ధ్యానం, అన్వయ ధ్యానానికి మార్గం సుగమం చేస్తుంది

అన్వయ ధ్యానం, కాంతి రాజ్యం (దైవీ రాజ్యం) నుండి ఎంపిక చేయబడిన వస్తువులకు సంబంధించినది అని చెప్పవచ్చును. 'వ్యతిరేక ధ్యానం', ఛాయా రాజ్యం (భ్రాంతిమయ ప్రపంచం)లో భాగమైన వస్తువులకు సంబంధించి ఉంటుంది. ఛాయలతో కూడిన ప్రపంచం వలెనే, భ్రాంతులతో కూడిన ప్రపంచం కూడా విస్మయం గొలిపే సొంత ఆకర్షణలను కలిగి ఉంటుంది. ఒక వ్యక్తి గనుక ఈ భ్రాంతులతో కూడిన ప్రపంచంనుండి విజయవంతంగా బయటపడి సత్యాన్ని చేరాలంటే, భ్రాంతిమయ ప్రపంచం యొక్క కొరగానితనాన్ని పదే పదే గుర్తుచేసుకొంటూ, వెలుతురులోకి రావాలనుకొనే ఒక వ్యక్తి ఎలా అయితే ఛాయలతో నిండిన ప్రపంచం పట్ల అసంతృప్తిని పెంపొందించుకోవాలో, అలా అతడు భ్రాంతులతో కూడిన ప్రపంచంలోని ప్రలోభాలను ప్రతిఘటించడం అలవరచుకోవాలి. అందువల్ల, 'వ్యతిరేక ధ్యానం' అనేది, అన్వయ ధ్యానానికి ముందుగా చేపట్టే ప్రయత్నమే. అది ముందుగా వస్తుంది మరియు దాని విలువ దానికుంటుంది. కాని, అది అన్వయ ధ్యానానికి మార్గం సుగమం చేయడానికి మాత్రమే ఉద్దేశింపబడినది.

Para 208.2

Associative meditation most fruitful

Associative meditation and dissociative meditation are both necessary in their own way, but eventually associative meditation turns out to be far more fruitful and important than dissociative meditation. If a person is surrounded by shadows, it does not help very much to be continuously upset about them. If his only interest is being cross with the shadows, there will be no end to his worries. But if, instead of fretting and fuming about the engulfing shadows, he sets himself to the more important task of bringing himself under the full blaze of the sun, he will discover that all the shadows have disappeared.

అన్వయ ధ్యానం అత్యంత ఫలవంతమైనది

అన్వయ ధ్యానం మరియు వ్యతిరేక ధ్యానం, వాటి వాటి పద్ధతుల్లో, రెండూ కూడా అవసరమైనవే. అయితే, చివరికి అన్వయ

ధ్యానం, వ్యతిరేక ధ్యానం కంటే చాలా చాలా ముఖ్యమైనదిగాను మరియు ఫలవంత మైనదిగాను రూపాంతరం చెందుతుంది. ఒక వ్యక్తిని నీడలు చుట్టుముట్టినప్పుడు, వాటి గురించి నిరంతరాయంగా కలత చెందడం వలన ఎలాంటి ప్రయోజనం ఉండదు. నీడలతో వైరం నెరపడం అతని అభిరుచి అయినట్లయితే, అతని ఆందోళనలకు అంతమే ఉండదు. కాని, చుట్టుముట్టిన నీడల పట్ల, చిటపటలాడడానికి బదులు, 'తనను తాను సూర్యకాంతి లోనికి తీసుకెళ్ళడం' అనే అతి ముఖ్యమైన పనికి అతడు పూనుకొంటే, అన్ని నీడలు మటుమాయమైనట్లు అతడు తెలుసుకొంటాడు.

Para 208.3

What really matters is not aimless discontent with existing limitations but directive effort toward the established ideal. As long as the person is turned toward the sun and is trying to walk into the light, the shadows that encircle him cannot be serious handicaps to his emancipation. In the same way, the aspirant need not worry too much about his failings, as long as his heart is firmly set upon uniting with his spiritual ideal. His failings will all have vanished into nothingness when his pilgrimage ends.

వాస్తవానికి కావల్సింది, అప్పటికే ఉన్న పరిమితుల పట్ల దిశారహితమైన అసంతృప్తిని చూపడం కాదు; నిర్ధారించుకున్న ఆదర్శం వైపుకు నడిపించే ప్రయత్నం చేయడమే. ఒక వ్యక్తి సూర్యుని వైపుకు తిరిగి కాంతిలోనికి నడిచే ప్రయత్నం చేస్తున్నంత కాలం, తనను చుట్టిముట్టిన నీడలు అతని విముక్తికి తీవ్రమైన అడ్డంకులు కాజాలవు. అదే విధంగా, సాధకుడు అతని ఆధ్యాత్మిక ఆదర్శంతో ఐక్యం అవ్వాలని అతని హృదయం గట్టిగా పూనుకున్నంతకాలం, అతడు తన అపజయాల గురించి ఎక్కువగా చింతించాల్సిన అవసరం ఉండదు. అతని ఆధ్యాత్మిక యాత్ర ముగిసినప్పుడు, అతని అపజయాలన్నీ శూన్యత్వంలోనికి అదృశ్యమౌతాయి.

Page_209

Para 209.1

Analogy of food

Associative meditation is to the spirit what the assimilation of food is to the body. The body can make up for its deficiencies by assimilating the right sort of food. The body can make up for its deficiencies by assimilating the right sort of food. Similarly the mind can secure its health by the assimilation of spiritual truths through meditation. It is necessary to strike a balance between the different forms of associative meditation, even though in their own way they are all good, just as it is necessary to balance one's diet, even when one is satisfied as to the nutritive value of the different components of the diet. Disproportionate development of mental life hampers advance- ment because of the internal fracturing that accompanies it; while happy combinations of the different forms of meditation facilitate rapid progress because they secure a harmonized and balanced mind. The right combinations are those that promote an advancing equilibrium by emphasizing just those aspects of the Truth that are relevant to removing the special obstacles the aspirant is faced with at the moment.

ఆహారం యొక్క ఉపమానం

శరీరానికి ఆహారాన్ని జీర్ణం చేసుకోవడం ఎలాంటిదో, ఆత్మకు అన్వయ ధ్యానం అలాంటిది. సరైన ఆహారాన్ని జీర్ణించుకోవడం ద్వారా శరీరం తన పోషకాహార లోపాలను భర్తీ చేసుకోగలదు. అదే విధంగా, ధ్యానం ద్వారా ఆధ్యాత్మిక సత్యాలను జీర్ణించుకుని, మనస్సు తన ఆరోగ్యాన్ని పదిల పరచుకోగలదు. అన్వయ ధ్యాన రకాలు, వాటి వాటి మార్గాలలో అవి మంచివే అయినప్పటికీ, వాటి మధ్య సమతూకాన్ని సాధించడం అవసరం. ఇది ఎలాంటిదంటే, ఒక వ్యక్తి ఆహారంలోని రకరకాల దినుసుల పోషక విలువలతో సంతృప్తి చెందినప్పటికీ, ఆహారాన్ని సమతుల్యం చేసుకోవడం అవసరం కదా! సమపాళ్ళలో లేని / అసమానమైన

‘మానసిక జీవితం యొక్క అభివృద్ధి’, దానిని అనుసరించి వచ్చే అంతరిక భగ్నతల కారణంగా, పురోగమనాన్ని అడ్డుకొంటుంది. అలాకాకుండా, వివిధ రకాల ధ్యానం యొక్క శుభప్రదమైన మేళవింపు అభివృద్ధిని వేగవంతం చేస్తుంది. దానికి కారణం, ఆ ధ్యాన రూపాలు మనస్సుకు సామరస్యాన్ని మరియు సమతుల్యతను చేకూరుస్తాయి కాబట్టి. సాధకుడు తక్షణం ఎదుర్కొంటున్న ప్రత్యేక అడ్డంకులను తొలగించడానికి దోహదపడే సత్యం యొక్క అంశాలను మాత్రమే నొక్కి చెప్పడం ద్వారా, సత్యం యొక్క సమతుల్యతను ముందుకు సాగడానికి ప్రోత్సహించేవే సరియైన మేళవింపులు.

Para 209.2

Extension of diet analogy

The analogy of diet can be extended even to the second type, dissociative meditation, which consists in avoiding and eliminating things that are anti-spiritual. As faulty diet can upset physical health, faulty types of meditation can throw the mind into disorder. As the wrong type of food can ruin health instead of nourishing it, instinctive meditation on the objects of craving creates further fetters for the mind instead of breaking those that already exist. Therefore it is as important to avoid the wrong type of meditation as it is to avoid the wrong type of food. Further, just as good health requires constant elimination of waste products and poisonous substances; spiritual health requires the expulsion of undesirable thoughts and emotions.

ఆహారానికి చెందిన ఉపమానం యొక్క కొనసాగింపు

ఆహారానికి చెందిన ఈ ఉపమానాన్ని, రెండవ రకమైన వ్యతిరేక ధ్యానానికి కూడా పొడిగించవచ్చును. వ్యతిరేక ధ్యానం అనగా, ఆధ్యాత్మికతకు వ్యతిరేకమైన వాటిని తప్పించడం మరియు తొలగించడమే. లొపభూయిష్టమైన ఆహారం శరీర ఆరోగ్యాన్ని ఎలాగైతే బలహీనపరచగలదో, అలాగే లోపభూయిష్టమైన ధ్యాన పద్ధతులు మనస్సును అస్తవ్యస్తం చేయగలవు. దోషపూరితమైన ఆహారం ఎలా అయితే ఆరోగ్యాన్ని కాపాడటానికి బదులు దానిని నాశనం చేస్తుందో, అలాగే కోరికలతో కూడిన విషయాలపై చేసే అప్రయత్నపూర్వకమైన ధ్యానం, అప్పటికే ఉన్న బంధనాలను విడిపించడానికి బదులు, మనస్సుకు మరిన్ని బంధనాలను సృష్టిస్తుంది. అందువల్ల, చెడుచేసే వివిధ రకాల ఆహారాన్ని మానుకోవడం ఎంత ముఖ్యమో, లోపభూయిష్టమైన ధ్యాన పద్ధతులను మానుకోవడం కూడా అంతే ముఖ్యం. ఇంకా, మంచి ఆరోగ్యం కావాలంటే, వ్యర్థ పదార్థాలను మరియు విషపూరిత పదార్థాలను నిరంతరం విసర్జించడం ఎంత అవసరమో, ఆధ్యాత్మిక ఆరోగ్యానికి కూడా అవాంఛనీయమైన కోరికలను మరియు భావావేశాలను విసర్జించడం అంతే అవసరం.

Para 209.3

Second principle

Thus far, the explanations have differentiated the two types of meditation that may be observed from the standpoint of the first principle; the function meditation performs in spiritual advancement. It is equally illuminating to understand the principle by which the process of meditation is differentiated by considering the nature of the part of the personality that is predominantly brought into play during the process. The application of this second principle results in three distinct types of meditation.

రెండవ మూల సూత్రం

ఇప్పటివరకు, మొదటి మూల సూత్రం అనగా, ‘ఆధ్యాత్మిక పురోగమనంలో ధ్యానం నిర్వహించే పాత్ర’ అనే దృష్టికోణం నుండి పరిశీలన చేయబడిన వివరణలు రెండు రకాల ధ్యానాలను వేరుపరచి చూపాయి.

ధ్యాన ప్రక్రియలో ‘వ్యక్తిత్వత్వంలోని ఏ భాగం కార్యరంగంలో ప్రబలమైన పాత్రను పోషిస్తుందో’ దాని స్వభావాన్ని పరిగణించడం

ద్వారా, ధ్యానం ఏ మూలసూత్రం ద్వారా వర్గీకరింపబడిందో అర్థం చేసుకోవడం కూడా అంతే ప్రకాశవంతంగా ఉంటుంది. ఈ రెండవ మూల సూత్రాన్ని క్రియారూపంలో పెట్టినప్పుడు, మూడు నిర్దిష్టమైన ధ్యాన రూపాలకు దారి తీస్తుంది.

Page_210

Para 210.1

Discriminative meditation and meditations of heart and action

In the first type of meditation, the intellect is predominantly brought into play; it might be called discriminative meditation. In the second type, the heart is predominantly brought into play; it might be called the meditation of the heart. In the third type, the active nature of man is predominantly brought into play; it might be called the meditation of action. Discriminative meditation is represented by intellectual assertion of a formula like "I am not my body but the Infinite." The meditation of the heart is represented by a steady and unhampered flow of love from the aspirant to the divine Beloved. The meditation of action is represented by an unreserved dedication of one's life to the selfless service of a Perfect Master or of humanity. Of these three types, the meditation of the heart is the highest and most important; but the other two types also have their own value and cannot be neglected without serious detriment to the spiritual progress of the aspirant.

వివేచనతో కూడిన (సూక్ష్మ భేదమును సైతం గుర్తించే) ధ్యానం మరియు హృదయ ధ్యానం, కర్మల ద్వారా చేసే ధ్యానం

మొదటి రకం ధ్యానంలో, ప్రధానంగా బుద్ధి కార్యరంగంలోకి దిగుతుంది. దీనిని వివేచనతో కూడిన ధ్యానం అని పిలువవచ్చును. రెండవ రకం ధ్యానంలో, హృదయం కార్య రంగంలోకి దిగుతుంది. దీనిని హృదయ ధ్యానం అని పిలువవచ్చును. మూడవ రకం ధ్యానంలో కార్యశీలమైన మానవ స్వభావం కార్యరంగంలోకి దిగుతుంది. దీనిని 'కర్మ ద్వారా ఆచరించే ధ్యానం' అని పిలువవచ్చును. "నేను నా శరీరం కాను, నేను అనంతుణ్ణి" వంటి బుద్ధిపూర్వకమైన ధృవీకరణ సూత్రం వివేచన పూర్వకమైన ధ్యానానికి ప్రాతినిధ్యం వహిస్తుంది. సాధకుడినుండి దైవీ ప్రియతముని వైపుకు నిలకడగా, అవిచ్ఛిన్నంగా ప్రవహించే ప్రేమ హృదయ ధ్యానానికి ప్రాతినిధ్యం వహిస్తుంది. ఒకని జీవితాన్ని, సద్గురువుకు లేదా మానవాళికి నిస్వార్థ సేవ చేయడానికై నిష్కపటంగా అర్పించడం కర్మ ధ్యానానికి ప్రాతినిధ్యం వహిస్తుంది. ఈ మూడు రకాల ధ్యానాలలోనూ, హృదయ ధ్యానం అత్యున్నతమైనది, అత్యంత ప్రాధాన్యత గలది కూడా. అయితే, మిగిలిన రెండు రకాల ధ్యానాలకు కూడా వాటి విలువ వాటికుంటుంది మరియు వాటిని నిర్లక్ష్యం చేయడమంటే, సాధకుని ఆధ్యాత్మిక పురోగతికి హాని చేసినట్టే.

Para 210.2

Types of meditation supplement each other

The different types of meditation must not be looked upon as being entirely exclusive of each other. They can proceed in all sorts of combinations. Sometimes one type of meditation inevitably leads to another type, and progress in one of the meditations is often held up until there is corresponding progress in the others. All the different types of meditation are valuable for securing the spiritual advancement of the aspirant. They almost always make up for mutual deficiencies and supplement each other.

ధ్యానంలో వివిధ రకాలు ఒకదానికొకటి అనుబంధంగా ఉంటాయి

ధ్యానంలోని వివిధ రకాలను ఒకదానికొకటి పూర్తిగా భిన్నమైనవిగా చూడకూడదు. అవి అన్ని రకాల మేళవింపుల్లోనూ కొనసాగగలవు. కొన్నిసార్లు, ఒక రకమైన ధ్యానం మరొక రకమైన ధ్యానానికి తప్పనిసరిగా దారితీస్తుంది. అలాగే, ఒక రకానికి చెందిన ధ్యానంలో పురోగతి, మరొక రకమైన ధ్యానంలో అంతే సమానమైన పురోగతి లేకపోయినట్లయితే, కుంటుబడుతుంది.

సాధకుడు ఆధ్యాత్మిక పురోగతి సాధించడానికి అన్ని రకాల ధ్యానాలు విలువైనవే. అవి దాదాపు ఎల్లప్పుడూ, వాటిలోని (పలు రకాల ధ్యానాలలోని) పరస్పర బలహీనతనలను అధిగమించి ఒకదానికొకటి అనుబందంగా ఉంటాయి.

Para 210.3

One type of meditation may interfere with another

One type of meditation may also interfere seriously with the progress of another type if it is resorted to at an inopportune moment. The different types of genuine meditation all dwell upon aspects of life that are equally true; but depending upon the mental state of the individual, the assimilation of a certain truth of life is often more urgently necessary than the assimilation of some other truths of life. Therefore, a Master never prescribes the same form of meditation to all but gives specific instructions according to the individual needs of the aspirant.

ఒక రకమైన ధ్యానం వేరొక రకమైన ధ్యానంలో జోక్యం చేసుకోవచ్చును

ఒక రకమైన ధ్యానం, అనువుకాని సమయంలో ఆచరించబడినప్పుడు, ఆది వేరే రకమైన ధ్యానం యొక్క పురోగమనంలో జోక్యం చేసుకోవచ్చును. అచ్చమైన ధ్యాన రకాలన్నీ, అంతే సమానమైన జీవిత సత్యాలపైనే ధ్యాస నిలుపుతాయి. అయితే, ఒక వ్యక్తి యొక్క మానసికస్థితిని బట్టి, వేరే జీవిత సత్యాలను జీర్ణం చేసుకోవడం కంటే, ఒక నిర్దిష్టమైన జీవిత సత్యాన్ని జీర్ణం చేసుకోవడం తరచూ అత్యంత అవసరం అవుతుంది. అందువల్ల, గురువు అందరికీ ఒకే రకమైన ధ్యానరూపాన్ని నిర్దేశించడు; సాధకుని వ్యక్తిగత అవసరాలకు అనుగుణంగా నిర్దిష్టమైన ఆదేశాలను ఇస్తుంటాడు.

Page_211

Para 211.1

Need for instructions from Master

The type of meditation necessary in a particular situation often cannot be correctly ascertained by the aspirant for himself. The aspirant can get addicted to one type of meditation so exclusively that he finds it difficult to get out of the groove that has been cut into his mind by the type he has been practicing. He fails to see the importance of any other type of meditation and is not drawn to it. Of course the aspirant himself may come to feel his own deficiency along a particular line. But just as many medicines are disagreeable to the patient, the types of meditation that are really indicated in a specific situation often seem distasteful to the aspirant-and he is disinclined to take to them. The help and advice of a Master are indispensable on this point. The insight that the Master has into the deeper and real spiritual needs of the aspirant is infinitely greater than the insight the aspirant can hope to have into himself. Specific instructions from the Master supply the necessary corrective for the neglected aspects of personality.

గురువు ఆదేశాల అవసరం (గురువు యొక్క పర్యవేక్షణ అవసరం)

ఏదేని ఒక నిర్దిష్ట పరిస్థితిలో అవసరమైన ధ్యాన రూపాన్ని, సాధకుడు తనకు తానుగా కచ్చితంగా నిర్ధారించుకోలేడు. సాధకుడు ఒకే రకమైన ధ్యానరూపానికి ఎంతగా అలవాటు పడిపోగలడంటే, తాను అభ్యసిస్తున్న ధ్యాన రూపానికి బానిస అయిపోతాడు. తన అభ్యాసం కారణంగా తన మనస్సులో చెక్కబడిన గాడి నుండి బయటపడడం అతనికి చాల కష్టమౌతుంది. అతను ఇతర రకాల ధ్యానాల ప్రాముఖ్యతను గుర్తించడంలో విఫలమైనందువలన, అతడు వాటి పట్ల ఆకర్షితుడు కాడు. సాధకుడు ఒక ప్రత్యేక క్రమాన్ని అనుసరించినప్పుడు, తనకు తానుగా తన లోటును తెలుసుకొనవచ్చును. కాని, రోగి ఎలా అయితే అనేక మందులను ఇష్టపడడో, అలాగే నిజానికి ప్రత్యేక పరిస్థితులలో సూచింపబడిన పలు రకాల ధ్యానాలను సాధకుడు ఇష్టపడకపోవచ్చును,

మరియు వాటిని అవలంబించడానికి అతడు విముఖంగా ఉంటాడు. ఈ సమయంలో గురువు యొక్క సహాయం, సలహాలు తప్పనిసరి అవుతాయి. ఒక సాధకుడు తనలోనికి తాను సారించాలని ఆశించే అంతర్దృష్టి కంటే, సాధకుని లోతైన మరియు నిజమైన ఆధ్యాత్మిక ఆవసరాలలోకి గురువుకున్న అంతర్దృష్టి అనంతంగా ఘనతరమైనది. గురువు యొక్క ప్రత్యేక ఆదేశాలు, 'వ్యక్తిత్వంలో నిర్లక్ష్యం చేయబడిన అంశాలకు అవసరమైన దిద్దుబాటును' సమకూరుస్తాయి.

Para 211.2

True value of meditation perceived only in its practice

Although the aspirant may start with an initial aversion to the type of meditation he needs, he becomes interested in it when he sees its real value and purpose. He can come to appreciate the real value and purpose of a particular type of meditation only when he has tried it. It is not possible to discover the value and possibilities of any type of meditation by purely theoretical speculation about that mode of meditation. Such purely theoretical guess work may have some superficial results, but it fails to fathom the real unity of meditation. Like many other things of spiritual importance, meditation yields its full significance after the person has gotten into it and not when he is trying to understand it by envisaging it from outside.

ధ్యానం యొక్క నిజ విలువ, దానిని అభ్యాసం చేసినప్పుడు మాత్రమే గ్రహింపబడుతుంది

సాధకుడు అతనికి అవసరమైన ధ్యాన రూపాన్ని, తొలుత విముఖతతోనే (అయిష్టంగానే) ప్రారంభించినప్పటికీ, దాని నిజ విలువను మరియు ప్రయోజనాన్ని అనుభవంతో తెలుసుకున్నప్పుడు, అతనికి దానిలో ఆసక్తి కలుగుతుంది. ఒక నిర్దిష్టమైన ధ్యాన రూపం యొక్క నిజ విలువను మరియు దాని ప్రయోజనాన్ని, అతడు దానిని అభ్యసించినప్పుడు మాత్రమే తెలుసుకోగలడు. ఏదేని ఒక ధ్యానరూపం యొక్క నిజ విలువను మరియు అవకాశాలను, పూర్తిగా సిద్ధాంతపరమైన ఉహాగానం చేయడం ద్వారా కనుగొనడం సాధ్యం కాదు. అటువంటి, పూర్తిగా సిద్ధాంత పరమైన ఉహాగానం, పైపై ఫలితాలను ఇవ్వవచ్చును. కాని ఇది ధ్యానం యొక్క నిజమైన ఐక్యతను అర్థం చేసుకోవడంలో విఫలమౌతుంది. ఆధ్యాత్మిక ప్రాముఖ్యత గల అనేక ఇతర విషయాల వలెనే, ధ్యానం కూడా 'ఒక వ్యక్తి ధ్యానంలో ప్రవేశించిన తరువాత మాత్రమె తన పూర్తి ప్రాముఖ్యతను' ప్రతిఫలంగా ఇస్తుంది; అంతేగాని, బయట నుండి ఊహించడం ద్వారా మాత్రమే దానిని అర్థం చేసుకోవడానికి ప్రయత్నించినప్పుడు కాదు.

Para 211.3

Determination necessary for success in meditation

In order to have real success in any mode of meditation, the aspirant must launch upon it with the determination to explore all its possibilities. He must not start with any limiting reservations and should be prepared to encounter unexpected states of consciousness. He should be willing to go where that line of meditation leads him without making any rigid demands based on preformed expectations. The very essence of meditation is one-pointedness and the exclusion of all other considerations, even when these considerations happen to be enticing.

ధ్యానంలో విజయం సాధించాలంటే దృఢ సంకల్పం అవసరం

ధ్యానం యొక్క ఏ విధానంలోనైనా సరే, నిజమైన విజయం సాధించడానికి, సాధకుడు దానిలోని సాధ్యతలన్నింటినీ పరిశోధించాలనే దృఢ సంకల్పంతో, ఆ ధ్యాన రూపం యొక్క అభ్యాసానికి ఉపక్రమించాలి. అతడు ఏ విధమైన 'పరిమితులను కలుగజేసే మినహాయింపులతోనూ' ఆ ప్రక్రియను ప్రారంభించకూడదు మరియు అనుకోని చైతన్య స్థితులను ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలి. ఆ ధ్యాన రూపం ఎక్కడకు నడిపిస్తే అక్కడకు వెళ్ళడానికి సిద్ధంగా ఉండాలి. ముందుగానే ఏర్పరచుకొన్న

అంచనాలను ఆధారం చేసుకొని, ఎటువంటి కఠినమైన కోరికలు కోరకూడదు. ధ్యానం యొక్క సారమే ఏకోన్ముఖతయే; మిగిలిన పరిగణనలన్నింటినీ – ఆ పరిగణనలు ఎంత ఊరించేవిగా ఉన్నాసరే – ప్రక్కన పెట్టాలి.

Page_212

Para 212.1

Supervision of Master is indispensable

However, if the aspirant takes to any type of meditation on his own initiative and without having the benefit of the guidance and supervision of a Master, he may get into it so far that he loses perspective and is unable to recover himself. It may be impossible for him to change over to some other complementary mode of meditation, even when it is absolutely necessary. This risk is avoided if the aspirant has taken to a line of meditation on the orders of his Master. When he is under the guidance and supervision of a Master, the Master not only can ask the aspirant to halt at the right time but also can actually help him get out of the grooves cut by his previous meditation.

గురువు యొక్క పర్యవేక్షణ అనివార్యం

అయితే, 'సద్గురువు యొక్క మార్గదర్శ కత్వం మరియు పర్యవేక్షణ' అనే సౌకర్యం లేకుండా, తన సొంత చొరవతో సాధకుడు గనుక ఏ రకమైన ధ్యానాన్ని చేపట్టినా, అతడు తన దృష్టి కోణాన్ని కోల్పోయి, దాని నుండి తిరిగి కోలుకోలేని స్థాయికి చేరుకోవచ్చును. ఇతర అనుబంధ ధ్యాన రూపానికి మారడం అతనికి పూర్తిగా అవసరం అయినప్పటికీ, అతనికది అసాధ్యం కావచ్చును. సాధకుడు గనుక, గురువు యొక్క ఆదేశానుసారం ఒక ధ్యాన రీతిని అవలంభిస్తే, ఈ ప్రమాదాన్ని తప్పించవచ్చును. సాధకుడు, గురువు యొక్క మార్గదర్శకత్వంలోను మరియు పర్యవేక్షణలోను ఉన్నప్పుడు, గురువు సాధకుణ్ణి సరైన సమయంలో ఆగమని ఆదేశించవచ్చును; అంతేకాకుండా, సాధకుడు గతంలో అవలంబించిన ధ్యానం వలన ఏర్పడిన గాడి నుండి బయట పడడంలో గురువు సహాయ పడగలడు కూడా.

Para 212.2

Illustrative story

In this connection there is an illustrative story of a man who was highly intelligent and who wanted to know from personal experience what it felt like to be suffocated by hanging. He was not content merely with imagining what it would be like but wanted to experience it himself. So he asked a friend to help him perform the experiment. He said that he would be hung by a rope and would signal to his friend when the feeling of suffocation reached the danger limit. He further asked his friend not to relieve him from the gallows before he received the intended signal.

వివరించే కథ

'ఉరి వేసుకోవడం ద్వారా ఊపిరి ఆడకపోవడం' ఎలా ఉంటుందో వ్యక్తిగత అనుభవపూర్వకం ద్వారా తెలుకోవాలనుకొన్న ఒక తెలివైన వ్యక్తి కథ ఈ సందర్భంలో ఉదాహరణగా నిలుస్తుంది. అది ఎలా ఉంటుందో ఉహించుకోవడం ద్వారా మాత్రమే అతడు సంతృప్తి చెందకుండా, తనకు తానుగా దానిని అనుభవంలోకి తెచ్చుకోవాలనుకొన్నాడు. కనుక, ఈ ప్రయోగం చేయడానికి తనకు సహాయం చేయమని ఒక స్నేహితుణ్ణి అడిగాడు. 'తాను ఒక త్రాడుకు ఉరి వేసుకుంటానని, ఊపిరి ఆడకపోవడం అనే భావన ప్రమాదకర స్థాయికి చేరగానే తాను సైగ చేస్తానని' అతడు తన స్నేహితునికి చెప్పాడు. తాను సూచించిన సైగను అందుకునే ముందే, తనను ఉరి త్రాడు నుంచి తప్పించవద్దని కూడా, అతడు తన స్నేహితుణ్ణి కోరాడు.

Para 212.3
His friend agreed to all this, and the man was hung by tying a rope around his own neck. But when he suffocated, he became unconscious and therefore could not give his friend the promised signal. The friend, however, was wise; finding that the suffocation of the man had really reached the danger point, he went beyond the limits of his agreement and relieved the man just in time to save his life. The man was saved not through his own thoughtfulness and precautions but through the wise discretion of his friend. In the same way, it is safer for the aspirant to rely upon the Master than upon any provisions of his own making.

అతని స్నేహితుడు వీటన్నిటికీ అంగీకరించాడు. అప్పుడు, ఆ వ్యక్తి తన మెడ చుట్టూ ఉరి త్రాడును బిగించుకుని ఉరి వేసుకున్నాడు. అయితే, అతనికి ఊపిరి ఆడనప్పుడు, అతడు స్పృహ తప్పిన కారణంగా, అతని స్నేహితునికి ముందుగా అనుకున్నట్టుగా సైగ చేయలేకపోయాడు. కాని అతని స్నేహితుడు తెలివైనవాడు; ప్రయోగానికి పూనుకున్న వ్యక్తికి ఊపిరి ఆడక, ప్రమాదకర స్థాయిని చేరుకున్నాడనే విషయాన్ని గమనించి, స్నేహితునితో ముందుగా చేసుకొన్న ఒప్పంద పరిమితులను అతిక్రమించి, సరైన సమయంలో అతణ్ణి క్రిందికి దించి, అతని ప్రాణాన్ని కాపాడాడు. ప్రయోగానికి పూనుకున్న వ్యక్తి, అతని శ్రద్ధ, ఆలోచనా సామర్థ్యాలు మరియు ముందు జాగ్రత్తల వలన కాకుండా, అతని స్నేహితుని జ్ఞాన పూరిత వివేచన చేతనే అతడు రక్షింపబడ్డాడు. అదే విధంగా, సాధకునికి తన సొంత ఏర్పాట్లు చేసుకోవడం కంటే, ఒక గురువు మీద ఆధారపడడమే సురక్షితమైనది.

The Types of Meditation: Part III

ధ్యానంలో రకాలు: భాగం III

General Classification of the Forms of Meditation

ధ్యాన రూపాల సాధారణ వర్గీకరణ

Page_213

Para 213.1
Meditation is universal
The process of meditation aims at understanding and transcending the wide and varied range of experience. When meditation is interpreted in this manner, it is at once seen to be something that is not peculiar to a few aspirants. It turns out to be a process that every living creature in some way is engaged in. The tiger intent upon devouring a lamb that it has spied “meditates” upon the lamb. The lamb in its turn, having sighted the tiger, “meditates” upon the tiger. The passenger who waits on the platform for a train is “meditating” upon the train; and the driver of the train, expecting to be relieved at the next station, is “meditating” upon the station. The scientist who works upon an unsolved problem “meditates” upon that problem. The patient who is waiting with tense anxiety for a doctor is “meditating” upon the doctor; and the doctor who is awaiting payment of a bill is “meditating” upon the account. When a police officer tries to catch a thief, they both “meditate” upon each other.

ధ్యానం సార్వత్రికమైనది

‘అనుభవం యొక్క విస్తృతమైన మరియు వైవిధ్యభరితమైన పరిధిని అర్థం చేసుకోవడం మరియు వాటిని అధిగమించడాన్నే’ ధ్యాన ప్రక్రియ లక్ష్యంగా ఎంచుకుంటుంది. ధ్యానానికి, ఈ విధమైన అర్థాన్ని ఇచ్చినప్పుడు, ఇది కొంతమంది సాధకులకు మాత్రమె

సంబంధించిన ఒక ప్రత్యేకమైన విషయంగానే కాకుండా వెంటనే కనిపిస్తుంది. ఇది, ప్రతి జీవి ఏదో ఒక రూపంలో నిమగ్నమై ఉండే ఒక ప్రక్రియయే అవుతుంది. ఒక పులి అది మాటు వేసిన గొర్రెపిల్లను కబళించడానికి చూస్తున్నప్పుడు, పులి ఆ గొర్రెపిల్ల పైనే "ధ్యానం" చేస్తుంటుంది. పులిని చూసిన గొర్రెపిల్ల, తిరిగి పులిపైనే "ధ్యానం" చేస్తుంది. అలాగే, ఫ్లాట్-ఫారం మీద రైలుబండి కోసం ఎదురు చూసే ప్రయాణికుడు, రైలు బండి మీదే "ధ్యానం" చేస్తూ ఉంటాడు; తరువాతి స్టేషన్లో డ్యూటీ నుండి దిగిపోబోయే రైలు బండి డ్రైవర్, ఆ తరువాతి స్టేషన్ పైనే "ధ్యానం" చేస్తాడు. 'అపరిష్కృతమైన సమస్య' పై పనిచేసే ఒక శాస్త్రజ్ఞుడు, ఆ సమస్య పైనే "ధ్యానం" చేస్తాడు. ఆదుర్దాగా వైద్యుని గురించి ఎదురు చూసే రోగి, ఆ వైద్యుని పైనే "ధ్యానం" చేస్తుంటాడు. రోగి చెల్లించాల్సిన డబ్బు గురించి ఎదురు చూసే వైద్యుడు ఆ డబ్బు జమ అయ్యే అకౌంట్ పైనే "ధ్యానం" చేస్తుంటాడు. ఒక పోలీస్ అధికారి దొంగను పట్టుకోడానికి ప్రయత్నిస్తున్నప్పుడు, వారిద్దరూ పరస్పరం ఒకరిపై ఒకరు "ధ్యానం" చేస్తారు.

Para 213.2

The person who falls in love is "meditating" upon the beloved; and one who is jealously watchful of a rival is "meditating': upon the rival. The individual struck with grief at the death of a friend is "meditating" upon the friend. Someone who seeks revenge upon an enemy "meditates" upon the enemy. The woman lost in choosing attractive clothes to wear is "meditating" upon herself as the body; and the man who boasts of his intellectual or psychic attainments is "meditating" upon himself as the mind.

ప్రేమలో పడిన వ్యక్తి, ప్రియతముని పైనే "ధ్యానం" చేస్తుంటాడు. ప్రత్యర్థి పట్ల అపనమ్మకంతో జాగ్రత్తపడే వ్యక్తి, ఆ ప్రత్యర్థి పైనే "ధ్యానం" చేస్తుంటాడు. స్నేహితుని మరణం పట్ల విచారగ్రస్తుడై ఉన్న వ్యక్తి, ఆ స్నేహితుని పైనే "ధ్యానం" చేస్తుంటాడు. శత్రువుపై పగ తీర్చు కోవాలనని కోరుకోనే వ్యక్తి, ఆ శత్రువు పైనే "ధ్యానం" చేస్తుంటాడు. ధరించడానికి ఆకర్షణీయమైన దుస్తులను ఎంచుకోవడంలో నిమగ్నమైపోయిన ఒక స్త్రీ తన శరీరమే తాననుకొంటూ, దాని పైనే "ధ్యానం" చేస్తుంది. తన మేధోపరమైన లేదా ఆధ్యాత్మికపరమైన విజయాల గురించి గొప్పలు చెప్పేవాడు, తన మనసే తాననుకొంటూ, దాని పైనే "ధ్యానం" చేస్తుంటాడు.

Page_214

Para 214.1

Spiritually important meditation

All these are, in a way, forms of meditation; but in spiritual discourses the term meditation is usually restricted to those forms of meditation that tackle the problem of understanding experience intensively and systematically. In the above examples, meditation is a result of a natural application of the mind to the objects with which it is presented. In this application of the mind, the individual is almost unconscious of the ultimate purpose of the process of meditation. In the realm of spirituality, however, meditation in the initial stages at least is deliberate.

ఆధ్యాత్మికంగా ప్రాముఖ్యత కలిగిన ధ్యానం

ఇవన్నీ(పైన చెప్పినవన్నీ), ఒక రకంగా, ధ్యాన రూపాలే; అయితే ఆధ్యాత్మిక ప్రవచనాలలో మాత్రం, ధ్యానం అనే పదం, 'అనుభవాన్ని తీవ్రంగాను మరియు క్రమపద్ధతిలోను అర్థం చేసుకోవడం అనే సమస్యను పరిష్కరించే ధ్యాన రూపాలకే' సాధారణంగా పరిమితమై ఉంటుంది. పై ఉదాహరణలలో, ధ్యానం అనేది 'మనస్సు తన ముందుంచబడిన వస్తువులపై, అతి సహజంగా దృష్టిని లగ్నం చేయడం' అనే ప్రక్రియ యొక్క పర్యవసానమే అవుతుంది. మనస్సును ఈ విధంగా

వినియోగిస్తున్నప్పుడు, సంబంధిత వ్యక్తి ధ్యానప్రక్రియ యొక్క అంతిమ లక్ష్యం గురించి దాదాపు ఎరుక లేకుండానే ఉంటాడు. అయితే, ఆధ్యాత్మిక పరిధిలో ధ్యానం, కనీసం దాని తొలి దశలలో అయినా, ఉద్దేశ్య పూర్వకంగానే ఉంటుంది.

Para 214.2

During such meditation the subject is more specifically conscious of the ultimate objective. Nevertheless, the forms of meditation characteristic of the spiritual life are continuous with those found throughout the world of consciousness. The spiritual forms of meditation spring into existence only when the other more general forms of meditation have brought the person to a certain crisis or blind alley. Then he is forced to choose the object of meditation in the light of some spiritual ideal and must also revise the manner of meditation he may have become accustomed to.

అటువంటి ధ్యానంలో, కర్త(ధ్యానం చేసేవాడు), అంతిమ లక్ష్యంపై మరింత ప్రత్యేకమైన ఎరుకను కలిగి ఉంటాడు. అయినప్పటికీ, ఆధ్యాత్మిక జీవితానికి గుర్తులుగా ఉండే ధ్యాన రూపాలు, యావత్ చైతన్య ప్రపంచంలోనూ కనిపించే ధ్యాన రూపాలకు కొనసాగింపుగానే ఉంటాయి. ఇతర సాధారణ ధ్యాన రూపాలు, సంబంధిత వ్యక్తిని సందిగ్ధ స్థితికి చేర్చినప్పుడు లేదా అతని దారులన్నీ మూసుకుపోయినప్పుడు, ఆధ్యాత్మిక ధ్యాన మార్గాలు ఉనికిలోనికి వస్తాయి. అప్పుడతనికి, ఏదేని ఒక ఆధ్యాత్మిక ఆదర్శం యొక్క నేపథ్యంలో, ధ్యాన వస్తువును ఎంపిక చేసుకోవాల్సిన అగత్యం ఏర్పడుతుంది. అంతే కాకుండా, అప్పటివరకు అతడు అలవాటు పడిన ధ్యాన పద్ధతిని సవరించుకోవాల్సి వస్తుంది కూడా.

Para 214.3

General and specialized meditation

The spiritually important forms of meditation are of two kinds: general meditation, which consists in the assimilation of the divine Truths; and specialized meditation, in which the mind selects some definite item of experience and is exclusively concerned with it. General meditation is only a carrying further of the ordinary thought processes systematically and intensively. It is different from the many pre-spiritual meditations of a worldly person only in so far as the thought processes now come to be directed toward realities that have spiritual importance and the mind makes intelligent use of the expositions of the divine Truths given by those who know-without renouncing its critical powers and inherent zest for the Truth.

సాధారణ ధ్యానం మరియు ప్రత్యేకమైన ధ్యానం

ఆధ్యాత్మికంగా ముఖ్యమైన ధ్యానరూపాలు రెండు రకాలుగా ఉంటాయి: 1. సాధారణ ధ్యానం, దీనిలో దైవీ సత్యాలను ఆకళింపు చేసుకోవడం ఉంటుంది. 2. ప్రత్యేకమైన ధ్యానం, దీనిలో మనస్సు ఏదేని ఒక నిర్దిష్టమైన అనుభవ అంశాన్ని ఎంచుకొంటుంది మరియు ప్రత్యేకంగా దానిలోనే తలమునకలై ఉంటుంది. సాదారణ ధ్యానం అనేది, సామాన్య ఆలోచనా ప్రక్రియలను క్రమబద్ధంగాను మరియు తీవ్రంగాను ముందుకు తీసుకు వెళ్ళడం మాత్రమే. ఒక ప్రాపంచిక వ్యక్తి, ఆధ్యాత్మికత లోనికి ప్రవేశించక ముందు చేపట్టే అనేక ధ్యానాల కంటే ఇది కొంతవరకు మాత్రమే భిన్నంగా ఉంటుంది. అది ఎంతవరకంటే, 'ఆలోచనా ప్రక్రియలు ఇప్పుడు ఆధ్యాత్మిక ప్రాముఖ్యత గల సత్యాల దిశగా మరలుతాయి, మరియు మనస్సు తన 'శక్తులను వెచ్చించడాన్ని', సత్యంపై గల తన స్వాభావిక అభిరుచిని పరిత్యజించకుండానే జ్ఞానులు ప్రసాదించిన దైవీ సత్యాల గురించిన వివరణలను తెలివిగా ఉపయోగించుకొంటుంది.

Para 214.4

Specialized meditation is practical

The specialized forms of meditation, on the other hand, imply and require something more than a purely intellectual approach to the Truth. In the specialized forms of meditation, as in general meditation, the mind has an opportunity to have an intellectual understanding of the object of meditation. But in addition, they also help to cultivate mental discipline, develop capacities hitherto dormant, and unfold latent possibilities of personality. The problem in specialized forms of meditation is not theoretical but practical. Specialized forms of meditation are helpful for overcoming specific obstacles in the way of enlightenment and Realization; they aim at controlling the mind and going beyond it. Specialized forms of meditation are more like the desperate attempts of a person to break through the walls of a prison than like the idle speculative activity involved in forming opinions about the strength of the different parts of the prison walls or what may be visible after breaking into the open.

ప్రత్యేకమైన ధ్యానం ఆచరణీయమైనది

ప్రత్యేక ధ్యాన రూపాలు మరోప్రక్క, 'సత్యాన్ని చేరడానికి పూర్తిగా బుద్ధిని మాత్రమే ఉపయోగించడానికి మించిన అవసరాన్ని' సూచిస్తాయి. సాధరణ ధ్యానంలో వలెనే, ప్రత్యేక ధ్యాన రూపాల్లో కూడా మనస్సుకు ధ్యాన వస్తువును బుద్ధితో అర్ధం చేసుకొనే అవకాశం ఉంటుంది. అంతేకాకుండా, ప్రత్యేక ధ్యాన రూపాలు మానసిక క్రమశిక్షణను అలవరచుకోడానికి కూడా అదనంగా సహాయ పడతాయి; అప్పటివరకు నిద్రాణంగా ఉన్న సామర్థ్యాలను బయటికి తెస్తాయి; వ్యక్తిత్వంలో ఉన్న అవకాశాలను వికసింపజేస్తాయి. ప్రత్యేక ధ్యాన రూపాల్లో ఉన్న సమస్య సిద్ధాంత పరమైనది కాదు, కేవలం ఆచరణకు సంబందించింది మాత్రమే. 'జ్ఞానోదయాన్ని మరియు భగవదనుభవాన్ని' పొందే మార్గంలో ఉన్న అడ్డంకులను అధిగమించడానికి ఈ ప్రత్యేక ధ్యాన రూపాలు సహాయకారిగా ఉంటాయి. 'మనస్సును నియంత్రించడం మరియు దాని ఆవలకు చేరడం' అనేవి ఆ రూపాల లక్ష్యాలుగా ఉంటాయి. జైలు గోడలను బ్రద్దలుగొట్టి బయటకు రావాలనుకొనే ఒక వ్యక్తి తెగింపుతో చేసే ప్రయత్నాల వంటివే ప్రత్యేక ధ్యాన రూపాలు. అలా చేయకుండా, 'జైలు గోడల యొక్క అనేక భాగాల గట్టితనం గురించి అభిప్రాయాలు ఏర్పాటు చేసుకొవడం లేదా జైలు నుండి బయట పడిన తర్వాత ఎటువంటి పర్యవసానాలు తారసపడతాయి? మొదలగు ఊహాజనితమైన వ్యర్థ కార్యకలాపాలను ఆ ధ్యాన రూపాలు పోలి ఉండవు.

Page_215

Para 215.1

Practical purpose may prevail over formal truth

In spiritual life, even a sincere mistake taken seriously may have more value than halfhearted allegiance to theoretical or formal truth. The practical purpose in the specialized forms of meditation must sometimes prevail, even at the cost of forma1 and theoretical truth. Thus in meditation, while concentrating on a particular form or formula, no other form or formula can be allowed access to the mind-although, intrinsically, this other form or formula may have the same or even greater spiritual importance. If an aspirant has been meditating upon the form of one Perfect Master, he has to exclude from his mind all ideas of any other Masters, though they are as perfect as the Master on whom he is meditating. The formula of intensive thinking on the Master can be as helpful in achieving the goal as the process of making the mind blank.

ఆచారణాత్మకమైన ప్రయోజనం లాంఛనప్రాయమైన సత్యంపై గెలుపు సాధింపవచ్చును

లాంఛనప్రాయమైన లేదా సాంప్రదాయపరమైన సత్యానికి అర్ధాంగీకారంతో కూడిన విధేయతను ప్రకటించడం కంటే, 'నిష్కపటంగా చేసిన చిన్న పొరపాటును తీవ్రంగా తీసుకోవడానికే' ఆధ్యాత్మిక జీవితంలో ఎక్కువ విలువ ఉంటుంది. ప్రత్యేక

ధ్యాన రూపాలలోని ఆచరణాత్మక ప్రయోజనం కొన్నిసార్లు, సంప్రదాయమైన మరియు సిద్ధాంత పరమైన సత్యాన్ని పణంగా పెట్టి, వాటి మీద పైచేయి సాధించాలి. ఆ విధంగా, ధ్యానంలో ఒక రూపం మీద లేదా సూత్రం మీద ఏకాగ్రతను నిలుపుతున్నప్పుడు, ఏ ఇతర రూపాన్ని గాని లేదా సూత్రాన్ని గాని – అంతర్గతంగా ఆ ఇతర రూపం లేదా సూత్రం అంతే సమానమైన లేదా మరింత గొప్ప ఆధ్యాత్మిక ప్రయోజనం కలిగి ఉన్నదే అయినప్పటికీ – మనస్సులో ప్రవేశించడానికి అనుమతి ఇవ్వకూడదు. ఒక సాధకుడు ఒక సద్గురువు యొక్క రూపం మీద గనుక ధ్యానం చేస్తున్నట్లయితే, ఆ సాధకుని మనస్సు నుండి మరే ఇతర సద్గురువు గురించిన ఆలోచనలను - ఆ ఇతర సద్గురువులు తాను ధ్యానం చేసే సద్గురు వలె పరిపూర్ణులు అయినప్పటికీ - తన మనస్సు నుండి తొలగించుకోవాలి. లక్ష్యాన్ని సాధించడానికి 'మనస్సును ఖాళీ చేసే ప్రక్రియ లాగే', సద్గురువు గురించి తీవ్రంగా ఆలోచించడం అనే సూత్రం కూడా సహాయకారిగా ఉండగలదు.

Para 215.2

Function of general meditation

As a rule, mixing up the specialized forms of meditation is not desirable, though theoretically they may all be equally directed toward different aspects of the Truth. The task of bringing together the different facets of the Truth and building up a whole and complete view of life is attempted by general meditation, in which thought is free, comprehensive, and receptive to all aspects of the Truth. Such general meditation has its own value and justification. General meditation is helpful before specialized forms of meditation as well as after trying them, but it cannot take the place of specialized forms of meditation because these have a different purpose and function.

సాధారణ ధ్యానం నిర్వహించవలసిన విధి

సిద్ధాంతపరంగా, ప్రత్యేక ధ్యాన రూపాలన్నీ సత్యం యొక్క విభిన్న అంశాల వైపుకు సమానంగానే దిశానిర్దేశం చేయబడినప్పటికీ, సాధారణంగా మాత్రం ప్రత్యేక ధ్యాన రూపాల విషయంలో 'ఒకరూపంతో మరొకరూపాన్ని' కలపడం అభిలషణీయం కాదు. (అయితే సాధారణ ధ్యాన రూపాల విషయంలో ఒక రూపంతో మరొక రూపాన్ని కలపడం హానికరం కాకపోవచ్చును.) 'సత్యం యొక్క భిన్న అంశాలను ఒకచోట చేర్చడం' మరియు 'జీవితం మీద సమగ్రమైన, సంపూర్ణమైన అవగాహనను నిర్మించడం' అనే కార్యాలను నెరవేర్చడానికి సాధారణ ధ్యానం పూనుకొంటుంది. ఈ సాధారణ ధ్యానంలో ఆలోచన 'స్వేచ్ఛగాను, సమగ్రంగాను మరియు సత్యం యొక్క అన్ని అంశాలను స్వీకరించేదిగాను' ఉంటుంది. అటువంటి సాధారణ ధ్యానానికి తనకంటూ ఒక సొంత విలువ, సమర్థనీయత ఉంటాయి. ప్రత్యేక ధ్యానరూపాలను ప్రయత్నించక ముందు, అలాగే ప్రయత్నించిన తరువాత కూడా, సాధారణ ధ్యానం సహాయ కారిగానే ఉంటుంది. సాధారణ ధ్యాన రూపం మరియు ప్రత్యేక ధ్యాన రూపాల 'ప్రయోజనం మరియు విధి' భిన్నంగా ఉంటాయి కాబట్టి, సాధారణ ధ్యానం ప్రత్యేక ధ్యాన రూపాల స్థానాన్ని ఆక్రమించలేదు.

Page_216

Para 216.1

Both forms of meditation necessary

The different forms of specialized meditation are comparable to different forms of bodily exercise, each of which may have some specific purpose. Exercise of the muscles is meant only to strengthen the muscles, but this does not mean that the muscles are the only important part of the body. All types of exercise are important for securing the general health of the body, although it may not be possible to take all of them at the same time. The functions of the different specialized forms of exercise have,

however, to be correlated and governed in the light of one's knowledge of true health or proportionate development of the body. In the same way, the functions of the specialized forms of meditation have to be correlated with and governed by the whole and complete ideal of life. This the aspirant constructs through the process of general meditation, or unrestrained thought, which knows no law except that of finding the Truth in all its aspects. Just as specialized forms of meditation cannot be replaced by general meditation, general meditation cannot be replaced by specialized forms of meditation. Both are necessary and have their own value.

రెండు (సాధారణ మరియు ప్రత్యేక) ధ్యాన రూపాలు అవసరమే

ప్రత్యేక ధ్యానంలోని విభిన్న రకాలను, భిన్న రకాల శారీరిక కసరత్తులతో పోల్చవచ్చును. వీటిలో ప్రతి కసరత్తుకూ ఒక ప్రయోజనం ఉంటుంది. కండరాలకు సంబంధించిన కసరత్తులు కండరాలను బలంగా ఉంచడానికి మాత్రమే ఉద్దేశింపబడతాయి. అయితే, 'శరీరంలో కండరాలు మాత్రమే ముఖ్యమైన భాగాలు' అని దీని అర్థం కాదు. ఆ కసరత్తులన్నింటినీ ఒకేసారి చేపట్టడం సాధ్యం కానప్పటికీ, శరీరం యొక్క సాధారణ ఆరోగ్యాన్ని రక్షించుకోడానికి అన్ని రకాల కసరత్తులు ముఖ్యమైనవే. ఒకని 'నిజ ఆరోగ్యస్థితి లేదా శరీరం యొక్క సరైన ఎదుగుదల' మొదలగువాటి గురించి ఒకనికి ఉండే అవగాహన నేపథ్యంలో ఈ ప్రత్యేక రకాల కసరత్తుల పనితీరును సమన్వయ పరచి, నిర్వహించాలి. అదే విధంగా, 'జీవితం యొక్క సమగ్రమైన మరియు సంపూర్ణమైన ఆదర్శం' ఈ ప్రత్యేక రకాల ధ్యానాల పనితీరును సమన్వయపరచి నిర్వహించాలి. దీనిని సాధకుడు సాధారణ ధ్యాన ప్రక్రియ ద్వారా అనగా సత్యాన్ని—— దాని అంశాలన్నింటిలోనూ —— కనుగొనడం తప్ప మరే ఇతర నియమాలు తెలియని స్వేచ్ఛగా సాగే ఆలోచన ద్వారా నిర్మించవచ్చును. ఎలాగైతే ప్రత్యేక ధ్యాన రూపాలను, సాధారణ ధ్యానంతో భర్తిచేయలేమో, అలాగే సాధారణ ధ్యానాన్ని కూడా ప్రత్యేక ధ్యాన రూపాలతో భర్తిచేయలేము. ఈ రెండూ కూడా అవసరమైనవే మరియు వాటి విలువ వాటికుంటుంది.

Para 216.2

Different specialized meditations

For enumerative purposes, the different specialized forms of meditation can be conveniently classified (according to the third principle) on the basis of those items of experience the mind tries to understand. Human experience, in all its variety, is characterized throughout by the dual aspect of subject and object. Some forms of meditation are concerned with the objects of experience; some are concerned with the subject of experience; and some forms of meditation are concerned with the mental operations that are involved in the interaction of the subject and the object. Thus three kinds of meditation are defined.

ప్రత్యేక ధ్యాన పద్ధతులలో విభిన్న రకాలు

విభిన్న రకాల ప్రత్యేక ధ్యాన రూపాలను లెక్కించే ప్రయోజనాల కోసం, మనసు అర్థం చేసుకోవడానికి ప్రయత్నించే అనుభవాల అంశాలను మాత్రమే ఆధారంగా తీసుకొని(మూడవ మూల సూత్రం ఆధారంగా), ఈ ప్రత్యేక ధ్యాన రూపాలను సులభంగా వర్గీకరించవచ్చును. మానవ అనుభవం, దాని వైరుధ్యాలన్నింటితో సహా, అనుభవించేవాడు (కర్త) అనుభవింప బడేది (సమస్త వస్తు ప్రపంచం) అనే ద్వంద్వ అంశాలను కడవరకు ఒక విశిష్ట లక్షణంగా కలిగి ఉంటుంది. i) కొన్ని ధ్యాన రకాలు అనుభవింపబడే వస్తువుతో సంబంధం కలిగి ఉంటాయి, ii) మరికొన్ని ధ్యాన రకాలు అనుభవాన్ని పొందేవానితో అనగా కర్తతో సంబంధం కలిగి ఉంటాయి. iii) ఇంకొన్ని ధ్యాన రూపాలు, కర్త మరియు వస్తువు మధ్య ఉండే పరస్పర చర్య వలన ఏర్పడే మానసిక ప్రవృత్తితో సంబంధం కలిగి ఉంటాయి. ఆ విధంగా, మూడు రకాల ధ్యానాలు నిర్వచించబడ్డాయి.

Para 216.3

Nirvana, Nirvikalpa and Sahaj Samadhi

All the forms of meditation that the aspirant (sadhak) might adopt can ultimately culminate-through the grace of a Perfect Master-in the goal of the Nirvikalpa state. Nirvikalpa Samadhi, or divinity in expression, is the experience of the Nirvikalpa state of uninterrupted, spontaneous Self-knowledge of a God-realized being (Siddha). It is preceded by Nirvana, or absorption in divinity. The Sadgurus experience Sahaj Samadhi, or divinity in action, which is preceded by the states of Nirvana and Nirvikalpa. Sahaj Samadhi is the effortless and continuous state of Perfection of the Sadgurus, while it is the very life of the Avatar.

నిర్వాణ, నిర్వికల్ప సమాధి మరియు సహజ సమాధి

సాధకుడు అవలంబించే ధ్యాన రూపాలన్నీ, ఒక సద్గురువు కృప ద్వారా, చివరకు నిర్వికల్ప స్థితి అనే గమ్యస్థానాన్ని చేరడం ద్వారా ముగుస్తాయి. నిర్వికల్ప సమాధి స్థితి లేదా వ్యక్తీకరించబడిన దైవత్వం అనేది భగవదనుభవం పొందిన ఒక వ్యక్తి(సిద్ధ) యొక్క అవిచ్ఛన్నమైన, స్వతస్సిద్ధమైన, స్వస్వరూప జ్ఞానానికి చెందిన అనుభవమే. నిర్వికల్ప సమాధికి ముందు నిర్వాణ స్థితి—— అనగా, భగంతునిలో లీనమవ్వడం అనే స్థితి – వస్తుంది. సద్గురువులు సహజ సమాధిని లేదా ఆచరణలో దైవత్వం అనే స్థితిని అనుభవిస్తుంటారు. ఈ స్థితికి ముందు నిర్వాణ మరియు నిర్వికల్ప స్థితులు వస్తాయి. సద్గురువుల యొక్క అప్రయత్నపూర్వకమైన మరియు అవిచ్ఛిన్నమైన పరిపూర్ణ స్థితియే సహజ సమాధి. అదే సమయంలో, అవతారుని జీవితమే ఈ స్థితి.

Table of General Classification of the Types of Meditation

I	THE VARIED FORMS OF MEDITATION BEFORE A PERSON BECOMES AN ASPIRANT			
II	FORMS OF MEDITATION OF THE ASPIRANT (SADHAK)			
	A	General Meditation and the assimilation of divine Truths.	1	Philosophical thinking
			2	Hearing discourses from the Masters
			3	Reading the written expositions of the Masters
	B	Specialized Meditation, which selects some definite items of experience	1	Meditation concerned with the objects of experience
			2	Meditation concerned with the subject of experience
			3	Meditation concerned with mental operations
III	SAHAJ SAMADHI, OR DIVINITY IN ACTION, OF SADGURUS THE AVATAR		Nirvana, or absorption in divinity	
			Nirvikalpa Samadhi, or divinity in expression	

ధ్యానాల్లోని రకాల సాధారణ వర్గీకరణ పట్టిక

I	ఒక వ్యక్తి సాధకునిగా మారక ముందు ఉండే వివిధ ధ్యాన రకాలు (సాధారణ ధ్యాన రూపాలు)

II	సాధకుని ధ్యాన రకాలు (ఆధ్యాత్మిక ధ్యాన రూపాలు)			
	A	సాధారణ ధ్యానం మరియు దైవీసత్యాలను ఆకళింపు చేసుకోవడం.	1	తాత్విక చింతన
			2	గురువుల నుండి ప్రవచనాలు వినడం
			3	గురువుల వ్రాతపూర్వకమైన వివరణలు చదవడం
	B	అనుభవం లోని కొన్ని ప్రత్యేక అంశాలను ఎంచుకొనే ప్రత్యేక ధ్యానం	1	'అనుభవం యొక్క వస్తువులకు' సంబందించిన ధ్యానం
			2	అనుభవం యొక్క కర్తకు సంబంధించిన ధ్యానం
			3	మానసిక కార్యకలాపాలకు సంబంధించిన ధ్యానం
III	సద్గురువులు లేదా అవతారునికి చెందిన సహజసమాధి లేదా 'ఆచరణలో దైవత్వం'		నిర్వాణ లేదా భగవంతునిలో లీనమవ్వడం	
			నిర్వికల్ప సమాధి లేదా వ్యక్తీకరణలో భగవంతుడు	

Page_218

Para 218.1
Table of General Classification
The general classification of the types of meditation has been given in the Table of General Classification, which serves to summarize this chapter (Part III). Among the different kinds of meditation mentioned in this Table, the varied forms of meditation that are encountered before becoming a sadhak have already been illustrated in the beginning of this Part. The different forms of General Meditation will be dealt with in Part IV. The different forms of Specialized Meditation, along with their subdivisions, will each be explained individually in Parts V and VI. Nirvikalpa Samadhi and Sahaj Samadhi will be explained in Parts VII and VIII.

సాధారణ వర్గీకరణ పట్టిక

వివిధ ధ్యాన రకాల సాధారణ వర్గీకరణ, 'సాధారణ వర్గీకరణ పట్టిక'లో చూపబడింది. ఇది మొత్తం మూడవ భాగాన్ని సంక్షిప్తంగా వివరించడానికి సహాయ పడుతుంది.ఈ పట్టికలో వివరించబడిన వివిధ ధ్యాన రకాల్లో సాధకుడు కాక ముందు ఎదుర్కొన్న భిన్న ధ్యాన రకాల గురించి ఈ భాగం మొదట్లో వివరించబడింది. నాల్గవ భాగంలో సాధారణ ఆధ్యాత్మిక ధ్యానంలోని వివిధ రూపాల గురుంచి తెలుసుకొందాం. ఐదు, ఆరు భాగాలలో 'ప్రత్యేక ఆధ్యాత్మిక ధ్యానం మరియు దానిలో ఉన్న ఉపభాగాలు' విడివిడిగా వివరింపబడతాయి. ఏడు, ఎనిమిది భాగాలలో నిర్వికల్ప సమాధి మరియు సహజ సమాధుల గురించి వివరింప బడుతుంది.

The Types of Meditation: Part IV

ధ్యానంలో రకాలు: భాగం IV

Page_219

Section A
Modes of General Meditation
విభాగం A
సాధారణ ధ్యానంలో ఉండే విధానాలు

Para 219.1
Limits of philosophical thinking
The beginnings of spiritual life are marked and helped by general meditation, which is not concerned exclusively with selected specific items of experience but which, in its comprehensive scope, seeks to understand and assimilate the divine Truths of life and the universe. When the aspirant is interested in the wider problems of the ultimate nature of life and the universe and begins to think about them, he may be said to have launched himself upon such meditation. Much of what is included in philosophy is a result of trying to develop an intellectual grasp of the ultimate nature of life and the universe.

తాత్విక చింతనకు ఉండే పరిమితులు

ఆధ్యాత్మిక జీవనంలోని ప్రారంభ దశలలో 'సాధారణ ధ్యానాన్ని గుర్తించవచ్చును మరియు 'సాధారణ ధ్యానం' ఆ ప్రారంభ దశలలో సహాయపడుతుంది కూడా. సాధారణ ధ్యానం అనేది, 'ఎంపికచేయబడిన నిర్దిష్టమైన అనుభవ అంశాలకు ప్రత్యేకంగా సంబంధించినదిగా కాకుండా, దాని (ధ్యానం యొక్క) సమగ్రమైన పరిధిలో, జీవితానికి మరియు విశ్వానికీ సంబంధించిన దైవీ సత్యాలను అవగాహన చేసుకోడానికి, జీర్ణించుకోడానికి ప్రయత్నిస్తుంది. సాధకుడు, అలా 'జీవితం యొక్క మరియు విశ్వం యొక్క అంతిమ స్వభావం' గురించిన విస్తృత సమస్యలపై ఆసక్తిని పెంపొందించుకున్నప్పుడు, మరియు వాటి గురించి ఆలోచించడం మొదలు పెట్టినప్పుడు, అతడు ఇటువంటి ధ్యానానికి పూనుకున్నాడని చెప్పవచ్చును. తత్వశాస్త్రంలో చేర్చబడిన విషయాలలో ఎక్కువ శాతం, జీవితం మరియు విశ్వం యొక్క అంతిమ స్వభావం గురించి మేధోపరమైన అవగాహనను పెంపొందించుకోడానికి చేసే ప్రయత్నం యొక్క ఫలితమే. (who am I?, why I am here? Where am I going? What is the purpose of creation? What is the purpose of my life?)

Para 219.2
The purely intellectual grasp of divine Truths remains feeble, incomplete, and indecisive, owing to the limitations of the experiences that may be available as the foundation of the structures of speculation. The philosophical meditation that consists in free and unaided thinking does not lead to conclusive results. It often leads to diverse, conflicting systems or views; nevertheless, philosophical thinking is not without value. Besides leading the aspirant a certain extent into the realm of knowledge, it provides an intellectual discipline that enables him to receive and grasp divine Truths when he happens to come upon them through those who know.

'దైవీ సత్యాల గురించి పూర్తిగా మేధోపరమైన అవగాహన' బలహీనంగాను, అసంపూర్ణంగాను మరియు చంచలంగాను ఉంటుంది. దీనికి కారణం, ఊహాగానం యొక్క నిర్మాణాలకు పునాదిగా ఉన్న అనుభవాలకున్న పరిమితులే. స్వేచ్ఛాయుతమైన మరియు గురువు యొక్క సహాయం లేని ఆలోచనలతో కూడిన తాత్విక ధ్యానం ఎటువంటి నిర్ణయాత్మక ఫలితాలకు దారితీయదు.

తరచూ ఇది భిన్నమైన, విరుద్దమైన పద్దతులకు లేదా అభిప్రాయాలకు దారి తీస్తుంది. అయినప్పటికీ, తాత్విక ధ్యానం పూర్తిగా విలువ లేనిది కాదు. అది సాధకుణ్ణి జ్ఞానసామ్రాజ్యం లోకి కొంత మేరకు నడిపిస్తుంది. అంతేకాకుండా, దైవీ సత్యాలను ఎరిగిన వానిని కలవడం తటస్థించినప్పుడు, వాటిని (దైవీ సత్యాలను) స్వీకరించి, గ్రహించగల మేధోపరమైన క్రమశిక్షణను ఇది సమకూరుస్తుంది కూడా.

Page_220

Para 220.1
Study of revealed Truths
The more fruitful mode of general meditation consists in studying the revealed Truths concerning life and the universe. This mode of understanding and assimilating the divine Truths can start by hearing or reading expositions of the divine Truth, which have their source in the Masters of wisdom. The discourses or the writings of the Avatar and the Perfect Masters, whether living or of the past, are suitable objects for this mode of general meditation, because the assimilation of divine Truths revealed through them enables the aspirant to bring his life into line with God's purpose in the universe.

వెల్లడింపబడిన సత్యాల అధ్యయనం

సాధారణ ధ్యానం యొక్క మరింత ఫలప్రదమైన విధానం, జీవితం మరియు విశ్వం గురించి వెల్లడింపబడిన సత్యాలను అధ్యయనం చేయడంలోనే ఉంటుంది. 'జ్ఞాన గురువులే మూలంగా కలిగి ఉన్న దైవీ సత్యాల గురించిన వివరణలను' వినడం లేదా చదవడం ద్వారా 'దైవీ సత్యాలను అవగాహన చేసుకోవడం మరియు జీర్ణించుకోవడం' అనే ఈ విధానం ప్రారంభమవ్వగలదు. సజీవంగా ఉన్న లేదా గతానికి చెందిన అవతారుని మరియు సద్గురువుల ప్రవచనాలు లేదా గ్రంధాలు ఈ రకమైన సాధారణ ధ్యాన విధానానికి సరిపడే ధ్యాన వస్తువులు. ఎందుకంటే, వారి చేత వెల్లడి చేయబడిన దైవీ సత్యాలను జీర్ణించుకోవడం అనేది, ఈ విశ్వంలో భగవంతుడు ఉద్దేశించిన ప్రయోజనానికి అనుగుణంగా సాధకుడు తన జీవితాన్ని మలచుకోడానికి వీలు కల్పిస్తుంది.

Para 220.2
Value of hearing
The divine Truths are most easily grasped and assimilated when they are passed on directly to the aspirant by a living Master. Such personal communications of the Master have a power and efficacy that can never belong to information received by the aspirant through other sources. The word becomes alive and potent because of the life and personality of the Master. Hence many scriptures emphasize the need for hearing the divine Truths directly through the spoken word of a Master. The mode of general meditation that depends upon hearing expositions of the divine Truths is undoubtedly the best, when the aspirant has an opportunity to contact a living Master and listen to him.

వినడంలో ఉన్న విలువ (నేరుగా గురువు నుండి వినడం)

దైవీ సత్యాలు, ఒక సజీవుడైన సద్గురువు ద్వారా నేరుగా ప్రసాదింపబడినప్పుడు, అవి అత్యంత సులభంగా గ్రహింపబడతాయి మరియు జీర్ణం చేసుకోబడతాయి. సద్గురువు ప్రసాదించే అటువంటి వ్యక్తిగత సంభాషణలలో, వేరే మూలాలనుండి సాధకుడు సేకరించిన సమాచారంలో ఎప్పటికీ ఉండని శక్తీ మరియు కార్య సాధకత ఉంటాయి. గురువు యొక్క జీవితం మరియు వ్యక్తిత్వం కారణంగా ఆయన మాట సజీవమైనది మరియు శక్తివంతమైనది అవుతుంది. కనుక, దైవీ సత్యాలను ప్రత్యక్షంగా గురువు

ముఖతః వినాల్సిన అవసరాన్ని చాలా పవిత్ర గ్రంధాలు నొక్కిచెబుతాయి. సాధకునికి, ఒక సజీవ సద్గురువును కలిసే అవకాశం మరియు ఆయన మాటలను వినే అవకాశం వచ్చినప్పుడు, దైవీ సత్యాల వివరణలు వినడం మీద ఆధారపడిన సాధారణ ధ్యాన విధానమే నిస్సందేహంగా అత్యుత్తమైనది.

Para 220.3

Advantage of reading

It is not always possible, however, for the aspirant to contact and listen to a living Master. In such cases meditation through reading has some advantages of its own. For the generality of aspirants, meditation through reading has hardly any suitable substitute because it starts from written expositions, which are available at any convenient time. Meditation that starts from reading about revealed Truths has this special advantage of being easily accessible to most aspirants.

చదవడం వలన కలిగే ప్రయోజనం

అయితే, 'సజీవ సద్గురువును కలిసి ఆయన మాటలు వినడం', సాధకునికి అన్నివేళలా సాధ్యం కాకపోవచ్చును. అటువంటి సందర్భాలలో, 'చదవడం ద్వారా ధ్యానం చేయడం' అనే ప్రక్రియకు కొన్ని ప్రత్యేకమైన ప్రయోజనాలున్నాయి. సాధారణ సాధకులకు, చదవడం ద్వారా ధ్యానం చేయడానికి తగిన ప్రత్యామ్నాయం మరొకటి లేదు. ఎందుకంటే, వ్రాతపూర్వకమైన వివరణల నుండి ఇది ప్రారంభమౌతుంది కాబట్టి, మరియు ఇవి ఏ సమయంలోనైనా సరే అందుబాటులో ఉంటాయి కాబట్టి. వెల్లడి చేయబడిన సత్యాలను చదవడం నుండి ప్రారంభమయ్యే ధ్యానం, చాలామంది సాధకులకు సులభంగా అందుబాటులో ఉండడం అనే ఈ ప్రత్యేక ప్రయోజనాన్ని కలిగి ఉంటుంది.

Section B
Reading as Meditation
విభాగం B
ఒక ధ్యానవిధానంగా చదవడం

Para 220.4

Handicaps of reading

Meditation through reading has its handicaps because most written expositions of the divine Truths are meant for intellectual study rather than for assimilation through meditation. The difficulties aspirants experience in this connection are due either to the fact that the method of meditation is not adapted to the subject matter; or to some flaw in the method, which makes it mechanical and uninspiring; or to the unwieldiness or vagueness of the subject matter used for meditation.

చదవడంలో ఉండే ప్రతికూలతలు

చదవడం ద్వారా చేసే ధ్యానంలో కొన్ని ప్రతికూలతలు ఉన్నాయి. ఎందుకంటే, దైవీ సత్యాల యొక్క వ్రాతపూర్వకమైన వివరణలన్నీ, మేధస్సుతో అధ్యయనం చేయడానికి ఉద్దేశింపబడినవి, కాని ధ్యానం ద్వారా జీర్ణించుకోడానికి కాదు. ఈ సందర్భంలో, సాధకుడు అనుభవించే ఇబ్బందులకు కారణం: 1) చదవడానికి ఎంచుకున్న విషయానికి ధ్యాన పద్ధతి వాస్తవంగా అనుకూలమైనది కాకపోవడం లేదా 2) ధ్యానాన్ని యాంత్రికంగాను, నిరుత్సాహపూరితంగాను మార్చిచేసే 'ధ్యాన పద్ధతిలోని ఒక లోపం' లేదా 3) ధ్యానం కొరకు ఉపయోగించే అంశం అభ్యసించడానికి వీలైనది కాకపోవడం లేదా అస్పష్టమైనది కావడం.

Para 221.1

Difficulties removed by specific meditation through reading

All these causes, which vitiate meditation and make it unsuccessful, have been avoided in the specific meditation recommended in this Part. It is intended not only to explain the manner of carrying on meditation through reading but also to provide an exposition of divine Truths in order to fulfill the requirements of this form of meditation. The usual difficulties existing in meditation through reading have been removed in this specific meditation: by ensuring that the process of meditation and the subject matter are adapted to each other and to the conditions of intelligent meditation; by elaborating the different phases of the meditation that starts from reading; and by providing a specially prepared brief exposition of the divine Truths that is suitable and valuable subject matter for meditation through reading.

'చదవడం ద్వారా ప్రత్యేక ధ్యానం చేయడం' అనే ప్రక్రియ ఇబ్బందులను తొలగిస్తుంది

ధ్యానాన్ని నీరుగార్చి, నిష్ఫలం చేసే పై కారణాలన్నీ, ఈ భాగంలో సిఫార్సు చేయబడిన ప్రత్యేక ధ్యానంలో తొలగింపబడతాయి. చదవడం ద్వారా ధ్యానాన్ని కొనసాగించే విధానాన్ని ఈ భాగం వివరిస్తుంది, అంతేకాకుండా, ఈ ధ్యాన రూపానికి కావాల్సిన అవసరాలను తీర్చే దైవీ సత్యాల వివరణలు కూడా ఇందులో అందించబడ్డాయి. 'చదవడం ద్వారా చేసే ధ్యానంలో' సర్వ సాధారణంగా ఉండే ఇబ్బందులను, ఈ ప్రత్యేక ధ్యానం తొలగిస్తుంది. అది ఎలా అంటే, 1) ధ్యాన ప్రక్రియ మరియు ధ్యాన అంశం (చదవడానికి ఎంచుకున్న విషయం) ఒకదానికొకటి అనుకూలంగా ఉండేలా చూడడం మరియు తెలివైన జ్ఞానానికి అవసరమైన పరిస్థితులకు కూడా అనుకూలంగా ఉండేలా చూడడం ద్వారాను 2) చదవడం ద్వారా ప్రారంభమయ్యే ధ్యానం లోని వివిధ అంశాలను విశదీకరించడం ద్వారాను 3) చదవడం ద్వారా ధ్యానం చేయడానికి అనుకూలమైన మరియు విలువైన ధ్యాన వస్తువును సమకూర్చి, దైవీ సత్యాల గురించి ప్రత్యేకమైన ఒక సంక్షిప్త వివరణను తయారు చేయడం ద్వారాను.

Para 221.2

Three stages of meditation through reading

The form of meditation that starts from reading about the divine Truths has three stages:

1. In the first stage the aspirant will have to read the exposition daily and simultaneously think about it thoroughly.
2. In the second stage actual reading becomes unnecessary, but the subject matter of the exposition is mentally revived and thought over constantly.
3. In the third stage it is quite unnecessary for the mind to revive the words in the exposition separately and consecutively, and all discursive thinking about the subject matter comes to an end. At this stage of meditation, the mind is no longer occupied with any train of thought but has a clear, spontaneous, and intuitive perception of the sublime Truths expressed in the exposition.

'చదవడం ద్వారా చేసే ధ్యానం'లో ఉండే మూడు దశలు

దైవీ సత్యాల గురించి 'చదవడంతో ప్రారంభమయ్యే ధ్యాన రూపం'లో మూడు దశలుంటాయి:

1)మొదటి దశలో, సాధకుడు వివరణను ప్రతి రోజు చదవాల్సి ఉంటుంది మరియు అదే సమయంలో దాని గురించి క్షుణ్ణంగా ఆలోచించాల్సి ఉంటుంది.

2) రెండవ దశలో, 'వాస్తవంగా చదవడం' అనవసరం అవుతుంది.

3) మూడవ దశలో, వివరణలోని పదాలను విడివిడిగాను మరియు వరుసగాను మననం చేయాల్సిన అవసరం మనస్సుకు

పూర్తిగా ఉండదు, మరియు 'ధ్యాన వస్తువు గురించిన తార్కిక చింతన' ముగిసిపోతుంది. ధ్యానం యొక్క ఈ దశలో, మనస్సు ఇక ఎంత మాత్రమూ ఏ ఆలోచనా పరంపరలోను నిమగ్నమై ఉండదు, కాని వివరణలో చెప్పబడిన ఉత్కృష్ట సత్యాల గురించిన స్పష్టమైన, అప్రయత్నపూర్వకమైన మరియు సహజమైన అవగాహన మాత్రమే మనస్సుకుంటుంది.

Para 221.3

Subject for meditation

Since intelligent meditation consists in thorough thinking about a particular subject, it follows that the best help for meditation would be a brief and clear exposition of the subject of meditation. The following concise exposition of the divine Truths comprises the whole story of creation, as well as a complete account of the spiritual path and the goal of Self-realization. The aspirant can intelligently read the exposition and assimilate the sublime Truths it embodies.

ధ్యాన వస్తువు (ధ్యానం చేయడానికి ఎంచుకున్న విషయం)

తెలివైన ధ్యానం అనేది, ఒక ప్రత్యేకమైన విషయంపై ఆలోచనను క్షుణ్ణంగా లగ్నం చేయడంలోనే ఉంటుంది కాబట్టి, ధ్యానానికి అత్యంత మెరుగ్గా సహాయపడేది, ధ్యాన వస్తువు గురించిన ఒక సంక్షిప్తమైన మరియు స్పష్టమైన వివరణయే. క్రింద ప్రస్తుతింపబడిన దైవీ సత్యాల సంక్షిప్త వివరణలో 'సృష్టి యొక్క యావత్ వృత్తాంతం', 'ఆధ్యాత్మిక మార్గం' మరియు 'స్వస్వరూప అనుభవం' అనే లక్ష్యం ఇమిడి ఉంటాయి. సాధకుడు ఈ వివరణలను తెలివిగా చదవగలడు మరియు అది తనలో ఇముడ్చుకున్న ఉదాత్తమైన సత్యాలను జీర్ణించుకోగలడు కూడా.

Page_222

Para 222.1

Brief exposition for meditation through reading

This special form of meditation is extremely easy and useful because reading the subject matter and thinking about it have to be done simultaneously. Further, by making the exposition of the subject clear and concise, the probability of any disturbance arising out of irrelevant thoughts is eliminated. It is extremely difficult to avoid the disturbance of irrelevant thoughts while meditating upon some lengthy essay or book, even if it is committed to memory. Spontaneous meditation about it therefore becomes impracticable. The appearance of irrelevant thoughts becomes very probable in lengthy meditation on abstract ideas or on some concrete object of experience. But irrelevant thoughts are extremely improbable if the subject matter used for meditation consists of a brief exposition of the supersensible Truth. If the aspirant meditates upon the following exposition of the divine Truths in the manner that has been indicated above, meditation will become not only spontaneous and easy, delightful and inspiring, but also helpful and successful. The aspirant will thus be taking a very important step toward the realization of the goal of life.

'చదవడం ద్వారా ధ్యానానికి' ధ్యాన వస్తువుగా ఉపయోగపడే 'సంక్షిప్తమైన వివరణ'

ఈ ప్రత్యేక ధ్యాన రూపం అత్యంత సులభమైనది మరియు ఉపయోగకరమైనది. ఎందుకంటే 'ధ్యాన విషయాన్ని చదవడం మరియు దాని గురించి ఆలోచించడం' ఏక కాలంలోనే చేయాలి కాబట్టి. అంతేగాకుండా, విషయం యొక్క వివరణను స్పష్టం గాను, సంక్షిప్తంగాను చేయడం ద్వారా, సబంధంలేని ఆలోచనల్లోంచి పుట్టుకువచ్చే ఎటువంటి అంతరాయాలైనా సరే తొలగిపోతాయి. ఏదేని ఒక సుదీర్ఘమైన వ్యాసం లేదా పుస్తకంపై ధ్యానం చేసేటప్పుడు, దానిని అలవాటుగా వల్లె వేయ గలిగినప్పటికీ, అసంబద్ధమైన ఆలోచనల అంతరాయాన్ని నివారించడం చాల కష్టం. కనుక, దాని గురించిన

అప్రయత్నపూర్వకమైన ధ్యానం ఆచరణ సాధ్యం కానిదవుతుంది. అస్పష్టమైన భావనల మీద గాని లేదా అనుభవం యొక్క నిర్దిష్టమైన అంశం మీద గాని, సుదీర్ఘమైన ధ్యానం చేసేటప్పుడు, అసంబద్ధమైన ఆలోచనలు ఎదురయ్యే అవకాశం మరింత ఎక్కువగా ఉంటుంది. ధ్యానానికి ఉపయోగించే విషయం గనుక ఇంద్రీయాతీతమైన సత్యం యొక్క సంక్షిప్త వివరణయే అయినట్లయితే, అసంబద్ధ ఆలోచనలు రావడం అత్యంత అసంభవం అవుతుంది. ఈ క్రింద ప్రస్తావింపబడిన 'దైవీ సత్యాల యొక్క వివరణపై ' సాధకుడు గనుక పైన వివరించబడిన విధంగా ధ్యానం చేసినట్లయితే, ధ్యానం అప్రయత్నపూర్వకమైనదిగాను మరియు సులువుగాను, ఆనందమయంగాను మరియు ఉత్తేజపూరితంగాను ఉండడమే కాకుండా, సహాయకారిగాను మరియు విజయవంతంగా కూడా మారుతుంది. ఆ విధంగా సాధకుడు, జీవితం అంతిమ లక్ష్యాన్ని చేరుకొనే దిశగా చాల ప్రధానమైన ముందడుగు వేస్తాడు.

Section C

The Divine Truths

(for meditation through reading)

The Journey of the Soul to the Oversoul

విభాగం C

దైవీ సత్యాలు

(చదవడం ద్వారా ధ్యానానికి ధ్యాన వస్తువుగా ఉపయోగపడడం కోసం)

పరమాత్మ స్థితిని చేరుకోడానికి ఆత్మ చేపట్టిన ప్రయాణం

Para 222.2

Soul and its illusion

Atma, or the soul, is in reality identical with Paramatma, or the Oversoul-which is one, infinite, and eternal. The soul is in fact beyond the gross, subtle, and mental worlds. But it experiences itself as being limited owing to its identification with the sharir (sthul sharir, or gross body); the pran (sukshma sharir, or subtle body, which is the vehicle of desires and vital forces); and the manas (karan sharir, or mental body, which is the seat of the mind). The soul in its transcendental state is one-formless, eternal, and infinite-and yet identifies itself with the phenomenal world of forms, which are many and finite and destructible. This is Maya, or cosmic Illusion.

ఆత్మ మరియు దాని భ్రాంతి (కల)

ఆత్మ, నిజానికి 'ఏకైకుడు, అనంతుడు మరియు శాశ్వతుడు అయిన పరమాత్మతో లేదా విశ్వాత్మతో ఒకటయ్యే ఉంటుంది. ఆత్మ, వాస్తవానికి, స్థూల, సూక్ష్మ మరియు మానసిక ప్రపంచాలకు అతీతమైనది. కాని, ఆత్మ 'తనను తాను పరిమితమైనదానను' అనే అనుభవాన్ని పొందుతుంది. దీనికి కారణం, శరీరంతోనూ (స్థూల శరీరంతోనూ), లేదా ప్రాణశక్తితోనూ (కోర్కెలకు, కీలకమైన శక్తులకు వాహకమైన సూక్ష్మ శరీరంతోనూ) లేదా మనస్సుతోనూ (మనస్సుకు పీఠమైన కారణ శరీరం లేదా మానసిక శరీరం) ఆత్మ తాదాత్మ్యం చెందడమే. ఆత్మ దాని సర్వోత్కృష్ట స్థితిలో రూపం లేనిది, శాశ్వతమైనది మరియు అనంతమైనది. అయినప్పటికీ, అది అనేకమైన, పరిమితమైన మరియు నశించిపోయే, దృశ్యమాన వస్తు ప్రపంచంలోని రూపాలతో తాదాత్మ్యం చెందుతుంది. మాయ లేదా విశ్వ భ్రాంతి అంటే ఇదే.

Para 223.1

States of phenomenal world

The phenomenal world of finite objects is utterly illusory and false. It has three states: the gross, the subtle, and the mental. Although all three of these states of the world are false, they represent different degrees of falseness. Thus the gross world is farthest from Truth (God), the subtle world is nearer Truth, and the mental world is nearest to Truth. All three states of the world owe their existence to cosmic Illusion, which the soul has to transcend before it realizes the Truth.

దృశ్యమాన ప్రపంచం యొక్క స్థితులు

పరిమితమైన వస్తువులతో నిండిన ఈ దృశ్యమాన ప్రపంచం పూర్తిగా భ్రాంతిమయమైనది మరియు అవాస్తవమైనది. దానిలో మూడు దశలు ఉన్నాయి; స్థూలం, సూక్ష్మం మరియు మానసికం. ప్రపంచం యొక్క ఈ మూడు దశలు అసత్యమే అయినప్పటికీ, అవి అసత్యతకు చెందిన భిన్న స్థాయిలను సూచిస్తాయి. ఆ విధంగా, స్థూల ప్రపంచం సత్యానికి (భగవంతునికి) చాలా దూరంగాను, సూక్ష్మ ప్రపంచం సత్యానికి కొద్దిదూరంలోను మరియు మానసిక ప్రపంచం సత్యానికి అత్యంత దగ్గరగాను ఉంటాయి. ప్రపంచం యొక్క ఈ మూడు స్థితుల ఉనికికీ విశ్వ భ్రాంతియే కారణమౌతుంది. సత్యాన్ని అనుభవపూర్వకంగా తెలుసుకొనే ముందు, ఆత్మ ఈ విశ్వ భ్రాంతిని దాటవలసి ఉంటుంది.

Para 223.2

Purpose of creation

The sole purpose of creation is for the soul to enjoy the infinite state of the Oversoul consciously. Although the soul eternally exists in and with the Oversoul in an inviolable unity, it cannot be conscious of this unity independently of creation, which is within the limitations of time. It must therefore evolve consciousness before it can realize its true status and nature as being identical with the infinite Oversoul, which is one without a second. The evolution of consciousness requires the duality of subject and object-the center of consciousness and the environment (that is, the world of forms).

సృష్టి యొక్క ప్రయోజనం

పరమాత్మ యొక్క అనంత స్థితిని, ఆత్మ ఎరుకతో అనుభవించడమే సృష్టి యొక్క ఏకైక ప్రయోజనం. ఆత్మ అతిక్రమించరాని ఐక్యతతో అనంతంగా పరమాత్మలోనే ఉన్నప్పటికీ మరియు పరమాత్మతోనే ఉన్నప్పటికీ, కాలం యొక్క పరిమితులకు లోబడి ఉన్న సృష్టితో సంబంధం లేకుండా, ఈ ఐక్యత యొక్క ఎరుకను పొందలేదు. అందువల్ల, ఆత్మ, 'తాను అద్వితీయమైన మరియు అనంతమైన పరమాత్మనే' అనే తన నిజ హోదాను మరియు స్వభావాన్ని అనుభవపూర్వకంగా తెలుసుకోగలగడానికి ముందుగా చైతన్యాన్ని తప్పనిసరిగా వికసింపజేసుకోవాలి. చైతన్య వికాసానికి 'కర్త మరియు కర్మ' అనే ద్వంద్వం – చైతన్యం యొక్క కేంద్రం మరియు పరిసరాలు(అనగా, రూపాలతో నిండిన ప్రపంచం) – అవసరమౌతాయి.

Para 223.3

Cause of cosmic Illusion

How does the soul get caught up in Illusion? How did the formless, infinite, and eternal Soul come to experience itself as having form and as being finite and destructible? How did Purusha, or the supreme Spirit, come to think of itself as prakriti, or the world of nature? In other words, what is the cause of the cosmic Illusion in which the individualized soul finds itself? To realize the true status of the

Oversoul-which is one, indivisible, real, and infinite-the soul needs consciousness. The soul does get consciousness; however this consciousness is not of God but of the universe, not of the Oversoul but of its shadow, not of the One but of many, not of the Infinite but of the finite, not of the Eternal but of the transitory. Thus the soul, instead of realizing the Oversoul, gets involved in cosmic Illusion; and hence, though really infinite, it comes to experience itself as finite. In other words, when the soul develops consciousness, it does not become conscious of its own true nature but of the phenomenal world, which is its own shadow.

విశ్వ భ్రాంతికి కారణం

ఆత్మ భ్రాంతిలో ఎలా చిక్కుకుంది? రూపంలేనిది, అనంతమైనది, మరియు శాశ్వతమైనది అయిన ఆత్మ, 'తాను రూపంగలదానిని, పరిమితమైనదానిని మరియు నశించిపోయేదానిని' అని ఎందుకు భావించాల్సి వచ్చింది? పురుషుడు లేదా పరబ్రహ్మ తనను తాను ప్రకృతి (ప్రకృతి ప్రపంచం) గా ఎందుకు భావించాల్సి వచ్చింది? మరోలా చెప్పాలంటే, వ్యక్తిప్రత్యేకం గానించబడిన జీవాత్మ ఇరుక్కున్న ఈ విశ్వ భ్రాంతికి కారణం ఏమిటి? ఏకం, అవిభాజ్యం, యదార్ధం, మరియు అనంతం అయిన పరమాత్మ యొక్క నిజ హోదాను తెలుసుకోడానికి జీవాత్మకు చైతన్యం అవసరం. ఆత్మ చైతన్యాన్ని అయితే పొందుతుంది కాని, పొందిన ఈ చైతన్యం విశ్వానికి సంబంధించినదే అయి ఉంటుంది కాని భగవంతునికి సంబంధించినదై ఉండదు; ఆ చైతన్యం పరమాత్మ యొక్క నీడకు సంభందించినదే కాని పరమాత్మకు సంబంధించినది కాదు: అనేకత్వానికి సంబంధించినదే కాని ఏకత్వానికి సంబంధించినది కాదు; పరిమితానికి సంబంధించినదే కాని అనంతానికి సంబంధించినది కాదు; అశాశ్వతత్వానికి సంబంధించినదే కాని శాశ్వతత్వానికి సంబంధించినది కాదు. ఆ విధంగా, ఆత్మ పరమాత్మను అనుభవపూర్వకంగా తెలుసుకోడానికి బదులు విశ్వభ్రాంతిలో చిక్కుకొంటుంది. కనుక, నిజానికి అనంతమైనదైనప్పటికి, తనను తాను పరిమితమైనదానిగా అనుభవాన్ని పొందుతుంది. మరోలా చెప్పాలంటే, ఆత్మ చైతన్యాన్ని అభివృద్ధి చేసుకొన్నప్పుడు, అది తన నిజ స్వభావం గురించిన ఎరుకను పొందదు; తన నీడే అయిన దృశ్యమాన ప్రపంచం యొక్క ఎరుకను పొందుతుంది.

Para 223.4

Evolution and degrees of consciousness

In order to become conscious of the phenomenal world, the soul must assume some form as its medium for experiencing the world; and the degree and kind of consciousness are determined by the nature of the form used as the medium. The soul first becomes conscious of the gross world through a gross form. The consciousness of the gross world that it has in the beginning is of the most partial and rudimentary type. Correspondingly, the soul assumes the most undeveloped form, that of stone.*

పరిణామం మరియు చైతన్య స్థాయిలు

దృశ్యమాన ప్రపంచం యొక్క ఎరుకను పొందాలంటే, ప్రపంచాన్ని అనుభవించడానికి గాను ఆత్మ ఏదైనా ఒక రూపాన్ని మాధ్యమంగా దాల్చాలి. 'ఏ చైతన్యస్థాయి ఉండాలి మరియు ఆ చైతన్యం ఏ రకానికి చెందినదై ఉండాలి' అనేది ఆ మాధ్యమంగా వాడబడిన రూపం యొక్క స్వభావం చేత నిర్ణయింపబడుతుంది. ఆత్మ మొట్టమొదట, ఒక స్థూల రూపం ద్వారా స్థూల ప్రపంచ ఎరుకను పొందుతుంది. ప్రారంభంలో దానికున్న స్థూల ప్రపంచ చైతన్యం చాలా పాక్షికంగానూ మరియు ప్రాధమిక రకానికి చెందినదిగాను ఉంటుంది. తదనుగుణంగా, ఆత్మ ఎంతమాత్రమూ అభివృద్ధి చెందని రాతి రూపాన్ని దాలుస్తుంది.

*For earlier identification of the soul with gaseous forms see God Speaks by Meher Baba.- ED.

* ఆత్మ తొట్ట తొలుత వాయు రూపాలతో తాదాత్మ్యం చెందడం గురించి బాబా వ్రాసిన భగవద్వచనం చూడండి.

Para 224.1

Driving force of evolution

The driving force of evolution consists in the momentum consciousness receives owing to the conservation of the impressions (sanskaras) left by diverse desires or conditions. Thus the sanskaras cultivated in a particular form have to be worked out and fulfilled through the medium of a higher form and a correspondingly more developed consciousness of the gross world. The soul, therefore, has to assume higher and higher forms (like metal, vegetable, worm, fish, bird, and animal) until as last it assumes a human form, in which it has fully developed consciousness- in all the aspects of knowing, feeling, and willing-of the gross world.

పరిణామం యొక్క చోదక శక్తి

'చైతన్యం అందుకొనే వేగమే' పరిణామం యొక్క చోదక శక్తి అవుతుంది. విభిన్న కోరికలు లేదా పరిస్థితులు మిగిల్చిన ముద్రల (సంస్కారాల) నిల్వయే ఈ వేగానికి కారణం అవుతుంది. ఆ విధంగా, ఒక నిర్దిష్ట రూపంలో సంపాదించబడిన సంస్కారాలు, 'స్థూల ప్రపంచ చైతన్యం మరింత అభివృద్ధి చెందిన' మరియు అనుగుణమైన ఒక ఉన్నతస్థాయి రూపానికి చెందిన మాధ్యమం ద్వారా ఖర్చు చేయబడి సాఫల్యతను పొందాలి. కనుక, ఆత్మ చివరకు మానవ రూపం ధరించే వరకు, ఉన్నతమైన మరింత ఉన్నతమైన రూపాలను (ఉదా; లోహం, వృక్షం, క్రిమి, చేప, పక్షి, మరియు జంతువు) ధరిస్తూ పోవాల్సి ఉంటుంది. మానవ రూపంలో ఆత్మకు సంపూర్ణంగా అభివృద్ధి చెందిన చైతన్యం- తెలుసుకోవడం, భావనలు పొందడం, ఇష్టపడడం మొదలగు స్థూల ప్రపంచానికి చెందిన అన్ని అంశాలతో సహా- కలిగి ఉంటుంది.

Para 224.2

The manner in which sanskaras result in the evolution of consciousness, and the corresponding forms, has a useful analogue in ordinary experience. If a man has the desire to act the part of a king on the stage, he can only experience it by actually putting on the garb of a king and going on the stage. This is true of aspirations and desires; they can only be worked out and fulfilled by bringing about an actual change in the entire situation, as well as the medium, through which the situation may be adequately experienced. The parallel is very helpful in understanding the driving force of evolution, which is not mechanical but purposive.

సాధారణ అనుభవంలో, సంస్కారాల చైతన్య వికాసానికి మరియు తదనుగుణమైన రూపాల వికాసానికి దారితీసే తీరుకు ఒక ఉపయోగకరమైన పోలిక ఉంది. ఒక వ్యక్తికి రంగస్థలం మీద రాజు పాత్రను పోషించాలనే కోరిక ఉన్నప్పుడు, అతడు వాస్తవంగా రాజు యొక్క దుస్తులనే ధరించి రంగస్థలం మీదకు వెళ్ళినప్పుడే, ఆ అనుభవాన్ని పొందగలడు. ఆకాంక్షలు, కోర్కెల విషయంలో కూడా ఇదే వర్తిస్తుంది; మొత్తం పరిస్థితిలోను, మరియు ఆ పరిస్థితులను తగినంతగా అనుభవించే మాధ్యమంలోనూ నిజమైన మార్పును తీసుకు రావడం ద్వారా మాత్రమే వాటిని ఆచరణలో పెట్టి నెరవేర్చవచ్చును. యాంత్రికమైనది కానిది మరియు ఉద్దేశపూర్వకమైనది అయిన 'పరిణామ చోదక శక్తిని' అర్థం చేసుకోడానికి ఈ పోలిక చాలా సహాయపడుతుంది.

Para 224.3

Identification with forms

The sanskaras are not only responsible for the evolution of the form (body) and the kind of consciousness connected with it, but they are also responsible for the riveting of consciousness to the phenomenal world. They make emancipation of consciousness (that is, the withdrawal of consciousness from the phenomenal world to the soul itself) impossible at the sub-human stage and

difficult at the human level. Since consciousness clings to the previous sanskaras and experience of the phenomenal world is conditioned by the use of an adequate form (body) as a medium, the soul at every stage of evolution comes to identify itself with the form. Thus the soul, which in reality is infinite and formless, experiences itself as finite and thinks of itself as being stone, metal, vegetable, worm, fish, bird, or animal, according to the degree of the development of consciousness. Finally, while experiencing the gross world through the human form, the soul thinks that it is a human being.

రూపాలతో తాదాత్మ్యం చెందడం

సంస్కారాలు, రూపం యొక్క పరిణామానికి, మరియు దానితో ముడిపడి ఉన్న చైతన్య రకానికి (స్థాయికి) కారణం కావడమే కాకుండా, చైతన్యాన్ని దృశ్యమాన ప్రపంచంతో విడదీయలేనంతగా కట్టివేయడానికి కూడా కారణమౌతాయి. ఈ సంస్కారాలే, చైతన్య విముక్తిని (అంటే, చైతన్యం దృశ్య ప్రపంచం నుండి ఉపసంహరించబడి ఆత్మ వైపుకు మరలడం) మానవ జన్మకు ముందున్న దశలలో అసాధ్యంగాను, మానవస్థాయిలో కష్టంగాను మార్చేస్తాయి. చైతన్యం, గత సంస్కారాలకే అంటిపెట్టుకొని ఉంటుంది కాబట్టి, మరియు దృశ్యప్రపంచం యొక్క అనుభవం, తగిన ఒక రూపాన్ని (శరీరాన్ని)వాహకంగా ఉపయోగించబడడం చేత నియంత్రింపబడుతుంది కాబట్టి, పరిణామ ప్రక్రియ యొక్క ప్రతి దశలోనూ ఆత్మ శరీరంతో తాదాత్మ్యం చెందుతుంది. ఆ విధంగా, నిజానికి 'అనంతమైనది, ఎట్టి రూపం లేనిది' అయిన ఆత్మ, తాను పరిమితమైనదానను అనే అనుభవాన్ని పొందుతుంది మరియు చైతన్య వికాస స్థాయికి అనుగుణంగా, తనను తాను రాయి, లోహం, వృక్షం, క్రిమి, చేప, పక్షి, లేదా జంతువుగా ఊహించుకొంటుంది. చివరకు, మానవ శరీరం ద్వారా స్థూల ప్రపంచాన్ని అనుభవిస్తూ ఉన్నప్పుడు, తాను ఒక మానవుణ్ణి అనుకొంటుంది.

Page_225

Para 225.1

Reincarnation and law of karma

The soul has fully developed and complete consciousness in the first human form, and therefore there is no need for any further evolution of the gross form (body). The evolution of forms thus comes to an end with the attainment of the human form. To experience the sanskaras cultivated in the human form, the soul has to reincarnate again and again in human forms. The innumerable human forms through which the soul has to pass are determined by the law of karma, or the nature of its previous sanskaras (whether of virtue or vice, happiness or misery). During these lives the soul, which is eternal, identifies itself with the gross body, which is destructible.

పునర్జన్మ మరియు కర్మ శాసనం

మొట్ట మొదటి మానవ రూపంలో ఆత్మ, 'పూర్తిగా అభివృద్ధి చెందిన మరియు పూర్తి అయిన' చైతన్యాన్ని కలిగి ఉంటుంది. అందువలన, స్థూల రూపం (శరీరం) మరింత పరిణామం చెందవలసిన అవసరం లేదు. ఆ విధంగా, మానవ శరీరాన్ని సాధించడంతో రూప పరిణామం ముగుస్తుంది. మానవ రూపంలో ప్రోగుచేసుకొన్న సంస్కారాలను అనుభవించడానికి, ఆత్మ మరల మరల మానవ రూపంలోనే పునర్జన్మలు ఎత్తాలి. ఆత్మ ఎత్తవలసిన లెక్కలేనన్ని మానవ రూపాల సంఖ్య కర్మశాశనం లేదా ఆత్మ యొక్క గత సంస్కారాల స్వభావం (పుణ్యం లేదా పాపం ; సుఖం లేదా దుఖం) చేత నిర్ణయింపబడుతుంది. ఈ జన్మలలో వాస్తవానికి శాశ్వతమైనదే అయిన ఆత్మ, నశ్వరమయ్యే (నాశనమయ్యే స్వభావం కలిగిన) స్థూలశరీరంతో తాదాత్మ్యం చెందుతుంది.

Para 225.2

Subtle and mental bodies

While developing full consciousness of the gross world, the soul simultaneously develops the subtle and mental bodies. But as long as its consciousness is confined to the gross world alone, it cannot use these bodies consciously in wakefulness. It becomes conscious of these bodies and the corresponding worlds only when its full consciousness turns inward, that is, toward itself. When the soul is conscious of the subtle world through the subtle body, it identifies itself with the subtle body; and when it is conscious of the mental world through the mental body, it identifies itself with the mental body; just as it identifies itself with the gross body when it is conscious of the gross world through the gross body.

సూక్ష్మ మరియు మానసిక శరీరాలు

స్థూల ప్రపంచం యొక్క పూర్తి చైతన్యాన్ని వృద్ధి చేసుకొంటున్నప్పుడు, ఆత్మ అదే సమయంలో సూక్ష్మ మరియు మానసిక శరీరాలను కూడా వృద్ధి చేసుకొంటుంది. అయితే, దాని చైతన్యం స్థూల ప్రపంచానికి మాత్రమే పరిమితమై ఉన్నంతవరకు, చైతన్యం జాగ్రదావస్థలో ఉంటూ, ఈ శరీరాలను(సూక్ష్మ మరియు మానసిక శరీరాలను) ఎరుకతో వాడుకోలేదు. ఆత్మ యొక్క పూర్తి చైతన్యం లోపలివైపుకు మరలినప్పుడు, అనగా తన వైపుకు తిరిగినప్పుడు మాత్రమే, దానికి ఈ శరీరాల ఎరుక, వాటికి సంబంధించిన ప్రపంచాల ఎరుక కలుగుతుంది. ఆత్మ, ఎలా అయితే, స్థూలశరీరం ద్వారా స్థూల ప్రపంచం యొక్క ఎరుకను పొందినప్పుడు స్థూలశరీరంతో తాదాత్మ్యం చెందుతుందో, అలాగే సూక్ష్మశరీరం ద్వారా సూక్ష్మప్రపంచం యొక్క ఎరుకను పొందినప్పుడు, దాని సూక్ష్మశరీరంతో తాదాత్మ్యం చెందుతుంది; ఆత్మ, మానసిక శరీరం ద్వారా మానసిక ప్రపంచం యొక్క ఎరుకను పొందినప్పుడు, దాని మానసిక శరీరంతో తాదాత్మ్యం చెందుతుంది.

Para 225.3

Spiritual path

The homeward journey of the soul consists in freeing itself from the illusion of being identical with its bodies-gross, subtle, and mental. When the attention of the soul turns toward Self-knowledge and Self-realization, there is a gradual loosening and disappearance of the sanskaras that keep consciousness turned toward the phenomenal world. Disappearance of the sanskaras proceeds side by side with piercing through the veil of cosmic Illusion, and the soul not only begins to transcend the different states of the phenomenal world but also to know itself as different from its bodies. The spiritual path begins when the soul tries to find itself and turns its full consciousness toward Truth (God).

ఆధ్యాత్మిక మార్గం

ఆత్మ, తన స్వగృహం వైపుకు చేసే ప్రయాణం 'స్థూల, సూక్ష్మ, మానసిక శరీరాలతో తాదాత్మ్యం చెందడం' అనే భ్రాంతి నుండి విముక్తి పొందడంలోనే ఉంటుంది. ఆత్మ యొక్క దృష్టి స్వస్వరూప జ్ఞానం మీదకు మరియు స్వస్వరూప అనుభవం మీదకు మరలినప్పుడు, చైతన్యాన్ని దృశ్యమాన ప్రపంచం వైపుకు మరలించే సంస్కారాలు క్రమక్రమంగా వదులు అవుతాయి మరియు అదృశ్యమౌతాయి. సంస్కారాలు అదృశ్యం కావడం, విశ్వ భ్రాంతి యొక్క పొరను ఛేదించడం- ఈ రెండూ ప్రక్కప్రక్కనే జరుగుతాయి. అప్పుడు, ఆత్మ, దృశ్య ప్రపంచం యొక్క వివిధ దశలను అధిగమించడం ప్రారంభించడమే కాకుండా, తాను శరీరాలకు భిన్నమైనదానినని కూడా తెలుసుకోవడం ప్రారంభిస్తుంది. ఆత్మ, తనను తాను తెలుసుకోవాలని ప్రయత్నించినప్పుడు మరియు తన పూర్తి చైతన్యాన్ని సత్యం (భగవంతుని) వైపుకు త్రిప్పినప్పుడు, ఆధ్యాత్మిక మార్గం ప్రారంభమౌతుంది.

Para 226.1
At the first stage the soul becomes totally unconscious of its gross body and of the gross world, and experiences the subtle world through the medium of its subtle body, with which it identifies itself. In the second stage the soul is totally unconscious of its gross and subtle bodies, and also of the gross and subtle worlds, and experiences the mental world through the medium of its mental body, with which it now identifies itself. At this stage the soul may be said to be face to face with God, or the Oversoul, which it recognizes as infinite. But though it recognizes the infinity of the Oversoul, which it objectifies, it looks upon itself as being finite because of its identification with the mental body, or mind.

ఆత్మ, మొదటి దశలో తన స్థూలశరీరం గురించి మరియు స్థూలప్రపంచం గురించి పూర్తిగా ఎరుకను కోల్పోయి, సూక్ష్మశరీరం అనే మాధ్యమం ద్వారా సూక్ష్మ ప్రపంచాన్ని అనుభవిస్తూ, సూక్ష్మ శరీరంతో తాదాత్మ్యం చెందుతుంది. ఆత్మ, రెండో దశలో తన స్థూల మరియు సూక్ష్మ శరీరాల గురించి అలాగే స్థూల, సూక్ష్మప్రపంచాల గురించి, ఎరుకను పూర్తిగా కోల్పోయి, మానసిక శరీరం అనే మాధ్యమం ద్వారా మానసిక ప్రపంచాన్ని అనుభవిస్తూ, మానసిక శరీరంతో తాదాత్మ్యం చెందుతుంది. ఈ దశలో, ఆత్మ భగవంతుణ్ణి లేదా పరమాత్మను అనంతునిగా గుర్తించి భగవంతునితో ముఖాముఖీ అవుతుందని చెప్పవచ్చును. కాని, ఆత్మ 'తన స్పష్టమైన రూపమే అయిన' పరమాత్మ యొక్క అనంతత్వాన్ని గుర్తించినప్పటికీ, తాను మానసిక శరీరంతో లేదా మనస్సుతో తాదాత్మ్యం చెందడం వలన, తనను తాను పరిమితమైనదిగానే ఇంకనూ భావించుకొంటుంది.

Para 226.2
Thus we have the paradox that the soul, which in reality is infinite, sees its infinite state but still continues to regard itself as finite; because while seeing its infinite state, it looks upon itself as the mind. It imagines itself to be the mind and looks upon the Oversoul as the object of the mind. Further, it not only longs to be one with the objectified Oversoul but also tries hard to fulfill that longing.

ఆ విధంగా, నిజానికి అనంతమైనదే అయిన ఆత్మ తన అనంత స్థితిని చూస్తున్నప్పటికీ, తనను తాను పరిమిత మైనదిగానే భావిస్తూ ఉండే ఒక విపరీత పరిస్థితి ఇక్కడ ఏర్పడుతుంది. దీనికి కారణం, ఆత్మ తన అనంత స్థితిని చూస్తున్నప్పుడు, తనను తాను మనస్సుగానే పరిగణించుకొంటుంది. ఆత్మ తనను తాను మనస్సుగానే ఉహించుకొంటూ, 'పరమాత్మను' మనస్సు చూసే ఒక విషయంగానే పరిగణిస్తుంది. అంతేగాక, ఆత్మ, 'మనస్సు చూసే ఒక విషయంగా పరిగణించబడిన పరమాత్మతో' ఏకమవ్వడానికి తపించడమే కాకుండా, ఆ తపనను సాఫల్యం చేసుకోవడానికి తీవ్రంగా శ్రమిస్తుంది కుడా.

Para 226.3
The goal
In the third stage the full consciousness of the soul is drawn still further inward toward itself, and it ceases to identify itself even with the mental body. Thus in the third and last stage, which is the goal, the soul ceases to identify itself with any of the three bodies that it had to develop for evolving full consciousness. Now it not only knows itself to be formless and beyond all the bodies and worlds but also realizes with full consciousness its own unity with the Oversoul, which is one, indivisible, real, and infinite. In this realization of the Truth it enjoys infinite bliss, peace, power, and knowledge, which are characteristics of the Oversoul.

గమ్యం

మూడవ దశలో, ఆత్మ యొక్క పూర్తి చైతన్యం తన వైపుకు మరింత లోపలికి ఉపసంహరింపబడుతుంది మరియు అది మానసిక

శరీరంతో సైతం తాదాత్మ్యం చెందడం మానుకొంటుంది. ఆ విధంగా, మూడవది మరియు చివరిది అయిన ఈ దశలో- ఇదే గమ్యం కూడా- ఆత్మ పూర్తి చైతన్యం వికసింపజేసుకోవడం కోసం, తాను అభివృద్ధి చేసుకొన్న మూడు శరీరాలతోనూ కూడా తాదాత్మ్యం చెందడం మానుకొంటుంది. ఇప్పుడు, ఆత్మ 'తాను ఎట్టి రూపం లేనిదాననియు', 'అన్ని శరీరాలకు, ప్రపంచాలకు అతీతమైనదాననియు తెలుసుకొంటుంది. అంతేకాకుండా, ఏకైకుడు, అవిభాజ్యుడు, యదార్ధమైనవాడు, అనంతుడు అయిన పరమాత్మతో తన స్వీయ ఐక్యతను పూర్తి చైతన్యంతో అనుభవపూర్వకంగా తెలుసుకొంటుంది. ఈ సత్యానుభవంలో ఆత్మ పరమాత్మ యొక్క లక్షణాలైన అనంత 'ఆనందం, శాంతి, శక్తీ మరియు జ్ఞానాలను' ఆస్వాదిస్తుంది.

Para 226.4

Summary of soul's journey to Oversoul

In the beginning, because the soul has not yet evolved full consciousness, it is unconscious of its identity with the Oversoul. Hence, though intrinsically inseparable from the Oversoul, the soul cannot realize its own identity with it or experience infinite peace, bliss, power, and knowledge. Even after the evolution of full consciousness, it cannot realize the state of the Oversoul- although it is at all times in and with the Oversoul-because its consciousness is confined to the phenomenal world, owing to the sanskaras connected with the evolution of consciousness. Even on the path, the soul is not conscious of itself but is conscious only of the gross, subtle, and mental worlds, which are its own illusory shadows.

పరమాత్మ వైపుకు ఆత్మ చేసే ప్రయాణం యొక్క సంగ్రహం

ప్రారంభంలో, ఆత్మ చైతన్యాన్ని పూర్తిగా వికసింపజేసుకోదు కాబట్టి, పరమాత్మతో తన తాదాత్మ్యత గురించి దానికి ఎరుక ఉండదు. కనుక, ఆత్మ 'వాస్తవంగా పరమాత్మ నుండి విడదీయరానిది అయినప్పటికీ', పరమాత్మతో తన స్వీయ తాదాత్మ్యత గురించి తెలుసుకోలేదు లేదా 'అనంత శాంతి ,ఆనందం, శక్తీ మరియు జ్ఞానాలను' అనుభవించలేదు. అది అన్ని వేళలా పరమాత్మలోనే మరియు పరమాత్మతోనే ఉన్నప్పటికీ కూడా, చైతన్యం పూర్తిగా వికసించిన తర్వాత కూడా ఆత్మ పరమాత్మ స్థితిని తెలుసుకోలేదు. ఎందుకంటే, దాని చైతన్యం దృశ్య ప్రపంచానికి మాత్రమే పరిమితమై ఉంటుంది కాబట్టి. దీనికి అసలు కారణం, చైతన్యం యొక్క పరిణామంతో ముడిపడి ఉండే సంస్కారాలే. ఆధ్యాత్మిక మార్గంలో సైతం, ఆత్మకు తన గురించిన ఎరుక ఉండదు. కాని, తన స్వీయ భ్రాంతిమయ ఛాయలే అయిన స్థూల, సూక్ష్మ, మానసిక ప్రపంచాల ఎరుకను మాత్రమే కలిగి ఉంటుంది.

Page_227

Para 227.1

At the end of the path, however, the soul frees itself from all sanskaras and desires connected with the gross, subtle, and mental worlds. It then becomes possible for it to free itself from the illusion of being finite, which came into existence owing to its identification with the gross, subtle, and mental bodies. At this stage the soul completely transcends the phenomenal world and becomes Self-conscious and Self-realized. To attain this goal, the soul must retain its full consciousness and at the same time know itself to be different from the sharir (gross body); the pran (subtle body, which is the vehicle of desires and vital forces); and the manas (mental body, which is the seat of the mind)-and also know itself as being beyond the gross, subtle, and mental worlds.

అయితే, ఆధ్యాత్మిక మార్గం యొక్క చివర్లో ఆత్మ స్థూల, సూక్ష్మ, మానసిక ప్రపంచాలకు సంబందించిన సమస్త సంస్కారాల నుండి మరియు కోరికల నుండి విముక్తిని పొందుతుంది. అప్పుడు, ఆత్మకు స్థూల, సూక్ష్మ , మానసిక శరీరాలతో తాదాత్మ్యం

చెందడం ద్వారా ఉనికి లోనికి వచ్చిన 'నేను పరిమితమైనదానను' అనే భ్రాంతి నుండి బయట పడడం సాధ్యమౌతుంది. ఈ దశలో, ఆత్మ దృశ్య ప్రపంచాన్ని పూర్తిగా అధిగమిస్తుంది మరియు స్వస్వరూప ఎరుకను మరియు స్వస్వరూప అనుభవాన్ని పొందుతుంది. ఈ గమ్యాన్ని చేరడానికి, ఆత్మ తన పూర్తి చైతన్యాన్నినిలుపుకొంటూనే, తాను తన శరీరం (స్థూల శరీరం) కంటే, ప్రాణం (కోరికలకు, కీలకమైన శక్తులకు వాహకమైన సూక్ష్మ శరీరం) కంటే, మరియు మనస్సు (మనస్సుకు పీఠమైన మానసికశరీరం) కంటే భిన్నమైనదానను అని తెలుసుకోవాలి. అంతేకాకుండా తాను స్థూల, సూక్ష్మ, మానసిక ప్రపంచాలకు అతీతమైనదానను అని కూడా తెలుసుకోవాలి.

Para 227.2

The soul has to emancipate itself gradually from the illusion of being finite by liberating itself from the bondage of sanskaras and knowing itself to be different from its bodies-gross, subtle, and mental. It thus annihilates the false ego (that is, the illusion that "I am the gross body," "I am the subtle body," or "I am the mental body"). While the soul thus frees itself from its illusion, it still retains full consciousness, which now results in Self-knowledge and realization of the Truth. Escaping through the cosmic Illusion and realizing with full consciousness its identity with the infinite Oversoul is the goal of the long journey of the soul.

ఆత్మ క్రమక్రమంగా సంస్కార బందనాల నుండి విముక్తిని పొందడం ద్వారా మరియు తాను స్థూల సూక్ష్మ, మానసిక శరీరాల నుండి భిన్నమైనదానను అని తెలుసుకోవడం ద్వారా, తాను పరిమితమైనదానను అనే భ్రాంతినుండి తనను తాను క్రమక్రమంగా విడుదల పొందాలి. ఆ విధంగా, ఆత్మ అబద్దపు అహాన్ని (అనగా, "నేను స్థూల శరీరాన్ని", " నేను సూక్ష్మ శరీరాన్ని", "నేను మానసిక శరీరాన్ని" అనే భ్రాంతిని) నిర్మూలించుకొంటుంది. ఆ విధంగా, ఆత్మ తన భ్రాంతి నుండి విముక్తి పొందుతున్నప్పుడు, పూర్తి చైతన్యాన్ని నిలుపుకొంటూనే ఉంటుంది. ఈ పూర్తి చైతన్యం ఇప్పుడు 'స్వస్వరూప జ్ఞానాన్ని' మరియు 'సత్యానుభవాన్ని' ప్రతిఫలంగా ఇస్తుంది. 'విశ్వ భ్రాంతి నుండి విముక్తి పొందడం' మరియు 'అనంతమైన పరమాత్మతో పూర్తి చైతన్యంతో కూడిన తన ఏకత్వాన్ని' అనుభవించడం—— ఇదే ఆత్మ యొక్క సుదీర్ఘమైన ప్రయాణానికి గమ్యం.

The Types of Meditation: Part V

ధ్యానంలో రకాలు: భాగం V

Specialized Meditations That Are Personal

సాకార (వ్యక్తికి సంబంధించిన) ప్రత్యేక ధ్యానాలు

Page_228

Para 228.1

Kinds of specialized meditation

It was seen in Part III that specialized meditation is of three kinds 1) meditation concerned with the objects of experience, (2) meditation concerned with the subject of experience, and (3) meditation concerned with mental operations. These three kinds of meditation are mostly intertwined with each other. The subject of experience, the objects experience, and the different mental operations that

arise as a result of their interaction are all inextricably interwoven. So these three kinds of meditation are not sharply defined or exclusive but often overlap each other.

ప్రత్యేక ధ్యాన రకాలు

ప్రత్యేక ధ్యానాలు మూడు రకాలని మూడవ భాగంలో చెప్పుకున్నాం: 1) అనుభవం యొక్క వస్తువులకు సబందించిన ధ్యానం 2) అనుభవం యొక్క కర్తకు సంబంధించిన ధ్యానం 3) మానసిక కార్య కలాపాలకు సంబంధించిన ధ్యానం. ఈ మూడు రకాల ధ్యాన మార్గాలు చాలా వరకు ఒకదానితో ఒకటి పెనవేసుకొని ఉంటాయి. 'అనుభవం యొక్క కర్త', 'అనుభవానికి సంబంధించిన వస్తువు', మరియు వీటి మధ్య పరస్పర ప్రతిచర్య వలన ఏర్పడే 'విభిన్న మానసిక కార్య కలాపాలకు సంబంధించిన అనుభవం'- ఇవన్నీ విడదీయ లేనంతగా పెనవేసుకుపోయి ఉంటాయి. కనుక, ఈ మూడు రకాల ధ్యానాన్ని స్పష్టంగా నిర్వచించడం కుదరదు లేదా ఇవి ప్రత్యేకమైనవి కాదు, కాని తరచూ అవి ఒక దానిమీద మరొకటి అతివ్యాప్తి చెందుతాయి.

Para 228.2

Thus, meditation concerned with the objects of experience may often refer to the subject of experience, and also to the diverse mental operations involved in it. Meditation concerned with the subject of experience may often involve reference to the diverse mental operations and the objects to which these mental operations are directed. And meditation concerned with the diverse mental operations may often involve reference to both the subject and the objects of experience. Yet each kind of meditation, in a way, remains distinct because of some predominating factor. Hence the first kind of meditation remains predominantly concerned with the objects of experience, the second kind with the subject of experience, and the third kind with diverse mental operations.

అందువల్ల, అనుభవం యొక్క వస్తువులకు సబందించిన ధ్యానం తరచుగా, అనుభవం యొక్క కర్తను మరియు దానిలో ఇమిడి ఉన్న వివిధ మానసిక కార్య కలాపాలను కూడా పరిగణనలోకి తీసుకోవచ్చును. అనుభవం యొక్క కర్తకు సంబంధించిన ధ్యానంలో విభిన్న మానసిక కార్య కలాపాలను మరియు ఈ మానసిక కార్య కలాపాలకు సంబంధించిన వస్తువులను కూడా పరిగణనలోకి తీసుకోవచ్చును. అలాగే, విభిన్న మానసిక కార్యకలాపాలకు సంబంధించిన ధ్యానం తరచుగా అనుభవం యొక్క కర్తను మరియు వస్తువు, రెండింటినీ పరిగణనలోకి తీసుకోవచ్చును. అయినప్పటికీ, ప్రతి ధ్యాన రకం ఒక విధంగా, ప్రబలమైన ఏదేని ఒక అంశం కారణంగా విభిన్నంగానే ఉంటుంది. అందువలన, మొదటి రకం ధ్యానం ప్రధానంగా అనుభవం యొక్క వస్తువుతో సంబంధం కలిగి ఉంటుంది. రెండో రకం అనుభవం యొక్క కర్తతోనూ, మూడో రకం మానసిక కార్య కలాపాలతోను సంబంధం కలిగి ఉంటాయి.

Page_229

Table of Enumerative Classification of the Forms of Specialized Meditation

A	Meditation concerned with the objects of experience	1	Meditation on the divine qualities of a Master	FORMS OF PERSONAL MEDITATION
		2	Concentration on the form of a Master	
		3	Meditation of the heart	

		4	Meditation of action	
		5	Meditation regarding the numerous forms of manifested life	FORMS OF IMPERSONAL MEDITATION
		6	Meditation regarding one's own body	
		7	Meditation on formless and infinite aspect of God	
B	Meditation concerned with the subject of experience	8	Quest for the agent of action	
		9	Considering oneself as witness	
C	Meditation concerned with mental operations	10	Writing down thoughts	
		11	Watching mental operations	
		12	Making the mind blank	

ప్రత్యేక ధ్యాన రూపాల వర్గీకరణ యొక్క గణన పట్టిక

A	అనుభవం యొక్క వస్తువులకు సంబంధించిన ధ్యానం	1	ఒక గురువు యొక్క దైవీ గుణాల మీద చేసే ధ్యానం	సాకార ధ్యానం యొక్క రూపాలు
		2	ఒక గురువు యొక్క రూపం మీద చేసే ధ్యానం	
		3	హృదయంతో చేసే ధ్యానం	
		4	కర్మ ద్వారా చేసే ధ్యానం	
		5	వ్యక్త జీవనం యొక్క అసంఖ్యాకమైన రూపాల మీద చేసే ధ్యానం	నిరాకార ధ్యానం యొక్క రూపాలు
		6	ఒకని స్వీయ శరీరం మీద చేసే ధ్యానం	
		7	భగవంతుని నిరాకార మరియు అనంతమైన అంశ మీద చేసే ధ్యానం	
B	అనుభవం యొక్క కర్తకు సంబంధించిన ధ్యానం	8	కర్మ యొక్క ప్రతినిధి కోసం అన్వేషించడం	
		9	తనను తాను సాక్షిగానే పరిగణిస్తూ చేసే ధ్యానం	
C		10	ఆలోచనలన్నింటినీ వ్రాసుకోవడం	

	మానసిక కార్యకలాపాలకు సంబంధించిన ధ్యానం	11	మానసిక కార్యకలాపాలమీద నిఘా వేసి ఉంచడం	
		12	మనస్సును ఖాళీ చేయడం	

Page_230

Para 230.1
Table of Enumerative Classification
These three kinds of meditation can each be further subdivided into numerous specific forms of meditation according to the content of the meditation and the manner in which it is conducted. Out of these numerous forms of specialized meditation only those that are representative or important need particular mention. Thus, twelve forms of specialized meditation are given in the Table of Enumerative Classification.

వర్గీకరణ యొక్క గణన పట్టిక

ఈ మూడు ధ్యాన రకాలను, ధ్యాన విషయాంశాన్ని బట్టి, దానిని నిర్వహించే విధానాన్ని బట్టి, అనేక నిర్దిష్ట ధ్యాన రూపాలుగా ఉపవిభజన చేయవచ్చును. అసంఖ్యాకమైన ఈ ప్రత్యేక ధ్యాన రూపాలన్నింటిలోను, ప్రాతినిధ్యం వహించే లేదా ముఖ్యమైన వాటి గురించి మాత్రమే ప్రత్యేకంగా పేర్కొనాల్సిన అవసరం ఉంది. ఆ విధంగా, పన్నెండు ప్రత్యేక ధ్యాన రూపాలు, వర్గీకరణ యొక్క గణన పట్టికలో ఇవ్వబడ్డాయి.

Para 230.2
Personal and impersonal meditation
It should be noted that of these twelve forms of specialized meditation, the first four are forms of personal meditation and the remaining eight are forms of impersonal meditation. Meditation is personal when it is concerned with a person; and meditation is impersonal when it is concerned with aspects of human personality or something that falls outside the range of human personality as it is usually understood. The forms of specialized meditation that are personal will be explained individually in this Part, and the forms of specialized meditation that are impersonal will be explained individually in Part VI.

సాకార మరియు నిరాకార ధ్యానం

ఈ పన్నెండు రకాల ప్రత్యేక ధ్యానరూపాలలో మొదటి నాలుగు, సాకార ధ్యాన మార్గాలు మిగిలిన ఎనిమిది, నిరాకార ధ్యాన రూపాలు అని గమనించాలి. ధ్యానం ఒక వ్యక్తికి సంబంధించినదైనప్పుడు అది సాకార ధ్యానం అవుతుంది మరియు ధ్యానం మానవ వ్యక్తిత్వం యొక్క అంశాలకు సంబంధించినదైనప్పుడు లేదా మానవ వ్యక్తిత్వ యొక్క పరిధికి ఆవల ఉందని మనం భావించేది ఏదైనా సరే నిరాకార ధ్యానం అవుతుంది. ఈ భాగంలో, సాకార ప్రత్యేక ధ్యాన రూపాలలో ఒక్కొక్కటి వివరించబడతాయి మరియు నిరాకార ప్రత్యేక ధ్యాన రూపాలలో ఒక్కొక్కటి ఆరవ భాగంలో వివరించబడతాయి.

Para 230.3
Special advantages of personal meditation
Personal meditation has some clear advantages over impersonal meditation. For beginners, personal meditation is easy and attended with joy, while impersonal meditation is often found dry and difficult unless one has a special aptitude for it. Moreover, forms of impersonal meditation are mostly

disciplines for the mind or the intellect, whereas the forms of personal meditation are not only disciplines for the mind or the intellect but also draw out the heart. In spiritual Perfection the mind and the heart have to be fully developed and balanced. Therefore personal meditation, which helps the development and balancing of the mind and heart, has special importance. Impersonal meditation is especially fruitful and effective when the aspirant has been duly prepared through forms of personal meditation.

సాకార ధ్యానం యొక్క ప్రత్యేక ప్రయోజనాలు

సాకార ధ్యానం, నిరాకార ధ్యానం కంటే కొన్ని స్పష్టమైన ప్రయోజనాలు కలిగి ఉంటుంది. ఆరంభకులకు, సాకార ధ్యానం సులువుగాను మరియు ఉల్లాసభరితంగాను ఉంటుంది. అదే నిరాకార ధ్యానం అయితే, దాని పట్ల ఒకనికి ప్రత్యేక అభిరుచి ఉంటే తప్ప, తరచూ నిస్సారంగాను మరియు కఠినంగాను ఉంటుంది. అంతేకాకుండా, నిరాకార ధ్యాన రూపాలు చాలావరకు మనస్సుకు లేదా బుద్దికి అభ్యాసం కాగా, సాకార ధ్యానం మనస్సుకు లేదా బుద్దికి అభ్యాసంగానే కాకుండా, హృదయాన్ని కూడా వెలికి తీస్తాయి. 'ఆధ్యాత్మిక సంపూర్ణత'లో మనస్సు మరియు హృదయం పూర్తిగా అభివృద్ధి చెందాలి మరియు సమతుల్యం చేయబడాలి. అందుచేత, మనస్సు మరియు హృదయం యొక్క అభివృద్దికి మరియు సమతుల్యతకు సహాయపడే సాకార ధ్యానానికి ప్రత్యేక ప్రాముఖ్యత ఉంది. సాధకుడు సాకార ధ్యాన రూపాలతో తగిన సన్నద్ధతను పొందినప్పుడు మాత్రమే, నిరాకార ధ్యానం ఫలవంతం గాను మరియు కార్యసాధకంగాను ఉంటుంది.

Para 230.4

Meditation on the spiritually perfect

Personal meditation is directed toward those who are spiritually perfect. Just as a man who admires the character of Napoleon and constantly thinks about him has a tendency to become like him, an aspirant who admires one who is spiritually perfect and constantly thinks about him has a tendency to become spiritually perfect. A suitable object for personal meditation is a living or past Perfect Master or the Avatar. It is important that the object of meditation be spiritually perfect. If the person selected for meditation happens to be spiritually imperfect, there is every chance of his frailties percolating into the mind of the aspirant who meditates upon him. If the person selected for meditation is spiritually perfect, however, the aspirant has taken to a safe and sure path.

ఆధ్యాత్మిక పరిపూర్ణుని మీద చేసే ధ్యానం

సాకార ధ్యానం, 'ఆధ్యాత్మిక పరిపూర్ణతను సాధించిన వారిని ధ్యాన వస్తువుగా పరిగణించి' అతని వైపుకే నిర్దేశింపడుతుంది. నెపోలియన్ వ్యక్తిత్వాన్ని ఇష్టపడే ఒక వ్యక్తి, ఎలా అయితే నిరంతరం అతని గురించే ఆలోచిస్తూ అతని లాగానే మారిపోవాలనే ప్రవృతిని కలిగి ఉంటాడో, అలాగే ఆధ్యాత్మికంగా పరిపూర్ణుడైన ఒక వ్యక్తిని ఇష్టపడే మరియు నిరంతరం ఆ వ్యక్తి గురించే ఆలోచించే ఒక సాధకుడు, ఆధ్యాత్మికంగా పరిపూర్ణుడయ్యే ప్రవృతిని కలిగి ఉంటాడు. సాకార ధ్యానానికి అనుకూలమైన ధ్యాన వస్తువు సజీవుడైన లేదా గతించిన సద్గురువు లేదా అవతారుడు. ధ్యాన వస్తువు ఆధ్యాత్మిక పరిపూర్ణుడై ఉండడం ముఖ్యం. ధ్యానానికి ఎంపికైన వ్యక్తి గనుక ఆధ్యాత్మికంగా అపరిపూర్ణుడైతే, ధ్యానం చేసే సాధకుని మనస్సులోనికి అతని బలహీనతలు స్రవించే అవకాశం ఎక్కువగా ఉంటుంది. అయితే, ధ్యానం చేయడానికి ఎంపికైన వ్యక్తి ఆధ్యాత్మికంగా పరిపూర్ణుడైనప్పుడు, సాధకుడు సురక్షితమైన మరియు కచ్చితమైన మార్గాన్నిఎంచుకొన్నట్టు లెక్క.

Para 231.1

Meditation on divine qualities of Master

Personal meditation often begins with the admiration an aspirant feels spontaneously for some divine quality that he sees in a Master. By allowing the mind to dwell upon the divine qualities expressed in the life of the Master, the aspirant imbibes them into his own being. Ultimately, the Master is beyond all qualities- good and bad. He is not bound by them. The qualities he exhibits, while interacting with life around him, are all different aspects of divinity in action; and the expression of divinity, through these qualities, becomes a medium for helping those who are appreciatively responsive to them.

గురువు యొక్క దైవీ గుణాల మీద ధ్యానం

ఒక సాధకుడు ఒక గురువులో తాను చూసిన ఏదేని ఒక దైవీగుణం పట్ల, అప్రయత్నంగా ప్రశంసాభావాన్ని అనుభూతి చెందడంతో సాకార ధ్యానం ప్రారంభమౌతుంది. ఒక గురువు జీవితంలో వ్యక్తం చేయబడిన దైవీ గుణాల మీద మనస్సును లగ్నం చేస్తే, సాధకుడు అవే దైవీ గుణాలను తాను కూడా ఒంట బట్టించుకొంటాడు. అంతిమంగా, గురువు మంచి మరియు చెడు మొదలగు అన్ని లక్షణాలకు అతీతంగా ఉంటాడు. అతడు వాటికి బందీ కాడు. తన చుట్టూ ఉన్న జీవులతో ప్రతిస్పందించేటప్పుడు, గురువు ప్రదర్శించే లక్షణాలన్నీ, 'క్రియాశీలమైన దైవత్వం' చూపించే విభిన్న అంశాలే; 'ఈ లక్షణాల ద్వారా దైవం వ్యక్తీకరణ కావడం అనేది' ప్రశంసాపూర్వకంగా స్పందించే వారికి ఇవి(దైవీ లక్షణాలు) వాహకాలుగా మారి సహాయపడతాయి.

Para 231.2

Appreciation of the divinity perceived in the Master gives rise to forms of meditation in which the aspirant constantly and strenuously thinks of the Master as being an embodiment of qualities like universal love or complete detachment, egolessness or steadfastness, infinite knowledge or selfless action. Sometimes the mind may dwell upon such separate qualities or may dwell upon combined qualities that reveal their interrelatedness. This form of meditation is very valuable when it is spontaneous. It then leads to a greater understanding of the Master and gradually remolds the aspirant into a likeness of the Master, thus contributing toward his self-preparation for the realization of the Truth.

'గురువులో కనుగొనబడిన దైవత్వాన్ని గుర్తించడం' అనేది అనేక ధ్యాన రూపాల పుట్టుకకు కారణమౌతుంది. ఈ ధ్యాన రూపాలలో సాధకుడు, నిరంతరం పట్టుదలతో గురువు గురించే ఆలోచిస్తూ ఉంటాడు. తన గురువును 'విశ్వప్రేమ లేదా సంపూర్ణ నిస్సంగత్వం, అహంకారరాహిత్యం, లేదా స్థిరత్వం, అనంత జ్ఞానం లేదా నిస్వార్థ సేవ' వంటి లక్షణాలు మూర్తీభవించిన ఒక స్వరూపంగా సాధకుడు భావిస్తాడు. మనస్సు కొన్నిసార్లు అటువంటి ప్రత్యేక లక్షణాల మీద, మరికొన్ని సార్లు విడదీయ లేనంతగా పెనవేసుకొన్న మిశ్రమ లక్షణాలమీద ధ్యానను నిలుపుతుంది. ఈ ధ్యాన రూపం గనుక అప్రయత్నంగా జనించినప్పుడు, అది చాలా విలువైనదౌతుంది. అప్పుడది, గురువు గురించిన మరింత గొప్ప అవగాహనకు దారి తీస్తుంది, మరియు క్రమక్రమంగా సాధకుణ్ణి 'గురువు పోలికలో' మలుస్తుంది. ఆ విధంగా, సత్యానుభవాన్ని సాకారం చేసుకోడానికి స్వయం సంసిద్ధతను పొందడానికి దోహదపడుతుంది.

Para 231.3

Concentration on form of the Master

Dwelling upon the qualities of the Master often facilitates concentration on the form of the Master. In this type of meditation, the aspirant is aware of the spiritual Perfection of the Master; and he spontaneously fixes his attention upon the form of the Master, without analyzing his spiritual Perfection into any of its component qualities. However, though these qualities are not separately revived in the mind, all that the aspirant may have understood of them (through the preparatory

meditation concerned with the diverse qualities of the Master) constitutes the implicit background of such one-pointed concentration and contributes toward its efficacy and value. This form of meditation involves complete identification of the Master with the spiritual ideal.

గురువు యొక్క రూపం మీద ఏకాగ్రతను నిలపడం

గురువు యొక్క గుణాల మీద ధ్యాసను నిలపడం అనేది తరచుగా గురువు యొక్క రూపం మీద ఏకాగ్రత నిలపడానికి దోహదపడుతుంది. ఈ రకమైన ధ్యానంలో సాధకునికి గురువు యొక్క ఆధ్యాత్మిక సంపూర్ణత్వం గురించి ఎరుక ఉంటుంది. గురువు యొక్క ఆధ్యాత్మిక సంపూర్ణత్వం యొక్క లక్షణాలను విడివిడిగా విశ్లేషించనక్కరలేకుండా, అప్రయత్నపూర్వకంగా అతని దృష్టిని గురువు మీద కేంద్రీకరిస్తాడు. అయితే, ఈ లక్షణాలు మనస్సులో విడిగా పునరుద్ధరింపబడనప్పటికీ, సాధకుడు వాటి గురించి అర్థం చేసుకొన్నదంతా(గురువు యొక్క భిన్న లక్షణాలకు సంబంధించిన సన్నాహక ధ్యానం ద్వారా), ఆ ఏకాగ్రతకు నిస్సందేహమైన నేపథ్యంగా ఉండి దాని కార్యసాధకతకు, విలువను పెంచడానికి దోహదపడుతుంది. ఈ ధ్యాన రూపంలో ఆధ్యాత్మిక ఆదర్శంతో గురువు తాదాత్మ్యం చెందడం ఇమిడి ఉంటుంది.

Page_232

Para 232.1

Meditation of the heart

Complete identification of the Master with the spiritual ideal is responsible for removing such barriers as might exist between the aspirant and the Master. This gives rise to the release of unrestrained love for the Master and leads to the meditation of the heart, which consists in constant thinking about the Master with an uninterrupted flow of limitless love. Such love annihilates the illusion of separateness, which seems to divide the aspirant from the Master; and it has in it a spontaneity that is virtually without parallel in other forms of meditation. In its final stages, meditation of the heart is accompanied by unbounded joy and utter forgetfulness of self.

హృదయంతో చేసే ధ్యానం

'ఆధ్యాత్మిక ఆదర్శం స్థానంలో గురువును ఉంచడం' అనేది, సాధకునికి, గురువుకు మధ్య ఏవైనా అడ్డంకులు ఉన్నట్లయితే, వాటిని తొలగించడానికి కారణమౌతుంది. ఇది గురువు పట్ల ప్రేమ నిరంతరాయంగా పెల్లుబికేటట్లు చేస్తుంది, మరియు హృదయ ధ్యానానికి దారి తీస్తుంది కూడా. ఈ హృదయ ధ్యానంలో, అవాంతరాల్లేని అపరిమిత ప్రేమ ప్రవాహంతో గురువు గురించిన నిరంతర చింతన ఉంటుంది. అటువంటి ప్రేమ 'గురువును, సాధకుణ్ణి వేరు చేసినట్టు కనిపించే వేర్పాటుతనం అనే భ్రాంతిని' నిర్మూలిస్తుంది; మరియు మరే ఇతర ధ్యాన రూపాలలోను లేనట్టి 'అప్రయత్నత' ఈ ధ్యాన రూపంలో ఉంటుంది. హృదయ ధ్యానాన్ని, దాని చివరి దశలో, 'అపరిమితమైన ఆనందం మరియు తనను తాను పూర్తిగా మర్చి పోవడం' అనేవి అనుసరిస్తాయి.

Para 232.2

Modes of meditation of action

Love for the Master leads to increasing identification with the Master, so that the aspirant desires to live in and for the Master and not for his own narrow self. This leads to the meditation of action. The initial modes of the meditation of action usually take the following forms: (1) The aspirant mentally offers the Master all that is in him, thus renouncing all that is good or evil in him. This frees him from the good as well as the bad ingredients of the ego and helps him not only in transcending these opposites but also in finding a lasting and true integration with the Master. (2) The aspirant volunteers himself in the service of the Master or his cause. Doing work for the Master in the spirit of selfless

service is as good as meditation. (3) The aspirant does not allow the ego to feed upon any of his actions-small or great, good or bad. He does not think, “I do this,” but on the contrary systematically develops the thought that through him the Master is really doing all that he does.

కర్మ ద్వారా చేసే ధ్యానంలో ఉండే విధానాలు

గురువు పట్ల ప్రేమ, గురువుతో తాదాత్మ్యత మరింత పెరగడానికి దారితీస్తుంది. తద్వారా, సాధకుడు తన స్వీయ సంకుచిత ”నేను కోసం” కాకుండా, గురువులో మరియు గురువు కోసమే జీవించాలని కోరుకుంటాడు. ఇదే, కర్మ ద్వారా చేసే ధ్యానానికి దారి తీస్తుంది. కర్మ ద్వారా చేసే ధ్యానం, ప్రారంభంలో సాధారణంగా, ఈ క్రింది రూపాలలో ఉంటుంది: (1) సాధకుడు తనలో ఉన్న సమస్తాన్ని గురువుకు మానసికంగా అర్పిస్తాడు; ఆ విధంగా, సాధకుడు తనలో ఉన్న మొత్తం మంచిని లేదా చెడును సన్యసిస్తాడు. ఇది అతని అహానికి చెందిన మంచి అలాగే చెడు అనే వస్తుగత అంశాలనుండి బంధ విముక్తుణ్ణి చేస్తుంది, మరియు అతడు పరస్పర వ్యతిరేకాలను అధిగమించేలా సహాయపడుతుంది. అంతేకాకుండా, గురువుతో శాశ్వతమైన మరియు నిజమైన విలీనానికి మార్గం కనుగొనడానికి సహాయ పడుతుంది కూడా. 2) సాధకుడు గురువు సేవలో లేదా అతని పనికోసం స్వచ్ఛందంగా ముందుకు వస్తాడు. నిస్వార్థసేవా స్ఫూర్తితో గురువు కోసం పని చేయడం కూడా ధ్యానం వంటిదే. 3) సాధకుడు, తన కర్మలు – చిన్నవైనా, పెద్దవైనా- అహాన్ని పోషించడాన్ని అనుమతించడు. “నేను చేస్తున్నాను” అని అతనెప్పుడూ ఆలోచించడు. దానికి భిన్నంగా, ‘తన ద్వారా గురువే నిజంగా తాను చేస్తున్నదంతా చేస్తున్నాడు’ అనే ఆలోచనను క్రమంగా పెంచుకొంటాడు.

Para 232.3

For example, when he looks, he thinks, “The Master is looking”; when he eats, he thinks, “The Master is eating”; when he sleeps, he thinks, “The Master is sleeping”; when he drives a car, he thinks, “The Master is driving the car.” Even when he may happen to do something wrong, he thinks, “The Master is doing this.” Thus he completely relinquishes all agency for his actions, and all that is done by him is brought into direct reference to the Master. This automatically and necessarily involves and entails determination of each action in the light of the spiritual ideal as seen in the Master.

ఉదాహరణకు, అతను చూస్తునప్పుడు, “గురువే చూస్తున్నాడు” అనుకొంటాడు; అతను తింటున్నప్పుడు “గురువే తింటున్నాడు” అనుకొంటాడు; అతను నిద్రపోతున్నప్పుడు “గురువే నిద్రపోతున్నాడు” అనుకొంటాడు; అతను కారు నడుపుతున్నప్పుడు, “గురువే కారును నడుపుతున్నాడు” అనుకొంటాడు. ఎప్పుడైనా అతడు తప్పు చేయడం సంభవించినా, గురువే ‘ఆ తప్పు చేస్తున్నాడు” అనుకొంటాడు. ఆ విధంగా, అతడు తన చర్యలకు కర్తృత్వాన్ని పూర్తిగా త్యజిస్తాడు, మరియు అతను చేసే ప్రతి కర్మనూ, గురువు యొక్క ప్రత్యక్ష ప్రస్తావన క్రిందికి తీసుకొస్తాడు. ‘అతని ప్రతి చర్య గురువులో అతడు చూసిన ఆధ్యాత్మిక ఆదర్శం యొక్క వెలుగులో నిర్ణయింపబడడం’ అనేది దీనిలో సహజంగాను మరియు ఆవశ్యకంగాను, ఇమిడి ఉంటుంది.

Page_233

Para 233.1

Four forms of personal meditation represent ascending stages

The four forms of personal meditation on the Master represent four main ascending stages: (1) perceiving the spiritual ideal in the Master, (2) concentrating upon the Master as an embodiment of the spiritual ideal, (3) loving the Master as a manifestation of the spiritual ideal, and (4) expressing the spiritual ideal, perceived in the Master, in one’s own life. Personal meditation on the Master, in its

different forms, ultimately contributes toward, the release of the creative life of spiritual fulfillment. Meditation on the Master is a meditation on the living ideal and not on the bare conception of Perfection. Therefore it generates that dynamic power that eventually enables the aspirant to bridge the gulf between theory and practice, and unify the spiritual ideal with everyday activity in his own life. To live a life inspired and illumined by the spiritual ideal, as embodied in the Master, is the culmination of all the forms of personal meditation.

సాకార ధ్యానం యొక్క నాలుగు రూపాలు క్రమంగా పెరుగుతూ పోయే దశలను సూచిస్తాయి

గురువుపై ధ్యాస నిలిపే నాలుగు రకాల సాకార ధ్యాన రూపాలు, నాలుగు ప్రధానమైన ఆరోహణ దశలను సూచిస్తాయి.1) ఆధ్యాత్మిక ఆదర్శాన్ని గురువులో చూడడం 2) గురువును మూర్తీభవించిన ఆధ్యాత్మిక ఆదర్శంగా ఎంచి, ఆయన మీద ఏకాగ్రతను నిలపడం 3) గురువును, ఆధ్యాత్మిక ఆదర్శానికి ఒక వ్యక్తీకరణగా భావించి ఆయనను ప్రేమించడం 4) గురువులో చూసిన ఆధ్యాత్మిక ఆదర్శాన్ని, సాధకుని జీవితంలో ఆచరించి చూపడం. గురువుపై చేసే 'భిన్న రూపాలలో ఉండే సాకార ధ్యానం', చివరకు ఆధ్యాత్మిక సాఫల్యత అనే 'సృజనాత్మక జీవితాన్ని' విడుదల చేయడానికి దోహద పడుతుంది. గురువుపై చేసే ధ్యానం సజీవ ఆదర్శంపై చేసే ధ్యానమే గాని, కేవలం పరిపూర్ణత్వం యొక్క వట్టి భావనపై చేసే ధ్యానం కాదు. అందువలన, ఇది ఎట్టకేలకు, సిద్ధాంతానికి మరియు ఆచరణకు మధ్య గల అంతరాన్ని పూడ్చగలిగేది మరియు ఆధ్యాత్మిక ఆదర్శాన్ని అతని స్వీయ జీవితం లోని దైనందిన కార్యకలాపాలతో ఏకం చేసేది అయిన ఒక క్రియాశీల శక్తిని సాధకునిలో జనింపజేస్తుంది. గురువులో మూర్తీభవించినట్టుగా, 'ఆధ్యాత్మిక ఆదర్శం ద్వారా ప్రేరణను పొంది, మరియు ప్రకాశ వంతం చేయబడిన జీవితాన్ని జీవించడమే' అన్ని సాకార ధ్యాన రూపాలకు పరాకాష్ట అవుతుంది.

The Types of Meditation: Part VI

ధ్యానంలో రకాలు: భాగం VI

Specialized Meditations That Are Impersonal

నిరాకార (వ్యక్తికి సంబంధించని) ప్రత్యేక ధ్యానాలు

Page_234

Para 234.1

Distinction between personal and impersonal meditation

Part V was devoted to explanatory comments on those specialized meditations that are personal. This Part will be devoted to those specialized meditations that are impersonal. It might be recalled that meditation is personal when it is concerned with a person, and impersonal when it is concerned with aspects of personality or something that falls outside the range of human personality, as it is commonly understood. In the Table of Enumerative Classification given in Part V, the first four forms of meditation are personal and the remaining eight forms are impersonal. Like the forms of personal meditation, the forms of impersonal meditation also individually deserve separate explanatory comments.

సాకార ధ్యానానికీ మరియు నిరాకార ధ్యానానికీ మధ్య గల వ్యత్యాసం

ఐదవ భాగం, ప్రత్యేక సాకార ధ్యానాల గురించిన వివరణాత్మకమైన వ్యాఖ్యలకు కేటాయించబడింది. ఈ భాగం ప్రత్యేక నిరాకార

ధ్యానాల గురించి కేటాయించబడుతుంది. ధ్యానం 'ఒక వ్యక్తికి సంబంధించినది' అయినప్పుడు దానిని సాకార ధ్యానమని, మరియు 'వ్యక్తిత్వపు అంశాలకు గాని (గుణాల మీద గాని) లేదా మానవ వ్యక్తిత్వ పరిధికి ఆవల ఉండే దేనికైనా సంబంధించినది' అయినప్పుడు దానిని నిరాకార ధ్యానమని అంటారని మనం గుర్తుంచుకోవచ్చును. ఐదవ భాగంలో ఇచ్చిన వర్గీకరణ యొక్క గణన పట్టికలోని మొదటి నాలుగు 'సాకార ధ్యాన రూపాలు'; మిగిలిన ఎనిమిది రకాలు 'నిరాకార ధ్యాన రూపాలు'. సాకార ధ్యాన రూపాల వలెనే , నిరాకార ధ్యాన రూపాలు కూడా ప్రత్యేకంగా వివరణాత్మక వ్యాఖ్యలకు అర్హమైనవే.

Para 234.2

Meditation on all forms of life

Man's attention has a tendency to be riveted on his own body or on other forms independent of the spirit they manifest. This leads to illusions, entanglements, and other complications. Hence arises the need for a type of meditation that will enable the aspirant to develop a proper perspective concerning the real status and meaning of the numerous forms, and to cultivate a right attitude toward them. This type of meditation aids disentanglement from the world of creation and furthers cultivation of the highest type of universal love, which regards the whole of humanity and all living creatures as members of an indivisible whole.

జీవ రూపాలన్నింటి మీద చేసే ధ్యానం

తన శరీరం మీద గాని లేదా ఇతర జీవ రూపాల మీద గాని – అవి వ్యక్త పరిచే వేర్పాటు భావంతో సంబంధం లేకుండా —– తీవ్రంగా లగ్నమై ఉండే ప్రవృత్తి మానవుని దృష్టికుంటుంది. ఇది భ్రాంతులకు, చిక్కులకు మరియు ఇతర సంక్లిష్టతలకు దారి తీస్తుంది. కనుక, సాధకుడు అసంఖ్యాకమైన రూపాల నిజ హోదా(స్థాయిని)కు, అర్థానికీ సంబంధించిన సరైన దృక్పథాన్ని అభివృద్ధి చేసుకోడానికీ, మరియు వాటి పట్ల సరైన మనోవైఖరిని పెంపొందించుకోడానికీ దోహదపడే ధ్యానరకం అవసరమౌతుంది. ఈ రకమైన ధ్యానం, సృష్టింపబడిన ప్రపంచం యొక్క చిక్కుల నుండి బయటపడేలా చేస్తుంది, మరియు యావత్ మానవాళినీ, అలాగే సకల జీవరాశులనూ విడదీయలేని 'ఒక మొత్తం'లో సభ్యులుగా పరిగణించే అత్యున్నత శ్రేణికి చెందిన విశ్వ ప్రేమను పెంపొందించుకోడానికి కూడా సహాయ పడుతుంది.

Page_235

Para 235.1

Meditation regarding one's body

But the type of meditation concerned with the numerous forms of manifested life remains incomplete unless it is supplemented by another type of meditation that is concerned with one's own body. One's own body— Gross, subtle, or mental—is, like the bodies of others, a form of the one all-pervading life. Nonetheless, consciousness is fixed on one's own bodies by an attachment so deep that it identifies itself with them. Continued thoughts of detachment concerning one's own body help emancipation of consciousness and the dawn of true Self-knowledge. Meditation of this type is very fruitful for the aspirant. The gross, subtle, and mental bodies are all then regarded as cloaks that one can put on or off.

ఒకని శరీరానికి సంబంధించిన ధ్యానం

కాని, అసంఖ్యాకమైన వ్యక్త జీవరూపాలకు సంబంధించిన ధ్యానరూపానికి, ఒకని స్వీయ శరీరానికి సంబంధించిన మరొక రకమైన ధ్యానం అనుబంధంగా ఉండకపోయినట్లయితే, అది అసంపూర్ణమౌతుంది. ఒకని శరీరం—– స్థూల, సూక్ష్మ, మానసిక

శరీరం ఏదైనా కానీ—— మిగిలిన అన్ని శరీరాల వలే, అంతటా వ్యాపించిన జీవం యొక్క రూపమే. అయినప్పటికీ, చైతన్యం ఒకని స్వీయ శరీరాలమీదే లగ్నమై ఉంటుంది. అది ఎంత గాఢమైన అనుబంధం కలిగి ఉంటుందంటే, చైతన్యం ఆ శరీరాలతోనే తాదాత్మ్యం చెందుతుంది. స్వీయ శరీరానికి సంబంధించి నిస్సంగత్వంతో కూడిన నిరంతర ఆలోచనలు, చైతన్యం ఒకని స్వీయ శరీరాల నుండి విముక్తి పొందడానికి మరియు నిజమైన స్వస్వరూప జ్ఞానం ఉదయించడానికి సహకరిస్తాయి. సాధకునికి ఈ రకమైన ధ్యానం చాల ఫలవంతమౌతుంది. ఈ ధ్యానరూపంలో స్థూల, సూక్ష్మ, మానసిక శరీరాలన్నీ, ఒకడు ధరించగల మరియు విడిచివేయగల దుస్తులుగానే పరిగణింపబడుతాయి.

Para 235.2

Meditation on formless and infinite aspect of God

The type of meditation concerned with the numerous forms of manifested life and the type of meditation concerned with one's own bodies are both preparations for the form of impersonal meditation in which an effort is made to withdraw consciousness from all the numerous forms of manifested life, including one's own bodies, and consciousness is centered on the formless and infinite aspect of God. In the initial phases, this form of impersonal meditation has to avail itself of some symbols of infinity. It is actually more helpful to start with some image that suggests and signifies infinity than the abstract idea of infinity. The mind may be made steady on an image of sky, ocean, or vast emptiness; but once a particular image is chosen, the aspirant should stick to it throughout the period of meditation and not allow it to be replaced by another image.

'భగవంతుని నిరాకార తత్వం మీద' మరియు 'అనంత తత్వం మీద' చేసే ధ్యానం

అసంఖ్యాకమైన వ్యక్త జీవరూపాలకు సంబంధించిన ధ్యానం మరియు స్వీయ శరీరానికి సంబంధించిన ధ్యానం—— ఈ రెండూ కూడా నిరాకార ధ్యానం వైపుకు సాగే సన్నహకాలే. ఈ ధ్యాన రూపాలలో, అసంఖ్యాకమైన వ్యక్త జీవ రూపాల నుండి మరియు స్వీయ శరీరం నుండి చైతన్యాన్ని ఉపసంహరించే ప్రయత్నం జరుగుతుంది. అంతేగాక, చైతన్యం భగవంతుని నిరాకార అంశ మీద మరియు అనంత అంశ మీద కేంద్రీకృతమౌతుంది. ప్రారంభదశల్లో, ఈ నిరాకార ధ్యాన రూపం, అనంతతకు చెందిన కొన్ని చిహ్నాలను ఉపయోగించుకోవాల్సి ఉంటుంది. వాస్తవానికి, అనంతత గురించి అస్పష్టమైన అభిప్రాయం కలిగి ఉండే కంటే, అనంతతను సూచించే ఏదైనా ఒక రూపంతో ధ్యానం ప్రారంభిస్తే, అది మరింత సహాయకారిగా ఉంటుంది. మనస్సును ఆకాశం మీద గాని, సముద్రం మీద గాని లేదా విస్తారమైన శూన్యం మీదగాని నిలకడగా లగ్నం చేయవచ్చును; కాని, ఒక ప్రత్యేకమైన రూపాన్ని ఎంచుకొన్న తరువాత, సాధకుడు మొత్తం ధ్యాన సమయమంతా ఆ ప్రత్యేక రూపానికే కట్టుబడి ఉండాలి, మరే ఇతర రూపం దాని స్థానాన్ని ఆక్రమించడానికి అనుమతించకూడదు.

Para 235.3

From these symbols of infinity, complete and unlimited emptiness is difficult to imagine; however, the best symbol is that which one can most successfully bring before one's mind. Even when unlimited emptiness is used to signify infinity, in this form of meditation the aspirant is not supposed to arrive at complete blankness of mind. Such blankness involves the cessation of all mental activity and having absolutely no thoughts or ideas; but in this form of meditation the mind tries to understand and realize the formless and infinite aspect of God by means of a significant symbol.

'అనంతత యొక్క ఈ చిహ్నాలతో' సంపూర్ణమైన మరియు అపరిమితమైన శూన్యాన్ని ఊహించడం చాలా కష్టమైనదే; అయితే, ఒకని మనో ఫలకం ముందుకు 'విజయవంతంగా తీసుకురాగలిగే చిహ్నమే' అటువంటి ధ్యానరూపానికి అత్యంత ఉత్తమమైనది.

అనంతతను సూచించడానికి అపరిమితమైన శూన్యాన్ని ఉపయోగించినప్పటికీ, ఈ ధ్యానరూపంలో సాధకుడు, మనస్సు యొక్క సంపూర్ణ శూన్యతను చేరుకొంటాడని భావించలేము. అటువంటి శూన్యతలో 'అన్ని రకాల మానసిక కార్యకలాపాలూ' నిలిచిపోవడం' మరియు 'ఎలాంటి ఆలోచనలు గాని, భావాలు గాని రాకుండా ఉండడం' ఉంటాయి. కాని ఇటువంటి ధ్యాన రూపంలో, మనస్సు ఒక విశేషమైన చిహ్నం ద్వారా భగవంతుని నిరాకార మరియు అనంత అంశను అవగాహన చేసుకోడానికి మరియు అనుభవపూర్వకంగా తెలుసుకోడానికి ప్రయత్నిస్తుంది.

Page_236

Para 236.1

Picturing infinity as being within

There is an important variation of this impersonal form of meditation. In it the infinity one imagines is not mentally externalized as if it were an unlimited stretch of something outside the aspirant. It is more helpful to picture infinity as within the aspirant. After picturing infinity within, the aspirant should give himself the strong suggestion of his identity with infinity by mentally repeating, "I am as infinite as the sky within" or "I am as infinite as the ocean within" or "I am as infinite as the emptiness within." It may be even more helpful to use the bare formula "I am the Infinite within" and, while mentally repeating this formula, to grasp and realize the significance of infinity through the image that has been chosen. It is not necessary to repeat the formula in so many words; it is enough to cling to the thought expressed in the formula.

అనంతత ఒకని లోపలే ఉన్నట్టుగా చిత్రించుకోవడం

ఈ నిరాకార ధ్యాన రూపానికి ఒక ముఖ్యమైన రూపాంతరం కూడా ఉంది. దానిలో, ఒకడు ఊహించే అనంతత, సాధకునికి వెలుపల ఉండే అంతులేని విస్తారత లాగ, మానసికంగా బహిర్గతమవ్వదు. అనంతతను సాధకుని లోపలే ఉన్నట్టుగా చిత్రించుకోవడం చాలా సహాయకారిగా ఉంటుంది. సాధకుడు, అలా అనంతతను తన లోపల ఉన్నట్టుగానే చిత్రీకరించుకొన్న తర్వాత, అనంతతతో తన తాదాత్మ్యతకు సంబంధించి "నేను నాలో ఉన్న ఆకాశమంత అనంతమైన వాడను" లేదా " నేను నాలో ఉన్న సాగరమంత అనంతమైన వాడిని " లేదా " నేను నాలో ఉన్న శూన్యమంత అనంతమైన వాడిని" అని మానసిక పునశ్చరణ ద్వారా తనకు తాను బలమైన సూచనలు ఇచ్చుకోవాలి. "నాలో ఉన్న అనంతత నేనే" అనే అచ్ఛమైన సూత్రాన్ని ఉపయోగించడం అనేది, 'ఈ సూత్రాన్ని మానసికంగా పునశ్చరణ చేస్తున్నప్పుడు, ఎంచుకొన్న రూపం ద్వారా అనంతత యొక్క ప్రాముఖ్యతను గ్రహించడానికి, తెలుసుకోడానికి' మరింత సహాయకారిగా ఉండవచ్చును. ఈ సూత్రాన్ని ఎక్కువ పదాలలో వల్లించవలసిన అవసరం లేదు; సూత్రంలో వ్యక్తం చేయబడిన ఆలోచనను అంటిపెట్టుకుని ఉంటే సరిపోతుంది.

Para 236.2

The "I am infinite" meditation may lead to a merging of the aspirant into the formless and infinite aspect of God. Some aspirants merge so completely that even if swarms of mosquitoes surround them, they do not hear them. Other aspirants might become restless or easily disturbed. They should not keep worrying about lack of success in meditation but should tenaciously persist whether they experience merging or not. A relaxed position is helpful for merging. The final merging, however, is impossible except through the help of a Perfect Master.

"నేను అనంతుణ్ణి" అనే ధ్యానం సాధకుణ్ణి భగవంతుని నిరాకార, అనంత అంశలో విలీనం చేయడానికి దారి తీస్తుంది. కొంతమంది సాధకులు ఎంత పరిపూర్ణంగా విలీనమౌపోతారంటే, దోమల గుంపు వారిని చుట్టుముట్టినా కూడా అది వారికి

వినిపించదు. ఇతర సాధకులు అశాంతికి గురికావచ్చును లేదా సులభంగా కలతకు గురి కావచ్చును. ధ్యానంలో విజయం సాధించలేకపోయినందుకు వారు ఆందోళన చెందకూడదు. వారు విలీనం సాధించినా, లేకపోయినా తమ ప్రయత్నాన్ని పట్టు విడువకుండా కొనసాగించాలి. ప్రశాంత భంగిమ అలా విలీనం కావడానికి సహాయపడుతుంది. అయితే, అంతిమ విలీనం మాత్రం సద్గురువు సహాయం ద్వారా తప్ప సాధ్యం కాదు.

Para 236.3

Quest for agent of action

The forms of meditation thus far explained are predominantly concerned with the impersonal objects of experience, but some impersonal forms of meditation are concerned with the subject of experience. One such important form of meditation consists in ceaselessly pressing the query “Who is it that does all these things?” The aspirant finds himself thinking “I sleep, walk, eat, and talk , “I see, hear, touch, taste, and smell”; “I think, feel, and desire”; and so forth. The searching question this form of meditation is concerned with is, Who is this “I”? The soul does not experience any of these things. The soul does not sleep, walk, eat, or talk; see, hear, touch, taste, or smell; think, feel, or desire. Who then is the agent? The source of all these activities has to be discovered, and the mystery of all life has to be explained.

కర్మ యొక్క కర్త గురించిన అన్వేషణ (అన్ని కర్మలనూ చేసే కర్తను అన్వేషించడం)

ఇప్పటి వరకు వివరింపబడిన ధ్యాన రూపాలు ప్రధానంగా, అనుభవం యొక్క నిరాకార అంశాలకు సంభందించినవి. కాని, కొన్ని నిరాకార ధ్యాన రూపాలు అనుభవం యొక్క కర్తకు సంభందించినవి అయి ఉంటాయి. “ఈ పనులన్నింటినీ చేసేది ఎవరు?” అని నిరంతరంగానూ మరియు తీవ్రంగాను ప్రశ్నించడానికి సంబంధించినదే, అటువంటి ధ్యాన రూపాలలో ముఖ్యమైన ఒకటి. “నేను నిద్ర పోతున్నాను, నేను నడుస్తున్నాను, నేను తింటున్నాను, నేను మాట్లాడుతున్నాను; నేను చూస్తున్నాను, నేను వింటున్నాను, నేను తాకుతున్నాను, నేను రుచి చూస్తున్నాను, నేను వాసన చూస్తున్నాను” అని సాధకుడు అనుకొంటాడు. అయితే, “ఈ నేను ఎవరు?“ అనే శోధనతో కూడిన ప్రశ్నకు సంబంధించినదే ఈ ధ్యానరూపం. ఆత్మ నిజానికి, పై విషయాలలో దేనినీ అనుభవించదు. అనగా, ఆత్మ నిద్రపోదు, నడవదు, తినదు, లేదా మాట్లాడదు, చూడదు, వినదు, తాకదు, రుచి చూడదు , లేదా వాసన చూడదు ; ఆలోచించదు, భావించదు లేదా కోరదు. మరి దీనికి కర్త (చేసేది) ఎవరు? ఈ కార్యకలాపాలన్నిటి మూలాన్ని కనుక్కోవాలి, జీవితం యొక్క రహస్యాన్ని ఛేదించాలి.

Page_237

Para 237.1

There is a power that does all these things, and one must know oneself to be different from the power and be able to use it with detachment. The aspirant thinks that he walks; it is really his body that walks. The aspirant thinks that he sees, hears, thinks, feels, or desires; it is really his mind that does all these things through some convenient medium. As soul, the aspirant is everywhere and really does nothing. But it is not enough to think that, as soul, he is everywhere and really does nothing. He must know this.

ఈ పనులన్నింటినీ చేసే శక్తి ఒకటుంది. ‘ఆ శక్తి నుండి తాను వేరని’ ప్రతి సాధకుడూ తెలుసుకోవాలి మరియు ఆ శక్తిని నిస్సంగ భావంతో ఉపయోగించుకో గలగాలి. సాధకుడు ‘తాను నడుస్తున్నాను’ అనుకొన్నప్పుడు, నిజానికి నడిచేది అతని శరీరం మాత్రమే. అలాగే సాధకుడు “తాను చూస్తున్నాను, వింటున్నాను, ఆలోచిస్తున్నాను, అనుభూతి పొందుతున్నాని,

కోరుకొంటున్నానని" అనుకొన్నప్పుడు, నిజానికి ఒక అనుకూలమైన మాధ్యమం ద్వారా ఈ పనులన్నింటినీ చేసేది అతని మనస్సే. ఒక ఆత్మగా, సాధకుడు అంతటా ఉంటాడు, అయినప్పటికీ నిజానికి ఏమీ చేయడు. కాని, అలా 'ఆత్మగా తాను అంతటా ఉంటూ, నిజానికి ఏమీ చేయడం లేదని' కేవలం ఊహించుకుంటే సరిపోదు. ఈ విషయాన్ని అతడు అనుభవపూర్వకంగా తెలుసుకోవాలి.

Para 237.2

Considering oneself a witness

Knowledge of the soul may also be approached through a form of meditation in which the aspirant tries to realize himself as merely a witness of all physical and mental happenings. After a person wakes from a dream, he realizes that he was not a real agent of the actions in the dream but that he was merely a witness of them. If the aspirant persistently practices considering himself a witness of all physical and mental happenings that he experiences in wakefulness as well as in dreams, he soon develops utter detachment, which brings freedom from all worries and sufferings connected with worldly events. This form of meditation is intended to lift the aspirant out of the bonds of time and to secure for him immediate relief from the fret and fever connected with the diverse expressions of limited energy. As a witness, the soul remains aloof from all events in time, and the results of actions do not bind it. All this has to be experienced and not merely thought about.

తనను తాను ఒక సాక్షిగా పరిగణించడం

భౌతికపరమైన మరియు మానసికపరమైన సంఘటనలన్నింటికీ, తాను 'కేవలం ఒక సాక్షిని మాత్రమే' అని సాధకుడు తనకు తానుగా తెలుసుకోడానికి ప్రయత్నించే ఒక ధ్యాన రూపం ద్వారా కూడా, ఆత్మ జ్ఞానాన్ని చేరుకోవచ్చును. ఒక వ్యక్తి కల నుండి మేల్కొన్న తర్వాత, ఆ కలలో జరిగిన కర్మలకు తాను నిజమైన కర్తను కాదని, తాను కేవలం ఆ సంఘటనలకు ఒక సాక్షిని మాత్రమేనని తెలుకొంటాడు. సాధకుడు గనుక, మెలుకువ స్థితిలోను అలాగే స్వప్నావస్థలోను అనుభవించే అన్ని భౌతికమైన మరియు మానసికమైన సంఘటనలకు 'తాను ఒక సాక్షిని మాత్రమే' అనే భావనను పట్టుదలతో అభ్యాసం చేసినట్లయితే, అతను త్వరలో సంపూర్ణ నిస్సంగత్వాన్ని పెంపొందించుకొంటాడు. ఈ నిస్సంగ భావన, ప్రపంచ సంఘటనలతో సంబంధం కలిగిన అన్ని కలతలనుండీ మరియు భాదలనుండీ స్వేచ్ఛను ప్రసాదిస్తుంది. ఈ విధమైన ధ్యానరూపం సాధకుణ్ణి , కాలం అనే బందనాల నుండి బయట పడేలా చేయడానికి, మరియు 'పరిమిత ప్రాణశక్తి' యొక్క భిన్న వ్యక్తికరణలతో సంబంధం కలిగిన ఆందోళనల నుండి తక్షణ ఉపశమనం చేకూర్చడానికి ఉద్దేశింపబడినదే. ఒక సాక్షిగా, ఆత్మ ఒక కాల పరిధిలో జరిగే సంఘటనలన్నింటికీ దూరంగా ఉంటుంది మరియు కర్మల ఫలితాలు దానిని (ఆత్మను) బంధించవు. ఇవన్నీ అనుభవంలోకి తెచ్చుకోవాలి తప్ప, కేవలం మానసిక మధనంతో సరిపెట్టకూడదు.

Para 237.3

Importance of stilling mind

The forms of meditation concerned with the subject of experience, however, suffer from the handicap that the true subject of experience can never be the object of thought or meditation in the ordinary sense. Thus these forms of meditation can at best take the aspirant very close to Self-knowledge, which can only dawn in its full glory when the domain of the mind is completely traversed. Some impersonal forms of specialized meditation are therefore concerned with mental operations, and they ultimately aim at stilling the mind.

మనస్సును స్తంభింపజేయడం యొక్క ప్రాముఖ్యత

అయితే, 'అనుభవం యొక్క కర్తకు సంబంధించిన ధ్యానరూపాల్లో' ఒక లోపం ఉంది. అదేమీటంటే, అనుభవానికి కర్తృత్వం వహించే నిజ విషయం, ధ్యానంలో ఆలోచనను సారించే ఒక వస్తువుగా గాని లేదా ఒక ధ్యాన వస్తువుగా కాని చేసుకోవడం సాధారణంగా సాధ్యం కాదు. ఆ విధంగా, ఈ ధ్యాన రూపాలు, సాధకుణ్ణి స్వస్వరూప జ్ఞానానికి అతి దగ్గరగా మాత్రమే తీసుకు వెళ్ళగలవు. మనస్సు యొక్క పరిధిని పూర్తిగా దాటినప్పుడు మాత్రమే, స్వస్వరూప జ్ఞానం తన సంపూర్ణ వైభవంతో ఉదయించగలదు. కొన్ని ప్రత్యేక నిరాకార ధ్యాన రూపాలు, మానసిక కార్యకలాపాలతో సంబంధం కలిగి ఉంటాయి. వాటి అంతిమ లక్ష్యం 'మనస్సును స్తభింపజేయడమే' అయి ఉంటుంది.

Para 237.4

Writing down thoughts

To acquire control over thoughts is to become fully conscious of what they are. They have to be attended to before they are controlled. In ordinary introspection it is seldom possible for the beginner to devote adequate attention to all the shadowy thoughts that pass through the mind. It is helpful, therefore, for the aspirant occasionally to write down all his thoughts as they come and then to inspect them carefully at leisure. This process is different from writing planned essays. Thoughts are allowed to arise without any direction or restraint so that even repressed elements from the subconscious mind have access to the conscious mind.

ఆలోచనలను అక్షరబద్ధం చేయడం (వ్రాసి పెట్టడం)

ఆలోచనల మీద నియంత్రణను సాధించడం అంటే, వాటి గురించి పూర్తి ఎరుకను పొందడమే. నియంత్రించే ముందు వాటిమీద తగినంత శ్రద్ద పెట్టాలి (నిఘా ఉంచాలి). సాధారణ ఆత్మ విమర్శలో, మనస్సులోకి లీలామాత్రంగా వచ్చి పోయే ఆలోచనల మీద తగినంత నిఘా పెట్టడం ఒక ప్రారంభకునికి అరుదుగానే సాధ్యమౌతుంది. అందువలన, సాధకుడు తనకు వచ్చే ఆలోచనలను అప్పుడప్పుడు వ్రాసి పెట్టుకొని, విశ్రాంతి సమయంలో వాటిని జాగ్రత్తగా పరిశీలించడం సహాయకారిగా ఉంటుంది. ప్రణాళికాబద్ధమైన వ్యాసాలను వ్రాయడం కంటే ఈ ప్రక్రియ భిన్నమైనది. ఈ రకమైన ధ్యానంలో (మనస్సును స్తంభింపజేయడం) ఏ రకమైన దిశగాని లేదా అదుపు గాని లేకుండా ఆలోచనలు పుట్టుకు రావడాన్ని అనుమతించడం ద్వారా, మనస్సు యొక్క ఉప చైతన్యంలో అణగదొక్కబడిన అంశాలు సైతం మనస్సు యొక్క ఎరుకకు అందుబాటులోకి వస్తాయి.

Page_238

Para 238.1

Observation of mental operations

In a more advanced stage, an intensive awareness of the mental processes can take place while thoughts appear in the consciousness; and writing them down becomes unnecessary. Observations of mental operations should be accompanied by critical evaluation of one's thoughts. Thoughts cannot be controlled except through an appreciation of their value or lack of value. When the diverse thoughts that assail the mind are critically evaluated and the internal stirrings of sanskaras are faced, understood, and taken for what they are worth, the mind is freed from all obsessions and compulsions in relation to them.

మానసిక కార్య కలాపాలను పరిశీలించడం

మరింత అభివృద్ధి చెందిన దశలో, ఆలోచనలు చైతన్యంలోకి ప్రవేశించినప్పుడు, మానసిక ప్రక్రియలకు సంబంధించిన లోతైన అవగాహన చోటు చేసుకోగలదు. అప్పుడు వాటిని వ్రాసి పెట్టుకోడం అనవసరం అవుతుంది. మానసిక కార్య కలాపాల

పరిశీలనలను, ఒకని ఆలోచనలను గుణ దోష వివేచనతో విలువ కట్టడం అనేది అనుసరించాలి. ఆలోచనల విలువను లేదా విలువలేనితనాన్ని మదింపు చేయడం ద్వారా తప్ప, వాటిని (ఆలోచనలను) నియంత్రించడం సాధ్యం కాదు. మనస్సు మీద దాడి చేసే భిన్న ఆలోచనలను సూక్ష్మంగా మదింపు చేసినప్పుడు మరియు సంస్కారాల అంతర్గత గందరగోళాలను ఎదుర్కొని, అర్థం చేసుకొని, వాటిలో దాగిన ఎంతపాటి విలువనైనా గ్రహించినప్పుడు, మనస్సు ఆలోచనలకు సంబంధించిన 'అన్ని విధాల అనాలోచితమైన యావ' నుండి మరియు నిర్బంధాల (ఎంచుకొనే పరిస్థితి లేకపోవడం) నుండి స్వేచ్ఛను పొందుతుంది.

Para 238.2
Making mind blank
A way is thus prepared for meditation that attempts to make the mind blank, which is one of the most difficult things to achieve. The mind is without any ideas during sleep, but consciousness is then in abeyance. If during wakefulness the mind has the idea of becoming blank, it is thinking about that idea and is far from being blank. However, this difficult trick of making the mind blank becomes possible by an alternation between two incompatible forms of meditation, so that the mind is caught between concentration and distraction.

మనస్సును ఖాళీ చేయడం

ఆ విధంగా, సాధించడానికి చాలా కష్టమైన విషయాల్లో ఒకటి అయిన, 'మనస్సును ఖాళీ చేయడానికి ప్రయత్నించే ధ్యానానికి' ఒక మార్గం సిద్ధం చేయబడుతుంది. నిద్రలో మనస్సు ఎలాంటి ఆలోచనలు లేకుండా ఉంటుంది, కాని అప్పుడు చైతన్యం తాత్కాలికంగా నిలిచిపోతుంది. మెలుకువ స్థితిలో కూడా మనస్సు గనుక ఖాళీగా ఉండాలనే ఆలోచనలో మునిగి ఉంటే, అనగా అది ఆ ఆలోచనలోనే నిమగ్నమై ఉండడంతో, ఖాళీ అయ్యే స్థితికి దూరంగానే ఉండిపోతుంది. అయితే, మనస్సును ఖాళీ చేయడమనే ఈ కష్టమైన ఉపాయం నెరవేరాలంటే, ఒక దానితో ఒకటి పొసగని రెండు ధ్యాన రూపాల మధ్య – అనగా, ఏకాగ్రత మరియు పరధ్యానం మధ్య—— ఒకదాని తరువాత ఒకటిగా మనస్సు చిక్కుకొనేలా చేయాలి.

Para 238.3
Alternating between concentration and distraction
Thus the aspirant can concentrate on the Master for five minutes; and then as the mind is getting settled on the form of the Master, he can steady his mind for the next five minutes in the impersonal meditation in which the thought is "I am infinite." The disparity between the two forms of meditation can be emphasized by keeping the eyes open during meditation on the form of the Master and closing the eyes during impersonal meditation. Such alternation helps in making the mind blank; but to be successful, both forms of meditation have to be seriously pursued. Though after five minutes there is to be a change- over to another type of meditation, there should be no thought of it while the first type is going on. There is no distraction unless there is concentration. And when a changeover is effected, there should be no thought of the first type of meditation. The distraction has to be as complete as the previous concentration. When there is a quick alternation between concentration and distraction, mental operations are, as it were, cut through by a saw that goes backward and forward.

ఏకాగ్రత మరియు పరధ్యానం మధ్య మారుతూ ఉండడం

అలా, సాధకుడు ఐదు నిమషాల పాటు గురువు మీద ఏకాగ్రతను నిలపగలడు మరియు మనస్సు గురువు రూపం మీద స్థిరపడుతున్నప్పుడు, తరువాతి ఐదు నిముషాల పాటు "నేను అనంతుణ్ణి" అనే ఆలోచనతో నిరాకార ధ్యానంలో మనస్సును నిలుపవచ్చును. 'గురువు రూపం మీద ధ్యానం చేసేటప్పుడు కళ్ళను తెరచి ఉంచడం, నిరాకార ధ్యాన సమయంలో కళ్ళను మూసి ఉంచడం' ద్వారా, ధ్యానం యొక్క రెండు రూపాల మధ్య ఉండే వ్యత్యాసాన్ని నొక్కి చెప్పవచ్చును. 'ఒకదాని తరువాత మరొకటి

అలా మారడం' అనేది మనస్సును ఖాళీగా చేయడానికి సహాయ పడుతుంది. అయితే దీనిలో విజయం సాధించడానికి ఈ రెండు ధ్యాన రూపాలను శ్రద్ధతో అనుసరించాలి. ఐదు నిముషాల తర్వాత మరో రకం ధ్యానంలోకి మార వలసి వచ్చినా , మొదటి రకం ధ్యానం కొనసాగుతున్నప్పుడు తరువాత సంభవించే ఆ మార్పు గురించిన ఆలోచన ఉండకూడదు. ఏకాగ్రత లేనప్పుడు పరధ్యానం కూడా ఉండదు. రెండవ రకం ధ్యానంలోకి మారిపోయినప్పుడు, మొదటి రకం ధ్యానం గురించి ఆలోచించకూడదు. ముందు అవలంభించిన ఏకాగ్రత లాగానే పరధ్యానం కూడా పరిపూర్ణంగా ఉండాలి. ఏకాగ్రతకు మరియు పరధ్యానానికి మధ్య మార్పు వేగవంతం అయినప్పుడు, మానసిక కార్య కలాపాలు 'ముందుకు, వెనుకకు సాగుతూ రంపపు కోతకు' గురౌతాయి.

Page_239

Para 239.1

Truth reflected in tranquil mind

The disappearance of mental operations of all types contributes toward making the mind absolutely still without allowing consciousness to fall into abeyance. All thoughts that appear in the mind of the aspirant are forms of perturbation and have their origin in the momentum of stored sanskaras. The agitation of the mind can disappear only when the aspirant can so control his mind that all thoughts can be ruled out at will. Only in complete internal silence is Truth found. When the surface of the lake is still, it reflects the stars. When the mind is tranquil, it reflects the nature of the soul as it is.

నిర్మలమైన మనస్సులోనే సత్యం ప్రతిబింబిస్తుంది

అన్ని రకాల మానసిక కార్యకలాపాల అదృశ్యం, చైతన్యాన్ని (నిద్రలో జరిగేటట్టుగా) ఏమాత్రం నిలిచి పోనీయకుండా, (మెలకువ స్థితిలో కూడా) మనస్సును సంపూర్ణంగా స్తంభింపజేయడానికి దోహదపడుతుంది. సాధకుని మనస్సులో వచ్చే ఆలోచనలన్నీ, ప్రోగుపడిన సంస్కారాల కదలికలల్లోనుండి జనించిన ఆందోళన రూపాలే. సాధకుడు, సంకల్ప మాత్రం చేత తన ఆలోచనలన్నింటినీ అదృశ్యం చేసుకోగలిగినప్పుడు మాత్రమే, అతడు తన మనస్సును నియంత్రించగలుగుతాడు. సంపూర్ణమైన అంతర్గత మౌనంలో మాత్రమే సత్యం కనుగొనబడుతుంది. సరస్సు యొక్క ఉపరితలం నిశ్చలంగా ఉన్నప్పుడు, అది నక్షత్రాలను ప్రతిబంబిస్తుంది. అలాగే, మనస్సు ప్రశాంతంగా ఉన్నప్పుడే, అది ఆత్మ యొక్క స్వభావాన్ని ఉన్నది ఉన్నట్టుగా ప్రతిబంబిస్తుంది.

The Types of Meditation: Part VII

ధ్యానంలో రకాలు: భాగం VII

Nirvikalpa Samadhi

నిర్వికల్ప సమాధి

Page_240

Para 240.1

Nirvikalpa Samadhi is unique

The different forms of meditation practiced before consciously entering the spiritual path, as well as the different forms of general and special meditation adopted after becoming an aspirant, are preparatory to the attainment of the Nirvikalpa state (the "I am God" state). Nirvikalpa Samadhi, or divinity in expression, is the experience of the Nirvikalpa state in which the aspirant becomes permanently established after realizing the ultimate goal of life. The Nirvikalpa Samadhi of the Siddha, or God- realized being, is continuous with all the prior forms of meditation; and through the grace of a Perfect Master, it can be the culmination of them. However, it is unique and of an entirely different dimension.

నిర్వికల్ప సమాధి అద్వితీయమైనది

ఆధ్యాత్మిక మార్గం లోనికి ప్రవేశించే ముందు సాధకుడు అభ్యసించే వివిధ ధ్యాన రూపాలు, అలాగే సాధకునిగా మారిన తర్వాత అతడు అవలంబించే వివిధ సాధారణ మరియు ప్రత్యేక ధ్యానం, ఈ రెండూ కూడా నిర్వికల్ప స్థితి ("నేను భగవంతుణ్ణి" అనే స్థితి)ని పొందేముందు చేసే సన్నాహక ప్రయత్నాలే. సాధకుడు, జీవితం యొక్క అంతిమ గమ్యాన్ని సాధించి, దానిలో శాశ్వతంగా స్థిరపడిన తర్వాత పొందే అనుభవమే నిర్వికల్ప స్థితి, లేదా నిర్వికల్ప సమాధి లేదా 'వ్యక్తీకరణలో దైవత్వం'. సిద్ద పురుషుని లేదా భగవదనుభవం పొందిన వ్యక్తి యొక్క నిర్వికల్ప సమాధి, పూర్వపు ధ్యాన రూపాలన్నిటితో ఉండే స్థితి యొక్క కొనసాగింపే; మరియు సద్గురువు యొక్క కృప ద్వారా, అది పరాకాష్టకు చేరుకొంటుంది. అయితే, ఇది అద్వితీయమైనది మరియు పూర్తిగా భిన్నమైన కోవకు చెందినది.

Para 240.2

Pre-spiritual meditation of the worldly

The spontaneity of Nirvikalpa Samadhi must be carefully distinguished from the pseudo sense of spontaneity present in the usual meditations of the worldly person who has not yet entered the path. The mind of the worldly individual is engrossed in sense objects, and he experiences no feeling of effort in meditating on these objects. His mind dwells upon them because of its natural interest in them and not because of any deliberate effort on his part. The sense of effort does not arise from allowing the mind to dwell upon these diverse worldly objects but from trying to dissuade it from them. So the pre-spiritual forms of meditation seem to have some similarity with the culminating Nirvikalpa Samadhi of the Siddha in having a sense of spontaneity. But this resemblance between the initial phase of meditation and its final phase is only superficial, since Nirvikalpa Samadhi and pre-spiritual meditations are divided from each other by vital differences of great spiritual importance.

ఆధ్యాత్మిక మార్గంలో ప్రవేశించే ముందు ప్రాపంచిక వ్యక్తి చేసే ధ్యానం

నిర్వికల్ప సమాధి యొక్క అప్రయత్నతకు, ఇంకనూ మార్గం(ఆధ్యాత్మిక) లోనికి ప్రవేశించని ప్రాపంచిక వ్యక్తి యొక్క సాధారణ ధ్యానంలో కనిపించే నకిలీ అప్రయత్నతకు మధ్య ఉండే వ్యత్యాసాన్ని జాగ్రతగా గుర్తించాలి. ప్రాపంచిక వ్యక్తి యొక్క మనస్సు 'ఇంద్రియ సంబంధమైన వస్తువుల'పై నిమగ్నమై ఉంటుంది. ఈ వస్తువుల మీద ధ్యానం చేసేటప్పుడు 'ప్రయత్నించడం' అనే భావన అతనికి ఉండదు. అతనికి వాటి పట్ల సహజమైన ఆసక్తి ఉంటుంది కాబట్టి, అతని మనస్సు వాటిపై కేంద్రీకృతమై ఉంటుంది; అంతేగాని ఉద్దేశ్య పూర్వకమైన అతని ప్రయత్నం వల్ల మాత్రం కాదు. 'వివిధ ప్రాపంచిక వస్తువుల మీద మనస్సు లగ్నమై ఉండడాన్ని అనుమతించడంలో నుండి' ఈ ప్రయత్న భావన పుట్టదు; కాని అలా మనస్సు లగ్నమై ఉండడాన్ని నివారించే ప్రయత్నంలోనుండే అది పుడుతుంది. సిద్ద పురుషుని యొక్క ఉచ్ఛస్థితికి చేరిన నిర్వకల్ప సమాధిలోని అప్రయత్నతకు, ఆధ్యాత్మిక మార్గం లోనికి ప్రవేశించే ముందున్న ధ్యాన రూపాలలో ఉండే అప్రయత్నతకు పోలిక ఉన్నట్టు కనిపించవచ్చును. కాని, ప్రాధమిక దశలోని ధ్యానానికి, చిట్టచివరి దశలోని ధ్యానానికి మధ్య ఉన్న పోలిక పైపైన కనిపించేది మాత్రమే. ఎందుచేతనంటే, నిర్వికల్ప

సమాధికి మరియు ఆధ్యాత్మికతకు ముందుండే ధ్యానాలకు మధ్య గొప్ప 'ఆధ్యాత్మిక ప్రాముఖ్యత కలిగిన కీలక వ్యత్యాసం' ఉంది.

Page_241

Para 241.1

Illusory spontaneity of pre-spiritual meditations

The sense of spontaneity experienced in pre-spiritual meditations concerned with worldly objects and pursuits is due to the interests created by sanskaras. Pre-spiritual meditations are the working out of the momentum of accumulated sanskaras of the past; and they are not only far from being the expression of true freedom but are actually symptoms of spiritual bondage. At the pre-spiritual level, man is engulfed in unrelieved ignorance concerning the goal of infinite freedom. Though he is far from being happy and contented, he identifies so deeply with sanskaric interests that he experiences gratification in their furtherance. But the pleasure of his pursuits is conditional and transitory; and the spontaneity he experiences in them is illusory because, throughout all his pursuits, his mind is working under limitations.

ఆధ్యాత్మికతకు ముందుండే ధ్యానాలలో ఉండే భ్రాంతిమయమైన అప్రయత్నత

ఆధ్యాత్మికతకు ముందుండే ధ్యానాల్లో అనుభవింపబడే 'ప్రాపంచిక వస్తువులకు మరియు వాటిని పొందాలనే ప్రయత్నాలకు సంబంధించిన అప్రయత్నత భావానికి' కారణం, సంస్కారాలు సృష్టించిన అభిరుచులే. ఆధ్యాత్మికతకు ముందుండే ధ్యానాలన్నీ ప్రోగుపడిన పాత సంస్కారాల వేగానికి అనుగుణంగా పనిచేస్తాయి. ఇవి (ఆధ్యాత్మిక పూర్వ ధ్యానాలన్నీ) నిజమైన స్వేచ్ఛను వ్యక్తీకరించవు సరికదా, వాస్తవానికి అవి 'ఆధ్యాత్మిక దృష్టి కోణంలో బానిసత్వం యొక్క లక్షణాలే' అవుతాయి కూడా. ఆధ్యాత్మికతలోనికి ప్రవేశించక ముందుండే స్థాయిలో, మానవుడు 'అనంత స్వేచ్ఛ అనే గమ్యానికి సంబంధించి ఉపశమనమెరుగని అజ్ఞానంలోనే మునిగిపోయి ఉంటాడు. అతడు సంతోషంగాను మరియు సంతృప్తిగాను ఉండకపోయినప్పటికీ, సంస్కారాల ప్రయోజనాలతో ఎంత తీవ్రంగా తాదాత్మ్యం చెందుతాడంటే, వాటిని బలపరచడం ద్వారా అతడు సంతృప్తి పొందుతాడు. కాని అతని ప్రయాసలో లభించే ఆనందం షరతులతో కూడి ఉంటుంది (స్వేచ్ఛ లేనివి) మరియు తాత్కాలికమైనది అవుతుంది. వాటిలో అతను అనుభవించే అప్రయత్నత భ్రాంతికి సంబంధించినదే అవుతుంది. ఎందుకంటే, అతడు చేసే ప్రయత్నాలన్నింటిలోనూ అతని మనస్సు పరిమితులకు లోబడే పనిచేస్తుంది కాబట్టి.

Para 241.2

True freedom and spontaneity exist only in Nirvikalpa

The mind is capable of genuine freedom and spontaneity of action only when it is completely free from sanskaric ties and interests, and this is possible only when the mind is merged in the state of Nirvikalpa Samadhi of the Siddha. It is therefore important to note that though there may seem to be a superficial resemblance between the Nirvikalpa Samadhi of the Siddha and the pre-spiritual meditations of the worldly, this resemblance really hides the important difference between illusory spontaneity and true spontaneity, bondage and freedom, fleeting pleasure and abiding happiness. In the pre-spiritual meditations the movement of the mind is under unconscious compulsion, and in Nirvikalpa Samadhi mental activity is released under conscious and unfettered initiative.

నిర్వికల్పలో మాత్రమే, నిజమైన స్వేచ్ఛ మరియు నిజమైన అప్రయత్నత ఉంటాయి

సంస్కార బంధాల నుండీ, వాటి ప్రయోజనాల నుండీ, పూర్తిగా విముక్తి పొందినప్పుడు మాత్రమే, మనస్సు అసలు సిసలైన స్వేచ్ఛను మరియు కార్య సాధకమైన అప్రయత్నతను కలిగి ఉంటుంది, సిద్ధ పురుషుని యొక్క నిర్వికల్ప సమాధి స్థితిలో మనస్సు

విలీనమైపోయినప్పుడు మాత్రమే ఇది సాధ్యమౌతుంది. కనుక, ముఖ్యంగా గమనించాల్సింది ఏమిటంటే, సిద్ద పురుషుని నిర్వికల్ప సమాధికి మరియు ప్రాపంచిక వ్యక్తుల ఆధ్యాత్మికతకు ముందుండే ధ్యానాలకు మధ్య పైపైన పోలిక ఉన్నట్టు కనిపించినా, ఈ పోలిక 'భ్రాంతిమయమైన అప్రయత్నతకు మరియు నిజమైన అప్రయత్నతకు, అలాగే బంధనానికీ మరియు స్వేచ్ఛకు; నశ్వరమైన సుఖానికీ మరియు స్థిరమైన ఆనందానికీ మధ్య గల ముఖ్యమైన తేడాను నిజానికి దాచిపెడుతుంది. ఆధ్యాత్మికతకు ముందుండే ధ్యానాల్లో మనస్సు యొక్క కదలికలు, ఎరుకలేని నిర్భంధం క్రింద ఉంటాయి; అదే నిర్వికల్ప సమాధిలో అయితే మానసిక కార్యకలాపం, 'ఎరుకతో కూడిన మరియు సంకెళ్ళు లేని చొరవ' నుండి విడుదలౌతుంది.

Para 241.3

Meditation a part of aspirant's struggle toward emancipation

The different forms of meditation that characterize the life of the spiritual aspirant stand midway between the pre-spiritual meditations of the worldly individual and the final Nirvikalpa Samadhi of the Siddha. They also constitute the link between them. When a person's primary acquiescence in sanskaric interests is profoundly disturbed by setback, defeat, and suffering, or is shaken by a spark of spiritual understanding, he becomes conscious of his bondage and the falseness of his perceptions. All the different forms of meditation that are then resorted to by the aspirant arise as parts of his struggle toward emancipation from the bondage of the deceptive desires of the worldly. The forms of meditation that are spiritually important begin when the person has become an aspirant, or sadhak.

విముక్తి కోసం సాధకుడు చేసే పోరాటంలో ధ్యానం, ఒక భాగమే

ఆధ్యాత్మిక సాధకుని జీవితాన్ని వర్ణించే విభిన్న ధ్యాన రూపాలు, ప్రాపంచిక వ్యక్తి యొక్క ఆధ్యాత్మికతకు ముందుండే ధ్యానాలకు, సిద్ద పురుషుని యొక్క చిట్టచివరి నిర్వికల్ప సమాధికి మధ్యలో ఉంటాయి. అంతేకాకుండా, అవి(సాధకుడు అవలంబించే విభిన్న ధ్యాన రూపాలు) ఆ రెండింటినీ జోడించే లంకె వలే పనిచేస్తాయి. ఒక వ్యక్తి, 'సంస్కార ప్రయోజనాలతో ప్రాధమికంగా రాజీ పడుతూ జీవించడం' అనే ప్రక్రియ, ఎదురు దెబ్బ తగలడం వలన గాని, పరాజయం పొందడం వలన గాని, బాధ కలగడం వలన గాని తీవ్రంగా చిందర వందర చేయబడినప్పుడు లేదా ఆధ్యాత్మిక అవగాహన అనే నిప్పురవ్వచే కుదిపి వేయబడినప్పుడు, అతనికి తన బంధనం గురించి మరియు తన అవగాహన యొక్క అసత్యత గురించి ఎరుక కలుగుతుంది. అటువంటి ఎరుక కలిగిన తర్వాత, సాధకుడు ఆశ్రయించే వివిధ ధ్యాన రూపాలు, మోసపూరితమైన ప్రాపంచిక కోరికల బంధనాల నుండి విముక్తికోసం అతడు చేసే పోరాటంలో భాగంగానే తలెత్తుతాయి. ఒక వ్యక్తి సాధకుడిగా మారినప్పుడే, ఆధ్యాత్మిక ప్రాముఖ్యత కలిగిన ధ్యానరూపాలు ప్రారంభమౌతాయి.

Page_242

Para 242.1

Meditation involves effort

The meditation of the aspirant in all its forms is deliberate, in the sense that it is experienced as counteracting instinctive or other tendencies inherent in the mind. The aspirant adopts different forms of meditation as means to an end, that is, because he looks upon them as avenues to the Truth. They are not working out of some given impulse but are parts of an intelligent and deliberate effort. Although these forms of meditation may be deliberate to start with, the mind gradually becomes habituated to them. The mind is also interested in the various aspects of Truth, which the different forms of meditation try to seize upon; and this increases spontaneity.

ధ్యానంలో కృషి ఇమిడి ఉంటుంది

సాధకుని ధ్యానం, మనస్సులో ఉండే స్వాభావికమైన లేదా సహజ సిద్ధమైన ధోరణులను ఎదుర్కోవడంలో పొందే అనుభవంగానే ఉంటుంది. ఈ భావంలో, సాధకుని ధ్యానం, దాని అన్ని రూపాల్లోనూ కూడా ఉద్దేశపూర్వకమైనదే అవుతుంది. సాధకుడు వివిధ ధ్యాన రూపాలను సత్యానికి చేరే మార్గాలుగా పరిగణిస్తాడు కాబట్టి, వాటిని గమ్యం చేరడానికి ఒక మార్గంగా ఎంచుకొంటాడు. అవి (ధ్యాన రకాలు) ఏదో ఒక ప్రేరణ పనిచేయడం ద్వారా సంభవించే ఫలితాలు కాదు; అవి తెలివైన మరియు ఉద్దేశ్యపూర్వకమైన ప్రయత్నాల్లో భాగాలే. ఈ ధ్యాన రూపాలు ఉద్దేశ్యపూర్వకంగానే ప్రారంభించబడినప్పటికి, మనస్సు క్రమంగా వాటికి అలవాటు పడుతుంది. 'సత్యం యొక్క విభిన్న అంశాల మీద కూడా' మనస్సుకు ఆసక్తి ఉంటుంది. వివిధ ధ్యాన రూపాలు ప్రయత్నించేది, ఈ సత్యం యొక్క అంశాలను వశం చేసుకోడానికే. అలా 'సత్యాన్ని వశం చేసుకోవడం అనేది' అప్రయత్నతను పెంచుతుంది.

Para 242.2

In none of the meditations of a sadhak are the elements of spontaneity more pronounced than in those forms of personal meditation that give scope for and require the expression of love. But utter spontaneity and true freedom remain unattained until the goal of meditation is achieved. Till then there is usually a mixture of a sense of deliberateness and a sense of spontaneity. The reaching out toward spiritual freedom is accompanied throughout by a sense of effort, which persists in some degree until all obstacles of false perceptions are overcome. Though effort may vary in its intensity, it never disappears entirely until it is swallowed up in the tranquility of final attainment.

సాధకుని మరే ఇతర ధ్యానాల్లో కంటే కూడా, ప్రేమను వ్యక్త పరచడానికి ఆస్కారమున్న సాకార ధ్యాన రూపాల్లోనే, అప్రయత్నత యొక్క మూల తత్వాలు మరింత విస్పష్టంగా ఉంటాయి. అయితే, సంపూర్ణమైన అప్రయత్నత మరియు నిజమైన స్వేచ్ఛ మాత్రం ధ్యానం యొక్క గమ్యాన్ని సాధించేవరకు అసాధ్యంగానే మిగిలిపోతాయి. అప్పటివరకు, ఉద్దేశ్యపూర్వకత మరియు అప్రయత్నపూర్వకత సాధారణంగా మిళితమై ఉంటాయి. అసత్యపు అవగాహనలు అనే అడ్డంకులన్నింటినీ అధిగమించేంతవరకు, ఆధ్యాత్మిక స్వేచ్ఛ వైపుకు చేసే ప్రయాణం కడవరకు 'ప్రయత్నం అనే భావన'తో ఎంతో కొంత స్థాయిలో కలిసే నడుస్తుంది. ఈ ప్రయత్నం యొక్క తీవ్రతలో వ్యత్యాసాలున్నప్పటికీ, అది అంతిమ విజయం యొక్క ప్రశాంతతలో లీనమయ్యేంత వరకు ఎప్పటికీ అదృశ్యం కాదు.

Para 242.3

Progression toward Nirvikalpa

In Nirvikalpa Samadhi there is no effort because there are no obstacles to overcome or objectives to achieve. There is the infinite spontaneity of unfettered freedom and the unbroken peace and bliss of Truth-realization. Progression toward the Nirvikalpa state consists in a transition from a state of unquestioned acquiescence in the momentum of sanskaras to a state of desperate struggle with sanskaric limitations and finally to a state of complete freedom, when consciousness is no longer determined by the deposits of the past but is active in the undimmed perception of the eternal Truth.

నిర్వికల్ప వైపుకు పురోగమనం

నిర్వికల్ప సమాధిలో ఇక ఎలాంటి ప్రయత్నం ఉండదు. ఎందుకంటే, అధిగమించాల్సిన అడ్డంకులు గాని, సాధించవలసిన లక్ష్యాలు గాని దానిలో మిగిలి ఉండవు గనుక. అక్కడ ఉండేదల్లా, 'సంకెళ్ళు లేని స్వేచ్ఛ, అఖండమైన శాంతి మరియు సత్యానుభవం యొక్క ఆనందం' అనే అనంతమైన అప్రయత్నత మాత్రమే. ఈ నిర్వికల్ప స్థితి వైపుకు సాగే పురోగమనంలో ఉండే దశలు: 'సంస్కారాల వేగానికి ప్రశ్నవేయకుండానే లోబడిపోయే స్థితి (సంస్కారాలు ఆడించినట్టల్లా ఆడే స్థితి) నుండి, సంస్కార

పరిమితులతో ఉద్దేశ్యపూర్వకమైన పోరాటం చేసే స్థితికి మరియు చివరికి, సంపూర్ణ స్వేచ్ఛ స్థితికి ఈ పురోగతి సాగుతుంది. ఇక అప్పుడు, చైతన్యం ఎంతమాత్రమూ 'గతానికి చెందిన ప్రోగుపడిన సంస్కారాల చేత నిర్దేశింపబడదు', కాని, శాశ్వత సత్యం గురించిన స్పష్టమైన అవగాహనతో చైతన్యం చురుగ్గా ఉంటుంది.

Page_243

Para 243.1

Individual mind annihilated in Nirvikalpa

The Nirvikalpa Samadhi of the Siddha is different from the meditation of the aspirant, not only with respect to freedom and spontaneity of consciousness but also with respect to many other important points. All the different forms of meditation that the aspirant might be engaged in, directly or indirectly, aim at securing a complete merging of the mind in the infinite Truth. However, they only partially succeed in this merging and fall short of the annihilation of the individual mind. They represent varying degrees of approximation to the spiritual goal, but not its realization. On the other hand, in the Nirvikalpa state there is realization of the spiritual goal, since the limited mind is completely annihilated and has arrived at a total merging in the infinite Truth.

నిర్వికల్ప సమాధిలో వైయక్తిక మనస్సు సమూలంగా పెకలించివేయబడుతుంది

సిద్ధ పురుషుని నిర్వికల్ప సమాధి, సాధకుని ధ్యానం కంటే భిన్నంగా ఉండడానికి కారణం, స్వేచ్ఛ మరియు చైతన్యం యొక్క అప్రయత్నతకు సంబంధించినది మాత్రమే కాకుండా, అనేక ముఖ్యమైన ఇతర విషయాలకు సంబంధించిన కారణాలు కూడా ఉంటాయి. సాధకుడు నిమగ్నమై ఉండే వివిధ ధ్యాన రూపాలన్నీ ప్రత్యక్షంగానో, పరోక్షంగానో, అనంత సత్యంతో మనస్సు పూర్తిగా ఐక్యత సాధించడాన్ని లక్ష్యంగా కలిగి ఉంటాయి. అయితే, ఈ ఐక్యతను సాధించడంలో అవన్నీ పాక్షిక విజయాన్ని మాత్రమే సాధిస్తాయి గాని, వైయక్తిక మనస్సును నిర్మూలించడం అనే లక్షాన్ని చేరలేవు. సాధకుని ధ్యాన రూపాలు ఆధ్యాత్మిక గమ్యం యొక్క వివిధ స్థాయిలను ఉజ్జాయింపుగా సూచిస్తాయే గాని, ఆ గమ్యాన్ని అనుభవపూర్వకంగా తెలుసుకోవడం (భగవదనుభవం) గురించి సూచించవు. మరోవైపు, నిర్వికల్ప స్థితిలో పరిమిత మనస్సు సమూలంగా పెకలించివేయబడుతుంది మరియు అది అనంత సత్యంలో సంపూర్ణంగా విలీనమౌతుంది కాబట్టి, ఆధ్యాత్మిక గమ్యమైన భగవదనుభవం సిద్ధిస్తుంది.

Para 243.2

Temporary exaltation

The aspirant's meditation, in its higher flights, often brings a sense of expansion and freedom, as well as the joy and illumination of the higher planes. But none of these are abiding because in most cases, when the aspirant comes down from his exalted state of meditation, he is again what he was, namely, an ordinary person who is bound in the unyielding shackles of sanskaric limitations.

తాత్కాలికమైన ఔన్నత్య భావన

సాధకుని ధ్యానం, దాని ఉన్నత స్థాయిల్లో, తరచుగా విస్తృత భావనను మరియు స్వేచ్ఛను, అలాగే ఆనందాన్ని మరియు ఉన్నత భూమికలకు చెందిన దివ్య ప్రకాశాన్ని తెస్తుంది. కాని వీటిలో ఏదీ కూడా స్థిరంగా ఉండదు, ఎందుకంటే, చాలా సందర్భాలలో, సాధకుడు తన ఉన్నత ధ్యానస్థితి నుండి దిగి వచ్చినప్పుడు, అతను గతంలో ఎలా ఉండేవాడో తిరిగి అలాగే మారిపోతాడు, అనగా 'సంస్కార పరిమితులనే లొంగని సంకెళ్ళతో బంధింపబడిన ఒక సాధారణ మానవుని వలెనే' మారిపోతాడు.

Para 243.3

Story of a yogi

The incompleteness of the different samadhis of the aspirant may be illustrated by the story of a yogi from Gwalior, India, who was very greedy. Through yoga he had mastered the art of going into samadhi. One day he sat opposite the palace of the raja and, before going into samadhi, thought, "I must have a thousand rupees from the raja." Then he went into samadhi and remained in that state for seven full days. During this period he took no food or drink but only sat in one place, completely absorbed in trance-meditation. People took him to be a saint; and when the raja came to know about him, he also went to have his darshan. The raja went near the yogi and happened to touch him on his back. That light touch was sufficient to bring him down from his samadhi; and as soon as he woke up from his trance-meditation, he asked the Raja for a thousand rupees.

ఒక యోగి కథ

సాధకుని విభిన్న సమాధుల అసంపూర్ణత గురించి, భారత దేశంలోని గ్వాలియర్¬కు చెందిన దురాశ పరుడైన ఒక యోగి కథ ద్వారా వివరించవచ్చును. అతడు యోగ విద్య ద్వారా సమాధిలోకి వెళ్ళే కళలో ప్రావీణ్యం సంపాదించాడు. ఒక రోజు అతను రాజ ప్రసాదానికి ఎదురుగా కూర్చొని, సమాధిలో వెళ్లే ముందు "రాజు నుండి వెయ్యి రూపాయిలు నేను పొందాలి" అనుకొన్నాడు. అప్పుడు అతడు సమాధి లోకి వెళ్లి, ఆ స్థితిలో ఏడు రోజులు ఉండిపోయాడు. ఈ కాలమంతా అతడు అన్న పానీయాలు తీసుకోకుండా, ఒకే ప్రదేశంలో కూర్చొని, ధ్యాన-సమాధిలో పూర్తిగా మునిగిపోయాడు. ప్రజలు అతన్ని ఒక సంతుగా భావించారు. అతని గురించి తెలిసిన తర్వాత, రాజు కూడా అతని దర్శనం చేసుకోడానికి వెళ్ళాడు. రాజు, యోగిని సమీపించి అతని వీపును తాకాడు. ఆ చిన్న స్పర్శ అతణ్ణి సమాధి నుండి క్రిందికి తీసుకురావడానికి సరిపోయింది. అలా సమాధి నుండి మేలుకోగానే యోగి తనకు వెయ్యి రూపాయలిమ్మని రాజును అర్ధించాడు.

Page_244

Para 244.1

Analysis of trance-meditation

Just as a prisoner who looks out of the window of his prison and gazes at the vast expanse of the sky may get lost in the vision of unlimited space, the aspirant who enters into trance-meditation may temporarily forget all his limitations while immersed in its light and bliss. But though the prisoner may have forgotten the prison, he has not escaped from it. In the same way, the aspirant who is absorbed in trance-meditation has lost sight of the chains that bind him to the world of Illusion, but he has not really broken through them. Just as the prisoner again becomes conscious of his bondage as soon as he gazes at his immediate surroundings, the aspirant becomes conscious of all his failings as soon as he regains normal consciousness. The ascending forms of trance-meditation may bring the aspirant increasing occult powers but not that unending state of knowledge and bliss that is continuously accessible in Nirvikalpa Samadhi to the Siddha, who has attained final Emancipation by breaking through the chains of Maya.

ధ్యాన-సమాధి యొక్క విశ్లేషణ

ఒక ఖైదీ తన జైలు కిటికీ నుండి విశాల మైన ఆకాశం వైపు చూసి, ఆ అపరిమితమైన విశాల దృశ్యంలో మైమరచి పోవచ్చును. అలాగే, ధ్యాన-సమాధిలోకి ప్రవేశించిన సాధకుడు కూడా సాధన లోంచి వచ్చే కాంతిలోను మరియు ఆనందంలోను మునిగిపోయి తాత్కాలికంగా తన పరిమితులన్నింటినీ మరచిపోవచ్చును. అయితే, ఖైదీ జైలును మరచిపోయినప్పటికీ (మైమరపులో) ఖైదు నుండి బయటపడలేదు కదా! అదే విధంగా, ధ్యాన-సమాధిలో మునిగి పోయిన సాధకుడు, తనను ప్రాపంచిక భ్రాంతికి కట్టి

ఉంచిన సంకెళ్ళను కనుమరుగు చేసుకున్నాగాని, నిజానికి అతను ఆ సంకెళ్ళను చేదించుకొని బయట పడలేదు. ఖైదీ తన కళ్ళు తెరచి తన చుట్టూ ఉన్న పరిసరాలు చూసిన వెంటనే, తన బంధనాల గురించి ఎలాగైతే తెలుసుకుంటాడో, అలాగే సాధారణ చైతన్యం తిరిగి పొందిన వెంటనే, సాధకుడు కూడా తన వైఫల్యాలన్నింటి గురించీ ఎరుకను పొందుతాడు. ధ్యాన-సమాధి యొక్క ఆరోహణ రూపాలు సాధకునికి మరిన్ని అతీంద్రియ శక్తులను ప్రసాదించవచ్చునేమో గాని, మాయా సంకెళ్ళను చేదించి, అంతిమ విమోచనాన్ని పొందిన సిద్ధ పురుషుని నిర్వికల్ప సమాధిలో నిరంతరం లభ్యమయ్యే అంతులేని జ్ఞానాన్ని మరియు ఆనంద స్థితులను ప్రసాదించలేవు.

Para 244.2

Nirvikalpa Samadhi self-sustained

Another important difference is that in trance-meditation the aspirant is usually sustained by some object capable of exercising irresistible attraction. The lights, colors, smells, and sounds of the subtle sphere play a part in alluring the mind from the worldly things it may have been attached to. Thus trance-meditation is not self- sustained but is dependent upon the object to which the mind directs itself. The Nirvikalpa Samadhi of the Siddha is self-sustained and is in no way dependent upon any object of the mind. Trance-meditation is more like the stupor of intoxicating drugs. The intoxication lasts only as long as the effect of the drug lasts. So the trance continues to exist as long as the mind is under the sway of the object it is sustained by. Nirvikalpa, which is free from the domination of the object, is a state of full wakefulness in which there is no ebb and flow, waxing or waning, but only the steadiness of true perception.

నిర్వికల్ప సమాధి స్వయం పోషకమైనది

మరొక ముఖ్యమైన తేడా ఏమిటంటే, సాధారణంగా 'తిరుగులేని ఆకర్షణను చెలాయించగలిగే సామర్థ్యం ఉన్న ఒక అంశం కారణంగా' సాధకుడు ధ్యాన-సమాధిలో కొనసాగుతాడు. మనస్సు అంటి పెట్టుకొని ఉండే ప్రాపంచిక విషయాల మీద నుండి మనస్సును మరలించడానికి 'సూక్ష్మ ప్రపంచానికి చెందిన కాంతులు, రంగులు, వాసనలు మరియు శబ్దాలు' ప్రముఖమైన పాత్రను పోషిస్తాయి. ఆ విధంగా, ధ్యాన-సమాధి స్వయం పోషకమైనది కాదు, కాని మనస్సు ఏ అంశం మీద లగ్నమౌతుందో, ఆ అంశం మీద ఆధార పడిన ధ్యాన రూపమే ధ్యాన సమాధి. అలా కాకుండా, సిద్ధ పురుషుని నిర్వికల్ప సమాధి స్వయం పోషకమైనది మరియు మనస్సులోని ఏ అంశంపైనా, ఏ విధంగానూ ఆధార పడదు. ధ్యాన-సమాధి కలిగించే పారవశ్యం, మాదక ద్రవ్యాలు తీసుకున్నప్పుడు వచ్చే మత్తు వంటిదే. మాదక ద్రవ్యం యొక్క ప్రభావం ఉన్నంతవరకే మత్తు ఉంటుంది. అలాగే, ధ్యాన-సమాధి కూడా. ఎంత కాలమైతే మనస్సు దానిని ప్రభావితం చేసే అంశం చేత పోషింపబడుతుందో, అంతకాలం అది కొనసాగుతుంది. అంశం యొక్క ప్రాబల్యం నుండి స్వేచ్ఛను అనుభవించే నిర్వికల్ప స్థితి, ఎటువంటి ఒడుదుడుకులు లేని, హెచ్చు తగ్గులు లేని, మరియు స్థిరమైన అవగాహన కలిగిన ఒక సంపూర్ణ మెలుకువ స్థితియే.

Para 244.3

Those in Sahaj Samadhi as objects of meditation

The different forms of general and specialized meditation resorted to by the aspirant are useful and valuable within their own limits. They must not be regarded as having the same value for all or as being equally necessary to all. They are among the ways that lead the aspirant toward his divine destination. For the few who are in an advanced spiritual state, most of the ordinary forms of meditation are unnecessary. For those who are in direct contact with a Perfect Master or the Avatar, many of the special forms of meditation are often unnecessary. It is enough for them to be under the guidance of the Master and to love him. And those rare beings who have attained Self-realization and have become

Perfect Masters themselves are always in the state of Sahaj Samadhi, or divinity in action. They not only do not need any forms of meditation but they themselves become objects of meditation for the aspirants. For they are then able to give their best help to those who meditate upon them.

'సహజ సమాధిని పొందిన వారు' ధ్యాన వస్తువులుగా అవుతారు

సాధకుడు ఆశ్రయించే వివిధ రకాల సాధారణ మరియు ప్రత్యేక ధ్యాన రూపాలు వాటి వాటి పరిమితులలో ఉపయోగకరమైనవి మరియు విలువగలిగినవే. వాటిని అందరికీ సమాన విలువ కలవిగా గాని, సమానంగా అవసరమైనవిగా గాని పరిగణించ కూడదు. సాధకుణ్ణి దైవీ గమ్యానికి చేర్చే అనేక మార్గాల్లో ఇవి కూడా కొన్ని మార్గాలు మాత్రమే. ఉన్నత ఆధ్యాత్మిక స్థితిలో ఉన్న కొద్ది మందికి, సాధారణ ధ్యాన రూపాలు చాలావరకు అనవసరమైనవే. సద్గురువుతో లేదా అవతారునితో ప్రత్యక్ష సంబంధం ఉన్నవారికి, చాల ప్రత్యేక ధ్యాన రూపాలు తరచూ అనవసరం అవుతాయి. అటువంటి వారికి, గురువు యొక్క మార్గదర్శకత్వంలో ఉంటూ, ఆయన్ని ప్రేమిస్తే చాలు. స్వస్వరూప అనుభవం పొంది, సద్గురువులుగా మారిన బహుకొద్దిమంది సహజ సమాధి స్థితిలో అనగా, క్రియాశీల దైవత్వ స్థితిలో ఉంటారు. వారికి ఏ ధ్యాన రూపాలు అవసరం లేదు, అంతేకాకుండా, వారే సాధకులకు ధ్యానవస్తువులు అవుతారు. అప్పుడు వారు, తమ మీద ధ్యానం చేసే వారికి మెరుగైన సహాయం అందివ్వగలుగుతారు.

The Types of Meditation: Part VIII

ధ్యానంలో రకాలు: భాగం VIII

Sahaj Samadhi

సహజ సమాధి

Page_246

Para 246.1

Culmination of meditation

When the mind totally merges in the Truth, it experiences the Nirvikalpa state of spontaneous bliss of uninterrupted Self-knowledge- in which the aspirant loses his limited individuality to discover that he is identical with God, who is in everything. By the grace of a Perfect Master, the Nirvikalpa state becomes the culmination of the earlier forms of personal and impersonal meditation and not their product. All forms of meditation followed by the aspirant as well as his other spiritual efforts, in spite of their differences, have only one aim, namely, to speed up the fruition of his longing to be united with the Infinite.

ధ్యానం యొక్క పరాకాష్ట స్థితి

మనస్సు సత్యంలో పూర్తిగా విలీనమైనప్పుడు, అది నిర్వికల్ప సమాధి' స్థితి యొక్క ఆనందాన్ని అనుభవిస్తుంది. ఈ ఆనందం నిరంతరాయమైన స్వస్వరూప-జ్ఞానం నుండి అప్రయత్నపూర్వకంగా పెల్లుబుకుతుంటుంది. 'ఈ స్వస్వరూప-జ్ఞానంలో, సాధకుడు తన పరిమిత వ్యక్తిత్వాన్ని పోగొట్టుకొంటాడు మరియు 'సర్వంలోనూ ఉన్న భగవంతుడు' తానేనని కనుగొంటాడు. సద్గురువు కృప వలన, 'ముసుపటి సాకార, నిరాకార ధ్యాన రూపాల పరాకాష్టగా' నిర్వికల్ప స్థితి మారుతుంది. అంతేగాని, ఆ 'నిర్వికల్ప స్థితి' ఆ

ధ్యాన రూపాల ఉత్పతి మాత్రం కాదు. సాధకుడు అనుసరించే అన్ని ధ్యాన రూపాలు మరియు అతని ఇతర ఆధ్యాత్మిక ప్రయత్నాలు —— వాటి మధ్య తేడాలున్నప్పటికీ కూడా —— ఒకే లక్ష్యాన్ని కలిగి ఉంటాయి. అదేమిటంటే, 'అనంతతో ఐక్యమవ్వాలనే అతని తపన యొక్క ఫలసిద్ధిని వేగవంతం చేయాలనేదే'.

Para 246.2

Nirvikalpa Samadhi experienced after Union

When this union is effected, the sadhak (aspirant) becomes a Siddha (one who has attained the Goal). The union with the Infinite that the Siddha achieves is referred to by the Sufis as Vasl. It is this state of Union with God that is described by Jesus Christ in the words "I and my Father are one." Many have written about this high state of consciousness, but it remains essentially indescribable. It cannot be expressed in words, and therefore it cannot be adequately explained. Though it can never be explained by one person to another, it can be experienced by one for oneself. This Nirvikalpa state when experienced by the Siddha is Nirvikalpa Samadhi.

నిర్వి కల్ప సమాధి, ఐక్యత తర్వాతే అనుభవంలోకి వస్తుంది

ఈ ఐక్యత సఫలమైనప్పుడు, సాధకుడు సిద్ధుడౌతాడు(అనగా లక్ష్యాన్ని సాధించిన వాడు). సిద్ధుడు అనంతతతో సాధించే ఈ ఏకత్వాన్ని సూఫీ పరిభాషలో వస్ల్ అని పిలుస్తారు. జీసస్ క్రీస్తు "నేను, నా తండ్రి ఒకటే " అనే పదాలలో వర్ణించింది 'భగవంతునితో ఈ ఏకత్వ స్థితినే'. ఈ అత్యున్నత చైతన్యస్థితి గురించి చాలామంది వ్రాసారు. అయితే అది ప్రధానంగా నిజానికి వర్ణింపనలవి కానిది. దానిని మాటలలో వ్యక్తం చేయలేము. కనుక, దీనిని పూర్తిగా వివరించడం సాధ్యం కాదు. ఒక వ్యక్తి, ఎన్నడూ వేరొకనికి వర్ణించి చెప్పలేనప్పటికీ, దీనిని ఎవరికి వారు మాత్రం అనుభవంలోనికి తెచ్చుకోగలరు. ఒక సిద్ధుడు ఈ నిర్వికల్ప స్థితిని అనుభవంలోకి తెచ్చుకున్నప్పుడు, అది నిర్వికల్ప సమాధి అవుతుంది.

Page_247

Para 247.1

Body state

To dwell in Nirvikalpa Samadhi is to experience the God state, in which the soul knows itself to be God because it has shed all the limiting factors that had hitherto contributed toward false self-knowledge. The God state of the Siddha stands out in clear contrast with the body state of the worldly. The worldly individual takes himself to be the body and dwells in a state dominated by the body and its wants. His consciousness centers on the body. He is concerned with eating, drinking, sleeping, and the satisfaction of other bodily desires. It is for the body that he lives and seeks fulfillment. His consciousness cannot extend beyond the body; he thinks in terms of the body and cannot conceive of anything that has no body or form. The entire sphere of his existence is comprised of forms, and the theater in which he lives and moves and has his being consists of space.

శరీర స్థితి

నిర్వికల్ప సమాధిలో నివసించడం అంటే, భగవంతుని స్థితిని అనుభవించడమే. ఈ భగవత్ స్థితిలో, ఇప్పటివరకు అబద్దపు స్వీయ-జ్ఞానానికి దోహదపడిన 'పరిమితం చేసే అంశాలను' విడిచి పెట్టేసింది కాబట్టి, ఆత్మ తాను భగవంతుడినేనని తెలుసుకొంటుంది. సిద్ద పురుషుని భగవత్ స్థితి, ప్రాపంచిక మానవుల శరీర స్థితికి భిన్నంగా నిలుస్తుంది. ప్రాపంచిక వ్యక్తి శరీరమే తానుగా భావిస్తాడు మరియు 'శరీరం, దాని కోరికలు' ప్రబలంగా ఉండే స్థితిలో నివసిస్తాడు. అతని చైతన్యం శరీరం మీద కేంద్రీకృతమై ఉంటుంది. అతడు తినడం, త్రాగడం , నిద్రపోవడం మరియు ఇతర శారీరక కోర్కెలను

సంతృప్తిపరచుకోవడంలోనే నిమగ్నమై ఉంటాడు. అతడు శరీరం కోసమే జీవిస్తాడు మరియు సాఫల్యతను కోరుకుంటాడు. అతని చైతన్యం శరీరాన్ని దాటి వెళ్ళలేదు. అతడు శరీర పరంగానే ఆలోచిస్తాడు, శరీరం లేని లేదా రూపం లేని దేనిగురించీ ఊహించనేలేడు. అతని అస్తిత్వ భువనమంతా రూపాలనే కలిగి ఉంటుంది, మరియు ఏ రంగస్థలంలో అయితే అతడు నివసిస్తాడో, కదలాడతాడో మరియు అతని అస్తిత్వం నివసిస్తుందో, ఆ ప్రదేశమంతా శూన్యాకాశం నెలకొని ఉంటుంది.

Para 247.2

Energy state

The first step toward the God state of Nirvikalpa Samadhi is taken when the body state is transcended. Shedding the body state means entering the sphere of existence comprised of energy. The soul then dwells in a state that is no longer dominated by forms or bodies. It is lifted up to the domain of energy. Body or form is a solidification of energy, and to rise from the world of forms to the sphere of energy amounts to an advance toward a more primary and purer state of being. The energy state is free from many of the limitations that obtain in the world of forms. In this state, consciousness is linked with energy and continuously vibrates in and through energy. In the energy state, the eating and drinking of the body state are paralleled by the absorption and assimilation of energy. At this level the soul acquires full control over energy and seeks fulfillment through its use. But its actions are still within the domain of spiritual limitation. It can see, hear, and smell many things that are inaccessible in the body state, and can perform many feats (for example, producing light in the dark or living for innumerable years only on energy), which seem to be miracles for those who are in the body state. The entire sphere of the soul's existence is comprised of energy and is dominated by energy. All that it can conceive of or do is in terms of energy and is achieved by means of energy. The energy state is the state of spiritually advanced souls; but it is far from being the state of Perfection, which expresses itself through the Nirvikalpa Samadhi of the Siddha.

ప్రాణశక్తి స్థితి

శరీర స్థితిని అధిగమించినప్పుడు, భగవత్ స్థితి అయిన నిర్వికల్ప సమాధి వైపుకు తొలి అడుగు పడుతుంది. శరీర స్థితిని విడిచిపెట్టడమంటే, ప్రాణశక్తితో కూడిన అస్తిత్వ ప్రపంచంలోనికి అడుగుపెట్టడమే. అప్పుడు 'రూపాలు లేదా శరీరాల ఆధిపత్యం' ఇక ఎంతమాత్రమూ ఆధిపత్యం వహించని స్థితిలో ఆత్మ నివసిస్తుంది. ఆత్మ 'ప్రాణశక్తి పరిధి' లోనికి ఉద్ధరింపబడుతుంది. 'శరీరం లేదా రూపం' ప్రాణశక్తి యొక్క ఘనీభవించిన స్థితియే. అలా రూపాల ప్రపంచం నుండి ప్రాణశక్తి భువనంలోనికి ఎదగడం అనేది మరింత ప్రధానమైన మరియు స్వచ్ఛమైన అస్తిత్వ స్థితి వైపుకు పురోగమించడమే అవుతుంది. రూపాల ప్రపంచంలో ప్రబలంగా ఉండే అనేక పరిమితులు. ప్రాణశక్తి స్థితిలో ఉండవు. ఈ స్థితిలో చైతన్యం ప్రాణశక్తితో అనుసంధానింపబడి ఉంటుంది మరియు అది నిరంతరాయంగా ప్రాణశక్తి స్థితిలోను మరియు ప్రాణశక్తి స్థితి ద్వారాను కంపిస్తూ ఉంటుంది. శరీర స్థితి యొక్క 'తినడం మరియు త్రాగడం అనే ప్రక్రియలను', ప్రాణశక్తి స్థితిలో ప్రాణ శక్తిని శోషణ చేసుకోవడం మరియు జీర్ణం చేసుకోడం' అనే ప్రక్రియలతో పోల్చవచ్చును. ఈ స్థాయిలో, ఆత్మ ప్రాణశక్తి మీద పూర్తి నియంత్రణను సాధించి ఉంటుంది మరియు దానిని ఉపయోగించు కోవడం ద్వారా సాఫల్యతను కోరుకుంటుంది. కాని ఆత్మ యొక్క చర్యలు ఇంకనూ 'ఆధ్యాత్మిక పరిమితి' యొక్క పరిధులలోనే ఉంటాయి. ఆత్మ శరీర స్థితికి అందుబాటులో లేని అనేక విషయాలను చూడగలదు, వినగలదు, వాసన చూడ గలదు మరియు అనేక అద్భుత కార్యాలను (ఉదా: చీకట్లో వెలుతురును సృష్టించడం లేదా ప్రాణశక్తిని ఉపయోగించుకొనే లెక్కలేనన్ని సంవత్సరాలు జీవించడం) చేయ గలదు. శరీర స్థితిలో ఉన్నవారికి, ఇవన్నీ అద్భుతాలుగా కనిపించ వచ్చును. ఆత్మ యొక్క అస్తిత్వ గోళమంతా ప్రాణశక్తినే కలిగి ఉంటుంది మరియు ప్రాణశక్తియే ప్రబలంగా ఉంటుంది.

ఆత్మ ఊహించగలిగేది మరియు చేయగలిగేది ప్రాణశక్తి పరంగానే ఉంటుంది మరియు అది సాధింపబడేది కూడా ప్రాణశక్తి ద్వారానే. ఆధ్యాత్మికంగా పురోగమించిన ఆత్మల స్థితియే ప్రాణశక్తి స్థితి. అయితే, సిద్ద పురుషుని నిర్వికల్ప సమాధి స్థితి ద్వారా పొందగలిగే 'తనకు తానుగా వ్యక్తమయ్యే పరిపూర్ణ స్థితికి' ఇది ఇంకా చాలా దూరంలో ఉంటుంది.

Page_248

Para 248.1
Mind state
The second important step toward Nirvikalpa Samadhi is taken when the soul transcends the domain of energy and enters the domain of the mind. All energy is ultimately an expression of the mind; therefore the transition from the energy state to the mind state constitutes a still further advance toward the God state of Nirvikalpa Samadhi. In the mind state, consciousness is directly linked with the mind. It is in no way fettered by the domination of the body or energy, but it is mind-ridden. Advanced souls who are in the mind state can read and influence the minds of others. However, the mind-ridden state is still within the domain of duality and illusion, and it has to be transcended before the attainment of union with the Infinite.

మనస్సు యొక్క స్థితి

ఆత్మ, ప్రాణశక్తి పరిధిని దాటి, మనస్సు యొక్క పరిధిలోకి ప్రవేశించినప్పుడు, నిర్వికల్ప సమాధి వైపుకు ముఖ్యమైన రెండో అడుగు పడుతుంది. అన్ని రకాల ప్రాణశక్తులూ, చివరికి మనస్సు యొక్క వ్యక్తికరణలే అవుతాయి. అందువలన, 'ప్రాణశక్తి స్థితి నుండి మనస్సు స్థితికి' మారడం అనేది, నిర్వికల్ప సమాధి అనే దైవీస్థితి వైపుకు మరింత పురోగమించడమే అవుతుంది. మనస్సు స్థితిలో, 'చైతన్యం మనస్సుతో నేరుగా ముడిపడి' ఉంటుంది. చైతన్యం ఇక ఎంతమాత్రమూ శరీరం లేదా ప్రాణశక్తి యొక్క ఆధిపత్యం అనే సంకెళ్ళలో ఉండదు. అయితే, అది ఇప్పుడు మనస్సు వశమై ఉంటుంది. మనస్సు స్థితిలో ఉన్న పురోగమించిన ఆత్మలు, ఇతరుల మనస్సులను చదవగలరు మరియు ప్రభావితం చేయగలరు. అయినప్పటికీ, 'మనస్సు వశమైన ఈ స్థితి' ఇంకనూ ద్వంద్వం మరియు భ్రాంతి యొక్క పరిధిలోనే ఉంటుంది. అనంతతతో ఐక్యతను సాధించడానికి ముందు ఈ ద్వంద్వాన్ని మరియు భ్రాంతిని కూడా అధిగమించాల్సి ఉంటుంది.

Para 248.2
Mind veils Truth
The entire advance, from the very beginning, consists in gradually curtailing and transcending the working of the individual mind. The mind is functioning even in the body state and in the energy state. In the body state the mind thinks in terms of the body, in the energy state it thinks in terms of energy, while in the mind state it thinks in its own terms. However, even when the mind thinks in its own terms, it does not attain knowledge and realization of the Infinite because it becomes its own veil between thought and Truth. Though the mind may be unencumbered by life in the body state or the energy state, it is still limited by separative consciousness. It might be compared to a mirror that is covered with dust. The mind has, therefore, to be completely merged and dissolved in the Infinite before it is possible to experience the God state of Nirvikalpa Samadhi. Form is solidified energy; energy is an expression of mind; mind is the covered mirror of Eternity; and Eternity is Truth that has thrown off the mask of mind.

మనస్సు సత్యాన్ని మరుగు పరుస్తుంది

మొత్తం పురోగమన ప్రక్రియ అంతా మొదటి నుండీ కూడా, 'వైయక్తిక మనస్సు యొక్క పనితీరును క్రమంగా తగ్గించడం మరియు

దానిని అధిగమించడం' అనే కార్యాచరణనే కలిగి ఉంటుంది. శరీర స్థితిలోనూ, ప్రాణశక్తి స్థితిలోనూ కూడా మనస్సు పనిచేస్తూనే ఉంటుంది. అయితే, శరీర స్థితిలో మనస్సు 'శరీరపరంగా' ఆలోచిస్తుంది. అలాగే ప్రాణశక్తి స్థితిలో 'ప్రాణశక్తి పరంగా' ఆలోచిస్తుంది. మనస్సు స్థితిలో మాత్రం, మనస్సు తన సొంత రీతిలోనే ఆలోచిస్తుంది. అయితే, మనస్సు దాని సొంత రీతిలోనే ఆలోచిస్తున్నప్పటికీ, అనంతత యొక్క జ్ఞానాన్ని మరియు అనుభవాన్ని పొందలేదు. ఎందుకంటే, ఆలోచనకు మరియు సత్యానికి మధ్య మనస్సే ఒక తెరగా మారుతుంది కాబట్టి. శరీరస్థితి లోనూ లేదా ప్రాణశక్తి స్థితిలోనూ 'జీవితం అనే భారం' మనస్సుపై లేకపోయినప్పటికీ, అది (మనస్సు) వేర్పాటు చైతన్యం చేత పరిమితం చేయబడుతూనే ఉంటుంది. ఈ స్థితిలో ఉండే మనస్సును ధూళితో కప్పబడిన అద్దంతో పోల్చవచ్చును. కనుక, నిర్వికల్ప సమాధి అనే దైవీస్థితి యొక్క అనుభవం సాధ్యమయ్యే ముందు, మనస్సు అనంతతలో పూర్తిగా మునిగి, కరిగిపోవాలి. రూపం అనగా 'ఘనీభవించిన ప్రాణశక్తియే'. ప్రాణశక్తి అనగా 'మనస్సు యొక్క వ్యక్తీకరణయే'. మనస్సు అనగా 'కప్పివేయబడిన శాశ్వతత్వం అనే దర్పణమే'. శాశ్వతత్వం అనగా 'మనస్సు అనే ముసుగును తొలగించిన సత్యమే'.

Para 248.3

Transcending mind

To discard the limiting mind is no easy thing. The chief difficulty is that the mind has to be annihilated through the mind itself. Intense longing for union with the infinite Reality as well as infinite patience are indispensable in the process of transtending the mind. One Master told his disciple that in order to attain the highest state he had to be thrown, bound hand and foot to a plank, into a river, where he must keep his garments dry. The disciple could not understand the inner meaning of this injunction. He wandered until he encountered another Master and asked him the meaning of the injunction.

మనస్సును దాటిపోవడం

పరిమితులను సృష్టించే మనస్సును వదలించుకోవడం అంత సులభం కాదు. దీనిలో ప్రధానమైన కష్టం ఏమిటంటే, మనస్సు ద్వారానే మనస్సును నాశనం చేయాలి. మనస్సును దాటిపోయే ప్రక్రియలో, అనంత సత్యంతో ఐక్యమవ్వాలనే తీవ్రమైన తపన మరియు అనంతమైన సహనం అనివార్యం అవుతాయి. ఒక గురువు తన శిష్యుడికి ఇలా చెప్పాడు: 'అతని చేతులు, కాళ్ళు ఒక బల్లకి కట్టి, ఆ బల్లను నదిలోకి విసిరి వేసినా కూడా అతని బట్టలు పొడిగా ఉన్నప్పుడే, అత్యున్నత స్థితిని సాధించడం సాధ్యమౌతుంది'. గురువు యొక్క ఆజ్ఞలోని అంతరార్థాన్ని శిష్యుడు అర్థం చేసుకోలేక పోయాడు. మరొక గురువు దొరికే వరకు ఆ శిష్యుడు సంచరించి, క్రొత్త గురువు దొరికాక ఆ ఆజ్ఞ యొక్క అర్థం వివరించమని అతణ్ణి అడిగాడు.

Page_249

Para 249.1

This Master explained that in order to attain God he had to long intensely for union with Him-as if he could not live another moment without it-and yet to have the inexhaustible patience that could wait for billions of years. If there is lack of intense longing for union with God, the mind lapses into its usual sanskaric working; and if there is lack of infinite patience, the very longing that the mind entertains sustains the working of the limited mind. It is only when there is a balance between infinite longing and infinite patience that the aspirant can ever hope to pierce through the veil of the limited mind; and this combination of extremes can only come through the grace of a Perfect Master.

భగవంతుణ్ణి సాధించాలంటే, భగవంతునితో ఐక్యంకోసం అతడు తీవ్రంగా తపించాలని—— అటువంటి ఐక్యత

సాధించలేకపోయినట్లయితే, మరొక్క క్షణం కూడా అతడు సజీవంగా ఉండలేనంత తీవ్రంగా ఆ తపన ఉండాలని—, అయితే లక్షలాది సంవత్సరాలపాటు వేచి ఉండగల తరగిపోని సహనం కుడా అదే సమయంలో అతనికి ఉండాలని, ఆ గురువు వివరించాడు. భగంతునితో ఐక్యమవ్వాలనే తీవ్రమైన తపన లేకపోయినట్లయితే, మనస్సు 'సంస్కార ప్రభావితమైన సాధారణ కార్యాచరణలోనికి దిగజారిపోతుంది. అలాగే, అనంత సహనం లేకపోయినాకూడా, మనస్సులోనై ఉన్న ఆ తపనే, పరిమిత మనస్సు యొక్క పనిని పోషిస్తుంది. అనంతమైన తపనకు, అనంతమైన సహనానికి మధ్య సమతూకం ఉన్నప్పుడు మాత్రమే, సాధకునికి 'పరిమిత మనస్సు' అనే పొరను చీల్చగలిగే అవకాశం ఉంటుంది. ఈ రెండు భిన్న తీవ్రతల కలయిక, సద్గురువు కృప ద్వారా మాత్రమే సిద్ధిస్తుంది.

Para 249.2
God state of Nirvikalpa Samadhi
To dwell in Nirvikalpa Samadhi is to dwell in Truth-consciousness. This God state cannot be grasped by anyone whose mind is still working. It is beyond the mind, for it dawns when the limited mind disappears in final union with the Infinite. The soul then knows itself through itself and not through the mind. The worldly individual knows that he is a human being and not a dog. In the same way, in Nirvikalpa Samadhi the soul just knows that it is God and not a finite thing. The worldly person does not have to keep repeating to himself that he is not a dog but a human being; he just knows, without having to make any special effort, that he is a human being. In the same way the soul, in Nirvikalpa Samadhi, does not need any artificial inducing of god consciousness through repeated autosuggestions. It just knows itself to be God through effortless intuition.

'నిర్వికల్ప సమాధి' అనే దైవీస్థితి

నిర్వికల్ప సమాధిలో నివసించడమంటే, సత్య చైతన్యంలో నివసించడమే. మనస్సు ఇంకనూ పనిచేస్తూ ఉన్న వారెవరూ కూడా ఈ దైవీ స్థితిని అర్థం చేసుకోలేరు. ఇది (ఈ దైవీ స్థితి) మనస్సుకు అతీతమైనది. ఎందుకంటే, పరిమిత ఆత్మ అనంతతలో చివరిగా ఐక్యమైపోయి అంతర్ధానమైపోయిప్పుడు మాత్రమే, ఇది ఉదయిస్తుంది కాబట్టి. అప్పుడు, ఆత్మ మనస్సు ద్వారా కాకుండా, తన ద్వారానే తనను తాను తెలుసుకొంటుంది. ప్రాపంచిక వ్యక్తికి 'తాను ఒక కుక్కను కానని, ఒక మానవుడినే' అని తెలుసును. అదేవిధంగా, నిర్వికల్ప సమాధిలో ఉన్న ఆత్మ 'తాను పరిమిత వస్తువును కానని, భగవంతుడినే' అని తెలుసుకొంటుంది. ప్రాపంచిక వ్యక్తి 'తాను ఒక కుక్కను కానని, ఒక మానవుడినే' అని పదే పదే తనకు తాను చెప్పుకోనవసరం లేదు: ప్రత్యేకమైన ఎలాంటి ప్రయత్నం చేయవలసిన అవసరంలేకుండానే సహజంగానే 'తాను ఒక మానవుడిని' అనే అతనికి తెలుసును. అలాగే, నిర్వికల్ప సమాధిలో ఉన్న ఆత్మకు, నిరంతర స్వీయ సూచనల ద్వారా దైవీ చైతన్యాన్ని కృత్రిమంగా ప్రేరేపించవలసిన అవసరం ఉండదు. అప్రయత్నపూర్వకమైన అంతప్రేరణ ద్వారా తాను భగవంతుడనని ఆత్మకు తెలుస్తుంది.

Para 249.3
Life in Eternity
One who experiences Nirvikalpa Samadhi is established in the knowledge of the Soul. This Self-knowledge does not come and go; it is permanent. In the state of ignorance the individual soul looks upon itself as a man or woman, as the agent of limited actions and the receiver of joys and pains. In the state of Self-knowledge it knows itself as the Soul, which is not in any way limited by these things and is untouched by them. Once it knows its own true nature, it has this knowledge forever and never again becomes involved in ignorance. This state of God-consciousness is infinite and is characterized by unlimited understanding, purity, love, and happiness. To be in Nirvikalpa Samadhi-which for the rare few leads to Sahaj Samadhi-is the endlessness of life in Eternity.

శాశ్వతత్వంలో జీవితం

నిర్వికల్ప సమాధిని అనుభవించే వ్యక్తి, 'ఆత్మకు సంబంధించిన జ్ఞానంలో' సుస్థాపితమై ఉంటాడు. ఈ స్వస్వరూప జ్ఞానం వస్తూ, పోతూ ఉండదు. ఇది శాశ్వతంగా ఉండిపోతుంది. అజ్ఞాన స్థితిలో ఉన్నప్పుడు వైయక్తిక ఆత్మ, తనను తాను ఒక పురుషునిగానో లేదా ఒక స్త్రీగానో పరిగణిస్తుంది. అనగా, తనను తాను పరిమిత కర్మలను ఆచరించే మరియు సుఖ దుఃఖాలను స్వీకరించే ఒక కారకునిగా అనుకొంటుంది. అదే స్వస్వరూప-జ్ఞాన స్థితిలో అయితే, తాను పరమాత్మనే అనే విషయం ఆత్మకు తెలుస్తుంది మరియు ఆత్మ ఏ విధంగానూ ఇటువంటి ఏ విషయాల చేత పరిమితం చేయబడదు మరియు వాటిచేత స్పృశింపబడదు కూడా. ఆత్మ, ఒక్కసారి తన స్వీయ నిజ స్వభావాన్ని తెలుసుకొన్న తర్వాత, ఈ జ్ఞానం శాశ్వతంగా కొనసాగుతుంది మరియు అది ఇక ఎప్పుడూ తిరిగి అజ్ఞానంలో చిక్కుకోదు. ఈ దైవీ చైతన్య స్థితి అనంతమైనది; మరియు అపరిమితమైన అవగాహన, స్వచ్ఛత, ప్రేమ మరియు ఆనందాలను లక్షణాలుగా కలిగి ఉంటుంది. నిర్వికల్ప సమాధిలో ఉండడం అనగా, శాశ్వత జీవనం యొక్క అంతులేనితనంలో ఉండడమే అవుతుంది. ఇది అరుదైన బహుకొద్ది మందిని సహజ సమాధికి నడిపిస్తుంది కూడా.

Page_250

Para 250.1

Two states precede Sahaj Samadhi

Sahaj Samadhi, or divinity in action, is experienced by the Sadgurus and is preceded by two states: Nirvana, or absorption in divinity; and ***Nirvikalpa Samadhi***, or divinity in expression. When consciousness is withdrawn entirely from all the bodies and the world of creation, it leads to Nirvana, or the beyond-mind state. But when consciousness again functions through the bodies without attachment or identification, it experiences the Nirvikalpa Samadhi of the Siddha. Here, though consciousness is attached to the bodies as instruments, it is detached from them inwardly by non-identification.

సహజ సమాధికి ముందు మరో రెండు స్థితులు ఉంటాయి

సద్గురువులు సహజ సమాధి స్థితిని లేదా క్రియాశీలమైన దైవత్వ స్థితిని అనుభవిస్తూ ఉంటారు. అయితే, ఆ స్థితికి ముందు రెండు స్థితులుంటాయి – 'నిర్వాణ' లేదా దైవత్వంలో మునిగిపోయే స్థితి, మరియు 'నిర్వికల్ప సమాధి' లేదా ప్రకటితమైన దైవత్వం. చైతన్యం, అన్ని శరీరాల నుండీ మరియు సృష్టింపబడిన ప్రపంచం నుండీ పూర్తిగా ఉపసంహరింపబడినప్పుడు, అది నిర్వాణ లేదా మనస్సుకు అతీతమైన స్థితికి దారి తీస్తుంది. అయితే, చైతన్యం తిరిగి శరీరాల ద్వారా, వాటికి ఏ విధంగానూ అంటిపెట్టుకోకుండా లేదా తాదాత్మ్యత చెందకుండా, పని చేస్తున్నప్పుడు అది సిద్ధ పురుషుని నిర్వికల్ప సమాధిని అనుభవిస్తుంది. ఇక్కడ, శరీరాలకు సాధనాలుగా చైతన్యం జత చేయబడినప్పటికీ, ఆ చైతన్యం ఆంతరంగికంగా వాటి నుండి వేరుపడి తాదాత్మ్యం చెందకుండానే ఉంటుంది.

Para 250.2

The piercing of the mind amounts to the complete withdrawal of consciousness from the universe to its total absorption in God. This is the state where the universe becomes a zero: this is Nirvana. After Nirvana, those who become conscious of the universe experience it as nothing but God and remain constantly in Nirvikalpa Samadhi. Nirvikalpa Samadhi means a life where the mental activity of false imagination has come to an end, and the oscillations of the limited mind are all stilled in the realization of the unchangeable Truth.

మనస్సును చీల్చుకొంటూ పోవడమంటే, భగవంతునిలో పూర్తిగా విలీనమవ్వడానికి గాను చైతన్యం, విశ్వం నుండి పూర్తిగా ఉపసంహరింపబడడమే. విశ్వం సున్నగా మారే స్థితియే ఇది : ఇదే నిర్వాణ. నిర్వాణ తర్వాత, విశ్వం యొక్క ఎరుకను (తిరిగి) పొందినవారు విశ్వాన్ని 'భగవంతుడు తప్ప మరేది కాదనే' అనుభవాన్ని పొందుతారు మరియు నిర్వికల్ప సమాధిలో శాశ్వతంగా ఉండిపోతారు. నిర్వికల్ప సమాధి అనగా, అబద్ధపు ఊహాలతో కూడిన మానసిక కార్య కలాపం ముగింపుకు వచ్చిన జీవితం, మరియు పరిమిత మనస్సు యొక్క ఊగిసలాటలన్నీమార్పులేని సత్యం యొక్క అనుభవంలో నిలిచిపోతాయి.

Para 250.3

Moksha, Nirvana, and Nirvikalpa

Nirvana and Nirvikalpa are similar to the state of Moksha (Liberation), but only in representing the merging of the individual soul in God and in yielding eternal bliss. Moksha is experienced after the soul has dropped its bodies, while the states of Nirvana and Nirvikalpa can both be experienced before giving up the bodies. However, though the states of Nirvana and Nirvikalpa are similar as to retaining the bodies and though they are also fundamentally the same in essence, there is a difference between the two. When the soul comes out of the ego-shell and enters into the infinite life of God, its limited individuality is replaced by unlimited individuality. As the limitations of the individuality are entirely extinguished, the soul knows that it is God-conscious and thus preserves its unlimited individuality. Though the unlimited individuality of the soul is in a way retained in the union with the Infinite, it nevertheless remains quiescent and absorbed in the experience of self-contained divinity, that is, in the state of Nirvana. But when the soul, having entered the infinite life of God, establishes its unlimited individuality through the release of dynamic divinity, it is in Nirvikalpa Samadhi.

మోక్షం, నిర్వాణ, మరియు నిర్వికల్ప

నిర్వాణ మరియు నిర్వికల్ప స్థితులు, మోక్ష(ముక్తి) స్థితిని పోలి ఉంటాయి. అయితే, వైయక్తిక ఆత్మ భగవంతునిలో విలీనమవ్వడం మరియు శాశ్వతానందాన్ని పొందడం అనే ప్రక్రియలను సూచించడం మేరకు మాత్రమే అలా పోలి ఉంటాయి. ఆత్మ తన శరీరాలను విడిచిపెట్టిన తర్వాత, మోక్షం అనుభవంలోకి వస్తుంది. అయితే, నిర్వాణ మరియు నిర్వికల్ప సమాధి స్థితులు రెండు కూడా, శరీరాన్ని విడిచిపెట్టక ముందే అనుభవంలోకి రాగలవు. అయితే, నిర్వాణ మరియు నిర్వికల్ప సమాధి స్థితులు, శరీరం నిలుపుకోవడం అనే విషయంలో ఒకేలా ఉన్నప్పటికీ, మరియు మౌలికంగా ఒకేలా ఉన్నప్పటికీ, ఈ రెండిటి మధ్య(నిర్వాణ, నిర్వికల్ప సమాధి స్థితుల మధ్య) ఒక వ్యత్యాసం ఉంది. అహం అనే కవచం నుండి ఆత్మ బయటకు వచ్చి, భగవంతుని అనంత జీవనంలోకి ప్రవేశించినప్పుడు, దాని పరిమిత వ్యక్తిత్వం, అపరిమిత వ్యక్తిత్వం చేత భర్తీ చేయబడుతుంది. వైయక్తిక పరిమితులు సమూలంగా అంతరించిపోయినప్పుడు, తనకు భగవంతుని ఎరుక ఉందని తెలుసుకుంటుంది మరియు ఆ విధంగా, తన అపరిమిత వ్యక్తిత్వాన్ని కాపాడుకొంటుంది. ఆత్మతో విలీనమై ఉన్న స్థితిలో 'ఆత్మ యొక్క అపరిమిత వ్యక్తిత్వం', ఒక విధంగా నిలిచి ఉన్నప్పటికీ కూడా, నిర్వాణ స్థితిలో ఇది ప్రశాంతంగా ఉంటూ, స్వయం-సమృద్ధమైన దైవత్వ అనుభవంలో మునిగి ఉంటుంది. అయితే, నిర్వికల్ప సమాధిలో ఆత్మ భగవంతుని యొక్క అనంత జీవితంలో ప్రవేశించడం వలన, క్రియాశీల దైవత్వం విడుదలవ్వడం ద్వారా దాని అపరిమిత వ్యక్తిత్వం సుస్థాపితమౌతుంది.

Page_251

Para 251.1

State of Sadgurus and the Avatar

Sahaj Samadhi comes to the very few souls who descend from the seventh plane of consciousness as Sadgurus, while it is the very life of the Avatar. The poise and harmony of this state remain undisturbed even while giving energetic response to the changing circumstances of life. Those who are in this state live the life of God and experience God everywhere and in every-thing. Their God state is therefore in no way diminished when dealing with the things of this world. Whether drawing a bow or using a sword on the battlefield, whether flying in an airplane or talking to people, or whether engaged in other activities that may require the closest attention-they are continuously in the state of conscious enjoyment of the immutable Truth. Such is Sahaj Samadhi, the effortless and continuous life of Perfection and divinity in action.

సద్గురువుల స్థితులు మరియు అవతారుని స్థితి

సద్గురువుల్లాంటి, ఏడవ భూమిక చైతన్యం నుండి దిగి వచ్చిన బహు కొద్ది మందికి మాత్రమే సహజ సమాధి స్థితి సిద్దిస్తుంది. అవతారుని జీవితమే సహజసమాధి. జీవితం యొక్క మారిపోతూ ఉండే పరిస్థితులకు శక్తివంతంగా ప్రతిస్పందించే సమయంలో కూడా, ఈ సహజ సమాధి స్థితి యొక్క సమతూకం మరియు సామరస్యం ఎటువంటి అంతరాయం లేకుండానే కొనసాగుతాయి. జీవితం లోని మారే పరిస్థితులకు శక్తి వంతంగా ప్రతిస్పందిస్తూ కుడా ఈ స్థితి లో ప్రశాంతత మరియు ఐక్యత నిరంతరాయంగా ఉంటాయి. ఈ స్థితిలో ఉన్నవారు, భగవంతుని జీవితాన్ని జీవిస్తారు, మరియు ప్రతిచోటా, ప్రతి విషయంలోను భగంతుణ్ణి అనుభూతి పొందుతూ ఉంటారు. కనుక, ఈ ప్రపంచంతో వ్యవహరించేటప్పుడు వారి దైవీస్థితి ఏ విధంగానూ తగ్గిపోదు. ధనుస్సు నారిని లాగినా, యుద్ద భూమిలో ఖడ్గం దూసినా, విమానంలో ప్రయాణం చేసినా, లేదా ప్రజలతో మాట్లాడినా లేదా అత్యంత శ్రద్దను కనబర్చవలసిన ఏ ఇతర కార్యంలో అయినా నిమగ్నమైనా, వారు నిరంతరం స్థిరమైన సత్యాన్ని ఎరుకతో ఆస్వాదించే స్థితిలోనే ఉంటారు. సహజ సమాధి స్థితి అనగా 'అప్రయత్నపూర్వకమైన, నిరంతరాయమైన పరిపూర్ణ జీవితం మరియు క్రియాశీలతలో దైవత్వమే'.

The Dynamics of Spiritual Advancement

ఆధ్యాత్మిక పురోగమనం వేగం పుంజుకోవడం

Page_252

Para 252.1

Subjugation of body for higher life

Spiritual advancement begins when there is a radical change in the outlook of the worldly person. The worldly individual lives mostly for the body; and even in those pursuits that do not seem to have a direct reference to the body, in the last analysis the ultimate motive power is to be found in the desires connected with the body. For example, he lives to eat; he does not eat to live. He has not yet discovered any purpose clearly transcending the body, so the body and its comforts become the center of all his pursuits. But when he discovers values in which the soul is predominant, the body is at once relegated to the background. The maintenance of the body then becomes for him merely instrumental for the realization of a higher purpose. His body, which had formerly been a hindrance to true spiritual life, becomes an instrument for the release of higher life. At this stage the person attends to his bodily needs with no special feeling of self-identification, like the driver of a car who fills it with fuel and water so that it may be kept going.

ఉన్నతమైన జీవితాన్ని సాధించడం కోసం శరీరాన్ని అధీనంలోనికి తెచ్చుకోవడం

ప్రాపం చిక వ్యక్తి యొక్క దృష్టికోణంలో ఒక సమూలమైన మార్పు వచ్చినప్పుడే ఆధ్యాత్మిక పురోగమనం ప్రారంభమౌతుంది. ప్రాపంచిక వ్యక్తి శరీరం కోసమే ఎక్కువగా జీవిస్తాడు; శరీరం గురించి నేరుగా సంబంధం లేని ప్రయత్నాలలో సైతం, లోతుగా విశ్లేషించి చూస్తే, శరీరంతో ముడిపడి ఉన్న కోరికలే అంతిమ ప్రేరణశక్తి అవుతాయి అని కనుగొనవచ్చును. ఉదాహరణకు, మానవుడు జీవించి ఉండడం కోసమే తింటాడు గాని తినడం కోసమే జీవించడు. ఎందుకంటే, శరీరానికి ఆవల ఉండే ఎటువంటి ప్రయోజనాన్నీ అతడు ఇంకనూ స్పష్టంగా కనుగొనలేదు. కనుక, శరీరం మరియు దాని సౌఖ్యమే అతని వ్యాపకాలన్నింటికీ కేంద్రం అవుతాయి. అయితే, 'ఆత్మ ప్రబలంగా ఉన్న విలువలను కనుగొన్న వెంటనే', 'శరీరం' వెనక్కి నెట్టివేయబడుతుంది. అప్పుడు, శరీర నిర్వహణ అనేది అతనికి ఒక ఉన్నత ప్రయోజనాన్ని పొందడానికి అవసరమైన ఒక సాధనం మాత్రమే అవుతుంది. నిజమైన అధ్యాత్మిక జీవితం గడపడానికి గతంలో ఆటంకంగా ఉన్న అతని శరీరమే, ఇప్పుడు ఉన్నత జీవితం విడుదల అవ్వడానికి ఒక సాధనంగా మారిపోతుంది. ఈ దశలో సాధకుడు, స్వీయ-గుర్తింపు అనే ప్రత్యేక భావన లేకుండానే, తన శారీరక అవసరాలను పట్టించుకొంటూ ఉంటాడు. ఒక కారును నడిపే డ్రైవర్, కారు ఆగిపోకుండా ఉండడానికి గాను, ఎలా అయితే కారులో ఇంధనాన్ని మరియు నీటిని నింపుతాడో, అలా అన్నమాట.

Para 252.2

Quest for the goal

The very beginning of spiritual advancement is conditioned by the quest of that goal for which man lives-the goal for which he unconsciously loves and hates, and for which he goes through variegated joys and sufferings. Though he may be stirred by the pull of this incomprehensible and irresistible divine destiny, it may take a long time before he arrives at the mountain top of Truth-realization; and the path is constantly strewn with pitfalls and slippery precipices. Those who attempt to reach this mountain top have to climb higher and higher. And even if a person has succeeded in scaling great heights, the slightest mistake on his part might cast him down to the very beginning again. Therefore the aspirant is never safe unless he has the advantage of the help and guidance of a Perfect Master, who knows the ins and outs of the spiritual path, and who can not only safeguard the aspirant from a possible fall but lead him to the goal of Realization without unnecessary relapses.

గమ్యం కోసం అన్వేషణ

మానవుడు ఏ గమ్యం చేరుకోడానికైతే జీవిస్తాడో, ఆ గమ్యాన్ని చేరుకోవడం కోసం అతడు చేసే అన్వేషణయే ఆధ్యాత్మిక పురోగమనం యొక్క ప్రారంభాన్ని నిర్ణయిస్తుంది. అతడు ఎరుకలేకుండానే ప్రేమించేది, ద్వేషించేది ఈ గమ్యాన్ని చేరుకోడానికే. దాని కోసమే అతడు చిత్రవిచిత్రమైన ఆనందాలకు, బాధలకు లోనవుతాడు కూడా. తెలియనిది మరియు తిరుగులేనిది అయిన దైవవిధి చేతనే అతడు కదిలింపబడుతున్నప్పటికీ, సత్యానుభవం అనే పర్వత శిఖరాన్ని చేరుకోడానికి చాలా సమయం పట్టవచ్చును మరియు 'పైన కప్పి ఉంచిన గోతులతోను (ఆపదలతోను) మరియు జారుడుగా ఉండే కొండవాలులతోనూ' మార్గం నిరంతరం నిండి ఉంటుంది. ఈ పర్వత శిఖరాన్ని చేరుకోవాలని ప్రయత్నించేవారు ఎత్తుకు, మరింత ఎత్తుకు ఎక్కవలసి ఉంటుంది. ఒక వ్యక్తి గొప్ప ఎత్తులను అధిరోహించడంలో విజయం సాధించినప్పటికీ, అతడు ఒక చిన్న తప్పు చేసినా, అది అతణ్ణి తిరిగి ఆరంభ దశకు త్రోసివేయవచ్చును. కనుక, 'సద్గురువు యొక్క సహాయం మరియు మార్గదర్శకత్వం' అనే సౌలభ్యం సాధకుడికి లేకపోయినట్లయితే, సాధకుడెప్పుడూ సురక్షితంగా ఉండడు. ఎందుకంటే, సద్గురువు ఆధ్యాత్మిక మార్గం యొక్క లోతుపాతులను ఎరిగిన వాడు మరియు జారిపోయే ప్రమాదం నుండి సాధకుణ్ణి రక్షించగలిగినవాడు. అంతేకాకుండా, అనవసరంగా మరొకసారి ప్రయాణం చేసే అవసరం రాకుండా సాధకుణ్ణి భగవదనుభవమనే గమ్యం వైపుకు దారి తీయగలవాడు

కూడా.

Page_253

Para 253.1

Obstacles to advancement

The aspirant who attempts to reach the goal carries with him all the sanskaras he has accumulated in the past. But in the intensity of his spiritual longing, they remain suspended and ineffective for the time being. Time and again, however, when there is a slackening of spiritual effort, the sanskaras hitherto suspended from action gather fresh strength and, arraying themselves in a new formation, constitute formidable obstacles in the spiritual advancement of the aspirant.

పురోగమనంలో ఎదురయ్యే అడ్డంకులు

గమ్యం చేరుకోడానికి ప్రయత్నించే సాధకుడు, గతంలో అతడు కూడబెట్టుకున్న సంస్కారాలన్నింటినీ తన వెంట మోసుకుపోతాడు. అయితే, అతని ఆధ్యాత్మిక తపన యొక్క తీవ్రతలో, ఆ సంస్కారాలు తాత్కాలికంగా పని చేయకుండా నిలిచిపోతాయి మరియు నిష్ఫలం చేయబడతాయి. అయితే, ఆధ్యాత్మిక ప్రయత్నం మందగించినప్పుడల్లా, అప్పటివరకూ పనిచేయకుండా నిలిపివేయబడిన సంస్కారాలు, ఎప్పటికప్పుడు క్రొత్త బలాన్ని పుంజుకుంటాయి మరియు తమను తాము ఒక క్రొత్త వ్యూహంలో అమర్చుకుని తరచుగా సాధకుని పురోగమనానికి బలమైన అడ్డంకులుగా మారతాయి.

Para 253.2

Analogy of a river

This might be illustrated by the analogy of a river. The powerful current of a river carries with it great quantities of silt from the source and the banks. As long as these quantities are suspended in water they do not hinder the flow of the river, though they may slow it down. When the current becomes slower in the plains, and particularly toward the mouth, this bulk tends to deposit in the river bed and to form huge islands or deltas. These not only obstruct the current but often divert it or even split it into smaller streams and, on the whole, weaken the force of the mighty river. Or again, when the river is in flood, it sweeps away all obstacles of trees, bushes, and rubbish in its path; but when these accumulate to a certain degree, they can constitute a serious hindrance to the flow of the river. In the same way, the path of spiritual advancement is often blocked by the obstacles of its own creation, and these can be removed only through the help of the Master.

ఒక నదిని ఉపమానంగా తీసుకోవడం

ఈ విషయాన్ని ఒక నదిని ఉపమానంగా తీసుకోవడం ద్వారా వివరించవచ్చును. ఒక నది యొక్క శక్తివంతమైన ప్రవాహం తన వెంట పెద్ద మొత్తంలో మూలం నుండి మరియు ఒడ్డుల నుండి పూడిక మట్టిని మోసుకుంటూ పోతుంది. ఈ పూడిక మొత్తాలు నీటిలో కరిగిపోయి ఉన్నంతవరకు అవి నదీ ప్రవాహాన్ని అడ్డగించవు. కాని, అవి ప్రవాహ వేగాన్ని తగ్గించవచ్చును గాక. అయితే, మైదానాలలోకి వచ్చేసరికి నదీ ప్రవాహం నెమ్మదిస్తుంది. అప్పుడు, ముఖ్యంగా నదీ ముఖం వద్ద ఈ పూడిక మొత్తం జమ అవ్వడానికి మొగ్గుచూపి 'ద్వీపాలను, డెల్టాలను' రూపొందిస్తుంది. ఇవి ప్రవాహాన్ని అడ్డగించడమే కాకుండా, తరచుగా ప్రవాహాన్ని దారి మళ్ళించి చిన్న చిన్న ప్రవాహాలుగా చీలుస్తాయి కూడా. వీటివలన శక్తివంతమైన నది యొక్క ప్రవాహం బలహీనమైపోతుంది. మళ్ళీ, నదికి వరదలు వచ్చినప్పుడు చెట్లు, పొదలు, చెత్త మొదలైన అడ్డంకులన్నీ కొట్టుకుపోతాయి. అయితే ఈ అడ్డంకులు ఒక స్థాయికి మించి ప్రోగుపడినప్పుడు, అవి నదీ ప్రవాహానికి ఒక తీవ్రమైన అడ్డంకిగా పరిణమిస్తాయి. అదే విధంగా, ఆధ్యాత్మిక

పురోగమన మార్గం తరచూ స్వీయ సృష్టి అయిన ఆటంకాల చేతనే అడ్డగింపబడుతుంది. వీటిని తొలగించుకోవడం సద్గురువు యొక్క సహాయం ద్వారా మాత్రమే సాధ్యం అవుతుంది.

Para 253.3

Egoism must disappear

The help of the Master is most effective when the aspirant surrenders his ego-life in favor of the unlimited life that the Master represents. Complete self-surrender is most difficult to achieve, and yet the most essential condition of spiritual advancement is the decreasing of egoism to its minimum. The objective of spiritual advancement is not so much "works" but the quality of life free from ego consciousness. If the aspirant has many great things to his credit that he has claimed as his, his ego fastens itself upon the achievements; and this constitutes a formidable hindrance to life unlimited. Hence comes the futility of rituals and ceremonies, acts of charity and good works, external renunciation and penances, when rooted in ego-consciousness.

అహంకారం తప్పనిసరిగా అదృశ్యమవ్వాలి

గురువు అపరిమిత జీవనానికి ప్రాతినిధ్యం వహిస్తాడు. అటువంటి జీవనాన్ని పొందడానికి ప్రతిఫలంగా సాధకుడు గనుక తన అహం తోడైన జీవితాన్ని అర్పించినట్లయితే, గురువు యొక్క సహాయం అత్యంత ప్రభావశీలంగా ఉంటుంది. సంపూర్ణమైన సర్వార్పణను సాధించడం చాలా కష్టం. అయితే, అలా అహంభావాన్ని కనిష్ట స్థాయికి తగ్గించుకోవడం అనేది ఆధ్యాత్మిక పురోగమనం యొక్క అత్యంత ప్రధానమైన షరతు. ఆధ్యాత్మిక పురోగతి యొక్క లక్ష్యం 'అహం-భరిత చైతన్యం లేని జీవన నాణ్యతను సాధించడమే' కాని, లెక్కకు మిక్కిలిగా "కార్యకలాపాలలో"(దానధర్మాలు చేయడం, ప్రపంచ జీవితంలో అనేక విజయాలను సాధించడం) నిమగ్నమవ్వడం కాదు. సాధకుడు తన ఘనతను చాటుకోడానికి అనేక గొప్ప విషయాలు ఉన్నట్లయితే, అతని అహం ఆ విజయాలను మరింత గట్టిగా అంటిపెట్టుకుని ఉంటుంది. అపరిమిత జీవనానికి ఇదే ఒక బలీయమైన అడ్డంకిగా మారుతుంది. అందువల్లనే 'ఆచారాలు మరియు మత కర్మలు, దాన ధర్మాలు మరియు మంచి కర్మలు, బాహ్య సన్యాసం మరియు ప్రాయశ్చిత్తాలు మొదలగువాటికి అహం-భరిత చైతన్యం ఆధారంగా ఉన్నప్పుడు, అవన్నీ నిష్ఫలమైనవే అవుతాయి.

Page_254

Para 254.1

The dilemma

It is therefore most necessary for the aspirant to keep free from the idea "I do this, and I do that." This does not mean that the aspirant is to avoid all activity through fear of developing this form of the ego. He may have to take to the life of action to wear out the ego he has already developed. Thus he is caught up in a dilemma: if he stays inactive, he does nothing to break through the prison of his ego-life; and if he takes to a life of action, he is faced with the possibility of his ego being transferred to these new acts.

ఎటూ తోచని స్థితి

అందువల్ల, సాధకునికి "నేను ఇది చేస్తున్నాను, నేను అది చేస్తున్నాను" అనే ఆలోచన లేకుండా ఉండడం చాలా అవసరం. 'అహం యొక్క ఈ రూపాన్ని పెంపొందించుకుంటానేమో అనే భయంతో సాధకుడు అన్ని కార్యకలాపాల నుండి తప్పించుకోవాలని' దీని అర్థం కాదు. అప్పటికే పెంపొందిచుకున్న అహాన్ని క్షయం చేసుకోవడం కోసం అతడు క్రియాశీలమైన

జీవితాన్నేఎంచుకోవాల్సి ఉంటుంది. ఆ విధంగా అతడు ఎటూ తోచని ఒక స్థితిలో చిక్కుకుపోతాడు: అతడు గనుక నిష్క్రియాత్మకంగా ఉంటే తన అహం తోడైన జీవితం అనే జైలు నుండి బయట పడడానికి అతడు ఏమీ చేయనట్టే లెక్క; అలా కాకుండా, అతడు క్రియాశీలమైన జీవితాన్ని ఎంచుకున్నట్లయితే, అతని అహం ఈ క్రొత్త చర్యలకు బదిలీ అయ్యే అవకాశాన్ని (ప్రమాదాన్ని) అతడు ఎదుర్కోవాల్సి ఉంటుంది.

Para 254.2

Treading path like walking on edge of sword

For spiritual advancement the aspirant has to avoid these two extremes and yet carry on a life of creative action. Treading the spiritual path is not like riding a saddled horse but like walking on the sharp edge of a sword. Once a rider is on horseback, he is practically at rest, sitting with more or less ease and requiring very little effort or attention to proceed. Treading the spiritual path, however, requires utmost attention and carefulness since the path affords no halting places or room for expansion of the ego-life. He who enters the path can neither remain where he is nor can he afford to lose his balance. He is thus like one who attempts to walk on the sharp edge of a sword.

'మార్గంలో నడవడం' అనగా 'కత్తి అంచున నడవడం' వంటిదే

అధ్యాత్మిక పురోగమనం కోసం సాధకుడు ఈ రెండు విపరీతాలనూ (నిష్క్రియాత్మకంగా ఉండడం మరియు పూర్తిగా కార్యశీలంగా ఉండడం) నివారిస్తూనే సృజనాత్మకమైన చేతలతో కూడిన జీవితాన్ని కొనసాగించాలి. ఆధ్యాత్మిక మార్గంలో నడవడం అంటే, జీను వేసిన గుర్రాన్ని స్వారీ చేయడం వంటిది కాదు; అది కత్తి యొక్క పదునైన అంచు మీద నడవడం వంటిది. రౌతు ఒకసారి గనుక గుర్రం మీద కూర్చుంటే, అతడు దాదాపుగా ఇక సుఖంగానే ఉంటాడు మరియు అతడు ముందుకు సాగడానికి పెద్ద శ్రమపడవలసిన అవసరం కూడా ఉండదు. కనుక, అతడు ఇంచుమించు విశ్రాంతిలో ఉన్నట్టే లెక్క. అయితే, ఆధ్యాత్మిక మార్గంలో నడవడానికి అత్యంత శ్రద్ధ మరియు జాగ్రత్త అవసరం. ఎందుకంటే, మధ్యలో ఎలాంటి మజిలీలు ఉండవు మరియు అహం తోడైన జీవితాన్ని విస్తృతపరచుకోడానికి మార్గంలో తావుండదు కూడా. మార్గంలో ప్రవేశించిన వాడు తాను ఉన్నచోట అలాగే ఉండలేడు లేదా అతడు తన సమతూకాన్ని పోగొట్టుకోలేడు. ఆ విధంగా, అతడు ఒక కత్తి యొక్క పదునైన అంచు మీద నడవడానికి ప్రయత్నించే వ్యక్తిని పోలి ఉంటాడు.

Para 254.3

Constructing new ego subservient to Master

To avoid inaction on the one hand and pride of action on the other, it is necessary for the aspirant to construct in the following manner a provisional and working ego that will be entirely subservient to the Master. After doing the task he does not tarry to claim the results of action or enjoy them but becomes free of them by offering them to the Master. By training his mind in this spirit, he succeeds in creating a new ego-which, though only provisional and working, is amply able to become a source of confidence, feeling, enthusiasm, and "go" that true action must express. This new ego is spiritually harmless, since it derives its life and being from the Master, who represents Infinity. And when the time comes, it can be thrown away like a garment.

గురువుకు లోబడి ఉండే క్రొత్త అహాన్ని నిర్మించుకోవడం

ఒక ప్రక్క, నిష్క్రియను నివారించడానికి, మరోప్రక్క చేతల వలన ఏర్పడే అహంకారాన్ని నివారించడానికి, గురువుకు పూర్తిగా లోబడి ఉండే 'తాత్కాలికమైన మరియు కార్యాచరణకు పనికొచ్చే అహాన్ని' ఈ క్రింది పద్ధతిలో నిర్మించుకోవడం సాధకునికి అవసరం అవుతుంది. ఆ పని చేసిన తరువాత (అటువంటి ఆహాన్ని నిర్మించుకున్న తరువాత), సాధకుడు తన చర్య యొక్క

ఫలితాలకు తానే కారణమని చాటుకోడానికి గాని లేదా వాటిని ఆస్వాదించడానికి గాని వేచి ఉండకుండా, ఫలితాలను గురువుకు అర్పించి వాటి నుండి విముక్తి పొందుతాడు. ఈ స్ఫూర్తిలో తన మనస్సుకు శిక్షణ ఇవ్వడం ద్వారా, అతడు ఒక క్రొత్త అహాన్ని సృష్టించుకోవడంలో విజయం సాధిస్తాడు. ఈ అహం తాత్కాలికమైనది మరియు కార్యాచరణకు పనికివచ్చేది మాత్రమే అయినప్పటికీ, అది నిజమైన "చర్య" వ్యక్తమవ్వడానికి అవసరమైన ఆత్మ విశ్వాసానికి, భావనకు, ఉత్సాహానికి, ముందుకు కదలడానికి తగిన ఒక ఆధారం కాగలగుతుంది. ఈ క్రొత్త అహం దాని జీవాన్ని మరియు ఉనికిని అనంతతకు ప్రాతినిధ్యం వహించే గురువు నుండి పొందుతుంది కాబట్టి, అది ఆధ్యాత్మికంగా హానికరమైనది కాదు. అవసరమైనప్పుడు, ఆ ఆహాన్ని ఒక వస్త్రం వలె విసిరి పారవేయవచ్చును.

Page_255

Para 255.1

There are thus two types of ego-one that can only add to the limitations of the soul, and the other that helps it toward emancipation. The passage from the limiting ego of the worldly to the egolessness of infinite life lies through the construction of a provisional ego generated by wholehearted allegiance to the Master. The construction of a new ego entirely subservient to the Master is indispensable to the dynamics of spiritual advancement.

ఆ విధంగా, అహం రెండు రకాలుగా ఉంటుంది. ఒకటి, ఆత్మ యొక్క పరిమితులను పెంచేది మాత్రమే, రెండవది విమోచనం దిశగా సహాయం చేసేది. ప్రపంచానికి చెందిన 'పరిమిత అహం' నుండి 'అనంత జీవనం యొక్క అహం-లేనితనానికి ప్రయాణం' గురువుకు హృదయపూర్వక విశ్వాసం చూపడం ద్వారా ఉత్పన్నమయ్యే తాత్కాలిక ఆహాన్ని నిర్మించడం అనే ప్రక్రియ ద్వారా సాగుతుంది. గురువుకు పూర్తిగా లోబడి ఉండే ఒక క్రొత్త ఆహాన్ని నిర్మించుకోవడం ఆధ్యాత్మిక పురోగమనం వేగం పుంజుకోడానికి అనివార్యం అవుతుంది.

Para 255.2

Sudden transition to egoless life impossible

The aspirant has been accustomed to derive zest in life from his limited ego, and an immediate transition from the life of egoistic action to that of egoless action is impossible on one's own and also not advisable. If the aspirant were immediately required to avoid all forms of ego-consciousness, he would have to revert to a state of negative passivity, without any joy of expression. Or he would have to seek expression through activity that is merely automatic, like that of a lifeless machine, and therefore he could not derive any sense of fulfillment. The real problem is that the aspirant has to abandon his life of the limited ego and enter into the limitlessness of the egoless life without lapsing into a coma, where there would be an ebbing of all life. Such a coma might give temporary relief from the limitation of the ego-life, but it cannot initiate the aspirant into the infinity of egoless activity.

అహంలేని జీవనానికి అకస్మాత్తుగా మారిపోవడం అసాధ్యమే

సాధకుడు జీవితంలో ఆనందోత్సాహాలను తన పరిమిత అహం నుండి మాత్రమే పొందడానికి అలవాటు పడ్డాడు. అహంభావంతో కూడిన చేతల జీవనం నుండి అకస్మాత్తుగా అహంలేని చేతల జీవనంలోనికి మారడం అనేది స్వంతంగా సాధించడం అసాధ్యమే అవుతుంది. అలా జరగడం మంచిది కాదు కూడా. సాధకుడు గనుక అన్ని రకాల అహం-భరిత చైతన్యాలను వెంటనే నివారించవలసి వచ్చినట్లయితే, అతడు ఎటువంటి ఆనందాన్ని వ్యక్తం చేయకుండా, ప్రతికూలమైన నిష్క్రియాస్థితికి

మరలిపోవలసి ఉంటుంది; లేదా అతడు ఒక నిర్జీవ యంత్రం లాగా కేవలం స్వయం చాలకంగా ఉండే కార్యాచరణ ద్వారా వ్యక్తీకరణను కోరుకోవలసి ఉంటుంది. కనుక, అతడు ఎటువంటి సంతృప్తి భావనను పొందలేడు. అసలు పరిష్కరించాల్సిన సమస్య ఏమిటంటే, సాధకుడు పరిమిత అహం తోడైన తన జీవితాన్ని విడిచిపెట్టి, 'యావత్ జీవం క్షయం అయిపోయే కోమాలోకి' జారిపోకుండా 'అహంలేని జీవితం' అనే అపరిమితత్వంలోనికి ప్రవేశించాలి. 'అహం తోడైన జీవితం యొక్క పరిమితి' నుండి అటువంటి కోమా తాత్కాలిక ఉపశమనం ఇవ్వవచ్చును గాక. కాని, అది సాధకుణ్ణి అహంలేని కార్యాచరణ అనే అనంతతలోనికి ప్రవేశ పెట్టలేదు.

Para 255.3

Spiritual advancement usually gradual

This is the reason why, in most cases, spiritual advancement has to be very gradual and often takes several lives. Where a person seems to have taken long strides in his spiritual advancement, he has merely recapitulated the advancement already secured in previous lives-or there has been special intervention by a Sadguru. In normal cases the advancement of the aspirant has to be gradual. The distance between the limited life of the ego and the limitlessness of the egoless life has to be covered by gradual stages of ego-transformation-so that egoism is replaced by humility, surging desires are replaced by steadily growing contentment, and selfishness is replaced by selfless love.

అధ్యాత్మిక పురోగతి సాధారణంగా నిదానంగానే సాగుతుంది

ఈ కారణంగానే, ఎక్కువ సందర్భాలలో ఆధ్యాత్మిక పురోగతి చాలా క్రమంగా జరుగవలసి ఉంటుంది. తరచూ దీనికి అనేక జన్మలు ఆవసరమౌతాయి. ఒక వ్యక్తికి తన ఆధ్యాత్మిక పురోగమనంలో పురోగతి సాధించినట్లు అనిపించింది అంటే, అతడు గత జన్మలలో అప్పటికే సాధించిన పురోగతిని కేవలం క్రోడీకరించి చెప్పినట్టే లెక్క; లేదా దీనిలో ఒక సద్గురువు యొక్క ప్రత్యకమైన జోక్యం ఉంది అనే విషయాన్ని కేవలం క్రోడీకరించి చెప్పినట్టే లెక్క. సాధారణ సందర్భాలలో, సాధకుని పురోగతి నిదానంగానే జరిగి తీరాలి. అహం యొక్క పరిమిత జీవనానికీ మరియు అహంలేని జీవనం యొక్క అపరిమితత్వానికీ మధ్య ఉండే దూరం, అహం యొక్క పరివర్తన ప్రక్రియలోని 'అంచెలంచెలుగా ఉండే దశలచే' నింపబడాలి. అప్పుడు అహం స్థానాన్ని అణకువ ఆక్రమిస్తుంది, ఎగసిపడే కోరికల స్థానాన్ని స్థిరంగా పెరిగే సంతృప్తి ఆక్రమిస్తుంది, మరియు స్వార్థం స్థానాన్ని నిస్వార్థమైన ప్రేమ ఆక్రమిస్తుంది.

Page_256

Para 256.1

Ego subservient to Master ensures his help

When the ego is entirely subservient to the Master, it is not only spiritually harmless but indispensable and directly contributory to the spiritual advancement of the aspirant, because it brings him closer and closer to the Master through the life of selfless service and love. The constant inward contact with the Master that it secures makes him particularly amenable to the special help the Master alone can give. The aspirant who renounces the life of an uncurbed and separative ego in favor of a life of self-surrender to the Master is operating, through this new subservient ego, as an instrument in the hands of the Master. In reality the Master is working through him. Just as an instrument has a tendency to get out of order while being put to use, the aspirant is also likely to go wrong during his working in the world. From time to time the instrument has to be cleansed, overhauled, repaired, and set right. In the same way the aspirant-who during his work has developed new problems, entanglements, and shelters

for the personal ego-has to be put into working order so that he can move ahead.

'గురువుకు లోబడి ఉండే అహం' గురువు యొక్క సహాయం తప్పనిసరిగా అందేలా చేస్తుంది

అహం పూర్తిగా గురువుకు లోబడి ఉన్నప్పుడు, అది ఆధ్యాత్మికంగా ఎటువంటి హానీ చేయదు; అంతేకాకుండా, సాధకుని పురోగమనానికి అది అనివార్యమౌతుంది మరియు ప్రత్యక్షంగా దోహద పడుతుంది కూడా. దీనికి కారణం, అది (అహం పూర్తిగా గురువుకు లోబడి ఉండడం) నిస్వార్థమైన సేవ మరియు ప్రేమతో కూడిన జీవితం ద్వారా అతణ్ణి గురువుకు దగ్గరగా, మరింత దగ్గరగా తీసుకు వస్తుంది కాబట్టి. 'గురువుతో అది ఏర్పరచుకున్న నిరంతరాయమైన ఆంతరిక సాంగత్యం' గురువు మాత్రమే చేయగల ప్రత్యేక సహాయాన్ని సాధకుడు అందుకోడానికి ప్రధానంగా దోహదపడుతుంది. 'నియంత్రించని వేర్పాటు అహం యొక్క జీవితాన్ని' గురువుకు స్వీయ-సర్వార్పణ గావించే జీవితం గడపడానికి గాను పరిత్యజించిన సాధకుడు, గురువుకు లోబడి ఉండే ఈ క్రొత్త అహం ద్వారా, గురువు చేతిలో ఒక సాధనంగా వ్యవహరిస్తుంటాడు. వాస్తవానికి, గురువు సాధకుని ద్వారా పనిచేస్తుంటాడు. ఒక సాధనాన్ని సుదీర్ఘంగా ఉపయోగిస్తూ ఉన్నప్పుడు అది సహజంగానే వాడడానికి పనికిరాకుండా పోతుంది. అదే విధంగా, సాధకుడు కూడా ప్రపంచంలో పనిచేస్తూ ఉన్నప్పుడు అతడు గురువు యొక్క పనికి పనికిరాకుండా పోయే అవకాశం ఉంది. ఎప్పటికప్పుడు, సాధానాన్ని శుభ్రం చేయాలి, సమగ్రంగా పరిశీలన చెయ్యాలి మరియు అవసరమైన మరమ్మత్తు చేపట్టాలి. అదే విధంగా, సాధకుడు పని చేస్తున్నప్పుడు అతడు ప్రోగుచేసుకున్న క్రొత్త సమస్యలు, చిక్కులు, మరియు అతని అహం యొక్క క్రొత్త ఆశ్రయాలు-వీటన్నింటినీ పరిష్కరించి అతడు ముందుకు సాగడానికి గురువు దోహదపడాలి.

Para 256.2

Need for recurring contact with Master

The aspirant who enlists in the service of the Master may be compared to a broom with which the Master sweeps the world clean of its impurities. The broom is bound to accumulate the dirt of the world; and unless cleansed again and again and given a new tone, it becomes less efficient in the course of time. Each time the aspirant goes to the Master, it is with fresh spiritual problems. He might have got caught in new entanglements connected with a craving for honor, riches, or other worldly things that allure man. If he pursues these, he might get them; but he might be far from the goal of experiencing God, on whom he had set his heart.

గురువుతో సాంగత్యాన్ని మళ్ళీ మళ్ళీ చేయాల్సిన అవసరం

గురువు యొక్క సేవకు పూనుకున్న సాధకుణ్ణి ఒక ఛీపురుతో పోల్చవచ్చును. గురువు ఆ చీపురును వాడి ప్రపంచాన్ని మలినాల నుండి శుభ్రంగా ఊడుస్తాడు. ప్రపంచం యొక్క మురికి ఆ చీపురుకు తప్పనిసరిగా అంటుతుంది. కాల క్రమంలో, చీపురును మళ్ళీ మళ్ళీ శుభ్రం చేస్తూ ఉండకపోయినట్లయితే, అది దాని సామర్థ్యాన్ని కోల్పోతుంది. ప్రతిసారీ, సాధకుడు తాజా ఆధ్యాత్మిక సమస్యలతోనే గురువు వద్దకు వెళతాడు. అతడు ప్రతిష్ఠ, సంపదలు, లేదా మానవుణ్ణి ఆకర్షించే ఇతర ప్రాపంచిక విషయాల గురించిన తీవ్రమైన క్రొత్త కోరికలలో చిక్కుకోవచ్చును కూడా. అతడు వాటి వెంట పడినట్లయితే, వాటిని పొందవచ్చును కూడా. అయితే, అతడు తన హృదయాన్ని లగ్నం చేసిన 'భగవంతుణ్ణి పొందడం అనే గమ్యం' నుండి చాలా దూరంలోనే ఉండిపోవచ్చును.

Para 256.3

Only through the active intervention of the Master can such spiritual disorders be cured. This task of curing spiritual diseases is comparable to the performance of an operation by a surgeon, who promptly removes the very cause that had been sapping the vital energies of a patient. If a person develops

physical ailments and complaints, he must go to the doctor; and if he develops spiritual troubles, he must go to the Master. Thus recurring contact with the Master is most necessary throughout the process of spiritual advancement.

గురువు యొక్క చురుకైన జోక్యం ద్వారా మాత్రమే అటువంటి ఆధ్యాత్మిక రుగ్మతలు నయం కాగలవు. ఆధ్యాత్మిక రుగ్మతలను నయం చేసే ఈ పనిని ఒక శస్త్ర వైద్యుడు చేసే శస్త్ర చికిత్సతో పోల్చవచ్చును. అటువంటి వైద్యుడు రోగి యొక్క జీవశక్తులను బలహీనపరచే మూల కారణాన్ని తక్షణమే తొలగిస్తాడు. ఒక వ్యక్తి అనారోగ్యం బారిన పడినట్లయితే మరియు ఆరోగ్య ఇబ్బందులు తలెత్తినట్లయితే, అతడు తప్పనిసరిగా వైద్యుణ్ణి సంప్రదించాలి. అలాగే, ఒక వ్యక్తి ఆధ్యాత్మికంగా ఇబ్బందులకు గురయినట్లైతే అతడు తప్పనిసరిగా గురువును ఆశ్రయించాలి. ఆ విధంగా, యావత్ ఆధ్యాత్మిక పురోగమన ప్రక్రియలోనూ గురువుతో సాంగత్యాన్ని పునరావృతం చేసుకోవడం అనేది అత్యంత ప్రధానమైన అవసరం అవుతుంది.

Para 256.4

Each resurrection of ego needs fresh surrender

The Master helps the aspirant in his own invincible ways, which have no parallel in the ways of the world. If the aspirant is to be the recipient of this help, he must make a real effort to surrender himself to the divine will of the Master. The personal ego, which the aspirant renounced in his first surrenderance to the Master, may reappear in a new aspect-even within the artificial ego meant to be completely subservient to the Master and create disorder in its smooth working. Hence this new resurrection of the limited personal ego of the aspirant needs to be counteracted through fresh surrender to the Master. The series of successive resurrections of the personal ego have to be accompanied by a series of fresh acts of surrenderance to the Master.

అహం తిరిగి కనిపించిన ప్రతిసారీ తాజా సర్వార్పణ అవసరం

ప్రపంచం యొక్క తీరు తెన్నులతో పోల్చడానికి సాధ్యం కాని తన స్వీయ అజేయ రీతిలో గురువు సాధకుడికి సహాయం చేస్తాడు. సాధకుడు గనుక ఈ సహాయాన్ని అందుకోవాలంటే, గురువు యొక్క దైవీ ఇచ్ఛకు తనను తాను సర్వార్పణ గావించుకోడానికి అతడు నిజమైన ప్రయత్నం తప్పనిసరిగా చేయాలి. గురువుకు మొదటిసారిగా సర్వార్పణ అయినప్పుడే సాధకుడు పరిత్యజించిన అతని వ్యక్తిగత అహం, గురువుకు పూర్తిగా సర్వార్పణ అవ్వడానికి ఉద్దేశించబడిన కృత్రిమ అహంలో సైతం, మరొక క్రొత్త రూపంలో తిరిగి కనిపించవచ్చును. అంతేకాకుండా, అది సజావుగా పనిచేయడంలో కలతను సృష్టించవచ్చును కూడా. కనుక, 'పరిమిత వ్యక్తిగత అహం' ఇలా క్రొత్తగా తిరిగి కనిపించినప్పుడు, గురువుకు తాజాగా సర్వార్పణ అవ్వడం ద్వారానే దానిని ఎదుర్కోవలసి ఉంటుంది. వ్యక్తిగత అహం యొక్క వరుస పునరుత్థానాల పరంపరను, గురువుకు తాజా సర్వార్పణల పరంపర అనుసరించాలి.

Page_257

Para 257.1

Last surrenderance is that of separateness

Progress from one surrender to greater surrender is a progression from a minor conquest to a major one. The more complete forms of surrenderance represent the higher states of consciousness, since they secure greater harmony between the aspirant and the Master. Thus the infinite life of the Perfect Master can flow through the aspirant in more abundant measure. Spiritual advancement is a succession of one surrender after another until the goal of the final surrenderance of the separate ego-life is completely achieved. The last surrender is the only complete surrenderance. It is the counterpart

of the final union in which the aspirant becomes one with the Master. Therefore, in a sense, the most complete surrender to the Master is equivalent to the attainment of the Truth, which is the ultimate goal of all spiritual advancement.

అంతిమంగా సర్వార్పణ అయ్యేది వేర్పాటుతనమే

ఒక సర్వార్పణ నుండి మరింత ఉన్నతమైన సర్వార్పణకు పురోగమించడం అనేది ఒక చిన్న విజయం నుండి ఒక ప్రధానమైన విజయానికి సాగే పురోగతియే అవుతుంది. సర్వార్పణ యొక్క మరింత సంపూర్ణమైన రూపాలు సర్వార్పణ యొక్క అత్యున్నత స్థితులకు ప్రాతినిధ్యం వహిస్తాయి. ఎందుకంటే, అవి సాధకునికి, గురువుకు మధ్య మరింత సామరస్యాన్ని సాధిస్తాయి కాబట్టి. ఆ విధంగా, సద్గురువు యొక్క అనంత జీవనం సాధకుని గుండా మరింత సమృద్ధిగా ప్రవహించగలదు. 'వేర్పాటు అహం-భరిత జీవితం' చివరిగా సర్వార్పణ చేయబడడం అనే గమ్యాన్ని పూర్తిగా చేరుకునేవరకూ, ఆధ్యాత్మిక పురోగతి అంటే, ఒక సర్వార్పణ తరువాత మరొక సర్వార్పణ చేసుకుంటూ పోవడం అనే పరంపరయే. చివరి సర్వార్పణ మాత్రమే, సంపూర్ణమైన సర్వార్పణ. ఇది సాధకుడు గురువుతో ఒకటైపోయే చిట్టచివరి ఐక్యత యొక్క ప్రతిరూపమే అవుతుంది. కనుక, ఒక భావంలో, గురువుకు అత్యంత సంపూర్ణమైన సర్వార్పణ కావడం అనగా, యావత్ ఆధ్యాత్మిక పురోగతికి అంతిమ గమ్యం అయిన సత్యాన్ని సాధించడమే అవుతుంది.

The Deeper Aspects of Sadhana

సాధనకు సంబంధించిన లోతైన అంశాలు

Page_258

Para 258.1

Transition to deeper aspects of sadhana

For most persons, spiritual sadhana, or practice, consists in the external observance of rituals and ceremonies prescribed by their own religion. In the initial stages such observance has its own value as a factor contributing toward self-purification and mental discipline. But ultimately the aspirant has to transcend the phase of external conformity and become initiated into the deeper aspects of spiritual sadhana. When this happens, the external aspect of religion falls into the background; and the aspirant gets interested in the essentials revealed in all the great religions. True sadhana consists in a life that is based upon spiritual understanding, and it comes to a person who is truly keen about spiritual realities.

సాధనకు సంబంధించిన లోతైన అంశాలలోకి ప్రవేశించడం

చాలా మందికి, ఆధ్యాత్మిక సాధన లేదా అభ్యాసం అనగా తమ స్వీయ మతం నిర్దేశించిన ఆచారాలు, సంప్రదాయాలను బాహ్యంగా ఆచరించడమే. తొలిదశలలో, అటువంటి ఆచరణ స్వీయ-శుద్ధికి మరియు మానసిక క్రమ శిక్షణకు దోహదపడుతుంది. కాని, అంతిమంగా సాధకుడు బాహ్య అనుసరణ దశను కూడా అధిగమించి ఆధ్యాత్మిక సాధన యొక్క లోతైన అంశాలలోనికి ప్రవేశించాలి. ఇది సంభవించినప్పుడు, మతం యొక్క బాహ్య అంశం నేపధ్యంలోకి మరలిపోతుంది మరియు సాధకునికి గొప్ప మతాలన్నింటిలోనూ వెల్లడింపబడిన ప్రధాన అంశాల మీద ఆసక్తి కలుగుతుంది. ఆధ్యాత్మిక

అవగాహన మీద ఆధారపడిన ఒక జీవితమే నిజమైన సాధన అవుతుంది. ఆధ్యాత్మిక వాస్తవాల గురించి నిజమైన ఆసక్తి ఉన్న ఒక వ్యక్తికి మాత్రమే ఆధ్యాత్మిక అవగాహన కలుగుతుంది.

Para 258.2

Diversity of sadhanas

Sadhana must never be regarded as consisting in the application of rigid laws. Just as in life there cannot be and need not be strict and unrelieved uniformity, in spiritual life there is ample room for diversity of sadhanas. The sadhana that is useful for a particular aspirant is bound to be related to his sanskaras and temperament; and so, although the spiritual goal for all is the same, the sadhana of a given aspirant may be peculiar to himself. However, since the goal is the same for all, the differences with regard to sadhana are not of vital importance; and the deeper aspects of sadhana have importance for all aspirants in spite of their differences.

సాధనలలోఉండే వైవిధ్యం (సాధన నానా విధాలుగా ఉంటుంది)

సాధన అంటే కఠినమైన నియమాల అనువర్తనంగా (అనుసరించడంగా) పరిగణించకూడదు. జీవితంలో కఠినమైన మరియు ఉపశమనమెరుగని ఏకరూపత ఉండకూడదు, అది అవసరం లేదు కూడా. ఆధ్యాత్మిక జీవితంలో సాధనాల వైవిధ్యానికి తగినంత అవకాశం ఉంది. నిర్దిష్టమైన ఒక సాధకునికి ఉపయోగపడే సాధన, తప్పనిసరిగా అతని సంస్కారాలకు మరియు మనో స్వభావానికి సంబంధించినదై ఉంటుంది. కనుక, అందరి అధ్యాత్మిక గమ్యం ఒక్కటే అయినప్పటికీ, ఒక సాధన ఒక నిర్దిష్టమైన సాధకునికే ప్రత్యేకమై ఉండవచ్చును. అయితే, అందరి గమ్యం ఒక్కటే కాబట్టి, సాధనకు సంబంధించిన భేదాలు కీలకమైన ప్రాధాన్యతను కలిగి ఉండవు. సాధకులందరికీ, వారి మధ్య వ్యత్యాసాలు ఉన్నప్పటికీ, 'సాధన యొక్క లోతైన అంశాలు' ప్రాధాన్యతను కలిగి ఉంటాయి.

Para 258.3

Sadhana in spiritual and material realms

Sadhana in the spiritual realm is bound to be essentially different from sadhana in the material field because the end is intrinsically different. The end sought in the material field is a product that has its beginning and end in time. The end sought in the spiritual realm is a completeness that transcends the limitations of time. Therefore in the material field, sadhana is directed toward the achievement of something that is yet to be; but in spiritual life it is directed toward the realization of that which always has been, will ever be, and now IS.

ఆధ్యాత్మిక రంగంలో సాధన మరియు భౌతిక రంగంలో సాధన

ఆధ్యాత్మిక రంగంలో సాధన భౌతిక క్షేత్రంలో సాధన కంటే తప్పనిసరిగా భిన్నంగా ఉంటుంది. ఎందుకంటే, వాటి అంతిమ ఫలితం యొక్క స్వభావంలో ఈ రెండూ భిన్నంగా ఉంటాయి. భౌతిక క్షేత్రంలో పొందగోరే ఫలితం యొక్క 'ఆరంభం మరియు అంతం' కాలం యొక్క పరిధిలోనే ఉంటాయి. అదే, ఆధ్యాత్మిక రంగంలో పొందగోరే ఫలితం మాత్రం కాల పరిమితులను అధిగమించి ఉండే ఒక పరిపూర్ణత్వం అవుతుంది. కనుక, భౌతిక క్షేత్రంలో, సాధన నీకు 'ఇంకనూ లేని ఏదో ఒక విషయాన్ని' సాధించడానికే నిర్దేశింపబడుతుంది. కాని, ఆధ్యాత్మిక జీవితంలో "నీవు ఎల్లప్పుడూ కలిగి ఉన్నది, కలిగి ఉండబోయేది, ఇప్పుడు కలిగి ఉంటున్నది" అయిన ఒక వస్తువును పొందడానికే నిర్దేశింపబడుతుంది.

Para 259.1

Goal of spiritual sadhana

The spiritual goal of life is to be sought in life itself and not outside life; thus sadhana in the spiritual realm has to be such that it brings one's life closer to the spiritual ideal. Sadhana in the spiritual realm does not aim at the achievement of a limited objective, which may have its day and then ingloriously disappear forever. It aims at bringing about a radical change in the quality of life, so that one's life permanently becomes an expression of the Truth in the eternal Now. Sadhana is spiritually fruitful if it succeeds in bringing the life of the individual in tune with the divine purpose, which is to enable everyone to enjoy consciously the bliss of the God state. Sadhana has to be completely adapted to this end.

ఆధ్యాత్మిక సాధన యొక్క గమ్యం

జీవితం యొక్క ఆధ్యాత్మిక గమ్యాన్ని జీవితంలోనే వెదకాలి, జీవితం బయట కాదు. ఆ విధంగా, ఆధ్యాత్మిక రంగంలో సాధన అనేది ఒకని జీవితాన్ని ఆద్యాత్మిక ఆదర్శానికి దగ్గరగా తీసుకురావాలి. ఆద్యాత్మిక రంగంలో సాధన, 'ఒక రోజు తళుక్కున మెరిసి ఎవరూ గుర్తించకుండానే శాశ్వతంగా కనుమరుగయ్యే' ఏదేని ఒక పరిమితమైన లక్ష్యాన్ని గమ్యంగా ఎంచుకొని సాగదు. జీవన ప్రమాణంలో సమూలమైన మార్పును తీసుకురావడం అనే లక్షాన్ని అది ఎంచుకొంటుంది. తద్వారా, ఒకని జీవితం 'శాశ్వత వర్తమానంలో సత్యం యొక్క వ్యక్తీకరణయే' అవుతుంది. ఒక వ్యక్తి జీవితం గనుక 'ప్రతి ఒక్కరూ భగవత్ స్థితి యొక్క ఆనందాన్ని ఎరుకతో ఆస్వాదించడం' అనే దైవీ ప్రయోజనానికి అనుగుణంగా ఉండడంలో విజయం సాధించినట్లయితే, సాధన ఆధ్యాత్మికంగా ఫలవంతమౌతుంది. ఈ ప్రయోజనాన్ని ఆశించే, సాధనను అవలంబించాలి.

Para 259.2

Perfect sadhana merges into the goal

In the spiritual realm every part of sadhana must aim at the realization of the spiritual goal of securing godliness in all phases of life. Therefore the different aspects of spiritual sadhana will, from one point of view, represent different gradations of spiritual Perfection. Sadhana is perfect to the extent to which it expresses the spiritual ideal, that is, the degree to which it resembles the perfect life. Thus the greater the disparity that exists between the sadhana and the ideal at which it aims, the less perfect it is; the less disparity that exists between sadhana and the ideal at which it aims, the more perfect it is. When sadhana is perfect or complete, it merges into the goal-a spiritually perfect life-so that the division of means and end is swallowed up in an inviolable integrity of indivisible being.

పరిపూర్ణమైన సాధన గమ్యంలో విలీనమైపోతుంది (గమ్యంతో ఒకటైపోతుంది)

ఆద్యాత్మిక రంగంలో, సాధన యొక్క ప్రతి భాగం 'జీవితం యొక్క అన్నిదశలలోను దైవత్వాన్ని పొందాలనే ఆధ్యాత్మిక గమ్యాన్ని' సాకారం చేసుకోవడాన్నే లక్ష్యంగా ఎంచుకోవాలి. కనుక, ఒక దృష్టికోణం నుండి చూసినప్పుడు, ఆధ్యాత్మిక సాధన యొక్క విభిన్న అంశాలు ఆధ్యాత్మిక పరిపూర్ణత యొక్క విభిన్న శ్రేణులను సూచిస్తాయి. ఆధ్యాత్మిక ఆదర్శాన్ని వ్యక్తం చేసినంత మేర అనగా, పరిపూర్ణ జీవితాన్ని పోలి ఉన్నంత మేరకు సాధన పరిపూర్ణమైనది అవుతుంది. ఆ విధంగా, సాధనకు మరియు అది ఆదర్శంగా ఎంచుకున్న లక్ష్యానికీ మధ్య తారతమ్యం ఎంత ఎక్కువగా ఉంటే, సంబంధిత సాధన అంత తక్కువగా పరిపూర్ణమైనది అవుతుంది. అలాగే సాధనకు మరియు అది ఆదర్శంగా ఎంచుకున్న లక్ష్యానికీ మధ్య తారతమ్యం ఎంత తక్కువగా ఉంటే, అది అంత ఎక్కువగా పరిపూర్ణమైనది అవుతుంది. సాధన 'పరిపూర్ణమైనది లేదా పూర్తైనది' అయినప్పుడు, ఉనికి యొక్క

ఉల్లంఘించలేని సమగ్రతలో 'లక్ష్యాలకు, మార్గాలకు మధ్య ఉండే విభజనను నాశనం చేస్తూ, అది 'ఆధ్యాత్మికంగా పరిపూర్ణమైన జీవితం' అనే గమ్యంతో ఒకటైపోతుంది.

Para 259.3

Sadhana as partial participation in goal

The relation between spiritual sadhana and the end sought through it may be contrasted with the relation that exists between them in the material field. In the material field the end usually falls more or less entirely outside the sadhana through which it is secured, and there is a clear disparity of nature between the sadhana and the end achieved through it. Thus, pulling the trigger of a gun may become a means of killing a person, but killing someone is essentially different from the pulling of the trigger. In the spiritual realm, however, the sadhana and the end sought through it cannot be completely external to each other, and there is no clear disparity of nature between them. In the spiritual realm it is not possible to maintain an unbridgeable gulf between sadhana and the end sought through it. This gives rise to the fundamental paradox that in spiritual life, the practicing of a sadhana in itself amounts to a partial participation in the goal. Hence it becomes understandable why many of the spiritual sadhanas have to be taken seriously as if they were, in themselves, the goal.

సాధన అనగా 'గమ్యాన్ని సాధించడంలో పాక్షికంగా భాగస్వామి కావడమే'

ఆధ్యాత్మిక సాధనకు మరియు దాని ద్వారా ఆశించబడిన ప్రయోజనానికీ మధ్య ఉండే సంబంధం భౌతిక క్షేత్రంలో వాటి మధ్య ఉండే సంబంధానికి విరుద్ధంగా ఉండవచ్చును. భౌతిక క్షేత్రంలోని ఫలితం సాధారణంగా ఆ ఫలితాన్ని సాధించడానికి కారణమైన సాధనకు ఆవల ఉంటుంది మరియు సాధనకు, దాని ద్వారా సాధించపబడిన ఫలితానికీ మధ్య స్పష్టమైన వ్యత్యాసం ఉంటుంది. ఆ విధంగా, 'తుపాకీ యొక్క మీటను (ట్రిగ్గర్¬ను) లాగడం' అనేది ఒక వ్యక్తిని చంపడానికి ఒక మాధ్యమం కావచ్చును. కాని, 'ఒకరిని చంపడం' అనేది తుపాకీ మీటను లాగడం కంటే ప్రధానంగా భిన్నమైనది. అయితే, ఆధ్యాత్మిక రంగంలో సాధన మరియు దాని ద్వారా పొందగోరే ఫలితం ఒకదానికొకటి పూర్తిగా పరాయివిగా ఉండవు. వాటి స్వభావాల మధ్య స్పష్టమైన వ్యత్యాసం కూడా ఉండదు. ఆధ్యాత్మిక రంగంలో సాధనకు మరియు దాని ద్వారా పొందగోరే ఫలితానికీ మధ్య పూడ్చలేనంత అగాధం కొనసాగేలా చేయడం సాధ్యం కాదు కూడా. ఇది, ఆధ్యాత్మిక జీవితంలో ఒక ప్రాథమిక విపరీతానికి కారణమౌతుంది. అది ఏమిటంటే, సాధన యొక్క అభ్యాసమే 'గమ్యంలో ఒక విధమైన పాక్షిక భాగస్వామ్యం' అవుతుంది. కనుక, అనేక ఆధ్యాత్మిక సాధనలను 'అవే గమ్యం అనేంత తీవ్రంగా ఎందుకంత పరిగణించాలో అర్థం చేసుకోవచ్చును.

Page_260

Para 260.1

Sadhanas of knowledge, action, and love

In its deeper aspects, spiritual sadhana consists in following (1) the yoga of knowledge (dnyan), (2) the yoga of action (karma), and (3) the yoga of devotion or love (bhakti). The sadhana of knowledge finds its expression through the exercise of detachment born of true understanding, the different forms of meditation, and the constant use of discrimination and intuition. Each of these modes through which spiritual knowledge is sought or expressed requires explanatory comments.

జ్ఞానం, క్రియ, మరియు ప్రేమ అనే సాధనలు

లోతుగా చూసినప్పుడు, ఆధ్యాత్మిక సాధన అనేది (1) జ్ఞాన యోగం (2)కర్మ యోగం (3) భక్తి యోగం అనే రూపాలలో

ఉంటుంది. 'జ్ఞాన ద్వారా సాధన' అనేది నిజమైన అవగాహన నుండి జనించిన నిస్సంగం, విభిన్న రకాల ధ్యానం, మరియు 'విచక్షణను మరియు అంతరాత్మ ప్రబోధాన్ని నిరంతరం వినియోగించడం' మొదలగు రూపాలలో వ్యక్తమౌతుంది. ఆధ్యాత్మిక జ్ఞానాన్ని కోరే లేదా వ్యక్తపరిచే ఈ విధానాలలో ప్రతీదానికీ వివరణాత్మక వ్యాఖ్యలు అవసరం అవుతాయి.

జ్ఞాన యోగంలోని అంశాలు

Para 260.2

Detachment

The individual soul is entangled in the world of forms and does not know itself as one with the being of God. This ignorance constitutes the bondage of the soul, and spiritual sadhana must aim at securing emancipation from this bondage. External renunciation of the things of this world is therefore often counted among the sadhanas that lead to Liberation. Though such external renunciation may have its own value, it is not absolutely necessary. What is needed is internal renunciation of craving for the things of this world. When craving is given up, it matters little whether the soul has or has not externally renounced the things of this world, because the soul has internally disentangled itself from the illusory world of forms and has prepared itself for the state of Mukti, or Liberation. Detachment is an important part of the sadhana of knowledge.

నిస్సంగం

వైయక్తిక ఆత్మ, రూపాల ప్రపంచంలో చిక్కుకుపోతుంది మరియు భగవంతుని అస్తిత్వంతో ఐక్యమై ఉన్నాననే విషయాన్ని అది తెలుసుకోలేదు. ఈ అజ్ఞానమే ఆత్మకు 'బంధనం' అవుతుంది మరియు ఆధ్యాత్మిక సాధన ఈ బంధనం నుండి విముక్తి పొందడానికి తప్పనిసరిగా ప్రయత్నించాలి. కనుక, ఈ ప్రపంచానికి చెందిన విషయాలను బాహ్యంగా పరిత్యజించడం తరచూ విముక్తికి దారితీసే సాధనంగా పరిగణింపబడుతుంది. అటువంటి బాహ్య పరిత్యాగానికి దాని సొంత విలువ ఉన్నప్పటికీ, అది కచ్చితంగా అవసరం కాదు. కావలసిందల్లా, ప్రాపంచిక విషయాల కోసం తీవ్రమైన కోరికలను ఆంతరికంగా పరిత్యజించడమే. కోరికను పరిత్యజించినప్పుడు, ఈ ప్రపంచానికి సంబంధించిన విషయాలు బాహ్యంగా పరిత్యజింపబడ్డాయా? లేదా? అనేదాన్ని పట్టించుకోవలసిన అవసరం లేదు. ఎందుకంటే, ఆత్మ 'రూపాలకు చెందిన భ్రాంతిమయ ప్రపంచంతో' అంతర్గతంగా తెగతెంపులు చేసుకుంది కాబట్టి మరియు ముక్తి స్థితికి తనను తాను సిద్ధం చేసుకుంది కాబట్టి. నిస్సంగం అనేది జ్ఞాన సాధనలో ఒక ముఖ్యమైన భాగం.

Para 260.3

Meditation

Meditation is another means through which spiritual knowledge is sought. Meditation should not be regarded as some odd pursuit peculiar to dwellers in caves. Every person finds himself meditating on something or another. The difference between such natural meditation and the meditation of an aspirant is that the latter is systematic and organized thinking about things that have spiritual importance. Meditation, as sadhana, may be personal or impersonal.

ధ్యానం

ఆధ్యాత్మిక జ్ఞానాన్ని పొందడానికి మరొక సాధన ధ్యానం. ధ్యానాన్ని, గుహలలో నివసించే వ్యక్తులకు ప్రత్యేకించబడిన ఒక వింత వ్యవహారంగా పరిగణించకూడదు. ప్రతి వ్యక్తీ, ఏదో ఒక విషయం మీద ధ్యానం చేస్తూనే ఉంటాడు. అటువంటి సహజ ధ్యానానికీ, సాధకుని ధ్యానానికీ తేడా ఏమిటంటే, ఆధ్యాత్మిక ప్రాముఖ్యత గల విషయాల గురించి క్రమబద్ధంగానూ మరియు

వ్యవస్థీకృతంగానూ ఆలోచించడమే సాధకుని ధ్యానం అవుతుంది. సాధనగా, ధ్యానం సాకార రూపానికి సంబంధించినది కావచ్చును లేదా నిరాకార రూపానికి సంబంధించినది కావచ్చును.

Page_261

Para 261.1

Meditation is personal when it is concerned with one who is spiritually perfect. A suitable object for personal meditation may be taken (according to the inclination of the aspirant) from among the living or past Perfect Masters or the Avatar. Through such personal meditation the aspirant imbibes all the divine qualities and the spiritual knowledge of the Master. Since it involves love and self-surrender, personal meditation invites the grace of the Master, which alone can give final Realization. So the sadhana of personal meditation not only makes the aspirant similar to the Master on whom he meditates but also prepares his way to be united with the Master in the Truth.

ధ్యానం 'ఆధ్యాత్మికంగా పరిపూర్ణుడైన వ్యక్తికి' సంబంధించినదైనప్పుడు అది సాకార ధ్యానం అవుతుంది. సాకార ధ్యానానికి తగిన వస్తువును (సాధకుని అభిరుచిని అనుసరించి) సజీవంగా ఉన్న లేదా గతానికి చెందిన సద్గురువులను గాని లేదా అవతారుణ్ణి గాని ఎంచుకోవచ్చును. అటువంటి సాకార ధ్యానం ద్వారా సాధకుడు గురువు యొక్క దైవీ లక్షణాలన్నింటినీ మరియు ఆధ్యాత్మిక జ్ఞానమంతటినీ జీర్ణించుకుంటాడు. ఇటువంటి ధ్యానంలో 'ప్రేమ, స్వీయ-సమర్పణ' ఇమిడి ఉంటాయి కాబట్టి, సాకార ధ్యానం గురువు యొక్క కృపను ఆహ్వానిస్తుంది మరియు ఈ కృప మాత్రమే అంతిమ భగవదనుభవాన్ని ఇవ్వగలదు. కనుక, సాకార ధ్యానం అనే సాధన, ఏ గురువు మీదైతే ఆ ధ్యానం చేయబడుతుందో, ఆ గురువుతో సాధకుణ్ణి సమానం చేస్తుంది. అంతేకాకుండా, వాస్తవంగా గురువుతో ఐక్యం కావడానికి అతని మార్గాన్ని సిద్ధం చేస్తుంది.

Para 261.2

Impersonal meditation is concerned with the formless and infinite aspect of God. This may lead a person toward the realization of the impersonal aspect of God; but on the whole, this meditation becomes barren unless the aspirant has been duly prepared by the pursuit of personal meditation and a life of virtue. In the ultimate realization of Infinity there is neither the limitation of personality nor the distinction of the opposites of good and evil. In order to achieve Realization, one has to pass from the personal to the impersonal and from goodness to God, who is beyond the opposites of good and evil. Another condition of attaining Truth through impersonal meditation is that the aspirant should be able to make his mind absolutely still. This becomes possible only when all the diverse sanskaras (impressions) in the mind have vanished. As the final wiping out of the sanskaras is possible only through the grace of a Master, the Master is indispensable for success even along the path of impersonal meditation.

నిరాకార ధ్యానం, భగవంతుని రూపంలేని అంశకు సంబంధించినది. ఒక వ్యక్తిని, ఇది భగవంతుని నిరాకార అంశాన్ని అనుభవపూర్వకంగా తెలుసుకొనేలా చేస్తుంది. అయితే, మొత్తం మీద సాధకుడు సాకార ధ్యానం గురించి ప్రయత్నించడానికీ మరియు 'సత్కర్మలతో కూడిన జీవితం' గడపడానికీ, సాధకుడు గనుక తగినట్టుగా సంసిద్ధం కాకపోయినట్లయితే, ఈ రకమైన ధ్యానం ఫలించదు. అనంతం యొక్క అంతిమ అనుభవంలో వ్యక్తిత్వం పరిమితం చేయబడడం అనేది ఉండదు లేదా మంచి, చెడు అనే వ్యతిరేకాల మధ్య వ్యత్యాసం ఉండదు. భగవదనుభవాన్ని సాధించాలంటే, ఒకడు సాకారం నుండి నిరాకారానికీ, మరియు మంచితనం నుండి "మంచికీ, చెడుకూ అతీతంగా ఉండే భగవంతుని స్థితికీ వెళ్లవలసి ఉంటుంది. నిరాకార ధ్యానం

ద్వారా సత్యాన్ని పొందాలంటే, మరో షరతు ఏమిటంటే, సాధకుడు అతని మనస్సును పూర్తి నిశ్చలంగా చేసుకోవాలి. మనస్సులోని పరస్పర వ్యతిరేకమైన సంస్కారాలన్నీ (ముద్రలన్నీ) అదృశ్యమైనప్పుడు మాత్రమే ఇది సాధ్యమౌతుంది. ఒక సద్గురువు యొక్క కృప ద్వారా మాత్రమే సంస్కారాలను చివరిగా నిర్మూలించడం సాధ్యం కాబట్టి, నిరాకార ధ్యాన మార్గంలో విజయవంతమవ్వడానికి సైతం గురువు అనివార్యమౌతాడు.

Para 261.3

Use of discrimination and intuition

The sadhana of knowledge, or dnyan, remains incomplete unless the aspirant exercises constant discrimination and unveils his highest intuitions. Realization of God comes to the aspirant who uses discrimination as well as his intuitions about true and lasting values. Infinite knowledge is latent in everyone, but it has to be unveiled. The way to increase knowledge is to put into practice that bit of spiritual wisdom a person may already happen to have. The teachings that have come to humanity through the Masters of wisdom and the inborn sense of values that the aspirant brings with him shed sufficient light upon the next step the aspirant has to take. The difficult thing is to act upon the knowledge he has. One of the best methods of adding to one's own spiritual wisdom is to make use of the knowledge one already has. If the sadhana of knowledge is to be fruitful, it must be implemented at every step by due emphasis on action. Everyday life must be guided by discrimination and inspired by the highest intuitions.

విచక్షణను మరియు అంతరాత్మ ప్రబోధాన్ని ఉపయోగించడం

సాధకుడు గనుక నిరంతర విచక్షణను వినియోగించకపోయినట్లయితే, మరియు అత్యున్నతమైన ఆత్మప్రబోధాన్ని ఆవిష్కరించుకోకపోయినట్లయితే, జ్ఞాన సాధన అసంపూర్ణమౌతుంది. విచక్షణను మరియు నిజమైన, శాశ్వతమైన విలువల గురించి అతని ఆత్మ ప్రబోధాన్ని ఉపయోగించే సాధకునికే భగవదనుభవం వస్తుంది. అనంత జ్ఞానం ప్రతివానిలోనూ అంతర్లీనంగా ఉంటుంది. అయితే అది ఆవిష్కరింపబడాలి. ఒక వ్యక్తికి జ్ఞానాన్ని పెంచే మార్గం ఏమిటంటే, ఆ వ్యక్తికి అప్పటికే సంక్రమించిన ఆధ్యాత్మిక వివేకాన్ని ఆచరణలో పెట్టాలి. జ్ఞాన గురువుల ద్వారా మానవాళికి ప్రసాదించబడిన బోధనలు మరియు సాధకుడు తన వెంట తీసుకొచ్చిన విలువల యొక్క సహజసిద్ధమైన భావన - ఇవి సాధకుడు వేయవలసిన 'తదుపరి అడుగును' స్పష్టం చేస్తాయి. కష్టమైన విషయం ఏమిటంటే, అతడు తన జ్ఞానాన్ని క్రియారూపంలో పెట్టాలి. ఒకని స్వంత ఆధ్యాత్మిక జ్ఞానానికి జోడించే అత్యుత్తమ పద్ధతులలో ఒకటి, అప్పటికే అతనికున్న జ్ఞానాన్ని ఉపయోగించడమే. జ్ఞాన సాధన ఫలప్రదంగా ఉండాలంటే, కర్మ యొక్క ప్రాధాన్యతను తగినట్టుగా నొక్కి చెబుతూ, దానిని ప్రతి అడుగులోనూ అమలుచేయాలి. దైనదిన జీవితం విచక్షణ చేత మార్గనిర్దేశం చేయబడాలి మరియు అత్యున్నత ఆత్మ ప్రబోధాల నుండి అది ప్రేరేణను పొందాలి.

Page_262

Para 262.1

Importance of action

Karma-yoga, or the yoga of action, consists in acting according to the best intuitions of the heart without fear or hesitation. In sadhana, what counts is practice and not mere theory. Sound practice is far more important than sound theory. Practice based upon right knowledge will of course be more fruitful, but even a mistake in a practical direction may have its own valuable lessons to bring. Mere theoretical speculation, however, remains spiritually barren, even when it is flawless. Thus a person who is not very learned but who sincerely takes the name of God and does his humble duties whole-

heartedly may actually be nearer to God than one who knows all the metaphysics of the world but does not allow any of his theories to modify his everyday life.

కర్మ యొక్క ప్రాముఖ్యత (కర్మ యోగం)

భయం గాని లేదా సంకోచం గాని లేకుండా హృదయం యొక్క అత్యుత్తమ ఆత్మ ప్రబోధాన్ని అనుసరించి కర్మలు ఆచరించడమే కర్మ యోగం అంటే. సాధనలో ఆచరణయే పరిగణించబడుతుంది గాని కేవలం సిద్ధాంతం కాదు. 'మంచిదైన ఆచరణ' మంచిదైన సిద్ధాంతం కంటే మంచిది. సరియైన జ్ఞానం మీద ఆధారపడిన ఆచరణ నిశ్చయంగా మరింత ఫలప్రదంగా ఉంటుంది. కాని, ఒక ఆచరణాత్మక దిశలో చేసే చిన్న పొరపాటు సైతం విలువైన దాని సొంత పాఠాలను నేర్పుతుంది. కేవలం సిద్ధాంతపరమైన ఊహాగానం, అది ఎంత దోషరహితమైనదైప్పటికీ, ఆధ్యాత్మికంగా నిస్సారంగానే ఉంటుంది. ఆ విధంగా, 'బాగా విద్యావంతుడు కాకపోయినప్పటికీ, భగవంతుని నామాన్ని చిత్తశుద్ధితో గనుక స్మరిస్తూ, అతని సామాన్యమైన విధులను నిండు హృదయంతో నిర్వహించే' ఒక వ్యక్తి, 'వాస్తవానికి ప్రపంచంలోని యావత్ అధిభౌతిక శాస్త్రాన్ని తెలిసినప్పటికీ, అతని సిద్ధాంతాలను అతని దైనందిన జీవితాన్ని సవరించడానికి అనుమతించని వ్యక్తి' కంటే భగవంతునికి దగ్గరగా ఉండవచ్చును.

Para 262.2

Illustrative story

The difference between the comparative importance of theory and practice in the realm of sadhanas may be brought out by means of a well-known story of an ass. An ass, who was plodding along a road for a long time and was very hungry, happened to see two heaps of grass-one at some distance on the right side of the road and the other at some distance on the left side of the road. Now the ass thought that it was of utmost importance to be absolutely certain which of the two heaps was clearly the better before he could intelligently decide to go to one heap rather than the other. If he decided without thorough thinking and without having sufficient grounds for his preference, that would be impulsive action and not intelligent action.

వివరించే కథ

సాధనల రంగంలో సిద్ధాంతం యొక్క సాపేక్ష ప్రాముఖ్యతకు మరియు ఆచరణ యొక్క సాపేక్ష ప్రాముఖ్యతకు మధ్య ఉండే వ్యత్యాసాన్ని ఒక గాడిదకు చెందిన సుప్రసిద్ధమైన ఒక కథ ద్వారా వెల్లడించవచ్చును. చాలా కాలం పాటు రోడ్డును పట్టి తిరుగుతూ, చాలా ఆకలితో ఉన్న ఒక గాడిదకు, రెండు గడ్డి కుప్పలు కనిపించాయి - రోడ్డుకు కుడి వైపున కొంత దూరంలో ఒకటి, రోడ్డుకు ఎడమవైపున కొంత దూరంలో మరొకటి. ఒక కుప్పకు బదులు మరొక కుప్ప వద్దకు తెలివిగా సమీపించే ముందుగా, ఇప్పుడు ఆ రెండు కుప్పలలో స్పష్టంగా ఏది మంచిదో కచ్చితంగా తేల్చుకోవడం అతి ప్రధానమైనది అనుకొంది ఆ గాడిద. క్షుణ్ణంగా ఆలోచించకుండా మరియు తన ఎంపికకు తగిన ఆధారాలు లేకుండా నిర్ణయం తీసుకున్నట్లయితే, అటువంటి నిర్ణయం ఉద్రేకపూరిత చర్య అవుతుందే కాని, తెలివైన చర్య కాజాలదు.

Para 262.3

Therefore he first considered the distance at which the two heaps were respectively placed from the road he was treading. Unfortunately for him, after elaborate consideration, he concluded that the heaps were equally distant from the road. So he wondered if there were some other consideration that might enable him to make the "right" choice and speculated upon the respective sizes of the heaps. Even with this second attempt to be theoretically sure before acting, his efforts were not crowned with success because he concluded that both heaps were of equal size. Then, with the tenacity and patience of an ass, he considered other things, such as the quality of the grass. But as fate

would have it, in all the points of comparison he could think of, the two heaps turned out to be equally desirable.

కనుక, ఆ గాడిద మొదట తాను నడుస్తున్న రోడ్డు నుండి ఆ రెండు కుప్పలు ఎంత దూరంలో ఉన్నాయో పరిగణనలోకి తీసుకొంది. దురదృష్టవశాత్తూ, రెండు కుప్పలూ కూడా రోడ్డు నుండి సమానమైన దూరంలోనే ఉనాయని విస్తృతమైన పరిశీలన చేసిన తరువాత గాడిద నిర్ధారించుకొంది. కనుక గాడిద, సరైన ఎంపిక చేయడానికి ఉపయోగపడే మరే ఇతర పరిగణన అయినా ఉందేమోనని కుతూహలపడుతూ, ఆ రెండుకుప్పల పరిమాణాల గురించి ఊహాగానం చేయసాగింది. 'క్రియలోకి ఉపక్రమించే ముందు సిద్ధాంతపరంగా కచ్చితంగా నిర్ధారించుకోవాలనే' ఈ రెండవ ప్రయత్నం సైతం ఫలితాన్ని ఇవ్వలేదు. ఎందుకంటే, ఆ రెండు కుప్పలూ కూడా సమాన పరిమాణంలోనే ఉన్నాయని గాడిద నిర్ధారణకు వచ్చింది కాబట్టి. అప్పుడు, గాడిదకు సహజంగా ఉండే పట్టుదల మరియు సహనంతో, గడ్డి యొక్క నాణ్యత వంటి ఇతర విషయాలను పరిగణించింది. కాని, దురదృష్టవశాత్తూ ఆలోచించగలిగిన పోలిక అంశాలన్నింటిలోనూ రెండు కుప్పలూ సమానంగానే ఉన్నాయి.

Page_263

Para 263.1

Ultimately it happened that since the ass could not discover any deciding factor that would make his preference appear theoretically sound, he did not go to either of the two heaps but went straight ahead-hungry and tired as before and not a whit better off for having come upon two heaps of grass. If the ass had gone to one heap, without insisting upon the theoretical certainty of having chosen wisely, he might perhaps have gone to the heap that was not as good as the other. And despite any mistakes in his intellectual judgment, he would have been infinitely better off from a practical point of view.

చివరికి, తన ఎంపిక సిద్ధాంతపరంగా సరియైనదిగా కనిపించేలా చేసే 'నిర్ణయించే అంశం' దేనినీ కనుగొనలేకపోయిన గాడిద, రెండు కుప్పలలో దేని వద్దకూ వెళ్లకుండా, ఇదివరకటిలాగే ఆకలితోనూ, అలసట తోనూ బాధపడుతూనే తిన్నగా సాగిపోయింది. ఆ విధంగా, రెండు కుప్పల గడ్డి ఎదురైనా కూడా గాడిద ఎలాంటి ప్రయోజనాన్నీ పొందలేకపోయింది. ఆ గాడిద గనుక తెలివైన ఎంపిక చేసేందుకై సిద్ధాంతపరంగా నిశ్చయించుకోవాలని పట్టు పట్టకుండా ఏదో ఒక కుప్ప వద్దకు వెళ్ళి ఉన్నట్లయితే, అది బహుశా, బాగాలేని కుప్ప వద్దకు వెళ్ళి ఉండవచ్చును గాక! దాని మేధోపరమైన నిర్ణయంలో ఏ రకమైన దోషాలున్నప్పటికీ కూడా, ఆచరణాత్మక దృక్పథం నుండి చూసినప్పుడు, అది అనంతంగా మంచిదైన ఫలితాన్ని పొంది ఉండేది.

Para 263.2

In the spiritual life it is not necessary to have a complete map of the path in order to begin traveling. On the contrary, insistence upon having such complete knowledge may actually hinder rather than help the onward march. The deeper secrets of spiritual life are unraveled to those who take risks and who make bold experiments with it. They are not meant for the idler who seeks guarantees for every step. Those who speculate from the shore about the ocean shall know only its surface, but those who would know the depths of the ocean must be willing to plunge into it.

ఆధ్యాత్మిక జీవితంలో, ప్రయాణం ప్రారంబించడానికి, మార్గం యొక్క పూర్తి పటాన్ని కలిగి ఉండాల్సిన అవసరం లేదు. దానికి భిన్నంగా, అలా పూర్తి జ్ఞానం ఉండాలని పట్టుబట్టడం అనేది, ప్రయాణం ముందుకు సాగడానికి దోహదపడే బదులు, వాస్తవంగా ప్రయాణం కుంటుపడడానికి కారణం కావచ్చును కూడా. సాహసం చేసేవారికి మరియు ఆధ్యాత్మిక జీవితంతో సాహసోపేతమైన

ప్రయోగాలు చేసే వారికి మాత్రమే ఆధ్యాత్మిక జీవితానికి చెందిన లోతైన రహస్యాలు వెల్లడి అవుతాయి. వేసే ప్రతి అడుగుకు భరోసాలు కోరే సోమరిపోతులకు అవి ఉద్దేశింపబడవు. తీరంలో ఉంటూనే సముద్రం గురించి ఊహాగానం చేసే వారికి, సముద్రం యొక్క ఉపరితలం గురించి మాత్రమే తెలుస్తుంది. అయితే, సముద్రం యొక్క లోతులను తెలియగోరే వారు సముద్రంలోకి దూకడానికి సిద్ధంగా ఉండాల్సిందే.

Para 263.3

Selfless service

Fulfillment of the sadhana of karma-yoga requires that action should spring from perception of the Truth. Enlightened action does not bind because it is not rooted in the ego and is selfless. Selfishness represents ignorance, while selflessness is a reflection of the Truth. The real justification for a life of selfless service is to be found in this intrinsic worth of such a life and not in any ulterior result or consequence. The paradox of selfless action is that it actually brings to the aspirant much more than could ever come within the purview of ignorant selfishness. Selfishness leads to a narrow life that revolves around the false idea of a limited and separate individual. Whereas selfless action contributes toward the dissipation of the illusion of separateness and turns out to be the gateway to the unlimited life where there is realization of All-selfness. What a person has may be lost and what he desires to have may never come to him; but if he parts with something in the spirit of an offering to God, it has already come back to him. Such is the sadhana of karma-yoga.

నిస్వార్థ సేవ

కర్మ-యోగ సాధన నెరవేరాలంటే, 'ఆచరించే కర్మ' సత్యం యొక్క అవగాహన నుండి ఉద్భవించాలి. జ్ఞానోదయమైన తరువాత (అవగాహనతో కూడిన కర్మ) ఆచరించబడే కర్మ బంధించదు. ఎందుకంటే, ఆ కర్మ యొక్క మూలం అహంలో పాతుకొని ఉండదు కాబట్టి మరియు అది నిస్వార్థమైనది కాబట్టి. స్వార్థం అజ్ఞానానికి ప్రాతినిధ్యం వహిస్తే, నిస్వార్థం సత్యం యొక్క ప్రతిబింబం అవుతుంది. అటువంటి జీవితం యొక్క అంతర్గత విలువలోనే 'నిస్వార్థ సేవతో కూడిన జీవితానికి నిజమైన సమర్థన' ఇమిడి ఉంటుంది. అంతేకాని, ఎటువంటి అనంతర పరిణామాలలో గాని లేదా పర్యవసానంలో గాని ఉండదు. నిస్వార్థ కర్మలో ఉండే విపరీతం ఏమిటంటే, అజ్ఞానంతో కూడిన నిస్వార్థం యొక్క పరిధిలోనికి ఎప్పటికీ రాలేనంత ప్రయోజనాన్ని నిస్వార్థ కర్మ సాధకునికి చేకూరుస్తుంది. స్వార్థం అనేది 'ఒక పరిమితమైన మరియు వేరుపడిన ఒక వ్యక్తి' అనే అసత్య భావం చుట్టూ తిరిగే సంకుచితమైన జీవితం వైపుకు నడిపిస్తుంది. అలా కాకుండా, నిస్వార్థకర్మ వేర్పాటుతనం అనే భ్రాంతిని చెదరగొట్టడానికి దోహదపడుతుంది, మరియు అది "ఉన్నది నేనొక్కడినే" అనే స్థితి యొక్క అనుభవం ఉండే అపరిమిత జీవితానికి ప్రవేశ ద్వారం అవుతుంది కూడా. ఒక వ్యక్తి తనకున్నదంతా పోగొట్టుకోవచ్చును మరియు అతడు కావాలని కోరుకొనేది అతనికి ఎన్నడూ దొరకకపోవచ్చును. కాని, భగవంతునికి అర్పించే స్ఫూర్తితో గనుక దేనినైనా త్యాగం చేసినట్లయితే, అది అప్పటికే అతని వద్దకు తిరిగి వచ్చినట్టే లెక్క. కర్మ యోగ సాధన అలా ఉంటుంది.

(నీవు నిజానికి సర్వస్వాన్నీ కలిగి ఉన్నావు. నీకు లేనిది ఏదీ లేదు. అయితే, ఆ విషయం తెలియక నీవు నాకు అది కావాలి, ఇది కావాలి అని కోరుకుంటూ స్వార్థపరంగా జీవిస్తుంటావు. నీవు కోరుకోవాల్సింది 'అదనపు విషయాలను కాదు'. నీ వేర్పాటు వ్యక్తిత్వాన్ని నీవు పోగొట్టుకుంటూ కర్మలను ఆచరిస్తే, నీవు సర్వాన్నీ కలిగి ఉన్నావని నీవు తెలుసుకుంటావు.)

Para 264.1

Love

Even more important than the sadhanas of knowledge (dnyan) and action (karma) is the sadhana of love (bhakti). Love is its own excuse for being. It is complete in itself and does not need to be supplemented by anything. The greatest saints have been content with their love for God, desiring nothing else. Love is not love if it is based upon any expectation. In the intensity of divine love, the lover becomes one with the divine Beloved. There is no sadhana greater than love, there is no law higher than love, and there is no goal that is beyond love-for love in its divine state becomes infinite. God and love are identical, and one who has divine love already has God.

ప్రేమ

జ్ఞాన సాధనలు మరియు కర్మ సాధనాల కంటే కూడా ప్రేమ (భక్తి) సాధన మరింత ముఖ్యమైనది. ప్రేమ అస్తిత్వం కలిగి ఉండడానికి మరే కారణమూ ఉండనక్కరలేదు. ప్రేమ దానికది సంపూర్ణమైనది మరియు దానికి అనుబంధంగా మరేదీ ఉండవలసిన అవసరం లేదు. గొప్ప సంతులు మరి దేనినీ కోరకుండా, భగవంతుని పట్ల తమకున్న ప్రేమతోనే సంతృప్తి చెందారు. దేనినైనా ప్రతిఫలంగా ఆశించడం మీద ఆధారపడితే, ప్రేమ ప్రేమయే కాదు. దైవీ ప్రేమ యొక్క తీవ్రతలో ప్రేమికుడు దైవీ ప్రియతమునితో ఒకటైపోతాడు. ప్రేమ కంటే గొప్ప సాధన మరేదీ లేదు. ప్రేమ కంటే గొప్ప శాశనం మరేదీ లేదు. ప్రేమకు మించిన గమ్యం మరేదీ లేదు. ఎందుకంటే, ప్రేమ దాని దైవీ స్థితిలో అనంతమైనది అవుతుంది కాబట్టి. భగవంతుడు, ప్రేమ రెండూ ఒక్కటే. దైవీ ప్రేమ కలిగి ఉన్న వ్యక్తి అప్పటికే భగవంతుణ్ణి కలిగి ఉన్నట్టు లెక్క.

Para 264.2

Through effort to effortlessness

Love may be regarded as being equally a part of sadhana and a part of the goal. The intrinsic worth of love is so obvious that it is often considered a mistake to look upon it as a sadhana for some other end. In no sadhana is the merging in God so easy and complete as in love. When love is the presiding genius, the path to Truth is effortless and joyous. As a rule sadhana involves effort and sometimes even desperate effort, as in the case of an aspirant who may strive for detachment in the face of temptations. In love, though, there is no sense of effort because it is spontaneous. Spontaneity is the essence of true spirituality. The highest state of consciousness, in which the mind is completely merged in the Truth, is known as Sahajawastha, the state of unlimited spontaneity in which there is uninterrupted Self-knowledge. One of the paradoxes connected with spiritual sadhana is that all effort of the aspirant is intended for arriving at a state of effortlessness.

ప్రయత్నం అవసరమైన స్థితి ద్వారా ప్రయత్నం అక్కరలేని స్థితిని చేరుకోవడం

ప్రేమను సాధనలో ఒక భాగంగానూ మరియు గమ్యంలో ఒక భాగంగానూ కూడా పరిగణించవచ్చును. ప్రేమ యొక్క అంతర్గత విలువ ఎంత స్పష్టమైనదంటే, దానిని ఏదేని మరొక ప్రయోజనాన్ని సాధించడంకోసం ఒక సాధనగా పరిగణించడం తరచుగా ఒక పొరపాటుగానే పరిగణించబడుతుంది. 'భగవంతునిలో ఒకటవ్వడం' అనేది, ప్రేమలో సాధ్యమైనంత సులభంగానూ మరియు సంపూర్ణంగానూ మరే ఇతర సాధనలోనూ సాధ్యం కాదు. ప్రేమయే ప్రబలమైన ప్రతిభ అయినప్పుడు, సత్యాన్ని చేరుకోడానికి చేసే ప్రయాణం అప్రయత్నంగాను మరియు సంతోషకరంగానూ ఉంటుంది. సాధారణంగా, సాధనలో ప్రయత్నం ఇమిడి ఉంటుంది; ప్రలోభాలు ఎదురైనప్పుడు నిస్సంగం కోసం ప్రయత్నించే సాధకుని విషయంలో వలె, కొన్నిసార్లు తెగింపుతో కూడిన ప్రయత్నం కూడా దానిలో ఇమిడి ఉంటుంది. అయితే, ప్రేమ అప్రయత్నపూర్వకమైనది కాబట్టి దానిలో ప్రయత్నం అనే భావన ఉండదు. అప్రయత్నపూర్వకత అనేది నిజమైన ఆధ్యాత్మికత యొక్క సారం. మనస్సు పూర్తిగా సత్యంలో విలీనమైపోయే

అత్యున్నత చైతన్య స్థితిని 'సహజావస్థ' అంటారు. అపరిమితమైన అప్రయత్నపూర్వకత ఉండే స్థితి ఇది. దీనిలో నిరాటంకమైన స్వస్వరూప జ్ఞానం ఉంటుంది. ఆధ్యాత్మిక సాధనతో ముడిపడి ఉన్న విపరీతాలలో ఒకటి ఏమిటంటే, సాధకుని ప్రయత్నాలన్నీ ఈ అప్రయత్న స్థితిని చేరుకోడానికే ఉద్దేశింపబడతాయి.

Para 264.3

Story of kasturi-mriga

There is a beautiful story of a kasturi-mriga, or musk deer, that brings out the nature of all spiritual sadhana. Once, while roaming about and frolicking among hills and dales, the kasturi-mriga was suddenly aware of an exquisitely beautiful scent, the like of which it had never known. The scent stirred the inner depths of its soul so profoundly that it determined to find the source. So keen was its longing that notwithstanding the severity of cold or the intensity of scorching heat, by day as well as by night, the deer carried on its desperate search for the source of the sweet scent. It knew no fear or hesitation but undaunted went on its elusive search, until at last, happening to lose its foothold on a cliff, it had a precipitous fall resulting in a fatal injury. While breathing its last, the deer found that the scent that had ravished its heart and inspired all these efforts came from its own navel. This last moment of the deer's life was its happiest, and there was on its face inexpressible peace.

కస్తూరి మృగం కథ

అన్ని రకాల ఆధ్యాత్మిక సాధనల స్వభావాన్నీ వెల్లడించే కస్తూరి మృగానికి సంబంధించిన అందమైన కథ ఒకటి ఉంది. ఒకసారి కస్తూరి మృగం కొండలలోనూ, లోయలలోనూ తిరుగుతున్నప్పుడు, తాను ఇదివరకెప్పుడూ కనీ వినీ ఎరుగని ఒక అద్భుతమైన రమణీయ సుగంధం దాని ముక్కు పుటాలను అకస్మాత్తుగా తాకింది. ఆ సుగంధం దాని ఆత్మ యొక్క లోతులను ఎంత గాఢంగా కదిలించిందంటే, సుగంధ మూలాన్ని కనుగొని తీరాలని మృగం నిర్ణయించుకొంది. ఆ మృగం యొక్క తపన ఎంత తీవ్రంగా ఉందంటే, చలి తీవ్రతను గాని లేదా మండే ఎండ తీవ్రతను గాని పట్టించుకోకుండా పగలు, రాత్రి కస్తూరి మృగం ఆ సుగంధం యొక్క మూలం కోసం తీరని అన్వేషణను కొనసాగించింది. దానికి భయంగాని, సంకోచంగాని తెలియకుండా పోయింది. అధైర్యపడకుండా అంతు దొరకని దాని అన్వేషణను కొనసాగిస్తూనే ఉంది. చివరికి, ఒక కొండ శిఖరం మీద కాలు జారి, నిటారుగా లోయలోకి పడిపోయి తన కాలుకు ప్రాణాంతకమైన గాయం అయ్యింది. తన చివరి శ్వాసను విడుస్తున్నప్పుడు, జింక తన హృదయాన్ని దోచుకున్న మరియు తన ప్రయత్నాలన్నింటినీ ప్రేరేపించిన సుగంధం తన సొంత బొడ్డు నుండే వస్తోందని తెలుసుకొంది. కస్తూరి మృగం జీవితం యొక్క ఈ చివరి క్షణం దాని మొత్తం జీవితంలోనే అత్యంత సంతోషకరమైనది. అప్పుడు, దాని ముఖంలో వ్యక్తపరచలేనంత శాంతి వెల్లి విరిసింది.

Page_265

Para 265.1

Goal of sadhana is Self-knowledge

All spiritual sadhanas of the aspirant are like the efforts of the kasturi-mriga. The final fructification of sadhana involves the termination of the ego-life of the aspirant. At that moment there is the realization that he himself has, in a sense, been the object of all his search and endeavor. All that he suffered and enjoyed-all his risks and adventures, all his sacrifices and desperate strivings-were intended for achieving true Self-knowledge, in which he loses his limited individuality only to discover that he is really identical with God, who is in everything.

స్వస్వరూప-జ్ఞానమే సాధన యొక్క గమ్యం

సాధకుని ఆధ్యాత్మిక సాధనలన్నీ కస్తూరి మృగం యొక్క ప్రయత్నాల వంటివే. సాధకుని అహం తోడైన జీవితాన్ని అంతమొందించడమే సాధన యొక్క చిట్ట చివరి ఫలదీకరణ. ఆ క్షణంలో, తన అన్వేషణకు మరియు కృషికి, ఒక భావంలో, లక్ష్యం తానేనని తెలుసుకొంటాడు. అతడు అనుభవించిన బాధ అంతా మరియు ఆస్వాదించిన ఆనందం అంతా – అనగా అతనెదుర్కొన్న ప్రమాదాలు మరియు అతడు చేసిన సాహసాలు, అతని త్యాగాలు మరియు తెగించిన ప్రయత్నాలన్నీ – నిజమైన స్వస్వరూప జ్ఞానాన్ని పొందడానికే ఉద్దేశింపబడ్డాయి. అతడు ప్రతిదానిలోనూ ఉన్న భగవంతునితో నిజంగా ఒకటై ఉన్నానని తెలుసుకోడానికి మాత్రమే అతడు ఆ జ్ఞానంలో తన పరిమిత వ్యక్తిత్వాన్ని పోగొట్టుకుంటాడు.

The Avatar

అవతారుడు

Page_266

Para 266.1

Consciously or unconsciously, every living creature seeks one thing. In the lower forms of life and in less advanced human beings, the quest is unconscious; in advanced human beings, it is conscious. The object of the quest is called by many names-happiness, peace, freedom, truth, love, perfection, Self-realization, God-realization, union with God. Essentially, it is a search for all of these, but in a special way. Everyone has moments of happiness, glimpses of truth, fleeting experiences of union with God; what they want is to make them permanent. They want to establish an abiding reality in the midst of constant change.

తెలిసో, తెలియకో ప్రతి జీవి ఒక విషయాన్ని కోరుకుంటుంది. జీవం ఉన్న దిగువ రూపాలలోను మరియు తక్కువ స్థాయిలోనే పురోగమించిన మానవులలోను, ఈ అన్వేషణ ఎరుకలేకుండా సాగుతుంది. పురోగమించిన మానవులలో ఇది ఎరుకతో కూడి ఉంటుంది. అలా అన్వేషింపబడే వస్తువు అనేక పేర్లతో పిలువబడుతుంది – ఆనందం, శాంతి, స్వేచ్ఛ, సత్యం, ప్రేమ, పరిపూర్ణత, స్వస్వరూప-అనుభవం, భగవదనుభవం, భగవదైక్యం. ప్రధానంగా, ఈ అన్వేషణ, ఒక ప్రత్యకేమైన రీతిలో, వీటన్నింటి గురించి చేసే అన్వేషణయే అవుతుంది. ప్రతి ఒక్కరికీ ఆనందకరమైన క్షణాలు ఉంటాయి, సత్యం యొక్క క్షణకాల దర్శనాలుంటాయి. భగవదైక్యం గురించిన క్షణకాల అనుభవాలు ఉంటాయి. ఆ అనుభవాలను శాశ్వతం చేసుకోవాలని ప్రతివాడు కోరుకుంటాడు. నిరంతరం మారిపోతూ ఉండే పరిస్థితి మధ్య, స్థిరమైన సత్యాన్ని వారు కోరుకుంటారు.

Para 266.2

This is a natural desire, based fundamentally on a memory-dim or clear as the evolution of the individual soul may be low or high-of its essential unity with God. For every living thing is a partial manifestation of God, conditioned only by its lack of knowledge of its own true nature. The whole of evolution, in fact, is an evolution from unconscious divinity to conscious divinity, in which God Himself, essentially eternal and unchangeable, assumes an infinite variety of forms, enjoys an infinite variety of experiences, and transcends an infinite variety of self-imposed limitations. Evolution from the stand-point of the Creator is a divine sport, in which the Unconditioned tests the infinitude of His absolute knowledge, power, and bliss in the midst of all conditions. But evolution from the standpoint of the

creature, with its limited knowledge, limited power, limited capacity for enjoying bliss, is an epic of alternating rest and struggle, joy and sorrow, love and hate-until in the perfected person, God balances the pairs of opposites, and duality is transcended.

ఇది ఒక సహజమైన కోరిక. ఈ కోరిక, భగవంతునితో జీవాత్మకుండే ప్రధానమైన ఐక్యత గురించిన జ్ఞాపకశక్తి – వైయక్తిక ఆత్మ పరిణామ క్రమంలో ముందు ఉందా? లేదా వెనుకబడి ఉందా? అనేదానికి అనుగుణంగా, అది మసకగా ఉండవచ్చును లేదా స్పష్టంగా ఉండవచ్చును—— మీద ప్రాథమికంగా ఆధారపడి ఉంటుంది. ఎందుకంటే, ప్రతి జీవి భగవంతుని పాక్షిక వ్యక్తీకరణయే కాబట్టి, మరియు ఆ వ్యక్తీకరణ తన స్వీయ స్వభావం గురించిన అజ్ఞానం చేతనే ప్రభావితం చేయబడుతుంది కాబట్టి. వాస్తవానికి, యావత్ పరిణామ క్రమం 'ఎరుకలేని దివ్యత్వం నుండి ఎరుక గల దివ్యత్వానికి సాగే పరిణామమే'. దీనిలో, 'ప్రధానంగా శాశ్వతంగానూ మరియు మార్పులేకుండానూ' ఉండే భగవంతుడు స్వయంగా అనంతమైన రకాల రూపాలను ధరిస్తాడు, అనంతమైన రకాల అనుభవాలను పొందుతాడు, మరియు అనంతమైన రకాల స్వీయ-కల్పితమైన పరిమితులను దాటుకొంటూపోతాడు. సృష్టికర్త యొక్క దృష్టికోణం నుండి చూసినప్పుడు, సృష్టి అనేది ఒక దైవీ క్రీడయే అవుతుంది. ఈ క్రీడలో 'ఎట్టి పరిమితులను ఎరుగని వాడు' అన్ని పరిమితుల మధ్యలోనూ తన సంపూర్ణ జ్ఞానం, శక్తి, ఆనందం యొక్క అనంతత్వాన్ని పరీక్షకు గురిచేస్తాడు. కాని, సృష్టింపబడిన జీవి యొక్క దృష్టి కోణం నుండి చూసినప్పుడు, పరిణామం అనేది, దాని పరిమిత శక్తి, పరిమిత ఆనందం, ఆనందాన్ని ఆస్వాదించే పరిమిత సామర్థ్యం యొక్క నేపథ్యంలో, ఒకదాని తరువాత ఒకటిగా 'విశ్రాంతి మరియు పోరాటం', 'ఆనందం మరియు విచారం', 'ప్రేమ మరియు ద్వేషానికి సంబంధించిన వీర గాధయే అవుతుంది. వ్యక్తి పరిపూర్ణుడైనప్పుడు, ఆ వ్యక్తిలో భగవంతుడు వీటిని (ఈ ద్వంద్వాలను) సమతూకం చేసి, ద్వంద్వంత్వం యొక్క పరిమితులను అధిగమింపజేసేవరకు ఈ గాధ కొనసాగుతూనే ఉంటుంది.

Page_267

Para 267.1

Then creature and Creator recognize themselves as one; changelessness is established in the midst of change; eternity is experienced in the midst of time. God knows Himself as God, unchangeable in essence, infinite in manifestation, ever experiencing the supreme bliss of Self-realization in continually fresh awareness of Himself by Himself. This Realization must and does take place only in the midst of life; for it is only in the midst of life that limitation can be experienced and transcended, and that subsequent freedom from limitation can be enjoyed. This freedom from limitation assumes three forms.

అప్పుడు, 'సృష్టింపబడినది మరియు సృష్టికర్త' తమను తాము ఒకటిగానే గుర్తిస్తారు; 'ఎప్పటికప్పుడు మార్పుకు లోనయ్యే పరిస్థితి' నుండి 'మార్పులేనితనం' స్థాపించబడుతుంది; కాలానికి లోబడి ఉండే పరిస్థితి మధ్యలో శాశ్వతత్వం అనుభవంలోకి వస్తుంది. భగవంతుడు, తనను తాను 'సారంలో మార్పు లేనివాడు, వ్యక్తీకరణలో అనంతుడు, స్వస్వరూప-జ్ఞానం యొక్క సర్వోత్కృష్ట ఆనందాన్ని తన గురించిన తాజా ఎరుకలో నిరంతరాయంగా తనకు తానుగా అనుభవించేవాడు' అయిన భగవంతునిగా తెలుసుకుంటాడు. ఈ భగవదనుభవం తప్పనిసరిగా జీవితం మధ్యలోనే సంభవించాలి (జీవించి ఉండగానే సంభవించాలి). ఎందుకంటే, జీవితం మధ్యలో ఉండగా మాత్రమే పరిమితిని అనుభవించవచ్చును, దానిని అధిగమించవచ్చును మరియు పరిమితి నుండి తదుపరి స్వేచ్ఛను అనుభవించవచ్చును. 'పరిమితి నుండి లభించే ఈ స్వేచ్ఛ' మూడు రూపాలను దాలుస్తుంది.

Para 267.2

Most God-realized souls leave the body at once and forever, and remain eternally merged in the

unmanifest aspect of God. They are conscious only of the bliss of Union. Creation no longer exists for them. Their constant round of births and deaths is ended. This is known as Moksha (ordinary Mukti), or Liberation.

భగవదనుభవం పొందిన ఆత్మలలో ఎక్కువ ఆత్మలు తమ శరీరాన్ని వెంటనే మరియు శాశ్వతంగా విడిచిపెట్టేస్తారు, మరియు భగవంతుని అవ్యక్త అంశలో శాశ్వతంగా కలిసిపోతారు. భగవదైక్యం యొక్క ఆనందం గురించి మాత్రమే వారికి ఎరుక ఉంటుంది. సృష్టి వారికిక ఎంత మాత్రమూ ఉనికిలో ఉండదు. వారి జనన మరణాల నిరంతర వలయం అంతమైపోతుంది. దీనినే మోక్షం (సాధారణ ముక్తి) అంటారు.

Para 267.3

Some God-realized souls retain the body for a time; but their consciousness is merged completely in the unmanifest aspect of God, and they are therefore not conscious either of their bodies or of creation. They experience constantly the infinite bliss, power, and knowledge of God; but they cannot consciously use them in creation or help others to attain Liberation. Nevertheless, their presence on earth is like a focal point for the concentration and radiation of the infinite power, knowledge, and bliss of God; and those who approach them, serve them, and worship them are spiritually benefited by contact with them. These souls are called Majzoobs-e-Kamil; and this particular type of Liberation is called Videh Mukti, or liberation with the body.

భగదనుభవం పొందిన ఆత్మలలో కొన్ని ఆత్మలు తమ శరీరాన్ని కొంతకాలం పాటు నిలుపుకుంటారు. అయితే, వారి చైతన్యం మాత్రం భగవంతుని అవ్యక్త అంశతో పూర్తిగా ఒకటైపోయి ఉంటుంది. అందువల్ల, వారికి శరీరం యొక్క ఎరుక గాని లేదా సృష్టి యొక్క గాని ఎరుక ఉండదు. వారు నిరంతరంగా భగవంతుని అనంత ఆనందాన్నీ, శక్తినీ, మరియు జ్ఞానాన్నీ అనుభవిస్తుంటారు; కాని, ఆ లక్షణాలను ఈ సృష్టిలో ఎరుకతో వినియోగించజాలరు లేదా ముక్తిని పొందడంలో ఇతరులకు సహాయం చేయలేరు. అయినప్పటికీ, ఈ భూమి మీద వారి ఉనికి, భగవంతుని అనంత శక్తి, జ్ఞానం మరియు ఆనందాల కేంద్రీకరణకు మరియు ప్రసారానికీ ఒక కేంద్ర బిందువు వంటిది. అటువంటి వ్యక్తులను సమీపించి, సేవించి, పూజించేవారు వారితో సాంగత్యం కలిగి ఉండడం ద్వారా ఆధ్యాత్మిక ప్రయోజనాన్ని పొందుతారు. ఈ ఆత్మలను మజూబ్-ఏ-కామిల్ అని పిలుస్తారు. ఈ రకమైన ముక్తిని 'విదేహ ముక్తి' లేదా శరీరం ఉండగానే సిద్ధించే ముక్తి అంటారు.

Para 267.4

A few God-realized souls keep the body, yet are conscious of themselves as God in both His unmanifest and His manifest aspects. They know themselves both as the unchangeable divine Essence and as its infinitely varied manifestation. They experience themselves as God apart from creation; as God the Creator, Preserver, and Destroyer of the whole of creation; and as God, who has accepted and transcended the limitations of creation. These souls experience constantly the absolute peace, the infinite knowledge, power, and bliss of God. They enjoy to the full the divine sport of creation. They know them- selves as God in everything; therefore they are able to help everything spiritually and thus help other souls realize God, either as Majzoobs-e-Kamil, Paramhansas, Jivanmuktas-or even Sadgurus, as they themselves are called.

భగవదనుభవం పొందిన కొన్ని ఆత్మలు మాత్రం శరీరాన్ని ఉంచుకుంటారు, అయినప్పటికీ, తమను తాము భగవంతుని వ్యక్త అంశాలలోనూ మరియు అవ్యక్త అంశాలలోనూ భగవతునిగా ఎరుక కలిగి ఉంటారు. వారు తమను తాము మార్చడానికి వీలులేని దైవీ సారంగా మరియు అట్టి సారం యొక్క అనంతమైన వైవిధ్యభరితమైన వ్యక్తీకరణగా తెలుసుకుంటారు. 1. సృష్టితో సంబంధం లేకుండా 'స్వయంగా తాము భగవంతుడే' అనే అనుభవాన్ని పొందుతారు.; 2. 'యావత్ సృష్టికి సృష్టికర్త, పోషకుడు, లయకారకుడు అయిన భగవంతుడనే' అనే అనుభవాన్ని పొందుతారు మరియు 3. సృష్టి యొక్క పరిమితులను అంగీకరించి

వాటిని అధిగమించిన భగవంతుడనే " అనే అనుభవాన్ని కూడా పొందుతారు. ఈ ఆత్మలు, భగవంతుని యొక్క సంపూర్ణమైన శాంతినీ, అనతమైన జ్ఞానాన్నీ, శక్తినీ, ఆనందాన్నీ సదా అనుభవిస్తుంటారు. వారు సృష్టి అనే దైవీ క్రీడను పూర్తిగా ఆస్వాదిస్తారు. ప్రతి విషయంలోనూ, తాము భగవంతుడే అని ఎరిగి ఉంటారు. కనుక, ఆధ్యాత్మికంగా ఏ విషయంలోనైనా సరే, ఇతరులకు సహాయం చేయగలుగుతారు. ఆ విధంగా, ఇతర ఆత్మలు భగవదనుభవం పొంది, 'మజూబ్-ఏ-కామిల్¬లు, పరమహంసలు, జీవన్ ముక్తులు, లేదా సద్గురువు' సైతం (భగవదనుభవం పొందిన వ్యక్తులు ఈ పేర్లతో పిలువబడతారు) కావడంలో వీరు సహాయపడతారు.

Page_268

Para 268.1

There are fifty-six God-realized souls in the world at all times. They are always one in consciousness. They are always different in function. For the most part, they live and work apart from and unknown to the general public; but five, who act in a sense as a directing body, always work in public and attain public prominence and importance. These are known as Sadgurus, or Perfect Masters. In Avataric periods the Avatar, as the Supreme Sadguru, takes His place as the head of this body and of the spiritual hierarchy as a whole.*

ప్రపంచంలో అన్ని వేళలా, 56 మంది భగవదనుభవం పొందిన ఆత్మలు ఉంటారు. వీరు ఎల్లప్పుడూ చైతన్యంలో ఒక్కటై ఉంటారు. వీరు నిర్వహించే విధులు ఎల్లప్పుడూ వేర్వేరుగా ఉంటాయి. వీరు, చాలావరకు, జానా సామాన్యానికి దూరంగా ఉంటూ, వారికి తెలియకుండా జీవిస్తారు మరియు పనిచేస్తారు. కాని, వారిలోనుండి 'ఒక విధంగా దర్శకత్వ వ్యవస్థగా' వ్యవహరించే ఐదుగురు వ్యక్తులు మాత్రం, ఎల్లప్పుడూ బహిరంగంగా పనిచేస్తారు; వారు ప్రజా ఔన్నత్యాన్ని మరియు ప్రాముఖ్యతను పొందుతారు. వీరు సద్గురువులు లేదా పరిపూర్ణ గురువులుగా పిలువబడతారు. అవతార కాలాలలో, సర్వోన్నత సద్గురువుగా అవతారుడు ఈ దర్శకత్వ వ్యవస్థకు మరియు యావత్ ఆధ్యాత్మిక పాలక వర్గానికీ అధిపతిగా తన స్థానాన్ని ఆక్రమిస్తాడు.

*Every advent of the Avatar (the God-Man, the Messiah, the Buddha, the Christ, the Rasool) is the direct descent of God on earth in human form-as the Eternal Living Perfect Master. The five Sadgurus of the age precipitate this advent once in a cyclic period of 700 to 1400 years. For details see God Speaks by Meher Baba.-ED.

*అవతారుని (దైవీ-మానవుడు, మెస్సయ్య, బుద్ధుడు, క్రీస్తు, రసూల్) ప్రతి రాక, శాశ్వత సజీవ సద్గురువుగా భూమి మీద భగవంతుని ప్రత్యక్ష అవతరణమే. యుగానికి చెందిన ఐదుగురు సద్గురువులు 700 నుండి 1400 సంవత్సరాల పునరావృతమయ్యే కాలంలో ఈ రాకను సంభవింపజేస్తారు. వివరాల కొర్కె మెహెర్ బాబా వారి భగవద్వచనం అను గ్రంథాన్ని చూడగలరు. - సంపాదకులు

Para 268.2

Avataric periods are like the springtide of creation. They bring a new release of power, a new awakening of consciousness, a new experience of life-not merely for a few, but for all. Qualities of energy and awareness, which had been used and enjoyed by only a few advanced souls, are made available for all humanity. Life, as a whole, is stepped up to a higher level of consciousness, is geared to a new rate of energy. The transition from sensation to reason was one such step; the transition from reason to intuition will be another.

అవతార కాలాలు సృష్టికి వసంత ఋతువు వంటివి. అవి ఒక క్రొత్త శక్తి యొక్క విడుదలను తెస్తాయి, ఒక క్రొత్త చైతన్య జాగృతిని తెస్తాయి, ఒక క్రొత్త జీవన అనుభవాన్ని తెస్తాయి. వీటన్నింటినీ, కేవలం ఏ కొద్దిమందికి మాత్రమే కాకుండా, అందరికీ తెస్తాయి.

కొద్దిమంది పురోగమించిన ఆత్మలు మాత్రమే ఉపయోగించిన మరియు ఆస్వాదించిన 'శక్తి, అవగాహన' అనే గుణాలు యావత్ మానవాళికీ అందుబాటులో ఉంచబడతాయి. జీవితం, మొత్తంగా, ఉన్నత చైతన్య స్థాయికి పెంచబడుతుంది, క్రొత్త శక్తితో వ్యవహరం నెరపడానికి సిద్ధం చేయబడుతుంది. ఇంద్రియజ్ఞానం నుండి హేతువుకు పరివర్తన అటువంటి ఒక అడుగే అవుతుంది. హేతువు నుండి అంతరాత్మ ప్రబోధానికి పరివర్తన మరొక అడుగు అవుతుంది.

Para 268.3

This new influx of the creative impulse manifests, through the medium of a divine personality, an incarnation of God in a special sense-the Avatar. The Avatar was the first individual soul to emerge from the evolutionary and involutionary process as a Sadguru, and He is the only Avatar who has ever manifested or will ever manifest. Through Him God first completed the journey from unconscious divinity to conscious divinity, first unconsciously became man in order consciously to become God. Through Him, periodically, God consciously becomes man for the liberation of mankind.

సృజనాత్మక ప్రేరణ యొక్క ఈ మహా ప్రవాహం, ఒక దైవీ వ్యక్తిత్వం అనే మాధ్యమం ద్వారా, ఒక ప్రత్యేక భావంలో జన్మనెత్తిన భగవంతుని ద్వారా, అనగా అవతారుని ద్వారా ప్రకటితమౌతుంది. పరిణామప్రక్రియ నుండి మరియు అంతర్ముఖ ప్రయాణం నుండి ఒక సద్గురువుగా ఉద్భవించిన మొట్టమొదటి వైయక్తిక ఆత్మ అవతారుడే. ఇప్పటివరకు ప్రకటితమైన లేదా భవిష్యత్తులో ఎప్పుడైనా ప్రకటితమయ్యే ఏకైక అవతారుడు అతడే. అతని ద్వారానే భగవంతుడు ఎరుకలేని దివ్యత్వం నుండి ఎరుక గల దివ్యత్వానికి ప్రయాణాన్ని మొదటిసారిగా పూర్తి చేశాడు, మొదటిసారిగా ఎరుకతో భగవంతుడు అవ్వడం కోసం ఎరుక లేకుండానే మానవుడయ్యాడు. అతని ద్వారానే, భగవంతుడు మానవజాతికి విముక్తిని ప్రసాదించడానికై ఎప్పటికప్పుడు ఎరుకతో మానవుడు అవుతాడు.

Para 268.4

The Avatar appears in different forms, under different names, at different times, in different parts of the world. As His appearance always coincides with the spiritual regeneration of man, the period immediately preceding His manifestation is always one in which humanity suffers from the pangs of the approaching rebirth. Man seems more than ever enslaved by desire, more than ever driven by greed, held by fear, swept by anger. The strong dominate the weak; the rich oppress the poor; large masses of people are exploited for the benefit of the few who are in power. The individual, who finds no peace or rest, seeks to forget himself in excitement. Immorality in creases, crime flourishes, religion is ridiculed. Corruption spreads throughout the social order. Class and national hatreds are aroused and fostered. Wars break out. Humanity grows desperate. There seems to be no possibility of stemming the tide of destruction.

అవతారుడు విభిన్న రూపాలలో, విభిన్న నామాలతో, విభిన్న కాలాలలో, ప్రపంచంలోని విభిన్న ప్రాంతాలలో వస్తుంటాడు. అతని రాక మరియు మానవుని ఆధ్యాత్మిక పునరుజ్జీవనం, ఎల్లప్పుడూ ఏకకాలంలోనే సంభవిస్తాయి కాబట్టి, అతని ప్రకటీకరణకు ముందుండే కాలం ఎప్పుడూ, త్వరలో సమీపించే పునర్జన్మకు సంబంధించి మానవాళి పడే బాధలతో (ప్రసవ వేదనతో) నిండి ఉంటుంది. ముసుపెన్నడూ లేనంతగా మానవుడు కోరికకు బానిసైనట్టు కనిపిస్తాడు, దురాశ చేత నడపబడతాడు, భయం గుప్పెట్లో చిక్కుకుపోతాడు, క్రోధంలో కొట్టుకుపోతాడు, బలవంతులు బలహీనుల మీద అధికారం చెలాయిస్తారు; ధనవంతులు పేదవారిని అణచివేస్తారు; అధికారంలో ఉండే కొద్దిమంది ప్రయోజనం కోసం, అధిక సంఖ్యలో ఉండే ప్రజలు దోపిడీకి గురౌతారు. శాంతి లేదా విశ్రాంతి దొరకకపోవడంతో వ్యక్తి, ఉద్రేకం ద్వారా (వ్యసనాలకు లోనవడం) తనను తాను మరచిపోవడానికి ప్రయత్నిస్తాడు. అనైతికత పెచ్చు పెరిగిపోతుంది, నేరాలు వర్ధిల్లుతాయి, మతం ఎగతాళికి గురవుతుంది.

సామాజిక వ్యవస్థ అంతటా అవినీతి వ్యాపిస్తుంది. వర్గ విద్వేషాలు, జాతీయ విద్వేషాలు రెచ్చగొట్టబడి. పెంచిపోషింపబడతాయి. యుద్ధాలు చెలరేగుతాయి. మానవాళి నిరాశలో కూరుకుపోతుంది. వినాశనపు ఆటుపోట్లను అడ్డగించే అవకాశమే ఇక కనిపించదు.

Page_269

Para 269.1

At this moment the Avatar appears. Being the total manifestation of God in human form, He is like a gauge against which man can measure what he is and what he may become. He trues the standard of human values by interpreting them in terms of divinely human life.

సరిగ్గా, ఈ క్షణంలోనే అవతారుడు వస్తాడు. అవతారుడు, మానవ రూపంలో భగవంతుని సంపూర్ణ వ్యక్తీకరణ కావడం వలన, మానవుడు 'తానేమై ఉన్నాడో మరియు మరియు తాను ఏమి కాగలడో' కొలిచి తెలుసుడానికి అతడు ఒక ప్రమాణంగా(కొలమానంగా) వ్యవహరించగలడు. మానవ విలువలను 'దైవీ-మానవ జీవిత పరంగా' వివరించి చెప్పడం ద్వారా ఆ విలువల ప్రమాణాన్ని సరిచేస్తాడు కూడా.

Para 269.2

He is interested in everything but not concerned about anything. The slightest mishap may command His sympathy; the greatest tragedy will not upset Him. He is beyond the alternations of pain and pleasure, desire and satisfaction, rest and struggle, life and death. To Him they are equally illusions that He has transcended, but by which others are bound, and from which He has come to free them. He uses every circumstance as a means to lead others toward Realization.

అతడు ప్రతి విషయం లోనూ ఆసక్తి కలిగి ఉంటాడు. అయితే, దేనినీ పట్టించుకోడు. చిన్న దుర్ఘటన సైతం అతని సానుభూతిని రాబట్టవచ్చును; అత్యంత గొప్ప విషాదం సైతం అతనిని కదిలించకలేకపోవచ్చును. అతడు 'బాధ మరియు ఆనందం, కోరిక మరియు సాఫల్యత, విశ్రాంతి మరియు పోరాటం, జీవితం మరియు మరణం' అనే మార్పులకు అతీతంగా ఉంటాడు. అతనికి సంబంధించి, అవన్నీ సమానంగా, అతడు అధిగమించేసిన భ్రమలే. కాని, ఇతరులు ఇంకనూ ఆ భ్రమలచే బంధింపడి ఉన్నారు కాబట్టి, అటువంటి వారిని విడుదల చేయడానికే అతడు వచ్చాడు. అతడు ప్రతి పరిస్థితినీ కూడా, భగవదనుభవం వైపుకు ఇతరులను నడిపించడానికి ఒక సాధనంగా ఉపయోగిస్తాడు.

Para 269.3

He knows that individuals do not cease to exist when they die and therefore is not concerned over death. He knows that destruction must precede construction, that out of suffering is born peace and bliss, that out of struggle comes liberation from the bonds of action. He is only concerned about concern.

వ్యక్తులు మరణించినప్పుడు వారు తమ ఉనికి కోల్పోరని అతనికి తెలుసును. కనుక, అతడు మరణం విషయంలో ఆందోళన చెందడు. 'నిర్మాణానికి ముందు వినాశనం తప్పనిసరి అని', 'శాంతి మరియు ఆనందం' అనేవి బాధ నుండే పుడతాయని', 'కర్మలు సృష్టించిన బంధనాల నుండి విముక్తి పోరాటం ద్వారానే వస్తుందని' అతనికి తెలుసును. మనం 'ఏ విషయాన్ని పట్టించుకుంటున్నాం' అనే దానిని మాత్రమే అతడు పట్టించుకుంటాడు.

Para 269.4

In those who contact Him, He awakens a love that consumes all selfish desires in the flame of the one desire to serve Him. Those who consecrate their lives to Him gradually become identified with Him in consciousness. Little by little their humanity is absorbed into His divinity, and they become free. Those who are closest to Him are known as His Circle.

అతడు తనను సాంగత్యం చేసిన వారిలో ఒక ప్రేమను మేల్కొల్పుతాడు. 'తనను సేవించాలనే ఒకే ఒక్క కోరిక' అనే జ్వాలలో ఆ ప్రేమ స్వార్ధపూరితమైన కోరికలన్నింటినీ దహించివేయగలుగుతుంది. తమ జీవితాలను అతనికి అంకితం చేసిన వారు చైతన్యంలో క్రమంగా అతనితో తాదాత్మ్యం చెందుతారు. వారి మానవత్వం అతని దైవీ గుణాలలో కొంచెంకొంచెంగా లీనమైపోవడం వలన వారు స్వేచ్ఛను పొందుతారు. అతనికి అత్యంత సన్నిహితులైనవారిని అతని శిష్యమండలి అంటారు.

Para 269.5

Every Sadguru has an intimate Circle of twelve disciples who, at the point of Realization, are made equal to the Sadguru himself, though they may differ from him in function and authority. In Avataric periods the Avatar has a Circle of ten concentric Circles with a total of 122 disciples, all of whom experience Realization and work for the Liberation of others.* The work of the Avatar and His disciples is not only for contemporary humanity but for posterity as well. The unfoldment of life and consciousness for the whole Avataric cycle, which had been mapped out in the creative world before the Avatar took form, is endorsed and fixed in the formative and material worlds during the Avatar's life on earth.

ప్రతి సద్గురువుకు పన్నెండు మంది శిష్యులతో కూడిన ఒక సన్నిహిత మండలి ఉంటుంది. విధి నిర్వహణలోను మరియు అధికారంలోను వారికి, సద్గురువుకు మధ్య భేదం ఉన్నప్పటికీ, భగవదనుభవం ప్రసాదించబడే సమయంలో, వారు సద్గురువుకు సమానంగా తీర్చిదిద్దబడతారు. అవతార కాలాలలో, అవతారునికి మొత్తం 122 మంది శిష్యులతో కూడిన, పది ఏక కేంద్రక వృత్తాలు గల శిష్య మండలి ఉంటుంది. వీరందరూ భగవదనుభవాన్ని పొందుతారు మరియు ఇతరుల విమోచనానికి వీరు పనిచేస్తారు. అవతారుడు మరియు అతని శిష్యులు చేసే పని కేవలం సమకాలీన మానవాళికి మాత్రమే కాకుండా, భవిష్యత్ తరాల వారికి సంబంధించి కూడా ఉంటుంది. అవతారుడు రూపం దాల్చక ముందు, సృజనాత్మక ప్రపంచంలో రూపకల్పన చేసిన 'యావత్ అవతార కాలంలోనూ ఆయన గడపవలసిన జీవితం మరియు చైతన్య వికాస ప్రణాళిక, భూమి మీద అవతారుని జీవిత కాలంలో నిర్మాణాత్మక ప్రపంచంలోనూ మరియు మానసిక ప్రపంచంలోనూ ఆమోదించబడుతుంది మరియు స్థిరపరచబడుతుంది.

*For details see "The Circles of the Avatar" discourse.-ED

* వివరాల కోసం డిస్కోర్సెస్ గ్రంథంలోని "అవతారుని శిష్య మండలి" ని చూడగలరు. – సంపాదకులు

Para 269.6

The Avatar awakens contemporary humanity to a realization of its true spiritual nature, gives Liberation to those who are ready, and quickens the life of the spirit in His time. For posterity is left the stimulating power of His divinely human example-of the nobility of a life supremely lived, of a love unmixed with desire, of a power unused except for others, of a peace untroubled by ambition, of a knowledge undimmed by illusion. He has demonstrated the possibility of a divine life for all humanity, of a heavenly life on earth. Those who have the necessary courage and integrity can follow when they will.

అవతారుడు సమకాలీన మానవాళిని వారి నిజ ఆధ్యాత్మిక స్వభావం పట్ల జాగృతపరుస్తాడు, సిద్ధంగా ఉన్నవారికి ముక్తిని ప్రసాదిస్తాడు, మరియు అతని కాలంలో జీవుని జీవితాన్ని (జీవన గమనాన్ని) వేగిరపరుస్తాడు. అతడు భవిష్యత్ తరాలకు తన

దైవీ-మానవ ఉదాహరణను- అనగా, సర్వోత్కృష్ట స్థాయిలో జీవించబడిన జీవితానికి చెందిన ఉదాత్తత యొక్క ఉత్తేజపరిచే శక్తిని, కోరిక చేత కలుషితం చేయబడని ప్రేమను, ఇతరుల కోసం తప్ప ఉపయోగింపబడని అధికారాన్ని, ఆశయాల చేత పీడింపబడని శాంతిని, భ్రాంతి చేత మసకబారని జ్ఞానాన్ని అనుసరించడం కోసం మిగిల్చి వెళతాడు. యావత్ మానవాళికీ దైవీ జీవితం సాధ్యమేననీ, అనగా భూమి మీద పరలోక జీవితం సాధ్యమేననీ అతడు రుజువుచేసి చూపాడు. అవసరమైన ధైర్యం మరియు త్రికరణశుద్ధి గలవారు, ఎప్పుడు కావాలనుకుంటే అప్పుడు అతనిని అనుసరించవచ్చును.

Page_270

Para 270.1

Those who are spiritually awake have been aware for some time that the world is at present in the midst of a period such as always precedes Avataric manifestations. Even unawakened men and women are becoming aware of it now. From their darkness they are reaching out for light; in their sorrow they are longing for comfort; from the midst of the strife into which they have found themselves plunged, they are praying for peace and deliverance.

'అవతారుని ప్రకటీకరణకు ముందు ఎల్లప్పుడూ ఉండే పరిస్థితుల మధ్యలోనే ప్రపంచం ఇప్పుడు ఉందని' ఆధ్యాత్మికంగా మేల్కొన్నవారికి కొంతకాలంగా తెలుసును. ఇంకనూ మేల్కొనని పురుషులు, స్త్రీలు కూడా ఇప్పుడు ఆ విషయాన్ని తెలుసుకొంటున్నారు. వారి చీకటి నుండి వెలుగులోనికి రావడం కోసం వారు అర్రులు చాస్తున్నారు; తమ దుఃఖంలో మగ్గుతూ ఓదార్పు కోసం వారు తపిస్తున్నారు; తాము కొట్టుమిట్టాడుతున్న ఘర్షణల మధ్యలో నుండి శాంతి కోసం మరియు విమోచనం కోసం వారు ప్రార్థిస్తున్నారు.

Para 270.2

For the moment they must be patient. The wave of destruction must rise still higher, must spread still further. But when, from the depths of his heart, man desires something more lasting than wealth and something more real than material power, the wave will recede. Then peace will come, joy will come, light will come.

ప్రస్తుతానికి వారు తప్పనిసరిగా సహనాన్ని పాటించాలి. వినాశన తరంగం మరింత ఎత్తుకు ఎగసిపడాలి, అది మరింత విస్తరించాలి. కాని, సంపద కంటే మరింత శాశ్వతమైనదానిని మరియు భౌతిక శక్తి కంటే మరింత నిజమైన దానినీ మానవుడు తన హృదయం యొక్క లోతులలోనుండి కోరుకున్నప్పుడు, ఆ తరంగం తగ్గుముఖం పడుతుంది. అప్పుడు శాంతి నెలకొంటుంది, ఆనందం వెల్లివిరుస్తుంది, వెలుగు తాండవిస్తుంది.

Para 270.3

The breaking of my silence-the signal for my public manifestation-is not far off. I bring the greatest treasure it is possible for man to receive-a treasure that includes all other treasures, that will endure forever, that increases when shared with others. Be ready to receive it.

నా మౌన విరమణ – అనగా నా బహిరంగ ప్రకటీకరణకు సంకేతం – ఎంతో దూరంలో లేదు. మానవుడు ఎంత గొప్ప నిధిని అందుకోవడం సాధ్యమో, అంత గొప్ప నిధిని నేను నా వెంట తెచ్చాను. ఇతర నిధులన్నింటినీ తనలో కలిగి ఉన్న నిధియే ఆ నిధి. అది ఎప్పటికీ తరిగిపోని నిధి. ఇతరులతో పంచుకున్నప్పుడు అది మరింత పెరుగుతుంది. ఆ నిధిని అందుకోడానికి సిద్ధంగా ఉండండి.

The Man-God*: Part I

మానవ-దైవం*: భాగం I

Aspirants and God-Realized Beings

సాధకులు మరియు భగవదనుభవం పొందిన వ్యక్తులు

*The Man-God is also called Perfect Master, Sadguru, Qutub, or Salik-e-Mukammil, and is most frequently referred to'throughout the Discourses simply as "Master" (see Glossary).-ED.

*మానవ-దైవాన్ని పరిపూర్ణ గురువు, సద్గురువు, కుతుబ్ లేదా సాలిక్-ఏ-ముకమ్మిల్ అని కూడా అంటారు. డిస్కోర్సెస్ గ్రంథం అంతటా సద్గురువును అత్యంత తరచుగా "గురువు" (పదకోశం చూడగలరు) అని ప్రస్తావించడం జరిగింది- సంపాదకులు

Page_271

Para 271.1

Joy of God-intoxication

Even before God-realization, advanced aspirants pass through states of consciousness that, in some ways, are akin to the state of God-realization. For example, the masts and advanced souls of the higher planes become desireless and immersed in the joy of God-intoxication. Since their only concern is God, they become the recipients of the unique happiness characteristic of the God state. They have no beloved except God, and they have no longing except for God. For them, God is not only the only Beloved but also the only Reality that counts. They are unattached to everything except God and remain unaffected by the pleasures and the pains to which worldly persons are subject. They are happy because they are always face to face with the divine Beloved, who is the very ocean of happiness.

భగవదోన్మత్తతలో ఉండే ఆనందం (భగవంతుని యందుండే ప్రేమ వలన కలిగే మత్తులోని ఆనందం)

పురోగమించిన సాధకులు (ఆరవ భూమికలోని సాధకులు) , భగవదనుభవానికి ముందే కొన్ని విధాలుగా, భగవదనుభవ స్థితికి సమానమైన చైతన్య దశల గుండా పయనిస్తారు. ఉదాహరణకు, ఉన్నత భూమికలకు చెందిన మస్తులు, అలాగే పురోగమించిన ఆత్మలు కోరికలు లేకుండా ఉంటారు మరియు భగవదోన్మత్తత వలన కలిగిన ఆనందంలో మునిగి ఉంటారు. వారు పట్టించుకునేది భగవంతుడొక్కడినే కాబట్టి, వారు భగవంతుని స్థితి యొక్క లక్షణమే అయిన అద్వితీయమైన ఆనందాన్ని పొందుతారు. భగవంతుడు తప్ప, వారికి మరే ఇతర ప్రియతముడు ఉండడు. వారికి సంబంధించి, భగవంతుడు ఒక్కడే ప్రియతముడు. అంతే కాకుండా, లెక్కించాల్సిన ఏకైక సత్యం భగవంతుడు మాత్రమే. భగవంతునితో తప్ప, ప్రతిదానితోనూ వారు సంబంధం త్రెంచుకొని ఉంటారు; మరియు ప్రపంచ జనులు లోబడి ఉండే సుఖ దుఃఖాల చేత వారు ప్రభావితులు కారు. వారు ఎల్లప్పుడూ, సాక్షాత్తు ఆనంద సాగరుడైన దివ్య ప్రియతముని దర్శనాన్ని ముఖాముఖీ ఆస్వాదిస్తూ ఉంటారు కాబట్టి, వారు సంతోషంగానే ఉంటారు.

Para 271.2

Powers of advanced aspirants

Advanced aspirants not only participate in some of the privileges of the Divine state, but also wield

great occult and mystic powers (siddhis). Depending upon the powers they wield, the aspirants belong to different types. For example, even on the first plane the aspirant begins to see lights and colors, smell perfumes, and hear the music of the subtle world. Those who advance further can see and hear things at any distance. Some aspirants see the whole gross world as a mirage. Other advanced aspirants can take a new body immediately after their death. Some agents of Perfect Masters have such control over the gross world that they can change their bodies at will. In Sufi tradition they are called abdal. All these achievements of advanced aspirants pertain to the phenomenal world. The field of their powers is itself a domain of illusion, and the miracles they perform do not necessarily mean that they are in any way nearer to the God state.

పురోగమించిన సాధకులకుండే శక్తులు

పురోగమించిన సాధకులు, దైవీస్థితికి చెందిన విశేష శక్తులు కొన్నింటిలో భాగస్వామి అవుతారు; అంతేకాకుండా, గొప్ప అతీంద్రియ శక్తులను మరియు మార్మిక శక్తులను (సిద్ధులను) ఉపయోగించగలరు కూడా. వారు చెలాయించే అధికారాలను బట్టి, సాధకులు విభిన్న రకాలకు చెంది ఉంటారు. ఉదాహరణకు, సాధకుడు మొదటి భూమికలో సైతం కాంతులను మరియు రంగులను చూడడం ప్రారంభిస్తాడు, సుగంధాలను వాసన చూస్తాడు, మరియు సూక్ష్మ ప్రపంచానికి చెందిన సంగీతాన్ని వింటాడు. మరింత పురోగమించినవారు ఎంత దూరంలో ఉండే విషయాలనైనా చూడగలరు మరియు వినగలరు. కొంతమంది సాధకులు యావత్ స్థూల ప్రపంచాన్నీ ఒక ఎండమావిగా చూస్తారు. పురోగమించిన ఇతర సాధకులు, వారు మరణించిన వెంటనే (స్వర్గ, నరక స్థితులకు లోనుకాకుండానే), ఒక క్రొత్త శరీరాన్ని ధరించగలరు. సద్గురువుల ఏజెంట్లలో (ప్రతినిధులలో) కొంతమందికి స్థూల ప్రపంచం మీద ఎంత నియంత్రణ ఉంటుందంటే, వారు తమ ఇష్టప్రకారం తమ శరీరాలను మార్చుకోగలుగుతారు. సూఫీ సాంప్రదాయంలో వారిని 'అబ్దల్' అంటారు. అయితే, పురోగమించిన సాధకుల ఈ విజయాలన్నీ దృశ్యమాన ప్రపంచానికి సంబంధించినవి మాత్రమే. వారి శక్తులను ప్రయోగించే క్షేత్రం భ్రాంతిమయ పరిధి మాత్రమే. ఏ విధంగా చూసినా సరే, వారు చేసే అద్భుతాల అర్థం, వారు భగవత్ స్థితికి దగ్గరగా ఉన్నారని కాదు.

Page_272

Para 272 .1

Different states of aspirants

From the standpoint of consciousness also, aspirants belong to various types according to the line in which they have advanced and according to their nearness to the God state. Some get intoxicated with their extraordinary powers and, tempted to use them, have a long pause in their God-ward march. They get stuck in the consciousness of the intermediate plane. Some become dazed, confused, and even self-deluded. Others are caught in a coma. There are some who, with difficulty, try to come down to gross consciousness by repeating a physical action or by repeating some utterance many times. There are those who, in their God-intoxication, are so indifferent to the life of the gross world that to all appearances their external behavior is like that of mad persons. And there are some who tread the spiritual path while performing their worldly duties.

విభిన్న సాధక స్థితులు (విభిన్న స్థితులలో ఉండే సాధకులు)

చైతన్యం యొక్క దృష్టికోణం నుండి చూసినా కూడా, సాధకులు ఏ మార్గాన్ని ఎంచుకొని ముందుకు సాగారు అనేదానికి అనుగుణంగాను, మరియు భగవత్ స్థితికి వారు ఎంత దగ్గరలో ఉన్నారు అనే దానికి అనుగుణంగాను వారు వివిధ రకాలకు చెంది ఉంటారు. కొంతమందైతే, తమకు సంక్రమించిన అసాధారణ శక్తుల వలన ఉన్మత్తులైపోతారు మరియు వాటిని వినియోగించమనే ప్రలోభానికి గురవుతారు కూడా. దీనితో భగవంతుని వైపుకు వారు చేపట్టిన ప్రయాణంలో సుదీర్ఘమైన

విరామం ఏర్పడుతుంది. వారు మధ్యంతర భూమికల చైతన్యంలో చిక్కుకుపోతారు, స్వీయ-భ్రమకు గురవుతారు కూడా. మరికొందరు అపస్మారక స్థితిలో ఉండిపోతారు. కొందరు, కష్టపడి ఒక శారీరక చర్యను పునరావృతం చేయడం ద్వారా గాని, లేదా చాలాసార్లు ఏదేని ఒక ఉచ్చారణను పునరావృతం చేయడం ద్వారాగాని స్థూల చైతన్యం లోకి దిగి రావడానికి ప్రయత్నిస్తారు. కొంతమంది, తమ దైవీ ఉన్మత్తతలో, స్థూల ప్రపంచ జీవితం పట్ల ఎంత ఉదాశీనంగా ఉంటారంటే, వారి బాహ్య ప్రవర్తన అన్నివిధాలుగా పిచ్చివారిని పోలి ఉంటుంది. మరి కొంతమంది, తమ ప్రాపంచిక విధులను నెరవేరుస్తూనే ఆధ్యాత్మిక మార్గంలో నడుస్తుంటారు.

Para 272 .2

State of the unmatta

Owing to their exalted states of consciousness, some advanced aspirants are worthy of adoration; but they are in no way comparable to God-realized beings, either in spiritual beauty and perfection of the inward state of consciousness or in their powers. All aspirants, right up to the sixth plane, are limited by finite consciousness; and they are all in the domain of duality and illusion. Aspirants are mostly happy: this is due to their contact and communion with God. For some the joy of inward companionship with the divine Beloved is so great that they become unbalanced in their behavior. As a result, in their un-subdued state of God-intoxication they may abuse people, throw stones at them, and behave as though possessed. Their state is often described as that of the unmatta. Owing to the exuberance of uncontrolled joy in their inward contact with the divine Beloved, they are utterly heedless of worldly standards or values. Because of the fearlessness that comes to them through complete detachment, they often manifest a self-expression that can easily be mistaken for idiosyncrasy and unruliness.

ఉన్మత్త స్థితి

కొంతమంది పురోగమించిన సాధకులు, వారి ఉన్నతమైన చైతన్య స్థితుల కారణంగా, ఆరాధనకు అర్హులు అవుతారు. అయినప్పటికీ, అటువంటి వారు ఆధ్యాత్మిక సౌందర్యంలో గాని, చైతన్యం యొక్క ఆంతరిక స్థితికి చెందిన పరిపూర్ణతలో గాని లేదా వారి శక్తులలో గాని భగవదనుభవం పొందిన వ్యక్తులతో పోల్చడం ఏ విధంగానూ సాధ్యం కాదు. ఆరవ భూమిక వరకు సాధకులందరూ 'పరిమిత చైతన్యానికి' పరిమితమయ్యే ఉంటారు. వారంతా ద్వంద్వం యొక్క పరిధిలోను, భ్రాంతి యొక్క పరిధిలోనే ఉంటారు. సాధకులు చాలావరకు ఆనందంగానే ఉంటారు. భగవంతునితో వారికున్న సాంగత్యం, సహవాసమే దీనికి కారణం. కొంతమంది విషయంలో, దైవీ ప్రియతమునితో వారు నెరపే ఆంతరిక సహవాసం యొక్క ఆనందం ఎంత గొప్పగా ఉంటుందంటే, వారి ప్రవర్తన లయ తప్పుతుంది. ఫలితంగా, నియంత్రించుకోలేని వారి దైవీ ఉన్మత్త స్థితిలో, వారు ప్రజలను ధూషించవచ్చును, ప్రజలపై రాళ్ళు విసరవచ్చును, ప్రేతాత్మ ఆవహించిన వారివలె ప్రవర్తించవచ్చును. వారి ఈ స్థితి తరచుగా 'ఉన్మత్త స్థితి'గా వర్ణించబడుతుంది. దైవీ ప్రియతమునితో ఆంతరిక సాంగత్యం కలిగించిన 'నియంత్రించలేని ఆనందాతిశయం' కారణంగా, వారు ప్రపంచ ప్రమాణాలను మరియు విలువలను అస్సలు ఖాతరు చేయరు. సంపూర్ణమైన నిస్సంగం ద్వారా వచ్చే నిర్భయం కారణంగా, వారి స్వీయ-వ్యక్తీకరణలను తరచూ 'విపరీత ప్రవృత్తి'గా మరియు 'క్రమశిక్షణా రాహిత్యం' గా ఇతరులు సులభంగా పొరబడవచ్చును.

Page_273

Para 273.1

Poise and happiness of God-realized

Only when it attains God-realization on the seventh plane can the soul fully control its joy. The unlimited happiness that is eternally his does not in any way unbalance the person because he is now permanently established in the poise of non-duality. The extravagance of newly found love and joy is no longer for him. Occasional unsettlement due to increasing joy at the closer proximity of God is also finished because he is now inseparably united with Him. He is lost in the divine Beloved and merged in Him, who is the infinite ocean of unbounded happiness. The happiness of the God-realized person is unconditional and self-sustained. It is therefore eternally the same, without ebb and flow. He has arrived at unqualified finality and unassailable equanimity.

భగవదనుభవం పొందిన వారు అనుభవించే సమతూక స్థితి మరియు ఆనందం

ఏడవ భూమికలో ప్రవేశించి భగవదనుభవాన్ని పొందినప్పుడు మాత్రమే, ఆత్మ తన ఆనందాన్ని పూర్తిగా నియంత్రించుకోగలుగుతుంది. సంబంధిత వ్యక్తి ఇప్పుడు శాశ్వతంగా ద్వంద్వత్వం లేని స్థితిలో సుస్థాపితమయ్యాడు కాబట్టి, శాశ్వతంగా తనదే అయిన అపరిమిత ఆనందం, ఆ వ్యక్తి యొక్క సమతూకాన్ని ఇక ఏ విధంగానూ చెదరగొట్టదు. క్రొత్తగా కనుగొన్న ప్రేమ మరియు ఆనందం కలిగించే విపరీత ధోరణి (అతిశయం) ఇక అతనికుండదు. ఇప్పుడతడు భగవంతునితో విడదీయలేనంతగా ఏకమైపోయాడు కాబట్టి, గతంలో భగవంతునితో సన్నిహిత సంబంధం వలన కలిగిన ఆనందం కారణంగా, అతడు అప్పుడప్పుడు అనుభవించిన అస్థిమితం కూడా అంతమైపోతుంది. అతడు దైవీ ప్రియతమునిలో తనను తాను పోగొట్టుకుంటాడు మరియు హద్దులులేని ఆనందం అనే అనంత మహా సాగరమే అయిన ఆ ప్రియతమునితో ఒకటైపోతాడు. భగవదనుభవాన్ని పొందిన వ్యక్తి యొక్క ఆనందం ఎట్టి షరతులకు లోబడి ఉంటుంది మరియు అది స్వయం-పోషకమైనది. కనుక, అది ఆటు పోట్లు లేకుండా ఎప్పుడూ ఒకేలా ఉంటుంది. అతడు పరిమితులెరుగని అంతిమతను (మార్చడానికి వీలు లేని స్థితిని) మరియు తిరుగులేని సమభావాన్ని చేరుకుంటాడు.

Para 273.2

The happiness of the aspirants is born of their increasing proximity and closer intimacy with the divine Beloved-who, however, remains externalized as the Other. Whereas the happiness of the God-realized is an inalienable aspect of the God state, in which there is no duality. The happiness of the aspirants is derivative, but the happiness of the God-realized is Self-grounded. The happiness of the aspirants comes from increasing bounty of divine grace, but the happiness of the God-realized merely IS.

సాధకుల ఆనందం, దైవీ-ప్రియతమునికి దగ్గర అవ్వడం మరియు సానిహిత్యాన్ని సాధించడం కారణంగా పుడుతుంది. అయితే, సాధకునికి ప్రియతముడు ఇంకనూ ఇతరుడుగా (తన నుండి వేరుగా) బాహ్యంగానే ఉంటాడు. అలా కాకుండా, భగవదనుభవం పొందిన వ్యక్తి యొక్క ఆనందం భగవత్ స్థితి నుండి విడదీయరానిది, ద్వంద్వత్వం లేనిది అయిన ఒక అంశంగా ఉంటుంది. సాధకుల ఆనందం మరొక మూలం నుండి ఉత్పన్నమవుతుంది. కాని, భగవదనుభవం పొందిన వ్యక్తి అనుభవించే ఆనందం తన స్వస్వరూపం నుండే ఉద్భవిస్తుంది. సాధకుని ఆనందం దైవీ కృప యొక్క 'పెరుగుతూ పోయే ఔదార్యం' నుండి వస్తుంది. కాని, భగవదనుభవం పొందిన వారి ఆనందం కేవలం ఉంటుంది అంతే(ఒక వజ్రం ఎలా అయితే అప్రయత్నంగా ప్రకాశిస్తుందో, అలా భగవదనుభవం పొందిన వ్యక్తి, అప్రయత్నంగానే తన చుట్టూ ఆనందాన్ని ప్రసరిస్తూ ఉంటాడు).

Para 273.3

Differences in relation to universe

When a person attains God-realization, he has infinite power, knowledge, and bliss. These intrinsic characteristics of inner Realization are always the same despite minor differences, which give rise to certain distinguishable types of God-realized beings. These differences between the God-realized are purely extrinsic and pertain only to their relation with the universe. They do not create

any degrees of spiritual status between the God- realized, who are all perfect and one with all life and existence. From the point of view of the creation, however, these differences between the God-realized are not only definite but worth noting. After God- realization, most souls drop all their bodies and remain eternally immersed in God-consciousness. For them, God is the only Reality, and the entire universe is a zero. They are so completely identified with the impersonal aspect of the Truth that they have no direct link with the world of forms.

విశ్వానికి సంబంధించి, భగవదనుభవం పొందిన వ్యక్తుల మధ్య ఉండే వ్యత్యాసాలు

ఒక వ్యక్తి భగవదనుభవం పొందగానే, అతడు అనంత శక్తినీ, జ్ఞానాన్నీ, మరియు ఆనందాన్నీ కలిగి ఉంటాడు. ఆంతరికమైన భగవదనుభవం యొక్క ఈ అంతర్గత లక్షణాలు, చిన్న చిన్న తేడాలు ఉన్నప్పటికీ, ఎప్పుడూ ఒకేలా ఉంటాయి. అయితే, ఈ చిన్న చిన్న తేడాలే 'భగవదనుభవం పొందిన వ్యక్తులలో గుర్తించగలిగే' పలు రకాలుండడానికి వీలు కల్పిస్తాయి. భగవదనుభవం పొందిన వ్యక్తుల మధ్య కనిపించే వ్యత్యాసాలు పూర్తిగా బాహ్యమైనవి మరియు విశ్వంతో వారికుండే సంబంధానికి చెందినవి మాత్రమే. వారందరూ పరిపూర్ణులే మరియు జీవులన్నిటితోనూ, అస్తిత్వాలన్నింటితోనూ ఒక్కటైనవారే కనుక, అటువంటి చిన్న చిన్న వ్యత్యాసాలు భగవదనుభవం పొందిన వ్యక్తుల మధ్య ఎటువంటి స్థాయిలను సృష్టించవు. అయితే సృష్టి యొక్క దృష్టికోణం నుండి చూసినట్లయితే, వారి మధ్య గల వ్యత్యాసం కచ్చితమైనది మరియు గుర్తుంచుకోదగినది కూడా. భగవదనుభవం పొందిన తరువాత, చాలా ఆత్మలు తమ శరీరాలన్నింటినీ వదిలిపెట్టి, శాశ్వతంగా భగవత్ చైతన్యంలో మునిగిపోతారు. వారికి సంబంధించి, భగవంతుడు మాత్రమే వాస్తవం, యావత్ విశ్వమూ సున్నయే. వారు సత్యం యొక్క నిరాకార అంశతో ఎంత పూర్తిగా తాదాత్మ్యం చెదుతారంటే, రూప ప్రపంచంతో వారికిక ప్రత్యక్ష సంబంధం ఉండదు.

Para 273.4

Majzoobs-e-Kamil

Some God-realized souls retain their gross, subtle, and mental bodies; but in their absorption in God-consciousness, they are totally unconscious of the existence of their bodies. Others in creation continue to see these bodies and treat them as persons incarnate, but the bodies exist only from the point of view of the observer. Such God-realized persons are called Majzoobs-e-Kamil in Sufi terminology. These Majzoobs do not use their bodies consciously, because their consciousness is wholly directed toward God and is not turned toward the bodies or the universe. For them their own bodies as well as the world of forms have no existence, so there can be no question of their using the bodies in relation to the world of forms. However, their bodies are necessarily the centers for radiation of the unpremeditated and constant overflow of the infinite bliss, knowledge, and love that they enjoy. Those who revere them derive great spiritual benefit from this spontaneous radiation of divinity.

మజూబ్-ఏ-కామిల్

భగవదనుభవం పొందిన ఆత్మలలో కొంతమంది తమ స్థూల, సూక్ష్మ, మానసిక శరీరాలను నిలుపుకుంటారు కాని, భగవత్ చైతన్యంలో మునిగిపోయిన కారణంగా, వారి శరీరాల అస్తిత్వం గురించి వారికి ఎటువంటి ఎరుక ఉండదు. సృష్టిలో నివసించే ఇతర వ్యక్తులు వీరి శరీరాలను చూడగలుగుతారు; అటువంటి వ్యక్తులను శరీర ధారులుగానే పరిగణిస్తారు. అయితే వారి శరీరాలు 'పరిశీలించేవాని దృష్టి'లో మాత్రమే 'ఉంటాయి'. భగవదనుభవం పొందిన అటువంటి వ్యక్తులను సూఫీ పరిభాషలో మజూబ్-ఏ-కామిల్ అంటారు. ఈ మజూబ్¬ల చైతన్యం పూర్తిగా భగవంతుని వైపుకు మరలించబడింది కాబట్టి, మరియు శరీరాల వైపు లేదా విశ్వం వైపుకు ఇక మరలదు కాబట్టి వారు తమ శరీరాలను ఎరుకతో ఉపయోగించరు. వారికి సంబంధించి, తమ శరీరాలే కాకుండా, యావత్ రూప ప్రపంచం కూడా ఉనికి లేనట్టిదే అవుతుంది. కనుక, రూప ప్రపంచానికి సంబంధించినంత వరకు, వారు తమ శరీరాలను ఉపయోగించడం అనే ప్రశ్నయే తలెత్తదు. అయితే, వారు ఆస్వాదించే అనంత

ఆనందాన్ని, జ్ఞానాన్ని, ప్రేమను అనాలోచితంగాను మరియు నిరంతరంగాను పొంగిపొరలించడానికి వారి శరీరాలు ప్రసార కేంద్రాలుగా తప్పనిసరిగా పనిచేస్తాయి. అటువంటి వారిని గౌరవించేవారు, వారినుండి అప్రయత్నంగా ప్రసరించే దివ్యత్వం గొప్ప ఆధ్యాత్మిక ప్రయోజనాన్ని పొందుతారు.

Page_274

Para 274.1

Some God- realized souls indifferent to creation

In addition to consciousness of God, some God-realized beings have an awareness of the existence of other souls who are still in bondage. They know all these souls to be forms of the Paramatma (Oversoul), and that all are destined one day to achieve Emancipation-and some, God-realization. Being established in this knowledge, they remain indifferent to the provisional and changing lots of the souls who are in bondage. These God-realized souls know that, just as they themselves have realized God, others will also realize God at some time. They are uninterested, however, in speeding up the God- realization of those who are in bondage and take no active interest in the time process of creation.

భగవదనుభవం పొందిన ఆత్మలలో కొంతమంది, సృష్టి పట్ల ఉదాసీనంగా ఉంటారు

భగవదనుభవం పొందిన ఆత్మలలో కొంతమంది భగవత్ చైతన్యంతో పాటుగా, ఇంకనూ బంధనాలలో మ్రగ్గుతున్న ఇతర ఆత్మల అస్తిత్వం గురించిన ఎరుకను కూడా కలిగి ఉంటారు. 'ఈ ఆత్మలన్నీ పరమాత్మ యొక్క రూపాలే అనియు, ఏదో ఒక రోజు ఆత్మలన్నీ ముక్తి పొందవలసినదే అనియు, కొన్ని ఆత్మలు భగవదనుభవాన్ని పొందుతాయనియు' వారికి తెలుసును. వారు ఈ జ్ఞానంలో సుస్థాపితమవ్వడం వలన, బంధనాలలో ఉన్న ఆత్మల యొక్క 'తాత్కాలికమైన మరియు మారుతూ పోయే తలరాతను (అదృష్టాన్ని, జీవితాన్ని)' పట్టించుకోరు. తాము ఎలా అయితే భగవదనుభవం పొందామో, అలాగే ఇతరులు కూడా ఎప్పుడో ఒకప్పుడు భగవంతుణ్ణి పొందుతారని, భగవదనుభవం పొందిన ఈ ఆత్మలకు తెలుసును. అయితే, బంధనాలలో ఉన్న వారు భగవదనుభవం పొందే ప్రక్రియను వేగవంతం చేయడంలో ఆసక్తి చూపరు, అంతే కాకుండా, సృష్టి యొక్క కాల ప్రక్రియలో చురుకైన ఆసక్తిని చూపరు కూడా (వీరిని జీవన్ముక్తులు అని కూడా అంటారు. దైవీ ప్రణాళికలో వీరికి పోషించవలసిన ఎటువంటి పాత్ర అప్పగించబడదు).

Para 274.2

Man-God (Sadguru)

A rare few God-realized souls not only possess God-consciousness but are also conscious of creation and their own bodies. They take active interest in the souls who are in bondage; and they use their own bodies consciously to work in creation, in order to help other souls in their Godward march. Such a God-realized soul is called Man-God, Perfect Master, Sadguru, Qutub, or Salik-e-Mukammil. The Man-God experiences himself as the center of the entire universe; and everyone-high or low, good or bad-is at the same distance from him. In the Sufi tradition this center is called the Qutub; the Qutub controls the whole universe through his agents.

మానవ-దైవం (సద్గురువు)

భగవదనుభవం పొందిన ఆత్మలలో అరుదైన కొద్ది మంది, భగవత్ చైతన్యాన్ని కలిగి ఉండడమే కాకుండా, సృష్టి యొక్క మరియు తమ స్వీయ శరీరాల యొక్క ఎరుకను కూడా కలిగి ఉంటారు. బంధనాలలో ఉన్న ఆత్మల పట్ల వారు చురుకైన ఆసక్తిని కనబరుస్తారు. భగవంతుని వైపుకు సాగే ప్రయాణంలో ఇతర ఆత్మలకు సహాయం చేయడానికై, వారు సృష్టిలో ఎరుకతో

పనిచేయడానికి తమ శరీరాలను ఉపయోగిస్తారు. భగవదనుభవం పొందిన అటువంటి ఆత్మను మానవ-దైవం, పరిపూర్ణ గురువు, సద్గురువు, కుతుబ్ లేదా సాలిక్-ఏ-ముకమ్మిల్ అంటారు. 'యావత్ విశ్వానికీ కేంద్రం తానేననియు; మరియు ప్రతివాడు - ఉన్నతుడైనా లేదా ఆధముడైనా, మంచివాడైనా లేదా చెడ్డవాడైనా– తన నుండి సమాన దూరంలో ఉన్నారనియు' మానవ-దైవం అనుభూతి పొందుతాడు. సూఫీ సాంప్రదాయంలో ఈ కేంద్రాన్ని కుతుబ్ అని పిలుస్తారు. కుతుబ్ తన ఏజెంట్ల ద్వారా యావత్ సృష్టినీ నియంత్రిస్తూ ఉంటాడు.

Page_275

Para 275.1

God-Man (Avatar)

When man becomes God and retains creation-consciousness, he is called a Man-God; but when God becomes man, He is called the God-Man, or the Avatar. The God-Man is the foremost Sadguru, who was the first to emerge through evolution and involution; and He helps all souls in bondage through His recurrent advents. However, from the point of view of the fundamental characteristics of consciousness and the nature of His work in creation, the God-Man is
like any other Man-God. The God-Man and the Man-God never lose their God-consciousness even for an instant, although they may be engaged in all sorts of activities in relation to creation. Neither has a finite and limited mind; both work through the universal mind when they desire to help other souls.

దైవీ-మానవుడు (అవతారుడు)

మానవుడు దైవం అయినప్పుడు మరియు సృష్టి-చైతన్యాన్ని నిలుపుకున్నప్పుడు, అతడు ఒక మానవ-దైవం అని పిలువబడతాడు; కాని భగవంతుడే మానవుడైనప్పుడు, అతడు దైవీ మానవుడు లేదా అవతారుడు అని పిలువబడతాడు. దైవీ-మానవుడే మొట్టమొదటి సద్గురువు. పరిణామ ప్రక్రియ మరియు అంతర్ముఖ ప్రయాణం ద్వారా ఉద్భవించిన మొదటి ఆత్మ అతడే. పునరావృతమయ్యే తన రాకల ద్వారా బంధనాలలో ఉన్న ఆత్మలన్నింటికీ సహాయం చేసేది అతడే. ఆయినప్పటికీ, చైతన్యం యొక్క ప్రాథమిక లక్షణాలు మరియు సృష్టిలో అతడు నిర్వహించవలసిన పని యొక్క స్వభావం దృష్ట్యా, దైవీ-మానవుడు ఏ ఇతర మానవ-దైవం వంటి వాడే. దైవీ-మానవుడు మరియు మానవ-దైవం, సృష్టికి సంబంధించిన అన్ని విధాలైన కార్యకలాపాలలో నిమగ్నమై ఉన్నప్పటికీ, తమ భగవత్-చైతన్యాన్ని ఒక క్షణం పాటు కూడా కోల్పోరు. ఇద్దరికీ కూడా ఒక పరిమిత మనస్సు ఉండదు; ఇద్దరూ కూడా ఇతర ఆత్మలకు సహాయం చేయాలని సంకల్పించినప్పుడు, విశ్వాత్మక మనస్సుతోనే పనిచేస్తారు.

The Man-God: Part II

మానవ-దైవం: భాగం II

The State of the Man-God

మానవ-దైవం యొక్క స్థితి

Page_276

Para 276.1

Becoming God

Of all the subjects of human study, God is the most meaningful. But purely theoretical study of God does not take the aspirant very far toward the real purpose of human life, though it is always better to study God than to be completely ignorant of His existence. To seek God intellectually is infinitely better than to be merely a skeptic or an agnostic. And it is decidedly better to feel God than to study Him through the intellect, though even feeling for God is less important than the actual experience of God. However, even the experience of God does not yield the true nature of divinity because God, as the object of experience, remains different from and external to the aspirant. The true nature of God is known to the aspirant only when he attains unity with God, by losing himself in His Being. Thus, it is better to study God than to be ignorant of Him; it is better to feel God than to study Him; it is better to experience God than to feel God; and it is better to become God than to experience Him.

భగవంతుడు అవ్వడం

మానవుడు అధ్యయనం చేసే విషయాలన్నింటిలోనూ 'భగవంతుడు' అనే విషయం అత్యంత అర్థవంతమైనది. కాని, భగవంతుని గురించి పూర్తిగా సిద్ధాంతపరమైన అధ్యయనం, సాధకుణ్ణి మానవ జీవితం యొక్క నిజ ప్రయోజనం వైపుకు సాగే ప్రయాణంలో ఎంతో దూరం తీసుకు వెళ్ళదు. అయితే, భగవంతుని అస్తిత్వం గురించి పూర్తిగా అజ్ఞానంలో ఉండడం కంటే, భగవంతుని గురించి అధ్యయనం చేయడమే మంచిది. ఒక నాస్తికునిగా ఉండడం కంటే, అజ్ఞతావాదిగా ఉండడం కంటే (అనగా దేవుడు మనుష్యులకు తెలియబడడని వాదించువాడు) భగవంతుణ్ణి మేధోపరంగానైనా వెదకడమే మంచిది. భగవంతుణ్ణి మేధస్సు ద్వారా అధ్యయనం చేసే కంటే, అతణ్ణి అనుభూతి పొందడం నిశ్చయంగా మంచిది. అయితే, భగవంతుని కోసం అనుభూతి పొందడం కూడా, భగవంతుణ్ణి వాస్తవంగా అనుభవించడం కంటే తక్కువ ప్రాధాన్యత కలిగినదే. అయితే, భగవంతుని అనుభవం సైతం దివ్యత్వం యొక్క నిజ స్వభావానికి వశమయ్యేలా చేయలేదు. ఎందుకంటే, భగవంతుడు, ఒక అనుభవ వస్తువుగా, సాధకుని నుండి వేరుగా ఉంటాడు మరియు బాహ్యంగానే ఉంటాడు. సాధకుడు భగవంతునితో ఐక్యం అయినప్పుడు మాత్రమే, భగవంతుని నిజస్వభావం తెలుస్తుంది. ఆ విధంగా, భగవంతుని గురించి అజ్ఞానంలో ఉండడం కంటే భగవంతుణ్ణి అధ్యయనం చేయడమే మంచిది. భగవంతుణ్ణి అధ్యయనం చేయడం కంటే భగవంతుణ్ణి అనుభూతి పొందడం మంచిది. భగవంతుణ్ణి అనుభూతి పొందడం కంటే భగవంతుడు అయిపోవడం మంచిది.

Para 276.2

Supreme certainty

The state of God-realization is unmarred by the doubts that cloud the minds of those who are in bondage. Those in bondage are in a constant state of uncertainty about their "whence" and "whither." The God-realized, on the other hand, are at the very heart of creation where its source and end are known. The God-realized soul knows itself to be God as surely as an ordinary person knows himself to be a human being and not an animal. For the God-realized it is not a matter of doubt, belief, self-delusion, or guesswork. It is a matter of supreme and unshakable certainty, which needs no external corroborations and remains unaffected by the contradictions of others because it is based upon continuous Self-knowledge. This spiritual certainty cannot be challenged by anyone or anything. The realized soul cannot think of itself as anything but God, just as the ordinary person cannot think of himself as being anything except a human being. But the person thinks himself to be what he is not, in reality, and the God-realized soul knows itself to be what it is, in reality.

సర్వశ్రేష్టమైన నిశ్చితం

బంధనాలలో ఉన్నవారి మనస్సులను మసకబరిచే సందేహాలు, భగవదనుభవ స్థితి మీద ఎలాంటి ప్రభావాన్నీ చూపలేవు. బంధనాలలో ఉన్నవారు వారికి సంబంధించి "ఎక్కడి నుండి" మరియు "ఎక్కడికి" అనే విషయాల గురించి ఎడతెగని

అనిశ్చితిలో ఉంటారు. మరో వైపున, భగవదనుభవం పొందిన ఆత్మలు 'ఏ సృష్టి కేంద్రంలో అయితే సృష్టి మూలం మరియు అంతం గురించి తెలుస్తాయో, అక్కడ ఉంటారు. ఒక సాధారణ వ్యక్తికి, తాను ఒక మానవుణ్ణి, ఒక జంతువును కాను అని ఎలా అయితే తెలుసునో, అలాగే భగవదనుభవం పొందిన ఆత్మకు తాను భగవంతుణ్ణి అని తెలుసును. భగవదనుభవం పొందిన ఆత్మలకు 'తన భగవదనుభవం' అనేది ఒక సందేహం గాని, నమ్మకం గాని, స్వీయ-భ్రమ గాని , ఊహించిన ఒక అంచనా గాని కాదు. ఇది సర్వోత్కృష్టమైన మరియు అచంచలమైన నిశ్చయతకు సంబంధించిన విషయం. ఇది నిరంతరమైన స్వీయ-జ్ఞానం మీద ఆధారపడి ఉంటుంది కాబట్టి, దీనికి బాహ్య సమర్ధనలు అవసరం లేదు మరియు ఇతరుల మధ్య ఉండే వైరుధ్యాలు దీనిని ప్రభావితం చేయలేవు. ఈ ఆధ్యాత్మిక నిశ్చయతను ఎవ్వరుగాని లేదా ఏదిగాని సవాలు చేయడం సాధ్యం కాదు. ఒక సాధారణ వ్యక్తి తనను తాను ఒక మానవునిగా తప్ప మరేమీ కానని ఎలా అయితే అనుకుంటాడో, అలాగే భగవదనుభవం పొందిన ఆత్మ తనను తాను భగవంతునిగా తప్ప మారేదిగానూ అనుకోలేదు. కాని, సాధారణ వ్యక్తి వాస్తవానికి తాను ఏది కాదో అదిగానే భావిస్తాడు. భగవదనుభవం పొందిన ఆత్మకు, వాస్తవానికి తాను ఏది అయి ఉందో తెలుసును.

Page_277

Para 277.1

Glory of God-realization

God-realization is the very goal of all creation. All earthly pleasure, however great, is but a fleeting shadow of the eternal bliss of God-realization. All worldly knowledge, however comprehensive, is but a distorted reflection of the absolute Truth of God-realization. All human might, however imposing, is but a fragment of the infinite power of God-realization. All that is noble, beautiful, and lovely, all that is great, good, and inspiring in the universe, is just an infinitesimal fraction of the unfading and unspeakable glory of God-realization.

భగవదనుభవం యొక్క వైభవం

భగవదనుభవమే యావత్ సృష్టికీ గమ్యం. భూ సంబంధమైన సుఖాలన్నీ, అవి ఎంత గొప్పవైనా సరే, భగవదనుభవం యొక్క శాశ్వత ఆనందానికి చెందిన తాత్కాలికమైన ఒక నీడ వంటివే. ప్రపంచ జ్ఞానం, అది ఎంత సమగ్రమైనదైనా సరే, భగవదనుభవం అనే సంపూర్ణ సత్యానికి చెందిన వక్రీకరింపబడిన ప్రతిరూపం మాత్రమే. యావత్ మానవ శక్తి, అది ఎంత గంభీరమైనదైనప్పటికీ, భగవదనుభవం యొక్క అనంత శక్తికి చెందిన ఒక తునక మాత్రమే అవుతుంది. విశ్వంలో ఉదాత్తమైన, సౌందర్యవంతమైన, మనోహరమైనదంతా, అలాగే గొప్పదైన, మంచిదైన, స్ఫూర్తిదాయకమైనదంతా తరిగిపోని మరియు మాటలలో వర్ణించలేని భగవదనుభవం యొక్క వైభవానికి చెందిన అత్యంతసూక్ష్మమైన ఒక అంశ మాత్రమే.

Para 277.2

Price of God Realization

The eternal bliss, the infinite power, the unfading glory, and the absolute Truth of God-realization are not to be had for nothing. The individualized soul has to go through all the travail, the pain, and the struggle of evolution, reincarnation, and involution before it can inherit this treasure, which is hidden at the heart of creation. The price it has to pay for coming into possession of this treasure is its own existence as a separate ego. The limited individuality must disappear entirely if there is to be an entrance into the unlimited state of Godhood.

భగవదనుభవం పొందడానికి చెల్లించాల్సిన మూల్యం

భగవదనుభవం యొక్క శాశ్వత ఆనందం, అనంతమైన శక్తి, మసకబారని వైభవం, మరియు పరిపూర్ణ సత్యం అనేవి ఎలాంటి

మూల్యం చెల్లించకుండా దొరకవు. సృష్టి యొక్క గర్భంలో దాగి ఉండే (సృష్టికి మూలాధారంగా ఉండే) ఈ నిధిని పొందకముందే, వ్యక్తిప్రత్యేకం కావించబడిన ఆత్మ అన్ని కష్టాలకూ, బాధలకూ లోనుకావాల్సి ఉంటుంది. పరిణామ ప్రక్రియ, పునర్జన్మ ప్రక్రియ మరియు అంతర్ముఖ ప్రయాణం గుండా పయనించాల్సి ఉంటుంది. ఈ నిధిని స్వాధీనం చేసుకోవాలంటే, 'ఒక వేర్పాటు అహంగా మనుగడ సాగిస్తున్న తన సొంత ఉనికినే' ఆత్మ మూల్యంగా చెల్లించాల్సి ఉంటుంది. దైవత్వం యొక్క అపరిమిత స్థితిలోనికి ప్రవేశం పొందాలంటే, పరిమిత వ్యక్తిత్వం పూర్తిగా అదృశ్యమైపోవాలి.

Para 277.3

In the ordinary person of the world, the limited individuality, which is identified with a finite name and form, predominates and creates a veil of ignorance over the God within. If this ignorance is to disappear, the limited individual has to surrender his own limited existence. When he goes from the scene without leaving a vestige of his limited life, what remains is God. The surrenderance of limited existence is the surrender of the firmly rooted delusion of having a separate existence. It is not the surrender of anything real: it is the surrenderance of the false and the inheritance of the Truth.

ప్రపంచానికి చెందిన ఒక సాధారణ వ్యక్తిలో, ఒక పరిమిత పేరు మరియు రూపంతో గుర్తించబడే పరిమిత వ్యక్తిత్వం, ఆధిపత్యం చెలాయిస్తుంది మరియు లోపల ఉండే భగవంతుని మీద ఒక అజ్ఞాన ముసుగును సృష్టిస్తుంది. ఈ అజ్ఞానం అదృశ్యమవ్వాలంటే, పరిమిత వ్యక్తి తన పరిమిత అస్తిత్వాన్ని వదిలించుకోవాలి. పరిమిత వ్యక్తి తన పరిమిత జీవితానికి సంబంధించిన లేశమాత్రమైన జాడను సైతం విడిచిపెట్టకుండా నిష్క్రమించినప్పుడు, ఇక మిగిలి ఉండేది భగవంతుడే. పరిమిత ఉనికిని వదిలించుకోవడం అంటే, 'ఒక వేర్పాటు అస్తిత్వం కలదు' అనే దృఢంగా పాతుకుపోయిన భ్రాంతిని వదిలించుకోవడమే. అయితే, ఇది వాస్తవమైన ఏ విషయాన్నీ వదిలించుకోవడం కాదు: ఇది అసత్యమైన విషయాన్ని వదిలించుకుని సత్యాన్ని వారసత్వంగా పొందడమే అవుతుంది.

Page_278

Para 278.1

Two aspects of Man-God

When a person is crossing the inner planes toward God-realization, he becomes successively unconscious of the gross, subtle, and mental worlds as well as his own gross, subtle, and mental bodies. But after God-realization, a few souls again descend, or come down, and become conscious of the whole creation-as well as their gross, subtle, and mental bodies – without in any way jeopardizing their God-consciousness. Only five of them function as the Perfect Masters. God as God alone is not consciously man, and man as man alone is not consciously God; the Man-God is consciously God as well as man. Yet by again becoming conscious of creation, the Man-God does not suffer the slightest deterioration of spiritual status.

మానవ-దైవం యొక్క రెండు అంశలు (రెండు ముఖాలు)

ఒక వ్యక్తి భగవదనుభవం దిశగా ఆంతరిక భూమికలను దాటుతున్నప్పుడు, అతడు స్థూల, సూక్ష్మ, మానసిక ప్రపంచాల ఎరుకను అలాగే స్థూల, సూక్ష్మ, మానసిక శరీరాల ఎరుకనూ వరుసగా కోల్పోతాడు. కాని, భగవదనుభవం తరువాత, కొంతమంది ఆత్మలు మళ్ళీ క్రిందికి దిగివస్తారు; వారి దైవీ-చైతన్యానికి ఏ విధమైన హాని కలుగకుండానే, యావత్ సృష్టి యొక్క ఎరుకను, అలాగే స్థూల, సూక్ష్మ, మానసిక శరీరాల ఎరుకనూ పొందుతారు. అటువంటి వారిలో కేవలం ఐదుగురు మాత్రమే సద్గురువులుగా విధి నిర్వహిస్తారు. భగవంతుడు, కేవలం భగవంతునిగా, ఎరుకతో మానవుడు కాడు. అలాగే, మానవుడు

కేవలం మానవునిగా, ఎరుకతో భగవంతుడు కాదు. మానవ-దైవం ఎరుకతో భగవంతుడు మరియు మానవుడు కూడా. అయితే, సృష్టి యొక్క ఎరుకను మళ్ళీ పొందడం వలన మానవ-దైవం యొక్క ఆధ్యాత్మిక స్థితిలో స్వల్పమైన క్షీణత సైతం సంభవించదు.

Para 278.2

Man-God not caught up in creation

What is spiritually disastrous for the soul still in bondage is not mere consciousness of creation but the fact that consciousness is caught up in creation because of sanskaras. Thus consciousness is covered with ignorance, and this prevents the realization of the Divinity within. In the same way, what is also spiritually disastrous is not mere consciousness of the bodies but identification with them due to sanskaras. These sanskaras prevent the realization of the infinite Soul, which is the ultimate Reality and the basis of all creation. In it alone is to be found the final meaning of the entire creation.

మానవ-దైవం సృష్టిలో చిక్కుకుని ఉండదు

ఇంకనూ బంధనాలలోనే ఉన్న ఆత్మకు ఆధ్యాత్మికంగా వినాశనాన్ని కలిగించేది, కేవలం 'సృష్టి యొక్క చైతన్యం కలిగి ఉండడం మాత్రమే కాదు', సంస్కారాల కారణంగా చైతన్యం సృష్టిలో చిక్కుకొని ఉండడం అనే వాస్తవమే. ఆ విధంగా, సంబంధిత చైతన్యం అజ్ఞానంచే కప్పబడి ఉంటుంది. ఇది లోపల ఉండే దైవత్వాన్ని గ్రహించడాన్ని నిరోధిస్తుంది. అదే విధంగా, ఆధ్యాత్మికంగా వినాశనాన్ని కలిగించేది కేవలం 'శరీరాల చైతన్యం కలిగి ఉండడమే కాదు', సంస్కారాల కారణంగా శరీరాలతో తాదాత్మ్యం చెందడమే. 'అంతిమ వాస్తవం మరియు యావత్ సృష్టికి ఆధారభూతం అయిన అనంతమైన ఆత్మ'ను అనుభవపూర్వకంగా పొందనీయకుండా ఈ సంస్కారాలే నిరోధిస్తాయి. యావత్ సృష్టి యొక్క అంతిమ అర్థాన్నీ ఆ అనంతమైన ఆత్మలోనే కనుగొనాలి.

Para 278.3

The soul in bondage is tied to the world of forms by the chain of sanskaras, which create the illusion of identification of the soul with the bodies. The disharmony within consciousness and the distortions in the expression of the divine will arise from sanskaric identification with the bodies and not merely through consciousness of the bodies. Since the Man-God is free from all sanskaras, he is constantly conscious of being different from the bodies and uses them harmoniously as mere instruments for the expression of the divine will in all its purity. The bodies are to the Man-God what a wig is to a bald man. The bald man puts on his wig when he goes to work during the day, and he takes it off when he retires at night. So the Man-God uses his bodies when he needs them for his work, but he is free of them when he does not need them and knows them to be utterly different from his true being as God.

బంధనాలలో ఉండే ఆత్మ, సంస్కారాల గొలుసుచేత రూపాల ప్రపంచానికి కట్టివేయబడి ఉంటుంది. ఆత్మ శరీరాలతో తాదాత్మ్యం చెందడం అనే భ్రమను కలిగించేది ఈ సంస్కారాలే. శరీరాలతో సంస్కారపరమైన తాదాత్మ్యం కారణంగానే, చైతన్యంలో ఉండే అపశ్రుతి మరియు దైవేచ్ఛ యొక్క వ్యక్తీకరణలో వక్రీకరణలు తలెత్తుతాయి. మానవ-దైవం అన్ని సంస్కారాల నుండి విముక్తి పొంది ఉంటాడు కాబట్టి, అతడు తన శరీరాల నుండి భిన్నమైన వాడిననే ఎరుకను సదా కలిగి ఉంటాడు. అంతేకాకుండా, దైవేచ్ఛను పూర్తి స్వచ్ఛతతో వ్యక్తీకరించడం కోసం తన శరీరాలను పొందికగా వినియోగిస్తాడు. ఒక బట్టతల గలవానికి ఒక విగ్గు ఎలాంటిదో, మానవ-దైవానికి శరీరాలు అలాంటివి. బట్టతల గలవాడు పగటిపూట పనికి వెళ్లినప్పుడు తన విగ్గును ధరిస్తాడు. అతడు రాత్రి విశ్రాంతికి ఉపక్రమించే ముందు దానిని తీసివేస్తాడు. కనుక, మానవ-దైవం తన పనికి అవసరమైనప్పుడు తన శరీరాలను వాడుకుంటాడు. భగవంతునిగా తన నిజ అస్తిత్వానికి తన శరీరాలు పూర్తిగా భిన్నమైనవని తెలిసుకొని ఉంటాడు కాబట్టి, అవసరం లేనప్పుడు అతడు ఆ శరీరాలను వదిలించుకుంటాడు.

Para 279.1

Changing shadow of God cannot affect God-consciousness

The Man-God knows himself to be infinite and beyond all forms, and with complete detachment he can therefore remain conscious of creation without being caught up in it. The falseness of the phenomenal world consists in its not being understood properly, that is, as being an illusory expression of the infinite Spirit. Ignorance consists in taking the form as complete in itself, without any reference to the infinite Spirit of which it is the expression. The Man-God realizes the Truth. He is conscious of the true nature of God as well as the true nature of creation. And yet this does not involve him in any consciousness of duality because, for him, creation does not exist as anything but the changing shadow of God-who is the only eternal and real Existence, and who is at the heart of creation. The Man-God can therefore remain conscious of creation without lessening his God- consciousness; and he continues to work in the world of forms for the furtherance of the primary purpose of creation, which is to create full Self-knowledge, or God-realization, in every soul.

భగవంతుని 'మారుతూపోయే నీడ' భగవత్-చైతన్యాన్ని ఏ విధంగానూ ప్రభావితం చేయజాలదు

'తాను అనంతుడను మరియు రూపాలన్నింటికీ అతీతుడను' అనే విషయం మానవ-దైవానికి తెలుసును. కనుక, పూర్తి నిస్సంగ భావన ఉన్న కారణంగా, అతడు సృష్టిలో చిక్కుకోకుండానే, సృష్టి యొక్క ఎరుకను కలిగి ఉండగలడు. దృశ్యమాన ప్రపంచం సరిగ్గా అర్థం చేసుకోబడకపోవడంలోనే, అనగా, అనంతమైన ఆత్మ యొక్క భ్రాంతిమయమైన వ్యక్తీకరణగా (నీడగా) అర్థం చేసుకోబడడంలోనే దాని (దృశ్యమాన ప్రపంచం యొక్క) అసత్యత ఉంటుంది. రూపం అనేది అనంతాత్మ యొక్క వ్యక్తీకరణ మాత్రమే. అయితే, అట్టి అనంతాత్మ యొక్క ప్రస్తావన లేకుండా, రూపాన్ని దానికదే సంపూర్ణమైనదిగా తీసుకోవడంలోనే అజ్ఞానం ఇమిడి ఉంటుంది. మానవ –దైవం సత్యాన్ని అనుభవపూర్వకంగా తెలుసుకున్నవాడు. భగవంతుని నిజ స్వభావం గురించి మరియు సృష్టి యొక్క నిజ స్వభావం గురించి అతనికి ఎరుక ఉంటుంది. అయినప్పటికీ, ఈ ఎరుక అతనిని ద్వంద్వ యొక్క చైతన్యంలో నిమగ్నం చేయదు. ఎందుకంటే, అతనికి సంబంధించి, సృష్టి అనేది భగవంతుని 'ఎప్పటికప్పుడు మారుతూ ఉండే' నీడ తప్ప మరేమీ కానిదే. ఉన్న ఒకే ఒక్క శాశ్వత, నిజ అస్తిత్వం భగవంతుడొక్కడే. అతడు సృష్టికి మూలాధారమై ఉంటాడు. కనుక, మానవ-దైవం అతని భగవత్-చైతన్యాన్ని తగ్గించుకోకుండానే, సృష్టి యొక్క ఎరుకను కలిగి ఉండగలడు. అతడు ప్రతి ఆత్మలోనూ "పూర్తి స్వస్వరూప జ్ఞానాన్ని లేదా భగవదనుభవాన్ని ప్రసాదించడం" అనే సృష్టి యొక్క ప్రాథమిక ప్రయోజనాన్ని నెరవేరేలా చేయడానికై ఈ రూపాల ప్రపంచంలో పనిచేస్తూనే ఉంటాడు.

Para 279.2

Man-God works through universal mind

When the Sadguru descends into the world of forms from the impersonal aspect of God, he assumes universal mind; and he knows, feels, and works through this universal mind. No longer for him is the limited life of finite mind; no longer for him are the pains and the pleasures of duality; no longer for him are the emptiness and the vanity of separative ego. He is consciously one with all life. Through his universal mind he not only experiences the happiness of all minds but also their suffering. Since most minds have a great preponderance of suffering over happiness due to ignorance, the suffering that thus comes to the Man-God because of the condition of others is infinitely greater than the happiness. The suffering of the Man-God is great; but the infinite bliss of the God state, which he constantly and effortlessly enjoys, supports him in all the suffering that comes to him, leaving him unmoved and unaffected by it.

మానవ-దైవం విశ్వాత్మక మనస్సు ద్వారా పనిచేస్తాడు

సద్గురువు, భగవంతుని నిరాకార అంశ నుండి రూప ప్రపంచంలోనికి దిగి వచ్చినప్పుడు, అతడు విశ్వాత్మక మనస్సును పొందుతాడు. అతడు ఆ విశ్వాత్మక మనస్సు ద్వారానే తెలుసుకుంటాడు, అనుభూతి చెందుతాడు, పనిచేస్తాడు కూడా. అతనికి పరిమిత మనస్సు యొక్క పరిమిత జీవనం ఇక ఎంత మాత్రమూ ఉండదు; ద్వంద్వం యొక్క సుఖ దుఃఖాలు ఇక ఎంత మాత్రమూ ఉండవు; వేర్పాటు అహం యొక్క శూన్యత మరియు దర్పం ఎంత మాత్రమూ ఉండవు. అతడు జీవులన్నింటితోనూ ఎరుకతో ఒకటైపోతాడు. అతడు, తన విశ్వాత్మక మనస్సు ద్వారా మనస్సులన్నింటి ఆనందాన్ని మాత్రమే కాకుండా, బాధలను కూడా అనుభవిస్తాడు. అజ్ఞానం కారణంగా, అత్యధిక ఆత్మలలో ఆనందం కంటే దుఃఖమే ప్రబలంగా ఉంటుంది. కనుక, ఇతరుల పరిస్థితి కారణంగా మానవ-దైవానికి కలిగే బాధ, ఆనందం కంటే ఎంతో ఎక్కుగా ఉంటుంది. మానవ-దైవం పొందే బాధ చాలా ఎక్కువగా ఉంటుంది; అయితే అతడు నిరంతరాయంగాను, అప్రయత్నంగాను అనుభవించే భగవత్ స్థితి యొక్క అనంత ఆనందం, అతనికి కలిగే బాధలన్నింటిలోనూ అతనికి మద్దతుగా నిలుస్తుంది. అందువలన అతడు చలించకుండాను మరియు ప్రభావితం కాకుండాను ఉంటాడు.

Para 279.3

Man-God drops universal mind after his mission

The individualized soul has no access to the infinite bliss of the God state, and it is seriously moved and affected by its sanskaric happiness and suffering because of its ignorant identification with the limited mind. The Man-God does not identify himself even with the universal mind, which he assumes when he comes down for the world. He has taken the universal mind only for his mission in the world; and since he uses it solely for his work without identification with it, he remains unaffected by the suffering or happiness that comes to him through it. He drops the universal mind after his work is done. Even when he is working in the world through his universal mind, he knows himself to be the eternal and only God and not the universal mind.

తనకు అప్పగించబడిన పని పూర్తయిన తరువాత మానవ-దైవం విశ్వాత్మక మనస్సును విడిచిపెట్టేస్తాడు

వైయక్తికం గావించబడిన ఆత్మకు, భగవత్ స్థితి యొక్క అనంత ఆనందం అందుబాటులో ఉండదు. పరిమిత మనస్సుతో దాని అజ్ఞానపు తాదాత్మ్యత కారణంగా, అది (వైయక్తిక ఆత్మ) సంస్కారాల పర్యవసానంగా కలిగే సుఖ దుఃఖాల చేత తీవ్రంగా కదిలించబడుతుంది మరియు ప్రభావితం అవుతుంది. అయితే, మానవ-దైవం, తాను ప్రపంచంలోనికి దిగి వచ్చేటప్పుడు తాను ధరించిన విశ్వాత్మక మనస్సుతో సైతం తాదాత్మ్యం చెందదు. అతడు ప్రపంచంలో నిర్వహించవలసిన కార్యం కోసమే విశ్వాత్మక శరీరాన్ని ధరిస్తాడు; అతడు ఆ శరీరంతో తాదాత్మ్యత చెందకుండానే, తన కార్యం కోసమే దానిని వాడతాడు కాబట్టి, దాని ద్వారా కలిగే సుఖ దుఃఖాలకు అతడు ప్రభావితం కాడు. అతడు తన కార్యం పూర్తవగానే విశ్వాత్మక మనస్సును విడిచిపెట్టేస్తాడు. అతడు ఈ ప్రపంచంలో తన విశ్వాత్మక మనస్సుతో పని చేస్తున్నప్పుడు కూడా, తాను శాశ్వతుడను అనియు, తాను భగవంతుడను మాత్రమేననియు, తాను విశ్వాత్మక మనస్సును కాదనియు అతనికి తెలుసును.

Page_280

Para 280.1

Suffering of Man-God and the God-Man

The union that the Man-God has with God is perfect. Even when he comes down into duality for his universal work, he remains inseparable from God even for an instant. In his normal state as man, he has to be on the level of all and eat, drink, and suffer like others. Yet as he retains his God-hood even while he does all these things, he constantly experiences peace, bliss, and power. But when God

becomes man, He as the God-Man literally suffers as man. Jesus Christ, as the Avatar, did suffer on the Cross. However, with the continuous Knowledge that His conscious Godhood gave Him, He knew at the same time that everything in the world of duality is illusion; and He was sustained by this Knowledge of His God state.

మానవ-దైవం పొందే బాధ మరియు దైవీ-మానవుడు పొందే బాధ

మానవ-దైవానికి భగవంతునితో ఉండే ఐక్యం పరిపూర్ణమైనది. అతడు తన కార్యం నిమిత్తం ద్వంద్వంలోనికి దిగి వచ్చినప్పుడు, ఒక్క క్షణంపాటు కూడా అతడు భగవంతుని నుండి విడదీయలేనంతగా ఒకటయ్యే ఉంటాడు. మానవునిగా తన సాధారణ స్థితిలో, అతడు అందరి స్థాయిలోనూ ఉండాలి, తినాలి, త్రాగాలి మరియు ఇతరుల వలెనే బాధలు అనుభవించాలి. అయినప్పటికీ, ఈ పనులన్నీ చేస్తున్నప్పుడు కూడా అతడు తన భగవత్ స్థితిని నిలుపుకుంటూనే ఉంటాడు కాబట్టి, అతడు శాంతినీ, ఆనందాన్నీ, శక్తినీ నిరంతరాయంగా అనుభవిస్తూనే ఉంటాడు. కాని, భగవంతుడు మానవుడైనప్పుడు, అతడు దైవీ-మానవునిగా, అక్షరాలా మానవుని వలెనే బాధను అనుభవిస్తాడు. ఏసుక్రీస్తు, అవతారునిగా శిలువ వ్యధను అనుభవించాడు. అయినప్పటికీ, అతని ఎరుకతో కూడిన దైవత్వం ఇచ్చిన నిరంతర జ్ఞానం కారణంగా, ద్వంద్వ ప్రపంచంలో ఉండే ప్రతి విషయమూ భ్రాంతియే అని అదే సమయంలో అతనికి తెలుసును. అతని భగవత్ స్థితి యొక్క జ్ఞానమే అతనికి అండగా ఉంది.

Para 280.2

Crucifixion

The God-Man experiences all souls as His own. He experiences Himself in everything, and His universal mind includes all minds in its scope. The God-Man knows Himself to be one with all other souls in bondage. Although He knows Himself to be identical with God and is thus eternally free, He also knows Himself to be one with the other souls in bondage and is thus bound. Though He is conscious of the eternal bliss of His God state, He also experiences infinite suffering, owing to the bondage of others whom He knows to be His own forms. This is the meaning of Christ's Crucifixion. The God-Man is, as it were, continuously being crucified, and He is continuously taking birth. In the God-Man, the purpose of creation has been completely realized. He has nothing to attain for Himself by remaining in the world, yet He retains His body and continues to use it for emancipating other souls from bondage and helping them attain God- consciousness.

శిలువ వ్యధ

'ఆత్మలన్నీ తన సొంతమే' అనే అనుభవాన్ని దైవీ-మానవుడు కలిగి ఉంటాడు. ప్రతిదానిలోనూ తానే ఉన్నాననే అనుభవం అతనికుంటుంది మరియు అతని విశ్వాత్మక మనస్సు మనస్సులన్నింటినీ తన పరిధిలో ఇముడ్చుకొని ఉంటుంది. బంధనాలలో ఉన్న ఇతర ఆత్మలన్నిటితోనూ తాను ఒకటై ఉన్నానని దైవీ-మానవునికి తెలుసును. తాను భగవంతునితో సమానమని అతనికి తెలిసినప్పటికీ, ఆ విధంగా శాశ్వతంగా స్వేచ్ఛగానే ఉన్నప్పటికీ, బంధనాలలో ఉన్న ఇతర ఆత్మలతోనూ తాను ఒకటై ఉన్నానని దైవీ-మానవునికి తెలుసును. ఆ విధంగా అతడు కూడా బందీగానే ఉంటాడు. తన భగవత్ స్థితి గురించిన ఎరుక అతనికి ఉన్నప్పటికీ, అతడు తన సొంత రూపాలుగానే తాను ఎరిగిన ఇతరుల బంధనాల కారణంగా, అతడు అనంతమైన బాధను కూడా అనుభవిస్తాడు. క్రీస్తు శిలువ వేయబడడంలోని అర్థం ఇదే. దైవీ-మానవుడు (అతని అవతార జీవిత కాలంలో), ఒక విధంగా, నిరంతరం శిలువ వేయబడుతూనే ఉంటాడు మరియు అతడు నిరంతరం జన్మిస్తూనే ఉంటాడు. దైవీ-మానవునిలో సృష్టి యొక్క ప్రయోజనం పూర్తిగా నెరవేరుతుంది. అతడు ప్రపంచంలో ఉంటూ, తన కోసం తాను సాధించవలసినదేదీ ఉండదు. అయినప్పటికీ, అతడు తన శరీరాన్ని నిలుపుకుని, ఇతర ఆత్మలకు బంధనాల నుండి విముక్తి ప్రసాదించడానికి మరియు భగవత్ చైతన్యం పొందడంలో వారికి సహాయం చేయడానికి, తన శరీరాన్ని ఉపయోగిస్తూ ఉంటాడు.

Para 280.3

Nonduality in midst of duality

Even while working in the world of duality, the God-Man is in no way limited by duality. In His God state, the duality of "I" and "you" is swallowed up in the all-embracing divine love. The state of Perfection in which the God-Man dwells is beyond all forms of duality and opposites. It is a state of unlimited freedom and unimpaired completeness, immortal sweetness and undying happiness, untarnished divinity and unhampered creativity. The God- Man is inseparably united with God forever and dwells in a state of nonduality in the very midst of duality. He not only knows Himself to be one with all but also knows Himself to be the only One. He consciously descends from the state of being God to the state of experiencing God in everything. Therefore, His dealings in the world of duality not only do not bind Him but reflect the pristine glory of the sole Reality, which is God, and contribute toward freeing others from their state of bondage.

ద్వంద్వం మధ్యలో ఉంటూనే అద్వైత స్థితిని అనుభవించడం

ద్వంద్వ ప్రపంచంలో పనిచేస్తున్నప్పుడు సైతం, దైవీ-మానవుడు ఏ విధంగానూ ద్వంద్వం యొక్క పరిమితులకు లోబడి ఉండడు. అతని భగవత్ స్థితిలో, 'అన్నింటినీ తనలో ఇముడ్చుకోగల' ప్రేమ "నేను", "నీవు" అనే ద్వంద్వాన్ని మ్రింగివేస్తుంది. దైవీ-మానవుడు నివసిస్తూ ఉండే పరిపూర్ణ స్థితి అన్ని రూపాల ద్వంద్వానికీ మరియు వ్యతిరేకాలకూ అతీతమైనది. అపరిమిత స్వేచ్ఛ, తరిగిపోని సంపూర్ణత, అమరమైన మాధుర్యం, అంతులేని ఆనందం, కళంకంలేని దివ్యత్వం, మరియు ఆటంకం ఎరుగని సృజనాత్మకతలు ఉండే స్థితి అది. దైవీ-మానవుడు శాశ్వతంగా భగవంతునితో విడదీయలేనంతగా ఒకటై ఉంటాడు మరియు ద్వంద్వం మధ్యలో ఉంటూనే అద్వైత స్థితిలో నివసిస్తాడు. 'తాను అందరితో ఒకటై ఉన్నానని తెలియడమే కాకుండా, ఉన్నది తానొక్కడినే అని కూడా' అతనికి తెలుసును. అతడు తన భగవత్ స్థితి నుండి, 'ప్రతి దానిలోనూ భగవంతుణ్ణి అనుభవించే స్థితికి' ఎరుకతోనే దిగి వస్తాడు. అందువల్ల, ద్వంద్వంలోని అతని వ్యవహారాలు అతణ్ణి బంధించవు సరికదా, అవి 'భగవంతుడే అయిన ఏకైక యదార్థత' యొక్క మౌలిక వైభవాన్ని ప్రతిబింబిస్తాయి కూడా, అంతేకాకుండా అవి ఇతరులను బంధనాల నుండి విముక్తి చేయడానికి దోహదపడతాయి.

The Man-God: Part III

మానవ-దైవం: భాగం III

The Work of the Man-God

మానవ-దైవం యొక్క కార్యం

Page_282

Para 282.1

Free and nonbinding give-and-take

God-realization is the endless end of creation and the timeless consummation and fructification of intelligent and nonbinding karma. Souls who have not realized God are still in the domain of duality, and their dealings of mutual give-and-take in different fields create the chains of karmic debts and dues from which there is no escape. The Man-God, however, dwells in the consciousness of unity; and all that he does, not only does not bind him, but contributes toward the emancipation of others who

are still in ignorance. For the Man-God there is no one who is excluded from his own being. He sees himself in everyone; and since all that he does springs from the consciousness of nonduality, he can freely give and freely take without creating bindings for himself or others.

స్వేచ్ఛగాను (ఎటువంటి పరిమితులకు కట్టుబడి ఉండే అవసరం లేకుండా) మరియు బంధనాలు కలిగించకుండాను ఇచ్చి-పుచ్చుకోవడం

భగవదనుభవం అనేది సృష్టి యొక్క 'అంతులేని అంతం', 'తెలివైన, బంధించని కర్మ యొక్క నిత్యమైన లక్ష్యప్రాప్తి మరియు ఫలం అవుతుంది. భగవదనుభవాన్ని పొందని ఆత్మలు ఇంకనూ ద్వంద్వం యొక్క పరిధిలోనే ఉంటాయి మరియు విభిన్న రంగాలలో 'పరస్పరం ఇచ్చి పుచ్చుకోవడం' అనే వారి వ్యవహారాలు కర్మ సంబంధమైన రుణాలను, బాకీల గొలుసులను సృష్టిస్తాయి. వాటినుండి తప్పించుకోవడం సాధ్యం కాదు. అయితే, మానవ దైవం అద్వైత చైతన్యంలో జీవిస్తుంటాడు. అందువల్ల, అతని చేతలన్నీ అతణ్ణి బంధించవు, అంతేకాకుండా, ఇంకనూ అజ్ఞానంలోనే ప్రగ్గుతున్న ఇతరుల బంధ విముక్తికి అవి దోహదపడతాయి కూడా. మానవ-దైవానికి సంబంధించి, అతని అస్తిత్వం నుండి ఎవరూ మినహాయింపబడరు. అతడు ప్రతివాడిలోనూ తననే చూస్తాడు; అతని చేతలన్నీ అద్వైతంనుండే జనిస్తాయి కాబట్టి, తనకు గాని లేదా ఇతరులకు గాని ఎటువంటి బంధనాలను కలిగించకుండానే అతడు స్వేచ్ఛగా ఇవ్వగలడు మరియు స్వేచ్ఛగా తీసుకోగలడు.

Para 282.2

Contact with Man-God beneficial to all

If a person accepts without reserve from the bounty the Man-God showers, he creates a link that will stand by him until he attains Freedom and God-realization. If a person serves the Man-God, offering his life and all possessions in his service, he creates a link that will augment his spiritual progress by inviting upon himself the grace and help of the Man-God. In fact, even opposition to the work of the Man-God often turns out to be a beginning of development that imperceptibly leads a person God ward, because while opposing the work of the Man-God, the soul is establishing a link and a contact with him. Thus everyone who voluntarily or involuntarily comes into the orbit of his activities becomes, in some way, the recipient of a spiritual push.

మానవ-దైవం యొక్క సాంగత్యం అందరికీ ప్రయోజనకరమైనదే

ఒక వ్యక్తి గనుక, మానవ-దైవం కురిపించే ఔదార్యాన్ని దాపరికం లేకుండా అంగీకరించినట్లయితే, ఆ వ్యక్తి 'విముక్తిని మరియు భవదనుభవాన్ని' పొందేవరకు అతనికి అండగా నిలిచే ఒక సంబంధాన్ని అతడు సృష్టించుకుంటాడు. ఒక వ్యక్తి తన జీవితాన్ని, తన సంపదలన్నింటినీ మానవ-దైవం సేవకై అర్పించినట్లయితే, ఆ వ్యక్తి మానవ-దైవం యొక్క కృపను తన వైపుకు ఆకర్షించుకోవడం ద్వారా, తన ఆధ్యాత్మిక పురోగతిని వేగవంతం చేసే ఒక సంబంధాన్ని సృష్టించుకుంటాడు. వాస్తవానికి, మానవ-దైవం యొక్క పనికి వ్యతిరేకత సైతం, తరచూ ఒక వ్యక్తిని భగవంతుని వైపుకు తెలియకుండానే నడిపించగల ఒక నూతన పరిణామం యొక్క ఆరంభమే అవుతుంది. ఎందుకంటే, మానవ-దైవం యొక్క పనిని వ్యతిరేకించేటప్పుడు, సంబంధిత ఆత్మ మానవ-దైవంతో ఒక సంబంధాన్ని మరియు సాంగత్యాన్ని సుస్థాపితం చేసుకొంటుంది. ఆ విధంగా, మానవ-దైవం యొక్క

కార్యకలాపాల పరిధిలోనికి స్వచ్ఛందంగా గాని లేదా అసంకల్పితంగా గాని వచ్చే ప్రతి ఒక్కరూ ఏదో ఒక విధంగా ఒక ఆధ్యాత్మిక ముందడుగును అందుకుంటారు.

Page_283

Para 283.1

Perfect Masters inimitable and unlimited

The work of the Perfect Masters in the universe is fundamentally different from the kind of thing most priests or clergy of established religions aspire to. Most of them attach too much importance to external forms, rituals, and conformity. Since they themselves are not free from selfishness, narrowness, or ignorance, they exploit the weak and the credulous by holding before them the fear of hell or the hope of heaven. The Perfect Masters, on the other hand, have entered forever into the eternal life of love, purity, universality, and understanding. They are therefore concerned only with the things that really matter and that eventually bring about the inner unfoldment of spirit in all whom they help.

సద్గురువులు అనుకరింప శక్యముకానివారు మరియు అపరిమితులు

విశ్వంలో సద్గురువులు నిర్వహించే కార్యం, సుస్థాపితమైన మతాలకు చెందిన పూజారులు మరియు మతాధికారులు ఆశించేదానికంటే ప్రాథమికంగా భిన్నంగా ఉంటుంది. పూజారులు మరియు మతాధికారులలో చాలామంది బాహ్యమైన తంతులకు, ఆచారాలకు మరియు కట్టుబాట్లకు ఎక్కువ ప్రాముఖ్యతనిస్తారు. స్వార్థం, సంకుచితత్వం లేదా అజ్ఞానం నుండి వారే ఇంకనూ విముక్తి పొందలేదు కాబట్టి, వారు నరక భయాన్ని గాని లేదా స్వర్గం మీద ఆశను గాని చూపుతూ బలహీనులను మరియు తేలికగా నమ్మే స్వభావం కలవారిని దోచుకుంటారు. మరోవైపు, సద్గురువులు 'ప్రేమ, శుద్ధత, విశ్వాత్మకత, అవగాహన' అనే శాశ్వత జీవనంలోనికి శాశ్వతంగా ప్రవేశించిన వారు. కనుక, వారు నిజంగా ముఖ్యమైన విషయాల గురించి మాత్రమే ఆసక్తిని కలిగి ఉంటారు, ఎట్టకేలకు వారు సహాయం చేసే అందరిలోనూ జీవుణ్ణి వికసింపజేస్తారు.

Para 283.2

Those who are themselves in ignorance may, out of self-delusion or deliberate selfishness, use the same language as that of the Masters; and they may try to imitate them in many of the external things associated with the life of the Masters. But they cannot, by the very nature of their spiritual limitations, really imitate the Man-God in possessing perfect understanding, experiencing infinite bliss, or wielding unlimited power. These attributes belong to the Man-God by virtue of his having attained unity with God.

ఇంకనూ అజ్ఞానంలో ఉన్న కొంతమంది, స్వీయ-భ్రమ కారణంగానో లేదా ఉద్దేశపూర్వకమైన స్వార్థం కారణంగానో, గురువులు వాడే భాషనే ఉపయోగించవచ్చును; మరియు వారు గురువుల జీవితంతో ముడిపడి ఉండే అనేక బాహ్య విషయాలలో గురువులను అనుకరించడానికి ప్రయత్నించవచ్చును కూడా. కాని, వారికున్న ఆధ్యాత్మిక పరిమితుల స్వభావ రీత్యా 'పరిపూర్ణమైన అవగాహన కలిగి ఉండడంలోనూ, అనంత ఆనందాన్ని అనుభవించడంలోనూ లేదా అపరిమితమైన శక్తిని

చెలాయించడంలోనూ' మానవ-దైవాన్ని యదార్థంగా అనుకరించలేరు. ఎందుకంటే, మానవ-దైవానికి ఉండే ఈ లక్షణాలు అతడు భగవంతునితో ఏకత్వం పొందిన కారణంగా సంక్రమిస్తాయి కాబట్టి.

Para 283.3

Self-delusion and hypocrisy

Those who are in ignorance lack the fundamental traits of the Masters. And if out of self-delusion or hypocrisy they try to pose as a Man-God, their self-delusion or pretense is invariably exposed at some time. If a person becomes committed to a way of life out of self-delusion, it is an unfortunate situation. He believes himself to be what he is not and thinks that he knows when he actually does not know. But if he is sincere in all that he thinks or does, he is not to be blamed, though to a limited extent he can become a source of danger to others. The hypocrite, however, knows that he does not know and pretends to be what he is not for selfish reasons. In doing so he creates a serious karmic binding for himself. Though he is a source of considerable danger to the weak and the credulous, he cannot go on indefinitely with his willful deceit; for in the course of time he is automatically exposed by some claim he is unable to substantiate.

స్వీయ-భ్రమ మరియు కపటం

అజ్ఞానంలో ఉండేవారికి సద్గురువుల ప్రాథమిక లక్షణాలు ఉండవు. స్వీయ-భ్రమ లేదా కపటం కారణంగా వారు గనుక ఒక మానవ-దైవంగా నటించడానికి ప్రయత్నిస్తే, వారి స్వీయ-భ్రమ లేదా కపటం ఏదో ఒక సమయంలో తప్పకుండా బయటపడుతుంది. ఒక వ్యక్తి స్వీయ-భ్రాంతి కారణంగా, ఒక విధమైన జీవన శైలికి కట్టుబడినట్లయితే, అది ఒక దురదృష్టకరమైన పరిస్థితియే అవుతుంది. తాను ఏది కాదో, అదే తానైనట్టు అతడు నమ్ముతాడు మరియు అతనికి వాస్తవానికి తెలియని విషయాన్ని, అతనికి తెలుసునని అనుకుంటాడు. అయితే, అతడు ఆలోచించే లేదా చేసే విషయాలన్నింటిలోనూ చిత్తశుద్ధి గనుక ఉన్నట్లయితే, ఒక పరిమిత స్థాయి మేరకు అతడు ఇతరుల ప్రమాదానికి మూలం అయ్యే అవకాశం ఉన్నప్పటికీ, అతణ్ణి నిందించకూడదు. అయితే, కపటికి 'తనకు తెలియదనే విషయం' తెలుసును మరియు స్వార్థ కారణాల రీత్యా, తాను ఏది కాదో అది అయినట్టు నటిస్తాడు. అలా చేయడం ద్వారా అతడు తనకు ఒక తీవ్రమైన కర్మ బంధాన్ని సృష్టించుకుంటాడు. అతడు బలహీనులకు మరియు తేలిగ్గా నమ్మేవారికి గణనీయమైన ప్రమాదాన్ని కలిగించగల మూలమే అవుతాడు; అయినప్పటికీ, అతడు తన ఉద్దేశపూర్వకమైన మోసాన్ని నిరవధికంగా కొనసాగించలేడు. ఎందుకంటే, కాలక్రమంలో తాను చెప్పిన విషయాన్ని నిరూపించలేక, అతని కపటం సహజంగానే బయటపడుతుంది.

Page_284

Para 284.1

Man-God may play role of aspirant

In the performance of his universal work, the Man-God has infinite adaptability. He is not attached to any one method of helping others; he does not follow rules or precedents but is a law unto himself. He can rise to any occasion and play the role that is necessary under the circumstances without being bound by it. Once a devotee asked his Master the reason why he fasted. The Master replied, "I am not

fasting to attain Perfection; for having already attained Perfection, I am not an aspirant. It is for the sake of others that I fast." A spiritual aspirant cannot act like one who has attained Perfection, since the Perfect One is inimitable; but the Perfect One can, for the guidance or benefit of others, act like an aspirant.

మానవ-దైవం సాధకుని పాత్రను సైతం పోషించవచ్చును

మానవదైవం, తన విశ్వ కార్యాన్ని నిర్వహించేటప్పుడు, అనంతంగా సర్దుకుపోగలుగుతాడు (భిన్న పరిస్థితులకు అనుకూలంగా ఒదిగిపోగలుగుతాడు). ఇతరులకు సహాయం చేసే పద్ధతులలో ఏ ఒక్క పద్ధతికీ అతడు అంటిపెట్టుకుపోడు. అతడు ఏ నియమాలను గాని లేదా పూర్వ ప్రమాణాలను గాని అనుసరించడు. అతడు తనకు తాను ఒక శాశనంగా ఉంటాడు. అతడు ఏ పరిస్థితిలోనైనా ఒదిగిపోగలడు, మరియు అవసరమైన పాత్రను పోషించగలడు; అయితే తద్వారా అతడు బంధింపబడడు. ఒకసారి ఒక భక్తుడు తన గురువును "మీరు ఉపవాసం ఎందుకు ఉంటారు?' అని ప్రశ్నించాడు. దానికి గురువు ఇలా బదులిచ్చాడు: "నేను పరిపూర్ణతను సాధించడానికి ఉపవాసం ఉండడం లేదు. నేను ఇప్పటికే పరిపూర్ణతను సాధించేసాను కాబట్టి, నేను ఒక సాధకుణ్ణి కాను. నేను ఇతరులకోసమే ఉపవాసం ఉంటాను." ఒక ఆధ్యాత్మిక సాధకుడు, పరిపూర్ణతను సాధించిన ఒక వ్యక్తి వలె వ్యవహరించలేడు. ఎందుకంటే, పరిపూర్ణుణ్ణి అనుకరించడం సాధ్యం కాదు కాబట్టి. అయితే, పరిపూర్ణుడు మాత్రం, ఇతరులకు మార్గనిర్దేశనం చేయడానికి లేదా ప్రయోజనం చేకూర్చడానికి ఒక సాధకుని వలె ప్రవర్తించగలడు.

Para 284.2

One who has passed the highest examinations of a university can write the alphabet without difficulty to teach children, but children cannot do what he can do. To show the way to divinity, the Man-God may often play the role of a bhakta (devotee) of God, although he has already attained complete unity with God. He plays this role, though God-realized, in order that others may know the way. He is not bound to any particular role, and he can adjust his technique of helping others to the needs of those who seek his guidance. Whatever he does is for the ultimate good of others. For him there is nothing worth attaining because he has become Everything.

ఒక విశ్వవిద్యాలయం యొక్క అత్యున్నత పరీక్షలలో ఉత్తీర్ణుడైన ఒక వ్యక్తి, పిల్లలకు నేర్పించడం కోసం ఇబ్బంది పడకుండా అక్షరాలు వ్రాయగలడు. కాని, ఆ పిల్లలు అతడు చేయగలిగినట్టు చేయలేరు కదా! మానవ-దైవం అప్పటికే భగవంతునితో సంపూర్ణ ఐక్యతను సాధించినప్పటికీ, ఇతరులకు దైవత్వాన్ని చేరే మార్గం చూపించడానికి గాను తరచూ భగవత్ భక్తుని పాత్రను పోషించవచ్చును. భగవదనుభవం పొందినప్పటికీ, ఇతరులు మార్గం తెలుసుకొనేలా చేయడానికి గాను అతడు ఈ పాత్రను పోషిస్తాడు. అతడు నిర్దిష్టమైన ఏ పాత్రకూ కట్టుబడి ఉండడు. ఇతరులకు సహాయం చేయగలిగే తన నైపుణ్యాన్ని, తన మార్గదర్శకత్వాన్ని కోరుకొనే వ్యక్తుల అవసరాలకు అనుగుణంగా సర్దుబాటు చేసుకోగలడు. అతడు ఏది చేసినా ఇతరుల

అంతిమ శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొనే చేస్తాడు. అతడు అప్పటికే సర్వం అయిపోయాడు గనుక, అతడు ఇంకనూ సాధించవలసినది ఏదీ మిగిలి ఉండదు.

Para 284.3

Man-God uses Maya to annihilate Maya

Not only is the Man-God not necessarily bound to any particular technique in giving spiritual help to others, but also he is not bound to the conventional standard of good. He is beyond the distinction of good and evil; although what he does may appear lawless in the eyes of the world, it is always meant for the ultimate good of others. He uses different methods for different persons. He has no self-interest or personal motive and is always inspired by compassion that seeks the true well-being of others. Therefore, in all that he does, he remains unbound.

మానవ-దైవం మాయను నిర్మూలించడానికి మాయనే ఉపయోగిస్తాడు

మానవ-దైవం, ఇతరులకు ఆధ్యాత్మిక సహాయాన్ని అందించడంలో ఏదేని ఒక నిర్దిష్ట పద్ధతికి కట్టుబడి ఉండడు. అంతేకాకుండా, అతడు 'మంచి' అనే సంప్రదాయ ప్రమాణానికి సైతం కట్టుబడి ఉండడు. అతడు మంచి, చెడుల వ్యత్యాసానికి అతీతుడు. అతని చేతలు ప్రపంచం యొక్క దృష్టిలో 'విధి విరుద్ధంగా' కనిపించినప్పటికీ, అవి ఎల్లప్పుడూ సంబంధిత వ్యక్తుల అంతిమ శ్రేయస్సు కోసమే ఉద్దేశింపబడతాయి. అతడు వేర్వేరు వ్యక్తుల కోసం వేర్వేరు పద్ధతులను ఉపయోగిస్తాడు. అతనికి స్వార్థ-ప్రయోజనం గాని లేదా స్వలాభాపేక్ష గాని ఉండవు. అతనెప్పుడూ ఇతరుల సంక్షేమాన్ని కోరే కరుణ చేతనే ప్రేరణను పొందుతాడు. కనుక, అతడు చేసే ప్రతి పనిలోనూ అతడు బంధింపబడకుండానే ఉంటాడు.

Para 284.4

He uses Maya to draw his disciples out of Maya and employs infinite ways and workings for his spiritual task. His methods are different with different persons, and they are not the same with the same person at all times. Occasionally he may even do something that shocks others because it runs counter to their usual expectations. However, this is always intended to serve some spiritual purpose. The intervention of a short shocking dream is often useful in awakening a person from a long beautiful dream. Like the shocking dream, the shocks the Man-God in his discretion deliberately administers are eventually wholesome, although they may be unpleasant at the time.

అతడు తన శిష్యులను మాయ నుండి బయట పడవేయడానికి మాయనే ఉపయోగిస్తాడు మరియు అతడు తన ఆధ్యాత్మిక కార్యం నెరవేరడం కోసం అనంతమైన రీతులలో పనిచేస్తాడు. అతని పద్ధతులు వేర్వేరు వ్యక్తులతో వేర్వేరుగా ఉంటాయి. అంతేకాకుండా, ఒకే వ్యక్తితో అన్ని సమయాలలోనూ ఒకేలా ఉండవు కూడా. అప్పుడప్పుడూ, ఇతరులను దిగ్భ్రాంతికి గురి చేసే పనిని సైతం చేయవచ్చును. ఎందుకంటే, అది వారి సాధారణ అంచనాలకు విరుద్ధంగా ఉండవచ్చును కాబట్టి. అయితే అతని కార్యం ఎప్పుడూ ఏదేని ఒక ఆధ్యాత్మిక ప్రయోజనాన్ని నెరవేర్చడానికే ఉద్దేశింపబడుతుంది. 'ఒక చిన్న దిగ్భ్రాంతికరమైన కల యొక్క జోక్యం' ఒక వ్యక్తిని సుదీర్ఘమైన, అందమైన కల నుండి మేల్కొల్పడానికి తరచూ ఉపయోగపడుతుంది. దిగ్భ్రాంతికరమైన కలలాగే 'మానవ–దైవం ఉద్దేశపూర్వకంగా తన విచక్షణతో ఇచ్చే కలతలు' ఆ క్షణంలో కటువుగా

అనిపించినప్పటికీ, చివరికి ఆరోగ్యకరమైనవిగానే పరిణమిస్తాయి. (డెహ్రాడూన్¬కు చెందిన రాణి, మరణించిన తన కుమార్తెను తనకు ఇవ్వమని బాబాను ప్రార్థిస్తుంది. ఈ సంఘటనను పై వివరణకు ఒక ఉదాహరణగా పేర్కొనవచ్చును.)

Page_285

Para 285.1

Saving a drowning person

The Sadguru may even seem to be unduly harsh with certain individuals, but onlookers have no idea of the internal situation and cannot therefore understand properly the justification of his apparent cruelty. In fact his sternness is often demanded by the spiritual requirements of the situation and is necessary in the best interests of those to whom he seems to be harsh. A good and illustrative analogy for such apparently cruel action is when an expert swimmer tries to save a drowning person.

మునిగిపోతున్న ఒక వ్యక్తిని రక్షించడం

కొంతమంది విషయంలో సద్గురువు అకారణంగానే కఠినంగా వ్యవహరిస్తున్నట్టు కూడా అనిపించవచ్చును. అయితే, చూపరులకు ఆంతరిక పరిస్థితి గురించి తెలియదు గనుక గురువు చూపించే క్రూరత్వాన్ని ఎలా సమర్థించాలో వారు సరిగ్గా అర్థం చేసుకోలేరు. వాస్తవానికి, గురువు అలా కాఠిన్యాన్ని చూపడానికి, పరిస్థితి యొక్క ఆధ్యాత్మిక అవసరాలే తరచుగా కారణమౌతాయి. అలాగే, గురువు చూపే కాఠిన్యత సంబంధిత వ్యక్తులకు అత్యుత్తమ ప్రయోజనాలు కలిగించడం కోసమే అవసరమౌతుంది. 'ఒక గజ ఈతగాడు మునిగిపోతున్న ఒక వ్యక్తిని రక్షించడానికి ప్రయత్నించేటప్పుడు చూపే క్రూరత్వాన్ని' అటువంటి క్రూరమైన చర్యకు పూనుకోవడానికి ఒక చక్కని మరియు వివరణాత్మకమైన ఉపమానంగా సూచించవచ్చును.

Para 285.2

It is well known that if someone is drowning, he has a tendency to cling to anything that comes to hand. In his desperation he is so blind to the consequences that his thoughtless grip on the one who has come to save him not only makes it impossible for him to be saved but is often instrumental in drowning the very person who tries to save him. In fact, an expert in this art of lifesaving must often hit the drowning person on the head and render him unconscious. Through his apparent cruelty he minimizes the danger the individual is likely to create, and so ensures success for his efforts. In the same way, the apparent sternness of the Man-God is intended to secure the ultimate spiritual well-being of others.

ఒక వ్యక్తి మునిగిపోతున్నప్పుడు, తన చేతికి ఏది దొరికితే దానిని గట్టిగా పట్టుకొనే వైఖరి అతనికుంటుంది. అతని నిస్పృహలో అతడు పర్యవసానాల పట్ల ఎంతగా గుడ్డివాడు అవుతాడంటే, తనను రక్షించడానికి వచ్చిన వ్యక్తిని సైతం అనాలోచితంగా గట్టిగా పట్టుకొని, తాను రక్షింపబడే అవకాశాన్ని అసాధ్యం చేస్తాడు; అంతేకాకుండా, తనను రక్షించడానికి వచ్చిన వ్యక్తి సైతం మునిగిపోయే ప్రమాదానికి కారణం కావచ్చును. వాస్తవానికి, ప్రాణాలను రక్షించే ఈ కళలో నిపుణుడైనవాడు తరచూ మునిగిపోతున్న వ్యక్తి తలపై తప్పనిసరిగా గట్టి, అతణ్ణి అపస్మారక స్థితిలోనికి నెట్టవలసి ఉంటుంది. బయటకు క్రూరత్వంగా

కనిపించే చర్య ద్వారా ఆ నిపుణుడు మునిగిపోయే వ్యక్తి సృష్టించే అవకాశం ఉన్న ప్రమాదాన్ని నివారిస్తాడు. అదే విధంగా, మానవ-దైవం బయటకు వ్యక్తం చేసే కాఠిన్యం ఇతరుల ఆధ్యాత్మిక శ్రేయస్సును చేకూర్చడానికె ఉద్దేశింపబడుతుంది.

Para 285.3

False consciousness

The soul in bondage is caught up in the universe, and the universe is nothing but imagination. Since there is no end to imagination, a person is likely to wander indefinitely in the mazes of false consciousness. The Man-God can help him cut short the different stages of false consciousness by revealing the Truth. When the mind does not perceive the Truth, it is likely to imagine all kinds of things- for example, the mind can imagine that it is a beggar or a king, a man or a woman, and so forth. The soul, through the mind, thus goes on gathering experiences of the opposites.

అబద్ధపు చైతన్యం

బంధనాలలో ఉన్న ఆత్మ విశ్వంలో తగులుకొని ఉంటుంది. విశ్వం నిజానికి ఊహాయే తప్ప మరేమీ కాదు. ఊహకు అంతం లేదు కాబట్టి, ఒక వ్యక్తి అబద్ధపు చైతన్యం సృష్టించే చిక్కుల మధ్యలోనే నిరవధికంగా తిరుగుతూ ఉండే అవకాశం ఉంది. అటువంటి వ్యక్తికి సత్యాన్ని వెల్లడించడం ద్వారా, అబద్ధపు చైతన్యం యొక్క వివిధ దశలను తగ్గించడంలో మానవ-దైవం సహాయం చేయగలదు. మనస్సు సత్యాన్ని గ్రహించనప్పుడు, అది అన్ని రకాల విషయాలనూ ఊహించే అవకాశం ఉంది. ఉదాహరణకు, తానొక బిచ్చగాడిని లేదా ఒక రాజును, ఒక పురుషుణ్ణి లేదా స్త్రీని అని ఊహిస్తుంది. ఆత్మ, మనస్సు ద్వారా పరస్పర వ్యతిరేక అనుభవాలను ప్రోగుచేసుకొంటూనే ఉంటుంది.

Para 285.4

Seed of God-realization

Wherever there is duality, there is a tendency to restore balance through the opposite. If a person has the experience of being a murderer, for instance, it has to be counterbalanced by the experience of being murdered. Or if one has the experience of being a king, this has to be counterbalanced by the experience of being a beggar. Thus the individual may wander ad infinitum from one opposite to the other without being able to put an end to false consciousness. The Man-God can help him arrive at Truth by giving him perception of the Truth and cutting short the working of his imagination, which would otherwise be endless. The Man-God helps the soul in bondage by sowing in it the seed of God-realization, but Realization always takes some time to attain. Every process of growth in the universe takes time.

భగవదనుభవం యొక్క బీజం

ద్వంద్వం ఎక్కడుంటే అక్కడ, పరస్పర వ్యతిరేకమైన అనుభవం ద్వారా సమతుల్యతను పునరుద్ధరించే వైఖరి కూడా ఉంటుంది. ఉదాహరణకు, ఒక వ్యక్తికి గనుక హంతకుడైన అనుభవం ఉన్నట్లయితే, హత్యకు గురయ్యే అనుభవం ద్వారా అది తప్పనిసరిగా సమతూకం చేయబడవలసిందే. లేదా ఒక వ్యక్తికి రాజుగా ఉండే అనుభవం ఉన్నట్లయితే, ఆ అనుభవం (రాజుగా ఉండే అనుభవం) అతడు బిచ్చగాడిగా ఉండే అనుభవం ద్వారా సమతూకం చేయబడవలసిందే. ఆ విధంగా, ఒక వ్యక్తి అబద్ధపు చైతన్యానికి ముగింపు పలకకుండా ఒక వ్యతిరేకం నుండి మరొక వ్యతిరేకానికి అంతులేకుండా తిరుగుతూనే ఉంటాడు.

Para 286.1

Help of Man-God

The help of the Man-God is, however, far more effective than the help some advanced aspirant may give. When an aspirant helps, he can take a person only up to the point he himself has reached. Even this limited help that he can give becomes effective very gradually; with the result that the person who ascends through such help has to stay in the first plane for a long time, then in the second, and so on. When the Man-God chooses to help, he may, through his grace, take the aspirant even to the seventh plane in one second- though in that one second the person has to traverse all the intermediate planes of involution of consciousness.

మానవ-దైవం యొక్క సహాయం

అయితే, ఆధ్యాత్మికంగా పురోగమించిన ఒక వ్యక్తి చేయగలిగే సహాయం కంటే మానవ-దైవం చేసే సహాయం చాలా సమర్ధవంతంగా ఉంటుంది. ఒక సాధకుడు సహాయం చేసినప్పుడు, ఒక వ్యక్తిని తాను చేరుకొన్న స్థాయి వరకు మాత్రమే తీసుకుపోగలడు. అతడు చేయగలిగే ఈ పరిమిత సహాయం సైతం ఫలితాన్ని చాలా క్రమంగానే ఇస్తుంది. పర్యవసానంగా, అటువంటి సహాయాన్ని అందుకుని మార్గంలో పురోగమించిన వ్యక్తి సుదీర్ఘ కాలంపాటు ఒకటవ భూమికలోనే, తరువాత రెండవ భూమికలోనే, తదుపరి భూమికలలోనూ ఉండిపోవలసి ఉంటుంది. మానవ-దైవం సహాయం చేయాలని ఎంచుకున్నప్పుడు, అతడు తన కృప ద్వారా సాధకుణ్ణి ఒక్క క్షణంలోనే ఏడవ భూమికకు సైతం తీసుకుపోవచ్చును. అయితే, ఆ ఒక్క క్షణంలోనే సంబంధిత వ్యక్తి చైతన్య అంతర్ముఖ ప్రయాణానికి చెందిన మధ్యంతర భూమికలన్నింటి గుండా ప్రయాణించవలసి ఉంటుంది.

Para 286.2

In taking an aspirant to the seventh plane, the Man-God is making him equal to himself; and the one who thus attains the highest spiritual status may also become a Perfect Master. This transmission of spiritual knowledge from the Man-God to his disciple is comparable to the lighting of one lamp from another. The lamp that has been lighted is as capable of giving light to others as the original lamp itself. There is no difference between them in importance or utility.

అలా ఒక సాధకుణ్ణి ఏడవ భూమికకు తీసుకుపోయేటప్పుడు, మానవ-దైవం ఆ సాధకుణ్ణి తనంతవానిగా చేస్తాడు. అంతేకాకుండా, ఆ విధంగా అత్యున్నత ఆధ్యాత్మిక స్థాయిని సాధించిన వ్యక్తి ఒక సద్గురువు కాగలడు కూడా. మానవ-దైవం నుండి అతని శిష్యునికి ఇలా ఆధ్యాత్మిక జ్ఞానం ప్రసరించడాన్ని ఒక దీపం సహాయంతో మరొక దీపాన్ని వెలిగించడంతో పోల్చవచ్చును. అలా క్రొత్తగా వెలిగించబడిన దీపం కూడా అసలు దీపం వలెనే ఇతరులకు వెలుగును ప్రసాదించే సామర్థ్యం కలిగి ఉంటుంది. ప్రాముఖ్యతలో గాని లేదా ఉపయోగపడడంలో గాని ఆ రెండు దీపాలకూ ఎటువంటి తేడా ఉండదు.

Para 286.3

Analogy of banyan tree

The Man-God is comparable to a banyan tree. The banyan tree grows huge and mighty, giving shade and shelter to travelers and protecting them from sun, rain, and storm. In the fullness of its growth, its descending rooting branches strike deep into the fallow ground below to create, in due time, another full-grown banyan tree. It too becomes equally huge and mighty-giving shade and shelter to travelers and protecting them from sun, rain, and storm-and has the same potential power to create similar full-grown banyan trees. The same is true of the Man-God, who arouses the Godhood latent in others. Thus the continued succession of the Perfect Masters on earth is a perpetual blessing to mankind, helping it onward in its struggle through darkness.

మర్రి చెట్టు ఉదాహరణ

మానవ-దైవాన్ని ఒక మర్రి చెట్టుతో పోల్చవచ్చును. ప్రయాణికులకు నీడనిస్తూ, ఆశ్రయాన్ని ఇస్తూ, ఎండనుండి, వర్షం నుండి, తుఫాన్ నుండి రక్షణను కల్పిస్తూ మర్రి చెట్టు బలంగా, బలంగా పెరుగుతుంది. మర్రి చెట్టు పూర్తిగా పెరిగినప్పుడు దాని కొమ్మల వేర్లు భూమిలోకి లోతుగా దాడిచేస్తాయి. ఆ వేర్లు తగిన సమయంలో తల్లి మర్రిచెట్టును పోలి ఉన్న పూర్తిగా ఎదిగిన మర్రి చెట్లను సృష్టిస్తాయి. మానవ-దైవం విషయం కూడా అంతే. అతడు కూడా ఇతరులలో అంతర్లీనంగా దాగి ఉన్న దైవత్వాన్ని మేల్కొల్పుతాడు. ఆ విధంగా భూమి మీద సద్గురువుల నిరంతర పరంపర మానవాళికి శాశ్వతమైన వరమే అవుతుంది. అంధకారం గుండా మానవాళి చేసే పోరాటంలో ముందుకు అడుగు వేయడంలో ఈ సద్గురు పరంపర సహాయాన్ని అందిస్తుంది.

Page_287

Para 287.1

God-Man, the Lord and servant

The God-Man (Avatar), however, may be said to be both the Lord and servant of the universe at one and the same time. As the One who showers His spiritual bounty on all in measureless abundance, He is the Lord of the universe. As the One who continuously bears the burden of all and helps them through numberless spiritual difficulties, He is the servant of the universe. Just as He is Lord and servant in one, the God-Man is also the supreme Lover and the matchless Beloved. The love He gives or receives goes to free the soul from ignorance. In giving love He gives it to Himself in other forms; in receiving love He receives what has been awakened through His own grace, which is continuously showered on all without distinction. The grace of the God-Man is like the rain, which falls equally on all lands irrespective of whether they are barren or fertile; but it fructifies only in the lands that have been rendered fertile through arduous and patient toiling.

దైవీ-మానవుడు : ప్రభువు మరియు సేవకుడు

అలాకాకుండా, దైవీ-మానవుడు (అవతారుడు) ఏకకాలంలో విశ్వానికి ప్రభువుగాను మరియు సేవకుడిగాను ఉంటాడని చెప్పవచ్చును. కొలవశక్యం కానంత సమృద్ధిగా తన ఆధ్యాత్మిక ఔదార్యాన్ని కురిపించే వ్యక్తిగా ఆయన విశ్వానికి ప్రభువు అవుతాడు. నిర్విరామంగా అందరి భారాన్ని మోస్తూ, లెక్కలేనన్ని ఆధ్యాత్మిక కష్టాలలో వారికి సహాయాన్ని అందించే వ్యక్తిగా ఆయన విశ్వానికి సేవకుడు అవుతాడు. అవతారుడు ఏక కాలంలో ప్రభువు మరియు సేవకుడు అయినట్లే, అతడు సర్వోన్నత ప్రేమికుడు మరియు సాటిలేని ప్రియతముడు కూడా అవుతాడు. అతడు ప్రసాదించే ప్రేమ లేదా అతడు స్వీకరించే ప్రేమ అజ్ఞానం

నుండి ఆత్మకు విముక్తిని కలిగిస్తుంది. అతడు ప్రసాదించే ప్రేమ లేదా స్వీకరించే ప్రేమ అజ్ఞానం నుండి ఆత్మకు విముక్తిని ప్రసాదిస్తుంది. ప్రేమను ప్రసాదించేటప్పుడు అతడు ఇతర రూపాలలో ఉన్న తనకు తానే ప్రసాదిస్తాడు; అలాగే ప్రేమను స్వీకరించేటప్పుడు తన స్వీయ కృపచే మేల్కొల్పబడిన ప్రేమనే స్వీకరిస్తాడు. అతని కృప అందరిమీద ఎటువంటి వ్యత్యాసాన్ని చూపకుండా నిరంతరాయంగా వర్షిస్తుంది. దైవీ-మానవుని కృప వర్షం వంటిది. అది అన్ని రకాల భూముల మీదా – అవి బంజరు భూములా లేదా సారవంతమైన భూములా అనేదానితో సంబంధం లేకుండా—– సమానంగా కురుస్తుంది. అయితే, కష్టంతోనూ, ఓరిమితోనూ కూడిన శ్రమ ద్వారా సారవంతం చేయబడిన భూములలో మాత్రమే ఆ వర్షం ఫలవంతమౌతుంది.

The Circle
శిష్య మండలి

Page_288

Para 288.1

Entering Circle of Perfect Master

After several lifetimes of search, purification, service, and self- sacrifice, some persons have the good fortune to meet and get connected with a God-realized Master. Through their several lifetimes of close connection with the one who has now become a Perfect Master, and through their love and service for this Master, they enter into his Circle. Those who have entered into the Circle of a Master are the souls who, through their efforts, have acquired the eligibility for God-realization. When the exact moment for Realization arrives, they attain it through the grace of the Master.

సద్గురువు యొక్క శిష్య మండలి లోనికి చేరడం

'అన్వేషణ, శుద్ధీకరణ, సేవ, స్వీయ-త్యాగంతో' కూడిన జన్మలు అనేకం గడిపిన తరువాత, కొద్దిమంది వ్యక్తులకు మాత్రమే 'భగవదనుభవం పొందిన సద్గురువును' కలుసుకొని, అతనితో సాంగత్యాన్ని ఏర్పరచుకునే అదృష్టం కలుగుతుంది. 'ఇప్పుడు సద్గురువు అయిన వ్యక్తితో' గతంలో అనేక జన్మలపాటు సన్నిహిత సంబంధం కలిగి ఉండడం ద్వారా, మరియు ఆ గురువు పట్ల ప్రేమ కలిగి ఉండడం ద్వారా మరియు అతనికి సేవ చేయడం ద్వారా, వ్యక్తులు (సాధకులు) సద్గురువు శిష్యమండలిలో చేరతారు. తమ కృషి ద్వారా భగవదనుభవానికి అర్హతను సంపాదించిన ఆత్మలే, ఒక సద్గురువు యొక్క శిష్యమండలిలో చేరతారు. భగదనుభవం పొందడానికి కచ్చితమైన క్షణం ఆసన్నమైనప్పుడు, అటువంటి శిష్యులు సద్గురువు యొక్క కృప ద్వారా భగవదనుభవాన్ని పొందుతారు.

Para 288.2

Prarabdha sanskaras

All actions in the world of duality are prompted by sanskaras of duality. Consciousness of duality implies the working of the impressions of duality. These impressions of duality first serve the purpose of evolving and limiting consciousness, and then they serve the purpose of liberating it so as to facilitate Self-knowledge, or God-realization. The soul cannot attain consciousness of its own unity

unless it goes through the experiences of duality, which presuppose and require corresponding impressions of duality. From the very beginning till the very end, the soul is subject to the momentum of impressions, which constitute the destiny of the soul. These impressions are called prarabdha sanskaras. These prarabdha sanskaras always relate to the opposites of experience, for example, the sanskaras of greed and its opposite, the sanskaras of lust and its opposite, the sanskaras of anger and its opposite, the sanskaras of bad thoughts, words, and deeds and their opposites.

ప్రారబ్ధ సంస్కారాలు

ద్వంద్వంలో ఆచరింపబడే కర్మలన్నీ, ద్వంద్వానికి చెందిన సంస్కారాల చేతనే ప్రేరేపించబడతాయి. ద్వంద్వానికి చెందిన సంస్కారాలు పనిచేయడం ద్వారానే, ద్వంద్వానికి సంబంధించిన చైతన్యం ఏర్పడుతుంది. ద్వంద్వానికి చెందిన ఈ సంస్కారాలు మొదట చైతన్యాన్ని వికసింపజేయడానికి మరియు పరిమితం చేయడానికి ఉపయోగపడతాయి; తరువాత అవి 'స్వస్వరూప జ్ఞానాన్ని లేదా భగవదనుభవాన్ని' పొందడం కోసం ఆత్మకు విముక్తిని ప్రసాదించే ప్రయోజనాన్ని కూడా నెరవేరుస్తాయి. ద్వంద్వం యొక్క అనుభవాలను పొందకుండా, ఆత్మ తన 'స్వీయ ఏకత్వం' యొక్క చైతన్యాన్ని పొందలేదు. అయితే, ద్వంద్వం యొక్క అనుభవాలను పొందాలంటే, ద్వంద్వానికి సంబంధించిన సంస్కారాలు ముందుగా ఉండి తీరాల్సిందే. ఆత్మ, మొట్ట మొదటి నుండి చిట్టచివరి వరకు సంస్కారాల ఉద్వేగానికి లోబడే ఉంటుంది. సంస్కారాల ఉద్వేగమే ఆత్మ యొక్క విధి (తలరాత) అవుతుంది. ఈ సంస్కారాలను ప్రారబ్ధ సంస్కారాలు అంటారు. ఈ ప్రారబ్ధ సంస్కారాలు ఎప్పుడూ కూడా 'పరస్పర వ్యతిరేకాలకు' చెందిన అనుభవాలకు సంబంధించినవే అయి ఉంటాయి; ఉదాహరణకు:దురాశకు మరియు దానికి వ్యతిరేక అనుభవానికి సంబంధించిన సంస్కారాలు, క్రోధానికి మరియు దానికి వ్యతిరేకమైన అనుభవానికి సంబంధించిన సంస్కారాలు, చెడు ఆలోచనలు మరియు దానికి వ్యతిరేకమైన అనుభవానికి సంబంధించిన సంస్కారాలు.

Page_289

Para 289.1

Disappearance of sanskaras

From the stage of the atom till the realization of God, the soul is bound by the impressions of duality; and all that happens to it is determined by these impressions. When the soul realizes God, all its sanskaras disappear. If it remains immersed in the experience of divinity without coming back to normal consciousness of the world of duality, it remains eternally beyond all types of sanskaras. It does not have any sanskaras and cannot have any.

సంస్కారాలు అదృశ్యమైపోవడం

పరమాణు దశ నుండి భగవదనుభవం వరకు, ఆత్మ ద్వంద్వం యొక్క సంస్కారాలచే బంధింపబడే ఉంటుంది; మరియు దానికి జరిగేదంతా ఈ సంస్కారాల చేతనే నిర్ణయింపబడుతుంది. ఆత్మ, భగవదనుభవాన్ని పొందగానే, దాని సంస్కారాలన్నీ అదృశ్యమైపోతాయి. అది గనుక ద్వంద్వ ప్రపంచం యొక్క సాధారణ చైతన్యానికి తిరిగి రాకుండా దైవత్వంలోనే మునిగి ఉండిపోయినట్లయితే, అది శాశ్వతంగా అన్ని రకాల సంస్కారాలకు అతీతంగా ఉండిపోతుంది. దానికి ఇక ఎలాంటి సంస్కారాలూ ఉండవు, ఉండజాలవు కూడా.

Para 289.2

Yogayoga sanskaras of universal mind

If the God-realized soul returns to normal consciousness of the world of duality, it assumes universal mind. This universal mind has superfluous and nonbinding sanskaras, which are known as yogayoga sanskaras. In the Beyond state, the Perfect Master is eternally free from all sanskaras. Even when he is conscious of creation and is working in Creation he remains unbound by these yogayoga sanskaras, which sit loosely upon his universal mind. The yogayoga sanskaras merely serve as channels for his universal work. They do not form a restricting chain to his consciousness.

విశ్వాత్మక మనస్సు యొక్క యోగా యోగా సంస్కారాలు

భగవదనుభవాన్ని పొందిన ఆత్మ గనుక, ద్వంద్వ ప్రపంచానికి చెందిన సాధారణ చైతన్యంలోనికి తిరిగి వచ్చినట్లయితే, అది విశ్వాత్మక మనస్సును ధరిస్తుంది. ఈ విశ్వాత్మక మనస్సు అనావశ్యకమైన మరియు బంధించని సంస్కారాలను కలిగి ఉంటుంది. వీటిని యోగా యోగా సంస్కారాలు అంటారు. పరబ్రహ్మ స్థితిలో, సద్గురువు అన్ని సంస్కారాల నుండి విముక్తుడై ఉంటాడు. అతనికి సృష్టి యొక్క ఎరుక ఉంది, సృష్టిలో పని చేస్తున్నప్పుడు కూడా, అతడు ఈ యోగా యోగా సంస్కారాల నుండి విముక్తుడయ్యే ఉంటాడు. అతడు సృష్టి యొక్క ఎరుకను కలిగి ఉంటూ, సృష్టిలో పనిచేస్తున్నప్పుడు కూడా, అతని విశ్వాత్మక మనస్సు మీద వదులుగా కూర్చుని ఉన్న ఈ యోగా యోగా సంస్కారాల చేత బంధింపబడి ఉండడు. యోగా యోగా సంస్కారాలు అతని విశ్వ కార్యక్రమానికి మాత్రమే ఉపయోగపడతాయి. అవి అతని చైతన్యాన్ని పరిమితం చేసే గొలుసును రూపొందించవు.

Para 289.3

Function of yogayoga sanskaras

The yogayoga sanskaras are automatic in their working. All the specific contacts and links to which the Man-God responds in his work are ultimately based upon these yogayoga sanskaras. They do not create a veil on the universal mind; they do not constitute a cloud of ignorance. They only serve as a necessary framework for the release of definitive action. Through these yogayoga sanskaras the universal will of God is particularized in its expressions. Any action released in the world of space and time must be in relation to a certain definite situation or set of circumstances. There must always be some reason why a response is given to one situation rather than another and why it is given in one way rather than another. The basis for the self-limitation of the actions of a soul in spiritual bondage is in its prarabdha sanskaras, which are binding. The basis for the self-limitation of the actions of a soul that is spiritually free is in its yogayoga sanskaras, which are not binding.

యోగా యోగా సంస్కారాలు చేసే పని

యోగా యోగా సంస్కారాలు వాటంతట అవే పనిచేస్తాయి. సద్గురువు తన కార్య నిర్వహణలో ప్రతిస్పందనగా ఏర్పరచుకునే నిర్దిష్ట పరిచయాలన్నీ మరియు సంబంధాలన్నీ ఈ యోగా యోగా సంస్కారాలపైనే ఆధారపడి ఉంటాయి. ఆ సంస్కారాలు విశ్వాత్మక మనస్సు మీద ముసుగును సృష్టించవు. అవి అజ్ఞాన మేఘంగా పరిణమించవు. కచ్చితమైన ఒక పనిని ప్రేరేపించడానికి అవసరమైన ఒక ఛట్రంగా మాత్రమే పనిచేస్తాయి. ఈ యోగా యోగా సంస్కారాల ద్వారానే భగవంతుని విశ్వాత్మక సంకల్పం,

దాని వ్యక్తీకరణలలో ప్రత్యేకించి ఒక విషయంలో నిమగ్నమవ్వగలుగుతుంది. ప్రదేశం మరియు కాలం ఉండే ప్రపంచంలోనికి విడుదల చేయబడిన ఏ చర్య అయినా సరే, నిర్దిష్టమైన ఏదేని ఒక పరిస్థితికి లేదా పరిస్థితుల సమూహానికి తప్పనిసరిగా అనుగుణంగా ఉండాలి. ఒక పరిస్థితికి బదులు మరొక పరిస్థితికి ప్రతిస్పందించడానికి, అలాగే అలా ప్రతిస్పందించేటప్పుడు ఒక విధంగా కాకుండా మరొక విధంగా ప్రతిస్పందించదానికి ఎల్లప్పుడూ ఏదో ఒక కారణం తప్పనిసరిగా ఉండితీరాలి. ఆధ్యాత్మిక బంధనంలో ఉండే ఒక ఆత్మ యొక్క చర్యల స్వీయ-పరిమితికి ఆధారం, బంధనాన్ని కలిగించే దాని ప్రారబ్ద సంస్కారాల లోనే ఉంటుంది. అలాగే, ఆధ్యాత్మికంగా స్వేచ్ఛగా ఉండే ఆత్మ యొక్క స్వీయ-పరిమితికి ఆధారం, ఎటువంటి బంధనాలు కలిగించని దాని యోగా యోగా సంస్కారాలలో ఉంటుంది.

Para 289.4

Work of Man-God subject to laws of creation

If the Man-God were not to get these yogayoga sanskaras while coming down to normal consciousness, he would not be able to do any work of a definite nature. Yogayoga sanskaras help the Man-God to particularize and materialize the divine will through him, and to fulfill his mission. The Master is and knows himself to be infinite in existence, consciousness, knowledge, bliss, love, and power; and he always remains infinite in the Beyond state. But the work he does in the world of creation is subject to the laws of creation and is therefore in one sense finite. Since his work is in relation to the unveiling of the hidden Infinity and Divinity in everyone, and since the realization of this Infinity and Divinity is the only purpose of the entire creation, his work is infinitely important. However, when it is measured by the standard of results, it can only be-like any work possible in the world-so much and no more.

మానవ-దైవం(సద్గురువు) యొక్క కార్యం సృష్టి శాసనాలకు లోబడి ఉంటుంది

మానవ-దైవం సాధారణ చైతన్యంలోనికి దిగి వచ్చేటప్పుడు, ఈ యోగా యోగా సంస్కారాలను గనుక పొందకపోయి ఉన్నట్లయితే, అతడు నిర్దిష్టమైన స్వభావం గల ఎలాంటి పనిని నిర్వహించలేకపోయి ఉండేవాడు. దైవీ-సంకల్పం తన ద్వారా 'ప్రత్యేకించి ఒక విషయం మీద లగ్నం అవ్వడానికి' మరియు దైవీ-సంకల్పం కార్య రూపం దాల్చడానికీ మరియు తన ఉద్యమాన్ని సాఫల్యం చేసుకోడానికీ, మానవ-దైవానికి యోగా యోగా సంస్కారాలు దోహదపడతాయి. సద్గురువు అస్తిత్వంలోను, చైతన్యంలోను, జ్ఞానంలోనూ, ఆనందంలోను, మరియు శక్తిలోను అనంతుడు మరియు ఆ విషయం అతనికి తెలుసును కూడా. అతడు పరబ్రహ్మ స్థితిలో ఎల్లప్పుడూ అనంతుడుగానే కొనసాగుతాడు. అయితే, సృష్టి అనే ఈ ప్రపంచంలో అతడు నిర్వహించే కార్యం సృష్టి యొక్క శాశనాలకు లోబడి ఉంటుంది, కనుక ఒక భావంలో ఆ కార్యం పరిమితమైనదే అవుతుంది. అతని కార్యం 'ప్రతి వానిలోనూ అవ్యక్తంగా దాగి ఉన్న అనంతతను మరియు దివ్యత్వాన్నీ ఆవిష్కరించడానికి సంబంధించినది కాబట్టి, మరియు యావత్ సృష్టి యొక్క ఏకైక ప్రయోజనం ఈ అనంతతను మరియు దివ్యత్వాన్ని అనుభవపూర్వకంగా పొందడానికే కాబట్టి, సద్గురువు యొక్క కార్యానికి అనంతన ప్రాముఖ్యత ఉంటుంది. అయితే, ఫలితాలే ప్రమాణంగా తీసుకొని దీనిని పరిగణించినప్పుడు ఇది ప్రపంచంలోని మరే ఇతర పని వంటిదే అవుతుంది, అంతకు మించి భిన్నంగా ఉండదు.

Para 290.1

Master's work determined by yogayoga sanskaras

Even when the work of the Man-God is measured by the magnitude of its results, the results achieved by the worldly-minded are mostly trivial in comparison. The greatest of souls who are still in spiritual bondage cannot approach the achievements of the Man-God. The Master has behind his work the infinite power of God, while the worldly person is working with the limited power available to him through his ego-mind. A Man-God may sometimes end his incarnation after achieving some limited task. This is not because he is limited in his power but because the work, which is determined by his yogayoga sanskaras, is so much and no more. He is in no way attached to work as such. Having finished the work given to him by his yogayoga sanskaras, he is ready to be reabsorbed in the impersonal aspect of the Infinite. He does not tarry in the world of unreality and duality a minute longer than is necessitated by his yogayoga sanskaras.

సద్గురువు యొక్క కార్యం యోగా యోగా సంస్కారాలచేత నిర్ణయింపబడుతుంది

మానవ-దైవం కార్యాన్ని దాని ఫలితాల పరిమాణాన్ని బట్టి కొలిచినప్పటికీ, ప్రపంచ దృక్పథం కలిగిన వారు సాధించిన ఫలితాలతో పోల్చినప్పుడు, ప్రాపంచిక జనులు సాధించిన ఫలితాలు చాలా వరకు అల్పమైనవే అవుతాయి. ఇంకనూ ఆధ్యాత్మిక బంధనంలోనే ఉన్న ఆత్మలలో గొప్పవి సైతం (ఆధ్యాత్మికంగా పురోగమించిన వారు), మానవ-దైవం సాధించిన విజయాలను చేరుకోలేరు. సద్గురువు యొక్క పని వెనుక భగవంతుని అనంత శక్తి ఉంటుంది. అదే ప్రపంచానికి చెందిన వ్యక్తి అయితే, తన అహం-తోడైన మనస్సు ద్వారా అతనికి అందుబాటులో ఉన్న పరిమిత శక్తితో పని చేస్తుంటాడు. ఒక మానవ-దైవం, కొన్నిసార్లు ఏదేని ఒక పరిమితమైన కార్యాన్ని సాధించిన తరువాత, తన జన్మను ముగించవచ్చును. దానికి కారణం, అతని శక్తి పరిమితం కావడం కాదు, కాని, అతని యోగా యోగా సంస్కారాలచే నిర్ణయింపబడిన పని అంతమాత్రమే కావడం వల్ల. అతడు ఏ విధంగానూ కేవలం పని కోసం పనికి అంటిపెట్టుకొని ఉండడు. తన యోగా యోగా సంస్కారాలు తనకిచ్చిన పనిని పూర్తి చేసిన తరువాత, అనంతం యొక్క నిరాకార అంశలోనికి తిరిగి విలీనమవ్వడానికి సిద్ధమౌతాడు. తన యోగా యోగా సంస్కారాల చేత అవసరమైనదిగా నిర్ణయింపబడిన సమయం కంటే, అవాస్తవికతతోనూ మరియు ద్వంద్వంతోనూ కూడిన ఈ ప్రపంచంలో ఒక్క నిమిషం కూడా ఆలస్యం చేయడు.

Para 290.2

Beyond state

In the Beyond state, time, space, and the whole world of phenomena are nonexistent. Only in the phenomenal world of duality is there space, time, or operation of the law of cause and effect. When the Perfect Master works in the sphere of duality for the upliftment of humanity, his work becomes subject to the laws of time, space, and causality. From the point of view of external work, at times he appears to be limited; though in reality he is at all times experiencing the oneness and infinity of the Beyond state. Though he himself is beyond time, when he works for those who are in duality, time counts.

పరబ్రహ్మ స్థితి

పరబ్రహ్మ స్థితిలో, కాలం, ప్రదేశం మరియు యావత్ దృశ్యమాన ప్రపంచం అనేవి ఉండవు. ద్వంద్వం యొక్క దృశ్యమాన ప్రపంచంలో మాత్రమే, ప్రదేశం, కాలం లేదా కార్య కారణ శాశనం వర్తించడం అనేవి ఉంటాయి. సద్గురువు మానవాళిని ఉద్ధరించడం కోసం ద్వంద్వ భువనంలో పనిచేసినప్పుడు, అతని పని కాలానికి, ప్రదేశానికి మరియు కార్యకారణ భావానికి లోబడి ఉంటుంది. బాహ్య కార్యం దృష్ట్యా, కొన్నిసార్లు అతడు పరిమితంగా కనిపిస్తాడు; వాస్తవానికి అతడు అన్ని సమయాలలోనూ పరబ్రహ్మ స్థితి యొక్క ఏకత్వాన్ని మరియు అనంతతను అనుభవిస్తూనే ఉంటాడు. అతడు స్వయంగా కాలానికి అతీతుడై ఉన్నప్పటికీ, ద్వంద్వంలో ఉన్నవారికోసం అతడు పని చేసేటప్పుడు కాలం వర్తిస్తుంది.

Para 290.3

Special work for Circle

The Master's universal work for humanity, in general, goes on without break through the higher planes. When he works for the members of his Circle, his action follows a timing he himself fixes with utmost care; for it has to be a precise and definite intervention in the mechanical working out of their sanskaras. He works for the Circle at fixed times. Therefore those who, in following the instructions received from the Master, abide by the timing given by him have the benefit of his special work The special work that the Master undertakes in relation to the members of his Circle not only touches and affects these members themselves but also those who are closely connected with the members of his Circle.

శిష్య మండలి కోసం గురువు ప్రత్యేకించి పనిచేయడం

సాధారణంగా, సద్గురువు మానవాళి కోసం చేసే పని ఉన్నత భూమికల గుండా నిరంతరాయంగా సాగుతూనే ఉంటుంది. అతడు తన శిష్య మండలి సభ్యుల కోసం పనిచేసేటప్పుడు, అతని చేతలు అతని చేతనే అత్యంత జాగ్రత్తగా నిర్దేశించబడిన సమయాన్ని అనుసరిస్తాయి. ఎందుకంటే, శిష్యుల సంస్కారాలు యాంత్రికంగా పనిచేసే ప్రక్రియలో, అతని చేతలు నిశితంగానూ మరియు కచ్చితంగానూ జోక్యం చేసుకోవాలి కాబట్టి. సద్గురువు అతని శిష్యులకోసం నిర్ణీత సమయాలలో పనిచేస్తాడు. కనుక, గురువు యొక్క ఆదేశాలను పాటించడంలో గురువు నిర్ణయించిన కాల ప్రమాణానికి కట్టుబడి ఉండేవారు, అతడు చేసే ప్రత్యేకమైన పని యొక్క ప్రయోజనాన్ని పొందుతారు. తన శిష్య మండలి కోసం సద్గురువు చేసే పని ఆ సభ్యులను మాత్రమే కాకుండా, తన శిష్య మండలితో సన్నిహిత సంబంధం గల వారిని కూడా స్పృశిస్తుంది మరియు ప్రభావితం చేస్తుంది.

Page_291

Para 291.1

Avatar and His Circles

Like the Perfect Masters, the Avatar also has His Circle (of ten concentric Circles). When the Avatar takes an incarnation, He has before Him a clear-cut mission that proceeds according to a plan; and this plan is always carefully adjusted to the flow of time. The process of the incarnation of the Avatar is unique. Before taking on a physical body and descending into the world of duality, He gives to Himself and members of His Circles special types of sanskaras, which are known as vidnyani sanskaras. The Circles of the Avatar always consist of a total of 122 members, and all of them have to take an

incarnation when the Avatar takes an incarnation. The taking on of vidnyani sanskaras before incarnating in the physical body is like the drawing of a veil upon Himself and His Circles. After taking an incarnation, the Avatar remains under this veil of vidnyani sanskaras until the time that has been fixed by Himself. When the appointed time comes, He experiences His own original divinity and begins to work through the vidnyani sanskaras, which now have been transmuted into the yogayoga sanskaras of the universal mind.

అవతారుడు మరియు అతని శిష్య మండలి

సద్గురువుల వలెనే, అవతారునికి కూడా అతని శిష్య మండలి (పది ఏక కేంద్ర వలయాలతో కూడి ఉంటుంది) ఉంటుంది. అవతారుడు ఒక జన్మనెత్తినప్పుడు (అవతరించినప్పుడు), ఒక ప్రణాళిక ప్రకారం ముందుకు సాగే ఒక స్పష్టమైన 'విశ్వ కార్యం' అతని ముందు ఉంచబడుతుంది. ఈ ప్రణాళిక ఎల్లప్పుడూ, సమకాలీన సమయానికి జాగ్రత్తగా అనుకూలం చేయబడి ఉంటుంది (కాలగమనానికి తగినట్టుగా ఉంటుంది). అవతారుని 'అవతరణ ప్రక్రియ' అద్వితీయమైనది. భౌతిక శరీరాన్ని దాల్చి ద్వంద్వ ప్రపంచంలోనికి దిగి వచ్చే ముందు, అతడు తనకు అలాగే తన శిష్య మండలికి ప్రత్యేక రకాల సంస్కారాలను ప్రసాదిస్తాడు. ఈ సంస్కారాలను విజ్ఞానీ సంస్కారాలు అంటారు. అవతారుని శిష్య మండలి వలయాలలో ఎప్పుడూ 122 శిష్యులు ఉంటారు. అవతారుడు అవతరించినప్పుడు, ఆ శిష్యులందరూ కూడా జన్మనెత్తాల్సి ఉంటుంది. అలా, భౌతిక శరీరంలో అవతరించే ముందు, విజ్ఞానీ సంస్కారాలను తన మీద వేసుకోవడం, తన మీద తన శిష్య మండలి మీద ముసుగును వేసుకోవడం వంటిది. అవతారుడు, అవతరించిన తరువాత, తాను నిర్ణయించిన సమయం ఆసన్నమయ్యేవరకు ఈ ముసుగులోనే ఉంటాడు. నిర్ణయించిన సమయం ఆసన్నమవ్వగానే, అతడు తన ఆదిమూల దివ్యత్వాన్ని అనుభవంలోకి తెచ్చుకుంటాడు మరియు విజ్ఞానీ సంస్కారాల ద్వారా పని చేయడం ప్రారంభిస్తాడు. ఇప్పుడు, ఆ విజ్ఞానీ సంస్కారాలే 'విశ్వాత్మక మనస్సు యొక్క యోగా యోగా సంస్కారాలుగా' రూపాంతరం చెందుతాయి.

Para 291.2

Nature of vidnyani sanskaras

For all intents and purposes, vidnyani sanskaras are like the ordinary sanskaras of duality, though they are essentially different in nature. Vidnyani sanskaras prompt activities and invite experiences that are similar to activities and experiences caused by ordinary sanskaras. But while the activities and experiences caused by ordinary sanskaras have a general tendency to strengthen the grip of illusory duality, the activities and experiences caused by vidnyani sanskaras systematically work to- ward the loosening of the grip of duality. The logic of the working out of vidnyani sanskaras necessarily invites the realization of the oneness of existence. They are therefore known as a threshold of Unity. The members of the Circles remain under the veil of vidnyani sanskaras until they attain realization of God at the time fixed by the Avatar. After they attain Realization through the Avatar, the vidnyani sanskaras they brought with them do not constitute a veil but for some, become yogayoga sanskaras-serving only as an instrument for the fulfillment of the divine plan on earth.

విజ్ఞానీ సంస్కారాల స్వభావం

నిజానికి, విజ్ఞానీ సంస్కారాలు సాధారణ ద్వంద్వ సంస్కారాల వంటివే, అయితే స్వభావంలో అవి ప్రధానంగా భిన్నమైనవి. సాధారణ సంస్కారాలు ఎటువంటి కార్యకలాపాలను మరియు అనుభవాలను కలిగిస్తాయో, విజ్ఞానీ సంస్కారాలు కూడా అదే విధమైన కార్యకలాపాలనే ప్రేరేపిస్తాయి మరియు అనుభవాలనే స్వాగతిస్తాయి. కాని, సాధారణ సంస్కారాల వలన కలిగే కార్యకలాపాలు మరియు అనుభవాలు భ్రాంతిమయమైన ద్వంద్వం యొక్క పట్టును బలోపేతం చేసే సాధారణ వైఖరిని కలిగి ఉంటాయి. అదే, విజ్ఞానీ సంస్కారాల వలన కలిగే కార్యకలాపాలు మరియు అనుభవాలు ద్వంద్వం యొక్క పట్టును సడలించడానికి క్రమబద్ధంగా పనిచేస్తాయి. విజ్ఞానీ సంస్కారాలు పనిచేసే తర్కం, అస్తిత్వం యొక్క ఏకత్వాన్ని అనుభవపూర్వకంగా తెలుసుకోడానికి తప్పనిసరిగా దోహదపడుతుంది. అందువల్లనే, విజ్ఞానీ సంస్కారాలను ఐక్యత యొక్క గడప (ప్రవేశ ద్వారం) అని అంటారు. శిష్యమండలి సభ్యులు, ఆవతారుడు నిర్ణయించిన సమయానికి భగవదనుభవం పొందేవరకు, విజ్ఞానీ సంస్కారాల ముసుగులోనే ఉంటారు. అవతారుని ద్వారా భగవదనుభవాన్ని పొందిన తరువాత, వారు తమ వెంట తెచ్చుకొన్న విజ్ఞానీ సంస్కారాలు ఇక ఒక ముసుగుగా ఉండవు. అయితే, కొంతమందికి మాత్రం ఆ విజ్ఞానీ సంస్కారాలు యోగా యోగా సంస్కారాలుగా మారతాయి. ఈ యోగా యోగా సంస్కారాలు, భూమి మీద ద్వైవీ-ప్రణాళికను నెరవేర్చడానికి మాత్రమే, ఒక సాధనంగా వ్యవహరిస్తాయి.

Page_292

Para 292.1

Differences between vidnyani and yogayoga sanskaras

There are important differences between vidnyani and yogayoga sanskaras. Though vidnyani sanskaras ultimately work toward the realization of Unity, they cause the experience of being limited until Realization. Yogayoga sanskaras come after Realization and do not in any way interfere with the experience of Infinity, which is above duality-although they serve as instruments for enabling and determining responses and activities in the dual world. The working out of vidnyani sanskaras contributes toward one's own Realization, while the working out of yogayoga sanskaras contributes toward the process of Realization in others who are still in bondage.

విజ్ఞానీ సంస్కారాలకు మరియు యోగా యోగా సంస్కారాలకు మధ్య వ్యత్యాసం

విజ్ఞానీ సంస్కారాలకు మరియు యోగా యోగా సంస్కారాలకు మధ్య ముఖ్యమైన వ్యత్యాసాలు ఉన్నాయి. విజ్ఞానీ సంస్కారాలు అంతిమంగా ఏకత్వాన్ని అనుభవపూర్వకంగా పొందడానికే దోహదపడినప్పటికీ, భగవదనుభవం పొందేవరకు అవి 'పరిమితత్వానికి' సంబంధించిన అనుభవాన్ని మాత్రమే ఇస్తాయి. యోగా యోగా సంస్కారాలు భగవదనుభవం తరువాత మాత్రమే వస్తాయి మరియు ద్వంద్వానికి అతీతమైన అనంతతను అనుభవించడంలో ఏ విధంగానూ జోక్యం చేసుకోవు. అయినప్పటికీ, అవి ద్వంద్వ ప్రపంచంలో ప్రతిస్పందనలు మరియు కార్యకలాపాలను ప్రారంభించడానికి మరియు నిర్ణయించడానికి సాధనాలుగా వ్యవహరిస్తాయి. 'విజ్ఞానీ స్వంస్కారాలు పనిచేయడం' ఒకని స్వీయ భగవదనుభవానికి

దోహదపడతాయి. అదే యోగా యోగా సంస్కారాలు పనిచేయడం, ఇంకనూ బంధనంలో ఉన్న ఇతరులకు భగవదనుభవం సిద్ధింపజేసే ప్రక్రియకు దోహదపడుతుంది.

Para 292.2

Avatar and Masters not circumscribed by Circles

The Circles of the Avatar, as well as the Perfect Masters, constitute the most important particular feature in relation to which and through which the Avatar and the Masters adjust their spiritual duty toward humanity. This particular feature has come into existence as a result of the close links and connections of several life- times. The Avatar and all Perfect Masters always have such Circles of very close disciples; but the Circles do not in any way create a limitation on their inner consciousness. In their God state, the Avatar and the Masters find themselves in the center of the universe as well as in the center of Everything; and there are no Circles to circumscribe their Being. In the infinity of nonduality, there are no preferences; the Circles exist only in relation to the duty and the work that the Avatar and the Perfect Masters have undertaken in the phenomenal world. But from the point of view of this spiritual work in the phenomenal world, the Circles are as much a reality as the Himalayas.

అవతారుడు మరియు సద్గురువులు శిష్య మండలిచే నిర్భందించబడరు

అవతారుడు మరియు సద్గురువులు మానవాళి పట్ల తమ ఆధ్యాత్మిక బాధ్యతను ఏ విధంగా సర్దుబాటు చేసుకుంటారు అనే విషయంలో 'అవతారుని శిష్య మండలి మరియు సద్గురువుల శిష్య మండలి' అత్యంత ముఖ్యమైన నిర్దిష్ట లక్షణంగా వ్యవహరిస్తారు. అనేక జన్మలపాటు సన్నిహిత సంబంధాల ఫలితంగా ఈ నిర్దిష్ట లక్షణం ఉనికిలోకి వస్తుంది. అవతారుడు మరియు సద్గురువులందరూ ఎల్లప్పుడూ చాలా సన్నిహితులైన శిష్యులతో కూడిన మండలిని కలిగి ఉంటారు. అయితే, ఆ శిష్య మండలి మాత్రం వారి (అవతారుడు మరియు సద్గురువులు) ఆంతరిక చైతన్యానికి ఎటువంటి పరిమితిని సృష్టించలేదు. అవతారుడు మరియు సద్గురువులు, వారి దైవీ స్థితిలో తనౌ తాము ఈ విశానికీ మరియు సర్వానికీ కేంద్రంగా ఉన్నట్టు కనుగొంటారు మరియు ఏ శిష్య మండలి వారి అస్తిత్వానికి పరిమితులు విధించలేదు. ఆద్వయ స్థితి యొక్క అనంతతలో ప్రాధాన్యతలు ఉండవు. అవతారుడు మరియు సద్గుతువులు దృశ్యమాన ప్రపంచంలో చేపట్టిన విధికి మరియు విశ్వ కార్యానికి సంబంధించి మాత్రమే శిష్య మండలి ఉనికి కలిగి ఉంటుంది. అయితే, దృశ్యమాన ప్రపంచంలో జరిగే ఈ ఆధ్యాత్మిక కార్యం యొక్క దృష్టికోణంలో చూసినప్పుడు, హిమాలయాలు ఎంత వాస్తవమో, శిష్యమండలి కూడా అంతే వాస్తవం.

The Circles of the Avatar

అవతారుని శిష్య (మండలి) వలయాలు

Page_293

Para 293.1

Absolute Oneness prevails in Reality. Space and time are but illusory. They are merely the effect of the reflection of God's infinitude. When man realizes Reality, the reflection that has estranged him from

Reality vanishes; and he experiences the absoluteness of the absolute Oneness of God. And when such a One continues to live his life in Illusion, he leads the life of a Man-God, or Perfect Master, on earth. With his abiding experience of the absolute Reality, he serves as the pivot around which rotates the entire cosmic universe. Every point in the cosmos is equidistant from the Perfect Master, who abides in Illusion as the nucleus of the cosmos.

సత్యంలో పరిపూర్ణమైన ఏకత్వం ప్రబలంగా నెలకొని ఉంటుంది. ప్రదేశం మరియు కాలం అనేవి భ్రాంతిమయమైనవే. అవి కేవలం భగవంతుని అనంతత్వానికి చెందిన ప్రతిబింబం యొక్క ప్రభావం మాత్రమే. మానవుడు సత్యాన్ని అనుభవపూర్వకంగా తెలుసుకొన్నప్పుడు, అతణ్ణి సత్యం నుండి దూరం చేసిన ప్రతిబింబం అదృశ్యమైపోతుంది; మరియు అతడు భగవంతుని పరిపూర్ణమైన ఏకత్వాన్ని సంపూర్ణంగా అనుభవిస్తాడు. అటువంటి వ్యక్తి గనుక భ్రాంతిలో తన జీవితాన్ని గడపడం కొనసాగించినట్లయితే, అతడు భూమి మీద మానవ-దైవం లేదా సద్గురువు గా, జీవితాన్ని గడుపుతాడు. సంపూర్ణ సత్యం యొక్క స్థిరమైన అనుభవంతో, అతడు మొత్తం విశ్వాన్ని తన చుట్టూ త్రిప్పే ఇరుసుగా వ్యవహరిస్తాడు. విశ్వంలోని ప్రతి బిందుస్థానం సద్గురువు నుండి సమదూరంలోనే ఉంటుంది. సద్గురువు విశ్వానికి కేంద్రకంగా మిధ్యలోనే నివశిస్తాడు.

Para 293.2

Although the Perfect Master remains in Illusion as the center of the cosmic periphery and radiates his influence uniformly over the entire universe, in his lifetime he gathers around him twelve men who directly have their center of interest in his individuality. These men, through their constant and close association with him in the past – right from the earliest evolutionary stages of consciousness— reap the greatest benefit now when their past close associate has become a Perfect Master. Such a group of twelve men is called the Circle of a Perfect Master. However, besides this group of twelve men, there is an appendage of two women to complete the Circle of a Perfect Master in all its aspects. These two women also owe their position in regard to the Circle to their past connection with the Perfect Master.

సద్గురువు, విశ్వ మండలానికి కేంద్రంగా భ్రాంతిలోనే కొనసాగినప్పటికీ, మరియు అతడు తన అప్రభావాన్ని యావత్ విశ్వం మీద ఏకరీతిలో ప్రసరింపజేసినప్పటికీ, అతడు అతని జీవిత కాలంలో తన చుట్టూ పన్నెండుమంది పురుషులను సేకరిస్తాడు. సద్గురువు యొక్క వ్యక్తిత్వం మీదే వారి ఆసక్తి నేరుగా లగ్నమై ఉంటుంది. ఈ పురుషులకు గురువుతో గతంలో—— అనగా చితన్యం యొక్క ప్రారంభ పరిణామ దశలు మొదలుకొని —— నిరంతరమైన మరియు సన్నిహితమైన సంబంధం ఉంది ఉంటుంది; తద్వారా, వారి గత సన్నిహిత సహచరుడు ఇప్పుడు సద్గురువుగా మారినప్పుడు, వారు అత్యంత ఘనమైన ప్రయోజనాన్ని పొందుతారు. అటువంటి పన్నెండు మంది పురుషుల బృందాన్ని సద్గురువు యొక్క శిష్య మండలి అంటారు. అంతేకాకుండా, ఈ పన్నెండుమంది పురుషులతో పాటు, సద్గురువు యొక్క శిష్య మండలిని దాని అన్ని అంశాలలోనూ పూర్తి చేయడానికి గాను, దానిలో ఇద్దరు స్త్రీలు కూడా చేరతారు. ఈ ఇద్దరు స్త్రీల విషయంలో కూడా, సద్గురువుతో వారి గత జన్మలలో ఉన్న సంబంధమే, సద్గురువు యొక్క శిష్య మండలిలో వారి ప్రస్తుత స్థానానికి కారణం.

Para 293.3

One or more of these fourteen close ones associated with the Perfect Master realize the God state during or after the lifetime of the Perfect Master, and in some instances, after one or a few more reincarnations. However, the Perfect Master fulfills his obligations by establishing his Circle during his lifetime; and the greatest good he bestows is God-realization, with all its perfection, to at least one from his circle.

సద్గురువుతో సంబంధం ఉన్న ఈ పద్నాలుగు మంది సన్నిహిత శిష్యులలోను ఒకరో లేడ్డ అంతకంటే ఎక్కువమందో సద్గురువు యొక్క జీవితకాలంలోనో లేదా ఆ తరువాతో భాగవదనుభవాన్ని పొందుతారు; కొన్ని సందర్భాలలో, ఒకటి గాని లేదా అంతకంటే ఎక్కువ జన్మలెత్తిన తరువాత భగవదనుభవం పొందవచ్చును. అయితే, సద్గురువు తన జీవిత కాలంలో తన శిష్యమండలిని స్థాపించడం ద్వారా తన బాధ్యతను నేరవేరుస్తాడు; అతడు చేసే అత్యంత గొప్ప మేలు తన శిష్యమండలిలోనుండి కనీసం ఒకరికి భగవదనుభవాన్ని— దాని పరిపూర్ణతతో సహా— ప్రసాదించడమే.

Page_294

Para 294.1



In the case of the Avatar it is different. He has ten Circles in all, as shown in the accompanying diagram. The first or inner Circle of the Avatar consists of twelve men with an appendage of two women; and each of the following nine outer Circles consists of twelve persons, both men and women. In all there are 120 persons in the ten Circles of the Avatar, plus the two women of the inner Circle who are but appendages to that particular Circle-122 in all. One or more of the 108 members of the nine outer Circles realize the God state during or after the life span of the Avatar, and some in the next incarnation or after a few more reincarnations.

అవతారుని విషయంలో ఇది భిన్నంగా ఉంటుంది. పై పటంలో చూపిన విధంగా అతని శిష్యమండలి మొత్తం పది వలయాలుగా ఉంటుంది. అవతారుని శిష్యమండలిలోని మొదటి (మిక్కిలి లోపలి వలయం-ఆంతరిక శిష్య మండలి) వలయంలో అనుబంధంగా చేరిన ఇద్దరు స్త్రీలు మరియు పన్నెండు మంది పురుషులు ఉంటారు (మొత్తం పద్నాలుగు మంది). మిగిలిన

తొమ్మిది బాహ్య వలయాలలో ప్రతిదానిలోనూ పురుషులు, స్త్రీలు కలిపి పన్నెండు మంది ఉంటారు. ఆ విధంగా, మొత్తం మీద అవతారుని శిష్యమండలిలోని పది వలయాలలోనూ 122 మంది శిష్యులు ఉంటారు. ఎలా అంటే, (10 వలయాలుX ఒక్కొక్క వలయంలో 12 మంది శిష్యులు)= 120 మరియు మొదటి వలయంలో అదనంగా ఉండే ఇద్దరు స్త్రీలు. తొమ్మిది బాహ్య వలయాలలో ఉండే శిష్యమండలిలోని సభ్యులలో ఒకరు గాని లేదా అంతకంటే ఎక్కువమంది గాని అవతారుని జీవితకాలంలో గాని లేదా అనంతరం గాని భగవదనుభవాన్ని పొందుతారు. మిగిలినవారు తరువాతి జన్మలోనో లేదా మరికొన్ని పునర్జన్మల తరువాతో భగవదనుభవాన్ని పొందుతారు.

Para 294.2

As in the case of the Perfect Master's Circle, the inner Circle of the Avatar consists of only twelve men, with an appendage of two women. The difference between the Circle of the Perfect Master and the inner Circle of the Avatar is that the Perfect Master establishes his Circle from among those who were closely connected with him right from the earliest evolutionary stages of their consciousness. But the Avatar in His recurrent advents does not pass through the process of evolution, reincarnation, and involution; therefore He does not have the same links of association to establish anew His inner Circle with every advent. In short, whereas the Perfect Master establishes his Circle, the Avatar is directly allied with His inner Circle, which is always the same in all His advents. With His descent on earth, the Avatar, as it were, brings along with Him the association of His inner Circle.

సద్గురువు యొక్క శిష్య మండలి వలెనే, అవతారుని ఆంతరిక శిష్య మండలి కూడా పన్నెండు మంది పురుషులను మరియు అనుబంధంగా ఇద్దరు స్త్రీలను మాత్రమే కలిగి ఉంటుంది. సద్గురువు యొక్క శిష్య మండలికి, అవతారుని ఆంతరిక శిష్యమండలికి తేడా ఏమిటంటే, చైతన్యం యొక్క అత్యంత ప్రారంభ పరిణామ దశలనుండీ తనతో సన్నిహిత సంబంధం ఉన్నవారిలోనుండే సద్గురువు తన శిష్యమండలిని స్థాపిస్తాడు. కాని, అవతారుడు పునరావృతమయ్యే అతని ఆగమనాలలో పరిణామం, పునర్జన్మ, మరియు అంతర్ముఖ ప్రయాణం మొదలైన ప్రక్రియల గుండా పయనించడు; కనుక, ప్రతిరాక లోనూ తన ఆంతరిక శిష్యమండలిని క్రొత్తగా స్థాపించడానికి ఒకే సంబంధాల పరంపరను కలిగి ఉండడు. క్లుప్తంగా, సద్గురువు తన శిష్య మండలిని స్థాపించుకుంటాడు. అదే అవతారుడు అయితే, నేరుగా తన ఆంతరిక శిష్యమండలితో సంబంధం ఏర్పరచుకుంటాడు. అవతారుని శిష్యమండలి ప్రతి అవతారంలోనూ ఒకే విధంగా ఉంటుంది. అవతారుడు భూమి మీద అవతరించినప్పుడు, ఒక విధంగా, అతని ఆంతరిక శిష్యమండలితో తనకున్న సంబంధాన్ని కూడా వెంట తెచ్చుకుంటాడు.

Page_295

Para 295.1

The connection of the inner Circle in relation to the Avatar may be compared to that of a person who associates himself with fourteen parts of his own body: two eyes, two ears, two nostrils, the mouth, two hands, two legs, the genitals, the anus, and the trunk of the body itself. As soon as an individual is born, he directly makes use of the these fourteen parts of his body; and these parts in turn respond to his dictates individually or collectively. Similarly, with the advent of the Avatar on earth, His inner

Circle of the same twelve individualities and the appendage of the same two individualities directly begin to function, individually and collectively, according to the dictates of the Avatar Himself.

అవతారునితో అతని ఆంతరిక శిష్య మండలికి ఉండే సంబంధాన్ని, ఒక వ్యక్తికి తన సొంత శరీరంలోని పద్నాలుగు భాగాలతో – అనగా రెండు కళ్ళు, రెండు చెవులు, రెండు నాసికా రంధ్రాలు, నోరు, రెండు చేతులు, రెండు కాళ్ళు, జననేంద్రియాలు, గుదము, మరియు శరీరం యొక్క మొండెం—– ఉండే సంబంధంతో పోల్చవచ్చును. ఒక వ్యక్తి పుట్టిన వెంటనే, అతడు శరీరంలోని ఈ పద్నాలుగు భాగాలను నేరుగా ఉపయోగిస్తాడు. అంతేకాకుండా, ఆ భాగాలు కూడా, విడివిడ్గా గాని, సమిష్టిగా గాని అతని ఆదేశాలకు ప్రతిస్పందిస్తాయి. అదే విధంగా, అవతారుడు భూమి మీద అవతరించగానే, అదే పన్నెండుమంది వ్యక్తిత్వాలతోనూ మరియు అనుబంధంగా ఉన్న ఇద్దరి వ్యక్తిత్వాలతోనూ కూడిన అతని ఆంతరిక శిష్యమండలి, అవతారుని ఆదేశాల ప్రకారం, వ్యక్తిగతంగానూ మరియు సమిష్టిగానూ పనిచేయడం ప్రారంభిస్తుంది.

Para 295.2

With every advent of the Avatar on earth, the twelve men of the inner Circle and its appendage of two women gather around the personality of the Avatar, as the selfsame fourteen types of individualities. These fourteen different individualities, in the shape of different personalities, always occupy their respective offices whenever the Avatar manifests on earth. And during and after the life span of the Avatar, they - individually and collectively- function in the same way as their predecessors, who had held and functioned in the same offices of the inner Circle during the past advents of the Avatar.

భూమి మీద అవతారుని ప్రతి ఆగమనంలోనూ, కచ్చితంగా అదే విధమైన పన్నెండు మంది పురుషులు మరియు అనుబంధ సభ్యులైన ఇద్దరు స్త్రీలతో కూడిన ఆంతరిక శిష్యమండలి అవతారుని వ్యక్తిత్వం చుట్టూ చేరతారు. ఈ పద్నాలుగు మంది విభిన్న వ్యక్తిత్వాలు, విభిన్న వ్యక్తుల రూపంలో, అవతారుడు భూమి మీద అవతరించినప్పుడెల్ల, తమ తమ కార్య స్థానాలను ఆక్రమిస్తారు. అవతారుని జీవిత కాలంలోనూ, ఆ తరువాత వారు, వ్యక్తిగతంగానూ మరియు సమిష్టిగాను, గత అవతార ఆగమనాలలో అదే కార్య స్థానాలలో విధి నిర్వహించిన తమ పూర్వీకుల (గత అవతార కాలాలలో విధిని నిర్వహించిన మండలి సభ్యుల) వలెనే పనిచేస్తారు,

Para 295.3

Therefore it would not be wrong to say that with the Christ's coming again, come Peter, Judas, and all His apostles. But this can never mean that the very same Peter or the selfsame Judas reincarnates again and again. These can never reincarnate, as all of the individual personalities of the Avatar's inner Circle attain God- realization in every Avataric period, either during or soon after the life span of the Avatar. Once God-realization is attained, reincarnation is impossible. The only exception to this rule is the Avatar Himself, who comes again and again to redeem humanity.

కనుక,"క్రీస్తు మళ్ళీ వచ్చేటప్పుడు పీటర్, జూడాస్ మరియు మిగిలిన అతని శిష్యులందరూ వస్తారు' అని చెప్పడం తప్పు కాదు. అయితే, ఎప్పటికీ దానర్థం 'అదే పీటర్, లేదా అదే జూడాస్ మళ్ళీ జన్మిస్తారని' కాదు. అవతారుని శిష్యులు ఎప్పుడూ పునర్జన్మించలేరు. ఎందుకంటే, అవతారుని ఆంతరిక శిష్య మండలి లోని వైయక్తిక వ్యక్తిత్వాలన్నీ, సంబంధిత అవతారుని జీవిత కాలంలోనో గాని లేదా అతని జీవిత కాలం ముగిసిన వెంటనే గాని భగవదనుభవాన్ని పొందేస్తారు కాబట్టి. ఒకసారి

భగవదనుభవం పొందిన తరువాత, పునర్జన్మ అసాధ్యం. ఈ నియమానికి ఏకైక మినహాయింపు సాక్షాత్తు అవతారుడే. అతడు మానవాళికి విమోచనం కలిగించడానికి మళ్ళీ, మళ్ళీ వస్తూనే ఉంటాడు.

Para 295.4

It is not the same individualized personalities of the inner Circle that reincarnate; it is the individualities of their particular offices that come with every advent of the Avatar. It is because in all the Avatar's advents each of the twelve men and two women of the inner Circle hold exactly the same office and function in exactly the same manner that it is said the Avatar always brings with Him the same Circle. As soon as the veil with which the Avatar descends on earth is rent-by the then-living Perfect Master or Masters-and the Avatar realizes His Avatarhood, the twelve men and two women automatically group around the personality of the Avatar to occupy their respective positions in the inner Circle and to function as usual, according to the dictates of the Avatar of the Age.

తిరిగి జన్మించేది ఆంతరీక శిష్యమండలికి చెందిన అవే వైయక్తిక వ్యక్తిత్వాలు కాదు; అవి అవతారుని ప్రతి ఆగమనంలోనూ వచ్చే, నిర్దిష్ట కార్యస్థానాలకు చెందిన వ్యక్తిత్వాలు మాత్రమే. ఎందుకంటే, అవతార ఆగమనాలన్నింటిలోనూ, ఆంతరిక శిష్య మండలికి చెందిన పన్నెండుమంది పురుషులు మరియు ఇద్దరు స్త్రీలలో ప్రతి ఒక్కరూ, కచ్చితంగా ఒకే కార్యాలయాన్ని, విధిని మరియు ఒకే విధంగా నిర్వహిస్తారు. అందుకే, అవతారుడు ప్రతిసారీ ఒకే శిష్యమండలిని తన వెంట తీసుకు వస్తాడు అని చెబుతారు. అవతారుడు భూమి మీదకు దిగివచ్చేటప్పుడు తన మీద వేసుకొన్న ముసుగు, అప్పటి సజీవ సద్గురువు లేదా సద్గురువులచే చించివేయబడగానే, అవతారుడు తన అవతారత్వాన్ని అనుభవపూర్వకంగా తెలుసుకుంటాడు. అప్పుడు, ఈ పన్నెండు మంది పురుషులు మరియు ఇద్దరు స్త్రీలు, ఆంతరీక శిష్య మండలిలో తమ తమ స్తానాలను ఆక్రమించడానికి గాను, మరియు యుగావతారుని ఆదేశాల ప్రకారం యధావిధిగా పనిచేయడానికి గాను, తమంత తాముగా అవతారుని వ్యక్తిత్వం చుట్టూ చేరిపోతారు.

Page_296

Para 296.1

The position of the Avatar in regard to the inner Circle and its function may be compared to a person asleep. As soon as he is made to wake up through some external agency, the individual spontaneously finds that all the fourteen parts of his body (as mentioned before) are already there in their individual roles, ready to function at his slightest wish. Similarly, as soon as the Avatar is made to realize His Avatar- hood through one or two or more of the five Perfect Masters of the time, He also realizes that the fourteen personalities in their characteristic roles of the inner Circle are ready at hand to discharge their duties.

ఆంతరిక శిష్య మండలి మరియు దాని విధికి సంబంధించి అవతార్ యొక్క స్థానాన్ని నిద్రిస్తున్న ఒక వ్యక్తితో పోల్చవచ్చును. ఏదైనా ఒక బాహ్య విధానం ద్వారా అవతారుడు మేల్కొల్పబడిన వెంటనే, ఒక వ్యక్తి తన శరీరంలోని పద్నాలుగు భాగాలు (ఇంతకు ముందు వివరించినట్టుగా) తమ తమ పాత్రలను అప్పటికే ఆక్రమించి ఉన్నాయని మరియు తన 'స్వల్పమైన ఇచ్ఛామాత్రం చేత' అవి పనిచేయడానికి సిద్ధంగా ఉనాయని అప్రయత్నంగానే తెలుసుకుంటాడు. అదే విధంగా, ఆ కాలానికి

చెందిన ఐదుగురు సద్గురువులలో ఒకని చేత గాని లేదా ఇద్దరి చేత గాని లేదా ఎక్కువమంది చేత గాని అవతారుడు తన అవతారత్వాన్ని అనుభవ పూర్వకంగా తెలుసుకొన్న వెంటనే, ఆంతరిక శిష్య మండలి యొక్క విలక్షణ పాత్రలలో పద్నాలుగు మంది వ్యక్తులు, తమ విధులను నిర్వహించడానికి అప్పటికే సిద్ధంగా ఉన్నారని కూడా తెలుసుకుంటాడు.

Para 296.2

To explain in detail why only these fourteen particular personalities hold such positions in every advent of the Avatar would take a volume of explanation. Who can become the fourteen members and how do they become attached to the inner Circle of the Avatar?-these questions would require yet more volumes of explanation. Suffice it to say that each of these fourteen particular personalities, when occupying the office and function of the inner Circle, not only must resemble the characteristic individuality of his or her predecessor in the previous advents of the Avatar but must be exactly similar in all respects. For example, one of the offices of the inner Circle of Jesus Christ was held by Peter. At the "second advent" of the Christ, this particular office must be held by another Peter, who may be named "A" but who has the same qualities of mind and heart and other characteristics as the Peter. The same applies to the offices held by Judas, John, James, and so forth, of the inner Circle in the time of Jesus Christ.

ప్రతి అవతార ఆగమనంలోనూ, ఆ పద్నాలుగు నిర్దిష్ట వ్యక్తిత్వాలు మాత్రమే అటువంటి స్థానాలు ఆక్రమిస్తాయనే విషయాన్ని సవివరంగా చెప్పాలంటే, అది ఒక పెద్ద గ్రంథమే అవుతుంది. 'ఆ పద్నాలుగు మందిలో ఎవరెవరు ఉండగలరు?' మరియు 'వారు అవతారుని ఆంతరిక శిష్య మండలికి ఎలా అనుసంధానం చేయబడతారు?' – ఈ ప్రశ్నలను వివరించడానికి మరింత పెద్ద గ్రంథం అవసరమౌతుంది. అయితే, ఈ మాత్రం చెబితే సరిపోతుంది: నిర్దిష్టమైన ఈ పద్నాలుగు మంది వ్యక్తిత్వాలలో ప్రతీ ఒక్కరూ, ఆంతరీక శిష్య మండలి యొక్క కార్య స్థానాన్ని మరియు విధిని వహించేటప్పుడు, అవతారుని గత రాకలో అతనికి లేదా ఆమెకు పూర్వీకునిగా వ్యవహరించిన వ్యక్తి విలక్షణమైన వ్యక్తిత్వాన్ని పోలి ఉండడమే కాకుండా, అన్ని విషయాలలోనూ కచ్చితంగా అలాగే ఉండాలి. ఉదాహరణకు, జీసస్ క్రీస్తు యొక్క ఆంతరీక శిష్య మండలిలోని కార్యాలయాలలో ఒకటి పీటర్ చేత నిర్వహింపబడింది. క్రీస్తు యొక్క "రెండవ రాక" సమయంలో, ఈ నిర్దిష్ట కార్యాలయాన్ని మరొక పీటర్ నిర్వహించాలి. అతనిని "A" అనే పేరుతో పిలుద్దాం. కాని, అతని మనస్సు, హృదయం, ఇతర లక్షణాలు, పీటర్¬తో సమానంగానే ఉన్నాయి. ఏసు క్రీస్తు కాలంలో ఆంతరిక శిష్య మండలికి చెందిన జూడాస్, జాన్, జేమ్స్ మొదలగువారికి కూడా ఇదే వర్తిస్తుంది.

Para 296.3

All fourteen members of the Avatar's inner Circle realize God by the grace of the Avatar, during the same Avataric period, which is of one hundred years duration after the manifestation of the Avatar on earth.

అవతారుని ఆంతరిక శిష్య మండలిలోని పద్నాలుగు మంది సభ్యులూ, అవతారుని కృప వలన అదే అవతార కాలంలో –అనగా, భూమి మీద అవతారుని ప్రకటీకరణ జరిగిన వంద సంవత్సరాల వ్యవధిలో—భగవదనుభవాన్ని పొందుతారు.

Para 296.4

Regarding the outer Circles of the Avatar, none of the 108 persons in the nine Circles hold any office similar to that held by those of the inner Circle. All of these 108 persons attain God-realization by the grace of the Avatar, but not necessarily during the Avataric period. These 108 persons of the outer Circles have their respective places in the nine Circles in accordance with their past connections with the members of the Circle ahead of them. For example, the members of the second Circle of twelve persons, next to the inner Circle, are grouped around the Avatar in accordance with their past connections with the members of the inner Circle. Similarly, the twelve persons of the third Circle, next to the second Circle, are grouped around the Avatar in accordance with their past connections with the members of the second Circle-and so on, with all the remaining seven Circles.

అవతారుని శిష్యమండలిలోని బాహ్య వలయాలలో ఉండే సభ్యులకు సంబంధించి, తొమ్మిది వలయాలలో ఉండే 108 మంది సభ్యులలో ఏ ఒక్కరూ కూడా అంతరిక శిష్య మండలి సభ్యులచే నిర్వహించబడిన కార్యాలయాన్ని పోలిన ఏ కార్యాలయాన్నీ నిర్వహించరు. ఈ 108 మంది వ్యక్తులూ అవతారుని కృప వలన భగవదనుభవాన్ని పొందుతారు; అయితే అదే అవతార కాలంలోనే తప్పనిసరిగా అది జరగాల్సిన అవసరం లేదు. బాహ్య వలయాలకు చెందిన ఈ 108 మంది వ్యక్తులూ, తమ కంటే ముందు శిష్యమండలిలో ఉన్న వ్యక్తులతో వారికున్న గత సంబంధాలకు అనుగుణంగా, ఇప్పుడు తొమ్మిది బాహ్య వలయాలలోనూ తమ తమ స్థానాలను ఆక్రమించి ఉంటారు. ఉదాహరణకు, అంతరిక శిష్యమండలికి బయట రెండవ వలయంలో ఉన్న పన్నెండు మంది సభ్యులు, అంతరిక శిష్య మండలిలో ఉన్న సభ్యులతో వారికున్న గత సంబంధాలకు అనుగుణంగా అవతారుని చుట్టూ చేరతారు. అదే విధంగా, రెండవ వలయానికి బయట ఉన్న మూడవ వలయంలోని పన్నెండు మంది సభ్యులు, రెండవ వలయంలోని సభ్యులతో వారికున్న గత సంబంధాలకు అనుగుణంగా అవతారుని చుట్టూ చేరతారు. మిగిలిన ఏడు వలయాల విషయంలోనూ కూడా ఇలాగే జరుగుతుంది.

The Travail of the New World Order*

'నూతన ప్రపంచ వ్యవస్థ' యొక్క ఆవిర్భావం కోసం తీవ్రమైన వేదన

*First printed in 1941.-ED.

*1941 లో మొదట ప్రచురింపబడింది. – సంపాదకుడు.

Page_298

Para 298.1

World storm

The world storm that has been gathering momentum is now having its greatest outburst, and in reaching its climax it will work universal disaster. In the struggle for material well-being, all grievances

have assumed fantastic proportions; and the various differences of human interests have been so accentuated that they have precipitated distinctive conflict. Humanity has failed to solve its individual and social problems, and the evidence for this failure is very clear. The incapacity of people to deal with their problems constructively and creatively reveals a tragic deficiency in the right understanding of the basic nature of man and the true purpose of life.

ప్రపంచం ఎదుర్కొంటున్న తుఫాన్

క్రమంగా ఊపందుకొంటున్న ప్రపంచ తుఫాన్ ఇప్పుడు అత్యంత తీవ్రంగా విరుచుకుపడింది. పరాకాష్టకు చేరుకునే క్రమంలో అది విశ్వవ్యాపకమైన విపత్తును సంభవింపజేస్తుంది. భౌతికమైన శ్రేయస్సు కోసం సాగే పోరాటంలో, వేదనలన్నీ విపరీతమైన స్థాయిలకు చేరుకున్నాయి; అంతేకాకుండా, మానవ ప్రయోజనాలలో ఉండే అనేక వ్యత్యాసాలు ఎంత తీవ్రమయ్యాయంటే, అవి వేర్వేరు సంఘర్షణలను ప్రేరేపించాయి. మానవజాతి, తన వ్యక్తిగతమైన మరియు సామాజికమైన సమస్యలను పరిష్కరించడంలో విఫలమయ్యింది. ఈ వైఫల్యానికి సాక్ష్యం చాలా స్పష్టంగా ఉంది. తమ సమస్యలను నిర్మాణాత్మకంగాను మరియు సృజనాత్మకంగాను పరిష్కరించడంలో మానవుని అసమర్థత ఒక విషయాన్ని వెల్లడి చేస్తుంది. అదేమిటంటే, 'మానవుని ప్రాథమిక స్వభావాన్ని మరియు జీవితం యొక్క నిజ ప్రయోజనాన్ని' అవగాహన చేసుకోవడంలో ప్రజలు దారుణంగా విఫలమయ్యారు అని.

Para 298.2

Conflict between forces of light and darkness

The world is witnessing an acute conflict between the forces of light and the forces of darkness. On the one hand, there are selfish persons, who seek their happiness blindly through lust for power, unbridled greed, and unrelieved hatred. Ignorant of the real purpose of life, they have sunk to the lowest level of civilization. They bury their higher selves in the wreckage of crumbling forms that linger on from the dead past. Bound by material interests and limited conceptions, they are forgetful of their divine destiny. They have lost their way, and their hearts are torn by the ravages of hate and rancor. On the other hand, there are persons who unveil their inherent higher selves, through the endurance of pain and deprivation and through noble acts of bravery and self-sacrifice. The present war is teaching man to be brave, to be able to suffer, to understand, and to sacrifice.

వెలుగును ప్రసాదించే శక్తులకు మరియు చీకటిలోనికి నెట్టివేసే శక్తులకు మధ్య సంఘర్షణ

వెలుగును ప్రసాదించే శక్తులకు మరియు చీకటిలోనికి నెట్టివేసే శక్తులకు మధ్య తీవ్రమైన సంఘర్షణను ఇప్పుడు ప్రపంచం చూస్తూ ఉంది. ఒక ప్రక్క, 'అధికార కాంక్ష, అదుపులేని దురాశ, ఉపశమనమెరుగని ద్వేషం' ద్వారా తమ ఆనందాన్ని గుడ్డిగా కోరుకొనే స్వార్థపరులున్నారు. జీవితం యొక్క నిజ ప్రయోజనం తెలియకపోవడం వలన, వారు నాగరికత యొక్క అట్టడుగు స్థాయికి దిగజారిపోయారు. వారు మృతప్రాయమైన గతానికి చెందిన 'కూలిపోతున్న తంతుల' శిధిలాలలో తమ 'ఉన్నతమైన నేను' లను పాతిపెట్టారు. భౌతికపరమైన ప్రయోజనాలు మరియు పరిమితమైన భావనలలో బంధింపబడి ఉన్న కారణంగా, మానవులు తమ దైవీ భవితవ్యాన్ని మరచిపోయారు. వారు దారి తప్పిపోయారు. వారి హృదయాలు ద్వేషం చేత మరియు వైరం చేత ధ్వంసం చేయబడి చిద్రం అయ్యాయి. మరొక ప్రక్క, 'బాధను, లేమిని సహనంతో భరించడం ద్వారాను మరియు ధైర్య

సాహసాలు, ఆత్మ బలిదానం ద్వారాను' స్వాభావికమైన తమ ఉన్నతమైన నేనులను ఆవిష్కరింపజేసుకొనే వారున్నారు. అయితే, 'ధైర్యంగా ఉండడమెలాగో, బాధలను భరించడమెలాగో, అవగాహన చేసుకోవడమెలాగో, త్యాగం చేయడమెలాగో' ప్రస్తుత యుద్ధం మానవునికి నేర్పుతూ ఉంది.

Page_299

Para 299.1

Cure for selfishness needed

The disease of selfishness in mankind will need a cure that is not only universal in its application but drastic in nature. Selfishness is so deep-rooted that it can be eradicated only if it is attacked from all sides. Real peace and happiness will dawn spontaneously when there is a purging of selfishness. The peace and happiness that come from self-giving love are permanent. Even the worst sinners can become great saints if they have the courage and sincerity to invite a drastic and complete change of heart.

స్వార్ధపరత్వానికి విరుగుడు అవసరం

మానవునిలో ఉండే స్వార్ధపరత్వం అనే వ్యాధికి సార్వత్రికంగా వినియోగింపబడేది మాత్రమే కాకుండా, సమూలంగా పనిచేసే స్వభావం కలిగిన విరుగుడు యొక్క అవసరం ఉంది. స్వార్ధపరత్వం ఎంత లోతుగా పాతుకుపోయి ఉంటుందంటే, అన్నివైపులనుండి దాడి చేసినప్పుడే దానిని నిర్మూలించడం సాధ్యం. స్వార్ధపరత్వాన్ని పూర్తిగా వదిలించుకున్నప్పుడే, నిజమైన శాంతి మరియు ఆనందం ఉదయిస్తాయి. 'తనను తాను త్యాగం చేసుకునే ప్రేమ' నుండి పుట్టే శాంతి మరియు ఆనందం శాశ్వతంగా ఉంటాయి. హృదయాన్ని సమూలంగాను మరియు పూర్తిగాను మార్చుకొనే ధైర్యం, చిత్తశుద్ధి గనుక ఉన్నట్లయితే, అత్యంత ఘోరమైన పాపులు సైతం గొప్ప సంతులు కాగలరు.

Para 299.2

Man will be sick of wanting and sick of fighting out of hatred

The present chaos and destruction will engulf the whole world, but in the future this will be followed by a very long period in which there shall be no war. The passing sufferings and miseries of our times will be worth enduring for the sake of the long period of happiness that is to follow eventually. What will 'the present chaos lead to? How will it all end? It can only end in one way: Mankind will become sick of it all. Greed and hatred will reach such intensity that everyone will become weary of them. The way out of the deadlock will be found through selflessness. The only alternative that can bring a solution will be to stop hating and to love, to stop wanting and to give, to stop dominating and to serve.

మానవుడు కోరికలు కోరి కోరి, ద్వేషం కారణంగా తగవులు ఆడి, ఆడి విసుగెత్తి పోతాడు

ప్రస్తుత గందరగోళం మరియు విధ్వంసం మొత్తం ప్రపంచాన్ని చుట్టుముడతాయి. కాని, భవిష్యత్తులో, దీని తరువాత చాలా కాలం పాటు యుద్ధం రాదు. అంతిమంగా నెలకొని, సుదీర్ఘ కాలం పాటు కొనసాగే సంతోష సమయాల కోసం, ప్రస్తుత కాలంలో వచ్చిపోయే(తాత్కాలికమైన) బాధలు మరియు కష్టాలు భరించ తగినవే కదా! ఈ ప్రస్తుత గందరగోళం ఎక్కడికి దారి

తీస్తుంది? అది ఎలా ముగుస్తుంది? అది ఒక విధంగా మాత్రమే ముగుస్తుంది. పదే పదే గందరగోళాన్ని ఎదుర్కోవలసి రావడంతో మానవుడు విసుగెత్తి పోవడం ద్వారా మాత్రమే అది ముగుస్తుంది. మానవుడు కోరికలు కోరి కోరి వాటితో విసుగెత్తి పోతాడు. అలాగే, ద్వేషం కారణంగా తగవులు ఆడి, ఆడి విసుగెత్తి పోతాడు. దురాశ, ద్వేషం కూడా ఎంత తీవ్రమైన స్థాయికి చేరతాయంటే, వాటిపట్ల అందరూ విసుగెత్తి పోతారు. ఆ ప్రతిష్ఠంభన నుండి బయట పడే మార్గం నిస్వార్థత ద్వారానే కనుగొనబడుతుంది. 'ఇతరులను ద్వేషించడం మాని వారిని ప్రేమించడం, కోరికలు కోరడం మాని ఇతరులకు ఇవ్వడం, ఇతరుల మీద ఆధిపత్యం చేయడం మాని వారిని సేవించడం'- ఇదొక్కటే సమస్యను పరిష్కరించగల ఏకైక ప్రత్యామ్నాయం.

Para 299.3

Suffering generates understanding

Great suffering awakens great understanding. Supreme suffering fulfills its purpose and yields its true significance when it awakens an exhausted humanity and stirs within it a genuine longing for real understanding. Unprecedented suffering leads to unprecedented spiritual growth. It contributes to the construction of life on the unshakable foundation of the Truth. It is now high time that universal suffering should hasten humanity to the turning point in its spiritual history. It is now high time that the very agonies of our times should become a medium for bringing a real understanding to human relationships. It is now high time for humanity to face squarely the true causes of the catastrophe that has overtaken it. It is now high time to seek a new experience of Reality. To know that life is real and eternal is to inherit unfading bliss. It is time that man had this realization by being unified with his own Self.

బాధ అవగాహనను కలిగిస్తుంది

గొప్ప బాధ గొప్ప అవగాహనను మేల్కొల్పుతుంది. అలిసిపోయిన మానవాళిని మేల్కొల్పి, నిజ అవగాహన కోసం దానిలో అచ్చమైన తపనను రేకెత్తించినప్పుడు, సర్వోత్కృష్టమైన బాధ తన ప్రయోజనాన్ని నెరవేరుస్తుంది మరియు తన నిజ ప్రాముఖ్యతను సాఫల్యం చేస్తుంది. కనీ వినీ ఎరుగని బాధ 'కనీ వినీ ఎరుగని' ఆధ్యాత్మిక పురోగమనానికి దారి తీస్తుంది. సత్యం అనే దృఢమైన పునాది మీద జీవితం నిర్మింపబడడానికి అది దోహదపడుతుంది. విశ్వాత్మక బాధ, మానవాళిని దాని ఆధ్యాత్మిక చరిత్రలో మలుపు వద్దకు చేరుకొనే ప్రయత్నాన్ని వేగవంతం చేసేలా దోహదపడడానికి ఇది తగిన సమయం(ఇక ఆలశ్యం చేయడానికి వీలు లేదు). మానవ సంబంధాల పట్ల నిజమైన అవగాహనను కలిగించడానికి మనం ఇప్పుడు అనుభవిస్తున్న బాధలే ఒక మాధ్యమంగా వ్యవహరించడానికి తగిన సమయం ఇది (ఇక ఆలశ్యం చేయడానికి వీలు లేదు). మానవాళి, తాను ఏ దుర్గతి యొక్క అధీనంలోకి కూరుకుపోయిందో దానిని కచ్చితంగా అవగాహన చేసుకోడానికి అనువైన సమయం కూడా ఇదే(ఇక ఆలశ్యం చేయడానికి వీలు లేదు). సత్యం యొక్క ఒక క్రొత్త అనుభవాన్ని అన్వేషించడానికి తగిన సమయం ఇదే(ఇక ఆలశ్యం చేయడానికి వీలు లేదు). జీవితమే సత్యమైనది మరియు శాశ్వతమైనది అని తెలుసుకోవడం అంటే, ఎప్పటికీ వాడిపోని దివ్యానందాన్ని వారసత్వంగా పొందడమే. మానవుడు తన స్వీయ స్వస్వరూపంతో ఏకత్వం సాధించి ఈ అనుభవాన్ని పొందవలసిన సమయం ఇదే (ఇక ఆలశ్యం చేయడానికి వీలు లేదు).

Para 300.1

Affirmation of Truth

Through unification with the higher Self, man perceives the infinite Self in all selves. He becomes free by outgrowing and discarding the limitations of the ego-life. The individual soul has to realize with full consciousness its identity with the universal Soul. Man shall reorient life in the light of this ancient Truth and will readjust his attitude toward his neighbours in everyday life. To perceive the spiritual value of oneness is to promote real unity and cooperation. Brotherhood then becomes a spontaneous outcome of true perception. The new life that is based upon spiritual understanding is an affirmation of the Truth. It is not something that belongs to utopia but is completely practical. Now that humanity is thrown into the fire of bloody conflicts, through immense anguish it is experiencing the utter instability and futility of a life based upon purely material conceptions. The hour is near when man in his eager longing for real happiness will seek its true source.

సత్యాన్ని ధృవీకరించడం

మానవుడు, ఉన్నతమైన నేనుతో ఐక్యం అవ్వడం ద్వారా 'అనంతమైన నేను'ను అందరిలోనూ చూడగలడు. అహం - భరితమైన జీవితం యొక్క పరిమితులను వదిలించుకోవడం ద్వారాను మరియు విస్మరించడం ద్వారాను అతడు స్వేచ్ఛను పొందుతాడు. వైయక్తిక ఆత్మ, విశ్వాత్మతో తన తాదాత్మ్యతను పూర్తి ఎరుకతో పొందాల్సి ఉంటుంది. ఈ సనాతన సత్యం యొక్క వెలుగులో మానవుడు తన జీవితానికి దిశా నిర్దేశం చేసుకోవాలి, మరియు దైనందిన జీవితంలో తన పొరుగువారి పట్ల తన దృక్పథాన్ని సరిదిద్దుకోవాలి. 'ఏకత్వం యొక్క ఆధ్యాత్మిక విలువను గ్రహించడమే' నిజమైన ఐక్యతను మరియు సహకారాన్ని ప్రోత్సహించడం అవుతుంది. అప్పుడు సోదరభావం అనేది నిజమైన అవగాహన యొక్క అప్రయత్న ఫలితమే అవుతుంది. అలా ఆధ్యాత్మిక అవగాహన మీద ఆధారపడిన క్రొత్త జీవితమే సత్యం యొక్క ధృవీకరణ (ప్రకటీకరణయే) అవుతుంది. అది ఊహాజనిత లోకానికి చెందినది కాదు, పూర్తిగా ఆచరణాత్మకమైనదే. ఇప్పుడు, మానవాళి రక్తపాతంతో కూడిన సంఘర్షణలు అనే అగ్నిలో దహింపబడుతూ ఉంది; కనుక భౌతిక భావనల మీద ఆధారపడిన జీవితం యొక్క పూర్తి అస్థిరతను మరియు వ్యర్థతను 'తీవ్రమైన వేదన ద్వారా' అనుభవిస్తూనే ఉంది. యదార్థమైన ఆనందం కోసం తపనతో ఎదురుచూసే మానవుడు దాని నిజ మూలాన్ని అన్వేషించే రోజు దగ్గరలోనే ఉంది.

Para 300.2

Inherit divine love through the God-Man

The time is also ripe when humanity will ardently seek to contact the embodiment of Truth in the form of the God-Man (Avatar), through whom it can be inspired and lifted into spiritual understanding. It will accept the guidance that comes from divine authority. Only the outpouring of divine love can bring about spiritual awakening. In this critical time of universal suffering, humanity is becoming ready to turn toward its higher Self and to fulfill the will of God. Divine love will perform the supreme miracle of bringing God into the hearts of man and of getting him established in lasting and true happiness. It will satisfy the greatest need and longing of mankind. Divine love will make people selfless and helpful in their mutual relationships, and it will bring about the ultimate solution of all problems. The new

brotherhood on earth shall be a fulfilled fact, and nations will be united in the fraternity of Love and Truth.

దైవీ-మానవుని ద్వారా దైవీ ప్రేమను వారసత్వంగా పొందండి

దైవీ మానవుని (అవతారుని) రూపంలో ఉన్న మూర్తీభవించిన సత్యంతో సాంగత్యాన్ని తీవ్రంగా కోరుకునే సమయం కూడా పరిపక్వం అయ్యింది. ఎందుకంటే, అతని సాంగత్యం ద్వారానే మానవాళి ఆధ్యాత్మిక అవగాహన పట్ల స్ఫూర్తిని పొందవచ్చును; మరియు దాని (ఆధ్యాత్మిక అవగాహన) లోనికి ఉద్ధరింపబడుతుంది కూడా. మానవాళి దైవీ అధికారం నుండి వచ్చే మార్గదర్శకత్వాన్ని అంగీకరిస్తుంది. పెల్లుబికి వచ్చే 'దైవీ ప్రేమ' యొక్క ప్రవాహం మాత్రమే ఆద్యాత్మిక జాగృతిని సుసాధ్యం చేయగలదు. విశ్వవ్యాపకమైన బాధలతో కూడిన ఈ క్లిష్ట సమయంలో, మానవాళి తన ఉన్నతమైన నేను వైపుకు తన ముఖం త్రిప్పడానికి మరియు దైవ సంకల్పాన్ని నెరవేర్చడానికి సంసిద్ధమౌతూ ఉంది. దైవీ ప్రేమ, 'మానవుని హృదయంలోనికి భగవంతుణ్ణి తీసుకు రావడం' మరియు 'శాశ్వతమైన, నిజమైన ఆనందంలో మానవుణ్ణి సుస్థాపితం చేయడం' అనే అత్యున్నత అద్భుతాన్ని చేస్తుంది. అది మానవాళి యొక్క అత్యున్నత అవసరాన్ని మరియు తపనను సంతృప్తి పరుస్తుంది. దైవీ ప్రేమ, ప్రజలను నిస్వార్ధపరులుగా తీర్చి దిద్దుతుంది. అలాగే, పరస్పర సంబంధాలలో ఒకరికొకరు సహాయం చేసుకొనేలా ప్రోత్సహిస్తుంది. అది అన్ని సమస్యలకు అంతిమ పరిష్కారాన్ని తెస్తుంది. 'ఈ భూమి మీద నూతన సోదరత్వం' అనేది నెరవేరిన ఒక వాస్తవం అవుతుంది, మరియు 'ప్రేమ మరియు సత్యం' అనే సౌభ్రాతృత్వ భావంలో దేశాలు సమైక్యంగా ఉంటాయి.

Para 300.3

My existence is for this Love and this Truth. To suffering humanity I say:
Have hope. I have come to help you in surrendering yourselves to the cause of God and in accepting His grace of Love and Truth. I have come to help you in winning the one victory of all victories-to win your Self.

ఈ ప్రేమ మరియు ఈ సత్యం కోసమే నేను ఉన్నాను. బాధలలో ప్రుగ్గుతున్న మానవాళికి నేను ఇలా చెబుతున్నాను:

ఆశ కలిగి ఉండండి. 'భగవంతుని కార్యానికి మిమ్మల్ని మీరు సర్వార్పణ చేసుకోవడంలోను' మరియు 'ప్రేమ, సత్యం అనే ఆయన కృపను పొందడంలోను' మీకు సహాయం చేయడానికే నేను వచ్చాను. విజయాలకెల్ల విజయమైన ఒకే విజయాన్ని అనగా, మిమ్మల్ని మీరు గెలవడాన్ని, సాధించడంలో మీకు సహాయం చేయడానికే నేను వచ్చాను.

Reincarnation and Karma: Part I

పునర్జన్మ-కర్మ: భాగం I

The Significance of Death

మరణం యొక్క ప్రాముఖ్యత

Para 301.1

Identification of soul with gross body

The worldly person completely identifies life with the manifestations and activities of the gross body. For him, therefore, the beginning and the end of bodily existence are also the beginning and the end of the individualized soul. All his experience seems to testify to the transitoriness of the physical body; and he has often witnessed the disintegration of physical bodies that were once vibrant with life. Hence he is naturally impelled to believe that life is coterminous with bodily existence.

స్థూల శరీరంతో ఆత్మ తాదాత్మ్యం చెందడం

ప్రపంచానికి సంబంధించిన వ్యక్తి, స్థూల శరీరం యొక్క వ్యక్తీకరణలతోనూ మరియు దాని కార్యకలాపాలతోనూ పూర్తిగా తాదాత్మ్యం చెందుతాడు. కనుక, అతనికి సంబంధించి 'శారీరక అస్తిత్వం యొక్క ప్రారంభం మరియు ముగింపు, వ్యక్తిప్రత్యేకం కావించబడిన ఆత్మ యొక్క ప్రారంభం మరియు ముగింపు' కూడా అవుతాయి. జీవితంలో అతడు పొందే అనుభవమంతా, భౌతిక శరీరం యొక్క తాత్కాలికతకు సాక్ష్యంగా నిలుస్తుంది అనిపిస్తుంది. ఒకప్పుడు జీపం ఉట్టిపడే భౌతిక శరీరాలు విచ్ఛిన్నమైపోవడాన్ని అతడు తరచూ చూస్తుంటాడు. కనుక, శారీరక అస్తిత్వంతో పాటు జీవితం కూడా ముగిసిపోతుందని అతడు సహజంగానే నమ్ముతాడు.

Para 301.2

Death as background of life

As the worldly individual considers death to be the cessation of life, he gives great importance to it. There are few, however, who contemplate death for prolonged periods. And in spite of the fact that most persons are completely engrossed in their worldly pursuits, they are impressed by the incident of death when confronted by it. For most people the earthly scene of life has, as its background, the inevitable and irresistible fact of death- which imperceptively enters into their greatest triumphs and achievements, their keenest pleasures and rejoicing.

జీవితానికి పూర్వరంగంగా మరణం

ప్రపంచానికి సంబంధించిన వ్యక్తి మరణాన్ని 'జీవితం యొక్క ముగింపుగా' భావిస్తాడు కనుక, దానికి అతడు ఎక్కువ ప్రాధాన్యతనిస్తాడు. అయితే, మరణం గురించి సుదీర్ఘ సమయం పాటు ఆలోచించేవారు చాలా తక్కువ మందే ఉంటారు. ఎక్కువ మంది ప్రజలు తమ ప్రాపంచిక ప్రయత్నాలలో పూర్తిగా నిమగ్నమై ఉన్నప్పటికీ, మరణం అనే సంఘటన వారికి ఎదురైనప్పుడు, దాని పట్ల వారు తీవ్రంగా ప్రభావితులౌతారు. చాలామంది విషయంలో, భూమి మీద అనుభవంలోకి వచ్చే జీవిత దృశ్యం, అనివార్యమైన మరియు తిరుగులేనిదైన మరణాన్ని పూర్వరంగంగా కలిగి ఉంటుంది. ఈ మరణమే ప్రజల గొప్ప విజయాలలోనికి మరియు సంతోషాలలోనికి అవ్యక్తంగా ప్రవేశిస్తుంది.

Para 301.3

Apart from being the general background to the scene of life, death also assumes an accentuated and overwhelming importance among the variegated incidents of life. Death falls among those happenings that are most dreaded and lamented. People, in malice or anger, try to inflict death upon each other as the last penalty or the worst revenge, or they rely upon it as the surest way of removing aggression or interference by others. People also invite death upon themselves as the token of supreme self-sacrifice; and at times they seek it with the false hope of putting an end to all the worldly worries and problems they are unable to face or solve. Thus, in the minds of most persons, death assumes an accentuated and overwhelming importance.

మరణం, జీవిత దృశ్యానికి సాధారణ పూర్వరంగంగా ఉండడం మాత్రమే కాకుండా, జీవితంలోని చిత్ర విచిత్రమైన సంఘటనలలో అతి ఉన్నతమైన మరియు అధికమైన ప్రాముఖ్యతను సంతరించుకొంటుంది. అత్యంత భయాన్ని గొలిపే మరియు అత్యంత దయనీయమైన దుఃఖాన్ని కలిగించే సంఘటనలలో మరణం ఒకటి. ద్వేషంతోనో లేదా కోపంతోనో ప్రజలు ఒక ఆఖరి శిక్షగా లేదా అత్యంత దుష్టమైన ప్రతీకారంగా మరణాన్ని ఒకరి మీద ఒకరు విధించుకుంటారు. అంతేకాకుండా, ఇతరుల దురాక్రమణను లేదా జోక్యాన్ని తొలగించడానికి కచ్చితమైన ఒక మార్గంగా మరణంపై ప్రజలు ఆధారపడతారు. ప్రజలు సర్వోన్నతమైన ఆత్మ-త్యాగానికి చిహ్నంగా తమమీద తామే మరణాన్ని ఆహ్వానించుకుంటారు కూడా. కొన్నిసార్లు, తాము ఎదుర్కొలేని లేదా పరిష్కరించలేని అన్ని ప్రాపంచిక ఆందోళనలను అంతం చేయాలనే పొరపాటు ఆశతో మరణాన్ని కోరుకొంటారు. ఆ విధంగా, చాలామంది వ్యక్తుల మనస్సులలో, మరణం అనేది ఒక గొప్ప ప్రాముఖ్యతను సంతరించుకుంటుంది.

Page_302

Para 302.1

Continuity of life

The overwhelming importance of death is derived from man's attachment to particular forms. But death loses much of its sting and importance, even for the worldly, if one takes a broader view of the course of life. In spite of their transitoriness, there is an unbroken continuity of life through these forms-old ones being discarded and new ones being created for habitation and expression. The recurring incidence of death is matched by the recurring incidence of birth. Old generations are replaced by new ones; life is reborn in new forms, incessantly renewing and refreshing itself. The streams of life, with their ancient origin, are ever advancing onward through the forms that come and go like the waves of the ocean.

జీవితం యొక్క కొనసాగింపు

మరణానికున్న అధికమైన ప్రాముఖ్యత, నిర్దిష్ట రూపాలకు మానవుడు అంటిపెట్టుకుని ఉండడం నుండే పుడుతుంది. కాని, జీవిత గమనాన్ని విశాలమైన దృక్పథంతో గనుక పరిశీలించినట్లయితే, ప్రాపంచికంగా చూసినా సరే, మరణం కలిగించే బాధ మరియు మరణం యొక్క ప్రాముఖ్యత చాలావరకు తగ్గుతుంది. రూపాలలో తాత్కాలికత ఉన్నప్పటికీ, నివాసం కోసం మరియు వ్యక్తీకరణ కోసం పాత రూపాలను విడిచిపెట్టడం మరియు క్రొత్త రూపాలను సృష్టించుకోవడం ద్వారా జీవితం అవిచ్ఛిన్నంగానే

కొనసాగుతుంది. మరణం యొక్క పునరావృతమయ్యే ఘటనలు, పుట్టుక యొక్క పునరావృతమయ్యే ఘటనల చేత సమతూకం చేయబడతాయి. పాత తరాల స్థానంలోకి క్రొత్త తరాలు వచ్చి చేరతాయి. జీవితం నిరంతరం తనను తాను పునరుద్ధరించుకుంటూ, క్రొత్త రూపాల ద్వారా పునర్జన్మను పొందుతుంది. పురాతన మూలం నుండి ప్రారంభమైన జీవన స్రవంతులు (ప్రవాహాలు), సముద్ర కెరటాల వలె వస్తూ పోతూ ఉండే రూపాల ద్వారా ముందుకు సాగుతుంటాయి.

Para 302.2

Attachment to specific forms

So, even within the limits of experience of the worldly, there is much that should mitigate morbid thoughts of death as being an irreparable loss. A sane attitude toward death is possible only if life is considered impersonally and without any attachment to particular forms. This the worldly person finds difficult because of his entanglement with specific forms. For him one form is not as good as another. The form he identifies himself with is by far the most important. The general preservation and advancement of the stream of life has for him no special interest. What the worldly individual craves is a continuation of his own form and other particular forms with which he is entangled. His heart cannot reconcile itself to his intellect. With the vanishing of the forms that have been dear to him, he becomes a victim of unending sorrow-though life as a whole may have replaced elsewhere the lost forms with new ones.

నిర్దిష్ట రూపాలకు అంటిపెట్టుకుని ఉండడం

కనుక, ప్రాపంచిక అనుభవం యొక్క పరిమితులలోపల సైతం, 'మరణం కోలుకోలేని ఒక నష్టం' అనే అనారోగ్య ఆలోచనలను తగ్గించడానికి ఎంతో అవకాశం ఉంది. జీవితం గనుక వ్యక్తిసంబంధం కానిదిగా పరిగణింపబడినట్లయితే, మరియు నిర్దిష్ట రూపాలతో ముడిపడి ఉండనిదిగా పరిగణింపబడినట్లయితే, మరణం పట్ల తెలివైన దృక్పథం సాధ్యమౌతుంది. ప్రపంచానికి సంబంధించిన వ్యక్తి, నిర్దిష్టమైన రూపాలతో ముడిపడి ఉంటాడు కాబట్టి, అతనికి ఇది కష్టమైనదిగా పరిణమిస్తుంది. అతనికి సంబంధించి, ఒకరూపం మరొక రూపం కాదు (ఒక రూపం వేరు, మరొక రూపం వేరు.). అతనికి సంబంధించినంతవరకు, అతడు ఏ రూపంతో అయితే తాదాత్మ్యం చెందుతాడో ఆ రూపమే అతనికి అత్యంత ముఖ్యమైనది. జీవన స్రవంతి యొక్క సాధారణ సంరక్షణ మరియు పురోగతి పట్ల అతనికి ప్రత్యేకమైన ఆసక్తి ఉండదు. ప్రపంచానికి సంబంధించిన వ్యక్తి, తన సొంత రూపం మరియు అతడు అంటిపెట్టుకొని ఉన్న ఇతర నిర్దిష్ట రూపాలు కొనసాగాలని కోరుకుంటాడు. అతని హృదయం అతని బుద్ధితో సమన్వయం చేసుకోలేదు. తనకు ప్రియమైన రూపాలు అదృశ్యం కావడంతో అతడు అంతులేని దుఃఖానికి గురవుతాడు. అయితే, జీవితం మొత్తం మీద కోల్పోయిన రూపాల స్థానం, క్రొత్తరూపాలచే మరొక ప్రదేశంలో భర్తీ చేయబడవచ్చును.

Para 302.3

The sorrow of death, on closer analysis, turns out to be rooted in selfishness. The person who loses his beloved may know intellectually that life as a whole has elsewhere compensated for the loss; but his only feeling is, What is that to me? When one looks at it from one's own personal point of view,

death becomes a cause of unending sorrow. From the point of view of life in general, it is an episode of minor importance.

మరణ దుఃఖాన్ని నిశితంగా విశ్లేషించినప్పుడు, దాని వేళ్ళు స్వార్థంలో పాతుకుని ఉన్నట్టు వెల్లడి అవుతుంది. తన ప్రియతముణ్ణి కోల్పోయిన వ్యక్తి, మొత్తం జీవితంలో తనకు కలిగిన నష్టం వేరొకచోట భర్తీ చేయబడిందని మేధోపరంగా తెలుసుకోవచ్చును. అయితే, అతని ఏకైక భావన ఏమిటంటే, 'అయితే నాకేంటి?' ఒక వ్యక్తి యొక్క వ్యక్తిగత కోణం నుండి చూసినప్పుడు, మరణం అంతులేని దుఃఖానికి కారణమౌతుంది. అయితే, జీవితం యొక్క సాధారణ దృష్టి కోణం నుండి చూసినప్పుడు, మరణం స్వల్ప ప్రాముఖ్యత కలిగిన ఒక సంఘటనయే అవుతుంది.

Page_303

Para 303.1

Problems of impersonal intellect

Impersonal considerations go a long way to fortify the mind against the personal sorrow caused by death. But they do not by themselves solve the wider problems that confound even the impersonal intellect of man when he considers some of the implications of death within the limits of his ordinary experience. If death is regarded as the final annihilation of individual existence, there seems to be an irreparable loss to the universe. Each individual may be in a position to give to the universe something so unique that no one else can exactly replace it. Further, in most cases there is the cutting short of an earthly career long before the attainment of spiritual Perfection by the individual. All his struggles toward the ideal, all his endeavor and enthusiasm for the great, the good, and the beautiful, and all his aspirations for things divine and eternal seem to end in the vast nothingness created by death.

'వ్యక్తి సంబంధం లేని మేధస్సు' సృష్టించే సమస్యలు

మరణం వలన కలిగే వ్యక్తిగత దుఃఖాన్ని తట్టుకొనేలా మనస్సును బలపరచడానికి గాను వ్యక్తిసంబంధంలేని పరిశీలనలు ఎంతగానో దోహదపడతాయి. అయితే, మానవుడు తన సాధారణ అనుభవం యొక్క పరిమితులలో ఉంటూ, మరణం కలిగించే కొన్ని చిక్కులను పరిశీలించేటప్పుడు, వ్యక్తిసంబంధంలేని మేధస్సుకు ఎదురయ్యే విస్తృతమైన సమస్యలను, మానవుని వ్యక్తిసంబంధంలేని పరిశీలనలు వాటంతట అవి పరిష్కరించలేవు. మరణం గనుక వైయక్తిక అస్తిత్వం యొక్క అంతిమ ముగింపుగా పరిగణిస్తే, ఈ విశ్వానికి ఒక కోలుకోలేని నష్టం కలుగుతుంది అనిపిస్తుంది. ప్రతివ్యక్తి, ఈ విశ్వానికి ఏ ఇతర వ్యక్తీ కచ్చితంగా భర్తీ చేయలేని ఒక అద్వితీయమైన విషయాన్ని ఇచ్చే పరిస్థితిలో ఉండవచ్చును. అంతేకాకుండా, చాలా సందర్భాలలో, వ్యక్తి ఆధ్యాత్మిక పరిపూర్ణతను సాధించడానికి చాలా ముందుగానే ఈ భూమి మీద గడిపే జీవితం అర్ధంతరంగా అంతమైపోతుంది. ఆదర్శం సాధించడానికి అతడు చేసే పోరాటాలు, మరియు గొప్పవాటి కోసం, మంచివాటి కోసం మరియు అందమైన వాటి కోసం అతడు చేసే యావత్ కృషి, అలాగే దైవీ విషయాలపట్ల మరియు శాశ్వతమైన విషయాల పట్ల అతని ఆకాంక్షలు—— ఇవన్నీ మరణం సృష్టించే విస్తారమైన శూన్యత్వంలో ముగిసిపోతాయి.

Para 303.2

Conflict between intellect and intuition

The implications in assuming death to be the termination of individual existence run counter to the ineradicable expectations based upon rationalized intuition. A conflict usually arises between the claims of intuition and the conclusions of impure intellect, which assumes death to be the termination of individual existence. Such conflict is often a beginning of pure thinking, which immediately seriously challenges the usually accepted belief that death is the real termination of individual existence. Death as an extinction of life can never be wholly acceptable to the spiritual aspirations of man. Therefore, belief in the immortality of the individualized soul is often accepted by the human mind without much resistance, even in the absence of direct supersensible knowledge about the existence of life after death.

మేధస్సుకు మరియు అంతరాత్మ ప్రబోధానికి మధ్య సంఘర్షణ

మరణం అనేది వైయక్తిక ఆస్తిత్వానికి ముగింపు అని భావించడం వలన ఏర్పడే చిక్కులు, హేతుబద్ధమైన అంతరాత్మ ప్రబోధం ఆధారంగా ఏర్పడే 'నిర్మూలింపసాధ్యం కాని అంచనాలకు' విరుద్ధంగా నడుస్తాయి. సాధారణంగా, ఆత్మప్రబోధం యొక్క వాదనకు మరియు 'మరణం వ్యక్తిగత అస్తిత్వాన్ని అంతం చేస్తుంది' అని భావించే కలుషిత మేధస్సు యొక్క అభిప్రాయాలకు మధ్య సంఘర్షణ తలెత్తుతుంది. అటువంటి సంఘర్షణ తరచూ 'స్వచ్ఛమైన ఆలోచనకు' ఆరంభం అవుతుంది. అటువంటి ఆలోచన, 'మరణం వ్యక్తిగత ఆస్తిత్వానికి నిజమైన ముగింపు' అనే సాధారణ నమ్మకాన్ని వెంటనే మరియు తీవ్రంగా సవాలు చేస్తుంది. 'మరణం జీవితానికి ఒక ముగింపు' అనే భావాన్ని, మానవుని ఆధ్యాత్మిక ఆకాంక్షలు ఎప్పటికీ పూర్తిగా ఆమోదించవు. కనుక, వ్యక్తిప్రత్యేకం కావించబడిన ఆత్మ యొక్క అమరత్వంలో నమ్మకాన్ని, ప్రత్యక్ష సర్వోత్కృష్ట జ్ఞానం లేకపోయినప్పటికీ, పెద్ద ప్రతిఘటన లేకుండానే మానవ మనస్సు తరచు అంగీకరిస్తుంది.

Para 303.3

Those who know from personal experience the immortality of the soul to be true are few. Supersensible knowledge of the existence of life after death is inaccessible to the vast majority of persons. For them, immortality must remain an agreeable and acceptable belief but nothing more. It becomes a part of personal knowledge for those who, through their interest in the occult, have built up means of communication with "other worlds"; or those whose special circumstances have resulted in their personally experiencing the appearance or intervention of departed spirits; or those who, through their spiritual advancement, have automatically unfolded certain latent perceptual capacities of the inner vehicles of consciousness.

'ఆత్మ యొక్క అమరత్వం నిజమే' అని వ్యక్తిగత అనుభవం ద్వారా తెలిసుకున్న వారు చాలా తక్కువమందే ఉంటారు. మరణానంతర జీవితం ఉంటుందనే సర్వోత్కృష్ట జ్ఞానం అధికశాతం వ్యక్తులకు అందుబాటులో ఉండదు. వారికి సంబంధించి, అమరత్వం అనేది ఆమోదయోగ్యమైన, అంగీకారయోగ్యమైన ఒక నమ్మకంగా ఎప్పటికీ కొనసాగి తీరాలి. అంతకు మించి మరేమీ ఆలోచించరు. ఇది ('ఆత్మ యొక్క అమరత్వం నిజమే' అని తెలియడం) ఈ క్రింది వారికి వ్యక్తిగత జ్ఞానంలో ఒక భాగం అవుతుంది:

1. అతీంద్రియ విద్యల మీద వారు పెంచుకొన్న ఆసక్తి ద్వారా “ఇతర ప్రపంచాలతో” ఉత్తరప్రత్యుత్తర మార్గాలను నిర్మించుకొన్నవారికి, లేదా

2. తమ ప్రత్యేక పరిస్థితుల ద్వారా (తాము అభ్యసించే ప్రత్యేకమైన ప్రక్రియల కారణంగా) గతించిన జీవాత్మలను ప్రత్యక్షం చేసుకోవడం లేదా అవి జోక్యం చేసుకునేలా చేసేవారికి లేదా

3. ఆధ్యాత్మిక పురోగతి ద్వారా తమలో అంతర్లీనంగా దాగి ఉన్న నిర్దిష్టమైన ఆంతరిక చైతన్య వాహకాలకు సంబంధించిన గ్రాహ్య సామర్థ్యాలను తమంత తాముగా బహిర్గతం చేసుకున్నవారికి.

Page_304

Para 304.1

Immortality of the soul

Immortality of the individualized soul is made possible by the fact that the individualized soul is not the same as the physical body. The individualized soul continues to exist with all its sanskaras in the inner worlds through its mental and subtle bodies, even after it has discarded its gross body at the time of death. Hence, life through the medium of the gross body is only a section of the continuous life of the individualized soul; the other sections of its life have their expression in other spheres.

ఆత్మ యొక్క అమరత్వం (ఆత్మ నాశనం లేకుండా శాశ్వతంగా కొనసాగడం)

‘వ్యక్తిప్రత్యేకం కావించబడిన ఆత్మ భౌతిక శరీరంతో సమానం కాదు’ అనే వాస్తవమే, వ్యక్తిప్రత్యేకం కావించబడిన ఆత్మ యొక్క అమరత్వాన్ని సాధ్యం చేస్తుంది. మరణ సమయంలో తన భౌతిక శరీరాన్ని విడిచిపెట్టేసిన తరువాత కూడా, వ్యక్తిప్రత్యేకం కావించబడిన ఆత్మ దాని సంస్కారాలన్నింటితో సహా, తన సూక్ష్మ మరియు మానసిక శరీరాల ద్వారా ఆంతరిక ప్రపంచాలలో కొనసాగుతూనే ఉంటుంది. కనుక, వ్యక్తిప్రత్యేకం కావించబడిన ఆత్మ యొక్క కొనసాగే జీవితంలో, స్థూల శరీరం అనే మాధ్యమం ద్వారా గడిపే జీవితం ఒక విభాగం మాత్రమే అవుతుంది. ఇతర విభాగాల ద్వారా గడిపే జీవితం (సూక్ష్మ, మానసిక శరీరాలతో గడిపే జీవితం) ఇతర భువనాలలో (సూక్ష్మ, మానసిక ప్రపంచాలలో) వ్యక్తమౌతుంది.

Para 304.2

Three worlds

Nature is much greater than what a person can perceive through the ordinary senses of the physical body. The hidden aspects of nature consist of finer matter and forces. There is no unbridgeable gulf separating the finer aspects of nature from its gross aspect. They all interpenetrate one another and exist together. The finer aspects of nature are not perceptible to the ordinary individual, but they are nevertheless continuous with the gross aspect that is perceptible to him. They are not remote; and yet they are inaccessible to the consciousness that is functioning through the physical senses, which are not adapted for perceiving those finer aspects of nature. The ordinary person is unconscious of the inner planes, just as someone deaf is unconscious of sounds, and he cannot deal with them consciously. For all practical purposes, therefore, they are other “worlds” for him.

మూడు ప్రపంచాలు

ఒక వ్యక్తి అతని భౌతిక శరీరం యొక్క సాధారణ ఇంద్రియాల ద్వారా గ్రహించగలిగిన దానికంటే కూడా, ప్రకృతి (విశ్వంలో) ఎంతో గొప్పది. ప్రకృతిలో దాగి ఉన్న నిగూఢమైన అంశాలలో సూక్ష్మ పదార్ధం మరియు సూక్ష్మ శక్తులు ఉంటాయి. ప్రకృతి యొక్క సూక్ష్మ అంశాలకు మరియు దాని స్థూల అంశానికీ మధ్య పూడ్చలేనంత అగాధం ఉండదు. అవన్నీ ఒకదానితో ఒకటి పెనవేసుకుపోయి కలగలిసి మనుగడ సాగిస్తాయి. ప్రకృతి యొక్క సూక్ష్మ అంశాలు సాధారణ మానవునికి గ్రాహ్యం కావు. అయినప్పటికీ, అవి అతనికి గ్రాహ్యమయ్యే స్థూల అంశం యొక్క కొనసాగింపే అవుతాయి. అవి సుదూరంలో ఉండేవి కాదు. అయితే, అవి భౌతిక ఇంద్రియాల ద్వారా పనిచేసే చైతన్యానికి అందుబాటులో ఉండవు. ఎందుకంటే, ప్రకృతి యొక్క సూక్ష్మ అంశాలను గ్రహించడానికి అనువుగా ఇంద్రియాలు తమను తాము మలచుకోలేవు కాబట్టి. చెవిటివానికి శబ్దాల ఎరుక ఎలా అయితే ఉండదో మరియు ఎరుకతో వాటితో ఎలా అయితే వ్యవహరించలేడో, అలాగే సాధారణ మానవునికి ఆంతరిక భూమికల ఎరుక ఉండదు. కనుక, నిజానికి అతనికి సంబంధించి, అవన్నీ"ఇతర ప్రపంచాలే" అవుతాయి.

Para 304.3

The finer and hidden part of nature has two important divisions, namely, the subtle and the mental, corresponding to the subtle and mental bodies of man. The whole of nature may therefore be conveniently divided into three parts- the gross world, the subtle world, and the mental world. When the individualized soul has incarnated in a physical body, it expresses its life in the gross world. When it drops the outer sheath, the physical body, it continues to have its expression of life either in the subtle world through the subtle body or in the mental world through the mental body.

ప్రకృతి యొక్క సూక్ష్మమైన మరియు నిగూఢమైన భాగంలో రెండు ముఖ్యమైన విభాగాలున్నాయి: అవి సూక్ష్మ మరియు మానసిక ప్రపంచాలు. ఇవి మానవుని సూక్ష్మ మరియు మానసిక శరీరాలతో సంబంధం కలిగి ఉంటాయి (సూక్ష్మ శరీరం సూక్ష్మ ప్రపంచంతోను మరియు మానసిక శరీరం మానసిక ప్రపంచం తోనూ జత కలుస్తాయి.). కనుక, యావత్ ప్రకృతినీ సౌలభ్యం కోసం మూడు భాగాలుగా విభజించవచ్చును – స్థూల ప్రపంచం, సూక్ష్మ ప్రపంచం మరియు మానసిక ప్రపంచం. వ్యక్తిప్రత్యేకం కావించబడిన ఆత్మ ఒక భౌతిక శరీరాన్ని దాల్చినప్పుడు, అది స్థూల ప్రపంచంలో తన జీవితాన్ని వ్యక్తపరుస్తుంది. ఆత్మ బాహ్య కోశమైన భౌతిక శరీరాన్ని విడిచిపెట్టినప్పుడు, అది సూక్ష్మ శరీరం ద్వారా సూక్ష్మ ప్రపంచంలో గాని లేదా మానసిక శరీరం ద్వారా మానసిక ప్రపంచంలో గాని తనను తాను వ్యక్తపరుచుకుంటూనే ఉంటుంది.

Para 304.4

Effects of untimely death

Ordinarily, life in the physical body is terminated only when the sanskaras released for expression in that incarnation are all worked out. In some exceptional cases the soul gives up its gross body before the working out of these sanskaras is completed. For example, an individual who commits suicide cuts short the period of his life artificially and thereby prevents the working out of those sanskaras that were released for fructification. When, due to untimely death, the sanskaras released for fructification

are withheld from expression, the discarnate soul remains subject to the propelling force of these sanskaras even after the physical body has been discarded. The momentum of the sanskaras that were prevented from being worked out is retained even in life after death, with the result that the departed spirit greatly desires the things of the gross world.

అకాల మరణం యొక్క పర్యవసానాలు

సాధారణంగా, సంబంధిత జన్మలో అనుభవించడానికి విడుదలచేయబడిన సంస్కారాలన్నీఖర్చు చేయబడినప్పుడు మాత్రమే, భౌతిక శరీరంతో గడిపే జీవితం అంతమైపోతుంది. కొన్ని అసాధారణ సందర్భాలలో, ఆత్మ 'సంస్కారాలను ఖర్చు చేయడం' అనే ప్రక్రియ పూర్తి కావడానికి ముందే తన స్థూల శరీరాన్ని విడిచిపెట్టేస్తుంది. ఉదాహరణకు, ఆత్మహత్యకు పూనుకున్న వ్యక్తి తన జీవిత కాలాన్ని కృత్రిమంగా తగ్గించేసుకుంటాడు, ఆ విధంగా, 'సంస్కారాలు ఖర్చు చేయబడి ఫలవంతమయ్యే ప్రక్రియ' నిరోధించబడుతుంది. అకాల మరణం కారణంగా, ఫలవంతమవ్వడం కోసం విడుదల చేయబడిన సంస్కారాలు వ్యక్తం కాకుండా నిలిపివేయబడినప్పుడు, సంబంధిత అశరీర ఆత్మ, భౌతిక శరీరం విడిచిపెట్టబడినప్పటికీ కూడా, ఈ సంస్కారాల చోదక శక్తికి లోబడే ఉంటుంది. ఖర్చు అవకుండా నిరోధింపబడిన సంస్కారాల యొక్క ఉద్వేగం, మరణాంతర జీవితంలో సైతం కొనసాగుతుంది. పర్యవసానంగా, అశరీర ప్రేతాత్మ స్థూల ప్రపంచానికి చెందిన విషయాలను తీవ్రంగా కోరుకొంటూ ఉంటుంది.

Page_305

Para 305.1

Irresistible impulsion

In such cases, the discarnate soul experiences an irresistible impulsion toward the gross world and craves gross objects so badly that it seeks gratification of its desires through the gross bodies of those souls still incarnate. Thus, for example, the discarnate soul may want so much to drink alcohol that it takes to unnatural methods of gratifying the craving. It awaits its opportunity. When it finds someone who is a suitable medium drinking alcohol in the gross world, the spirit satisfies its own desire through that person by possessing his physical body. In the same way, if it wants to experience the gross manifestations of crude anger, it does so through someone in the gross world who is feeling angry.

నిరోధింపశక్యం కాని తీవ్రమైన ప్రేరణ

అటువంటి సందర్భాలలో, అశరీర ప్రేతాత్మ స్థూల ప్రపంచం వైపుకు నిరోధింపశక్యం కాని తీవ్రమైన ప్రేరణను అనుభవిస్తూ ఉంటుంది మరియు స్థూల విషయాలకై అది ఎంత ఘోరంగా వెంపర్లాడుతుందంటే, అది ఇంకనూ శరీరధారులై ఉన్న ఆత్మల స్థూల శరీరాల ద్వారా, తన కోరికలను తీర్చుకోవాలని కోరుకొంటుంది. ఉదాహరణకు, అశరీర ప్రేతాత్మ మద్యం త్రాగాలని ఎంతగా కోరుకుంటుందంటే, తన కోరికను తీర్చుకోవడం కోసం అసహజమైన పద్ధతులను కూడా ఆశ్రయిస్తుంది. అటువంటి అవకాశం కోసం అది ఎదురుచూస్తూ ఉంటుంది. స్థూల ప్రపంచంలో 'మద్యం త్రాగుతున్న అనువైన ఒక మాధ్యమాన్ని' కనుగొన్నప్పుడు, ఆ వ్యక్తి యొక్క భౌతిక శరీరాన్ని ఆవహించి, అతని ద్వారా తన సొంత కోరికను తీర్చుకుంటుంది. అదే

విధంగా, అది క్రూరమైన క్రోధాన్ని ప్రకటించాలని కోరుకున్నట్లయితే, అది స్థూల ప్రపంచంలో నివసించే ఆ క్షణంలో కోపంగా ఉన్న ఒక వ్యక్తి ద్వారా కోపాన్ని ప్రదర్శిస్తుంది.

Para 305.2

Such souls are constantly waiting to harass incarnate persons with similar sanskaras, and they try to maintain their contact with the gross world through others as long as possible. In life after death, any lingering entanglement with the gross world is a serious hindrance to the natural flow of the soul's onward life. Those who are subject to this precarious condition must be looked upon as particularly unfortunate, since they invite upon themselves and others much unnecessary suffering by seeking unnatural gratification of coarser desires through others who are still incarnate. Compared with these unfortunate souls, the posthumous life of other souls is much smoother.

అటువంటి ఆత్మలు, అదే విధమైన సంస్కారాలు కలిగి ఉండి జీవించి ఉన్న వ్యక్తులను వేధించడానికి నిరంతరం ఎదురు చూస్తుంటాయి మరియు అవి ఇతరుల ద్వారా స్థూల ప్రపంచంతో సాంగత్యం కొనసాగించడానికి సాధ్యమైనంతవరకు ప్రయత్నిస్తాయి. మరణానంతర జీవితంలో, స్థూల ప్రపంచంతో దీర్ఘకాలంగా ఉన్న ఏదేని ఒక చిక్కు, ఆత్మ యొక్క తదుపరి జీవితం సజావుగా ప్రవహించడానికి తీవ్రమైన ఆటంకం అవుతుంది. ఇటువంటి ప్రమాదకర పరిస్థితికి గురైన వారిని ప్రత్యేకించి దురదృష్టవంతులుగా చూడాలి. ఎందుకంటే, ఇంకనూ సశరీరులైన వ్యక్తుల ద్వారా తమ మొరటు కోరికలను అసహజంగా తీర్చుకోవాలని కోరుకోవడం ద్వారా, వారు తమను మరియు ఇతరులను అనవసరమైన బాధలకు గురి చేస్తారు. దురదృష్టవంతులైన ఈ ఆత్మలతో పోల్చి చూసినప్పుడు, ఇతర ఆత్మల మరణాంతర జీవితం చాలా సాఫీగా సాగుతుంది.

Para 305.3

Death begins interval between incarnations

In normal cases, death occurs when all the sanskaras seeking fructification are worked out. When the soul drops its physical body, it is completely severed from all connections with the gross world, though the ego and the mind are retained with all the impressions accumulated in the earthly career. Unlike the exceptional cases of spirits still obsessed with the gross world, ordinary souls try to reconcile themselves to the severance from the gross world and conform to the limitations of changed conditions. They sink into a state of subjectivity in which a new process begins of mentally reviewing the experiences of the earthly career by reviving the sanskaras connected with them. Thus death inaugurates a period of comparative rest consisting in a temporary withdrawal from the gross sphere of action. It is the beginning of an interval between the last incarnation and the next.

మరణం, జన్మల మధ్య విరామాన్ని ఆరంభిస్తుంది

సాధారణ సందర్భాలలో, ఫలవంతం కావాలని కోరుకొనే సంస్కారాలన్నీ ఖర్చు చేయబడినప్పుడు, మరణం సంభవిస్తుంది. ఆత్మ తన భౌతిక శరీరాన్ని విడిచిపెట్టినప్పుడు, అది స్థూల ప్రపంచంతో తనకున్న సంబంధాలన్నిటి నుండీ పూర్తిగా వేరుపడుతుంది; అయితే, అహం మరియు మనస్సు—— ఈ భూమి మీద గడిపిన జీవితంలో ప్రోగుచేసుకొన్న సంస్కారాలతో సహా – కొనసాగుతాయి. స్థూల ప్రపంచంతో ఇంకనూ పీడింపబడే అసాధారణమైన ప్రేతాత్మల పరిస్థితి వలె కాకుండా, సాధారణ ఆత్మలు

‘స్థూల ప్రపంచం నుండి వేరుపడడానికి’ మరియు ‘మారిన పరిస్థితులకు’ అనుగుణంగా అవసరమైన సర్దుబాటు చేసుకోడానికి ప్రయత్నిస్తాయి. సాధారణ ఆత్మలు, ఒక కర్తృసంబంధమైన స్థితిలోనికి మునిగిపోతాయి. ఈ స్థితిలో ఒక క్రొత్త ప్రక్రియ మొదలౌతుంది. అది ఏమిటంటే, భూమి మీద గడిపిన జీవితంలో పొందిన అనుభవాలను సమీక్షించడం ద్వారా వాటితో ముడిపడి ఉన్న సంస్కారాలను పునరుద్ధరించుకోవడం. ఆ విధంగా, స్థూల కార్యాచరణ రంగం నుండి తాత్కాలికంగా ఉపసంహరించుకోవడం ద్వారా సాపేక్షమైన విశ్రాంతి సమయాన్ని, మరణం ప్రారంభిస్తుంది. అలా, మరణం అనేది గత జన్మకు మరియు తరువాతి జన్మకు మధ్య ఒక విరామం యొక్క ప్రారంభమే అవుతుంది.

Reincarnation and Karma: Part II

పునర్జన్మ-కర్మ: భాగం II

Hell and Heaven

నరకం - స్వర్గం

Page_307

Para 307.1

Subjectivity of life after death

After death there is no consciousness of the gross world for the ordinary soul, since such consciousness is directly dependent on the physical body. Though the consciousness of the gross world is thus lost, the impressions of the experiences of the gross world are retained in the mental body; and they continue to express themselves through the semi-subtle world. During the interval between death and the next incarnation, the consciousness of the soul is turned toward these impressions resulting in a vivification of impressions and the revival of corresponding experiences. However, this soul does not become aware of the subtle environment; it is wrapped up in complete subjectivity and absorbed in living through the revived impressions.

మరణానంతర జీవితంలో ఉండే కర్తృ ప్రాధాన్యత

సాధారణ ఆత్మకు, మరణం తర్వాత స్థూల ప్రపంచం యొక్క చైతన్యం ఉండదు. ఎందుకంటే, అటువంటి చైతన్యం ప్రత్యక్షంగా స్థూలశరీరంపైనే ఆధారపడి ఉంటుంది కాబట్టి. ఆ విధంగా, స్థూల ప్రపంచ చైతన్యం పోగొట్టుకోబడినప్పటికీ, స్థూల ప్రపంచ అనుభవాల వలన ఏర్పడిన సంస్కారాలు, మానసిక శరీరంలో నిక్షిప్తం చేయబడతాయి. ఆ సంస్కారాలు ఉప-సూక్ష్మ ప్రపంచం ద్వారా తమను తాము వ్యక్తం చేసుకుంటూనే ఉంటాయి. మరణానికి మరియు తదుపరి జన్మకు మధ్య ఉండే విరామ సమయంలో, ఆత్మ యొక్క చైతన్యం ఈ సంస్కారాల వైపుకు మరలుతుంది. దాని ఫలితంగా, ఆ సంస్కారాలు ప్రాణం పోసుకోవడం (చురుకుగా మారడం) మరియు సంబంధిత అనుభవాలు పునరుద్దరింపబడడం జరుగుతుంది. అయినప్పటికీ, ఈ

ఆత్మకు సూక్ష్మ పరిసరాల స్పృహ ఉండదు. ఇది పూర్తిగా కర్మ ప్రాధాన్యతతో ఆవరింపబడి ఉంటుంది, మరియు పునరుద్దరింపబడిన సంస్కారాల ద్వారా జీవించడంలో మునిగిపోతుంది.

Para 307.2

Hell and heaven states

In life after death the experiences of pain and pleasure become much more intense than they were in earthly life. These subjective states of intensified suffering and joy are called hell and heaven. Hell and heaven are states of mind; they should not be looked upon as being places. And though subjectively they mean a great deal to the individualized soul, they are both illusions within the greater Illusion.

స్వర్గ, నరక స్థితులు

మరణానంతర జీవితంలో, బాధ మరియు ఆనందం యొక్క అనుభవాలు, భూమి మీద గడిపే జీవితంలో పొందిన అనుభవాలకంటే, చాలా తీవ్రంగా ఉంటాయి. తీవ్రమైన బాధ మరియు తీవ్రమైన ఆనందంతో కూడిన ఈ కర్మ సంబంధమైన స్థితులనే 'స్వర్గం మరియు నరకం' అని పిలుస్తారు. స్వర్గ-నరకాలు అనేవి మానసిక స్థితులు. వాటిని ప్రదేశాలుగా చూడకూడదు. కర్మ ప్రాధాన్యత కారణంగా, వ్యక్తి ప్రత్యేకం కావించబడిన ఆత్మకు ఇవి చాల ముఖ్యమైనవిగానే అనిపించినప్పటికీ, ఈ రెండూ కూడా 'పెద్ద భ్రాంతిలో' ఉండే చిన్న భ్రాంతులు మాత్రమే.

Page_308

Para 308.1

Desires and experiences intensified after death

In the hell state as well as in the heaven state, desires become much more intense since they no longer require expression through the gross medium. Like desires, the experiences incurred in their fulfillment or nonfulfillment also become greatly intensified. In the earthly career desires, as well as the pleasures and the sufferings they bring, are experienced through the medium of the gross body. The soul is of course actually using its higher bodies at the same time, but in the earthly career its consciousness is bound up with the gross body. Therefore the processes of consciousness have to pass through an additional veil that lessens their force, liveliness, and intensity- just as rays of light are dimmed when they are required to pass through a thick glass. During habitation in the body, desires and experiences suffer a deterioration in intensity; but when that habitation is given up, they undergo a relative increase of intensity.

మరణం తరువాత కోర్కెలు మరియు అనుభవాలు తీవ్రమౌతాయి

స్థూల మాధ్యమం ద్వారా వ్యక్తం కావలసిన అవసరం ఇక ఎంత మాత్రం లేకపోవడంతో, స్వర్గ నరక స్థితులలో కోరికలు చాలా తీవ్రమౌతాయి. కోరికల వలెనే, కోరికలను తీర్చుకోవడం లేదా తీర్చుకోలేకపోవడం ద్వారా వచ్చిన అనుభవాలు కూడా చాల తీవ్రంగానే ఉంటాయి. భూమి మీద గడిపే జీవితంలో, కోరికలు మరియు అవి కలిగించే దుఖాలు, ఆనందాలు స్థూల శరీర మాధ్యమం ద్వారా అనుభవింపబడతాయి. ఆత్మ, నిజానికి తన ఉన్నత శరీరాలను ఏకకాలంలోనే వాడుకొంటుంది. అయితే,

భూమి మీద గడిపే జీవితంలో, దాని చైతన్యం స్థూల శరీరంతో మాత్రమే ముడిపడి ఉంటుంది. కనుక, స్థూల శరీరంతో ఉన్నప్పుడు చైతన్య ప్రక్రియలు వాటి బలాన్ని, చురుకుదనాన్ని మరియు తీవ్రతను తగ్గించే మరొక అదనపు తెర గుండా ప్రయాణించవలసి ఉంటుంది. ఉదాహరణకు, ఒక దళసరి అద్దం గుండా ప్రయాణించినప్పుడు, కాంతి కిరణాల కాంతి ఎలా అయితే బలహీనపడుతుందో అలా అన్నమాట. శరీరంతో నివసిస్తున్న సమయంలో, కోరికలు మరియు అనుభవాల తీవ్రత తరుగుదలకు గురవుతుంది. కాని, ఆ ఆవాసాన్ని (శరీరాన్ని) విడిచిపెట్టినప్పుడు, కోరికలు తీవ్రతలో సాపేక్ష పెరుగుదలకు గురవుతాయి.

Para 308.2

Fulfillment of desires through thought

In the heaven state the fulfillment of desires is not, as in the gross sphere, dependent upon having the object of desire. Fulfillment of desire comes merely through thinking of the object desired. For example, if a person wishes to hear exquisite music, he experiences this pleasure merely by thinking about it. The imaginative idea of exquisite music becomes, in this state, a substitute for the physical sound vibrations in the gross sphere. The pleasure he derives from the thought of exquisite music is much greater than the pleasure he derived in his earthly career from the actual hearing of physical sounds. In the heaven state there are no obstacles between desires and their fulfillment; the pleasure of self-fulfillment through thought or feeling is always at hand.

ఆలోచన (చింతన) ద్వారా కోరికలను తీర్చుకోవడం

స్వర్గ స్థితిలో, కోర్కెలను తీర్చుకోవడం అనేది, స్థూల ప్రపంచంలో వలె, కోరుకునే వస్తువును కలిగి ఉండడంపై ఆధారపడి ఉండదు. కేవలం కోరుకొనే వస్తువు గురించి చింతన చేయడం ద్వారా, స్వర్గంలో కోరికలు తీరతాయి. ఉదాహరణకు, ఒక వ్యక్తి శ్రావ్యమైన సంగీతాన్ని వినాలనుకుంటే, కేవలం దాని గురించి ఆలోచించడం ద్వారానే స్వర్గంలో ఆ ఆనందాన్ని అనుభవిస్తాడు. అనగా, స్వర్గ స్థితిలో, శ్రావ్యమైన సంగీతం గురించిన ఊహాత్మక భావన, స్థూల ప్రపంచంలో భౌతిక శబ్ద తరంగాలకు ప్రత్యామ్నాయంగా మారుతుంది. అలా శ్రావ్యమైన సంగీతం గురించిన ఊహాత్మక భావన నుండి స్వర్గ స్థితిలో అతడు పొందే ఆనందం, భూమి మీద గడిపే జీవితంలో, భౌతిక తరంగాలను వాస్తవంగా వినడం ద్వారా పొందిన ఆనందం కంటే ఎన్నో రెట్లు గొప్పగా ఉంటుంది. స్వర్గ స్థితిలో కోరికలకు, వాటి సాఫల్యతకు మధ్య ఎటువంటి అడ్డంకులు ఉండవు. 'ఆలోచన ద్వారా లేదా భావన ద్వారా స్వీయ-సాఫల్యతను పొందడం' అనే ఆనందం స్వర్గంలో సదా అందుబాటులో ఉంటుంది.

Para 308.3

Heaven on earth

In fact, even in the earthly sphere of existence some individuals develop this capacity of making their pleasure independent of possession of a gross object. Beethoven, for example, was completely deaf; and yet through the exercise of imagination alone, he was able to enjoy intensely his own compositions of music. In a sense, even on earth he might figuratively be said to have been in the heaven state. In the same way, a person who meditates on the Beloved with love derives happiness

merely through the thought of the Beloved, without requiring His physical presence. After death, in the heaven state, the enjoyment of such imaginative fulfillment is infinitely greater since consciousness is then unburdened of the outermost veil of the gross body.

భూమి మీద స్వర్గం

వాస్తవానికి, భూమి మీద నివసిస్తున్న కొంత మంది వ్యక్తులు కూడా, ఒక స్థూల వస్తువును కలిగి ఉండడంతో సంబంధం లేకుండానే, ఆనందాన్ని అనుభవించే సామర్థ్యాన్ని పెంపొందించుకొంటారు. ఉదాహరణకు, బీతోవెన్ పూర్తిగా చెవిటి వాడు. అయితే, కేవలం ఊహను ఉపయోగించడం ద్వారా, తాను స్వరపరచిన సంగీతాన్ని చాల ఎక్కువగా ఆనందించగలిగేవాడు. ఒక భావంలో, భూమి మీద కూడా అతడు స్వర్గ స్థితిని అనుభవిస్తున్నాడు అని చెప్పవచ్చును. ఫై సందర్భానికి దీనిని ఒక ఉపమానంగా చెప్పవచ్చును. ఇదే విధంగా, ప్రియతమునిపై ప్రేమతో ధ్యానం చేసే ఒక వ్యక్తి, ప్రియతముని భౌతిక హాజరు అవసరం లేకుండానే, ప్రియతముని గురించిన ఆలోచన ద్వారానే ఆనందాన్ని పొందుతాడు. మరణం తర్వాత స్వర్గస్థితిలో, అటువంటి ఊహాత్మకమైన సంతృప్తి వలన కలిగే ఆనందం అనంతంగా ఎక్కువగా ఉంటుంది. ఎందుకంటే, అప్పుడు చైతన్యం స్థూలశరీరం అనే అత్యంత బాహ్యమైన ముసుగు యొక్క భారం లేకుండా ఉంటుంది కాబట్టి.

Page_309

Para 309.1

Coarser desires contribute to hell state

Some desires have a direct relation to the possession and assimilation of gross objects through the gross body. The coarser desires such as lust, gluttony, or the craving for alcohol or drugs are of this type. These desires are specifically earthly because they are possessive and they involve an element of clinging to the physical object. In these desires there is not only a preponderance of sensations derived from contact with the object but also of those sensations that constitute the response of the body itself. These coarser desires contribute to the hell state.

అధమమైన కోరికలు నరక స్థితికి కారణమౌతాయి

కొన్ని కోరికలు, స్థూల శరీరం ద్వారా స్థూల వస్తువులను స్వాధీన పరచుకోవడంతోనూ మరియు వాటితో తాదాత్మ్యం చెందడంతోనూ ప్రత్యక్ష సంభంధం కలిగి ఉంటాయి. కామం, భోజన ప్రియత్వం, లేదా మద్యం, మాదక ద్రవ్యాలు సేవించాలనే తపన మొదలగు కోరికలు ఈ కోవకు చెందుతాయి. ఈ కోరికలు ప్రత్యేకించి స్థూలమైనవి. ఎందుచేతనంటే, వాటిలో విషయాలను సొంతం చేసుకోవాలనే గుణం ఉంటుంది మరియు ఒక భౌతిక వస్తువును అంటిపెట్టుకొని ఉండాలనే అంశం కూడా వాటిలో ఉంటుంది. వస్తువుతో సాంగత్యం ద్వారా లభించే ఇంద్రియ అనుభూతుల ఆధిపత్యం ఈ కోరికలలో ఉంటుంది. అంతేకాకుండా, శరీరం యొక్క ప్రతిస్పందనల నుండి కలిగిన అనుభూతులు కూడా వీటిలో ఉంటాయి. ఈ అధమమైన కోరికలే నరక స్థితికి కారణమౌతాయి.

Para 309.2

Difference between coarser and finer desires

In contrast with the finer desires, the coarser desires place an infinitely heavier premium on mere sensations, quite independently of any intellectual meaning or moral value. In the finer desires, such as the desire for music, there is of course an element of wanting sense contact with the physical sounds. But these sounds become important not so much in their own right as in their capacity to express beauty. In the same way, a desire to hear discourses has a hold upon the mind, not so much because of the sensations of sound, but because of the intellectual meaning and emotional appeal they convey.

అధమమైన కోరికలకు మరియు ఉన్నతమైన కోరికలకు మధ్య ఉన్న వ్యత్యాసం

అధమమైన కోరికలు, ఉన్నతమైన కోరికలకు విరుద్ధంగా, 'ఎటువంటి మేధోపరమైన అర్థంతో గాని లేదా నైతిక విలువతో గాని సంబంధం లేకుండా కేవలం ఇంద్రియ అనుభూతులకే అనంతంగా భారీ అయిన విలువను కట్టబెడతాయి. సంగీతం గురించిన కోరిక వంటి ఉన్నతమైన కోరికల విషయంలో కూడా, భౌతిక శబ్దాలతో ఇంద్రియ సంబంధాన్ని కోరుకొనే అంశం ఉంటుంది. అయితే, ఈ ధ్వనులు, వాటంతట అవి ప్రాముఖ్యతను కలిగి లేకున్నా, మార్ధవతను వ్యక్తంచేసే వాటికున్న సహజమైన సామర్థ్యం వలన అవి ప్రాముఖ్యతను సంతరించుకుంటాయి. అదే విధంగా, ప్రవచనాలు వినాలనే కోరిక, ధ్వనులనుండి వచ్చే అనుభూతుల కారణంగా కాకుండా, అవి అందజేసే మేధోపరమైన అర్థం మరియు భావోద్వేగపరమైన ఆకర్షణ ద్వారా మాత్రమే, మనస్సుపై ప్రగాఢమైన ముద్రను వేస్తాయి.

Para 309.3

Bodily sensations of coarser desires

Thus in the finer desires, the actual sensations play a subordinate role to the derivative aspects based upon the sensations. In the coarser desires the chief element is provided by the actual sensations connected with the physical object and the sensations aroused by them through bodily response to their possession. The organic sensations of the physical body play the greatest part in experiences connected with the coarser desires. Through them the individualized soul feels its own existence as the gross body much more effectively and vividly than through experiences connected with finer desires.

అధమైన కోరికలు కలుగజేసే 'శారీరకపరమైన ఇంద్రియ అనుభూతులు'

ఆ విధంగా, ఉన్నతమైన కోరికల విషయంలో 'వాస్తవ ఇంద్రియానుభూతులు' ప్రాముఖ్యతను కలిగి ఉండవు. దానికి బదులు, అనుభూతుల ఆధారంగా ఉత్పన్నమయ్యే 'అంశాలకే' ప్రధాన పాత్ర ఉంటుంది. (ఉదాహరణకు, ప్రవచనం చెప్పే విధానం ముఖ్యం కాదు. ప్రవచనం అర్థం చేసుకున్నప్పుడు నాకు కలిగే అనుభూతియే ముఖ్యం,) అధమమైన కోరికల విషయంలో, స్థూల వస్తువుతో సంబంధమున్న వాస్తవ అనుభూతులు మరియు స్థూల వస్తువును పొందడం వలన వచ్చే శారీరక ప్రతిస్పందనలు ఉత్పన్నం చేసే అనుభూతులు, ప్రధాన అంశాలుగా ఉంటాయి. అధమమైన కోర్కెలతో సంబంధం ఉన్న అనుభవాల విషయంలో, భౌతిక శరీరం యొక్క అవయవాలతో పొందే అనుభూతులే ప్రధాన పాత్రను పోషిస్తాయి. వ్యక్తి ప్రత్యేక ఆత్మ,

ఉన్నతమైన కోర్కెలకు సంబంధించిన అనుభవాలకంటే, అధమమైన కోర్కెలకు సంబంధించిన అనుభవాల ద్వారానే, స్థూల శరీరంగా తన అస్తిత్వాన్ని మరింత సమర్ధవంతంగా మరియు స్పష్టంగా అనుభూతి పొందుతుంది.

Para 309.4

Sufferings of hell and pleasures of heaven

Almost the entire significance of experiences brought about by the fulfillment or nonfulfillment of coarser desires is constituted by the bodily sensations themselves. Therefore they can rarely yield the full experience of fulfillment achieved through finer desires merely by the exercise of thought and imagination. It is characteristic of the coarser desires to insist on the possession and assimilation of the gross objects themselves. Any imaginative idea of the gross objects merely serves the purpose of accentuating the urge to reach out to them. Since the gross objects of the coarser desires are not available in the semi-subtle world, these desires are mostly productive of an intensified experience of the suffering of nonfulfillment. Just as in the gross world the presence of coarser desires leads to the preponderance of suffering over pleasure, in the life after death the revived experiences connected with these coarser desires also lead to a preponderance of suffering over pleasure-thus bringing into existence the hell state. Similarly, in the life after death the revived experiences connected with the finer desires lead to a preponderance of pleasure over suffering, thus bringing into existence the heaven state.

నరకంలో అనుభవించే యాతనలు మరియు స్వర్గంలో అనుభవించే సుఖాలు

అధమమైన కోర్కెలు నేరవేరడం లేదా నెరవేరకపోవడం వలన కలిగే అనుభవాల యొక్క మొత్తం ప్రాముఖ్యతంతా, శారీరక అనుభూతులలోనే ఇంచుమించు ఉంటుంది. కనుక, 'కేవలం ఆలోచన మరియు ఊహను ఉపయోగించడం ద్వారా ఉన్నతమైన కోర్కెలు ఇచ్చే పూర్తి సాఫల్యతతో కూడిన పూర్ణ అనుభవాన్ని, అధమమైన కోరికలు' ఇవ్వలేవు. సాక్షాత్తు స్థూల వస్తువులను స్వాధీన పర్చుకోవడం మరియు వాటితో తాదాత్మ్యం చెందాలని పట్టుబట్టడం, అధమమైన కోరికల లక్షణంగా ఉంటుంది. స్థూల వస్తువులకు సంబంధించిన ఎలాంటి ఊహాజనిత ఆలోచనైనా, కేవలం వాటిని చేరుకోవాలనే కోరికను పెంచే ప్రయోజనాన్ని మాత్రమే నెరవేరుస్తుంది. స్థూలమైన కోరికలకు సంబంధించిన స్థూల వస్తువులు అర్ధ - సూక్ష్మ ప్రపంచం (చావు పుట్టుకల మధ్య విరామమైన స్వర్గ, నరక ప్రపంచం) లో లభించవు కాబట్టి, ఈ అధమమైన కోరికలు, చాలావరకు 'కోరిక నెరవేరకపోవడం వలన కలిగే బాధ' యొక్క అనుభవాన్ని తీవ్రతరం చేస్తాయి. ఎలా అయితే స్థూల ప్రపంచంలో, స్థూలమైన కోరికలు ఆనందం కంటే బాధ ప్రబలంగా ఉండడానికి దారి తీస్తాయో, అలాగే మరణానంతర జీవితంలో కూడా ఈ అధమమైన కోరికలతో ముడిపడి ఉన్న పునరిద్దరింపబడిన అనుభవాలు కూడా ఆనందం కంటే బాధ ప్రబలంగా ఉండడానికే దారితీస్తాయి. ఆ విధంగా, నరక స్థితి ఉనికిలోకి వస్తుంది. అదే విధంగా, మరణానంతర జీవితంలో ఉన్నతమైన కోర్కెలతో ముడిపడి ఉన్న పునరుద్దరింపబడిన అనుభవాలు, బాధ కంటే ఆనందం యొక్క ప్రబలతకు దారితీస్తాయి. తద్వారా స్వర్గ స్థితి ఉనికిలోకి వస్తుంది.

Para 310.1

Time in semi-subtle world

Hell and heaven are both states of bondage, however, and subject to the limitations of the opposites of pleasure and pain. Both are states whose duration is determined by the nature, amount, and intensity of the accumulated impressions. Time in the semisubtle world is not the same as time in the gross world due to the increased subjectivity of the states of consciousness. Though time in the semisubtle world is thus incommensurable with time in the gross world, it is strictly determined by the impressions accumulated in the gross world. However, the important fact is that the hell state and the heaven state are far from being lasting; and after they have served their purpose in the life of the individualized soul, they both come to an end.

అర్ధ-సూక్ష్మ ప్రపంచంలో కాలం

అయితే, స్వర్గం, నరకం రెండూ కూడా, బంధనానికి చెందిన స్థితులే, మరియు అవి ఆనందం మరియు బాధ అనే వ్యతిరేకాల పరిమితులకు లోబడి ఉండేవే. ఈ రెండు స్థితుల కాల వ్యవధి, ప్రోగుచేసుకొన్న సంస్కారాల స్వభావం, రాశి మరియు తీవ్రత చేత నిర్ణయింపబడుతుంది. అర్ధ సూక్ష్మ ప్రపంచంలోని కాలం, చైతన్య స్థితుల్లో కర్తృ ప్రాధాన్యత పెరిగిన కారణంగా, స్థూల ప్రపంచంలోని కాలంతో సమానంగా ఉండదు. అలా, అర్ధ సూక్ష్మ ప్రపంచం లోని కాలం స్థూల ప్రపంచంలోని కాలంతో పోల్చదగినది కాకపోయినప్పటికీ, అది స్థూల ప్రపంచంలో ప్రోగుచేసుకొన్న సంస్కారాల చేతనే కచ్చితంగా నిర్ణయింపబడుతుంది. అయితే, ముఖ్యమైన వాస్తవమేమిటంటే, స్వర్గ స్థితి గాని, అలాగే నరక స్థితి గాని శాశ్వతమైనవి కావు. వ్యక్తి ప్రత్యేక ఆత్మ యొక్క జీవితంలో వాటి ప్రయోజనాన్ని నెరవేర్చిన తర్వాత, ఆ స్థితులు ముగిసిపోతాయి (అవి శాశ్వతంగా కొనసాగవు).

Para 310.2

Vivification of impressions

The coarser sensual desires, like lust and their emotional products like hate and anger, all contribute to the life of delusion and suffering prevalent in the hell state. The finer desires-like idealistic aspirations, aesthetic and scientific interests, goodwill toward neighbors and others, and their emotional products like personal love or fellow-feeling-contribute to the life of enlightenment and pleasure prevalent in the heaven state. These states for most souls consist in reliving the experiences of the earthly life by vivification of the impressions left by them. Their duration and nature are dependent upon the duration and nature of the experiences undergone by the soul while in the physical body.

సంస్కారాలను పునరుజ్జీవింపజేయడం

అధమమైన ఇంద్రియ సుఃఖానికి సంబంధించిన కోరికలు —— ఉదాహరణకు కామం, మరియు వాటి భావోద్వేగపరమైన ఉత్పత్తులే అయిన ద్వేషం, క్రోధం —— ఇవన్నీ భ్రమ మరియు బాధలు ప్రబలంగా ఉండే నరక స్థితికి చెందిన జీవితానికి దోహదం చేస్తాయి. ఆదర్శవంతమైన ఆకాంక్షలు, సౌందర్యానికి మరియు విజ్ఞాన శాస్త్రానికి సంబంధించిన ఆసక్తులు; పొరుగు వారిపట్ల, ఇతరుల పట్ల సద్భావం, మరియు వాటి భావోద్వేగ ఉత్పత్తులైన వ్యక్తిగత ప్రేమ లేదా సానుభూతి – ఇవన్నీ స్వర్గస్థితిలో ప్రబలంగా

ఉండే జ్ఞాన వికాసం మరియు ఆనందంతో కూడిన జీవితానికి దోహదం చేస్తాయి. చాలా ఆత్మల విషయంలో, స్వర్గ నరక స్థితులలో జరిగేది ఏమిటంటే, వారు వెనుకకు మిగిల్చిన సంస్కారాలను పునరుజ్జీవింపజేయడం ద్వారా భూమి మీద గడిపిన జీవితంలో ప్రోగుచేసుకున్న అనుభవాలను పునరుద్ధరించచడమే అవుతుంది. ఈ స్థితుల (స్వర్గం, నరకం) కాల వ్యవధి మరియు స్వభావం, ఆత్మ భౌతిక శరీరంలో ఉన్నప్పుడు లోనైన అనుభవాల కాల వ్యవధి మీద మరియు స్వభావం మీద ఆధార పడి ఉంటుంది.

Page_311

Para 311.1

Termination of hell and heaven state

Just as a phonograph record is set aside after the needle has traveled through each groove, the hell state and the heaven state terminate after consciousness has traversed the imprints left by earthly life. Just as the song produced by the record is strictly determined by the original song recorded on it, the quality of intensified and magnified experiences the soul passes through after death is strictly determined by the kind of life that was led on earth in the physical body. From this point of view, heaven and hell are shadows cast by one's earthly life.

స్వర్గ, నరక స్థితుల ముగింపు

ప్రతి గాడి గుండా సూది ప్రయాణించిన తర్వాత, ఫోనోగ్రాఫ్ రికార్డును ఎలా అయితే పక్కన పెట్టేస్తామో, అలాగే భూమి మీద గడిపిన జీవితంలో ప్రోగుచేసుకొన్న సంస్కారాల గుండా చైతన్యం ప్రయాణించిన తర్వాత, నరకస్థితి మరియు స్వర్గస్థితి ముగిసిపోతాయి. రికార్డు చేయడం ద్వారా రూపొందించబడిన పాట, సంబంధిత ప్లేట్ మీద రికార్డు చేయబడిన అసలు పాట ద్వారానే ఎలా అయితే కచ్చితంగా నిర్ణయింపబడుతుందో, అలాగే మరణం తర్వాత ఆత్మ లోనవ్వవలసిన తీవ్రమైన మరియు బహుళమైన అనుభవాల నాణ్యత, భూమి మీద స్థూలశరీరంతో ఉన్నప్పుడు గడిపిన జీవితం చేతనే కచ్చితంగా నిర్ణయింపబడుతుంది. ఈ దృష్టి కోణం నుండి చూస్తే, స్వర్గ నరకాలు అనేవి భూమి మీద ఒక వ్యక్తి జీవించిన జీవితం విసిరిన నీడలే అని చెప్పవచ్చును.

Para 311.2

Retrospective survey of earthly experiences

Heaven and hell would, however, serve no specially useful purpose in the life of the individual soul if they were to consist merely of mental revival of the earthly past. That would mean bare repetition of what has already occurred. Consciousness in these after-death states is in a position to make a leisurely and effective survey of the animated record of earthly life. Through intensification of experiences, it can observe their nature with better facility and results. On earth, the consciousness of most persons is predominantly objective and forward-looking and under the pressure of unspent sanskaras. It is mostly concerned with the possible fulfill ment of sanskaras through the present or the future. In life after death the consciousness of most persons is predominantly subjective and

retrospective. With the absence of forward-goading sanskaras, it is, as in reminiscences, mostly preoccupied with reviewing and assessing the significance of the past.

భూమి మీద పొందిన అనుభవాల పునః సమీక్ష

అయితే, 'స్వర్గం మరియు నరకం' అనేవి కేవలం భూమి మీద గడిపిన గతం యొక్క పునరుజ్జీవనానికి మాత్రమే సంబంధించినవి అయితే, వ్యక్తి ప్రత్యేకమైన ఆత్మ జీవితంలో అవి ప్రత్యేకంగా ఉపయోగకరమైన ప్రయోజనాన్ని అందించలేవు కదా! అప్పుడు దాని అర్థం 'అప్పటికే జరిగి పోయిన దానిని ఉన్నది ఉన్నట్టుగా పునరావృతం చేయడమే' అవుతుంది కదా! చైతన్యం, ఈ మరణానంతర స్థితులలో పునరుద్ధరింపబడిన 'భూమి మీద గడిపిన జీవితం యొక్క రికార్డును' ప్రశాంతంగాను మరియు సమర్ధవంతంగానూ, ప్రతి అంశాన్ని విడివిడిగా పరిశీలన చేసే స్థితిలో ఉంటుంది. ఇక్కడ అనుభవాలు తీవ్రతరం అవ్వడం ద్వారా, అనుభవాల స్వభావాన్ని మరింత సౌకర్యవంతంగాను, ఫలవంతంగాను చైతన్యం పరిశీలించగలుగుతుంది. భూమి మీద నివసించే చాలామంది వ్యక్తుల చైతన్యం, ప్రధానంగా వస్తు సంబంధమైనదిగా ఉంటుంది, మరియు ప్రగతిశీలమై ఉంటూ, ఖర్చు కాని సంస్కారాల ఒత్తిడిలో ఉంటుంది. చైతన్యం, ఎక్కువగా వర్తమానం ద్వారా గాని లేదా భవిష్యత్ ద్వారా గాని సంస్కారాలను సాఫల్యం చేసుకొనే అవకాశాల అన్వేషణలో తలమునకలై ఉంటుంది. మరణానంతర జీవితంలో చాలామంది వ్యక్తుల చైతన్యం, ప్రధానంగా కర్తృ ప్రధానమైనది గాను మరియు జరిగిపోయిన విషయాలను పునస్సమీక్ష చేసేదిగాను ఉంటుంది. మరణానంతర జీవితంలో, ముందుకు నెట్టే సంస్కారాలు లేకపోవడంతో, పాత జ్ఞాపకాలను నెమరు వేసుకోడం లాగా, చైతన్యం ప్రధానంగా సమీక్షతోను, గతం యొక్క ప్రాముఖ్యతను అంచనా వేయడంలోను నిమగ్నమై ఉంటుంది.

Para 311.3

Analogy of cinema

The fret and fury of immediate responses to the changing situations of earthly life is replaced in life after death by a more leisurely mood, freed from the urgency of immediately needed actions. All the experiences of the earthly career are now available for reflection in a form more vivid than is possible through memory in earthly life. The shots of earthly life have all been taken on the cinematic film of the mind, and it is now time to study the original earthly life through the magnified projections of the filmed record on the screen of subjectivized consciousness.

సినిమా ఉపమానం

భూమి మీద గడిపే జీవితంలో 'మారుతున్న పరిస్థితుల పట్ల కోపం, చికాకు వంటి తక్షణ ప్రతిస్పందల అవసరం గాని, తక్షణమే కర్మలు చేయాల్సిన అవసరం గాని' ఉంటుంది. అయితే, మరణానంతర జీవితంలో, తక్షణ ప్రతిచర్యల అవసరం నుండి విముక్తి కలగడంతో, జీవితం ప్రశాంత మనోవైఖరి చేత భర్తీ చేయబడుతుంది. భూమి మీద గడిపిన జీవితంలోని అనుభవాలన్నీ, భూ జీవితంలో జ్ఞాపక శక్తి ద్వారా సాధ్యమయ్యేదానికంటే, దృష్టి సారించడానికి ఇప్పుడు మరింత స్పష్టమైన రూపంలో అందుబాటులో ఉంటాయి. భూమి మీది జీవితం యొక్క దృశ్యాలన్నీ, మనస్సు అనే సినిమా ఫిలిం మీద పొందుపరచబడతాయి.

చిత్రీకరించబడిన ఫిలిం యొక్క ఈ దృశ్యాలను, వ్యక్తిప్రత్యేకం కావింపబడిన చైతన్యపు తెర మీద పెద్దవి చేసి, వాస్తవంగా భూమి మీద జీవించిన జీవితాన్ని అధ్యయనం చేసే సమయమిది.

Para 311.4

Assimilation of earthly experiences

Thus the hell state and the heaven state become instrumental in the assimilation of experiences acquired in the earthly phase; and the individualized soul can start its next incarnation in a physical body with all the advantages of digested experience. The lessons learned by the soul through such stocktaking and reflection are confirmed in the mental body by the power of their magnified suffering or happiness. They become, for the next incarnation, an integral part of the intuitive makeup of active consciousness, without in any way involving detailed revival of the individual events of the previous incarnation. The truths absorbed by the mind in the life after death become in the next incarnation a part of inborn wisdom. Developed intuition is consolidated and compressed understanding, distilled through a multitude of diverse experiences gathered in previous lives.

భూమి మీద సమీకరించిన అనుభవాలను ఒంటబట్టించుకోవడం (జీర్ణించుకోవడం)

ఆ విధంగా, నరకస్థితి మరియు స్వర్గస్థితి అనేవి భూమి మీద గడిపిన జీవన దశలో పొందిన అనుభవాలను ఒంటబట్టించుకోడానికి ఉపకరిస్తాయి. వ్యక్తి ప్రత్యేక ఆత్మ, తాను అవగతం చేసుకొన్నఅనుభవవం యొక్క అన్ని ప్రయోజనాలతోను ఒక భౌతిక శరీరంలో తన తదుపరి జన్మను ప్రారంభించవచ్చును. అటువంటి, విషయ పరిశీలన ద్వారాను మరియు చింతన ద్వారాను ఆత్మ నేర్చుకొన్న పాఠాలు, మానసిక శరీరంలో వాటి విస్తారమైన బాధ లేదా ఆనందం యొక్క శక్తి ద్వారా నిర్ధారింపబడతాయి. మునుపటి జన్మలోని విడివిడి సంఘటనల వివరణాత్మకమైన పునరుద్ధరణ లేకుండానే, నేర్చుకొన్న పాఠాలు తరువాతి జన్మ యొక్క క్రియాశీల చైతన్యానికి చెందిన సహజసిద్ధమైన మానసిక కూర్పులో అంతర్భాగమౌతాయి. మరణానంతర జీవితంలో మనస్సు అవగతం చేసుకున్న సత్యాలు, తదుపరి జన్మలో జన్మతః సంక్రమించే జ్ఞానంలో భాగమవుతాయి. గత జన్మలలో ప్రోగుచేసుకొన్న పరస్పర విరుద్ధమైన, లెక్కలేనన్ని అనుభవాలను వడకట్టడం ద్వారా ఏకీకృతం చేయబడిన మరియు కుదించబడిన అవగాహనయే మరు జన్మలో అభివృద్ధి చెందిన అంతరాత్మ ప్రబోధం అవుతుంది.

Page_312

Para 312.1

Heaven and hell and release of wisdom

Different souls start with different degrees of intuitive wisdom as their initial capital for the experiments and adventures of their earthly careers. This intuition may seem to have been the product of past experiences, thus adding to the equipment of the psyche; but it is more truly an unfoldment of what was already latent in the individualized soul. From this deeper point of view, the experiences of earthly life-as well as the reflective and consolidating processes they are subjected to in life after death- are merely instrumental in gradually releasing to the surface the intuitive wisdom already latent in the soul from the very beginning of creation. As is true of the earthly career and its

experiences, the states of hell and heaven in the life after death are also integral parts of and incidents in that journey of the individualized soul, which is ultimately meant to reach the Source of all things.

స్వర్గం, నరకం – జ్ఞానం విడుదల కావడం

వేర్వేరు ఆత్మలు, భూమి మీద అవి గడిపే జీవితాలలో ప్రయోగాలు మరియు సాహసాలు చేయడం కోసం వివిధ స్థాయిలకు చెందిన అంతరాత్మ ప్రబోధ జ్ఞానాన్ని తమ ప్రారంభ మూలధనంగా పెట్టి ప్రయాణం ప్రారంభిస్తాయి. ఈ అంతరాత్మ ప్రబోధ జ్ఞానం, గత అనుభవాలనుండి ఉత్పన్నమైనదిగాను, తత్ఫలితంగా అది మనస్తత్వానికి జోడింపబడిన ఒక అదనపు వస్తువుగాను కనిపించవచ్చును. అయితే, నిజానికది వ్యక్తి ప్రత్యేక ఆత్మలో అప్పటికే అంతర్లీనంగా దాగి ఉన్న విషయాల వ్యక్తీకరణ మాత్రమే. ఈ లోతైన దృష్టి కోణం నుండి చూసినప్పుడు, భూమి మీద గడిపే జీవితంలోని అనుభవాలు, అలాగే మరణానంత జీవితంలో ఎదురయ్యే ఆలోచనలతో కూడిన మరియు ఏకీకృతం చేసే ప్రక్రియలన్నీ కూడా, సృష్టి ఆరంభం నుండి ఆత్మలో అంతర్లీనంగా దాగి ఉన్న సహజ జ్ఞానాన్ని క్రమంగా ఉపరితలం మీదకు విడుదల చేయడంలో సాధనాలుగానే ఉపకరిస్తాయి. భూమి మీద గడిపే జీవితం మరియు దాని అనుభవాల లాగే, మరణానంతర జీవితంలోని స్వర్గ నరక స్థితులు కూడా, వ్యక్తి ప్రత్యేక ఆత్మ యొక్క జీవితంలో అంతర్భాగాలే అవుతాయి మరియు ఆత్మ యొక్క ప్రయాణంలో జరిగిన సంఘటనలే అవుతాయి. వ్యక్తి ప్రత్యేక ఆత్మ అంతిమంగా సమస్త విషయాల మూలాన్ని చేరుకోవలసిందే.

Reincarnation and Karma: Part III

పునర్జన్మ-కర్మ: భాగం III

The Existence and the Memory of Past Lives

గత జన్మల ఉనికి మరియు జ్ఞాపకం

Page_313

Para 313.1

Gateways of birth and death

Those who have immediate access to the supersensible truths concerning the life of the soul and its reincarnation know, through their unclouded perception, that so-called birth is only an incarnation of the individualized soul in the gross sphere. The unbroken continuity of the life of the reincarnating soul is punctuated by birth and death, both of which are comparable to gateways in the stream of life as it advances from one type of existence to another. Both are equally necessary in the greater life of the soul, and the interval between death and birth is as necessary as the interval between birth and death.

జననం మరియు మరణం అనే ప్రవేశ ద్వారాలు

ఆత్మ యొక్క జీవితం గురించిన మరియు దాని పునర్జన్మ గురించిన సర్వోత్కృష్ట సత్యాలను తక్షణమే అందుబాటులోకి తెచ్చుకోగలిగినవారు "జననం, అని పిలువబడేది వ్యక్తి ప్రత్యేక ఆత్మ స్థూల భువనంలో మరొక జన్మనెత్తడం మాత్రమే" అని

స్పష్టమైన అవగాహన' ద్వారా తెలుసుకొంటారు. "ఆత్మ, పునర్జన్మల నెత్తుతూ దాని జీవితం అవిచ్ఛిన్నంగా కొనసాగే ప్రక్రియలో" జననం మరియు మరణం అనే విరామాలు ఉంటాయి. జీవన స్రవంతి ఒక రకమైన అస్తిత్వం నుండి మరొక రకానికి పురోగమిస్తున్నప్పుడు, జనన మరణాలు రెండిటినీ జీవన స్రవంతిలో ప్రవేశించడానికి ప్రవేశ ద్వారాలతో పోల్చ వచ్చును. ఆత్మ యొక్క 'ఉన్నత జీవనానికి' ఈ రెండూ సమానంగా అవసరమైనవే మరియు జననానికి, మరణానికి మధ్య విరామం ఎంత అవసరమో, మరణానికి జననానికి మధ్య కూడా విరామం అంతే అవసరం.

Para 313.2

Demands of Intuition

As is true of those who consider death to be the termination of individual existence, those who consider the birth of body to be its beginning are also confronted with a conflict between their false assumptions and the claims of rationalized intuition. From the standpoint of individual justice, the uneven distribution of good and bad in relation to material happiness or prosperity seems seriously to impugn the rationality and justification of the entire scheme of the universe. To see the virtuous at times suffering deeply and the vicious possessing the amenities of pleasure creates insurmountable difficulties for anyone who prefers to look upon life as being meant to fulfill an eternal and divine purpose.

అంతరాత్మ ప్రబోధం కోరుకొనేది

మరణాన్ని వైయక్తిక అస్తిత్వానికి ముగింపుగా భావించే వారు 'తమ అసత్యపు ఊహలకు మరియు హేతుబద్దమైన అంతరాత్మ ప్రబోధానికీ' మధ్య సంఘర్షణను తప్పనిసరిగా ఎదుర్కొంటారు. అలాగే శరీరం యొక్క పుట్టుకను వైయక్తిక అస్తిత్వం యొక్క ప్రారంభంగా భావించేవారు కుడా అదే విధమైన సంఘర్షణను ఎదుర్కొంటారు. 'వ్యైయక్తిక న్యాయం' (ఒక వ్యక్తికి సంబంధించిన న్యాయం) అనే దృష్టికోణం నుండి చూసినప్పుడు, భౌతిక సుఖం లేదా సంపదల విషయానికి సంబంధించి, మంచి-చెడులు అసమానంగా పంచబడడం అనేది, విశ్వం అనే యావత్ ప్రణాళిక యొక్క హేతుబద్దతను మరియు సమర్ధనీయతను తీవ్రంగా ప్రశ్నార్ధకం చేస్తున్నట్లు అనిపించవచ్చును. జీవితం 'శాశ్వతమైనది మరియు దైవీయమైనది' అయిన ఒక ప్రయోజనాన్ని నెరవేర్చడానికి ఉద్దేశింపబడిందని భావించేవారు ఎవరైనా సరే, 'సన్మార్గులు కొన్నిసార్లు తీవ్రమైన బాధలు అనుభవించడం, దుర్మార్గులు ఆనందపు సౌఖ్యాలను కలిగి ఉండటం' చూసినప్పుడు, వారు తీవ్రమైన అయోమయానికి గురి అవుతారు.

Page_314

Para 314.1

Tendency to accept deeper explanations

Unless there is some deeper explanation forthcoming, the human mind is riddled with agonizing perplexities that tend to embitter a person's general outlook on life and foster a callous cynicism. This in many ways is even worse than the deepest personal sorrow that death may cause. But in spite of all appearances to the contrary, the human mind has in it an inborn tendency to try to restore to itself

a deep and unshakable faith in the intrinsic sanity and value of life. Except where artificial resistances are created, it finds acceptable those explanations that are in conformity with this deeper law of the spirit.

లోతైన వివరణలను అంగీకరించే వైఖరి

ఈ సమస్యకు ఏదో ఒక లోతైన వివరణ దొరకకపోయినట్లయితే, మానవ మనస్సు వేదనతో కూడిన అయోమయంతో నిండిపోతుంది. ఇది, జీవితంపై ఒక వ్యక్తికున్న సాధారణ దృక్పథాన్ని బలహీనపరచి, 'నిర్దయతో కూడిన మొండితనాన్ని' పెంచి పోషిస్తుంది. మరణం కలిగించే తీవ్రమైన వ్యక్తిగత దుఖం కంటే, ఇదే అనేక విధాలుగా ఘోరమైనది. పైకి విరుద్ధంగా కనిపించినప్పటికీ, మానవ మనస్సు పుట్టుకతోనే ఒక సహజమైన వైఖరిని కలిగి ఉంటుంది. అది ఏమిటంటే, జీవితం యొక్క అంతర్గత స్పష్టతపైన మరియు విలువపైన లోతైన, అచంచలమైన విశ్వాసాన్ని పునరుద్ధరించుకోడానికి ఎప్పటికప్పుడు ప్రయత్నిస్తుంది. కృత్రిమ ప్రతిఘటనలు సృష్టింపబడిన చోట తప్ప, మానవ మనస్సు లోతైన దైవీశాసనానికి అనుగుణంగా ఉన్న వివరణలను ఆమోదయోగ్యమైనవిగానే కనుగొంటుంది.

Para 314.2

Effect of getting a new brain

Those who have direct access to the truth of reincarnation are even fewer than those who have direct access to the truth of the immortality of the individual soul. The memories of all past lives are stored and preserved in the mental body of the individual soul, but they are not accessible to the consciousness of ordinary persons because a veil is drawn over them. When the soul changes its physical body, it gets a new brain; and its normal waking consciousness functions in close association with the brain processes. Under ordinary circumstances, only the memories of the present life can appear in consciousness because the new brain acts as a hindrance to the release of the memories of those experiences that had been gathered through the medium of other brains in past lives.

ఒక క్రొత్త మెదడును పొందడం వలన ఏర్పడే పర్యవసానాలు

'పునర్జన్మ అనే సత్యం' నేరుగా అందుబాటులో ఉన్నవారు, 'ఆత్మ అమరమైనది' అనే సత్యం నేరుగా అందుబాటులో ఉన్నవారి కంటే సైతం చాల తక్కువగానే ఉంటారు. గత జీవితాలన్నింటి జ్ఞాపకాలు, వ్యక్తిగత ఆత్మ యొక్క మానసిక శరీరంలో నిల్వ చేయబడి, భద్రపరచబడతాయి. కాని, ఆ జ్ఞాపకాలు సాధారణ మానవుల చైతన్యానికి అందుబాటులో ఉండవు. ఎందుకంటే, సంబంధిత శరీరం రాలిపోగానే వాటిపై ఒక ముసుగు వేయబడుతుంది. ఆత్మ తన భౌతిక శరీరాన్ని మార్చినప్పుడు, అది ఒక క్రొత్త మెదడును పొందుతుంది. 'ఆత్మకు జాగ్రదావస్థలో ఉండే సాధారణ చైతన్యం', ఈ క్రొత్త మెదడు యొక్క కార్యప్రక్రియలతో సన్నిహిత సంబంధం ఏర్పరచుకొని తన విధులను నిర్వహిస్తుంటుంది. సాధారణ పరిస్థితులలో, చైతన్యంలో ప్రస్తుత జీవితానికి సంబంధించిన జ్ఞాపకాలు మాత్రమే కనిపిస్తాయి; ఎందుకంటే, గత జీవితాలలో ఇతర మెదడులను మాధ్యమాలుగా చేసుకోవడం ద్వారా సేకరించిన అనుభవాల జ్ఞాపకాలను విడుదల చేయడానికి ఈ క్రొత్త మెదడు అడ్డగిస్తుంది కాబట్టి.

Para 314.3

Memory of past lives

In rare cases, in spite of the resistance offered by the brain, some memories of past lives leak into the present life in the form of dreams that are completely unexplainable in terms of the present life. An individual may see persons in his dreams whom he has never seen in his present life. It often happens that those who appeared in the dreams were persons whom he had met in his past lives. But of course such dreams, when they are of the ordinary type, cannot be treated as a memory of past lives. They merely indicate that the imagination at work in the dreams was influenced by information taken from past lives. The real memory of past lives is clear, steady and sure like the memory of the present life. When it comes to an individual, he no longer has any doubt about his having existed in several previous lives along with many other individuals. Just as he cannot doubt his own past life in the present incarnation, he cannot doubt his life in past incarnations.

గత జీవితాల జ్ఞాపకం

కొన్ని అరుదైన సందర్భాలలో, క్రొత్త మెదడు ప్రతిఘటిస్తున్నప్పటికి, గత జీవితాలకు సంబంధించిన కొన్ని జ్ఞాపకాలు, ప్రస్తుత జీవిత పరంగా పూర్తిగా వివరించడానికి వీల్లేని కలల రూపంలో జొరబడతాయి. ఒక వ్యక్తి, తన ప్రస్తుత జీవితంలో ఎన్నడూ చూసి ఎరుగని వ్యక్తులను తన కలలో చూడవచ్చును. కలలో కనిపించిన వ్యక్తులు, గత జీవితంలో తనను కలుసుకొన్న వ్యక్తులే కావడం తరచు జరుగుతుంది. కాని వాస్తవానికి, అటువంటి కలలు, సాధారణ రకానికి చెందినవైతే, వాటిని గత జన్మల జ్ఞాపకంగా పరిగణింపకూడదు. కలలలో పనిచేసే ఊహ, గత జన్మలనుండి సేకరింపబడిన సమాచారం వలన ప్రభావితమయ్యిందని అటువంటి కలలు సూచిస్తాయి. గత జన్మలకు చెందిన వాస్తవమైన జ్ఞాపకం, ప్రస్తుత జన్మ యొక్క జ్ఞాపకం వలెనే స్పష్టంగాను, స్థిరంగాను మరియు కచ్చితంగాను ఉంటుంది. సంబంధిత వ్యక్తి యొక్క దృష్టికోణం నుండి చూసినప్పుడు, అనేక గత జీవితాలలో అనేక మంది ఇతర వ్యక్తులతో పాటు తాను జీవించాననే విషయంలో అతనికి ఏమాత్రం సందేహం ఉండదు. ప్రస్తుత జన్మలో తాను అప్పటివరకూ గడిపిన జీవితాన్ని అతడు ఎలా అయితే సందేహించలేడో అలాగే, గత జన్మలలో తాను గడిపిన జీవితాన్ని కూడా సందేహించలేడు.

Page_315

Para 315.1

Release of memory of past lives

The number of persons who can remember their past lives is very small compared with the vast majority, who are so completely bound to the gross sphere of existence that they do not even suspect super-sensible realities. The release of such memories is severely conditioned by the limitations of the brain, as long as consciousness is entangled with the physical body and its brain processes. When consciousness is emancipated from the limitations imposed by the brain, it can recover and reestablish the memories of past lives, which are all stored in the mental body. This involves a degree of detachment and understanding that only the spiritually advanced can have. The memory of past lives can come with full clarity and certainty, even to those who are still crossing the inner planes of consciousness but have not yet become spiritually perfect.

గత జీవితాల జ్ఞాపకాలు ప్రస్తుత జీవితంలో వెల్లడి కావడం

అధిక సంఖ్యాకులకు వారి గత జీవితాలు జ్ఞాపకముండవు. వారితో పోలిస్తే, గత జీవితాలను గుర్తించు కోగలిగిన వ్యక్తులు చాల తక్కువగానే ఉంటారు. అధిక సంఖ్యాకులు స్థూల ప్రపంచపు అస్తిత్వానికే పూర్తిగా అంటిపెట్టుకొని ఉంటారు; ఇంద్రియ గ్రహణకు ఆవల నున్న వాస్తవాల గురించి వారికి కనీస సందేహం కూడా కలుగదు. చైతన్యం, భౌతిక శరీరం యొక్క ప్రక్రియలలోను మరియు దాని మెదడు యొక్క ప్రక్రియలలోను చిక్కుకుపోయి ఉన్నంత వరకు, అటువంటి జ్ఞాపకాల విడుదల మెదడు యొక్క పరిమితులకు తీవ్రంగా లోబడే ఉంటుంది. మెదడు విధించిన పరిమితుల నుండి చైతన్యం విముక్తి పొందినప్పుడు, చైతన్యం 'మానసిక శరీరంలో నిల్వ చేయబడిన గత జీవితాల్లోని జ్ఞాపకాలను తిరిగి పొందగలదు మరియు వాటిని పునఃస్థాపించుకోగలదు కూడా. ఆధ్యాత్మికంగా పురోగమించిన వారికి మాత్రమే ఉండే నిస్సంగత్వం మరియు అపగాహన ఉన్నప్పుడే జ్ఞాపకాలను తిరిగి పొంది, సుస్థాపితం చేసుకొనే స్థితి ప్రాప్తిస్తుంది. ఇంకనూ ఆధ్యాత్మికంగా పరిపూర్ణులు కానప్పటికీ, అంతర్ చైతన్య భూమికలను దాటుతున్న వారికి సైతం, గత జీవితాల యొక్క జ్ఞాపకాలు పూర్తి స్పష్టతతోను మరియు కచ్చితత్వంతోనూ వెల్లడి కాగలవు.

Para 315.2

Loss of memory of past lives does not affect progress

The memory of past lives does not come back to a person, except in abnormal and rare cases, unless he is sufficiently advanced from the spiritual point of view. This provision made by the laws of life secures unhampered spiritual evolution of the individualized soul. At first view it might seem that the loss of memory of previous lives is a total loss, but this is far from being so. For most purposes, knowledge about past lives is not at all necessary for the guidance of the onward course of spiritual evolution. Spiritual evolution consists in guiding life in the light of the highest values perceived through intuition, and not in allowing it to be determined by the past. In many cases, even the memory of the present life acts as an obstacle for certain adjustments demanded by the spiritual requirements of the changing situations of life. The problem of emancipation may in a sense be said to be a problem of securing freedom from the past-which, in the case of those who are bound to the wheel of birth and death, inexorably shapes the present life.

'గత జీవితాల జ్ఞాపకాన్ని కోల్పోవడం' అనేది పురోగతిని ప్రభావితం చేయదు

ఒక వ్యక్తికి అతని గత జీవితాలకు సంబంధించిన జ్ఞాపకాలు తిరిగి రావు. అయితే, ఆధ్యాత్మిక దృష్టిలో తగినంతగా పురోగమించిన కొన్ని అసాధారణమైన లేదా అరుదైన సందర్భాలు దీనికి మినహాయింపు. జీవిత శాసనాల ద్వారా రూపొందించబడిన ఈ నిబంధన, వ్యక్తి ప్రత్యేక ఆత్మ యొక్క ఆధ్యాత్మిక పరిణామం నిరాటంకంగా సాగేలా సురక్షితం చేస్తుంది. గత జీవితాల జ్ఞాపక శక్తిని కోల్పోవడం అంటే, పూర్తిగా నష్టపోవడమే అని తొలి వీక్షణలో అనిపించవచ్చును. కాని ఇది నిజం కాదు. చాలా విషయాలకు సంబంధించి, ఆధ్యాత్మిక పరిణామం యొక్క పురోగమనాన్ని నిర్దేశించడానికి, గత జన్మల గురించిన జ్ఞానం అవసరం ఉండదు. ఆధ్యాత్మిక పరిణామం అనేది, అంతరాత్మ ప్రబోధం ద్వారా గ్రహించిన అత్యున్నత విలువల వెలుగులో జీవితాన్ని నిర్దేశించడంలోనే ఉంటుంది; అంతేగాని 'జీవితం గతం చేత నిర్ణయింపబడడంలో' ఉండదు. అనేక సందర్భాలలో,

మారుతున్న జీవిత పరిస్థితుల ఆధ్యాత్మిక అవసరాల రీత్యా చేయవలసిన కొన్ని సర్దుబాట్లకు, ప్రస్తుత జీవితం యొక్క జ్ఞాపకం కూడా అడ్డంకిగా పరిణమిస్తుంది. ఒక భావంలో, విముక్తి అనే సమస్యను, గతం నుండి స్వేచ్ఛను పొందే సమస్యగానే చెప్పవచ్చును. జనన మరణ చక్రానికి బందీ అయిపోయిన వారి విషయంలో, ప్రస్తుత జీవితాన్నిగతం నిర్దాక్షిణ్యంగా మలుస్తుంది.

Para 315.3

Shielding from complications

Life would be infinitely more complicated if one who is not spiritually advanced were burdened by the conscious memory of numberless past lives. He would be dazed and unsettled by the diversity of settings in which persons would appear to him in the light of his memory. He is not called upon to face such confusion, however, because he is shielded from the resurrection of the memory of past lives. Things and persons come to him in a limited and definite context and setting, with the result that he finds it easy to determine his actions and responses in the light of what he knows from the present life.

సంక్లిష్టతల నుండి రక్షింపబడడం

ఆధ్యాత్మికంగా పురోగమించని వ్యక్తి గనుక లెక్కలేనన్ని గత జన్మల యొక్క ఎరుకతో కూడిన జ్ఞాపకాల భారాన్ని మోస్తూ ఉంటే, జీవితం అనంతంగా మరింత సంక్లిష్టమైపోతుంది. అతని జ్ఞాపకాల వెలుగులో, అతనికి కనిపించే ప్రజల యొక్క వైవిధ్యభరితమైన నేపధ్యాలను చూసి దిగ్భ్రాంతికి గురవుతాడు మరియు అశాంతి చెందుతాడు కూడా. అయితే, గత జీవితాల జ్ఞాపకాలు పునరుద్ధరింపబడడం నుండి అతడు రక్షింపబడతాడు కాబట్టి, అటువంటి గందరగోళాన్నిఎదుర్కోవాల్సిన అవసరం అతనికి ఉండదు. 'విషయాలు మరియు వ్యక్తులు' పరిమితమైన మరియు నిర్దిష్టమైన సందర్భంలో మరియు నిర్దిష్టమైన నేపధ్యంతో అతని ముందుకు వస్తాయి. దాని ఫలితంగా, ప్రస్తుత జీవితం నుండి అతనికి ఏర్పడిన జ్ఞానం యొక్క వెలుగులో తన చర్యలను మరియు ప్రతిస్పందనలను అతడు సులభంగా నిర్ణయించుకోగలుగుతాడు.

Page_316

Para 316.1

This does not mean that his actions and responses are entirely determined by what he knows from his present life. All that has happened in past lives also has its own unconscious but effective share in determining his actions and responses. In spite of the actual influence of past lives, the fact remains that since he is shielded from the resurrection of conscious memory, his consciousness is not subject to the confusion that would result if the conscious memory of past lives were among the data he had to consider for the purpose of determining his actions and responses.

ప్రస్తుత జీవితంలో అతను తెలుసుకొన్న విషయాల ద్వారానే అతని చర్యలు, ప్రతిస్పందనలు పూర్తిగా నిర్ణయింపబడతాయని, దీని అర్థం కాదు. గత జీవితాలలో జరిగినదంతా, అతని ప్రస్తుత చర్యలను మరియు ప్రతిస్పందనలను నిర్ణయించడంలో సమర్థవంతమైన పాత్రను పోషిస్థాయి. అయితే, అదంతా ఎరుక లేకుండానే జరుగవచ్చును గాక! కాని, వాస్తవమేమిటంటే,

వర్తమాన జీవితం మీద గత జీవితాల నిజ ప్రభావం ఉన్నప్పటికీ కూడా, అతను 'గత జీవితాలకు చెందిన ఎరుకతో కూడిన జ్ఞాపకం పునరుద్ధరింపబడడం' నుండి రక్షింపబడ్డాడు కాబట్టి, అతని చర్యలను, ప్రతి చర్యలను నిర్ణయించడంలో అతని చైతన్యం అయోమయానికి గురి కాదు. అలా కాకుండా, అతని చర్యలను, ప్రతి చర్యలను నిర్ణయించడంలో గత జీవితాల యొక్క ఎరుకతో కూడిన జ్ఞాపకం పరిగణనలోకి తీసుకోవాల్సి వస్తే మాత్రం అతని చైతన్యం అయోమయానికి గురి అయి ఉండేది. .

Para 316.2

Conditions for release of memory

The resurrection of the memory of past lives can be faced without confusion or loss of balance only when the person has become desireless and has lost all feeling of "mine" and "thine." Those whom he once looked upon as belonging to him might be seen in the present life belonging to someone else. And if he were to continue his attachments and supposed claims, he would create untold complications, misery, and confusion for himself and others. Possessiveness of all types has to be purged from the mind if the aspirant is to be spiritually prepared to withstand the disturbing influence of memories from past lives.

జ్ఞాపకాలు వెల్లడి కావడానికి అవసరమైన పరిస్థితులు

ఒక వ్యక్తి 'ఎట్టి కోరికలు లేని స్థితిని' చేరుకున్నప్పుడు మాత్రమే, మరియు "నీది", "నాది" అనే భావనను పోగొట్టుకొన్నప్పుడు మాత్రమే, గత జీవితాలకు సంబంధించిన జ్ఞాపకాలు పునరుద్ధరింపబడడాన్ని, ఎలాంటి గందరగోళం లేకుండా లేదా సమతూకాన్ని కోల్పోకుండా ఎదుర్కోగలుగుతాడు. ఉదాహరణకు, ఒకప్పుడు (గత జీవితాలలో) తనకు చెందినవానిగా పరిగణింపబడిన వ్యక్తులు, ప్రస్తుత జీవితంలో వేరొకరికి చెందినవారుగా పరిగణింపబడవచ్చును. అతడు గనుక, తన అనుబంధాలను మరియు ఊహాజనిత హక్కులను కొనసాగించినట్లైతే, అతను తనకు మరియు ఇతరులకు, చెప్పలేనన్ని సంక్లిష్టతలను, కష్టాలను మరియు గందరగోళాన్ని సృష్టిస్తాడు. సాధకుడు గనుక, కలవరపెట్టే 'గత జన్మలకు చెందిన జ్ఞాపకాల ప్రభావాన్ని' తట్టుకొని నిలబడడానికి ఆధ్యాత్మికంగా సంసిద్ధుడు కావాలంటే, 'విషయాలను స్వంతం చేసుకోవాలనే' అన్ని రకాల కోర్కెలను మనస్సు నుండి తొలగించుకోవాలి.

Para 316.3

Spiritual preparation

When an individual is spiritually prepared, he is completely desireless and full of impersonal love. All entanglements of the personal ego have disappeared from his mind. He can look upon his old friends and enemies with the same equanimity. He is so lifted out of his limitations that he is the same to relations and nonrelations from his past and present lives. He is free from the idea of any pressing claims and counterclaims on his part against others, or of others against himself, because he has realized the deeper truth of the unity of all life and the illusoriness of mundane happenings.

ఆధ్యాత్మిక సంసిద్ధత

ఒక వ్యక్తి ఆధ్యాత్మికంగా సంసిద్ధుడైనప్పుడు, అతను పూర్తిగా ఎటువంటి కోరికలు లేనివానిగా ఉంటాడు మరియు 'వ్యక్తిసంబంధంలేని ప్రేమతో' నిండి ఉంటాడు. వ్యక్తిగత అహం యొక్క చిక్కులన్నీ అతని మనస్సు నుండి అదృశ్యమైపోతాయి. అతడు అతని పాత స్నేహితులను మరియు శత్రువులను సమభావంతో చూడగలడు. అతడు తన పరిమితులనుండి ఎంతగా బయట పడతాడంటే, అతడు తన గత జన్మలలో తనకు తెలిసిన వారితోనూ, తెలియనివారితోనూ మరియు ప్రస్తుత జన్మలో తెలిసిన వారితోనూ, తెలియనివారితోనూ సమభావంతోనే వ్యవహరిస్తాడు. అతనికి తన తరపున గాని, ఇతరుల తరపున గాని అలాగే తన నుండి గాని లేదా ఇతరుల నుండి గాని ఏ విషయం గురించైనా ఎటువంటి హక్కును లేదా ప్రతిహక్కును కోరాలనే ఆలోచన ఉండదు. ఎందుకంటే, అతడు 'జీవులన్నింటి ఏకత్వం మరియు ప్రాపంచిక సంఘటనల మిథ్యత్వం' గురించిన లోతైన సత్యాన్ని అనుభవపూర్వకంగా తెలుసుకొని ఉంటాడు కాబట్టి.

Page_317

Para 317.1

Wise use of resurrected memory

It is only when a person is thus spiritually prepared that he is unaffected by the revived memory of past lives. Only then is it worth- while for him to have access to it. For he can then have that cool and unerring judgment and pure, incorruptible love that enable him to make right and wise use of the new knowledge gathered through the resurrected memory of past lives. This knowledge opens to him a great deal of information about his own incarnations and those of others connected with him in past lives. It not only enables him to advance further on the spiritual path by conscious karmic adjustments but also to help others on the path by directing them in the light of their past lives.

పునరుద్ధరింపబడిన జ్ఞాపకాలను తెలివిగా ఉపయోగించడం

ఒక వ్యక్తి ఆధ్యాత్మికంగా సంసిద్ధుడైనప్పుడు మాత్రమే, అతడు తన గత జీవితాల జ్ఞాపకాల చేత ప్రభావితం కాకుండా ఉంటాడు. అలా ఆధ్యాత్మికంగా సంసిద్ధుడైనప్పుడు మాత్రమే, గత జీవితాల జ్ఞాపకాలను అందుబాటులోకి తెచ్చుకోవడం అతనికి లాభదాయకంగా ఉంటుంది. ఎందుకంటే, అప్పుడు మాత్రమే అతనికి 'గత జీవితాల యొక్క పునరుద్ధరింపబడిన జ్ఞాపకాల ద్వారా సేకరించబడిన ఈ నూతన జ్ఞానాన్ని, సరిగ్గాను మరియు తెలివిగాను ఉపయోగించుకోడానికి అవసరమైన 'ప్రశాంతమైన, తప్పులు దొర్లని నిర్ణయ సామర్థ్యాన్ని' మరియు 'స్వచ్ఛమైన, నిష్కల్మషమైన ప్రేమను' కలిగి ఉంటాడు కాబట్టి. ఈ నూతన జ్ఞానం, తన సొంత గత జన్మల గురించి మరియు గత జన్మలలో తనతో సంబంధం ఉన్నవారి జన్మల గురించి చాల సమాచారాన్ని అందుబాటులోకి తెస్తుంది. ఇది, 'కర్మకు సంబంధించిన సర్దుబాట్లను ఎరుకతో చేయడం' ద్వారా, ఆధ్యాత్మిక మార్గంలో అతడు మరింత ముందుకు పురోగమించడానికి వీలు కల్పిస్తుంది. అంతేకాకుండా, 'ఇతరుల గత జీవితాల వెలుగులో' వారికి దిశా నిర్దేశం చేయడం ద్వారా' వారికి కుడా సహాయం చేయడానికి ఈ నూతన జ్ఞానం దోహదపడుతుంది.

Para 317.2

Advantages of recovered memory

The speed of spiritual evolution is faster after the natural recovery of the memory of past incarnations. Disentanglement from mundane things is facilitated by conscious knowledge of the history of the development of such entanglements. Spiritual evolution, which was mostly unconscious of the limiting past, now becomes conscious of it. The obstacles as well as the facilities created by the past are now within the reach of consciousness and therefore are capable of being intelligently and carefully handled. Inarticulate intuition is supplemented by rationalized data. Therefore action has less possibility of error and becomes more potent in producing desirable results.

పునరుద్ధరింపబడిన జ్ఞాపకాల వలన కలిగే ప్రయోజనాలు

గత జన్మల జ్ఞాపకాలు సహజంగా పునరుద్ధరింపబడిన తర్వాత, సాధకుని ఆధ్యాత్మిక పరిణామం వేగం పుంజుకొంటుంది. 'ప్రాపంచిక విషయాలతో ఉండే చిక్కుల పరిణామం' గురించి 'ఎరుకతో కూడిన జ్ఞానం' అటువంటి బంధనాల నుండి విముక్తి పొందే ప్రక్రియను సులభతరం చేస్తుంది. ఇప్పటివరకు ఆధ్యాత్మిక పరిణామంలో పరిమితం చేసే గతం యొక్క పాత్ర గురించి చాల వరకు ఎరుక ఉండదు. కాని, ఇప్పుడు అది ఎరుకలోనికి వస్తుంది. 'గతం సృష్టించిన అడ్డంకులు అలాగే సౌలభ్యాలు' ఇప్పుడు చైతన్యానికి అందుబాటులోకి వస్తాయి కాబట్టి, వాటిని తెలివిగాను మరియు జాగ్రత్తగాను నిర్వహించ వచ్చును. ఇప్పటివరకు, అస్పష్టంగా ఉన్న అంతరాత్మ ప్రబోధం, ఇప్పుడు హేతుబద్ధమైన సమాచారం చేత సమర్ధించబడుతుంది. కనుక, చర్యలో దోషం ఉండే అవకాశం చాలా తక్కువగా ఉంటుంది మరియు ఆశించిన ఫలితాలను రాబట్టడం మరింత శక్తివంతంగా ఉంటుంది.

Para 317.3

Knowledge of past lives

The Masters of wisdom, having become spiritually perfect, have no special interest in past incarnations, which are among the many unimportant facts of mundane existence. If they make any use of their knowledge of the past lives of a person, it is only to help him on toward the eternal Truth. Their knowledge of the past places them in a special position to give an aspirant just the guidance he needs. The details of the aspirant's spiritual path are often determined by the incidents of the past, the manner in which he has sought the highest Truth in his past lives, and the obstacles or facilities he has created for himself through his past doings. All these things, which are hidden from the aspirant, are open to the unclouded perception of the Perfect Master, who uses his knowledge in order to accelerate the spiritual progress of the seeker of Truth. The Master leads the aspirant from the place in which he has landed himself through the experimentation and search of several lives. In spiritual matters, as in mundane matters, greater and unerring knowledge means economy of energy and time.

గత జన్మల గురించిన జ్ఞానం

జ్ఞానులైన గురువులు ఆధ్యాత్మికంగా పరిపూర్ణులైనందు వలన, గత జన్మల గురించి వారికి ప్రత్యేకమైన ఆసక్తి ఉండదు. ఎందుకంటే, వారి దృష్టిలో అవి ప్రాపంచిక ఉనికిలో అప్రధానమైన వాస్తవాలలో భాగమే కాబట్టి. ఒక వ్యక్తి యొక్క గత జీవితం గురించి వారికున్న జ్ఞానాన్ని ఉపయోగించినట్లైతే, అటువంటి సందర్భం ఆ వ్యక్తిని శాశ్వత సత్యం వైపుకు నడిపించడంలో సహాయం అందించడానికి మాత్రమే అయి ఉంటుంది. సాధకుని గతం గురించి గురువులకున్న అటువంటి జ్ఞానం, ఒక

సాధకునికి అవసరమైన మార్గదర్శకత్వం అందించడంలో, సంబంధిత గురువులను ఒక ప్రత్యేక స్థానంలో ఉంచుతుంది. సాధకుని ఆధ్యాత్మిక మార్గం యొక్క వివరాలు తరచుగా, గతంలో జరిగిన సంఘటనల చేత – అనగా, గత జీవితాల్లో అత్యున్నత సత్యం కోసం అతడు ఏ విధంగా పరితపించాడు, మరియు గత కర్మల ద్వారా అతడు సృష్టించుకొన్న అడ్డంకులు లేదా సౌకర్యాల చేత —– నిర్ణయింపబడతాయి. సాధకునికి అందుబాటులో లేని ఈ విషయాలన్నీ, సద్గురువు యొక్క స్పష్టమైన అవగాహనకు మాత్రం తెరవబడే ఉంటాయి. సత్యాన్వేషకుని ఆధ్యాత్మిక పురోభివృద్ధిని వేగవంతం చేయడానికి సద్గురువు తన ఈ జ్ఞానాన్ని ఉపయోగిస్తాడు. సాధకుడు అనేక జీవితాలలో చేసిన ప్రయోగాలు మరియు అన్వేషణ ఫలితంగా అతడు చేరుకున్న స్థాయినుండి, సద్గురువు అతణ్ణి ముందుకు నడిపిస్తాడు. ప్రాపంచిక విషయాలలో వలెనే, ఆధ్యాత్మిక విషయాలలో కూడా 'ఘనమైన మరియు దోషరహితమైన జ్ఞానం' అంటే, శక్తిని మరియు కాలాన్ని పొదుపు చేయడం అని అర్థం. (సాధకుడు ఒక సద్గురువును గాని లేదా అవతారుణ్ణి గాని అనుసరించినప్పుడు, అతని శక్తి, కాలం పొదుపుచేయబడుతుంది. ఉదాహరణకు, మానవరూపంలో 84 లక్షల జన్మలకు బదులు సాధకుడు అంతకంటే తక్కువ జన్మలలోనే గమ్యాన్ని చేరిపోతాడు.)

Reincarnation and Karma: Part IV

పునర్జన్మ-కర్మ: భాగం IV

Specific Conditions of an Incarnation

ఒక జన్మ యొక్క నిర్దిష్ట పరిస్థితులు

Page_319

Para 319.1

Sex a specific form of duality

The individualized soul has its beginning and source in the infinite, formless, sexless, and indivisible being of God, who is beyond all forms of duality or evolution. With the beginning of the individualized soul, there is the beginning of duality and evolution, though the specific form of duality consisting in the distinction and attraction based upon sex makes its appearance at a later stage of evolution. Duality exists as soon as there is subject and object - a center of consciousness however dim, and its environment. Sex, on the other hand, is a specific kind of bodily attraction that presupposes differentiation of forms, a specific kind of entanglement of the psyche with the forms, and specific expressions of life and energy.

లింగబేధం (స్త్రీ పురుష భేదం) అనేది ద్వంద్వం యొక్క ఒక కచ్చితమైన రూపం

వ్యక్తి ప్రత్యేక ఆత్మ యొక్క ప్రారంభం మరియు మూలం, 'అనంతుడు, నిరాకారుడు, లింగభేదం లేనివాడు మరియు అవిభాజ్యుడు అయిన భగవంతునిలోనే ఉంటాయి. అంతేకాకుండా, భగవంతుడు అన్ని రూపాల ద్వంద్వత్వానికి లేదా పరిణామానికీ అతీతుడు కూడా. వ్యక్తి ప్రత్యేక ఆత్మ ప్రారంభమవ్వడంతోనే, ద్వంద్వత్వం మరియు పరిణామం ప్రారంభం అవుతాయి. అయితే,

లింగబేధంపై ఆధారపడిన వైరుధ్యం మరియు ఆకర్షణతో కూడిన ద్వంద్వత్వం యొక్క నిర్దిష్ట రూపం, పరిణామం యొక్క తర్వాతి దశలోనే కనిపిస్తుంది. కర్త మరియు కర్మ ఎప్పుడైతే ఉంటాయో, అప్పుడు ద్వంద్వం ఉనికిలోకి వచ్చేస్తుంది. కర్త అనగా ' చైతన్య కేంద్రం' – అది ఎంత మసకగా ఉన్నప్పటికీ (ఎంత తక్కువ స్థాయికి చెందినదైనా సరే) కూడా. అలాగే, కర్మ అనగా 'కర్త యొక్క పరిసరాలు'. మరోప్రక్క, లైంగిక వాంఛ అనేది ఒక రకమైన శారీరిక ఆకర్షణ. ఇది రూపాలలో లింగబేధాన్ని, రూపాల కారణంగా మనస్సు లోనయ్యే నిర్దిష్టమైన చిక్కులను, జీవితం మరియు ప్రాణశక్తి యొక్క నిర్దిష్ట వ్యక్తీకరణలను సూచిస్తుంది.

Para 319.2

Sex in subhuman forms

In the mineral kingdom there are no sexual distinctions. In the kingdom of plants and trees, the bodily differentiations of sex, with specialized biological functions, have come into existence. Plants and trees do not generate sexual consciousness, since the development of consciousness in plants and trees is rudimentary and its expressions are not influenced by these bodily differentiations. Contact between the male and the female in plants and trees is (due to their being fixed in the ground) not direct but only indirect, through the intermediate agency of winds, bees, and so forth. Therefore, from the standpoint of the evolution of forms, sexual differentiation may be said to have begun to emerge even at the level of plants and trees; but from the point of view of their own consciousness, they cannot be said to have any sexual distinctions because their consciousness of duality is not in any way colored by sex.

మానవునికి ముందుండే రూపాలలో లింగబేధం

ఖనిజ రాజ్యంలో లింగ భేదాలు ఉండవు. మొక్కలు మరియు వృక్షాల రాజ్యంలో, ప్రత్యేకమైన జీవ సంబంధ విధులతో పాటు, శరీరానికి సంబంధించిన లింగ భేదాలు ఉనికిలోకి వచ్చాయి. మొక్కలు మరియు చెట్లు లైంగిక చైతన్యాన్ని సృష్టించలేవు, ఎందుకంటే, మొక్కలలోను, చెట్లలోను చైతన్యం చాలా ప్రాధమిక స్థాయిలో మాత్రమే అభివృద్ధి చెంది ఉంటుంది. కనుక, దాని వ్యక్తీకరణలు ఈ శారీరిక భేదాల వలన ప్రభావితం కావు. మొక్కలు మరియు చెట్లలో మగ, ఆడ జాతుల మధ్య సంపర్కం (అవి భూమిలో స్థిరంగా ఉండడం వలన) నేరుగా సాధ్యం కాదు, కాని ఈ సంపర్కం పరోక్షంగా గాలులు, తేనేటీగలు మొదలగు మధ్యవర్తుల ద్వారా జరుగుతుంది. అందువలన, రూపాల పరిణామం దృష్ట్యా, మొక్కలు మరియు చెట్ల స్థాయినుండే, లింగభేదం కనిపించడం ప్రారంభమయ్యిందని చెప్పవచ్చును, కాని వాటి స్వీయ చైతన్యం దృష్ట్యా, వాటిలో లింగభేదాలున్నట్లుగా చెప్పలేము. ఎందుకంటే, ద్వంద్వానికి సంబంధించిన వాటి చైతన్యం మీద లైంగికత ఏ విధంగానూ ప్రభావం చూపలేదు.

Page_320

Para 320.1

In the evolution of sexual duality, plants and trees stand midway between minerals, which have no sexual differentiation, and birds and animals, which have it in its complete form. Just before the soul

incarnates in the first human form, it arrives at full consciousness and energy in its last animal form, which it then drops to take a human body. Reincarnation of the individualized soul through human forms is preceded by its successive incarnations in the subhuman forms.

లింగబేధం యొక్క పరిణామంలో, మొక్కలు మరియు చెట్ల జాతి, లింగ బేధం అస్సలు లేని ఖనిజాలకు మరియు లింగబేధం పూర్తి రూపంలో ఉన్న పక్షుల జాతులకు, జంతుజాతులకు మధ్యస్థంగా ఉంటాయి. ఆత్మ, మొదటి మానవ రూపంలో జన్మించడానికి కొద్దిగా ముందు, తన ఆఖరి జంతు జన్మలో దాని చైతన్యం మరియు ప్రాణశక్తి పూర్తిస్థాయికి చేరుకొంటాయి. అప్పుడే, మానవ శరీరాన్ని దాల్చడం కోసం, ఈ ఆఖరి జంతు రూపాన్ని విడిచిపెడుతుంది. మానవ రూపాల ద్వారా వ్యక్తి ప్రత్యేక ఆత్మ పునర్జన్మను పొందడానికి ముందు, మానవునికి ముందుండే రూపాలలో ఒకదాని తర్వాత ఒకటిగా జన్మలను ఎత్తుతుంది.

Para 320.2

Psyche modified by sex

In animals, sex not only expresses itself through the bodily differences and activities but is a deep-rooted factor that affects consciousness. Since humans inherit their bodies as well as consciousness from highly evolved animals, like apes, humans also find themselves subject to sexual duality. In humans, sex is so completely developed that it is no longer a matter merely of the body. It substantially modifies the psyche, which seeks its expression through the body in accordance with whether the form is male or female.

లింగబేధం మనస్తత్వాన్ని మార్చివేస్తుంది

జంతువులలో లైంగికత, శారీరిక భేదాల ద్వారాను మరియు కార్యకలాపాల ద్వారాను తనను తాను వ్యక్తికరించుకుంటుంది; అంతేకాకుండా, అది చైతన్యాన్ని సైతం ప్రభావితం చేయగలిగినంత లోతుగా పాతుకుపోయిన అంశం అవుతుంది. మానవులు తమ శరీరాలను మరియు చైతన్యాన్ని, కోతుల వంటి బాగా అభివృద్ధి చెందిన జంతువుల నుండి వారసత్వంగా పొందుతారు కాబట్టి, మానవులు కూడా లైంగిక ద్వంద్వానికి లోబడే ఉంటారు. మానవులలో, లైంగికత ఎంత పూర్తిగా అభివృద్ధి చెందుతుందంటే, అది ఇక ఎంత మాత్రమూ, కేవలం శరీరానికి సంబంధించిన విషయంగా మాత్రమే ఉండదు. లైంగికత మనస్తత్వాన్నే పూర్తిగా మార్చేస్తుంది. మారిన ఈ మనస్తత్వం, తనది పురుష రూపమా లేదా స్త్రీ రూపమా అనే దానిని అనుసరించి, శరీరం ద్వారా వ్యక్తికరణను కోరుకొంటుంది.

Para 320.3

Male and female incarnations

After attaining the human form, as a rule there is no reversion to animal forms; cases of retrogression to subhuman forms are special and rare exceptions. Once the soul has attained human status, the normal course is to go through countless reincarnations in the human form itself. The human form may sometimes be male and sometimes female, according to the sanskaras and the spiritual requirements of the soul. The female form has the special prerogative that even the Sadgurus and the Avatar have to be born through the female form. The male form has the prerogative that the majority of the Sadgurus appear in male form. Although women can become saints and Masters, the Avatar always appears in male form.

పురుష జన్మలు మరియు స్త్రీ జన్మలు

మానవ జన్మ పొందిన తర్వాత, నియమానుసారమైతే, జంతు రూపాలలోకి ఎలాంటి తిరోగమనం ఉండదు. మానవునికి ముందుండే రూపాలలోకి తిరోగమించే సందర్భాలు ప్రత్యేకమైనవి మరియు అరుదైన మినహాయింపులు మాత్రమే. ఒకసారి ఆత్మ మానవ హోదాను పొందిన తర్వాత, సాధారణ రీతిలో అయితే, మానవ రూపంలోనే లెక్కకుమిక్కిలి పునర్జన్మలను పొందాలి. ఆత్మ యొక్క సంస్కారాలను బట్టి మరియు ఆధ్యాత్మిక అవసరాలను బట్టి, మానవ రూపం కొన్నిసార్లు పురుషుని గాను కొన్నిసార్లు స్త్రీ గాను ఉండవచ్చును. స్త్రీ రూపానికి ఒక ప్రత్యేకమైన విశేషాధికారం ఉంది. అది ఏమిటంటే, సద్గురువులు మరియు అవతారుడు కూడా స్త్రీ రూపం ద్వారానే జన్మించాలి కదా! అలాగే, పురుష రూపానికున్న ప్రత్యేకత ఏమిటంటే, సద్గురువులలో ఎక్కువమంది పురుష రూపంలోనే ఉంటారు. స్త్రీలు యోగులు కాగలరు, అలాగే సద్గురువులు కూడా కాగలరు. అయినప్పటికీ, అవతారుడు మాత్రం ఎప్పుడూ పురుష రూపంలోనే ఉంటాడు.

Para 320.4

Specific incarnation determined by sanskaras

The general advantages and handicaps of an incarnation are always determined by the specific sanskaras the individual soul has accumulated in the past. The needs involved in the further develop ment of the soul are related to the nature of its accumulated sanskaras. Therefore these accumulated sanskaras really determine whether the soul takes its incarnation on the earth in the East or in the West, in a male form or in a female form, in one cycle of existence or in another. The facilities afforded by a specific incarnation are dependent not only upon whether an incarnation is in the male form or female form but also upon whether it takes place in one cycle of existence or another cycle of existence, and whether it matches the tenor of earthly life in the Eastern Hemisphere or in the Western Hemisphere.

నిర్దిష్టమైన ఒక జన్మ ఎలా ఉండాలి అనే విషయం సంస్కారాల చేతనే నిర్ణయింపబడుతుంది

ఒక జన్మలో అనుభవించే సాధారణ అనుకూలతలు మరియు ప్రతికూలతలు, వ్యక్తి ప్రత్యేక ఆత్మ గతంలో ప్రోగుచేసుకొన్న నిశ్చితమైన సంస్కారాల చేతనే ఎల్లప్పుడూ నిర్ణయింపబడతాయి. ఆత్మ మరింత పురోగమించడానికి అవసరమయ్యే పరిస్థితులు, ప్రోగుపడిన సంస్కారాల స్వభావంతో సంబంధం కలిగి ఉంటాయి. కనుక, ఆత్మ ఈ భూమి మీద తూర్పు దేశాలలో జన్మించాలా? లేదా పశ్చిమ దేశాలలో జన్మించాలా? అలాగే, పురుష రూపంలో జన్మించాలా? లేదా స్త్రీ రూపంలో జన్మించాలా? అలాగే ఒక అస్తిత్వానికి చెందిన కాలచక్రంలో జన్మించాలా? లేదా మరొక కాలచక్రంలో జన్మించాలా? అనే విషయాలను, నిజానికి ఈ ప్రోగుపడిన సంస్కారాలే నిర్ణయిస్తాయి. ఒక నిర్దిష్ట జన్మలో లభించే సౌలభ్యతలు, ఒక జన్మ పురుష రూపంలో ఉందా? లేదా స్త్రీ రూపంలో ఉందా? అనేదాని మీద ఆధారపడి ఉండడమే కాకుండా, అది ఒక అస్తిత్వానికి చెందిన కాలచక్రంలో జన్మించిందా? లేదా వేరొక కాలచక్రంలో జన్మించిందా? అలాగే, తూర్పు అర్ధగోళానికి చెందిన జీవితంతో సరితూగుతుందా? లేదా లేదా పశ్చిమ అర్ధగోళానికి చెందిన జీవితంతో సరితూగుతుందా? అనే దానిపై కూడా ఆధారపడి ఉంటుంది.

Para 321.1

East and West

Generally speaking, today on the whole the East has developed more along spiritual lines than material lines, with the result that the Eastern mind has a more spontaneous aspiration for God. The West, on the whole, has developed more along material lines than along spiritual lines, with the result that the Western mind has a more spontaneous urge toward intellectual and artistic things. An incarnation in the East usually brings with it a greater tendency toward spiritual life than in the West, and an incarnation in the West usually brings with it a greater tendency toward material life than one in the East. But the soul has to experience the material as well as the spiritual aspects of life before it is freed from the fetters of a divided life. Therefore the same soul has to incarnate in the East as well as in the West.

తూర్పు దేశాలు మరియు పడమటి దేశాలు

సాధారణంగా చెప్పాలంటే, నేడు తూర్పుదేశాలు, మొత్తం మీద, భౌతిక విషయాలలో కంటే, ఆధ్యాత్మిక విషయాలలో బాగా అభివృద్ధి చెందాయి. దీని ఫలితంగా, తూర్పుదేశ వాసుల మనస్సుకు భగవంతుని పట్ల మరింత స్వతస్సిద్ధమైన ఆకాంక్ష ఉంటుంది. అదేవిధంగా, పశ్చిమ దేశాలు, మొత్తంమీద, ఆధ్యాత్మిక విషయాలలో కంటే, భౌతిక విషయాలలో బాగా అభివృద్ధి చెందాయి. దీని ఫలితంగా, పశ్చిమ దేశ వాసుల మనస్సుకు 'మేధస్సుకు మరియు కళలకు' సంబంధించిన విషయాల పట్ల మరింత ఎక్కువ ప్రేరణ ఉంటుంది. సాధారణంగా, తూర్పు దేశాలలో ఎత్తే జన్మ, పశ్చిమ దేశాలలోని జన్మ కంటే 'ఆధ్యాత్మిక జీవితం' పట్ల ఎక్కువగా మొగ్గు చూపుతుంది. అలాగే, పశ్చిమ దేశాలలో ఎత్తే జన్మ, తూర్పు దేశాలలో ఎత్తే జన్మ కంటే 'భౌతిక జీవితం' పట్ల ఎక్కువగా మొగ్గు చూపుటుంది. అయితే, విభజింపబడిన జీవితం (జీవాత్మగా గడిపే జీవితం) యొక్క బంధనాల నుండి విముక్తి అయ్యే ముందు, ఆత్మ, భౌతికమైన మరియు ఆధ్యాత్మికమైన అంశాలు రెండిటినీ తప్పనిసరిగా అనుభవించి తీరాలి. అందుచేత, ఒకే ఆత్మ అటు తూర్పు దేశాలలోనూ అలాగే ఇటు పశ్చిమ దేశాలలోనూ కూడా జన్మనెత్తాల్సి ఉంటుంది.

Para 321.2

Change of sphere

If a soul has had many successive incarnations in the East and then takes an incarnation in the West, it carries with it the impressions of its lives in the East; and though living in the West, it leads a life essentially in conformity with the Eastern pattern. If a soul has had many successive incarnations in the West and then takes an incarnation in the East, it carries with it the impressions of its lives in the West; and though living in the East, it leads a life that is in conformity with the Western pattern. Sometimes one may thus have, for example, a European soul in an Indian form or an Indian soul in European form. It must be borne in mind that this distinction is only relative to past incarnations and sanskaras, and that the soul as such is beyond such distinctions.

ఒక గోళార్ధం నుండి మరొక గోళార్ధానికి మారడం (తూర్పు నుండి పడమరకు, పడమర నుండి తూర్పుకు మారడం)

ఒక ఆత్మ, తూర్పుగోళార్ధంలో వరుసగా అనేక జన్మలు ఎత్తిన తర్వాత, పశ్చిమగోళార్ధంలో జన్మనెత్తినట్లయితే, అట్టి ఆత్మ తూర్పుగోళార్ధంలో తాను జీవించిన జీవితం యొక్క సంస్కారాలను తన వెంట తీసుకు వెళుతుంది; అప్పుడు అది పశ్చిమగోళార్ధంలో జీవిస్తున్నప్పటికీ, తప్పనిసరిగా తూర్పు జీవన సరళికి అనుగుణంగా జీవితాన్ని గడుపుతుంది. అలాగే, ఒక ఆత్మ పశ్చిమగోళార్ధంలో వరుసగా అనేక జన్మలు ఎత్తిన తర్వాత, తూర్పుగోళార్ధంలో జన్మనెత్తినట్లయితే, అట్టి ఆత్మ పశ్చిమ గోళార్ధంలో తాను జీవించిన జీవితం యొక్క సంస్కారాలను తన వెంట తీసుకు వెళుతుంది; అప్పుడు అది తూర్పు గోళార్ధంలో జీవిస్తున్నప్పటికీ, తప్పనిసరిగా పశ్చిమ జీవన సరళికి అనుగుణంగా జీవితాన్ని గడుపుతుంది. అలా కొన్నిసార్లు, ఉదాహరణకు ఒక యూరోపియన్ ఆత్మ ఇండియన్ శరీరంలోనూ, ఇండియన్ ఆత్మ యూరోపియన్ శరీరంలోనూ ఉండవచ్చును. అయితే, ఈ రకమైన భేదం గత జన్మలకు మరియు గత సంస్కారాలకు మాత్రమే సంబంధించినదని, ఆత్మ అటువంటి అన్ని భేదాలకు అతీతమైందని గుర్తుంచుకోవాలి.

Para 321.3

Cycles of existence

The facilities afforded by male and female incarnations are no rigidly invariable. They change according to the cycles of existence as well as whether the incarnation is in the East or in the West. In some ages men are more active, energetic, and materialistic than women. In other ages, the reverse is true. In the past the women of the East were brave and intellectual. They considered no sacrifice too great for the happiness and well-being of their husbands, and their spiritual humility extended to looking upon the husband as God Himself. Now in the Eastern Hemisphere, the average man has a greater spiritual inclination than the average woman, just as in the West the average woman of today has a greater spiritual inclination than the average man. A man living in the East is different from a man living in the West, and a woman living in the East is different from a woman living in the West.

అస్తిత్వం యొక్క కాల చక్రాలు

స్త్రీ, పురుష జన్మలు అందించే సౌలభ్యతలు మార్చలేనంత కఠినంగా ఉండవు. అస్తిత్వ కాలచక్రాన్ని బట్టి, మరియు ఆత్మ తూర్పుగోళార్ధంలో జన్మించిందా? లేదా పశ్చిమ గోళార్ధంలో జన్మించిందా? అనే దానిని బట్టి అవి (స్త్రీ, పురుష జన్మలు అందించే సౌలభ్యతలు) మారుతూ ఉంటాయి. కొన్ని యుగాలలో, స్త్రీల కంటే పురుషులు ఎక్కువ చురుకుగాను, శక్తివంతంగాను మరియు ప్రాపంచికంగాను ఉంటారు. మరి కొన్ని యుగాలలో, దానికి భిన్నమైన పరిస్థితి ఉంటుంది. పూర్వం, తూర్పు దేశ స్త్రీలు ధైర్యవంతులుగాను మరియు మేధావులుగాను ఉండేవారు. వారు తమ భర్తల సంతోషం కోసం మరియు శ్రేయస్సు కోసం, ఏ త్యాగమైనా గొప్పది కాదని భావించేవారు; మరియు వారి ఆధ్యాత్మిక వినమ్రత, భర్తను దేవుడిలా పరిగణించే వరకు వెళ్ళింది. ఇప్పుడు, తూర్పుగోళార్ధంలో సగటు స్త్రీకంటే సగటు పురుషుడే ఎక్కువ ఆధ్యాత్మిక వైఖరి కలిగి ఉన్నాడు: అలాగే, పశ్చిమ గోళార్ధంలో ఈ కాలపు సగటు స్త్రీ అక్కడ ఉండే సగటు పురుషుని కంటే ఎక్కువగా ఆధ్యాత్మిక వైఖరి కలిగి ఉంది. పశ్చిమ గోళార్ధంలో నివసించే పురుషుని కంటే, తూర్పు గోళార్ధంలో నివసించే పురుషుడు భిన్నమైనవాడు. అలాగే, పశ్చిమ గోళార్ధంలో నివసించే స్త్రీ కంటే, తూర్పు గోళార్ధంలో నివసించే స్త్రీ భిన్నమైనది.

Page_322

Para 322.1

The joke is that in comparison with members of the opposite sex, the same soul shows varying degrees of superiority, inferiority, or equality with regard to spiritual or material matters-depending upon the cycle of existence, the sex of its body, and the earthly sphere in which it takes an incarnation.

తమాషా ఏమిటంటే, వ్యతిరేక లింగానికి చెందిన వివిధ సభ్యులతో పోల్చిచూసినప్పుడు, ఒకే ఆత్మ ఆధ్యాత్మిక విషయాలకు సంబంధించి లేదా భౌతిక విషయాలకు సంబంధించి, వివిధ స్థాయిలలో ఆధిక్యతను, న్యూనతను లేదా సమానత్వాన్ని చూపుతుంది- ఇదంతా అస్తిత్వం యొక్క కాల చక్రం మీద, దాని శరీరం యొక్క లింగం మీద, మరియు జన్మ తీసుకొనే భూగోళార్ధం మీద ఆధారపడి ఉంటుంది.

Reincarnation and Karma: Part V

పునర్జన్మ-కర్మ: భాగం V

The Need for Male and Female Incarnations

పురుష జన్మలు మరియు స్త్రీ జన్మల యొక్క అవసరం

Page_323

Para 323.1

Facilities of male and female form

Though the facilities afforded by each sex vary according to the age and place in which the incarnation occurs, each sex affords special facilities for the development of experience along specific lines. The lessons readily learned in male incarnations may not be easily attainable through female incarnations, and the lessons readily learned in female incarnations may not be easily attainable in male incarnations. As a rule, men excel in qualities of the head and will. They are capable of sound judgment and steadfast purpose. As a rule, women excel in qualities of the heart. They are capable of intense love, which makes them welcome any sacrifice for the loved one. It is because of this capacity of women for love that, in devotional references to the Avatar, the name of a woman is often given precedence-as when bhaktas (devotees) of Rama or Krishna sing of “SitaRam” or “Radha-Krishna.”

స్త్రీ రూపానికి మరియు పురుష రూపానికి ఉండే సౌలభ్యతలు

ప్రతి లింగం అందించే సౌలభ్యతలు ‘జన్మించిన కాలాన్ని బట్టి మరియు ప్రదేశాన్ని బట్టి మారుతూ ఉంటాయి. అయినప్పటికీ, ప్రతి లింగం నిర్దిష్ట మార్గాలలో అనుభవాన్ని అభివృద్ధి చేసుకోడానికి ప్రత్యేకమైన సౌలభ్యతలను అందిస్తుంది. పురుష జన్మలలో

సులభంగా నేర్చుకొన్న పాఠాలను, స్త్రీ జన్మల ద్వారా సులభంగా నేర్చుకోలేకపోవచ్చును. అలాగే, స్త్రీ జన్మలలో సులభంగా నేర్చుకొన్న పాఠాలను, పురుష జన్మల ద్వారా సులభంగా నేర్చుకోలేకపోవచ్చును. సాధారణంగా, మేధస్సు విషయంలోనూ మరియు సంకల్ప బలం విషయంలోను పురుషులు ముందుంటారు. వారు మంచి నిర్ణయాలు తీసుకోగలరు మరియు స్థిరమైన లక్ష్యం కలిగి ఉండగలరు. సాధారణంగా, హృదయానికి సంభందించిన గుణాలలో స్త్రీలు ముందుంటారు. వారు తీవ్రమైన ప్రేమను కలిగి ఉండగలరు; తాము ప్రేమించే వ్యక్తి కోసం, ఏ త్యాగానికైనా సిద్దపడేలా ఈ ప్రేమ చేస్తుంది. ప్రేమించడంలో స్త్రీలకున్న ఈ సామర్థ్యం కారణంగానే, అవతారుని యందు భక్తిని ప్రస్తావించేటప్పుడు, స్త్రీ పేరుకు తరచుగా ప్రాధాన్యత ఇవ్వబడుతుంది. ఉదాహరణకు, రామ భక్తులు "సీతా-రాం" అని లేదా కృష్ణ భక్తులు, "రాధా-కృష్ణ" అని పాడుతుంటారు.

Para 323.2

In qualities of the heart women are usually superior to men, and in qualities of the head and will men are usually superior to women. The interesting point is that the same soul excels in the qualities of the heart or in the qualities of the head and will, according to whether it takes an incarnation in a female or male form. The alternate development of specific spiritual qualities goes on through the alternation between the male and female forms, until the development is all-sided.

హృదయానికి సంబంధించిన గుణాలలో, సాధారణంగా పురుషుల కంటే స్త్రీలు ఉన్నతంగా ఉంటారు. అలాగే, మేధస్సుకు మరియు సంకల్ప బలానికి సంబంధించిన గుణాలలో, సాధారణంగా స్త్రీల కంటే పురుషులు ఉన్నతంగా ఉంటారు. ఆసక్తికరమైన విషయమేమిటంటే, ఒకే ఆత్మ, పురుష రూపంలో జన్మించిందా? లేదా స్త్రీరూపంలో జన్మించిందా? అనేదానిని అననుసరించి, హృదయానికి సంబంధించిన లక్షణాలలోనూ లేదా 'మేధస్సుకు మరియు సంకల్పబలానికి' సంబంధించిన లక్షణాలలోనూ రాణిస్తుంది. స్త్రీ, పురుష రూపాలలో, ఒకటి విడిచి ఒకటిగా జన్మించడం ద్వారా, నిర్దిష్ట ఆధ్యాత్మిక లక్షణాలు ఒకటి విడిచి ఒకటిగా అభివృద్ధి చెందడం అనేది, అభివృద్ధి సర్వతోముఖం అయ్యేంత వరకు కొనసాగుతూ ఉంటుంది.

Page_324

Para 324.1

Male and female incarnations equally indispensable

Since male and female incarnations are equally necessary for Self-knowledge, it is not right to look upon one as being more important than the other. Though there are differences between the nature of the respective facilities afforded by them,they are both indispensable. The soul must go through male incarnations as well as female incarnations if it is to have that richness of experience which is a condition of attaining the realization that the soul, in itself, is beyond all forms of duality-including the accentuated duality based on sex.

పురుష జన్మలు మరియు స్త్రీ జన్మలు రెండూ కూడా సమానంగా తప్పనిసరిగా అవసరమైనవే

పురుష జన్మలు మరియు స్త్రీ జన్మలు రెండూ కూడా, స్వస్వరూప జ్ఞానం పొందడానికి సమానంగా అవసరమే కాబట్టి, ఒకదానికంటే మరొక దానిని ముఖ్యమైనదిగా చూడడం సరికాదు. అవి అందించే సౌలభ్యతల స్వభావాల్లో తేడాలున్నప్పటికీ స్త్రీ, పురుష జన్మలు రెండూ కూడా తప్పనిసరిగా అవసరమైనవే. ఆత్మ, స్వయంగా అన్ని రూపాల ద్వంద్వానికీ— లింగపరమైన వైరుధ్యంపై ఆధారపడిన ద్వంద్వంతో సహా— అతీతమైనదని భావించే సుసంపన్నమైన అనుభవం పొందాలంటే, అది పురుష జన్మల గుండాను మరియు స్త్రీ జన్మల గుండాను తప్పనిసరిగా ప్రయాణించి తీరాల్సిందే.

Para 324.2

Unity of subject and object

Before the soul is set free from all sanskaras, it assumes numerous male forms and numerous female forms. If the soul were to incarnate only in male forms or only in female forms, its experience would remain one-sided and incomplete. The duality of experience can be overcome only through understanding, and the understanding of experience is only partial as long as it moves within the limits of only one of the two opposites. Unity of the subject and object of experience is unattainable as long as there is in the object any aspect or element not fully covered by one's own experience; and this applies particularly to sexual duality.

కర్త మరియు కర్మ రెండూ ఒక్కటే (వేర్వేరు కాదు)

అన్ని సంస్కారాల నుండి ఆత్మ విముక్తి పొందే ముందు, అనేక పురుష రూపాలను మరియు అనేక స్త్రీ రూపాలను ధరిస్తుంది. ఆత్మ గనుక, కేవలం పురుష రూపాలలోనే లేదా స్త్రీ రూపాలలో మాత్రమే జన్మించి ఉన్నట్లయితే, దాని అనుభవం ఏకపక్షంగాను మరియు అసంపూర్ణంగాను ఉండి ఉండేది. అనుభవం యొక్క ద్వంద్వత్వాన్ని, అవగాహన ద్వారా మాత్రమే అధిగమించవచ్చును, మరియు రెండు వ్యతిరేకాలలోను ఒకదాని పరిమితులలో మాత్రమే కదలాడుతున్నంత కాలం, ఈ అనుభవం యొక్క అవగాహన పాక్షికమైనదే అవుతుంది. కర్మకు సంబంధించిన ఏదేని ఒక అంశం కర్త యొక్క స్వీయ అనుభవంలోకి రాకుండా ఇంకనూ మిగిలి ఉన్నంతవరకు, కర్త మరియు కర్మల మధ్య ఐక్యతను సాధించడం సాధ్యం కాదు. ఇది లైంగిక ద్వంద్వానికి మరీ ముఖ్యంగా వర్తిస్తుంది.

Para 324.3

Mind retains experience of incarnations

The mind retains the gathered experience of male and female incarnations. Since the soul identifies itself with the body, the psychological tendencies that harmonize with the sex of the body find a suitable medium for expression. The tendencies that are characteristic of the opposite sex are ordinarily suppressed into the unconscious part of the mind because they do not harmonize with the sex of the body and find the medium of expression obstructive. When the soul takes a female body, the male tendencies are, so to speak, held in abeyance; and only the female tendencies are released for expression. In the same way, when the soul takes a male body, the female tendencies are held in abeyance; and the male tendencies are released for expression.

మనస్సు, జన్మలలో పొందిన అనుభవాలను తనలో నిక్షిప్తం చేసుకొంటుంది

పురుష జన్మలలోనూ మరియు స్త్రీ జన్మలలోను సేకరించిన అనుభవాలను మనస్సు తనలో నిలుపుకొంటుంది. ఆత్మ శరీరంతో తాదాత్మ్యం చెందుతుంది కాబట్టి, 'శరీర లింగంతో సమన్వయమై ఉండే మానసిక ధోరణులు' తమ వ్యక్తీకరణకు తగిన మాధ్యమాన్ని కనుగొంటాయి. వ్యతిరేక లింగానికి లక్షణంగా ఉండే ధోరణులు, సాధారణంగా మనస్సు యొక్క 'ఎరుకలేని భాగంలో' అణిచివేయ బడతాయి. అటువంటి మానసిక ధోరణులు శరీరం యొక్క లింగంతో సమన్వయపరచుకోలేవు కాబట్టి, సంబంధిత మాధ్యమం వ్యక్తీకరణకు ప్రతిబంధకం అవుతుంది. ఒక విధంగా చెప్పాలంటే, ఆత్మ ఒక స్త్రీ శరీరాన్ని దాల్చినప్పుడు, పురుష ధోరణులు వ్యక్తం కాకుండా ప్రక్కన పెట్టబడతాయి, మరియు వ్యక్తీకరణ కోసం స్త్రీ ధోరణులు మాత్రమే విడుదల చేయబడతాయి. అదేవిధంగా, ఆత్మ ఒక పురుష శరీరాన్ని దాల్చినప్పుడు, స్త్రీ ధోరణులు వ్యక్తం కాకుండా ప్రక్కన పెట్టబడతాయి, మరియు వ్యక్తీకరణ కోసం పురుష ధోరణులు మాత్రమే విడుదల చేయబడతాయి.

Para 324.4

Genesis of sexual entanglement

Identification with the body involves identification with the sex of the body. It therefore implies a free play only for that limited part of the mind which is in tune with the sex of the body. Since the other part of the mind is repressed and latent in the unconscious, there arises in the conscious part a feeling of incompleteness as well as a tendency to restore completeness through attachment to persons of the opposite sex. By getting entangled with the opposite sex, the buried part of the mind that is not in tune with the body seeks some kind of expression through another. From this point of view sexual attraction might be said to be a result of the effort the mind makes to unite with its own unconscious part.

"లైంగిక ఆకర్షణ" అనే చిక్కు యొక్క పుట్టుక

శరీరంతో తాదాత్మ్యం చెందడంలో, ఆ శరీరం యొక్క లింగంతో తాదాత్మ్యం చెందడం కూడా ఇమిడి ఉంటుంది. కనుక, ఇది మనస్సు యొక్క ఏ పరిమిత భాగమైతే శరీర లింగానికి అనుగుణంగా ఉంటుందో, ఆ భాగానికి మాత్రమే స్వేచ్ఛను సూచిస్తుంది. మనస్సు యొక్క మరో భాగం అణచివేయబడి, ఎరుకలేని స్థితిలో అంతర్లీనంగా దాగి ఉన్నందు వలన, మనస్సు యొక్క ఎరుక గల భాగంలో (మరో భాగంలో) అసంపూర్ణత్వ భావన పుట్టడమే కాకుండా, వ్యతిరేక లింగానికి చెందిన వ్యక్తులతో బంధాన్ని ఏర్పర్చుకోడం ద్వారా సంపూర్ణతను పునరుద్దరించుకొనే ధోరణి కుడా పుడుతుంది. అలా, వ్యతిరేక లింగంతో బందం ఏర్పర్చుకోడం ద్వారా, శరీరానికి అణుగుణంగా లేని, మనస్సులో భూస్థాపితం చేయబడిన భాగం, వేరే శరీరం ద్వారా ఏదో రకమైన వ్యక్తీకరణను కోరుకొంటుంది. ఈ దృష్టికోణం నుండి చూస్తే, మనస్సు దాని సొంత ఎరుకలేని భాగంతో ఏకం కావడానికి చేసే ప్రయత్నం యొక్క ఫలితమే లైంగిక ఆకర్షణ అని చెప్పవచ్చును.

Page_325

Para 325.1

Sex is a manifestation of the ignorant attempt the conscious mind makes to compensate for the fragmentation entailed in identification with the sex of the body. This attempt to compensate for fragmentation is doomed to be futile, however, because it is not only based upon identification with the body but actually accentuates it by setting into opposition the body of the opposite sex and getting entangled with it through attachment and possessiveness.

లైంగిక ఆకర్షణ అంటే, 'శరీరం యొక్క లింగంతో తాదాత్మ్యం చెందడం'ద్వారా ఏర్పడిన విచ్ఛిన్నతను (విభజనకు గురి అవడం ద్వారా ఏర్పడిన లోటును), భర్తీ చేయడానికి ఎరుక కలిగిన మనస్సు చేసే అజ్ఞాన ప్రయత్నం యొక్క వ్యక్తీకరణయే. అయితే, విచ్ఛిన్నతను భర్తీ చేసే ఈ ప్రయత్నం తప్పనిసరిగా విఫలమవుతూనే ఉంటుంది. ఎందుకంటే, 1. ఆ ప్రయత్నం శరీరంతో తాదాత్మ్యం చెందడం మీద ఆధారపడి ఉంటుంది, మరియు 2. వ్యతిరేక లింగానికి చెందిన శరీరాన్ని తనకు ఇతరమైనదిగా చూడడం వలన దానికి అంటిపెట్టుకొని ఉంటూ, దానిని స్వాధీనం చేసుకోవాలనుకోవడం ద్వారా వ్యతిరేక లింగంతో చిక్కుకోవడం అనేది వాస్తవానికి విచ్ఛిన్నతను మరింత పెంచుతుంది.

Para 325.2

Understanding through detachment

When the soul is trying to overcome sexual duality through detachment from the opposite sex, it is paving a way for understanding the experience associated with the opposite sex from within. Then a man tries to understand a woman, not through the eyes of the male, but through the imaginative reaching out toward what the woman feels herself to be, in her own personal experience. In the same way, a woman then tries to understand a man, not through the eyes of the female, but through the imaginative reaching out toward what a man feels himself to be, in his own personal experience. So, paradoxical though it may seem, the form of the opposite sex prevents the true understanding of experience associated with the opposite sex. Detachment from the form of the opposite sex facilitates true understanding of the experience associated with the opposite sex because it removes the barrier created by sex-obsessed imagination.

వ్యతిరేక లింగానికి అంటిపెట్టుకుపోకుండా ఉండడం ద్వారా అవగాహన చేసుకోడం

ఆత్మ, వ్యతిరేక లింగం పట్ల నిస్సంగం కలిగి ఉండడం ద్వారా లైంగిక ద్వంద్వాన్ని అధిగమించడానికి ప్రయత్నిస్తున్నప్పుడు, అది వ్యతిరేక లింగంతో సంబంధం ఉన్న అనుభవాన్ని అవగాహన చేసుకోడానికి లోపలి నుండి (అంతరంగం నుండి) ఒక మార్గాన్ని సుగమం చేస్తుంది. అప్పుడు జరిగేది ఏమిటంటే, ఒక పురుషుడు ఒక స్త్రీని పురుషుడి దృష్టి కోణం నుండి అర్థం చేసుకోవడం కాకుండా, ఆ స్త్రీ తన వ్యక్తిగత అనుభవంలో తనకు తాను అనుభూతి చెందే దానిని ఉహాశక్తి ద్వారా చేరుకోవాలని ప్రయత్నిస్తాడు. అదేవిధంగా, ఒక స్త్రీ పురుషుణ్ణి, స్త్రీ దృష్టికోణం నుండి అర్థం చేసుకోవడం కాకుండా, పురుషుడు తన వ్యక్తిగత అనుభవంలో తనకు తాను అనుభూతి చెందే దానిని ఉహాశక్తి ద్వారా చేరుకోవాలని ప్రయత్నిస్తుంది. కాబట్టి, విరుద్ధంగా కనిపించినప్పటికీ, వ్యతిరేక లింగం యొక్క రూపమే, వ్యతిరేక లింగానికి సంభందించిన అనుభవం యొక్క నిజమైన అవగాహనను నిరోధిస్తుంది. వ్యతిరేక లింగం యొక్క రూపం పట్ల నిస్సంగం, వ్యతిరేక లింగానికి సంభందించిన అనుభవం

యొక్క నిజమైన అవగాహనను సులభతరం చేస్తుంది. ఎందుకంటే, అది, లైంగిక ఆకర్షణతో నిండిన ఉహ చేత సృష్టింపబడిన అడ్డంకులను తొలగిస్తుంది కాబట్టి.

Para 325.3

Freedom from sex-ridden imagination

If one is transcending sexual duality and trying to understand the experience associated with the opposite sex, sometimes one actually exhibits the traits usually associated with the opposite sex. Thus, for example, some aspirants in the male body at one phase or another actually put on the clothes of women, talk like them, feel like them, and take on their habits. But this is only a passing phase. When inner understanding of the relevant experiences is complete, they neither experience themselves as male alone nor as female alone but as being beyond the distinction of sex. The experiences connected with the male and female forms are both accessible and intelligible to the aspirants who have transcended sexual distinctions. They remain unaffected by the limitations of either, because through understanding they have freed themselves from the limiting obsessions characteristic of sex-ridden imagination.

లైంగిక ఆకర్షణతో నిండిన ఊహ నుండి స్వేచ్ఛ పొందడం

ఒకడు లైంగిక ద్వంద్వాన్ని అధిగమించి, వ్యతిరేక లింగంతో సంబంధం ఉన్న అనుభవాన్ని అర్థం చేసుకోవడానికి ప్రయత్నిస్తున్నప్పుడు, కొన్నిసార్లు వ్యతిరేక లింగంతో సంబంధం ఉన్న లక్షణాలను వాస్తవంగా ప్రదర్శిస్తాడు. ఉదాహరణకు, పురుష శరీరంలో ఉన్న కొంతమంది సాధకులు, ఏదో ఒక దశలో స్త్రీల దుస్తులను ధరిస్తారు, స్త్రీలాగే మాట్లాడతారు, స్త్రీలాగే భావిస్తారు మరియు స్త్రీ అలవాట్లనే అనుకరిస్తారు కూడా. కాని, ఇది ఒక తాత్కాలిక దశ మాత్రమే. సంబంధిత అనుభవాల ఆంతరిక అవగాహన పూర్తైపోయినప్పుడు, వారు కేవలం పురుషునిగా గాని లేదా కేవలం స్త్రీగా గాని అనుభవాన్ని పొందరు; వారు లైంగిక వైరుధ్యాలకు అతీతంగా ఉన్న అనుభవాన్ని పొందుతారు. లైంగిక వైరుధ్యాలను అధిగమించిన సాధకులకు, పురుష మరియు స్త్రీ రూపాలకు సంబంధించిన రెండు అనుభవాలు అందుబాటులో ఉండడమే కాకుండా, వారి అవగాహనలో కూడా ఉంటాయి. వారు, ఈ రెండు(స్త్రీ,పురుష) అనుభవాల పరిమితుల చేత ప్రభావితం కాకుండా ఉంటారు. ఎందుకంటే, 'లైంగిక ఆకర్షణతో నిండిన ఊహయే' ప్రధానంగా ఉండే పరిమిత వ్యామోహాల నుండి, అవగాహన ద్వారా వారు తమను తాము విముక్తులయ్యారు కాబట్టి.

Page_326

Para 326.1

Reconciliation of conscious and unconscious mind

The completeness that the mind seeks is not attainable through attachment to other forms and their accession. It is to be sought within by recapturing the lost unity of the mind. Reconciliation of the conscious and the unconscious mind is possible, not through sexual attraction or through other forms of possessiveness, but through nonidentification with the body and its sex. Nonidentification with the

body removes the barrier that prevents the amalgamation and integration of the total of experience deposited in the mind. Completeness within is to be sought by overcoming sexual duality and distinction, which accentuate identification with the body.

ఎరుక కలిగిన మనస్సు, ఎరుకలేని మనస్సుల మధ్య సమన్వయం

మనస్సు కోరుకొనే సంపూర్ణత, ఇతర రూపాలతో అనుబంధం కలిగి ఉండడం ద్వారా మరియు వాటిని స్వాధీనం చేసుకోడం ద్వారా సాధ్యపడదు. మనస్సు కోల్పోయిన ఐక్యతను తిరిగి స్వాధీనం చేసుకోవడం ద్వారా, పరిపూర్ణతను లోపలే (అంతరంగంలోనే) అన్వేషించాలి. ఎరుక కలిగిన మనస్సుకు మరియు ఎరుకలేని మనస్సుకు మధ్య సమన్వయం సాధ్యమే. అయితే, లైంగిక ఆకర్షణ ద్వారానో లేదా స్వాధీనత యొక్క ఇతర రూపాల ద్వారానో మాత్రం ఇది సాధ్యం కాదు. శరీరంతోను, దాని లింగంతోను తాదాత్మ్యం చెందకుండా ఉండడం ద్వారా మాత్రమే ఇది సాధ్యం అవుతుంది. 'శరీరంతో తాదాత్మ్యం చెందకపోవడం' అనేది, మనస్సులో నిక్షిప్తం చేయబడ్డ మొత్తం అనుభవాల కలయికను మరియు ఏకీకరణను నిరోధించే అవరోధాన్ని తొలగిస్తుంది. శరీరంతో తాదాత్మ్యతను పెంచుతూ పోయే 'లైంగిక ద్వంద్వాన్ని మరియు లైంగిక వైరుధ్యాన్ని' అధిగమించడం ద్వారానే ఆంతరికమైన సంపూర్ణతను అన్వేషించాలి.

Para 326.2

Divine love

To be free from attachment to the opposite sex is to be free from domination of the sex of the body in which the soul has incarnated itself, thereby annihilating the majority of those sanskaras that compel the soul to identify itself with the body. The transcending of sexual duality does not in itself amount to the overcoming of all duality, but it certainly goes a long way toward facilitating the complete transcendence of duality in all its forms. On the other hand, it is equally true that the problem of sexual duality is a part of the problem of duality as such. Its complete solution comes when the wider problem of all duality is solved through divine love, in which there is neither "I" nor "you," neither man nor woman. The purpose of male and female incarnations is the same as the purpose of evolution itself: it is to enable the soul to arrive at its own undivided and indivisible existence.

దైవీ ప్రేమ

వ్యతిరేక లింగంతో అనుభంధం నుండి విముక్తి పొందడమంటే, ఆత్మ తాను జన్మించిన శరీరం యొక్క లింగానికి చెందిన ఆధిపత్యం నుండి విముక్తి పొందడమే అవుతుంది. తద్వారా, ఆత్మను శరీరంతో తాదాత్మ్యం చెందేలా బలవంతం చేసే సంస్కారాలలో అధిక భాగం నిర్మూలింపబడతాయి. లైంగిక ద్వంద్వాన్ని అధిగమించడమనేది, అన్ని ద్వంద్వాలను అధిగమించడంతో సమానం కాదు; అయితే, ఇది (లైంగిక ద్వంద్వాన్ని అధిగమించడం) కచ్చితంగా ద్వంద్వాన్ని—— దాని అన్ని రూపాలతో సహా—— పూర్తిగా అధిగమించే దిశగా చాల ముందుకు వెళుతుంది. మరోవైపు, 'లైంగిక ద్వంద్వం అనే సమస్య ద్వంద్వత్వం అనే సమస్యలో ఒక భాగం' అనేది కూడా అంతే నిజం. దైవీ ప్రేమ ద్వారా ద్వంద్వం యొక్క విస్తృత సమస్య పరిష్కారమైనప్పుడు మాత్రమే, లైంగిక ద్వంద్వానికి పూర్తి పరిష్కారం లభిస్తుంది. దైవీ ప్రేమలో "నేను" లేదా "నీవు", పురుషుడు

లేదా స్త్రీ అనేవి ఉండవు. స్త్రీ, పురుష జన్మల ప్రయోజనం, పరిణామ ప్రక్రియ యొక్క ప్రయోజనంతో సమానమైనదే: అనగా, ఆత్మ తన స్వీయ అవిభక్త మరియు అవిభాజ్య అస్తిత్వాన్ని చేరుకొనేలా చేయడమే.

Reincarnation and Karma: Part VI

పునర్జన్మ-కర్మ: భాగం VI

The Operation of Karma Through Successive Lives

జన్మల పరంపర ద్వారా కర్మ శాసనం పనిచేయడం

Page_327

Para 327.1

Incarnations governed by law of karma

In the successive incarnations of an individual soul, there is not only a thread of continuity and identity-manifested in personal memory and revived in the case of advanced souls-but there is also an uninterrupted reign of the law of cause and effect through the persistence and operation of karma. The successive incarnations with all their particulars are closely and unfailingly determined by rational law, so that it becomes possible for the individual soul to mold its future through wise and intelligent action. The actions of past lives determine the conditions and circumstances of the present life, and the actions of the present life have their share in determining the conditions and circumstances of future lives. Successive incarnations of the individual soul yield their full significance only in the light of the operation of the law of karma.

జన్మలు కర్మ శాసనం చేత నియంత్రింపబడతాయి

వైయక్తిక ఆత్మ యొక్క జన్మల పరంపర గుండా 'కొనసాగింపు మరియు గుర్తింపు' — ఇవి వైయక్తిక జ్ఞాపకంలో ప్రకటితమౌతాయి, మరియు పురోగమించిన ఆత్మల విషయంలో అయితే, ఇది పునరుద్ధరింపబడతాయి కూడా — అనే ఒక దారం నడుస్తూ ఉంటుంది. అంతేకాకుండా, కర్మ శాసనం పట్టు విడువకుండా పనిచేయడం ద్వారా కార్యకారణ శాసనం కూడా నిరంతరాయంగా నియంత్రణ కొనసాగిస్తూనే ఉంటుంది. జన్మలపరంపర వాటి వివరాలన్నింటితో సహా (ఒక జీవితం ఎలా ఉండాలి అనే విషయాలన్నీ), హేతుబద్ధమైన కర్మశాశనం ద్వారా కచ్చితంగా నిర్ణయింప బడతాయి. తద్వారా, వైయక్తిక ఆత్మ వివేకవంతమైన మరియు తెలివైన చర్యల ద్వారా తన భవిష్యత్తును మలచుకోవడం సాధ్యమౌతుంది. గత జన్మలో చేసిన కర్మలు, ప్రస్తుత జన్మ యొక్క స్థితి గతులను మరియు పరిస్థితులను నిర్ణయిస్తాయి; అలాగే, ప్రస్తుత జన్మలో చేసిన కర్మలు, భవిష్యత్

జన్మల యొక్క స్థితి గతులను మరియు పరిస్థితులను నిర్ణయించడంలో పాత్రను పోషిస్తాయి. వైయక్తిక ఆత్మ యొక్క జన్మల పరంపర కర్మశాసనం యొక్క కార్య విధానపు వెలుగులో మాత్రమే తమ పూర్తి ప్రయోజనాన్ని చేకూరుస్తాయి.

Para 327.2

Karma persists through mental body

The intermittent incarnations in the gross world are only apparently disconnected. Karma persists as a connecting link and determining factor through the mental body, which remains a permanent and constant factor through all the lives of the soul. The law of karma and its manner of operation cannot be fully intelligible as long as the gross body and the gross world are considered to be the only facts of existence. Karmic determination is made possible by the existence of the subtle and mental bodies and worlds.

కర్మ, మానసిక శరీరం ద్వారా కొనసాగుతుంది

స్థూల ప్రపంచంలో 'మధ్య మధ్య విరామాలతో సంభవించే' జన్మలు, పైకి చూడడానికి మాత్రమే సంబంధం లేనివిగా ఉంటాయి. కర్మ, మానసిక శరీరం ద్వారా సంబంధాన్ని కొనసాగించేదిగా మరియు సంబంధాన్ని నిర్ణయించే అంశంగా వ్యవహరిస్తుంది. ఇదే, ఆత్మ యొక్క అన్ని జన్మలలోను శాశ్వతమైన మరియు స్థిరమైన అంశంగా కొనసాగుతుంది. స్థూల శరీరం మరియు స్థూల ప్రపంచం మాత్రమే అస్తిత్వానికి సంబంధించిన సత్యాలుగా పరిగణించినంతవరకు, కర్మశాశనాన్ని మరియు దాని కార్య విధానాన్ని పూర్తిగా అర్థం చేసుకోవడం సాధ్యం కాదు. సూక్ష్మ, మానసిక శరీరాలు మరియు సూక్ష్మ, మానసిక ప్రపంచాల ఉనికి ద్వారానే కర్మ శాశనం యొక్క నిర్ణయాత్మకత సుసాధ్యం అవుతుంది.

Page_328

Para 328.1

Mental and subtle bodies

The plane on which one can possess physical consciousness is the gross world. The planes on which one can possess consciousness of desires are in the subtle world, and the planes on which the soul can have mental consciousness are in the mental world. The source of desire is to be found in the mind, which is on the mental planes. Here the seed of desire is attached to the mind; the desire exists here in a latent form, in the same way as the tree is latent in the seed. The mental body, which is the seat of the mind, is often called karan sharir, or the causal body, because it stores within itself the seeds or the causes of all desires. The mind retains all impressions and dispositions in a latent form. The limited "I," or ego, is composed of these sanskaras. However, the actual manifestation of sanskaras in consciousness, as expressed through different mental processes, takes place in the subtle body.

సూక్ష్మ శరీరాలు మరియు మానసిక శరీరాలు

ఒక వ్యక్తి, భౌతిక చైతన్యాన్ని కలిగి ఉండే భూమికయే స్థూల ప్రపంచం. ఒక వ్యక్తి, కోరికల గురించిన చైతన్యాన్ని కలిగి ఉండే భూమికలు సూక్ష్మ ప్రపంచంలో ఉంటాయి. అలాగే, ఆత్మ, మానసిక చైతన్యాన్ని కలిగి ఉండే భూమికలు మానసిక ప్రపంచంలో

ఉంటాయి. కోరికల మూలం మానసిక భూమికలలో ఉండే మనస్సులోనే ఉంటుంది. ఇక్కడ, కోరిక యొక్క బీజం, మనస్సుకు జతచేయబడుతుంది. బీజంలో వృక్షం ఎలా అయితే అంతర్లీనంగా దాగి ఉంటుందో, అదే విధంగా, ఇక్కడ కోరిక అవ్యక్త రూపంలో ఉంటుంది. మనస్సుకు పీఠమైన మానసిక శరీరం తరచుగా "కారణ శరీరం"గా పిలువ బడుతుంది. ఎందుకంటే, మానసిక శరీరం అన్ని కోరికల యొక్క బీజాలను మరియు కారణాలను తనలో నిల్వ చేసుకుంటుంది కాబట్టి. మనస్సు, అన్ని సంస్కారాలను మరియు స్వభావాలను అవ్యక్త రూపంలో తనలో నిక్షిప్తం చేసుకొంటుంది. "పరిమత నేను" లేదా "అహం" అనేది ఈ సంస్కారాలతోనే నిర్మింపబడుతుంది. అయితే, సంస్కారాలు చైతన్యంలోనికి విభిన్న మానసిక ప్రక్రియల ద్వారా వాస్తవంగా ప్రకటితమవ్వడం మాత్రం సూక్ష్మ శరీరంలోనే జరుగుతుంది.

Para 328.2

Formation and continuation of ego-mind

The soul, which in reality is one and undifferentiated, is apparently individualized through the limitations of the mental body, which is the seat of the ego-mind. The ego-mind is formed by the accumulated impressions of past experiences and actions. And it is this ego-mind that constitutes the kernel of the existence of the reincarnating individual. The ego-mind, as a reservoir of latent impressions, is the state of the mental body. The ego-mind, becoming spirit and experiencing activated and manifested impressions, is the state of the subtle body. The ego-mind, as descended in the gross sphere for creative action, is the state of a physical incarnation. Thus the ego-mind, which is seated in the mental body, is the entity that contains all the phases of continued existence as a separate individual.

అహం తోడైన మనస్సు యొక్క నిర్మాణం మరియు దాని కొనసాగింపు

వాస్తవానికి ఒక్కటే అయినది మరియు విభజించడానికి వీలు లేనిది అయిన ఆత్మ, అహం తోడైన మనస్సు యొక్క పీఠం అయిన మానసిక శరీరం కలిగించిన పరిమితుల కారణంగా, వ్యక్తి ప్రత్యేకం గావింపబడినట్లు పైకి కనిపిస్తుంది. గత అనుభవాలు మరియు కర్మలు ప్రోగుచేసిన సంస్కారాల ద్వారా అహం తోడైన మనస్సు నిర్మింపబడుతుంది. పునర్జన్మనెత్తే వ్యక్తి యొక్క అస్తిత్వానికి ఈ 'అహంతో కూడిన మనస్సే', మూల వస్తువుగా(కేంద్రకంగా)ఉంటుంది. అహం తోడైన మనస్సు, అంతర్లీనంగా దాగి ఉండే సంస్కారాలను నిల్వచేయు ప్రదేశంగా ఉండే స్థితియే, మానసిక శరీరం యొక్క స్థితి అవుతుంది. ఈ అహం తోడైన మనస్సు, జీవాత్మగా మారి, క్రియాశీలం చేయబడిన మరియు ప్రకటితమైన సంస్కారాలను అనుభవించే స్థితి, సూక్ష్మ శరీరం యొక్క స్థితి అవుతుంది. ఒక సృజనాత్మకమైన చర్య కోసం స్థూలప్రపంచం లోనికి దిగివచ్చిన అహం తోడైన మనస్సు యొక్క స్థితియే, భౌతికంగా జన్మనెత్తిన స్థితి అవుతుంది. ఆ విధంగా, మానసిక శరీరంలో పీఠం ఏర్పరచుకున్న అహం తోడైన మనస్సు, 'ఒక ప్రత్యేక వ్యక్తిగా కొనసాగే అన్ని దశలను కలిగి ఉండే సత్వమై' ఉంటుంది.

Para 328.3

Stored impressions determine conditions of incarnation

The ego-mind, seated in the mental body, takes lower bodies according to the impressions stored in it. These impressions determine whether individuals will die young or old; whether they will experience health or illness or both; whether they will be beautiful or ugly; whether they will suffer from physical handicaps, like blindness, or will enjoy general efficiency of the body; whether they will have a sharp or a dull intellect; whether they will be pure or impure of heart, fickle or steadfast in will; and whether they will be immersed in the pursuit of material gains or will seek the inner light of the spirit.

నిల్వచేయబడిన సంస్కారాలే ఒక జన్మ యొక్క స్థితి గతులను నిర్ణయిస్తాయి

మానసిక శరీరంలో పీఠం ఏర్పరచుకున్న అహం తోడైన మనస్సు, దానిలో నిల్వ చేయబడిన సంస్కారాలకు అణుగుణంగా, క్రింది స్థాయి శరీరాలను —— స్థూల శరీరాలను —— ధరిస్తుంది. ఈ సంస్కారాలే ఈ క్రింది అంశాలను నిర్ణయిస్తాయి: వ్యక్తులు యవ్వనంలో చనిపోతారా లేదా వృద్ధాప్యంలో చనిపోతారా; వారు సంపూర్ణ ఆరోగ్యాన్ని అనుభవిస్తారా లేదా అనారోగ్యాన్ని అనుభవిస్తారా లేదా రెండూనా; వారు అందంగా ఉంటారా లేదా అందవిహీనులుగా ఉంటారా; వారు శారీరికమైన అవిటితనంతో——అంధత్వం మొదలైన వైకల్యాలతో—— బాధ పడతారా లేదా సాధారణ శారీరక దృఢత్వాన్ని అనుభవిస్తారా; వారు పదునైన బుద్ధిని కలిగి ఉంటారా లేదా మందబుద్దులుగా ఉంటారా; వారు స్వచ్ఛమైన హృదయంతో ఉంటారా లేదా కల్మషంతో కూడిన హృదయంతో ఉంటారా; వారు చంచలమైన సంకల్పం కలిగి ఉంటారా లేదా ధృడచిత్తులుగా ఉంటారా; వారు ప్రాపంచిక లాభాల కోసం వెంపర్లాటలో మునిగి ఉంటారా లేదా జీవాత్మ యొక్క అంతర్ ప్రకాశాన్ని కోరుకుంటారా.

Page_329

Para 329.1

Game of duality

The ego-mind, in its turn, becomes modified through the deposited impressions of karma, which include not only gross and physical action but thought and feeling. And the circumstances of each incarnation are adjusted to the composition and needs of the ego-mind. Thus, if a person has developed certain special capacities or tendencies in one incarnation, he takes them on to the succeeding incarnations. Similarly, things that have been left incomplete in one incarnation can be completed in the incarnations that follow. Through the persistence of impressions, the karmic links that have been forged in one incarnation are carried on and developed in succeeding incarnations. Those, who have been closely associated with each other through good or bad dealings therefore tend to have recurring contacts. Thus the game of duality is carried on long enough to gather so much experience of the opposites that the soul, out of the fullness of its experience, eventually becomes ripe for dropping the ego-mind and turning inward to know itself as the Oversoul.

ద్వంద్వం అనే క్రీడ

అహం తోడైన మనస్సు కూడా, కర్మలు ప్రోగుచేసిన సంస్కారాల ద్వారా మార్పు చెందుతుంది. ఈ సంస్కారాలు స్థూల మరియు భౌతిక చర్యలే ద్వారా మాత్రమె కాకుండా , ఆలోచన మరియు అనుభూతి ద్వారా కుడా ప్రోగవుతాయి. ప్రతి జన్మ యొక్క పరిస్థితులు, అహం తోడైన మనస్సు యొక్క నిర్మాణానికి మరియు అవసరాలకు తగినట్లుగా సర్దుబాటు చేయబడతాయి. ఆ

విధంగా, ఒక వ్యక్తి ఒక జన్మలో కొన్ని ప్రత్యేక సామర్థ్యాలను లేదా వైఖరులను పెంపొందించుకొంటే, వాటిని తరువాతి జన్మలలోకి తీసుకు వెళతాడు. అదే విధంగా, ఒక జన్మలో అసంపూర్తిగా మిగిలిపోయిన విషయాలను తరువాతి జన్మలలో పూర్తి చేయగలడు. సంస్కారాలు పట్టు విడువకుండా కొనసాగడం ద్వారా, ఒక జన్మలో ఏర్పరచుకొన్న కర్మ బంధాలు, తరువాతి జన్మలలోకి కూడా కొనసాగుతాయి, మరింత బలపడతాయి కూడా. కనుక, మంచి లేదా చెడు లావాదేవీల ద్వారా ఒకరితో ఒకరు అతి సన్నిహితంగా సంబంధం కలిగి ఉండే వ్యక్తులు, తరువాతి జన్మలలో మళ్ళీ మళ్ళీ కలుసుకొంటూనే ఉంటారు. దీనికి కారణం సంస్కారాలు పట్టు విడువకుండా కొనసాగడమే. ఈ విధంగా, ద్వంద్వం అనే ఆట సుదీర్ఘంగా కొనసాగుతుంది. ఆత్మ పరస్పర వ్యతిరేకాల అనుభవాలను మరింతగా సేకరించి, చిట్టచివరికి తన అనుభవాల నిండుతనం ద్వారా అహం తోడైన మనస్సును విడిచిపెట్టడానికి, తనను తాను పరమాత్మగా తెలుసుకోడానికై అంతర్ముఖమవ్వడానికి పరిపక్వతను సాధించడానికీ, అవసరమైనంత కాలం పాటు ద్వంద్వం అనే ఆట కొనసాగుతూనే ఉంటుంది.

Para 329.2

Claims and counterclaims created by give-and-take

If there has been a give-and-take between certain persons that forges karmic and sanskaric ties between them and creates claims and counterclaims, they have to come together and carry on fresh dealings in order to meet these claims and counter-claims. That which a person gives with a selfish motive binds him in the same way as that which he takes with a sense of separateness. The transaction of give or take, which thus binds, need not be purely on a material plane in the form of exchange of goods or money, nor in the performing of some physical tasks. It could consist of the exchange of views or feelings.

ఇచ్చి-పుచ్చుకోవడం ద్వారా సృష్టింపబడే హక్కులు – ప్రతి హక్కులు

కొంతమంది వ్యక్తుల మధ్య గనుక, కర్మపరమైన మరియు సంస్కారపరమైన బంధనాలు ఏర్పరచే 'ఇచ్చి-పుచ్చుకోవడం' అనే లావాదేవీలు జరిగినట్లయితే, వారి మధ్య హక్కులు-ప్రతి హక్కులు సృష్టింపబడతాయి. ఈ హక్కులను, ప్రతి హక్కులను పరిహరించుకోడానికి వారిద్దరూ మరల సన్నిహితంగా మెలిగి, వ్యవహారాలను తాజాగా కొనసాగించవలసి ఉంటుంది. ఒక వ్యక్తి వేర్పాటు భావంతో తీసుకొనేది ఏది అయినా సరే ఎలా అయితే అతనికి బంధనాలను కలిగిస్తుందో, అలాగే ఒక వ్యక్తి స్వార్థ పూరిత ఉద్దేశ్యంతో ఇచ్చేది ఏది అయినా సరే అతనికి బంధనాలను కలుగజేస్తుంది. అదే విధంగా, ఇచ్చి-పుచ్చుకోవడం అనే వ్యవహారం కూడా బంధనాలను కలుగజేస్తుంది. ఈ ఇచ్చి-పుచ్చుకోవడం అనేది వస్తుమార్పిడి రూపంలో గాని లేదా డబ్బు రూపంలో గాని, లేదా కొన్ని భౌతిక కార్యాలు చేయడంలో గాని—— అనగా పూర్తిగా భౌతిక స్థాయిలోనే—— ఉండాల్సిన ఆవసరం లేదు. ఈ ఇచ్చి-పుచ్చుకొనే వ్యవహారం అభిప్రాయాల లేదా అనుభూతుల మార్పిడిలో కూడా ఉండవచ్చును.

Para 329.3

Karma of interference

If a person pays respect to a saint on the higher planes of consciousness, he creates a claim against him. The saint, who is still crossing the inner planes and treading the spiritual path, must then tarry and give such help as will bring the person paying respect to that point on the path which he himself has reached. Paying respect to an advanced soul thus amounts to karma of interference. Though respect, as such, is a good thing to receive, in receiving it the advanced soul may have to halt on the spiritual path until he has helped the person who came to him and paid respect.

'జోక్యం చేసుకునే' కర్మ

ఒక వ్యక్తి, ఉన్నత చైతన్య భూమికలలో ఉన్న ఒక సంతుకు తన గౌరవ ప్రపత్తులు చూపినట్లయితే, ఆ వ్యక్తి తన పట్ల ఆ సంతుపై ఒక భాద్యతను సృష్టిస్తాడు (సదరు సంతు తనకు రుణపడి ఉండేలా చేస్తాడు). ఆంతరిక భూమికలను ఇంకనూ దాటుతూ ఆధ్యాత్మిక ప్రయాణంలోనే ఉన్న ఆ సంతు తానున్న స్థానంలో ఆగి, తనకు గౌరవ ప్రపత్తులు చూపించిన వ్యక్తి తానున్న స్థానాన్ని చేరునేటట్లు అతనికి సహాయం చేయాలి. ఆ విధంగా 'ఉన్నతాత్మకు గౌరవాన్ని చూపించడం' అనే ప్రక్రియను మరొకరి ప్రయాణంలో 'జోక్యం చేసుకునే' కర్మ అవుతుంది. గౌరవం స్వీకరించడం అనేది మంచిదే కావచ్చును. అయినా, దానిని స్వీకరించడం ద్వారా సంబంధిత ఉన్నతాత్మ, తనను ఆశ్రయించి, తనకు గౌరవాన్ని చూపించిన వ్యక్తికి సహాయం చేసేంతవరకు, ఆధ్యాత్మిక మార్గంలో అతడు తప్పనిసరిగా ఆగవలసి ఉంటుంది.

Page_330

Para 330.1

Responsiveness of souls

The quick and unfailing responsiveness of souls is expressed in the law that hate begets hate, lust begets lust, and love begets love. This law operates not only during a single lifetime but across several lives. An individual feels impelled to hate or fear an enemy from past lives, although the present life may not have provided him with any apparent reason for this attitude. In the same way, without any apparent reason from the present life, he is impelled to love and help a friend from past lives. In most cases the person may not be aware of the reason for his unaccountable attitude, but that does not mean there is no reason for it. Many things that seem inexplicable on the surface become intelligible when considered in the light of karmic links brought forward from past lives.

ఆత్మలకుండే ప్రతిస్పందించే గుణం

"ద్వేషం ద్వేషాన్ని పుట్టిస్తుంది, కామం కామాన్ని పుట్టిస్తుంది, ప్రేమ ప్రేమను పుట్టిస్తుంది" అనే శాశనంలో 'ఆత్మ యొక్క శీఘ్రమైన మరియు కచ్చితమైన ప్రతిస్పందన గుణం' వ్యక్తమౌతుంది. ఈ శాసనం ఒక జన్మలో మాత్రమే కాకుండా, అనేక జన్మలలో పనిచేస్తుంది. ఒక వ్యక్తి, గత జన్మలకు సంబంధించిన ఒక శత్రువు పట్ల ఈ జన్మలో ద్వేషాన్నిగాని, భయాన్నిగాని చూపేలా ప్రేరణకు గురవుతాడు; అయితే, ప్రస్తుత జన్మ ఈ వైఖరికి ఒక స్పష్టమైన కారణాన్ని అందించలేకపోవచ్చును. అదే విధంగా, ప్రస్తుత జన్మకు సబంధించి ఎటువంటి కారణం లేకుండానే, గత జన్మలకు సంబంధించిన ఒక స్నేహితుణ్ణి ప్రేమించేలా మరియు సహాయమందించేలా ప్రేరణకు గురవుతాడు. చాలా సందర్భాలలో, వివరింపశక్యం కాని తన వైఖరికి కారణం సంబంధిత వ్యక్తికి

తెలియక పోవచ్చును. అయితే, దానికి కారణం లేదని దీని అర్థం కాదు. గత జీవితాల నుండి తీసుకురాబడిన కర్మబంధాల వెలుగులో పరిగణించినప్పుడు, పైకి వివరింప శక్యం కానట్టు కనిపించే చాలా విషయాలు అర్థమౌతాయి.

Para 330.2

The law of karma is law exhibiting itself through continuously changing mutual adjustments, which must go on when there are individual souls who seek self-expression in a common world. It is an outcome of the responsiveness of ego-minds. The rhythm in which two souls start their relationship tends to perpetuate itself unless the souls, through fresh intelligent karma, change the rhythm and raise it to a higher quality.

కర్మ శాసనం అనేది 'నిరంతరం మారుతూ ఉండే పరస్పర సర్దుబాట్ల ద్వారా తనను తాను ప్రదర్శించుకొనే శాసనమే'. ఒకే ఉమ్మడి ప్రపంచంలో, స్వీయ వ్యక్తీకరణను కోరుకొనే ఆత్మలు అనేకం ఉన్నప్పుడు, ఈ సర్దుబాట్లు తప్పనిసరిగా కొనసాగాలి. ఈ సర్దుబాట్లు, అహం తోడైన మనస్సుల ప్రతిస్పందనల పర్యవసానంగా పుడతాయి. రెండు ఆత్మలు ఏ లయలో అయితే వాటి మధ్య సంబంధాన్ని ప్రారంభిస్తాయో, అట్టి లయ తనను తాను శాశ్వతంగా కొనసాగడానికి మొగ్గు చూపుతుంది. అయితే, సంబంధిత ఆత్మలు తెలివైన క్రొత్త కర్మ ద్వారా, ఆ లయను మార్చి, దానిని (లయను) మరింత ఉన్నత స్థాయికి పెంచినప్పుడు అట్టి పాత లయ కొనసాగదు.

Para 330.3

Freedom to choose and fate

As a rule, accumulated karma has a certain inertia of its own. It does not change the nature of its momentum unless there is a special reason for it. Before karma is created, the individual has a sort of freedom to choose what it shall be. But after it has been delineated, it becomes a factor that cannot be ignored and that either has to be expended through the results it invites or counteracted by fresh and appropriate karma. The pleasure and pain experienced in life on earth, the successes or failures that attend it, the attainments and obstacles with which it is strewn, the friends and foes who appear in it-all are determined by the karma of past lives. Karmic determination is popularly designated as fate. Fate, however, is not some foreign and oppressive principle. Fate is man's own creation pursuing him from past lives; and just as it has been shaped by past karma, it can also be modified, remolded, and even undone through karma in the present life.

ఎంపిక చేసుకునే స్వేచ్ఛ మరియు విధి(తలరాత)

సాధారణంగా, సంచిత కర్మ (పేరుకుపోయిన కర్మ) దానికే సొంతమైన ఒక నిర్దిష్టమైన జడత్వాన్ని(మార్పు చెందకుండా ఉండే గుణం) కలిగి ఉంటుంది. ప్రత్యేక కారణం ఉంటే తప్ప, దాని వేగగతి యొక్క స్వభావాన్ని అది మార్చుకోదు. కర్మ సృష్టింపబడక ముందు (అనగా, ఒక వ్యక్తి కర్మను ఆచరించే ముందు) సంబంధిత వ్యక్తికి ఎలాంటి కర్మను సృష్టించాలో ఎంపిక చేసుకోడానికి ఒక విధమైన స్వేచ్ఛ ఉంటుంది. కాని, కర్మ రూపు దిద్దుకొన్న తరువాత, అది విస్మరించలేని ఒక కారకం అవుతుంది మరియు కర్మ కలిగించే పర్యవసానాల ద్వారా ఆ కర్మ ఖర్చు చేయబడాలి లేదా తాజా అయిన, అనుగుణమైన కర్మ ద్వారా

ప్రతిఫటింపబడాలి. భూమి మీద గడిపే జీవితంలో అనుభవింపబడే ఆనందం, బాధ; దానిననుసరించి వచ్చే జయాపజయాలు; జీవితంలో ఎదురయ్యే విజయాలు, విఘ్నాలు; ఆ జీవితంలో తారసపడే స్నేహితులు, శత్రువులు—ఇవన్నీ, గత జన్మల యొక్క కర్మల చేతనే నిర్ణయింపబడతాయి. ఈ కర్మ నిర్ణయ శాసనమే "విధి" గా ప్రసిద్ధి చెందింది. అయితే, "విధి" అనేది ఎక్కడనుంచో వచ్చినది మరియు అణిచివేసేది అయిన సూత్రం కాదు. "విధి" అనేది మానవుని స్వీయ సృష్టియే. ఇది గత జన్మల నుండి మానవుణ్ణి వెంటాడుతుంది. అది గత కర్మ ద్వారా రూపొందింపబడినట్లే, ప్రస్తుత జన్మలోని కర్మ ద్వారా దానిని సవరించ వచ్చును, పునర్నిర్మించవచ్చును మరియు రద్దు చేయవచ్చును కూడా.

Page_331

Para 331.1

Becoming master of own destiny

Just as the nature of karma in earthly life is determined by impressions stored in the ego-mind, the impressions in turn are determined by the nature of karma in earthly life. The impressions in the ego-mind and the nature of karma are interdependent. Karma on earth plays an important part in shaping and reshaping the impressions in the ego-mind, and giving it a momentum that decides the further destiny of the individual. It is in the arena of earthly existence that creative and effective karma can be expressed, through the medium of the gross body. Proper understanding and use of the law of karma enables man to become master of his own destiny through intelligent and wise action. Each person has become what he is through his own accumulated actions. And it is through his own actions that he can mold himself according to the pattern of his heart or finally emancipate himself from the reign of karmic determination, which governs him through life and death.

నీ తలరాతకు నీవే విధాత అవ్వడం

ఎలా అయితే, అహం తోడైన మనస్సులో నిల్వ చేయబడిన సంస్కారాలే భూమి మీద గడిపే జీవితంలో ఆచరింపబడే కర్మల స్వభావాన్ని నిర్ణయిస్తాయో, అలాగే భూమి మీద గడిపే జీవితంలో ఆచరింపబడే కర్మల యొక్క స్వభావమే సంస్కారాలను కూడా నిర్ణయిస్తుంది. 'అహం తోడైన మనస్సులో ఉండే సంస్కారాలు' మరియు 'కర్మల యొక్క స్వభావం'—ఈ రెండూ ఒకదానిపై ఒకటి ఆధారపడి ఉంటాయి. భూమి మీద ఆచరింపబడిన కర్మ, అహం తోడైన మనస్సులో ఉండే సంస్కారాలను రూపొందించడంలోనూ, వాటిని పునర్నిర్మించడంలోనూ మరియు ఒక వ్యక్తి యొక్క తదుపరి విధిని నిర్ణయించే వేగాన్ని సమకూర్చడంలోనూ ఒక ముఖ్య పాత్రను పోషిస్తుంది. భూమి మీద అస్తిత్వం యొక్క రంగస్థలం మీదే, స్థూల శరీర మాధ్యమం ద్వారా కర్మ సృజనాత్మకంగాను మరియు ప్రతిభావంతంగాను వ్యక్తికరింపబడడం సాధ్యమౌతుంది. కర్మశాసనాన్ని సరిగ్గా అవగాహన చేసుకోవడం, దానిని సరిగ్గా ఉపయోగించడం అనేవి, 'తెలివైన మరియు వివేకవంతమైన కర్మల ద్వారా', మానవుడు తన విధికి తానే విధాత కావడానికి దోహదపడతాయి. ప్రతి వ్యక్తి తన సంచిత కర్మల ద్వారానే, తాను ఏదై ఉన్నాడో అది అయి ఉంటాడు. మానవుడు తన స్వీయ కర్మల ద్వారాను మరియు, తన హృదయం యొక్క సరళిని బట్టి, తనను తాను

మలచుకోగలుగుతాడు లేదా చివరికి, జనన మరణాల గుండా తనను నియంత్రించే కర్మ నిర్దేశిత పాలన నుండి తనను తాను విముక్తి చేసుకోగలుగుతాడు.

Para 331.2

Two kinds of karma

Broadly speaking, karma is of two kinds: that which binds and that which helps toward Emancipation and Self-realization. Good as well as bad karma binds as long as it feeds the ego-mind through wrong understanding. But karma becomes a power for Emancipation when it springs from right understanding and wears out the ego-mind. Right understanding in this respect is best imparted by the Perfect Masters, who know the soul in its true nature and destiny, along with the complications created by karmic laws.

రెండు రకాల కర్మలు

స్థూలంగా చెప్పాలంటే, కర్మ రెండు రకాలు: 'బంధించే కర్మ' మరియు 'విముక్తికి, స్వస్వరూప అనుభవానికి సహాయ పడే కర్మ'. మంచి అలాగే చెడు సంస్కారాలు రెండూ కూడా, అవి తప్పుడు అవగాహన ద్వారా అహం తోడైన మనస్సును పోషించినంత కాలం, బంధనాలు కలిగిస్తాయి. కాని, కర్మ గనుక సరైన అవగాహన నుండి పుట్టినప్పుడు మరియు అహం తోడైన మనస్సును తుదముట్టించినప్పుడు, అది విముక్తిని ప్రసాదించే ఒక శక్తిగా మారుతుంది. కర్మ శాసనాలు సృష్టించిన సంక్లిష్టతలతో బాటు, ఆత్మ యొక్క నిజ స్వభావం గురించి, మరియు "విధి" గురించి తెలిసిన సద్గురువుల చేత ఈ విషయంలో సరైన అవగాహన ఉత్తమంగా ప్రసాదింపబడుతుంది.

Para 331.3

True karma begins with distinction between good and bad

The karma that truly counts comes into existence after a person has developed a sense of distinction between good and bad. During the first seven years of childhood, the impressions that are released for expression are very faint. They also entail a consciousness of the world correspondingly less responsive to the distinctions of the world. Therefore the actions of children under seven years do not leave any strong or effective impressions on the ego-mind, and they do not play any important part in shaping their future. True and effective karma, which molds the ego-mind and its future, begins after the individual develops a sense of responsibility. This sense of responsibility is dependent upon a sense of distinction between good and bad, which usually dawns fully after one has passed the first few years of childhood.

మంచి, చెడుల మధ్య తేడాను గుర్తించడంతో అసలైన కర్మ ప్రారంభ మౌతుంది

ఒక వ్యక్తి మంచి, చెడుల మధ్య వ్యత్యాసాన్ని గుర్తించే జ్ఞానాన్ని పెంపొందించుకొన్న తరువాత మాత్రమే, 'అసలైన కర్మ' పుడుతుంది. బాల్యంలోని మొదటి ఏడు సంవత్సరాల కాలంలో వ్యక్తీకరణకోసం విడుదల చేయ బడిన సంస్కారాలు చాలా బలహీనంగా ఉంటాయి. అంతేకాకుండా, పసివారి ప్రాపంచిక చైతన్యం ప్రపంచంలోని వ్యత్యాసాలకు అనుగుణంగా ప్రతిస్పందించలేదు కూడా. అందువలన, ఏడు సంవత్సరాల కంటే తక్కువ వయసున్న పిల్లల కర్మలు, అహం తోడైన మనస్సుపై

ఎటువంటి బలమైన లేదా ప్రభావవంతమైన సంస్కార ముద్రలను వేయవు; మరియు వారి భవిష్యత్తును రూపొందించడంలో అట్టి కర్మలు ముఖ్యమైన పాత్రను పోషించవు. అహం తోడైన మనస్సును మరియు దాని భవిష్యత్తును మలచగల అసలైన మరియు ప్రభావవంతమైన కర్మ, ఒక వ్యక్తి 'బాధ్యతా భావన'ను పెంపొందించుకున్నప్పటి నుండి ప్రారంభమౌతుంది. ఈ 'భాధ్యతా భావన' మంచి, చెడుల మధ్య వ్యత్యాసాన్ని గుర్తించడం మీద ఆధారపడి ఉంటుంది. ఈ సామర్థ్యం సాధారణంగా బాల్యంలోని మొదటి కొన్ని సంవత్సరాలు దాటిన తర్వాత పూర్తిగా ఉదయిస్తుంది.

Page_332

Para 332.1

Comparison with law of cause and effect

The law of karma, in the world of values, can be compared to the law of cause and effect that operates in the physical world. If there were no law of cause and effect in the physical world, there would be chaos; and people would not know what to expect. In the same way, if there were no law of karma in the world of values, there would be an utter uncertainty of the results that people cherish; and they would not know whether to expect good or bad from their actions. In the world of physical events there is a law of conservation of energy, according to which no energy is ever lost. In the world of values there is a law that once karma comes into existence, it does not mysteriously flitter away without leading to its natural results but persists until it bears its own fruit or is undone through counteracting karma. Good actions lead to good results, and bad actions lead to bad results.

కార్య కారణ శాసనంతో కర్మ శాసనానికున్న పోలిక

(ఆధ్యాత్మిక) విలువలతో కూడిన ప్రపంచంలో అమలయ్యే కర్మ శాసనాన్ని, భౌతిక ప్రపంచంలో అమలయ్యే కార్య కారణ శాసనంతో పోల్చవచ్చును. భౌతిక ప్రపంచంలో కార్య కారణ శాసనం గనుక లేకపోయినట్లయితే గందర గోళం ఏర్పడి ఉండేది; అప్పుడు ప్రజలకు దేని గురించి ఎదురు చూడాలో తెలియదు. అదే విధంగా, (ఆధ్యాత్మిక) విలువలతో కూడిన ప్రపంచంలో కర్మ శాసనం లేకపోయినట్లయితే, ప్రజలు ఆశించే ఫలితాల పట్ల పూర్తి అనిశ్చితి ఏర్పడి ఉండేది; అప్పుడు వారి చర్యల నుండి మంచిని ఆశించాలో, చెడును ఆశించాలో వారికి తెలియదు. భౌతిక సంఘటనల ప్రపంచంలో, 'శక్తిని పరిరక్షించుకోవడం' అనే శాసనం ఒకటుంటుంది. దీని ప్రకారం శక్తి ఎప్పుడూ నాశనం కాదు. (ఆధ్యాత్మిక) విలువలతో కూడిన ప్రపంచంలో ఉండే ఒక శాసనం ప్రకారం, ఒక సారి కర్మ ఉనికిలోనికి వచ్చిన తర్వాత, దాని సహజమైన పర్యవసానాల వైపుకు దారితీయకుండా, అది తెలియకుండా రద్దైపోదు. దాని పర్యవసానాలను అందించే వరకు లేదా తద్విరుద్ధమైన కర్మలతో రద్దయ్యే వరకు కర్మ కొనసాగుతూనే ఉంటుంది. మంచి కర్మలు మంచి ఫలితాలకు, చెడు కర్మలు చెడు ఫలితాలకు దారి తీస్తాయి.

Para 332.2

Law of karma maintains moral order of universe

The moral order of the universe is sustained through the systematic connection between cause and effect in the world of values. If the law of karma were subject to any relaxation, reversals, or

exceptions, and if it were not strictly applicable in the domain of values, there would be no moral order in the universe. Human existence would be precarious from the standpoint of the attainment of values. In a universe without moral order, human endeavor would be perpetually fraught with doubt and uncertainty. There cannot be any serious pursuit of values if there is no assured connection between means and ends, or if the law of karma can be set aside. The inflexibility of the law of karma is a condition for significant human action, which would be utterly impossible if the law of karma could be safely ignored or flouted.

కర్మ శాశనం, విశ్వం యొక్క నైతికత క్రమబద్ధంగా ఉండేలా నిర్వహిస్తుంది

విశ్వం యొక్క నైతిక క్రమం, ఆధ్యాత్మిక విలువలతో కూడిన ప్రపంచంలో కార్యానికి మరియు కారణానికి మధ్య ఉండే క్రమబద్ధమైన సంబంధం ద్వారా పోషింపబడుతుంది. కర్మ శాసనం గనుక ఏవైనా సడలింపులకు, తిరోగమనాలకు, లేదా మినహాయింపులకు లోబడి ఉన్నట్లయితే, మరియు విలువల రాజ్యంలో ఇది కచ్చితంగా వర్తించకపోయినట్లయితే, విశ్వంలో నైతిక వ్యవస్థే ఉండదు. 'విలువల సాధన' అనే దృక్కోణం నుండి చూస్తే, మానవ జాతి ఉనికే ప్రమాదంలో పడిపోతుంది. నైతికవ్యవస్థ లేని విశ్వంలో, మానవ ప్రయత్నం నిరంతరం సందేహంతోనూ, అనిశ్చితితోను నిండి ఉంటుంది. ఎంచుకున్న మార్గాలకు మరియు లక్ష్యాలకు మధ్య కచ్చితమైన సంబంధం లేకపోయినా లేదా కర్మ శాసనాన్ని ప్రక్కన పెట్టగలిగినా, విలువల కోసం తీవ్రమైన అన్వేషణకు అవకాశమే ఉండదు. కర్మ శాసనం యొక్క కారిన్యత (లొంగని గుణం) అర్థవంతమైన మానవ చర్యకు కావల్సిన ఒక షరతుగా ఉంటుంది. కర్మశాసనాన్ని సురక్షితంగా విస్మరించగలిగినా లేదా ఉల్లంఘించగలిగినా అర్థవంతమైన మానవ చర్య పూర్తిగా అసాధ్య మౌతుంది.

Para 332.3

Law of karma an expression of justice

In its inviolability, the law of karma is like the other laws of nature. However, the rigorousness of the operation of karmic laws does not come to the soul as the oppressiveness of some external and blind power but as something involved in the rationality of the scheme of life. Karmic determination is the condition of true responsibility. It means that an individual will reap as he sows. What a person gathers by way of experience is invariably connected with what he does. If a person has done an evil turn to someone, he must accept the penalty for it and welcome the evil rebounding upon himself. If he has done a good turn to someone, he must also receive the reward for it and enjoy the good rebounding upon himself. What he does for another he has also done for himself, although it may take time for him to realize that this is exactly so. The law of karma is an expression of justice and a reflection of the unity of life in the world of duality.

కర్మశాశనం న్యాయం యొక్క వ్యక్తీకరణయే

కర్మ శాసనం, ఉల్లంఘించడానికి వీలులేని గుణం విషయంలో, ప్రకృతిలోని ఇతర శాసనాల్లాంటిదే. అయితే, కర్మ శాసనాల అమలులోని కారిన్యత, బాహ్యమైన మరియు గుడ్డిగా అణచివేసే శక్తులుగా కాకుండా, జీవిత ప్రణాళిక యొక్క హేతుబద్ధతలో ఇమిడి ఉండేదిగా ఆత్మ అనుభూతి చెందుతుంది. 'కర్మనిర్ణయం' అనేది నిజమైన బాధ్యతకు అవసరమైన ఒక పరిస్థితి. ఒక వ్యక్తి విత్తిన బీజాన్ని బట్టే పంటను కోసుకొంటాడని దీనర్థం. ఒక వ్యక్తి అనుభవం ద్వారా సేకరించే ఫలితం, అతడు ఆచరించే కర్మలతో

కచ్చితంగా సంబంధం కలిగి ఉంటుంది. ఒక వ్యక్తి ఎవరికైనా చెడు చేస్తే, అతడు దానికి తగిన శిక్షను అంగీకరించాలి మరియు తనపై చెడు యొక్క ప్రతిఘాతాన్ని స్వాగతించాలి. అలాగే, అతడు ఎవరికైనా మంచి చేస్తే, అతడు దానికి తగిన ప్రతిఫలాన్ని పొందాలి మరియు తనపై మంచి యొక్క ప్రతిఘాతాన్ని ఆస్వాదించాలి. అతడు మరొకరి కోసం ఏదైనా చేస్తే, దానిని తన కోసం కూడా చేసుకొన్నట్లే. అయితే కచ్చితంగా అది అలాగే జరుగుతుందని అతడు గ్రహించడానికి, అతనికి కొంత సమయం పట్టవచ్చును గాక! కర్మ శాసనం అనేది, న్యాయం యొక్క వ్యక్తీకరణయే మరియు ద్వంద్వ ప్రపంచంలో జీవితం యొక్క ఏకత్వానికి ప్రతిబింబమే.

Reincarnation and Karma: Part VII

పునర్జన్మ-కర్మ: భాగం VII

The Destiny of the Reincarnating Individual

పునర్జన్మలనెత్తుతున్న వ్యక్తి యొక్క "విధి"(భవితవ్యం)

Page_334

Para 334.1

Karmic debts and dues

The series of incarnations, which the soul is impelled to take through karmic determination, has a tendency to become endless. Through innumerable lives an individual has come into contact with countless persons, and he has had all kinds of dealings of give-and-take with them. He is entangled in a web consisting of all sorts of debts to pay and dues to recover. According to karmic law, he can avoid neither the debts nor the dues, since both are the outcome of karma inspired by desire. He keeps incarnating in order to pay off his debts and to recover his dues; but even when he means to clear up the account, he is often unable to do so.

కర్మపరమైన అప్పులు మరియు బాకీలు

ఆత్మ ఎత్తవలసిన జన్మల పరంపర, కర్మ సంకల్పం యొక్క ప్రేరణ కారణంగా, అంతులేకుండా కొనసాగే ధోరణిని కలిగి ఉంటుంది. అసంఖ్యాఖమైన జీవితాల ద్వారా, ఒక వ్యక్తి లెక్కకు మిక్కిలి వ్యక్తులతో పరిచయం ఏర్పరచుకొంటాడు, మరియు అతడు వారితో అన్ని రకాలైన 'ఇచ్చి-పుచ్చుకోడం' వంటి లావాదేవీలను నెరపుతాడు. అతడు 'తాను చెల్లించాల్సిన అన్ని రకాల అప్పులు' మరియు ఇతరుల నుండి తాను వసూలు చేసుకోవలసిన బాకీలతో కూడిన ఒక సాలెగూడులో చిక్కుకుపోతాడు. కర్మ శాసనం ప్రకారం, అతడు తాను చెల్లించవలసిన అప్పులనుండి గాని లేదా తాను ఇతరులనుండి రాబట్టుకోవలసిన బాకీల నుండి గాని ఎంత మాత్రం తప్పించుకోలేడు. ఎందుకంటే, ఈ రెండూ కూడా కోరిక చేత ప్రేరేపింపబడిన కర్మ యొక్క ఫర్యవసానాలే.

అతడు, తన అప్పులను తీర్చడానికి మరియు తనకు రావలసిన బాకీలను తిరిగి రాబట్టడానికి జన్మలు ఎత్తుతూనే ఉంటాడు. అయితే, అతను తన ఖాతాను పరిష్కరించుకోవాలని కోరుకున్నా (నిల్వ లేకుండా చేసుకొని మూసివేయాలనుకొన్నా), తరచూ అలా చేయలేడు.

Para 334.2

Difficulty of clearing up debts and dues

All persons with whom an individual has karmic links of debts or dues may not be incarnate when he has taken a body. Or owing to the limitations imposed by his own capacities and circumstances, he may be unable to meet all the complex requirements of a situation. While he is trying to clear up accounts with those with whom he has past links, in this very attempt he cannot help creating fresh claims and counterclaims concerning them. Even with new persons he cannot help but create debts and dues of diverse kinds and magnitudes, and get involved with them. An individual thus goes on adding to his debts and dues, with the result that there is no getting out of his endlessly increasing and complex karmic entanglements.

అప్పులను మరియు బాకీలను 'లేకుండా చేసుకోవడంలో ఉన్న కష్టం

ఒక వ్యక్తితో 'అప్పులు మరియు బాకీల యొక్క కర్మ బంధాలు' కలిగి ఉన్న వ్యక్తు లందరూ, అతను శరీరం తీసుకొన్న సమయంలోనే జన్మించి ఉండకపోవచ్చును. లేదా అతని సామర్థ్యాలు మరియు పరిస్థితులు విధించిన పరిమితుల కారణంగా ఒక పరిస్థితి యొక్క సంక్లిష్ట అవసరాలన్నింటినీ అతడు ఒకే జన్మలో పరిష్కరించుకోలేకపోవచ్చును. అతడు, తనతో గత జన్మబంధాలు కలిగిన వారి ఖాతాలను పరిష్కరించుకోవాలని ప్రయత్నిస్తున్నప్పుడు, ఈ ప్రయత్నంలోనే వారితో క్రొత్త హక్కులను, ప్రతి హక్కులను సృష్టించకుండా నియంత్రించలేడు. అంతేకాకుండా, క్రొత్త వ్యక్తులతో సైతం, అతడు విభిన్న రకాల, వివిధ పరిమాణంలో ఉన్న అప్పులను మరియు బాకీలను సృష్టించుకోకుండా మరియు వాటితో మమేకం కాకుండా నియంత్రించలేడు. అలా ఒక వ్యక్తి తన అప్పులను, బాకీలను పెంచుకొంటూ పోతాడు. దీని ఫలితంగా, అంతులేకుండా పెరుగుతూపోతున్న మరియు సంక్లిష్టమౌతున్న కర్మబంధాల నుండి బయటపడే అవకాశం అతనికుండదు.

Page_335

Para 335.1

Master can clear debts and dues

The spinning of the yarn of karmic debts and dues would be endless if there were no provision for getting out of the karmic entanglements through the help of a Perfect Master. He can not only initiate an aspirant into the supreme art of nonbinding karma, but can become directly instrumental in freeing him from his karmic entanglements. The Master has attained unity with God, whose cosmic and universal life includes all persons. Being one with all life and in his representative capacity, he can become, for the sake of the aspirant, the medium for the clearing up of all debts and dues that have come into existence through the aspirant's dealings with countless individuals contacted in his

incarnations. If a person must get bound to someone, it is best for him to get bound to God or a Master, because this tie ultimately facilitates emancipation from all other karmic ties.

సద్గురువు 'అప్పులనుండి మరియు బాకీలనుండి' విముక్తిని ప్రసాదించగలడు

సద్గురువు సహాయం ద్వారా కర్మపరమైన చిక్కుల నుండి బయటపడే సౌకర్యమే గనుక లేనట్లయితే, 'కర్మపరమైన అప్పులు, బాకీలు' అనే దారం అంతులేకుండా చుట్టూకొంటూనే ఉంటుంది. సద్గురువు ఒక సాధకుణ్ణి, అత్యున్నత కళ అయిన "బంధనాలు సృష్టించని కర్మ" లోనికి ప్రవేశింప జేస్తాడు. అంతేకాకుండా, సాధకుడు కర్మపరమైన చిక్కులనుండి విముక్తి పొందడంలో సైతం సద్గురువు సహాయకారిగా ప్రత్యక్షంగానే వ్యవహరించగలడు. సద్గురువు భగవంతునితో ఐక్యతను సాధించి ఉంటాడు. భగవంతుని విశ్వజీవనంలో మరియు సార్వత్రిక జీవనంలో వ్యక్తులందరూ చేరి ఉంటారు. సాధకుడు అతని గతజన్మలలో అసంఖ్యాఖమైన వ్యక్తులతో పరిచయాల ద్వారాను మరియు వారితో జరిపిన లావాదేవీల పర్యవసానంగాను ఏర్పడిన అన్ని అప్పులను, బాకీలను లేకుండా చేయడంలో సద్గురువు జీవులన్నింటితోనూ ఒకటై ఉన్నవానిగాను, మరియు తన ఆధ్యాత్మిక ప్రతినిధి హోదా కారణంగాను, సాధకుని తరపున ఒక మాధ్యమంగా వ్యవహరించగలడు. ఒక వ్యక్తి ఎవరితోనైనా బంధం ఏర్పరచుకోవలసి వచ్చినట్లయితే, అతడు భగవంతునితో గాని లేదా ఒక సద్గురువుతో గాని బంధం ఏర్పరచుకోవడమే అత్యుత్తమం. ఎందుకంటే, అతణ్ణి ఇతర బంధాలన్నిటి నుండీ విముక్తిని ప్రసాదించడానికి ఈ బంధమే దోహదపడుతుంది కాబట్టి.

Para 335.2

Relationship with Master carried on through lifetimes

When the good karma of past lives has secured for the aspirant the benefit of having a Master, the best thing that he can do is to surrender himself to the Master and to serve him. Through surrenderance the aspirant throws the burden of his karma on the Master, who has to find ways and means of freeing him from it. Through serving the Master he wins an opportunity to get clear of his karmic entanglements. The relationship between the Master and the disciple is often carried on from one life to another for several reincarnations. Those who have been connected with a Master in past lives are drawn to him by an unconscious magnetism, not knowing why they are thus drawn. There is usually a long history to the apparently unaccountable devotion that the disciple feels for his Master. The disciple is often beginning where he had left off in the last incarnation.

సద్గురువుతో సంబంధం జన్మజన్మలుగా కొనసాగుతూ ఉంటుంది

గత జన్మల మంచి కర్మ, సాధకునికి ఒక గురువును పొందే అదృష్టాన్ని సంపాదించి పెట్టినప్పుడు, తనను తాను గురువుకు సర్వార్పణ చేసుకొని, అతణ్ణి సేవించడమే సాధకుడు చేయగలిగిన అత్యుతమమైన పని. సర్వార్పణ ద్వారా సాధకుడు, తన కర్మభారాన్ని గురువుపై మోపుతాడు. అప్పుడు, కర్మబంధాల నుండి సాధకునికి విముక్తిని ప్రసాదించే మార్గాలను గురువే కనుగొనాల్సి ఉంటుంది. గురువుకు సేవ చేయడం ద్వారా, సాధకుడు తన కర్మపరమైన చిక్కులనుండి బయటపడే ఒక అవకాశాన్ని సంపాదిస్తాడు. గురువుకు, శిష్యునికి మధ్య ఉన్న సంబంధం తరచుగా ఒక జీవితం నుండి మరో జీవితానికి జన్మజన్మలపాటు కొనసాగుతూనే ఉంటుంది. గత జన్మలలో సద్గురువుతో (సద్గురు ఆత్మతో, అనగా ఈ జన్మలో సద్గురువు అయిన ఆత్మతో) సంబంధం కలిగిన వారు, ప్రస్తుత జన్మలో గుర్తింపవీలుకాని ఒక అయస్కాంత శక్తి ద్వారా గురువు పట్ల

ఆకర్షితులౌతారు. అలా వారు ఎందుకు ఆకర్షితులయ్యారో వారికి తెలియదు కూడా. గురువు పట్ల శిష్యుడు చూపే, (బయటికి కనిపించే) 'కారణాన్ని వివరించలేని ఆరాధనకు' సాధారణంగా ఒక సుదీర్ఘమైన (జన్మ, జన్మల పాటు నడిచే) చరిత్రే ఉంటుంది. సాధకుడు తరచూ గత జన్మలో ఎక్కడ వదిలిపెట్టాడో, ఈ జన్మలో అక్కడి నుండే ప్రారంభిస్తాడు.

Para 335.3

Inviting grace of Master

When the disciple invites the attention and the grace of a Master, it is not without reason. Sometimes the Master seems to impart spirituality to a disciple without there being any apparent effort or sacrifice on the part of the disciple. But these are always cases in which the disciple has earned the right to this favor by his associations and endeavors in past lives. The love and devotion the disciple may have felt for the Master in his past lives have formed a deep connection between him and the Master, so that the awakening of spiritual longing in the disciple has its counterpart in the grace and help that flow to him from the Master. It is through his own past nonbinding karma that a person invites the grace of the Master; just as it is through his own binding karma that he invites upon himself the pleasure and pain, as well as the good and evil, of which he is the recipient in this life.

గురువు యొక్క కృపను ఆహ్వానించుకోవడం

శిష్యుడు, గురువు యొక్క ధ్యాసను, మరియు కృపను తనమీదకు ఆహ్వానించుకునప్పుడు, దానికి కారణం లేకుండా అలా జరుగదు. కొన్నిసార్లు, శిష్యుని వైపునుండి బయటకు కనిపించే ప్రయత్నం గాని లేదా త్యాగం గాని లేకపోయినా సరే, గురువు అతనికి ఆధ్యాత్మికతను ప్రసాదించినట్లు అనిపిస్తుంది. కాని ఇలాంటి సందర్భాలన్నీ, శిష్యుడు తన గత జన్మలలో చేసిన సహవాసాల ద్వారా మరియు ప్రయత్నాల ద్వారా గురువు యొక్క అనుగ్రహాన్ని హక్కుగా సంపాదించినవే అయి ఉంటాయి. శిష్యుడు, అతని గత జీవితాలలో గురువు పట్ల చూపించిన ప్రేమ మరియు భక్తి అతనికి, గురువుకు మధ్య ఎంత దృఢమైన బంధాన్ని ఏర్పరుస్తాయంటే, గురువు నుండి ప్రవహించే కృప మరియు సహాయాలే మరుజన్మలో శిష్యునిలో మేల్కొల్పబడిన ఆధ్యాత్మిక తపనకు ప్రతిరూపాలు అవుతాయి. ఒక వ్యక్తి, తన స్వీయ బంధనాలు కలుగజేసే కర్మ ద్వారానే ఎలా అయితే అతడు సుఖదుఃఖాలను తన వైపుకు ఆహ్వానించుకుంటాడో; మరియు ఎలా అయితే ఈ జన్మలో మంచిని మరియు చెడును స్వీకరిస్తాడో, అలాగే 'బంధనాలు కల్పించని' అతని గత కర్మల ద్వారానే, గురువు యొక్క కృపను తనవైపుకు ఆహ్వానించుకొంటాడు. బంధనాలు కల్పించే కర్మ ద్వారా ఆనందానికి మరియు బాధకు అలాగే మంచి మరియు చెడులకు, ఈ జన్మలో ఎలా అయితే స్వీకర్తగా మారి, తన పైకి ఆహ్వానించు కొంటాడో, అలాగే .

Page_336

Para 336.1

Spiritual progress requires active effort

As a rule, the person who has entered the spiritual path gradually advances until he attains the goal; this does not apply to those who have not definitely entered the path or have no Master to guide

them. Through their chaotic pursuits of several lifetimes, most persons are likely to go further away from the goal by the heaping up of binding sanskaras. Hence spiritual progress cannot be said to be automatic, in the sense that it will come about without the active effort of the person concerned.

ఆధ్యాత్మిక పురోగతికి చురుకైన ప్రయత్నం అవసరం

సాధారణంగా, ఆధ్యాత్మిక మార్గంలోకి ప్రవేశించిన ఒక వ్యక్తి, గమ్యాన్ని సాధించే వరకు క్రమంగా ముందుకు సాగుతాడు. అయితే, ఆధ్యాత్మిక మార్గంలో ఇంకనూ కచ్చితంగా ప్రవేశించని వారికి మరియు దిశానిర్దేశం చేసే గువువు లేని వారికి ఇది వర్తించదు. అనేక జన్మలలో వారు చేసిన అస్తవ్యస్తమైన ప్రయత్నాల ద్వారా, బంధించే సంస్కారాలు ప్రోగుపడటం కారణంగా చాల మంది వ్యక్తులు, గమ్యం నుండి మరింత దూరంగా తరలిపోయే అవకాశం కూడా ఉంటుంది. కనుక, ఆధ్యాత్మిక పురోగతి దానికదే సంభవించదు, అనగా, సంబంధిత వ్యక్తి యొక్క చురుకైన ప్రయత్నం లేకుండా అది సాధ్యపడదు.

Para 336.2

Danger of falling back

Sooner or later, however, the logic of experience gathered through several lives drives everyone to enter the path and seek the highest goal. Once the aspirant enters the path, he usually goes forward with steady progress. As he advances on the path, he often develops certain latent capacities that enable him not only to experience consciously the inner subtle and mental worlds but also to manipulate the forces and powers available on the higher planes of consciousness. Yet, the crossing of the first few planes does not necessarily ensure safe and steady progress. There are many pitfalls on the path itself, and unless there is the assured guidance of a Master, the aspirant is in danger of falling back.

తిరుగు ముఖం పట్టే ప్రమాదం

అయితే, ముందో లేదా వెనకో, అనేక జన్మలలో సేకరించిన అనుభవాల యొక్క తర్కమే (విషయాన్ని అర్థం చేసుకునేలా చేసే క్రమబద్ధమైన ఆలోచన సరళి), ప్రతివాడినీ, మార్గంలో ప్రవేశించేలా మరియు అత్యున్నతమైన గమ్యాన్ని అన్వేషించేలా ముందుకు నడిపిస్తుంది. ఒకసారి గనుక సాధకుడు ఆధ్యాత్మిక మార్గంలోకి ప్రవేశిస్తే, సాధారణంగా అతడు స్థిరమైన పురోగతితో ముందుకు సాగుతాడు. మార్గంలో పురోగమించేకొలదీ, అతడు తరచూ అంతర్లీనంగా ఉండే కొన్ని సామర్థ్యాలను అభివృద్ధి చేసుకొంటాడు. అటువంటి సామర్థ్యాలు ఆంతరికమైన సూక్ష్మ మరియు మానసిక ప్రపంచాలను ఎరుకతో అనుభవించేటట్టు చేయడమే కాకుండా, ఉన్నత చైతన్య భూమికలలో అందుబాటులో ఉండే శక్తులను మరియు అధికారాలను నియంత్రించి, వాడుకొనే వీలు కల్పిస్తాయి కూడా. అయినప్పటికీ, మొదటి కొన్ని భూమికలను దాటుతున్నప్పుడు, పురోగమనం తప్పనిసరిగా సురక్షితంగానూ మరియు స్థిరంగానూ ఉండదు. మార్గంలోనే ఊహించని ఉపద్రవాలు ఎన్నో ఉంటాయి. గురువు యొక్క భరోసానిచ్చే మార్గ దర్శకత్వం లేకపోయినట్లయితే, సాధకుడు తిరుగుముఖం పట్టే ప్రమాదం ఉంటుంది కూడా.

Para 336.3

Yoga-bhrashta

From any of the first few planes the aspirant, instead of going forward toward the goal, may have such a setback. In exceptional cases an aspirant of the fourth plane may, through abuse of his powers, invite upon himself such a fall that it takes ages for him to return to his earlier point of progress. The aspirant who has such a fall is known as a yoga-bhrashtu. Even the yogis are subject to the unyielding law of karma, which knows no exceptions, concessions, or preferences. It is only when the aspirant has the advantage of the guidance by a Perfect Master that the spiritual journey is rendered safe and steady, and it is only then that there is no possibility of a fall or retrogression. The Master steers the aspirant from negative karma in which he might otherwise become involved.

యోగభ్రష్టుడు

సాధకుడు, మొదటి కొన్ని భూమికలలో దేనినుండైనా, గమ్యం వైపుకు ముందుకు సాగడానికి బదులు, అటువంటి ఆటంకాన్ని ఎదుర్కోవచ్చును. అసాధారణమైన సందర్భాలలో, నాల్గవ భూమికకు చెందిన సాధకుడు, తన శక్తులను దుర్వినియోగం చేయడం ద్వారా, తాను అప్పటివరకు సాధించిన పురోగతిని తిరిగి సాధించడానికి యుగాల కాలం పట్టేంత పతనాన్ని తనంత తానుగా కోరి తెచ్చుకోవచ్చును. అటువంటి పతనాన్ని పొందిన సాధకుణ్ణి యోగ భ్రష్టుడు అంటారు. యోగులు సైతం ఎటువంటి మినహాయింపులు, రాయితీలు లేదా ప్రాధాన్యతలు ఎరుగని కర్మ శాశనానికి లోబడి ఉండాల్సిందే. సాధకుడు 'సద్గురువు యొక్క మార్గదర్శకత్వం' అనే ప్రయోజనం కలిగి ఉన్నప్పుడు మాత్రమే, అతని ఆధ్యాత్మిక ప్రయాణం భద్రంగాను మరియు స్థిరంగాను సాగుతుంది. అప్పుడు మాత్రమే పతనానికి గాని, తిరోగమనానికి గాని అవకాశం ఉండదు. సాధారణంగా సాధకుడు ప్రతికూల కర్మలనాచరించడంలో మునిగి ఉంటాడు. అటువంటి ప్రతికూల కర్మలనుండి గురువు సాధకుణ్ణి బయటకు నడిపిస్తాడు.

Page_337

Para 337.1

Treading the spiritual path continues for several incarnations before the aspirant attains the goal. Centuries of continued sacrifices, service, self-purification, suffering, and determined search have to roll on if the aspirant is to be spiritually prepared for the final realization of God. God-realization, which is the goal of the reincarnating individual, is never an attainment of a single life. It is always the culmination of his continued endeavor through many lives. Unintelligent karma of many lives has created the bindings of the individual soul, and it has to be undone by the persistent creation of intelligent and nonbinding karma carried on for many more lives.

సాధకుడు గమ్యాన్ని చేరుకొనే ముందు, అతని ఆధ్యాత్మిక ప్రయాణం చాల జన్మల పాటు కొనసాగుతుంది. సాధకుడు గనుక అంతిమ భగవదనుభవానికి ఆధ్యాత్మికంగా సిద్ధపడాలంటే, శతాబ్దాల పాటు త్యాగాలలోను, సేవలోను, స్వీయ-శుద్ధి ప్రక్రియలలోనూ, బాధలోను మరియు దృఢమైన అన్వేషణలోనూ గడపాలి. పునర్జన్మల నెత్తే వ్యక్తి యొక్క గమ్యమే అయిన భగవదనుభవాన్ని పొందడం, ఒకే జన్మలో ఎన్నడూ సాధ్యం కాదు. ఎల్లప్పుడూ, అనేక జన్మల ద్వారా అతడు చేసే ప్రయత్నాలకు పరాకాష్టగా మాత్రమే అది సిద్ధిస్తుంది. అనేక జన్మలలో తెలివిలేకుండా ఆచరించిన కర్మ, వైయక్తిక ఆత్మకు బంధనాలను

కలుగజేసింది. అనేక జీవితాల పాటు కొనసాగే తెలివైన మరియు బంధనాలు కలిగించని కర్మను నిరంతరం ఆచరించడం ద్వారానే దీనిని రద్దు చేయవలసి ఉంటుంది.

Para 337.2

Power behind incarnations is craving

The power that keeps the individual soul bound to the wheel of life and death is its thirst for separate existence, which is a condition for a host of cravings connected with objects and experiences of the world of duality. It is for the fulfillment of cravings that the ego-mind keeps on incarnating itself. When all forms of craving disappear, the impressions that create and enliven the ego-mind disappear. With the disappearance of these impressions, the ego-mind itself is shed, with the result that there is only the realization of the one eternal, unchanging Oversoul, who is the only Reality. God-realization is the end of the incarnations of the ego-mind because it is the end of its very existence. As long as the ego-mind exists in some form, there is an inevitable and irresistible urge for incarnations. When there is cessation of the ego-mind, there is cessation of incarnations in the final fulfillment of Self-realization.

పునర్జన్మల వెనుక ఉన్న శక్తి 'తీవ్రమైన కోరికయే'

వైయక్తిక ఆత్మను జనన మరణ చక్రానికి బంధించి ఉంచే శక్తి, వేర్పాటు అస్తిత్వం కోసం అది పడే తపనయే. ద్వంద్వ ప్రపంచంలోని వస్తువులకు, అనుభవాలకు అంటిపెట్టుకొని ఉండే కోరికల మూకలకు కారణం, వేర్పాటు అస్తిత్వం కోసం పడే ఈ తపనయే. కోర్కెలను తీర్చుకోవడం కోసమే అహం తోడైన మనస్సు పునర్జన్మలను ఎత్తుతూ ఉంటుంది. అన్ని రకాల కోరికలు అదృశ్యమైనప్పుడు, 'అహం తోడైన మనస్సును' సృష్టించేవి మరియు ఉత్తేజపరచేవి అయిన సంస్కారాలు కూడా అదృశ్యమైపోతాయి. ఈ సంస్కారాలు అదృశ్యమవడంతో, అహం తోడైన మనస్సు కూడా రాలిపోతుంది. దీని ఫలితంగా 'శాశ్వతమైనది, ఎట్టి మార్పు లేనిది అయిన ఒకే ఒక్క సత్యం – పరమాత్మ—— గురించిన అనుభవం మాత్రమే మిగులుతుంది. అహం తోడైన మనస్సు యొక్క పునర్జన్మలన్నిటికీ ముగింపు భగవదనుభవమే. ఎందుకంటే, అహం తోడైన మనస్సు యొక్క అస్తిత్వానికి కూడా భగవదనుభవమే ముగింపు కాబట్టి. అహం తోడైన మనస్సు ఏదో ఒక రూపంలో ఉన్నంత కాలం, పునర్జన్మల కోసం అనివార్యమైన మరియు అణచుకోలేని కోరిక ఉంటూనే ఉంటుంది. అహం తోడైన మనస్సు అంతరించిపోయినప్పుడు, అంతిమంగా సిద్ధించే భగవదనుభవంలో పునర్జన్మలు కూడా అంతమైపోతాయి.

Para 337.3

Culmination of reincarnations

The life of the reincarnating individual has many events and phases. The wheel of life makes its ceaseless rounds, lifting the individual to the heights or bringing him down from high positions. It thus contributes to the enrichment of his experience. Ideals left unattained in one life are pursued further in the next life; things left undone are finished; rough edges left by incomplete endeavor are rounded off; wrongs are eventually set right. The accounts of give-and-take between persons receive renewed adjustment by the repayment of karmic debts and the recovery of karmic dues. At last, out of the ripeness of experience and through the dissolution of the ego-mind, the soul enters into the sole unity

of divine life. In this divine life there is neither the binding of giving nor the binding of taking, because the soul has completely transcended the consciousness of separateness or duality.

పునర్జన్మల ముగింపు

పునర్జనెత్తే వ్యక్తి యొక్క జీవితం అనేక సంఘటనలను మరియు దశలను కలిగి ఉంటుంది. జీవిత చక్రం ఒక వ్యక్తిని ఉన్నత స్థానాలకు తీసుకువెళ్తూ మరియు ఉన్నత స్థానాల నుండి క్రిందికి దించుతూ, నిరంతరాయంగా తిరుగుతూనే ఉంటుంది. ఆ విధంగా, ఆ పరిభ్రమణం అతని అనుభవాన్ని సుసంపన్నం చేయడానికి దోహదపడుతుంది. ఒక జన్మలో సాధింపబడకుండా మిగిలిపోయిన ఆదర్శాలు, తదుపరి జన్మలో నెరవేర్చుకోబడడానికి ప్రయత్నాలు కొనసాగబడతాయి. చివరికి, పూర్తి కాకుండా వదిలివేయబడిన పనులు పూర్తి చేయబడతాయి; అసంపూర్ణమైన ప్రయత్నం వలన ఏర్పడిన దోషాలు(అపరిపక్వతలు) సరిచేయ బడతాయి; మొత్తానికి తప్పులన్నీ చక్కదిద్దబడతాయి. కర్మ ఋణాలను తిరిగి చెల్లించడం ద్వారాను మరియు కర్మ బాకీలను వసూలుచేసుకోవడం ద్వారాను, వ్యక్తుల మధ్య 'ఇచ్చి-పుచ్చు కోవడమనే' ఖాతాలు పునరుద్దరింపబడి సరిచేయబడతాయి. చిట్టవివరికి, అనుభవం పరిపకవమవ్వడం ద్వారాను మరియు అహం తోడైన మనస్సు నాశనమవ్వడం ద్వారాను, ఆత్మ దైవీ జీవితం యొక్క 'ఏకైక ఐక్యత'లోనికి ప్రవేశిస్తుంది. ఈ దైవీజీవితంలో 'ఇవ్వడం' అనే బంధనం, 'పుచ్చుకోవడం' అనే బంధనం – రెండూ కూడా ఉండవు. ఎందుకంటే, ఈ స్థితిలో వేర్పాటుతనాన్ని లేదా ద్వంద్వం యొక్క చైతన్యాన్ని ఆత్మ పూర్తిగా అధిగమిస్తుంది కాబట్టి.

Page_338

Para 338.1

Analogy of drama

The drama of the continued life of the individual soul has many acts. From the standpoint of the worldly existence of the soul, a curtain may be said to be drawn over its life after the closing of each act. But no act yields its real significance if it is regarded as complete in itself. It has to be viewed from its wider context as being a link between the acts already performed and the acts still to come. Its meaning is entwined with the theme of the whole drama of which it is a part. The end of the act is not the end of the progressive theme. The actors disappear from the stage of earth only to reappear again in new capacities and new contexts.

నాటకాన్ని ఉపమానంగా తీసుకోవడం

నిరంతరంగా కొనసాగే 'వైయక్తిక ఆత్మ యొక్క జీవిత నాటకం' అనేక అంకాలను కలిగి ఉంటుంది. 'ఆత్మ యొక్క ప్రాపంచిక అస్తిత్వం' అనే దృష్టి కోణం నుండి చూసినట్లయితే, ప్రతి అంకం (జన్మ) ముగియగానే, ఆ జీవితానికి(జన్మకు) తెర దించబడుతుందని చెప్పుకోవచ్చును. కాని, నాటకంలోని ఏ ఒక్క అంశాన్ని అయినా మొత్తం నాటకంగా పరిగణించినట్లయితే, ఏ అంకం కూడా ఆశించిన నిజ ప్రాముఖ్యతను ఇవ్వదు. ఇప్పటికే ప్రదర్శింపబడిన అంకాలకు మరియు భవిష్యత్తులో ప్రదర్శింపబోయే అంకాలకు మధ్య ఉండే ఒక అనుసంధానంగా ఉండే విస్తృతమైన సందర్భంలో మాత్రమే ప్రతి అంకాన్ని

చూడాలి. ఒక అంకం ఏ నాటికలో ఒక భాగం అవుతుందో, ఆ అంకం యొక్క అర్థం సంబంధిత నాటిక యొక్క ఇతివృత్తంతో ముడిపడి ఉంటుంది. ఒక అంకం యొక్క ముగింపు అనేక జీవితాల పాటు వర్ధమానంగా కొనసాగే ఇతివృత్తం యొక్క ముగింపు కాదు. క్రొత్త సామర్థ్యాలతోను మరియు క్రొత్త నేపథ్యంలోను పునఃప్రవేశం చేయడానికే, భూమి అనే రంగస్థలం నుండి నటులు అదృశ్య మౌతారు.

Para 338.2

Game of hide and seek

The actors are so engrossed in their respective roles that they treat them as the be-all and end-all of all existence. For the major part of their continued lives (running into innumerable incarnations), they are unconscious of the closely guarded truth-that the Author of the drama, in His imaginative production, Himself became all the actors and played the game of hide and seek in order to come into full and conscious possession of His own creative infinity. Infinity has to go through the illusion of finitehood to know itself as Infinity; and the Author has to play the parts of all of the actors to know Himself as the Author of this greatest detective story, worked out through the cycles of creation.

దాగుడు మూతలాట

నటులు తమ తమ పాత్రలలో ఎంతగా నిమగ్నమైపోతారంటే, వారి అస్తిత్వానికి ఆ పాత్రలే అత్యంత ప్రాముఖ్యత కలిగినవిగా పరిగణిస్తారు. వారి నిరంతర జీవన ప్రవంతిలో ఎక్కువ భాగం (అసంఖ్యాఖమైన జన్మలలో సాగే) ఈ క్రింది సత్యం వారి ఎరుకనుండి రహస్యంగా దాచబడుతుంది:

- నాటక రచయిత, తనలో దాగి ఉన్న సృజనాత్మకమైన అనంతతను పూర్తిగాను మరియు ఎరుకతోను పొందడానికి గాను, ఆతని ఊహలో నిర్మించే నాటికలో అతడే నటీనటులుగా మారి దాగుడు మూతలాడాడు.
- ఆయన చేతనే సృష్టింపబడిన సృజనాత్మక అనంతతను ఎరుకతోనూ మరియు పూర్తిగాను స్వాధీనం చేసుకోడానికి, ఈ దాగుడుమూతలాట అవసరం.
- అనంతత 'తాను అనంతతనే' అని తెలుసుకోడానికి గాను 'పరిమితత్వం' అనే భ్రాంతి ద్వారా ప్రయాణించాలి.
- సృష్టి యొక్క కాల చక్రాల ద్వారా రూపొందించబడిన ఈ 'అత్యంత గొప్ప పరిశోధనాత్మక కథకు' రచయితను తానే అని తెలుసుకోడానికి, ఆ రచయితయే అందరి నటుల పాత్రలను ధరించాలి.

Live for God and Die for God

భగవంతుని కోసమే జీవించు మరియు భగవంతుని కోసమే మరణించు

Page_339

Para 339.1

This war* is a necessary evil; it is in God's plan, which is to awaken humanity to higher values. If humanity fails to profit by the lessons of the war, it will have suffered in vain. This war is teaching that even an ordinary person can rise to the greatest heights of sacrifice for the sake of a selfless cause. It is also teaching that all the mundane things of the world-wealth, possessions, power, fame, family, and even the very tenor of life on earth-are transitory and devoid of lasting value. Through the lessons they bring, the incidents of war shall win man over for God, who is the Truth; and they will initiate him into a new life that is inspired by true and lasting values.

ఈ యుద్ధం (రెండవ ప్రపంచ యుద్ధం) అవసరమైన ఒక అరిష్టం; 'మానవాళిని ఉన్నత విలువలలోనికి మేలుకొల్పడం' అనే భగవంతుని ప్రణాళికలోనే ఇది ఉంది. మానవాళి గనుక, యుద్ధం నేర్పే పాఠాల నుండి ప్రయోజనం పొందడంలో విఫలమైనట్లయితే,అది పడిన బాధ అంతా నిరర్థకమౌతుంది. ఒక సామాన్య మానవుడు సైతం, ఒక నిస్వార్థమైన లక్ష్యం కోసం గొప్ప త్యాగం చేయగల ఉన్నత ఎత్తులకు ఎదగగలడని, ఈ యుద్ధం నేర్పుతుంది. అంతేకాకుండా, 'ప్రాపంచిక విషయాలన్నీ—— సంపద, ఐశ్వరం, అధికారం, కీర్తి, కుటుంబం మరియు ఈ భూమి మీద జీవన శైలితో సహా—— క్షణభంగురమైనవే మరియు నిత్యమైన విలువ లేన్నట్టివే' అని కూడా ఈ యుద్ధం బోధిస్తుంది. అవి నేర్పే పాఠాల ద్వారా, యుద్ధ సంఘటనలు మానవుడు 'సత్యమే అయిన భగవంతుణ్ణి' తప్పనిసరిగా గెలుచుకునేలా చెయ్యాలి; అలాగే, నిజమైన మరియు నిత్యమైన విలువల నుండి ప్రేరణ పొందిన ఒక క్రొత్త జీవితం లోనికి మానవుణ్ణి ప్రవేశపెట్టాలి.

*World War II.-ED.

*రెండవ ప్రపంచ యుద్ధం – సంపాదకుడు

Para 339.2

People are making unlimited sacrifices and enduring untold sufferings for the sake of their country or political ideology. They are therefore capable of the same sacrifices and endurance for the sake of God, or the Truth. All religions have unequivocally claimed man for a life in the Truth; thus it is sheer folly to fight in the name of religion. It is time humanity had a fresh vision of the truth that all life is one and God is the only thing that is real and that matters. God is worth living for, and He is also worth dying for. All else is a vain and empty pursuit of illusory values.

ప్రజలు, తమ దేశం కోసం లేదా తమ రాజకీయ భావజాలం కోసం అపరిమితమైన త్యాగాలు చేస్తున్నారు. లాగే, వర్ణింపశక్యం కాని బాధలను సహిస్తున్నారు. కనుక, వారు భగవంతుని కోసం లేదా సత్యం కోసం అలాగే త్యాగాలు చేయగలరు మరియు బాధలను సహించగలరు. 'మానవుని ఒక సత్య జీవనాన్ని అందిస్తామని' మతాలన్నీ రూఢిగా చెప్పాయి కదా! కనుక, యుద్ధం మతం పేరుతో పోరాడడం అనేది పూర్తిగా మూర్ఖత్వమే అవుతుంది. 'జీవులన్నీ ఒక్కటే మరియు యదార్థమైన వాడు మరియు పరిగణనలోకి తీసుకోవలసిన వాడు భగవంతుడు మాత్రమే' అనే ఒక క్రొత్త సత్యదృష్టిని మానవాళి అలవరచుకోవలసిన సమయం ఇది.

Work for the Spiritual Freedom of Humanity

మానవాళి యొక్క ఆధ్యాత్మిక స్వాతంత్ర్యానికై చేసే పని

Page_340

Para 340.1

Cry for freedom

All over the world the spirit of man is crying out for freedom. Love of freedom and the search for freedom are the principal characteristics of humanity. In all races and in all climes, in all countries and at all times, the watchword for groping and struggling humanity has always been freedom! There are very few persons, however, who really understand the full implications of true and unqualified freedom. And there are many who, in their partial understanding of the real conditions of freedom, strive only for the attainment of that kind of existence which gives them a sense of relative freedom. Thus different persons long for different kinds of freedom according to the different things they have come to value.

స్వాతంత్ర్యం కోసం ఆక్రందన

ప్రపంచ వ్యాప్తంగా, మానవునిలోని జీవుడు స్వాతంత్ర్యం కోసం ఆక్రోశిస్తున్నాడు. స్వాతంత్ర్యం కోసం ప్రేమను కలిగి ఉండడం మరియు స్వాతంత్ర్యం కోసం అన్వేషించడం అనేవి మానవాళి యొక్క ప్రధాన లక్షణాలు. అన్ని జాతులలోనూ మరియు అన్ని వాతావరణలలోనూ, అన్ని దేశాలలోనూ మరియు అన్ని కాలాలలోనూ దారికానని మానవాళికి 'స్వాతంత్ర్యం' ఒక ఊతపదమే అవుతుంది. అయితే, 'నిజమైన మరియు ఎటువంటి షరతులు లేని స్వాతంత్ర్యం' అంటే ఏమిటో వాస్తవంగా అర్థం చేసుకొనేవారు అతి కొద్దిమంది మాత్రమే ఉంటారు. అయితే, స్వాతంత్ర్యం యొక్క వాస్తవ పరిస్థితుల గురించి వారికున్న పాక్షికమైన అవగాహనతో, సాపేక్ష స్వాతంత్ర్యాన్ని మాత్రమే ఇవ్వగల ఒక రకమైన అస్తిత్వాన్ని సాధించడానికి కృషి చేసేవారు చాలామంది ఉంటారు. ఈ విధంగా, విభిన్న వ్యక్తులు, వారు విలువ కలవిగా పరిగణించే విభిన్న విషయాలకు అనుగుణంగా, విభిన్న రకాల స్వాతంత్ర్యం కోసం ఆరాటపడతారు.

Para 340.2

Kinds of freedom

Freedom to live as one wishes is sought in all spheres of life. This imperative demand for freedom usually expresses itself by fastening upon some external conditions of the kind of existence people wish to lead. Hence those who identify their being with their country seek national or political freedom. Those who are animated by economic purposes seek economic freedom. Those who are inspired by religious aspirations seek freedom of religion. Those who are enthusiastic about sociological or cultural ideology seek freedom of movement and freedom to express the ideals that they cherish and wish to propagate. But there are few who realize that the basic freedom, which alone gives the stamp of true value to any of these different kinds of relative freedom, is spiritual freedom.

Even if all the external conditions of a free life were completely fulfilled and guaranteed, the soul of man would still remain in woeful bondage if it failed to realize spiritual freedom.

స్వాతంత్ర్యంలో రకాలు

'తాను కోరుకున్నట్టుగా జీవించే స్వాతంత్ర్యం కోసం ఆరాటం' జీవితంలోని అన్ని రంగాలలోను ఉంటుంది. స్వాతంత్ర్యం కోసం అనివార్యంగా ఉండే ఈ తీవ్రమైన కోరిక, 'ప్రజలు జీవించాలని కోరుకొనే జీవన సరళికి సంబంధించిన కొన్ని బాహ్య పరిస్థితులకు అంటిపెట్టుకోవడం' ద్వారా సాధారణంగా వ్యక్తమౌతుంది. అందువలన, తమ అస్తిత్వాన్ని తమ దేశంతో మమేకం చేసేవారు తమ దేశ స్వాతంత్ర్యాన్ని లేదా రాజకీయ స్వాతంత్ర్యాన్ని కోరుకుంటారు. ఆర్థిక ప్రయోజనాల చేత ఉత్తేజితులయ్యేవారు ఆర్థిక స్వాతంత్ర్యాన్ని కోరుకుంటారు. మతపరమైన ఆకాంక్షలచేత ప్రేరేపింపబడేవారు మత స్వాతంత్ర్యాన్ని కోరుకుంటారు. సామాజికపరమైన లేదా సాంస్కృతికపరమైన భావజాలాల పట్ల ఆసక్తి గలవారు తాము ఆచరించే మరియు ప్రచారం చేయాలనుకునే ఆదర్శాలకు అనుగుణంగా నడుచుకునే స్వాతంత్ర్యాన్ని మరియు వాటిని వ్యక్తపరిచే స్వాంతంత్ర్యాన్ని కోరుకుంటారు. అయితే, ఈ విభిన్న రకాల స్వాతంత్ర్యాలన్నింటికీ నిజమైన విలువ అనే రాజముద్రను ఇచ్చే ప్రాథమిక స్వాతంత్ర్యం ఆధ్యాత్మిక స్వాతంత్ర్యమేనని గ్రహించేవారు అతి తక్కువ మంది మాత్రమే ఉంటారు. 'ఒక స్వేచ్ఛా జీవితం' యొక్క బాహ్య పరిస్థితులన్నీ పూర్తిగా నెరవేరినా కూడా, మానవుని ఆత్మ గనుక ఆధ్యాత్మిక స్వాతంత్ర్యాన్ని పొందడంలో విఫలమైనట్లయితే, అట్టి ఆత్మ బాధాకరమైన బంధనాలలో కొనసాగుతూనే ఉంటుంది.

Page_341

Para 341.1

Limits of freedom

All the different types of freedom that fasten upon some external conditions must, in their very nature, exist within certain limits. For the freedom that an individual or community or state seeks must be consistent with a similar freedom for other individuals, communities, or states. National, economic, religious, or cultural freedom expresses itself in and by means of the duality of existence. It lives on duality and is sustained by duality; therefore it has to be relative and limited and cannot be infinite. It exists in varying degrees. Even when it is won through persistent effort, it cannot be a permanent attainment, since the external conditions having once been secured are not secured forever but are capable of deteriorating in the course of time.

స్వాతంత్ర్యానికి పరిమితులు

ఏవో కొన్ని బాహ్య పరిస్థితుల మీద ఆధారపడి ఉండే విభిన్న రకాల స్వాతంత్ర్యాలన్నీ, వాటి స్వభావ రీత్యా, కొన్ని పరిమితులకు లోబడి ఉంటాయి. ఎందుకంటే, ఒక వ్యక్తి లేదా సంఘం లేదా దేశం కోరుకొనే స్వాతంత్ర్యం ఇతర వ్యక్తులు, సంఘాలు లేదా దేశాలు కోరుకొనే అదే రకమైన స్వాతంత్ర్యానికి తప్పనిసరిగా అనుగుణంగా ఉండాలి కదా! జాతీయపరమైన, ఆర్థికపరమైన, మతపరమైన లేదా సాంస్కృతికపరమైన స్వాతంత్ర్యం, అస్తిత్వం యొక్క ద్వంద్వం ద్వారా తనను తాను వ్యక్తపరచుకొంటుంది. అది (జాతీయపరమైన, ఆర్థికపరమైన, మతపరమైన లేదా సాంస్కృతికపరమైన స్వాతంత్ర్యం) ద్వంద్వం మీద ఆధారపడి

జీవిస్తుంది మరియు ద్వంద్వం చేత పోషింపబడుతుంది. అందువలన, అది సాపేక్షమైనదే మరియు పరిమితమైనదే అయి ఉంటుంది కాని అనంతమైనది కాజాలదు. అటువంటి స్వాతంత్ర్యం విభిన్న స్థాయిలలో ఉంటుంది. పట్టుదలతో కూడిన కృషి ద్వారానే అది సాధింపబడినప్పటికీ, అది ఒక శాశ్వతమైన విజయం కాజాలదు. ఎందుకంటే, ఒకసారి భద్రపరచుకొన్న బాహ్య పరిస్థితులు ఎప్పటికీ అలాగే కొనసాగవు. కాలక్రమంలో అవి క్షీణించిపోతాయి.

Para 341.2

Spiritual freedom alone is unlimited

Only spiritual freedom is absolute and unlimited. When it is won through persistent effort, it is secured forever. Though spiritual freedom can and does express itself in and through the duality of existence, it is grounded in the realization of the inviolable unity of all life and is sustained by it. One important condition of spiritual freedom is freedom from all wanting. It is want that fetters life through attachment to conditions that would fulfill that want; if there is no want, there is no dependence or limitation. The soul is enslaved through wanting. When the soul breaks asunder the shackles of wanting, it emancipates itself from its bondage to the bodies-gross, subtle, and mental. This is the spiritual freedom that brings with it the final realization of the unity of all life and puts an end to all doubts and worries.

అపరిమితమైనది ఆధ్యాత్మిక స్వాతంత్ర్యం ఒక్కటే

ఆధ్యాత్మిక స్వాతంత్ర్యం మాత్రమే పరిపూర్ణమైనది మరియు అపరిమితమైనది. పట్టువదలని కృషి ద్వారా అది సాధింపబడినప్పుడు, అది ఎప్పటికీ నిలిచిపోతుంది. ఆధ్యాత్మిక స్వాతంత్ర్యం, అస్తిత్వం యొక్క ద్వంద్వంలోను మరియు ద్వంద్వం ద్వారాను తనను తాను వ్యక్తపరచుకో గలిగినప్పటికీ, అది భగ్నంచేయడానికి సాధ్యం కాని జీవులన్నింటి ఏకత్వాన్ని సాకారం చేయడంలో వేళ్లూనుకొని ఉంటుంది. అది ఆ ఏకత్వం చేతనే సమర్ధింపబడుతుంది కూడా. ఆధ్యాత్మిక స్వాతంత్ర్యం యొక్క ముఖ్యమైన ఒక గుణం ఏమిటంటే, అది కోరికలన్నింటినుండీ విముక్తిని ప్రసాదిస్తుంది. కోరికను నెరవేర్చే పరిస్థితులతో అనుబంధాన్ని పెంచుకోవడం ద్వారా జీవితానికి సంకెళ్ళు వేసేది కోరికయే. ఒకవేళ కోరికే లేకపోయినట్లయితే, ఎవరి మీదా ఆధారపడడం గాని లేదా పరిమితి గాని ఉండదు. కోరుకోవడం వలననే ఆత్మ బానిస అయిపోతుంది. ఆత్మ కోరుకోవడం అనే సంకెళ్ళను త్రెంచుకున్నప్పుడు, తన శరీరాలతో – స్థూల, సూక్ష్మ, మానసిక —– తనకున్న బంధనం నుండి ఆత్మ విముక్తి పొందుతుంది. జీవులన్నింటి ఏకత్వాన్ని అంతిమంగా అనుభవపూర్వకంగా తెలుసుకొనేలా చేసేది మరియు అన్నీ సందేహాలకు, ఆందోళనలకు చరమగీతం పాడేది, ఈ ఆధ్యాత్మిక స్వాతంత్ర్యమే.

Para 341.3

Importance of spiritual freedom

It is only in spiritual freedom that one can have abiding happiness and unimpaired Self-knowledge. It is only in spiritual freedom that there arises the supreme certainty of Truth. It is only in spiritual freedom that there is the final ending ofsorrow and limitation. It is only in spiritual freedom that one can live for all, and yet be detached in the midst of all activities. Any lesser type of freedom is

comparable to a house built on sand, and any lesser type of attainment is frought with the fear of decay. Therefore there is no gift greater than the gift of spiritual freedom, and there is no task more important than the task of helping others to achieve spiritual freedom. Those who have understood the supreme importance of spiritual freedom have not only to strive for it for themselves but also to share the God-given duty of helping others win it.

ఆధ్యాత్మిక స్వాతంత్ర్యం ఉఒక్క ప్రాముఖ్యత

ఆధ్యాత్మిక స్వాతంత్ర్యంలో మాత్రమే శాశ్వతమైన ఆనందం మరియు ఎప్పటికీ తరిగిపోని స్వస్వరూప-జ్ఞానం అనుభవంలోకి వస్తాయి. ఆధ్యాత్మిక స్వాతంత్ర్యంలో మాత్రమే సత్యం యొక్క సర్వోత్కృష్ట నిశ్చయత సిద్ధిస్తుంది. ఆధ్యాత్మిక స్వాతంత్ర్యంలో మాత్రమే దుఃఖానికీ మరియు పరిమితులకు తుది ముగింపు ఉంటుంది. అలాగే ఆధ్యాత్మిక స్వాతంత్ర్యంలో మాత్రమే, ఒక వ్యక్తి అందరికోసం జీవించగలదు; అయినప్పటికీ, అన్ని కార్యకలాపాల మధ్యలో ఉంటూ కూడా దేనికీ ఆంటి పెట్టుకోకుండా ఉండగలదు. తక్కువ రకానికి చెందిన ఏ స్వాతంత్ర్యాన్నైనా సరే ఇసుకపై నిర్మించిన గృహంతో పోల్చవచ్చును; తక్కువ రకానికి చెందిన విజయమైనా సరే క్షీణత అనే భయానికి గురి కావలసిందే. అందుచేత, ఆధ్యాత్మిక స్వాతంత్ర్యం అనే బహుమతి కంటే గొప్ప బహుమతి మరొకటి లేదు. అలాగే, ఇతరులు ఆధ్యాత్మిక స్వాతంత్ర్యం సాదించడంలో సహాయపడడం కంటే ముఖ్యమైన పని మరొకటి లేదు. ఆధ్యాత్మిక స్వాతంత్ర్యం యొక్క అత్యున్నత ప్రాముఖ్యతను అర్ధం చేసుకున్నవారు తమ కోసం దానిని పొందడానికి ప్రయత్నించడం మాత్రమే కాకుండా, 'ఇతరులు సైతం దానిని సాధించడానికి సహాయపడడం' అనే భగవంతుడిచ్చిన కర్తవ్యాన్ని పంచుకోవాలి.

Page_342

Para 342.1

True service

Those who are inspired by a spirit of selfless service are quick to render unto humanity all possible help through provision of the necessities of life-like clothes and shelter, food and medicine, education and other amenities of civilization. In pursuing the path of duty they are not only prepared to fight for the weak against aggression and oppression but also to lay down their very lives for the sake of others. All these types of service are great and good; but from the ultimate point of view, the help that secures spiritual freedom for humanity surpasses them all. It is insuperable in importance.

నిజమైన సేవ

'నిస్వార్ధ సేవా స్ఫూర్తి' అనే ప్రేరణను పొందిన వారు, మానవాళికి అవసరమైన సేవలన్నింటినీ – అనగా, బట్టలు, గూడు, తిండి, మందులు, విద్యా సదుపాయాలు మొదలైన నాగరిక సదుపాయాలన్నింటినీ – సమకూర్చడానికై వేగంగా స్పందిస్తారు. కర్తవ్య మార్గంలో నడుస్తున్నప్పుడు, బలహీనుల అణచివేతకు మరియు దోపిడీకి వ్యతిరేకంగా పోరాడడానికి సిద్ధపడతారు. అంతేకాకుండా, ఆ ప్రయత్నంలో అవసరమైతే, తమ ప్రాణాలను బలి ఇవ్వడానికి కూడా సిద్ధపడతారు. ఈ రకమైన సేవలన్నీ

గొప్పవి మరియు మంచివి. అయితే, అంతిమ దృష్టికోణంలో, ఆధ్యాత్మిక స్వాతంత్ర్యాన్ని పొందడానికి చేసే సహాయం, వీటన్నింటినీ మించిపోతుంది. ప్రాముఖ్యతలో దానికి మరేదీ సాటిరాదు.

Para 342.2

Way to help others attain spiritual freedom

The way to help others attain spiritual freedom is far different from the way of rendering other types of help. For the hungry you can provide food, and they have only to eat it. For the naked you can provide clothes, and they have only to wear them. For the homeless you can provide houses, and they have only to dwell in them. For those who are in the agonies of spiritual bondage, however, there is no ready-made provision that can give them immediate relief. Spiritual freedom has to be won by oneself for oneself through watchful and unfailing war against the lower self and the lower desires. Those who would be soldiers in the cause of Truth have to help all, not only in launching upon the thrilling enterprise of attaining victory over themselves, but also in every step they take toward that attainment. There is no other way of sharing their burden.

ఇతరులు ఆధ్యాత్మిక సహాయాన్ని పొందడంలో సహాయం చేయడానికి మార్గం

ఇతరులు ఆద్యాత్మిక సహాయం పొందంలో సహాయం చేయాడానికి మార్గం , ఇతర రకాల సహాయం చేయడానికున్న మార్గాల కంటే భిన్నమైనది. ఆకలిగా ఉన్న వానికి నీవు ఆహారాన్ని ఈయగలవు. ఆ ఆహారాన్ని అందుకున్నవారు దానిని తింటే చాలు. అలాగే, వంటి మీద బట్ట లేనివారికి నీవు దుస్తులు ఈయగలవు. ఆ దుస్తులను వారు ధరిస్తే చాలు. ఎలాంటి ఆశ్రయం లేనివారికి నీవు గృహాలను సమకూర్చవచ్చును. ఆ గృహాలలో వారు నివసిస్తే చాలు. ఆధ్యాత్మిక బంధనం వలన కలిగే వేదనను అనుభవించేవారికి మాత్రం, తక్షణ ఉపశమనం కలిగించడానికి సిద్ధంగా ఉండే పరిష్కార మార్గమేదీ లేదు. తమ అధ్మమైన నేనులపై మరియు అధమమైన కోరికలపై జాగరూకతో కూడిన మరియు తిరుగులేని యుద్ధం చేయడం ద్వారా మాత్రమే ఆధ్యాత్మిక స్వాతంత్ర్యాన్ని ఎవరికి వారే గెలుచుకోవాలి. సత్య కార్యంలో సైనికులుగా ఉండదలచినవారు, తమ మీద తాము విజయం సాధించే ఉత్కంఠభరితమైన సాహసకృత్యాన్ని ప్రారంభించడమే కాకుండా, దానిని సాధించే దిశగా వారు వేసే ప్రతి అడుగులోనూ అందరికీ సహాయం చేయాలి. వారి భారాన్ని పంచుకోడానికి వేరే మార్గం లేదు.

Para 342.3

The call

I have full confidence that you, my devotees, will share this burden. Many of you, for years together, have obeyed my orders and carried out my instructions, through faith in me and love for me. You have stuck to me and my spiritual cause through storm and stress and thick and thin. Now the time has come for you to offer all your services in my mission of helping humanity tread the spiritual path and realize God. The eternal truth that God alone is real has to be clearly understood and unreservedly accepted, and it has to be unequivocably expressed through words and deeds. In the full realization of the Truth, humanity shall attain spiritual freedom.

పిలుపు

నా ప్రేమికులైన (భక్తులైన) మీరు ఈ భారాన్ని తప్పక పంచుకుంటారనే పూర్తి నమ్మకం నాకు ఉంది. మీలో చాలా మంది చాలా సంవత్సరాలుగా నా యందు గల విశ్వాసం, ప్రేమ ద్వారా నా ఆజ్ఞాలను పాటించారు మరియు నా ఆదేశాలను అమలుపరిచారు. మానసిక సంఘర్షణ-ఒత్తిడితో కూడిన పరిస్థితులలోనూ మరియు సుఖ-దుఃఖాలలోనూ మీరు నాకు మరియు నా ఆధ్యాత్మిక కార్యానికి కట్టుబడే ఉన్నారు. 'మానవాళిని ఆధ్యాత్మిక మార్గంలో నడిపించి, భగవదనుభవం పొందేలా సహాయపడే' నా ఉద్యమంలో మీ సేవలన్నింటినీ అందించే సమయం ఇప్పుడు వచ్చింది. 'భగవంతుడు ఒక్కడే యదార్ధం' అనే శాశ్వత సత్యం స్పష్టంగా అర్ధం చేసుకోబడాలి మరియు నిస్సంకోచంగా అంగీకరింపబడాలి; అది మాటల ద్వారా మరియు చేతల ద్వారా సందేహానికి తావివ్వకుండా వ్యక్తపరచబడాలి. అప్పుడు మానవాళి ఆధ్యాత్మిక స్వాతంత్ర్యాన్ని సాధిస్తుంది.

Page_343

Para 343.1

No sacrifice is too big to set man free from spiritual bondage and help him to inherit the Truth, which alone shall bring abiding peace to all and which alone will sustain an unassailable sense of universal fellowhood-cemented by the ungrudging love of all, for all, as expressions of the same Reality. In this God-willed, divinely planned, and predestined task of bringing spiritual freedom to humanity, you, my devotees, have to help me-even at the cost of your lives. In your duty of helping others to find God, you have to welcome every type of suffering and sacrifice.

మానవుణ్ణి ఆధ్యాత్మిక బంధనం నుండి విముక్తిని ప్రసాదించడానికి మరియు అతడు సత్యాన్ని వారసత్వంగా పొందడానికి ఎటువంటి త్యాగమైనా సరే పెద్దది కాదు. సత్యాన్ని అలా వారసత్వంగా పొందడం మాత్రమే అందరికీ స్థిరమైన శాంతిని తెస్తుంది మరియు ఇది మాత్రమే, అందరినీ ఒకే యదార్ధం యొక్క వ్యక్తీకరణలుగా భావించి, అందరి పట్ల ఎటువంటి చెడు తలపులు లేని ప్రేమ చేత దృఢపరచబడిన తిరుగులేని విశ్వసోదర భావాన్ని పోషిస్తుంది. భగవంతుని చేత సంకల్పించబడిన, దైవీయంగా ప్రణాళిక చేయబడిన, మానవాళికి ఆధ్యాత్మిక స్వాతంత్ర్యాన్ని తీసుకురావడానికై ముందుగానే నిర్ణయింపబడిన ఈ కార్యంలో, నా ప్రేమికులైన మీరు, మీ ప్రాణాలను పణంగా పెట్టి అయినా సరే, నాకు సహాయం చేయాలి. ఇతరులు భగవంతుణ్ణి కనుగొనడంలో సహాయం చేయడం అనే మీ కర్తవ్యంలో, మీరు ప్రతి రకమైన బాధను మరియు త్యాగాన్ని స్వాగతించాలి.

The Task for Spiritual Workers

ఆధ్యాత్మిక కార్యకర్తల కర్తవ్యం

Page_344

Para 344.1

Be torchbearers for humanity

I am very happy that, in response to my call, you have gathered to receive my message to you. On the path, the most important condition of discipleship is readiness to work for the spiritual cause of bringing humanity closer and closer to the realization of God. I am glad to note that through faith and love for me you have wholeheartedly offered yourselves to share in my universal work of spiritualizing the world. I have full confidence that you will not only inherit for yourselves the Truth that I bring but also become enthusiastic and valiant torchbearers for humanity, which is enveloped in deep ignorance.

మానవాళికి మార్గదర్శులుగా ఉండండి

నా పిలుపుకు ప్రతిస్పందించి, మీకు ఉద్దేశింపబడిన సందేశాన్ని అందుకోడానికి మీరు ఇలా సమావేశమైనందుకు నేను చాలా సంతోషిస్తున్నాను. ఆధ్యాత్మిక మార్గంలో, శిష్యరికానికి అత్యంత ముఖ్యమైన షరతు, మానవాళిని భగదనుభవానికి దగ్గరగా మరింత దగ్గరగా తీసుకురావడానికి చేపట్టే ఆధ్యాత్మిక కార్యం కోసం పనిచేయడానికి సిద్ధంగా ఉండడమే. ప్రపంచాన్ని ఆధ్యాత్మికం చేసే నా విశ్వ కార్యంలో భాగస్వాములు కావడానికై, నా పట్ల మీకున్న ప్రేమ, విశ్వాసం ద్వారా మిమ్మల్ని మీరు నిండు హృదయంతో అర్పించుకున్నారని గమనించడానికి, నేను చాలా సంతోషిస్తున్నాను. నేను తెచ్చిన సత్యాన్ని మీరు వారసత్వంగా పొందుతారని, మరియు లోతైన అజ్ఞానంలో కూరుకుపోయిన మానవాళికి మీరు ఉత్సాహభరితమైన మరియు పరాక్రమవంతులైన మార్గదర్శకులుగా వ్యవహరిస్తారని నాకు పూర్తి నమ్మకం ఉంది.

Para 344.2

Nature of spiritual work

Because of its supreme importance for the true and final well-being of humanity, spiritual work has a natural and imperative claim on all who love humanity. It is therefore very necessary to be quite clear about its nature. The whole world is firmly established in the false idea of separateness; and being caught up in the illusion of duality, it is subject to all the complexities of duality. Spiritual workers have to redeem the world from the throes of imagined duality by bringing home to it the truth of the unity of all life.

ఆధ్యాత్మిక కార్యం యొక్క స్వభావం

మానవాళి యొక్క నిజమైన, అంతిమమైన శ్రేయస్సు దృష్ట్యా, ఆధ్యాత్మిక కార్యానికి అత్యున్నత ప్రాముఖ్యత ఉంది. ఆ కారణంగా, మానవాళిని ప్రేమించేవారందరి మీద 'ఆధ్యాత్మిక కార్యానికి' సహజమైన మరియు అనివార్యమైన హక్కు ఉంటుంది. కనుక, దాని స్వభావం గురించి స్పష్టమైన అవగాహన కలిగి ఉండడం ఎంతైనా అవసరం. యావత్ ప్రపంచం వేర్పాటుతనం అనే తప్పుడు భావనలో దృఢంగా స్థిరపడి ఉంది; అలా భ్రాంతిలో చిక్కుకుపోయి ఉండడంతో అది ద్వంద్వం యొక్క అన్ని సంక్లిష్టతలకు లోబడి ఉంటుంది. ఆధ్యాత్మిక కార్యకర్తలు, 'జీవులన్నీ ఒక్కటే' అనే సత్యాన్ని మానవాళికి స్పష్టంగా తెలియజేయడం ద్వారా, ద్వంద్వం వలన కలిగే వేదన నుండి ప్రపంచానికి విమోచనం కలిగించవలసి ఉంటుంది.

Para 344.3

Origin of manyness

The cause of the illusion of manyness is that the soul, in its ignorance, identifies itself with its bodies. The gross, subtle, and mental bodies are all mediums for experiencing, through the ego-mind, the different states of the world of duality. But they cannot be the mediums for knowing the true nature of the soul, which is above them all. By identifying with the bodies, the soul gets caught up in the ignorance of manyness. The soul in all the bodies, with the ego-mind, is really one undivided existence. However, as it gets mixed up with these bodies and the ego-mind, which are only its vehicles, it considers itself as limited; and it looks upon itself as being only one among the many of creation, instead of looking upon itself as the only one Reality without a second.

అనేకత్వం యొక్క పుట్టుక

ఆత్మ, అనేకత్వం అనే భ్రమకు గురికావడానికి కారణం, అది (ఆత్మ) తన అజ్ఞానంలో, తన శరీరాలతో తాదాత్మ్యం చెందడమే. స్థూల, సూక్ష్మ, మానసిక శరీరాలన్నీ కూడా అహం తోడైన మనస్సు ద్వారా, ద్వంద్వ ప్రపంచం యొక్క విభిన్న స్థితులను అనుభవించడానికి మాధ్యమాలుగా ఉంటాయి. అయితే, అవి ఆత్మ యొక్క నిజ స్వభావాన్ని తెలుసుకోడానికి మాధ్యమాలు కాజాలవు. ఎందుకంటే, ఆత్మ యొక్క నిజ స్వభావం తెలుస్కోవడం అనేది శరీరాలకు మించినది కాబట్టి. అలా, శరీరాలతో తాదాత్మ్యం చెందడం ద్వారా ఆత్మ అనేకత్వం అనే అజ్ఞానంలో చిక్కుకొంటుంది. ఆత్మ, అన్ని రకాల శరీరాలలోనూ మరియు అహం తోడై ఉన్నప్పటికీ, అది నిజానికి ఒకే అవిభక్త అస్తిత్వమే. అయితే, దాని వాహకాలే అయిన ఈ శరీరాలతోనూ మరియు అహం తోడైన మనస్సుతోనూ కలిసిపోయినప్పుడు, అది తనను తాను అద్వితీయమైన ఏకైక యదార్ధంగా కాకుండా, పరిమితమైనదిగా పరిగణించుకుంటుంది; మరియు సృష్టి యొక్క అనేకత్వంలో తాను కూడా ఒక అస్తిత్వమే అనుకుంటుంది.

Page_345

Para 345.1

States of consciousness

Every soul is eternally and inviolably one with the one undivided and indivisible universal Soul, which is the sole Reality. Yet false identification with the bodies and the ego-mind creates the illusion of manyness and of differentiation within the whole. The bodies, with the ego-mind, are only the mediums or the vehicles of consciousness; and as the soul experiences the different inner planes through its different mediums or vehicles, it goes through different states of consciousness.

చైతన్య స్థితులు

ప్రతి ఆత్మ, అవిభాజ్యమైన మరియు అఖండమైన ఒకే విశ్వాత్మతో ఏకమై ఉంటాయి. ఇదే ఏకైక సత్యం. అయినప్పటికీ, 'శరీరాలతోనూ మరియు అహం తోడైన మనస్సుతోనూ చెందే తాదాత్మ్యత', అనేకత్వం అనే భ్రాంతిని సృష్టిస్తుంది మరియు ఈ ఏకత్వంలో భిన్నత్వాన్ని కూడా సృష్టిస్తుంది. అహం తోడైన మనస్సుతో కూడిన శరీరాలు, చైతన్యానికి మాధ్యమాలుగా లేదా వాహకాలుగా మాత్రమే వ్యవహరిస్తాయి. ఆత్మ, అలా విభిన్న మాధ్యమాల ద్వారా లేదా వాహకాల ద్వారా విభిన్న ఆంతరిక భూమికలను అనుభవంలోకి తెచ్చుకొంటూ, విభిన్న చైతన్య స్థితుల గుండా సాగుతుంది.

Para 345.2

God-realization

Most souls are unconscious of their true nature as God, who is the Unity and the Reality of all souls. God-realization is latent in them, since it has not yet come to be experienced consciously. Those who have cast off the veil of duality experience the soul through itself independently of any mediums or vehicles. In this experience the soul consciously knows itself as being identical with God. Life in the Truth of the unity of all brings with it freedom from all limitations and sufferings. It is the self-affirmation of the Infinite as infinite. In this state of spiritual Freedom and Perfection, the ego-life is finally and completely surrendered in order to experience and release the divine life in the Truth; and God is known and affirmed as the only Reality worth living for.

భగవదనుభవం

అన్ని ఆత్మల ఏకత్వం మరియు వాస్తవం భగవంతుడే. అయితే, చాలా ఆత్మలకు, ఆ స్థితి గురించి, అనగా 'భగవంతునిగా తమ నిజ అస్తిత్వం' గురించిన ఎరుక ఉండదు. ఆత్మలలో, భగవదనుభవం ఇంకనూ ఎరుకతో అనుభవంలోకి రాలేదు కాబట్టి, అది అంతర్లీనంగానే దాగి ఉంటుంది. ద్వంద్వం అనే ముసుగును విడిచిపెట్టేసిన వారు, మాధ్యమాల అవసరం గాని లేదా వాహకాల అవసరం గాని లేకుండానే, నేరుగా ఆత్మ ద్వారానే ఆత్మను అనుభవంలోకి తెచ్చుకుంటారు. ఈ అనుభవం ద్వారా, ఆత్మ 'తాను భగవంతుడినేనని' ఎరుకతో తెలుసుకొంటుంది. 'అన్నీ ఒక్కటే' అనే సత్యంలో గడిపే జీవితం అన్ని పరిమితులనుండీ మరియు బాధలనుండీ విముక్తిని తెస్తుంది. అనంతుడు తాను అనంతుడను అని ధృవీకరించడమే అది. 'ఆధ్యాత్మిక స్వాతంత్ర్యం మరియు పరిపూర్ణత'తో కూడిన ఈ స్థితిలో, సత్యంలో దైవీ జీవితాన్ని అనుభవించడం కోసం మరియు విడుదల చేయబడడం కోసం, 'అహం తోడైన మనస్సు' చిట్టచివరిగాను మరియు పూర్తిగాను సర్వార్పణ చేయబడుతుంది. అప్పుడు, 'జీవించడానికి అర్హమైన ఏకైక సత్యం భగవంతుడే' అని తెలుసుకోబడుతుంది మరియు ధృవీకరింపబడుతుంది.

Para 345.3

Importance of time

To realize God is to dwell in eternity; it is a timeless experience. But spiritual work must be done for the souls who are caught up in the mazes of creation, which is bound by time. Spiritual workers cannot afford to ignore the element of time in creation. To ignore time would be to ignore the spiritual work itself. It is imperative to be discriminatingly aware of the flow of time in creation and to appreciate fully the supreme importance of the moment in the future that shall witness the universal dispensation of the Truth of spiritual wisdom.

కాలం యొక్క ప్రాముఖ్యత

భగవంతుణ్ణి అనుభవపూర్వకంగా తెలుసుకోవడం అనగా, శాశ్వతత్వంలో నివసించడమే. అది కాలాతీతమైన అనుభవం. కాని, కాలానికి లోబడి ఉండే 'సృష్టి అనే చిక్కులలో తగులుకొన్న ఆత్మల' కోసం ఆధ్యాత్మిక కార్యాన్ని తప్పనిసరిగా చేపట్టి తీరాలి. కనుక, ఆధ్యాత్మిక కార్యకర్తలు, సృష్టిలో పనిచేస్తున్నప్పుడు, కాలం అనే మూలాంశాన్ని విస్మరించజాలరు. కాలాన్ని విస్మరించడం అంటే, సాక్షాత్తు ఆధ్యాత్మిక కార్యాన్నే విస్మరించడమే. సృష్టిలో 'కాల గమనం గురించి నేర్పుతో కూడిన ఎరుక కలిగి ఉండడం'

మరియు ‘ఆధ్యాత్మిక జ్ఞానం అనే సత్యం యొక్క వితరణకు సాక్షిగా నిలిచే ఆ క్షణం యొక్క సర్వోత్కృష్ట ప్రాముఖ్యతను పూర్తిగా అవగాహన చేసుకోవడం’ ఆధ్యాత్మిక కార్యకర్తకు తప్పనిసరి.

Page_346

Para 346.1

Task for spiritual workers

The task for spiritual workers is to help me in this universal dispensation of the Truth to suffering humanity. You have not only to prepare humanity to receive this Truth but also to get established in it yourself. It is extremely important to remember that you can help others to gain spiritual freedom and to come out of the illusion of duality only if you yourself do not forget this idea of unity while working for others-who are inclined to create divisions where they do not exist and who thus allow no respite to spiritual workers. The minds of people have to be completely purged of all forms of selfishness and narrowness if they are to inherit the life in eternity that I bring. It is by no means an easy task to persuade people to give up their selfishness and narrowness.

ఆధ్యాత్మిక కార్యకర్తల కర్తవ్యం

ఆద్యాత్మిక కార్యకర్తల కర్తవ్యం ఏమిటంటే, సత్యం యొక్క ఈ వితరణలో నాకు సహాయాన్ని అందించాలి. మీరు మానవాళిని ‘సత్యం అందుకోడానికి’ సిద్ధం చేయడం మాత్రమే కాకుండా, మీరు కూడా స్వయంగా దానిలో స్థిరపడాలి. మీరు ఇతరులతో పనిచేసేటప్పుడు, ఒక విషయాన్ని గమనించాలి. వారు (ఇతరులు), ఎక్కడైతే విభజనలు లేవో అక్కడ విభజనలను సృష్టించగలరు మరియు ఆ విధంగా ఆధ్యాత్మిక కార్యకర్తలకు ఉపశమనం లేకుండా చేయగలరు అని గుర్తుంచుకోవాలి. మీరు ‘ఏకత్వం’ అనే భావనను మరచిపోకుండా ఉన్నప్పుడు మాత్రమే ఇతరులు ఆధ్యాత్మిక స్వాతంత్ర్యం పొందడానికి మరియు ద్వంద్వం యొక్క భ్రాంతి నుండి బయట పడడానికి మీరు వారికి సహాయపడగలరు’ అని మీరు గుర్తుంచుకోవడం చాలా ముఖ్యం. నేను తెచ్చే శాశ్వతత్వంలోని జీవితాన్ని వారసత్వంగా పొందాలంటే, ప్రజల మనస్సుల నుండి అన్ని రకాల స్వార్థాలను మరియు సంకుచితత్వాన్నీ పూర్తిగా తొలగించివేయాలి. ప్రజలు తమ స్వార్థాన్ని, సంకుచితత్వాన్నీ వదులుకునేలా వారిని ఒప్పించడం అంత సులువైన పనేమీ కాదు.

Para 346.2

It is not by accident that people are divided into the rich and the poor, the pampered and the neglected, the rulers and the ruled, the leaders and the masses, the oppressors and the oppressed, the high and the low, the winners of laurels and the recipients of ignominy. These differences have been created and sustained by those who, through their spiritual ignorance, are attached to them and who are so settled in perverse thinking and feeling that they are not even conscious of their perversity. They are accustomed to look upon life as divided into inviolable compartments, and they are unwilling to give up their separative attitude. When you launch upon your spiritual work, you will be entering into a field of divisions that people desperately cling to, and that they accentuate and strive to perpetuate consciously or unconsciously.

ధనవంతులు-పేదవారు, గారాబం చేయబడేవారు-నిర్లక్ష్యం చేయబడేవారు, పాలకులు- పాలింపబడే వారు, నాయకులు-ప్రజలు, అణచివేసేవారు-అణచివేయబడేవారు, ఉన్నతులు-అధములు, విజయాలు అందుకునేవారు- అవమానాల పాలయ్యేవారుగా ప్రజలు విభజించబడడం యాదృచ్ఛికంగా జరుగదు. ఈ వ్యత్యాసాలు, తమ ఆధ్యాత్మిక అజ్ఞానం ద్వారా, 'వాటికి (ఈ వ్యత్యాసాలకు) అంటిపెట్టుకొని ఉన్న వారు, వక్రమైన ఆలోచనలలోనూ మరియు భావనలలోనూ స్థిరపడిపోయిన వారు, అయినా తాము అలా వక్రమార్గానికి అలవాటు పడిపోయామనే ఎరుక సైతం లేనివారు' అయిన వారి చేత సృష్టింపబడతాయి మరియు పోషింపబడతాయి. అటువంటి వారు జీవితాన్ని 'ఉల్లంఘించసాధ్యం కాని విభాగాలుగా చూడడానికి అలవాటు పడిపోతారు' మరియు తమ వేర్పాటు దృక్పథాన్ని వదులుకోడానికి వారు ఇష్టపడరు. మీరు మీ ఆధ్యాత్మిక కార్యాన్ని ప్రారంభించినప్పుడు, ప్రజలు తీవ్రంగా అంటిపెట్టుకొని ఉన్న విభజనల రంగంలోకి మీరు ప్రవేశిస్తారు. ఆ ప్రజలు ఆ విభజనలను పెంచడానికో మరియు శాశ్వతం చేయడానికో ఎరుకతోనో లేదా ఎరుక లేకుండానో ప్రయత్నిస్తారు.

Para 346.3

Win people to life of Truth

Mere condemnation of these divisions will not enable you to destroy them. The divisions are being nourished by separative thinking and feeling, which can yield only to the touch of love and understanding. You have to win people to the life of Truth; you cannot coerce them into spirituality. It is not enough that you should have unimpaired friendliness and untarnished goodwill in your own hearts. If you are to succeed in your work, you have to bring home to them the faith and the conviction that you are helping them to redeem themselves from bondage and suffering, and to realize the Highest-to which they are rightful heirs. There is no other way to help them attain spiritual freedom and enlightenment.

ప్రజలు సత్య జీవనాన్ని గెలిచుకునేలా చేయండి

మీరు ఈ విభజనలను ఖండించడం ద్వారా, వాటిని (అట్టి విభజనలను) మీరు నాశనం చేయలేరు. ఈ విభజనలు వేర్పాటు ఆలోచనలు మరియు వేర్పాటు భావనల చేత పోషింపబడుతున్నాయి. ప్రేమ మరియు అవగాహనల స్పర్శకు మాత్రమే ఇవి లొంగుతాయి. ప్రజలు సత్య జీవనాన్ని గెలిచుకునేలా మీరు దోహదం చేయాలి. అంతేకాని, మీరు ప్రజలను ఆధ్యాత్మికతలోనికి బలవంతంగా ప్రవేశింపజేయలేరు. మీ స్వంత హృదయాలలో దృఢమైన స్నేహభావం మరియు మచ్చలేని సద్భావన ఉంటే సరిపోదు. మీ పనిలో మీరు విజయం సాధించాలంటే, బంధనం నుండి, బాధనుండి విమోచన పొందడంలోను మరియు అత్యున్నత స్థితిని పొందడంలోనూ (ఈ స్థితికి నిజానికి వారు న్యాయమైన వారసులే కూడా) మీరు వారికి సహాయం చేస్తున్నారు అనే దృఢ విశ్వాసాన్ని వారికి కలిగించాలి. ఈ ఆధ్యాత్మిక స్వాతంత్ర్యాన్ని మరియు వికాసాన్నీ పొందడంలో సహాయపడడానికి వేరే మార్గం లేదు.

Page_347

Para 347.1

Hints for spiritual workers

For rendering spiritual help you should have a clear understanding of the following four points:

ఆధ్యాత్మిక కార్య కర్తలకు సూచనలు

ఆధ్యాత్మిక సహాయం చేయాలంటే, మీరు ఈ క్రింది నాలుగు అంశాలను స్పష్టంగా అవగాహన చేసుకోవాలి".

Para 347.2

1.*Apparent descent to a lower level.*

It may often be necessary for you to apparently descend to the lower level of those whom you are trying to help. Though your purpose is to raise people to higher levels of consciousness, they might fail to profit by what you say if you do not talk in terms they understand. What you convey to them through your thoughts and feelings should not go over their heads. They are bound to miss the point unless you adapt it to their capacity and experience. However, it is equally important to remember that while doing this, you should not actually lose your own high level of understanding. You will change your approach and technique as they gradually arrive at deeper and deeper understanding, and your apparent descent to the lower level will be only temporary.

1.*క్రింది స్థాయికి దిగివచ్చినట్టుగా వైకి కనబడాలి*

మీరు ఎవరికి సహాయపడాలని ప్రయత్నిస్తున్నారో, వారుండే క్రింది స్థాయికి దిగివచ్చినట్టుగా కనిపించడం మీకు తరచూ అవసరం కావచ్చును. మీ ఉద్దేశ్యం ప్రజలను ఉన్నతస్థాయికి ఉద్ధరించడమే అయినప్పటికీ, వారికి అర్థమయ్యేలా మీరు మాట్లాడకపోయినట్లయితే, వారు లాభం పొందలేకపోవచ్చును. మీరు వారికి తెలియజేసే ఆలోచనలను మరియు భావనలను వారు సరిగా అర్థం చేసుకోవాలి కదా! మీరు వారి సామర్థ్యానికి మరియు అనుభవానికి అనుగుణంగా మారకపోయినట్లయితే, వారు మీరు చెప్పే అంశాలను తప్పనిసరిగా అర్థం చేసుకోలేరు. అయితే, అలా చేసేటప్పుడు మీరు వాస్తవానికి మీ స్వీయ ఉన్నత స్థాయి అవగాహనను పోగొట్టుకోకూడదని మరియు మీరు క్రింది స్థాయికి దిగినట్టు కనిపించడం తాత్కాలికమే అని గుర్తుంచుకోవడం కూడా అంతే ముఖ్యం. వారి అవగాహన క్రమంగా లోతుగా, మరింత లోతుగా పెరిగేకొలదీ నీవు నీ చెప్పే తీరుతెన్నులను మార్చుకోవలసి ఉంటుంది.

Para 347.3

2.*Spiritual understanding ensures all-sided progress.*

You must not divide life into departments and then begin to deal with each department separately and exclusively. Departmentalized thinking is often an obstacle to integral vision. Thus if you divide life into politics, education, morality, material advancement, science, art, religion, mysticism, and culture-and then think exclusively of only one of these aspects-the solutions that you bring to life can neither be satisfactory nor final. But if you succeed in awakening spiritual inspiration and understanding, progress in all these spheres of life is bound to follow automatically. You will have to aim at providing, as spiritual workers, a complete and real solution for all the individual and social problems of life.

2. *'ఆధ్యాత్మిక అవగాహన' సర్వతోముఖమైన పురోగతి తప్పనిసరిగా సంభవించేలా చూస్తుంది*

మీరు జీవితాన్ని విభాగాలుగా విభజించి, ఆ తరువాత ప్రతి విభాగంతోనూ వేర్వేరుగాను మరియు ప్రత్యేకంగానూ వ్యవహరించడం ప్రారంభించకూడదు. విభాగాలుగా విభజించే ఆలోచన, సమగ్రమైన దృష్టి కలిగి ఉండడానికి తరచూ అవరోధమౌతుంది. ఆ విధంగా, మీరు జీవితాన్ని రాజకీయాలు, విద్య, నైతికత, భౌతిక పురోగతి, శాస్త్ర విజ్ఞానం, మార్మికత, మరియు సంస్కృతి అనే రంగాలుగా విభజించి, ఈ అంశాలలో ఒకదాని గురించి మాత్రమే ప్రత్యేకంగా ఆలోచిస్తే, మీరు జీవితంలో సాధించే పరిష్కారాలు సంతోషకరంగా గాని అంతిమంగా గాని ఉండవు. కాని, మీరు గనుక ఆధ్యాత్మిక స్ఫూర్తిని మరియు అవగాహనను మేలుకొల్పడంలో విజయం సాధించినట్లయితే, ఈ రంగాలన్నింటిలోనూ విజయం స్వతస్సిద్ధంగానే వస్తుంది. ఆధ్యాత్మిక కార్యకర్తలుగా, జీవితంలోని అన్ని రకాల వైయక్తిక మరియు సామాజిక సమస్యలకు సంపూర్ణమైన మరియు నిజమైన పరిష్కారాన్ని అందించాలనే లక్ష్యాన్ని మీరు కలిగి ఉండాలి.

Para 347.4

3. *Spiritual progress consists in the spontaneous growth of understanding from within.*

As spiritual workers, you have also to remember that the spiritual wisdom you desire to convey to others is already latent in them, and that you have only to be instrumental in unveiling that spiritual wisdom. Spiritual progress is not a process of accumulating from without; it is a process of unfoldment from within. A Perfect Master is absolutely necessary for anyone to arrive at Self-knowledge, but the true significance of the help given by the Master consists in the fact that he enables others to come into the full possession of their own latent possibilities.

3. *ఆధ్యాత్మిక పురోగతి అంటే, లోలోపలినుండి అవగాహన అప్రయత్నపూర్వకంగా ఎదగడమే*

ఆధ్యాత్మిక కార్యకర్తలుగా, మీరు ఇతరులకు తెలియజేయాలని కోరుకుంటున్న ఆధ్యాత్మిక జ్ఞానం వారిలో అప్పటికే అంతర్లీనంగా దాగి ఉందని, ఆ ఆధ్యాత్మిక జ్ఞానాన్ని ఆవిష్కరింపజేయడానికి ఒక సాధనంగా మాత్రమే మీరు వ్యవహరించాలని గుర్తుంచుకోవాలి. ఆధ్యాత్మిక పురోగతి అనేది, బయటినుండి కూడబెట్టే ప్రక్రియ కాదు; అది లోపలి నుండి విచ్చుకునే ప్రక్రియయే. స్వస్వరూప-జ్ఞానం పొందాలంటే ఎవ్వరికైనా సరే, సద్గురువు యొక్క సహాయం తప్పనిసరిగా అవసరం. కాని, 'ఇతరులు తమలో అంతర్లీనంగా దాగి ఉన్న అవకాశాలను పూర్తిగా తమ స్వాధీనంలోకి తెచ్చుకోవడానికి వీలు కల్పించడంలోనే' సద్గురువు చేసే సహాయం యొక్క నిజమైన ప్రాముఖ్యత దాగి ఉంటుంది.

Page_348

Para 348.1

4. *Some questions are more important than answers.*

You, as spiritual workers, must not lose sight of the real work the Master desires to get done through you. When it is clearly understood that spiritual wisdom is latent in all, you will no longer be anxious to provide others with ready-made answers and solutions. In many cases you will be content to set up for others a new problem or to clarify for others the nature of the problems they face. You may have done your duty if you ask them a question that they would not ask of themselves, when placed in

some practical situation. In some cases you will have done your duty if you succeed in putting them in a searching and questioning attitude, so that they themselves begin to understand and tackle their problems along more fruitful and creative lines. To give them a deeper point of view or to suggest to them a fruitful line of thought and action may itself mean much more than thrusting upon them the results of your judgment. The questions that you may help them formulate for themselves should neither be merely theoretical nor unnecessarily complicated. If they are simple, straight, and fundamental, these questions will answer themselves; and people will find their own solutions. You will have rendered indispensable and valuable service to them because, without your tactful intervention, they would not have arrived at the solution of their multifarious problems from the spiritual point of view.

4. *కొన్ని ప్రశ్నలు, సమాధానాల కంటే మరింత ముఖ్యమైనవి*

ఆధ్యాత్మిక కార్యకర్తలుగా, మీ ద్వారా గురువు నెరవేర్చాలని కోరుకునే నిజమైన కార్యాన్ని మీరు మరచిపోకూడదు. ఆధ్యాత్మిక జ్ఞానం అందరిలోనూ అంతర్లీనంగా దాగి ఉందని స్పష్టంగా అర్థమైనప్పుడు, మీరు ఇక ఎంతమాత్రమూ ఇతరులకు ముందుగానే సిద్ధం చేసిన సమాధానాలను మరియు పరిష్కారాలను అందించాలని ఆతృతపడరు. మీరు అలా చేసిన చాలా సందర్భాలలో, మీరు ఇతరులకు ఒక క్రొత్త సమస్యనైనా సృష్టిస్తారు లేదా వారు ఎదుర్కొంటున్న సమస్యల స్వభావాన్ని స్పష్టంగా వివరిస్తారు. ఒక వాస్తవ పరిస్థితిలో ఉన్నప్పుడు, వారు తమను తాము వేసుకోలేని ప్రశ్నను నీవు వారిని అడిగినట్లయితే, మీరు మీ విధిని నిర్వహించేనట్టే. కొన్ని సందర్భాలలో, మీరు వారిని అన్వేషించే వైఖరిలో మరియు ప్రశ్నించే వైఖరిలో ప్రవేశించేలా చేయడంలో గనుక మీరు విజయం సాధిస్తే, మీరు మీ విధిని నిర్వహించినట్టే. అప్పుడు వారికి వారే అవగాహన చేసుకోవడం మరియు వారి సమస్యలను మరింత ఫలవంతమైన, సృజనాత్మకమైన మార్గాలలో పరిష్కరించడం మొదలుపెడతారు. 'వారికి లోతైన దృష్టికోణాన్ని కలిగించడం లేదా మరింత ఫలవంతమైన ఆలోచన రీతులను మరియు చేతల రీతులను సూచించడం' అనేవి మీ తీర్పు యొక్క ఫలితాలను వారిపై రుద్దడం కంటే ఎక్కువే ఫలితాన్ని ఇవ్వవచ్చును. తమకోసం వారు రూపొందించుకోవాలని మీరు ఆశించే ప్రశ్నలు కేవలం సిద్ధాంతపరమైనవి కాకూడదు, అలాగే అనవసరంగా అవి సంక్లిష్టమైనవి కాకూడదు కూడా. అవి సరళమైనవి, సూటియైనవి మరియు ప్రాథమికమైనవి అయినట్లయితే, అటువంటి ప్రశ్నలు తమకు తామే సమాధానం ఇచ్చుకుంటాయి మరియు ప్రజలు తమ పరిష్కారాలను తామే కనుగొంటారు. అప్పుడు, మీరు వారికి కచ్చితంగా అవసరమైన మరియు విలువైన సేవను అందించినట్టే అవుతుంది. ఎందుకంటే, నేర్పుతో కూడిన మీ జోక్యం లేకపోయినట్లయితే, వారి బహువిధమైన సమస్యలకు ఆధ్యాత్మిక దృష్టికోణం నుండి పరిష్కారం దొరికి ఉండేది కాదు.

Para 348.2

Overcoming obstacles

It has been seen that spiritual workers must necessarily be confronted with many obstacles, but obstacles are meant to be overcome. Even if some of them seem to be insuperable, you have to do your best to help others irrespective of results or consequences. Obstacles and their overcoming, success and failure, are all illusions within the infinite domain of Unity. Your task is already done when it is performed wholeheartedly. If you are steadfast and one-pointed in your desire to help my cause

of awakening humanity to the sole reality and the ultimate worthwhileness of God and God alone, you will get many opportunities for spiritual work. There is ample scope for work in this field.

అడ్డంకులను అధిగమించడం

ఆధ్యాత్మిక కార్యకర్తలు తప్పనిసరిగా అనేక అడ్డంకులను ఎదుర్కోవలసి ఉంటుందనే విషయం తెలిసిందే కదా! అయితే అడ్డంకులు అధిగమింపబడడానికే ఉద్దేశింపబడతాయి. అటువంటి అడ్డంకులలో కొన్ని, అధిగమించడానికి సాధ్యం కానివిగా అనిపించినప్పటికీ, ఫలితాలతో సంబంధం లేకుండా ఇతరులకు సహాయం చేయడానికి మీరు శాయశక్తులా కృషి చేయాలి. అడ్డంకులు మరియు వాటిని అధిగమించడం, విజయం మరియు అపజయం – ఇవన్నీ ఏకత్వం యొక్క అనంతమైన పరిధిలో ఉన్న భ్రాంతులే. మీరు గనుక నిండు హృదయంతో కార్యాన్ని చేపట్టినప్పుడు, మీ కర్తవ్యాన్ని మీరు నెరవేర్చినట్టే. 'మానవాళిని ఏకైక సత్యం పట్ల మరియు భగవంతుని అంతిమ విలువ పట్ల మేల్కొల్పడం' అనే నా కార్యంలో సహాయపడాలనే మీ కోరికలో మీరు దృఢంగాను మరియు ఏకోన్ముఖంగాను ఉన్నట్లయితే, ఆధ్యాత్మిక కార్యం చేపట్టడానికి మీకు చాలా అవకాశాలు వస్తాయి. ఈ రంగంలో పనిచేయడానికి తగినంత అవకాశం ఉంది.

Para 348.3

Results of spiritual work

You must do your work without worrying about consequences, irrespective of success or failure; but be confident that the result of work done in this spirit and with this understanding is assured. Through the untiring activities of spiritual workers, humanity shall be initiated into a new life of abiding peace and dynamic harmony, unconquerable faith and unfading bliss, immortal sweetness and incorruptible purity, creative love and infinite understanding.

ఆధ్యాత్మిక కార్యం యొక్క ఫలితాలు

ఫలితాల గురించి ఆందోళన చెందకుండా, విజయం లేదా అపజయంతో సంబంధం లేకుండా మీరు మీ కర్తవ్యాన్ని నిర్వహించాలి. అయితే, ఈ స్ఫూర్తితో మరియు అవగాహనతో చేపట్టిన పని సత్ఫలితాన్నే ఇస్తుందని నమ్మకం కలిగి ఉండండి. ఆధ్యాత్మిక కార్యకర్తల అలుపెరుగని కార్యాచరణ ద్వారా 'శాశ్వత శాంతి, క్రియాశీలమైన సామరస్యం, జయింపశక్యం కాని విశ్వాసం, తరిగిపోని ఆనందం, అమరమైన మాధుర్యం, కలుషితం కాని స్వచ్ఛత, సృజనాత్మకమైన ప్రేమ మరియు అనంతమైన అవగాహనతో కూడిన నవ జీవనంలోనికి మానవాళి ప్రవేశపెట్టబడుతుంది.

Qualifications of the Aspirant: Part I

సాధకునికి ఉండవలసిన అర్హతలు: భాగం I

Entering into the Realities of Inner Life

ఆంతరిక జీవనం యొక్క వాస్తవాలలోనికి ప్రవేశించడం

Para 350.1

Value and limitations of external conformity

Though realization of the Truth is the ultimate destiny of all persons, there are very few who have the necessary preparation for the early fulfillment of this glorious destiny. The mind of the worldly individual is darkened by a thick layer of accumulated sanskaras, which must be considerably weakened for the aspirant even to enter the spiritual path. The usual method for gradually dissipating the load of sanskaras is to follow as strictly as possible the external code of religious rituals and ceremonies.

బాహ్య అనుసరణ యొక్క విలువ మరియు దానికున్న పరిమితులు

సత్యానుభవమే వ్యక్తులందరి అంతిమ గమ్యం అయినప్పటికీ, వైభవోపేతమైన ఈ గమ్యాన్ని త్వరగా చేరుకోవడానికి అవసరమైన సన్నద్ధత చాలా కొద్దిమందికి మాత్రమే ఉంటుంది. ప్రపంచానికి సంబంధించిన వ్యక్తి యొక్క మనస్సు, పేరుకుపోయిన సంస్కారాలచే ఏర్పడిన మందమైన ఒక పొర కారణంగా మసకబారిపోతుంది. సాధకుడు ఆధ్యాత్మిక మార్గంలో ప్రవేశించడానికి సైతం, ఈ పొరను గణనీయంగా బలహీన పరచుకోవాలసి ఉంటుంది. సంస్కారాల భారాన్ని క్రమంగా తొలగించడానికి సాధారణమైన పద్ధతి ఏమిటంటే, మతపరమైన ఆచారాలు మరియు సంప్రదాయాలను సాధ్యమైనంత కచ్చితంగా అనుసరించడమే.

Para 350.2

This stage of external conformity to religious injunctions or traditions is known as the pursuit of shariat, or karma-kanda. It covers actions like offering daily prayers, visiting holy places, performing duties prescribed by the scriptures, and observing well established rules of the ethical codes generally accepted by the moral consciousness of the times. The stage of external conformity is useful in its own way as a spiritual discipline, though it is by no means free from evil effects. For it not only tends to make one dry, rigid, and mechanical but it often nourishes some kind of subtle egoism. However, most persons are attached to the life of external conformity because they find it the easiest way of placating their uneasy consciences.

మతపరమైన ఆదేశాలు లేదా సంప్రదాయాలకు బాహ్యంగా కట్టుబడి ఉండే ఈ దశను "షరియత్¬ను లేదా కర్మ-కాండను అనుసరించడం" అంటారు. రోజువారీ ప్రార్థనలు చేయడం, పుణ్యక్షేత్రాలను సందర్శించడం, పవిత్ర గ్రంథాలు నిర్దేశించిన ధర్మాలను ఆచరించడం, సమకాలీన నైతిక చైతన్యం అంగీకరించిన సుస్థిరమైన నియమాలను మరియు నైతిక నియమావళిని పాటించడం-ఇవన్నీ షరియత్¬లోనూ లేదా కర్మ-కాండలోనూ భాగమై ఉంటాయి. అలా, బాహ్య అనుసరణ అనే దశ ఒక ఆధ్యాత్మిక క్రమశిక్షణగా దాని సొంత రీతిలో ఉపయోగకరంగానే ఉంటుంది. అయితే, ఎలా చూసినా కూడా అది చెడు ప్రభావాలను కలిగించకుండా ఉండదు. ఎందుకంటే, అది ఒక వ్యక్తిని నిస్సారంగాను, మార్పును అంగీకరించలేనివానిగాను, యాంత్రికంగాను మార్చేస్తుంది. అంతేకాకుండా, అది తరచూ 'సూక్ష్మ రూపంలో ఉండే ఒక విధమైన అహంభావాన్ని' కూడా

పెంచి పోషిస్తుంది. అయినప్పటికీ, చాలా మంది వ్యక్తులు బాహ్య అనుసరణతో కూడిన జీవితానికే అంటిపెట్టుకొని ఉంటారు. ఎందుకంటే, అస్థిమితంగా ఉన్న తమ మనస్సాక్షిని సమాధానపరచడానికి ఇది ఒక సులభమైన మార్గంగా ఉంటుంది కాబట్టి.

Page_351

Para 351.1

Realities of inner life

The soul often spends several lives in gathering the lessons of external conformity; but there always comes a time when it tires of external conformity and becomes more interested in the realities of the inner life. When a worldly person takes to this higher kind of search, he might be said to have become an aspirant. Like the insect that passes on through metamorphosis to the next stage of existence, the aspirant transcends the phase of external conformity (shariat, or karma-kanda) and enters upon the path of spiritual emancipation, known as tariqat, or adhyatma-marga. In this higher phase the aspirant is no longer satisfied by external conformity with certain rules but wants to acquire those qualifications that would make his inner life spiritually beautiful.

ఆంతరిక జీవనం యొక్క వాస్తవాలు

బాహ్య అనుసరణ గురించి పాఠాలను నేర్చుకుంటూ ఆత్మ తరచూ అనేక జన్మలు గడుపుతుంది. అయితే, ఆత్మ బాహ్య అనుసరణతో అలసిపోయి, ఆంతరిక జీవితం యొక్క వాస్తవాల పట్ల మరింత ఆసక్తిని పెంచుకునే సమయం తప్పనిసరిగా వస్తుంది. ప్రపంచానికి చెందిన ఒక వ్యక్తి ఈ ఉన్నత అన్వేషణను చేపట్టినప్పుడు, అతడు సాధకుడయ్యాడు అని చెప్పవచ్చును. ఎలా అయితే ఒక కీటకం, రూప పరివర్తనం ద్వారా తరువాతి 'అస్తిత్వ దశకు' చేరుకుంటుందో, అలాగే సాధకుడు కూడా బాహ్య అనుసరణ దశ(షరియత్ లేదా కర్మ-కాండ)ను అధిగమించి, తరీఖత్ లేదా 'ఆధ్యాత్మిక మార్గం' అని పిలువబడే ఆధ్యాత్మిక విమోచన మార్గంలోనికి ప్రవేశిస్తాడు. ఈ ఉన్నత దశలో ఉండే సాధకుడు ఇక ఎంత మాత్రమూ నిర్దిష్టమైన నియమాలతో కూడిన బాహ్య అనుసరణతో సంతృప్తి చెందడు. కాని, అతని ఆంతరిక జీవనాన్ని ఆధ్యాత్మికపరంగా సుందరంగా తీర్చిదిద్దే అర్హతలను సంపాదించాలని కోరుకుంటాడు.

Para 351.2

Limitations of conventions

From the standpoint of the realities of inner life, the life of external conformity may often be spiritually barren; and a life that deviates from such rigid conformity may often be spiritually rich. In seeking conformity with established conventions and formality, one is almost always prone to slip into a life of false or illusory values rather than a life based upon true and lasting values. What is conventionally recognized need not always be spiritually sound. On the contrary, many conventions express and embody illusory values since they have come into existence as a result of the working of average minds that are spiritually ignorant. Illusory values are mostly conventional because they grow into that matrix of mentality which is most common. This does not mean that conventions necessarily embody nothing but illusory values.

సంప్రదాయాలకున్న పరిమితులు

ఆంతరిక జీవనం యొక్క వాస్తవాల దృష్ట్యా, బాహ్య అనుసరణతో కూడిన జీవితం ఆధ్యాత్మికంగా నిస్సారమైనది; అలాకాకుండా, అటువంటి 'కాఠిన్యంతో కూడిన అనుసరణ'ను ఉల్లంఘించిన జీవితం తరచూ ఆధ్యాత్మికంగా సుసంపన్నమైనదై ఉండవచ్చును. 'సుస్థాపితమైన సంప్రదాయాలు మరియు తంతులను అనుసరించేవాడు' వాస్తవానికి నిజమైన మరియు శాశ్వతమైన విలువలపై ఆధారపడిన జీవితానికి బదులు అసత్యమైన లేదా భ్రాంతిమయమైన విలువలతో కూడిన జీవితంలోనికి దిగజారిపోయే ప్రమాదం ఎప్పుడూ పొంచి ఉంటుంది. సంప్రదాయబద్ధంగా గుర్తించబడినది ఎల్లప్పుడూ ఆధ్యాత్మికంగా మంచిదే కానవసరంలేదు. దానికి భిన్నంగా, చాలా సంప్రదాయాలు భ్రాంతిమయమైన విలువలను వ్యక్తపరుస్తాయి మరియు ఇముడ్చుకొని ఉంటాయి. ఎందుకంటే, 'ఆధ్యాత్మికంగా అజ్ఞానంలో ఉన్న సగటు మనస్సులు పనిచేయడం కారణంగా'నే ఆ విలువలు పుడతాయి కాబట్టి. భ్రాంతిమయమైన విలువలు ఎక్కువగా సంప్రదాయబద్ధమైనవే అవుతాయి. ఎందుకంటే, అవి అత్యంత సాధారణమైన మనస్తత్వం యొక్క మాతృకలో పెరుగుతాయి కాబట్టి. సంప్రదాయాలు భ్రాంతిమయమైన విలువలు తప్ప మరిదేనినీ కలిగి ఉండవని దీని అర్థం కాదు సుమా!

Para 351.3

Freedom from convention due to critical thought

Sometimes people stick to unconventional things for no other reason than that they are out of the ordinary. The unusual nature of their pursuits or interests enables them to feel their separateness and difference from others, and to take delight in it. Unconventional things also often generate interest merely through their novelty in contrast with those that are conventional. The illusory values of the usual become insipid through familiarity; and the mind then has a tendency to transfer the illusion of value to those things that are not usual, instead of trying to discover true and lasting values.

విమర్శనాత్మకమైన ఆలోచన కారణంగా సంప్రదాయం నుండి బయట పడడం

కొన్నిసార్లు, ప్రజలు సంప్రదాయేతర విషయాలకు అంటిపెట్టుకొని ఉండడానికి కారణం, అవి అసాధారణమైనవి కావడమే (ప్రత్యేకంగా ఉండేవి కావడమే) తప్ప మరేమీ కాదు. వారి ప్రయత్నాల మరియు ఆసక్తుల అసాధారణ స్వభావం, వారి 'వేర్పాటుతనాన్ని మరియు ఇతరులనుండి వ్యత్యాసాన్ని' అనుభూతి పొందేలా మరియు దానిలో ఆనదించేలా వీలు కల్పిస్తుంది. సంప్రదాయేతర విషయాలు కూడా తరచూ ఆసక్తిని రేకెత్తిస్తాయి. దానికి కారణం, సంప్రదాయబద్ధమైన విషయాలతో పోల్చినప్పుడు, వాటిలో ఉండే క్రొత్తదనమే. భ్రాంతిమయమైన విలువలు, సుపరిచితమైపోవడం వలన (అలవాటుగా ఆచరించడం వలన) కాంతిహీనమౌతాయి; అప్పుడు మనస్సు నిజమైన మరియు శాశ్వత విలువలను కనుగొనడానికి ప్రయత్నించడానికి బదులు, సాధారణమైనవి కాని విలువను అంటిపెట్టుకుని ఉండే వైఖరిని కలిగి ఉంటుంది.

Para 351.4

Transcending the stage of external conformity does not imply merely mechanical and thoughtless change from conventionality to unconventionality. Such change would be essentially in the nature of

reaction and could in no way contribute toward a life of freedom and truth. The freedom from conventionality that appears in the life of the aspirant is not due to any uncritical reaction but is due to the exercise of critical thought. Those who would transcend the stage of external conformity and enter into the high life of inner realities must develop the capacity to distinguish between false and true values, irrespective of conventionality or unconventionality.

బాహ్య అనుసరణ దశను అధిగమించడం అంటే, కేవలం సంప్రదాయబద్ధమైన జీవితం నుండి సంప్రదాయేతర జీవితానికి యాంత్రికంగాను మరియు అనాలోచితంగానూ మారిపోవడం అని అర్థం కాదు. అటువంటి మార్పు ప్రధానంగా 'ప్రతిచర్య' రూపంలో ఉంటుంది; కనుక అది స్వాతంత్ర్యంతో కూడిన మరియు సత్యంతో కూడిన జీవితానికి ఏ విధంగానూ దోహదపడదు. సాధకుని జీవితంలో కనిపించే 'సంప్రదాయబద్ధత నుండి స్వాతంత్ర్యం' అనేది ఎటువంటి విమర్శనాత్మకమైన ప్రతిచర్య వలన వచ్చింది కాదు, అది విమర్శనాత్మకమైన ఆలోచనను ఉపయోగించడం వలన వచ్చినదే. బాహ్య అనుసరణ దశను అధిగమించి, ఆంతరిక వాస్తవాలతో కూడిన ఉన్నత జీవితంలోనికి ప్రవేశించిన వారు అసత్య విలువలకు, నిజమైన విలువలకు మధ్య తేడాను గుర్తించే సామర్థ్యాన్ని తప్పనిసరిగా అభివృద్ధి చేసుకోవాలి.

Page_352

Para 352.1

Discrimination between true and false

The rise from shariat (karma-kanda) to tariqat (adhyatma-marga) is not to be interpreted, therefore, as being merely a departure from external conformity. It is not a change from conventionality to idiosyncracy, from the usual to the unusual. It is a change from a life of thoughtless acceptance of established traditions to a mode of being that is based upon thoughtful appreciation of the difference between the important and the unimportant. It is a change from a state of implicit ignorance to a state of critical thoughtfulness. At the stage of mere external conformity, the spiritual ignorance of an individual is often so complete that he does not even realize that he is ignorant. But when the person is being awakened and enters the path, he begins by realizing the need for true light. In the initial stages the effort to attain this light takes the form of intellectual discrimination between the lasting and the transitory, the true and the false, the real and the unreal, the important and the unimportant.

సత్యానికీ మరియు అసత్యానికీ మధ్య ఉండే సూక్ష్మభేధాన్ని గుర్తించడం

కనుక, షరియత్ (కర్మ-కాండ) నుండి తరీఖత్¬(ఆధ్యాత్మిక మార్గం) కు ఎదగడం అంటే, కేవలం బాహ్య అనుసరణ నుండి నిష్క్రమించడం మాత్రమే అని చెప్పకూడదు. అది సంప్రదాయబద్ధత నుండి విలక్షణమైన స్వభావంలోనికి మారిపోవడం కాదు, అనగా 'సాధారణత నుండి అసాధారణతకు' మారిపోవడం కాదు. 'సుస్థాపితమైన సంప్రదాయాలను అనాలోచితంగా అంగీకరించే జీవితం' నుండి, 'ప్రాధాన్యతకు మరియు అప్రాధాన్యతకు మధ్య ఉండే వ్యత్యాసాన్ని ఆలోచనాత్మకమైన విమర్శతో గ్రహించే జీవితంలోనికి జరిగే ఒక మార్పే అది. ఒక పరిపూర్ణమైన అజ్ఞాన స్థితి నుండి విమర్శనాత్మకమైన ఆలోచనలోనికి జరిగే ఒక మార్పే అది. కేవలం బాహ్య అనుసరణను మాత్రమే చేసే ఈ దశలో, ఒక వ్యక్తి యొక్క ఆధ్యాత్మిక అజ్ఞానం తరచూ ఎంత సంపూర్ణంగా ఉంటుందంటే, తాను అజ్ఞానంలో ఉన్నాననే విషయం సైతం అతనికి తెలియదు. కాని, సంబంధిత వ్యక్తి

మేల్కొల్పబడుతున్నప్పుడు మరియు అతడు మార్గంలోనికి ప్రవేశిస్తున్నప్పుడు, అతడు నిజమైన వెలుగు యొక్క అవసరం గురించి తెలుసుకోవడం ప్రారంభిస్తాడు. తొలి దశలలో, ఈ వెలుగును సాధించడానికి చేసే ప్రయత్నం 'శాశ్వతమైన వాటికీ మరియు తాత్కాలికమైన వాటికీ, వాస్తవమైన వాటికీ మరియు అవాస్తవమైన వాటికీ, సత్యమైన వాటికీ మరియు అసత్యమైన వాటికీ, ప్రధానమైన వాటికీ మరియు అప్రధానమైన వాటికీ మధ్య మేధోపరమైన వ్యత్యాసాన్ని కనుగొనే రూపంలో ఉంటుంది.

Para 352.2

Bankruptcy of barren beliefs

For the spiritual aspirant, however, it is not enough to exercise merely intellectual discrimination between the false and the true. Though intellectual discrimination is undoubtedly the basis for all further preparation, it yields its fruit only when newly perceived values are brought into relation in practical life. From the spiritual viewpoint, what matters is not theory but practice. The ideas, beliefs, opinions, views, or doctrines that a person might hold intellectually constitute a superficial layer of human personality. Very often someone believes in one thing and does exactly the opposite. The bankruptcy of barren beliefs is all the more pitiable because the person who feeds upon them often suffers from the delusion that he is spiritually advanced, when in truth he has not even begun spiritual life.

నిస్సారమైన నమ్మకాలలో ఉండే దివాలాకోరుతనం (విలువలేనితనం)

అయితే, అసత్యానికీ మరియు సత్యానికీ మధ్య కేవలం మేధోపరమైన వివక్షను చూపించడం అనేది మాత్రమే ఉంటే ఆధ్యాత్మిక సాధకునికి సరిపోదు. మేధోపరమైన వివక్ష, తదుపరి సన్నద్ధతకు నిస్సందేహంగా పునాదే అవుతుంది. అయినప్పటికీ, క్రొత్తగా గ్రహింపబడిన విలువలు ఆచరణాత్మకమైన జీవితానికి అనుసంధింపబడినప్పుడు మాత్రమే, మేధోపరమైన వివక్ష దాని ఫలాన్ని ఇస్తుంది. ఆధ్యాత్మిక దృష్టికోణంలో, గణింపబడేది ఆచరణయే గాని సిద్ధాంతం కాదు. ఒక వ్యక్తి అంటిపెట్టుకొని ఉండే మేధోపరమైన అభిప్రాయాలు, నమ్మకాలు, భావనలు లేదా సిద్ధాంతాలు మానవ వ్యక్తిత్వం యొక్క పైపొరగా మాత్రమే ఉంటాయి. చాలా తరచుగా, ఒక వ్యక్తి ఒక విషయాన్ని నమ్ముతాడు, అయినా సరే, దానికి కచ్చితంగా వ్యతిరేకమైన పనిని చేస్తాడు. నిస్సారమైన నమ్మకాల దివాలాకోరుతనం మరింత దయనీయమైనది. ఎందుకంటే, వాటిచే పోషింపబడే వ్యక్తి 'నిజానికి ఆధ్యాత్మిక జీవితాన్ని ఇంకనూ ప్రారంభించకపోయినప్పటికీ, 'తాను ఆధ్యాత్మికంగా పురోగమించాననే' భ్రమలో ఉంటాడు కాబట్టి.

Page_353

Para 353.1

Dogmas and creeds

Sometimes even a wrong view, which is held with fervor, may indirectly invite an experience that opens the gates to spiritual life. Even at the stage of shariat, or karma-kanda, allegiance to religions is not infrequently a source of inspiration for many selfless and noble acts. For while the dogmas or creeds are blindly accepted, they are often held with a fervor and enthusiasm that supply a dynamic

element to the ideology that has been accepted by the person for the moment. Dogmas and creeds, as compared with barren views and doctrines, have the distinct advantage of being embraced not only by the intellect but also by the heart. They cover and affect a wider part of personality than purely theoretical opinions.

కర్మకాండ మరియు మత సంప్రదాయాలు

కొన్నిసార్లు, తీవ్రంగా అవలంబించబడిన ఒక తప్పుడు దృష్టికోణం సైతం, ఆధ్యాత్మిక జీవితం యొక్క ద్వారాలను తెరిచే ఒక అనుభవానికి పరోక్షంగా దారితీయవచ్చును. షరియత్ లేదా కర్మ-కాండ దశలో సైతం, మతాల పట్ల చూపే విధేయత తరచుగా అనేక నిస్వార్థమైన మరియు ఉదాత్తమైన చర్యలకు ప్రేరణ కలిగించే మూలం కావచ్చును. ఎందుకంటే, కర్మకాండ మరియు మత సంప్రదాయాలు గుడ్డిగా అంగీకరింపబడుతూనే, తరచూ అవి ప్రస్తుతానికి ఆ వ్యక్తి అంగీకరించే భావజాలానికి 'ఒక చురుకైన ప్రధాన అంశాన్ని' సమకూరుస్తాయి కాబట్టి. నిస్సారమైన అభిప్రాయాలు మరియు సిద్ధాంతాలతో పోల్చి చూసినప్పుడు, కర్మ-కాండలోనూ మరియు మత సంప్రదాయాలలోనూ నిర్దిష్టమైన ఒక లాభం ఉంది. అదేమిటంటే, కర్మ-కాండ మనస్సుచేత మాత్రమే కాకుండా హృదయం చేత కూడా స్వీకరింపబడుతుంది. అవి, పూర్తిగా సైద్ధాంతికపరమైన అభిప్రాయాల కంటే మిన్నగా, వ్యక్తిత్వం యొక్క విస్తృత భాగాన్ని ఆవరిస్తాయి మరియు ప్రభావితం చేస్తాయి.

Para 353.2

Dogmas and creeds often harmful

Dogmas and creeds generally, however, are as much a source of evil as of good, because in them the guiding vision is clouded owing to degeneration or suspension of critical thinking. If allegiance to creeds and dogmas has sometimes been good for the individual or the community to which he belongs, it has more often done harm. Though the mind and the heart are involved in allegiance to dogmas and creeds, both function in such cases under the serious handicap of suspension of critical thought. Hence dogmas and creeds do not contribute to unmixed good.

కర్మకాండ మరియు మత సంప్రదాయాలు తరచూ హాని చేస్తాయి

అయితే, కర్మకాండ మరియు మత సంప్రదాయాలు మంచికీ మూలంగా ఉంటాయు, చెడుకు కూడా అంతే మూలంగా ఉంటాయి. ఎందుకంటే, వాటిలో విమర్శనాత్మకమైన ఆలోచన క్షీణించడం వలన లేదా ఆలోచనను నిలిపివేయడం వలన మార్గదర్శక దృష్టి మసకబారుతుంది. మత సంప్రదాయాలకు మరియు కర్మ కాండకు విధేయత చూపడం అనేది, సంబంధిత వ్యక్తికి గాని లేదా ఆ వ్యక్తికి సంబంధించిన వర్గానికి గాని, కొన్నిసార్లు మంచి చేయవచ్చును. అయితే, ఎక్కువగా అది వారికి చెడునే చేస్తుంది. ఒక వ్యక్తి మత సంప్రదాయాలకు మరియు కర్మకాండకు విధేయత చూపడంలో, అతని మనస్సు మరియు హృదయం భాగస్వాములుగానే ఉన్నప్పటికీ కూడా, అవి (ఆ రెండూ కూడా) 'విమర్శనాత్మక ఆలోచన నిలిచిపోవడం' అనే తీవ్రమైన వైకల్యం క్రింద మాత్రమే పనిచేస్తాయి. కనుక, కర్మకాండ మరియు మత సంప్రదాయాలు పూర్తిగా మంచికి మాత్రమె దోహదపడవు.

Para 353.3

Need for putting theory into practice

When a person gives up uncritically accepted dogmas and creeds in favor of views and doctrines to which he has devoted thought, there is a certain amount of advance-insofar as his mind has now begun to think and critically examine its beliefs. Very often, however, the newly held beliefs are seen to lack the fervor and enthusiasm that characterized allegiance to dogmas and creeds. If these newly held beliefs lack motive power, they belong only to the superficial aspects of life; and they hang loosely upon the person like an overcoat. The mind has been emancipated from the domination of uncultured emotion, but this is often achieved by sacrificing the cooperation of the heart. If the results of critical thought are to be spiritually fruitful, these results must again invade and recapture the heart so as to enlist its cooperative functioning.

సిద్ధాంతాన్ని ఆచరణలో పెట్టవలసిన అవసరం

ఒక వ్యక్తి, అతని ఆలోచనలను ఏ అభిప్రాయాలకైతే అంకితం చేశాడో, ఆ అభిప్రాయాలకు అనుకూలంగా 'విమర్శనాత్మకంగా అంగీకరింపబడని కర్మకాండ మరియు మత సంప్రదాయాలను విడిచిపెట్టినప్పుడు, అతని మనస్సు ఇప్పుడు తన నమ్మకాల గురించి ఆలోచించడం మరియు వాటిని విమర్శనాత్మకంగా విశ్లేషించడం మొదలుపెడుతుంది. కాబట్టి, కొంతమేర పురోగతి ఉంటుంది. అయితే, కర్మకాండకు మరియు మత సంప్రదాయాలకు విధేయత చూపడంలో ప్రత్యేకంగా ఉండే తీవ్రత మరియు ఉత్సాహం, క్రొత్తగా ఏర్పడిన నమ్మకాలలో తరచూ కనబడదు. క్రొత్తగా ఏర్పడిన ఈ నమ్మకాలలో ప్రేరణ శక్తి గనుక లేకపోయినట్లయితే, అవి జీవితంలోని పై పై అంశాలకు మాత్రమే చెందుతాయి; మరియు అవి సంబంధిత వ్యక్తి శరీరం మీద పైకోటు వలె వదులుగా వేళ్లాడుతూ ఉంటాయి. సంస్కారంలేని భావోద్వేగం యొక్క ఆధిపత్యం నుండి మనస్సు విముక్తి పొందింది, కాని, హృదయం యొక్క సహకారాన్ని వదులుకోవడం ద్వారానే తరచూ సాధింపబడుతుంది. విమర్శనాత్మకమైన ఆలోచన యొక్క పర్యవసానాలు ఆధ్యాత్మికంగా ఫలవంతం కావాలంటే, హృదయం సహకారంతో పనిచేయడానికి గాను ఈ పర్యవసానాలు హృదయం మీద మళ్ళీ దాడి చేసి, దానిని తిరిగి వశపరచుకోవాలి.

Para 353.4

In other words, the ideas that have been accepted after critical examination must again be released into active life if they are to yield their full benefit. In the process of practical living, they often undergo a healthy transformation and become more soundly interwoven with the very fabric of life.

మరోలా చెప్పాలంటే, విమర్శనాత్మకమైన ఆలోచన తరువాత అంగీకరింపబడిన అభిప్రాయాలను చురుకైన జీవితంలోనికి విడుదల చేయాలి. అప్పుడే అవి వాటి పూర్తి ప్రయోజనాన్ని చేకూర్చగలుగుతాయి. ఆచరణాత్మక జీవన ప్రక్రియలో, ఆ అభిప్రాయాలు ఆరోగ్యకరమైన పరివర్తనకు లోనవుతాయి మరియు జీవితం అనే వస్త్రంతో మరింత దృఢంగా పెనవేసుకుంటాయి.

Page_354

Para 354.1

Critical and creative thinking balances mind and heart

The transition from external conformity (shariat, or karma- kanda) to the life of inner realities (tariqat, or adhyatma-marga) involves two steps: (1) freeing the mind from the inertia of uncritical acceptance based upon blind imitation and stirring it to critical thinking; and (2) bringing the results of critical and discriminative thinking into practical life. In order to be spiritually fruitful, thinking must be not only critical but creative. Critical and creative thinking leads to spiritual preparation by cultivating those qualities that contribute toward the perfection and balancing of the mind and the heart-and the release of unfettered Divine Life.

'విమర్శనాత్మకంగాను మరియు సృజనాత్మకంగాను ఆలోచించడం' అనేది మనస్సుకు మరియు హృదయానికి మధ్య సమతూకాన్ని సుసాధ్యం చేస్తుంది

బాహ్య అనుసరణ (షరియత్, లేదా కర్మ-కాండ) నుండి ఆంతరిక వాస్తవాలతో(తరీఖత్, లేదా ఆధ్యాత్మిక మార్గం) కూడిన జీవితం లోనికి పరివర్తన చెందడంలో రెండు దశలు ఉంటాయి: (1) గుడ్డిగా అనుకరించడం మీద ఆధారపడిన మరియు విమర్శ లేకుండా అంగీకరించిన జడత్వం నుండి మనస్సుకు విముక్తి కలిగించడం; మరియు అనుకరణను విమర్శనాత్మక ఆలోచన వైపుకు కదిలించడం; (2) విమర్శనాత్మకమైన మరియు విచక్షణతో కూడిన ఆలోచనల పర్యవసానాలను ఆచరణాత్మకమైన జీవితంలోనికి తేవడం. ఆధ్యాత్మికంగా ఫలవంతం కావాలంటే, ఆలోచన విమర్శనాత్మకంగా మాత్రమే ఉంటే చాలదు, అది సృజనాత్మకంగా కూడా ఉండాలి. 'విమర్శనాత్మకంగాను మరియు సృజనాత్మకంగాను ఆలోచించడం' అనేది, 'మనస్సు మరియు హృదయం యొక్క పరిపూర్ణతకు మరియు సమతుల్యతకు దోహదపడే లక్షణాలను పెంపొందిస్తుంది; తద్వారా' ఆధ్యాత్మిక సన్నద్ధకు దారి తీస్తుంది మరియు బంధనాలులేని దైవీ-జీవితాన్ని విడుదల చేస్తుంది.

Qualifications of the Aspirant: Part II

సాధకునికి ఉండవలసిన అర్హతలు: భాగం II

Some Divine Qualities

కొన్ని దైవీగుణాలు

Page_355

Para 355.1

Qualities necessary for spiritual life interconnected

If the inner life of an aspirant is to be harmonious and enlightened, he has to develop and express many divine qualities while he is engaged in his daily duties. Each quality by itself may not seem to be extremely important, but to consider it apart from its necessary relationship with other important qualities is not correct. In spiritual life all these qualities implement and support each other, and their interconnection is so vital that not one of them can be completely ignored without detriment to many

other essential qualities. So, considered in its true function, each of these divine qualities turns out to be absolutely indispensable for a complete life.

ఆధ్యాత్మిక జీవనానికి అవసరమైన గుణాలు పరస్పరం అనుసంధింపబడే ఉంటాయి

సాధకుని ఆంతరీక జీవనం సామరస్యంగాను, మరింత మెరుగ్గానూ ఉండాలంటే, అతడు తన దైనందిన విధులలో నిమగ్నమై ఉంటున్నప్పుడు, అనేక దైవీ గుణాలను అభివృద్ధి చేసుకోవాలి మరియు వాటిని వ్యక్తపరుస్తూ ఉండాలి. ప్రతి గుణం, దానికదే అత్యంత ముఖ్యమైనదిగా కనిపించకపోవచ్చును, కాని, ఏ ఒక్క గుణాన్నీ కూడా, ఇతర ముఖ్య గుణాలతో అవసరమైన సంబంధం నుండి వేరుగా పరిగణించడం సరియైనది కాదు. ఆధ్యాత్మిక జీవితంలో ఈ గుణాలన్నీ ఒకదానినొకటి అమలు చేసుకుంటాయి మరియు మద్దతునిచ్చుకుంటాయి; మరియు వాటి మధ్య ఉండే పరస్పర సంబంధం ఎంత కీలకమైనదంటే, వాటిలో ఏ ఒక్కదానిని పూర్తిగా విస్మరించినా, మిగిలిన అనేక ఇతర ముఖ్య గుణాలకు హాని కలుగుతుంది. కనుక, ఈ దైవీ గుణాలలో ప్రతీదీ కూడా, దాని నిజమైన విధి నేపథ్యంలో పరిగణించినప్పుడు, ఒక పరిపూర్ణమైన జీవితానికి పూర్తిగా అనివార్యమైనదే అవుతుంది.

Para 355.2

Patience and persistence

Every person is a rightful heir to the Truth. But he who would inherit it must be spiritually prepared for it, and this spiritual preparation sometimes takes several lives of patient and persistent effort. Therefore, one of the first requirements of the aspirant is that he should combine unfailing enthusiasm with unyielding patience. Once an individual is determined to realize the Truth, he finds that his path is beset with many difficulties, and there are very few who persist with steady courage till the very end. It is easy to give up the effort when one is confronted with obstacles.

సహనం మరియు పట్టుదల

ప్రతి వ్యక్తి కూడా సత్యానికి నిజమైన వారసుడే. అయితే, దానిని వారసత్వంగా పొందే వ్యక్తి దానికి తప్పనిసరిగా ఆధ్యాత్మికంగా సన్నద్ధుడై ఉండాలి. ఈ ఆధ్యాత్మిక సంసిద్ధతకు, కొన్నిసార్లు సహనంతోనూ మరియు పట్టువిడువని కృషితోనూ కూడిన అనేక జీవితాలు అవసరమౌతాయి. అందువల్ల, సాధకుని మొదటి అర్హతలలో ఒకటి ఏమిటంటే, అతడు అమోఘమైన ఉత్సాహాన్ని, ఎప్పటికీ లొంగని సహనానికి జోడించాలి. ఒక వ్యక్తి సత్యాన్ని అనుభవపూర్వకంగా పొందాలని ఒకసారి నిశ్చయించుకున్నప్పుడు, తన మార్గంలో అనేక కష్టాలు అలముకొని ఉన్నాయని అతడు కనుగొంటాడు. చిట్టచివరి వరకు స్థిరమైన ధైర్యంతో కొనసాగేవారు చాలా తక్కువమందే ఉంటారు. అడ్డంకులు ఎదురైనప్పుడు ప్రయత్నాన్ని మధ్యలో విడిచిపెట్టేసే అవకాశమే ఎక్కువగా ఉంటుంది.

Para 356.1

This might be illustrated by a story of a man from Poona, India. He left Poona and went to a forest near the city; and sitting under a tree with prayer beads in his hand, he began to repeat God's name. He kept doing this all day in spite of much inconvenience and dwindling enthusiasm. After sunset he heard from all sides the cries of animals; and though these cries grew louder and louder in the gathering darkness of the night, he persisted in his determination. However, when he saw through the darkness a huge bear coming toward him, he fled for his life and ran at top speed until he fell unconscious in a shop back in Poona. As he regained consciousness, he related his adventure to those who had gathered around him, much to their amusement-and that finished his mood for renunciation.

భారత దేశంలోని పూనా నగరానికి చెందిన ఒక వ్యక్తి కథ దీనిని వివరిస్తుంది. అతడు ఒకసారి ఆధ్యాత్మిక గ్రంథాన్ని చదివాడు. ఆ గ్రంథం అతని మీద తీవ్రమైన ప్రభావం చూపింది. అతడు అన్నింటినీ త్యజించాలనుకున్నాడు. అతడు పూనా నగరాన్ని విడిచిపెట్టి దగ్గరలోని అడవిలోనికి వెళ్లిపోయాడు. చేతిలో జపమాలను ధరించి భగవంతుని నామాన్ని పారాయణం చేయడం ప్రారంభించాడు. ఎంతో అసౌకర్యంగా ఉన్నా, అతని ఉత్సాహం సన్నగిల్లుతున్నా పట్టించుకోకుండా భగవన్నామ నామస్మరణను కొనసాగించాడు. సూర్యాస్తమయం తరువాత, అన్నివైపులనుండి జంతువుల అరుపులు విన్నాడు. రాత్రి సమయంలో చీకటి మరింత పెరిగిపోవడంతో జంతువుల అరుపులు మరింత బిగ్గరగా వినిపించాయి. అయినప్పటికీ, దృఢ సంకల్పంతో తన దీక్షను కొనసాగించాడు. అయితే, చీకటిలో ఒక వెలుగుబంటి తనను సమీపించడాన్ని చూసిన అతడు తన ప్రాణాలను కాపాడుకోవడం కోసం అత్యంత వేగంగా పరుగెత్తి పూనా నగరాన్ని చేరుకొని ఒక దుకాణంలో స్పృహతప్పి పడిపోయాడు. అతడు స్పృహలోకి వచ్చిన తరువాత, తన చుట్టూ గుమిగూడిన వారితో, తన సాహస కృత్యం గురించి వివరించాడు. అది వారికెంతో వినోదాన్ని పంచింది. అతని వైరాగ్య భావన అలా ముగిసింది.

Para 356.2

Accepting world as it is

Spiritual effort demands not only physical endurance and courage but also unshrinking forbearance and unassailable moral courage. The world is caught up in Maya and is addicted to false values. Therefore the ways of the world run counter to the standards the aspirant has set for himself. If he runs away from the world, that does not help him. He will again have to come back to the world to develop that quality which would enable him to face and accept the world as it is. Very often his path lies through the world that he has to serve in spite of not liking its ways. If the aspirant is to love and serve the world that does not understand him or even is intolerant toward him, he must develop infinite forbearance.

ప్రపంచాన్ని ఉన్నదున్నట్టుగా అంగీకరించడం

ఆధ్యాత్మిక కృషికి పూనుకోవాలంటే, శారీరక సహనం మరియు ధైర్యం మాత్రమే కాకుండా, వెనుదిరగని ఓర్పు, తిరుగులేని నైతిక ధైర్యం కూడా అవసరం. ప్రపంచం, మాయలో చిక్కుకుపోయి అసత్య విలువలకు బానిస అయిపోతుంది. కనుక, సాధకుడు తన కోసం నిర్దేశించుకున్న ప్రమాణాలకు వ్యతిరేకంగానే ప్రపంచం యొక్క రీతులు నడుస్తాయి. 'అతడు ప్రపంచం నుండి పారిపోవడం', అతనికి ఏ విధంగానూ సహాయపడదు. ప్రపంచాన్ని ఉన్నదున్నట్టుగా ఎదుర్కోడానికీ మరియు అంగీకరించడానికి

అవసరమైన లక్షణాన్ని పెంపొందించుకోడానికి అతడు తిరిగి ప్రపంచం లోనికి రావలసి ఉంటుంది. ప్రపంచం యొక్క తీరులు అతనికి నచ్చకపోయినప్పటికీ, చాలా తరచుగా, అతని మార్గం ప్రపంచం గుండానే సాగుతుంది. సాధకుడు తనను అర్ధం చేసుకోని ప్రపంచాన్ని తాను అర్ధం చేసుకుని, దానిని సేవించాలంటే, అతడు అనంతమైన సహనాన్ని పెంపొందించుకోవాలి.

Para 356.3

Forbearance

As the aspirant advances on the spiritual path, he acquires, through his contact with a Perfect Master, an increasingly deeper understanding of true love. This makes him painfully sensitive to the impact from outside actions that not only do not taste of love but actually bring him into contact with cold contempt, cynical callousness, agonizing antipathy, and unabating hatred. All these encounters try his forbearance to the utmost. Even the worldly person suffers in a world he occasionally finds indifferent or hostile, but he is more thick-skinned and his suffering is less acute. He does not expect anything much better from human nature and thinks that these things are inevitable and incurable. The aspirant, who has tasted a deeper love, knows the hidden possibilities in every soul. Thus his suffering is more acute because he feels the gulf between that which is and that which might have been, if only the world had even faintly appreciated the love he has begun to understand and cherish.

ఓరిమి

సాధకుడు ఆధ్యాత్మిక మార్గంలో పురోగమించేకొలదీ, ఒక సద్గురువు యొక్క సాంగత్యం ద్వారా నిజమైన ప్రేమ గురించి అంతకంతకూ పెరుగుతూపోయే అవగాహనను పొందుతాడు. ఇది అతణ్ణి బాహ్య చర్యల ప్రభావానికి వేగంగా ప్రతిస్పందించేలా చేస్తుంది. బాహ్య చర్యలకు ప్రేమకుండే రుచి ఉండదు, పైగా, వాటిలో 'వాడి అయిన తిరస్కార ధోరణి, విరక్తితో కూడిన నిర్లక్ష్య ధోరణి, బాధతో కూడిన వైరం, ఎదురులేని ద్వేషం' ఉన్నాయని కనుగొంటాడు. అతనికి ఎదురయ్యే ఈ విషయాలన్నీ అతని ఒరిమిని అత్యంత తీవ్రంగా పరీక్షిస్తాయి. ప్రపంచంతో పెనవేసుకుపోయిన వ్యక్తి సైతం, ప్రపంచం అప్పుడప్పుడు తనపట్ల ఉదాసీనంగా ఉన్నట్టు లేదా శత్రుభావంతో ఉన్నట్టు కనుగొని ఈ ప్రపంచంలో బాధలనుభవిస్తాడు. అయితే, అతని చర్మం బండబారిపోయి ఉంటుంది (స్పందించే గుణం కలిగి ఉండదు గనుక) కనుక అతని బాధ అంత తీవ్రంగా ఉండదు. అతడు మానవ స్వభావం నుండి అంతకంటే ఎక్కువ ఆశించడు; అంతేకాకుండా, ఈ విషయాలన్నీ అనివార్యమైనవని మరియు నయంచేయలేనివని అనుకుంటాడు. లోతైన ప్రేమను చవిచూసిన సాధకునికి, ప్రతి ఆత్మలోనూ దాగి ఉండే 'అవకాశాలు తెలుస్తుంటాయి. ఆ కారణంగా, అతని బాధ మరింత తీవ్రమౌతుంది. ఎందుకంటే, 'ఉన్న పరిస్థితికీ' మరియు 'ఇప్పుడిప్పుడే అతడు అర్ధం చేసుకోవడం మరియు ఆచరించడం మొదలుపెట్టిన ప్రేమను కనీసం స్వల్పంగానైనా సరే అర్ధంచేసుకొన్నప్పుడు ఉండే ప్రేమకు' మధ్య గల అగాధమంత వ్యత్యాసాన్ని అతడు అనుభూతి చెందుతాడు కాబట్టి.

Para 357.1

Moral courage and confidence

The task of forbearance would be easy if the aspirant could become reconciled to the ways of the world and accept them without challenge. Having seen the higher truths, however, it becomes his imperative duty to stand by them, even if the whole world opposes him. Loyalty to the higher truths of his own perception demands unshakable moral courage and readiness to face the criticism, the scorn, and even the hatred of those who have not yet begun to open up to these truths. Although in this uneven struggle he does get unfailing help from the Master and other aspirants, he has to develop the capacity to fight for these truths single-handedly, without relying upon external help all the time. This supreme moral courage can only come with supreme confidence in oneself and in the Master. To love the world and serve it in the ways of the Masters is no game for the weak and fainthearted.

నైతిక ధైర్యం మరియు విశ్వాసం

సాధకుడు గనుక ప్రపంచం యొక్క రీతులను సవాలు చేయకుండా, వాటితో సర్దుబాటు చేసుకొని అంగీకరించినట్లయితే, ఓరిమి వహించడం సులభమౌతుంది. అయితే, ఉన్నత సత్యాలను చూసిన తరువాత, ప్రపంచం మొత్తం అతణ్ణి వ్యతిరేకించినప్పటికీ, వాటికి (ఆ సత్యాలకు) అండగా నిలబడడం అతని అతి ముఖ్యమైన కర్తవ్యం అవుతుంది. అతని స్వంత అవగాహన ప్రకారం గుర్తించిన ఉన్నత సత్యాల పట్ల విధేయత, అచంచలమైన నైతిక ధైర్యాన్ని మరియు ఈ సత్యాల పట్ల ఇంకనూ స్పందించని వారి 'విమర్శను, అపహాస్యాన్ని మరియు ద్వేషాన్ని' తట్టుకొనే సంసిద్ధత'ను కోరుతుంది. అసమానమైన శక్తుల మధ్య జరిగే ఈ పోరాటంలో గురువునుండి మరియు ఇతర సాధకుల నుండి తిరుగులేని సహాయం నిరంతరం అతడు అందుకుంటూనే ఉన్నప్పటికీ, అతడు అన్ని సమయాలలోనూ బాహ్య సహాయం మీదే ఆధారపడకుండా ఈ సత్యాల కోసం ఒంటరిగా పోరాడే సామర్థ్యాన్ని అభివృద్ధి చేసుకోవాలి. తనయందు మరియు గురువునందు అత్యున్నతమైన విశ్వాసం ఉన్నప్పుడు మాత్రమే ఈ అత్యున్నతమైన నైతిక ధైర్యం వస్తుంది. 'గురువు సూచించిన రీతిలో ప్రపంచాన్ని ప్రేమించడం మరియు సేవించడం' అనేది బలహీనులకు మరియు పిరికివారికి ఉద్దేశింపబడినది కాదు.

Para 357.2

Freedom from worry

Moral courage and self-confidence should be accompanied by freedom from worry. There are very few things in the mind that eat up as much energy as worry. It is one of the most difficult things not to worry about anything. Worry is experienced when things go wrong, and in relation to past happenings it is idle merely to wish that they might have been otherwise. The frozen past is what it is, and no amount of worrying is going to make it other than what it has been. Nonetheless, the limited ego-mind identifies itself with its past, gets entangled with it, and keeps alive the pangs of frustrated desires. Thus worry continues to grow into the mental life of a person until the ego-mind is burdened by the past.

చింత లేని స్థితి

నైతిక ధైర్యం మరియు ఆత్మ-విశ్వాసంతో పాటు చింతలేని స్థితి తోడుగా ఉండాలి. మనస్సులో, చింత అంతగా శక్తిని ఖర్చు చేసే విషయాలు చాలా తక్కువే ఉంటాయి. 'దేని గురించీ చింతించకుండా ఉండడం' అనేది అత్యంత కష్టమైన విషయాలలో

ఒకటి. విషయాలు అనుకున్నటుగా జరగనప్పుడు, చింత అనుభవంలోకి వస్తుంది. గడిచిపోయిన సంఘటనలకు సంబంధించి, అవి మరోలా జరిగి ఉండాలని కేవలం కోరుకోవడం నిరర్ధకమైనదే అవుతుంది. గడ్డకట్టిన గతం అలాగే కొనసాగుతుంది. ఎంత చింతించినా కూడా, అది ఎలా ఉందో అలాగే ఉంటుంది గాని, దానిని ఏ విధంగానూ మార్చలేము. అయినప్పటికీ, పరిమితమైన 'అహం తోడైన మనస్సు' దాని గతంతో తాదాత్మ్యం చెందుతుంది, దానిలో చిక్కుకుపోతుంది మరియు తీరని కోరికల వలన కలిగిన బాధలను సజీవంగా ఉంచుతుంది. ఆ విధంగా, 'అహం తోడైన మనస్సు' గతం కారణంగా భారమయ్యేవరకు, ఒక వ్యక్తి యొక్క మానసిక జీవితంలో చింత పెరుగుతూ పోతుంది.

Para 357.3

Worry is also experienced in relation to the future, when this future is expected to be disagreeable in some way. In this case worry seeks to justify itself as a necessary part of the attempt to prepare for coping with the anticipated situations. But things can never be helped merely by worrying. Besides, many of the things that are anticipated never happen; or if they do occur, they turn out to be much more acceptable than they were expected to be. Worry is the product of feverish imagination working under the stimulus of desires. It is the living through of sufferings that are mostly of one's own creation. Worry has never done anyone any good; and it is very much worse than mere dissipation of energy, for it substantially curtails the joy and fullness of life.

భవిష్యత్తు ఏదో ఒక విధంగా, తాను కోరుకున్నట్టు ఉండకపోవచ్చని అనుకున్నప్పుడు, భవిష్యత్తుకు సంబంధించి కూడా చింత అనుభవంలోకి వస్తుంది. ఈ సందర్భంలో, ఊహించిన పరిస్థితులను ఎదుర్కోడానికి సన్నద్ధమయ్యే ప్రయత్నంలో ఒక అవసరమైన భాగంగా, చింత తనను తాను సమర్థించుకోడానికి ప్రయత్నిస్తుంది. అయితే, చింతించడం అనేది, విషయాలు అనుకున్నట్టు జరగడానికి సహాయపడదు. అంతేకాకుండా, అనుకున్నవన్నీ ఎప్పుడూ జరగవు. ఒకవేళ అలా జరిగితే, ఊహించినదానికంటే అవి మరింత ఆమోదయోగ్యమౌతాయి. కోరికల ఉద్దీపన క్రింద పనిచేసే పరితాపంతో కూడిన ఊహ యొక్క పర్యవసానమే చింత అంటే. చింత అనగా, 'ఒక వ్యక్తి తాను స్వయంగా సృష్టించుకున్న బాధలలో జీవించడాన్ని కొనసాగించడమే'. చింత ఎప్పుడూ, ఎవ్వరికీ ఎటువంటి మేలూ చేయలేదు. 'శక్తి చెల్లాచెదురు అవ్వడం కంటే' కూడా చింత ఘోరమైనది. ఎందుకంటే, చింత జీవితంలో ఆనందాన్నీ మరియు సంపూర్ణతను గణనీయంగా క్షీణింపజేస్తుంది.

Page_358

Para 358.1

Cheerfulness, enthusiasm, equipoise

Among the many things the aspirant needs to cultivate, there are few that are as important as cheerfulness, enthusiasm, and equipoise. When the mind is gloomy, depressed, or disturbed, its actions are chaotic and binding. Hence arises the supreme need to maintain cheerfulness, enthusiasm, and equipoise under all circumstances. All these are rendered impossible unless the aspirant succeeds in eliminating worry from his life. Worry is a necessary result of attachment to the past or to the

anticipated future, and it always persists in some form or other until the mind is completely detached from everything.

ఉల్లాసం, ఉత్సాహం, సమతూకం

సాధకుడు పెంపొందించుకోవాల్సిన అనేక విషయాలలో ఉల్లాసం, ఉత్సాహం, సమతూకం అతి ముఖ్యమైనవి. మనస్సు దిగులుగా ఉన్నప్పుడు, క్రుంగుబాటుతో ఉన్నప్పుడు లేదా కలత చెందినప్పుడు దాని చర్యలు గందరగోళంగా ఉంటాయి మరియు అవి బంధనాలను కలిగస్తాయి కూడా. కనుక, అన్ని పరిస్థితులలోనూ ఉల్లాసంగా, ఉత్సాహంగా మరియు సమతూకంతో ఉండాల్సిన సర్వోన్నత అవసరం ఏర్పడుతుంది. సాధకుడు తన జీవితం నుండి చింతను తొలగించడంలో విజయం సాధించకపోయినట్లయితే, ఇవన్నీ అసాధ్యం అవుతాయి. చింత అనేది, గతంతో లేదా ఊహించుకున్న భవిష్యత్తుతో అనుబంధం ఉండడం వలన ఏర్పడే అనివార్యమైన పర్యవసానమే. మనస్సు అన్నింటినుండీ పూర్తిగా వేరయ్యేవరకు, చింత ఏదో ఒక రూపంలో ఎప్పుడూ కొనసాగుతూనే ఉంటుంది.

Para 358.2

One-pointedness

The difficulties on the spiritual path can be overcome only if the aspirant has one-pointedness. If his energies are dissipated in worldly pursuits, the progress he makes is very slow. One-pointedness implies dispassion concerning all the allurements of the phenomenal world. The mind must turn away from all temptations, and complete control must be established over the senses. Thus control and dispassion are both necessary to attain one-pointedness in the search for true understanding.

ఏఖోన్ముఖత (ఏకాగ్రత)

సాధకునికి ఏఖోన్ముఖత ఉంటేనే, ఆధ్యాత్మిక మార్గంలో ఎదురయ్యే ఇబ్బందులను అధిగమించగలడు. అతని శక్తులు ప్రాపంచిక విషయాల వెంట పరిగెత్తడంలో చెదిరిపోయినట్లయితే, అతని పురోగతి చాలా నెమ్మదిగా సాగుతుంది. ఏఖోన్ముఖత అనగా, దృశ్యమాన ప్రపంచం యొక్క వ్యామోహాల పట్ల వైరాగ్యం కలిగి ఉండడమే. మనస్సు అ ప్రలోభాల నుండి దూరంగా జరిగిపోవాలి, మరియు ఇంద్రియాల మీద పూర్తి నిగ్రహం స్థాపించబడాలి. ఆ విధంగా, నిజమైన అవగాహన కోసం అన్వేషణలో ఏఖోన్ముఖతను సాధించడానికి నిగ్రహం మరియు వైరాగ్యం రెండూ కూడా అవసరం అవుతాయి.

Para 358.3

Guidance from Master

The supreme condition for sure and steady progress on the path is the benefit of guidance from a Perfect Master. The Master gives just that guidance and help which is necessary according to the immediate needs of the aspirant. All the Master expects is that the aspirant will try his best for spiritual advancement. He does not expect immediate transformation of consciousness except where the ground has been previously made ready. Time is an important factor in spiritual advancement, as it is in all material endeavors. When the Master has given a spiritual push to the aspirant, he waits till the help thus given is completely assimilated by him. An overdose of spirituality always has an unhealthy reaction, particularly when it is inopportune. The Master therefore carefully selects the

moment when his intervention is assured of maximum results; and having intervened, he waits with infinite patience till the aspirant really needs further help.

సద్గురువు యొక్క మార్గదర్శకత్వం

మార్గంలో కచ్చితమైన మరియు నిలకడైన పురోగతి కోసం అత్యున్నతంగా అవసరమైన పరిస్థితి ఏమిటంటే, ఒక సద్గురువు యొక్క మార్గదర్శకత్వం అనే ప్రయోజనమే. సాధకుని తక్షణ అవసరాలకు అనుగుణంగా, అవసరమైన మార్గదర్శకత్వాన్ని సద్గురువు సమకూరుస్తాడు. సద్గురువు ఆశించేది ఏమిటంటే, సాధకుడు ఆధ్యాత్మిక పురోగతి కోసం తన శక్తి మేరకు ప్రయత్నిస్తాడు అని. ఇంతకు ముందే సర్వం సిద్ధం చేయబడితే తప్ప, సాధకుని చైతన్యం వెంటనే పరివర్తన చెందాలని అతడు ఆశించడు. అన్ని భౌతిక ప్రయత్నాలలో వలెనే, ఆధ్యాత్మిక పురోగతిలో కూడా 'తగిన సమయం' ఒక ముఖ్యమైన అంశం. సద్గురువు, సాధకునికి ఆధ్యాత్మిక ముందడుగును ప్రసాదించినప్పుడు, ఆ విధంగా ఈయబడిన సహాయం సంబంధిత సాధకునిచే పూర్తిగా జీర్ణం చేసుకోబడేవరకు సద్గురువు నిరీక్షిస్తాడు. ఆధ్యాత్మికతను అధిక మోతాదులో ఇచ్చినప్పుడు, దానికి ఎల్లప్పుడూ అనారోగ్యకరమైన ప్రతిచర్యయే ఉంటుంది; మరీ ముఖ్యంగా అది అసందర్భమైనది (కాలం కాని కాలమైనప్పుడు) అయినప్పుడు. అందువల్ల, సద్గురువు తాను జోక్యం చేసుకొనేటప్పుడు. గరిష్టమైన ఫలితాలు ఇచ్చే క్షణాన్ని జాగ్రత్తగా ఎంచుకొంటాడు; ఒకసారి జోక్యం చేసుకొన్న తరువాత, సాధకునికి నిజంగా సహాయం అవసరం అయ్యేవరకు అనంతమైన సహనంతో వేచి ఉంటాడు.

Qualifications of the Aspirant: Part III

సాధకునికి ఉండవలసిన అర్హతలు: భాగం III

Readiness to Serve

సేవ చేయడానికై సంసిద్ధత

Page_360

Para 360.1

Aptitude and abilities

The aspirant always has to be in readiness to serve the cause of humanity. He need not apply himself to any type of work irrespective of his capacities. He has to select that type of work which he is qualified to do by virtue of his individual aptitude and abilities. But whatever service he can render by virtue of his capacities, he renders it even when the circumstances are most trying. The ordeals through which he may have to pass are many, but his determination to serve whenever possible must remain unshaken.

అభిరుచి(మక్కువ) మరియు సామర్థ్యాలు

మానవాళికి సేవ చేయడానికి సాధకుడు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండాలి. అయితే, తన సామర్థ్యాలతో సంబంధం లేని ఏ విధమైన పనికీ అతడు పూనుకొనవలసిన అవసరం లేదు. అతడు తన వ్యక్తిగత అభిరుచి మరియు సామర్థ్యాలను బట్టి, ఏ పని చేయడానికి అతనికి అర్హత ఉందో ఆ రకమైన పనినే ఎంచుకోవాలి. అయితే, తన సామర్థ్యాలను బట్టి అతడు ఎటువంటి సేవ చేయగలడో, అటువంటి సేవను, పరిస్థితులు అత్యంత ప్రతికూలంగా ఉన్నప్పటికీ కూడా అతడు చేసి తీరాలి. అతడు చాలా పరీక్షలను ఎదుర్కోవాల్సి ఉంటుంది. అయితే, 'సాధ్యమైనప్పుడల్లా సేవ చెయ్యాలి' అనే అతని సంకల్పం చెక్కుచెదరకుండా కొనసాగాలి.

Para 360.2

No claims of limited "I"

The aspirant is not in any way attached to the idea of service, however, in the sense of maximum results being secured through himself alone. If any service needs to be rendered, he is willing to render it with any amount of sacrifice; but he is never bound by the false idea "I alone should have the credit for doing this." If the privilege of rendering the service falls to the lot of someone else, he is not envious. If he were to seek opportunities for himself to render service, it would be a form of selfishness. In service that really counts in spiritual life, there can be no thought of the self at all. There should be no feeling of having something for oneself or of being the one who can give something to others. The self in all its forms has to be left entirely out of the picture. Service should spring out of the spontaneity of freedom, if and when it is necessary; and it has to come in the cooperative spirit in which there is no insistence upon the claims of the limited "I."

పరిమిత "నేను"కు ఎటువంటి ప్రమేయం ఉండకూడదు

అయితే, సేవించేటప్పుడు, గరిష్ట ఫలితాలు తన ద్వారా మాత్రమె సాధింపబడుతున్నాయి అనే ఆలోచనకు సాధకుడు ఏ విధంగానూ అంటిపెట్టుకొని ఉండకూడదు. ఏదైనా సేవ చేయాల్సి వచ్చినప్పుడు, అతడు ఎంత త్యాగం చేసి అయినా సరే ఆ సేవ చేయడానికి ఇష్టపడతాడు. "ఈ పని చేసిన ఘనత నాకు మాత్రమే దక్కాలి" అనే అసత్య భావన అతనిని బంధించకూడదు. అలా సేవ చేసే భాగ్యం మరొకరికి దక్కినా కూడా అతడు అసూయపడకూడదు. అతడు గనుక సేవ చేసే అవకాశాల కోసం తనకు తానుగా వెదికితే, ఒక విధంగా అది స్వార్థమే అవుతుంది. ఆధ్యాత్మిక జీవితంలో నిజంగా లెక్కించబడే సేవలో, స్వార్థం గురించిన ఆలోచన ఎంత మాత్రం ఉండకూడదు. తన కోసం ఏదైనా ఒక విషయాన్ని పొందాలనే భావం గాని లేదా ఏదైనా ఒక విషయాన్ని తాను ఇతరులకు ఇవ్వగలననే భావన గాని ఉండకూడదు. స్వార్థం, దాని అన్ని రూపాలలోనూ, పూర్తిగా తొలగిపోవాలి. అవసరమైనప్పుడు, సేవ అనేది అప్రయత్నపూర్వకంగా తనకు తానుగా పెల్లుబికి రావాలి; మరియు 'నేను యొక్క ఆధిక్యత గురించి పట్టుబట్టడం' అనేది లేని సహకార స్ఫూర్తిలో నుండి సేవ ఉద్భవించాలి.

Page_361

Para 361.1

Freedom from opposites of great and small

If the aspirant is completely detached from all works and their results, he becomes free from the vitiating opposites of great and small. The worldly-minded feel their separative existence through achievements. Therefore they have a natural tendency to judge their achievements in terms of tangible quantities. They grasp at the great things and avoid the little things. From the spiritual point of view, the so called little things are often seen to be as important as the so-called great. Hence the aspirant has no reason to eschew the one and seek the other; he attends to little things with as much zest as to great things. Although in spiritual life even little things matter as much as great things, the conventions of the world usually fail to recognize this simple truth. By following conventionally accepted ideas, the scope of possible service to fellow beings gets artificially restricted to those activities that are conventionally regarded as important. Much that really is of vital importance to life is neglected, with the result that life is spiritually impoverished.

గొప్పది, అల్పమైనది అనే తారతమ్యం లేకుండా ఉండడం

సాధకుడు గనుక అన్ని పనుల పట్ల మరియు వాటి ఫలితాల పట్ల పూర్తిగా అనాసక్తుడిగా ఉన్నట్లయితే, గొప్పది, అల్పమైనది అనే వ్యతిరేకాల నుండి అతడు విముక్తిని పొందుతాడు. ప్రాపంచిక దృక్పథం కలిగిన వారు, విజయాల ద్వారా తమ వేర్పాటు అస్తిత్వాన్ని అనుభూతి చెందుతారు. కనుక, వారు సాధించిన వియజయాలను స్పష్టమైన పరిణామాల పరిభాషలో నిర్ణయించే ధోరణిని వారు కలిగి ఉంటారు. వారు గొప్ప విషయాలను మాత్రమే గ్రహిస్తారు; అల్పమైన విషయాలను విస్మరిస్తారు. ఆధ్యాత్మిక దృష్టికోణంలో చూసినప్పుడు, అల్పమైనవిగా పిలువబడే విషయాలు తరచూ గొప్పవిగా పిలువబడే విషయాలంత ముఖ్యమైనవిగానే చూడబడతాయి. కనుక, సాధకుడు ఒకదానిని వర్జించి మరొక దానిని అన్వేషించడంలో ఎటువంటి కారణం ఉండదు; సాధకుడు గొప్ప విషయాల పట్ల ఎంత శ్రద్ధ చూపుతాడో, అల్పమైన విషయాల పట్ల కూడా అంతే శ్రద్ధను చూపుతాడు. ఆధ్యాత్మిక జీవితంలో, అల్పమైన విషయాలు సైతం గొప్ప విషయాలంత ముఖ్యమైనవే అయినప్పటికీ, ప్రపంచ సంప్రదాయాలు ఈ సరళమైన సత్యాన్ని గుర్తించడంలో విఫలమౌతాయి. సంప్రదాయబద్ధంగా ఆమోదించబడ్డ అభిప్రాయాలను అనుసరించడం ద్వారా, తోటి మానవులకు చేయగలిగిన సేవ యొక్క పరిధి, సంప్రదాయబద్ధంగా ముఖ్యమైనవిగా పరిగణించే కార్యకలాపాలకు మాత్రమే కృత్రిమంగా పరిమితం చేయబడుతుంది. జీవితానికి కీలకంగా ముఖ్యమైనది ఎంతో నిర్లక్ష్యం చేయబడుటుంది. ఫలితంగా, జీవితంలో ఆధ్యాత్మికత క్షీణిస్తుంది .

Para 361.2

Accepted values determine types of service

Thus, in a society dominated by merely material conceptions of life, service is interpreted in terms of providing for bread or clothes or other physical amenities of existence. In a society responsive to the value of intellectual culture, service is interpreted in terms of spreading learning in different forms. In a society that has developed a taste for beauty, service is interpreted in terms of organizing the production and distribution of works of art. In a society responsive to the ineffable values of the heart, service is interpreted in terms of constructing those channels that will facilitate culture and expression of the heart. In a society alive to the supreme importance of the spirit, service is interpreted in terms of imparting spiritual understanding. Of these different types of service, the service that is concerned

with spiritual understanding is the highest, because spiritual understanding includes the right perspective to all human problems and promotes their solution.

ఆమోదించబడిన విలువలే సేవ యొక్క రకాలను నిర్ణయిస్తాయి

ఆ విధంగా, కేవలం జీవితం యొక్క భౌతిక భావనలు మాత్రమే ప్రబలంగా ఉండే సమాజంలో సేవ అనే పదం, ఆహారాన్ని లేదా బట్టను లేదా ఇతర బౌతిక సదుపాయాలను సమకూర్చడం అనే అర్థాన్ని మాత్రమే ఇస్తుంది. మేధో సంస్కృతి యొక్క విలువలకు ప్రతిస్పందించే సమాజంలో, సేవ అనే పదం 'విద్యను అనేక రూపాలలో వ్యాప్తి చేయడం' అనే అర్థాన్ని ఇస్తుంది. సౌందర్యం పట్ల అభిరుచిని అలవరచుకున్న సమాజంలో అయితే, సేవ అనే పదం 'కళాకృతులను ఉత్పత్తి చేయడం మరియు వాటిని పంపిణీ చేయడం' అనే అర్థాన్ని ఇస్తుంది. అలా కాకుండా, వర్ణింపనలవిగాని విలువలకు ప్రతిస్పందించే సమాజంలో, సేవ అనే పదం 'హృదయానికి సంబంధించిన సంస్కృతిని మరియు వ్యక్తీకరణను సులభతరం చేసే మార్గాలను నిర్మించడం' అనే అర్థాన్ని ఇస్తుంది. జీవుని సర్వోత్కృష్ట ప్రాముఖ్యతకు సజీవంగా ఉన్న సమాజంలో, సేవ అనే పదం ఆధ్యాత్మిక అవగాహనను ప్రసాదించేది అనే అర్థాన్ని ఇస్తుంది. విభిన్న రకాలకు చెందిన ఈ సేవలన్నింటిలోనూ, ఆధ్యాత్మిక అవగాహనను పంచే సేవయే అత్యున్నతమైనది. ఎందుకంటే, ఆధ్యాత్మిక అవగాహనలో 'మానవ సమస్యలన్నింటి పట్ల సరైన దృక్పథం ఇమిడి ఉంటుంది. అంతేకాకుండా, అది ఆ సమస్యల పరిష్కారాన్ని ప్రోత్సహిస్తుంది కూడా.

Page_362

Para 362.1

Two kinds of service

If there is no spiritual understanding, the desire for rendering service to others is harnessed by limited conceptions. Service is of two kinds: it consists in adding to the lives of others those things that are really worthwhile; or it consists in removing from the lives of others those handicaps that prevent them from having things that are worthwhile. If one's ideas of things that are worthwhile are narrow, the scope of possible service also becomes correspondingly narrow.

రెండు రకాల సేవలు

ఆధ్యాత్మిక అవగాహన లేకపోయినట్లయితే, సేవచేయాలనే కోరికకు పరిమిత భావనలు మాత్రమే తోడై ఉంటాయి. సేవ రెండు రకాలుగా ఉంటుంది:

1) ఇతరుల జీవితాలకు నిజంగా విలువైన విషయాలను జోడించడం లేదా

2) ఇతరుల జీవితాలలో నుండి విలువైన విషయాలను కలిగి ఉండడానికి ఆటంకంగా ఉండే ప్రతికూలతలను తొలగించడం.

విలువగల విషయాల గురించి ఒక వ్యక్తి యొక్క అవగాహన సంకుచితంగా ఉన్నట్లయితే, సేవ చేయడానికున్న అవకాశాల పరిధి కూడా దానికి అనుగుణంగానే సంకుచితమైపోతుంది.

Para 362.2

Little things that matter

The scope of service is not limited to great gestures like giving big donations to public institutions. They also serve who express their love in little things. A word that gives courage to a drooping heart or a smile that brings hope and cheer in the midst of gloom has as much claim to be regarded as service as onerous sacrifices and heroic self-denials. A glance that wipes out bitterness from the heart and sets it throbbing with a new love is also service, although there may be no thought of service in it. When taken by themselves, all these things seem to be small; but life is made up of many such small things. If these small things were ignored, life would be not only unbeautiful but unspiritual.

పరిగణనలోనికి తీసుకోవాల్సిన చిన్న చిన్న విషయాలు

ప్రజా సంస్థలకు పెద్ద మొత్తంలో విరాళాలు ప్రకటించడం వంటి గొప్ప కార్యాలకు మాత్రమే సేవ యొక్క పరిధి పరిమితం కాదు. చిన్న చిన్న విషయాల ద్వారా తమ ప్రేమను వ్యక్తం చేసేవారు కూడా సేవ చేస్తారు. క్రుంగిపోతున్న హృదయానికి ధైర్యాన్ని నూరిపోసే ఒక మాట లేదా విషాదం మధ్యలో ఆశను, ఆనందాన్ని తీసుకువచ్చే ఒక చిరునవ్వు- ఈ రెండింటికీ కూడా 'అనితరసాధ్యమైన త్యాగాలు మరియు వీరోచితమైన స్వీయ నిరాకరణలకు' సేవగా పరిగణింపబడడానికి ఎంత అర్హత ఉందో అంతే సమానమైన అర్హత ఉంటుంది. హృదయం నుండి ద్వేషాన్ని తుడిచివేసి, ఒక క్రొత్త ప్రేమతో కొట్టుకొనేలా చేసే ఒక వీక్షణం కూడా – దానిలో సేవచేయాలనే ఆలోచన లేకపోయినప్పటికీ కూడా—సేవయే అవుతుంది. విడిగా చూసినప్పుడు, ఇవన్నీ అల్పమైనవిగా అనిపిస్తాయి. అయితే, జీవితం ఇటువంటి అనేక అల్పమైన విషయాలతోనే నిర్మింపబడి ఉంటుంది. ఈ అల్పమైన విషయాలను విస్మరిస్తే, జీవితంలో మాధుర్యం లోపిస్తుంది, ఆధ్యాత్మిక కూడా లోపిస్తుంది.

Para 362.3

Mistakes in worldly judgment

Just as the worldly-minded have a tendency to judge positive contributions in terms of magnitudes, they also make a similar mistake in judging obstacles, handicaps, and adversities. Thus, for most persons, the adversity of another must assume colossal proportions if it is to deserve notice. It is characteristic of the worldly to give more importance to things that take shape in external and tangible ways than to things that are silent elements of inner life. Devastating war, for example, is considered to be' a greater calamity than lingering lives filled with bitter hatred; though from the purely spiritual point of view, lives filled with bitter hatred are not in any way less evil than devastating wars. War assumes so much importance because of the many visual instances of cruelty, but hatred is equally unbeautiful even when it does not materialize itself into outward action. In the same way, epidemics, injuries, and the sufferings of the deathbed invite more attention from the worldly-minded than the agonies of the heart that is heavy with the burden of unquenchable desire.

ప్రాపంచిక విషయాలను అంచనా వేయడంలో చేసే పొరపాట్లు

ఒక వ్యక్తి చేసే సహాయాన్ని 'పరిమాణాన్ని బట్టి నిర్ణయించే ధోరణి' ప్రపంచ దృక్పథం కలవారికి ఉంటుంది. ఆటంకాలను, వైకల్యాలను మరియు ప్రతికూలతలను అంచనా వేయడంలో కూడా అదే విధమైన పొరపాటు చేస్తారు. ఆ విధంగా, మరొకరి ప్రతికూలత తమ దృష్టిని ఆకర్షించడానికి అర్హత పొందాలంటే, అది తప్పనిసరిగా చాలా భారీ స్థాయిలో ఉండాలని చాలా ఎక్కువ మంది అనుకుంటారు. ఆంతరిక జీవితంలో నిశ్శబ్దంగా దాగి ఉన్న విషయాల కంటే, బాహ్యమైన మరియు స్పష్టమైన మార్గాల

ద్వారా రూపుదిద్దుకొనే విషయాలకే ప్రాధాన్యతను ఇవ్వడం అనేది ప్రపంచం దృక్పథం కలిగిన వారి లక్షణంగా ఉంటుంది. ఉదాహరణకు, పూర్తిగా ఆధ్యాత్మిక దృష్టి కోణం నుండి చూసినప్పుడు, సుదీర్ఘ కాలం పాటు తీవ్రమైన ద్వేషంతో నివసించే జీవితం, వినాశనకరమైన యుద్ధం కంటే ఏ విధంగానూ తక్కువ హానికరమైనది కాదు. అయినప్పటికీ, సుదీర్ఘ కాలం పాటు తీవ్రమైన ద్వేషంతో నివసించే జీవితం కంటే, వినాశనకరమైన యుద్ధమే గొప్ప విపత్తుగా పరిగణించబడుతుంది. క్రూరత్వానికి సంబంధించిన అనేక దృశ్యాల కారణంగా, యుద్ధం చాలా ప్రాముఖ్యతను సంతరించుకొంటుంది. కాని, ద్వేషం ఒక బాహ్యక్రియగా కార్యరూపం దాల్చనప్పటికీ కూడా, అంతే సమానంగా వికారమైనదిగానే ఉంటుంది. అదే విధంగా, తీరని కోరికల భారంతో బరువెక్కిన హృదయం పొందే బాధల కంటే, 'అంటువ్యాధులు, గాయాలు, మరణశయ్య మీద పడే బాధలే' ప్రపంచ దృక్పథం ఉన్న ప్రజల దృష్టిని ఆకర్షిస్తాయి.

Page_363

Para 363.1

Life as integral whole

For the aspirant who is eager to serve without any desire for recognition and credit, everything that thwarts or perverts the release of a full life is worthy of attention, irrespective of whether it is great or small in the opinion of the world. Just as the building up or the collapse of empires has a place in the flow of universal life, the fleeting moments of sadness also have their own place in it. The importance of the one should not be measured in terms of the other, and the claims of the one should not be ignored for the claims of the other. The aspirant looks at life as an integral whole, without allowing any part to monopolize his attention at the cost of others.

సమగ్రమైన మొత్తంగా జీవితం

గుర్తింపు కోసం మరియు కీర్తి కోసం ఎటువంటి కోరికా లేకుండా సేవ చేయడానికి ఆసక్తి చూపే సాధకునికి, 'పూర్ణ జీవితం' యొక్క విడుదలను అడ్డుకునే లేదా నిలువరించే ప్రతీదీ—— ప్రపంచం దృష్టిలో, అది పెద్దదైనా లేదా చిన్నదైనా సరే—— శ్రద్ధ చూపించడానికి అర్హమైనదే అవుతుంది. 'రాజ్యాలు నిర్మింపబడడం మరియు కూలిపోవడం' అనేవి ఎలా అయితే విశ్వ జీవన స్రవంతిలో తమ తమ స్థానాన్ని కలిగి ఉంటాయో, అలాగే విచారంతో కూడిన క్షణికమైన క్షణాలు కూడా ఆ స్రవంతిలో తమ స్వీయ స్థానాన్ని కలిగి ఉంటాయి. ఒక అనుభవం యొక్క ప్రాముఖ్యతను మరొక అనుభవంతో పోల్చి అంచనా వేయకూడదు. అలాగే, ఒక అనుభవం యొక్క ఆధిక్యతను మరొక అనుభవం యొక్క ఆధిక్యత కోసం విస్మరించకూడదు. సాధకుడు, తన దృష్టిని సారించే విషయంలో జీవితం యొక్క ఏ భాగాన్ని కూడా, మిగిలిన భాగాల మీద గుత్తాధిపత్యం చేయడానికి అనుమతించకుండా, జీవితాన్ని ఒక 'సమగ్రమైన మొత్తం' గా చూడాలి.

Para 363.2

Service inspired by love ensures harmony

Even when the aspirant is rendering service that is selfless, he keeps constant guard upon his mind. The aspirant must be humble, honest, and sincere. The service he renders must not be for the sake of mere show; it should be an outcome of true love. If the aspirant is inspired by love, his love will enable him to be in complete harmony with other aspirants without being jealous. If there is not complete harmony among fellow workers, the service that is rendered falls short of the spiritual ideal. Further, if the aspirant renders the outward service without a spirit of love, he is acting from a sense of duty, as in worldly institutions where there are paid workers. In the institutions of the world people work for pay. At best it is a cold sense of duty that prompts them to be efficient. Their work cannot have the inward beauty of work spontaneously done out of love.

ప్రేమచేత ప్రేరేపించబడిన సేవలో సమన్వయం తప్పనిసరిగా ఉంటుంది

సాధకుడు నిస్వార్థమైన సేవ చేస్తున్నప్పుడు కూడా, అతడు తన మనస్సు మీద నిరంతరమైన నిఘా ఉంచాలి. సాధకుడు తప్పనిసరిగా వినయంగాను, నిజాయితీగాను మరియు చిత్తశుద్ధితోనూ ఉండాలి. అతని సేవ కేవలం ప్రదర్శన కోసం మాత్రమే కాకూడదు. అది నిజమైన ప్రేమ యొక్క పర్యవసానమై ఉండాలి. సాధకుడు ప్రేమ నుండి ప్రేరణను పొందినట్లయితే, అతని ప్రేమ అసూయ లేకుండా, ఇతర సాధకులతో పూర్తి సమన్వయాన్ని సాధించడానికి దోహదపడుతుంది. సహ కార్యకర్తలతో పూర్తి సామరస్యం లేకపోయినట్లయితే, చేసే సేవ ఆధ్యాత్మిక ఆదర్శాన్ని చేరుకోలేదు. అంతేకాకుండా, సాధకుడు గనుక ప్రేమస్ఫూర్తి లేకుండా, కేవలం బాహ్యమైన సేవను మాత్రమే చేసినట్లయితే, వేతన కార్మికులు పనిచేసే ప్రపంచంలోని సంస్థలలో వలె, అతడు కర్తవ్య భావనతోనే అట్టి సేవ చేస్తాడు. అటువంటి సేవ నిరుత్సాహకరమైన ఒక కర్తవ్య భావనతో చేసేది మాత్రమే అవుతుంది. ఉత్తమంగా, అటువంటి సేవ, సమర్ధవంతంగా ఉండేలా ప్రేరేపిస్తుంది. ప్రేమనుండి స్వతస్సిద్ధంగా ఉద్భవించే పనిలో ఉండే ఆంతరిక సౌందర్యం, వారు చేసే పనిలో ఉండదు.

Para 363.3

Importance of contact with a Master

The aspirant can best assimilate the lessons of true service if he has the good fortune to be in contact with a Perfect Master. The Master teaches not through preaching but through example. When the Master is seen in his capacity of rendering service to humanity, the aspirant is quick to catch that spirit because of his love for the Master. Contact with the Master is also helpful in imbibing the spirit of cooperation, which the aspirants can cultivate easily because of their common love for the Master. They serve because the Master wants it. They do the Master's work, not their own; and they do it not of their own accord but because they have been entrusted with that work by the Master. Therefore they are all free from any ideas of individualistic claims, rights, or privileges. They are keen only about the Master's work, ready to serve his cause to the best of their ability when they are called upon to do so, and equally ready to hand over that work to another aspirant if he can do it better.

సద్గురు సాంగత్యం యొక్క ప్రాధాన్యత

సద్గురువుతో సాంగత్యం కలిగి ఉండే అదృష్టం గనుక సాధకునికి దక్కినట్లయితే, సాధకుడు సేవ యొక్క నిజమైన పాఠాలను ఉత్తమంగా నేర్చుకోగలడు. సద్గురువు బోధించడం ద్వారా కాకుండా, తాను ఒక ఉదాహరణగా వ్యవహరించడం ద్వారానే నేర్పుతాడు. మానవాళికి సేవ చేస్తున్న గురువును చూసినప్పుడు, గురువు యందు ఉండే ప్రేమ కారణంగా, సాధకుడు ఆ స్ఫూర్తిని

వెంటనే అందిపుచ్చుకుంటాడు. గురువు సాంగత్యం, సహకార స్ఫూర్తిని పెంపొందించడంలో కూడా దోహదపడుతుంది. గురువు పట్ల వారికుండే ఉమ్మడి ప్రేమ కారణంగా, సాధకులు పరస్పర సహకారాన్ని అలవరచుకొంటారు. గురువు కోరిక మేరకే వారు సేవ చేస్తారు. వారు తమ పనిని కాకుండా, గురువు పనినే చేస్తారు. అయితే, ఆ పనిని తమంత తాముగా చేపట్టరు; గురువు ఆ పనిని తమకు అప్పగించిన కారణంగానే చేపడతారు. కనుక, వారు తమ వ్యక్తిగతమైన వాదనలు, హక్కులు, లేదా విశేషాధికారాల నుండి పూర్తిగా విముక్తి పొంది ఉంటారు; గురువు యొక్క పని గురించి మాత్రమే వారు ఆసక్తిని చూపుతారు. గురువు ఆదేశించినప్పుడు తమ సామర్థ్యం మేరకు అతని పనిని నెరవేర్చడానికి సిద్ధంగా ఉంటారు; మరియు ఆ పనిని మరొక సాధకుడు అంతకంటే మెరుగ్గా చేయగలిగితే, అట్టి పనిని అటువంటి వ్యక్తికి అప్పగించడానికి కూడా సిద్ధంగానే ఉండాలి.

Page_364

Para 364.1

Service without fuss

In cooperation of this type the aspirants are in a way serving each other because the Master's work is accepted by them all as their own. And in being useful to a fellow aspirant in doing the Master's work, the aspirant is rendering a service to him as much as to the Master. In such service there can be no bossing because the aspirant is always conscious that it is the Master's work, which he has accepted as his own, that he is doing. He further knows that, as aspirants, they are all equal; and it is easy for him to cultivate the habit of serving in the spirit of utter humility. If service makes him proud, he might as well not have served. One of the most difficult things to learn is to render service without bossing, without making a fuss about it, and without any consciousness of high and low. In the world of spirituaity, humility counts at least as much as utility.

ఎటువంటి ఆర్భాటం లేకుండా సేవ చేయడం

ఈ రకమైన సహకారంతో సాధకులు పరస్పరం సేవ చేసుకోవాలి. ఎందుకంటే, గురువు పనిని తమదిగా వారందరూ అంగీకరింస్తారు కాబట్టి. సాధకుడు, గురువు పనిని చేయడంలో తోటి సాధకునికి ఉపయోగకరంగా ఉండడం కోసం, గురువుకు ఎంత సేవ చేస్తాడో, అతనికి (తోటి సాధకునికి) కూడా అంతే సేవ చేయాలి. అటువంటి సేవలో, అధికారాన్ని ప్రదర్శించడం అనేది ఉండదు. ఎందుకంటే, తనదిగా అంగీకరించి, తాను చేసే పని నిజానికి గురువుదే అని సాధకునికి ఎప్పుడూ ఎరుక ఉంటూనే ఉంటుంది కాబట్టి. అంతేకాకుండా, సాధకులుగా తామందరూ సమానమే అని అతనికి తెలుసును, మరియు పూర్తి నమ్రతాభావంతో సేవ చేసే అలవాటును పెంపొందిచుకోవడం కూడా అతనికి సులభమే అవుతుంది. సేవ గనుక అతణ్ణి గర్వపడేలా చేసేటట్లయితే, అతడు సేవకు పూనుకోకపోవడమే మంచిది. అధికారాన్ని ప్రదర్శించకుండా మరియు ఎటువంటి హడావుడి లేకుండా, అధికుడు మరియు అల్పుడు అనే స్పృహ లేకుండా సేవ చేయడం అనేది నేర్చుకోవలసిన అత్యంత క్లిష్టమైన విషయాలలో ఒకటి. ఆధ్యాత్మిక ప్రపంచంలో, ఒక విషయం "ఉపయోగకరంగా ఉండడం' ఎంత ముఖ్యమో, ఆ విషయం అణకువగా ఉండడం కనీసం అంతే ముఖ్యమైనదిగా లెక్కించబడుతుంది.

Para 364.2

Ideal of service

When the Master serves others, he does so not because he is attached to the work but in order to help, and also to set his disciples an example of selfless service. While serving others, he sees himself in them and thus experiences having served himself. In his unwaning blissful feeling of oneness, the Perfect Master knows himself to be at once the master of all and the servant of all. He therefore exemplifies the ideal of service in which there is no enslavement, either of the one who receives service or of the one who renders it. The aspirant can speedily realize the ideal of true service if he has before him the example of a Master. However, the spiritual preparation of the aspirant can never be termed complete unless he has learned the art of rendering service that gives not boredom but joy, that brings not enslavement but freedom, that does not set claims and counterclaims but springs from the spontaneity of free give-and-take, that is free from the burden of personal want, and that is sustained by the sense of ever-renewed fulfillment.

సేవ యొక్క ఆదర్శం

గురువు ఇతరులకు సేవ చేసేటప్పుడు, అతడు దానికి అలవాటుపడిపోయిన కారణంగా అలా చేయడు. ఇతరులకు సహాయం చేయడానికి మరియు తన శిష్యులకు నిస్వార్ధ సేవ చేయడంలో ఒక ఉదాహరణగా నిలువడానికి అలా చేస్తాడు. సద్గురువు, ఇతరులకు సేవ చేస్తున్నప్పుడు, వారిలో తనను తానే చూస్తాడు మరియు తనను తానే సేవించుకున్న అనుభవాన్ని పొందుతాడు. అతని 'ఏకత్వం యొక్క తరిగిపోని ఆనందానుభూతిలో' 'తాను అందరికీ ప్రభువునని మరియు తాను అందరికీ సేవకుడినని సద్గురువు ఏకకాలంలో, తెలుసుకుంటాడు. సేవను పొందే వ్యక్తి గాని, సేవ చేసే వ్యక్తి గాని 'బానిసత్వ భావనను అనుభూతి పొందకుండా ఉండే సేవ' అనే ఆదర్శానికి అతడు ఒక ఉదాహరణగా నిలుస్తాడు. గురువు యొక్క ఉదాహరణ అతని ఎదుట ఉన్నట్లయితే, సాధకుడు నిజమైన సేవ అనే ఆదర్శాన్ని వేగంగా గ్రహించగలడు. అయితే, సాధకుడు గనుక ఈ క్రింది లక్షణాలు గల సేవ అనే కళను నేర్చుకోకపోయినట్లయితే, అతని ఆధ్యాత్మిక సంసిద్ధత ఎప్పటికైనా సరే పూర్తయ్యిందని చెప్పలేము:

"'విసుగును కాకుండా ఆనందాన్ని, బానిసత్వాన్ని కాకుండా విముక్తిని, హక్కులను ప్రతి-హక్కులను నిర్దేశించేదిగా కాకుండా స్వేచ్ఛగా ఇచ్చి-పుచ్చుకొనే స్వతస్సిద్ధతనుండి ఉద్భవించినది, వ్యక్తిగత కోరిక అనే భారం లేనిది మరియు నిరంతరం పునరుద్ధరింపబడుతూ ఉండే సాఫల్యతా భావనతో కొనసాగేది అనే లక్షణాలు గల సేవ".

Qualifications of the Aspirant: Part IV

సాధకునికి ఉండవలసిన అర్హతలు: భాగం IV

Faith

Page_365

Para 365.1

Faith and its forms

One of the most important qualifications for the aspirant is faith. There are three kinds of faith: faith in oneself, faith in a Perfect Master, and faith in life. Faith is so indispensable to life that unless it is present in some degree, life itself would be impossible. It is because of faith that cooperative and social life becomes possible. It is faith in each other that facilitates a free give-and-take of love, a free sharing of work and its results. When life is burdened with unjustified fear of one another, it becomes cramped and restricted.

విశ్వాసం - దాని రూపాలు

సాధకునికి ఉండవలసిన అత్యంత ముఖ్యమైన అర్హతలలో విశ్వాసం ఒకటి. విశ్వాసం మూడు రకాలుగా ఉంటుంది:

1. ఒక వ్యక్తికి తనపై ఉండే విశ్వాసం
2. ఒక సద్గురువు యందుండే విశ్వాసం
3. జీవితంపై విశ్వాసం

జీవితంలో విశ్వాసం ఎంత అనివార్యమైనదంటే, ఎంతో కొంత స్థాయిలో జీవితంపై విశ్వాసం లేనట్లయితే, జీవితం అసాధ్యమే అవుతుంది. విశ్వాసం కారణంగానే సహకారంతో కూడిన మరియు సామాజిక పరమైన జీవితం సాధ్యం అవుతుంది. 'ప్రేమను స్వేచ్ఛగా ఇచ్చి పుచ్చుకోవడం, పనిని మరియు దాని ఫలితాలను స్వేచ్ఛగా పంచుకోవడం' అనేవి ఒకరి పట్ల ఒకరికి పరస్పరం ఉండే విశ్వాసం' కారణంగానే సులభతరం అవుతాయి. జీవితం గనుక, 'ఒకరి పట్ల ఒకరికి అకారణమైన భయం' అనే భారాన్ని మోసినట్లయితే, అది సంకుచితమైపోతుంది మరియు పరిమితమైపోతుంది.

Para 365.2

Faith and its counterpart

Children have a natural faith in their elders. They instinctively look to them for protection and help without requiring any letters of introduction. This quality of trusting others persists in later life unless a person is rudely shocked by others who, through self-interest, deceive and exploit him. So, though faith is natural to man, it grows and flourishes in a society where people are reliable, honest, and worthy of faith; and it fades in a hostile environment. Faith in one another becomes complete and steady when it finds its counterpart in those qualities that invite and confirm faith. Being worthy of the faith others place in one and having faith in others are two complementary virtues. They are the conditions for an unhampered flow and development of individual and collective life.

విశ్వాసం - దాని ప్రతిరూపం

పిల్లలకు తమ పెద్దల పట్ల ఒక సహజమైన విశ్వాసం ఉంటుంది. వారు, పరిచయ పత్రాల అవసరం లేకుండానే (తమను లాంఛనంగా పరిచయం చేసే లేఖలు), పెద్దల నుండి రక్షణను మరియు సహాయాన్ని సహజంగానే ఆశిస్తారు. ఇతరులను నమ్మే ఈ లక్షణం తరువాతి జీవితంలో కూడా కొనసాగుతుంది. అయితే, ఇతరులు తమ స్వప్రయోజనం కోసం సదరు వ్యక్తిని ద్రోహం చేసి, దోచుకొన్నప్పుడు మాత్రం ఆ వ్యక్తి దిగ్భ్రాంతికి గురవుతాడు. అప్పుడు ఆ విశ్వాసానికి విఘాతం ఏర్పడుతుంది. కనుక, విశ్వాసం ఉండడం మానవునికి సహజమే అయినప్పటికీ, ప్రజలు నమ్మదగిన వారు, నిజాయితీ గలవారు, మరియు విశ్వాసం ఉంచదగినవారుగా ఉండే సమాజంలో అది పెరుగుతుంది మరియు వర్ధిల్లుతుంది. అలాగే, ప్రతికూల వాతావరణంలో అది మసకబారుతుంది. విశ్వాసాన్ని స్వాగతించి, దానిని ధృవీకరించే లక్షణాలలో విశ్వాసం యొక్క ప్రతిరూపాన్ని కనుగొన్నప్పుడు, ఒకరికి మరొకరిపై ఉండే విశ్వాసం సంపూర్ణం అవుతుంది మరియు స్థిరమైనది అవుతుంది. 'ఒక వ్యక్తిపై ఇతరులు ఉంచే విశ్వాసానికి అర్హుడిగా ఉండడం' మరియు 'ఇతరులపై విశ్వాసం కలిగి ఉండడం' అనేవి రెండు పరిపూరక సుగుణాలు. 'వ్యక్తిపరమైన జీవితం మరియు సమిష్టి జీవితం' ఆటంకాలు లేకుండా ప్రవహించడానికి మరియు అభివృద్ధి చెందడానికి ఇవి రెండూ అవసరమైన పరిస్థితులు.

Page_366

Para 366.1

Importance of Faith in oneself

Unqualified and implicit faith in each other belongs to the world of ideals. In actual practice it exists only in special cases. Though it is very much to be desired, it cannot come unless the world is populated by persons who deserve unlimited faith. This condition requires a perfect development of the qualities of being reliable, stead-fast, and invariably helpful. But these qualities that foster mutual faith remain undeveloped unless one has supreme faith in oneself. If an individual has no faith in himself, he cannot develop those qualities that invite and foster faith from others. The confidence that you can remain loyal under all sorts of trying circumstances to your own perception of what is right is the very foundation of the superstructure of a reliable character.

ఒకనికి తనపై ఉండే విశ్వాసం యొక్క ప్రాముఖ్యత

'ఒకరి పట్ల మరొకరికి షరతులు లేని మరియు తిరుగులేని విశ్వాసం ఉండడం' అనేది ఆదర్శాల ప్రపంచంలో మాత్రమే సాధ్యం. వాస్తవ ఆచరణలో, ఇది కొన్ని ప్రత్యక సందర్భాలలో మాత్రమే కనబడుతుంది. ఇది ఎక్కువమంది కోరుకొనేదే అయినప్పటికీ, ప్రపంచమంతా అపరిమిత విశ్వాసం ఉన్న వ్యక్తులతో నిండి ఉంటే తప్ప, అది సాధ్యం కాదు. ఈ పరిస్థితిని సాధించాలంటే విశ్వసనీయమైన, స్థిరమైన, సదా సహాయకారిగా ఉండే లక్షణాలను అభివృద్ధి చేయడం అవసరం. అయితే, పరస్పర విశ్వాసాన్ని పెంపొందించే ఈ లక్షణాలు, ఒక వ్యక్తికి తనపై తనకు అత్యున్నత విశ్వాసం లేకపోయినట్లయితే, సాధ్యం కావు. ఒక వ్యక్తికి గనుక తనపై తనకు విశ్వాసం లేకపోయినట్లయితే, 'ఇతరులనుండి విశ్వాసాన్ని ఆహ్వానించే మరియు పెంపొందించే' లక్షణాలను

అతడు అభివృద్ధి చేసుకోలేడు. అన్ని రకాల ప్రతికూల పరిస్థితులలోనూ 'ఏది సరియైనది?' అనే విషయం మీద సొంత అవగాహనకు కట్టుబడి ఉండగలిగే నమ్మకం అనేది 'నమ్మదగిన వ్యక్తిత్వానికి' ఒక పునాది అవుతుంది.

Para 366.2

Secure basis of self-confidence

Unshakable faith in oneself is as rare as implicit faith in some other person. Few have developed it to the degree that ensures effective and constructive control of oneself. In most persons faith in oneself is always being challenged and undone by the constant experience of one's own frailties and failings, which often prove to be unyielding, even when one knows what is right. Self-confidence, which is thus in perpetual danger of being shattered, can be securely established only when the individual has before him the vision of a living example of Perfection, and has faith in it.

ఆత్మ-విశ్వాసం యొక్క పునాదిని భద్రపరచుకోవాలి (చెక్కుచెదరనివ్వకూడదు)

ఒకనికి మరొక వ్యక్తిపై అచంచలమైన విశ్వాసం ఎంత అరుదుగా ఉంటుందో, అలాగే ఒక వ్యక్తికి తనపై తనకు అచంచలమైన విశ్వాసం ఉండడం కూడా అంతే అరుదుగా ఉంటుంది. తనను తాను సమర్ధవంతగాను మరియు నిర్మాణాత్మకంగాను నియంత్రించుకునే స్థాయికి విశ్వాసాన్ని పెంపొందించుకునే వారు చాలా కొద్దిమంది మాత్రమే ఉంటారు. చాలా మంది వ్యక్తులలో, తనపై తనకున్న విశ్వాసం ఎల్లప్పుడూ సవాలు చేయబడుతూనే ఉంటుంది; తన బలహీనతలు, వైఫల్యాలు అనే నిరంతర అనుభవాల కారణంగా అటువంటి విశ్వాసం సన్నగిల్లిపోతూనే ఉంటుంది. అయితే, ఒప్పు అయినదేదో తెలిసినప్పటికీ కూడా, ఈ వైఫల్యాల అనుభవాలు తరచూ లొంగకుండా కొనసాగుతూనే ఉంటాయి. ఆ విధంగా, సంబంధిత వ్యక్తి తన ఎదుట 'పరిపూర్ణత యొక్క సజీవ ఉదాహరణను' చూడగలుగుతూ ఉన్నప్పుడే మరియు అతనికి దానిలో విశ్వాసం ఉన్నప్పుడే, నిరంతరం 'చెదరగొట్టబడే ప్రమాదంలో' ఉండే ఆత్మ-విశ్వాసాన్ని సుస్థిరంగా భద్రపరచుకోగలుగుతాడు.

Para 366.3

Faith in a Master

Faith in a Perfect Master becomes all-important because it nourishes and sustains faith in oneself and faith in life-in the very teeth of setbacks and failures, handicaps and difficulties, limitations and failings. Life, as a person knows it in himself, or in most of his fellow beings, may be narrow, twisted, and perverse; but life as he sees it in the Master is unlimited, pure, and untainted. In the Master, the aspirant sees his own ideal realized; the Master is what his own deeper self would rather be. He sees in the Master the reflection of the best in himself, which is yet to be but which he will surely one day attain. Faith in the Master therefore becomes the chief motive power for realizing the divinity that is latent in man.

గురువు యందు విశ్వాసం

'ఒకనికి సద్గురువు యందుండే విశ్వాసం' ఎదురు దెబ్బలు, ఓటములు, వైఫల్యాలు, ఇబ్బందులు, పరిమితులు మొదలగువాటి మధ్యలో చిక్కుకొని ఉంటూనే ఒకనికి తనమీద తనకుండే విశ్వాసాన్నీ మరియు జీవితం పట్ల ఉండే విశ్వాసాన్నీ పెంపొందిస్తుంది.

కనుక సద్గురువు యందుండే విశ్వాసం మరింత ప్రాధాన్యతను సంతరించుకుంటుంది. ఒక వ్యక్తి, తన జీవితాన్ని తాను అవగాహన చేసుకున్నంతవరకు, అలాగే తన తోటి జీవుల జీవితాలను అవగాహన చేసుకున్నంత వరకు, అట్టి జీవితాలు సంకుచితంగాను, వక్రంగాను మరియు విపరీతంగానూ అనిపించవచ్చును. అయితే, అతడు గురువులో చూసే జీవితం మాత్రం అపరిమితంగానూ, స్వచ్ఛంగాను మరియు నిష్కల్మషంగాను ఉంటుంది. గురువులో, సాధకుడు తన 'ఆశయ సాఫల్యతను' దర్శిస్తాడు. తన లోతైన నేను ఎలా ఉంటుందో, గురువు అలాగే ఉంటాడు. సాధకుడు, 'తాను ఇంకనూ పొందనటువంటిది, అయినప్పటికీ ఏదో ఒక రోజు తప్పక పొందితీరేది' అయిన ఉత్తమ ఫలితం యొక్క ప్రతిబింబాన్ని గురువులో చూస్తాడు. కనుక, గురువు యందు ఉండే విశ్వాసం మానవునిలో అంతర్లీనంగా దాగి ఉన్న దైవత్వాన్ని అనుభవపూర్వకంగా తెలుసుకోడానికి ప్రధాన చాలక శక్తి అవుతుంది.

Para 366.4

Faith and critical reasoning

(critical reasoning is the ability to think clearly and rationally understanding the logical connection between various ideas. In essence, critical reasoning requires candidates to find the reason behind everything.)

True faith is grounded in the deeper experiences of the spirit and the unerring deliverances of purified intuition. It is not to be regarded as the antithesis of critical reason but as the unfailing guide of critical reason. When critical reason is implemented by a deep and living faith based on pure intuition, its functioning becomes creative, fruitful, and significant instead of barren, ineffective, and meaningless. On the other hand, many forms of naive credulity cannot be broken through except by the fearless and free working of critical reason.

విశ్వాసం మరియు విమర్శనాత్మకమైన తర్కం

విశ్వాసం, జీవుని లోతైన అనుభవాలలోను మరియు స్వచ్ఛమైన అంతరాత్మ ప్రబోధం యొక్క దోషరహితమైన ప్రకటనములలోను వేళ్లూనుకొని ఉంటుంది. దీనిని విమర్శనాత్మకమైన తర్కానికి వ్యతిరేకమైనదిగా పరిగణించబడదు, పైగా విమర్శనాత్మకమైన తర్కానికి నిష్ఫలము కాని మార్గదర్శిగా ఇది పరిగణించబడుతుంది. విమర్శనాత్మకమైన తర్కం గనుక స్వచ్ఛమైన అంతరాత్మ ప్రబోధం మీద ఆధారపడిన లోతైన మరియు సజీవమైన విశ్వాసం చేత అమలుచేయబడినట్లయితే, దాని పనితీరు నిష్ఫలంగాను, అసమర్థమైనదిగాను, నిరర్థకమైనదిగాను ఉండడానికి బదులు సృజనాత్మకంగాను, ఫలవంతంగానూ మరియు ప్రాముఖ్యత గలదిగాను మారుతుంది. మరోప్రక్క, విమర్శనాత్మకమైన తర్కం నిర్భయంగాను మరియు స్వేచ్ఛాయుతంగాను పనిచేయడం వల్లనే తప్ప, గుడ్డిగా నమ్మే స్వభావం" యొక్క అనేక విశ్వాస రూపాలు విచ్ఛిన్నం కావు.

Page_367

Para 367.1

However, it remains true that critical reason can touch and inform only those kinds of faith that are not based upon pure intuition. True faith grounded in pure intuition always remains an imperative that cannot be ultimately reduced to the conclusions of rational intellect. It is not derived from the limited intellect but is more fundamental and primary, with the result that it cannot be silenced by any intellectual acrobatics. This does not mean, however, that faith need at any stage be blind, in the sense that it is not allowed to be examined by critical intellect. True faith is a form of sight and not of blindness

అయితే, స్వచ్ఛమైన 'ఆత్మ ప్రబోధం మీద ఆధారపడని విశ్వాస రూపాలను' మాత్రమే విమర్శనాత్మక తర్కం స్పృశించి, తెలియజేయగలదు అనేది నిజం. స్వచ్ఛమైన ఆత్మ ప్రబోధంలో వేళ్లూనుకొన్న నిజమైన విశ్వాసం ఎల్లప్పుడూ, అంతిమంగా హేతుబద్ధమైన మేధస్సు యొక్క తీర్మానాల స్థాయికి తగ్గించలేని ఒక అనివార్యమైన విషయంగానే కొనసాగుతుంది. నిజమైన విశ్వాసం అనేది పరిమిత మేధస్సు నుండి ఉద్భవించదు. అది మౌలికమైనది మరియు ప్రధానమైనది కూడా. దాని ఫలితంగా నిజమైన విశ్వాసాన్ని మేధోపరమైన ఎలాంటి కసరత్తుల ద్వారానూ అణచి ఉంచడం సాధ్యం కాదు. అయితే, దీని అర్థం, ఏ దశలోనైనా సరే విశ్వాసం గుడ్డిగా ఉండాలి అని కాదు, అనగా, విమర్శనాత్మకమైన మేధస్సు చేత విశ్వాసం పరీక్షింపబడకూడదు అని కూడా దీని భావం కాదు. నిజమైన విశ్వాసం అంధత్వం కాదు, అది దృష్టి యొక్క ఒక రూపమే.

Para 367.2

Credulity and doubt

The right of testing the Master through critical reasoning has always been conceded to the disciples. But if, after testing and being satisfied about the Perfection of the Master, a disciple shows any wavering of faith, it is a result of a deplorable deficiency in his sincerity of approach and integrity of purpose. As there is much uncritical and undeserved credulity given to claimants of spiritual wisdom, so there is much unjustified wavering of faith in spite of a convincing basis for it in one's own experience. Just as uncritical credulity is ultimately the result of the unconscious operation of many worldly wants, unjustified wavering of faith is also due to the unconcious operation of desires that run contrary to the effective manifestation of a rationalized faith. In the first case desire is the source of unwarranted belief, and in the second case desire is the source of unwarranted doubt. Cravings have a tendency to pervert the functioning of critical reason. An unwavering faith grounded in pure intuition can come only to a mind that is free from the pressure of diverse wants. True faith is therefore a matter of gradual growth. It grows in proportion to the success that the disciple attains in freeing his consciousness from diverse cravings.

సులభంగా నమ్మే గుణం (అతి విశ్వాసం) మరియు సందేహం

విమర్శనాత్మక తర్కం ద్వారా గురువును పరీక్షించే హక్కు శిష్యులకు ఎప్పుడూ దఖలుపరచబడుతుంది. అయితే, గురువు యొక్క పరిపూర్ణత గురించి పరీక్షించి సంతృప్తి చెందిన తరువాత, ఒక శిష్యుడు విశ్వాసంలో ఊగిసలాటను ప్రదర్శిస్తే, అది అతని ప్రయత్నం యొక్క చిత్తశుద్ధిలోనూ మరియు ఉద్దేశ్యం యొక్క నైతికతలోనూ దయనీయమైన లోపాన్ని సూచిస్తుంది. ఆధ్యాత్మిక జ్ఞానాన్ని పొందాలనుకొనేవారికి 'విమర్శించబడని మరియు అనర్హమైన అతి విశ్వాసం' ఎంతో ఎక్కువ స్థాయిలో ఉంటుంది. తన స్వీయ అనుభవంలో నమ్మకం కలిగించే రుజువులు ఉన్నప్పటికీ, అంతే ఎక్కువ స్థాయిలో, 'విశ్వాసంలో అన్యాయమైన

ఊగిసలాట' కూడా ఉంటుంది. 'విమర్శ చేయబడని అతి విశ్వాసం' అంతిమంగా, అనేక ప్రాపంచిక కోరికలు ఎరుకలేకుండా పనిచేయడం యొక్క ఫలితమే అవుతుంది. అలాగే, 'విశ్వాసం అన్యాయంగా ఊగిసలాడడం' కూడా హేతుబద్ధమైన విశ్వాసం ప్రభావశీలంగా వ్యక్తం కావడానికి విరుద్ధంగా 'ఎరుక లేకుండా నడిచే కోరికల పనితీరు' యొక్క ఫలితమే అవుతుంది. మొదటి సందర్భంలో, అసమంజసమైన నమ్మకానికి మూలం కోరికయే, మరియు రెండవ సందర్భంలో, అసమంజసమైన సందేహానికి మూలం కూడా కోరికయే. విమర్శనాత్మకమైన తర్కం యొక్క పనితీరుకు ఆటంకం కలిగించే వైఖరి కోరికలకు ఉంటుంది. విభిన్నమైన కోరికల ఒత్తిడి నుండి విముక్తి పొందిన ఒక మనస్సులోనే శుద్ధమైన అంతరాత్మ ప్రబోధంలో వేళ్లూనుకొని ఉన్న అచంచలమైన విశ్వాసం ఏర్పడుతుంది. కనుక, నిజమైన విశ్వాసం అనేది క్రమంగానే అభివృద్ధి చెందుతుంది. విభిన్న కోరికల నుండి శిష్యుడు తన చైతన్యాన్ని విముక్తి చేసుకోవడంలో పొందే విజయానికి అనుగుణంగా ఇది పెరుగుతుంది.

Para 367.3

Beliefs and opinions

Faith must be carefully distinguished from mere intellectual belief or opinion. When a person has a good opinion about someone, he is said to have a certain kind of faith in him. But this kind of opinion does not have that spiritual potency which belongs to a living faith in a Perfect Master. The beliefs and opinions of a person often constitute a very superficial layer of the human psyche. They do not have any integral relationship with the deeper forces of the psyche. They remain in one region of the mind without bringing about any radical changes in the core of personality, which determines the attitude toward life. People hold such beliefs just as they wear clothes, and in times of emergency they tend to change their clothes to suit their immediate purposes. In such cases, beliefs are unconsciously determined by other purposes; the purposes are not consciously determined by beliefs.

నమ్మకాలు మరియు అభిప్రాయాలు

విశ్వాసం అనేది, 'కేవలం మేధోపరమైన నమ్మకం లేదా అభిప్రాయం కంటే భిన్నమైనది' అని గుర్తించాలి. A అనే వ్యక్తికి B అనే వ్యక్తి గురించి మంచి అభిప్రాయం ఉన్నప్పుడు, A కి B మీద విశ్వాసం ఉంది అని అంటాం. ఈ రకమైన అభిప్రాయానికి, సద్గురువు యందుండే సజీవ విశ్వాసానికి ఉండే ఆధ్యాత్మిక శక్తి ఉండదు. ఒక వ్యక్తి యొక్క 'నమ్మకాలు మరియు అభిప్రాయాలూ' తరచుగా అతని 'మానవ మనస్తత్వం' యొక్క పైపొరయే అవుతాయి. వాటికి ('నమ్మకాలకు మరియు అభిప్రాయాలకు') మనస్తత్వం యొక్క లోతైన శక్తులతో ఎలాంటి సమగ్రమైన సంబంధం ఉండదు. ఈ నమ్మకాలు మరియు అభిప్రాయాలూ మనస్సులో ఒక ప్రాంతంలోనే ఉండిపోతాయి. కనుక, అవి 'జీవితం పట్ల దృక్పథాన్ని నిర్ణయించే' వ్యక్తిత్వం యొక్క ముఖ్యమైన కేంద్ర భాగంలో ఎలాంటి సమూలమైన మార్పునూ తీసుకు రాలేవు. ప్రజలు దుస్తులను ధరించినట్లే, అటువంటి నమ్మకాలకు అంటిపెట్టుకొని ఉంటారు. అయితే, ప్రజలు అత్యవసర సమయాలలో తమ తక్షణ ప్రయోజనాలకు అనుగుణంగా తమ దుస్తులను మార్చేస్తారు. అటువంటి పరిస్థితులలో, నమ్మకాలు ఎరుకలేకుండానే ఇతర ప్రయోజనాల చేత నిర్ణయింపబడతాయి; అంతేగాని ప్రయోజనాలే నమ్మకాలను ఎరుకతో నిర్ణయించవు.

Para 368.1

Living faith creatively dynamic

Living faith, on the other hand, has the most vital and integral relation with all the deeper forces and purposes of the psyche. It is not held superficially; nor does it hang, like mere intellectual beliefs, in the periphery of consciousness. On the contrary, living faith becomes a powerful factor that reconstructs the entire psyche; it is creatively dynamic. There is no thought unenlivened by it, no feeling unillumined by it, no purpose not recast by it. For the disciple such living faith in the Master becomes a supreme source of inspiration and unassailable self-confidence. It expresses itself primarily through the spirit of active reliance upon the Master and not merely through some opinion about him. Living faith is not a sort of certificate given by the disciple to the Master. It is an active attitude of confidence in the Master, expressing itself not only through implicit and trustful expectation of help from him but also through the spirit of self-surrender and dedication.

సజీవ విశ్వాసం సృజనాత్మకంగా క్రియాశీలమైనది (అవసరమైన మార్పులు చేసుకొంటూ ముందుకు సాగిపోయేది)

మరో వైపు సజీవ విశ్వాసం, మనస్తత్వం యొక్క లోతైన శక్తులతోనూ మరియు ప్రయోజనాలతోనూ అత్యంత కీలకమైన మరియు సమగ్రమైన సంబంధం కలిగి ఉంటుంది. అది (సజీవ విశ్వాసం) పైపైన ఉండేది కాదు; అలాగే కేవలం మేధోపరమైన నమ్మకాల వలె అది చైతన్యం అంచున వేళ్లాడుతూ ఉండదు; దానికి విరుద్ధంగా, సజీవ విశ్వాసం, యావత్ మనస్తత్వాన్నీ పునర్నిర్మించే ఒక శక్తివంతమైన కారకం అవుతుంది. అలా అది సృజనాత్మకంగా క్రియాశీలమైనది. విశ్వాసం వల్ల ఉత్తేజం పొందని ఆలోచన ఉండదు, దాని వల్ల ప్రకాశవంతం చేయబడని అనుభూతి ఉండదు, క్రొత్త రూపాన్ని సంతరించుకోని ప్రయోజనం ఉండదు. శిష్యునికి, గురువు యందుండే అటువంటి సజీవ విశ్వాసం 'స్ఫూర్తిని మరియు తిరుగులేని ఆత్మ-విశ్వాసాన్ని పొందడానికి' ఒక అత్యున్నత మూలం అవుతుంది. అది ప్రధానంగా, గురువు మీద చురుకుగా ఆధారపడే స్ఫూర్తి ద్వారా వ్యక్తమౌతుంది గాని, కేవలం గురువు మీద ఉండే ఏదైనా ఒక అభిప్రాయం ద్వారా కాదు. సజీవ విశ్వాసం అనేది శిష్యుడు గురువుకు ఇచ్చే ఒక యోగ్యతాపత్రం వంటిది కాదు. అది గురువు యందుండే భరోసా యొక్క చురుకైన దృక్పథం; అది అతనినుండి సూటిగాను మరియు నమ్మకంగాను సహాయాన్ని ఆశించడం మాత్రమే కాకుండా, స్వీయ-సమర్పణ భావం మరియు అంకితభావం ద్వారా కూడా తనను తాను వ్యక్తీకరించుకుంటుంది.

Para 368.2

Living faith born of experience

Such fruitful and living faith in the Master is always born of some deep experience that the Master imparts to the deserving disciple. It is fundamentally different from the beliefs people hold either through uncritical acceptance or superficial thinking. Mere intellectual beliefs for the most part have very little spiritual importance. The Master, therefore, is utterly unconcerned with whether the disciple believes in him or in someone else; and he is equally unconcerned with whether the disciple, at any moment, does or does not believe in him. If in some fortunate case the Master, through his

benign intervention, wins for himself the living faith of the disciple (as distinguished from mere belief), it is because he knows that the disciple will be helped through it.

సజీవ విశ్వాసం అనుభవం నుండి పుడుతుంది

గురువు యందు అటువంటి ఫలవంతమైన మరియు సజీవమైన విశ్వాసం ఎల్లప్పుడూ, అర్హత కలిగిన శిష్యునికి గురువు ప్రసాదించే ఏదేని ఒక లోతైన అనుభవం నుండి పుడుతుంది. అటువంటి సజీవ విశ్వాసం, ప్రజలు 'విమర్శ చేయకుండానే అంగీకరించడం' ద్వారా లేదా పైపైన ఆలోచించడం ద్వారా ఏర్పడిన నమ్మకాలకు భిన్నమైనది. చాలావరకు, కేవలం మేధోపరమైన నమ్మకాలలో ఆధ్యాత్మిక ప్రాముఖ్యత చాలా తక్కువగానే ఉంటుంది. అందువల్ల, శిష్యుడు తనను నమ్ముతున్నాడా? లేదా వేరొక వ్యక్తిని నమ్ముతున్నాడా? అనే విషయం గురించి గురువు అస్సలు పట్టించుకోడు; ఏ క్షణంలోనైనా, శిష్యుడు తనను నమ్ముతున్నాడా? లేదా? అనే విషయం గురించి కూడా గురువు పట్టించుకోడు. ఏదైనా ఒక సందర్భంలో, అదృష్టవశాత్తు, గురువు తన నిరపాయకరమైన జోక్యం ద్వారా, శిష్యుని సజీవ విశ్వాసాన్ని (కేవలం నమ్మకం కంటే భిన్నమైన) గెలుచుకుంటాడు. దానర్థం, తద్వారా శిష్యునికి సహాయం జరుగుతుందని గురువుకు తెలుసును అని.

Page_369

Para 369.1

Testing the disciple

Just as the disciple is testing the Master's capacity to guide him, the Master in turn is testing the disciple's integrity of purpose. The Master is unconcerned whether the disciple doubts him or has faith in him. What he tests is whether the disciple is or is not sincere and wholehearted in his spiritual search and pursuit. The Perfect Master is not at all interested in giving proof of his own divinity to the disciple, except when he feels that such proof is likely to be unfailingly useful and unavoidably necessary for the spiritual benefit of one who has surrendered himself to him.

శిష్యుణ్ణి పరీక్షించడం

శిష్యుడు, తనకు మార్గనిర్దేశం చేసే సామర్థ్యం గురువుకు ఉందా, లేదా అని పరీక్షించినట్టే, గురువు కూడా తన వైపు నుండి, శిష్యునికి లక్ష్యం పట్ల చిత్తశుద్ధి ఉందో, లేదో పరీక్షిస్తాడు. శిష్యునికి తన యందు విశ్వాసం ఉందా? లేదా సందేహిస్తున్నాడా? అనే విషయాన్ని గురువు పట్టించుకోడు. గురువు పరీక్షించేది, శిష్యుని ఆధ్యాత్మిక అన్వేషణలోను మరియు కృషిలోను చిత్తశుద్ధి మరియు నిండు హృదయం ఉన్నాయా? లేవా? అనేది మాత్రమే. తనకు సర్వార్పణ చేసుకున్న వ్యక్తి యొక్క ఆధ్యాత్మిక ప్రయోజనం కోసం అటువంటి రుజువు, తిరుగులేకుండా ఉపయోగపడుతుందని మరియు అనివార్యంగా అవసరం అని సద్గురువు భావించినప్పుడు తప్ప, సద్గురువు తన దివ్యత్వం గురించిన రుజువును తన శిష్యునికి ఇవ్వడానికి ఆసక్తి చూపడు.

Maya: Part I

మాయ: భాగం I

False Values

అసత్యపు విలువలు

Page_370

Para 370.1

Importance of understanding Maya

Everyone wants to know and realize the Truth, but Truth cannot be known and realized as Truth unless ignorance is known and realized as being ignorance. Hence arises the importance of understanding Maya, or the principle of Ignorance. People read and hear much about Maya, but few understand what it really is. It is not enough to have a superficial understanding of Maya; it is necessary that Maya should be understood as it is, in its reality. To understand Maya, or the principle of Ignorance, is to know half of the Truth of the universe. Ignorance in all its forms must disappear if the soul is to be established in the state of knowledge.

మాయను అర్థం చేసుకోవడం యొక్క ప్రాముఖ్యత

సత్యాన్ని తెలుసుకొని, అనుభవపూర్వకంగా పొందాలని ప్రతి ఒక్కరూ కోరుకుంటారు. అయితే, 'అజ్ఞానం' అజ్ఞానమని తెలుసుకొని, అనుభవపూర్వకంగా గ్రహిస్తేగాని, సత్యాన్ని తెలుసుకోవడం, అనుభవపూర్వకంగా పొందడం సాధ్యం కాదు. అందువల్ల, 'మాయను లేదా అజ్ఞాన సూత్రాన్ని అర్థం చేసుకోవడం' అనేది ప్రాధాన్యతను సంతరించుకొంటుంది. ప్రజలు మాయ గురించి ఎక్కువగా చదువుతారు మరియు వింటారు కూడా; కాని మాయ అంటే నిజంగా ఏమిటో కొద్ది మంది మాత్రమే అర్థం చేసుకొంటారు. మాయ గురించి పైపైన అర్థం చేసుకొంటే సరిపోదు. మాయను 'ఉన్నదున్నట్టుగా, అనగా దాని వాస్తవ కోణంలో' అర్థం చేసుకోవాలి. మాయను లేదా అజ్ఞాన సూత్రాన్ని అర్థం చేసుకొంటే, ఈ విశ్వం గురించిన సత్యాన్ని సగం అర్థం చేసుకున్నట్టే. ఆత్మ గనుక జ్ఞాన స్థితిలో ఆవిష్కరింపబడాలి అంటే, అజ్ఞానం—దాని రూపాలన్నింటితో సహా – అదృశ్యం కావాలి.

Para 370.2

Essence of falsehood

Therefore it is imperatively necessary for humanity to know what is false, to know it to be false, and to get rid of the false by knowing it to be false. What is the essential nature of falsehood? If the true is known as being true or if the false is known as being false, there is no falsehood but only a form of knowledge. Falsehood consists in taking the true as being false or the false as being true, that is, in considering something to be other than what in itself it really is. Falsehood is an error in judging the nature of things.

అబద్ధం యొక్క సారాంశం

కనుక, 'అబద్ధమేదో తెలుసుకోవడం, అది అబద్ధమే అని తెలుసుకోవడం, అలా దానిని అబద్ధంగా తెలుసుకొన్న తరువాత దానిని వదిలించుకోవడం', మానవాళికి తప్పనిసరి అవుతుంది. అబద్ధం యొక్క ప్రధానమైన స్వభావం ఏమిటి? 'సత్యం' సత్యంగా తెలిసినా లేదా 'అబద్ధం' అబద్ధంగా తెలిసినా, ఇక ఉండేదల్లా అబద్ధం కాదు, జ్ఞానం యొక్క ఒక రూపమే. అబద్ధంలో ఉండేది ఏమిటంటే, సత్యాన్ని అబద్ధంగాను లేదా అబద్ధాన్ని సత్యంగాను తీసుకోవడమే. అనగా, ఒక విషయాన్ని, అది స్వయంగా ఏదై ఉన్నదో, అది కాకుండా అన్యమైనదిగా పరిగణించడం. అబద్ధం అనేది విషయాల స్వభావాన్ని అంచనా వేయడంలోని ఒక దోషం.

Page_371

Para 371.1

Two kinds of knowledge

Broadly speaking there are two kinds of knowledge: purely intellectual judgments about the facts of existence; and judgments of valuation, which imply the appreciation of the worth or importance of things. Purely intellectual judgments or beliefs derive their importance from being related to values in some way. Divorced from values, they have very meager importance in themselves. For example, no one takes much interest in counting exactly the number of leaves on a particular tree, although from the purely theoretical point of view such information would be a form of knowledge. Such information or knowledge is treated as unimportant because it is not vitally connected with other values. Intellectual knowledge becomes important when it enables man to realize certain values by giving him control over the means to their realization or when it enters into valuation itself as an important factor, modifying or in some other way affecting the accepted values.

రెండు రకాల జ్ఞానం

స్థూలంగా చెప్పాలంటే, జ్ఞానంలో రెండు రకాలున్నాయి: 1. అస్తిత్వం యొక్క వాస్తవాల గురించి పూర్తిగా మేధోపరమైన అంచనాలు; మరియు 2. విషయాల విలువ లేదా ప్రాముఖ్యతను గుర్తించగలిగే మదింపుకు సంబంధించినది. పూర్తిగా మేధోపరమైన అంచనాలు లేదా నమ్మకాలు ఏదో ఒక విధంగా విలువలకు సంబంధించి ఉండడం వలన ప్రాముఖ్యతను సంతరించుకుంటాయి. అలా కాకుండా, వాటికి విలువలతో సంబంధం తెగిపోయినట్లయితే, 'కేవలం అంచనాలుగా లేదా నమ్మకాలుగా' అవి చాలా అల్పమైన ప్రాముఖ్యతను మాత్రమే కలిగి ఉంటాయి. ఉదాహరణకు, ఏదేని ఒక చెట్టుకున్న ఆకుల సంఖ్యను కచ్చితంగా లెక్కించడం – పూర్తిగా సైద్ధాంతిక దృక్పథం నుండి అటువంటి సమాచారం జ్ఞానం యొక్క ఒక రూపమే అయినప్పటికీ కూడా, అలా లెక్కించడానికి ఎవరూ పెద్దగా ఆసక్తి చూపరు. అటువంటి సమాచారం లేదా జ్ఞానం ఎటువంటి ప్రాముఖ్యత లేనిదిగా పరిగణింపబడుతుంది. ఎందుకంటే, దానికి ఇతర విలువలు వేటితోనూ కీలకమైన సంబంధం ఉండదు కాబట్టి. కొన్ని నిర్దిష్టమైన విలువలను పొందడానికి మానవునికి వీలు కల్పించినప్పుడు, మేధోపరమైన జ్ఞానం ప్రాముఖ్యతను సంతరించుకొంటుంది. ఆ విలువలను పొందడంలో దోహదపడిన మాధ్యమాల మీద నియంత్రణను సమకూర్చుకోవడం ద్వారా

ఆ వీలు కల్పించబడుతుంది; లేదా విలువలను అంచనావేసే ప్రక్రియలోనే ఒక ముఖ్యమైన కారకంగా ప్రవేశించి, అప్పటికే అంగీకరింపబడిన 'విలువలను సవరించడం ద్వారా గాని లేదా ఏదో ఒక విధంగా ప్రభావితం చేయడం ద్వారా గాని' ఆ వీలు కల్పించబడుతుంది.

Para 371.2

Mistakes in valuation

Just as there are two kinds of judgment, there are two kinds of falsehood: mistakes in accepting as facts those things that are not facts and mistakes in valuation. Mistakes in valuation can be committed in the following ways: (1) in taking a important that which is unimportant, (2) in taking as unimportant that which is important, or (3) in giving to a thing an importance other than the importance it really has. All these falsehoods are creations of Maya. Although Maya includes all falsehoods from the spiritual point of view, there are some falsehoods that count and some falsehoods that do not count very much. If a person takes a throne to be higher than it is, it would be a falsehood, but one that does not matter very much. On the other hand, if a person regards the throne as the be-all and the end-all of his life, that would be a falsehood which substantially affects the course and significance of his life. On the whole, mistakes in valuation are far more effective in misguiding, perverting, and limiting life than mistakes in purely intellectual judgments about certain objective facts.

అంచనా వేయడంలో సంభవించే పొరపాట్లు

అంచనా వేసే ప్రక్రియలో రెండు రకాలు ఉన్నట్టే, అబద్ధం కూడా రెండు రకాలుగా ఉంటుంది: వాస్తవాలు కాని విషయాలను వాస్తవాలుగా అంగీకరించడంలో చేసే పొరపాట్లు మరియు అంచనా వేయడంలో చేసే పొరపాట్లు. అంచనా వేయడంలో పొరపాట్లను ఈ క్రింది మార్గాలలో చేయవచ్చును: (1) ఎటువంటి ప్రాముఖ్యత లేని విషయాన్ని ముఖ్యమైనదిగా పరిగణించడం (2) ముఖ్యమైన విషయాన్ని ఎటువంటి ప్రాముఖ్యత లేని విషయంగా పరిగణించడం లేదా (3) ఒక విషయానికి నిజంగా ఉన్న ప్రాముఖ్యతను కాకుండా దానికి మించిన ప్రాముఖ్యతను ఇవ్వడం. ఈ అబద్ధాలన్నీ మాయచేత సృష్టింపబడినవే. ఆధ్యాత్మిక దృష్టికోణం నుండి చూసినప్పుడు, మాయ అన్ని అబద్ధాలను తనలో ఇముడ్చుకున్నప్పటికీ, కొన్ని అబద్ధాలు లెక్కలోకి తీసుకోబడతాయి, మరి కొన్ని లెక్కలోకి తీసుకోబడవు. ఒక వ్యక్తి గనుక ఒక సింహాసనం యొక్క గొప్పదనాన్ని దాని వాస్తవిక విలువకంటే ఎక్కువైనదిగా తీసుకొంటే, అది అబద్ధమే అవుతుంది. కాని, అది పెద్దగా లెక్కలోకి తీసుకోవలసిన అబద్ధం కాదు. మరో వైపు, ఒక వ్యక్తి గనుక సింహాసనాన్ని తన జీవితం యొక్క పరమావధి అని భావిస్తే, అది అతని జీవిత గమనాన్ని మరియు ప్రాముఖ్యతను గణనీయంగా ప్రభావితం చేసే ఒక అబద్ధమే అవుతుంది. మొత్తం మీద, కొన్ని నిర్దిష్టమైన వస్తుసంబంధమైన వాస్తవాలకు సంబంధించిన 'పూర్తిగా మేధోపరమైన అంచనాలలో' దొర్లే పొరపాట్ల కంటే, విషయాలను అంచనా వేయడంలోని పొరపాట్లే 'తప్పుదారి పట్టించడంలోను, వక్రీకరించడంలోను మరియు జీవితాన్ని పరిమితం చేయడంలోను' చాలా సమర్ధవంతంగా ఉంటాయి.

Para 371.3

Mistakes in valuation arise owing to the influence of subjective desires or wants. True values are values that belong to things in their own right. They are intrinsic; and because they are intrinsic, they are absolute and permanent and are not liable to change from time to time or from person to person. False values are derived from desires or wants. They are dependent upon subjective factors; and being dependent upon subjective factors, they are relative and impermanent, and are liable to change from time to time and from person to person.

అంచనా వేయడంలోని పొరపాట్లు, కర్తృసంబంధమైన కోరికల ప్రభావం కారణంగా తలెత్తుతాయి. 'నిజమైన విలువలు' అనేవి విషయాలకు సొంతంగా ఉన్న హక్కుకు సంబంధించినవి. అవి (నిజమైన విలువలు) అంతర్గతమైనవి. అవి అలా అంతర్గతమైనవి కాబట్టి, అవి పరిపూర్ణంగాను మరియు శాశ్వతంగానూ ఉంటాయి. అంతేకాకుండా, అవి కాలాన్ని బట్టి, వ్యక్తిని బట్టి మార్పుకు గురికావు. అబద్ధపు విలువలు కోరికలనుండి ఉత్పన్నమౌతాయి. అవి (అబద్ధపు విలువలు) కర్తృత్వ కారకాల మీద ఆధారపడి ఉంటాయి; అవి సాపేక్షమైనవి మరియు ఆశాశ్వతమైనవి, మరియు అవి కాలాన్ని బట్టి, వ్యక్తిని బట్టి మార్పుకు గురవుతూ ఉంటాయి.

Page_372

Para 372.1

Examples of relative values

For example, an individual who is very thirsty and is in a desert like the Sahara thinks that nothing is more precious than water; while someone who has at hand an abundance of water and who is not very thirsty does not attach the same importance to it. In the same way, a person who is hungry considers food very important, but the individual who has had a full dinner does not even think of food until he is hungry again. The same thing applies to other lusts and longings, which project imaginary and relative values onto those objects that will fulfill those lusts and longings.

సాపేక్ష విలువలకు ఉదాహరణలు(మారిపోతూ ఉండే విలువలు)

ఉదాహరణకు, తీవ్రమైన దాహంతో సహారా ఎడారి వంటి ప్రాంతంలో ఉన్న ఒక వ్యక్తి 'నీరు కంటే విలువైనది ఈ ప్రపంచంలో మరేదీ లేదు' అని భావిస్తాడు. అయితే, సమృద్ధిగా నీరు అందుబాటులో ఉన్న మరొక వ్యక్తి, మరియు దాహంతో బాధపడని ఒక వ్యక్తి నీటికి అదే ప్రాధాన్యతను ఇవ్వరు. అదే విధంగా, ఆకలితో అలమటించే ఒక వ్యక్తి ఆహారాన్ని చాలా ముఖ్యమైనదిగా భావిస్తాడు. కాని, పూర్తి విందును ఆరగించిన వ్యక్తి, అతనిని తిరిగి ఆకలి వేధించే వరకు, ఆహారం గురించి అసలు ఆలోచించడు. ఇతర గాఢమైన కోరికలకు, తపనలకు కూడా ఇదే వర్తిస్తుంది; ఈ గాఢమైన కోరికలు మరియు తపనలు తమను నెరవేర్చే వస్తువులకు ఊహాత్మకమైన మరియు సాపేక్షమైన విలువలను ఆపాదిస్తాయి.

Para 372.2

False values derivative and relative

The value of sense objects is great or small according to the intensity or urgency with which they are desired. If these lusts and longings increase, the corresponding objects assume greater importance. If

they subside in their intensity or urgency, the objects also lose much of their importance. If the lusts and longings appear intermittently, those objects retain possible value when the lusts and longings are latent and actual value when they are manifested. These are all false values because they are not inherent in the objects themselves. When in the light of true knowledge all the lusts and longings disappear completely, objects vested with importance through the working of these lusts and longings immediately lose all their borrowed importance and appear meaningless.

అబద్ధపు విలువలు ఉత్పాదితమైనవి (మూలం నుండి కాకుండా, రెండవ స్థాయిలో ఉత్పన్నమైనవి) మరియు సాపేక్షమైనవి

ఇంద్రియాల ద్వారా ఆస్వాదింపబడే వస్తువుల విలువ 'ఎంత ఘనమైనది? లేదా ఎంత అల్పమైనది?' అనేది ఆ వస్తువులు ఎంత తీవ్రంగా కోరబడ్డాయి అనే దానికి లేదా ఆ వస్తువుల అత్యవసరతకు అనుగుణంగా ఉంటుంది. ఈ తీవ్ర వాంఛలు మరియు తపనలు పెరిగినట్లయితే, సంబంధిత వస్తువులు మరింత ఎక్కువ ప్రాముఖ్యతను సంతరించుకుంటాయి. వాటి తీవ్రత లేదా అత్యవసరత తగ్గినట్లయితే, ఆ వస్తువులు కూడా వాటి ప్రాధాన్యతను చాలావరకు కోల్పోతాయి. ఈ తీవ్ర వాంచలు మరియు తపనలు అడపాదడపా(అప్పుడప్పుడు) మాత్రమే కనిపించినట్లయితే, సంబంధిత వస్తువుల పట్ల కోరికలు అంతర్లీనంగా దాగి ఉన్నప్పుడు, వస్తువుల విలువ కూడా తగ్గుతూ ఉంటుంది; అలా కాకుండా ఆ కోరికలు వ్యక్తమైనట్లయితే, సంబంధిత వస్తువుల విలువ కూడా వాస్తవిక రూపం దాలుస్తుంది (పెరుగుతుంది). ఇవన్నీ అబద్ధపు విలువలే. ఎందుకంటే, అవి వస్తువులలో స్వాభావికంగా ఉండేవి కాదు. నిజమైన జ్ఞానం యొక్క వెలుగులో అన్ని వాంఛలు మరియు తపనలు పూర్తిగా అదృశ్యమైనప్పుడు, ఈ "కోరికలు పనిచేయడం కారణంగా ప్రాముఖ్యతను సంతరించుకున్న వస్తువులు" వెంటనే, అరువు తెచ్చుకొన్న తమ ప్రాముఖ్యతను కోల్పోయి నిరర్థకమైనవిగా కనిపిస్తాయి.

Para 372.3

Emptiness of sense objects

Just as a coin that is not in current use is treated as false, though it has a kind of existence, the objects of lusts and longings when seen in their emptiness are treated as false, though these objects might continue to have some kind of recognition. They all exist, and they may be known and seen; but they no longer mean the same thing. They hold false promise of fulfillment to an imagination perverted by lusts and longings; yet to tranquil and steady perception, they are seen to have no importance when they are considered as separate from the soul.

ఇంద్రియాల ద్వారా ఆస్వాదింపబడే వస్తువుల డొల్లతనం

ప్రస్తుతం చెలామణిలో లేని నాణెం, దానికి కూడా ఒక విధమైన అస్తిత్వం ఉన్నప్పటికీ, అది ఒక అబద్ధపు నాణెంగా ఎలా అయితే పరిగణింపబడుతుందో, అలాగే వాంఛలకు మరియు తపనలకు సంబంధించిన వస్తువులు కూడా, వాటికి కూడా ఏదో ఒక రకమైన గుర్తింపు ఉన్నప్పటికీ, వాటి డొల్లతనం దృష్ట్యా చూసినప్పుడు అవి అబద్ధమైనవిగానే పరిగణింపబడాలి. అవన్నీ అస్తిత్వం కలిగి ఉంటాయి, వాటిని తెలుకోవచ్చును మరియు గుర్తింపవచ్చును కూడా; అయినప్పటికీ అవి ఇకపై అదే విలువను కలిగి ఉండవు. ఈ వస్తువులు, 'తీవ్రమైన వాంఛల చేత మరియు తపనల చేత వక్రీకరింపబడిన ఊహను' నెరవేరుస్తామనే తప్పుడు

ఆశను కల్పిస్తాయి; అయినప్పటికీ, వాటిని (వాంచలను) ఆత్మ నుండి వేరుగా పరిగణించినప్పుడు, ప్రశాంతమైన మరియు స్థిరమైన అవగాహనకు అవి ప్రాముఖ్యత లేనివిగానే కనిపిస్తాయి.

Page_373

Para 373.1

Taking as important the unimportant

When a loved one dies, there is sorrow and loneliness; but this sense of loss is rooted in attachment to the form independently of the soul. It is the form that has vanished, not the soul. The soul is not dead; in its true nature it has not even gone away, or it is everywhere. Nonetheless, through attachment to the body, the form was considered important. All longings, desires, emotions, and thoughts were centered upon the form; and when through death the form disappears, there is a vacuum, which expresses itself through missing the departed one.

ఎటువంటి ప్రాముఖ్యత లేని విషయాన్ని ముఖ్యమైన విషయంగా ఎంచడం

ప్రేమించినవాడు మరణించినప్పుడు, సహజంగానే దుఃఖం మరియు ఒంటరితనం వేధిస్తాయి; కానీ నష్టపోయామనే ఈ భావన, ఆత్మతో సంబంధం లేకుండా రూపాన్ని అంటిపెట్టుకోవడంలో పాతుకుపోయి ఉంటుంది. నిజానికి, అదృశ్యమైపోయినది ఆత్మ కాదు, రూపం మాత్రమే. ఆత్మ మరణించదు. దాని నిజ స్వభావంలో, అది ఎక్కడికీ పోలేదు కూడా లేదా అది ప్రతి చోట ఉంటుంది కూడా. అయినప్పటికీ, శరీరాన్ని అంటిపెట్టుకొని ఉండడం ద్వారా, శరీరం ముఖ్యమైనదిగా భావింపబడుతుంది. అన్ని వాంఛలు, కోరికలు, భావోద్వేగాలు, మరియు ఆలోచనలు రూపం మీదనే కేంద్రీకృతమై ఉంటాయి; మరణం ద్వారా రూపం అదృశ్యమవ్వగానే, ఒక శూన్యం ఏర్పడుతుంది. 'మరణించిన వ్యక్తిని కొల్పాయామనే భావన రూపంలో' ఇది (శూన్యం) వ్యక్తమౌతుంది.

Para 373.2

If the form as such had not come to be surcharged with false importance, there would be no sorrow in missing the one who has passed away. The feeling of loneliness, the lingering memory of the beloved, the longing that he or she should still be present, the tears of bereavement, and the sighs of separation-they are all due to false valuation, the working of Maya. When an unimportant thing is regarded as important, we have one principal manifestation of the working of Maya. From the spiritual point of view it is a form of ignorance.

రూపం మీద గనుక అబద్ధపు ప్రాముఖ్యత అనే అదనపు భారాన్ని మోపకపోయినట్లయితే, గతించినవానిని కోల్పోవడంలో దుఃఖం ఉండదు. ఒంటరితనం అనే భావన, సుదీర్ఘకాలం పాటు విడువకుండా కొనసాగే ప్రియతముని జ్ఞాపకాలు, మరణించిన వ్యక్తి—పురుషుడైనా గాని లేదా స్త్రీ అయినా గాని —— ఇంకనూ ఉండాల్సింది అనే తీవ్రమైన కోరిక, మరణం వలన వచ్చే కన్నీళ్లు మరియు వేర్పాటు వలన కలిగే నిట్టూర్పులు –ఇవన్నీ కూడా అబద్ధపు అంచనా లేదా మాయ పనిచేయడం వలన ఏర్పడే పర్యవసానాలే. ఎటువంటి ప్రాముఖ్యత లేని ఒక విషయం ముఖ్యమైనదిగా పరిగణింపబడినప్పుడు, మాయ పనిచేయడం వలన ఏర్పడే ఒక

ప్రధానమైన వ్యక్తీకరణను మనం గమనించవచ్చును. ఆధ్యాత్మిక దృష్టి కోణం నుండి చూసినప్పుడు, దీనిని అజ్ఞానం యొక్క ఒక రూపంగా చెప్పవచ్చును.

Para 373.3

Taking as unimportant the important

On the other hand, the working of Maya also expresses itself by making an important thing look unimportant. In reality, the only thing that has importance is God; but very few persons are really interested in God for His own sake. If the worldly-minded turn to God at all, it is mostly for their own selfish and mundane purposes. They seek the gratification of their own desires, hopes, and even revenges through the intervention of the God of their imagination. They do not seek God as Truth. They long for all things except the only Truth, which they regard as unimportant. This again is the blinding of vision caused by the working of Maya. People pursue their happiness through everything except God, who is the only unfailing source of abiding joy.

ప్రాముఖ్యత గల విషయాన్ని ప్రాముఖ్యతలేని విషయంగా పరిగణించడం

మరో వైపు, ఒక ముఖ్యమైన విషయాన్ని ఎటువంటి ప్రాముఖ్యత లేని విషయంగా చూపించడం ద్వారా మాయ యొక్క పనితీరు తనను తాను వ్యక్తీకరించుకుంటుంది. నిజానికి, ప్రాముఖ్యత కలిగిన ఒకే ఒక్క విషయం భగవంతుడు మాత్రమే. కాని, కేవలం 'భగవంతుని కోసమే భగవంతుని యందు అనురక్తి గలవారు' చాలా తక్కువ మంది మాత్రమే ఉంటారు. ప్రాపంచిక జనులు గనుక, ఒకవేళ భగవంతుని ఆశ్రయిస్తే, అది తమ స్వార్ధపూరితమైన, ప్రాపంచికమైన కోరికలకు సంబంధించే అయి ఉంటుంది. తాము ఊహించుకుంటున్న భగవంతుడి జోక్యంతో తమ కోరికలను, ఆశలను, ప్రతీకారాలను సైతం తీర్చుకోవాలని వారు కోరుకుంటారు. భగవంతుణ్ణి 'సత్యముగా' వారు కోరుకోరు. ఏకైక సత్యమైన భగవంతుణ్ణి వారు ప్రాముఖ్యత లేని విషయంగా పరిగణిస్తారు కాబట్టి, వారు దానిని తప్ప, మిగిలిన అన్నింటినీ కోరుకొంటారు. మాయ పనిచేయడం కారణంగా ఏర్పడిన అంధత్వమే దీనికి కారణం. శాశ్వత ఆనందానికి తరగని ఏకైక మూలం భగవంతుడే. కాని, అటువంటి భగవంతుడి ద్వారా కాకుండా, మిగిలిన అన్నింటి ద్వారా ప్రజలు శాశ్వత ఆనందాన్ని అన్వేషిస్తారు.

Para 373.4

Wrong importance

The working of Maya also expresses itself by making the mind give to a thing an importance other than the importance it really has. This happens when rituals, ceremonies, and other external religious practices are considered to be ends in themselves. They have their own value as means to an end, as vehicles of life, as mediums of expression; but as soon as they assume claims in their own right, they are being given an importance other than that which belongs to them. When they are considered important in themselves, they bind life instead of serving the purpose of expressing it. When the inessential is allowed to predominate over the essential by giving it wrong importance, one has the third principal form of ignorance concerning valuation. This again is the working of Maya.

తప్పుడు ప్రాముఖ్యత

ఒక విషయానికి వాస్తవంగా ఉన్న ప్రాముఖ్యత కంటే, ఎక్కువ ప్రాముఖ్యతను మనస్సు చేత ఆపాదింప చేయడం ద్వారా కూడా మాయ యొక్క పనితీరు తనను తాను వ్యక్తీకరించుకుంటుంది. ఆచారాలు, తంతులు మరియు బాహ్యమైన ఇతర మత సంప్రదాయాలనే గమ్యంగా పరిగణించిప్పుడు ఇది సంభవిస్తుంది. గమ్యాన్ని చేర్చే మాధ్యమాలుగా, జీవిత వాహకాలుగా, వ్యక్తీకరణ మాధ్యమాలుగా వాటి విలువ వాటికి (కర్మకాండకు) ఉంది. అయితే వాటికి సొంతంగా విలువ కలవిగా (మాధ్యమాలుగా కాకుండా) ప్రాముఖ్యతను ఆపాదించిన వెంటనే, వాస్తవానికి వాటికున్న ప్రాముఖ్యత కంటే ఎక్కువ ప్రాముఖ్యతను వాటికి కట్టబెట్టినట్టు అవుతుంది. వాటిని సొంతంగా విలువ కలవిగా పరిగణింపబడినప్పుడు, అవి జీవితాన్ని వ్యక్తం చేయడానికి బదులు, జీవితాన్ని బంధిస్తాయి. అప్రధానమైన విషయానికి తప్పుడు ప్రాముఖ్యతను కట్టబెట్టడం ద్వారా దానిని ప్రధానమైన విషయం మీద ఆధిపత్యం చెలాయించేలా అనుమతించడం అనేది అంచనాకు సంబంధించిన మూడవ ప్రధాన అజ్ఞాన రూపం అవుతుంది. ఇది కూడా మాయ పనిచేయడం కారణంగానే ఏర్పడుతుంది.

Maya: Part II

మాయ: భాగం II

False Beliefs

అసత్యపు నమ్మకాలు

Page_375

Para 375.1

Shackles of Maya

The shackles that hold the soul in spiritual bondage consist chiefly of wrong values or falsehoods concerning valuation. Some falsehoods, in the nature of wrong beliefs, also play an important part in holding the soul in spiritual bondage. False belief implement false values, and they in turn gather strength from the false values in which the soul has been hung up. All false beliefs are as much creations of Maya as are false values, and they are used by Maya to keep the soul still in ignorance in its clutches.

మాయ యొక్క సంకెళ్ళు

ఆత్మను ఆధ్యాత్మిక బంధనాలలో కట్టి పడేసే సంకెళ్ళు ప్రధానంగా అంచనాకు సంబంధించిన తప్పుడు విలువలు లేదా అబద్ధాలే. తప్పుడు నమ్మకాల స్వభావంలో ఉండే కొన్ని అబద్ధాలు, ఆత్మను ఆధ్యాత్మిక బంధనాలలో ఉంచడంలో ముఖ్యమైన పాత్రను పోషిస్తాయి. అబద్ధపు నమ్మకాలు అబద్ధపు విలువలను అమలుపరుస్తాయి మరియు ఆ అబద్ధపు నమ్మకాలు తిరిగి, ఆత్మ

దాసోహం అయిపోయిన ఆ అబద్ధపు విలువల నుండి బలాన్ని పొందుతాయి. అబద్ధపు విలువల లాగే, అన్ని అబద్ధపు విశ్వాసాలు కూడా మాయ యొక్క సృష్టియే, మరియు ఇంకనూ అజ్ఞానం గుప్పెట్లోనే ఉండే ఆత్మను తన సంకెళ్లలో ఉంచుకోడానికి మాయ వీటిని ఉపయోగిస్తుంది.

Para 375.2

Intellect plays into hands of Maya

Maya becomes irresistible by taking possession of the very seat of knowledge, which is human intellect. Surmounting Maya is difficult because, with the intellect under its sway, Maya creates barriers and upholds false beliefs and illusions. It creates barriers to the realization of the Truth by persistent attempts to sustain and justify erroneous beliefs. The intellect that functions in freedom prepares the way to the Truth, but the intellect that plays into the hands of Maya creates obstacles to true understanding.

మాయ యొక్క కుట్రకు మేధస్సు బలి అయిపోతుంది

జ్ఞానానికి పీఠమే అయిన మానవ మేధస్సును తన వశం చేసుకోవడం ద్వారా, మాయ ఎదురులేనిదవుతుంది. మాయను అధిగమించడం ఎందుకు కష్టమౌతుందంటే, మేధస్సు తన వశమైపోవడంతో, మాయ అడ్డంకులను సృష్టిస్తుంది మరియు అబద్ధపు నమ్మకాలను మరియు భ్రాంతులను సమర్థిస్తుంది. తప్పుడు నమ్మకాలను పోషించి, బలపరచే ప్రయత్నాలను పట్టు విడువకుండా చేయడం ద్వారా మాయ 'సత్యాన్ని అనుభవపూర్వకంగా తెలుసుకోవడం' అనే ప్రక్రియకు అడ్డంకులను సృష్టిస్తుంది. స్వేచ్ఛగా పనిచేసే మేధస్సు 'సత్యానికి మార్గాన్ని' సిద్ధం చేస్తుంది. అయితే, మాయకు వశమైపోయే మేధస్సు నిజ అవగాహనకు అడ్డంకులను సృష్టిస్తుంది.

Para 375.3

False beliefs may seem self-evident

The false beliefs created by Maya are so deep-rooted and strong that they seem to be self-evident. They take on the garb of veritable truths and are accepted without question. For example, a person believes that he is his physical body. Ordinarily it never occurs to him that he may be something other than his body. Identification with the physical body is assumed by him instinctively without requiring proof, and he holds the belief all the more strongly because it is independent of rational proof.

అబద్ధపు నమ్మకాలు ఎంత స్పష్టంగా ఉంటాయంటే, వాటికి రుజువు అవసరం లేదు అనిపిస్తుంది

మాయ చేత సృష్టింపబడిన అబద్ధపు నమ్మకాలు ఎంత లోతుగా పాతుకుపోయి ఉంటాయంటే మరియు ఎంత బలంగా ఉంటాయంటే, అవి స్వతస్సిద్ధమైనవిగా (రుజువులు అవసరం లేనివిగా) అనిపిస్తాయి. అవి నిజమైన సత్యాల ముసుగును వేసుకుంటాయి, కనుక ఎటువంటి ప్రశ్న లేకుండానే అవి అంగీకరింపబడతాయి. ఉదాహరణకు, ఒక వ్యక్తి 'తాను తన భౌతిక శరీరాన్నే' అని నమ్ముతాడు. సాధారణంగా, అతడు 'తాను తన శరీరం తప్ప మరేదైనా అయి ఉండవచ్చునేమో' అని అనుకోడు.

ఎటువంటి రుజువు అవసరమా లేకుండానే, అతడు తన భౌతిక శరీరంతో సహజంగానే తాదాత్మ్యత చెందుతాడు. ఈ నమ్మకానికి హేతుబద్ధమైన రుజువుతో సంబంధం లేదు కాబట్టి, ఇది మరింత బలాన్ని పుంజుకుంటూనే ఉంటుంది.

Page_376

Para 376.1

Identification with physical body

An individual's life is centered around the physical body and its desires. To give up the belief that he is the physical body involves the giving up of all the desires pertaining to the physical body and the false values they imply. The belief that he is his physical body is conducive to the physical desires and attachments; but the belief that he is other than his physical body runs counter to accepted desires and attachments. Therefore the belief that the individual is his physical body becomes natural. It is a belief easy to hold and difficult to uproot. On the other hand, the belief that he is something other than his physical body seems to call for convincing proof. It is difficult to hold and easy to resist. All the same, when the mind is unburdened of all physical desires and attachments, the belief that he is his physical body is seen to be false, and the belief that he is something other than his body is seen to be true.

భౌతిక శరీరంతో తాదాత్మ్యత

ఒక వ్యక్తి యొక్క జీవితం అతని 'భౌతిక శరీరం మరియు దాని కోరికల' చుట్టూ కేంద్రీకృతమై ఉంటుంది. 'తాను భౌతిక శరీరాన్నే' అనే అతని నమ్మకాన్ని వదిలించుకోవడం అంటే, భౌతిక శరీరానికి సంబంధించిన అన్ని కోరికలను మరియు అవి సూచించే అబద్ధపు విలువలను వదిలించుకోవడమే అవుతుంది. 'తాను భౌతిక శరీరాన్నే' అనే అతని నమ్మకం భౌతిక కోరికలకు మరియు అనుబంధాలకు దోహదపడుతుంది. అయితే, 'తాను తన భౌతిక శరీరం కంటే భిన్నమైన వాడిని' అనే నమ్మకం, అంగీకరింపబడిన కోరికలకు మరియు అనుబంధాలకు విరుద్ధంగా నడుస్తుంది. కనుక, 'తాను భౌతిక శరీరాన్నే' అనే వ్యక్తి యొక్క నమ్మకం సహజమైనది అవుతుంది. ఈ నమ్మకాన్ని కలిగి ఉండడం సులభమే, కాని దానిని నిర్మూలించడం మాత్రం కష్టం. మరోవైపు, 'తాను తన భౌతిక శరీరం కంటే భిన్నమైన వాడిని' అనే నమ్మకానికి ఒప్పించగల రుజువు కావాలి అనిపిస్తుంది. అటువంటి నమ్మకాన్ని అంటిపెట్టుకొని ఉండడం కష్టమే, కాని దానిని ప్రతిఘటించడం మాత్రం సులభం. అయినప్పటికీ, భౌతికమైన కోరికలనుండి మరియు అనుబంధాలనుండి మనస్సుకు విముక్తి లభించినప్పుడు, 'తాను తన భౌతిక శరీరాన్నే' అనే నమ్మకం అబద్ధమైనది గాను, 'తాను తన శరీరం కంటే భిన్నమైన వాడిని' అనే నమ్మకం నిజమైనదిగాను కనిపిస్తుంది.

Para 376.2

Identification with subtle body

Even when a person succeeds in shedding the false belief that he is the physical body, he remains a victim of the false belief that he is his subtle body. His life is then centered around the subtle body and

its desires. To give up the belief that he is the subtle body involves the giving up of all desires pertaining to the subtle body and the false values they imply. Therefore the belief that he is his subtle body now becomes natural for him, and the belief that he is something other than his subtle body seems to call for convincing proof. But when the mind is unburdened of all desires and attachments pertaining to the subtle body, the person gives up the false belief that he is his subtle body as readily as he gave up the false belief that he was his physical body.

సూక్ష్మ శరీరంతో తాదాత్మ్యత

ఒక వ్యక్తి 'తాను భౌతిక శరీరాన్ని' అనుకొనే అబద్ధపు నమ్మకాన్ని వదిలించుకోవడంలో విజయం సాధించినప్పటికీ, అతడు 'తాను తన సూక్ష్మ శరీరాన్నే' అనే అబద్ధపు నమ్మకానికి బాధితునిగా మిగిలిపోతాడు. అప్పుడు, అతని జీవితం 'సూక్ష్మ శరీరం మరియు దాని కోరికల' చుట్టూ కేంద్రీకృతమౌతుంది. అతడు 'తాను తన సూక్ష్మ శరీరాన్నే' అనే నమ్మకాన్ని వదిలించుకోవాలంటే, సూక్ష్మ శరీరానికి సంబంధించిన కోరికలను మరియు అవి సూచించే అబద్ధపు విలువలను వదిలించుకోవాలి. కనుక, 'తాను సూక్ష్మ శరీరాన్ని' అనే నమ్మకం అతనికిప్పుడు సహజమైనది అవుతుంది, మరియు తాను సూక్ష్మ శరీరం కంటే భిన్నమైన వాడిని' అనే నమ్మకం ఒప్పించగల రుజువును కోరుతుంది. అయితే, సూక్ష్మ శరీరానికి సంబంధించిన అన్ని కోరికలను మరియు అనుబంధాలను మనస్సు గనుక వదిలించుకున్నప్పుడు, 'తాను భౌతిక శరీరాన్ని' అనే నమ్మకాన్ని ఎంత త్వరగా అయితే వదిలించుకున్నాడో, అంతే త్వరితంగా 'తాను సూక్ష్మ శరీరాన్ని' అనే నమ్మకాన్ని కూడా వదిలించుకుంటాడు.

Para 376.3

Identification with mental body

This is not the end of false beliefs, however. Even when a person abandons the false belief that he is his subtle body, he cherishes the illusory belief that he is his mental body. The person cherishes this false belief because he relishes it. Throughout his long life as an individual soul, he has clung fondly to the false idea of his separate existence. All his thoughts and emotions and activities have repeatedly assumed and confirmed but one affirmation, namely, the existence of the separate "I." To surrender the false belief that he is the ego-mind of the mental body is to surrender all that has seemed to constitute his very existence.

మానసిక శరీరంతో తాదాత్మ్యత

అయితే, అబద్ధపు నమ్మకాలకు అంతు ఉండదు. ఒక వ్యక్తి 'తాను సూక్ష్మ శరీరాన్ని' అనే నమ్మకాన్ని విడిచిపెట్టేసినప్పుడు సైతం, 'తాను మానసిక శరీరాన్ని' అనే భ్రాంతిమయమైన నమ్మకాన్ని పోషించుకుంటాడు. ఆ వ్యక్తి అటువంటి అబద్ధపు నమ్మకాన్ని ఆస్వాదిస్తాడు కాబట్టి, దానిని ఆదరిస్తాడు. ఒక వైయక్తిక ఆత్మగా, తన సుదీర్ఘ జీవిత కాలమంతా, అతని వేర్పాటు అస్తిత్వం గురించిన అబద్ధపు ఆలోచనకు పిచ్చిగా అంటిపెట్టుకొని ఉంటాడు. అతని ఆలోచనలు, భావోద్వేగాలు మరియు కార్యకలాపాలన్నీ ఒకే ఒక్క ధృవీకరణను, అనగా వేర్పాటు "నేను" యొక్క అస్తిత్వాన్ని, పదే పదే ఊహిస్తాయి మరియు

నిర్ధారిస్తాయి. 'తాను మానసిక శరీరం యొక్క అహంభరిత-మనస్సును' అనే అబద్ధపు నమ్మకాన్ని వదిలించుకోవడం అంటే, సాక్షాత్తు అతని అస్తిత్వాన్ని సూచించే అన్నింటినీ వదిలించుకోవడమే అవుతుంది.

Page_377

Para 377.1

Shedding last falsehood

In surrendering the false belief that he is his physical or subtle body, it is necessary to surrender various desires and attachments. It is a giving up of something one has had for a long time. In surrendering the false belief that he is his ego-mind, the individual is called upon to surrender the very core of what he has thought himself to be. To shed this last vestige of falsehood is therefore the most difficult thing. But this last falsehood is no more lasting than the earlier falsehoods that had seemed to be unchallengeable certainties. It also has its ending, and it is shed when the soul renounces its craving for separate existence.

చిట్టచివరి అబద్ధాన్ని సైతం విడిచిపెట్టేయడం

"తాను భౌతిక శరీరాన్ని లేదా సూక్ష్మ శరీరాన్ని" అనే అబద్ధపు నమ్మకాన్ని విడిచిపెట్టేయడానికి, వివిధ కోరికలను మరియు అనుబంధాలను విడిచిపెట్టేయడం అవసరం అవుతుంది. 'చాలాకాలంగా ఒకనికి సంపదగా ఉన్నదాన్ని' వదులుకోవడమే ఇది. 'తాను అహం-తోడైన మనస్సును' అనే అబద్ధపు నమ్మకాన్ని విడిచిపెట్టేయడం అనగా, సంబంధిత వ్యక్తి తాను ఏ మూల వస్తువునని అనుకుంటాడో, (అనగా, తాను ఏదై ఉన్నానని అతడు అనుకుంటాడో), దానిని వదులుకోవడమే. కనుక, అబద్ధం యొక్క ఈ చిట్టచివరి అవశేషాన్ని విడిచిపెట్టడం అత్యంత కష్టమైన విషయం అవుతుంది. కాని, ''సవాలు చేయలేని నిశ్చయతలే' అనిపించిన ఇంతకు ముందరి అబద్ధాల కంటే ఈ చివరి అబద్ధం, ఎక్కువకాలం మనజాలదు. దీనికి కూడా ముగింపు ఉంటుంది. ఆత్మ, వేర్పాటు అస్తిత్వం కోసం గాఢమైన కోరికను పరిత్యజించినప్పుడు, ఇది విడిచిపెట్టబడుతుంది.

Para 377.2

Soul is beyond thinking, desiring, and doing

When the soul knows itself to be different from the gross, subtle, and mental bodies, it knows itself to be infinite. As infinite Soul, it does nothing; it merely IS. When the mind is added onto the individualized soul, it appears to think. When the subtle body is added onto the soul with the mind, it appears to desire. When the gross body is added onto these, the soul appears to be engaged in actions. The belief that the soul is doing anything is a false belief. For example, an individual believes that he is sitting in the chair, but in fact it is the body that is sitting in the chair. The belief that the soul is sitting in the chair is due to identification with the physical body. In the same way a person believes that he is thinking, but in fact it is the mind that is thinking. The belief that the soul is thinking is due to identification with the mind. It is the mind that thinks and the body that sits. The soul is neither engaged in thinking nor in any other physical actions.

ఆత్మ ఆలోచించడానికీ, కోరడానికీ మరియు కర్మలు ఆచరించడానికీ అతీతమైనది

స్థూల, సూక్ష్మ, మానసిక శరీరాల నుండి తాను వేరైనదానను అని ఆత్మ తెలుసుకొన్నప్పుడు, తాను అనంతమైనదానను అని తెలుసుకొంటుంది. ఆత్మ, అనంతమైనదిగా నిజానికి ఏమీ చేయదు; అది కేవలం ఉంటుందంతే. వ్యక్తి ప్రత్యేకం గావించబడిన ఆత్మకు మనస్సు జోడింపబడినప్పుడు, అది కోరుకున్నట్టు కనిపిస్తుంది. వీటికి స్థూల శరీరం జోడింపబడినప్పుడు, ఆత్మ చేతలలో నిమగ్నమై ఉన్నట్టు కనిపిస్తుంది. ఆత్మ 'ఏదైనా చేస్తుంది' అని భావించడం అబద్ధపు నమ్మకమే అవుతుంది. ఉదాహరణకు, ఒక వ్యక్తి తాను కుర్చీలో కూర్చున్నాను అని నమ్ముతాడు. వాస్తవానికి, అతని శరీరం మాత్రమే కుర్చీలో కూర్చుంది. ఆ వ్యక్తి 'తాను కుర్చీలో కూర్చున్నాను' అని నమ్మడానికి కారణం, స్థూల శరీరంతో తాదాత్మ్యం చెందడమే. అదే విధంగా, ఒక వ్యక్తి తాను ఆలోచిస్తున్నానని నమ్ముతాడు. అలా ఆత్మయే ఆలోచిస్తుందని నమ్మడానికి కారణం, మనస్సుతో తాదాత్మ్యం చెందడమే. ఆలోచించేది మనస్సు మరియు కూర్చునేది శరీరం. ఆత్మ ఆలోచించడంలో గాని, మరే ఇతర శారీరక చర్యలలో గాని నిమగ్నమై ఉండదు.

Para 377.3

Illusion that soul is the agent

Of course it is not mere mind or mere body that does the thinking or other physical actions, for mere mind and mere body do not exist. They exist as illusions of the individualized soul, and it is when the soul falsely identifies itself with them that the thinking or the doing of things occurs. The soul, and mental, subtle, and gross bodies taken together constitute the agent of actions, or the limited "I"; but the soul in its true nature is neither responsible for thinking, for desiring, nor for actions. The illusion that the soul is the mind or the bodies and the illusion that the soul is the agent of thinking, desiring, or actions are created by Maya-which is Illusion and the principle of Ignorance.

'నేను మరి దేనికో ప్రతినిధిని' అని ఆత్మ భ్రమపడడం

అయితే, ఆలోచించేది లేదా ఇతర శారీరక చర్యలను చేసేది కేవలం మనస్సు లేదా కేవలం శరీరం కాదు. ఎందుకంటే, కేవలం మనస్సుకు మరియు కేవలం శరీరానికి విడిగా అస్తిత్వం ఉండదు కాబట్టి. అవి (మనస్సు, శరీరం) వ్యక్తి ప్రత్యేకం గావించబడిన ఆత్మ యొక్క భ్రాంతులుగా మాత్రమె ఉనికి కలిగి ఉంటాయి. వాటితో ఆత్మ తప్పుగా తాదాత్మ్యం చెందినప్పుడే ఆలోచించడం లేదా చర్యలు చేయడం అనేవి సంభవిస్తాయి. ఆత్మ మరియు మానసిక, సూక్ష్మ, స్థూల శరీరాలన్నీ కలిసి చర్యలకు లేదా పరిమిత "నేనుకు" ప్రతినిధిగా వ్యవహరిస్తాయి. కాని, ఆత్మ, దాని నిజ స్వభావంలో, ఆలోచించడానికి గాని, కోరడానికి గాని, చేతలకు గాని బాధ్యత వహించదు. 'ఆత్మ మనస్సే, లేక శరీరాలే' అనే భ్రాంతి మరియు 'ఆలోచించడానికి, కోరడానికీ, చేతలకు ప్రతినిధి మనస్సే' అనే భ్రాంతి – మాయచేత సృష్టింపబడినవే. ఈ మాయ భ్రాంతియే మరియు అది ఒక అజ్ఞానం యొక్క ఒక మూల సూత్రమే.

Page_378

Para 378.1

Belief that the soul subject to dual experience

In the same way, the belief that the soul experiences the pleasures and the pains of life or is going through the opposites of experience is also false. The soul is beyond the opposites of experience, but it does not know itself as such. And so it takes on the experiences that are characteristic of the opposites because of identification with the mind and the subtle and gross bodies. The soul that is mixed up with the mind and the bodies becomes the recipient of pains and pleasures. Thus all the pleasures and the pains that one is subject to are rooted in ignorance.

ఆత్మ ద్వంద్వానుభవానికి లోబడి ఉంటుందనే నమ్మకం

అదే విధంగా, 'జీవితంలో ఎదురయ్యే సుఖ దుఃఖాలను అనుభవించేది ఆత్మయే' లేదా 'వ్యతిరేక అనుభవాలను పొందుతూ ఉన్నది ఆత్మయే' అనే నమ్మకం కూడా అబద్ధమే. ఆత్మ ఈ పరస్పర వ్యతిరేక అనుభవాలకు అతీతమైనది, అయితే 'తాను అటువంటి దానను' అనే విషయం ఆత్మకు తెలియదు. అందువల్ల, మనస్సుతోనూ మరియు సూక్ష్మ, స్థూల శరీరాలతోనూ తాదాత్మ్యం చెందడం కారణంగానే ఆత్మ పరస్పర వ్యతిరేకాలకు సంబంధించిన అనుభవాలను తన మీద వేసుకొంటుంది. మనస్సుతోనూ మరియు శరీరాలతోనూ కలిసిపోవడం వలన ఆత్మ సుఖ దుఃఖాలను అనుభవిస్తుంది. ఆ విధంగా, ఒక వ్యక్తి అనుభవించే సుఖ దుఖాలన్నీ అజ్ఞానంలోనే పాతుకుపోయి ఉంటాయి.

Para 378.2

When an individual thinks that he is the most miserable person in the world, he is embracing an illusion that comes into existence through Ignorance, or Maya. He is really not unhappy but imagines that he is unhappy because he identifies himself with the mind and the bodies. Of course it is not the mind by itself or the bodies by themselves that can have any experiences of the opposites. It is the soul and the mind and the bodies taken together that become the subject of dual experience; but the soul, in its true nature, is beyond the opposites of experience.

ఒక వ్యక్తి, మొత్తం ప్రపంచలోనే తాను అత్యంత దయనీయమైన వ్యక్తిని అని భావించినప్పుడు, అజ్ఞానం లేదా మాయ కారణంగా ఉనికిని సంతరించుకొనే భ్రాంతిలో అతడు నిమగ్నమై ఉంటాడు. అతడు నిజంగా విచారంగా ఉండడు; అతడు విచారంగా ఉన్నానని ఊహించుకుంటాడు. ఎందుకంటే, అతడు మనస్సుతోనూ మరియు శరీరాలతోనూ తాదాత్మ్యం చెందుతాడు కాబట్టి. అయితే, మనస్సుగాని లేదా శరీరాలు గాని వాటంతట అవి పరస్పర వ్యతిరేక అనుభవాలను పొందలేవు. ఆత్మ, మనస్సు, శరీరాలు పరస్పరం కలిసినప్పుడే అవి ద్వంద్వానుభవానికి కర్త కాగలవు. అయితే, ఆత్మ దాని నిజ స్వభావంలో, పరస్పర వ్యతిరేక అనుభవాలకు అతీతమైనది.

Para 378.3

Nature of ensoulment of mind and bodies

Thus it is the mind and the bodies together that constitute the agent of activities and the subject of dual experiences. However, they do not assume this double role in their own right but only when they are taken along with the soul. It is the mind and the bodies, which are ensouled, that together become the agent of activities or the subject of dual experience. The process of ensoulment is based upon

ignorance, for the soul in its true nature is eternally unqualified, unmodified, and unlimited. It appears to be qualified, modified, and limited through Ignorance, or the working of Maya.

మనస్సులోనికి మరియు శరీరాలలోనికీ ఆత్మ ప్రవేశించే రీతి

ఆ విధంగా, మనస్సు మరియు శరీరాలు పరస్పరం కలిసి కార్యకలాపాలకు మరియు ద్వంద్వానుభవాలకు ప్రతినిధి అవుతాయి. అయితే, అవి (మనస్సు మరియు శరీరాలు) ఈ ద్విపాత్రాభినయనాన్ని వాటికవి స్వతంత్రంగా నిర్వహించవు; కాని అవి ఆత్మతో కలిసినప్పుడు మాత్రమే అలా చేయగలవు. మనస్సు మరియు శరీరాలలో ఆత్మ ప్రవేశించినప్పుడు, అవన్నీ కలిసి కార్యకలాపాలకు ప్రతినిధిగాను మరియు ద్వంద్వానుభవానికి కర్తగాను వ్యవహరిస్తాయి. ఆత్మ శరీరంలోనికి ప్రవేశించే ప్రక్రియ అజ్ఞానం మీదే ఆధారపడి ఉంటుంది. ఎందుకంటే, ఆత్మ, దాని నిజ స్వభావంలో, శాశ్వతంగా ఎలాంటి గుణాలు లేనిది, మార్పులేనిది, పరిమితులు లేనిది కాబట్టి. ఆత్మ, అజ్ఞానం ద్వారా లేదా మాయ పనిచేయడం ద్వారా 'గుణాలు ఉన్నట్లు, మార్పు చెందునట్టు, పరిమితమైనట్టు కనిపిస్తుంది'.

Maya: Part III

మాయ: భాగం III

Transcending the Falsehoods of Maya

మాయ యొక్క అసత్యతలను అధిగమించడం

Page_379

Para 379.1

Discerning falsehood

Countless are the falsehoods that a Maya-ridden person embraces in the stupor of ignorance; and from the very beginning, falsehoods carry within themselves their own insufficiency and bankruptcy. Sooner or later they are known to be false- hoods. This brings one to the question, How does one discern the falsehood as falsehood? There is no way out of falsehood except by knowing it as falsehood, but this knowledge of falsehood as falsehood would never come unless it was in some way latent in falsehood itself from the very beginning.

అబద్ధాన్ని స్పష్టంగా గుర్తించడం

మాయాగ్రస్తుడైన ఒక వ్యక్తి, అజ్ఞానం అనే నిషాలో లెక్కలేనన్ని అబద్ధాలను ఆశ్రయిస్తాడు. మొదటినుండీ, అబద్ధాలు వాటి 'స్వీయ అసంపూర్ణతను మరియు దివాలాకోరుతనాన్ని' తమలో మోస్తూనే ఉంటాయి. ఎప్పుడో ఒకప్పుడు అవి అబద్ధాలు అని తెలిసిపోతాయి. ఇది ఒక ప్రశ్నకు దారి తీస్తుంది: అబద్ధాన్ని అబద్ధం అని స్పష్టంగా గుర్తించడం ఎలా? అబద్ధం నుండి బయట

పడాలంటే, అది అబద్ధం అని తెలుకోవడం మినహా మరో మార్గం లేదు. అయితే, అబద్ధాన్ని అబద్ధమే అని తెలుసుకొనే జ్ఞానం, మొట్టమొదటినుండీ అబద్ధంలోనే ఏదో విధంగా అంతర్లీనంగా దాగి ఉంటే తప్ప ఎప్పటికీ రాదు.

Para 379.2

In falsehood there is suspicion and fear

The acceptance of falsehood is always a forced compromise. Even in the very depths of ignorance, the soul gives some kind of challenge to falsehood. However feeble and inarticulate it might seem to be in its initial stages, it is the beginning of that search for the Truth which ultimately annihilates all falsehood and all ignorance. In the acceptance of a falsehood there is an ever-growing restlessness, a deep suspicion, and a vague fear. For example, when an individual considers himself and others to be identical with the gross body, he cannot completely reconcile himself to this belief. In embracing this false belief there is fear of death and fear of losing others. If a person depends for his happiness only upon the possession of forms, he knows in his heart that he is building his castles on shifting sands, that this surely is not the way to abiding happiness, that the support he so desperately clings to may give way any day. Hence, he is deeply suspicious of his grounds.

అబద్ధంలో అనుమానం మరియు భయం ఉంటాయి

అబద్ధాన్ని అంగీకరించడం అనేది అంటే ఎప్పుడూ బలవంతపు రాజీయే అవుతుంది. అజ్ఞానపు లోతులలో ఉన్నప్పుడు సైతం, ఆత్మ అబద్ధానికి సవాలు విసురుతూనే ఉంటుంది. మొదటి దశలలో అది (సవాలు) ఎంతో బలహీనంగాను మరియు అస్పష్టంగాను ఉన్నట్టు కనిపించినప్పటికీ, చివరికి అదే, అన్ని విధాలైన అబద్ధాన్ని మరియు అజ్ఞానాన్ని సమూలంగా నాశనం చేయగల సత్యం గురించిన అన్వేషణ యొక్క ప్రారంభం అవుతుంది. అబద్ధాన్ని అంగీకరించడంలో ఎప్పటికీ పెరుగుతూ పోయే ఒక అశాంతి, ఒక లోతైన అనుమానం మరియు అస్పష్టమైన భయం ఉంటాయి. ఉదాహరణకు, ఒక వ్యక్తి తనను తాను మరియు ఇతరులను స్థూల శరీరంతో సమానమైనవారిగా పరిగణించినప్పుడు, ఈ నమ్మకంతో అతడు పూర్తిగా తనను తాను సమాధానపరచుకోలేడు. ఈ అబద్ధపు నమ్మకాన్ని స్వీకరించడంలో, మరణం పట్ల భయం మరియు ఇతరులను కోల్పొతానేమో అనే భయం ఉంటాయి. ఒక వ్యక్తి, తన ఆనందం కోసం రూపాలను కలిగి ఉండే ప్రక్రియపైనే కేవలం ఆధారపడినట్లయితే, 'అతడు కదిలిపోయే ఇసుకలోనే తన కోటలను నిర్మిస్తున్నానని మరియు కచ్చితంగా ఇది శాశ్వత ఆనందానికి చేరే మార్గం కాదని, అతడు తీవ్రంగా అంటిపెట్టుకొని ఉన్న మద్ధతు ఏదో ఒక రోజు విఫలం కావచ్చని' అతని హృదయాంతరాళాలలో అతనికి తెలుస్తుంది. అందువల్ల, అతనికి తన పునాదుల మీద తీవ్రమైన అనుమానం ఉంటుంది.

Page_380

Para 380.1

Falsehood betrays itself

The individual is restlessly aware of his own insecurity. He knows that something is wrong somewhere and that he is counting upon false hopes. Falsehood is treacherously unreliable. He simply cannot

afford to embrace it forever. He might as well garland himself with a poisonous snake or go to sleep on the top of a volcano that is only temporarily inactive. Falsehood bears the hallmark of being incomplete and unsatisfactory, temporary and provisional. It points to something else. It appears to the person to be hiding something greater and truer than what it seems to be.

అబద్ధం తానను తానే నమ్మక ద్రోహం చేసుకొంటుంది

సంబంధిత వ్యక్తిని అతని స్వీయ అభద్రతా భావం యొక్క ఎరుక వెంటాడుతూనే ఉంటుంది. 'ఎక్కడో, ఏదో తప్పు జరిగిందని, తాను అబద్ధపు ఆశల మీద ఆధారపడుతున్నాని అతనికి తెలుస్తుంది. అబద్ధం అనేది విశ్వాసఘాతుకంగా నమ్మశక్యం కానిది. అతడు దానిని శాశ్వతంగా ఆశ్రయించలేడు. దానికి బదులు, అతడు ఒక విష సర్పాన్ని మెడలో ఒక మాలగా ధరించవచ్చును లేదా తాత్కాలికంగా అచేతనంగా ఉన్న ఒక అగ్నిపర్వతం పైభాగంలో నిద్రించవచ్చును. 'అసంపూర్ణంగాను, అసంతృప్తిగాను, తాత్కాలికంగాను మరియు ఒక ప్రత్యేక అవసరం కోసం మాత్రమే ఉనికి కలిగి ఉండడం' అనేది అబద్ధం యొక్క ముఖ్య లక్షణం. అబద్ధం అన్యమైనదానిని (సత్యాన్ని కాకుండా వేరొకదానిని) సూచిస్తుంది. 'అది బయటకు కనిపించేదానికంటే గొప్పదైన దానిని మరియు నిజమైన దానిని దాచి పెడుతున్నట్టు' సంబంధిత వ్యక్తికి అనిపిస్తుంది.

Para 380.2

Two types of falsehood

Falsehood betrays itself, and in doing so leads one on to know the truth. Falsehoods are of two types: those that arise due to irregular and loose thinking, and those that arise due to vitiated thinking. Falsehoods that arise due to irregular thinking are less harmful than those that arise from vitiated thinking. The untruths of a purely intellectual nature arise because of some mistake in the application of the intellect. Whereas falsehoods that are important from the spiritual point of view arise because of the vitiation of the intellect through the operation of blinding and unreasoning desires.

రెండు రకాల అబద్ధాలు

అబద్ధం తనను తాను మోసగించుకుంటుంది. అలా చేయడం ద్వారా సంబంధిత వ్యక్తి సత్యాన్ని తెలుసుకునే దిశగా నడిపిస్తుంది. అబద్ధాలు రెండు రకాలు: 1) క్రమబద్ధం కాని, మరియు నియంత్రణలేని ఆలోచనల పర్యవసానమైన అబద్ధం 2) కళంకిత ఆలోచనల పర్యవసానమైన అబద్ధం. క్రమబద్ధం కాని ఆలోచనలనల పర్యవసానమైన అబద్ధాలు, కళంకిత ఆలోచనల పర్యవసానమైన అబద్ధాల కంటే తక్కువ హానికరమైనవి. మేధోపరమైన స్వభావం గల అసత్యాలు, మేధస్సును ఉపయోగించడంలో జరిగిన ఏదో ఒక పొరపాటు కారణంగా పుడతాయి. అలా కాకుండా, ఆధ్యాత్మిక దృష్టిలో ముఖ్యమైన అబద్ధాలు, కళ్ళు చెదిరేలా చేసేవి మరియు తర్కరహితమైనవి అయిన కోరికల ద్వారా కళంకితం చేయబడిన మేధస్సు నుండి పుడతాయి.

Para 380.3

Analogy of functional and structural diseases

The difference between these two types of falsehood may be brought out by a physiological analogy. Some disorders of the vital organs of the body are functional and some are structural. Functional diseases arise because of some irregularity in the functioning of a vital organ. In these cases there is nothing seriously wrong with the structure of the vital organ. It has merely become sluggish or irregular, and needs only slight stimulation or correction in order to function properly. In structural disorders the disease comes into existence because of the development of some deformity in the structure or constitution of the vital organ. In these cases the disorder of the vital organ is of a much graver nature. It has become damaged or rendered inefficient due to some tangible factor that has affected the very constitution of the organ. Both types of diseases can be corrected, but it is far easier to correct merely functional disorders than to correct structural ones.

అవయవాలు పనిచేయడంలోని లోపాల వలన సంక్రమించే రోగాలు మరియు అవయవ నిర్మాణంలో ఉన్న లోపాల వలన సంక్రమించే రోగాల ఉపమానం

ఈ రెండు రకాల అబద్ధాల మధ్య ఉన్న వ్యత్యాసాన్ని, శరీర ధర్మానికి సంబంధించిన ఉపమానం ద్వారా వెల్లడించవచ్చును. శరీరం యొక్క కీలక అవయవాలకు వచ్చే కొన్ని రోగాలు, 1)'శరీర అవయవాలు పనిచేయడంలో లోపానికి సంబంధించినవి' అయి ఉంటాయి; 2) మరి కొన్ని రోగాలు శరీర అవయవాల నిర్మాణంలో లోపాలకు సంబంధించినవై ఉంటాయి. ఒక కీలక అవయవం పనిచేయడంలో లోపం వలన మొదటి రకం రోగాలు సంక్రమిస్తాయి. అటువంటి రోగాలలో అవయవ నిర్మాణంలో తీవ్రమైన దోషం ఉండదు. అవయవం కేవలం మందకొడిగానో లేదా క్రమరహితంగానో పనిచేస్తుంది అంతే. అటువంటి అవయవం తిరిగి సక్రమంగా పనిచెయ్యాలంటే, స్వల్పమైన ఉద్దేపన లేదా దిద్దుబాటు మాత్రమే అవసరం అవుతుంది. అదే, రెండవ రకం రోగాలు అవయవ నిర్మాణంలో లోపం వలన సంక్రమిస్తాయి. అటువంటి రోగాల విషయంలో, ఒక కీలక అవయవం యొక్క నిర్మాణంలో లేదా తత్వంలో ఏదైనా ఒక లోపం తలెత్తినప్పుడు, రోగం సంక్రమిస్తుంది. ఈ సందర్భాలలో, కీలక అవయవం యొక్క రుగ్మత చాలా తీవ్రమైన స్వభావం కలిగి ఉంటుంది. అవయవ నిర్మాణాన్ని ప్రభావితం చేసిన స్పష్టమైన కారకం కారణంగా, అది దెబ్బతింటుంది లేదా బలహీనపడుతుంది. ఈ రెండు రకాల రోగాలను నయం చేయవచ్చును. అయితే, అవయవ నిర్మాణంలో ఉండే లోపాల వలన సంక్రమైంచే రోగాల కంటే, కేవలం అవయవాల పనితీరులో లోపాల వలన సంక్రమించే రోగాలను నయం చేయడం చాలా తేలిక.

Page_381

Para 381.1

Importance of purifying intellect

Falsehoods that arise due to some irregularity in the application of the intellect are like functional disorders, and falsehoods that arise due to the vitiation of the intellect are like structural ones. Just as the functional disorders are easier to correct than the structural, falsehoods arising out of irregularity in the application of the intellect are easier to correct than those that arise due to the vitiation of intellect. In order to correct a functional disease of a vital organ, all that is necessary is to give it a

better tone and strength. If there is a structural disease, it is often necessary to perform an operation. In the same way, if falsehoods arise due to some mistakes in the application of the intellect, all that is necessary is more carefulness in the application of the intellect. But if falsehoods arise due to vitiation of the intellect, it is necessary to purify the intellect. This requires the painful process of removing those desires and attachments that are responsible for vitiating the intellect.

బుద్ధిని శుద్ధి చేసుకోవడం యొక్క ప్రాముఖ్యత

బుద్ధిని ఉపయోగించడంలో ఉండే కొన్ని అవకతవకల కారణంగా తలెత్తే అబద్ధాలు 'శరీర అవయవాలు పనిచేయడంలో లోపానికి సంబంధించిన రోగాల' వంటివి. బుద్ధి కళంకితం అవ్వడం కారణంగా తలెత్తే అబద్ధాలు 'శరీర అవయవాల నిర్మాణంలోని లోపాలకు సంబంధించిన రోగాల' వంటివే. అవయవ నిర్మాణానికి సంబంధించిన రోగాల కంటే, అవయవ పనితీరుకు సంబంధించిన రోగాలను నయం చేయడం ఎలా అయితే సులభమో, అలాగే బుద్ధి కళంకితం అవ్వడం వలన తలెత్తే అబద్ధాలకంటే, బుద్ధిని ఉపయోగించడంలో లోపాల వలన తలెత్తే అబద్ధాలనే సరిచేయడం సులభం. ఒక కీలక అవయవం యొక్క పనితీరులో లోపం వలన వచ్చే రోగాన్ని నయం చేయాలంటే, కావలసిందల్లా ఆ అవయవానికి మరింత మెరుగైన బలాన్ని చేకూర్చడమే. అవయవ నిర్మాణంలో లోపం వలన రోగం సంక్రమించినట్లయితే, శస్త్ర చికిత్స చేయడం తరచూ అవసరమౌతుంది. అదే విధంగా, బుద్ధిని ఉపయోగించడంలో కొన్ని పొరపాట్ల కారణంగా అబద్ధాలు తలెత్తినట్లయితే, కావలసిందల్లా బుద్ధిని ఉపయోగించడంలో మరింత జాగ్రత్తయే. అలా కాకుండా, బుద్ధి కళంకితం కావడం కారణంగా అబద్ధాలు తలెత్తినట్లయితే, బుద్ధిని శుద్ధి చేయడం అవసరం. దీనికి, (బుద్ధిని అలా శుద్ధి చేయడానికి) 'బుద్ధి కళంకితం కావడానికి కారణమైన కోరికలను మరియు అనుబంధాలను తొలగించుకొనే బాధాకరమైన ప్రక్రియకు లోను కావలసి ఉంటుంది.

Para 381.2

Citadels of Maya

The falsehoods of vitiated thinking spring from initial mistakes in valuation. They arise as a by-product of intellectual activity, which consists in the pursuit of certain accepted values. They come into existence as a part of the rationalization and the justification of accepted values, and they owe their hold upon the human mind to their apparent support of those accepted values. If they did not affect human values or their realization, they would immediately dwindle into insignificance and lose their grip upon the mind. When false beliefs derive their being and vitality from deep-rooted desires, they are nourished by false seeking. If the error in false beliefs is purely intellectual, it is easy to set right. But false beliefs that are nourished by false seeking are the citadels of Maya. They involve much more than intellectual error and are not diminished by mere counter-assertions of a purely intellectual nature.

మాయ యొక్క రక్షణ స్థావరాలు

'కళంకితమైన ఆలోచన వలన ఏర్పడే అబద్ధాలు' అంచనా వేయడంలో మొదట చేసిన తప్పుల నుండి ఉద్భవిస్తాయి. బుద్ధి యొక్క కార్యకలాపం నుండి అనగా అంగీకరింపబడిన విలువలలో నిర్దిష్టమైన వాటి అన్వేషణలో, అవి ఒక ఉప ఉత్పత్తిగా ఉద్భవిస్తాయి. 'అంగీకరింపబడిన విలువల' హేతుబద్ధీకరణలో భాగంగాను మరియు సమర్థించడంలో భాగంగాను అవి ('కళంకితమైన

ఆలోచన వలన ఏర్పడే అబద్ధాలు') ఉద్భవిస్తాయి. మానవ మనస్సు మీద వీటికుండే పట్టుకు కారణం, అటువంటి ఆమోదింపబడిన విలువలను స్పష్టంగా సమర్ధించడమే. అవి గనుక మానవ విలువలను లేదా విలువలను అనుభవపూర్వకంగా తెలుసుకొనే ప్రక్రియను ప్రభావితం చేయకపోయినట్లయితే, అవి వెంటనే అప్రధానమైనవిగా మారి బలహీనపడి, మనస్సు మీద తమ పట్టును కోల్పోతాయి. అబద్ధపు నమ్మకాలు లోతుగా పాతుకుపోయిన కోరికల నుండి తమ జీవాన్ని మరియు శక్తిని పొందినప్పుడు, అవి అబద్ధపు అన్వేషణ ద్వారా పోషింపబడతాయి. అబద్ధపు నమ్మకాలలో ఉండే లోపం పూర్తిగా బుద్ధిపరమైనదే అయినట్లయితే, దానిని సరిచేయడం సులభమే అవుతుంది. అబద్ధపు అన్వేషణ ద్వారా పోషింపబడే అబద్ధపు నమ్మకాలు మాయ యొక్క రక్షణ స్థావరాలు అవుతాయి. వాటిలో, బుద్ధిపరమైన లోపం కంటే చాలా ఎక్కువ లోపమే ఉంటుంది. అందుచేత కేవలం బుద్ధిపరమైన ప్రతివాదనలు చేయడం ద్వారా, వాటిని రూపుమాపడం సాధ్యం కాదు.

Para 381.3

Clarity of perception from inner purity

Elimination of desires and attachments that vitiate thinking is not accomplished purely by sheer intellect. This requires right effort and right action. Not by armchair speculation but by the doing of right things shall spiritual truths be discovered. Honest action is a preliminary to the elimination of spiritual falsehoods. The perception of spiritual truths requires not merely strenuous and furious thinking but clear thinking, and true clarity of thought is the fruit of a pure and tranquil mind.

అవగాహన యొక్క స్పష్టత ఆంతరిక శుద్ధత నుండే వస్తుంది

'ఆలోచించే ప్రక్రియను కళంకితం చేసే కోరికలను మరియు అనుబంధాలను పూర్తిగా తొలగించడం' అనేది కేవలం బుద్ధి ద్వారా మాత్రమే సాధ్యం కాదు. దీనికి సరియైన ప్రయత్నం మరియు సరియైన చర్య అవసరం. ఊహాగానం చేయడం కాకుండా, సరియైన చేతలను ఆచరించడం ద్వారా మాత్రమే ఆధ్యాత్మిక సత్యాలు కనుగొనబడతాయి. ఆధ్యాత్మిక అబద్ధాలను నిర్మూలించడానికి ముందుగా అవసరమైనది 'నిజాయితీతో కూడిన చర్య'యే. ఆధ్యాత్మిక అవగాహనకు కావలసింది, కేవలం శ్రమతో కూడిన మరియు ఆవేశపూరితమైన ఆలోచన మాత్రమే కాదు, దానికి స్పష్టమైన ఆలోచన కావాలి. అటువంటి స్పష్టమైన ఆలోచన, స్వచ్ఛమైన మరియు ప్రశాంతమైన మనస్సు యొక్క ఫలమే అవుతుంది.

Page_382

Para 382.1

God as only Truth

Not until the shedding of the last vestige of Maya-created falsehood is God known as the Truth. Only when Maya is completely overcome does there arise the supreme knowledge that God is the only Truth. God alone is real. All that is not God, all that is impermanent and finite, all that seems to exist within the domain of duality, is false. God is one infinite Reality. All divisions that are conceived within this Reality are falsely conceived; they do not actually exist.

‘ఏకైక సత్యం’గా భగవంతుడు

మాయచే సృష్టింపబడిన చిట్టచివరి అబద్ధపు అవశేషం నిర్మూలింపబడే వరకు, ‘ఏకైక సత్యం భగవంతుడే’ అనే విషయాన్ని తెలుసుకోవడం సాధ్యం కాదు. మాయను పూర్తిగా అధిగమించినప్పుడు మాత్రమే, ‘భగవంతుడొక్కడే ఏకైక సత్యం’ అనే పరమ జ్ఞానం ఉదయిస్తుంది. భగవంతుడు ఒక్కడే వాస్తవం. భగవంతుడు కానిదంతా, ‘అశాశ్వతమైనది మరియు పరిమితమైనది’ అంతా, ద్వంద్వం యొక్క పరిధిలో ఉన్నట్లు కనిపించేదంతా, అబద్ధమే. ఏకైక అనంత సత్యమే భగవంతుడు. ఈ సత్యంలో రూపకల్పన చేయబడిన విభాగాలన్నీ తప్పుగా ఊహింపబడినవే. అవి వాస్తవంగా లేనట్టివే.

Para 382.2

God is indivisible

When God is considered as divisible, it is due to Maya. The variegated world of multiplicity does not effect the partitioning of God into several different portions. There are different ego-minds, different bodies, different forms, but only one Soul. When the one Soul (God) takes different ego-minds and bodies, there are different individualized souls; however, this does not introduce any multiplicity within the one Soul itself. The Soul is and always remains indivisible. The one indivisible Soul is the base of the different ego- minds and bodies, which do the thinking and acting of various types and which go through innumerable types of dual experiences. But the one indivisible Soul is and always remains beyond all thinking and doing and beyond all dual experience.

భగవంతుడు విభజించడానికి వీలులేనివాడు

భగవంతుడు విభజించడానికి వీలైన వానిగా పరిగణింపబడడానికి కారణం మాయయే. అనేకత్వానికి చెందిన ఈ రంగురంగుల ప్రపంచం, భగవంతుణ్ణి అనేకమైన విభిన్న భాగాలుగా విభజింపబడడాన్ని సంభవింపజేయదు. విభిన్నమైన అహం-తోడైన మనస్సులు, విభిన్న శరీరాలు, విభిన్న రూపాలు ఉన్నాయి. అయినా సరే ఆత్మ మాత్రం ఒక్కటే. ఆ ఒకే ఒక్క ఆత్మ (భగవంతుడు) విభిన్నమైన అహం-తోడైన మనస్సులను మరియు శరీరాలను దాల్చినప్పుడు, విభిన్నమైన వ్యక్తి ప్రత్యేక ఆత్మలు ఉనికిలోకి వస్తాయి; అయితే, ఇది ఒకే ఒక్క ఆత్మలో అనేకత్వాన్ని ప్రవేశపెట్టదు. ఆత్మ అవిభాజ్యమైనది మరియు ఎల్లప్పుడూ అవిభాజ్యమైనదిగానే కొనసాగుతుంది కూడా. అవిభాజ్యమైన ఆ ఒకే ఒక్క ఆత్మయే విభిన్న ‘అహం-తోడైన మనస్సులకు మరియు శరీరాలకు’ ఆధారమై ఉంటుంది. ఈ మనస్సులు మరియు శరీరాలే అనేక రకాల ఆలోచనలను మరియు చేతలను చేస్తాయి మరియు అసంఖ్యాక రకాల ద్వంద్వానుభవాలకు లోనవుతాయి. కాని, ఒకే ఒక్క అవిభాజ్యమైన ఆత్మ, అన్ని ఆలోచనలకు మరియు చేతలకు మరియు అన్ని ద్వంద్వానుభవాలకు అతీతంగా ఉంటుంది; అంతే కాకుండా ఎల్లప్పుడూ అలాగే కొనసాగుతుంది కూడా.

Para 382.3

No opinions or ways of thinking within Soul

Different opinions or different ways of thinking do not introduce multiplicity within the one indivisible Soul, for the simple reason that there are no opinions or any ways of thinking within the Soul. All the activity of thinking and conclusions drawn there from are within the ego-mind, which is finite. The individualized soul as Soul does not think; it is only the ego-mind that thinks. Thinking and the knowledge that comes through thinking are both possible in the state of imperfect and incomplete knowledge that belongs to finite ego-minds. In the individual soul itself there is neither thinking nor the knowledge that comes through thinking.

ఆత్మ లోపల అభిప్రాయాలు మరియు ఆలోచనా విధానాలు ఉండవు

విభిన్న అభిప్రాయాలు లేదా విభిన్న ఆలోచనా రీతులు, ఒకే ఒక్కటైన అవిభాజ్య ఆత్మలో అనేకత్వాన్ని ప్రవేశింపజేయలేవు. దీనికి సరళమైన కారణం ఏమిటంటే, ఆత్మ లోపల అభిప్రాయాలు మరియు ఆలోచనా విధానాలు ఉండవు కాబట్టి. యావత్ ఆలోచనా ప్రక్రియ మరియు తీర్మానాలు 'పరిమితమైనదే అయిన అహం-తోడైన మనస్సు' లోనే ఉంటాయి. వ్యక్తి ప్రత్యేక ఆత్మ, ఒక ఆత్మగా, ఆలోచించదు; ఆలోచించేది అహం-తోడైన మనస్సు మాత్రమే. ఆలోచించడం మరియు ఆలోచించడం ద్వారా వచ్చే జ్ఞానం, ఈ రెండూ కూడా పరిమిత 'అహం-తోడైన మనస్సుల'కు చెందిన అపరిపక్వమైన మరియు అసంపూర్ణమైన జ్ఞాన స్థితిలో మాత్రమే సాధ్యం అవుతాయి. వైయక్తిక ఆత్మలో ఆలోచనా ఉండదు మరియు ఆలోచన ద్వారా వచ్చే జ్ఞానమూ ఉండదు.

Para 382.4

Soul is infinite thought and intelligence

The individualized soul as Soul is infinite thought and infinite intelligence; there is no division between the thinker and the thinking and the conclusions of thinking, nor the duality of the subject and object. Only the ego-mind with the background of the soul can become the thinker. The individual soul as Soul, which is infinite thought and infinite intelligence, does not think or have any activity of the intellect. Intellect with its limited thinking comes into existence only with the finite ego-mind. In the completeness and the sufficiency of the infinite intelligence, which is the one Soul, there is no need for the intellect or its activities.

'అనంతమైన ఆలోచన మరియు అనంతమైన ప్రజ్ఞయే' ఆత్మ అంటే

వైయక్తిక ఆత్మ, ఆత్మగా అనంతమైన ఆలోచన మరియు అనంతమైన ప్రజ్ఞగా ఉంటుంది; అక్కడ ఆలోచించేవాడు మరియు ఆలోచన లేదా కర్త మరియు కర్మ అనే ద్వంద్వం మధ్య విభజన ఉండదు. ఆత్మను నేపధ్యంగా కలిగి ఉన్న అహం-తోడైన మనస్సు మాత్రమే ఆలోచనాపరుడుగా ఉంటుంది. అనంతమైన ఆలోచన మరియు అనంతమైన ప్రజ్ఞ అయిన వైయక్తిక ఆత్మ, ఆత్మగా ఆలోచన చేయదు లేదా బుద్ధి యొక్క ఏ కార్యకలాపాన్నీ చేపట్టదు. పరిమిత ఆలోచనతో ఉండే బుద్ధి, పరిమిత అహం-తోడైన మనస్సుతో కూడి మాత్రమే ఉనికిలోకి వస్తుంది. ఒకే ఒక్క ఆత్మయే అయిన 'అనంతప్రజ్ఞ' యొక్క సంపూర్ణతలో మరియు సమృద్ధిలో, బుద్ధి లేదా దాని కార్యకలాపాల అవసరం ఉండదు.

Para 383.1

God the only Reality

With the shedding of the last vestige of falsehoods created by Maya, the individualized soul not only knows its reality to be different from the gross, the subtle, or the mental body but it knows itself to be God, who is the only Reality. In this state the soul knows that the mind, the subtle body, and the physical body were all equally the creations of its own imagination, and that in reality they never existed. It knows that through Ignorance it conceived itself as the mind or the subtle body or the physical body. The individual soul knows also that, in a sense, it became the mind, the subtle body, and the gross body, and then identified itself with all these self-created illusions.

ఏకైక సత్యం భగవంతుడు మాత్రమే

మాయ సృష్టించిన అబద్ధాల చిట్టచివరి అవశేషం తొలగిపోవడంతో, వ్యక్తి ప్రత్యేక ఆత్మ, తాను 'స్థూల, సూక్ష్మ, మానసిక శరీరాల కంటే భిన్నమైనదానను' అని తెలుసుకుంటుంది; అంతేకాకుండా, తాను భగవంతుడను అనే సత్యాన్ని కూడా తెలుసుకొంటుంది. మనస్సు, సూక్ష్మ శరీరం, మరియు భౌతిక శరీరం – ఇవన్నీ సమానంగా తన స్వీయ ఊహ యొక్క సృష్టియే అనియు మరియు వాస్తవంలో వాటికి ఉనికి ఉండదనియు, ఈ స్థితిలో ఆత్మ తెలుసుకొంటుంది. అజ్ఞానం ద్వారా తనను తాను 'మనస్సును లేదా సూక్ష్మ శరీరాన్ని లేదా భౌతిక శరీరాన్ని' అని భావించానని ఆత్మ తెలుసుకొంటుంది. ఒక భావంలో, తాను గతంలో 'మనస్సును అయిపోయానని, సూక్ష్మ శరీరం అయిపోయానని మరియు స్థూల శరీరం అయిపోయానని' వైయక్తిక ఆత్మ తెలుసుకొంటుంది మరియు తద్వారా తాను 'తన స్వీయ సృష్టి అయిన భ్రాంతులతో తాదాత్మ్యం చెందానని' కూడా తెలుసుకుంటుంది.

Maya: Part IV

మాయ: భాగం IV

God and Maya

భగవంతుడు - మాయ

Page_384

Para 384.1

God above duality

God is infinite because He is above the limiting opposites of duality. He is above the limited aspects of good and bad, small and great, right and wrong, virtue and vice, happiness and misery; therefore He is infinite. If God were good rather than bad or bad rather than good, or if He were small rather than great or great rather than small, or if He were right rather than wrong or wrong rather than right, or if He were virtuous rather than evil or evil rather than virtuous, or if He were happy rather than miserable or miserable rather than happy-He would be finite and not infinite. Only by being above duality is God infinite.

భగవంతుడు ద్వంద్వానికి అతీతంగా ఉంటాడు

భగవంతుడు అనంతుడు. ఎందుకంటే, అతడు ద్వంద్వం యొక్క 'పరిమితులను కలుగజేసే పరస్పర వ్యతిరేకాలకు అతీతుడు కాబట్టి. మంచి-చెడు, అల్పమైనది-గొప్పది, తప్పు-ఒప్పు, పాపం-పుణ్యం, సుఖం-దుఃఖం – వీటన్నింటికీ భగవంతుడు అతీతుడు కాబట్టే, అతడు అనంతుడై ఉంటాడు. భగవంతుడు గనుక మంచివాడిగా ఉండే బదులు చెడ్డవానిగానే ఉండి ఉన్నట్లయితే లేదా చెడ్డవానిగా ఉండే బదులు మంచివానిగానే ఉండి ఉన్నట్లయితే; లేదా గొప్పవానిగా ఉండే బదులు అల్పమైనవానిగానే ఉండి ఉన్నట్లయితే, లేదా అల్పమైనవానిగా ఉండే బదులు గొప్పవానిగానే ఉండి ఉన్నట్లయితే; లేదా తప్పుచేసే వానిగా ఉండే బదులు సరైనది చేసేవానిగానే ఉండి ఉన్నట్లయితే; లేదా సరైనది చేసేవానిగా ఉండే బదులు తప్పుచేసేవానిగానే ఉండి ఉన్నట్లయితే; లేదా పుణ్యాత్మునిగా ఉండే బదులు పాపాత్మునిగానే ఉండి ఉన్నట్లయితే; లేదా పాపాత్మునిగా ఉండే బదులు పుణ్యాత్మునిగానే ఉండి ఉన్నట్లయితే; లేదా దుఃఖిస్తూ ఉండే బదులు సంతోషంగానే ఉండి ఉన్నట్లయితే లేదా సంతోషంగా ఉండే బదులు దుఃఖిస్తూనే ఉండి ఉన్నట్లయితే—— భగవంతుడు అపరిమితుడు కాకుండా పరిమితుడే అయి ఉండేవాడు.

Para 384.2

Infinite cannot be dual part of finite

Whatever is infinite transcends duality; it cannot be a part of duality. That which is truly infinite cannot be the dual part of the finite. If the Infinite is regarded as existing side by side with the finite, it is no longer infinite; for it then becomes the second part of duality. God, who is infinite, cannot descend into duality. So the apparent existence of duality, as infinite God and the finite world, is illusory. God alone is real; He is infinite, one without a second. The existence of the finite is only apparent; it is false; it is not real.

అనంతుడు, పరిమితానికి చెందిన ద్వంద్వంలో ఒక భాగం కాజాలడు

అనంతమైనది ఏదైనా సరే, ద్వంద్వానికి అతీతంగా ఉంటుంది; అది ఎప్పటికీ ద్వంద్వంలో ఒక భాగం కాజాలదు. నిజంగా అనంతమైనది పరిమితం యొక్క ద్వంద్వభాగం కాజాలదు. అనంతాన్ని గనుక పరిమితానికి ప్రక్కప్రక్కనే (నాణానికి మరోవైపు ఉండేటట్టుగా) ఉండేదిగా భావించినట్లయితే, అది ఇక ఎంత మాత్రమూ అనంతమైనది కాదు; ఎందుకంటే, అప్పుడది ద్వంద్వంలోని రెండవ భాగం అయిపోతుంది కాబట్టి. అనంతుడైన భగవంతుడు ద్వంద్వంలోనికి దిగి రాలేడు. కనుక, 'అనంతమైన భగవంతునిగా' మరియు పరిమితమైన ప్రపంచంగా' కనిపించే ద్వంద్వం యొక్క అస్తిత్వం భ్రాంతికరమైనది. భగవంతుడొక్కడే సత్యం. అతడు అనంతుడు, అద్వితీయుడు. పరిమితం యొక్క అస్తిత్వం 'పైకి ఉన్నట్టు కనిపించేది' మాత్రమే, అది అబద్ధం. అది వాస్తవమైనది కాదు.

Para 384.3

World of finite things created by Maya

How does the false world of finite things come into existence? Why does it exist? It is created by Maya, or the principle of Ignorance. Maya is not illusion; it is the creator of Illusion. Maya is not false; it is

that which gives false impressions. Maya is not unreal; it is that which makes the real appear unreal and the unreal appear real. Maya is not duality; it is that which causes duality.

పరిమితమైన విషయాలతో కూడిన ప్రపంచం మాయ చేతనే సృష్టింపబడుతుంది

పరిమితమైన విషయాలతో కూడిన ఈ అబద్ధపు ప్రపంచం ఉనికిని ఎలా సంతరించుకుంది? ఎందుకు సంతరించుకొంది? అది 'మాయ లేదా అజ్ఞానం యొక్క సూత్రం' చేతనే సృష్టింపబడింది. 'మాయ' అనేది భ్రాంతి కాదు. 'మాయ' అనేది భ్రాంతికి సృష్టికర్త. మాయ అబద్ధం కాదు. మాయ అబద్ధపు సంస్కారాలను కలిగిస్తుంది. మాయ అవాస్తవమైనది కాదు. వాస్తవాన్ని 'వాస్తవం కానిదిగా కనిపించెలా చేసేది' మరియు 'వాస్తవం కానదాన్ని వాస్తవమైనదిగా కనిపించేలా చేసేది' మాయయే. మాయ ద్వంద్వం కాదు; ద్వంద్వాన్ని కలిగించేదే మాయ.

Page_385

Para 385.1

Illusion of finitehood

For the purposes of intellectual explanation, however, Maya must be looked upon as being infinite. It creates the illusion of finitehood, yet it is not in itself finite. All the illusions created by Maya are finite; and the entire universe of duality, which appears to exist due to Maya, is also finite. The universe may seem to contain innumerable things, but that does not make it infinite. Stars may be countless; there are a huge number, but the total collection of stars is nevertheless finite. Space and time might seem to be infinitely divisible, but they are nevertheless finite. Everything that is finite and limited belongs to the world of Illusion, though the principle that causes this illusion of finite things must, in a sense, be regarded as not being an illusion.

పరిమితత్వం అనే భ్రాంతి

అయితే, మేధోపరమైన వివరణ కోసం, మాయను తప్పనిసరిగా అపరిమితమైనదిగానే పరిగణించాలి. మాయ, పరిమితత్వం అనే భ్రాంతిని సృష్టిస్తుంది. అయినప్పటికీ, మాయ దానికది పరిమితమైనది కాదు. మాయచే సృష్టింపబడిన భ్రాంతులన్నీ పరిమితమైనవే, మరియు మాయ కారణంగా ఉన్నట్టు కనిపించే యావత్ ద్వంద్వ ప్రపంచమూ కూడా పరిమితమైనదే. విశ్వం, అసంఖ్యాకమైన విషయాలను కలిగి ఉన్నట్టు అనిపించవచ్చును. అయినప్పటికీ, అలా కనిపించడం కారణంగా విశ్వం అనంతమైనది కాజాలదు. నక్షత్రాలు లెక్కలేనన్ని ఉండవచ్చును; భారీ సంఖ్యలోనే ఉండవచ్చును. అయినప్పటికీ, ఈ అసంఖ్యాకమైన నక్షత్రాల మొత్తం సంఖ్య పరిమితమైనదే అవుతుంది. ప్రదేశం మరియు కాలం అనంతంగా విభజింపబడినట్టు అనిపించవచ్చును. అయినప్పటికీ, అవి పరిమితమైనవే. పరిమితమైన ప్రతీ విషయమూ మిథ్యా ప్రపంచానికి చెందినదే. అయితే, ఈ పరిమిత విషయాల భ్రాంతికి కారణమైన సూత్రాన్ని మాత్రం, ఒక భావంలో, ఒక భ్రాంతిగా పరిగణించకూడదు.

Para 385.2

Maya not limited by space and time

Maya cannot be considered as being finite. A thing becomes finite by being limited by space and time. Maya does not exist in space and cannot be limited by it. Maya cannot be limited in space because space is itself the creation of Maya. Space, with all that it contains, is an illusion and is dependent upon Maya. Maya, however, is in no way dependent upon space. Hence it cannot be finite through any limitations of space. Nor can Maya be finite because of any limitations of time. Though Maya comes to an end in the state of Superconsciousness, it need not be considered finite for that reason. Maya cannot have a beginning or end in time because time itself is a creation of Maya. Any view that makes Maya a happening that takes place at some time and disappears after some time puts Maya in time and not time in Maya. Time is in Maya; Maya is not in time. Time, as well as all happenings in time, is the creation of Maya. Maya is in no way limited by time. Time comes into existence because of Maya and disappears when Maya disappears. God is timeless Reality; thus the realization of God, and the disappearance of Maya, is a timeless act.

మాయ 'ప్రదేశానికి మరియు కాలానికి' పరిమితమై ఉండదు

మాయను పరిమితమైనదిగా పరిగణించడం సాధ్యం కాదు. ప్రదేశం మరియు కాలానికి లోబడి ఉండడం వలన ఒక విషయం పరిమితమైనది అవుతుంది. మాయ 'ప్రదేశం'లో ఉండదు కనుక దానిచేత పరిమితం చేయబడదు. మాయ ప్రదేశంచేత ఎందుకు పరిమితం చేయబడదంటే, ప్రదేశం అనేది సాక్షాత్తు మాయ యొక్క సృష్టియే కాబట్టి. ప్రదేశం—అది కలిగి ఉన్న అన్నింటితో సహా— భ్రాంతి మాత్రమే మరియు మాయ మీద ఆధారపడి ఉండేదే. అయితే మాయ మాత్రం ఏ విధంగానూ ప్రదేశం మీద ఆధారపడి ఉండదు. కనుక, ప్రదేశానికి ఉన్న పరిమితుల చేత మాయ పరిమితం చేయబడలేదు. అదే విధంగా, కాలం యొక్క పరిమితుల చేత కూడా మాయ పరిమితం చేయబడలేదు. పరమ చైతన్య స్థితిలో మాయ అంతమైపోయినప్పటికీ, ఆ కారణంగా దానిని పరిమితమైనదిగా పరిగణించవలసిన అవసరం లేదు. కాలంలో, మాయకు ఒక ప్రారంభం ఉండజాలదు మరియు ఒక ముగింపు ఉండజాలదు. ఎందుకంటే, కాలం మాయ యొక్క సృష్టియే కాబట్టి. మాయను గనుక ఏదో ఒక సమయంలో సంభవించేదిగాను, కొంతకాలం తరువాత అదృశ్యమయ్యేదిగాను పరిగణించే ఏ దృక్పథమైనా సరే, కాలాన్ని మాయలో ఉంచడానికి బదులుగా మాయను కాలంలో ఉంచుతుంది. కాలం అనేది మాయలో ఉంటుంది. అంతేకాని మాయ కాలంలో ఉండదు. కాలం మరియు కాలంలో సంభవించే సంఘటనలన్నీ మాయ యొక్క సృష్టియే. మాయ ఏ విధంగానూ కాలం చేత పరిమితం చేయబడదు. మాయ కారణంగానే కాలం ఉనికిని సంతరించుకుంటుంది మరియు మాయ అదృశ్యమవ్వగానే కాలం కూడా అదృశ్యమైపోతుంది. నిత్యమైన సత్యమే భగవంతుడు. అందుచేత, 'భగవదనుభవం మరియు మాయ యొక్క ఆదృశ్యం' కాలానికి అతీతమైన ఒక క్రియ.

Page_386

Para 386.1

Maya as infinite ultimately untrue

Nor can Maya be considered finite for any other reasons. If it were finite, it would be an illusion; and being an illusion, it would not have any potency to create other illusions. Thus Maya is best regarded

as being both real and infinite, in the same way that God is usually regarded as being both real and infinite. Among all possible intellectual explanations, the explanation that Maya, like God, is both real and infinite is most acceptable to the intellect of man. Nevertheless, Maya cannot be ultimately true. Wherever there is duality, there is finitehood on both sides. The one thing limits the other. There cannot be two real Infinites. There can be two huge entities, but there cannot be two infinite entities. If we have the duality of God and Maya and if both are regarded as coordinate existences, then the infinite reality of God would be considered as the second part of a duality. Therefore the intellectual explanation that Maya is real does not have the stamp of final knowledge, though it is the most plausible explanation.

మాయ అనంతమైనది అనేది అంతిమంగా నిజం కాదు

ఏ ఇతర కారణాల వలన మాయను పరిమితమైనదిగా పరిగణించజాలము. మాయ అలా పరిమితమైనది అయి ఉన్నట్లయితే, అది ఒక భ్రాంతి అయి ఉండేది. ఒక భ్రాంతిగా, దానికి ఇతర భ్రాంతులను సృష్టించే సామర్థ్యం ఉండదు. భగవంతుడు ఎలా అయితే సాధారణంగా యదార్థమైనవాడిగాను మరియు అనంతునిగాను పరిగణింపబడతాడో, అదే విధంగా, మాయ కూడా ఉత్తమంగా 'యదార్థమైనదిగాను మరియు అనంతమైనదిగాను' పరిగణింపబడుతుంది. అవకాశం ఉన్న మేధోపరమైన వివరణలన్నింటిలోనూ, 'భగవంతునిలాగే మాయ కూడా యదార్థమైనది మరియు అనంతమైనది' అనే వివరణ మానవ మేధస్సుకు అత్యంత ఆమోదయోగ్యంగా ఉంటుంది. అయినప్పటికీ, మాయ అంతిమంగా యదార్థం కాజాలదు. ద్వంద్వం ఉన్నచోట, రెండు వైపులా పరిమితత్వమే ఉంటుంది. ద్వంద్వంలోని ఒక విషయం (ఒక ధ్రువం) రెండవ విషయాన్ని (ధృవాన్ని) పరిమితం చేస్తుంది. యదార్థమైన అనంతాలు రెండు ఉండడం సాధ్యం కాదు కదా! రెండు భారీ అస్తిత్వాలు ఉండవచ్చును కానీ రెండు అనంతమైన అస్తిత్వాలు ఉండడం సాధ్యం కాదు. ఒకవేళ మనకు 'భగవంతుడు, మాయ అనే ద్వంద్వత్వం' ఉన్నట్లయితే, మరియు రెండూ సమన్వయపూర్వకమైన అస్తిత్వాలుగా పరిగణింపబడినట్లయితే, అప్పుడు భగవంతుని అనంత వాస్తవికత ద్వంద్వం యొక్క రెండవ భాగంగా పరిగణింపబడుతుంది. అందువలన, మాయ యదార్థమైనది అనే మేధోపరమైన వివరణ అత్యంత నమ్మదగినదే అయినప్పటికీ, దానికి అంతిమ జ్ఞానం అనే రాజముద్ర ఉండదు.

Para 386.2

Intellectual difficulty in understanding Maya

There are difficulties in regarding Maya as illusory and also as ultimately real. Thus all attempts of the limited intellect to understand Maya lead to an impasse. On the one hand, if Maya is regarded as finite, it itself becomes illusory; and then it cannot account for the illusory world of finite things. Therefore Maya has to be regarded as being both real and infinite. On the other hand, if Maya is regarded as being ultimately real, Maya itself becomes a second part of the duality of another infinite Reality, namely God. Hence from this point of view, Maya actually seems to become finite and therefore unreal. So Maya cannot be ultimately real, though it has to be regarded as such in order to account for the illusory world of finite objects.

మాయను అర్థం చేసుకోవడంలో ఉన్న మేధోపరమైన కష్టం

మాయను భ్రాంతిమయమైనదిగా పరిగణించడంలోనూ, అలాగే అంతిమంగా యదార్థమైనదిగా పరిగణించడంలోనూ ఇబ్బందులు ఉన్నాయి. ఆ విధంగా, మాయను అర్థం చేసుకోడానికి పరిమితమైన మేధస్సు చేసే ప్రయత్నాలన్నీ ప్రతిష్టంభనకే దారి తీస్తాయి. ఒకవైపు, మాయ పరిమితమైనదిగా పరిగణింపబడినట్లయితే దానికది భ్రాంతిమాయమైనది అయిపోతుంది; అప్పుడది పరిమిత విషయాలకు సంబంధించిన భ్రాంతిమయమైన ప్రపంచానికి ఒక కారణంగా ఉండలేదు. కనుక, మాయ యదార్థమైనదిగాను మరియు అనంతమైనదిగాను పరిగణింపబడాలి. మరో వైపు, మాయ అంతిమంగా యదార్థమైనదని పరిగణింపబడినట్లయితే, మాయ మరొక అనంతత అనగా భగవంతుని యొక్క ద్వంద్వత్వంలో రెండవ భాగం అయిపోతుంది. కనుక, ఈ దృష్టి కోణంలో, మాయ వాస్తవంగా పరిమితమైపోయినట్టు మరియు అవాస్తవమైనదిగాను అనిపిస్తుంది. ఆ విధంగా, పరిమిత విషయాలకు సంబంధించిన భ్రాంతిమయమైన ప్రపంచానికి ఒక కారనండా ఉండడం కోసం మాయ యదార్థమమైనదిగా పరిగణింపబడినప్పటికీ, అది వాస్తవంగా యదార్థమైనది కాజాలదు.

Para 386.3

Maya as God's shadow

In whatever manner the limited intellect tries to understand Maya, it falls short of true understanding. It is not possible to understand Maya through the limited intellect; it is as unfathomable as God. God is unfathomable, ununderstandable; so is Maya unfathomable, ununderstandable. Thus it is said that Maya is God's shadow. Where a person is, there is his shadow also. Where God is, there is this inscrutable Maya. Though God and Maya are inscrutable for the limited intellect working in the domain of duality, they can be thoroughly understood in their true nature in the final knowledge of Realization. The enigma of the existence of Maya can never be finally solved until after Realization, when it is known that Maya does not exist in Reality.

భగవంతుని ఛాయగా మాయ

పరిమిత మేధస్సు మాయను అర్థం చేసుకోడానికి ఏ విధంగా ప్రయత్నించినప్పటికీ, అది నిజమైన అవగాహనను పొందడంలో విఫలమౌతుంది. పరిమిత మేధస్సు ద్వారా మాయను అర్థం చేసుకోవడం సాధ్యం కాదు; భగవంతుడు ఎంత గంభీరుడో, మాయ కూడా అంతే గంభీరమైనది. భగవంతుడు గంభీరుడు మరియు అర్థం చేసుకోడానికి సాధ్యం కానివాడు. అలాగే, మాయ కూడా గంభీరమైనది మరియు అర్థం చేసుకోడానికి సాధ్యం కానిదే. ఆ విధంగా, మాయ భగవంతుని ఛాయగా చెప్పబడుతుంది. ఒక వ్యక్తి ఎక్కడుంటే, అతని ఛాయ కూడా అక్కడే ఉంటుంది. భగవంతుడు ఎక్కడుంటే, అంతుచిక్కని ఈ మాయ కూడా అక్కడే ఉంటుంది. ద్వంద్వం యొక్క పరిధిలో పనిచేసే పరిమిత బుద్ధికి భగవంతుడు మరియు మాయ కూడా అంతు చిక్కనివిగానే ఉన్నప్పటికీ, భగవదనుభవం యొక్క అంతిమ జ్ఞానంలో అవి క్షుణ్ణంగా అర్థం చేసుకోబడతాయి. మాయ యొక్క ఉనికి అనే చిక్కుముడి చివరకు భగవదనుభవం పొందేంతవరకు పరిష్కరింపబడదు. భగవనుభవం పొందినప్పుడు వాస్తవానికి మాయకు ఉనికే ఉండదని తెలియవస్తుంది.

Para 387.1

Two states in which Maya does not exist

There are two states in which Maya does not exist: in the original unconscious state of Reality there is no Maya and in the Self-conscious, or Superconscious, state of God there is no Maya. It exists only in God's consciousness of the phenomenal world of duality, that is, when there is consciousness of the gross world or of the subtle world or of the mental world. Maya exists when there is no Self-consciousness but only consciousness of the imagined other, and when consciousness is helplessly dominated by the false categories of duality. Maya exists only from the point of view of the finite. It is only as illusion that Maya exists as a real and infinite creator of unreal and finite things.

మాయ ఉండని రెండు స్థితులు

మాయ ఉండని స్థితులు రెండు ఉన్నాయి: సత్యం యొక్క 'ఆదిమూల ఎరుకలేని స్థితి' లో మాయ ఉండదు. అలాగే, స్వస్వరూపం గురించి ఎరుక ఉన్న స్థితిలో లేదా భగవంతుని పరమ చైతన్య స్థితిలో మాయ ఉండదు. దృశ్యమాన ద్వంద్వ ప్రపంచం గురించి భగవంతునికుండే చైతన్యంలో మాత్రమే, అనగా స్థూల ప్రపంచం గురించి గాని, సూక్ష్మ ప్రపంచం గురించి గాని, మానసిక ప్రపంచం గురించి గాని చైతన్యం ఉన్నప్పుడే, మాయ ఉంటుంది. స్వస్వరూప చైతన్యం లేనప్పుడు, 'ఊహలో మాత్రమే ఉండే ఇతరమైన' దాని గురించిన చైతన్యం మాత్రమే ఉన్నప్పుడు మరియు చైతన్యం నిస్సహాయంగా అసత్య రకాల ద్వంద్వం యొక్క ఆధిపత్యంలో ఉన్నప్పుడు, మాయ ఉంటుంది. పరిమితం యొక్క దృష్టిలో మాత్రమే మాయ ఉనికిలో ఉంటుంది. మాయ భ్రాంతిగా మాత్రమే ఉంటుంది, అనగా 'వాస్తవంకానివి మరియు పరిమితమైనవి అయిన విషయాలకు ఒక నిజమైన మరియు అనంతమైన సృష్టికర్తగా' మాత్రమే మాయ ఉనికి కలిగి ఉంటుంది.

Para 387.2

Knowledge of Realization

In the last and the only Truth of Realization, nothing exists except infinite and eternal God. There the illusion of finite things as separate from God has vanished, and with it also has vanished Maya, the creator of this illusion. Self-knowledge comes to the soul by looking within, and by overcoming Maya. In this Self-knowledge it not only knows that the different ego-minds and bodies never existed but also that the entire universe and Maya itself never existed as a separate principle. Whatever reality Maya ever had is now swallowed up in the indivisible being of the one Soul. The individualized soul now knows itself to be what it has always been- eternally Self-realized, eternally infinite in knowledge, bliss, power, and existence, and eternally free from duality. But this highest form of Self-knowledge is inaccessible to the intellect, and it is incomprehensible except to those who have attained the heights of final Realization.

భగవదనుభవ జ్ఞానం

భగవదనుభవం యొక్క చివరి మరియు ఏకైక సత్యంలో, అనంతుడు మరియు శాశ్వతుడు అయిన భగవంతుడు మినహా మరేదీ ఉండదు. 'భగవంతుడి నుండి వేర్పాటు' అనే పరిమిత విషయాల భ్రాంతి అక్కడ అదృశ్యమౌతుంది మరియు దానితోపాటు ఈ

భ్రాంతికి సృష్టికర్త అయిన మాయ కూడా అదృశ్యమౌతుంది. లోపలికి చూడడం ద్వారాను, మాయను అధిగమించడం ద్వారానూ ఆత్మకు స్వస్వరూప జ్ఞానం వస్తుంది. ఈ స్వస్వరూప జ్ఞానంలో విభిన్నమైన అహం తోడైన మనస్సులు మరియు శరీరాలు ఎన్నడూ లేనే లేవని తెలుస్తుంది. అంతేకాకుండా, యావత్ విశ్వం మరియు ఒక ప్రత్యేక సూత్రంగా మాయ ఎన్నడూ లేనేలేవని కూడా తెలుస్తుంది. మాయకు ఏ పాటి వాస్తవికత ఉన్నా కూడా, ఇప్పుడు అది ఒకే ఒక్క ఆత్మ యొక్క అవిభాజ్య అస్తిత్వంలో మింగివేయబడుతుంది. "తాను శాశ్వతంగా స్వస్వరూప జ్ఞానం కలదానిని, జ్ఞానంలోనూ, ఆనందంలోను, శక్తిలోను మరియు అస్తిత్వంలోను శాశ్వతంగా అనంతమైనదానను; మరియు శాశ్వతంగా ద్వంద్వం నుండి స్వేచ్ఛ కలిగిన దానను అని ఇప్పుడు, వ్యక్తిప్రత్యేకం గావించబడిన ఆత్మ తెలుసుకొంటుంది. అయితే, స్వస్వరూప-జ్ఞానం అనే ఈ అత్యున్నత స్థితి బుద్ధికి అందుబాటులో ఉండదు. అంతిమ భగవదనుభవం అనే శిఖరాలను అధిరోహించినవారికి తప్ప ఇది (స్వస్వరూప-జ్ఞానం) అర్థం కాదు.

The Conditions of Happiness: Part I

ఆనందంగా ఉండడానికి అవసరమైన పరిస్థితులు: భాగం II

The Overcoming of Suffering Through Detachment

నిస్సంగం (అంటిపెట్టుకోకుండా ఉండడం) ద్వారా బాధను అధిగమించడం

Page_388

Para 388.1

Everyone seeks happiness

Every creature in the world is seeking happiness, and man is no exception. Seemingly man sets his heart on many kinds of things, but ultimately all that he desires or undertakes is for the sake of happiness. If he is keen to have power, it is because he expects to derive happiness from its use. If he strives for money, it is because he thinks it will secure the conditions and means for his happiness. If he seeks knowledge, health, or beauty, science, art, or literature, it is because he feels that his pursuit of happiness is directly dependent upon them. If he struggles for worldly success and fame, it is because he hopes to find happiness in their attainment. Through all his endeavors and pursuits, man wants to be happy. Happiness is the ultimate motive power, which drives him in all that he does.

ప్రతి ఒక్కడూ ఆనందాన్నే కోరుకుంటాడు

ప్రపంచంలోని ప్రతి ప్రాణీ ఆనందాన్ని కోరుకుంటుంది. దీనికి మానవుడు మినహాయింపు కాదు. మానవుడు తన హృదయాన్ని అనేక రకాల విషయాలపై లగ్నం చేసినట్టు కనిపిస్తాడు. అయితే అంతిమంగా, అతడు కోరుకొనేది ఆనందాన్నే మరియు విభిన్న వ్యవహారాలకు పూనుకునేది ఆనందాన్ని పొందడానికే. అతడు అధికారం కలిగి ఉండడానికి ఆసక్తి చూపించేది, దానిని

ఉపయోగించి ఆనందాన్ని పొందాలనే ఆశతోనే. అలాగే డబ్బు కోసం వెంపర్లాడేది, తన ఆనందానికి అవసరమైన పరిస్థితులను మరియు వనరులను అది సమకూరుస్తుందని అతడు భావించడం వల్లనే. అతడు జ్ఞానాన్ని, ఆరోగ్యాన్ని లేదా అందాన్ని, శాస్త్ర విజ్ఞానాన్ని, కళలను లేదా సాహిత్యాన్ని కోరుకొనేది, 'ఆనందం కోసం తన అన్వేషణ' నేరుగా వాటి మీదే ఆధారపడి ఉందని అతడు భావించడం వల్లనే. అతడు ప్రాపంచిక విజయం కోసం మరియు కీర్తి కోసం పోరాడేది, వాటిని సాధించడం ద్వారా అతడు ఆనందాన్ని పొందవచ్చనే ఆశతోనే. మానవుడు, తన ప్రయత్నాలన్నింటి ద్వారా మరియు అన్వేషణలన్నింటి ద్వారా ఆనందంగా ఉండడాన్నే కోరుకుంటాడు. ఆనందం అనేది అంతిమ ప్రేరణా శక్తి. ఈ శక్తియే అతణ్ణి అన్ని విధాలుగాను నడిపిస్తుంది.

Para 388.2

Intertwining of pleasure and pain

Everyone seeks to be happy, yet most persons are immersed in some kind of suffering. If at times they do get small installments of happiness in their lives, it is neither unadulterated nor abiding. Their lives are never a series of unmixed pleasures. It moves between the opposites of pain and pleasure, which are entwined like darkened clouds and shining rainbows. The moments of pleasure occasionally appearing in their lives soon vanish-like rainbows, which shine in their splendor only to disappear from the sky. If these moments of pleasure leave any trace, it is of a memory that only augments the pain of having lost them. Such memory is an invariable legacy of most pleasures.

సుఖ దుఃఖాలు ఒకదానితో ఒకటి పెనవేసుకొని ఉండడం

ప్రతివాడూ ఆనందంగా ఉండాలనే కోరుకుంటాడు. అయినప్పటికీ, అత్యధికమంది వ్యక్తులు ఏదో ఒక రకమైన బాధలో మునిగే ఉంటారు. అప్పుడప్పుడు, వారు కొంచెం కొంచెంగా ఆనందాన్ని పొందినప్పటికీ, అది కల్తీలేకుండాను ఉండదు మరియు శాశ్వతంగాను ఉండదు. వారి జీవితాలు ఎప్పుడూ కేవలం ఆనందం మాత్రమే ఉండే ఒక పరంపర కాదు. మానవుని జీవితం దుఃఖానికీ మరియు సుఖానికీ మధ్య కదలాడుతూ ఉంటుంది. ఈ సుఖ దుఃఖాలు రెండూ చీకటి మేఘాలు మరియు మెరిసే ఇంద్ర ధనుస్సుల వలె ఒకదానితో ఒకటి పెనవేసుకుపోయి ఉంటాయి. వారి జీవితాలలో అప్పుడప్పుడు కనిపించే ఆనంద క్షణాలు, శోభాయమానంగా క్షణకాలంపాటు మెరిసి తిరిగి ఆకాశంలోనికి అదృశ్యమైపోయే ఇంద్రధనస్సు వంటివే. ఈ ఆనంద క్షణాలు ఏదైనా జాడను విడిచిపెట్టేనట్లయితే, ఆ జ్ఞాపకం దానిని కోల్పోవడం వలన కలిగే బాధను మరింత పెంచేదే. అత్యధిక ఆనందాలు అటువంటి జ్ఞాపకాన్ని అనివార్యమైన వారసత్వంగా వదిలిపెడతాయి.

Page_389

Para 389.1

Desire bears two kinds of fruit

Man does not seek suffering, but it comes to him as an inevitable outcome of the very manner in which he seeks happiness. He seeks happiness through the fulfillment of his desires, but such fulfillment is never an assured thing. Hence in the pursuit of desires, man is also unavoidably preparing for the suffering from their nonfulfillment. The same tree of desire bears two kinds of fruit: one sweet,

which is pleasure, and one bitter, which is suffering. If this tree is allowed to flourish it cannot be made to yield just one kind of fruit. Those who have bid for one kind of fruit must be ready to have the other also. Man pursues pleasure furiously and clings to it fondly when it comes. He tries to avoid the impending suffering desperately, and smarts under it with resentment. His fury and fondness are not of much avail, for his pleasure is doomed to fade and disappear one day. And his desperation and resentment are equally of no avail, for he cannot escape the suffering that results.

కోరిక రెండు రకాల ఫలాలను కాస్తుంది

మానవుడు బాధను కోరుకోడు. కాని, అతడు ఆనందాన్ని కోరుకొనే విధానం యొక్క అనివార్యమైన ఫలితంగానే అది వస్తుంది. అతడు తన కోరికలను తీర్చుకోవడం ద్వారా ఆనందాన్ని కోరుకుంటాడు. కాని, అతని కోరికలు నెరవేరడం అనేది ఎన్నడూ నిశ్చయంగా జరిగే విషయం కాదు. కనుక, కోరికలను తీర్చుకునే ప్రయత్నంలో, అవి నెరవేరకపోవడం ద్వారా ఏర్పడే బాధను మానవుడు అనివార్యంగా ఎదుర్కోవలసి ఉంటుంది. కోరిక అనే ఒకే చెట్టు రెండు రకాల ఫలాలను కాస్తుంది: ఒకటి తీయని ఫలం- ఇదే ఆనందం; మరొకటి చేదు ఫలం- ఇదే బాధ. చెట్టును ఏపుగా పెరగడానికి అనుమతించినట్లయితే, దానికి కేవలం ఒక రకం ఫలం మాత్రమే కాయదు. ఒక రకం ఫలాన్ని కావాలనుకొనేవారు మరొక రకం ఫలాన్ని స్వీకరించడానికి కూడా సిద్ధంగా ఉండాలి. మానవుడు ఆనందాన్ని పొందడం కోసం అతి తీవ్రంగా ప్రయత్నిస్తాడు. అది వచ్చినప్పుడు ప్రేమగా దానిని అంటిపెట్టుకొని ఉంటాడు. రాబోయే బాధను నివారించడానికి తీవ్రంగా ప్రయత్నిస్తాడు మరియు అయిష్టంగానే ఆ బాధను సహిస్తాడు. అతని కోపానికి గాని మరియు ఇష్టానికి గాని పెద్దగా ప్రయోజనం ఉండదు. ఎందుకంటే, అతని ఆనందం ఒక రోజు వాడిపోయి, అదృశ్యమౌతుంది కాబట్టి. అలాగే, అతని నిరాశలో నుండి పుట్టిన తెగింపు మరియు ఆగ్రహం కూడా ఎటువంటి ప్రయోజనం లేనట్టివే. ఎందుకంటే, పర్యవసానంగా వచ్చే బాధను అతడు తప్పించుకోలేడు కాబట్టి.

Para 389.2

Changing moods

Goaded by multifarious desires, man seeks the pleasures of the world with unabating hope. His zest for pleasures does not remain unalloyed, however, because even while he is reaching for the cup of pleasure, he often has to gulp down doses of suffering. His enthusiasm for pleasure is abated by suffering, which often follows in pleasure's wake. He is subject to sudden moods and impulses. Sometimes he is happy and elated, at other times he is very unhappy and downhearted. His moods change as his desires are fulfilled or frustrated. Satisfaction of some desires yields momentary happiness; but this happiness does not last, and it soon leads to the reaction of depression. His moods subject him to ups and downs and to constant change.

మారుతూ ఉండే మనో వైఖరులు

చిత్రవిచిత్రములైన కోరికల ప్రేరణ కారణంగా, మానవుడు ఎప్పటికీ ఎడతెగని ఆశతో ప్రాపంచిక సుఖాలను కోరుకుంటాడు. అయితే, ఆనందం కోసం అతని ఆతృత కల్తీలేకుండా కొనసాగదు. ఎందుకంటే, ఆనందాన్ని చేరుకొనే ప్రయత్నంలో, తరచూ బాధను కూడా కొంచెం కొంచెంగా మింగవలసి ఉంటుంది. ఆనందం పట్ల అతని ఆతృతకు బాధలు ఆటంకమౌతాయి. ఆనంద ఘడియలను ఈ బాధలు తప్పనిసరిగా అనుసరించే ఉంటాయి. అతడు ఆకస్మికమైన మనో వైఖరులకు మరియు ప్రేరణలకు

లోనౌతూ ఉంటాడు. కొన్నిసార్లు, అతడు ఆనందంగాను మరియు ఉల్లాసభరితంగానూ ఉంటాడు. ఇతర సమయాలలో అతడు విచారంగాను మరియు నిరుత్సాహంగాను ఉంటాడు. అతని కోరికలు నెరవేరడంతో లేదా తీరకపోవడంతో అతని మనోవైఖరులు మారుతూ ఉంటాయి. కొన్ని కోరికలు నెరవేరినప్పుడు, క్షణికమైన ఆనందం కలుగుతుంది. కాని, ఈ ఆనందం కొనసాగదు. త్వరలోనే అది వ్యాకులత అనే ప్రతిచర్యకు దారి తీస్తుంది. అతని మనో వైఖరులు అతణ్ణి ఆటుపోట్లకు, నిరంతరమైన మార్పులకు గురి చేస్తాయి.

Para 389.3

Suffering caused by desires

Fulfillment of desires does not lead to their termination; they are submerged for awhile only to reappear with added intensity. When a person is hungry, he eats to satisfy the desire, but soon feels hungry again. If he eats too much, even in the fulfillment of his desire he experiences pain and discomfort. It is the same with all the desires of the world; they can only yield a happiness that is fleeting. Even in the very moment of their fulfillment, the happiness they yield has already begun to fade and vanish. Worldly desires can therefore never lead to abiding happiness. On the contrary, they invariably invite unending suffering of many kinds. When an individual is full of worldly desires, a plentiful crop of suffering is unavoidably in store for him. Desire is inevitably the cause of much suffering: this is the law.

బాధకు కోరికలే కారణం

కోరికలు నెరవేరడం అనేది కోరికల అంతానికి దారితీయదు. కోరికలు కొంత సేపు మునిగి ఉంటాయి(కనిపించవు), కాని రెట్టించిన తీవ్రతతో తిరిగి కనిపిస్తాయి. ఒక వ్యక్తి ఆకలితో ఉన్నప్పుడు, కోరికను తీర్చుకోడానికి అతడు ఆహారాన్ని తింటాడు. కాని త్వరలోనే అతనికి మళ్ళీ ఆకలిగా అనిపిస్తుంది. అతడు ఎక్కువగా తిన్నట్లయితే, అతని కోరిక నెరవేరడంలోనే, అతడు నొప్పిని మరియు అసౌకర్యాన్ని అనుభవిస్తాడు. ప్రపంచంలోని అన్ని కోరికల విషయంలోనూ ఇలాగే జరుగుతుంది. అవి క్షణికమైన ఆనందాన్ని మాత్రమే ఇవ్వగలవు. కోరికలను తీర్చుకొనే క్షణంలోనే, తద్వారా కలిగే ఆనందం క్షీణించడం మరియు అదృశ్యమవ్వడం ప్రారభమౌతుంది. కనుక, ప్రాపంచిక కోరికలు ఎప్పటికీ శాశ్వతమైన ఆనందానికి దారితీయలేవు. దానికి భిన్నంగా, ఆ కోరికలు అనేక రకాలకు చెందిన అంతులేని బాధలను ఎప్పుడూ ఆహ్వానిస్తాయి. ఒక వ్యక్తి ప్రాపంచిక కోరికలతో నిండిపోయినప్పుడు, బాధలు సమృద్ధిగా అతని కోసం వేచి ఉంటాయి. కోరిక అనివార్యంగా చాలా బాధలకు కారణం అవుతుంది: ఇదే శాశనం.

Page_390

Para 390.1

Mitigation of desires through suffering

If a person experiences or visualizes the suffering that waits upon desires, his desires become mitigated. Sometimes intense suffering makes him detached from worldly life, but this detachment is

often again set aside because of a fresh flood of desires. Many persons temporarily lose their interest in worldly objects due to the impact of acute suffering brought on by desires, but detachment must be lasting if it is to pave the way for freedom from desires. There are varying degrees of detachment, and not all of them are lasting.

బాధ ద్వారా కోరికలను తగ్గించుకోవడం

ఒక వ్యక్తి బాధను అనుభవించినప్పుడు లేదా కోరికల వలన సంభవించబోయే బాధలను ఊహించినప్పుడు, అతని కోరికలు తగ్గిపోతాయి. కొన్నిసార్లు, తీవ్రమైన బాధ లౌకిక జీవితం పట్ల అతనికి వైరాగ్యాన్ని కలిగిస్తుంది. కాని, 'కోరికల క్రొత్త వరద' కారణంగా ఈ వైరాగ్యం ప్రక్కకు త్రోసివేయబడుతుంది. కోరికలు కలిగించే తీవ్రమైన బాధల ప్రభావం వలన, చాలామంది వ్యక్తులు తాత్కాలికంగా ప్రాపంచిక వస్తువులపై ఆసక్తిని కోల్పోతారు. అయితే, ఆ నిస్సంగం శాశ్వతమైనది అయినప్పుడే, అది కోరికలనుండి విముక్తికి మార్గం సుగమం చేస్తుంది. నిస్సంగం వివిధ స్థాయిలలో ఉంటుంది. అన్ని రకాల నిస్సంగాలు శాశ్వతంగా కొనసాగవు.

Para 390.2

Temporary detachment

Sometimes a person is greatly moved by an unusually strong experience, such as seeing someone die or witnessing a burial or a cremation. Such experiences are thought-provoking, and they initiate long trains of ideas about the futility and emptiness of worldly existence. Under the pressure of such experiences the person realizes that one day he must die and take leave of all the worldly objects so dear to him. But these thoughts, as well as the detachment born thereof, are short-lived. They are soon forgotten, and the person resumes his attachment to the world and its alluring objects. This temporary and passing mood of detachment is known as shmashan vairagya, cremation- or burial-ground detachment, because it usually arises when witnessing a cremation or a burial and stays in the mind only while in the presence of the dead body. Such a mood of detachment is as temporary as it is sudden. It seems to be strong and effective while it lasts, but it is only sustained by the vividness of some experience. When the experience vanishes, the mood of detachment also quickly passes, without seriously affecting one's general attitude toward life.

తాత్కాలికమైన నిస్సంగం

కొన్నిసార్లు, ఒక వ్యక్తి మరణించడాన్ని చూడడం లేదా దహన సంస్కారాన్ని చూడడం వంటి అసాధారణమైన మరియు ప్రగాఢమైన అనుభవం ద్వారా, సంబంధిత వ్యక్తి తీవ్రంగా చలించిపోవచ్చును. అటువంటి అనుభవాలు ఆలోచనను రేకెత్తిస్తాయి. అవి ప్రపంచ అస్తిత్వం యొక్క వ్యర్థత మరియు డొల్లతనం గురించి సుదీర్ఘమైన ఆలోచనా పరంపరను ప్రారంభిస్తాయి. అటువంటి అనుభవాల ఒత్తిడిలో, 'ఏదో ఒకరోజు తాను కూడా తప్పనిసరిగా మరణించాల్సి ఉంటుందని మరియు తనకు అత్యంత ప్రియమైన ప్రాపంచిక వస్తువులను విడిచిపెట్టి వెళ్లిపోవాల్సి ఉంటుందని' అతడు గ్రహిస్తాడు. కాని, ఈ ఆలోచనలు, అలాగే దాని నుండి పుట్టిన నిస్సంగం స్వల్ప కాలం మాత్రమే నిలిచి ఉంటాయి. త్వరలోనే అటువంటి ఆలోచనలు మరపుకు గురవుతాయి, మరియు సంబంధిత వ్యక్తి ప్రపంచంతోనూ, దాని ఊరించే వస్తువులతోనూ తన సంబంధాన్ని పునరుద్ధరించుకుంటాడు.

తాత్కాలికమైన మరియు క్షణికమైన ఈ వైరాగ్యాన్ని శ్మశాన వైరాగ్యం అంటారు. ఎందుకంటే, అటువంటి వైరాగ్యం సాధారణంగా దహన సంస్కారాలను చేసేటప్పుడు లేదా ఖననం చేసేటప్పుడు పుడుతుంది మరియు మృతశరీరం యొక్క సమక్షంలో ఉన్నంతవరకే ఇది మనస్సులో నిలిచి ఉంటుంది కాబట్టి. అటువంటి నిస్సంగ మనోభావం ఎంత అకస్మాత్తుగా వస్తుందో, అంతే తాత్కాలికంగా ఉంటుంది కూడా. ఈ అనుభవం కొనసాగినంత కాలం ఇది బలమైనదిగాను, సమర్థవంతమైనదిగాను అనిపిస్తుంది. అయితే, సంబంధిత అనుభవం తాజాగా ఉన్నంతవరకే ఈ వైరాగ్య భావన ఉంటుంది. అనుభవం అదృశ్యమైనప్పుడు, వైరాగ్య మనోభావన కూడా సంబంధిత వ్యక్తి యొక్క సాధారణ దృక్పథం మీద ఎలాంటి తీవ్రమైన ప్రభావాన్ని చూపకుండానే, వెంటనే అదృశ్యమౌతుంది.

Para 390.3

Illustrative story

The passing mood of detachment might be illustrated by the story of a person who once saw at the theater a spiritual drama about Gopichanda, the great Indian king who renounced everything in pursuit of Truth. The drama impressed him so deeply that, disregarding all his duties to his family, he joined a band of bairagis (wander-ing ascetics) belonging to the cult of Gopichanda. Renouncing all his former modes of life, he dressed as a bairagi, shaved his head, and sat under a tree, as advised by the other members of the group. At first he plunged into deep meditation, but as the heat of the sun grew stronger his enthusiasm for meditation began to cool down. As the day went on he began to feel hungry and thirsty and became very restless and miserable.

ఉదాహరణగా నిలిచే కథ

సత్యాన్వేషణలో సర్వాన్నీ పరిత్యజించిన గొప్ప రాజు గోపీచంద్ గురించిన ఒక ఆధ్యాత్మిక నాటకాన్ని ప్రదర్శింపబడడాన్ని చూసిన ఒక వ్యక్తి కథ ద్వారా, క్షణికమైన వైరాగ్య భావనను వర్ణించవచ్చును. ఆ నాటకం అతణ్ణి ఎంతగా ఆకట్టుకుందంటే, అతడు అతని కుటుంబం పట్ల బాధ్యతలన్నింటినీ విస్మరించి, గోపిచంద్ సంప్రదాయానికి చెందిన ఒక సంచార సన్యాసి బృందంలో చేరిపోయాడు. ఆ బృందంలోని ఇతర సభ్యులు సూచించినట్టుగా, అతడు తన పూర్వ జీవిత విధానాలను త్యజించి, ఒక సన్యాసి వేషధారణను చేపట్టి, గుండు చేయించుకుని, ఒక చెట్టు క్రింద కూర్చున్నాడు. మొదట్లో అతడు గంభీరమైన ధ్యానంలో మునిగిపోయేవాడు. కాని, సూర్యుని వేడి మరింతగా పెరిగేకొలదీ ధ్యానం పట్ల అతని ఉత్సాహం చల్లబడేది. రోజులు గడిచే కొద్దీ అతడు ఆకలితోనూ, దాహంతోనూ బాధపడేవాడు మరియు అతని పరిస్థితి అశాంతిగాను, దయనీయంగానూ మారిపోయేది.

Page_391

Para 391.1

When the members of his family noticed his absence from home, they became worried about him. After some searching they found him sitting under the tree in this miserable plight. He had grown haggard and was plainly unhappy. His wife seeing him in this strange condition was furious and rushed to upbraid him. His mood of detachment had flitted away; and as he was thoroughly tired of his new

life, he took her reproach as a boon from heaven. So, silencing her quickly, he put on his turban and ordinary clothes and meekly followed her home.

అతడు ఇంటినుండి గైరుహాజరు అవ్వడం గమనించిన అతని కుటుంబ సభ్యులు అతని గురించి అందోళన చెందారు. కొంతసేపు వెదకిన తరువాత, వారు అతణ్ణి ఈ దయనీయమైన స్థితిలో చెట్టు క్రింద కూర్చొని ఉండడాన్ని చూశారు. అతడు బాగా అలసిపోయి ఉన్నాడు మరియు స్పష్టమైన అసంతృప్తితో ఉన్నాడు. ఈ వింత పరిస్థితిలో ఉన్న తన భర్తను చూసి, అతని భార్య కోపంతో అతణ్ణి ధూషించడానికి ముందుకు ఉరికింది. అతని వైరాగ్య మనోభావన ఎగిరిపోయింది; తన క్రొత్త జీవితంతో విసిగిపోయిన అతడు తన భార్య దూషణను పరలోకం నుండి వచ్చిన ఒక వరంగా తీసుకున్నాడు. తన భార్యను వెంటనే శాంతపరుస్తూ, అతడు తన తలపాగాను మరియు సాధారణ దుస్తులను ధరించి, మెల్లగా ఆమెను అనుసరిస్తూ ఇంటికి చేరిపోయాడు.

Para 391.2

Intense dispassion

Sometimes the mood of detachment is more lasting and not only endures for a considerable time but also seriously modifies one's general attitude toward life. This is called tivra vairagya, or intense dispassion. Such intense dispassion usually arises from some great misfortune-such as the loss of one's own dear ones or the loss of property or reputation. Under the influence of this wave of detachment, the person renounces all worldly things. Tivra vairagya of this type has its own spiritual value, but it is also likely to disappear in the course of time or be disturbed by the onset of a recurring flood of worldly desires. The disgust for the world that a person feels in such cases is due to a powerful impression left by a misfortune, and it does not endure because it is not born of understanding. It is only a severe reaction to life.

తీవ్రమైన వైరాగ్యం

కొన్నిసార్లు, నిస్సంగ భావన మరింత స్థిరంగా ఉంటుంది; గణనీయమైన సమయం పాటు కొనసాగడమే కాకుండా, జీవితం పట్ల సంబంధిత వ్యక్తి యొక్క సాధారణ దృక్పథాన్ని మార్చి వేస్తుంది కూడా. దీనిని తీవ్ర వైరాగ్యం అంటారు. అటువంటి తీవ్రమైన వైరాగ్యం సాధారణంగా ఏదైనా ఒక గొప్ప దురదృష్టకర సంఘటన—— తనకు ప్రియమైన వారినో లేదా ఆస్తినో లేదా పేరు ప్రఖ్యాతులనో కోల్పోవడం—— నుండి పుడుతుంది. ఈ వైరాగ్య తరంగం యొక్క ప్రభావంతో, ఆ వ్యక్తి ప్రాపంచిక విషయాలన్నింటినీ పరిత్యజిస్తాడు. ఈ రకమైన తీవ్రమైన వైరాగ్యానికి దానికంటూ స్వంత ఆధ్యాత్మిక విలువ ఉంటుంది. అయితే, కాలక్రమంలో అది అదృశ్యమైపోవచ్చును లేదా పునరావృతమైన ప్రాపంచిక కోరికల వరదలో చెదిరిపోవచ్చును కూడా. అటువంటి సందర్భాలలో ఒక వ్యక్తి ప్రపంచం పట్ల అనుభవించే విరక్తికి కారణం ఒక దురదృష్టం మిగిల్చిన శక్తివంతమైన ముద్రలే అవుతాయి. అది అవగాహన నుండి పుట్టకపోవడం వలన అది ఎంతో కాలం కొనసాగదు. ఇది జీవితం పట్ల ఏర్పడే ఒక తీవ్రమైన ప్రతిచర్య మాత్రమే.

Para 391.3

Complete detachment

The kind of detachment that really lasts is due to the understanding of suffering and its cause. It is securely based upon the unshakable knowledge that all things of this world are momentary and passing, and that any clinging to them is bound eventually to be a source of pain. Man seeks worldly objects of pleasure and tries to avoid things that bring pain, without realizing that he cannot have the one and eschew the other. As long as there is attachment to worldly objects of pleasure, he must perpetually invite upon himself the suffering of not having them-and the suffering of losing them after having got them. Lasting detachment, which brings freedom from all desires and attachments, is called purna vairagya, or complete dispassion. Complete detachment is one of the essential conditions of lasting and true happiness. For the person who has complete detachment no longer creates for himself the suffering that is due to the unending thralldom produced by desires.

పూర్తి నిస్సంగం

బాధను మరియు దాని కారణాన్ని అవగాహన చేసుకోవడం ద్వారానే నిజంగా కొనసాగే నిస్సంగం పుడుతుంది. "ఈ ప్రపంచంలోని విషయాలన్నీ క్షణికమైనవేనని మరియు అనిత్యమైనవేనని, వాటిని అంటిపెట్టుకొని ఉండడం అనేది చివరికి తప్పనిసరిగా బాధకు మూలం అవుతుందనే" అచంచలమైన జ్ఞానం మీద అది సురక్షితంగా ఆధారపడి ఉంటుంది. మానవుడు 'ఒక వస్తువును కావాలనుకొంటూ మరొక వస్తువును వద్దు అనుకోవడం సాధ్యం కాదు' అని తెలుకోలేక, సుఖాన్నిచ్చే ప్రాపంచిక వస్తువులనే కోరుకుంటాడు మరియు బాధను కలిగించే వస్తువులను నివారించడానికి ప్రయత్నిస్తాడు. సుఖాన్నిచ్చే ప్రాపంచిక వస్తువులకు అంటిపెట్టుకొని ఉన్నంతకాలం, వాటిని పొందలేకపోవడం వలన కలిగే బాధను మరియు వాటిని పొందిన తరువాత వాటిని పోగొట్టుకోవడం వలన కలిగిన బాధను తప్పనిసరిగా నిరంతరం ఎదుర్కోవాల్సి ఉంటుంది. అన్ని కోరికలనుండీ మరియు అనుబంధాలనుండీ స్వేచ్ఛను కలిగించే సుదీర్ఘంగా కొనసాగే నిస్సంగాన్ని పూర్ణ వైరాగ్యం అంటారు. ఎడతెగని మరియు నిజమైన ఆనందానికి ప్రధానమైన షరతులలో సంపూర్ణ వైరాగ్యం ఒకటి. సంపూర్ణ వైరాగ్యం కలిగి ఉన్న వ్యక్తి, ఇక ఎంత మాత్రమూ 'కోరికల వలన కలిగే అంతులేని బంధనం నుండి ఏర్పడే బాధను' తనకు తాను సృష్టించుకోడు.

Page_392

Para 392.1

Opposites

Desirelessness makes an individual firm like a rock. He is neither moved by pleasure nor by sorrow; he is not upset by the onslaughts of opposites. One who is affected by agreeable things is bound to be affected by disagreeable things. If a person is encouraged in his endeavors by an omen considered auspicious, he is bound to be discouraged by one considered to be inauspicious. He cannot resist the discouraging effect of an inauspicious omen as long as he derives strength from an auspicious one. The only way not to be upset by omens is to be indifferent to auspicious as well as inauspicious omens.

పరస్పర వ్యతిరేకాలు

‘ఎట్టి కోరికలు లేనితనం’ ఒక వ్యక్తిని ఒక శిలవలె దృఢంగా చేస్తుంది. అతడు సుఖం వలన గాని దుఃఖం వలన గాని చలించడు. అతడు పరస్పర వ్యతిరేకాల దాడులకు కలత చెందడు. అంగీకార యోగ్యమైన విషయాలకు ప్రభావితుడైన వ్యక్తి, అంగీకారంకాని విషయాలకు తప్పనిసరిగా ప్రభావితం కావలసి ఉంటుంది. ఒక వ్యక్తి గనుక తన ప్రయత్నాలలో మంగళకరమైనదిగా భావించే ఒక శకునం చేత ప్రోత్సహింపబడినట్లయితే, అతడు అమంగళకరమైనదిగా భావించే ఒక శకునం చేత నిరుత్సాహానికి తప్పనిసరిగా గురి కావలసి వస్తుంది. అతడు మంగళకరమైన శకునం నుండి ఉత్సాహాన్ని పొందినంతకాలం, అమంగళకరమైన శకునం నుండి నిరుత్సాహపూర్వకమైన ప్రభావాన్ని తప్పించుకోలేడు. శకునాల వలన ప్రభావితం కాకుండా ఉండడానికి ఏకైక మార్గం, మంగళకరమైన శకునాల పట్లా మరియు అమంగళకరమైన శకునాల పట్లా కూడా ఉదాసీనంగా ఉండడమే.

Para 392.2

Praise and blame

The same is true of the opposites of praise and blame. If a person is pleased by receiving praise, he is bound to be miserable when he receives blame. He cannot keep himself steady under a shower of blame as long as he is inwardly delighted by receiving praise. The only way not to be upset by blame is to be detached from praise also. Only then can a person remain unmoved by the opposites of praise and blame. Then he does not lose his equanimity. The steadiness and equanimity that remain unaffected by any opposites is possible only through complete detachment, which is an essential condition of lasting and true happiness. The individual who has complete detachment is not at the mercy of the opposites of experience; and being free from the thralldom of all desires, he no longer creates his own suffering.

ప్రశంస - నింద

ప్రశంస, నింద అనే పరస్పర వ్యతిరేకాలకు కూడా ఇదే వర్తిస్తుంది. ఒక వ్యక్తి గనుక ప్రశంసలను అందుకున్నప్పుడు సంతోషిస్తే, నిందను అందుకొన్నప్పుడు అతడు తప్పనిసరిగా దుఃఖించాల్సి వస్తుంది. అతడు ప్రశంసలను అందుకున్నప్పుడు అంతర్గతంగా సంతోషించినంత కాలం, తన మీద నిందలు వర్షించినప్పుడు అతడు నిబ్బరంగా ఉండలేడు. నింద వలన కలత చెందకుండా ఉండడానికి ఉన్న ఏకైక మార్గం, ప్రశంసలను కూడా పట్టించుకోకుండా ఉండడమే. అప్పుడు మాత్రమే, ఒక వ్యక్తి ప్రశంస, నింద అనే పరస్పర వ్యతిరేకాల పట్ల చలించకుండా ఉండగలడు. అప్పుడు అతడు తన సమతూకాన్ని కోల్పోడు. ‘సుదీర్ఘ కాలం పాటు మనగలిగిన మరియు నిజమైన ఆనందానికి’ ఆవశ్యకమైన పరిస్థితి సంపూర్ణమైన నిస్సంగమే. పరస్పర వ్యతిరేకాలకు ప్రభావితం కాని ‘నిబ్బరం మరియు సమభావం’ ఈ నిస్సంగం ద్వారా మాత్రమే సాధ్యమౌతాయి. సంపూర్ణమైన నిస్సంగాన్ని అలవరచుకున్న ఒక వ్యక్తి, పరస్పర వ్యతిరేక అనుభవాల దయాదాక్షిణ్యాల మీద ఆధారపడడు. అన్ని కోరికల నుండి విముక్తుడై ఉండడం వలన, అతడు ఇక మీదట తన బాధను తానే సృష్టించుకోడు.

Para 392.3

Physical and mental suffering

Humanity is subject to much suffering, physical and mental. Of these two, mental suffering is the more acute. Those with limited vision think that suffering can only be physical. Their idea of suffering is of some kind of illness or torture of the body. Mental suffering is worse than physical suffering. Physical suffering sometimes comes as a blessing because it serves the purpose of easing mental suffering by weaning away one's attention from the mental suffering.

శారీరకమైన బాధ - మానసికమైన బాధ

మానవాళి అనేక బాధలకు – శారీరకమైన మరియు మానసికమైన బాధలకు—— గురౌతూ ఉంటుంది. ఈ రెండింటిలోనూ మానసిక బాధ మరింత తీవ్రంగా ఉంటుంది. పరిమితమైన దృష్టి కలవారు 'బాధ శారీరకపరమైనదిగానే ఉండగలదు' అని భావిస్తారు. వారి దృష్టిలో, బాధ అనేది శరీరానికి సంక్రమించే ఒక రోగం రూపంలోనో లేదా శరీరం అనుభవించే హింస రూపంలోనో ఉంటుంది. మానసికమైన బాధ, శారీరకమైన బాధకంటే చాలా ఘోరంగా ఉంటుంది. శారీరకమైన బాధ, కొన్నిసార్లు, ఒక వరం అవుతుంది. ఎందుకంటే, మానసిక బాధ నుండి సంబంధిత వ్యక్తి యొక్క దృష్టిని మరల్చి, తద్వారా మానసిక బాధను తగ్గించే ఉద్దేశాన్ని నెరవేర్చడానికి ఇది ఉపయోగపడుతుంది.

Page_393

Para 393.1

Abiding happiness through desirelessness

It is not right to make much of purely physical suffering. It can be borne through the exercise of willpower and endurance. The true suffering that counts is mental. Even yogis who can endure great physical suffering find it difficult to keep free from mental suffering, which is rooted in the frustration of desires. If a person does not want anything, he is not unhappy under any adverse circumstances, not even in the jaws of a lion. The state of complete desirelessness is latent in everyone. And when through complete detachment one reaches the state of wanting nothing, one taps the unfailing inner source of eternal and unfading happiness- which is not based upon the objects of the world but is sustained by Self-knowledge and Self-realization.

కోరిక లేనితనం ద్వారా శాశ్వతమైన ఆనందాన్ని పొందడం

శారీరక బాధనే అత్యంత ప్రాధాన్యమైనదిగా పరిగణించడం సరియైనది కాదు. సంకల్పశక్తిని మరియు ఓర్పును ఉపయోగించి దానిని చాలావరకు భరించవచ్చును. పరిగణించాల్సిన నిజమైన బాధ మానసికమైన బాధయే. గొప్ప శారీరక బాధను భరించే సామర్థ్యం గల యోగులు సైతం, కోరికలు విఫలమవ్వడంలో వేళ్లూనుకొని ఉన్న మానసిక బాధనుండి విముక్తి పొందడం కష్టమే. ఒక వ్యక్తి గనుక దేనినీ కోరుకోకపోయినట్లయితే, అతడు ఎటువంటి ప్రతికూల పరిస్థితుల మధ్యలోనైనా సరే —— అత్యంత ప్రమాదకరమైన పరిస్థితులలోనైనా సరే —— అసంతృప్తికి గురికాడు. 'సంపూర్ణంగా ఎట్టి కోరికలు లేని స్థితి' ప్రతివానిలోనూ అంతర్లీనంగా దాగి ఉంటుంది. సంపూర్ణమైన నిస్సంగం ద్వారా, ఒక వ్యక్తి దేనినీ కోరని స్థితిని చేరుకున్నప్పుడు, స్వస్వరూప జ్ఞానం మరియు స్వస్వరూప అనుభవం చేత పోషింపబడేది అయిన 'శాశ్వతమైన మరియు తరిగిపోని ఆనందానికి తరిగిపోని ఆంతరికమైన మూలాన్ని' తడతాడు. ఈ ఆనందం ప్రపంచంలోని వస్తువుల మీద ఆధారపడదు.

The Conditions of Happiness: Part II

ఆనందంగా ఉండడానికి అవసరమైన పరిస్థితులు: భాగం II

Contentment, Love, and God-Realization

సంతృప్తి, ప్రేమ మరియు భగవదనుభవం

Page_394

Para 394.1

Contentment free from self-created problems

Most of man's suffering is self-created through his ungoverned desires and impossible demands. All this is unnecessary for self-fulfillment. If man becomes desireless and contented, he will be free from his self-inflicted suffering. His imagination will not be constantly harassed by feverish reaching out toward things that really do not matter, and he will be established in unassailable peace. When an individual is thus contented, he does not require any solutions to problems, because the problems that confront worldly persons have disappeared. He has no problems, therefore he does not have to worry about their solution. For him the complexities of life do not exist because his life becomes utterly simple in the state of desirelessness.

'స్వయంగా సృష్టించుకున్న సమస్యలు' లేని సంతృప్తి

మానవుని బాధలలో అధిక శాతం, నియత్రణలేనివి మరియు అసాధ్యమైనవి అయిన అతని కోరికల చేత స్వయంగా సృష్టింపబడినవే. ఆత్మ-సాఫల్యతకు ఇవన్నీ అవసరం లేనివే. మానవుడు గనుక 'ఎట్టి కోరికలు లేనివాడైతే మరియు సంతృప్తిని పొందినవాడైతే, అతడు తన స్వయంకృత అపరాధమైన బాధనుండి విముక్తుడౌతాడు. అతని ఊహ, 'నిజానికి అవసరంలేని విషయాల వైపుకు అర్రులు చాచడం' అనే వికారం చేత నిరంతరం వేధించబడదు. అంతేకాకుండా, అతడు తిరుగులేని ప్రశాంతతలో ఆవిష్కరింపబడతాడు కూడా. ఒక వ్యక్తి, ఆ విధంగా సంతృప్తి చెందినప్పుడు, అతని సమస్యలకు ఎటువంటి పరిష్కారం అవసరం లేదు. ఎందుకంటే, ప్రపంచానికి చెందిన వ్యక్తులు ఎదుర్కొనే సమస్యలు అతనికి అదృశ్యమౌతాయి కాబట్టి. అతనికిక సమస్యలే మిగిలి ఉండవు, కనుక వాటి పరిష్కారం కోసం చింతించవలసిన అవసరం ఉండదు. అతనికి ఇక జీవితానికి సంబంధించిన సంక్లిష్టతలు ఉండవు. ఎందుకంటే, ఎట్టి కోరికలు లేని స్థితిలో అతని జీవితం పూర్తిగా సరళతరమైపోతుంది.

Para 394.2

Suffering of renunciation

When a person understands desires as being merely the bondage of the spirit, he decides to give them up; but even when voluntary, this is often a painful process. The suffering that comes from purging the mind of its many desires exists-even when the soul may be ready to renounce them- because this decision of the soul goes counter to the inclination of the ego-mind to persist through its habitual desires. Renunciation of desires curtails the very life of the ego-mind. Therefore it is a process invariably accompanied by acute suffering. But such suffering is wholesome for the soul because it liberates the soul from bondage.

కోరికలను పరిత్యజించే ప్రక్రియలో ఉండే బాధ

'కోరికలు జీవునికి కేవలం బంధనం మాత్రమే' అని ఒక వ్యక్తి అవగాహన చేసుకున్నప్పుడు, వాటిని వదిలించుకోవాలని అతడు నిర్ణయించుకుంటాడు. కాని, అలా వదిలించుకోవడం కూడా —— అది స్వచ్ఛందంగానే అయినప్పటికీ —— తరచుగా బాధాకరమైన ప్రక్రియయే అవుతుంది. మనస్సు నుండి అనేక కోరికలను ప్రక్షాళనం చేయడం ద్వారా —— ఆత్మ వాటిని వదిలించుకోడానికి సిద్ధమైనప్పటికీ కూడా—— బాధ కొనసాగుతూనే ఉంటుంది. ఎందుకంటే, ఆత్మ యొక్క ఈ నిర్ణయం, అహం తోడైన మనస్సు యొక్క కోరికకు——తనకు అలవాటైన కోరికల ద్వారానే కొనసాగాలనే కోరికకు——
విరుద్ధమైనది కాబట్టి. కోరికల పరిత్యాగం, అహం తోడైన మనస్సు యొక్క జీవితాన్ని తగ్గించివేస్తుంది. కనుక, ఇది తప్పనిసరిగా తీవ్రమైన బాధలతో కూడిన ప్రక్రియయే అవుతుంది. కాని, అటువంటి బాధ ఆత్మకు ఆరోగ్యకరమైనది. ఎందుకంటే, అది ఆత్మకు బంధ విముక్తిని కలుగజేస్తుంది.

Page_395

Para 395.1
Analogies
Not all suffering is bad. When suffering leads to the eternal happiness of desirelessness, it should be regarded as a blessing in disguise. Just as a patient may have to suffer an operation at the hands of a surgeon in order to free himself of persistent and malignant pain, the soul has to welcome the suffering of renouncing desires in order to be free from the recurrent and unending suffering caused by them. The suffering the soul has in renouncing desires may be very acute, but it is endured because of a sense of greater freedom that comes when desires gradually disappear from the mind. If an infected swelling on the body is opened and allowed to drain, it gives much pain, but also much relief. Similarly, the suffering from renunciation of desires is accompanied by the compensating relief of progressive initiation into the limitless life of freedom and happiness.

ఉపమానాలు

బాధలన్నీ చెడ్డవి కావు. బాధ అనేది 'ఎట్టి కోరికలు లేని శాశ్వత ఆనంద స్థితికి' దారి తీసినప్పుడు, ఆ బాధను మారు వేషంలో ఉన్న వరం గానే తప్పనిసరిగా భావించాలి కదా! పట్టు విడువని మరియు ప్రాణాంతకమైన నొప్పితో బాధపడుతున్న ఒక రోగి, ఆ నొప్పి నుండి విముక్తి పొందాలంటే, ఎలా అయితే ఒక శస్త్రవైద్యుని చేతిలో శస్త్రచికిత్స చేయించుకోవాల్సి ఉంటుందో, అలాగే ఆత్మ కోరికల వలన కలిగే 'అంతులేకుండా పునరావృతమయ్యే బాధ' నుండి విముక్తి పొందడానికి గాను, కోరికలను

పరిత్యజించడం వలన కలిగే బాధను స్వాగతించాలి. కోరికలను పరిత్యజించడంలో ఆత్మకు కలిగే బాధ చాలా తీవ్రంగా ఉండవచ్చును. అయితే, మనస్సు నుండి కోరికలు క్రమంగా అదృశ్యమైనప్పుడు వచ్చే గొప్ప స్వేచ్ఛాభావం కారణంగా ఆ బాధను భరించాలి. శరీరంపై అంటువ్యాధిగా సోకిన వాపును శస్త్రచికిత్స ద్వారా తెరిచి చీము, నెత్తురు బయటికి పోయేలాచేసినప్పుడు, అది చాలా నొప్పి కలిగిస్తుంది. అయితే, అదే సమయంలో అది చాలా ఉపశమనాన్ని కలిగిస్తుంది కూడా. అదే విధంగా, కోరికలను త్యజించడం వలన కలిగే బాధలతో పాటు, స్వేచ్ఛ మరియు ఆనందంతో కూడిన అపరిమిత జీవితంలోనికి 'క్రమక్రమంగా ప్రవేశించడం' అనే పరిహార ఉపశమనం కూడా ఉంటుంది.

Para 395.2

True nature of suffering

The simple life of freedom and happiness is one of the most difficult things to achieve. Man has complicated his life by the growth of artificial and imaginary desires, and returning to simplicity amounts to the renunciation of desires. Desires have become an essential part of the limited self of man, with the result that he is reluctant to abandon them unless the lesson that desires are born of ignorance is impressed upon his mind through acute mental suffering. When an individual is confronted with great suffering through his desires, he understands their true nature. When such suffering comes, it should be welcomed. Suffering may come in order to eliminate further suffering. A thorn may be taken out by another thorn, and suffering by suffering. Suffering has to come when it is of use in purging the soul of its desires; it is then as necessary as medicine to a sick person.

బాధ యొక్క నిజ స్వభావం

'స్వేచ్ఛ మరియు ఆనందంతో కూడిన సరళమైన జీవితాన్ని సాధించడం' అనేది అత్యంత క్లిష్టమైన విషయాలలో ఒకటి. కృత్రిమమైన మరియు ఊహాజనితమైన కోరికలను పెంచేసుకోవడంతో, మానవుడు తన జీవితాన్ని సంక్లిష్టం చేసుకుంటాడు; సరళతకు తిరిగి రావడం అంటే, అట్టి కోరికలను త్యజించడమే. కోరికలు, మానవుని పరిమిత స్వభావంలో ఒక ముఖ్యమైన భాగంగా ఉంటాయి. ఫలితంగా, 'కోరికలు అజ్ఞానం నుండే పుడతాయి' అనే పాఠం అతని మనస్సుకు తీవ్రమైన మానసిక బాధ ద్వారా బోధపడితే తప్ప, కోరికలను విడిచిపెట్టడానికి అతడు ఇష్టపడడు. ఒక వ్యక్తి తన కోరికల ద్వారా తీవ్రమైన బాధను ఎదుర్కొన్నప్పుడు, ఆ కోరికల నిజ స్వభావాన్ని అతడు అర్థం చేసుకోగలడు. అటువంటి బాధ వచ్చినప్పుడు, దానిని తప్పనిసరిగా స్వాగతించాలి. మరిన్ని బాధలను నివారించడానికే బాధ రావచ్చును. ఒక ముల్లును మరొక ముల్లు బయటికి తీయగలదు. అలాగే ఒక బాధ మరొక బాధను తొలగించగలదు. ఆత్మను కోరికల నుండి ప్రక్షాళన చేయడంలో ఉపయోగపడినప్పుడు, బాధను తప్పనిసరిగా స్వాగతించాలి. అప్పుడది, రోగగ్రస్తుడైన ఒక రోగికి ఔషధం ఎంత అవసరమో, అంతే అవసరం అవుతుంది.

Para 395.3

Suffering caused by dissatisfaction

However, ninety-nine percent of human suffering is not necessary. Through obstinate ignorance people inflict suffering upon themselves and their fellow beings; and then, strangely enough, they ask, "Why should we suffer?" Suffering is often symbolized by scenes of war: devastated houses, broken

and bleeding limbs, the agonies of torture and death. But war does not embody any special suffering; people really suffer all the time. They suffer because they are not satisfied-they want more and more. War is more an outcome of the universal suffering of dissatisfaction than an embodiment of representative suffering. Through their greed, vanity, and cruelty, people bring untold suffering upon themselves and others.

అసంతృప్తి కారణంగానే బాధ కలుగుతుంది

అయితే, మానవ బాధలలో 99 శాతం బాధ అవసరం లేనిదే అవుతుంది. మొండితనంతో కూడిన అజ్ఞానం ద్వారా ప్రజలు తమను మరియు తోటివారిని బాధలకు గురి చేస్తారు. అలా చేసి కూడా, "మేమేందుకు బాధపడాలి?" అని వింతగా అడుగుతారు. యుద్ధ దృశ్యాలను—— కూలిపోయిన గృహాలు, తెగిపోయిన మరియు రక్తమోడుతున్న అవయవాలు, చిత్రహింస మరియు మరణం వలన కలిగిన ఆవేదన—— బాధకు ఉపమానంగా తరచు చిత్రీకరిస్తారు. కాని, యుద్ధం ఎలాంటి ప్రత్యేకమైన బాధనూ ప్రతిబింబించదు. నిజానికి, ప్రజలు అన్ని సమయాలలోనూ బాధలనుభవిస్తూనే ఉంటారు. వారు సంతృప్తి చెందకపోవడం వలన బాధ పడతారు. వారు విషయాలను ఎక్కువగా, మరింత ఎక్కువగా కోరుకుంటారు. యుద్ధం అనేది, మూర్తీభవించిన బాధ యొక్క ప్రతినిధి అనేకంటే, ఎక్కువగా అసంతృప్తి వలన కలిగే బాధ యొక్క పర్యవసానమే అవుతుంది. తమ దురాశ, దర్పం, మరియు క్రూరత్వం ద్వారా ప్రజలు 'తమను తాము మరియు ఇతరులను' చెప్పనలవిగాని బాధలకు గురి చేస్తారు.

Page_396

Para 396.1

Selfish pursuit of happiness

People are not content to create suffering only for themselves but are relentlessly zealous in creating suffering for their fellow beings. Every one seeks his own happiness even at the cost of the happiness of others, thus giving rise to cruelty and unending wars. As long as he thinks only of his own happiness, he does not find it. In the pursuit of his own individual happiness, the limited self becomes accentuated and burdensome. When someone is merely selfish he can, in the false pursuit of separate and exclusive happiness, become utterly callous and cruel to others; but this recoils upon him by poisoning the very spring of his life. Loveless life is most unlovely; only a life of love is worth living.

ఆనందం కోసం స్వార్థపూరితమైన అన్వేషణ

ప్రజలు తమకు మాత్రమే బాధను సృష్టించుకోవడంతో సంతృప్తి చెందరు మరియు తమ తోటి వారిని కూడా బాధలకు గురి చేయడంలో నిర్దయగా ఉత్సాహం చూపుతారు. ప్రతి ఒక్కరూ, ఇతరుల ఆనందాన్ని పణంగా పెట్టి అయినా సరే, తన ఆనందాన్నే కోరుకుంటారు. తద్వారా, క్రూరత్వం మరియు అంతులేని యుద్ధాలు పుడతాయి. అతడు తన ఆనందం గురించి మాత్రమే ఆలోచించినంత కాలం, అతడు ఆనందాన్ని కనుగొనలేడు. తన స్వీయ వైయక్తిక ఆనందం యొక్క అన్వేషణలో, అతని 'పరిమిత నేను' మరింత తీవ్రమౌతుంది మరియు భారమౌతుంది. ఎవరైనా కేవలం స్వార్థపరుడు మాత్రమే అయినప్పుడు, తన ప్రత్యేక

ఆనందం కోసం చేసే తప్పుడు అన్వేషణలో అతడు ఇతరుల పట్ల పూర్తిగా కఠినంగాను మరియు క్రూరంగాను ఉంటాడు. కాని, ఇది అతని జీవితం అనే నీటి చెలమను విషపూరితం చేయడం ద్వారా తిరిగి అతడి మీదకే విరుచుకు పడుతుంది. ప్రేమలేని జీవితం మనోహరంగా ఉండదు. ప్రేమతో కూడిన జీవితం మాత్రమే జీవించడానికి యోగ్యమైనది.

Para 396.2

Happiness through self-forgetful love

If an individual is desireless, he will not only eliminate much suffering that he causes others but also much of his own self-created suffering. Mere desirelessness, however, cannot yield positive happiness, though it protects one from self- created suffering and goes a long waytoward making true happiness possible. True happiness begins when one learns the art of right adjustment to other persons, and right adjustment involves self-forgetfulness and love. Hence arises the spiritual importance of transforming a life of the limited self into a life of love.

తనను తాను మరచిపోయేలా చేసే ప్రేమ ద్వారా ఆనందాన్ని పొందడం

ఒక వ్యక్తి కోరికలు లేనివాడు అయినట్లయితే, అతడు ఇతరులకు కలిగించే బాధను తొలగించడమే కాకుండా, తాను స్వయంగా సృష్టించుకున్న బాధలను కూడా తొలగించుకుంటాడు. అయితే, కేవలం 'కోరికలు లేనితనం' తాను స్వయంగా సృష్టించుకున్న బాధలనుండి సంబంధిత వ్యక్తిని కాపాడినప్పటికీ మరియు నిజమైన ఆనందాన్ని సుసాధ్యం చేయడంలో ప్రధాన పాత్రను పోషించినప్పటికీ, సానుకూల ఆనందాన్ని మాత్రం ఇవ్వలేదు. ఇతర వ్యక్తులతో సరియైన సర్దుబాటు అనే కళను నేర్చుకున్నప్పుడే, నిజమైన ఆనందం ప్రారంభమౌతుంది. సరియైన సర్దుబాటులో 'తనను తాను మరచిపోవడం మరియు ప్రేమ' ఇమిడి ఉంటాయి. ఈ కారణంగానే, 'పరిమిత నేను యొక్క జీవితాన్ని, 'ప్రేమతో కూడిన జీవితంగా' మార్చడానికి ఆధ్యాత్మిక ప్రాముఖ్యత ఏర్పడింది.

Para 396.3

Selfless love is rare

Pure love is rare because in most cases love becomes adulterated with selfish motives, which are surreptitiously introduced into the consciousness by the operation of accumulated bad sanskaras. It is extremely difficult to purge the consciousness of the deep-rooted ignorance that expresses itself through the idea of "I" and "mine." For example, even when a person says that he loves his beloved, he often only means that he possessively wants the beloved to be with him. The feeling of "I" and "mine" is notably present even in the expression of love.

నిస్వార్థమైన ప్రేమ అరుదుగానే ఉంటుంది

స్వచ్ఛమైన ప్రేమ చాలా అరుదుగానే ఉంటుంది. ఎందుకంటే, చాలా సందర్భాలలో స్వార్థపూరిత ప్రయోజనాలతో ప్రేమ కలుషితమై ఉంటుంది. ప్రోగుపడిన చెడు సంస్కారాలు పనిచేయడం ద్వారా, ఈ స్వార్థ ప్రయోజనాలు చైతన్యంలోనికి రహస్యంగా ప్రవేశిస్తాయి. "నేను" మరియు "నాది" అనే భావనల ద్వారా తనను తాను వ్యక్తీకరించుకునే 'లోతుగా పాతుకుపోయిన అజ్ఞానం' నుండి చైతన్యాన్ని ప్రక్షాళన చేయడం అత్యంత కష్టం. ఉదాహరణకు, ఒక వ్యక్తి తన ప్రియతముణ్ణి

ప్రేమిస్తున్నానని చెప్పినప్పుడు, తరచూ దానర్థం తన ప్రియతముడు తనతో ఉండాలని అతడు 'ప్రియతముణ్ణి తన స్వంతం చేసుకోవాలనే' భావంలో మాత్రమే కోరుకుంటాడు. "ప్రేమ" యొక్క వ్యక్తీకరణలో సైతం "నేను" మరియు "నాది" అనే భావన ముఖ్యంగా ఉంటుంది.

Para 396.4

If a man sees his own son wearing tattered clothes, he does all that he can to give him good clothes and is anxious to see him happy. Under these circumstances he would consider his own feeling toward his son as that of pure love. But in his quick response to the distress of his son, the part played by the idea of "mine" is by no means inconsiderable. If he happened to see the son of some stranger on the street wearing tattered clothes, he would not respond as he had in the case of his own son. This shows that though he may not be fully conscious of it, his behavior toward his own son was in fact largely selfish. The feeling of "mine" is there in the background of the mind, though it can be brought to the surface only through searching analysis. If his response to the son of a stranger is the same as to his own son, then only can he be said to have pure and selfless love.

ఒక వ్యక్తి తన సొంత కుమారుడు చినిగిన బట్టలను ధరించడం చూసినట్లయితే, అతడు తన కుమారునికి మంచి దుస్తులు ఇవ్వడం కోసం చేయగలిగినదంతా చేస్తాడు మరియు అతణ్ణి (కుమారుణ్ణి) సంతోషంగా ఉండేలా చూడడానికి ఆరాటపడతాడు. ఈ పరిస్థితులలో, 'తన కుమారుని పట్ల తనకున్న భావననే' అతడు శుద్ధమైన ప్రేమగా పరిగణిస్తాడు. కాని, అతని కుమారుని బాధకు అతని శీఘ్రమైన ప్రతిస్పందనలో, "నాది" అనే భావన పోషించిన పాత్ర ఎంతో గణనీయమైనది. అతడు గనుక ఒక పరాయి వ్యక్తి యొక్క కుమారుడు వీధిలో చిరిగిన దుస్తులలో ఉండడం చూసినట్లయితే, అతడు తన సొంత కుమారుడి విషయంలో ప్రతిస్పందించినట్టుగా స్పందించడు కదా! అతని కుమారుడి పట్ల అతని ప్రవర్తన, ఆ విషయం గురించి అతనికి ఎరుక లేకపోయినప్పటికీ కూడా, వాస్తవానికి చాలా వరకు స్వార్థపూరితమైనదే అవుతుంది. "నాది" అనే భావం మనస్సు యొక్క నేపథ్యంలో ఉంటుంది; దానిని ఉపరితలం మీదకు తీసుకురావడానికి లోతైన శోధన అవసరం కావచ్చును గాక! ఒక అపరిచితుడైన వ్యక్తి యొక్క కుమారుని పట్ల సైతం అతని ప్రతిస్పందన గనుక అలాగే (తన స్వంత కుమారుని విషయంలో వలె) ఉన్నట్లయితే, అప్పుడు మాత్రమే అతనికి స్వచ్ఛమైన, నిస్వార్థమైన ప్రేమ ఉందని చెప్పగలం.

Page_397

Para 397.1

Domain of pure love

Pure love is not a thing that can be forced upon someone, nor can it be snatched away from another by force. It has to manifest from within, with unfettered spontaneity. What can be achieved through bold decision is the removal of those factors that prevent the manifestation of pure love. The achievement of selflessness may be said to be both difficult and easy. It is difficult for those who have not decided to step out of the limited self, and it is easy for those who have so decided. In the absence of firm determination, attachments connected with the limited self are too strong to break through.

But if a person resolves to set aside selfishness at any cost, he finds an easy entry into the domain of pure love.

స్వచ్ఛమైన ప్రేమ యొక్క సామ్రాజ్యం

స్వచ్ఛమైన ప్రేమ అనేది ఎవరిమీదైనా బలవంతంగా రుద్దలేని విషయం లేదా ఎవరినుండైనా బలప్రయోగం ద్వారా దొంగిలించలేని విషయం. అది ఎటువంటి నిర్బంధం లేకుండా స్వతస్సిద్ధంగా (తనకు తానుగా) లోపలినుండి ఉద్భవించాలి. అయితే, సాహసోపేతమైన నిర్ణయం ద్వారా సాధించగలిగినది ఎంతమాత్రమంటే, స్వచ్ఛమైన ప్రేమ ప్రకటితమవ్వకుండా నిరోధించే కారకాలను తొలగించవచ్చును. నిస్వార్థతను సాధించడం కష్టసాధ్యమైనది అని చెప్పవచ్చును మరియు సులభసాధ్యమైనది అని కూడా చెప్పవచ్చును. 'పరిమిత నేను' నుండి బయట పడాలని నిర్ణయించుకోని వారికి అది కష్టసాధ్యం అవుతుంది. అలా కాకుండా, బయటపడాలని నిర్ణయించుకున్న వారికి అది సులభసాధ్యం అవుతుంది. దృఢ నిశ్చయం లేనప్పుడు, పరిమిత నేనుకు సంబంధించిన అనుబంధాలు త్రెంచుకోడానికి చాలా బలంగా ఉంటాయి. అయితే, ఒక వ్యక్తి స్వార్థాన్ని ఏది ఏమైనా సరే ప్రక్కన పెట్టాలని నిశ్చయించుకున్నట్లయితే, అతడు స్వచ్ఛమైన ప్రేమ సామ్రాజ్యంలోనికి సులభంగా ప్రవేశిస్తాడు.

Para 397.2

Need for bold decision

The limited self is like an external coat worn by the soul. Just as an individual may take off his coat by the exercise of will, through a bold, decisive step he can make up his mind to shed the limited self and get rid of it once and for all. The task that otherwise would be difficult becomes easy through the exercise of a bold and unyielding decision. Such a decision can be born in his mind only when he feels an intense longing for pure love. Just as someone who is hungry longs for food, an aspirant who wants to experience pure love must have an intense longing for it.

సాహసోపేతమైన నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం

'పరిమిత నేను' అనేది ఆత్మ ధరించే బాహ్యమైన ఒక కోటు వంటిది. ఒక వ్యక్తి తన ఇచ్ఛను ఉపయోగించి తన కోటును ఎలా అయితే తీసివేయవచ్చునో, అలాగే ఒక సాహసోపేతమైన మరియు నిర్ణయాత్మకమైన అడుగు వేయడం ద్వారా అతని 'పరిమితమైన నేను'ను విసర్జించి, దానిని శాశ్వతంగా వదిలించుకోగలడు. మరోవిధంగా కష్టసాధ్యమయ్యే విషయం, సాహసోపేతమైన మరియు దృఢమైన నిర్ణయం ద్వారా సులభసాధ్యంగా మారిపోతుంది. స్వచ్ఛమైన ప్రేమ కోసం తీవ్రమైన తపనను అనుభూతి చెందినప్పుడు మాత్రమే, అటువంటి నిర్ణయం మనస్సులో పుడుతుంది. ఆకలితో ఉన్న ఒక వ్యక్తి ఆహారం కోసం ఎలా అయితే తపిస్తాడో, స్వచ్ఛమైన ప్రేమను అనుభవించాలని ఆరాటపడే సాధకుడు కూడా ప్రేమ కోసం అంత తీవ్రమైన తపనను కలిగి ఉండాలి.

Para 397.3

True love awakened only by Master

When the aspirant has developed this intense longing for pure love, he may be said to have been prepared for the intervention of a Perfect Master-who through proper direction and necessary help ushers him into the state of divine love. Only the Master can awaken pure love through the divine love that he imparts; there is no other way. Those who want to be consumed in love should go to the eternal flame of love. Love is the most significant thing in life. It cannot be awakened except by coming into contact with the Incarnation of love. Theoretical brooding on love will result in weaving a theory about love, but the heart will remain as empty as before. Love begets love; it cannot be awakened by any mechanical means.

నిజమైన ప్రేమ గురువు ద్వారా మాత్రమే మేల్కొల్పబడుతుంది

స్వచ్ఛమైన ప్రేమ కోసం సాధకుడు ఇటువంటి తీవ్రమైన తపనను పెంపొందించుకున్నట్లయితే, అతడు ఒక సద్గురువు యొక్క జోక్యానికి సిద్ధంగా ఉన్నాడని చెప్పవచ్చును. సద్గురువు, సరియైన దిశను నిర్దేశించడం ద్వారా మరియు అవసరమైన సహాయాన్ని అందించడం ద్వారా, సాధకుణ్ణి దైవీ-ప్రేమలోనికి ప్రవేశపెడతాడు. కేవలం సద్గురువు మాత్రమే, అతడు ప్రసాదించే దైవీ-ప్రేమ ద్వారా స్వచ్ఛమైన ప్రేమను మేల్కొల్పగలడు. మరో మార్గం లేనే లేదు. ప్రేమలో దహింపబడాలని కోరుకొనేవారు ప్రేమ యొక్క శాశ్వత జ్వాల వద్దకు వెళ్ళాలి. జీవితంలో అత్యంత ముఖ్యమైన విషయం ప్రేమయే. 'అవతరించిన ప్రేమ' యొక్క సాంగత్యంలోనికి రావడం ద్వారా తప్ప, దానిని మేల్కొల్పడం సాధ్యం కాదు. ప్రేమ గురించి 'సిద్ధాంతపరమైన విచారణలో నిమగ్నమై ఉండడం' యొక్క పర్యవసానం కేవలం 'ప్రేమ గురించి ఒక సిద్ధాంతాన్ని తయారుచేయడమే' అవుతుంది. కానీ, హృదయం మాత్రం ఎప్పటివలెనే ఖాళీగానే ఉంటుంది. ప్రేమ, ప్రేమనుండి మాత్రమే పుడుతుంది. యాంత్రికమైన మార్గాల ద్వారా ప్రేమను మేల్కొల్పడం సాధ్యం కాదు.

Page_398

Para 398.1

Love leads to God-realization

When true love is awakened in the aspirant, it leads him to the realization of God and opens up the unlimited field of lasting and unfading happiness. The happiness of God-realization is the goal of all creation. It is not possible for a person to have the slightest idea of that inexpressible happiness without actually having the experience of Godhood. The idea that the worldly have of suffering or happiness is entirely limited. The real happiness that comes through realizing God is worth all the physical and mental suffering in the universe. Then all suffering is as if it had never been.

ప్రేమ భగవదనుభవానికి దారి తీస్తుంది

సాధకునిలో నిజమైన ప్రేమ మేల్కొల్పబడినప్పుడు అది అతణ్ణి భగవదనుభవం వైపుకు నడిపిస్తుంది మరియు అది 'శాశ్వతమైన, ఎప్పటికీ మసకబారని ఆనందం' యొక్క అపరిమిత క్షేత్రాన్ని అతనికి తెరుస్తుంది (అందుబాటులోకి తెస్తుంది). యావత్ సృష్టి యొక్క గమ్యమూ భగవదనుభవం యొక్క ఆనందమే. ఒక వ్యక్తి భగవదనుభవాన్ని వాస్తవంగా పొందనిదే, వర్ణించనలవిగాని ఆ ఆనందాన్ని ఇసుమంత అయినా అవగాహన చేసుకోవడం సాధ్యం కాదు. బాధ గురించి లేదా ఆనందం గురించి ప్రాపంచిక

జనులకున్న అభిప్రాయం పూర్తిగా పరిమితమైనది. భగవదనుభవం ద్వారా కలిగే నిజమైన ఆనందంతో పోల్చినప్పుడు, ఈ విశ్వంలో పొందే అన్ని రకాల భౌతికమైన మరియు మానసికమైన బాధలు అనుభవింపతగినవే. అప్పుడు బాధలన్నీ, ఎప్పుడూ లేనట్టే లెక్క. (కలనుండి మేలుకోగానే, కలలో అనుభవించిన బాధ అంతా ఎలా అయితే శూన్యంతో సమానమో అలా అన్నమాట.)

Para 398.2

Happiness of God-realization

Those who are not God-realized can control their minds through yoga to such an extent that nothing makes them feel pain or suffering, even if they are buried alive or thrown into boiling oil. But though the advanced yogis can brave and annul any suffering, they do not experience the happiness of realizing God. When one becomes God, everything else is zero. The happiness of God-realization, therefore, cannot suffer curtailment by anything. The happiness of God-realization is self-sustained, eternally fresh and unfading, boundless, and indescribable. It is for this happiness that the world has sprung into existence.

భగవదనుభవం యొక్క ఆనందం

భగవదనుభవం పొందని వారు, యోగాభ్యాసం ద్వారా తమ మనస్సులను ఎంత మేర నియంత్రించుకోగలరంటే, వారిని సజీవంగానే దహించివేసినా లేదా మరుగుతున్న నూనెలోకి విసిరివేసినా సరే వారికి ఎలాంటి నొప్పి కలుగదు. అయితే, పురోగమించిన యోగులు ఎంతటి బాధనైనా సరే ధైర్యంగా తట్టుకోగలిగినప్పటికీ, వారు భగవదనుభవం వలన కలిగే ఆనందాన్ని మాత్రం అనుభవించలేరు. ఒక వ్యక్తి భగవంతుడైనప్పుడు, సర్వమూ సున్నయే అవుతుంది. కనుక, భగవదనుభవం వలన కలిగే ఆనందాన్ని ఏదీ తగ్గించలేదు. భగవదనుభవం వలన కలిగే ఆనందం స్వయం-పోషకమైనది, శాశ్వతంగా తాజాగా ఉంటుంది మరియు ఎప్పటికీ మసకబారనిది, అపరిమితమైనది మరియు వర్ణింపశక్యం కానిది. ప్రపంచం ఉనికిని సంతరించుకున్నది ఈ ఆనందం కోసమే.

God as Infinite Love

అనంతమైన ప్రేమగా భగవంతుడు

Page_399

Para 399.1

Essence of God is Love

Those who try to understand God through the intellect alone arrive at some cold and dry concept that misses the very essence of the nature of God. It is true that God is infinite Knowledge, infinite Existence, infinite Power, and infinite Bliss; but God is not understood in His essence until He is also understood as infinite Love. In the Beyond state, from which the entire universe springs and into which

it ultimately merges, God is eternally infinite Love. It is only when God's love is viewed in the limited context of forms (which arise in the interim period between the appearance of the illusory universe of duality and its merging) that its infinity seems to have been impaired.

భగవంతుని సహజ స్వభావం ప్రేమయే

భగవంతుణ్ణి, కేవలం మేధస్సు ద్వారా మాత్రమే అవగాహన చేసుకోడానికి ప్రయత్నించేవారు భగవంతుని సహజ స్వభావం యొక్క సారాన్ని చేజార్చుకుని, ఏదో ఉదాశీనమైన మరియు పొడి పొడి భావనకు మాత్రమే చేరుకుంటారు. 'భగవంతుడు అనంత జ్ఞానం, అనంత అస్తిత్వం, అనంత శక్తి మరియు అనంత ఆనందం' అనేది నిజమే. కాని, భగవంతుణ్ణి అనంత ప్రేమగా కూడా అవగాహన చేసుకోకపోయినట్లయితే, భగవంతుణ్ణి అతని సహజ స్వభావంలో అవగాహన చేసుకోవడం సాధ్యం కాదు. యావత్ విశ్వమూ ఎక్కడి నుండి అయితే ఉద్భవించిందో మరియు చివరికి దేనిలో అయితే విలీనం అవుతుందో, ఆ పరమాత్మ స్థితిలో, భగవంతుడు శాశ్వతంగా అనంతమైన ప్రేమగా ఉంటాడు. ద్వంద్వత్వం యొక్క భ్రాంతిమయమైన విశ్వం యొక్క పుట్టుకకూ మరియు దాని విలీనానికీ మధ్య ఉండే మధ్యంతర కాలంలో, 'భగవంతుని ప్రేమను రూపాలకే పరిమితం చేసే ధోరణి' ఉత్పన్నమౌతుంది. ఆ సందర్భం నేపథ్యంలో గనుక చూసినప్పుడు మాత్రమే, దాని అనంతతకు భంగం కలిగినట్టు అనిపిస్తుంది.

Para 399.2

Phases of manifest love

When God's love experiences itself in and through the manifested forms of the universe, it goes through the following phases: (1) experiencing itself as extremely limited; (2) experiencing itself as becoming less and less limited and becoming more and more like infinite love; and (3) experiencing itself to be what it really is-infinite in essence and existence. The experience of limitation in love arises due to the ignorance caused by sanskaras, which are the by-products of the evolution of consciousness. And the process of love becoming infinite is characterized by the shedding of these limiting sanskaras.

'ప్రకటితమైన ప్రేమ' యొక్క దశలు

భగవంతుని ప్రేమ వ్యక్త రూపాలలోనూ మరియు వ్యక్త రూపాల ద్వారానూ, తనను తాను అనుభవించినప్పుడు, అది ఈ క్రింది దశల గుండా సాగుతుంది: (1) తనను తాను అత్యంత పరిమితమైనదానిని అనే అనుభవాన్ని పొందుతుంది; (2) తాను పరిమితమైనదానిని అనే అనుభవం అంతకంతకూ తగ్గుతూ ఉండడాన్ని అనుభవం పొందుతుంది; (3) తనను తాను నిజానికి ఏదైతే అయి ఉందో, అది అయినట్టు – అనగా, స్వభావంలోను మరియు అస్తిత్వంలోనూ అనంతమైనదిగా—– అనుభవాన్ని పొందుతుంది. ప్రేమలో పరిమితత్వాన్ని అనుభవించడానికి కారణం 'చైతన్య వికాసం యొక్క ఉప ఉత్పత్తులైన సంస్కారాలు' కలిగించిన ఆజ్ఞానమే. 'ప్రేమ అనంతమయ్యే ప్రక్రియను' పరిమితులను కలుగజేసే ఈ సంస్కారాలను వదిలించుకొనే ప్రక్రియగా వర్ణించవచ్చును.

Para 399.3

Love as lust

As love, latent in the universe, goes through the early, almost unconscious stages of the various kingdoms, it gradually makes its appearance as lust in the animal kingdom. Its appearance in human consciousness is initially also in the form of lust. Lust is the most limited form of love in human consciousness. In spite of the clear reference lust has to other persons, it is indistinguishable from undiluted selfishness, because all the objects lust clings to are desired for the sake of and from the viewpoint of the limited and separate self. At the same time, it is a form of love because it has in it some kind of appreciation for others, though this appreciation is completely vitiated by thick ignorance about the true Self.

కామంగా ప్రేమ (కామం రూపంలో ఉండే ప్రేమ)

విశ్వంలో అంతర్లీనంగా దాగి ఉన్న ప్రేమ, ఇంచుమించు ఎలాంటి చైతన్యం లేని పరిణామ దశయొక్క అనేక తొలి రాజ్యాల గుండా ప్రయాణిస్తున్నప్పుడు, జంతు రాజ్యంలో అది 'కామం' రూపంలో క్రమంగా కనిపిస్తుంది. మానవ చైతన్యంలో కూడా ప్రేమ మొదట్లో కామం రూపంలోనే కనిపిస్తుంది. మానవ చైతన్యంలో అత్యంత పరిమితమైన ప్రేమ రూపం, కామమే. కామంలో ఇతర వ్యక్తుల గురించి స్పష్టమైన ప్రస్తావన ఉన్నప్పటికీ, గాఢమైన స్వార్థం నుండి దానిని వేరుచేయడం సాధ్యం కాదు. ఎందుకంటే, కామం అంటిపెట్టుకొని ఉండే వస్తువులన్నీ పరిమితమైన మరియు ప్రత్యేకమైన 'నేను కోసమే' మరియు 'నేను యొక్క దృష్టికోణం నుండే' కోరబడతాయి కాబట్టి. అదే సమయంలో, కామం అనేది ప్రేమ యొక్క ఒక రూపమే. ఎందుకంటే, దానిలో ఇతరుల పట్ల ఒక విధమైన 'గుర్తింపు' ఇమిడి ఉంటుంది కాబట్టి. అయితే, ఈ గుర్తింపు, నిజ స్వస్వరూపం గురించిన మందమైన అజ్ఞానం కారణంగా పూర్తిగా వక్రీకరించబడుతుంది.

Page_400

Para 400.1

Love in gross sphere

When human consciousness is completely caught up in the duality of the gross sphere of existence, love cannot express itself as anything other than lust of some type. One may like curry because it tickles one's palate. There are no higher considerations, so it is a form of lust. It is only a craving for the sensations of taste. Mind also has cravings for the bodily sensations of sight, smell, sound, and touch; and it nourishes its crude ego-life through the excitement derived from these sensations. Lust of every type is an entanglement with gross forms, independent of the spirit behind them. It is an expression of mere attachment to sensual objects.

స్థూల భువనంలో ఉండే ప్రేమ

మానవ చైతన్యం అస్తిత్వం యొక్క స్థూల భువనానికి చెందిన ద్వంద్వంలో పూర్తిగా చిక్కుకున్నప్పుడు, ప్రేమ కామం యొక్క ఏదో ఒక రూపంలో తప్ప, మరే విధంగానూ తనను తాను ప్రకటించుకోలేదు. కూర నోరూరిస్తుంది కాబట్టి, ఒకడు కూరను ఇష్టపడవచ్చును. అతని ఇష్టానికి ఇంతకంటే ఉన్నతమైన పరిగణనలు ఉండవు. కనుక, అది కామం యొక్క ఒక రూపమే. అది రుచిని అనుభూతి పొందాలనే ఒక కోరిక మాత్రమే. మనస్సుకు దృష్టి, వాసన, ధ్వని, మరియు స్పర్శకు సంబంధించిన తీవ్రమైన

కోరికలు కూడా ఉంటాయి; ఈ అనుభూతుల నుండి ఉత్పన్నమయ్యే ఉత్తేజం ద్వారా మనస్సు మొరటైన తన అహం తోడైన జీవితాన్ని పోషిస్తుంది. ప్రతి రకమైన కామం కూడా స్థూల రూపాలతో, వాటి వెనుక దాగి ఉండే జీవునితో సంబంధం లేకుండా, ఏర్పడే ఒక చిక్కే. కామం అనేది, ఇంద్రియ సుఖాన్ని కలిగించే వస్తువులతో ఉండే అనుబంధం యొక్క వ్యక్తీకరణయే.

Para 400.2

Since in all forms of lust the heart remains unfed and unexpressed, it becomes a perpetual vacuum and is in a state of unending suffering and nonfulfillment. Love that expresses itself as undiluted or one hundred percent lust is in a state of extreme limitation because it is helplessly caught up in ceaseless craving. When the heart is in the clutches of lust, the spirit remains, as it were, in a state of delusion or stupor. Its functioning is severely curtailed and perverted by the limiting ignorance it is subject to. Its higher potentialities are denied expression and fulfillment, and this thwarting and suppression of the life of the spirit entails a state of utter bondage.

కామం యొక్క అన్ని రూపాలలోనూ, హృదయం ఏ విధంగానూ పోషింపబడకుండాను మరియు వ్యక్తం కాకుండాను మిగిలిపోతుంది. కనుక, హృదయం శాశ్వతమైన శూన్యంలో ఉండిపోతుంది మరియు అంతులేని బాధలోను, సంతుష్టి లేని స్థితిలోను ఉంటుంది. తనను తాను గాఢమైన లేదా 100 శాతం కామంగా ప్రకటితమయ్యే ప్రేమ, అత్యంత పరిమితులతో కూడిన స్థితిలో ఉంటుంది. ఎందుకంటే, అది అంతులేకుండా కోరుకోవడంలో నిస్సహాయంగా చిక్కుకుపోతుంది కాబట్టి. హృదయం అలా కామం యొక్క గుప్పెట్లో చిక్కుకున్నప్పుడు, జీవుడు కూడా ఒక విధమైన భ్రమ స్థితిలోనో లేదా మత్తు స్థితిలోనో ఉంటాడు. హృదయం యొక్క విధినిర్వహణ తీవ్రంగా తగ్గించబడుతుంది మరియు అది లోనై ఉన్న 'పరిమితం చేసే అజ్ఞానం' చేత తీవ్రంగా వక్రీకరించబడుతుంది. హృదయం యొక్క ఉన్నత సామర్థ్యాలు ప్రకటితమవ్వకుండా మరియు సాఫల్యం చెందకుండా నిరాకరింపబడతాయి. జీవుని జీవితం ఇలా అడ్డగింపబడడం మరియు అణచివేయబడడం, పూర్తి బానిసత్వ స్థితిని అనివార్యం చేస్తాయి.

Para 400.3

Infinity asserts itself In lust indirectly

Lust is the most limited form of love functioning under the thralldom of ignorance. The unambiguous stamp of insufficiency that lust invariably bears is in itself a sign that it is an incomplete and inadequate expression of something deeper that is vast and unlimited. Through the manifold and unending sufferings that are attendant upon undiluted lust and the continued experiences of the frustration it brings, the spirit is ceaselessly registering its unyielding protest against the utter superficiality of a life of unqualified lust. In this manner the irrepressible voice of the infinity of God's love indirectly asserts the imperative claims of its unexpressed but unimpaired reality.

కామంలో కూడా అనంతత తనను తాను పరోక్షంగా చాటుకుంటుంది

'అజ్ఞానం యొక్క దాస్యం క్రింద పనిచేసే ప్రేమ' యొక్క అత్యంత పరిమితమైన రూపమే కామం. 'వెలితి' అనే స్పష్టమైన ముద్రను కామం నిత్యం తప్పనిసరిగా మోస్తూనే ఉంటుంది. కామం అనగా, 'విస్తారమైన మరియు అపరిమితమైన ఒక లోతైన విషయం'

యొక్క అసంపూర్ణమైన మరియు తగినంతలేని వ్యక్తీకరణయే అని ఇది సూచిస్తుంది. ప్రగాఢమైన కామంతో పాటు ఉండే అనేక రకాల అంతులేని బాధల ద్వారాను మరియు అవి తెచ్చే ఆశాభంగం అనే నిరంతర అనుభవాల ద్వారాను, జీవాత్మ అయోగ్యమైన కామంతో కూడిన జీవితం యొక్క పూర్తి డొల్లతనం పట్ల తన నిరసనను నిరంతరం నమోదు చేస్తూనే ఉంటుంది. ఈ విధంగా, భగవంతుని ప్రేమకు సంబంధించిన అనంతత యొక్క అణచివేయలేని స్వరం, అవ్యక్తమైనప్పటికీ ఎప్పటికీ తరిగిపోని దాని వాస్తవికత గురించిన ముఖ్యమైన వాదనలను పరోక్షంగా నొక్కి చెబుతూనే ఉంటుంది.

Page_401

Para 401.1

Stages of love

Even in the lowest lustful life of the gross sphere, God is experiencing Himself as a lover; but it is the state of a lover who is completely ignorant about the true nature of himself or of God the Beloved. It is the state of a lover who is inexorably separated from the divine Beloved by an opaque curtain of ununderstood duality. It is nevertheless the beginning of a long process by which the lover breaks through the enveloping curtain of ignorance and comes into his own truth as unbounded and unhampered Love. But in order to get initiated into infinite love, the lover has to go through two other stages that are characteristic of the subtle and mental spheres.

ప్రేమ యొక్క దశలు

స్థూల భువనంలోని అత్యంత అధమ స్థాయికి చెందిన కామ పూరిత జీవనంలో సైతం, భగవంతుడు తనను తాను ఒక ప్రేమికుడిగా అనుభవాన్ని పొందుతూనే ఉంటాడు. అయితే, తన నిజ స్వభావం గురించి గాని లేదా ప్రియతముడైన భగవంతుని స్వభావం గురించి గాని పూర్తిగా అజ్ఞానంలో ఉండే ఒక ప్రేమికుని స్థితి అది. తన దివ్య ప్రియతముడి నుండి అర్ధం తెలియని మరియు వెలుగు చొరబడని మందమైన ద్వంద్వత్వం అనే తెరచే నిర్దాక్షిణ్యంగా వేరుచేయబడిన ఒక ప్రేమికుడి పరిస్థితి అది. అయినప్పటికీ, తనను కప్పివేసిన అజ్ఞాన తెరను ఛేదించి, 'హద్దులు లేని మరియు ఆటంకాలు లేని ప్రేమగా' తన స్వీయ సత్య స్థితిని చేరుకొనే సుదీర్ఘ ప్రక్రియకు ఇది ఆరంభం అవుతుంది. కాని, అనంతమైన ప్రేమ లోనికి ప్రవేశించడానికి గాను, ప్రేమికుడు 'సూక్ష్మ భువనం మరియు మానసిక భువనం' అనే మరో రెండు దశల గుండా కూడా పయనించాల్సి ఉంటుంది.

Para 401.2

Love in subtle sphere

The lover in the subtle sphere is not free from lust, but the lust he experiences is not undiluted as in the gross sphere. The intensity of lust in the subtle sphere is about half that in the gross sphere. Besides, there is no gross expression of lust as in the gross sphere. The lover in the gross sphere is inextricably entangled with gross objects; hence lust finds gross expression. However, the lover in the subtle sphere has gotten free from attachment to gross objects; hence in this case lust remains unexpressed in its gross form. This lust has subtle expressions, but it cannot have gross expressions. Moreover, since about half of the original lust of the gross sphere gets sublimated in the subtle sphere,

the lover in the subtle sphere experiences love not as undiluted lust but in a higher form-as longing to be united with the Beloved.

సూక్ష్మ భువనంలో ఉండే ప్రేమ

సూక్ష్మ భువనంలో ఉండే ప్రేమికుడు కామం లేకుండా ఉండడు. కాని, అతడు అనుభవించే కామం స్థూల భువనంలో ఉన్నంత గాఢంగా ఉండదు. సూక్ష్మ భువనంలోని కామ తీవ్రత, స్థూల భువనంలోని కామ తీవ్రతలో సగమే ఉంటుంది. అంతేకాకుండా, స్థూల భువనంలో వలె కామం ఇక్కడ స్థూలంగా వ్యక్తీకరింపబడదు. స్థూల భువనంలోని ప్రేమికుడు స్థూల వస్తువులతో విడదీయలేనంతగా చిక్కుకుపోతాడు, కనుక కామం స్థూలంగా వ్యక్తీకరింపబడుతుంది. అయితే, సూక్ష్మ భువనంలోని ప్రేమికుడు స్థూల వస్తువులతో అనుబంధం నుండి విముక్తి పొంది ఉంటాడు, కనుక ఈ సందర్భంలో కామం స్థూల రూపంలో వ్యక్తీకరింపబడదు. ఈ కామానికి సూక్ష్మ వ్యక్తీకరణలు ఉంటాయి. అంతే కాకుండా, స్థూల భువనంలో ఉండే అసలు కామం సూక్ష్మ భువనంలో సగానికి ఉన్నతీకరింపబడుతుంది (తగ్గింపబడుతుంది) కాబట్టి, సూక్ష్మ భువనంలో ఉండే ప్రేమికుడు 'ప్రేమను ప్రగాఢమైన కామం'గా కాకుండా, ఒక ఉన్నతమైన రూపంలో—— ప్రియతమునితో ఐక్యం కావాలనే తపన రూపంలో —— అనుభవంలోకి తెచ్చుకుంటాడు.

Para 401.3

Love as longing

In the gross sphere, then, love expresses itself as lust, and in the subtle sphere it expresses itself as longing. Lust is a craving for sensations and as such is completely selfish in motive. It has utter disregard for the well-being of the worldly beloved. In longing there is less selfishness; and though it continues to be possessive in a way, the object of love is recognized as having infinite worth and importance. Longing is a less limited form of love than lust. In longing the curtain of duality has become more transparent and less obstructive, since the lover now consciously seeks to overcome duality between the lover and the Beloved by yearning for His presence. In lust the emphasis is solely on the limited self, and the worldly beloved is completely subsidiary to the gross needs of the self. In longing the emphasis is equally distributed on the self and on the divine Beloved; and the lover realizes that he exists for the Beloved, just in the same way as the Beloved exists for him.

తపనగా ప్రేమ

ఆ విధంగా, స్థూల భువనంలో ప్రేమ కామంగా వ్యక్తమౌతుంది మరియు సూక్ష్మ భువనంలో తపనగా వ్యక్తమౌతుంది. కామం అనేది ఇంద్రియానుభూతుల కోసం తీవ్రమైన వాంఛ. కనుక, అది ఉద్దేశ్యంలో పూర్తిగా స్వార్థపూరితమైనది అవుతుంది. కామంలో ప్రాపంచిక ప్రియతముని పట్ల పూర్తిగా అలక్ష్యం ఉంటుంది. కాని, తపనలో స్వార్థం తక్కువగా ఉంటుంది. ఒక విధంగా, అది స్వాధీనతా సూచకంగానే కొనసాగినప్పటికీ, 'ప్రేమించే వస్తువు' అనంతమైన విలువ మరియు ప్రాముఖ్యత కలదిగా గుర్తింపబడుతుంది. ప్రేమ యొక్క రూపాలలో తపన, కామం కంటే 'తక్కువ పరిమితమైన' (తక్కువ పరిమితులు కలిగిన) రూపం. తపనలో ద్వంద్వం యొక్క తెర మరింత పారదర్శకంగాను, మరింత తక్కువ ప్రతిబంధకంగాను (పలుచగాను) ఉంటుంది. ఎందుకంటే, ప్రేమికుడు ఇప్పుడు తన ప్రియతముని సాన్నిధ్యాన్ని తీవ్రంగా ఆకాంక్షించడం ద్వారా ప్రేమికునికి,

ప్రియతమునికి మధ్యనున్న ద్వంద్వాన్ని అధిగమించడానికి ఎరుకతో ప్రయత్నిస్తాడు. కామంలో కేవలం 'పరిమితమైన నేను' మీదే ధ్యాస లగ్నమై ఉంటుంది మరియు ప్రాపంచిక ప్రియతముని ప్రాధాన్యత స్వీయ స్థూల అవసరాలకు లోబడి ఉంటుంది. అదే తపనలో అయితే, ప్రాధాన్యత ప్రేమికునికి మరియు ప్రియతమునికి మధ్య సమానంగా పంచబడుతుంది; తనకు ప్రియతముడు ఎలాగో, ప్రియతమునికి తానూ అలాగే అని ప్రేమికుడు గ్రహిస్తాడు.

Page_402

Para 402.1

Love in mental sphere

The lover in the mental sphere has an even higher and freer expression of love. In this case, though lust has not completely disappeared, it is mostly sublimated. Only about one-fourth of the original lust of the gross sphere remains, but it remains in a latent form without any expression. In the mental sphere, lust does not have even subtle expression. The lover in the mental sphere is detached from subtle objects; and he is free from possessive longing for the object of love, which is characteristic of the lover in the subtle sphere.

మానసిక భువనంలో ఉండే ప్రేమ

మానసిక భువనంలో ఉండే ప్రేమికునికి ప్రేమ యొక్క వ్యక్తీకరణ మరింత 'ఉన్నతంగానూ మరియు మరింత స్వేచ్ఛాయుతంగానూ' ఉంటుంది. ఈ సందర్భంలో, కామం పూర్తిగా అదృశ్యమవ్వనప్పటికీ, అది మరింత ఎక్కువగా ఉన్నతీకరింపబడుతుంది. స్థూల భూనంలో ఉండే అసలు కామంలో పావు వంతు మాత్రమే ఇక్కడ మిగిలి ఉంటుంది. అయితే, ఇది వ్యక్తం కాకుండా అంతర్లీనంగా దాగి ఉంటుంది. మానసిక భువనంలో కామం సూక్ష్మరూపంలో సైతం వ్యక్తమవ్వదు. మానసిక భువంలో ఉండే ప్రేమికుడు సూక్ష్మవస్తువులతో సంబంధం త్రెంచుకుంటాడు; అతడు సూక్ష్మ భువనం యొక్క లక్షణమైన 'ప్రేమించే వస్తువును స్వాధీనం చేసుకోవాలనే తపన' నుండి విముక్తుడౌతాడు.

Para 402.2

Love as resignation

In the mental sphere love expresses itself as complete resignation to the will of God, the Beloved. All selfish desire, including longing for the presence of the Beloved, has disappeared, as now the emphasis is solely on the worth and will of the Beloved and to be united with Him. Selfishness is utterly wiped out, and there is a far more abundant release of love in its pure form. However, even in the mental sphere love has not become infinite, since there is still present the thin curtain of duality that separates the lover from the Beloved. Love is no longer in the clutches of selfishness; but it is still short of being infinite because it is experienced through the medium of the finite mind-just as in the lower spheres it is experienced through the medium of the lower bodies.

సర్వార్పణగా ప్రేమ (ప్రియతముడైన భగవంతుని ఇచ్ఛకు బద్ధుడై ఉండేలా చేసే ప్రేమ)

‘ప్రియతముడైన భగవంతుని ఇచ్ఛకు సర్వస్వాన్నీ విడిచిపెట్టేయడం’గా మానసిక భువనంలో ప్రేమ తనను తాను వ్యక్తీకరించుకుంటుంది. అన్ని స్వార్థపూరితమైన కోరికలు— ప్రియతముని సాన్నిధ్యానికై తపనతో సహా — అదృశ్యమైపోవడంతో, ఇప్పుడు ప్రాధాన్యత అంతా ప్రియతముని ఘనతకు, ఆతని ఇచ్ఛకు మరియు ఆతనితో ఐక్యమవ్వడానికి మాత్రమే ఉంటుంది. స్వార్థం పూర్తిగా తుడిచిపెట్టుకుపోతుంది. ప్రేమ తన శుద్ధమైన రూపంలో మరింత సమృద్ధిగా విడుదలవుతుంది. అయినప్పటికీ, మానసిక భువనంలో సైతం ప్రేమ అనంతంగా మారదు. ఎందుకంటే, ప్రేమికుణ్ణి ప్రియతముడినుండి వేరుచేసే ద్వంద్వం యొక్క పలుచని తెర ఇప్పటికీ ఉంటుంది కాబట్టి. ప్రేమ ఇక ఎంత మాత్రమూ స్వార్థం యొక్క గుప్పెట్లో ఉండదు. అయితే, ప్రేమ ఇంకనూ అనంతం అవ్వదు. ఎందుకంటే, క్రింది భువనాలలో ప్రేమ ఎలా అయితే దిగువ శరీరాల మాధ్యమం ద్వారా (స్థూల, సూక్ష్మ) అనుభవింపబడుతుందో, అలాగే ఇక్కడ ప్రేమ పరిమిత మనస్సు ద్వారానే అనుభవింపబడుతుంది కాబట్టి.

Para 402.3

Divine love is infinite

Love becomes consciously infinite in being as well as in expression when the individual mind is transcended. Such love is rightly called divine, because it is characteristic of the God state in which all duality is finally overcome. In divine love, lust has completely disappeared. It does not exist even in latent form. Divine love is unlimited in essence and expression because it is experienced by the soul through the Soul itself. In the gross, subtle, and mental spheres, the lover is conscious of being separated from God, the Beloved; but when all these spheres are transcended, the lover is conscious of his unity with the Beloved. The lover loses himself in the being of the Beloved and knows that he is one with the Beloved. Divine love is entirely free from the thralldom of desires or the limiting self. In this state of Infinity the lover has no being apart from the Beloved: he is the Beloved Himself.

దైవీ ప్రేమ అనంతమైనది

వైయక్తిక మనస్సును దాటిపోయినప్పుడు, ప్రేమ ఉనికిలోను మరియు వ్యక్తీకరణలోను కూడా ‘ఎరుకతో కూడిన అనంతతగా’ ఉంటుంది. అటువంటి ప్రేమ దైవీ ప్రేమ అని సరిగ్గానే పిలువబడుతుంది. ఎందుకంటే, యావత్ ద్వంద్వమూ అంతిమంగా అధిగమింపబడిన భగవత్ స్థితి యొక్క లక్షణం ఇది కాబట్టి. దైవీ ప్రేమలో, కామం పూర్తిగా అదృశ్యమౌతుంది. ఇక అది అవ్యక్త రూపంలో సైతం దాగి ఉండదు. దైవీ ప్రేమ ఆత్మ ద్వారానే అనుభవింపబడుతుంది కనుక, అది ‘సారంలోను మరియు వ్యక్తీకరణలోనూ’ అపరిమితంగా ఉంటుంది. స్థూల, సూక్ష్మ, మానసిక భువనాలలో ఉండే ప్రేమికుడు ‘ప్రియతముడైన భగవంతుడి నుండి వేరుగా ఉన్నాను’ అనే ఎరుకను కలిగి ఉంటాడు. అయితే, ఆ భువనాలన్నింటినీ దాటిపోయినప్పుడు, ప్రేమికునికి ప్రియతమునితో ఒకటైపోయాననే ఎరుక వస్తుంది. ప్రియతముని అస్తిత్వంలో ప్రేమికుడు తనను తాను పోగొట్టుకుంటాడు, మరియు ప్రియతమునితో తాను ఒకటయ్యానని తెలుసుకుంటాడు. దైవీ ప్రేమ ‘కోరికల నుండి మరియు పరిమిత నేను యొక్క దాస్యం నుండి’ విముక్తి పొంది ఉంటుంది. ఈ అనంత స్థితిలో ప్రేమికునికి ప్రియతముని అస్తిత్వం తప్ప వేరే ఇతర అస్తిత్వం ఉండదు. ప్రేమికుడు సాక్షాత్తు ప్రియతముడే అయిపోతాడు.

Page_403

Para 403.1

Divine romance

One thus has God, as infinite Love, first limiting Himself in the forms of creation and then recovering His infinity through the different stages of creation. All the stages of God's experience of being a finite lover ultimately culminate in His experiencing Himself as the sole Beloved. The sojourn of the soul is a thrilling divine romance in which the lover-who in the beginning is conscious of nothing but emptiness, frustration, superficiality, and the gnawing chains of bondage-gradually attains an increasingly fuller and freer expression of love. And ultimately the lover disappears and merges in the divine Beloved to realize the unity of the lover and the Beloved in the supreme and eternal fact of God as infinite Love.

దైవీ ప్రణయం

ఆ విధంగా, ఒకడు భగవంతుణ్ణి అనంతమైన ప్రేమగా పొందుతాడు – మొదట సృష్టిలోని పరిమిత రూపాలలో తనను తాను పరిమితం చేసుకుంటాడు, తరువాత సృష్టిలోని విభిన్న దశల ద్వారా తన అనంతత్వాన్ని తిరిగి పొందుతాడు. ఒక పరిమితుడైన ప్రేమికునిగా, భగవంతుని అనుభవ దశలన్నీ, చివరికి తనను తాను 'ఏకైక ప్రియతమునిగా' అనుభవాన్ని పొందడంతో ముగుస్తాయి. ఆత్మ యొక్క ప్రయాణం పులకింపజేసే దైవీ ప్రణయమే. ఆ ప్రయాణంలో ప్రేమికుడు, ప్రారంభంలో శూన్యతను, నిరాశను, డొల్లతనాన్ని, మరియు బానిసత్వం యొక్క ముళ్లతో కూడిన గొలుసులను తప్ప మరి దేనినీ అనుభవించడు. క్రమంగా, అతడు ప్రవర్ధమానమైన 'ప్రేమ యొక్క పూర్తి అయిన మరియు స్వేచ్ఛ అయిన వ్యక్తీకరణను సాధిస్తాడు. చిట్ట చివరికి, ప్రేమికుడు అదృశ్యమైపోయి, దైవీ ప్రియతమునిలో విలీనమైపోతాడు; 'భగవంతుడు అనంతమైన ప్రేమ' అనే సర్వోన్నతమైన మరియు శాశ్వతమైన వాస్తవంలో, 'ప్రేమికుని మరియు ప్రియతముని ఐక్యతను' అనుభవపూర్వకంగా తెలుసుకుంటాడు.

Epilogue: Twelve Ways of Realizing Me

చివరి మాట: నన్ను పొందడానికై ఉన్న పన్నెండు మార్గాలు

Page_404

Para 404.1

1. Longing

If you experience that same longing and thirst for union with Me as one who has been lying for days in the hot sun of the Sahara experiences the longing for water, then you will realize Me.

1. ఉత్కంఠ (తపన)

సహారా ఎడారి యొక్క ఎండ వేడిలో దాహంతో అలమటిస్తూ రోజుల తరబడి తపించే ఒక వ్యక్తి, నీటి కోసం ఎంతటి ఉత్కంఠను అనుభవిస్తాడో, నాతో ఐక్యత కోసం అంతే కోరికను మరియు దాహాన్ని గనుక మీరు అనుభవిస్తున్నట్లయితే, మీరు నన్ను పొందగలరు.

Para 404.2

2. Peace of mind

If you have the peace of a frozen lake, then too you will realize Me.

2. మనశ్శాంతి

మీకు గనుక గడ్డ కట్టిన ఒక సరస్సుకుండే ప్రశాంతత ఉన్నట్లయితే, అప్పుడు కూడా మీరు నన్ను పొందగలరు.

Para 404.3

3. Humility

If you have the humility of earth, which can be molded into any shape, then you will know Me.

3. నమ్రత (అణకువ)

ఏ ఆకారంలోనికైనా మలచగలిగే మట్టికి ఉండే నమ్రత గనుక మీకు ఉన్నట్లయితే, అప్పుడు మీరు నన్ను తెలుసుకోగలరు.

Para 404.4

4. Desperation

If you experience the desperation that causes a person to commit suicide and you feel that you cannot live without seeing Me, then you will see Me.

4.తెగింపు

ఒక వ్యక్తికి ఆత్మహత్య చేసుకోడానికి కారణమయ్యేటంత తెగింపును మీరు అనుభవంలోకి తెచ్చుకోగలిగితే, నన్ను చూడకుండా మీరు జీవించలేరని మీరు అనుభూతి చెందితే, అప్పుడు మీరు నన్ను చూస్తారు.

Para 404.5

5. Faith

If you have the complete faith that Kalyan had in his Master-in believing it was night although it was day because his Master said so-then you will know Me.

5.విశ్వాసం

మీకు గనుక కళ్యాణ్¬కు అతని గురువు యందు ఉన్నంత పూర్తి విశ్వాసం —— తన గురువు చెప్పాడు కాబట్టి, అది పగలే అయినప్పటికీ అది రాత్రి అని నమ్మగలిగేంత —— ఉన్నట్లయితే, అప్పుడు మీరు నన్ను తెలుసుకోగలరు.

Para 404.6

6. Fidelity

If you have the fidelity that your breath has in keeping you company till the end of your life-even without your constantly feeling it, both in happiness and suffering, never turning against you-then you will know Me.

6.విశ్వసనీయత (స్వామి భక్తి)

మీ జీవితాంతం మీతో సహవాసం చేయడంలో మీ శ్వాసకు ఉన్నంత విశ్వసనీయత గనుక మీకు ఉన్నట్లయితే — మీరు ఆ శ్వాసను నిరంతరం అనుభూతి చెందకపోయినప్పటికీ, ఆనందంలోనూ మరియు దుఃఖంలోనూ కూడా, మీకు వ్యతిరేకంగా ఎప్పుడూ తిరగబడకుండా ఎలా ఉంటుందో అలా — మీరు నన్ను తెలుసుకోగలరు.

Page_405

Para 405.1

7. Control through love

When your love for Me drives away your lust for the things of the senses, then you will realize Me.

7. ప్రేమ ద్వారా నిగ్రహం

నా పట్ల మీకున్న ప్రేమ గనుక ఇంద్రియాలకు సంబంధించిన వస్తువుల పట్ల మీకుండే తీవ్రమైన కోరికను పారద్రోలినప్పుడు, మీరు నన్ను అనుభవపూర్వకంగా తెలుసుకోగలరు.

Para 405.2

8. Selfless service

If you have the quality of selfless service unaffected by results similar to that of the sun, which serves the world by shining on all creation-on the grass in the field, on the birds in the air, on the beasts in the forest, on all of mankind with its sinners and saints, its rich and poor-unmindful of the attitude toward it, then you will win Me.

8. నిస్వార్థ సేవ

సూర్యుడు ఎలా అయితే ఫలితాలతో ప్రభావితం కాకుండా యావత్ సృష్టి మీదా ప్రకాశించి ప్రపంచానికి సేవ చేస్తాడో— సూర్యుడు పొలాలలోని గడ్డి మీద, గాలిలో ఎగిరే పక్షుల మీద, అడవిలోని మృగాల మీద, 'పాపులతోను, సంతులతోను మరియు ధనికులతోను, పేదలతోను కూడిన' మానవాళి మీద, తనపట్ల వారి వైఖరిని పట్టించుకోకుండా, తన కిరణాలను ప్రసరిస్తాడు— అటువంటి నిస్వార్థ సేవా గుణం మీకు ఉన్నట్లయితే, అప్పుడు మీరు నన్ను గెలుచుకుంటారు.

Para 405.3

9. Renunciation

If you renounce for Me everything physical, mental, and spiritual, then you will have Me.

9. సన్యాసం

మీరు నా కోసం భౌతికమైన, మానసికమైన, ఆధ్యాత్మికమైన ప్రతిదానినీ సన్యసించినట్లయితే, అప్పుడు మీరు నన్ను మీ స్వంతం చేసుకొంటారు.

Para 405.4

10. Obedience

If your obedience is as spontaneous, complete, and natural as light is to the eye or smell to the nose, then you will come to Me.

10. విధేయత

'కంటికి వెలుగు లేదా ముక్కుకు వాసన ఎంత అప్రయత్నంగా, సంపూర్ణంగా, సహజంగా ఉంటుందో, మీ విధేయత కూడా అంత అప్రయత్నంగాను, సంపూర్ణంగాను, సహజంగాను ఉన్నట్లయితే, మీరు నన్ను చేరుకుంటారు.

Para 405.5

11. Surrenderance

If your surrenderance to Me is as wholehearted as that of one who, suffering from insomnia, surrenders to sudden sleep without fear of being lost, then you will have Me.

11. సర్వార్పణ

నిద్రలేమితో బాధపడుతున్న వ్యక్తి, పర్యవసానాల పట్ల భయం లేకుండా నిద్రకు ఆకస్మికంగా ఎలా అయితే లొంగిపోతాడో, మీ సర్వార్పణ గనుక అంత నిండు హృదయంతో ఉన్నట్లయితే, అప్పుడు మీరు నన్ను మీ స్వంతం చేసుకోగలరు.

Para 405.6

12. Love

If you have that love for Me that Saint Francis had for Jesus, then not only will you realize Me but you will please Me.

12. ప్రేమ

సెయింట్ ఫ్రాన్సిస్‌కు జీసస్ పట్ల ఉన్నంత ప్రేమ గనుక మీకు నా యందు ఉన్నట్లయితే, అప్పుడు నన్ను మీరు అనుభవపూర్వకంగా తెలుసుకోవడమే కాకుండా, మీరు నన్ను సంతుష్టి పరచగలరు కూడా.

- Meher Baba

మెహెర్ బాబా